# మోర్మన్ యొక్క గ్రంథము

యేసు క్రీస్తు యొక్క
మరియొక నిబంధన

# మోర్మన్ యొక్క గ్రంథము

యేసు క్రీస్తు

యొక్క

మరియొక నిబంధన

© 2000 Intellectual Reserve, Inc.
అన్ని హక్కులు సంరక్షింపబడినవి
ముద్రణ యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా 8 /2010
19932000

Translation of the Book of Mormon
Telugu

ISBN 978-1-59297-649-2 (Paperback 35607 421)

# మోర్మన్ యొక్క గ్రంథము

నీఫై యొక్క పలకల నుండి
తీయబడిన పలకలపై మోర్మన్ యొక్క
హస్తము చేత వ్రాయబడిన ఒక వృత్తాంతము

అందువలన, ఇది నీఫై యొక్క జనుల యొక్క వృత్తాంతము యొక్క సంక్షేపము, మరియు లేమనీయుల యొక్క కూడా—ఇశ్రాయేలు వంశస్థుల శేషమైన లేమనీయులకు వ్రాయబడినదై, మరియు యూదునికి మరియు అన్యునికి కూడ—ఆజ్ఞానుసారముగా వ్రాయబడి, మరియు ప్రవచనము మరియు ప్రకటన యొక్క ఆత్మ ద్వారా కూడ—వ్రాయబడి మరియు ముద్రవేయబడి, అవి నాశనము కాకుండునట్లుగా ప్రభువునకు దాయబడి—దేవుని యొక్క బహుమానము మరియు శక్తి ద్వారా దాని తాత్పర్యమునకై ముందుకు వచ్చుటకు—మొరోనై యొక్క హస్తము చేత ముద్రవేయబడి, మరియు ప్రభువునకు దాచి-పెట్టబడి, యుక్త కాలమున అన్యుని ద్వారా ముందుకు వచ్చుటకు—దాని తాత్పర్యము, దేవుని యొక్క బహుమానము ద్వారానై యున్నది.

ఈథర్ యొక్క గ్రంథము నుండి కూడ తీయబడిన ఒక సంక్షేపము, ఏదైతే వారు పరలోకమునకు చేరుటకు ఒక గోపురము కట్టు చున్నప్పుడు, ప్రభువు జనుల యొక్క భాషను తారుమారు చేసిన సమయమున చెదరిపోయిన, జేరెడ్ జనుల యొక్క వృత్తాంతము—ఏదైతే ఇశ్రాయేలు వంశస్థుల యొక్క శేషమునకు, ప్రభువు వారి పితరుల కొరకు ఎట్టి గొప్ప కార్యములను చేసెనో చూపుటకును; మరియు వారు ప్రభువు యొక్క నిబంధనలను ఎరిగి వారు సర్వదా విసర్జింపబడ కుండునట్లు—మరియు యూదుని మరియు అన్యుని **యేసే క్రీస్తని, నిత్యుడగు దేవుడని**, సమస్త జనములకు తనను ప్రత్యక్ష-పరచుకొనునని కూడ ఒప్పించుటకై యున్నది—మరియు ఇప్పుడు, లోపములున్న యెడల అవి మనుష్యుల యొక్క పొరపాటులైయున్నవి. అందువల్ల, క్రీస్తు యొక్క తీర్పు-సింహాసనము వద్ద మీరు మచ్చలేనివారుగా కనబడునట్లు, దేవుని యొక్క క్రియలను ఖండించ కుడి.

జోసఫ్ స్మిత్, జూనియర్ ద్వారా పలకల నుండి ఆంగ్లంలోనికి
ఆదిమ అనువాదము
మొదటి ఇంగ్లీషు ముద్రణ 1830 నందు పాల్మైరా,
న్యూయార్కు, యు. ఎస్. ఎ. లందు ప్రచురింపబడినది

Published by
The Church of Jesus Christ of Latter-day Saints
Salt Lake City, Utah USA

# పీఠిక

మోర్మన్ యొక్క గ్రంథము బైబిలుతో పోల్చదగిన పరిశుద్ధ లేఖనము యొక్క ఒక సంపుటము. అది అమెరికాల యొక్క ప్రాచీన నివాసులతో దేవుని వ్యవహారముల యొక్క వృత్తాంతము మరియు శాశ్వత-మైన సువార్త యొక్క సంపూర్ణతను కలిగి యున్నది.

ఈ గ్రంథము అనేక ప్రాచీన ప్రవక్తల ద్వారా ప్రవచనము మరియు ప్రకటన యొక్క ఆత్మ ద్వారా వ్రాయబడినది. బంగారు పలకలపై వ్రాయబడిన వారి మాటలు, మోర్మన్ అను పేరుగల ఒక ప్రవక్త, చరిత్రకారునిచే ఉదహరింపబడెను మరియు సంక్షేపించబడెను. ఆ గ్రంథము రెండు గొప్ప నాగరికతల యొక్క వర్ణననిచ్చును. ఒకటి యెరూషలేము నుండి క్రీ.పూ. 600. సం. లో వచ్చెను మరియు ఆ తరువాత నీఫైయులు మరియు లేమనీయులు అని పిలువబడిన రెండు జనములుగా విడిపోయెను. మరియొకటి ఎంతో ముందుగా బబులోను యొక్క గోపురము వద్ద ప్రభువు భాషలను తారుమారు చేసినప్పుడు వచ్చెను. ఈ సముదాయము జేరెడీయులు అని పిలువబడెను. వేల సంవత్సరముల తరువాత లేమనీయులు తప్ప, అందరు నాశనము చేయబడిరి మరియు వారు అమెరికను ఇండియనుల యొక్క ప్రధాన పూర్వీకులై-యున్నారు.

మోర్మన్ యొక్క గ్రంథములో నమోదుచేయబడిన ముఖ్యాభరణమైన సన్నివేశము తన పునరుత్థానము తరువాత కొద్దికాలంలో నీఫైయుల మధ్య ప్రభువైన యేసు క్రీస్తు యొక్క వ్యక్తిగత పరిచర్య. ఇది సువార్త యొక్క సిద్ధాంతములను వ్యక్తపరుచును, రక్షణ యొక్క ప్రణాళికను సంక్షిప్తముగా వర్ణించును మరియు మనుష్యులకు ఈ జీవితమందు సమాధానము మరియు రాబోవు జీవితమందు శాశ్వతవిమోచన పొందుటకు వారేమి చేయవలెనో చెప్పుచున్నది.

మోర్మన్ తన రచనలను ముగించిన తరువాత, అతడు ఆ వృత్తాంతమును తన కుమారుడైన మొరోనైకి అప్పగించెను, ఎవరైతే తన స్వంత వాక్యములను కొన్నింటిని చేర్చి ఆ పలకలను కుమోరా కొండలో దాచిపెట్టెను. ఇదే మొరోనై సెప్టెంబరు 21, 1823 సం. న, అప్పుడు ఒక మహిమ పొందిన, పునరుత్థానుడైన వ్యక్తిగ ప్రవక్తయైన జోసఫ్ స్మిత్‌నకు ప్రత్యక్షమై. మరియు ఆ ప్రాచీన వృత్తాంతమును గూర్చియు మరియు దాని యొక్క విధికృతమైన ఆంగ్లభాషలోనికి అనువాదమును గూర్చియు అతనికి ఉపదేశించెను.

కాల క్రమములో ఆ పలకలు జోసఫ్ స్మిత్‌నకు అప్పగింపబడెను. అతడు వాటిని దేవుని యొక్క బహుమానము మరియు శక్తి ద్వారా అనువాదము చేసెను. ఆ వృత్తాంతము ఇప్పుడు అనేక భాషలలో యేసు క్రీస్తు సజీవుడగు దేవుని యొక్క కుమారుడనియు, ఆయన వద్దకు వచ్చి మరియు ఆయన సువార్త యొక్క నియమములకు మరియు విధులకు లోబడు వారందరు రక్షింపబడవచ్చుననుటకు ఒక నూతన మరియు అదనపు సాక్షిగా ప్రచురింప బడుచున్నది.

ఈ గ్రంథమును గూర్చి ప్రవక్తయైన జోసఫ్ స్మిత్: " నేను సహోదరులకు మోర్మన్ యొక్క గ్రంథము భూమిపైయున్న మరేయితర గ్రంథము కన్నను మిక్కిలి ఖచ్చితమైనదని మరియు మన మతము యొక్క ప్రధానమైన రాయని మరియు ఒక మనుష్యుడు ఏ ఇతర గ్రంథము కన్నను దీని యొక్క సూక్తుల-ననుసరించిన యెడల దేవునికి చేరువగునని చెప్పియున్నానని" అనెను.

జోసఫ్ స్మిత్‌నకు అదనముగా, ప్రభువు పదకొండు మంది ఇతరులకు ఆ బంగారు పలకలను తాము చూచుటకును మరియు మోర్మన్ యొక్క గ్రంథము యొక్క సత్యమునకు మరియు దైవత్వమునకు ప్రత్యేక సాక్షులుగా ఉండుటకు ఏర్పాటు చేసెను. వారి లిఖిత ప్రమాణములు దీనితోపాటు "ముగ్గురు సాక్షుల యొక్క ప్రమాణము" మరియు "ఎనిమిది సాక్షుల యొక్క ప్రమాణము" లుగా చేర్చబడినవి.

మేము ప్రతిచోటనున్న మనుష్యులందరిని మోర్మన్ యొక్క గ్రంథమును చదువమని, అది కలిగి-యున్న సందేశమును వారి హృదయములలో యోచించమని మరియు ఆ తరువాత నిత్యుడగు తండ్రి-యయిన దేవుని క్రీస్తు యొక్క నామమున ఈ గ్రంథము సత్యమా అని అడుగమని ఆహ్వానించు-చున్నాము. ఎవరైతే ఈ మార్గము ననుసరించి మరియు విశ్వాసముతో అడుగుదురో, వారు పరిశుద్ధాత్మ

యొక్క శక్తి ద్వారా దాని యొక్క సత్యమును గూర్చి మరియు దైవత్వమును గూర్చి సాక్ష్యమును పొందుదురు. (మొరోనై 10:3—5 చూడుము.)

ఎవరైతే పరిశుద్ధాత్మ నుండి ఈ దైవిక సాక్ష్యమును పొందుదురో, వారు అదే శక్తి ద్వారా యేసు క్రీస్తు లోకము యొక్క రక్షకుడనియు, జోసఫ్ స్మిత్ ఈ అంత్యదినములలో ఆయన యొక్క ప్రకటనకారుడని మరియు ప్రవక్త అని, మరియు యేసు క్రీస్తు యొక్క కడవరి దిన పరిశుద్ధుల సంఘము, మెస్సీయ యొక్క రెండవ రాకడకు సిద్ధపాటుగా భూమి పైన మరియొక సారి స్థాపించబడిన ప్రభువు యొక్క రాజ్యమని కూడ తెలుసు కొందురు.

# ముగ్గురు సాక్షుల యొక్క ప్రమాణము

ఈ గ్రంథము ఎవరి దగ్గరకు వచ్చునో అట్టి సమస్త జనములకు, వంశములకు, భాషలకు మరియు జనులకు ఇది తెలియబడును గాక: ఏమనగా మేము తండ్రియైన దేవుని మరియు మన ప్రభువైన యేసు క్రీస్తు యొక్క కృపనుబట్టియే, నీఫై యొక్క జనుల మరియు వారి సహోదరులైన లేమనీయుల యొక్క కూడ మరియు ఎవరైతే చెప్పబడిన గోపురము నుండి వచ్చిరో, ఆ జేరెడ్ యొక్క జనుల వృత్తాంతమును కూడ కలిగియున్న పలకలను చూచితిమి. మరియు ఆయన స్వరము మాకు ప్రకటించెను గనుక అవి దేవుని యొక్క బహుమానము మరియు శక్తి ద్వారా అనువాదము చేయబడెనని కూడ మేమెరుగుదుము. అందువలన ఈ గ్రంథము సత్యమని నిశ్చయముగా మాకు తెలియును. మరియు ఆ పలకల మీద ఉన్నట్టి చెక్కడములను మేము చూచితిమని; మరియు అవి మాకు దేవుని యొక్క శక్తి చేత చూపబడెనని, మనుష్యుని వలన కాదని కూడ మేము సాక్ష్యమిచ్చుచున్నాము. మరియు మేము ఒక దేవుని యొక్క దూత పరలోకము నుండి క్రిందికి వచ్చెనని మరియు అతడు తెచ్చి మరియు మా కన్నుల ముందుంచెనని మరియు మేము ఆ పలకలను మరియు వాటి మీదనున్న చెక్కడములను చూచితిమని మరియు గ్రహించితిమని గంభీరమైన వాక్యములతో ప్రకటించుచున్నాము; మరియు ఇది తండ్రియైన దేవుని మరియు మన ప్రభువైన యేసుక్రీస్తు యొక్క కృప వలననే మేము చూచితిమని మేమెరుగుదుమని మరియు ఈ సంగతులు నిజమని సాక్ష్యమిచ్చుచున్నాము. మరియు ఇది మా కన్నుల యందు అద్భుతమైయున్నది. ఏదిఏమైనను ప్రభువు యొక్క స్వరము మేము దీనికి సాక్ష్యమియ్యవలెనని మమ్ములను ఆజ్ఞాపించెను; అందువలన, దేవుని యొక్క ఆజ్ఞలకు విధేయులైయుండుటకు, మేము ఈ విషయముల యొక్క సాక్ష్యమిచ్చుచున్నాము. మరియు క్రీస్తు నందు మేము విశ్వాసముగా నుండిన యెడల, సకల మానవుల యొక్క రక్తము నుండి మేము మా వస్త్రములను విడిపించు కొందుమని మరియు క్రీస్తు యొక్క తీర్పు-సింహాసనము యెదుట మచ్చలేనివారముగా కనబడుదుమని మరియు పరలోకములో శాశ్వతముగా ఆయనతో నివాసము చేయుదుమని మేమెరుగుదుము. మరియు ఏక దేవుడైయున్న తండ్రికి మరియు కుమారునికి మరియు పరిశుద్ధాత్మకును ఘనత చెల్లును గాక. ఆమేన్.

ఆలీవర్ కౌడరీ
డేవిడ్ విట్మర్
మార్టిన్ హారీస్

## ఎనిమిది సాక్షుల యొక్క ప్రమాణము

ఈ గ్రంథము ఎవరి దగ్గరికి వచ్చునో అట్టి సమస్త జనములకు, వంశములకు, భాషలకు మరియు జనులకు ఇది తెలియ బడును గాక: జోసఫ్ స్మిత్ జూనియర్ అనబడు, ఈగ్రంథము యొక్క అనువాద-కర్తచే చెప్పబడిన పలకలను మాకు చూపించెను అవి బంగారము యొక్క ఆకారము కలిగియున్నవి; మరియు ఎన్ని పుటలైతే చెప్పబడిన స్మిత్ అనువాదము చేసెనో, వాటన్నింటిని మేము మా స్వ-హస్తములతో ముట్టుకొనియున్నాము. మరియు ప్రాచీన కాలపు పనితనము యొక్క తీరును కలిగి, మరియు వింతైన పనితనము గల చెక్కడములను కూడ మేము చూచితిమి. మరియు ఈ సాక్ష్యమును మేము గంభీరమైన వాక్యములతో చెప్పబడిన స్మిత్, మాకు చూపించెనని, మరి మేము చూచి మరియు పైకెత్తి మరియు మేము చెప్పియుండిన పలకలను చెప్పబడిన స్మిత్ కలిగి యున్నాడని నిశ్చయముగా ఎరుగుదుమని ఇచ్చుచున్నాము. మరియు లోకమునకు మేము చూచినదాని సాక్ష్యార్థమై, మేము మా పేరు-లను లోకమునకిచ్చుచున్నాము. మరియు మేము అబద్ధ మాడుటలేదు, దేవుడే దానికి సాక్షి.

క్రిస్టియన్ విట్మర్
జేకబ్ విట్మర్
పీటర్ విట్మర్, జూనియర్
జాన్ విట్మర్

హైరమ్ పేజ్
జోసఫ్ స్మిత్ సీనియర్
హైరమ్ స్మిత్
సామ్యుల్ హెచ్. స్మిత్

# ప్రవక్త జోసఫ్ స్మిత్ యొక్క సాక్ష్యము

మోర్మన్ యొక్క గ్రంథము రాకడను గూర్చి ప్రవక్తయైన జోసఫ్ స్మిత్ యొక్క స్వంత వచనములు:

"సెప్టెంబరు ఇరువది ఒకటి [1823] . . . సాయంకాలమున సర్వశక్తిమంతుడైన దేవునికి ప్రార్థించుటకును మరియు వేడుకొనుటకు నన్ను నేను సిద్ధపరచుకొంటిని. . . .

"ఈ విధముగా దేవునికి మొఱ్ఱపెట్టు చర్యలో నేనుండగా నా గదిలో ఒక వెలుగు ప్రత్యక్షమగుట నేను కనుగొంటిని. అది ఆ గది మిట్ట మధ్యాహ్నము కంటే కూడా ప్రకాశవంతమగువరకు పెరుగుచూ కొనసాగెను. అప్పుడు వెంటనే ఒక వ్యక్తి నా మంచము ప్రక్కన ప్రత్యక్షమై గాలిలో నిలబడి యుండెను, ఏలయనగా అతని పాదములు నేలను తాకలేదు.

"అతడు అతి సుందరమైన తెల్లటి ఒక వదులైన అంగీని ధరించియుండెను. అది నేను ఇప్పటివరకు చూచిన భూసంబంధమైన వాటన్నింటిని మించి మిక్కిలి తెలుపై యుండెను; లేక భూసంబంధమైన దేదియు అంత మిక్కిలి తెలుపు గాను మరియు తేజోమయముగాను కనబడునట్లు చేయబడగలదని నేను నమ్ముట లేదు. అతని చేతులు ఆచ్ఛాదన లేకుండెను మరియు అతని ముంజేతులు కూడా, మణికట్టులకు కొంచెము పైవరకు, అట్లే అతనికాళ్ళ వలే చీల మండలకు కొంచెము పైవరకున్నట్లే అతని పాదములు కూడా ఆచ్ఛాదన లేకుండెను. అతని తల మరియు మెడ కూడా ఆచ్ఛాదన లేకయుండెను. అతడు ఈ అంగీ తప్ప మరి ఏ ఇతర వస్త్రమును కలిగి యుండలేదని, నేను అతని ఛాతి లోనికి చూచుటకు వీలుగా అది తెరువబడి యున్నందున నేను కనుగొంటిని.

"అతని వస్త్రము అత్యధికముగా తెల్లగా యుండుట మాత్రమే కాకుండా, అతని శరీరమంతయు వర్ణింపశక్యము కానంత మహిమకరముగానుండెను మరియు అతని ముఖము నిజముగా మెరుపు వలె నుండెను. గది అత్యధికముగా వెలుగుతో నుండెను కానీ అతని చుట్టూ వున్నంత అధిక ప్రకాశవంతముగా లేకుండెను. మొదట నేను అతనిని చూచినప్పుడు నేను భయపడితిని కానీ ఆ భయము నన్ను త్వరలోనే వీడెను.

"అతడు నన్ను పేరు పెట్టి పిలిచి మరియు అతడు దేవుని యొక్క సమక్షము నుండి నా యొద్దకు పంపబడిన దూతయని మరియు అతని పేరు మొరోనై అని, దేవుడు ఒక కార్యము నేను చేయుటకు కలిగి యున్నాడని మరియు నా పేరు సమస్తజనములు, వంశములు మరియు భాషల యందు మంచికిని మరియు చెడుకును స్మరింపబడునని లేక అది సమస్త జనములలో మంచిగాను మరియు చెడుగాను చెప్పుకోబడునని నాతో చెప్పెను.

"అతడు ఒక గ్రంథము భద్రపరచబడి యున్నదనియు, బంగారు పలకలపై వ్రాయబడియున్నదనియు, ఈ ఖండము యొక్క మునుపటి నివాసుల యొక్క మరియు వారెచటి నుండి ఉద్భవించిరో ఆ ఉనికి యొక్క వృత్తాంతమునిచ్చునని చెప్పెను. రక్షకునిచే ప్రాచీన నివాసులకు అప్పగించబడిన శాశ్వతమైన సువార్త యొక్క పరిపూర్ణత దాని యందు కలిగియున్నదనియు;

"ఇంకను, వెండి చట్రాలలో రెండు రాళ్ళు ఉండేవని,—మరియు ఈ రాళ్ళను వక్షస్థల కవచమునకు బంధించిన యెడల యూరీము మరియు తుమ్మీము అని పిలువ బడే సంఘటితము—పలకలతో భద్రపరచబడి యున్నవనియు; మరియు ఈ రాళ్ళ యొక్క స్వాధీనత మరియు వాడుక పూర్వపు లేక మునుపటి సమయములలోదీర్ఘదర్శులుగ సంఘటితమై యుండెను. మరియు దేవుడు వాటిని ఆ గ్రంథము యొక్క అనువాదము నిమిత్తమై సిద్ధపరచేనని చెప్పెను.

* * * * * * *

"తిరిగి, అతడు నాతో, అతడు చెప్పియున్న ఆ పలకలను నేను పొందిన తరువాత—ఏలయనగా వాటిని పొందవలసిన సమయము ఇంకా పూర్తికాలేదని—నేను వాటిని గానీ యూరీము మరియు తుమ్మీముతో నున్న వక్షస్థలకవచమును ఏ వ్యక్తికి చూపించరాదని. ఆజ్ఞాపించబడిన వారికి మాత్రమే నేను వాటిని చూపించవలెనని. నేను చూపించిన యెడల, నేను నాశనము చేయబడదును. అతడు నాతో పలకలను గూర్చి సంభాషిస్తుండగా, నా మనస్సునందు నేను ఆ పలకలు భద్రపరచబడియున్న స్థలమును

నేను చూడ గలుగునట్లు ఒక దర్శనము తెరువబడెను, మరియు అది ఎంతో స్పష్ఠముగాను మరియు ఖచ్చితముగాను ఆ స్థలమును తిరిగి నేను సందర్శించినప్పుడు దానిని నేను ఎరిగియుండెను.

“ఈ సందేశము తరువాత నాతో మాట్లాడుతూవున్న వ్యక్తి చుట్టూ తక్షణమే గదిలోని వెలుగు చేరుట ఆరంభమగుట నేను చూచితిని మరియు తిరిగి అతని చుట్టూ మాత్రము తప్ప గది చీకటియగు నంతవరకు ఈ లాగున కొనసాగెను, ఆ తక్షణమే నేరుగా పరలోకములోనికి ఒక మార్గము వంటిది తెరువబడుట నేను చూచితిని, మరియు అతడు పూర్తిగా కనుమరుగయేంత వరకు అతడు ఆరోహణుడైపోయెను, మరియు ఈ పరలోకపు వెలుగు తన ప్రత్యక్షతను చూపకమునుపున్నట్లే విడిచిపెట్టబడెను.

“నేను ఈ దృశ్యము యొక్క విశిష్ఠతపై ఆలోచించుచూ, మరియు ఈ అసామాన్య దూత ద్వారా నాకు చెప్పబడిన దానిని గూర్చి మిక్కలి ఆశ్చర్యపడుచూయుంటిని; అప్పుడు నా ధ్యానమధ్యములో, నేను అకస్మాత్తుగా నా గది తిరిగి వెలిగించబడుట మొదలు కావడము గ్రహించితిని. మరియు తక్షణమే, మునుపటి లాగే, అదే పరలోకపు దూత తిరిగి నా మంచము ప్రక్కన ఉండెను.

“అతడు ఆరంభించి, మరియు తిరిగి అతని మొదటి దర్శనమందు చేసిన సంగతులనే ఏ మార్పుయు లేకుండా సంభోదించెను; అవి చేసిన తరువాత, అతడు భూమి పైకి వచ్చుచున్న గొప్ప తీర్పులను గూర్చియు, కరవు, ఖడ్గము మరియు తెగుళ్ళ ద్వారా గొప్ప కీడులతో; మరియు ఈ భారమైన తీర్పులు భూమిపై ఈ తరములోనే వచ్చునని నాకు చెప్పెను. ఈ సంగతులను చెప్పిన తరువాత, అతడు తిరిగి మునుపుచేసిన విధముగా ఆరోహణుడైపోయెను.

“ఈ సమయమువరకు, నా మనస్సుపై చేయబడిన అభిప్రాయములు, నా కన్నుల నుండి నిదుర పారిపోవునంత ఘాడముగా నుండెను, మరియు నేను చూసిన మరియు వినిన వాటిని బట్టి ఆశ్చర్యములో మునిగియుంటిని. కానీ ఎప్పుడైతే నేను ఆ దూతనే తిరిగి నా యొక్క మంచము ప్రక్కన చూచి మరియు అవియే విషయములను తిరిగి నాకు నివేదించుట వినినప్పుడు ఎంతో విస్మయమొందితిని; మరియు (నాతండ్రి కుటుంబము యొక్క పేద పరిస్థితుల పరిణామములను బట్టి) ఆ పలకలను పొంది ఐశ్వర్య-వంతుడను కావలెనన్న ఉద్దేశము చేత, సాతాను నన్ను శోధింప ప్రయత్నము చేయునని చెప్పుచూ నాకొక హెచ్చరికను జోడించెను. దేవుని మహిమ పరచుటకు తప్ప, మరే ఇతర ఉద్దేశము నా దృష్టియందు వుండ-కూడదని. మరియు ఆయన రాజ్యము యొక్క నిర్మాణము తప్ప, మరే ఇతర ఉద్దేశము ద్వారా ప్రభావితము కాకూడదనియు; అన్యధా నేను వాటిని పొందలేనని చెప్పుచూ నన్ను అతడు నిషేదించెను.

“ఈ మూడవ దర్శనము తరువాత, అతడు మరల మునుపటి లాగే పరలోకము లోనికి ఆరోహణు-డాయెను, మరియు నేను ఇప్పుడు అనుభవించిన దానియొక్క భిన్నత్వము పై యోచించుటకు తిరిగి నేను విడువబడితిని; దాదాపు మూడవ సారి పరలోకపు దూత నా యొద్ద నుండి ఆరోహణుడైన తక్షణమే కోడికూసెను మరియు పగలు సమీపించుచున్నదని, కావున మా సమావేశములు ఆ రాత్రియంతయు ఆక్రమించియుండెనని నేను కనుగొంటిని.

“నేను క్రొద్ది సేపటి తరువాత నేను నా పడక నుండి లేచితిని, మరియు యధావిధిగా, ఆ దినము యొక్క అత్యవసర కార్యక్రమములకు వెళ్ళితిని; కానీ, ఇతర సమయముల వలె పనిచేయుటకు ప్రయత్నించి-నప్పుడు, నన్ను పూర్తిగా అశక్తుని చేయునంతగా నా శక్తి క్షీణించి యుండుట నేను కనుగొంటిని. నాతో పాటుగా పని చేయుచున్న నా తండ్రి, నాలో ఏదో అసక్రమముగా వున్నట్టు కనిపెట్టి, మరియు నన్ను ఇంటికి వెళ్ళమని చెప్పెను. నేను ఇంటికి పోవలెనన్న ఉద్దేశముతో బయలు దేరితిని; కానీ, మేమున్నట్టి పొలములో నుండి బయటకు కంచెను దాటుటకు ప్రయత్నించినప్పుడు నా శక్తి నన్ను పుర్తిగా విఫల-పరచెను, మరియు నేను అసహాయుడనై నేలమీద పడితిని, మరియు క్రొద్ది సమయము వరకు దేని యొక్క స్పృహ లేక యుంటిని.

“నేను జ్ఞాపకము చేసుకొన గల మొదటి విషయము ఒక స్వరము నన్ను పేరు పెట్టి పిలిచి, నాతో మాట్లాడుట. నేను పైకి చూచి మరియు మునుపటి వలె, వెలుగు చేత ఆవరించబడియున్న అదే దూతను నా తల యొద్ద నిలువబడి యుండుటను చూచితిని. అతడు అప్పుడు తిరిగి గతరాత్రి యందు సంభోదించినట్టి

విషయములనే నాతో తిరిగి సంభోదించెను, మరియు నేను నా తండ్రి యొద్దకు వెళ్ళవలెనని మరియు నేను పొందినట్టి దర్శనమును గూర్చి మరియు ఆజ్ఞలను గూర్చి అతనికి చెప్పవలెనని నన్ను ఆజ్ఞాపించెను.

“నేను పాటించితిని; మరియు పొలములోని నా తండ్రి యొద్దకు తిరిగి వెళ్ళితిని, మరియు పూర్తి విషయమును అతనికి వెల్లడించితిని. అతడు అది దేవునిదని బదులు చెప్పి, మరియు నేను వెళ్ళవలెనని మరియు దూత ద్వారా ఆజ్ఞాపించబడిన విధముగా చేయవలెనని చెప్పెను. నేను పొలమును విడిచి-పెట్టితిని, మరియు ఎక్కడైతే దూత పలకలు భద్రపరచబడి యున్నవని నాతో చెప్పెనో ఆ ప్రదేశమునకు వెళ్ళితిని; మరియు దానిని గూర్చి నేను చూసిన దర్శనము యొక్క విశిష్ఠతను బట్టి నేను అచటికి చేరిన క్షణమే ఆ ప్రదేశమును నేనెరిగి యుంటిని.

“న్యూయార్కు యొక్క ఓంటేరియో కౌంటీలోని మాంచస్టరు యొక్క గ్రామమునకు అనువుగా చెప్పుకో-దగిన పరిమాణము గల ఒక కొండ నిలిచియున్నది. మరియు అది ఆ పరిసరాలలోనున్న వాటన్నిటిని మించి అతి ఎత్తైనది. ఈ కొండ యొక్క పడమటి వైపున శిఖరము నుండి సుదూరము కాకుండా చెప్పుకో-దగిన పరిమాణము గల ఒక రాయి క్రింద ఒక రాతి పెట్టెలో పెట్టి ఆ పలకలు భద్రపరచబడి యుండెను. ఈ రాయి పై వైపున మధ్యలో మందముగాను మరియు గుండ్రము గాను మధ్య భాగము నేలపైకి కనిపించునట్లుగా అంచులకు సన్నగా నుండెను కానీ అంచు చుట్టూర మట్టితో కప్పబడి యుండెను.

“మట్టిని తొలగించియుండి నేను ఒక ఆధారమును సంపాదించితిని. దేనినైతే నేను ఆ రాయి యొక్క అంచునకు అమర్చి మరియు కొద్ది శ్రమతో దానిని పైకి లేపితిని. నేను లోనికి చూచితిని మరియు నిజముగా దూత ద్వారా తెలియ జేసిన విధముగా అక్కడ పలకలను, యూరీము మరియు థూమీములను మరియు వక్షస్థల కవచమును నేను చూచితిని. అవి ఉన్న పెట్టె ఏదోరకమైన సిమెంటులో రాళ్ళను కలిపి పేర్చుట ద్వారా ఏర్పడినది. పెట్టె యొక్క అడుగున పెట్టెకు అడ్డముగా రెండు రాళ్లు పేర్చియుండెను మరియు ఈ రాళ్ళ మీద పలకలు మరియు వాటితో కూడ ఇతర వస్తువులు పెట్టబడియుండెను.

“వాటిని బయటికి తీయుటకు నేను ప్రయత్నము చేసితిని కానీ దూత ద్వారా నిషేధింపబడితిని, మరియు వాటిని బయటకు తెచ్చుటకు సమయము ఇంకా రాలేదని మరి ఆ సమయము నుండి నాలుగు సంవత్సరముల వరకు రాదనియు తెలుపబడితిని. కానీ అతడు నేను ఆ సమయము నుండి ఖచ్చితముగా ఒక సంవత్సరమునకు ఆ స్థలమునకు రావలెనని మరియు అతడు అక్కడ నాతో కలుసుకొనునని మరియు ఆలాగున నేను ఆ పలకలను పొందు సమయము వచ్చు వరకు చేయుచూ ఉండవలయునని నాతో చెప్పెను.

“కాబట్టి నేను ఆజ్ఞాపించబడిన విధముగా నేను ప్రతి సంవత్సరము యొక్క అంతమున వెళ్ళితిని మరియు ప్రతీ సారి అదే దూతను అక్కడ నేను కనుగొంటిని మరియు మా యొక్క ప్రతిఒక సమావేశము నందు ప్రభువు ఏమి చేయబోవుచున్నాడో మరియు ఎలా మరియు ఏ విధముగా అంత్యదినములలో ఆయన రాజ్యము నిర్వహింపబడవలయునో సంబంధితమైన ఆదేశములను మరియు జ్ఞానమును పొందితిని.

* * * * * * *

“చివరకు పలకలను, యూరీము మరియు థూమీము మరియు వక్షస్థల కవచమును పొందు సమయము వచ్చెను. సెప్టెంబరు ఇరువది రెండవ దినమున ఒక వేయి పదునెనిమది వందల ఇరువది—ఏడు, యధా ప్రకారము మరియొక సంవత్సరము యొక్క అంతమున అవి భద్రపరచబడియున్న స్థలమునకు వెళ్ళి-యుండగా ఆ పరలోకపు దూతయే ఈ ఆజ్ఞతో వాటిని అప్పగించెను, అది నేను వాటికి బాధ్యుడనని అయితే నిర్లక్ష్యముగా లేక నా యొక్క అశ్రద్ధవలన వాటిని నేను పోనిచ్చిన యెడల నేను కొట్టివేయ-బడుదునని, కానీ అయితే వాటి కొరకు అతడు, ఆ దూత పిలుచు వరకు వాటిని కాపాడుటకు నా యొక్క సర్వప్రయత్నము ఉపయోగించిన యెడల అవి రక్షింపబడునని అనెను.

“నేను త్వరలోనే వాటిని సురక్షితముగా యుంచుటకు అట్టి ఖచ్చితమైన ఆజ్ఞలను పొందుటకు కారణమును మరియు ఆ దూత ఎప్పుడైతే నా హస్తము ద్వారా అపేక్షించిన దాన్ని నేను పూర్తి చేయుదునో, అప్పుడు అతడు వాటిని తెమ్మని ఆజ్ఞాపించునని ఎందుకు చెప్పెనో త్వరలోనే కనుగొంటిని. నా యొద్ద

అవియున్నవని తెలిసిన వెంటనే, వాటిని నా యొద్ద నుండి పొందుటకు అతి శక్తివంతమైన ప్రయత్నములు ప్రయోగింపబడెను. ఆ కార్యమునకై కల్పించగల ప్రతి యుక్తిని అవలంబించబడెను. హింస మునుపటి కంటే క్రూరమయ్యేను మరియు కఠినమయ్యేను మరియు సమూహములు సాధ్యమయితే నా యొద్ద నుండి వాటిని పొందుటకు నిరంతరము అప్రమత్తముగా యుండిరి. కానీ దేవుని యొక్క జ్ఞానము ద్వారా, అవి నా హస్తముల యందు నా హస్తము చేత ఆపేక్షించినది సాధించువరకు సురక్షితముగా ఉండెను. ఎప్పుడైతే ఏర్పాటు చేసిన విధముగా ఆ దూత వాటిని తెమ్మని ఆజ్ఞాపించెనో నేను వాటిని అతనికి అప్పగించితిని మరియు ఈ దినము వరకు అతడు వాటిని తన ఆధీనమందు కలిగి యున్నాడు. అనగా, మే యొక్క రెండవ దినము, ఒక వేయి ఎనిమిది వందలు మరియు ముప్పై ఎనిమిది.”

పూర్తి వృత్తాంతము కొరకు గొప్ప మూల్యము గల ముత్యము లోని జోసఫ్ స్మిత్—చరిత్రను మరియు History of The Church of Jesus Christ of Latter-day Saints (యేసు క్రీస్తు యొక్క కడవరి దిన పరిశుద్ధుల సంఘము యొక్క చరిత్ర,), సంపుటి 1, 1 నుండి 6 అధ్యాయములు చూడండి.

ధూళి నుండి మాట్లాడుచున్న ఒక జనుల యొక్క స్వరముగా భూమి నుండి వెలికి తీయబడి మరియు ఆధునిక భాష లోనికి దేవుని యొక్క బహుమానము మరియు శక్తి ద్వారా అనువదించబడెనని దైవికముగా నిర్ధారించిన, ఆ ప్రాచీన వృత్తాంతము లోకమునకు ఆంగ్లములో1830 సంవత్సరములో, THE BOOK OF MORMON గా మొదట ప్రచురింపబడినది.

# మోర్మన్ యొక్క గ్రంథమును

## గూర్చిన ఒక సంక్షిప్త వివరణ

మోర్మన్ యొక్క గ్రంథము ప్రాచీన అమెరికాలోని జనుల యొక్క ఒక పవిత్ర వృత్తాంతము మరియు లోహము యొక్క పలకలపై చెక్కబడియుండెను. నాలుగు రకములైన పలకలను గూర్చి ఆ గ్రంథము నందే పలుకబడియున్నది:

1. *నీఫై యొక్క పలకలు*, అవి రెండు రకములైయుండెను: చిన్నపలకలు మరియు పెద్ద పలకలు. మొదటివి ప్రత్యేకముగా ఎక్కువ ఆధ్యాత్మిక విషయములు మరియు ప్రవక్తల యొక్క పరిచర్య మరియు బోధనలకు అంకితము చేయబడినవి. అయితే తరువాతవి ఎక్కువగా సంబంధిత జనుల యొక్క లౌకిక చరిత్రను కలిగియున్నవి (1 నీఫై 9:2—4). అయినప్పటికినీ, మోషైయ యొక్క సమయము నుండి పెద్ద పలకలు కూడ ఎక్కువ ఆధ్యాత్మిక ప్రాముఖ్యత గల విషయములను కలిగి యుండెను.
2. *మోర్మన్ యొక్క పలకలు*, ఏవైతే నీఫై యొక్క పెద్ద పలకల నుండి అనేక వ్యాఖ్యానములతో మోర్మన్ చేసిన ఒక సంక్షేపమును కలిగియున్నవి. ఈ పలకలు మోర్మన్ ద్వారా ఆ చరిత్ర యొక్క కొనసాగింపును మరియు అతని కుమారుడైన మొరోనై ద్వారా అనుబంధములను కూడ కలిగి యున్నవి.
3. *ఈథర్ యొక్క పలకలు*, అవి జెరెడీయుల యొక్క ఒక చరిత్రను అందించును. ఈ వృత్తాంతము మొరోనై ద్వారా సంక్షేపించబడెను. అతడు తన స్వంత వ్యాఖ్యలను ప్రవేశ పెట్టి మరియు, "ఈథర్ యొక్క గ్రంథము" అను బిరుదుతో ఆ వృత్తాంతమును సామాన్య చరిత్రతో చేర్చెను.
4. *కంచు యొక్క పలకలు*, లీహై యొక్క జనుల ద్వారా యెరూషలేము నుండి క్రీ.పూ. 600. సం. లో తేబడినవి. ఇవి "మోషే యొక్క అయిదు గ్రంథములు, . . . మరియు యూదుల యొక్క వృత్తాంతము కూడా ఆరంభము నుండి, . . . యూదా రాజైన సిద్కియా యొక్క పరిపాలన ఆరంభము వరకు; మరియు పరిశుద్ధ ప్రవక్తల యొక్క ప్రవచనములను కూడ" (1 నీఫై 5:11—13). కలిగి యున్నవి. ఈ పలకల నుండి ఎన్నో ఉదాహరణములు యెషయా మరియు ఇతర బైబిలు సంబంధమైన మరియు బైబిలేతర ప్రవక్తలను పేర్కొనుచూ మోర్మన్ యొక్క గ్రంథములో ప్రత్యక్షమగును.

మోర్మన్ యొక్క గ్రంథము, పదిహేను ముఖ్య భాగములు లేక విభజనలను కలిగి యున్నది. ఒకటి తప్ప గ్రంథములుగా వ్యవహరించబడి ప్రతిఒక్కటి దాని యొక్క ప్రధాన రచయిత పేరు మీదగా పేర్కొనబడి యున్నవి, మొదటి భాగము (ఓంనైతో ముగియు మొదటి ఆరు గ్రంథములు) నీఫై యొక్క చిన్న పలకల నుండి అనువాదము. ఓంనై మరియు మోషైయ గ్రంథముల మధ్య మోర్మన్ యొక్క పదములు అని పిలువబడిన దానిని ప్రవేశపెట్టెను. ఈ ప్రవేశపెట్టినది చిన్న పలకలపైన చెక్కబడిన వృత్తాంతమును మోర్మన్ యొక్క పెద్ద పలకల యొక్క సంక్షేపముతో సంధించును.

మోషైయ నుండి మోర్మన్ 7వ అధ్యాయమును కలుపుకొనియున్న పొడవైన భాగము మోర్మన్‌చే సంక్షేపము చేయబడిన, నీఫై యొక్క పెద్ద పలకల యొక్క అనువాదము. ముగింపు భాగమైన, మోర్మన్ 8వ అధ్యాయము నుండి సంపుటము యొక్క అంతము వరకు మోర్మన్ యొక్క కుమారుడైన మొరోనై ద్వారా చెక్కబడెను. ఎవరైతే తన తండ్రి జీవితము యొక్క వృత్తాంతమును పూర్తి చేసిన తరువాత జెరెడీయుల వృత్తాంతమును (ఈథర్ యొక్క గ్రంథముగా) సంక్షేపించెను మరియు తరువాత మొరోనై యొక్క గ్రంథము అనబడే భాగములను చేర్చెను.

క్రీ.శ. 421. సం. నందు లేక ఆ సమీపమున నీఫైయుల ప్రవక్త-చరిత్రకారులలో చివరి వాడైన, మొరోనై ఆ పవిత్ర వృత్తాంతమును దేవుని యొక్క స్వరము చేత, ఆయన ప్రాచీన ప్రవక్తలకు ముందుగా సూచించినట్లు కడవరి దినములలో బయటకు తేబడుటకు ముద్రవేసి ప్రభువునకు దాచి పెట్టెను. క్రీ.శ. 1823. సం. లో ఇదే మొరోనై అప్పటికి పునరుత్థానము పొందిన ఒక వ్యక్తి ప్రవక్తయైన జోసఫ్ స్మిత్‌ను దర్శించెను మరియు తరువాత ఆ చెక్కబడిన పలకలను అతనికి అప్పగించెను.

# మోర్మన్ యొక్క గ్రంథములోని గ్రంథముల

## పేర్లు మరియు క్రమము


| పేరు | పేజీ |
|---|---|
| నీఫై యొక్క మొదటి గ్రంథము | 1 |
| నీఫై యొక్క రెండవ గ్రంథము | 51 |
| జేకబ్ యొక్క గ్రంథము | 110 |
| ఈనస్ యొక్క గ్రంథము | 128 |
| జారోమ్ యొక్క గ్రంథము | 130 |
| ఓంనై యొక్క గ్రంథము | 132 |
| మోర్మన్ యొక్క వాక్యములు | 135 |
| మోషైయ యొక్క గ్రంథము | 136 |
| ఆల్మా యొక్క గ్రంథము | 199 |
| హీలమన్ యొక్క గ్రంథము | 369 |
| మూడవ నీఫై | 410 |
| నాలుగవ నీఫై | 467 |
| మోర్మన్ యొక్క గ్రంథము | 471 |
| ఈథర్ యొక్క గ్రంథము | 490 |
| మొరోనై యొక్క గ్రంథము | 523 |

# చిత్రములు


1. *ప్రభువైన యేసు క్రీస్తు*
   హైన్‌రిచ్ హాఫ్‌మెన్ చిత్రము

2. *ప్రవక్త జోసఫ్ స్మిత్*
   ఆల్విన్ గిట్టిన్స్ చిత్రము
   "ప్రవక్త జోసఫ్ స్మిత్ సాక్ష్యము" పేజీలు ix–xii చూడుము

3. *లీహై లయహోనాను కనుగొనును*
   ఆర్నాల్డ్ ఫ్రీబర్గ్ చిత్రము
   1 నీఫై 16 పేజీలు 31–34 చూడుము


4. *లీహై మరియు అతని జనులు వాగ్దాన దేశము లోనికి వచ్చెదరు*
   ఆర్నాల్డ్ ఫ్రీబర్గ్ చిత్రము
   1 నీఫై 18, పేజీలు 39–42 చూడుము

5. *మోర్మన్ జలములందు ఆల్మా బాప్తీస్మమిచ్చును*
   ఆర్నాల్డ్ ఫ్రీబర్గ్ చిత్రము
   మోషైయ 18, పేజీలు 172–174 చూడుము


6. *లేమనీయుడైన శామ్యుయెల్ ప్రవచించును*
   ఆర్నాల్డ్ ఫ్రీబర్గ్ చిత్రము
   హీలమన్ 16, పేజీలు 408–410 చూడుము


7. *యేసు క్రీస్తు అమెరికాలను దర్శించును*
   జాన్ స్కాట్ చిత్రము
   3 నీఫై 11, పేజీలు 432–434 చూడుము

8. మొరోనై నెఫీయ గ్రంథమును పాతి పెట్టును
   టామ్ లోవెల్ చిత్రము
   మోర్మన్ 8, పేజీలు 483–486 చూడుము








A FRIBERG


A FRIBERG








TOM LOVELL

# నీఫై యొక్క మొదటి గ్రంథము

అతని పరిపాలన మరియు పరిచర్య

లీహై మరియు అతని భార్య శరయ మరియు అతని నలుగురు కుమారులు (పెద్దవానిని మొదలు కొని) లేమన్, లెముయెల్, శామ్ మరియు నీఫై అని పిలువబడిన వారి వృత్తాంతము. ప్రభువు లీహైని యెరూషలేము దేశములో నుండి వెడలిపొమ్మని హెచ్చరించును, ఏలయనగా అతడు జనులకు వారి దోషములను గూర్చి ప్రవచించును మరియు వారు అతని ప్రాణమును నాశనము చేయుటకు ప్రయత్నించుదురు. అతడు అరణ్యములోనికి తన కుటుంబముతో మూడు రోజుల ప్రయాణము చేయును. నీఫై తన సహోదరులను తీసుకొని మరియు యూదుల యొక్క వృత్తాంతము నిమిత్తము యెరూషలేము దేశమునకు తిరిగి వెళ్ళును. వారి శ్రమల యొక్క వృత్తాంతము. వారు ఇష్మాయెల్ యొక్క కుమార్తెలను భార్యలుగా తీసుకొందురు. వారు తమ కుటుంబములను తీసుకొని అరణ్యములోనికి వెడలిపోవుదురు. అరణ్యములో వారి యొక్క శ్రమలు మరియు బాధల యొక్క వృత్తాంతము. వారి ప్రయాణముల మార్గము. వారు విస్తారమైన జలముల యొద్దకు వచ్చెదరు. నీఫై యొక్క సహోదరులు అతనికి వ్యతిరేకముగా తిరుగబడుదురు. అతడు వారిని బంగపరుచును మరియు ఒక ఓడను నిర్మించును. వారు ఆ స్థలమును సమృద్ధి స్థలమని పిలుచుదురు. వారు వాగ్దాన దేశములోనికి వెళ్ళుటకు విస్తారమైన జలములను దాటుదురు, మరియు మొదలైనవి. ఇది నీఫై యొక్క వృత్తాంతమును అనుసరించినది; లేక ఇతర పదములలో, నీఫై అను నేను ఈ వృత్తాంతమును వ్రాసితిని.

## అధ్యాయము 1

*నీఫై తన జనుల యొక్క వృత్తాంతమును ప్రారంభించును—లీహై ఒక దర్శనమందు ఒక అగ్ని స్థంబమును చూచును మరియు ఒక ప్రవచన యొక్క గ్రంథము నుండి చదువును—అతడు దేవుని స్తుతించును, మెస్సీయ యొక్క రాకను ముందుగా చెప్పును, మరియు యెరూషలేము యొక్క నాశనమును ప్రవచించును — అతడు యూదులచే హింసించబడును. సుమారు క్రీ.పూ. 600. సం.*

నీఫై అను నేను, మంచివారైన తల్లి దండ్రులకు జన్మించిన వాడనైనందువలన, నేను నా తండ్రి యొక్క జ్ఞానమంతటిలో కొంత వరకు బోధింపబడితిని, మరియు నా జీవిత కాలములో అనేక బాధలను చూచిన వాడనైనప్పటికినీ, నా దినములన్నిటిలో ప్రభువు చేత అధికముగా అనుగ్రహింపబడిన వాడను. మరిముఖ్యముగా, దేవుని యొక్క మంచితనము మరియు మర్మముల యొక్క గొప్ప జ్ఞానము కలిగియుండినందువలన, నేను నా దినములలో నా యొక్క కార్యముల వృత్తాంతమును వ్రాయుచున్నాను.

2 ముఖ్యముగా, నేను ఈ యొక్క వృత్తాంతమును, నా తండ్రి యొక్క భాషలో వ్రాయుచున్నాను. అది యూదుల యొక్క జ్ఞానము మరియు ఐగుప్తీయుల భాషతో కూడియున్నది.

3 మరియు నేను వ్రాయుచున్న వృత్తాంతము నిజమైనదని నేనెరుగుదును; మరియు నేను దానిని నా స్వహస్తముతో వ్రాయుచున్నాను; మరియు నేను దానిని నా జ్ఞానమును బట్టి వ్రాయుచున్నాను.

4 ఏలయనగా ఇది జరిగెను, యూదా రాజైన సిద్కియా యొక్క పరిపాలన యొక్క మొదటి సంవత్సరపు ఆరంభములో (నా తండ్రి, లీహై యెరూషలేము నందు తన దినములన్నిటిలో నివసించిన వాడై); మరియు అదే సంవత్సరములో అనేక మంది ప్రవక్తలు జనులకు, వారు తప్పక పశ్చాత్తాప పడవలెనని, లేని యెడల, ఆ మహా పట్టణమైన యెరూషలేము నాశనము చేయబడునని, ప్రవచించుచూ అక్కడకు వచ్చిరి.

5 అందువలన ఇది జరిగెను, నా తండ్రి లీహై, అతడు ముందుకు సాగివెళ్ళుచుండగా ప్రభువునకు ప్రార్థించెను. అంతేకాకుండా తన పూర్ణహృదయముతో కూడ తన జనుల నిమిత్తము ప్రార్థించెను.

6 మరియు ఇది జరిగెను, అతడు ప్రభువునకు ప్రార్థించుచుండగా, అక్కడకు ఒక అగ్నిస్థంభము వచ్చి అతని యెదుట ఒక బండపైన నిలిచెను.

మరియు అతడు ఎంతో చూచెను మరియు వినెను; మరియు తను చూచిన మరియు వినిన దర్శనములను బట్టి, అతడు అధికముగా కంపించి వణికెను.

7 మరియు ఇది జరిగెను, అతడు యెరూషలేము నందున్న తన స్వగృహమునకు తిరిగి వచ్చెను; మరియు ఆత్మ చేతను మరియు తను చూచిన దర్శనములను బట్టి జయించబడిన వాడై, తన పడక మీద తనను పడవేసుకొనెను.

8 మరియు ఆ విధముగా ఆత్మ చేత జయించబడిన వాడై, అతడు ఒక దర్శనము నందు కొనిపోబడి, పరలోకము తెరువబడి యుండుటను కూడ అతడు చూచెను మరియు దేవుడు తన సింహాసనము పైన కూర్చునియుండి, లెక్కలేనన్ని దేవదూతల యొక్క సమూహములు తమ దేవుని కీర్తించి మరియు స్తుతించు ధోరణిలో చుట్టియుండుట తాను చూచితినని అతనికి అనిపించెను.

9 మరియు ఇది జరిగెను, అతడు ఒక వ్యక్తి పరలోక మధ్యము నుండి దిగుచుండుట చూచెను. మరియు అతని తేజము మధ్యాహ్నకాలపు సూర్యుని కన్నను అధికముగా ఉండుట అతడు చూచెను.

10 మరియు పండ్రెండుగురు ఇతరులు, అతనిని వెంబడించుట కూడ అతడు చూచెను. వారి ప్రకాశము ఆకాశవిశాలమందలి నక్షత్రముల ప్రకాశమును అధిగమించెను.

11 మరియు వారు క్రిందికి వచ్చి మరియు భూముఖము పైన ముందుకు వెళ్ళిరి; మరియు మొదటి వ్యక్తి వచ్చి మరియు నా తండ్రి యెదుట నిలిచెను; మరియు అతనికి ఒక గ్రంథమునిచ్చి మరియు అతడు చదువవలెనని అతనిని ఆజ్ఞాపించెను.

12 మరియు ఇది జరిగెను, అతడు చదువుచుండగా అతడు ప్రభువు యొక్క ఆత్మతో నింపబడెను.

13 మరియు అతడు ఇట్లనుచూ చదివెను: ఆపద, యెరూషలేమునకు ఆపద, ఏలయనగా నేను నీ హేయములను చూచితిని! అవును, మరియు అనేక వాక్యములు యెరూషలేమును గూర్చి నా తండ్రి చదివెను—అది మరియు దాని నివాసులు నాశనము చేయబడవలెనని; అనేకులు ఖడ్గము చేత నశించవలెనని మరియు అనేకులు బబులోనునకు చెరగా కొనిపోబడవలెనని చెప్పెను.

14 మరియు ఇది జరిగెను, నా తండ్రి చదివి మరియు అనేక గొప్ప మరియు అద్భుత దృశ్యములను చూచిన తరువాత అతడు ప్రభువునకు అనేక వాక్యములు ఎలుగెత్తి చెప్పెను; అవేవనగా, ఓ ప్రభువా సర్వశక్తిమంతుడవైన దేవా, మీ క్రియలు గొప్పవి మరియు అద్భుతమైనవి, మీ యొక్క సింహాసనము అకాశములలో ఉన్నతమైనది మరియు మీ శక్తి మరియు మంచితనము మరియు కనికరము భూనివాసులందరి పైన ఉన్నవి. మరియు నీవు కనికరముగల వాడవు గనుక నీ యొద్దకు వచ్చు వారిని నీవు నశింపనీయవు.

15 మరియు తన దేవుని స్తుతించుటలో, నా తండ్రి యొక్క భాష ఈ విధముగానుండెను. ఏలయనగా అతడు చూచియుండిన దృశ్యములను బట్టి, మరిముఖ్యముగా ప్రభువు అతనికి చూపిన వాటిని బట్టి, అతని ఆత్మ ఆనందించెను మరియు అతని పూర్ణహృదయము నింపబడెను.

16 మరియు ఇప్పుడు నీఫై అను నేను, నా తండ్రి వ్రాసియుండిన విషయముల యొక్క పూర్తి వృత్తాంతమును వ్రాయుట లేదు. ఏలయనగా దర్శనములందు మరియు స్వప్నముల యందు తాను చూచిన అనేక విషయములను, అతడు వ్రాసియుండెను; మరియు అతడు తన సంతానమునకు ప్రవచించిన మరియు పలికిన అనేక వాక్యములను కూడ, అతడు వ్రాసియుండెను. వాటిని గూర్చిన పూర్తి వృత్తాంతమును నేను వ్రాయుటలేదు.

17 కానీ నా దినములలో నా కార్యముల యొక్క వృత్తాంతమును నేను వ్రాసెదను, ఇదిగో నేను నా తండ్రి యొక్క వృత్తాంతము యొక్క సంక్షిప్తమును, నా స్వహస్తములతో చేసిన పలకలపైన వ్రాయుదును. అందువలన, నేను నా తండ్రి యొక్క వృత్తాంతమును సంక్షిప్తము చేసిన తరువాత, అప్పుడు నేను నా స్వంత జీవితము యొక్క వృత్తాంతమును వ్రాయుదును.

18 అందువలన ప్రభువు, నా తండ్రి లీహైనకు అనేకమైన అద్భుత దృశ్యములను, మరిముఖ్యముగా, యెరూషలేము యొక్క నాశనమును గూర్చి చూపిన తరువాత; ఇదిగో అతడు జనుల మధ్య ముందుకు వెళ్ళెను మరియు తాను చూసిన మరియు వినియుండిన దర్శనములను గూర్చి వారికి ప్రవచించుట మరియు ప్రకటించుట

మొదలు పెట్టెనని, మీరు తెలుసుకొనవలెనని
నేను కోరుచున్నాను.
19 మరియు ఇది జరిగెను, అతడు వారిని గూర్చి
సాక్ష్యమిచ్చిన విషయములను బట్టి యూదులు
అతనిని ఎగతాళి చేసిరి. ఏలయనగా అతడు, వారి
యొక్క దుర్మార్గమును గూర్చియు, వారి హేయము-
లను గూర్చియు నిజముగా సాక్ష్యమిచ్చెను.
మరియు తాను చూసిన, మరియు వినిన
దర్శనములు మరియు తాను గ్రంథములో
చదివిన వాక్యములు కూడ, మెస్సీయ యొక్క
రాకడను మరియు లోకము యొక్క విమోచనను
కూడ స్పష్టముగా విశదపరచెనని అతడు సాక్ష్య-
మిచ్చెను.
20 మరియు యూదులు ఈ వాక్యములను విని-
నప్పుడు, వారతనిపై కోపముగా నుండిరి. అంతే-
కాకుండ, పూర్వపు ప్రవక్తలతో కూడ ఉన్నట్లే,
ఎవరినైతే వారు బయటికి గెంటి వేసి మరియు
రాళ్ళతో కొట్టి మరియు హతమార్చిరి; మరియు
వారు అతని ప్రాణమును కూడా తీసివేయుటకు
ప్రయత్నించిరి. కానీ ఇదిగో నీఫై అను నేను, మీకు
ప్రభువు యొక్క మృదు కనికరములు, ఆయన
ఏర్పరచుకొనిన వారందరి మీద, వారి యొక్క
విశ్వాసమును బట్టి విడుదల యొక్క శక్తి కూడా
పొందునట్లు, వారిని బలపరచుటకు ఉండునని
చూపెదను.

## అధ్యాయము 2

*లీహై తన కుటుంబమును ఎఱ్ఱ సముద్రము తీరమున గల అరణ్యములోనికి తీసికొని వెళ్ళును —వారు తమ ఆస్థిని వదలి వేయుదురు—లీహై ప్రభువునకు ఒక బలిని అర్పించును మరియు తన కుమారులకు దేవుని ఆజ్ఞలు పాటించవలెనని బోధించును—లేమన్ మరియు లెముయెల్ తమ తండ్రికి వ్యతిరేకముగా సణుగుదురు—నీఫై విధేయుడుగా ఉండును మరియు విశ్వాసముతో ప్రార్థన చేయును; ప్రభువు అతనితో మాట్లాడును మరియు అతడు, తన సహోదరులపై పరిపాలించుటకు ఎన్నుకొనబడును. సుమారు క్రీ.పూ. 600. సం.*

ఏలయనగా ఇదిగో ఇది జరిగెను, ప్రభువు నా
తండ్రితో మాట్లాడెను, మరిముఖ్యముగా ఒక
స్వప్నములో కూడ మరియు అతనితో చెప్పెను:
లీహై నీవు చేసిన క్రియలను బట్టి నీవు ధన్యుడవు;
మరియు నీవు విశ్వాసముగా యుండి మరియు
నేను నీకు ఆజ్ఞాపించిన వాక్యములను ఈ జను-
లకు ప్రకటించితివి; కావున, ఇదిగో, వారు నీ
ప్రాణము తీసివేయుటకు ప్రయత్నించుచున్నారు.
2 మరియు ఇది జరిగెను, ప్రభువు నా
తండ్రిని, ఒక స్వప్నములో కూడ, అతడు తన
కుటుంబమును తీసికొనవలెనని మరియు
అరణ్యములోనికి వెడలిపోవలెనని ఆజ్ఞాపించెను.
3 మరియు ఇది జరిగెను, అతడు ప్రభువు యొక్క
వాక్కునకు విధేయుడై యుండెను. కావున ప్రభువు
అతనిని ఆజ్ఞాపించినట్లు అతడు చేసెను.
4 మరియు ఇది జరిగెను, అతడు అరణ్యము-
లోనికి వెడలిపోయెను. మరియు అతడు, తన
ఇంటిని వదిలెను మరియు అతని యొక్క స్వాస్థ్య-
మైన భూమిని మరియు అతని బంగారమును
మరియు అతని వెండిని మరియు అతని ప్రశస్థ
వస్తువులను వదిలెను మరియు తనతోపాటుగా
ఏమియు తీసుకొనలేదు మరియు తన
కుటుంబమును మరియు భోజన పదార్థములను
మరియు గుడారములను మాత్రము తీసికొని,
మరియు అరణ్యములోనికి వెడలిపోయెను.
5 మరియు అతడు ఎఱ్ఱ సముద్రము ఒడ్డుకు
దగ్గరిలోనున్న సరిహద్దుల నొద్దకు దిగి వచ్చెను:
మరియు ఎఱ్ఱ సముద్రమునకు దగ్గరగా ఉన్న
సరిహద్దులలోని అరణ్యములో అతడు ప్రయాణము
చేసెను; మరియు అతడు అరణ్యములో నా తల్లి
శరయ మరియు నా అన్నలు లేమన్, లెముయెల్
మరియు శామ్ అను వారితో కూడిన తన
కుటుంబముతో ప్రయాణము చేసెను.
6 మరియు ఇది జరిగెను, అతడు అరణ్యములో
మూడు దినములు ప్రయాణము చేసిన తరువాత,
అతడు ఒక నీటి యొక్క నది ఒడ్డున, ఒక
లోయలో తన గుడారమును వేసుకొనెను.
7 మరియు ఇది జరిగెను, అతడు రాళ్ళ యొక్క
బలిపీఠమొకటి కట్టి మరియు ప్రభువునకు ఒక
అర్పణము చేసెను మరియు మన దేవుడైన
ప్రభువునకు కృతజ్ఞతలు చెల్లించెను.
8 మరియు ఇది జరిగెను, అతడు నది యొక్క
పేరును లేమన్ అని పిలిచెను మరియు అది ఎఱ్ఱ

సముద్రములోనికి ప్రవహించుచుండెను; మరియు
ఆ లోయ దాని సరిహద్దు ముఖమునొద్ద ఉండెను.
9 మరియు నా తండ్రి ఆ నది యొక్క జలములు
ఎఱ్ఱ సముద్రము యొక్క ఊటలోనికి పడుట
చూచినప్పుడు, అతడు లేమన్‌తో ఇట్లు చెప్పెను:
ఓయీ నీవు ఈ నది వలే సమస్త నీతి యొక్క ఊట-
లోనికి నిరంతరము పరుగులిడుచుండవలెను!
10 మరియు అతడు లెమూయెల్‌తో కూడా
పలికెను: ఓయీ నీవు ఈ లోయ వలే స్థిరముగాను
మరియు ధృఢముగాను మరియు కదలక ప్రభువు
యొక్క ఆజ్ఞలను పాటించుచుండవలెను!
11 ఇప్పుడు అతడు లేమన్ మరియు లెమూయెల్
యొక్క మెడబిరుసుతనమును బట్టి ఈ విధముగా
పలికెను; ఏలయనగా ఇదిగో, వారు తమ తండ్రికి
వ్యతిరేకముగా ఎన్నో విషయముల యందు
సణిగిరి; ఏలయనగా, అతడు ఒక దార్శనిక
మనుష్యుడైనందున, మరియు వారిని యెరూషలేము
దేశము నుండి బయటకు, వారి స్వాస్థ్యమైన
భూమిని మరియు వారి బంగారమును మరియు
వారి వెండిని మరియు వారి ప్రశస్థ వస్తువులను
వదిలి అరణ్యములో నశించునట్లు నడిపించెనని
మరియు ఇది అతడు, అతని హృదయము యొక్క
మూర్ఖపు ఊహలను బట్టియే చేసెనని వారనిరి.
12 మరియు ఈ విధముగా, లేమన్ మరియు
లెమూయెల్ పెద్దవారైయుండి, తమ తండ్రికి
వ్యతిరేకముగా సణిగిరి; మరియు వారిని సృష్ఠించిన
ఆ దేవుని యొక్క వ్యవహారములు వారెరిగి
యుండలేదు గనుక వారు సణిగిరి.
13 అంతే కాదు, ప్రవక్తల యొక్క మాటల
ప్రకారము ఆ యెరూషలేము గొప్ప పట్టణము
నాశనము కాబడగలదని వారు నమ్మలేదు. మరియు
వారు నా తండ్రి యొక్క ప్రాణమును తీసివేయ
ప్రయత్నించిన యెరూషలేము నందున్న యూదుల
వలే నుండిరి.
14 మరియు ఇది జరిగెను, నా తండ్రి ఆత్మ-
పూర్ణుడై వారి ఆకారములు అతని ముందు
కంపించు వరకు, లెమూయెల్ లోయలో శక్తితో
వారితో మాట్లాడెను; మరియు వారు అతనికి
వ్యతిరేకముగా పలుకలేనంతగా అతడు వారిని
భంగపరచెను. కావున వారు, అతడు ఆజ్ఞాపించి-
నట్లు చేసిరి.
15 మరియు నా తండ్రి ఒక గుడారములో
నివసించెను.
16 మరియు ఇది జరిగెను, నీఫై అను నేను
మిక్కిలి యవ్వన ప్రాయమందున్నప్పటికినీ,
ఆకారమందు పెద్దగా వుండి మరియు దేవుని
యొక్క మర్మములను తెలుసుకొనవలెనని గొప్ప
కోరికలు కలిగి యుంటిని; అందువలన, నేను
ప్రభువునకు మొర పెట్టితిని. మరియు ఇదిగో,
ఆయన నన్ను దర్శించి, మరియు నా
హృదయమును మృదుపరచెను; కావున, నా తండ్రి
చేత పలుకబడిన మాటలన్నింటిని నేను
నమ్మితిని. అందువలన, నా సహోదరుల వలే
నేను అతనికి వ్యతిరేకముగా తిరుగబడలేదు.
17 మరియు ప్రభువు ఆయన పరిశుద్ధాత్మ ద్వారా
నాకు విశదపరచిన విషయములను తెలియ-
జేయుచూ నేను శామ్‌తో మాట్లాడితిని. మరియు
ఇది జరిగెను, అతడు నా మాటల యందు
విశ్వసించెను.
18 కానీ ఇదిగో, లేమన్ మరియు లెమూయెల్
నా మాటలను ఆలకించరు; మరియు వారి
హృదయముల యొక్క కాఠిన్యమును బట్టి
నొచ్చుకొనిన వాడనై, వారి కొరకు నేను ప్రభువు-
నకు మొర పెట్టితిని.
19 మరియు ఇది జరిగెను, ప్రభువు నాతో
మాట్లాడుచూ చెప్పెను: నీఫై, నీ యొక్క
విశ్వాసమును బట్టి నీవు ధన్యుడవు, ఏలయనగా
నీవు, నన్ను శ్రద్ధతోను, దీనమనస్సుతోను
వెదికితివి.
20 మరియు నా ఆజ్ఞలను, నీవు పాటించినంత
వరకు నీవు వర్ధిల్లుదువు, మరియు ఒక వాగ్దాన
దేశమునకు, మరిముఖ్యముగా, మీ కొరకు నేను
సిద్ధపరచిన దేశమునకు; ప్రత్యేకముగా, మిగిలిన
అన్ని దేశముల కంటే శ్రేష్ఠమైన ఒక దేశమునకు
నడిపించబడుదువు.
21 మరియు నీ సహోదరులు, నీకు వ్యతిరేకముగా
తిరుగబడిన యెడల వారు ప్రభువు యొక్క సన్నిధి
నుండి కొట్టివేయబడుదురు.
22 మరియు నీవు నా ఆజ్ఞలను పాటించిన
యెడల, నీవు, నీ సహోదరులపై ఒక అధిపతి-
గాను, మరియు ఒక ఉపదేశకుని గాను చేయ-
బడుదువు.

23 ఏలయనగా ఇదిగో, ఏ దినమునైతే వారు
నాకు వ్యతిరేకముగా తిరుగబడుదురో, నేను
వారిని ఒక బాధాకరమైన శాపముతో కూడ
శపించెదను, మరియు కేవలము, వారు కూడా నాకు
వ్యతిరేకముగా తిరుగబడితే తప్ప, వారికి నీ
సంతానముపై ఎట్టి శక్తియు ఉండదు.
24 మరియు వారు నాకు వ్యతిరేకముగా
తిరుగుబాటు చేసిన యెడల, వారు నీ
సంతానమును స్మరణ మార్గములలో పురి-
గొల్పుటకు ఒక కొరడా వలే ఉందురు.

## అధ్యాయము 3

*లీహై కుమారులు కంచు యొక్క పలకలను సంపాదించుటకు యెరూషలేమునకు తిరిగి వెళ్ళుదురు — లేబన్ పలకలను ఇచ్చుటకు తిరస్కరించును — నీఫై తన సహోదరులను హెచ్చరించును మరియు ప్రోత్సహించును — లేబన్ వారి ఆస్థిని దొంగిలించును మరియు వారిని సంహరించుటకు ప్రయత్నించును — లేమన్ మరియు లెముయెల్ నీఫైని మరియు శామ్‌ను కొట్టుదురు మరియు ఒక దేవదూత ద్వారా గద్దింపబడుదురు. సుమారు క్రీ.పూ. 600—592. సం.*

మరియు ఇది జరిగెను, నీఫై అను నేను ప్రభువుతో
మాట్లాడిన తరువాత నా తండ్రి యొక్క
గుడారమునకు తిరిగి వచ్చితిని.
2 మరియు ఇది జరిగెను, అతడు నాతో
మాటలాడుచు ఇట్లనెను: ఇదిగో, నేనొక
స్వప్నమును కంటిని, దాని యందు నీవు మరియు
నీ సహోదరులు యెరూషలేమునకు తిరిగి వెళ్ళ-
వలెనని ప్రభువు నన్ను ఆజ్ఞాపించెను.
3 ఏలయనగా ఇదిగో, లేబన్ యూదుల యొక్క
వృత్తాంతమును మరియు నా పితరుల యొక్క
వంశావళిని కలిగియున్నాడు; మరియు అవి కంచు
యొక్క పలకలపై చెక్కబడియున్నవి.
4 అందువలన, నీవు మరియు నీ సహోదరులు
లేబన్ ఇంటికి వెళ్ళవలెనని మరియు ఆ
వృత్తాంతములను కోరవలెనని మరియు వాటిని
ఇక్కడకు అరణ్యములోనికి తీసుకొని రావలె-
ననియు ప్రభువు నన్ను ఆజ్ఞాపించెను.
5 మరియు ఇదిగో, ఇప్పుడు నీ సహోదరులు,
నేను వారి నుండి కోరినదొక, కష్టమైన కార్యమని
చెప్పుచూ సణుగుచున్నారు; అయితే ఇదిగో, నేను
దీనిని వారి నుండి కోరలేదు గాని, ఇది ప్రభువు
యొక్క ఆజ్ఞయైఉన్నది.
6 కాబట్టి నా కుమారుడా వెళ్ళుము మరియు నీవు
ప్రభువుచే అనుగ్రహింపబడుదువు, ఏలయనగా
నీవు సణుగలేదు.
7 మరియు ఇది జరిగెను, నీఫై అను నేను నా
తండ్రితో చెప్పితిని: నేను వెళ్ళి మరియు ప్రభువు
ఆజ్ఞాపించిన కార్యములను చేయుదును,
ఏలయనగా ప్రభువు మనుష్య సంతానమునకు
తాను, వారికి ఆజ్ఞాపించిన కార్యమును వారు
నెరవేర్చునట్లు వారి కొరకొక మార్గమును సిద్ధ-
పరచక ఆయన ఎట్టి ఆజ్ఞలను ఇయ్యడని
నేనెరుగుదును.
8 మరియు ఇది జరిగెను, నా తండ్రి ఈ మాటలు
వినినప్పుడు అతడు మిక్కిలి సంతోషించెను,
ఏలయనగా నేను ప్రభువు చేత ఆశీర్వదింపబడి-
యున్నానని అతడు ఎరిగియుండెను.
9 మరియు నీఫైయను నేను మరియు నా
సహోదరులు యెరూషలేము యొక్క దేశమునకు
వెళ్ళుటకు మా గుడారములతో అరణ్యములో
ప్రయాణము చేసితిమి.
10 మరియు ఇది జరిగెను, మేము యెరూషలేము
యొక్క దేశమునకు వెళ్ళినప్పుడు, నేను మరియు
నా సహోదరులు ఒకరితో నొకరు సంప్రదించు-
కొంటిమి.
11 మరియు మేము—మాలో ఎవడు, లేబన్
ఇంటిలోనికి పోవలెనని చీట్లు వేసితిమి. మరియు
ఇది జరిగెను, చీటి లేమన్ పైన వచ్చెను; మరియు
లేమన్, లేబన్ యొక్క ఇంటిలోనికి వెళ్ళెను మరియు
అతడు, తన ఇంటిలో కూర్చొనియుండగా, వానితో
మాట్లాడెను.
12 మరియు అతడు, కంచు యొక్క పలకలపైన
చెక్కబడియున్న, నా తండ్రి యొక్క వంశావళిని
కలిగియున్న వృత్తాంతములను లేబన్ నుండి
కోరెను.
13 మరియు ఇదిగో ఇది జరిగెను, లేబన్ కోప-
పడెను మరియు తన సముఖము నుండి అతనిని
త్రోసి వేసెను; మరియు ఆ వృత్తాంతములను,
అతడు కలిగియుండుటకు అతడు ఇష్టపడలేదు,
అందువలన, అతడు అతనితో ఇట్లనెను: ఇదిగో,

నీవు ఒక దొంగవు మరియు నేను నిన్ను సంహరించెదను.

14 కానీ లేమన్, అతని సమక్షమునుండి పారిపోయెను; మరియు లేబన్ చేసిన క్రియలను మాతో చెప్పెను. మరియు మేము మిక్కిలి దుఃఖించుట మొదలు పెట్టితిమి; మరియు నా సహోదరులు, అరణ్యములోనున్న నా తండ్రి యొద్దకు తిరిగి పోవుటకు సిద్ధముగానుండిరి.

15 కానీ ఇదిగో, నేను వారితో: ప్రభువు జీవించియుండగా మరియు మనము జీవించి యుండగా మనము అరణ్యములోనున్న మన తండ్రి యొద్దకు, ప్రభువు మనకు ఆజ్ఞాపించిన కార్యమును సాధించునంత వరకు మనము దిగి వెళ్లమని చెప్పితిని.

16 అందువలన, ప్రభువు యొక్క ఆజ్ఞలను పాటించుటలో మనము నమ్మకముగా ఉందము; కాబట్టి మనము, మన తండ్రి యొక్క స్వాస్థ్యమైన దేశమునకు మనము దిగి వెళ్ళుదము. ఏలయనగా ఇదిగో, అతడు బంగారమును మరియు వెండిని మరియు సమస్త విధమైన ఐశ్వర్యమును వదిలివేసెను. మరియు అతడు ఇదంతయు ప్రభువు యొక్క ఆజ్ఞలను బట్టి చేసెను.

17 ఏలయనగా, జనుల దుష్టత్వము నిమిత్తము యెరూషలేము నాశనము చేయబడవలెనని అతడు యెరిగెను.

18 ఏలయనగా ఇదిగో, వారు ప్రవక్తల యొక్క మాటలను తిరస్కరించిరి; అందువలన, నా తండ్రి ఆ దేశము నుండి బయటకు పారిపొమ్మని, అతడు ఆజ్ఞాపించబడిన తరువాత ఆ దేశములో నివసించియుండిన యెడల, ఇదిగో, అతడు కూడ నశించియుండే వాడు. అందువలన అతడు, ఆ యొక్క దేశము నుండి బయటకు పారిపోవుట అవసరమైయున్నది.

19 మరియు ఇదిగో, మన పితరుల యొక్క భాషను మనము, మన సంతానము కొరకు భద్రపరచునట్లు, మనము ఈ వృత్తాంతములను సంపాదించుట, దేవుని యందు వివేకమై యున్నది.

20 మరియు లోకము ప్రారంభమైనది మొదలుకొని ఇప్పటివరకు ఆత్మ మరియు దేవుని యొక్క శక్తి ద్వారా పరిశుద్ధ ప్రవక్తలకు అప్పగించబడి, వారందరి నోటిద్వారా పలుకబడిన మాటలను కూడ, వారి కొరకు మనము భద్రపరచవలెను.

21 మరియు ఇది జరిగెను, ఈ విధమైన భాషతో నేను నా సహోదరులను, వారు దేవుని యొక్క ఆజ్ఞలను పాటించుటలో విశ్వాసముగా యుండునట్లు ఒప్పించితిని.

22 మరియు ఇది జరిగెను, మేము మా యొక్క స్వాస్థ్యమైన దేశమునకు దిగివెళ్ళితిమి, మరియు మేము మా బంగారమును మరియు మా వెండిని మరియు మా ప్రశస్థ వస్తువులను సమకూర్చుకొంటిమి.

23 మరియు ఈ వస్తువులను మేము సమకూర్చుకొనిన తరువాత మేము లేబన్ యొక్క ఇంటికి తిరిగి ఎక్కివెళ్ళితిమి.

24 మరియు ఇది జరిగెను, మేము లేబన్ దగ్గరికి లోనికి వెళ్ళితిమి మరియు కంచు యొక్క పలకలపైన చెక్కబడియున్న వృత్తాంతములను, అతడు, మాకియ్యవలెనని వాటి నిమిత్తము మేము మా బంగారమును మరియు మా వెండిని మరియు మా సమస్త ప్రశస్థ వస్తువులు మేము అతనికిచ్చెదమని అతనిని కోరితిమి.

25 మరియు ఇది జరిగెను, లేబన్ మా ఆస్థిని చూచినప్పుడు మరియు అది మిక్కిలి గొప్పదైనందున, అతడు దాని యెడల ఎంతగానో దురాశపడి, అతడు మా ఆస్థిని పొందునట్లు, అతడు మమ్ములను బయటికి త్రోసివేసి, మమ్ములను సంహరించుటకు తన సేవకులను పంపించెను.

26 మరియు ఇది జరిగెను, మేము లేబన్ యొక్క సేవకుల యెదుట పారిపోతిమి, మరియు మా ఆస్థిని మేము వెనుక వదలివేయవలసి వచ్చెను మరియు అది లేబన్ చేతులలో పడెను.

27 మరియు ఇది జరిగెను, మేము అరణ్యములోనికి పారిపోతిమి మరియు లేబన్ యొక్క సేవకులు, మమ్ములను అందుకొన లేదు మరియు మేము ఒక రాతి యొక్క సందులో మమ్ములను దాచుకొంటిమి.

28 మరియు ఇది జరిగెను, లేమన్, నాతో కోపముగానుండెను మరియు నా తండ్రితో కూడ; మరియు లెముయెల్ కూడ, ఏలయనగా అతడు, లేమన్ యొక్క మాటలను ఆలకించుచుండెను. అందువలన, లేమన్ మరియు లెముయెల్, వారి తమ్ములమైన మాతో చాల కఠినమైన మాటలు మాట్లాడిరి మరియు వారు, మమ్ములను ఒక దండముతో కూడా కొట్టిరి.

29 మరియు ఇది జరిగెను, వారు మమ్ములను దండముతో కొట్టుచున్నప్పుడు. ఇదిగో, ప్రభువు యొక్క దేవదూత వచ్చి మరియు వారి ముందర నిలిచెను; మరియు అతడు వారితో మాట్లాడి ఇట్లనెను: మీరు, మీ తమ్ముని దండముతో ఎందుకు కొట్టుచున్నారు? ప్రభువు అతనిని, మీపై ఒక అధిపతిగా ఏర్పాటు చేసెననియు మరియు ఇది మీ దుర్నీతుల నిమిత్తమేనని మీరెరుగరా? ఇదిగో, మీరు తిరిగి యెరూషలేమునకు ఎక్కిపోవుదురు మరియు ప్రభువు లేబన్‌ను మీ చేతులకు అప్పగించును.

30 మరియు దేవదూత మాతో మాట్లాడిన తరువాత, అతడు వెడలిపోయెను.

31 దేవదూత వెడలిపోయిన తరువాత, లేమన్ మరియు లెమూయెల్ తిరిగి సణుగ నారంభించి ఇట్లనిరి: ప్రభువు లేబన్‌ను, మన చేతులకప్పగించుట యెట్లు సాధ్యము? ఇదిగో, అతడు ఒక బలమైన మనుష్యుడు, మరియు అతడు, ఏబది మందిని ఆజ్ఞాపించగలడు, అంతేకాకుండా, అతడు ఏబదిమందిని సంహరించగలడు కూడా; అప్పుడు మనలను ఎందుకు కాదు?

## అధ్యాయము 4

*నీఫై ప్రభువు యొక్క ఆజ్ఞననుసరించి లేబన్‌ను సంహరించును మరియు ఆ తరువాత యుక్తి చేత కంచు యొక్క పలకలను సంపాదించును—జోరమ్ అరణ్యములోని లీహై కుటుంబముతో కలియుటకు కోరుకొనును. సుమారు క్రీ.పూ. 600—592. సం.*

మరియు ఇది జరిగెను, నేను నా సహోదరులతో ఇట్లనుచూ మాట్లాడితిని: మనము యెరూషలేమునకు తిరిగి ఎక్కి వెళ్ళుదము మరియు మనము ప్రభువు యొక్క ఆజ్ఞలను పాటించుటలో నమ్మకముగా ఉందము; ఏలయనగా ఇదిగో, ఆయన భూనివాసులందరికన్నను బలవంతుడు, అప్పుడు లేబన్ కంటెను మరియు అతని ఏబది మంది కంటెను, అంతేకాకుండా, లేక అతని పదుల వేల మంది కంటే కూడ ఎందుకు ఎక్కువ బలవంతుడు కాకూడదు?

2 కాబట్టి మనము ఎక్కి వెళ్ళుదము; మనము మోషే వలే బలముగా నుందము; ఏలయనగా, అతడు నిజముగా ఎఱ్ఱ సముద్రపు నీళ్ళతో మాట్లాడెను మరియు అవి ఇటు-అటు విడిపోయెను, మరియు మన పితరులు దాని గుండా, చెర నుండి బయటికి ఆరిన నేలను వచ్చిరి మరియు ఫరో యొక్క సైన్యములు అనుసరించిరి మరియు ఎఱ్ఱ సముద్రపు నీళ్ళలో మునిగిపోయిరి.

3 ఇప్పుడు ఇదిగో, ఇది నిజమని మీరెరుగుదురు: మరియు ఒక దేవదూత మీతో మాట్లాడెనని కూడ మీరెరుగుదురు; అందువలన మీరు సందేహపడనేల? మనము ఎక్కి వెళ్ళుదము; ప్రభువు మన పితరులకు వలే మనలను కూడ విడిపించుటకును మరియు ఐగుప్తీయుల వలే లేబన్‌ను కూడ, నాశనము చేయుటకు సమర్థుడై యున్నాడు.

4 ఇప్పుడు, నేను ఈ మాటలను పలికినప్పుడు వారు ఇంకను కోపముతో నుండిరి, మరియు ఇంకను సణుగుట కొనసాగించిరి; అయినను యెరూషలేము యొక్క ప్రాకారము వెలుపలకు మేము వచ్చువరకు వారు నన్ను అనుసరించిరి.

5 మరియు అది రాత్రి అయ్యుండెను; మరియు నేను వారు తమను ప్రాకారము వెలుపల దాచుకొనునట్లు చేసితిని, మరియు వారు, తమను తాము దాచుకొనిన తరువాత నీఫై అను నేను, పట్టణములోనికి జారుకొంటిని మరియు లేబన్ యొక్క ఇంటి వైపు ముందుకు సాగితిని.

6 మరియు నేను చేయవలసిన క్రియలేమో ముందుగా ఎరుగక ఆత్మ చేత నడిపింపబడితిని.

7 అయినప్పటికినీ నేను ముందుకు సాగితిని మరియు నేను లేబన్ యొక్క ఇంటి దగ్గరకు వచ్చుచుండగా నేను ఒక మనుష్యుని చూచితిని మరియు అతడు నేల మీద నా యెదుట పడియుండెను, ఏలయనగా అతడు మద్యముతో మత్తుడై యుండెను.

8 మరియు నేనతని యొద్దకు వచ్చినప్పుడు, అతడు లేబన్ అని నేను కనుగొంటిని.

9 మరియు నేనతని ఖడ్గమును చూచితిని మరియు నేను దానిని, దాని యొక్క ఒరనుండి బయటికి తీసితిని; మరియు దాని పిడి మేలిమి బంగారపుదై యుండెను, మరియు దాని పనితనము అతి శ్రేష్ఠమైయుండెను మరియు దాని అలుగు మిక్కిలి అమూల్యమైన ఉక్కుదైయుండుట నేను చూచితిని.

10 మరియు ఇది జరిగెను, లేబన్‌ను నేను చంప-
వలెనని ఆత్మ ద్వారా, నేను ప్రేరేపింపబడితిని;
కానీ, నా హృదయములో నేనిట్లనుకొంటిని;
నేనెన్నడును మనుష్యుని యొక్క రక్తమును
చిందించలేదు మరియు నేను కృంగితిని మరియు
నేనతని చంపవలసి రాకూడదని కోరితిని.
11 మరియు ఆత్మ నాతో తిరిగి చెప్పెను:
ఇదిగో, ప్రభువు అతనిని నీ చేతులకప్పగించి
యున్నాడు; అవును, మరియు అతడు, నా స్వంత
ప్రాణమును తీసివేయుటకు ప్రయత్నించెనని
కూడ నేనెరుగుదును; అవును, మరియు అతడు
ప్రభువు యొక్క ఆజ్ఞలను వినడని; మరియు
అతడు మా ఆస్థిని కూడ తీసుకొనెను.
12 మరియు ఇది జరిగెను, ఆత్మ నాతో తిరిగి
చెప్పెను: అతనిని సంహరించుము; ఏలయనగా
ప్రభువు, అతనిని నీ చేతులకప్పగించి యున్నాడు.
13 ఇదిగో, ప్రభువు తన నీతి ఉద్దేశములను
నెరవేర్చుటకు దుష్టులను సంహరించును; ఒక
జనాంగము అవిశ్వాసములో క్షీణించి మరియు
నశించుట కంటే ఒక మనుష్యుడు నశించుట మేలు.
14 మరియు ఇప్పుడు, నీఫై అను నేను, ఈ
మాటలు వినినప్పుడు అరణ్యములో ప్రభువు
నాతో, నీ సంతానము నా ఆజ్ఞలను పాటించినంత
వరకు, వాగ్దాన దేశములో వారు వర్ధిల్లుదురని
చెప్పిన ఆయన మాటలను నేను జ్ఞాపకము
చేసుకొంటిని.
15 అవును, మరియు వారు ధర్మశాస్త్రమును
కలిగియుంటే తప్ప, వారు మోషే ధర్మశాస్త్రము
ప్రకారము ప్రభువు యొక్క ఆజ్ఞలను పాటించ-
లేరని కూడా నేను తలంచితిని.
16 మరియు ధర్మశాస్త్రము కంచు యొక్క పలకలపైన
చెక్కబడి యున్నదని కూడా నేనెరుగుదును.
17 మరియు తిరిగి నేను, ఆయన ఆజ్ఞల
ప్రకారము ఆ వృత్తాంతములను పొందవలెనని—
ఈ కారణము చేతనె, ప్రభువు లేబన్‌ను నా చేతుల-
కప్పగించెనని నేనెరుగుదును.
18 కాబట్టి నేను, ఆత్మ యొక్క స్వరమునకు
లోబడితిని మరియు లేబన్‌ను తల యొక్క
వెంట్రుకలతో పట్టుకొంటిని మరియు అతని
స్వంత ఖడ్గముతో అతని తలను కొట్టివేసితిని.
19 మరియు నేను అతని తలను, అతని
ఖడ్గముతోనే కొట్టివేసిన తరువాత, నేను లేబన్
యొక్క వస్త్రములను తీసికొని; మరియు నా
స్వంత శరీరము పైన ధరించుకొంటిని; అంతే-
కాకుండా, ప్రతి విధమును కూడ; మరియు నేను
అతని కవచమును నా నడుమునకు చుట్టు కట్టు-
కొంటిని.
20 మరియు నేను ఇది చేసిన తరువాత, నేను
లేబన్ యొక్క ధనాగారము వైపు వెళ్ళితిని. మరియు
నేను లేబన్ యొక్క ధనాగారము వైపునకు వెళ్ళు-
చుండగా; ఇదిగో, ధనాగారము యొక్క తాళపు
చెవులను కలిగిన లేబన్ యొక్క సేవకుని నేను
చూచితిని. మరియు అతడు నాతో కూడ
ధనాగారములోనికి వెళ్ళవలెనని లేబన్ యొక్క
స్వరములో అతనిని ఆజ్ఞాపించితిని.
21 మరియు అతడు నన్ను తన యజమాని
లేబన్ అనుకొని, ఏలయనగా అతడు ఆ వస్త్రము-
లను మరియు నా నడుమునకు కట్టుకొనియున్న
ఖడ్గమును కూడ చూచెను.
22 మరియు అతడు నాతో యూదుల యొక్క
పెద్దలను గూర్చి మాట్లాడెను. అతడు తన
యజమాని లేబన్ రాత్రి వారి మధ్య నుండుటకు
బయటికి వెళ్ళెనని ఎరిగియుండెను.
23 మరియు నేను అతనితో నేనే లేబన్ అయి-
నట్లుగా మాట్లాడితిని.
24 మరియు కంచు యొక్క పలకలపైనున్న
చెక్కడములను ప్రాకారముల వెలుపలనున్న నా
జ్యేష్ఠ సహోదరుల యొద్దకు నేను కొనిపోవలెనని
నేను అతనితో చెప్పితిని.
25 మరియు అతడు నన్ను అనుసరించవలెనని
కూడ నేను అతనిని ఆజ్ఞాపించితిని.
26 మరియు అతడు నేను సంఘము యొక్క
సహోదరులను గూర్చి మాట్లాడితిననియు మరియు
నేను సంహరించిన లేబన్ నిజముగా నేనే అనియు
అనుకొనెను. అందువలన అతడు నన్ను
అనుసరించెను.
27 మరియు ప్రాకారము వెలుపలనున్న నా
సహోదరుల యొద్దకు వెళ్ళుచుండగా అతడు నాతో
యూదుల యొక్క పెద్దలను గూర్చి అనేక
పర్యాయములు మాట్లాడెను.
28 మరియు ఇది జరిగెను, లేమన్ నన్ను చూచి-
నప్పుడు, అతడు మిక్కిలి భయపడెను మరియు
లెమూయెల్ మరియు శామ్ కూడా. మరియు వారు
నా సమక్షము నుండి పారిపోయిరి; ఏలయనగా

వారు, అది లేబన్ అనియు మరియు అతడు నన్ను సంహరించి యుండెననియు మరియు వారి ప్రాణములు కూడ తీసివేయ ప్రయత్నించవచ్చెనని అనుకొనిరి.

29 మరియు ఇది జరిగెను, నేను వారిని పిలిచితిని; మరియు వారు నన్ను వినిరి, అందువలన వారు నా సమక్షము నుండి పారిపోవుట మానిరి.

30 మరియు ఇది జరిగెను, లేబన్ సేవకుడు నా సహోదరులను చూచినప్పుడు అతడు కంపించుట మొదలు పెట్టెను, మరియు నా యెదుట నుండి పారి-పోవుటకును మరియు యెరూషలేము పట్టణము-నకు తిరిగి పోనైయుండెను.

31 మరియు ఇప్పుడు, నీఫై అను నేను, ఆకార-మందు పెద్దగా నున్న మనుష్యుడను మరియు ప్రభువు నుండి అధికముగా బలమును పొందిన వాడను కూడ, కావున నేను లేబన్ యొక్క సేవకుని పట్టుకొని మరియు అతడు పారిపోకుండ యుండునట్లు అతనిని నిరోధించితిని.

32 మరియు ఇది జరిగెను, నేను అతనితో మాట్లాడితిని, అతడు నా మాటలను ఆలకించిన యెడల ప్రభువు జీవించియుండగా మరియు నేను జీవించియుండగా, అతడు మా మాటలను ఆలకించినట్లయితే మేము, అతని ప్రాణమును విడిచిపెట్టుదుము.

33 మరియు నేను అతనితో ఒక ప్రమాణ పూర్వకముగా కూడా, అతడు భయపడవలసిన అవసరము లేదని అతడు మాతో అరణ్యము-లోనికి దిగివెళ్ళిన యెడల, మా వలే అతడు కూడ ఒక స్వతంత్ర మనుష్యునిగా వుండునని చెప్పితిని.

34 మరియు నేను, ఇంకా అతనితో ఇట్లు చెప్పుచూ: నిశ్చయముగా ప్రభువు, మమ్ములను ఈ కార్యమును చేయుమని మాకు ఆజ్ఞాపించెను; మరియు మనము ప్రభువు యొక్క ఆజ్ఞలను పాటించుటలో శ్రద్ధగా యుండవలదా? అందువలన, నీవు అరణ్యములోనికి నా తండ్రి యొద్దకు దిగి వచ్చిన యెడల, నీకు మాతో స్థానము కలుగును.

35 మరియు ఇది జరిగెను, నేను చెప్పిన మాట-లను బట్టి జోరమ్ ధైర్యము తెచ్చుకొనెను. ఆ సేవకుని పేరు జోరమ్; మరియు అతడు అరణ్యములోనికి మా తండ్రి వద్దకు దిగి వెళ్ళుదునని అతడు వాగ్దానము చేసెను. అవును, మరియు ఆ సమయము మొదలుకొని తాను, మాతో ఉండెదనని కూడా అతడు మాకొక ప్రమాణము చేసెను.

36 ఇప్పుడు, అరణ్యములోనికి మా ప్రయాణమును గూర్చి, యూదులు తెలుసుకొన-రాదని లేని యెడల వారు మమ్ములను వెంబడించి, మరియు మమ్ములను నాశనము చేయుదురని ఈ కారణము చేత అతడు మాతో ఉండిపోవలెనని మేము కోరితిమి.

37 మరియు ఇది జరిగెను, జోరమ్ మాతో ప్రమాణము చేసినప్పుడు, అతనిని గూర్చిన మా భయములు తొలగిపోయెను.

38 మరియు ఇది జరిగెను, మేము ఆ కంచు యొక్క పలకలను మరియు లేబన్ యొక్క సేవకుని తీసుకొని మరియు అరణ్యములోనికి వెడలిపోతిమి, మరియు మా తండ్రి గుడారము నొద్దకు ప్రయాణము చేసితిమి.

## అధ్యాయము 5

*శరయ లీహైకి వ్యతిరేకముగా ఫిర్యాదు చేయును—వారి కుమారులు తిరిగి వచ్చుటను బట్టి ఇరువురు ఆనందించుదురు—వారు బలులనర్పించుదురు—కంచు యొక్క పలకలు మోషే మరియు ప్రవక్తల రచనలను కలిగి యుండును—ఆ పలకలు లీహైని యోసేపు యొక్క వంశస్థునిగా గుర్తించును—లీహై తన సంతానమును గూర్చియు మరియు ఆ పలకల యొక్క భద్రతను గూర్చియు ప్రవచించును. సుమారు క్రీ.పూ. 600—592. సం.*

మరియు ఇది జరిగెను, మేము అరణ్యములోనికి మా తండ్రి యొద్దకు దిగి వచ్చిన తరువాత, ఇదిగో, అతడు ఆనందముతో నింపబడెను, మరియు నా తల్లి శరయ కూడ మిక్కిలి సంతోషించెను, ఏలయనగా ఆమె నిజముగా మా నిమిత్తము సంతాపపడెను.

2 ఏలయనగా ఆమె, మేము అరణ్యములో నశించితిమని తలంచెను; మరియు నా తండ్రికి వ్యతిరేకముగా ఫిర్యాదు కూడా చేసెను, అతడొక దార్శనిక మనుష్యుడని అతనితో చెప్పుచూ: ఇదిగో, నీవు మమ్ములను మా యొక్క స్వాస్థ్యమైన దేశము నుండి బయటికి నడిపించితివి మరియు

నా కుమారులు ఇక లేరు మరియు మనము
అరణ్యములో నశించుచున్నామని చెప్పుచుండెను.
3 మరియు ఈ విధమైన భాషలో నా తల్లి నా
తండ్రికి వ్యతిరేకముగా ఫిర్యాదు చేసెను.
4 మరియు ఇది జరిగియుండెను, నా తండ్రి
ఆమెతో మాట్లాడి ఇట్లనెను: నేను ఒక దార్శనిక
మనుష్యుడనని నేనెరుగుదును; నేను దేవుని
యొక్క క్రియలను దర్శనము నందు చూసి
యుండని యెడల, దేవుని మంచితనమును
నేనెరుగక యుండెడి వాడను. కానీ యెరూషలేము
నందే నిలిచియుండెడి వాడను, మరియు నా
సహోదరులతో పాటు నశించి యుందును.
5 అయితే ఇదిగో, నేనొక వాగ్దాన దేశమును
పొందితిని, ఆ విషయముల యందు నేను
ఆనందించుచున్నాను; అవును, మరియు నేను,
ప్రభువు నా కుమారులను లేబన్ యొక్క
హస్తముల నుండి విడిపించునని మరియు వారిని
అరణ్యములోనికి తిరిగి మన వద్దకు తీసికొని
వచ్చునని నేనెరుగుదును.
6 మరియు ఈ విధమైన భాషతో నా తండ్రి
లీహై, మేము అరణ్యములో యూదుల యొక్క
వృత్తాంతమును పొందుటకు యెరూషలేము
దేశమునకు ప్రయాణము చేయుచుండగా, నా తల్లి
శరయను మా గురించి ఓదార్చెను.
7 మరియు మేము నా తండ్రి యొక్క గుడారము-
నకు తిరిగి వచ్చినప్పుడు, ఇదిగో, వారి
ఆనందము సంపూర్ణమాయెను మరియు నా తల్లి
ఓదార్చబడెను.
8 మరియు ఆమె మాట్లాడి ఇట్లనెను: ఇప్పుడు
నేను ప్రభువు నా భర్తను అరణ్యములోనికి పారి-
పొమ్మని ఆజ్ఞాపించియున్నాడని నిశ్చయముగా
ఎరుగుదును. అవును, మరియు నేను ప్రభువు నా
కుమారులను రక్షించెనని కూడా మరియు లేబన్
చేతులలోనుండి వారిని విడిపించెననియు మరియు
ప్రభువు వారికి ఆజ్ఞాపించిన కార్యమును వారు
నెరవేర్చుటకు వారికి శక్తి నిచ్చియున్నాడనియు
నిశ్చయముగా ఎరుగుదును. మరియు ఈ విధమైన
భాషలో ఆమె పలికెను.
9 మరియు ఇది జరిగెను, వారు మిక్కిలి
ఆనందించిరి మరియు వారు ప్రభువునకు బలిని
మరియు దహన బలులను అర్పించిరి, మరియు
వారు ఇశ్రాయేలు యొక్క దేవునికి కృతజ్ఞతలు
చెల్లించిరి.
10 మరియు వారు, ఇశ్రాయేలు యొక్క దేవునికి
కృతజ్ఞతలు చెల్లించిన తరువాత, నా తండ్రి,
లీహై, కంచు యొక్క పలకలపై చెక్కబడిన
వృత్తాంతములను తీసుకొని, మరియు అతడు
వాటిని మొదటి నుండి పరిశోధించెను.
11 మరియు అతడు మోషే యొక్క ఐదు
గ్రంథములను అవి కలిగియుండుట చూచెను,
అవి లోకము యొక్క సృష్టి యొక్క మరియు మన
మొదటి తల్లిదండ్రులైన ఆదాము మరియు హవ్వల
యొక్క కూడ వృత్తాంతము నిచ్చెను.
12 మరియు యూదుల యొక్క వృత్తాంతము ఆది
నుండి, యూదా రాజైన సిద్కియా పరిపాలన
యొక్క ఆరంభము వరకు కూడా.
13 మరియు పరిశుద్ధ ప్రవక్తల యొక్క
ప్రవచనములు కూడ ఆది నుండి సిద్కియా యొక్క
పరిపాలన యొక్క ఆరంభము వరకు కూడా,
మరియు యిర్మీయా నోటి ద్వారా పలుకబడిన
అనేక ప్రవచనములు కూడ కలిగియుండెను.
14 మరియు ఇది జరిగెను, నా తండ్రి లీహై,
ఆ కంచు యొక్క పలకలపైన తన పితరుల
యొక్క వంశావళిని కూడా కనుగొనెను; అందు-
వలన, అతడు యోసేపు యొక్క వంశస్థుడని
అతడు ఎరిగెను, మరిముఖ్యముగా, ఆ
యాకోబు కుమారుడైన యోసేపు, ఎవరైతే
ఐగుప్తులోనికి అమ్మబడి మరియు ఎవరైతే ప్రభువు
యొక్క హస్తము చేత అతడు, తన తండ్రి
యాకోబును మరియు అతని కుటుంబమంతటిని
కరువులో నశించకుండా కాపాడుటకు రక్షింప-
బడిన వాడు.
15 మరియు వారిని కాపాడిన ఆ దేవుని చేతనే
చెర నుండి బయటకు మరియు ఐగుప్తు యొక్క
దేశము నుండి బయటకు నడిపించబడిరి.
16 మరియు ఆ విధముగా నా తండ్రి లీహై, తన
పితరుల యొక్క వంశావళిని కనుగొనెను మరియు
లేబన్ కూడ యోసేపు యొక్క వంశస్థుడై-
యుండెను, అందువలన, అతడు మరియు అతని
పితరులు ఆ వృత్తాంతములను వ్రాసిరి.
17 మరియు ఇప్పుడు నా తండ్రి, ఈ విషయము-
లన్నిటినీ చూచినప్పుడు, అతడు ఆత్మతో నింప-

బడెను మరియు తన సంతానమును గూర్చి ప్రవచించుట మొదలు పెట్టెను—

18 ఈ కంచు యొక్క పలకలు ముందుకు అతని సంతానమైన సమస్త జనములకు, వంశములకు, భాషలకు మరియు జనులకు వెళ్ళవలెను.

19 అందువల్ల, ఈ కంచు యొక్క పలకలు ఎన్నడును నాశనము కారాదని అతడు చెప్పెను; కాలముతో పాటు అవి ప్రకాశహీనము కారాదని మరియు అతని సంతానమును గూర్చిన అనేక విషయములను అతడు ప్రవచించెను.

20 మరియు ఇది జరిగెను, ఇంత వరకు నేను మరియు నా తండ్రి, ప్రభువు మాకు ఆజ్ఞాపించిన ఆజ్ఞలన్నిటినీ నెరవేర్చితిమి.

21 మరియు ప్రభువు మాకు ఆజ్ఞాపించిన వృత్తాంతములను మేము సంపాదించితిమి, మరియు వాటిని పరిశోధించి మరియు అవి కోరదగినవని కనుగొంటిమి; అంతేకాకుండా, అవి మాకు గొప్ప విలువైనవి కూడ. ఏలయనగా మేము వాటి ద్వారా మా పిల్లల కొరకు ప్రభువు యొక్క ఆజ్ఞలను భద్రపరచగలము.

22 అందువలన, మేము అరణ్యములో వాగ్దాన దేశము వైపు ప్రయాణము చేయుచుండగా, మేము వాటిని తీసికొని పోవుట, ప్రభువు నందు వివేకమైయుండెను.

## అధ్యాయము 6

*నీఫై దేవుని యొక్క క్రియలను గూర్చి వ్రాయును —నీఫై యొక్క ఉద్దేశ్యము అబ్రాహాము యొక్క దేవుని యొద్దకు రమ్మని మరియు రక్షణ పొందుమని మనుష్యులను ఒప్పించుటయే. సుమారు క్రీ.పూ. 600—592. సం.*

మరియు ఇప్పుడు, నీఫైయను నేను, నా పితరుల యొక్క వంశావళిని నా యొక్క వృత్తాంతము యొక్క ఈ భాగమందు ఇయ్యుట లేదు, లేక నేను వ్రాయుచున్న ఈ పలకలపైన, తరువాత మరెన్నడూ కూడా ఇవ్వను. ఏలయనగా, అది నా తండ్రి చేత చేయబడిన వృత్తాంతములో ఇయ్యబడినది. అందువలన, దానిని నా ఈ గ్రంథములో నేను వ్రాయుట లేదు.

2 ఏలయనగా, నాకు మేము యోసేపు వంశస్థులము అని చెప్పుటయే చాలును.

3 మరియు నా తండ్రిని గూర్చిన, అన్ని కార్యముల యొక్క ఒక పూర్తి వృత్తాంతమును వ్రాయుదునా లేదా అనునది నాకు ప్రాముఖ్యమైనది కాదు, ఏలయనగా అవి ఈ పలకలపై వ్రాయుట సాధ్యము కాదు, ఏలయనగా, నేను దేవుని క్రియలను గూర్చి వ్రాయుటకు స్థలమును కోరుదును.

4 ఎందుకనగా, నా ఉద్దేశము యొక్క పరిపూర్ణత, నేను మానవులను అబ్రాహాము యొక్క దేవుడు, మరియు ఇస్సాకు యొక్క దేవుడు, మరియు యాకోబు యొక్క దేవుని వద్దకు వచ్చి, మరియు రక్షింపబడుడని ఒప్పించుటయే.

5 అందువలన, లోకమునకు ప్రీతికరమైన విషయములను నేను వ్రాయను, కానీ దేవునికి ప్రీతికరమైన మరియు లోక సంబంధులు కాని వారికి.

6 అందువలన, నేను నా సంతానమునకు ఈ పలకలను వారు మనుష్య సంతానమునకు విలువ లేని వాటితో నింపరాదని ఆజ్ఞాపించెదను.

## అధ్యాయము 7

*లీహై కుమారులు యెరూషలేమునకు తిరిగి వెళ్ళి మరియు ఇష్మాయెల్‌ను మరియు అతని కుటుంబమును తమతో, తమ ప్రయాణములో చేరవలెనని ఆహ్వానించెదరు—లేమన్ మరియు ఇతరులు తిరుగబడుదురు—నీఫై తన సహోదరులను ప్రభువు నందు విశ్వాసము కలిగి యుండమని భోధించును—వారు అతనిని త్రాళ్ళతో కట్టివేయుదురు మరియు అతని నాశనమును యోచించుదురు—అతడు విశ్వాసము యొక్క శక్తి ద్వారా విడిపింపబడును—అతని సహోదరులు క్షమాపణ అడుగుదురు—లీహై మరియు అతని సముదాయము బలిని మరియు దహనబలులను అర్పింతురు. సుమారు క్రీ.పూ. 600—592. సం.*

మరియు ఇప్పుడు, మీరు ఇది తెలుసుకొనవలెనని నేను కోరుదును, నా తండ్రి లీహై, తన సంతానమును గూర్చి ప్రవచించుట ముగించిన తరువాత ఇది జరిగెను, ప్రభువు అతనితో తిరిగి

ఇట్లనుచూ మాట్లాడెను, ఏలయనగా లీహై, తన
కుటుంబముతో అరణ్యములోనికి ఒంటరిగా
వెళ్ళుట అతనికి తగదు, కానీ వాగ్దాన దేశములో
ప్రభువునకు, అతని కుమారులు సంతానమును
కలుగజేయునట్లు కుమార్తెలను భార్యలుగా
తీసికొనవలెను.
2 మరియు ఇది జరిగెను, నీఫై యను నేను
మరియు నా సహోదరులు యెరూషలేము యొక్క
దేశమునకు తిరిగి వెళ్ళి మరియు ఇష్మాయెల్‌ను
మరియు అతని కుటుంబమును అరణ్యములోనికి
క్రిందికి తీసికొని రావలెనని ప్రభువు అతనిని
ఆజ్ఞాపించెను.
3 మరియు ఇది జరిగెను, నీఫై యను నేను, నా
సహోదరులతో పాటు యెరూషలేమునకు ఎక్కి
వెళ్ళుటకు అరణ్యములోనికి తిరిగి ముందుకు
వెళ్ళితిని.
4 మరియు ఇది జరిగెను, మేము ఇష్మాయెల్
ఇంటికి ఎక్కివెళ్ళితిమి మరియు మేము ఇష్మాయెల్
దృష్టియందు అనుగ్రహము పొందితిమి, దానిని
బట్టి మేము అతనితో ప్రభువు యొక్క మాటలను
పలికితిమి.
5 మరియు ఇది జరిగెను, ప్రభువు ఇష్మాయెల్
యొక్క మరియు అతని కుటుంబము యొక్క
హృదయమును కూడ, వారి యొక్క ప్రయాణము
మాతో పాటు వారు అరణ్యములోని మా తండ్రి
యొక్క గుడారమునకు సాగించునంత మృదువుగా
చేసెను.
6 మరియు ఇది జరిగెను, మేము అరణ్యములో
ప్రయాణము చేయుచుండగా, ఇదిగో లేమన్
మరియు లెముయెల్ మరియు ఇష్మాయెల్ యొక్క
కుమార్తెలలో ఇద్దరు మరియు ఇష్మాయెల్ యొక్క
ఇద్దరు కుమారులు మరియు వారి కుటుంబములు
మాకు వ్యతిరేకముగా తిరుగబాటు చేసిరి; మరి-
ముఖ్యముగా, నీఫైయను నాకు మరియు శామ్,
మరియు వారి తండ్రి ఇష్మాయెల్ మరియు అతని
భార్య మరియు అతని ముగ్గురు ఇతర కుమార్తె-
లకు వ్యతిరేకముగా తిరుగుబాటు చేసిరి.
7 మరియు ఇది జరిగెను, ఆ తిరుగుబాటులో
వారు యెరూషలేము యొక్క దేశమునకు తిరిగి
వెళ్ళవలెనని కోరిరి.
8 మరియు ఇప్పుడు నీఫైయను నేను వారి
హృదయముల యొక్క కాఠిన్యమును బట్టి నొచ్చు-
కొనిన వాడనైనందున, కావున నేను వారితో
ఇట్లనుచూ మాట్లాడితిని, మరిముఖ్యముగా, లేమన్
మరియు లెముయెల్‌తో కూడా: ఇదిగో, మీరు నా
అన్నలు, మరియు మీరు, మీ హృదయముల-
యందు ఏల ఇంత కఠినముగానున్నారు; మీ
మనస్సుల యందు ఇంత గ్రుడ్డిగాను అదియూ
మీ తమ్ముడనైన నేను మీతో మాట్లాడవలసిన,
అవును, మీ కొరకు ఒక మాదిరిగా ఉండవలసిన
అవసరము వచ్చునంతగా ఎందుకున్నారు?
9 మీరు ఆ ప్రభువు యొక్క మాటను ఎందుకు
ఆలకించలేదు?
10 ప్రభువు యొక్క ఒక దూతను మీరు చూసి-
యున్నారని మీరు ఎట్లు మరచిపోయియున్నారు?
11 అవును, లేబన్ చేతులలోనుండి మనలను
విడిపించుటలో మరియు మనము ఆ
వృత్తాంతమును సంపాదించవలెనని కూడ ప్రభువు
మనకొరకు ఎట్టి గొప్ప కార్యములను చేసి
యున్నాడో మీరు ఎట్లు మరచియున్నారు?
12 అవును, మనుష్యుల యొక్క కుమారులు
ప్రభువు నందు విశ్వాసముంచిన యెడల ఆయన
తన చిత్త ప్రకారము వారి కొరకు సమస్త
కార్యములను చేయగలడని మీరు ఎట్లు మరచి-
యున్నారు? అందువలన మనము, ఆయనకు
నమ్మకముగా యుందము.
13 మరియు మనము, ఆయనకు నమ్మకముగా
ఉన్న యెడల, మనము వాగ్దాన దేశమును
పొందుదుము; మరియు యెరూషలేము యొక్క
నాశనమును గూర్చి ప్రభువు మాట నెరవేరునని
ఎప్పుడో రాబోవు కాలమందు మీరు తెలుసు-
కొందురు. ఏలయనగా యెరూషలేము యొక్క
నాశనమును గూర్చి ప్రభువు పలికిన వాక్యము-
లన్నియు తప్పక నెరవేరవలెను.
14 ఏలయనగా ఇదిగో, ప్రభువు యొక్క ఆత్మ
వారితో పనిచేయుట త్వరలోనే మానివేయును;
ఏలయనగా ఇదిగో, ప్రవక్తలను వారు తిరస్కరించిరి
మరియు యిర్మీయాను వారు చెరలో వేసిరి. మరియు
వారు, నా తండ్రిని దేశము నుండి బయటికి
త్రోలివేయునంతగా వారు, నా తండ్రి యొక్క
ప్రాణమును తీసివేయుటకు ప్రయత్నించిరి.
15 ఇప్పుడు ఇదిగో, మీరు యెరూషలేమునకు
తిరిగి వెళ్ళిన యెడల మీరు కూడ వారితో నశించి
పోవుదురని నేను మీతో చెప్పుచున్నాను. మరియు

ఇప్పుడు, మీరు కోరిన యెడల, ఆ దేశమునకు
ఎక్కిపోవుడి మరియు మీరు వెళ్ళిన యెడల, మీరు
కూడ నశించిపోవుదురని నేను మీతో పలికిన
మాటలను జ్ఞాపకముంచుకొనుడి. ఏలయనగా
ప్రభువు యొక్క ఆత్మ, నేను ఇట్లు పలుకవలెనని
నన్ను ప్రేరేపించుచున్నది.
16 మరియు ఇది జరిగెను, నీఫై యను నేను నా
సహోదరులతో ఈ మాటలు పలికినప్పుడు వారు
నాపై కోపము తెచ్చుకొనిరి. మరియు ఇది జరిగెను,
వారు నాపై తమ చేతులు వేసిరి, ఏలయనగా ఇదిగో,
వారు మిక్కిలి ఆగ్రహముతో నుండిరి మరియు
వారు నన్ను త్రాళ్ళతో కట్టివేసిరి. ఏలయనగా,
వారు నా ప్రాణమును తీసివేసి క్రూరమృగములు
హరించునట్లు అరణ్యములో నన్ను వదలి-
వేయుటకు ప్రయత్నము చేసిరి.
17 కానీ ఇది జరిగెను, నేను ప్రభువునకు
ఇట్లనుచూ ప్రార్థన చేసితిని: ఓ ప్రభువా, నీ
యందు నాకున్న విశ్వాసమును బట్టి, నా
సహోదరుల చేతులలోనుండి నన్ను నీవు
విడిపించవా; మరిముఖ్యముగా, నేను కట్టబడి-
యున్న ఈ కట్లను కూడ, నేను త్రెంచి వేయ-
గలుగునట్లు కూడ నాకు బలమునియ్యవా.
18 మరియు ఇది జరిగెను, నేను ఈ మాటలను
పలికినప్పుడు, ఇదిగో, నా చేతుల నుండి మరియు
కాళ్ళ నుండి కట్లు ఊడిపోయెను, మరియు నేను నా
సహోదరుల యెదుట నిలువ బడితిని మరియు
నేను తిరిగి వారితో మాట్లాడితిని.
19 మరియు ఇది జరిగెను, వారు తిరిగి నాపై
కోపము తెచ్చుకొనిరి మరియు నా మీద చేతులు
వేయవలెనని ప్రయత్నము చేసిరి; కానీ ఇదిగో,
ఇష్మాయెల్ కుమార్తెలలో ఒకరు, అవును, మరియు
ఆమె తల్లి కూడ, మరియు ఇష్మాయెల్ యొక్క
కుమారులలో ఒకరు నా సహోదరులతో వారి
హృదయములు మృదుపరచబడునట్లుగా బ్రతి-
మాలిరి; మరియు అప్పుడు వారు నా ప్రాణమును
తీయుటకు ప్రయత్నించుట మానిరి.
20 మరియు ఇది జరిగెను, వారు తమ దుర్మార్గతను
బట్టి వారు నా యెదుట వంగి నమస్కరించిరి
మరియు నాకు వ్యతిరేకముగా వారు చేసిన క్రియ-
లను బట్టి నేను వారిని క్షమించ వలెనని నన్ను
బ్రతిమాలి కొనునంతగా దుఃఖపడిరి.
21 మరియు ఇది జరిగెను, నేను వారు
చేసినదానినంతటిని యథార్థముగా క్షమించితిని,
మరియు వారు క్షమాపణ కొరకు తమ దేవుడైన
ప్రభువునకు ప్రార్థన చేయవలెనని నేను
వారిని హెచ్చరించితిని. మరియు ఇది జరిగెను,
వారు ఆ విధముగా చేసిరి. మరియు వారు
ప్రభువునకు ప్రార్థన చేసిన తరువాత మేము మా
ప్రయాణములో తిరిగి, మా తండ్రి యొక్క
గుడారము వైపునకు ప్రయాణించితిమి.
22 మరియు ఇది జరిగెను, మేము మా తండ్రి
యొక్క గుడారమునకు దిగివచ్చితిమి. మరియు
నేను మరియు నా సహోదరులు మరియు
ఇష్మాయెల్ యొక్క ఇంటి వారందరును నా తండ్రి
యొక్క గుడారమునకు దిగివచ్చిన తరువాత,
వారు దేవుడైన ప్రభువునకు కృతజ్ఞతలు
చెల్లించిరి. మరియు వారు ఆయనకు బలియు
మరియు దహనబలులను అర్పించిరి.

## అధ్యాయము 8

*లీహై జీవవృక్షము యొక్క దర్శనమును చూచును—అతడు దాని ఫలమును తినును మరియు తన కుటుంబము కూడ ఆ విధముగా చేయవలెనని కోరును—అతడు ఇనుము యొక్క దండమునొక దానిని, ఇరుకైన మరియు సంకుచితమైన ఒక మార్గమును మరియు మనుష్యులను పూర్తిగా కప్పివేయు అంధకారము యొక్క పొగమంచును చూచును—శరయ, నీఫై మరియు శామ్ ఆ ఫలమును తిందురు, కానీ లేమన్ మరియు లెముయెల్ తిరస్కరింతురు. సుమారు క్రీ.పూ. 600—592. సం.*

మరియు ఇది జరిగెను, మేము అన్ని రకముల
యొక్క సకల విధమైన విత్తనములను, అన్ని-
రకముల యొక్క ధాన్యము, మరియు అన్ని
రకములైన ఫలముల యొక్క విత్తనములను కూడ
కలిపి సేకరించితిమి.
2 మరియు ఇది జరిగెను, నా తండ్రి అరణ్యములో
నిలిచియుండగా, అతడు మాతో పలికి ఇట్లనెను:
ఇదిగో, నేనొక స్వప్నమును కంటిని లేక ఇతర
వాక్యములలో, నేనొక దర్శనమును చూచితిని.
3 మరియు ఇదిగో, నేను చూచిన దర్శనమును
బట్టి నేను ప్రభువునందు నీఫై మరియు శామ్‌ను

బట్టి కూడ, ఆనందించుటకు కారణము కలదు; ఏలయనగా వారు, మరియు వారి సంతానములో అనేకులు కూడ రక్షింపబడుదురని, నేను భావించుటకు కారణము కలదు.

4 కానీ ఇదిగో, లేమన్ మరియు లెమ్యుయెల్, మిమ్ములను బట్టి నేను మిక్కిలి భీతి చెందు-చున్నాను. ఏలయనగా ఇదిగో, నా స్వప్నములో నేను ఒక అంధకారమైన మరియు విషాదభరితమైన అరణ్యమును చూచితినని నాకనిపించెను .

5 మరియు ఇది జరిగెను, నేను ఒక మనుష్యుని చూచితిని మరియు అతడు ఒక తెల్లని నిలువుటంగీని ధరించి యుండెను మరియు అతడు వచ్చి నా ముందర నిలచెను.

6 మరియు ఇది జరిగెను, అతడు నాతో మాట్లాడెను మరియు తనను వెంబడించుమని నన్ను ఆదేశించెను.

7 మరియు ఇది జరిగెను, నేనతనిని అనుసరిచు-చుండగా నన్ను నేను ఒక అంధకారమైన మరియు విషాదభరితమైన వ్యర్థ ప్రదేశమందు నేను ఉన్నట్లు కనుగొంటిని.

8 మరియు నేను అంధకారములో అనేక గంటలు ప్రయాణము చేసిన తరువాత ప్రభువు, ఆయన యొక్క మృదు కనికరముల సమూహమును బట్టి నాపై కనికరము చూపవలెనని నేను ఆయనకు ప్రార్థనచేయుట మొదలు పెట్టితిని.

9 మరియు ఇది జరిగెను, నేను ప్రభువునకు ప్రార్థించిన తరువాత నేను ఒక పెద్ద మరియు విశాలమైన మైదానమును చూచితిని.

10 మరియు ఇది జరిగెను, నేనొక వృక్షమును చూచితిని, దాని ఫలము ఒకరిని సంతోష-పరచుటకు కోరదగినది.

11 మరియు ఇది జరిగెను, నేను ముందుకు వెళ్ళి మరియు దాని యొక్క ఫలమును తింటిని మరియు అది నేను ఇంతకు ముందు రుచి చూచిన వాటన్నిటి కంటే అతి మధురముగా ఉండుట నేను గ్రహించితిని. అవును, మరియు దాని యొక్క ఫలము తెల్లగా ఉండి, నేను ఇప్పటి వరకు చూచి-యున్న సమస్త తెలుపును మించియుండుట నేను చూచితిని.

12 మరియు దాని యొక్క ఫలమును నేను తినుచుండగా, అది నా ఆత్మను మిక్కిలి గొప్ప ఆనందముతో నింపెను, కావున నేను నా కుటుంబము కూడ దానిని తినవలెనని కోరుట మొదలు పెట్టితిని; ఏలయనగా అది ఇతర ఫలము-లన్నిటి కంటే మించి కోరదగినదని నేను ఎరిగియుంటిని.

13 మరియు నేను బహుశ నా కుటుంబమును కూడ కనుగొందునేమోయని నేను నా కనులను చుట్టూ తిప్పితిని, నేను ఒక నీటి యొక్క నదిని చూచితిని మరియు అది ప్రక్కగా ప్రవహించుచూ మరియు నేను తినుచున్న ఫలము యొక్క వృక్షమునకు సమీపముగా నుండెను.

14 మరియు అది ఎక్కడ నుండి వచ్చుచున్నదో కనుగొనుటకు నేను చూచితిని; మరియు దాని మూలము దూరములో ఉండుట నేను చూచితిని; మరియు నేను దాని శిరస్సు వద్ద మీ తల్లి శరయ మరియు శామ్ మరియు నీఫైని చూచితిని; మరియు వారు ఎటు పోవలెనో తెలియకయున్నట్లు నిలబడి యుండిరి.

15 మరియు ఇది జరిగెను, నేను వారికి సైగ చేసితిని, మరియు వారు నా యొద్దకు రావలెనని ఇతర సమస్త ఫలములను మించి కోరదగిన ఆ ఫలమును తినవలెనని పెద్ద స్వరముతో నేను వారికి చెప్పితిని.

16 మరియు ఇది జరిగెను, వారు నా యొద్దకు వచ్చి మరియు ఆ ఫలమును కూడ తినిరి.

17 మరియు ఇది జరిగెను, నేను లేమన్ మరియు లెమ్యుయెల్ కూడ రావలెనని మరియు ఆ ఫలమును తినవలెనని కోరితిని; అందువలన, బహుశ నేను వారిని చూడగలనేమోయని ఆ నది యొక్క మూలము వైపు నా కన్నులను తిప్పితిని.

18 మరియు ఇది జరిగెను, నేను వారిని చూచితిని, కానీ వారు నా యొద్దకు రాక మరియు ఆ ఫలమును తినకయుండిరి.

19 మరియు నేను ఇనుము యొక్క దండము-నొకదానిని చూచితిని మరియు అది నది ఒడ్డునే సాగియుండెను, మరియు నేను నిలువబడియున్న వృక్షము వద్దకు నడిపించెను.

20 మరియు నేను ఆ ఇనుము యొక్క దండము ప్రక్కగా వచ్చి నేను నిలిచియున్న వృక్షము వరకు కూడా వున్న ఒక ఇరుకైన మరియు సంకుచితమైన బాటను కూడ చూచితిని; మరియు అది ఆ ఊట

యొక్క శిరస్సు ప్రక్కగా ఒక పెద్ద మరియు విశాల-
మైన, అదొక లోకమనిపించే మైదానమునకు
నడిపించెను.
21 మరియు నేను లెక్కలేనన్ని జనముల యొక్క
సమూహములను చూచితిని. వారిలో అనేకులు
నేను నిలచియున్న వృక్షము యొద్దకు నడిపించు-
చున్న బాటను చేరుటకు ముందుకు త్రోసుకొను-
చుండిరి.
22 మరియు ఇది జరిగెను, వారు ముందుకు వచ్చి
ఆ వృక్షము యొద్దకు నడిపించు బాటలో నడచుట
ఆరంభించిరి.
23 మరియు ఇది జరిగెను, అక్కడ ఒక
అంధకారము యొక్క పొగమంచు లేచెను;
అంతేకాక ఒక మిక్కిలి గొప్పదైన అంధకారము
యొక్క పొగమంచు కూడ, దానిని బట్టి ఆ దారిలో
నడచుట మొదలు పెట్టిన వారు, వారి మార్గమును
తప్పిపోయి అటు-ఇటు తిరుగులాడి మరియు
నశించిపోయిరి.
24 మరియు ఇది జరిగెను, ఇతరులు ముందుకు
త్రోసుకొని వచ్చుట నేను చూచితిని మరియు వారు
ఆ ఇనుము యొక్క దండము యొక్క అంచును
పట్టుకొనిరి; మరియు వారు ఆ ఇనుము యొక్క
దండమును అంటి పెట్టుకొని ఆ అంధకారము
యొక్క పొగమంచు గుండా వారు ముందుకు
త్రోసుకొని వచ్చి ఆ వృక్షము యొక్క ఫలమును
తిను వరకు కూడా త్రోసుకొని వచ్చిరి.
25 మరియు వారు ఆ ఫలమును తినిన తరువాత
వారు సిగ్గుపడిన వారుగా తమ కనులను తిప్పిరి.
26 మరియు నేను కూడ నా కనులను చుట్టూ
తిప్పితిని, మరియు ఆ నీటి యొక్క నది
అవతలి ఒడ్డున ఒక గొప్ప మరియు విశాలమైన
భవనమును చూచితిని; మరియు అది గాలియందు
ఉన్నట్లు భూమికి పైగా ఎత్తుగా నిలిచెను.
27 మరియు అది ముసలివారు మరియు పడచు
వారు, మరియు పురుషులు మరియు స్త్రీలతో
సహా, జనులతో నిండియుండెను; మరియు వారి
వస్త్రధారణ రీతి మిక్కిలి మేలిరకమైయుండెను;
మరియు వారు వృక్షము యొద్దకు వచ్చి దాని
ఫలమును తినుచున్న వారి వైపు తమ వ్రేళ్ళను
చూపుచూ ఎగతాళి చేయు ధోరణిలో ఉండిరి.
28 మరియు వారు ఆ ఫలమును రుచి చూచిన
తరువాత, వారిని ఎగతాళి చేయుచున్న వారిని బట్టి
వారు సిగ్గుపడిరి; మరియు వారు నిషేధింపబడిన
దారులలో పడి మరియు నశించిపోయిరి.
29 మరియు ఇప్పుడు, నీఫైయను నేను, నా
తండ్రి యొక్క మాటలన్నింటిని పలుకుట లేదు.
30 కానీ, క్లుప్తముగా వ్రాయవలెనన్న, ఇదిగో,
అతడు ఇతర సమూహములను ముందుకు
త్రోసుకొని వచ్చుట చూచెను. మరియు వారు
వచ్చి, ఇనుము యొక్క దండము యొక్క అంచును
పట్టుకొని; మరియు వారు ముందుకు తమ దారిని
త్రోసుకొని పోవుచుండిరి నిరంతరము ఇనుము
యొక్క దండమును గట్టిగా పట్టుకొని ముందుకు
వచ్చి మరియు క్రిందపడి మరియు ఆ వృక్షము
యొక్క ఫలమును తినువరకు కూడా త్రోసికొని
వచ్చిరి.
31 మరియు అతడు ఇతర సమూహములు ఆ
గొప్ప మరియు విశాలమైన భవనము వైపునకు
తమ మార్గమును తడుముకొనుటను కూడ
చూచెను.
32 మరియు ఇది జరిగెను, అనేకులు ఆ ఊట
యొక్క లోతులలో మునిగిపోయిరి; మరియు
అనేకులు అన్యదారులలో తిరుగులాడుచు అతని
దృష్టి నుండి తప్పిపోయిరి.
33 మరియు ఆ విచిత్రమైన భవనములో
ప్రవేశించిన సమూహము గొప్పది. మరియు వారు
ఆ భవనములో ప్రవేశించిన తరువాత వారు నా
వైపు మరియు ఆ ఫలమును తినుచున్న వారి వైపు
కూడా ఎగతాళిగా వేలును చూపించిరి; కానీ మేము
వారిని లక్ష్య పెట్టలేదు.
34 ఇవి నా తండ్రి యొక్క మాటలు: ఏలయనగా
ఎంతమందైతే వారిని లక్ష్యపెట్టిరో వారందరు
తప్పిపోయిరి.
35 మరియు లేమన్ మరియు లెమూయెల్ ఆ
ఫలమును తినలేదని నా తండ్రి చెప్పెను.
36 మరియు ఇది జరిగెను, నా తండ్రి తన
స్వప్నము లేక దర్శనమును గూర్చిన మాట-
లన్నియు, పలికిన తరువాత, అవి అనేకమై-
యుండెను అతడు మాతో చెప్పెను; అతడు, తాను
దర్శనములో చూచిన ఈ దృశ్యములను బట్టి,
అతడు లేమన్ మరియు లెమూయెల్ నిమిత్తము
మిక్కిలి భీతి చెందియున్నాననెను; మరి-
ముఖ్యముగా వారు దేవుని సన్నిధి నుండి త్రోసి-
వేయబడుదురేమోయని అతడు భీతి చెందెను.

37 మరియు అప్పుడు ఒక చింత గల తండ్రి యొక్క పూర్ణభావముతో అతడు వారు, తన మాటలను ఆలకించవలెనని, అట్లయిన ప్రభువు వారికి కనికరముగానుండునేమోయని భోధించెను; అవును, నా తండ్రి వారికి బోధించెను.

38 మరియు అతడు వారికి బోధించిన తరువాత, మరియు వారికి అనేక విషయములను గూర్చి ప్రవచించిన తరువాత; ప్రభువు యొక్క ఆజ్ఞలను పాటించవలెనని అతడు వారిని ఆజ్ఞాపించెను; మరియు అతడు వారితో మాట్లాడుట చాలించెను.

## అధ్యాయము 9

*నీఫై రెండు రకముల వృత్తాంతములను చేయును—ప్రతి ఒక్కటి నీఫై యొక్క పలకలని పిలువబడెను—పెద్ద పలకలు లౌకిక చరిత్రను కలిగియున్నవి; చిన్నవి ప్రాముఖ్యముగా పవిత్రమైన విషయములను గూర్చి వ్యవహరించును. సుమారు క్రీ.పూ. 600 –592. సం.*

మరియు నా తండ్రి, ఈ విషయములన్నీ అతడు లెముయెల్ లోయలో ఒక గుడారములో నివసించుచుండగా చూచెను మరియు వినెను మరియు మాట్లాడెను మరియు ఇంకను ఈ పలకలపై వ్రాయబడలేని గొప్ప అధికమైన, అనేక విషయములను కూడ.

2 మరియు ఇప్పుడు, ఈ పలకలను గూర్చి నేను మాట్లాడియుండినట్లుగా, ఇదిగో అవి నా జనుల యొక్క చరిత్ర యొక్క పూర్తి వృత్తాంతమును వ్రాయుచున్న పలకలు కావు; ఏలయనగా నేను నా జనుల యొక్క పూర్తి వృత్తాంతమును వ్రాయుచున్న పలకలకు నేను నీఫైయను పేరును ఇచ్చి యున్నాను; అందువలన, నా స్వంత పేరును బట్టి, అవి నీఫై యొక్క పలకలని పిలువబడినవి; మరియు ఈ పలకలు కూడ నీఫై యొక్క పలకలని పిలువబడినవి.

3 అయినప్పటికినీ, అది నా జనుల యొక్క పరిచర్య యొక్క వృత్తాంతము చెక్కబడవలెనన్న ప్రత్యేకమైన ఉద్దేశమునకై నేను ఈ పలకలను చేయవలెనని నేను ప్రభువు నుండి ఒక ఆజ్ఞను పొందితిని.

4 ఇతర పలకలపై రాజుల పరిపాలన, మరియు యుద్ధములు, మరియు నా జనుల యొక్క వివాదములు చెక్కబడవలెను; అందువలన, ఈ పలకలు అధిక భాగము పరిచర్యను గూర్చినవి; మరియు ఇతర పలకలు అధిక భాగము రాజుల పరిపాలన మరియు యుద్ధములు మరియు నా జనుల యొక్క వివాదములను గూర్చినవి.

5 అందువలన, ప్రభువు నన్ను అతనియందొక వివేకవంతమైన ఉద్దేశము నిమిత్తము ఈ పలకలను చేయవలెనని ఆజ్ఞాపించెను. ఆ ఉద్దేశము నేనెరుగను.

6 కానీ ప్రభువు, ఆది నుండి అన్ని విషయములను ఎరిగియున్నాడు; అందువలన, ఆయన మనుష్యసంతానము మధ్య తన కార్యములన్నిటినీ సాధించుటకు ఒక మార్గమును సిద్ధ పరచును; ఏలయనగా ఇదిగో, తన మాటలన్నిటినీ నెరవేర్చుటకు ఆయన సమస్త శక్తిని కలిగి యున్నాడు. మరియు అది ఆలాగునైయున్నది. ఆమేన్.

## అధ్యాయము 10

*యూదులు బబులోనీయులచే చెరపట్టబడుదురని లీహై ముందుగా చెప్పును—యూదుల మధ్యకు ఒక మెస్సీయ, ఒక రక్షకుడు, ఒక విమోచకుని యొక్క రాకను గూర్చి అతడు చెప్పును—లీహై దేవుని యొక్క గొర్రెపిల్లకు బాప్తీస్మమిచ్చు ఒకని రాకను గూర్చి కూడ చెప్పును—లీహై మెస్సీయ యొక్క మరణము మరియు పునరుత్థానమును గూర్చి చెప్పును—ఇశ్రాయేలు యొక్క చెదరిపోవుట మరియు కూర్చబడుటను అతడు ఒక ఒలీవ చెట్టుతో పోల్చును—దేవుని యొక్క కుమారుని గూర్చి, పరిశుద్ధాత్మ యొక్క బహుమానమును గూర్చి, మరియు నీతి యొక్క ఆవశ్యకతను గూర్చి నీఫై పలుకును. సుమారు క్రీ.పూ. 600 –592. సం.*

మరియు నీఫైయను నేను, నా కార్యములను మరియు నా పరిపాలన మరియు పరిచర్యను గూర్చిన, ఒక వృత్తాంతమును ఈ పలకలపై ఇచ్చుట కొనసాగించెదను; అందువలన, నా వృత్తాంతముతో కొనసాగవలెనన్న, నేను నా తండ్రి యొక్క మరియు నా సహోదరుల యొక్క

క్రియలను గూర్చి కూడ కొంత వరకు నేను పలుకవలసి యున్నది.

2 ఏలయనగా ఇదిగో ఇది జరిగెను, నా తండ్రి తన స్వప్నమును గూర్చిన మాటలను చెప్పుట ముగించిన తరువాత మరియు వారిని సమస్త శ్రద్ధకు భోదించి అతడు వారితో యూదులను గూర్చి పలికెను—

3 అది వారు, నాశనము చేయబడిన తరువాత, ఆ గొప్ప పట్టణమైన యెరూషలేము కూడ మరియు అనేకులు బబులోనులోనికి చెరగా కొనిపోబడవలెనని మరియు ప్రభువు యొక్క స్వయుక్త కాలమున వారు తిరిగి రావలెనని, మరిముఖ్యముగా, చెర నుండి కూడ వెనుకకు రప్పించవలెనని; మరియు వారు చెర నుండి వెనుకకు రప్పించబడిన తరువాత వారు తమ స్వాస్థ్యమైన భూమిని తిరిగి స్వాధీనము చేసుకొనవలెను.

4 అవును, నా తండ్రి యెరూషలేమును వదలి వెళ్ళిన సమయము నుండి ఆరు వందల సంవత్సరములకు కూడ, యూదుల మధ్య ఒక ప్రవక్తను—ఒక మెస్సీయను కూడ, లేక ఇతర మాటలలో, లోకము యొక్క ఒక రక్షకుని, ప్రభువైన దేవుడు ఉదయింపజేయును.

5 మరియు అతడు చెప్పిన ఈ మెస్సీయ, లేక లోకము యొక్క ఈ విమోచకుని ఈ క్రియలను గూర్చి ఎంతో గొప్ప సంఖ్యలో సాక్ష్యమిచ్చిన ప్రవక్తలను గూర్చి కూడ అతడు పలికెను.

6 అందువలన, మానవజాతి అంతా ఒక తప్పిపోయిన మరియు పతనమైన స్థితిలో నుండిరి మరియు వారు ఈ విమోచకునిపై ఆధారపడితే తప్ప నిరంతరము అలాగే ఉందురు.

7 మరియు ప్రభువు యొక్క మార్గమును సరాళము చేయుటకు మెస్సీయ కన్నముందుగా రావలసిన ఒక ప్రవక్తను గూర్చి కూడ అతడు పలికెను—

8 అవును, అతడు కూడ ముందుకు పోవలెను మరియు అరణ్యములో ఇట్లు ప్రకటించ వలెను: ప్రభువు యొక్క మార్గమును మీరు సిద్ధపరచుడి మరియు ఆయన త్రోవలు సరాళము చేయుడి; ఏలయనగా, మీరు ఎరుగని ఒకడు మీ మధ్య నిలిచియున్నాడు; మరియు ఆయన నా కంటే శక్తిమంతుడై యున్నాడు, ఆయన చెప్పుల వారును విప్పుటకు నేను యోగ్యుడను కాను. మరియు నా తండ్రి ఈ వాక్యమును గూర్చి ఎక్కువగా మాట్లాడెను.

9 మరియు అతడు, యోర్దానుకు ఆవల నున్న బెతాబరాలో బాప్తీస్మమియ్యవలెనని నా తండ్రి చెప్పెను; మరియు అతడు నీటితో బాప్తీస్మ మియ్యవలెనని, అతడు మెస్సీయకు నీటితో బాప్తీస్మ మియ్యవలెనని కూడ నా తండ్రి చెప్పెను.

10 మరియు అతడు మెస్సీయకు నీటితో బాప్తీస్మ మిచ్చిన తరువాత, అతడు తాను లోక పాపములను తీసికొనిపోవు దేవుని యొక్క గొఱ్ఱెపిల్లకు బాప్తీస్మమిచ్చియున్నానని చూచి మరియు సాక్ష్య మియ్యవలెను.

11 మరియు ఇది జరిగెను, నా తండ్రి ఈ మాటలను పలికిన తరువాత యూదుల మధ్య బోధింపబడవలసిన సువార్తను గూర్చి పలికెను మరియు యూదులు అవిశ్వాసములో క్షీణించి పోవుటను గూర్చి కూడ అతడు నా సహోదరులతో పలికెను. మరియు రావలసిన ఆ మెస్సీయను వారు వధించిన తరువాత మరియు ఆయన వధింపబడిన తరువాత ఆయన మృతులలో నుండి లేవవలెనని మరియు పరిశుద్ధాత్మ ద్వారా తనను తాను, అన్యులకు విశదపరచుకొనవలెను.

12 అవును, నా తండ్రి అన్యులను గూర్చి కూడా ఎంతో పలికెను, మరియు ఇశ్రాయేలు వంశస్థులను గూర్చి కూడా వారు ఒక ఒలీవ చెట్టుతో పోల్చబడవలెనని, దాని కొమ్మలు త్రుంచి వేయబడి భూముఖమంతట చెదరగొట్టబడవలెను.

13 అందువలన, భూముఖమంతట మనము చెదరిపోవలెనన్న ప్రభువు యొక్క వాక్యము నెరవేరునట్లు, మనము ఒకుమ్మడిగా వాగ్దాన దేశములోనికి నడిపింపబడుట అవసరమని అతడు చెప్పెను.

14 మరియు ఇశ్రాయేలు వంశస్థులు చెదరిపోయిన తరువాత వారు తిరిగి ఒకటిగా సమకూర్చబడవలెను; లేక ఇతర మాటలలో, అన్యులు సువార్త యొక్క సంపూర్ణతను పొందిన తరువాత, ఆ ఒలీవ చెట్టు యొక్క ప్రకృతిసిద్ధమైన కొమ్మలు, లేక ఇశ్రాయేలు వంశస్థుల శేషములు తిరిగి అంటుగట్టబడవలెను, లేక నిజమైన మెస్సీయ, వారి ప్రభువు మరియు వారి విమోచకుని యొక్క జ్ఞానమునకు రావలెను.

15 మరియు ఈ విధమైన భాషలో నా తండ్రి నా సహోదరులకు ప్రవచించెను మరియు పలికెను మరియు ఇంకా అనేక వాక్యములను కూడా వాటిని నేను ఈ గ్రంథములో వ్రాయుట లేదు; ఏలయనగా ఎన్నైతే నాకు ఉపయోగకరమైనవిగా ఉన్నవో, వాటన్నిటిని నేను, నా యొక్క ఇతర గ్రంథములో వ్రాసియున్నాను.

16 మరియు నేను పలికిన ఈ క్రియలన్నియు నా తండ్రి లెముయెల్ లోయలోని ఒక గుడారములో నివసించియుండగా జరిగెను.

17 మరియు ఇది జరిగెను, నీఫై యను నేను, నా తండ్రి తన దర్శనములో చూచిన దృశ్యములను గూర్చిన వాక్యములన్నిటిని వినిన వాడనై మరియు అతడు పరిశుద్ధాత్మ యొక్క శక్తి ద్వారా పలికిన వాక్యములను కూడ, ఆ శక్తిని అతడు దేవుని యొక్క కుమారుని యందు విశ్వాసమును బట్టి పొందెను—మరియు ఆ దేవుని కుమారుడే రావలసిన మెస్సీయ—నీఫైయను నేను కూడా, ఈ దృశ్యమలను నేను చూడవలెనని మరియు పరిశుద్దాత్మ యొక్క శక్తి ద్వారా వాటిని ఎరిగి యుండవలెనని ఆశక్తిగా యుంటిని, ఏదైతే వెనుకటి కాలములో వలే అతడు తనను తాను మనుష్య సంతానమునకు విశదపరచుకొనబోవు కాలములో కూడా ఆయనను శ్రద్ధగా వెదుకు వారందరికి దేవుని యొక్క బహుమానమైయున్నది.

18 ఏలయనగా, ఆయన నిన్న, నేడు మరియు నిరంతరము ఒకే రీతిగా ఉన్నాడు; మరియు వారు పశ్చాత్తాపము పొంది ఆయన యొద్దకు వచ్చిన యెడల మనుష్యులందరి కొరకు ఆ మార్గము భూమి యొక్క పునాది వేయబడినప్పటి నుండి సిద్ధపరచబడియున్నది.

19 ఏలయనగా, శ్రద్ధగా వెదకు వాడు కనుగొనును; మరియు అట్టి వారికి, దేవుని యొక్క మర్మములు పరిశుద్ధాత్మ యొక్క శక్తి ద్వారా ఈ కాలములలో యున్నట్లుగా వెనుకటి కాలములలో వలే మరియు వెనుకటి కాలములలో యున్నట్లుగా రాబోవు కాలములలో కూడా విశదపరచబడును; అందువలన, ప్రభువు యొక్క మార్గము ఒక శాశ్వత వృత్తము.

20 కాబట్టి ఓ మానవుడా, నీవు చేసిన క్రియలన్నిటిని బట్టి నీవు తీర్పులోనికి తేబడుదువని గుర్తుంచుకొనుము.

21 అందువలన, నీ పరీశీలనా దినములలో నీవు దుర్మార్గముగా చేయుటకు ప్రయత్నించిన యెడల, అప్పుడు నీవు, దేవుని యొక్క న్యాయపీఠము యెదుట అపవిత్రునిగా కనబడుదువు; మరియు అపవిత్రమైన వస్తువేదియు దేవునితో నివసింపజాలదు; అందువలన, నీవు శాశ్వతముగా త్రోసి వేయబడవలెను.

22 మరియు పరిశుద్ధాత్మ, నేను ఈ వాక్యములను తిరస్కరించక మరియు పలుకవలెనని అధికారమిచ్చెను.

## అధ్యాయము 11

*నీఫై ప్రభువు యొక్క ఆత్మను చూచును మరియు దర్శనమందు జీవము యొక్క వృక్షము అతనికి చూపించబడును—అతడు దేవుని యొక్క కుమారుని యొక్క తల్లిని చూచును మరియు దేవుని యొక్క నమ్రతను గూర్చి తెలుసుకొనును—అతడు దేవుని గొఱ్ఱెపిల్ల యొక్క బాప్తీస్మము, పరిచర్య మరియు సిలువ వేయబడుటను చూచును—అతడు గొఱ్ఱెపిల్ల యొక్క పన్రెండుగురు అపోస్తలుల యొక్క పిలుపు మరియు పరిచర్యను కూడ చూచును. సుమారు క్రీ.పూ. 600—592. సం.*

ఏలయనగా ఇది జరిగెను, నేను నాతండ్రి చూచియుండిన దర్శనములను తెలుసుకొనవలెనని, కోరిన తరువాత, మరియు వాటిని నాకు తెలియజేయుటకు ప్రభువు సమర్థుడని నమ్ముచూ, నేను కూర్చొని నాహృదయములో యోచించుచుండగా, నేను ప్రభువు యొక్క ఆత్మయందు కొనిపోబడితిని. ఔను నేనింతకు ముందెన్నడు చూడని మరియు దానిపై నేనెన్నడును నా పాదమును మోపియుండని మిక్కిలి ఎత్తైన పర్వతము పైకి కొనిపోబడితిని.

2 మరియు ఆత్మ నాతో: ఇదిగో నీవేమి కోరుచున్నావు అని పలికెను?

3 మరియు నేను, నాతండ్రి చూచిన విషయములను చూడవలెనని, నేను కోరుచున్నానని చెప్పితిని.

4 మరియు ఆ ఆత్మ నాతో పలికెను: నీ తండ్రి చెప్పిన ఆవృక్షమును, అతడు చూచెనని నీవు నమ్ముచున్నావా?

5 మరియు నేను అవును, నాతండ్రి యొక్క మాటలన్నిటినీ నేను నమ్ముచున్నానని, నీవు ఎరుగుదువని పలికితిని.

6 మరియు నేను ఈమాటలు పలికినప్పుడు, ఆ ఆత్మ ఒక పెద్ద స్వరముతో అరచి ఇట్లనెను: హోసన్నా ప్రభువునకు, అత్యున్నతుడైన దేవునికి. ఏలయనగా ఆయన, భూమియంతటికి నిజముగా, అందరిపైన కూడ దేవుడై యున్నాడు; మరియు నీఫై అత్యున్నతుడైన దేవుని యొక్క కుమారుని యందు నీవు విశ్వసించుచున్నావు; కావున, నీవు ధన్యుడవు; అందువలన, నీవు కోరుచున్నవాటిని నీవు చూచెదవు.

7 మరియు ఇదిగో, ఈకార్యము నీకు ఒక సూచనగా ఇవ్వబడును, నీ తండ్రి రుచి చూచిన ఫలమును కాచిన వృక్షమును, నీవు చూచిన తరువాత, పరలోకము నుండి దిగుచున్న ఒక మనుష్యుని కూడ నీవు చూచెదవు; మరియు అతనిని నీవు చూచెదవు మరియు అతనిని నీవు చూచియుండిన తరువాత, అతడు దేవుని యొక్క కుమారుడేనని నీవు సాక్ష్యమిచ్చెదవు.

8 మరియు ఇది జరిగెను, ఆ ఆత్మ నాతో; చూడు-మని చెప్పెను! మరియు నేను చూచి, మరియు ఒక వృక్షమును గ్రహించితిని; మరియు అది నాతండ్రి చూచిన వృక్షమువలే ఉండెను; మరియు దాని సౌందర్యము మిక్కిలి ఎక్కువగా, నిజముగా, సమస్త సౌందర్యమంతటినీ మించి యుండెను; మరియు దాని తెల్లదనము పేర్చిన మంచును మించియుండెను.

9 మరియు ఇది జరిగెను, నేను ఆవృక్షమును చూచిన తరువాత, నేను ఆ ఆత్మతో చెప్పితిని: అన్నిటి కంటే ప్రశస్థమైన వృక్షమును నీవు, నాకు చూపించితివి.

10 మరియు అతడు నాతో: నీవేమి కోరు-చున్నావని అడిగెను?

11 మరియు నేనతనితో: దాని తాత్పర్యము తెలుసుకొనవలెనని చెప్పితిని—ఏలయనగా నేనతనితో, ఒక మనుష్యుడు మాట్లాడునట్లు మాట్లాడితిని; ఏలయనగా అతడు ఒక మనుష్యుని రూపములో ఉన్నట్లు నేను చూచితిని, కానీ, అది ప్రభువు యొక్క ఆత్మ అని నేనెరుగుదును. మరియు అతడు, నాతో ఒక మనుష్యుడు ఇంకొకనితో మాట్లాడునట్లు మాట్లాడెను.

12 మరియు ఇది జరిగెను, అతడు నాతో చూడుము! అని చెప్పెను; మరియు నేను, అతనిని చూడవలెనన్నట్లు చూచితిని మరియు నేనతనిని చూడలేకపోతిని. ఏలయనగా అతడు నా సమక్షమునుండి వెడలిపోయెను.

13 మరియు ఇది జరిగెను, నేనుచూచి మరియు మహాపట్టణమైన యెరూషలేమును గమనించితిని మరియు ఇతర పట్టణములను కూడ; మరియు నేను నజరేతు పట్టణమును చూచితిని మరియు నజరేతు పట్టణములో, నేను ఒక కన్యకను చూచితిని; మరియు ఆమె మిక్కిలి అందముగాను మరియు తెల్లగాను ఉండెను.

14 మరియు ఇది జరిగెను, నేను పరలోకములు తెరువబడుటను చూచితిని; మరియు ఒక దేవ-దూత క్రిందికి వచ్చి మరియు నాయెదుట నిలిచెను; మరియు అతడు నాతో: నీఫై నీవేమి చూచు-చున్నావు: అని పలికెను?

15 మరియు నేనతనితో: మిక్కిలి అందమైన మరియు మిగిలిన, అందరి కన్యకలను మించి చక్కనైన ఒక కన్యకనని చెప్పితిని.

16 మరియు అతడు నాతో చెప్పెను: దేవుని యొక్క నమ్రతను నీవెరుగుదువా?

17 మరియు నేనతనితో చెప్పితిని: ఆయన తన సంతానమును ప్రేమించునని నేనెరుగుదును; అయినప్పటికనీ అన్నివిషయముల యొక్క భావము నేనెరుగను.

18 మరియు అతడు నాతో చెప్పెను: ఇదిగో నీవు చూచిన కన్యక దేవుని యొక్క కుమారుని యొక్క శరీర సంబంధమైన తల్లియై యున్నది.

19 మరియు ఇది జరిగెను, ఆమె ఆత్మయందు కొనిపోబడుట నేను చూచితిని; మరియు ఒక కాలము పాటు ఆమె ఆత్మయందు కొనిపోబడిన తరువాత ఆ దేవదూత నాతో మాట్లాడి ఇట్లనెను: చూడుము!

20 మరియు నేను చూచితిని: మరియు తిరిగి ఆ కన్యకను, ఆమె చేతులలో ఒక బిడ్డను ఎత్తుకొని యుండుట చూచితిని.

21 మరియు ఆ దేవదూత నాతో చెప్పెను: ఇదిగో, దేవుని యొక్క గొఱ్ఱెపిల్లను, నిజముగా నిత్యుడైన తండ్రి యొక్క కుమారుని కూడ చూడుము! నీ తండ్రి చూచిన వృక్షము యొక్క అర్థమును నీవెరుగుదువా?

22 మరియు నేనతనికి ప్రత్యుత్తరమిచ్చి ఇట్లంటిని; అవును, ఇది దేవుని యొక్క ప్రేమయై యున్నది, ఏదైతే తనను మనుష్యుల యొక్క సంతానము యొక్క హృదయముల యందు చిందించుకొనుచున్నది; అందువలన, అది అన్ని వస్తువులను మించి మిక్కిలి కోరదగినది.

23 మరియు అతడు నాతో మాట్లాడి ఇట్లనెను: అవును, మరియు ఆత్మకు మిక్కిలి ఆనందకరమైనది.

24 మరియు అతడు, ఈమాటలు పలికిన తరువాత, అతడు నాతో: చూడుము! అని చెప్పెను, మరియు నేను చూచి మరియు దేవుని యొక్క కుమారుడు మనుష్యుల యొక్క సంతానము మధ్య ముందుకు వెళ్ళుట నేను చూచితిని. మరియు అనేకులు, అతని పాదముల వద్ద పడి మరియు అతనిని ఆరాధించుట నేను చూచితిని.

25 మరియు ఇది జరిగెను, నాతండ్రి చూచిన ఇనుము యొక్క దండమును నేను చూచితిని, అది దేవుని యొక్క వాక్యమని, అది జీవజలముల యొక్క ఊట యొద్దకు లేక జీవము యొక్క వృక్షము వద్దకు నడిపించెను; ఆ జలములు దేవుని యొక్క ప్రేమకు సూచనగా ఉన్నవి; మరియు నేను జీవము యొక్క వృక్షము దేవుని యొక్క ప్రేమకు సూచన అని కూడ నేను గ్రహించితిని.

26 మరియు ఆదేవదూత తిరిగి నాతో చెప్పెను: చూడుము మరియు దేవుని యొక్క నమ్రతను గమనించుము!

27 మరియు నేను చూచితిని మరియు నాతండ్రి పలికియుండిన లోకము యొక్క విమోచకుని చూచితిని; మరియు అతని ముందు మార్గమును సిద్ధపరచవలసిన ప్రవక్తను కూడ నేను చూచితిని: మరియు దేవుని యొక్క గొఱ్ఱెపిల్ల ముందుకు వెళ్ళి అతని ద్వారా బాప్తీస్మము పొందెను; మరియు అతడు బాప్తీస్మము పొందిన తరువాత పరలోకములు తెరువబడుట మరియు పరిశుద్ధాత్మ పరలోకము నుండి దిగి వచ్చుట మరియు అతనిపై ఒక పావురము యొక్క ఆకారములో నిలచుటను నేను చూచితిని.

28 మరియు అతడు జనులకు, శక్తి మరియు గొప్ప మహిమలో పరిచర్య చేయుచు ముందుకు వెళ్ళుటను నేను చూచితిని; మరియు అతనిని వినుటకు సమూహములు కూడి వచ్చిరి; మరియు వారి మధ్యనుండి అతనిని వారు బయటికి త్రోసివేయుట నేను చూచితిని.

29 మరియు పండ్రెండుగురు ఇతరులు అతనిని వెంబడించుటను నేను చూచితిని మరియు ఇది జరిగెను, వారు నా ముఖము యెదుటనుండి ఆత్మ యందు కొనిపోబడిరి మరియు నేను వారిని చూడలేదు.

30 మరియు ఇది జరిగెను, ఆదేవదూత తిరిగి నాతో మాట్లడి ఇట్లనెను: చూడుము! మరియు నేను చూచితిని, మరియు నేను తిరిగి పరలోకములు తెరువబడుట చూచితిని, మరియు దేవదూతలు మనుష్యుల యొక్క సంతానముపై దిగివచ్చుచుండుట నేను చూచితిని; మరియు వారు, వారికి పరిచర్య చేసిరి.

31 మరియు అతడు, నాతో తిరిగి మాట్లాడి ఇట్లనెను: చూడుము! మరియు నేను చూచితిని మరియు దేవుని యొక్క గొఱ్ఱెపిల్ల మనుష్యుల యొక్క సంతానము మధ్య ముందుకు వెళ్ళుటను నేను చూచితిని; మరియు రోగులైన జనముల యొక్క సమూహములను మరియు అన్ని రకముల వ్యాధులు మరియు దయ్యములు మరియు అపవిత్రాత్మలతో బాధపడుచున్న వారిని నేను చూచితిని; మరియు ఆదేవదూత మాట్లాడి ఈదృశ్యములన్నిటినీ నాకు చూపించెను; మరియు వారు దేవుని యొక్క గొఱ్ఱెపిల్ల యొక్క శక్తి ద్వారా స్వస్థపరచబడిరి; మరియు దయ్యములు మరియు అపవిత్రాత్మలు బయటికి వెళ్ళగొట్టబడినవి.

32 మరియు ఇది జరిగెను, ఆ దేవదూత తిరిగి నాతో మాట్లాడి ఇట్లనెను: చూడుము! మరియు నేను చూచితిని మరియు దేవుని యొక్క గొఱ్ఱెపిల్లను చూచితిని, అతడు జనులచే పట్టబడుటను చూచితిని: అంతేకాకుండా, శాశ్వతుడైన దేవుని యొక్క కుమారుడు లోకము ద్వారా తీర్పు తీర్చబడెను; మరియు నేను చూచి మరియు సాక్ష్యమిచ్చుచున్నాను.

33 మరియు, నీఫైయను నేను, అతడు సిలువపైన ఎత్తబడి మరియు లోకపాపముల నిమిత్తము వధింపబడుటను చూచితిని.

34 మరియు అతడు వధింపబడిన తరువాత భూమి యొక్క సమూహములు గొఱ్ఱెపిల్ల యొక్క అపోస్తలులకు వ్యతిరేకముగా పోరాడుటకు సమకూడియుండుట నేను చూచితిని; ఈ విధముగా ఆ

పన్రెండుగురు, ప్రభువు యొక్క దేవదూత ద్వారా పిలువబడిరి.
35 మరియు భూమి యొక్క సమూహము కూడి-యుండెను; మరియు నాతండ్రి చూచిన భవనము వంటి ఒక పెద్ద మరియు విశాలమైన భవనములో వారుండుట నేను చూచితిని. మరియు ప్రభువు యొక్క దేవదూత నాతో తిరిగి మాట్లాడి ఇట్లనెను, ఇదిగో లోకమును మరియు దాని జ్ఞానమును చూడుము. అవును, ఇశ్రాయేలు వంశము, గొఱ్ఱె-పిల్ల యొక్క పంన్రెండుగురు అపోస్తలులకు వ్యతిరేకముగా పోరాడుటకు కూడియున్నది.
36 మరియు ఇది జరిగెను, నేను చూచి మరియు సాక్ష్యమిచ్చితిని; ఆ గొప్ప మరియు విశాలమైన భవనము లోకము యొక్క గర్వమైయున్నది; మరియు అది పడెను మరియు దాని పతనము మిక్కిలి గొప్పదై యుండెను; మరియు ఆదేవదూత తిరిగి నాతో మాట్లాడి ఇట్లనెను: గొఱ్ఱెపిల్ల యొక్క పంన్రెండుగురు అపోస్తలులకు వ్యతిరేకముగా పోరాడు సమస్త జనముల, జాతుల, భాషల మరియు ప్రజల యొక్క నాశనము అట్లే యుండుననెను.

## అధ్యాయము 12

*నీఫై దర్శనమందు వాగ్దాన దేశమును, దాని నివాసుల యొక్క నీతి, దుష్టత్వము మరియు పతనమును, వారి మధ్య దేవుని యొక్క గొఱ్ఱెపిల్ల యొక్క రాకను, ఏవిధముగా పంన్రెండుగురు శిష్యులు మరియు పంన్రెండుగురు అపోస్తలులు, ఇశ్రాయేలును తీర్పుతీర్చుదురు; మరియు అవిశ్వాస-మందు క్షీణించిపోవు వారి యొక్క అసహ్యమైన మరియు మలినమైన స్థితిని చూచును. సుమారు క్రీ.పూ. 600 – 592. సం.*

మరియు ఇది జరిగెను, ఆదేవదూత నాతోచెప్పెను: చూడుము, మరియు నీ సంతానమును మరియు నీ సహోదరుల యొక్క సంతానమును కూడ చూడుము; మరియు నేను చూచితిని, మరియు వాగ్దాన దేశమును చూచితిని; మరియు నేను జనముల సమూహములను, ఇంకా, సంఖ్యలో సముద్రపు ఇసుక ఉన్నంత ఎక్కువగా ఉన్నట్లు కూడ చూచితిని.
2 మరియు ఇది జరిగెను, సమూహములు యుద్ధము చేయుటకు కూడియుండుట నేను చూచితిని; ఒక దానికి వ్యతిరేకముగా మరొకటి; మరియు నేను యుద్ధములను మరియు యుద్ధము-లను గూర్చిన వదంతులను మరియు ఖడ్గము చేత గొప్ప సంహారములను, నా జనుల మధ్య నేను చూచితిని.
3 మరియు ఇది జరిగెను, నేను అనేక తరములు ఈవిధమైన యుద్ధములు మరియు వివాదములలో, ఆదేశమందు గతించిపోవుట చూచితిని; మరియు నేను అనేక పట్టణములను చూచితిని, అంతే-కాకుండా, నేను లెక్కపెట్టలేనన్నింటిని వాటిని కూడ.
4 మరియు ఇది జరిగెను, నేను వాగ్దాన దేశము యొక్క ముఖముపైన ఒక అంధకారము యొక్క పొగమంచును చూచితిని; మరియు నేను మెరుపు-లను చూచితిని మరియు నేను ఉరుములను, మరియు భూకంపములను, మరియు అన్ని రకములైన కలకలములతో కూడిన శబ్ధములను వింటిని; మరియు నేను భూమిని, మరియు రాళ్లను, అవి బీటలు తీయుటను చూచితిని; మరియు నేను పర్వతములు ముక్కలై దొర్లుటను చూచితిని; మరియు నేను భూమి యొక్క మైదానములను, అవి విరిగిపోవుట చూచితిని; మరియు నేను అనేక పట్టణములు అవి మునిగి పోవుటను చూచితిని; మరియు నేను, అనేకులు వారు అగ్నితో కాల్చబడుటను చూచితిని; మరియు నేను దాని కంపించుటను బట్టి, భూమిపైకి అనేక-మంది దొర్లిపడుటను చూచితిని.
5 మరియు ఇది జరిగెను, నేను ఈదృశ్యములను చూచిన తరువాత, నేను ఆ అంధకారము యొక్క ఆవిరిని, అది భూముఖము నుండి దూరముగా కదలిపోయెనని చూచితిని; మరియు ఇదిగో నేను ప్రభువు యొక్క గొప్ప మరియు తీవ్రమైన తీర్పును బట్టి పతనము కాని, అనేక సమూహములను చూచితిని.
6 మరియు నేను, పరలోకములు తెరువబడుట మరియు దేవుని యొక్క గొఱ్ఱెపిల్ల పరలోకము నుండి దిగి వచ్చుటను చూచితిని; మరియు అతడు క్రిందికి దిగివచ్చి మరియు అతడు, తనను వారికి కనబరచుకొనెను.
7 మరియు పరిశుద్ధాత్మ పంన్రెండుగురు ఇతరు-లపై పడుట కూడ నేను చూచి సాక్ష్యమిచ్చితిని;

మరియు వారు దేవునిచే నియమంపబడిరి మరియు ఎన్నుకొనబడిరి.
8 మరియు ఆ దేవదూత, నాతో మాట్లాడి చెప్పెను; ఇదిగో గొఱ్ఱెపిల్ల యొక్క పండ్రెండుగురు శిష్యు-
లను చూడుము, వీరు నీసంతానమునకు పరిచర్య చేయుటకు ఎన్నుకోబడిరి.
9 మరియు అతడు నాతో చెప్పెను: గొఱ్ఱెపిల్ల యొక్క పండ్రెండుగురు అపోస్తులులను నీవు జ్ఞాపకము చేసుకొందువా? ఇదిగో ఇశ్రాయేలు వంశము యొక్క పన్నెండు గోత్రములకు తీర్పు తీర్చు వారు వీరే; అందువలన నీసంతానము యొక్క పండ్రెండుగురు సేవకులు వారిచే తీర్పు తీర్చబడుదురు. ఏలయనగా మీరు ఇశ్రాయేలు వంశస్థులు.
10 మరియు నీవు చూచుచున్న, ఈ పండ్రెండుగురు సేవకులు, నీ సంతానమునకు తీర్పు తీర్చుదురు: మరియు ఇదిగో వారు నిరంతరము నీతిమంతులుగా ఉందురు. ఏలయనగా, దేవుని యొక్క గొఱ్ఱెపిల్ల యందు, వారి విశ్వాసమును బట్టి వారి వస్త్రములు ఆయన రక్తమందు తెల్లగా చేయబడినవి.
11 మరియు ఆదేవదూత నాతో చెప్పెను: చూడుము! మరియు నేను చూచితిని, మరియు మూడు తరములు నీతియందు గడచిపోవుట చూచితిని; మరియు వారి వస్త్రములు దేవుని యొక్క గొఱ్ఱెపిల్లవలే కూడ తెల్లగా ఉండెను: మరియు ఆ దేవదూత నాతోచెప్పెను: ఆయన యందలి వారి విశ్వాసమును బట్టి, వీరు గొఱ్ఱెపిల్ల యొక్క రక్తమునందు తెల్లగా చేయబడిరి.
12 మరియు నీఫైయను నేను, నాలుగవ తరము వారిలో నీతియందు గతించిపోయిన అనేకులను కూడ చూచితిని.
13 మరియు ఇది జరిగెను, భూమి యొక్క సమూహములు కూడియుండుట నేను చూచితిని.
14 మరియు ఆదేవదూత నాతోచెప్పెను; నీ సంతానమును, మరియు నీ సహోదరుల సంతానమును కూడ చూడుము.
15 మరియు ఇది జరిగెను, నేను చూచితిని మరియు నా సంతానము యొక్క జనులు, నా సహోదరుల సంతానము యొక్క జనులకు, వ్యతిరేకముగా సమూహములలో కూడియుండుట చూచితిని; మరియు వారు యుద్ధమునకు కూడి-
యుండిరి.
16 మరియు ఆ దేవదూత నాతో మాట్లాడి ఇట్లనెను; ఇదిగో నీ తండ్రి చూచిన మురికి నీటి ఊటను చూడుము; ముఖ్యముగా, అతడు చెప్పిన నదిని కూడ; దాని యొక్క లోతులు నరకపు లోతులై ఉన్నవి.
17 మరియు ఆ అంధకారము యొక్క పొగ మంచులు అపవాది యొక్క శోధనలు. అవి కన్ను-
లకు గృడ్డితనమును కలుగజేయును; మరియు మనుష్యుల యొక్క సంతానము యొక్క హృదయమును కఠినపరచును; మరియు వారు నశించి మరియు వారు తప్పిపోవునట్లు, వారిని విశాలమైన మార్గములోనికి నడిపించును.
18 మరియు నీ తండ్రి చూచిన, ఆ పెద్దదైన మరియు విశాలమైన భవనము మనుష్యుల యొక్క సంతానము యొక్క వ్యర్థమైన ఊహలు మరియు గర్వమైయున్నది; మరియు ఒక గొప్ప మరియు భయంకరమైన అగాథము వారిని వేరుచేయును. మరిముఖ్యముగా, శాశ్వతుడైన దేవుని యొక్క న్యాయవాక్యము కూడ, మరియు దేవుని గొఱ్ఱెపిల్ల అయియున్న మెస్సీయ, ఎవరిని గూర్చి పరిశుద్ధాత్మ, లోకము ప్రారంభమైనప్పటి నుండి ఈ సమయము వరకు మరియు ఈ సమయము నుండి మొదలు-
కొని మరియు నిరంతరము సాక్ష్యమిచ్చుచున్నాడు.
19 మరియు ఆదేవదూత ఈ మాటలు చెప్పు-
చుండగా, నేను దృష్టి నిలిపితిని మరియు ఆ దేవ-
దూత యొక్క మాటప్రకారము నాసహోదరుల సంతానము, నా సంతానమునకు వ్యతిరేకముగా పోరాడుచుండుట చూచితిని; మరియు నా సంతానము యొక్క గర్వము మరియు అపవాది యొక్క శోధనలను బట్టి, నా సహోదరుల యొక్క సంతానము, నా సంతానము యొక్క జనులను ఓడించుట నేను చూచితిని.
20 మరియు ఇది జరిగెను, నేను దృష్టియుంచి మరియు నాసహోదరుల యొక్క సంతానము యొక్క జనులు, వారు నాసంతానమును అధిగ-
మించితిరని చూచితిని; మరియు వారు భూముఖముపైన సమూహములలో సంచరించిరి.
21 మరియు వారు సమూహములలో కూడి-
యుండుటను నేను చూచితిని; మరియు వారిలో

యుద్ధములను మరియు యుద్ధములను గూర్చిన
వదంతులను, నేను చూచితిని; మరియు యుద్ధము-
లలో మరియు యుద్ధములను గూర్చిన వదంతు-
లలో అనేక తరములు గతించిపోవుట, నేను
చూచితిని.
22 మరియు ఆ దేవదూత నాతో చెప్పెను: ఇదిగో
వీరు అవిశ్వాసమందు క్షీణించి పోవుదురనెను.
23 మరియు ఇది జరిగెను, నేను వారు అవిశ్వాస-
మందు క్షీణించిపోయిన తరువాత, వారొక నల్లని
మరియు అసహ్యకరమైన మరియు ఒక మలిన-
మైన, సోమరితనముతో మరియు సకల విధముల
హేయములతో నిండిన జనముగా మారిరని
చూచితిని.

## అధ్యాయము 13

*నీఫై దర్శనమందు అన్యుల మధ్య అపవాది యొక్క సంఘము స్థాపించబడుట, అమెరికాను కనుగొనుట మరియు వలస ఏర్పరచుకొనుట, బైబిలు యొక్క అనేక స్పష్టమైన మరియు ప్రశస్థమైన భాగములు నష్టమైపోవుట, దాని ఫలితమైన అన్యుల విశ్వాస భ్రష్టత్వపు స్థితి, సువార్త యొక్క పునఃస్థాపన, కడవరి దినపు లేఖనము యొక్క రాక మరియు సీయోను యొక్క నిర్మాణమును చూచును. సుమారు క్రీ.పూ. 600–592. సం.*

మరియు ఇది జరిగెను, ఆదేవదూత నాతో
మాట్లాడి చెప్పెను: చూడుము! మరియు నేను
చూచితిని మరియు అనేక జనములను మరియు
రాజ్యములను చూచితిని.
2 మరియు ఆదేవదూత నాతో చెప్పెను: నీవు
ఏమి చూచుచున్నావు? మరియు నేను చెప్పితిని:
నేను అనేక జనములను మరియు రాజ్యములను
చూచుచున్నాను.
3 మరియు అతడు నాతో చెప్పెను: ఇవి అన్యుల
యొక్క జనములు మరియు రాజ్యములు.
4 మరియు ఇది జరిగెను, అన్యుల యొక్క
జనముల మధ్య ఒక గొప్ప సంఘము యొక్క
ఏర్పాటును నేను చూచితిని.
5 మరియు ఆ దేవదూత నాతోచెప్పెను: ఇతర
సంఘములన్నీటి కంటే మించి మిక్కిలి హేయకర-
మైన సంఘము యొక్క ఏర్పాటును చూడుము,
అది దేవుని యొక్క పరిశుద్ధులను సంహరించును,
మరిముఖ్యముగా, మరియు వారిని చిత్రహింసలు-
చేయును మరియు వారిని కట్టి పడవేయును,
మరియు ఒక ఇనుము యొక్క కాడితో వారిని
కాడిపెట్టును మరియు వారిని దాస్యములోనికి
క్రిందికి తెచ్చును.
6 మరియు ఇది జరిగెను, ఈగొప్పదైన మరియు
హేయకరమైన సంఘమును నేను చూచితిని:
మరియు అపవాది, అతడు దాని స్థాపకుడని, నేను
చూచితిని.
7 మరియు నేను, బంగారమును మరియు
వెండిని మరియు పట్టులను మరియు రక్తవర్ణము-
లను మరియు పేనిన సన్ననినార మరియు అన్ని-
రకములైన వెలగల వస్త్రములను కూడ నేను
చూచితిని; మరియు నేను అనేక వేశ్యలను
చూచితిని.
8 మరియు ఆ దేవదూత నాతోమాట్లాడి చెప్పెను:
ఇదిగో, బంగారము మరియు వెండి మరియు
పట్టులు మరియు రక్తవర్ణములు మరియు పేనిన
సన్ననినార మరియు వెలగల వస్త్రములు మరియు
వేశ్యలు ఈగొప్ప మరియు హేయకరమైన
సంఘము యొక్క కాంక్షలైయున్నవని చూడుము.
9 మరియు వారు, ఇంకను లోకము యొక్క
ప్రశంసల కొరకు దేవుని యొక్క పరిశుద్ధులను
నశింపజేయుదురు, మరియు వారిని దాస్యము-
లోనికి దించుదురు.
10 మరియు ఇది జరిగెను, నేను చూచితిని
మరియు అనేకమైన జలములను చూచితిని;
మరియు అవి నాసహోదరుల యొక్క సంతానము-
నుండి అన్యులను వేరుపరచెను:
11 మరియు ఇది జరిగెను, ఆదేవదూత నాతో-
చెప్పెను, నీ సహోదరుల యొక్క సంతానము
మీద దేవుని ఉగ్రత ఉన్నదని చూడుము.
12 మరియు నేను చూచితిని మరియు అన్యుల
మధ్య ఒక మనుష్యుని చూచితిని; అతడు నా
సహోదరుల యొక్క సంతానమునుండి ఆ అనేక
జలముల ద్వారా వేరు చేయబడెను; మరియు
దేవుని యొక్క ఆత్మను చూచితిని, అది క్రిందికి
దిగివచ్చెను మరియు ఆ మనుష్యునిపై పని
చేసెను: మరియు అతడు ఆ అనేక జలములపై
వాగ్దాన దేశములోనున్న నా సహోదరుల యొక్క
సంతానము వద్దకు కూడ ముందుకు వెళ్ళెను.

13 మరియు ఇది జరిగెను, దేవుని యొక్క ఆత్మ ఇతర అన్యులపై పనిచేయుట నేను చూచితిని, మరియు వారు దాస్యమునుండి బయటికి ఆ అనేక జలములపైన ముందుకు వెళ్ళిరి.

14 మరియు ఇది జరిగెను, వాగ్దాన దేశముపైన అన్యుల యొక్క అనేక సమూహములను నేను చూచితిని: మరియు నేను దేవుని యొక్క ఉగ్రతను చూచితిని, అది నాసహోదరుల యొక్క సంతానముపై నుండెను; మరియు వారు అన్యుల యెదుట చెదరిపోయి మరియు తీవ్రముగా ఓటమి-పొందిరి.

15 మరియు ప్రభువు యొక్క ఆత్మను నేను చూచితిని; అది అన్యులపైన ఉండెను మరియు వారు వర్ధిల్లిరి మరియు వారు భూమిని, వారి స్వాస్థ్యమునకు పొందిరి; మరియు వారు తెల్లగా నుండి, మిక్కిలి చక్కగాను మరియు అందము-గాను సంహరింపబడక ముందు నాజనులు ఉన్నట్లే ఉండుట నేను చూచితిని.

16 మరియు ఇది జరిగెను, నీఫై అను నేను దాస్యము నుండి బయటికి ముందుకు వెళ్ళిన అన్యులు ప్రభువు యెదుట తమను తాము తగ్గించుకొనుట చూచితిని; మరియు ప్రభువు యొక్క శక్తి వారితో నుండెను.

17 మరియు నేను, వారి మాతృ దేశపు అన్యులు జలములపైన మరియు భూమిపైచేరి వారికి వ్యతిరేకముగా యుద్ధము చేయుటకు కూడి-యుండుట నేను చూచితిని.

18 మరియు నేను, దేవుని యొక్క శక్తి వారితో-నుండుట మరియు వారికి వ్యతిరేకముగా యుద్ధము చేయుటకు సమకూడిన వారందరి మీద, దేవుని యొక్క ఉగ్రత ఉండుట కూడ నేను చూచితిని.

19 మరియు నీఫై అను నేను, దాస్యమునుండి బయటికి వెళ్ళిన అన్యులు ఇతర జనములందరి యొక్క హస్తముల నుండి దేవుని యొక్క శక్తి ద్వారా విడుదల పొందుట చూచితిని.

20 మరియు ఇది జరిగెను, వారు ఆ భూమి-యందు వర్ధిల్లుట నీఫైయను నేను చూచితిని, మరియు నేను ఒక గ్రంథమును చూచితిని మరియు అది వారిమధ్య తీసుకొనిపోబడుటను, నేను చూచితిని.

21 మరియు ఆ దేవదూత నాతో చెప్పెను: ఆగ్రంథము యొక్క భావము నీవెరుగుదువా?

22 మరియు నేనతనితో చెప్పితిని: నేనెరుగను.

23 మరియు అతడు చెప్పెను: ఇదిగో అది ఒక యూదుని యొక్క నోటినుండి వెలవడును. మరియు నీఫైయను నేను దానిని చూచితిని; మరియు అతడు నాతో చెప్పెను: నీవు చూచుచున్న ఆగ్రంథము యూదుల యొక్క వృత్తాంతము. అది ప్రభువు యొక్క నిబంధనలను కలిగియున్నది, ఇశ్రాయేలు వంశస్థులతో చేసిన ఆయన యొక్క నిబంధనలను కలిగియున్నది; మరియు అది పరిశుద్ధ ప్రవక్తల యొక్క అనేక ప్రవచనములను కూడ కలిగియున్నది; మరియు అది కంచు యొక్క పలకలపైఉన్న చెక్కడములవంటి ఒక గ్రంథము, కానీ అందులో అంత ఎక్కువ లేవు. అయి-నప్పటికినీ అవి ప్రభువు ఇశ్రాయేలు వంశస్థులతో చేసిన ఆయన యొక్క నిబంధనలను కలిగి-యున్నవి. అందువలన, అవి అన్యులకు మిక్కిలి విలువైనవి.

24 మరియు ప్రభువు యొక్క దూత నాతో చెప్పెను: ఆ గ్రంథము యూదుని యొక్క నోటి-నుండి వెలువడుటను నీవు చూచియున్నావు; మరియు అది యూదుని యొక్క నోటినుండి వెలువడినప్పుడు, అది ప్రభువు యొక్క సువార్త యొక్క సంపూర్ణతను కలిగియుండెను. ఆయనను గూర్చి పండ్రెండుగురు అపోస్తలులు సాక్ష్యమిచ్చిరి; మరియు వారు దేవుని యొక్కగొఱ్ఱెపిల్ల యందున్న సత్యమును బట్టి సాక్ష్యమిచ్చిరి.

25 అందువలన, దేవునియందున్న సత్యమును బట్టి, ఈ వాక్యములు యూదుల నుండి పవిత్రముగా అన్యుల యొద్దకు ముందుకు వెళ్ళును.

26 మరియు అవి గొఱ్ఱెపిల్ల యొక్క పండ్రెండుగురు అపోస్తలుల యొక్క హస్తము ద్వారా యూదుల నుండి అన్యులకు ముందుకు వెళ్ళిన తరువాత, ఆగొప్ప మరియు హేయకరమైన సంఘము యొక్క ఏర్పాటును నీవు చూచు-చుంటివి. అది ఇతర అన్ని సంఘముల కంటే మిక్కిలి హేయకరమైనది; ఏలయనగా, వారు గొఱ్ఱెపిల్ల యొక్క సువార్తనుండి స్పష్టమైన మరియు అతి ప్రశస్థమైన అనేక భాగములను తీసివేసిరి; మరియు ప్రభువు యొక్క నిబంధనలు అనేకము కూడ వారు తీసివేసిరి.

27 మరియు ఇదంతయు వారు ప్రభువు యొక్క మంచి మార్గములను తప్పించవలెనని, వారు

మనుష్యుల యొక్క సంతానము యొక్క నేత్రములకు అంధత్వమును కలుగజేయవలెనని మరియు హృదయములను కఠిన పరచవలెనని చేసిరి.

28 అందువలన, ఆ గ్రంథము ఆగొప్ప మరియు హేయకరమైన సంఘము యొక్క హస్తముల నుండి ముందుకు వెళ్ళిన తరువాత దేవుని యొక్క గొఱ్ఱెపిల్ల యొక్క గ్రంథమైన, ఆ గ్రంథము నుండి అనేక స్పష్టమైన మరియు ప్రశస్థమైన వాక్యములు తీసివేయబడినవని, నీవు చూచుచుంటివి.

29 మరియు ఈ స్పష్టమైన మరియు ప్రశస్థమైన వాక్యములు తీసి వేయబడిన తరువాత, అది అన్యుల యొక్క సమస్త జనముల యొద్దకు వెళ్ళును; మరియు అది అన్యుల యొక్క సమస్త జనముల యొద్దకు వెళ్ళిన తరువాత, మరిముఖ్యముగా, అనేక జలముల మీదగా దాస్యములో నుండి బయటికి వెళ్ళిన అన్యులతో కూడ, నీవు చూచినట్లుగా, నీవు గ్రహించుచున్నావు—అనేక సరళమైన మరియు ప్రశస్థమైన వాక్యములు గ్రంథము నుండి బయటకు తీసివేయబడిన కారణముగా, అవి మనుష్యసంతానము యొక్క గ్రహింపునకు, దేవుని యొక్క గొఱ్ఱెపిల్ల యందున్న సరళతను బట్టి సరళమైయుండెను—గొఱ్ఱెపిల్ల యొక్క సువార్త నుండి బయటకు తీసివేయబడిన, ఈ వాక్యముల కారణముగా మిక్కిలి అనేకులు తొట్రపడుచున్నారు; మరిముఖ్యముగా సాతాను వారిపైన గొప్ప శక్తి కలుగునంతగా కూడ.

30 అయినప్పటికినీ, నీవు అన్యులను దాస్యములో నుండి బయటకు వెళ్ళి, దేవుని యొక్క శక్తి ద్వారా సమస్త జనముల కంటే హెచ్చుగా, సమస్త ఇతర భూముల కంటే కోరదగిన భూముఖముపైన ఎత్తబడుట చూచుచున్నావు; ఏభూమినైతే ప్రభువైన దేవుడు, నీ తండ్రితో, అతని సంతానము వారి యొక్క స్వాస్థ్యమైన భూమి కలిగియుండవలెనని నిబంధన చేసియుండెను; అందువలన, ప్రభువైన దేవుడు, అన్యులు నీసహోదరుల మధ్యనున్న నీసంతానము యొక్క మిశ్రమమును పూర్తిగా నాశనము చేయనీయడు.

31 అంతేకాక ఆయన, అన్యులు నీ సహోదరుల యొక్క సంతానమును నాశనము చేయనీయడు.

32 అంతేకాక ప్రభువైన దేవుడు, అన్యులు శాశ్వతముగా ఆ భయంకరమైన అంధత్వపు స్థితిలో ఉండునట్లు అనుమతించడు, నీవు చూచిన ఆ హేయమైన సంఘము, దాని ఏర్పాటు ద్వారా, గొఱ్ఱెపిల్ల యొక్క సువార్తలోని సరళమైన మరియు అతి ప్రశస్థమైన భాగములు, మరుగుపరచ బడిన కారణము చేత దానియందు వారున్నట్లు నీవు చూచుచున్నావు.

33 అందువలన, దేవుని యొక్క గొఱ్ఱెపిల్ల చెప్పుచున్నాడు: నేను అన్యుల యెడల, ఇశ్రాయేలు వంశస్థుల శేషమును గొప్ప తీర్పునందు దర్శించునట్లు కనికరముగా ఉందును.

34 మరియు ఇది జరిగెను, ప్రభువు యొక్క దూతనాతో ఇట్లనుచూ పలికెను: ఇదిగో, దేవుని యొక్క గొఱ్ఱెపిల్ల సెలవిచ్చేదేమనగా, నేను ఇశ్రాయేలు వంశస్థుల శేషమును దర్శించిన తరువాత—మరియు నేను చెప్పుచున్న, ఈ శేషము నీ తండ్రి యొక్క సంతానమే—అందువలన, నేను వారిని తీర్పునందు దర్శించిన తరువాత మరియు వారిని అన్యుల యొక్క హస్తము చేత మొత్తిన తరువాత, మరియు అన్యులు వేశ్యల తల్లియయిన ఆహేయకరమైన సంఘను ద్వారా గొఱ్ఱెపిల్ల యొక్క సువార్తలోని సరళమైన మరియు ప్రశస్థమైన భాగములు మరుగుపరచబడిన కారణము చేత, అధికముగా తొట్రపడిన తరువాత, గొఱ్ఱెపిల్ల సెలవిచ్చుచున్నాడు—నేను ఆ దినమందు అన్యుల యెడల నేను వారికి నా స్వంత శక్తి ద్వారా, నా సువార్త యొక్క అధిక భాగమును తెచ్చునంతగా కనికరము కలిగియుందును, అది సరళముగాను మరియు ప్రశస్థమైయుండునని గొఱ్ఱెపిల్ల సెలవిచ్చుచున్నాడు.

35 ఏలయనగా ఇదిగో, గొఱ్ఱెపిల్ల సెలవిచ్చుచున్నాడు: నేను నీసంతానమునకు చేయు పరిచర్యను గూర్చిన అనేక వాక్యములను వారు వ్రాయునట్లుగా, నన్ను నేను నీ సంతానమునకు విశదపరచుకొనెదను, అవి సరళముగాను మరియు ప్రశస్థముగాను ఉండును మరియు నీ సంతానము నాశనము చేయబడి మరియు అవిశ్వాసమందు క్షీణించిన తరువాత మరియు నీ సహోదరుల యొక్క సంతానము కూడ, ఇదిగో ఈవిషయములు గొఱ్ఱెపిల్ల యొక్క బహుమానము మరియు శక్తి ద్వారా అన్యులముందుకు వచ్చునట్లు దాయబడును.

36 మరియు వీటి యందు నాసువార్త వ్రాయ-
బడును అని గొఱ్ఱెపిల్ల చెప్పుచున్నాడు మరియు
నా దుర్గము మరియు నా రక్షణ.
37 మరియు ఆ దినమున నాసీయోనును
ముందుకు తీసుకొని రావలెనని కోరు వారు
ధన్యులు. ఏలయనగా, వారు పరిశుద్ధాత్మ యొక్క
బహుమానము మరియు శక్తి కలిగియుందురు;
మరియు వారు అంతము వరకు స్థిరముగానున్న
యెడల, వారు అంత్యదినమున లేపబడుదురు:
మరియు వారు గొఱ్ఱెపిల్ల యొక్క శాశ్వత రాజ్య-
మందు రక్షింపబడుదురు; మరియు శాంతిని,
అంతేకాకుండా, గొప్ప సంతోషవార్తలను
ప్రకటించు వారు, పర్వతములపైన ఎంత
సుందరముగా ఉందురు.
38 మరియు ఇది జరిగెను, నాసహోదరుల
యొక్క సంతానము యొక్క శేషమును మరియు
యూదుని నోటి నుండి వెలవడిన దేవుని యొక్క
గొఱ్ఱెపిల్ల యొక్క గ్రంథమును, అది అన్యుల
నుండి నాసహోదరుల యొక్క సంతానము యొక్క
శేషము వద్దకు వచ్చెనని నేను చూచితిని.
39 మరియు అది, వారి యొద్దకు వచ్చిన
తరువాత, అన్యులను మరియు నాసహోదరుల
సంతానము యొక్క శేషమును మరియు భూముఖ-
మంతటిపైన చెదరియున్న యూదులందరినీ
నమ్మించుటకు గొఱ్ఱెపిల్ల యొక్క శక్తి ద్వారా
అన్యుల నుండి వారికి వచ్చిన ఇతర గ్రంథము-
లను నేను చూచితిని; గొఱ్ఱెపిల్ల యొక్క
పండ్రెండుగురు అపోస్తలులు మరియు ప్రవక్తల
యొక్క ఆ గ్రంథములు సత్యము.
40 మరియు ఆదేవదూత నాతో మాట్లాడి
ఇట్లనెను: నీవు అన్యుల మధ్య చూచిన, ఈ చివరి
వృత్తాంతములు గొఱ్ఱెపిల్ల యొక్క పండ్రెండుగురు
అపోస్తలులవైన మొదటి వాటి యొక్క సత్యమును
స్థాపించును; మరియు వాటి నుండి తీసివేయబడిన
సరళమైన మరియు ప్రశస్థమైన వాక్యములను
తెలియజేయును; మరియు సమస్త వంశములు,
భాషలు మరియు జనులకు దేవుని యొక్క గొఱ్ఱె-
పిల్ల, శాశ్వతుడైన తండ్రి యొక్క కుమారుడనియు
మరియు లోక రక్షకుడనియు మరియు నరు-
లందరు అతని యొద్దకు రావలెననియు లేని
యెడల రక్షణ పొందలేరనియు తెలియజేయును.
41 మరియు గొఱ్ఱెపిల్ల యొక్క నోటిద్వార
స్థాపించబడు మాటలను బట్టి, వారు రావలెను;
మరియు గొఱ్ఱెపిల్ల యొక్క మాటలు నీసంతానము
యొక్క వృత్తాంతములయందు మరియు గొఱ్ఱెపిల్ల
యొక్క పండ్రెండుగురు అపోస్తలుల యొక్క
వృత్తాంతముల యందు తెలియజేయబడును;
అందువలన అవి రెండును, ఒక దానియందు
స్థాపించబడును. ఏలయనగా, భూమి యంతటి
మీద దేవుడొక్కడే మరియు గొఱ్ఱెల కాపరి ఒక్కడే.
42 మరియు ఆయన సమస్త జనములకు,
యూదులకు మరియు అన్యులకు కూడ, తనను
తాను ప్రత్యక్ష పరచుకొను సమయము వచ్చును;
మరియు ఆయన తననుతాను యూదులకు
మరియు అన్యులకు కూడ ప్రత్యక్ష పరచుకొనిన
తరువాత, అప్పుడు ఆయన తననుతాను
అన్యులకు మరియు యూదులకు కూడ ప్రత్యక్ష
పరచుకొనును, మరియు కడపటి వారు మొదటి
వారగుదురు, మరియు మొదటివారు కడపటి
వారగుదురు.

## అధ్యాయము 14

*ఒక దేవదూత నీఫైకి అన్యులపై వచ్చు ఆశీర్వాదములు మరియు శాపములను గూర్చి చెప్పును—రెండు సంఘములు మాత్రమే కలవు: దేవుని యొక్క గొఱ్ఱెపిల్ల యొక్క సంఘము మరియు అపవాది యొక్క సంఘము—సమస్త జనములలోనూ దేవుని యొక్క పరిశుద్ధులు ఆగొప్ప మరియు హేయకరమైన సంఘము ద్వారా హింసింపబడుదురు—అపోస్తలుడైన యోహాను లోకము యొక్క అంతమును గూర్చి వ్రాయును. సుమారు క్రీ.పూ. 600—592. సం.*

మరియు ఇలా జరుగును, ఒక వేళ అన్యులు దేవుని
యొక్క గొఱ్ఱెపిల్లను ఆలకించిన యెడల, ఆ
దినమున ఆయన వారికి వాక్యమందు మరియు
శక్తిలో కూడ, నిజముగా క్రియ యందు, వారి
యొక్క అడ్డంకులను తీసివేయునట్లుగా, తనను-
తాను విశదపరచుకొనును—
2 మరియు దేవుని యొక్క గొఱ్ఱెపిల్లకు
వ్యతిరేకముగా వారి హృదయములను కఠిన
పరచుకొనని యెడల, వారు నీ తండ్రి యొక్క
సంతానమందు లెక్కించబడుదురు; ముఖ్యముగా,

వారు ఇశ్రాయేలు వంశస్థులలో లెక్కించబడుదురు; మరియు వారు వాగ్దాన దేశముపైన శాశ్వతముగా ఒక ఆశీర్వదింపబడిన జనముగానుందురు; వారు మరెన్నడు దాస్యములోనికి తేబడరు; మరియు ఇశ్రాయేలు వంశము మరెన్నడు బంగపరచబడదు.

3 మరియు అపవాది మరియు అతని సంతానముచేత ఏర్పాటు చేయబడిన, ఆ మహా మరియు హేయకరమైన సంఘము చేత, అతడు నరుల ఆత్మలను నరకములోనికి నడిపించునట్లు, వారి కొరకు త్రవ్వబడిన ఆ మహాగొయ్యి—ముఖ్యముగా, నరుల యొక్క నాశనము కొరకు త్రవ్వబడిన ఆ మహాగొయ్యి, వారి సర్వనాశనము-నకు దానిని త్రవ్విన వారి చేతనే నింప బడునని దేవుని యొక్క గొఱ్ఱెపిల్ల సెలవిచ్చుచున్నాడు, దానిని అంతము లేని ఆ నరకము లోనికి పడవేయుట తప్ప ఆత్మ నాశనము కాదు.

4 ఏలయనగా ఇదిగో, ఇది అపవాది యొక్క దాస్యమును బట్టి మరియు దేవుని యొక్క న్యాయమును బట్టి, ఆయన యెదుట దుష్టత్వము మరియు హేయమైన క్రియలు చేయు వారందరిపై యున్నది.

5 మరియు ఇది జరిగెను, ఆ దేవదూత నీఫైయను నాతో మాట్లాడి ఇట్లనెను: అన్యులు పశ్చాత్తాపము పొందిన యెడల, వారికి మేలు జరుగునని నీవు చూచియున్నావు; మరియు ఇశ్రాయేలు వంశస్థులకి ప్రభువు యొక్క నిబంధనలను గూర్చి కూడ నీవెరుగుదువు; మరియు ఎవరైతే పశ్చాత్తాపము పొందరో, వారు నశింపవలెనని కూడ నీవు విని యున్నావు.

6 కాబట్టి అన్యులు దేవుని యొక్క గొఱ్ఱెపిల్లకు వ్యతిరేకముగా తమ హృదయములను కఠిన పరచుకొనిన యెడల, వారికి ఆపద కలుగును గాక.

7 ఏలయనగా, నేను నరుల సంతానము మధ్యన ఒక గొప్ప మరియు అద్భుతమైన కార్యమును చేయబోవు సమయము వచ్చునని, దేవుని యొక్క గొఱ్ఱెపిల్ల సెలవిచ్చుచున్నాడు; ఆ కార్యము శాశ్వతముగ, కానీ ఒక హస్తమునకు లేక ఇతర హస్తమునకు—వారిని సమాధానము మరియు నిత్యజీవమునకు ఒప్పించుటకు లేక వారిని వారి యొక్క హృదయముల యొక్క కాఠిన్యమునకును మరియు వారి మనస్సుల యొక్క అంధత్వము-నకును నేను దేని గురించి చెప్పితినో, ఆ అపవాది యొక్క దాస్యమును బట్టి వారు దాస్యములోనికి తేబడునట్లుగా మరియు భౌతికముగా మరియు ఆధ్యాత్మికముగ వారు నాశనములోనికి తేబడుటకు వారిని అప్పగించుటకు.

8 మరియు ఇది జరిగెను, ఆదేవదూత ఈమాటలు చెప్పిన తరువాత, అతడు నాతో చెప్పెను: ఇశ్రాయేలు వంశస్థులతో, తండ్రి యొక్క నిబంధనలు నీకు జ్ఞాపకమున్నవా? నేనతనితో, అవునని చెప్పితిని.

9 మరియు ఇది జరిగెను, అతడు నాతోచూడుము, మరియు అపవాదియే స్థాపకుడైయున్న, ఆ హేయముల యొక్క తల్లియైన ఆమహా మరియు హేయకరమైన సంఘమును చూడుము; అని చెప్పెను.

10 మరియు అతడు నాతో, ఇదిగో రెండు సంఘములు మాత్రమే ఉన్నవని చెప్పెను, ఒకటి దేవుని యొక్క గొఱ్ఱెపిల్ల యొక్క సంఘము మరియు మరొకటి అపవాది యొక్క సంఘము. అందువలన దేవుని యొక్క గొఱ్ఱెపిల్ల యొక్క సంఘమునకు చెందనివాడు హేయముల తల్లి-యైన ఆమహా సంఘమునకు చెందును; మరియు ఆమె సమస్త భూమికి వ్యభిచారిణియైయున్నది.

11 మరియు ఇది జరిగెను, నేను చూచితిని మరియు సమస్త భూమి యొక్క వ్యభిచారిణిని చూచితిని, మరియు ఆమె అనేక జలములపైన కూర్చొనియుండెను; మరియు ఆమె సమస్త జనములు, జాతులు, భాషలు మరియు ప్రజల మధ్య భూమి యంతటి మీద, అధికారమును కలిగి యుండెను.

12 మరియు ఇది జరిగెను, నేను దేవుని యొక్క గొఱ్ఱెపిల్ల యొక్క సంఘమును చూచితిని, మరియు అనేక జలములపై కూర్చొనియున్న వ్యభిచారిణి యొక్క దుర్మార్గత మరియు హేయములను బట్టి, దాని సంఖ్యలు స్వల్పముగా నుండెను; అయి-నప్పటికినీ దేవుని పరిశుద్ధులున్న గొఱ్ఱెపిల్ల యొక్క సంఘము కూడ, భూముఖమంతటా ఉండుట నేను చూచితిని; మరియు నేను చూచి-యున్న ఆమహా వ్యభిచారిణి యొక్క దుర్మార్గతను బట్టి భూముఖముపైన వారి ఆధిపత్యములు స్వల్పముగా ఉండెను.

13 మరియు ఇది జరిగెను, హేయముల యొక్క

ఆగొప్ప తల్లి, దేవుని యొక్క గొఱ్ఱెపిల్లకు
వ్యతిరేకముగా పోరాడుటకు భూముఖమంతటి
మీద, అన్యుల యొక్క సమస్త జనముల మధ్య
సమూహములను కలిపి సమకూర్చుటను నేను
చూచితిని.
14 మరియు ఇది జరిగెను, నీఫైయను నేను,
భూతలమంతటిపైన చెదరియున్న గొఱ్ఱెపిల్ల యొక్క
సంఘము యొక్క పరిశుద్ధులపైన, మరియు
ప్రభువు యొక్క నిబంధన జనులపైన, దేవుని
యొక్క గొఱ్ఱెపిల్ల యొక్క శక్తి దిగివచ్చుట
చూచితిని; మరియు వారు గొప్ప మహిమలో
పరిశుద్ధతను మరియు దేవుని యొక్క శక్తిని
ఆయుధములుగ ధరించుకొని యుండిరి.
15 మరియు ఇది జరిగెను, దేవుని ఉగ్రత
ఆగొప్ప మరియు హేయకరమైన సంఘముపైన
కుమ్మరింపబడుట, నేను చూచితిని. ఎంతయనగ
భూమి యొక్క సమస్త జనములు మరియు
వంశముల మధ్య యుద్ధములు మరియు
యుద్ధములను గూర్చిన వదంతులు ఉండెను.
16 మరియు హేయముల యొక్క తల్లికి చెందిన,
జనములన్నిటి మధ్య యుద్ధములు మరియు
యుద్ధములను గూర్చిన వదంతులు మొదలు
కాగానే, ఆదేవదూత నాతోమాట్లాడి ఇట్లనెను:
ఇదిగో, దేవుని యొక్క ఉగ్రత వేశ్యల తల్లిపైన
ఉన్నది; మరియు ఇదిగో, నీవు ఈ దృశ్యము-
లన్నింటిని చూచుచున్నావు—
17 మరియు అపవాది స్థాపకుడు అయిన,
భూమియంతటి యొక్క గొప్ప మరియు హేయకర-
మైన సంఘమయిన వేశ్యల తల్లిపైన, దేవుని ఉగ్రత
కుమ్మరింపబడు ఆదినము వచ్చినప్పుడు ఆ
దినమున ఇశ్రాయేలు వంశస్థులైన తన జనులకు
తండ్రి చేసిన, ఆయన నిబంధనలను నెరవేర్చుటకు
మార్గము సిద్ధపరచుటలో, ఆయన యొక్క పని
ప్రారంభమగును.
18 మరియు ఇది జరిగెను, ఆదేవదూత నాతో-
మాట్లాడి ఇట్లనెను: చూడుము!
19 మరియు నేను చూచితిని మరియు ఒక
మనుష్యుని చూచితిని మరియు అతడు ఒక తెల్లని
నిలువుటంగీని ధరించియుండెను.
20 మరియు ఆదేవదూత నాతోచెప్పెను: గొఱ్ఱె-
పిల్ల యొక్క పండ్రెండుగురు అపోస్తలులలో
ఒకరిని చూడుము.
21 ఇదిగో, అతడు ఈదృశ్యములలో మిగిలిన
వాటిని, అవును, మరియు జరిగిపోయిన వాటిలో
అనేక కార్యములను కూడ, అతడు చూచును
మరియు వ్రాయును.
22 మరియు అతడు లోకము యొక్క అంతమును
గూర్చి కూడ వ్రాయును.
23 అందువలన, అతడు వ్రాయు వాక్యములు
న్యాయమైనవి మరియు సత్యమైనవి మరియు
ఇదిగో, అవి ఆ యూదుని యొక్క నోటి నుండి
వెలవడుచుండగా నీవు చూచిన ఆ గ్రంథము
నందు వ్రాయబడినవి; మరియు యూదుని యొక్క
నోటినుండి అవి వెలవడిన సమయమున లేక ఆ
గ్రంథము ఆ యూదుని యొక్క నోటినుండి
వెలవడిన సమయమున, వ్రాయబడిన వాక్యములు
సరళముగాను మరియు శుద్ధముగాను మరియు
మిక్కిలి ప్రశస్థముగాను మరియు మనుష్యులందరి
గ్రహింపునకు సుళువైనవిగా ఉండెను.
24 మరియు ఇదిగో, గొఱ్ఱెపిల్ల యొక్క
ఈఅపోస్తలుడు వ్రాయు వాక్యములు నీవు చూసి-
యుండిన అనేక దృశ్యములే; మరియు ఇదిగో
మిగిలిన వాటిని నీవు చూచెదవు.
25 కానీ ఇక మీదట నీవుచూచు దృశ్యములను,
నీవు వ్రాయరాదు; ఏలయనగా దేవుని యొక్క
గొఱ్ఱెపిల్ల యొక్క అపోస్తలుడు, వాటిని వ్రాయ-
వలెనని ప్రభువైన దేవుడు అతనిని నియమించెను.
26 మరియు ముందుండిన ఇతరులు కూడ,
వారికి ఆయన అన్నిదర్శనములను చూపెను,
మరియు వారు వాటిని వ్రాసిరి; మరియు గొఱ్ఱెపిల్ల-
యందున్న సత్యమును బట్టి, ప్రభువు యొక్క
యుక్త కాలమందు ఇశ్రాయేలు వంశము వారికి,
వాటి యొక్క శుద్ధత్వమునందు వచ్చునట్లు అవి
ముద్ర వేయబడియున్నవి.
27 మరియు నీఫైయను నేను, ఆ దేవదూత
యొక్క మాటను బట్టి, గొఱ్ఱెపిల్ల యొక్క
అపోస్తలునిపేరు యోహాను అని విని, మరియు
సాక్ష్యమిచ్చుచున్నాను.
28 మరియు ఇదిగో, నీఫైయను నేను, నేను
చూచిన మరియు వినిన మిగిలిన దర్శనములను
నేను వ్రాయుటకు నిషేధింపబడితిని; అందువలన
నేను వ్రాసిన వాక్యములు నాకు చాలును; మరియు
నేను చూచిన దృశ్యముల యొక్క ఒక చిన్న-
భాగమును మాత్రమే నేను వ్రాసితిని.

29 మరియు నాతండ్రి చూచిన దర్శనములను
నేను చూచితినని, మరియు ప్రభువు యొక్క
దేవదూత వాటిని నాకు తెలియజేసెనని, నేను
సాక్ష్యమిచ్చుచున్నాను.
30 మరియు ఇప్పుడు, నేను ఆత్మలో కొనిపోబడి-
నప్పుడు, నేను చూచిన దృశ్యములను గూర్చి
మాట్లాడుట నేను ముగించెదను; మరియు నేను
చూచిన దృశ్యములన్నియు, నేను వ్రాయ-
నప్పటికినీ, నేను వ్రాసిన వాక్యములు సత్యము
మరియు ఇది ఆలాగునైయున్నది. ఆమేన్.

## అధ్యాయము 15

*లీహై యొక్క సంతానము కడవరి దినములలో
అన్యుల నుండి సువార్తను పొందవలెను—దాని
సహజమైన కొమ్మలు తిరిగి అంటుకట్టబడు ఒక
ఒలీవ చెట్టుతో ఇశ్రాయేలు యొక్క చేర్చబడుట
పోల్చబడినది — నీఫై జీవవృక్షము యొక్క
దర్శనమునకు అర్థము చెప్పును మరియు నీతి-
మంతుల నుండి దుర్మార్గులను విడదీయుటలో
దేవుని యొక్క న్యాయమును గూర్చి మాట్లాడును.
సుమారు క్రీ.పూ. 600—592. సం.*

మరియు ఇది జరిగెను, నీఫైయను నేను ఆత్మ
యందు కొనిపోబడి మరియు ఈ దృశ్యము-
లన్నియు చూచిన తరువాత, నేను నాతండ్రి
యొక్క గుడారమునకు తిరిగి వచ్చితిని.
2 మరియు ఇది జరిగెను, నేను నాసహోదరులను
చూచితిని; మరియు నాతండ్రి వారితో చెప్పిన
వాక్యములన్నిటిని గూర్చి వారు ఒకరితో నొకరు
వాదించుచుండిరి.
3 ఏలయనగా, అతడు నిజముగా అనేక గొప్ప
వాక్యములను వారితో చెప్పెను, ఒక నరుడు
ప్రభువు నొద్ద విచారించితేనే తప్ప, అవి
గ్రహించుటకు కష్టమైనవి; మరియు వారు, తమ
హృదయములలో కఠినముగా ఉండిరి, కాబట్టి
వారు ప్రభువు వైపు వారు చూడవలసినంతగా
వారు చూడ లేదు.
4 మరియు ఇప్పుడు నీఫైయను నేను, వారి యొక్క
హృదయముల యొక్క కఠినత్వమును బట్టియు
మరియు నేను చూచియుండిన దర్శనములను
బట్టి కూడ నొచ్చుకొని, మరియు మనుష్య
సంతానము యొక్క దుర్మార్గతను బట్టి, ఇవి
తప్పనిసరిగా నెరవేరవలెనని ఎరుగుదును.
5 మరియు ఇది జరిగెను, నాయొక్క బాధలను
బట్టి నేను జయించబడితిని, ఏలయనగా నా
జనుల యొక్క నాశనమును బట్టి, నా శ్రమలు
అందరి కంటే ఎక్కువ అని నేను తలంచితిని,
ఏలయనగా, వారి పతనమును నేను చూచితిని.
6 మరియు ఇది జరిగెను, నేను శక్తిని పొందిన
తరువాత, వారి వాదముల యొక్క హేతువును వారి
నుండి తెలుసుకొనగోరి, నేను నా సహోదరులతో
మాటలాడితిని.
7 మరియు వారు, ఇదిగో మన తండ్రి ఒలీవ
చెట్టు యొక్క సహజమైన కొమ్మలను గూర్చి
మరియు అన్యులను గూర్చి కూడ చెప్పిన మాటలు,
మాకు అర్థము కావడము లేదు, అని చెప్పిరి.
8 మరియు నేను వారితో చెప్పితిని; మీరు
ప్రభువు నొద్ద విచారించితిరా?
9 మరియు వారు నాతో చెప్పిరి: మేము విచారించ
లేదు. ఏలయనగా ప్రభువు అటువంటి ఏ
విషయమును మాకు తెలియజేయడు.
10 ఇదిగో, నేను వారితోచెప్పితిని: మీరేల
ప్రభువు యొక్క ఆజ్ఞలను పాటించరు? ఎందుకు
మీ హృదయముల యొక్క కాఠిన్యమును బట్టి
మీరు నశించుచున్నారు?
11 ప్రభువు సెలవిచ్చిన వాక్యములు మీకు
జ్ఞాపకము లేవా?—మీరు మీహృదయములను
కఠిన పరచుకొనక మరియు నాఆజ్ఞలను
పాటించుటలో శ్రద్ధను కలిగి, మీరు పొందుదురని
నమ్ముచూ మీరు విశ్వాసముతోనన్నడిగిన యెడల,
తప్పక ఈవిషయములు మీకు తెలియ జేయ-
బడును.
12 ఇదిగో, మనతండ్రి యందున్న ప్రభువు
యొక్క ఆత్మ ద్వారా, ఇశ్రాయేలు యొక్క వంశము
ఒక ఒలీవ చెట్టుతో పోల్చ బడినది, అని నేను
మీకు చెప్పుచున్నాను; మరియు ఇదిగో మనము
ఇశ్రాయేలు యొక్క వంశము నుండి విరువబడిన
వారము కామా, మరియు మనము ఇశ్రాయేలు
వంశము యొక్క కొమ్మ కాదా?
13 మరియు ఇప్పుడు, అన్యుల యొక్క
సంపూర్ణతద్వార సహజమైన కొమ్మలు అంటు
గట్టబడుటను గూర్చి, మన తండ్రి యొక్క భావ-
మేమనగా, అది కడవరి దినములలో, ఎప్పుడైతే

మన సంతానము అవిశ్వాసమందు క్షీణించి-
యున్నప్పుడు మరిముఖ్యముగా, అనేక
సంవత్సరముల పాటు, మరియు మెస్సీయ
శరీరము నందు నరుల సంతానమునకు ప్రత్యక్ష
పరచబడిన అనేక తరముల తరువాత, అప్పుడు
మెస్సీయ యొక్క సువార్త యొక్క సంపూర్ణత
అన్యులకువచ్చును మరియు అన్యులనుండి మన
సంతానము యొక్క శేషమునకు—
14 మరియు ఆదినమున మన సంతానము
యొక్క శేషమైన వారు, వారు ఇశ్రాయేలు యొక్క
వంశస్థులని తెలుసుకొందురు, మరియు వారు
ప్రభువు యొక్క నిబంధన జనులని, మరియు
అప్పుడు వారు తెలుసుకొందురు మరియు వారి
పితరుల యొక్క జ్ఞానమునకు వచ్చెదరు:
మరియు ఆయనద్వారా వారి పితరులకు పరిచర్య
చేయబడిన వారి విమోచకుని యొక్క సువార్త
యొక్క జ్ఞానమునకు కూడ; అందువలన వారు,
వారి విమోచకుని యొక్క మరియు ఆయన
సిద్ధాంతము యొక్క నిజమైన అంశములను
గూర్చిన జ్ఞానమునకు వచ్చెదరు; అది వారు ఎలా
ఆయన వద్దకువచ్చి మరియు రక్షింపబడవలెనో
ఎరిగియుండునట్లు.
15 మరియు అప్పుడు, ఆదినమున వారు
ఆనందించి మరియు వారి శాశ్వతుడైన దేవునికి,
వారి దుర్గము మరియు వారి యొక్క రక్షకునికి
స్తుతి చెల్లించరా? అవును, ఆ దినమున, వారు
నిజమైన ద్రాక్షావల్లి నుండి బలమును మరియు
పోషకత్వమును పొందరా? అవును, వారు దేవుని
యొక్క సత్య సముదాయములోనికి రారా?
16 ఇదిగో, నేను మీతో చెప్పుచున్నాను: అవును,
వారు ఇశ్రాయేలు వంశస్థుల మధ్య తిరిగి జ్ఞాపకము
చేసుకొనబడుదురు; వారు ఒలీవ చెట్టు యొక్క
సహజమైన కొమ్మ అయుండుటను బట్టి నిజమైన
ఒలీవ చెట్టులోనికి అంటుగట్టబడుదురు.
17 మరియు మన తండ్రి యొక్క భావమిదే;
మరియు వారు అన్యులద్వారా చెదరగొట్టబడిన
తరువాత తప్ప, ఇది జరుగదని ఆయన భావము;
మరియు ఇది అన్యుల యొక్క మార్గము ద్వారా
వచ్చునని మరియు ప్రభువు తన శక్తిని అన్యులకు
చూపవలెనన్న కారణము చేత, యూదుల చేత
మరియు ఇశ్రాయేలు యొక్క వంశస్థుల చేత,
ఆయన తిరస్కరింపబడునని ఆయన భావము.
18 అందువలన మన తండ్రి, మన సంతానమును
గూర్చి మాత్రమేకాక, ఇశ్రాయేలు వంశస్థులందరిని
గూర్చి కూడ, కడవరి దినములలో నెరవేర-
వలసియున్న నిబంధనను చూపుచూ చెప్పెను.
ఆనిబంధన ప్రభువు, మన తండ్రి అబ్రాహాముతో:
నీ సంతానమందు భూమి యొక్క సమస్త
వంశములు ఆశీర్వదింపబడునని చెప్పుచు చేసెను.
19 మరియు ఇది జరిగెను, నీఫైయను నేను
ఈవిషయములను గూర్చి, వారితో అధికముగా
చెప్పితిని; మరిముఖ్యముగా, కడవరి దినములలో
యూదుల యొక్క పునఃస్థాపనను గూర్చి నేను
వారితో చెప్పితిని.
20 మరియు ఇశ్రాయేలు వంశస్థులను గూర్చి, లేక
యూదుల పునఃస్థాపనను గూర్చి పలికిన,
యెషయా యొక్క మాటలు, వారితో నేను తిరిగి
చెప్పితిని; మరియు వారు పునఃస్థాపించబడిన
తరువాత, వారు ఇక ఎన్నడును బంగపడరాదు
మరెన్నడును చెదరిపోరాదు; మరియు ఇది
జరిగెను, వారు సమాధానపడి మరియు ప్రభువు
యెదుట తమనుతాము తగ్గించుకొనునట్లు, నేను
నాసహోదరులతో అనేక మాటలు చెప్పితిని.
21 మరియు ఇది జరిగెను, వారు నాతోఇట్లనుచూ
చెప్పిరి: మన తండ్రి స్వప్నమందు చూచిన ఈ
విషయము యొక్క భావమేమి? అతడు చూచిన
ఆవృక్షము యొక్క భావమేమి?
22 మరియు నేను వారితో చెప్పితిని: అది జీవ-
వృక్షము యొక్క సూచనయైయున్నది.
23 మరియు వారు నాతోచెప్పిరి: మన తండ్రి
చూచిన ఆవృక్షము యొద్దకు నడిపించిన ఆ
ఇనుము యొక్క దండము యొక్క భావమేమి?
24 మరియు నేను వారితో, అది దేవుని యొక్క
వాక్యమని చెప్పితిని; మరియు దేవుని యొక్క
వాక్యమును ఆలకించి మరియు దానిని గట్టిగా
పట్టుకొనిఉండు వారెన్నడూ నశించరు; అంతేకాక
శోధనలు మరియు వారిని నాశనమునకు
నడిపించునట్లు అపవాది యొక్క అగ్ని బాణములు
వారిని అంధత్వమునకు జయించ లేవు.
25 అందువలన నీఫైయను నేను, ప్రభువు
యొక్క వాక్యమును లక్ష్యపెట్టవలెనని, వారిని
ప్రోత్సహించితిని. అంతేకాకుండ, వారు దేవుని
యొక్క వాక్యమును లక్ష్యపెట్టవలెనని మరియు
అన్నివిషయములలో ఎల్లప్పుడు, ఆయన

ఆజ్ఞలను పాటించుటకు జ్ఞాపకము ఉంచుకొన
వలెనని; నాఆత్మ యొక్క సమస్త సామర్థ్యములతో
మరియు నేను కలిగియున్న నాసమస్త
నైపుణ్యముతో నేను వారిని ప్రోత్సహించితిని.
26 మరియు వారు నాతోచెప్పిరి: మనతండ్రి
చూచిన నీటి యొక్క నది యొక్క భావమేమి?
27 మరియు నాతండ్రి చూచిన నీరు కల్మషము-
నకు గుర్తు అని నేను వారితో చెప్పితిని; మరియు
అతని మనస్సు ఇతర విషయములచే ఎంతగానో
హరించబడి యున్నందున, అతడు ఆనీటి యొక్క
కల్మషమును చూడలేదు.
28 మరియు అది దుర్మార్గులను జీవవృక్షము
నుండి మరియు దేవుని యొక్క పరిశుద్ధుల నుండి
కూడ, వేరు చేయు ఒక భయంకరమైన అఘాథమని
నేను వారితో చెప్పితిని.
29 మరియు దుర్మార్గుల కొరకు సిద్ధము చేయ-
బడినదని ఆదేవదూత నాతో చెప్పిన, ఆ
భయంకరమైన నరకమునకు అది సూచనయని
నేను వారితో చెప్పితిని.
30 మరియు నేను వారితో చెప్పితిని, దేవుని
యొక్క న్యాయము దుర్మార్గులను నీతిమంతుల
నుండి విడదీసెనని కూడ నాతండ్రి చూచెను;
మరియు దానిప్రకాశము మండుచున్న అగ్ని
వంటిది, అది శాశ్వతముగాను మరియు ఎప్పటికినీ
దేవుని యొద్దకు ఆరోహణమగును మరియు
అంతము లేనిది.
31 మరియు వారు నాతోచెప్పిరి; ఈ వాక్యము
యొక్క భావము పరిశీలనాదినములలో శరీరము
యొక్క పీడనమా లేక అది భౌతిక శరీరము యొక్క
మరణము తరువాత, ఆత్మ యొక్క అంతిమ స్థితి-
యని భావమా, లేక అది భౌతికమైన వస్తువులను
గూర్చి మాట్లాడుచున్నదా?
32 మరియు ఇది జరిగెను, నేను వారితో
చెప్పితిని, అది ఐహికమైన మరియు ఆత్మీయమైన
విషయముల యొక్క కూడ, ఒక సూచనయై-
యున్నది; ఏలయనగా వారి క్రియలను బట్టి, మరి-
ముఖ్యముగా వారి యొక్క పరిశీలనాదినములలో
ఐహిక శరీరము ద్వారా జరిగించబడిన క్రియలను
బట్టి కూడ, వారు తీర్పుతీర్చబడు దినము రావలెను.
33 అందువలన, వారు తమ దుర్మార్గతలో
మరణించిన యెడల వారు బయటకు త్రోసి వేయ-
బడవలెను కూడ, పరిశుద్ధతకు సంబంధించిన
ఆధ్యాత్మిక వస్తువుల నుండి; అందువలన వారి
క్రియలను బట్టి వారు తీర్పుతీర్చబడుటకు దేవుని
యెదుట నిలువబడుటకు తీసుకొని రాబడవలెను;
మరియు వారి క్రియలు మలినమైన యెడల వారు
మలినముగా ఉండవలెను; మరియు వారు
మలినముగా ఉన్న యెడల, వారు దేవుని యొక్క
రాజ్యములో నివసించ లేరు; అట్లయిన దేవుని
యొక్క రాజ్యము కూడ మలినమైయుండ వలెను.
34 కానీ ఇదిగో, దేవుని యొక్క రాజ్యము మలిన-
మైనది కాదు మరియు దేవుని యొక్క రాజ్యములో
అపవిత్రమైన వస్తువేదియు ఉండ లేదని, నేను
మీతో చెప్పుచున్నాను; అందువలన మలినమైన
దాని కొరకు ఒక మలిన స్థలము సిద్ధము చేయుట
అవసరము.
35 మరియు ఒక స్థలము: అవును, నేను చెప్పిన
ఆ భయంకరమైన నరకము కూడ, సిద్ధ పరచబడి-
యున్నది; మరియు అపవాదియే దానిని సిద్ధ-
పరచువాడు: అందువలన మనుష్యుల ఆత్మల
యొక్క అంత్య స్థితి దేవుని యొక్క రాజ్యములో
నివసించుట లేక నేను చెప్పియుండిన ఆ
న్యాయమును బట్టి, బయటికి త్రోసి వేయ-
బడుటయో అయున్నది.
36 అందువలన, దుర్మార్గులు నీతిమంతుల నుండి
మరియు దేని ఫలము మిక్కిలి శ్రేష్ఠ మైనదో
మరియు మిగత అన్నిఫలముల కంటే మిక్కిలి
కోరదగినదో, ఆ జీవవృక్షము నుండి కూడ
తిరస్కరించబడి యున్నారు; అవును మరియు ఆ
ఫలము దేవుని యొక్క బహుమానములన్నిటిలో
గొప్పది; మరియు నేను ఆవిధముగ నాసహోదరు-
లతో మాట్లాడితిని. ఆమేన్.

## అధ్యాయము 16

*దుర్మార్గులు సత్యమును కఠినమైనదిగా భావించుదురు — లీహై యొక్క కుమారులు ఇష్మాయెల్ యొక్క కుమార్తెలను వివాహమాడుదురు — అరణ్యములో వారి మార్గమును లయహోనా నడిపించును — ప్రభువు నుండి సందేశములు సమయ సమయమునకు లయహోనాపై వ్రాయ-బడును — ఇష్మాయెల్ మరణించును. అతని కుటుంబము శ్రమలను బట్టి సణుగును. సుమారు క్రీ.పూ. 600—592. సం.*

మరియు ఇప్పుడు ఇది జరిగెను, నీఫైయను నేను, నాసహోదరులతో మాట్లాడుట ముగించిన తర్వాత, ఇదిగో వారు నాతో చెప్పిరి. మేము భరించగలిగిన వాటి కంటే ఎక్కువ కఠినమైన విషయములను నీవు మాకు తెలియజేసియున్నావు.

2 మరియు ఇది జరిగెను, నేను వారితో చెప్పితిని, సత్యమును బట్టి దుర్మార్గులకు వ్యతిరేకముగా కఠినమైన వాక్యములను నేను మాట్లాడి యున్నానని నేనెరుగుదును; మరియు నీతిమంతులను నేను నీతిమంతులుగా తీర్చితిని, మరియు వారు కడపటి దినమున లేపబడవలెనని సాక్ష్యమిచ్చితిని; అందువలన, దోషులైన వారు సత్యమును కఠినమైనదిగా యెంచుదురు, ఏలయనగా అదివారిని సరిగా మధ్యకి ఖండించును.

3 మరియు ఇప్పడు నాసహోదరులారా, దేవుని యెదుట మీరు న్యాయ ప్రవర్తన కలిగి నడచునట్లు, మీరు పరిశుద్ధులై యుండి మరియు సత్యమును ఆలకించుటకు ఇష్టపడి మరియు దానిని లక్ష్యపెట్టిన యెడల, అప్పుడు మీరు, సత్యమును బట్టి సణుగరు; మరియు నీవు మాకు వ్యతిరేకముగా కఠినమైన వాక్యములు పలుకుచున్నావని అనరు.

4 మరియు ఇది జరిగెను, నీఫైయను నేను, పూర్తి శ్రద్ధతో, ప్రభువు యొక్క ఆజ్ఞలను పాటించవలెనని నా సహోదరులను ప్రోత్సహించితిని.

5 మరియు ఇది జరిగెను, వారు ప్రభువు యెదుట తమనుతాము తగ్గించుకొనిరి; ఎంతయనగా వారు నీతి మార్గములలో నడచుకొందురని, నేను వారిని గూర్చి ఆనందము మరియు గొప్ప నమ్మకములు కలిగియుంటిని.

6 ఇప్పుడు ఈకార్యములన్నియు నాతండ్రి లెముయెల్ అని పిలువబడిన లోయలో, ఒక గుడారములో నివసించుచుండగా చెప్పబడెను మరియు చేయబడెను.

7 మరియు ఇది జరిగెను, నీఫైయను నేను ఇష్మాయేలు యొక్క కుమార్తెలలో ఒకరిని భార్యగా తీసుకొంటిని; మరియు నాసహోదరులు కూడ ఇష్మాయేలు యొక్క కుమార్తెలను భార్యలుగా తీసుకొనిరి; మరియు జోరమ్ ఇష్మాయేలు యొక్క పెద్ద కుమార్తెను భార్యగా తీసుకొనెను.

8 మరియు ఆవిధముగా నాతండ్రికి ఇవ్వబడిన ప్రభువు యొక్క ఆజ్ఞలన్నిటినీ, అతడు నెరవేర్చెను; మరియు నీఫైయను నేను ప్రభువు చేత అత్యధికముగా ఆశీర్వదించబడితిని.

9 మరియు ఇది జరిగెను, రాత్రియందు ప్రభువు యొక్క స్వరము నాతండ్రితో మాట్లాడి, ఉదయమున అతడు అరణ్యములోనికి తన ప్రయాణమును సాగించవలెనని, అతనిని ఆజ్ఞాపించెను.

10 మరియు ఇది జరిగెను, ఉదయమున నాతండ్రి లేచి గుడారము యొక్క ద్వారము బయటికి వెళ్ళగా అతని గొప్ప ఆశ్చర్యమునకు, అతడు నేలపైన వింతైన పనితనము కలిగిన ఒక గుండ్రని గోళమును చూచెను; అది శ్రేష్ఠమైన కంచుతో చేయబడియుండెను మరియు ఆగోళమందు రెండు కదురులుండెను; మరియు ఒకటి అరణ్యములోనికి మేమెట్లు వెళ్ళవలెనో అది సూచించెను.

11 మరియు ఇది జరిగెను, అరణ్యములోనికి మేము తీసుకొని వెళ్ళవలసిన ప్రతి వస్తువును మరియు ప్రభువు మాకు ఇచ్చియుండిన మా సామగ్రిలో మిగిలిన వాటన్నిటినీ, మేము ఒకటిగా చేర్చితిమి; మరియు అరణ్యములోనికి మేము తీసికొని వెళ్ళునట్లు ప్రతి రకమైన విత్తనమును మేము తీసుకొంటిమి.

12 మరియు ఇది జరిగెను, మా గుడారములను తీసుకొని మేము లేమన్ నదిని దాటి అరణ్యములోనికి వెడలిపోతిమి.

13 మరియు ఇది జరిగెను, మేము నాలుగు దినముల పాటు దాదాపు దక్షిణము గాను—ఆగ్నేయము వైపు ప్రయాణము చేసితిమి మరియు మేము మాగుడారములను తిరిగి నిర్మించుకొంటిమి మరియు ఆస్థలము యొక్క పేరును మేము షాజేర్ అని పిలిచితిమి.

14 మరియు ఇది జరిగెను, మేము మా విల్లులు మరియు మా బాణములు తీసుకొని మరియు అరణ్యములో మా కుటుంబముల కొరకు ఆహారమును సంహరించుటకు ముందుకు వెళ్ళితిమి; మరియు మా కుటుంబముల కొరకు ఆహారమును సంహరించిన తరువాత, మేము అరణ్యములో మా కుటుంబముల యొద్దకు షాజేర్ అను స్థలమునకు తిరిగి వచ్చితిమి; మరియు మేము తిరిగి అరణ్యములోనికి అదే మార్గము ననుసరించి ఎఱ్ఱసముద్రము దగ్గరనున్న సరిహద్దులలో ఉన్న అరణ్యములోని

మిక్కిలి సారవంతమైన ప్రాంతములలో ఉంటూ ముందుకు వెళ్ళితిమి.

15 మరియు ఇది జరిగెను, మార్గములో మావిల్లులతో మరియు మాబాణములతో మరియు మారాళ్ళతో మరియు మావడిసెలతో, ఆహారమును సంహరించుచూ, అనేక దినముల పాటు మేము ప్రయాణము చేసితిమి.

16 మరియు అరణ్యములోని మరింత సారవంతమైన ప్రాంతములలో మమ్ములను నడిపించిన, ఆ గోళము యొక్క సూచనలను మేము అనుసరించితిమి.

17 మరియు మేము అనేక దినముల పాటు ప్రయాణము చేసిన తరువాత; మేము తిరిగి విశ్రమించునట్లును మరియు మా కుటుంబముల కొరకు ఆహారమును సంపాదించుటకును ఒక కాలము పాటు మేము మా గుడారములను వేసుకొంటిమి.

18 మరియు ఇది జరిగెను, నీఫైయను నేను ఆహారమును సంహరించుటకు ముందుకు వెళ్ళితిని. ఇదిగో, నేను నావిల్లును విరుచుకొంటిని; అది శ్రేష్ఠమైన ఉక్కుతో చేయబడెను: మరియు నేను నావిల్లును విరుచుకొనిన తరువాత, ఇదిగో నావిల్లు యొక్క నష్టమును బట్టి, నా సహోదరులు నాపైకోపముగా నుండిరి: ఏలయనగా మేము ఆహారమును సంపాదించలేక పోతిమి.

19 మరియు ఇది జరిగెను, ఆహారము లేకనే మేము మాకుటుంబముల వద్దకు తిరిగి వచ్చితిమి; మరియు వారి యొక్క ప్రయాణమును బట్టి అధికముగా అలసిపోయిన వారై ఆహారము యొక్క లేమిని బట్టి వారు చాలా బాధపడిరి.

20 మరియు ఇది జరిగెను, లేమన్ మరియు లెముయెల్ మరియు ఇష్మాయెల్ యొక్క కుమారులు, అరణ్యములో వారి బాధలు మరియు శ్రమలను బట్టి అత్యధికముగా సణుగుట మొదలు పెట్టిరి; మరియు నాతండ్రి కూడ, తన దేవుడైన ప్రభువుకు వ్యతిరేకముగా సణుగుట మొదలుపెట్టెను; అవును, మరియు వారందరు అత్యధికముగా దుఃఖపడిరి. దానిని బట్టి వారు ప్రభువుకు వ్యతిరేకముగా సణిగిరి.

21 ఇప్పుడు ఇది జరిగెను, నీఫైయను నేను నా సహోదరులతో నావిల్లు యొక్క నష్టమును బట్టి బాధింపబడిన వాడనై మరియు వారి విల్లులు వాటి యొక్క కమానులను నష్టపోయినందున మిక్కిలి కష్టమగుట ప్రారంభమాయెను, మరిముఖ్యముగా, మేము ఏ ఆహారమూ సంపాదించలేనంతగా.

22 మరియు ఇది జరిగెను, నీఫైయను నేను, నా సహోదరులతో చాలా మాట్లాడితిని, ఎందుకనగా, వారు తమ దేవుడైన ప్రభువునకు వ్యతిరేకముగా ఫిర్యాదు చేయునంతగా, వారు తమ హృదయములను కఠిన పరచుకొనిరి.

23 మరియు ఇది జరిగెను, నీఫైయను నేను కర్రతో ఒక విల్లును మరియు ఒక సన్నని కర్ర నుండి ఒక బాణమును చేసితిని; అందువలన ఒక విల్లు మరియు ఒక బాణముతో ఒక వడిసెలతో మరియు రాళ్ళతో నన్ను నేను సన్నధుడను చేసుకొంటిని; మరియు ఆహారమును సంపాదించుటకు నేనెక్కడికి వెళ్ళవలెను? అని నేను నా తండ్రితో చెప్పితిని.

24 మరియు ఇది జరిగెను, అతడు ప్రభువును విచారించెను. ఏలయనగా, నామాటలను బట్టి వారు తమనుతాము తగ్గించుకొనిరి; ఏలయనగా, నాఆత్మ యొక్క శక్తితో, నేను వారితో చాలా వాక్యములను పలికితిని.

25 మరియు ఇది జరిగెను, ప్రభువు యొక్క స్వరము నాతండ్రికి వచ్చెను; మరియు ప్రభువుకు వ్యతిరేకముగా అతని సణగుటను బట్టి, అతడు నిజముగా గద్దింపబడెను, ఎంతయనగా అతడు దుఃఖపు లోతులలోనికి దింపబడెను.

26 మరియు ఇది జరిగెను, ప్రభువు యొక్క స్వరము అతనితో: ఆగోళమును చూడుము, మరియు వ్రాయబడిన వాక్యములను చూడుము. అని చెప్పెను.

27 మరియు ఇది జరిగెను, నాతండ్రి ఆగోళముపై వ్రాయబడిన వాక్యములను చూచినప్పుడు, అతడు భయపడెను మరియు అత్యధికముగా కంపించెను, మరియు నాసహోదరులు మరియు ఇష్మాయెల్ యొక్క కుమారులు మరియు మా భార్యలు కూడ భయపడిరి.

28 మరియు ఇది జరిగెను, ఆ గోళమందున్న ముళ్ళు వాటి యెడల మేము చూపిన విశ్వాసము మరియు శ్రద్ధ మరియు లక్ష్యములను బట్టి, అవి పని చేసెనని నీఫైయను నేను చూచితిని.

29 మరియు వాటిపైన ఒక క్రొత్త వ్రాతకూడ వ్రాయబడియుండెను, అది చదువుటకు సరళముగా

ఉండెను, అది ప్రభువు యొక్క మార్గములను గూర్చి మాకు వివేకము నిచ్చెను: మరియు దానికి మేము ఇచ్చిన విశ్వాసము మరియు శ్రద్ధను బట్టి అది వ్రాయబడెను మరియు సమయము నుండి సమయమునకు మార్పు చెందెను; మరియు ఆవిధముగా ప్రభువు చిన్న సాధనము ద్వారా గొప్ప క్రియలను చేయగలడని మేము చూచితిమి.

30 మరియు ఇది జరిగెను, నీఫైయను నేను ఆగోళముపై ఇవ్వబడిన మార్గమును బట్టి పర్వతము యొక్క పైభాగమునకు వెళ్ళితిని.

31 మరియు ఇది జరిగెను, నేను మా కుటుంబముల కొరకు ఆహారమును సంపాదించు-నంతగా, నేను అడవి మృగములను సంహరించితిని.

32 మరియు ఇది జరిగెను, నేను సంహరించిన మృగములను మోసుకొని, నేను మా గుడారము-లకు తిరిగి వచ్చితిని: మరియు ఇప్పుడు నేను ఆహారమును సంపాదించితినని వారు చూచి-నప్పుడు, వారి ఆనందము ఎంత గొప్పది! మరియు ఇది జరిగెను, వారు ప్రభువు యెదుట తమను తాము తగ్గించుకొని మరియు ఆయనకు కృతజ్ఞతలు చెల్లించిరి.

33 మరియు ఇది జరిగెను, మేము సుమారుగా మొదట ప్రయాణము చేసిన మార్గముననే తిరిగి ప్రయాణము చేసితిమి: మరియు మేము అనేక దినముల పాటు ప్రయాణము చేసిన తరువాత, ఒక కాలము పాటు మేము నిలచునట్లు, మేము మాగుడారములు తిరిగి వేసుకొంటిమి.

34 మరియు ఇది జరిగెను, ఇష్మాయెల్ మరణించెను మరియు నాహోమ్ అని పిలువబడిన స్థలములో పాతిపెట్టబడెను.

35 మరియు ఇది జరిగెను, ఇష్మాయెల్ యొక్క కుమార్తెలు తమ తండ్రి యొక్క లోటును బట్టి మరియు అరణ్యములో వారి శ్రమలను బట్టి అత్యధికముగా దుఃఖించిరి; మరియు నాతండ్రి వారిని యెరూషలేము యొక్క దేశము నుండి బయటికి తెచ్చి యుండెను; కావున, వారు నాతండ్రికి వ్యతిరేకముగా ఇట్లనుచూ సణిగిరి: మా తండ్రి మరణించెను. అవును, మరియు మేము అరణ్యములో చాలా తిరుగులాడితిమి మరియు మేము చాలా శ్రమ, ఆకలి, దాహము మరియు అలసటతో బాధపడితిమి; మరియు ఈ బాధలన్నిటి తరువాత మేము అరణ్యములో ఆకలితో నశించి పోవలసియున్నది.

36 మరియు వారు ఆవిధముగా నాతండ్రికి వ్యతిరేకముగా మరియు నాకు వ్యతిరేకముగా కూడ, సణిగిరి మరియు వారు యెరూషలేమునకు తిరిగి వెళ్ళవలెనను కోరికతో నుండిరి.

37 మరియు అప్పుడు లేమన్, లెముయెల్‌తోను మరియు ఇష్మాయెల్ యొక్క కుమారులతో కూడ చెప్పెను: ఇదిగో మన తండ్రిని: మరియు మనము అతని అన్నలై యుండగా మనకు అధికారిగానూ మరియు మనకు ఉపదేశకునిగాను ఉండుటకు తననుతాను చేసుకున్న మన సహోదరుడైన నీఫైని కూడ మనము సంహరించుదము.

38 ఇప్పుడు, ప్రభువు అతనితో మాట్లాడి యున్నాడని మరియు దేవదూతలు అతనికి పరిచర్య చేసియున్నారని కూడ అతడు చెప్పు-చున్నాడు. కానీ, ఇదిగో అతడు మనతో అబద్ధ-మాడు చున్నాడు మరియు అతడు మనతో ఈమాటలు చెప్పుచున్నాడని మరియు బహుశ మనలను ఏదో ఒక తెలియని అరణ్యములోనికి నడిపించి వేయవలెనని తలంచుచూ, మన కన్ను-లను అతడు మోసము చేయవలెనని, అతని యుక్తితో కూడిన విద్యలతో, అతడు అనేక క్రియలు చేయుచున్నాడని మన మెరుగుదుము; మరియు అతడు మనలను నడిపించిన తరువాత అతని యొక్క ఇచ్ఛ మరియు సంతోషమును బట్టి, అతడు మనతో వ్యవహారము చేయునట్లు, మనపై తననుతాను ఒక రాజుగాను మరియు ఒక అధికారిగాను చేసుకొనవలెనని, అతడు తలంచి యున్నాడు: మరియు ఈ విధముగా నాసహోదరుడైన లేమన్ వారి హృదయములను కోపమునకు పురిగొల్పెను.

39 మరియు ఇది జరిగెను, ప్రభువు మాతో-నుండెను, ముఖ్యముగా, ప్రభువు యొక్క స్వరము కూడ వచ్చి మరియు వారితో అనేక మాటలు పలికెను, మరియు వారిని అత్యధికముగా గద్దించెను: మరియు వారు ప్రభువు యొక్క స్వరముచేత గద్దించబడిన తరువాత, వారు తమ కోపము నుండి తొలగిరి, మరియు తమ పాపము-లను బట్టి పశ్చాత్తాపపడిరి; ఎంతయనగా, మేము నశించకుండునట్లు ప్రభువు మమ్ములను తిరిగి ఆహారముతో ఆశీర్వదించెను.

## అధ్యాయము 17

*ఒక ఓడను నిర్మించవలెనని నీఫై ఆజ్ఞాపించబడును — అతని సహోదరులు అతనిని విరోధింతురు — ఇశ్రాయేలుతో దేవుని వ్యవహారముల యొక్క చరిత్రను వివరించి అతడు వారిని ప్రోత్సహించును—నీఫై దేవుని యొక్క శక్తితో నింపబడును—వారు ఒక ఎండిన రెల్లువలే వాడిపోకుండా ఉండునట్లు అతని సహోదరులు అతనిని ముట్టకుండా నిషేధింపబడిరి. సుమారు క్రీ.పూ. 592—591. సం.*

మరియు ఇది జరిగెను, మేము అరణ్యములో మాప్రయాణమును తిరిగి చేసితిమి: మరియు ఆ సమయము నుండి మేము సుమారు తూర్పు వైపునకు ప్రయాణము చేసితిమి: మరియు మేము ప్రయాణము చేసి మరియు అరణ్యములో చాలా శ్రమలను ఎదురుకొంటిమి; మరియు మా స్త్రీలు అరణ్యములో పిల్లలను కనిరి.

2 మరియు మాపై ప్రభువు యొక్క ఆశీర్వాదములు ఎంత గొప్పగా ఉండెననగ, అరణ్యములో మేము పచ్చి మాంసముపై జీవించినప్పటికినీ, మా స్త్రీలు తమ పిల్లలకు సమృద్ధిగా స్తన్యమిచ్చిరి, మరియు బలముగా నుండిరి, ముఖ్యముగా, పురుషులవలే కూడ బలముగా నుండిరి; మరియు వారు సణుగకుండ వారి ప్రయాణ భారము నోర్చుకొనుట మొదలు పెట్టిరి.

3 మరియు ఆవిధముగా మేము దేవుని యొక్క ఆజ్ఞలు నెరవేరబడవలెనని చూచితిమి; మరియు నరుల యొక్క పిల్లలు దేవుని యొక్క ఆజ్ఞలను పాటించిన యెడల, ఆయన వారిని పోషించును మరియు వారిని బలపరుచును ఆయన వారికి ఆజ్ఞాపించిన కార్యమును వారు నెరవేర్చగలుగునట్లు సాధనమును దయచేయును; అందువలన అరణ్యములో మేము ప్రయాణము చేసినప్పుడు, ఆయన మాకు సాధనము దయచేసెను.

4 మరియు మేము అనేక సంవత్సరముల పాటు ప్రయాణము చేసితిమి, మరిముఖ్యముగా, ఎనిమిది సంవత్సరములు కూడ అరణ్యములో ప్రయాణము చేసితిమి.

5 మరియు మేము దాని యొక్క అధికమైన ఫలము మరియు ఇంకను అడవి తేనెను బట్టి సమృద్ధి అని మేము పిలిచిన దేశమునకు వచ్చితిమి: మరియు ఈ వస్తువులన్నియు మేము నశించిపోకుండునట్లు ప్రభువు చేత సిద్ధపరచబడినవి మరియు మేము సముద్రమును చూచితిమి దానిని మేము ఇర్రియాంటమ్ అని పిలిచితిమి, విస్తార జలములని దాని అర్థము.

6 మరియు ఇది జరిగెను, సముద్రము ఒడ్డున మేము, మాగుడారములను వేసుకొంటిమి. మరియు మేము అనేక శ్రమలు మరియు అధిక కష్ఠము, మరిముఖ్యముగా, వాటన్నిటినీ మేము వ్రాయలేనంతగా బాధ పొందినప్పటికినీ, మేము సముద్రము ఒడ్డునకు వచ్చినప్పుడు మేము అత్యధికముగా ఆనందించితిమి: మరియు దానియొక్క అధిక ఫలమును బట్టి ఆ స్థలమును మేము సమృద్ధి యని పిలిచితిమి.

7 మరియు ఇది జరిగెను, నీఫైయను నేను అనేక దినముల పాటు సమృద్ధి యొక్క దేశములో ఉండిన తరువాత, ప్రభువు యొక్క స్వరము ఇట్లనుచు నాకు వచ్చెను: లెమ్ము నీవు పర్వతముపైకి వెళ్ళుము మరియు ఇది జరిగెను, నేనులేచి మరియు పర్వతముపైకి వెళ్ళి మరియు ప్రభువునకు మొర పెట్టితిని.

8 మరియు ఇది జరిగెను, ప్రభువు నాతో మాట్లాడి ఇట్లనెను: నీ జనులను ఈ జలముల మీదుగా నేను తీసికొని పోవునట్లు, నేను నీకు చూపబోవు విధముగా నీవు ఒక ఓడను నిర్మించవలెను.

9 మరియు నేను చెప్పితిని: ప్రభువా, నీవు నాకు చూపిన విధముగా నేను ఓడను నిర్మించుటకు పనిముట్లను నేను చేయునట్లు, కరిగించుటకు ముడి లోహమును కనుగొనునట్లు, నేను ఎక్కడికి వెళ్ళవలెను?

10 మరియు ఇది జరిగెను, నేను పనిముట్లు చేయునట్లు ముడి లోహమును కనుగొనునట్లు నేనెక్కడికి వెళ్ళవలెనో ప్రభువు నాతోచెప్పెను.

11 మరియు ఇది జరిగెను, నీఫైయను నేను నిప్పును ఊదుటకు మృగముల చర్మములతో కొలిమి తిత్తులను తయారు చేసితిని, మరియు నేను నిప్పును ఊదుటకు సాధనము కలిగి యుండునట్లు నేను ఒక కొలిమి తిత్తిని చేసిన తరువాత, నేను నిప్పును చేయునట్లు నేను రెండు రాళ్ళను కలిపి కొట్టితిని.

12 ఏలయనగా, మేము అరణ్యములో

ప్రయాణము చేయుచుండగా, ప్రభువు మమ్ము-
లను ఇప్పటి వరకు నిప్పును ఎక్కువగా చేయ-
నివ్వలేదు; ఏలయనగా, మీరు దానిని
వండకుండునట్లు నేను మీ ఆహారమును తీపిగా
చేసెదనని ఆయన చెప్పెను.

13 మరియు అరణ్యములో నేను మీకు
వెలుగుగాకూడ ఉందును; మరియు మీరు నా
ఆజ్ఞలను పాటించిన యెడల, నేను మీ యెదుట
మార్గమును సిద్ధ పరచెదను; అందువలన, మీరు
నా ఆజ్ఞలను పాటించినంత కాలము మీరు
వాగ్దాన దేశమునకు నడిపింపబడుదురు; మరియు
మీరు నడిపింపబడినది నా చేతనేయని మీరు
తెలుసుకొందురు.

14 అవును, మరియు ప్రభువు ఇంకను ఇట్లు
చెప్పెను: మీరు వాగ్దాన దేశములోనికి ప్రవేశించిన
తరువాత, ప్రభువునైన నేను దేవుడననియు;
మరియు ప్రభువునైన నేను మిమ్ములను నాశనము
నుండి రక్షించితిననియు; మరిముఖ్యముగా,
యెరూషలేము యొక్క దేశము నుండి బయటికి
నేను మిమ్ములను తీసికొని వచ్చితిననియు మీరు
తెలుసుకొందురు.

15 అందువలన, నీఫైయను నేను, ప్రభువు
యొక్క ఆజ్ఞలను పాటించుటకు కష్టపడితిని,
మరియు నేను, నాసహోదరులను విశ్వాసమునకు
మరియు శ్రద్ధకు ప్రోత్సహించితిని.

16 మరియు ఇది జరిగెను, నేను ఒక బండ నుండి
కరిగించిన ముడి లోహముతో నేను పనిముట్లను
చేసితిని.

17 మరియు నేనొక ఓడను నిర్మించబోవు-
చున్నానని నా సహోదరులు చూచినప్పుడు, వారు
ఇట్లనుచూ నాకు వ్యతిరేకముగా సణగుట
మొదలు పెట్టిరి: మా సహోదరుడు ఒక అవివేకి,
ఏలయనగా, అతడు తాను ఒక ఓడను నిర్మించ-
గలడని తలంచుచున్నాడు, అవును, మరియు
అతడు ఈ గొప్ప జలములను దాటగలడని కూడ
అతడు తలంచుచున్నాడు;

18 మరియు ఆ విధముగా నాసహోదరులు నాకు
వ్యతిరేకముగా ఫిర్యాదు చేసిరి మరియు వారు
తాము శ్రమించరాదను కోరికగల వారైయుండిరి.
ఏలయనగా, నేను ఓడను నిర్మించగలనని వారు
విశ్వసించ లేదు. నేను ప్రభువు చేత ఆజ్ఞాపించ-
బడితినని వారు నమ్మక యుండిరి.

19 మరియు ఇప్పుడు ఇది జరిగెను, నీఫైయను
నేను వారి హృదయముల కాఠిన్యమును బట్టి
అత్యధికముగా దుఃఖపడితిని; మరియు నేను
దుఃఖపడుట మొదలు పెట్టితినని వారు చూచి-
నప్పుడు, వారు తమ హృదయములయందు
ఆనందించిరి. ఎంతయనగా, వారు నాపై
ఆనందించుచూ ఇట్లనిరి. నీవు ఆఓడను నిర్మించ-
లేవని మేమెరుగుదుము. ఏలయనగా, నీకు
ఆలోచన తక్కువఅని మేమెరుగుదుము, అందు-
వలన, నీవు ఇంత గొప్ప పనిని నెరవేర్చలేవు.

20 మరియు నీవు, అతని హృదయుము యొక్క
అవివేకపు ఊహలను బట్టి నడిపింపబడ్డ మన
తండ్రి వలే ఉన్నావు. అవును, అతడు మనలను
యెరూషలేము యొక్క దేశము నుండి బయటికి
నడిపించెను: మరియు ఈ అనేక సంవత్సరములు
అరణ్యములో మనము తిరుగులాడితిమి; మరియు
మన స్త్రీలు గర్భముతో నుండి శ్రమపడిరి; మరియు
అరణ్యములో వారు పిల్లలను కనిరి మరియు
మరణము తప్ప సకల విధముల బాధను పొందిరి;
మరియు వారు ఈ శ్రమలన్నియు పొందుట కంటే
వారు యెరూషలేము నుండి బయటకు రాకమునుపే
వారు చనిపోయి ఉండుట మేలైయుండును.

21 ఇదిగో, ఈఅనేక సంవత్సరములు మనము
అరణ్యములో బాధపడితిమి, అదే సమయమైన
మన స్వాస్థ్యమైన దేశమును మరియు మన ఆస్థు-
లను మనము అనుభవించి యుండెడి వారము,
అవును, మరియు మనము సంతోషముగా
యుండెడి వారము.

22 మరియు యెరూషలేము యొక్క దేశ-
మందున్న జనులు ఒక పరిశుద్ధమైన జనులని
మేమెరుగుదుము. ఏలయనగా, వారు ప్రభువు
యొక్క కట్టడలను మరియు తీర్పులను మరియు
మోషే ధర్మశాస్త్రము ప్రకారమైన, ఆయన యొక్క
సమస్త ఆజ్ఞలను పాటించిరి. అందువలన, వారు
ఒక పరిశుద్ధమైన జనులని మేమెరుగుదుము:
మరియు మన తండ్రి వారికి తీర్పుతీర్చెను,
మరియు అతని మాటలను మనుము
ఆలకించుదుము గనుక మనలను దూరముగా
నడిపించి వేసెను. అవును, మన సహోదరుడు-
కూడ అటువంటి వాడే; మరియు ఈ విధమైన
భాషతో నా సహోదరులు నాకు వ్యతిరేకముగా
సణిగిరి మరియు ఫిర్యాదు చేసిరి.

23 మరియు ఇది జరిగెను, నీఫైయను నేను వారితో మాట్లాడి ఇట్లంటిని, ఇశ్రాయేలు యొక్క సంతానమైన మన పితరులు ప్రభువు యొక్క మాటలను వారు ఆలకించని యెడల, ఐగుప్తీయుల యొక్క చేతులలో నుండి దూరముగ నడిపింపబడి యుందురని మీరు నమ్ముచున్నారా?

24 అవును, వారిని దాశ్యములో నుండి బయటికి, అతడు నడిపించవలెనని ప్రభువు మోషేను ఆజ్ఞాపించియుండని యెడల, వారు దాస్యము నుండి బయటికి నడిపించబడియుందురని మీరు అనుకొనుచున్నారా?

25 ఇప్పుడు, ఇశ్రాయేలు యొక్క సంతానము దాస్యములో ఉండిరని మీరెరుగుదురు, మరియు వారు చేయుటకు కష్ఠమైన పనులను వారిపై మోపిరని మీరెరుగుదురు. అందువలన, వారు దాస్యములో నుండి బయటకు తేబడుట వారి కొరకు ఖచ్చితముగా ఒక మంచి కార్యమై యుండెనని మీరెరుగుదురు.

26 ఇప్పుడు, మోషే ఆగొప్ప పనిని చేయుటకు ప్రభువు ద్వారా ఆజ్ఞాపింపబడెనని మీరెరుగుదురు: మరియు అతని మాటద్వార ఎఱ్ఱ సముద్రము యొక్క జలములు అటు మరియు ఇటు విభజింపబడెనని మరియు వారు ఆరిననేలను నడచిరని మీరెరుగుదురు.

27 కానీ, ఫరో యొక్క సైన్యములైన ఐగుప్తీయులు, ఎఱ్ఱ సముద్రములో మునిగిపోయిరని మీరెరుగుదురు.

28 మరియు వారు అరణ్యములో మన్నాతో పోషింపబడిరని కూడ మీరెరుగుదురు.

29 అవును, మరియు మోషే, అతనియందున్న దేవుని యొక్క శక్తిని బట్టి తన మాట చేత, బండను కొట్టెను, మరియు ఇశ్రాయేలు యొక్క సంతానము తమ దప్పికను తీర్చు కొనునట్లు జలము బయటికి వచ్చెనని కూడ మీరెరుగుదురు.

30 మరియు ప్రభువైన వారిదేవుడు, వారి విమోచకుడు, వారి ముందు వెళ్ళుచూ పగటి యందు వారిని నడిపించుచూ మరియు రాత్రియందు వారికి వెలుగునిచ్చుచూ మరియు మనుష్యుడు పొందుటకు, అవసరమైన అన్నికార్యములను వారి కొరకు చేయుచూ వారు నడిపింపబడి నప్పటికినీ, వారు తమహృదయములను కఠిన పరచుకొనిరి మరియు వారి మనస్సులను గృడ్డి చేసుకొనిరి మరియు మోషేకు వ్యతిరేకముగాను మరియు నిజమైన మరియు సజీవుడైన దేవునికి వ్యతిరేకముగా దూషించిరి.

31 మరియు ఇది జరిగెను, ఆయన వాక్యము ప్రకారము, ఆయన వారిని నాశనము చేసెను; మరియు ఆయన వాక్యము ప్రకారము, ఆయన వారిని నడిపించెను; మరియు ఆయన వాక్యము ప్రకారము, ఆయన సమస్త కార్యములను వారి కొరకు చేసెను; మరియు ఆయన వాక్కు లేకుండ ఏ కార్యము జరుగలేదు.

32 మరియు యోర్దాను నదిని వారు దాటిన తరువాత, ఆ దేశము యొక్క సంతానమును బయటికి తరిమి వేయునంతగ, అంతేకాకుండా, వారిని నాశనమునకు చెదరగొట్టునంతగ ఆయన వారిని బలవంతులను చేసెను.

33 మరియు ఇప్పుడు, ఈవాగ్దాన దేశములో ఉండిన మన పితరులచే తరిమి వేయబడిన, ఈ దేశము యొక్క సంతానము, వారు నీతిమంతులని మీరు తలంచుచున్నారా? ఇదిగో, నేను కాదు అని మీతో చెప్పుచున్నాను.

34 మన పితరులు, వారు నీతిమంతులై యుండినట్లయిన వారికన్న ఎక్కువ ఇష్ఠులై యుందురని మీరు తలంచుచున్నారా? నేను కాదని మీతో చెప్పుచున్నాను.

35 ఇదిగో, ప్రభువు సమస్త శరీరులను ఏకరీతిగా భావించును; నీతిమంతుడైన వాడు దేవుని యొక్క అనుగ్రహమును పొందును. కానీ ఇదిగో, ఈజనులు దేవుని యొక్క వాక్యమును తిరస్కరించి యుండిరి, మరియు వారు దుష్ఠత్వములో పండిపోయి యుండిరి; మరియు దేవుని ఉగ్రత యొక్క సంపూర్ణత వారిపై యుండెను; మరియు ప్రభువు ఆదేశమును వారికి వ్యతిరేకముగ శపించి మరియు మన పితరుల కొరకు దానిని ఆశీర్వదించెను; మరిముఖ్యముగా, ఆయన వారి నాశనము నిమిత్తము వారికి వ్యతిరేకముగా దానిని శపించెను, మరియు ఆయన దానిపై వారు అధికారమును సంపాదించునట్లు మన పితరుల కొరకు దానిని ఆశీర్వదించెను.

36 ఇదిగో ప్రభువు, భూమిని దానిపై మనుష్యులు నివాసము ఉండుటకు సృష్ఠించెను; మరియు ఆయన తన పిల్లలను వారు దానిని స్వాధీన పరచుకొనవలెనని సృష్ఠించెను.

37 మరియు అతడు ఒక నీతిగల జనమును పైకి హెచ్చించును, మరియు దుష్ట జనములను నాశనము చేయును.

38 మరియు ఆయన, నీతిమంతులను శ్రేష్ఠమైన దేశములోనికి నడిపించును, మరియు దుష్టులను, ఆయన నాశనము చేయును, మరియు వారి నిమిత్తము దేశమును వారి కొరకు శపించును.

39 ఆయన ఉన్నతముగ పరలోకమందు పరిపాలించును, ఏలయనగా, అది ఆయన సింహాసనము మరియు ఈ భూమి ఆయన పాదపీఠము.

40 మరియు ఆయనను, తమ దేవునిగా అంగీకరించు వారిని ఆయన ప్రేమించును. ఇదిగో, ఆయన మన పితరులను ప్రేమించెను, మరియు ఆయన వారితో, మరిముఖ్యముగా, అబ్రాహాము, ఇస్సాకు మరియు యాకోబులతోకూడ నిబంధన చేసెను; మరియు ఆయన చేసిన నిబంధనలను ఆయన జ్ఞాపకము చేసుకొనెను; అందువలన, ఆయన వారిని ఐగుప్తు దేశములో నుండి బయటికి తీసికొని వచ్చెను.

41 మరియు ఆయన, వారిని అరణ్యములో తన దండముతో శిక్షించెను; ఏలయనగా, మీరు చేసినట్లే, వారును తమ హృదయములను కఠిన పరచుకొనిరి, మరియు వారి దుష్టత్వమును బట్టి వారిని శిక్షించెను. ఆయన వారి మధ్యకు ఎగిరే అగ్ని, సర్పములను పంపించెను; మరియు వారు కరవబడిన తరువాత, వారు స్వస్థత పొందునట్లు ఆయన ఒక మార్గమును సిద్ధపరచెను; మరియు వారు చేయవలసిన పని చూచుటయే; మరియు ఆ మార్గము యొక్క సరళతను బట్టి లేక దాని యొక్క సుళువును బట్టి అనేక మంది నశించిపోయిరి.

42 మరియు వారు సమయము నుండి సమయమునకు తమ హృదయములను కఠినపరచుకొనిరి, మరియు వారు మోషేకు వ్యతిరేకముగాను మరియు దేవునికి వ్యతిరేకముగాను దూషించిరి. అయినప్పటికినీ వారు వాగ్దాన దేశములోనికి ఆయన యొక్క సాటిలేని శక్తి ద్వార నడిపింపబడిరని మీరెరుగుదురు.

43 మరియు ఇప్పుడు, ఈ కార్యములన్నిటి తరువాత, వారు దుర్మార్గులైన కాలము, అవును, పక్వమునకు దగ్గరగా వచ్చెను; మరియు నేనెరుగను, కానీ, ఈదినమున వారు నాశనము కాబోవుచున్నారు; ఏలయనగా, దాస్యములోనికి దూరముగా కొనిపోబడు కొద్దిమంది మాత్రము తప్ప వారు నాశనమగు ఆ దినము తప్పక రావలెనని నేనెరుగుదును.

44 అందువలన, అతడు అరణ్యములోనికి వెడలిపోవలెనని, ప్రభువు నాతండ్రిని ఆజ్ఞాపించెను: మరియు యూదులు అతని ప్రాణమును తీసివేయుటకు కూడ ప్రయత్నించిరి. అవును, మీరు కూడ అతని ప్రాణమును తీసివేయ ప్రయత్నించితిరి; అందువలన, మీ హృదయములలో మీరు హంతకులు మరియు మీరు, వారి వంటి వారు.

45 మీరు దుష్టత్వము చేయుటకు వేగముగాను మరియు మీదేవుడైన ప్రభువును జ్ఞాపకము చేసుకొనుటకు నెమ్మదిగాను ఉన్నారు. మీరు ఒక దేవదూతను చూచియుంటిరి మరియు అతడు మీతో మాటలాడెను. అంతేకాకుండ, సమయము నుండి సమయము వరకు మీరు అతని స్వరమును వినియుంటిరి. మరియు అతడు, మీతో ఒక నిశ్చలమైన చిన్న స్వరముతో మాట్లాడి యుండెను. కానీ, మీరు స్పర్శజ్ఞానమును కోల్పోయియున్నారు కాబట్టి మీరు, అతని మాటలను గ్రహించలేకపోతిరి. అందువలన, అతడు ఉరుము వంటి స్వరముతో మీతో మాట్లాడెను, అది భూమి కంపించి ముక్కలుగా విడిపోవునట్లు చేసెను.

46 మరియు తన సర్వశక్తివంతమైన వాక్యము యొక్క శక్తి ద్వారా, ఆయన భూమిని గతించి పోవునట్లు చేయగలడని మీరెరుగుదురు; అవును, మరియు తన వాక్యము ద్వారా ఆయన గరుకైన స్థలములను నునుపు గాను, నున్ననైన స్థలములను ముక్కలగునట్లు గాను చేయగలడని మీరెరుగుదురు. ఓ కానీ, మీ హృదయములలో మీరు అంత కఠినముగా ఏల ఉండగలుగుచున్నారు?

47 ఇదిగో, నాఆత్మ మీ మూలముగ వేదనతో చీలియున్నది, మరియు నా హృదయము బాధతో ఉన్నది. మీరు మరి శాశ్వతముగ త్రోసి వేయబడుదురేమోయని నేను భయపడుచున్నాను. ఇదిగో, నేను దేవుని యొక్క ఆత్మతో నిండి యున్నాను; ఎంతయనగా, నా శరీరము శక్తిహీనమాయెను.

48 మరియు ఇప్పుడు ఇది జరిగెను, నేను

ఈమాటలు పలికినప్పుడు, వారు నాపై కోపము
తెచ్చుకొని మరియు నన్ను సముద్రము యొక్క
లోతులలోనికి పడవేయవలెనను కోరికతో
నుండిరి, మరియు వారు, నాపై తమ చేతులు
వేయుటకు వారు ముందుకు వచ్చినప్పుడు నేను
వారితో పలికి యిట్లంటిని. సర్వశక్తి మంతుడైన
దేవుని యొక్క నామమున నన్నుముట్ట వద్దని,
నేను మిమ్ములనాజ్ఞాపించుచున్నాను. ఏలయనగా,
నాశరీరము హరించి వేయునంతగా నేను దేవుని
యొక్క శక్తితో నిండి యున్నాను; మరియు నాపై-
చేతులు వేయువాడు ఒక ఎండిన రెల్లువలే వాడి-
పోవును; మరియు అతడు, దేవుని యొక్క శక్తి
యెదుట వ్యర్థునిగా ఉండును. ఏలయనగా, దేవుడు
అతనిని మొత్తును.

49 మరియు ఇది జరిగెను, నీఫైయను నేను, వారు
తమ తండ్రికి వ్యతిరేకముగ ఇక ఏ మాత్రము
సణగరాదని; వారి శ్రమను నానుండి ఉప-
సంహరించరాదని;వారితో చెప్పితిని ఏలయనగా,
దేవుడు నేను ఒక ఓడను నిర్మించవలెనని నన్ను
ఆజ్ఞాపించెను.

50 మరియు నేను వారితో చెప్పితిని;
దేవుడు నన్ను అన్ని కార్యములను చేయుమని
ఆజ్ఞాపించిన యెడల, నేను వాటిని చేయగలను,
నేను ఈనీటితో నీవు నేల అయిపొమ్మని చెప్ప-
వలెనని ఆయన నన్ను ఆజ్ఞాపించిన యెడల,
అది నేల అయిపోవును మరియు నేను అట్లు
పలికిన యెడల అది జరుగును.

51 మరియు ఇప్పుడు, ప్రభువు అట్టి గొప్ప
శక్తిని కలిగియున్న యెడల, మరియు మనుష్య
సంతానము మధ్య అన్ని అనేక అద్భుత
కార్యములు చేసిన యెడల, నేను ఒక ఓడను
నిర్మించవలెనని ఆయన నన్ను ఎట్లు ఆదేశించ-
లేడు?

52 మరియు ఇది జరిగెను, నీఫైయను నేను
నాసహోదరులతో అనేక వాక్యములను చెప్పితిని,
ఎంతయనగ వారు బంగపడి నాకువ్యతిరేకముగ
వాదించలేక పోయిరి; అనేక దినములపాటు కూడ
నాపైచేతులుంచుటకుగాని, తమ వ్రేళ్లతో నన్ను
తాకుటకుగాని, ధైర్యము చేయలేక యుండిరి.
ఇప్పుడు, వారు నా యెదుట వాడి పోకుండునట్లు,
వారు ఇది చేయుటకు ధైర్యము చేయలేదు. దేవుని
యొక్క ఆత్మ అంత బలముగా ఉండెను; మరియు
ఆ విధముగ అది వారిపై పనిచేసెను.

53 మరియు ఇది జరిగెను, ప్రభువు నాతో-
చెప్పెను: నీ చేతిని తిరిగి నీసహోదురులపై
ముందుకు చాపుము, మరియు వారు, నీ యెదుట
వాడిపోకయుందురు, కానీ, నేను వారికి అఘాథం
కలిగించెదను మరియు నేను, వారి యొక్క దేవుడ-
నైన ప్రభువునని వారు తెలుసుకొనునట్లు ఇది నేను
చేయుదును అని ప్రభువు సెలవిచ్చుచున్నాడు.

54 మరియు ఇది జరిగెను, నేను నాచేతిని
నాసహోదరులపై ముందుకు చాపితిని, మరియు
వారు నాయెదుట వాడి పోలేదు. కానీ, ఆయన
పలికిన మాట ప్రకారము కూడ ప్రభువు వారిని
వణికించెను.

55 మరియు ఇప్పుడు, వారు చెప్పిరి: ప్రభువు
నీతో ఉన్నాడని మేము ఖచ్చితముగా ఎరిగి
యున్నాము, ఏలయనగ, మమ్ములను వణికించినది
ప్రభువు యొక్క శక్తియని మేమెరుగుదుము:
మరియు వారు నాయెదుట క్రింద పడి, మరియు
నన్ను పూజించబోయిరి. కానీ, నేను వారిని అట్లు
చేయనీయక ఇట్లంటిని. నేను, మీసహోదరుడను,
అంతేకాకుండ, మీ తమ్ముడను కూడ. అందువలన,
మీదేవుడైన ప్రభువును పూజించుడి; మరియు మీ
దేవుడైన ప్రభువు మీకిచ్చు దేశములో మీరు
ధీర్ఘాయుష్మంతులగునట్లు, మీ తండ్రిని మరియు
మీ తల్లిని, సన్మానింపుడు.

## అధ్యాయము 18

*ఓడ పూర్తియగును — యాకోబు మరియు యోసేపుల యొక్క జన్మలను గూర్చిన ప్రస్తావన— ఆ బృందము వాగ్దాన దేశమునకు బయలుదేరును —ఇష్మాయెల్ యొక్క కుమారులు మరియు వారి యొక్క భార్యలు, తిని, త్రాగి, తృళ్ళట మరియు తిరుగుబాటులో చేరుదురు—నీఫై కట్టి వేయ-బడును — మరియు ఓడ ఒక భయంకరమైన తుఫాను చేత వెనుకకు నడిపించబడును—నీఫై విడిపించబడును మరియు అతని ప్రార్థన ద్వార తుఫాను ఆగును—ఆ జనులు వాగ్దాన దేశము-లోనికి చేరుదురు. సుమారు క్రీ.పూ. 591–589. సం.*

మరియు ఇది జరిగెను, వారు ప్రభువును
ఆరాధించిరి: మరియు నాతో ముందుకు వెళ్ళిరి
మరియు మేము కలప పనిని వింతైన పని-
తనముతో చేసితిమి; మరియు ప్రభువు నాకు
సమయము నుండి సమయమునకు ఓడ యొక్క
కలపతో ఏవిధముగా నేను పని చేయవలెనో
చూపెను.

2 ఇప్పుడు, నీఫైయను నేను, మనుష్యులు
నేర్చుకొనిన విధానము ప్రకారము ఆ కలపతో పని
చేయలేదు లేక మనుష్యుల విధానము ప్రకారము
నేను ఆ ఓడను నిర్మించలేదు; కానీ, ప్రభువు నాకు
చూపిన విధముగా నేను దానిని నిర్మించితిని;
అందువలన, అది మనుష్యుల విధానమును
అనుసరించినది కాదు.

3 మరియు నీఫైయను నేను, తరచుగా పర్వతము-
పైకి వెళ్ళితిని మరియు నేను తరచుగా ప్రభువునకు
ప్రార్థన చేసితిని. అందువలన ప్రభువు, నాకు
గొప్ప దృశ్యములను చూపెను.

4 మరియు ఇది జరిగెను, ప్రభువు యొక్క
వాక్యము ప్రకారము నేను ఓడను ముగించిన
తరువాత, అది మంచిదిగా ఉండెనని మరియు
దాని పనితనము మిక్కిలి మేలిరకమైనదిగా ఉండి-
నట్లు, నా సహోదరులు చూచిరి; అందువలన,
వారు ప్రభువు యెదుట తిరిగి తమను తాము
తగ్గించుకొనిరి.

5 మరియు ఇది జరిగెను, మేము లేచి మరియు
ఓడలోనికి దిగి వెళ్ళవలెనని, ప్రభువు యొక్క
స్వరము నాతండ్రి యొద్దకు వచ్చెను.

6 మరియు ఇది జరిగెను, మరుసటి దినమున
మేము అన్నివస్తువులను అరణ్యము నుండి అధిక
ఫలములను మరియు మాంసమును మరియు
విస్తారముగా తేనెను మరియు సామగ్రిని ప్రభువు
మాకు ఆజ్ఞాపించిన దానిప్రకారము, మేము సిద్ధ-
పరచుకొన్న తరువాత, మా సమస్త భారముతో
మరియు మావిత్తనములతో మరియు ప్రతివాడు,
వాని వయసు ప్రకారము మాతో మేము తెచ్చు-
కొన్న ప్రతి వస్తువుతో, మేము ఓడలోనికి దిగి
వెళ్ళితిమి. అందువలన, మేము అందరము
మాభార్యలతో మరియు మాపిల్లలతో ఓడలోనికి
వెళ్ళితిమి.

7 మరియు ఇప్పుడు, నాతండ్రి అరణ్యములో
ఇద్దరు కుమారులను కనెను. పెద్దవాని పేరు
యాకోబు మరియు చిన్నవాడు యోసేపు.

8 మరియు ఇది జరిగెను, మేమందరము ఓడ-
లోనికి దిగి వెళ్ళి మరియు మాకు ఆజ్ఞాపింప-
బడిన, మా సామగ్రిని మరియు వస్తువులను మాతో
తీసుకొని వెళ్ళిన తరువాత, మేము సముద్రము-
లోనికి వాగ్దాన దేశము వైపునకు సముద్రయానము
ప్రారంభించి గాలితో ముందు నడిపింపబడితిమి.

9 మరియు మేము, అనేక దినములు గాలితో
ముందు నడిపింపబడిన తరువాత. ఇదిగో, నా
సహోదరులు మరియు ఇష్మాయెల్ యొక్క
కుమారులు మరియు వారి భార్యలు తమను తాము
ఉల్లాస పరచుకొనుట మొదలు పెట్టిరి. ఎంత-
యనగా వారు నాట్యమాడుచు మరియు పాటలు
పాడుచు మరియు ఎక్కువ అనాగరికముగ
మాటలాడుట ప్రారంభించిరి. అవును, వారు
ఇక్కడకు ఏశక్తి ద్వార తీసుకొని రాబడిరో
వారు మరచిపోయిరి. అవును, అత్యధికమైన
అనాగరికతకు ఎత్తబడిరి.

10 మరియు నీఫైయను నేను, ప్రభువు మా
యెడల ఆగ్రహించునేమోయని మరియు మా
దుష్టత్వమును బట్టి మమ్ములను మొత్తునేమోయని,
సముద్రము యొక్క లోతులలో మేము మ్రింగి
వేయబడుదుమేమోయని, అత్యధికముగా భయ-
పడుట మొదలు పెట్టితిని. అందువలన, నీఫైయను
నేను, వారితో గంభీరముగ మాటలాడుట
ప్రారంభించితిని; కానీ, వారు నాపై కోపము తెచ్చు-
కొని ఇట్లనిరి: మాతమ్ముడు మాపై అధికారిగా
ఉండుట మేము సహించము.

11 మరియు ఇది జరిగెను, లేమన్ మరియు
లెమ్యుయెల్ నన్ను తీసుకొని మరియు నన్ను
తాళ్ళతో కట్టిరి, మరియు వారు నాతో చాల
కఠినముగా ప్రవర్తించిరి; అయినప్పటికినీ, ప్రభువు
దుష్టులను గూర్చి, ఆయన పలికిన ఆయన మాట
నెరవేరునట్లు, ఆయన యొక్క శక్తిని ఆయన
చూపునట్లు దీనిని జరుగనిచ్చెను.

12 మరియు ఇది జరిగెను, వారు నేను కదల-
లేనంతగా, నన్ను కట్టివేసిన తరువాత ప్రభువు
ద్వార చేయబడిన దిక్సూచి పని చేయుట మాని-
వేసెను.

13 అందువలన, వారు ఆ ఓడను ఎటు నడిపించ-

వలెనో తెలియక యుండిరి. ఎంతననగా అప్పుడు
అక్కడ ఒక గొప్ప తుఫాను లేచెను. నిజముగా,
ఒక గొప్ప మరియు భయంకరమైన తుఫాను:
మరియు మేము ఆ జలములపై మూడు రోజుల-
పాటు వెనుకకు నడిపింపబడితిమి మరియు వారు
సముద్రములో మునిగి పోవుదురేమోయని వారు
అత్యధికముగా భయపడుట మొదలు పెట్టిరి;
అయినప్పటికినీ, వారు నన్ను విడిపింప లేదు.
14 మరియు మేము వెనుకకు నడిపింపబడిన
నాలుగవ దినమున ఆ తుఫాను అత్యధికముగా
తీవ్రమగుట ఆరంభించెను.
15 మరియు ఇది జరిగెను, మేము సముద్రము
యొక్క లోతులలో మునిగిపోబోతిమి: మరియు
నాలుగు దినముల పాటు మేము జలములపై
వెనుకకు నడిపించబడిన తరువాత, నా
సహోదరులు దేవుని యొక్క తీర్పులు వారిపైన
ఉన్నట్లు మరియు తమ యొక్క దుష్ఠ కార్యము-
లను బట్టి పశ్చాత్తాపము పొందవలెనని లేని
యెడల వారు నశించిపోవుదురనియు చూచుట
మొదలు పెట్టిరి; అందువలన, వారు నాయొద్దకు
వచ్చిరి; మరియు నాచేతి మణికట్టులపైయున్న
త్రాళ్ళను విప్పిరి మరియు నాచేతి మణి కట్టులు
అత్యధికముగా వాచియుండెను; మరియు నాకాలి
చీలమండలు కూడ అధికముగా వాచియుండెను
మరియు దాని యొక్క భాధ అధికముగా ఉండెను.
16 అయినప్పటికినీ, నేను నాదేవుని వైపునకు
చూచితిని మరియు దినమంతయు నేను ఆయనను
స్తుతించితిని మరియు నాశ్రమలను బట్టి నేను
ప్రభువునకు వ్యతిరేకముగా సణుగలేదు.
17 ఇప్పుడు నాతండ్రి లీహై, వారితోను ఇష్మాయెల్
కుమారులతోను కూడ అనేక వాక్యములు చెప్పెను.
కానీ ఇదిగో, ఎవరైన నాపక్షమున మాట్లాడిన
యెడల వారు, వానికి అనేకమైన బెదరింపులను
చేసిరి: మరియు నాతల్లిదండ్రులు వృద్ధాప్యము-
వలన బాధపడుచున్న వారై మరియు వారి
సంతానమును బట్టి అధిక దుఃఖముననుభవించి,
వారు క్రిందికి తేబడిరి మరిముఖ్యముగా, వారి
వ్యాధి మంచములపైకి కూడ.
18 వారి యొక్క దుఃఖము మరియు అధిక
విచారము మరియు నాసహోదరుల యొక్క దుష్ఠ-
కార్యములను బట్టి, ఈసమయము నుండి కొని-
పోబడి తమ దేవుని కలియుటకు కూడ
సమీపముగా వారు తేబడిరి; అవును, వారి నెరసిన
వెంట్రుకలు క్రింద ధూళిలో పడియుండుటకు,
క్రిందికి తేబడుటకు సిద్ధముగా నుండెను; అవును,
వారు దుఃఖములో ఒక నీటి సమాధిలోనికి
పడవేయబడుటకు కూడ సమీపముగా ఉండిరి.
19 మరియు యాకోబు మరియు యోసేపు కూడ
చిన్నవారై యుండి, అధిక పోషణ కావలసిన వారై
యుండి తమ తల్లి యొక్క శ్రమలను బట్టి దుఃఖ-
పడిరి; మరియు నాభార్య కూడ ఆమె యొక్క
కన్నీళ్ళతో మరియు ప్రార్థనలతో మరియు నాపిల్లలు
కూడ, నన్ను వారు విడిపించునట్లు నాసహోదరుల
యొక్క హృదయములను సున్నితముగ చేయలేక-
పోయిరి.
20 మరియు వారిని నాశనముతో బెదరించు
దేవుని యొక్క శక్తి తప్ప మరేదియు వారి
హృదయములను సున్నితముగ చేయలేకపోయెను;
అందువలన, వారు సముద్రము యొక్క లోతులలో
మునిగిపోబోవుచున్నారని, వారు గ్రహించినప్పుడు
తాము చేసిన కార్యమును బట్టి వారు పశ్చాత్తాప-
పడిరి, దానిని బట్టి వారు నన్ను విప్పిరి.
21 మరియు ఇది జరిగెను, వారు నన్ను విప్పిన
తరువాత. ఇదిగో, నేను ఆ దిక్సూచిని తీసుకొంటిని
మరియు నేను ఆశించినట్లు అది పని చేసెను;
మరియు ఇది జరిగెను, నేను ప్రభువునకు ప్రార్థన
చేసితిని మరియు నేను ప్రార్థన చేసిన తరువాత,
గాలులు ఆగెను మరియు తుఫాను ఆగెను మరియు
అక్కడ గొప్పప్రశాంతత ఉండెను.
22 మరియు ఇది జరిగెను, నీఫైయను నేను
ఓడను నడిపించితిని. కావున మేము వాగ్దాన
దేశము వైపునకు తిరిగి సముద్రయానము చేసితిమి.
23 మరియు ఇది జరిగెను, అనేక దినముల పాటు
మేము సముద్రయానము చేసిన తరువాత మేము
వాగ్దాన దేశము వద్దకు చేరితిమి: మరియు మేము
భూమిపై ముందుకు వెళ్ళితిమి మరియు మా
గుడారములను వేసుకొంటిమి; మరియు మేము
దానిని వాగ్దాన దేశమని పిలిచితిమి.
24 మరియు ఇది జరిగెను, మేము భూమిని
దున్నుట ప్రారంభించితిమి మరియు మేము
విత్తనములను నాటుట ప్రారంభించితిమి: మరి-
ముఖ్యముగా, మేము యెరూషలేము యొక్క
దేశము నుండి తెచ్చిన విత్తనములన్నియు మేము
భూమిలో వేసితిమి; మరియు ఇది జరిగెను, అవి

అత్యధికముగా పెరిగెను. అందువలన, మేము విస్తారముగా ఆశీర్వదింపబడితిమి.
25 మరియు ఇది జరిగెను, మేము వాగ్దాన దేశముపైన అరణ్యములో మేము ప్రయాణము చేయుచుండగ, అక్కడ అడవులలో మనుష్యులకు ఉపయోగకరమైన ప్రతి విధమైన మృగములు, ఆవు మరియు ఎద్దు మరియు గాడిద మరియు గుఱ్ఱము మరియు మేక మరియు అడవి మేక కూడ మరియు అన్ని రకములైన, అడవి జంతువులు ఉండుట కనుగొంటిమి: మరియు మేము అన్ని రకములైన లోహములు, బంగారము, వెండి మరియు రాగిని కూడ కనుగొంటిమి.

## అధ్యాయము 19

*నీఫై ముడి లోహపు పలకలను చేయును మరియు తన జనుల యొక్క చరిత్రను నమోదు చేయును—లీహై యెరూషలేమును విడిచి పెట్టిన సమయము నుండి ఆరు వందల సంవత్సరములకు ఇశ్రాయేలు యొక్క దేవుడు వచ్చును—ఆయన భాధలను మరియు సిలువ వేయబడుటను గూర్చి నీఫై చెప్పును—కడవరి దినముల వరకు యూదులు తృణీకరింప బడుదురు మరియు చెదరగొట్టబడుదురు అప్పుడు వారు ప్రభువు వద్దకు తిరిగి వచ్చుదురు. సుమారు క్రీ.పూ. 588–570. సం.*

మరియు ఇది జరిగెను, ప్రభువు నన్ను ఆజ్ఞాపించెను. అందువలన నేను నా జనుల యొక్క వృత్తాంతమును వాటిపై నేను చెక్కగలుగునట్లు నేను లోహపు పలకలను చేసితిని: మరియు నేను చేసిన ఆపలకలపై నాతండ్రి యొక్క వృత్తాంతమును మరియు అరణ్యములో మా ప్రయాణములను కూడ మరియు నాతండ్రి యొక్క ప్రవచనములను నేను చెక్కితిని; మరియు నా స్వంత ప్రవచనములను కూడ నేను వాటిపై చెక్కితిని.
2 మరియు నేను వాటిని చేసిన సమయమున, ఈ పలకలను చేయవలెనని నేను ప్రభువు చేత ఆజ్ఞాపింపబడుదునని నేనెరుగను. అందువలన, నాతండ్రి యొక్క వృత్తాంతమును మరియు అతని పితరుల యొక్క వంశావళిని మరియు అరణ్యములో సమస్త వ్యవహారముల యొక్క అధిక భాగము నేను చెప్పియున్న ఆ మొదటి పలకలపై చెక్కబడెను. అందువలన, నేను ఈపలకలను చేయుటకు ముందు జరిగిన కార్యములు నిజముగా ఎక్కువ వివరముగ మొదటి పలకల మీద ప్రస్తావించబడెను.
3 మరియు ఆజ్ఞను బట్టి, నేను ఈపలకలను చేసిన తరువాత, ఆపరిచర్య మరియు ప్రవచనములు, వాటిలో స్పష్టమైన మరియు విలువైన భాగములు, ఈ పలకలపై వ్రాయబడవలెనని నీఫైయను నేను ఒక ఆజ్ఞను పొందితిని. మరియు వ్రాయబడిన వాక్యములు ఈ దేశమును స్వాధీనపరచుకొను నాజనుల యొక్క శిక్షణ కొరకు మరియు ప్రభువునకు తెలిసియున్న ఇతర వివేకమైన ఉద్దేశముల కొరకు కూడ ఉంచబడవలెను.
4 అందువలన, నీఫైయను నేను, ఇతర పలకల మీద నాజనుల యొక్క యుద్ధముల మరియు వివాదముల మరియు నాశనములను గూర్చిన యొక్క ఒక నివేదికనిచ్చు లేక అధిక నివేదికనిచ్చే ఒక వృత్తాంతమును చేసితిని: మరియు ఇది నేను చేసి యున్నాను, మరియు నాజనులకు, నేను వెళ్ళిన తరువాత వారేమి చేయవలెనో ఆజ్ఞాపించితిని; మరియు ఈ పలకలు ఒక తరము నుండి ఇంకొక తరమునకు లేక ఒక ప్రవక్త నుండి ఇంకొక ప్రవక్తకు, ప్రభువు మరికొన్ని ఆజ్ఞలిచ్చువరకు అప్పగించవలెను.
5 మరియు నేను ఈపలకలను చేయుటను గూర్చిన ఒక వృత్తాంతము ఈతరువాత ఇచ్చెదను; మరియు ఇప్పుడు ఇదిగో, నేను చెప్పిన దానిని బట్టి నేను కొనసాగుచున్నాను; మరియు ఎక్కువ పవిత్రమైన వస్తువులు నాజనుల యొక్క జ్ఞానము నిమిత్తము ఉంచబడునట్లు నేనిది చేయుచున్నాను.
6 అయినప్పటికిని, నేను పవిత్ర మైనదని తలంచినది తప్ప, మరి దేనిని నేను పలకలపైన వ్రాయను: మరియు ఇప్పుడు, నేను పొరపాటు చేసిన యెడల, పూర్వకాలము వారు కూడ పొరపాటు చేసియున్నారు; ఇతర మనుష్యులను బట్టి నన్ను నేను తప్పు మన్నించుకొనుట కాదు కాని శరీర సంబంధముగ నాయందుడున్న బలహీనతను బట్టి నన్ను, నేను మన్నించు కొందును.
7 ఏలయనగా, కొందరు మనుష్యులు శరీరము మరియు ఆత్మ, రెంటికిని గొప్ప విలువైనవిగ

భావించు విషయములను ఇతరులు తృణీకరించి
మరియు వారి పాదముల క్రింద త్రొక్కుదురు.
అంతేకాకుండ, ఇశ్రాయేలు యొక్క నిజమైన దేవుణ్ణి
కూడ, మనుష్యులు తమ పాదముల క్రింద
త్రొక్కుదురు. వారి పాదముల క్రింద త్రొక్కుదురని
నేను చెప్పుచున్నాను. కానీ, ఇతర మాటలలో
నేను చెప్పెదను—ఆయనను తృణీకరించి
మరియు ఆయన ఆలోచనల యొక్క స్వరమును
ఆలకించరు.
8 మరియు ఇదిగో, దేవదూత యొక్క వాక్యముల
ప్రకారము నాతండ్రి యెరూషలేమును వదలిన
సమయము నుండి ఆరు వందల సంవత్సరము-
లకు ఆయన వచ్చును.
9 మరియు లోకము వారి యొక్క దుష్టకార్యము-
లను బట్టి ఆయనను పనికి రాని వస్తువుగా
తీర్పు తీర్చుదురు. అందువలన, వారు ఆయనను
కొరడాతో బాధింతురు మరియు ఆయన
సహించును మరియు ఆయనను కొట్టుదురు,
ఆయన సహించును. అవును, వారు ఆయనపై
ఉమ్మి వేయుదురు మరియు మనుష్య సంతానము
యెడల ఉన్న, ఆయన యొక్క కృపాతిశయము
మరియు దీర్ఘశాంతమును బట్టి ఆయన సహించును.
10 మరియు మన పితరుల యొక్క దేవుడు
ఎవరైతే ఐగుప్తులో నుండి బయటకు, దాస్యము
నుండి బయటకు నడిపించబడి మరియు
అరణ్యములో ఆయనచేత కాపాడబడిరి, మరి-
ముఖ్యముగా, ఆ అబ్రాహాము యొక్క దేవుడు
మరియు ఇస్సాకు యొక్క దేవుడు మరియు
యాకోబు యొక్క దేవుడు, దేవదూత యొక్క
మాటల ప్రకారము తనను అర్పించుకొనును.
జీనక్ యొక్క మాటల ప్రకారము పైకెత్తబడుటకు,
ఒక నరునిగా దుర్మార్గులైన నరుల హస్తములలోనికి
వెళ్ళును, మరియు నేయూమ్ యొక్క మాటల
ప్రకారము సిలువ వేయబడుటకును, మరియు
జీనస్ యొక్క మాటల ప్రకారము ఒక సమాధిలో
పాతిపెట్టబడును. అతడు చెప్పిన విధముగా
మూడు దినముల అంధకారము, ఆయన
మరణమునకు సూచనగా సముద్రపు ద్వీపములలో
నివసించు వారికి, మరిముఖ్యముగా ఆ ఇశ్రాయేలు
యొక్క వంశస్థులకు ఇవ్వబడును.
11 ఏలయనగా, ప్రవక్త ఈవిధముగా పలికెను:
ప్రభువైన దేవుడు, ఆదినమున ఇశ్రాయేలు వంశస్థు-
లందరిని, కొంత మందిని తన స్వరముతో వారి
యొక్క నీతిని బట్టి, వారి యొక్క గొప్ప ఆనందము
మరియు రక్షణకు, మరియు ఇతరులను తన శక్తి
ద్వార ఉరుములతోను మరియు మెరుపులతోను,
తుఫాను తోను, అగ్ని తోను మరియు పొగతోను
మరియు అంధకారపు ఆవిరితోను మరియు
భూమి తెరువబడుటతోను మరియు పైకెత్తబడు
పర్వతములతోను నిశ్చయముగా దర్శించును.
12 మరియు ఈకార్యములన్నియు నిశ్చయముగా
జరుగవలెనని ప్రవక్త జీనస్ చెప్పుచున్నాడు.
మరియు భూమి యొక్క బండలు ముక్కలు
కావలెను: మరియు భూమి యొక్క మూలుగులను
బట్టి సముద్రము యొక్క ద్వీపముల యొక్క అనేక
రాజులు దేవుని యొక్క ఆత్మ ద్వారా, ప్రకృతి
యొక్క దేవుడు వేదన పడుచున్నాడని కేక-
వేయునట్లు చేయబడుదురు.
13 మరియు యెరూషలేము వద్దనున్న వారిని
గూర్చి, వారు జనులందరిచేత శిక్షింపబడుదురని
ప్రవక్త చెప్పుచున్నాడు. ఏలయనగా, వారు
ఇశ్రాయేలు యొక్క దేవుని సిలువ వేయుదురు:
మరియు సూచనలను మరియు అద్భుతములను
మరియు ఇశ్రాయేలు యొక్క దేవుని యొక్క శక్తి
మరియు మహిమను తిరస్కరించుచు తమ
హృదయములను ప్రక్కకు త్రిప్పుకొందురు.
14 మరియు వారు తమ హృదయములను
ప్రక్కకు త్రిప్పుకొనినందు వలన, ప్రవక్త వ్రాయు-
చున్నాడు, మరియు ఇశ్రాయేలు యొక్క పరిశుద్ధుని
తృణీకరించి నందువలన, వారు శరీరమందు
తిరుగులాడుదురు మరియు నశించుదురు; మరియు
ఒక హేతువు మరియు ఒక సామెతగ మారెదరు
మరియు సమస్త జనములందు ద్వేషింపబడుదురు.
15 అయినప్పటికినీ, వారు ఇక మీదట ఇశ్రాయేలు
యొక్క పరిశుద్ధునికి వ్యతిరేకముగ తమ
హృదయములను ప్రక్కకు త్రిప్పుకొనని దినము
వచ్చినపుడు, అప్పుడు వారి పితరులకు ఆయన
చేసిన నిబంధనలను, ఆయన జ్ఞాపకము చేసు-
కొనునని ప్రవక్త చెప్పుచున్నాడు.
16 అవును, అప్పుడు ఆయన సముద్రము
యొక్క ద్వీపములను జ్ఞాపకము చేసుకొనును.
అవును, ఇశ్రాయేలు వంశస్థులైన జనులందరినీ

భూమి యొక్క నాలుగు మూలల నుండి, ప్రవక్త జీనస్ యొక్క మాటల ప్రకారము నేను సమ-కూర్చుదును అని ప్రభువు చెప్పుచున్నాడు.
17 అవును, సమస్త భూమి ప్రభువు యొక్క రక్షణను చూచునని ప్రవక్త చెప్పుచున్నాడు. ప్రతి జనము, వంశము, భాష మరియు ప్రజలు ఆశీర్వదింపబడుదురు.
18 మరియు వారు తమ విమోచకుడైన ప్రభువును జ్ఞాపకము చేసుకొనునట్లు, బహుశ నేను వారిని ఒప్పించ గలుగుదునేమోయని, నీఫైయను నేను, ఈ వాక్యములను నాజనులకు వ్రాసి యుంటిని.
19 అందువలన, నేను ఇశ్రాయేలు వంశస్థు-లందరితో మాట్లాడెదను, అది ఈవాక్యములను వారు పొందినట్లయిన .
20 ఏలయనగా ఇదిగో, యెరూషలేమునొద్దనున్న వారి కొరకు నాకీళ్ళన్నియు బలహీనమగునంతగా, నన్ను అలసిపోజేయునట్లు ఆత్మయందు నేను క్రియలు కలిగియున్నాను. ఏలయనగా, ఆయన ప్రాచీన కాలపు ప్రవక్తలకు చూపినట్లుగా, వారిని గూర్చి నాకు చూపుటకు ప్రభువు కనికరము కలిగియుండని యెడల, నేను కూడ నశించిపోయి ఉండెడి వాడను.
21 మరియు వారిని గూర్చిన అన్నివిషయములు ఆయన ప్రాచీన కాలపు ప్రవక్తలకు నిజముగా చూపెను; మరియు మాగురించి కూడ అనేక మందికి ఆయన చూపెను; అందువలన, వారిని గూర్చి మేము తెలుసుకొనుట అవసరము. ఏలయనగా, అవి కంచు యొక్క పలకలపై వ్రాయ-బడి యున్నవి.
22 ఇప్పుడు ఇది జరిగెను, నీఫైయను నేను, ఈవిషయములను నాసహోదరులకు బోధించితిని; మరియు ఇది జరిగెను, ప్రాచీన కాలపు జనుల మధ్య ఇతర దేశములలో ప్రభువు యొక్క క్రియ-లను గూర్చి వారు తెలుసుకొనవలెనని, కంచు యొక్క పలకలపై చెక్కబడియున్న, అనేక వాక్యములను నేను వారికి చదివితిని.
23 మరియు మోషే యొక్క గ్రంథములలో వ్రాయబడిన అనేక వాక్యములను నేను వారికి చదివితిని; కానీ, వారి యొక్క విమోచకుడైన ప్రభువు నందు వారు విశ్వాసముంచునట్లు నేను వారిని ఒప్పించునట్లు ప్రవక్తయైన యెషయా వ్రాసిన దానిని చదివితిని; ఏలయనగా, అవి మాకు ప్రయోజనకరముగాను మరియు నేర్చుకొనుటకు ఉండునట్లు లేఖనములన్నిటినీ మాతో పోల్చు-కొంటిని.
24 అందువలన, నేను వారితో మాట్లాడి ఇట్లంటిని; విరుగతీయబడిన ఒక కొమ్మ అయిన ఇశ్రాయేలు యొక్క ఇంటి యొక్క ఒక శేషమైన మీరు, ప్రవక్త యొక్క మాటలను ఆలకించుడి; మరియు మీరు విడిచి వచ్చిన మీసహోదరుల వలే, మీరు కూడ నిరీక్షణ కలిగి యుండునట్లు ఇశ్రాయేలు వంశస్థులందరి కొరకు వ్రాయబడిన ప్రవక్త యొక్క మాటలను ఆలకించుడి, మరియు వాటిని మీకు పోల్చుకొనుడి; ఏలయనగా, ఈవిధముగా ప్రవక్త వ్రాసియుండెను.

## అధ్యాయము 20

*ప్రభువు తన ఉద్దేశములు ఇశ్రాయేలుకు ప్రకటించును — ఇశ్రాయేలు శ్రమల యొక్క కొలిమిలో ఏర్పరచబడెను మరియు బబులోను-లోనుండి బయటికి వెళ్ళ వలయును—యెషయా 48 తో పోల్చుము. సుమారు క్రీ.పూ. 588—570. సం.*

ఇశ్రాయేలు యొక్క పేరుతో పిలువబడిన వారైన మరియు యూదా జలముల నుండి బయటికి లేక బాప్తీస్మపు జలములనుండి బయటికి వచ్చిన, ప్రభువు యొక్క నామమును బట్టి ప్రమాణము చేయు, ఇశ్రాయేలు యొక్క దేవుని గూర్చి మాట్లాడు వారైనట్టియు, కానీ, సత్యమందు లేక నీతియందు ప్రమాణము చేయని, ఓ యాకోబు వంశస్థులారా, ఆలకించుడి మరియు ఇది వినుడి.
2 అయినప్పటికినీ, వారు తమ్మును తాము పరిశుద్ధ పట్టణమని పిలచుకొందురు. కానీ సైన్యముల కధిపతియైన ఇశ్రాయేలు యొక్క దేవునిపై వారు నిలిచియుండరు. అవును, సైన్యముల కధిపతియని ఆయనకు పేరు.
3 ఇదిగో, నేను మొదటి నుండి గతించిన కార్యములను ప్రకటించి యున్నాను: మరియు అవి నానోటినుండి బయలుదేరెను మరియు నేను వారికి చూపించితిని. నేను అకస్మాత్తుగా వారికి చూపించితిని.
4 మరియు నీవు మూర్ఖుడవని నేనెరుగుదును.

కాబట్టి నేనది చేసితిని మరియు నీమెడ ఇనుప
నరమై యున్నది మరియు నీ నుదురు కంచుదై
యున్నది.
5 మరియు నేను మొదటి నుండి కూడ నీకు
ప్రకటించి యున్నాను. అది జరుగక ముందే నేను
వాటిని నీకు చూపియున్నాను; మరియు—నా
విగ్రహము వాటిని చేసెను మరియు నా చెక్కబడిన
విగ్రహము మరియు నా పోతపోయబడిన
విగ్రహము వాటిని ఆజ్ఞాపించెను—అని నీవు
చెప్పుదువేమోయన్న భయముతో నేను, నీకు
వాటిని చూపించితిని.
6 నీవు దీనియంతటిని విని మరియు చూచి-
యున్నావు మరియు నీవు వాటిని ప్రకటించవా?
మరియు నేను, నీకు ఈసమయము నుండి
క్రొత్త విషయములను, దాచబడిన విషయములను
కూడ చూపితిని; మరియు నీవు వాటిని ఎరుగక
యుంటివి.
7 అవి ఇప్పుడు సృష్టించబడెను మరియు
ఆరంభము నుండి కాదు. నీవు వాటిని విని-
యుండని దినమున, నీకు అవి ప్రకటింప-
బడెను, లేని యెడల—ఇదిగో నేను వాటిని
ఎరుగుదును—అని నీవు చెప్పుదువు.
8 అవును, మరియు నీవు వినలేదు; అవును,
నీవు ఎరుగ లేదు; అవును, ఆ సమయము
నుండి నీ చెవి తెరువబడలేదు, ఏలయనగా నీవు
చాలా మోసకరముగ వ్యవహారము చేయుదువని,
గర్భము నుండి అతిక్రమకారుడవని పిలువ-
బడితివని నేనెరుగుదును.
9 అయినప్పటికినీ, నా నామము నిమిత్తము
నాకోపమును నేను దాటించుదును మరియు
నాస్తుతి నిమిత్తము నిన్ను కొట్టి వేయకుండ
నీనుండి నన్ను ఆపుకొందును.
10 ఏలయనగా, ఇదిగో నేను నిన్ను శుద్ధి చేసితిని,
నిన్ను శ్రమల కొలిమిలో నేనేర్పరచుకొంటిని.
11 ఏలయనగా, నానిమిత్తము, అవును
నానిమిత్తము నేను దీనిని చేయుదును.
ఏలయనగా, నేను నా నామము అపవిత్రపరచ
బడనియ్యను మరియు నేను నామహిమను మరి
యొకని కియ్యను.
12 ఓ యాకోబు, మరియు నా చేత పిలువబడిన
ఇశ్రాయేలు నన్ను ఆలకించుము. ఏలయనగా, నేనే
ఆయనను. నేనే మొదటి వాడను, మరియు నేనే
కడపటి వాడనుకూడ.
13 నా హస్తము భూమి యొక్క పునాదిని కూడ
వేసెను మరియు నా కుడిచేయి పరలోకములను
పరచెను. నేను వాటిని పిలచెదను మరియు అవి
కలిసి నిలువబడును.
14 మీరందరు మిమ్మును సభగా కూర్చుకొనుడి,
మరియు వినుడి. వారిలో ఎవడు వారికి ఈ
విషయములు ప్రకటించెను? ప్రభువు ఆయనను
ప్రేమించెను. అవును, మరియు వారి ద్వార ఆయన
ప్రకటించియున్న ఆయన వాక్యమును ఆయన
నెరవేర్చును; మరియు ఆయన బబులోనుపై తన
చిత్తమును చేయును మరియు ఆయన బాహువు
కల్దీయులపైకి వచ్చును.
15 ఇంకను, నేను ప్రభువును. అవును, నేను
సెలవిచ్చితిని. అవును నేనతనిని ప్రకటించుటకు
పిలిచితిని, నేనతనిని తెచ్చియున్నాను మరియు
అతడు, తన మార్గమును వర్ధిల్లజేయును అని
ప్రభువు చెప్పుచున్నాడు.
16 మీరు నాదగ్గరకు రండి; నేను రహస్యముగ
మాట్లాడలేదు; మొదటి నుండి అది ప్రకటింప
బడిన సమయము నుండి నేను మాట్లాడి
యుంటిని; మరియు ప్రభువైన దేవుడు, మరియు
ఆయన ఆత్మ నన్ను పంపెను.
17 మరియు నీవిమోచకుడు, ఇశ్రాయేలు యొక్క
పరిశుద్ధుడైన ప్రభువు ఈవిధముగ సెలవిచ్చు-
చున్నాడు; నేనతనిని పంపియున్నాను; నీకు
ప్రయోజనమగునట్లు బోధించువాడు, నీవు
నడువవలసిన త్రోవను నిన్ను నడిపించు వాడైన,
నీ దేవుడైన ప్రభువు దాని చేసి యున్నాడు.
18 ఓ నీవు నాఆజ్ఞలను ఆలకించిన యుండిన
యెడల—అప్పుడు నీసమాధానము ఒక నదివలే
మరియు నీ నీతి సముద్రము యొక్క కెరటముల-
వలే యుండిఉండును.
19 నీ సంతానము కూడ ఇసుకవలే ఉండును, నీ
గర్భఫలము దానియొక్క రేణువులవలే ఉందురు.
అతని పేరు నాయెదుట కొట్టివేయబడ కుండ, లేక
నాశనము చేయబడ కుండ యుండ వలెను.
20 బబులోనులోనుండి మీరు బయటకు వెళ్ళుడి.
కల్దీయులనుండి మీరు పారిపోవుడి. గానము చేయు
స్వరముతో మీరు ప్రకటించుడి. ఇది చెప్పుడి,

భూమి యొక్క అంచుకు ప్రకటించుడని మీరు చెప్పుడి: ప్రభువు తన సేవకుడైన యాకోబును విమోచించి యున్నాడు.

21 మరియు వారు దప్పికగొనలేదు; ఆయన వారిని ఎడారుల గుండా నడిపించెను; ఆయన వారి కొరకు బండనుండి జలములు ప్రవహించునట్లు చేసెను; ఆయన బండను చీల్చెను మరియు జలములు బయటకు పొంగి పొర్లెను .

22 మరియు ఆయన ఇదంతయు మరియు మరి-ఎక్కువ కూడ చేసినప్పటికినీ, దుష్టులకు సమాధానములేదని ప్రభువు సెలవిచ్చుచున్నాడు.

## అధ్యాయము 21

*మెస్సీయ అన్యులకు ఒక వెలుగుగా ఉండును మరియు చెరలో ఉన్నవారిని విడిపించును—ఇశ్రాయేలు కడవరి దినములలో శక్తితో సమకూర్చ-బడును—రాజులు వారికి సంరక్షణ చేయు తండ్రులవలే ఉందురు—యెషయా 49 తో పోల్చుము. సుమారు క్రీ.పూ. 588—570. సం.*

మరియు తిరిగి: ఓ ఇశ్రాయేలు వంశస్థులారా ఆలకించుడి, నాజనుల కాపరుల యొక్క దుర్మార్గమును బట్టి త్రుంచివేయబడిన మరియు తరిమివేయబడిన మీరందరు; మరిముఖ్యముగా, విరిచివేయబడిన మీరందరు ఇతర దేశములలో చెదరగొట్టబడిన, నాజనులైన, ఓ ఇశ్రాయేలు వంశస్థులారా, ఓ ద్వీపములారా నన్ను ఆలకించుడి, మరియు దూరపు జనులైన మీరు వినుడి; ప్రభువు నన్ను గర్భము నుండి పిలిచెను; నా తల్లి యొక్క ప్రేగుల నుండి ఆయన నాపేరును పిలిచెను.

2 మరియు ఆయన నా నోరు వాడిగల ఖడ్గముగా చేసియున్నాడు, తన చేతినీడలో ఆయన నన్ను దాచియున్నాడు మరియు నన్ను ఒక మెరుగు పెట్టిన అంబుగా చేసి, తన అంబుల పొదియందు ఆయన నన్ను దాచెను.

3 మరియు నాతో చెప్పెను: ఓ ఇశ్రాయేలు నీవు నాసేవకుడవు, నీయందు నేను మహిమ పొందుదునని నాతో చెప్పెను.

4 అప్పుడు నేను చెప్పితిని, నేను వ్యర్థముగా శ్రమపడితిని, నేను నాబలమును పనికిరాని దాని కొరకును మరియు వ్యర్థముగాను వ్యయపరచితిని. నిశ్చయముగా నాతీర్పు ప్రభువుతో ఉన్నది మరియు నాపని నా దేవునితోనున్నది.

5 మరియు ఇప్పుడు—నేను ఆయన సేవకునిగా ఉండవలెనని, యాకోబును ఆయన యొద్దకు తిరిగి తీసుకొని రావలెనని, గర్భమునందే నన్ను రూపించిన—ప్రభువు సెలవిచ్చుచున్నాడు. ఇశ్రాయేలు సమకూర్చబడక పోయినప్పటికినీ, నేను ప్రభువు యొక్క కన్నులయందు మహిమ కలిగి యుందును మరియు నాదేవుడు నా బలమై యుండును.

6 మరియు ఆయన సెలవిచ్చెను: యాకోబు యొక్క గోత్రములనుపైకి లేవనెత్తుటకు మరియు ఇశ్రాయేలు యొక్క భద్రపరచబడిన వారిని పునః-స్థాపించుటకును, నీవు నా సేవకుడవై యుండుట అది ఒక స్వల్ప కార్యము, భూమి యొక్క అంచుల వరకు నీవు నా రక్షణయగునట్లు అన్యులకు ఒక వెలుగుగా ఉండుటకు కూడ నేను నిన్ను ఇచ్చెదను.

7 ప్రభువు ఇట్లు సెలవిచ్చుచున్నాడు, ఇశ్రాయేలు యొక్క విమోచకుడు, ఆయన యొక్క పరిశుద్ధుడు, మనుష్యుడు తృణీకరించు ఆయనకు, జనములు అసహ్యించుకొను ఆయనకు, అధిపతుల యొక్క సేవకునికి: రాజులుచూచి మరియు లేచి నిలువ-బడుదురు, రాజకుమారులు కూడ ఆరాధింతురు, ఏలయనగా, ప్రభువు నమ్మకముగా ఉండును.

8 ప్రభువు ఇట్లు సెలవిచ్చుచున్నాడు: ఓ సముద్రము యొక్క ద్వీపములారా అంగీకారమైన సమయమందు నేను మిమ్ములను వినియున్నాను మరియు ఒక రక్షణ దినమందు నేను మీకు సహాయము చేసియున్నాను: మరియు నేను మిమ్ము-లను కాపాడెదను మరియు భూమిని స్థాపించుటకు, పాడుపడిన స్వాస్థ్యములను నివాసపరచు-కొనునట్లు చేయుటకు, జనుల యొక్క ఒక నిబంధనగా నాసేవకుని మీకు ఇచ్చెదను.

9 మీరు చెరలో ఉన్నవారికి ఇట్లు చెప్పుటకు: అంధకారములో కూర్చున్న వారి యొద్దకు ముందుకు వెళ్ళుడి: మిమ్ములను చూపించుకొనుడి. వారు మార్గములందు మేయుదురు; మరియు వారి పచ్చిక బయళ్ళు ఉన్నత స్థలములన్నిటియందు ఉండును.

10 వారు ఆకలిగొనరు లేక దప్పిక చెందరు. వేడిగాని లేక సూర్యుడుగాని వారిని కొట్టదు. ఏలయనగా, వారిపై కనికరము గలవాడు వారిని నడిపించును. నీటి ఊటల మీదుగా కూడ ఆయన వారిని నడిపించును.

11 మరియు నా పర్వతములన్నిటినీ నేను ఒక మార్గముగా చేతును మరియు నా రహదారులు హెచ్చించబడును.

12 మరియు అప్పుడు ఓ ఇశ్రాయేలు వంశమా, ఇదిగో ఇవి దూరము నుండి వచ్చును; మరియు ఇదిగో ఇవి ఉత్తరము నుండి మరియు పడమటి నుండి మరియు ఇవి సీనీము దేశము నుండి వచ్చును.

13 ఓ ఆకాశములారా పాడుడి. మరియు ఓ భూమీ ఆనందముగా ఉండుము. ఏలయనగా, తూర్పునందున్న వారి యొక్క పాదములు స్థాపించబడును. ఓ పర్వతములారా పాడుట మొదలు పెట్టుడి. ఏలయనగా, వారు ఇకపై కొట్టబడరు. ఏలయనగా, ప్రభువు తన జనులను ఆదరించెను మరియు బాధించబడిన వారిపై ఆయన కనికరము కలిగియుండును.

14 కానీ ఇదిగో, సీయోను తలచెను: ప్రభువు నన్ను విడిచి వేసి యున్నాడు మరియు ప్రభువు నన్ను మరచి పోయి ఉన్నాడు—కానీ, ఆయన అలా చేయలేదని ఆయన చూపించును.

15 ఏలయనగా, ఒక స్త్రీ ఆమె తన గర్భమున పుట్టిన కుమారునిపై కనికరము లేక యుండునట్లు, తన పాలు తాగు చంటిబిడ్డను మరువగలదా? అవును, వారు మరచి పోవచ్చును, అయినప్పటికినీ, ఓ ఇశ్రాయేలు వంశమా నేను నిన్ను మరువను.

16 ఇదిగో నేను, నిన్ను నాఅరచేతుల మీదగా చెక్కితిని, నీ ప్రాకారములు నిరంతరము నా యెదుటనున్నవి.

17 నీ సంతానము నీ నాశనకారులకు వ్యతిరేకముగా త్వరపడుదురు; మరియు నిన్ను పాడుచేసిన వారు నీనుండి దూరముగా పోవుదురు.

18 నీ కన్నులను పైకెత్తి మరియు చుట్టు చూడుము; వీరందరు తాము సమకూడి వత్తురు, మరియు, నేను జీవించియుండగ, నిన్ను నీవు వాటన్నిటితో, ఒక ఆభరణము వలే ధరించుకొందువని ప్రభువు సెలవిచ్చుచున్నాడు, మరియు ఒక పెండ్లి కుమార్తె వలే కూడ వాటిని కట్టుకొందువు.

19 ఏలయనగా, నీ పాడుపడిన మరియు నీ నిర్జన స్థలములు మరియు నీ ధ్వంసమైన దేశము, ఇప్పుడు నివాసుల యొక్క కారణముగ చాల ఇరుకుగా కూడ ఉండును; మరియు నిన్ను మ్రింగివేసిన వారు దూరమున ఉందురు.

20 మొదటి వారిని నీవు పోగొట్టుకొనిన తరువాత నీకు కలుగు ఆసంతానము నీ చెవులలో తిరిగి. ఈ స్థలము నాకు చాల ఇరుకుగా ఉన్నది: నేను నివసించునట్లు నాకు స్థలమునిమ్మని చెప్పుదురు.

21 అప్పుడు నీవు, నీ హృదయములో తలచెదవు: నేను నా పిల్లలను పోగొట్టుకొని యుండి మరియు నిస్సహాయినై యుండగ, ఒక ఖైదీనై మరియు ఇటు-అటు తిరుగులాడుచుండగ వీరిని నాకు కనిన వారెవరు? మరియు వీరిని పెంచినవారెవరు? ఇదిగో నేను ఒంటరిగా విడువబడితిని, వీరు ఎక్కడయుండిరి?

22 ప్రభువైన దేవుడు ఇట్లు సెలవిచ్చుచున్నాడు: ఇదిగో, నేను అన్యుల తట్టు నాచేతిని యెత్తుదును, మరియు జనులకు నాధ్వజమును నిలువబెట్టెదను; మరియు వారు నీయొక్క కుమారులను తమ చేతులలో తెచ్చెదరు, మరియు నీయొక్క కుమార్తెలు వారి యొక్క భుజములపై మోయబడుదురు.

23 మరియు రాజులు నీకు సంరక్షణ చేయు తండ్రులుగాను, మరియు వారి రాణులు నీకు సంరక్షణ చేయు తల్లులై యుందురు; వారు తమ ముఖమును నేలకు ఉంచి నీకు వంగి నమస్కరింతురు మరియు నీపాదముల యొక్క ధూళిని నాకుదురు; మరియు నేను ప్రభువునై యున్నానని, నీవు తెలుసుకొందువు; ఏలయనగా, నాకొరకు కనిపెట్టువారు సిగ్గునొందరు.

24 ఏలయనగా, బలవంతుల నుండి ఎరతీయబడునా, లేక న్యాయమైన బందీలు విడుదల చేయబడుదురా?

25 కానీ ప్రభువు ఇట్లు సెలవిచ్చుచున్నాడు, బలవంతుని యొక్క బందీలు కూడ తీసుకొని పోబడవచ్చును, మరియు భయంకరమైన వారి ఎర విడుదల చేయబడవచ్చును. ఏలయనగా, నీతో

యుద్ధము చేయు వారితో నేను యుద్ధము
చేసెదను మరియు నీపిల్లలను నేను రక్షించెదను.
26 మరియు నిన్ను బాధించు వారికి వారి స్వంత
మాంసమును, నేను తినిపించెదను; వారు తియ్యని
ద్రాక్షారసమువలే తమ స్వంత రక్తముతో మత్తులై
యుందురు, మరియు ప్రభువునైన నేను, నీ
రక్షకుడనై యున్నానని, మరియు నీ విమోచకుడు,
యాకోబు యొక్క బలవంతుడనని సమస్త శరీరులు
తెలుసుకొందురు.

## అధ్యాయము 22

*ఇశ్రాయేలు భూమి యొక్క ముఖమంతటిపైన చెదరగొట్టబడుదురు—అంత్యదినములలో అన్యులు ఇశ్రాయేలును, సువార్తతో సంరక్షించి మరియు పోషించుదురు—ఇశ్రాయేలు సమకూర్చబడును మరియు రక్షింపబడును, మరియు దుర్మార్గులు చెత్తవలే కాలుదురు—అపవాది యొక్క రాజ్యము, నాశనము చేయబడును, మరియు సాతాను కట్టి-వేయబడును. సుమారు క్రీ.పూ. 588–570. సం.*

మరియు ఇప్పుడు ఇది జరిగెను, ఆకంచు యొక్క
పలకలపై చెక్కబడియున్న ఈవాక్యములను, నీఫై-
యను నేను చదివిన తరువాత నాసహోదరులు
నాయొద్దకు వచ్చి మరియు నాతో చెప్పిరి: నీవు
చదివిన ఈవాక్యముల యొక్క భావమేమి? ఇదిగో,
శరీరమును బట్టి కాక మరియు ఆత్మను బట్టి
జరుగు, ఆత్మీయ విషయములను బట్టి అవి అర్థము
చేసుకొనబడవలెనా?
2 మరియు నీఫైయను నేను వారితో చెప్పితిని:
ఇదిగో ఆత్మ యొక్క స్వరము ద్వార అవి ప్రవక్తకు
విశదమైయున్నవి. ఏలయనగా, శరీరమును
బట్టి మనుష్య సంతానముపైవచ్చు సమస్త
పరిణామములు ఆత్మద్వార ప్రవక్తలకు తెలియజేయ-
బడి యున్నవి.
3 అందువలన, నేను చదివియున్న వాక్యములు
ఐహికమైన మరియు ఆత్మ సంబంధమైన విషయము-
లకు కూడ చెందిన విషయములైయున్నవి.
ఏలయనగా, త్వరగానైన లేక ఆలస్యముగానైన
ఇశ్రాయేలు వంశము భూమి యొక్క ముఖమంతటి-
పైన మరియు సమస్త జనముల మధ్యకూడ
చెదరగొట్టబడునని ప్రత్యక్ష్యమగుచున్నది.
4 మరియు ఇదిగో, యెరూషలేము నొద్దనున్న
వారి జ్ఞానము నుండి తప్పిపోయినవారు ఇది
వరకే అనేకులున్నారు. అవును, సమస్త గోత్రముల
యొక్క అధిక భాగము దూరముగ నడపింపబడి
యున్నారు; మరియు వారు సముద్రము యొక్క
ద్వీపములపై ఇటు మరియు అటు చెదరిపోయి
యున్నారు; మరియు వారెక్కడ ఉన్నారో మనలో
ఎవనికినీ తెలియదు. కేవలము వారు దూరముగ
నడిపింపబడి యున్నారని మన మెరుగుదుము.
5 మరియు వారు దూరముగ నడిపింపబడినప్పటి
నుండి, ఇశ్రాయేలు యొక్క పరిశుద్ధుని బట్టి
ఈకార్యములు వారిని గూర్చి, మరియు ఇకపై
చెదరిపోవు మరియు బంగపరచబడు వారందరిని
గూర్చి ప్రవచింపబడి యున్నవి. ఏలయనగా,
ఆయనకు వ్యతిరేకముగ వారు తమ హృదయము-
లను కఠిన పరచుకొందురు; అందువలన, వారు
సమస్త జనముల మధ్య చెదరగొట్ట బడుదురు
మరియు మనుష్యులందరిచే ద్వేషింపబడుదురు.
6 అయినప్పటికినీ వారు అన్యుల చేత
సంరక్షింపబడిన తరువాత, మరియు ప్రభువు
అన్యులపైకి తన చేతినిఎత్తి మరియు వారిని ఒక
ధ్వజముగా నిలువబెట్టి మరియు వారి సంతానము
వారి చేతులలో మోసికొని పోబడి, మరియు వారి
కుమార్తెలు వారి భుజములపై మోసికొని పోబడిన
తరువాత, ఇదిగో చెప్పబడియున్న ఈ క్రియలు
ఐహికమైనవి; ఏలయనగా, మన పితరులతో
ప్రభువు యొక్క నిబంధనలు అట్టివి; మరియు
రాబోవు దినములలో మనకును మరియు
ఇశ్రాయేలు వంశస్థులైన మన సహోదరులందరికినీ
చెందినవి.
7 మరియు ఇశ్రాయేలు యొక్క వంశమంతయూ
చెదరిపోయి మరియు బంగపడిన తరువాత
అన్యుల మధ్య, మరిముఖ్యముగా ఈభూమి
యొక్క ముఖముపైన ప్రభువైన దేవుడు ఒక బల-
మైన జనమును లేవనెత్తు ఒక సమయము
వచ్చునని మరియు వారి ద్వారా మన సంతానము
చెదరగొట్టబడునని దీనిఅర్థము.
8 మరియు మన సంతానము చెదరిపోయిన
తరువాత, ప్రభువైన దేవుడు అన్యుల మధ్య ఒక
అద్భుత కార్యము చేయుటకు సాగిపోవును.
అది మన సంతానమునకు గొప్ప విలువైనదిగా
ఉండును. అందువలన అది అన్యులద్వారా వారు

పోషింపబడుట మరియు వారి చేతులలోను మరియు వారి భుజముల పైనను మోసుకొని పోబడుటతో పోల్చబడినది.

9 మరియు అది అన్యులకుకూడ మరియు అన్యులకు మాత్రమే కాదు. కానీ, ఇశ్రాయేలు యొక్క వంశమంతటికి, నీ సంతానమందు భూమి యొక్క సమస్త జనములు ఆశీర్వదింపబడును, అని చెప్పుచూ అబ్రాహాముతో పరలోకము యొక్క తండ్రి యొక్క నిబంధనలను తెలియజేయుటలోనూ విలువైనదిగాను ఉండును.

10 మరియు జనముల యొక్క కన్నుల యెదుట ఆయన తన బాహువును బయలుపరచని యెడల, భూమి యొక్క జనములన్నియు ఆశీర్వదింపబడలేవని, నాసహోదరులారా, మీరు తెలుసుకొనవలెనని నేను కోరుచున్నాను.

11 అందువలన, తన నిబంధనలను మరియు తన సువార్తను ఇశ్రాయేలు వంశస్థులకు తెచ్చుటలో సమస్త జనముల యొక్క కన్నుల యెదుట ప్రభువైన దేవుడు తన బాహువును బయలుపరచుట ఆరంభించును.

12 అందువలన, ఆయన వారిని దాస్యము నుండి తిరిగి బయటికి రప్పించును మరియు వారు తమ స్వాస్థ్యమైన దేశములకు తిరిగి ఏకముగా సమకూర్చబడుదురు, మరియు వారు అస్పష్టత నుండి బయటికి మరియు అంధకారము నుండి బయటికి తేబడుదురు; మరియు వారు ఇశ్రాయేలు యొక్క శక్తి మంతుడైన ప్రభువు వారి యొక్క రక్షకుడని మరియు వారి విమోచకుడని తెలుసుకొందురు.

13 మరియు సమస్త భూమి యొక్క వ్యభిచారిణి అయిన ఆ గొప్ప మరియు హేయకరమైన సంఘము యొక్క రక్తము, వారి తలలపైకే తిరుగును; ఏలయనగా, వారు తమమధ్య తామే యుద్ధములు చేయుదురు మరియు వారి స్వంత చేతుల యొక్క ఖడ్గము వారి స్వంత తలలపై పడును మరియు వారు తమ స్వంత రక్తముచేత మత్తులై యుందురు.

14 మరియు ఓ ఇశ్రాయేలు యొక్క వంశమా, నీకు వ్యతిరేకముగా యుద్ధముచేయు ప్రతి జనము, ఒక దానిపై మరొకటి తిరుగును మరియు ప్రభువు యొక్క జనులను చిక్కించుకొనుటకు వారు త్రవ్విన గోతిలో వారే పడుదురు: మరియు సీయోనుకు వ్యతిరేకముగా యుద్ధము చేయువారు నాశనము చేయబడుదురు మరియు ప్రభువు యొక్క సక్రమ మార్గములను తప్పించు, ఆ గొప్ప వ్యభిచారిణి, మరిముఖ్యముగా, ఆగొప్ప మరియు హేయమైన సంఘము, మట్టిలోనికి దొర్లి పడును మరియు దాని యొక్క పతనము గొప్పగా ఉండును.

15 ఏలయనగా ఇదిగో, మనుష్యుల సంతానము యొక్క హృదయములపైన సాతాను ఇక ఎన్నడును అధికారము కలిగియుండని సమయము వేగముగా వచ్చునని ప్రవక్త చెప్పుచున్నాడు; ఏలయనగా, గర్విష్ఠులందరు మరియు దుర్మార్గముగా ప్రవర్తించు వారందరు చెత్తవలే అగు దినము వచ్చును: మరియు వారు కాల్చబడవలసిన దినము వచ్చును.

16 ఏలయనగా, మనుష్యుల యొక్క సంతానమంతటి పైన దేవుని యొక్క ఉగ్రత యొక్క సంపూర్ణత పోయబడు సమయము త్వరలో వచ్చును; ఏలయనగా, దుర్మార్గులు, నీతిమంతులను నాశనము చేయుటను ఆయన సహించడు.

17 అందువలన, ఆయన తన శక్తి చేత నీతిమంతులను కాపాడును, ఆయన ఉగ్రత యొక్క సంపూర్ణత రావలసి వచ్చినప్పటికినీ, మరియు నీతిమంతులు కాపాడబడి మరియు వారి శత్రువులు అగ్నిచేత నాశనము కాబడుటకును. అందువలన, నీతిమంతులు భయపడనవసరము లేదు; ఏలయనగా, ఒకవేళ అగ్ని చేతనైన సరే వారు రక్షింపబడుదురని ప్రవక్త చెప్పుచున్నాడు.

18 ఇదిగో నాసహోదరులారా, ఈక్రియలు త్వరలో జరుగవలెనని నేను మీతో చెప్పుచున్నాను; మరిముఖ్యముగా, రక్తము మరియు అగ్ని మరియు పొగమబ్బు కూడ రావలెను, మరియు అది ఈ భూమి యొక్క ముఖముపై జరుగవలెను; మరియు వారు ఇశ్రాయేలు యొక్క పరిశుద్ధునికి వ్యతిరేకముగా తమ హృదయములను కఠినపరచుకొనిన యెడల అది మనుష్యులకు శరీరమును బట్టి వచ్చును.

19 ఏలయనగా ఇదిగో, నీతిమంతులు నశించరు. సీయోనుకు వ్యతిరేకముగా యుద్ధము చేయువారందరు కొట్టివేయబడు సమయము తప్పక రావలెను.

20 మరియు ప్రభువు నిశ్చయముగా తన

జనులకొక మార్గమును మోషే యొక్క మాటలను
నెరవేర్చునట్లు సిద్ధపరుచును. అతడు ఇట్లనుచూ
పలికెను, నావంటి ఒక ప్రవక్తను ప్రభువైన దేవుడు
మీ కొరకు పుట్టించును, సమస్త విషయములలో-
అతడు మీతో చెప్పు ప్రతి దానిని మీరు విన-
వలెను; మరియు ఇలా జరుగును, ఆ ప్రవక్తను
వినని వారందరు జనుల మధ్య నుండి కొట్టివేయ-
బడుదురు.
21 మరియు ఇప్పుడు, నీఫైయను నేను, అతనిని
గూర్చి మోషే చెప్పియున్న, ఈ ప్రవక్త ఇశ్రాయేలు
యొక్క పరిశుద్ధుడేనని; అందువలన, అతడు నీతి-
యందు న్యాయము తీర్చునని మీకు ప్రకటించు-
చున్నాను.
22 మరియు నీతిమంతులు భయపడనవసరము
లేదు. ఏలయనగా, బంగపరచబడని వారు వారే.
కానీ, అది మనుష్యుల యొక్క సంతానము
మధ్య కట్టబడియున్న అపవాది యొక్క రాజ్యమే.
ఆ రాజ్యము శరీరమందున్న వారి మధ్య స్థాపించ-
బడినది.
23 ఏలయనగా, సమయము వేగముగా వచ్చు-
చున్నది. లాభము పొందుటకు స్థాపించబడిన
సంఘములన్నియు మరియు శరీరులపై అధికారము
సంపాదించుటకు నిర్మించబడిన వారందరు మరియు
లోకము యొక్క కన్నులయందు వ్యాప్తి చెందుటకు
నిర్మించబడిన వారు మరియు శరీరము యొక్క
దురాశలను మరియు లోకము యొక్క వస్తువులను
కోరువారు మరియు సకల విధముల దోషములను
చేయుటకు, అవును, క్లుప్తముగా అపవాది యొక్క
రాజ్యమునకు చెందిన వారందరు, వారు భయపడి
మరియు వణికి మరియు కంపించవలయును వారే
మట్టిలోనికి క్రిందికి అణచబడవలసిన వారు, వారే
చెత్తవలే కాల్చబడవలసిన వారు మరియు ఇది
ప్రవక్త యొక్క మాటల ప్రకారమైయున్నది.
24 మరియు నీతిమంతులు చావడిలోని దూడల-
వలే నడిపించబడి మరియు ఇశ్రాయేలు యొక్క
పరిశుద్ధుడు అధికారము మరియు బలము మరియు
శక్తి మరియు గొప్ప మహిమలో పరిపాలన చేయ-
వలసిన సమయము త్వరలో వచ్చును.
25 మరియు ఆయన తన పిల్లలను భూమి
యొక్క నాలుగు మూలల నుండి సమకూర్చును,
మరియు ఆయన తన గొఱ్ఱెలను లెక్కించి
యున్నాడు మరియు అవి ఆయన నెరుగును:
మరియు అప్పుడు ఒక మంద మరియు ఒకే కాపరి
యుండును: మరియు ఆయన తన గొఱ్ఱెలను
మేపును మరియు ఆయన యందు వారు తమ
పచ్చికను కనుగొందురు.
26 మరియు తన జనుల యొక్క నీతిని బట్టి
సాతాను శక్తిలేక యుండును. అందువలన, అతడు
అనేక సంవత్సరముల పాటు విడిపించబడలేడు.
ఏలయనగా, జనుల యొక్క హృదయములపై
అతడెట్టి అధికారమును కలిగియుండడు.
ఏలయనగా, వారు నీతియందు నివసించుదురు
మరియు ఇశ్రాయేలు యొక్క పరిశుద్ధుడు
పరిపాలించును.
27 మరియు ఇప్పుడు, ఇదిగో, శరీరమును బట్టి
ఈపరిణామములులన్నియు రావలెనని, నీఫైయను
నేను, మీతో చెప్పుచున్నాను.
28 కానీ ఇదిగో, వారు పశ్చాత్తాపము పొందిన
యెడల, సమస్త జనములు, వంశములు, భాషలు
మరియు ప్రజలు ఇశ్రాయేలు యొక్క పరిశుద్ధుని
యందు క్షేమముగా నివసింతురు.
29 మరియు ఇప్పుడు, నీఫైయను నేను
ముగించుచున్నాను; ఏలయనగా, ఈ క్రియలను
గూర్చి ఇంకను ముందుకు చెప్పుటకు నేను
తెగించను.
30 అందువలన, నా సహోదరులారా కంచు-
యొక్క పలకలపై వ్రాయబడి యున్న వాక్యములు
సత్యమని మీరెంచవలెనని నేను కోరుచున్నాను;
మరియు ఒక మనుష్యుడు దేవుని యొక్క ఆజ్ఞ-
లకు లోబడవలెనని అవి సాక్ష్యమిచ్చుచున్నవి.
31 అందువలన, సాక్ష్యమిచ్చిన వారము మరియు
వాటిని బోధించిన వారము, కేవలము నేనును
మరియు నాతండ్రి మాత్రమేనని మీరనుకొన-
వలసిన అవసరము లేదు.అందువలన, మీరు
ఆజ్ఞలకు లోబడిన యెడల, మరియు అంతము
వరకు స్థిరముగానున్న యెడల, మీరు ఆ అంత్య-
దినమున రక్షింపబడుదురు: మరియు ఆలాగునై-
యున్నది. ఆమేన్.

# నీఫై యొక్క రెండవ గ్రంథము

లీహై యొక్క మరణము యొక్క వృత్తాంతము. నీఫై యొక్క సహోదరులు అతనికి వ్యతిరేకముగా తిరుగుబాటు చేయుదురు. అరణ్యములోనికి వెడలిపొమ్మని ప్రభువు నీఫైని హెచ్చరించును. అరణ్యమందు అతని ప్రయాణములు మరియు మొదలయినవి.

## అధ్యాయము 1

*ఒక స్వేచ్ఛా దేశమును గూర్చి లీహై ప్రవచించును—ఇశ్రాయేలు యొక్క పరిశుద్ధుని వారు తిరస్కరించిన యెడల, అతని సంతానము చెదరగొట్టబడును మరియు నాశనము చేయబడును—అతడు తన కుమారులను నీతి యొక్క కవచమును ధరించుకొమ్మని ప్రోత్సహించును. సుమారు క్రీ. పూ. 588–570. సం.*

మరియు ఇప్పుడు ఇది జరిగెను, నీఫైయను నేను, నా సహోదరులకు బోధించుట ముగించిన తరువాత, మా తండ్రి లీహై కూడా అనేక వాక్యములు వారితో పలికెను మరియు యెరూషలేము దేశము నుండి వారిని బయటికి తెచ్చుటలో, ప్రభువు వారి కొరకు ఎట్టి గొప్ప కార్యములను చేసి యుండెనో వారికి తిరిగి చెప్పెను.

2 మరియు అతడు జలముల పైన వారి తిరుగుబాటులను గురించి మరియు వారి ప్రాణములను కాపాడుటలో దేవుని యొక్క కనికరములను బట్టి, వారు సముద్రములో మునిగి పోలేదని వారితో పలికెను.

3 మరియు అతడు వారితో వారు పొందిన ఆ వాగ్దాన దేశమును గూర్చి కూడ పలికెను—మేము యెరూషలేము దేశము నుండి బయటకు పారిపోవలెనని మమ్ములను హెచ్చరించుటలో ప్రభువు ఎంత కనికరము కలిగియుండెను.

4 ఏలయనగా, ఇదిగో, అతడు చెప్పెను, నేనొక దర్శనమును చూచితిని. దాని యందు యెరూషలేము నాశనము చేయబడెనని నేను ఎరిగితిని. మరియు మనము యెరూషలేమందే ఉండిన యెడల మనము కూడ నశించియుండే వారము.

5 కానీ, అతడు పలికెను, మనము బాధలను ఎదురుకొన్నప్పటికినీ, మనము ఒక వాగ్దాన దేశమును పొందితిమి, ఆ దేశము సమస్త ఇతర దేశములను మించి కోరదగినది, ఆ దేశమును ప్రభువైన దేవుడు, నా సంతానమునకు స్వాస్థ్యముగా ఉండునని నాతో నిబంధన చేసెను. అవును, ప్రభువు ఈ దేశమును నాకు మరియు నా సంతానమునకు శాశ్వతముగా నియమించెను. మరియు ఆ ప్రభువు యొక్క హస్తము ద్వారా ఇతర దేశముల నుండి బయటికి నడిపించబడు వారందరికి కూడా.

6 అందువలన, లీహై యను నేను, నా యందున్న ఆత్మ యొక్క క్రియలను బట్టి ప్రవచించెదను. అది ఆ ప్రభువు యొక్క హస్తము ద్వారా తీసికొనిరాబడిన వారు తప్ప ఈ దేశములోనికి ఎవరునురారు.

7 అందువలన, ఈ దేశము ఆయన తీసికొని వచ్చువాని కొరకు ప్రతిష్ఠించబడినది; మరియు ఆయన ఇచ్చిన ఆజ్ఞలను బట్టి వారు ఆయనను సేవించిన యెడల, అది వారి కొరకు ఒక స్వేచ్ఛా దేశముగా ఉండును; అందువలన, వారు ఎన్నడును దాస్యములోనికి క్రిందికి తీసుకొని రాబడరు. అట్లయిన అది దుర్నీతిని బట్టియే అగును; ఏలయనగా, దుర్నీతి హెచ్చిన యెడల, దేశము వారి నిమిత్తము శపించబడును, అయితే నీతిమంతుల కొరకు అది నిత్యము ఆశీర్వదించబడును.

8 మరియు ఇదిగో, ఈ దేశము ఇతర జనముల యొక్క జ్ఞానము నుండి ఇంకను రహస్యముగా ఉంచబడవలెను అనునది వివేకమైయున్నది. ఏలయనగా ఇదిగో, స్వాస్థ్యము కొరకు స్థలము అక్కడ లేకుండునట్లు అనేక జనములు దేశమును నింపివేయుదురు.

9 అందువలన, లీహై యను నేను, ఒక వాగ్దానమును పొందియుంటిని. అది ప్రభువైన దేవుడు యెరూషలేము దేశము నుండి బయటికి ఎవరిని తీసికొని వచ్చునో వారు ఆయన ఆజ్ఞలను పాటించినంత కాలము ఈ భూముఖము పైన వారు వర్ధిల్లుదురు. మరియు వారు ఈ దేశమును తమ కొరకే స్వాధీనపరచుకొనునట్లు వారు సమస్త

ఇతర జనముల నుండి రహస్యముగా ఉంచబడుదురు. మరియు వారు ఆయన ఆజ్ఞలను పాటించిన యెడల, ఈ భూముఖము పైన వారు ఆశీర్వదింపబడుదురు మరియు వారిని వేధించుటకు లేక వారి స్వాస్థ్యమైన దేశమును తీసివేయుటకు ఎవ్వడును అక్కడ ఉండడు; మరియు వారు నిత్యము క్షేమముగా నివసించెదరు.

10 కానీ ఇదిగో, వారు అవిశ్వాసమందు క్షీణించు సమయము వచ్చినప్పుడు, వారు ప్రభువు యొక్క హస్తము నుండి అంత గొప్ప ఆశీర్వాదములు పొందిన తరువాత—భూమి యొక్క సృష్టి యొక్క సమస్త జ్ఞానము కలిగియుండి మరియు సకల మనుష్యుల యొక్క, లోకము యొక్క సృష్టి నుండి ప్రభువు యొక్క గొప్ప మరియు అద్భుత క్రియలను ఎరిగియుండి, విశ్వాసము ద్వారా కార్యములను చేయుటకు వారికి శక్తి ఇవ్వబడి, ఆది నుండి సమస్త ఆజ్ఞలను కలిగియుండి, మరియు ఆయన యొక్క అపారమైన మంచితనము ద్వారా ఈ ప్రశస్థమైన వాగ్దాన దేశములోనికి తేబడి—ఇదిగో, నేను చెప్పుచున్నాను, వారు ఇశ్రాయేలు యొక్క పరిశుద్ధుని, నిజమైన మెస్సీయను, వారి విమోచకుని మరియు వారి దేవుని వారు తిరస్కరించు ఆ దినము వచ్చిన యెడల, ఇదిగో, నీతిమంతుడైయున్న అతని తీర్పులు వారిపైకి వచ్చును.

11 అవును ఆయన ఇతర జనములను వారి యొద్దకు తెచ్చును. మరియు ఆయన వారికి శక్తి నిచ్చును, మరియు ఆయన వారి ఆధీనములోనున్న దేశములను వారి నుండి తీసివేయును, మరియు ఆయన వారు చెదరిపోవునట్లు మరియు కొట్టివేయబడునట్లు చేయును.

12 అవును, ఒక తరము నుండి మరియొక తరము గడిచిపోవుచుండగా, వారి మధ్య రక్తపాతములు మరియు గొప్ప శిక్షలు ఉండును. అందువలన, నా కుమారులారా, మీరు జ్ఞాపకముంచుకొనవలెనని నేను కోరుచున్నాను. అంతేకాకుండా, మీరు నా మాటలను ఆలకించవలెనని నేను కోరుచున్నాను.

13 ఓ మీరు మేలుకొనవలెనని. ఒక గాఢమైన నిద్ర నుండి మేలుకొని, అంతేకాకుండా, నరకము యొక్క నిద్ర నుండి కూడ మరియు మీరు బంధించబడియున్న ఘోరమైన సంకెళ్ళను వదలించుకొనుడి, ఆ సంకెళ్ళు మనుష్యుల యొక్క సంతానమును వారు ధీనమైన మరియు బాధాకరమైన, శాశ్వతమైన అగాథమునకు చెరగా క్రిందికి కొనిపోవునట్లు బంధించును.

14 మేలుకొనుడి! మరియు ధూళి నుండి లేచి మరియు వణకుచున్న తండ్రి యొక్క మాటలను ఆలకించుడి. ఎవరి అవయవములను మీరు త్వరలో చల్లని మరియు నిశ్శబ్దమైన సమాధిలో క్రింద ఉంచవలసి యున్నదో. ఎచటి నుండి ఏ ప్రయాణికుడు తిరిగి రాజాలడో. ఇంకొన్ని రోజులకు మరియు నేను సమస్త భూమి యొక్క మార్గమున వెళ్ళుదును.

15 కానీ ఇదిగో, ప్రభువు నా ఆత్మను నరకము నుండి విమోచించియున్నాడు. నేను ఆయన మహిమను చూచియున్నాను మరియు ఆయన ప్రేమ యొక్క బాహువులలో నేను శాశ్వతముగా చుట్టబడియున్నాను.

16 మరియు ప్రభువు యొక్క శాసనములను మరియు తీర్పులను పాటించుట మీరు జ్ఞాపకముంచుకొనవలెనని నేను కోరుచున్నాను. ఇదిగో మొదటి నుండి ఇది నా ఆత్మ యొక్క ఆరాటమై యున్నది.

17 నా హృదయము దుఃఖముతో సమయము నుండి సమయమునకు కృంగజేయబడి యుండెను; ఏలయనగా, నేను మీ హృదయముల కఠినత్వము నిమిత్తము ప్రభువైన మీ దేవుడు తన ఉగ్రత యొక్క సంపూర్ణతలో మీపైకి వచ్చునేమోయని, మీరు కొట్టివేయబడి మరియు శాశ్వతముగా నాశనము చేయబడుదురేమోనని;

18 లేక, అనేక తరముల పాటు మీ పైన శాపము వచ్చునేమోనని; మరియు మీరు ఖడ్గము చేత మరియు కరవు చేత దర్శింపబడుదురని, మరియు ద్వేషింపబడుదురని, మరియు అపవాది యొక్క చిత్తము మరియు దాస్యమును బట్టి నడిపించబడుదురని భయపడితిని.

19 ఓ నా కుమారులారా, ఈ పరిణామములు మీ పైన రాకుండునట్లు, కానీ, మీరు ప్రభువు యొక్క అత్యుత్తమమైన మరియు అనుగ్రహము పొందిన జనులుగాను ఉండవలెను. కానీ ఇదిగో, ఆయన చిత్తము జరుగును. ఏలయనగా, ఆయన మార్గములు శాశ్వతముగా నీతియై యున్నవి.

20 మరియు ఆయన చెప్పెను, నా ఆజ్ఞలను మీరు

పాటించినంత వరకు మీరు భూమిలో వర్ధిల్లుదురు. కానీ, మీరు నా ఆజ్ఞలను పాటించనంత వరకు మీరు నా సన్నిధి నుండి కొట్టివేయబడుదురు.

21 మరియు ఇప్పుడు నా ఆత్మ మీ యందు ఆనందము కలిగియుండునట్లు మరియు నా హృదయము మిమ్ములను గూర్చి సంతోషముతో ఈ లోకమును వదలునట్లు, నేను సమాధికి దుఃఖము మరియు విచారముతో క్రిందికి తేబడకుండా ఉండునట్లు, నా కుమారులారా, ధూళి నుండి లెండి మరియు పురుషులు కండి మరియు మీరు దాస్యములోనికి క్రిందికి రాకుండునట్లు సకల విషయములలో ఐక్యత కలిగి, ఒకే మనస్సునందు మరియు ఒకే హృదయమందు నిశ్చయము చేసుకొనియుండుడి;

22 ఆ బాధాకరమైన శాపముతో మీరు శపించబడకుండునట్లు మరియు నీతిమంతుడైన ఆ దేవుని యొక్క కోపమును మీ నాశనమునకు మీరు పొందకుండునట్లు కూడ, అంతేకాకుండా, మీ ఆత్మ మరియు శరీరము, రెండింటి యొక్క శాశ్వత నాశనమునకు.

23 మేలుకొనుడి నా కుమారులారా; నీతి యొక్క కవచమును ధరించుకొనుడి. మీరు బంధించబడియున్న సంకెళ్లను వదిలించుకొనుడి మరియు అంధకారము నుండి బయటికి రండి మరియు ధూళి నుండి లేవండి.

24 మీ సహోదరునికి వ్యతిరేకముగా మరెన్నడు తిరుగబడకుడి, ఎవరి దృష్టి మహిమకరముగా ఉండి మరియు ఎవరైతే ఆజ్ఞలను మనము యెరూషలేమును వదలిన సమయము నుండి పాటించెనో మరియు ఎవరైతే ప్రభువు యొక్క హస్తములలో ఒక సాధనమైయుండి మనలను వాగ్దాన దేశములోనికి తెచ్చెనో. ఏలయనగా అతడు లేని యెడల, మనము ఆకలితో అరణ్యములో నశించి యుండెడి వారము. అయినప్పటికినీ, మీరు అతని ప్రాణమును తీసివేయుటకు ప్రయత్నించితిరి. అవును, మరియు అతడు మీ మూలముగా అధిక దుఃఖమును అనుభవించెను.

25 మరియు నేను మీ మూలముగా అధికముగా భయపడి కంపించుచున్నాను, అతడు తిరిగి బాధపడునేమోనని, ఏలయనగా ఇదిగో, మీరు అతడు మీ పైన శక్తిని మరియు అధికారమును ఆశించెనని నిందించియున్నారు, కానీ అతడు మీ పైన శక్తి లేక అధికారమును ఆశించలేదని, కానీ, అతడు దేవుని యొక్క మహిమ మరియు మీ స్వంత శాశ్వత శ్రేయస్సు ఆశించెనని నేనెరుగుదును.

26 మరియు అతడు మీతో నిష్కపటముగా యుండిన కారణముగా మీరు సణిగితిరి. అతడు తీక్షణతను ఉపయోగించెనని మీరనుచున్నారు. అతడు మీతో కోపముగా యుండెనని మీరనుచున్నారు. అయితే ఇదిగో, అతని తీక్షణత అతని యందున్న దేవుని వాక్యము యొక్క శక్తి యొక్క తీక్షణతయై యుండెను. మరియు మీరు కోపమని పిలచుచున్నది దేవుని యందున్న దానిని బట్టి సత్యమై యుండెను. అతడు దానిని ఆపుకొనలేక మీ దుర్నీతులను గూర్చి ధైర్యముగా విశదము చేసెను.

27 మరియు అది తప్పక ప్రభువు యొక్క శక్తి అతనిలో నుండెను, మీరు తప్పక లోబడవలెనని మిమ్ములను అతడు ఆజ్ఞాపించుటకు కూడా, కానీ ఇదిగో అది అతడు కాదు కానీ అది అతనియందున్న ప్రభువు యొక్క ఆత్మ; అతడు మూయలేనంతగా అతని నోటిని పలుకుటకు అది తెరిచెను.

28 మరియు ఇప్పుడు నా కుమారుడా, లేమన్ మరియు లెముయెల్ మరియు శామ్ కూడ, మరియు ఇష్మాయెల్ కుమారులైన నా కుమారులు కూడ, ఇదిగో మీరు నీఫై యొక్క స్వరమును ఆలకించిన యెడల, మీరు నశించరు. మరియు మీరతనిని ఆలకించిన యెడల, నేను ఒక దీవెన నిచ్చుచున్నాను, అవును, నా మొదటి దీవెన కూడా.

29 కానీ మీరు అతనిని ఆలకించని యెడల, నేను నా మొదటి దీవెనను తీసివేయుదను, అవును, నా దీవెన కూడ మరియు అది అతని పై నిలచును.

30 మరియు ఇప్పుడు జోరమ్, నేను నీతో మాటలాడుదును. ఇదిగో నీవు లేబన్ యొక్క సేవకుడవు. అయినప్పటికినీ, నీవు యెరూషలేము యొక్క దేశము నుండి బయటికి తీసికొని రాబడితివి మరియు నీవు నా కుమారుడైన నీఫైకి శాశ్వతముగా ఒక నిజమైన స్నేహితుడుగా ఉన్నావని నేనెరుగుదును.

31 అందువలన, నీవు విశ్వాసముగా నుండిన కారణముగా నీ సంతానము అతని సంతానముతో పాటు ఆశీర్వదింపబడును వారు అధిక కాలము ఈ భూముఖము పైన వర్ధిల్లుచూ నివసించునట్లు

మరియు, వారి మధ్యఅధర్మము తప్ప మరేదియు ఈ భూముఖము పైన శాశ్వతముగా వారి అభి-వృద్ధికి హాని లేక భంగము కలిగించదు.

32 అందువలన, మీరు ప్రభువు యొక్క ఆజ్ఞ-లను పాటించిన యెడల, ప్రభువు ఈ దేశమును నా కుమారుని యొక్క సంతానముతో పాటు నీ సంతానము యొక్క భద్రత కొరకు ప్రతిష్ఠించెను.

## అధ్యాయము 2

*పరిశుద్ధ మెస్సీయ ద్వారా విమోచన వచ్చును—స్వేచ్ఛ యొక్క ఎన్నిక (ఉపకరణత్వము) జీవించుటకు మరియు అభివృద్ధి చెందుటకు అత్యవసరము—ఆదాము మనుష్యులుండునట్లు పతనమాయెను—మనుష్యులు స్వేచ్ఛ మరియు నిత్యజీవమును ఎన్నుకొనుటకు స్వతంత్రులై యున్నారు. సుమారు క్రీ. పూ. 588—570. సం.*

మరియు ఇప్పుడు, జేకబ్, నేను నీతో మాట్లాడుదును—నీవు అరణ్యములోని నా శ్రమల దినములలో నీవు నా ప్రథమ సంతానము—మరియు ఇదిగో, నీ బాల్యములో నీవు బాధలను మరియు అధిక దుఃఖమును, నీ సహోదరుల యొక్క మొరటుతనము కారణముగా అనుభవించితివి.

2 అయినప్పటికినీ, జేకబ్, అరణ్యములోని నా ప్రథమ సంతానమా, నీవు దేవుని యొక్క గొప్ప-తనమును ఎరుగుదువు; మరియు ఆయన నీ బాధలను నీ లాభము కొరకు ప్రతిష్ఠించును.

3 అందువలన, నీ ఆత్మ ఆశీర్వదింపబడును మరియు నీవు నీ సహోదరుడైన నీఫైతో క్షేమముగా నివసించెదవు. మరియు నీ దినములు నీ దేవుని యొక్క సేవలో గడిచిపోవును. అందువలన, నీ విమోచకుని యొక్క నీతిని బట్టి, నీవు విమోచింప-బడితివని నేనెరుగుదును. ఏలయనగా, నిర్ణీత కాలమందు మనుష్యులకు రక్షణ తెచ్చుటకు ఆయన వచ్చునని నీవు చూచి యున్నావు.

4 మరియు నీ యౌవనమందు నీవు ఆయన మహిమను చూచియుంటివి. అందువలన ఆయన శరీరమందు ఎవరికి పరిచర్య చేయునో వారి వలే కూడా నీవు ఆశీర్వదింపబడియున్నావు. ఏలయనగా ఆ ఆత్మ నిన్న, నేడు మరియు నిత్యము ఏకరీతిగా ఉన్నది. మరియు నరుని యొక్క పతనము నుండి మార్గము సిద్ధపరచబడి యున్నది మరిము రక్షణ ఉచితమే.

5 మరియు నరులు మంచి నుండి చెడును తెలుసుకొనుటకు వారు సమృద్ధిగా బోధింపబడి-యున్నారు మరియు ధర్మశాస్త్రము నరులకియ్య-బడెను. మరియు ధర్మశాస్త్రము ద్వారా ఏ శరీరియు దోషరహితుడని నిరూపించబడడు లేక ధర్మ-శాస్త్రము ద్వారా నరులు కొట్టివేయబడియున్నారు మరిముఖ్యముగా ఐహిక ధర్మశాస్త్రము ద్వారా వారు కొట్టివేయబడిరి మరియు ఆత్మీయ ధర్మశాస్త్రము ద్వారా కూడా వారు మంచి దాని నుండి నశించుదురు మరియు శాశ్వతముగా దౌర్భాగ్యు-లగుదురు.

6 అందువలన, విమోచన పరిశుద్ధ మెస్సీయ యందు మరియు ద్వారానే వచ్చును. ఏలయనగా, ఆయన కృప మరియు సత్యముతో నిండి-యున్నాడు.

7 ఇదిగో, అతడు తనను పాపమునకు పరిహారముగా అర్పించుకొనును, ధర్మశాస్త్రము యొక్క అవసరాలను చెల్లించుటకు, విరిగిన హృదయము మరియు నలిగిన ఆత్మలు కలిగిన వారందరి కొరకే మరియు ఇతరులెవ్వరికీ ధర్మ-శాస్త్రము యొక్క అవసరాలు చెల్లించబడవు.

8 అందువలన భూమి యొక్క నివాసులకు ఈ విషయములను తెలియజేయుట ఎంత గొప్ప ప్రముఖ్యమైనది, దేవుని యొక్క సన్నిధిలో ఏ శరీరియు నివసించలేదని వారు తెలుసుకొనునట్లు పరిశుద్ధ మెస్సీయ యొక్క మంచితనము మరియు కనికరము మరియు కృప ద్వారా తప్ప, ఎవరైతే, శరీరానుసారముగా తన ప్రాణమును అర్పించి మరియు ఆత్మ యొక్క శక్తి ద్వారా దానిని తిరిగి పొందునో అతడు ఆ మృతుల యొక్క పునరుత్థానమును తెచ్చునట్లుగా లేపబడవలసిన మొదటి వాడు.

9 అందువలన, దేవునికి ప్రథమ-ఫలములుగా అతడున్నాడు, ఎందుకనగా మరియు ఆయన యందు విశ్వాసముంచు వారు రక్షింపబడునట్లు, అతడు నరుల యొక్క సంతానమందరి కొరకు విజ్ఞాపన చేయును.

10 మరియు అందరి నిమిత్తమైన విజ్ఞాపనను బట్టి, మనుష్యులందరు దేవుని యొద్దకు వచ్చెదరు.

అందువలన, వారు ఆయన యందున్న సత్యము
మరియు పరిశుద్ధతను బట్టి, ఆయన చేత తీర్పు
తీర్చబడుటకు, ఆయన సన్నిధిలో వారు నిలువ-
బడుదురు. అందువలన, పరిశుద్ధుడు ఇచ్చిన ధర్మ-
శాస్త్రము యొక్క అవసరములు జత పరచబడిన
శిక్షను విధించుటకును, ఏ శిక్ష దానికి జతపరచ-
బడినట్టి సంతోషమునకు వ్యతిరేకముగా
జతపరచబడి ప్రాయశ్చిత్తము యొక్క అవసరము-
లను చెల్లించుటకు—
11 ఏలయనగా అన్ని విషయములలో ఒక
వ్యతిరేకత ఉండుట అవసరము. అట్లు కానియెడల,
అరణ్యములోని నా ప్రథమ సంతానమా, నీతి
జరిగించబడదు లేక దుర్మార్గము, పరిశుద్ధత లేక
దైన్యము, మంచి లేక చెడు. అందువలన అన్ని
విషయములు ఒక దాని యందు మిశ్రమముగా
ఉండుట అవసరము. అందువలన అది ఒక
అస్థిత్వముగా ఉండిన యెడల, అది మరణించిన
దాని వలే ఉండవలెను జీవము లేక మరణము,
లోపము లేక లోపములేని, సంతోషము లేక
దుఃఖము, స్పర్శ కలిగియుండుట లేక స్పర్శ లేక
యుండుట.
12 అందువలన, అది ఒక నిరుపయోగమైన
వస్తువుగా సృష్టింపబడి యుండవలయును.
అందువలన దాని సృష్టి యొక్క ఉద్దేశము నందు
ఏ ప్రయోజనము లేకయుండవలయును. అందు-
వలన ఇది దేవుని యొక్క జ్ఞానమును మరియు
ఆయన శాశ్వత సంకల్పములను మరియు శక్తిని
కూడా మరియు కనికరము మరియు దేవుని యొక్క
న్యాయములను కూడ నాశనము చేయవలెను.
13 మరియు మీరు ధర్మశాస్త్రము లేదని చెప్పిన-
యెడల, మీరు పాపము లేదని కూడ చెప్పుదురు.
మీరు పాపము లేదని చెప్పిన యెడల, మీరు నీతి
లేదని కూడ చెప్పుదురు. మరియు నీతి లేని
యెడల, సంతోషము లేదు. మరియు నీతి లేక
సంతోషము లేని యెడల, శిక్ష లేక దైన్యం
ఉండదు. మరియు ఈ విషయములు లేని యెడల,
దేవుడు లేడు. మరియు దేవుడు లేని యెడల,
మనము ఉండము, భూమియూ ఉండదు.
ఏలయనగా వస్తువుల సృష్టి యుండేది కాదు, పని
చేయుటకు గాని లేక దానిపై పని చేయబడుటకు
గాని. అందువలన వస్తువులన్నియు అదృశ్యమై
పోవలెను.
14 మరియు ఇప్పుడు, నా కుమారులారా, నేను
ఈ విషయములను మీతో మీ లాభము మరియు
జ్ఞానము కొరకు చెప్పుచున్నాను. ఏలయనగా
ఒక దేవుడున్నాడు. మరియు ఆయన సమస్త
వస్తువులను, పరలోకములను మరియు భూమిని
రెంటిని మరియు వాటి యందున్న సమస్త
వస్తువులు పనిచేయుటకును మరియు వస్తువులపై
పని చేయబడుటకును సృష్టించెను.
15 మరియు ఆయన శాశ్వత సంకల్పములను
మనిషి యొక్క అంతములో జరిగించుటకు,
ఆయన మన మొదటి తల్లిదండ్రులను
సృష్టించిన తరువాత మరియు భూ జంతువులను
మరియు ఆకాశ పక్షులను మరియు చివరికి,
సృష్టించబడిన వస్తువులన్నిటిపై, ఒక వ్యతిరేకత
ఉండుట అవసరమాయెను, జీవ వృక్షమునకు
వ్యతిరేకముగా నిషేధించబడిన ఫలము కూడా
ఒకటి మధురముగాను మరియు రెండవది
చేదుగాను.
16 అందువలన, ప్రభువైన దేవుడు నరునికి,
అతడు తనను తాను నిర్వహించుకొనుటకు
ఇచ్చెను, ఇప్పుడు నరుడు ఒక దాని చేత లేక
రెండవ దాని చేత ఆకర్షింపబడితే తప్ప అతడు
తనను తాను నిర్వహించుకొనలేడు.
17 మరియు లీహై యను నేను, నేను చదివిన
వాక్యములను బట్టి, దేవుని యొక్క ఒక దూత
వ్రాయబడిన దాని ప్రకారము పరలోకము నుండి
పడిపోయెనని గ్రహించుట అవసరము; అందు-
వలన దేవుని యెదుట చెడు అయిన దానిని
కోరియుండి అతడు అపవాది ఆయెను.
18 మరియు అతడు పరలోకము నుండి పడి-
పోయి మరియు శాశ్వతముగా దౌర్భాగ్యుడాయెను,
గనుక అతడు మానవజాతి యంతటి యొక్క
దైన్యమును కూడ కోరెను. అందువలన అతడు
హవ్వతో చెప్పెను, మరిముఖ్యముగా, అపవాది-
యైన ఆ పురాతన సర్పము కూడ, ఎవరైతే సమస్త
అబద్ధములకు తండ్రియై ఉన్నాడు. అందువలన
అతడు నిషేధింపబడిన ఫలమును తినుము
మరియు మీరు చనిపోరు కానీ, మీరు దేవుని వలే
మంచిని మరియు చెడును ఎరిగి యుందురని
చెప్పెను:
19 మరియు ఆదాము మరియు హవ్వలు
నిషేధింపబడిన ఫలమును తినిన తరువాత, వారు

ఏదెను తోట నుండి బయటికి, భూమిని దున్నుటకు త్రోలి వేయబడిరి.

20 మరియు వారు పిల్లలను కనిరి. అంతేకాకుండా సమస్త భూమి యొక్క కుటుంబమును తెచ్చిరి.

21 మరియు నరుల యొక్క సంతానము యొక్క దినములు దేవుని యొక్క చిత్తమును బట్టి వారు శరీరమందున్నప్పుడు పశ్చాత్తాపపడునట్లు పొడిగించబడెను. అందువలన వారి స్థితి, ఒక పరీక్ష యొక్క స్థితి ఆయెను మరియు వారి సమయము ప్రభువైన దేవుడు మనుష్య-సంతానమునకిచ్చిన ఆజ్ఞలను బట్టి పొడిగించ-బడెను. ఏలయనగా ఆయన మనుష్యులందరూ పశ్చాత్తాపపడవలెనని ఆజ్ఞ ఇచ్చెను. ఏలయనగా ఆయన నరులందరికి వారు తమ తల్లిదండ్రుల యొక్క అతిక్రమమును బట్టి వారు తప్పిపోయిరని చూపించెను.

22 మరియు ఇప్పుడు, ఇదిగో ఆదాము అతిక్రమము చేయని యెడల, అతడు పతనమై-యుండే వాడు కాడు, కాని అతడు ఏదెను తోటలోనే నిలిచి యుండే వాడు. మరియు సృష్టించబడిన అన్ని వస్తువులు, అవి సృష్టించ-బడిన తరువాత ఏ స్థితిలో ఉన్నవో అదే స్థితిలో నిలిచి యుండేవి. మరియు అవి శాశ్వతముగా అట్లే నిలిచి యుండెడివి మరియు అంతము లేకుండ ఉండేవి.

23 మరియు వారు సంతానము లేక యుండెడి వారు; అందువలన ఆనందము లేక వారు అమాయకపు స్థితిలో ఉండేవారు, ఎందకనగా వారు దైన్యమునెరుగరు; మంచిని చేయరు, ఏలయనగా వారు పాపమునెరుగరు.

24 కానీ ఇదిగో, సకల కార్యములను ఎరిగిన ఆయన యొక్క వివేకమందు అన్ని వస్తువులు చేయబడినవి.

25 ఆదాము మనుష్యులుండునట్లు పతన-మాయెను. మరియు మనుష్యులు సంతోషమును కలిగి యుండునట్లు వారు ఉన్నారు.

26 మరియు మెస్సీయ ఆ కాలములో తాను మనుష్యుల యొక్క సంతానమును పతనము-నుండి విమోచించుటకు వచ్చును. మరియు దేవుడిచ్చిన ఆజ్ఞలను బట్టి ఆ గొప్ప మరియు అంత్యదినమున ధర్మశాస్త్రము యొక్క శిక్ష ద్వారా తప్ప, వారు పతనము నుండి విమోచింపబడిన కారణముగా వారు శాశ్వతముగా స్వతంత్రులై-యున్నారు, చెడు నుండి మంచిని ఎరిగి తమను తాము నిర్వహించుకొనుటకు మరియు వారిపై నిర్వహించబడుటకు కాదు.

27 అందువలన నరులు శరీరమును బట్టి స్వతంత్రులు. మరియు నరునికి ప్రయోజనకర-మైన అన్ని వస్తువులు వారికి ఇవ్వబడినవి. మరియు నరులందరి యొక్క గొప్ప మధ్యవర్తి ద్వారా స్వేచ్ఛను మరియు నిత్య జీవమును కోరు-కొనుటకు లేక అపవాది యొక్క చెర మరియు శక్తిని బట్టి, దాస్యమును మరియు మరణమును కోరుకొనుటకు వారు స్వతంత్రులై యున్నారు. ఏలయనగా అతడు నరులందరు అతని వలే దౌర్భాగ్యులుగా ఉండవలెనని కోరుచున్నాడు.

28 మరియు ఇప్పుడు నా కుమారులారా నేను మీరు గొప్ప మధ్యవర్తి వైపు చూడవలెనని, మరియు ఆయన గొప్ప ఆజ్ఞలను ఆలకించ-వలెనని మరియు ఆయన మాటలకు విశ్వాసముగా ఉండవలెనని, మరియు ఆయన పరిశుద్ధాత్మ యొక్క చిత్తానుసారము నిత్య జీవమును కోరు కొన-వలెనని నేను ఆశించుచున్నాను.

29 మరియు శరీరము యొక్క చిత్తానుసారము మరియు దాని యందున్న దుష్టత్వమును బట్టి శాశ్వత మరణమును కోరుకొనక, అది అపవాది యొక్క ఆత్మ శక్తితో బంధించి మిమ్ములను క్రిందికి నరకమునకు తెచ్చి అతడు తన స్వంత రాజ్యములో మీపై ఏలును.

30 నేను ఈ కొద్ది మాటలు మీ అందరితో, నా కుమారులారా, నా పరీక్షా సమయము యొక్క అంత్యదినములలో మాట్లాడితిని మరియు నేను ప్రవక్త యొక్క మాటలను బట్టి మంచి భాగమును కోరుకొంటిని మరియు నాకు మీ ఆత్మల యొక్క శాశ్వత సంక్షేమము తప్ప మరే లక్ష్యమూ లేదు ఆమేన్.

## అధ్యాయము 3

*యోసేపు ఐగుప్తులో దర్శనము నందు నీఫైయులను చూచెను—జోసఫ్ స్మిత్, కడవరి దినపు దీర్ఘదర్శిని గూర్చియు, ఇశ్రాయేలును విడిపించు, ఆ మోషే మరియు మోర్మన్ యొక్క గ్రంథము యొక్క రాకను*

*గూర్చి అతడు ప్రవచించెను. సుమారు క్రీ. పూ.*
*588—570. సం.*

మరియు ఇప్పుడు, నాకు చివరిగా జన్మించిన
జోసఫ్, నేను నీతో మాట్లాడుదును. నీవు నా
బాధల యొక్క అరణ్యములో జన్మించితివి. అంతే-
కాకుండా నా మిక్కిలి గొప్ప దుఃఖ దినములలో నీ
యొక్క తల్లి నిన్ను కనెను.
2 మరియు ప్రభువు, నీకు కూడా ఈ భూమిని
ప్రతిష్ఠించు గాక. ఏది అతి ప్రశస్థమైన భూమియో
అది నీ స్వాస్థ్యమునకు మరియు నీ సహోదరు-
లతో పాటు నీ సంతానము యొక్క స్వాస్థ్యము-
నకు, నీ శాశ్వత భద్రత కొరకు అదియు మీరు
ఇశ్రాయేలు యొక్క పరిశుద్ధుని యొక్క ఆజ్ఞలను
పాటించిన యెడలనే,
3 మరియు ఇప్పుడు, నాకు చివరిగా జన్మించిన
జోసఫ్, ఎవరిని నేను నా బాధల యొక్క అరణ్యము
నుండి బయటికి తెచ్చితినో, నిన్ను శాశ్వతముగా
ప్రభువు ఆశీర్వదించును గాక. ఏలయనగా, నీ
సంతానము పూర్తిగా నాశనము చేయబడదు.
4 ఏలయనగా ఇదిగో, నీవు నా కన్న సంతానము,
మరియు నేను ఐగుప్తులోనికి దాసునిగా కొని-
పోబడిన యోసేపు యొక్క సంతతి వాడను.
మరియు ఆయన యోసేపుతో చేసిన ప్రభువు
యొక్క నిబంధనలు గొప్పవి.
5 ఇప్పుడు యోసేపు నిజముగా మన దినమును
చూచెను. మరియు అతడు, ప్రభువు నుండి ఒక
వాగ్దానమును పొందెను; అతని కన్న సంతానము
నుండి ప్రభువైన దేవుడు ఇశ్రాయేలు వంశస్థులకు
ఒక నీతివంతమైన శేషమును పుట్టించెదనని,
మెస్సీయ కాదు గాని చీలిపోబోవు ఒక శేషము,
అయినప్పటికినీ ప్రభువు యొక్క నిబంధనల
యందు జ్ఞాపకము చేసుకొనబడుటకు, కడవరి
దినములలో మెస్సీయ వారికి ప్రత్యక్ష పరచబడ-
వలెనని, ఆత్మ యొక్క శక్తితో వారిని అంధకారము
నుండి వెలుగులోనికి తెచ్చుటకు, అంతేకాకుండా,
మరుగైన అంధకారము నుండి మరియు
దాస్యములో నుండి స్వేచ్ఛకు.
6 ఏలయనగా, యోసేపు నిజముగా ఇట్లనుచూ
సాక్ష్యమిచ్చెను: ప్రభువైన నా దేవుడు ఒక దీర్ఘ-
దర్శిని పుట్టించును, అతడు నా కన్న సంతానము-
నకు ఒక శ్రేష్ఠమైన దీర్ఘదర్శియై యుండును.
7 అవును, యోసేపు నిజముగా చెప్పెను: ప్రభువు
ఇట్లు నాతో చెప్పుచున్నాడు: నీ యొక్క కన్న
సంతానము నుండి ఒక శ్రేష్ఠమైన దీర్ఘదర్శిని నేను
పుట్టించెదను; మరియు అతడు నీ యొక్క కన్న
సంతానము మధ్య అధికముగా గౌరవించబడును.
మరియు అతనికి నేను అతడు నీ యొక్క కన్న
సంతానమైన, అతని సహోదరులకు, నీ పితరు-
లతో నేను చేసిన నిబంధనల యొక్క జ్ఞానము-
నకు వారిని తెచ్చునట్లు కూడా, గొప్ప విలువ గల
ఒక కార్యమును చేయవలెనని ఆజ్ఞాపించెదను.
8 మరియు నేను అతనికి ఆజ్ఞాపించు కార్యము
తప్ప మరే ఇతర కార్యము అతడు చేయకూడదని
నేను అతనికి ఒక ఆజ్ఞనిచ్చెదను. మరియు నేను
అతనిని నా కన్నుల యందు హెచ్చించెదను;
ఏలయనగా అతడు నా కార్యమును చేయును.
9 మరియు, ఓ ఇశ్రాయేలు వంశస్థులారా, నా జను-
లను విడిపించుటకు మీ కొరకు నేను
పుట్టించెదనని నేను చెప్పిన మోషేవలే కూడా
అతడు గొప్పగా ఉండును.
10 మరియు మోషేను నీ జనులను ఐగుప్తు
దేశము నుండి బయటికి విడిపించుటకు నేను
పుట్టించెదను.
11 కానీ ఒక దీర్ఘదర్శిని నీ కన్న సంతానము
నుండి నేను పుట్టించెదను; మరియు నీ కన్న
సంతానమునకు నా వాక్యమును తెచ్చుటకు
అతనికి నేను శక్తి నిచ్చెదను—మరియు నా
వాక్యమును ముందుకు తెచ్చుటయేకాక అదివరకే
వారి మధ్య ప్రకటించిన నా వాక్యమునకు వారిని
ఒప్పించుటకని ప్రభువు చెప్పుచున్నాడు.
12 అందువలన, నీ యొక్క కన్న సంతానము
వ్రాయును. మరియు యూదా యొక్క కన్న
సంతానము వ్రాయును. మరియు నీ కన్న
సంతానముచే వ్రాయబడునది మరియు యూదా
యొక్క కన్న సంతానముచే వ్రాయబడునది కూడ,
కలిసి తప్పుడు బోధనలను బంగ పరుచునట్లు
ఎదుగును మరియు వివాదములను అంతము
చేయుటకు మరియు నీ కన్న సంతానము మధ్య
సమాధానమును స్థాపించుటకు మరియు కడవరి
దినములలో వారి పితరుల యొక్క జ్ఞానమునకు
తెచ్చుటకు మరియు నా నిబంధనల యొక్క
జ్ఞానమునకు కూడ అని ప్రభువు సెలవిచ్చు-
చున్నాడు.

13 మరియు ఓ ఇశ్రాయేలు వంశస్థులారా మిమ్ము పునఃస్థాపించుటకు నా జనులందరి మధ్య నా కార్యము ప్రారంభమగు ఆ దినమున బలహీనతలో నుండి అతడు బలపరచబడునని ప్రభువు చెప్పుచున్నాడు.

14 మరియు యోసేపు ఈ విధముగా చెప్పుచూ ప్రవచించెను: ఇదిగో ఆ దీర్ఘదర్శిని ప్రభువు ఆశీర్వదించును: మరియు అతనిని నాశనము చేయుటకు ప్రయత్నించు వారు బంగ పరచబడుదురు; ఏలయనగా, నా కన్న సంతానము కొరకు ప్రభువు నుండి నేను పొందిన ఈ వాగ్దానము నెరవేరును, ఇదిగో, ఈ వాగ్దానము యొక్క నెరవేరుటను గూర్చి నేను నమ్మకముగా యున్నాను.

15 మరియు అతని పేరు నా పేరుననుసరించి పిలువబడును, మరియు అది అతని తండ్రి యొక్క పేరుననుసరించి ఉండును. మరియు అతడు నా వలే ఉండును; ఏలయనగా ప్రభువు యొక్క శక్తి ద్వారా, ప్రభువు అతని హస్తము ద్వారా తెచ్చు కార్యము నా జనులను రక్షణకు తెచ్చును.

16 అవును, ఈ విధముగా యోసేపు ప్రవచించియున్నాడు: మోషేను గూర్చిన వాగ్దానమును గూర్చి నేనెంత నమ్మకముగా యున్నానో అంతగా నేను ఈ విషయమును గూర్చి నమ్మకముగా ఉన్నాను. ఏలయనగా, నేను నీ సంతానమును శాశ్వతముగా కాపాడెదనని ప్రభువు నాతో చెప్పియున్నాడు.

17 మరియు ప్రభువు చెప్పియుండెను: నేను ఒక మోషేను పుట్టించెదను, మరియు నేను అతనికొక దండములో శక్తి నిచ్చెదను; మరియు నేనతనికి వ్రాతలో తీర్పులనిచ్చెదను. అయినను అతడు అధికముగా మాట్లాడునట్లు నేను అతని నాలుకను వదులు చేయను, ఏలయనగా, నేను అతనిని మాట్లాడుట యందు శక్తిమంతుడను చేయను. కానీ, నా స్వంత చేతి యొక్క వ్రేలి ద్వారా నేను అతనికి నా ధర్మశాస్త్రమును వ్రాయుదును. మరియు నేను అతనికి బదులుగా మాట్లాడు వానినొకనిని చేయుదును.

18 మరియు ప్రభువు నాతో కూడ చెప్పెను: నేను నీ కన్న సంతానము కొరకు కూడా పుట్టించెదను; మరియు అతని కొరకు నేను బదులుగా మాట్లాడు వానినొకనిని చేయుదును. మరియు నేను, ఇదిగో నీ కన్న సంతానము యొక్క వ్రాతను, నీ కన్న సంతానము కొరకు అతడు వ్రాయునట్లు నేనతనికిచ్చెదను; మరియు నీ కన్న సంతానము యొక్క బదులుగా మాట్లాడు వాడు దానిని ప్రకటించును.

19 మరియు అతడు వ్రాయు వాక్యములు నా జ్ఞానములో నీ యొక్క కన్న సంతానమునకు వెళ్ళుటకు ప్రయోజనకరమైన వాక్యములు; మరియు అది నీ యొక్క కన్న సంతానమునకు ధూళిలో నుండి వారికి అరిచినట్లుండును; ఏలయనగా నేను వారి విశ్వాసమును ఎరుగుదును.

20 మరియు వారు ధూళి నుండి ప్రకటించెదరు; మరిముఖ్యముగా వారి సహోదరులకు పశ్చాత్తాపమును కూడా అనేక తరములు వారి నుండి గడచిపోయిన తరువాత కూడ; మరియు ఇది జరుగును, వారి వాక్యముల యొక్క సామాన్యతను బట్టి కూడ వారి అరుపు వెళ్ళును.

21 వారి విశ్వాసమును బట్టి వారి వాక్యములు నానోటి నుండి నీ కన్న సంతానమైన వారి సహోదరుల ముందుకు సాగిపోవును; మరియు నీ పితరులతో నేను చేసిన నా నిబంధనను జ్ఞాపకము చేసుకొనునట్లు వారి వాక్యముల యొక్క బలహీనతను వారి విశ్వాసమందు నేను బలపరచెదను.

22 మరియు ఇప్పుడు, ఇదిగో నా కుమారుడవైన జోసఫ్, ఈవిధముగా పురాతన కాలము యొక్క నాపితరుడు ప్రవచించెను.

23 అందువలన, ఈ నిబంధనను బట్టి నీవు ఆశీర్వదింపబడియున్నావు. ఏలయనగా, నీ సంతానము నాశనము చేయబడదు; ఏలయనగా, వారు ఆ గ్రంథము యొక్క వాక్యములను ఆలకించెదరు.

24 మరియు వారి మధ్య బలముగల వాడొకడు పుట్టును అతడు బహుమేలు చేయును, వాక్యమందును మరియు క్రియయందును రెంటిలో దేవుని యొక్క హస్తములలో సాధనమై, అధిక విశ్వాసముతో గొప్ప అద్భుతములు చేయుటకు మరియు దేవుని యొక్క దృష్టి యందు గొప్పదైన కార్యమును చేయుటకు, ఇశ్రాయేలు వంశస్థులకు మరియు నీ సహోదరుల యొక్క సంతానమునకు అధిక పునఃస్థాపన జరిగించుటకు.

25 మరియు ఇప్పుడు, జోసఫ్, నీవు ఆశీర్వదింపబడి యున్నావు. ఇదిగో నీవు చిన్నవాడవు. అందువలన, నీ సహోదరుడైన నీఫై యొక్క మాటలను

ఆలకించుము మరియు నేను చెప్పిన మాటల ప్రకారము కూడ నీకు జరుగును. మరణించుచున్న నీ తండ్రి యొక్క మాటలను జ్ఞాపకముంచు-కొనుము. ఆమేన్.

## అధ్యాయము 4

*లీహై తన సంతతి వారికి హితబోధ చేయును మరియు ఆశీర్వదించును—అతడు మరణించును మరియు సమాధి చేయబడును—నీఫై దేవుని యొక్క మంచితనము నందు ఆనందించును—నీఫై తన నమ్మకమును ప్రభువు నందు శాశ్వతముగా ఉంచును. సుమారు క్రీ. పూ. 588–570. సం.*

మరియు ఇప్పుడు, నీఫైయను నేను, నా తండ్రి ఐగుప్తులోనికి కొనిపోబడిన, యోసేపును గూర్చి, పలికియున్న ప్రవచనములను గూర్చి మాట్లాడుదును.
2 ఏలయనగా ఇదిగో, అతడు నిజముగా తన సంతానమంతటిని గూర్చి ప్రవచించెను. మరియు అతడు వ్రాసిన ప్రవచనముల కంటే గొప్పవి అధికముగా లేవు; మరియు అతడు మమ్ములను, మరియు మా భవిష్యతరములను గూర్చి ప్రవచించెను మరియు అవి కంచు యొక్క పలకలపైన వ్రాయబడెను.
3 ఇప్పుడు, నా తండ్రి యోసేపు యొక్క ప్రవచనములను గూర్చి మాట్లాడుట ముగించిన తరువాత, అతడు లేమన్ యొక్క పిల్లలను పిలిచెను, అతని కుమారులను, మరియు అతని కుమార్తెలను, మరియు వారితో చెప్పెను: ఇదిగో, నా ప్రథమ సంతానము యొక్క కుమారులు మరియు కుమార్తెలైన, నా కుమారులారా మరియు నా కుమార్తెలారా, మీరు నా మాటలకు చెవి యొగ్గ-వలెనని నేను కోరుచున్నాను.
4 ఏలయనగా, ప్రభువైన దేవుడు ఇలా చెప్పి-యున్నాడు: నా ఆజ్ఞలను మీరు పాటించినంత కాలము మీరు ఈ భూమి యందు వర్ధిల్లుదురు; మరియు మీరు నా ఆజ్ఞలను పాటించనంత వరకు మీరు నా సన్నిధి నుండి కొట్టివేయబడుదురు.
5 కానీ ఇదిగో, నా కుమారులారా మరియు నా కుమార్తెలారా, నేను మీపై ఒక దీవెననుంచ కుండ నా సమాధిలోనికి దిగి వెళ్ళలేను; ఏలయనగా ఇదిగో, మీరు వెళ్ళవలసిన మార్గములో మీరు పెంచబడిన యెడల, మీరు దాని నుండి తొలగరని నేనెరుగుదును.
6 ఇప్పుడు, మీరు శపించబడిన యెడల, ఇదిగో నేను మీపై నా దీవెననుంచుచున్నాను, ఆ శాపము మీ నుండి తీసివేయబడి మరియు మీ తల్లిదండ్రుల తలల పైన అది మోపబడును.
7 అందువలన, నా దీవెనను బట్టి ప్రభువైన దేవుడు మిమ్ములను నాశనముకానియ్యడు; అందు-వలన, ఆయన మీకు మరియు మీ సంతానము-నకు శాశ్వతముగా కనికరముగా నుండును.
8 మరియు ఇది జరిగెను, నా తండ్రి లేమన్ యొక్క కుమారులు మరియు కుమార్తెలతో మాటలాడుట ముగించిన తరువాత అతడు లెముయెల్ యొక్క కుమారులు మరియు కుమార్తెలు తన ముందుకు తీసికొని రాబడునట్లు చేసెను.
9 మరియు అతడు వారితో ఇట్లనుచూ మాట్లాడెను: ఇదిగో, నా రెండవ కుమారుని యొక్క కుమారులు మరియు కుమార్తెలైన, నా కుమారులారా మరియు నా కుమార్తెలారా, ఇదిగో లేమన్ యొక్క కుమారులు మరియు కుమార్తెలకు నేను ఇచ్చిన దీవెననే, నేను మీకు ఇచ్చుచున్నాను. అందు-వలన, మీరు పూర్తిగా నాశనము చేయబడరు, కానీ చివరికి మీ సంతానము ఆశీర్వదింప బడును.
10 మరియు ఇది జరిగెను, నా తండ్రి వారితో మాట్లాడుట ముగించినప్పుడు, ఇదిగో అతడు ఇష్మాయెల్ యొక్క కుమారులతో, అంతేకాకుండా, అతని సమస్త పరివారముతో కూడ మాట్లాడెను.
11 మరియు అతడు వారితో మాట్లాడుట ముగించిన తరువాత అతడు శామ్‌తో ఇట్లనుచూ మాట్లాడెను: నీవు మరియు నీ సంతానము ఆశీర్వదింపబడి యున్నారు: ఏలయనగా, నీవు నీ సహోదరుడైన నీఫై వలే దేశమును వారసత్వముగా పొందుదువు. మరియు నీ సంతానము అతని సంతానముతో లెక్కించబడును; మరియు నీవు నీ సహోదరుని వలే కూడ ఉందువు మరియు నీ సంతానము అతని సంతానమువలే ఉండును; మరియు నీవు నీ దినములన్నిటిలో ఆశీర్వదింప-బడుదువు.
12 మరియు ఇది జరిగెను, నా తండ్రి లీహై తన హృదయ భావనలను బట్టి మరియు అతని

యందున్న ప్రభువు యొక్క ఆత్మను బట్టి తన ఇంటి వారందరితో మాట్లాడిన తరువాత అతడు వృద్ధుడాయెను. మరియు ఇది జరిగెను, అతడు మరణించెను మరియు సమాధి చేయబడెను.

13 మరియు ఇది జరిగెను, అతని మరణము తర్వాత అధిక దినములు కాకముందే లేమన్ మరియు లెముయెల్ మరియు ఇష్మాయెల్ యొక్క కుమారులు ప్రభువు యొక్క మందలింపులను బట్టి నాతో కోపముగా ఉండిరి.

14 ఏలయనగా, నీఫైయను నేను, ఆయన మాట ప్రకారము వారితో మాట్లాడుటకు బలవంత-పరచబడితిని. ఏలయనగా, వారితో నేను అనేక వాక్యములు పలికియుంటిని మరియు నా తండ్రి కూడ తన మరణమునకు ముందు; ఆ మాటలలో అనేకమైనవి నా ఇతర పలకలపై వ్రాయబడినవి. ఏలయనగా, అధిక చరిత్ర భాగము నా ఇతర పలకలపై వ్రాయబడినది.

15 మరియు వీటి పైన నేను నా ఆత్మ యొక్క విషయములను వ్రాయుదును మరియు కంచు యొక్క పలకలపై చెక్కబడియున్న లేఖనములు అనేకములను వ్రాయుదును. ఏలయనగా, నా ఆత్మ లేఖనముల యందు ఆనందించును మరియు నా హృదయము వాటిని ధ్యానించును మరియు నా సంతానము యొక్క జ్ఞానము మరియు లాభము కొరకు వాటిని వ్రాయుదును.

16 ఇదిగో, నా ఆత్మ ప్రభువు యొక్క క్రియల యందు ఆనందించును. మరియు నా హృదయము నేను చూచి మరియు వినియున్న దర్శనములపై నిరంతరము ధ్యానించును.

17 అయినప్పటికినీ ఆయన గొప్ప మరియు అద్భుత కార్యములను నాకు చూపుటలో, ప్రభువు యొక్క గొప్ప మంచితనమున్నప్పటికినీ నా హృదయము అరుచుచున్నది: ఓ నేనెట్టి దురదృష్ట-వంతుడనైన మనుష్యుడను! అవును, నా శరీరమును బట్టి నా హృదయము దుఃఖించు-చున్నది, నా పాపములను బట్టి నా ఆత్మ బాధపడు-చున్నది.

18 నన్ను అతి సులువుగా వేధించు శోధనలు మరియు పాపములతో నేను చుట్టబడి యున్నాను.

19 మరియు నేను ఆనందించ గోరినప్పుడు, నాహృదయము నా పాపములను బట్టి మూలుగు-చున్నది. అయినప్పటికినీ, నేను ఎవరి యందు నమ్మికయుంచి యున్నానో నేను ఎరుగుదును.

20 నా దేవుడు నాకు సహాయమై యుండెను; ఆయన అరణ్యములో నా బాధలలో నన్ను నడిపించెను; మరియు ఆయన నన్ను జలముల యొక్క గొప్ప అగాథముల పైన కాపాడెను.

21 ఆయన నన్ను తన ప్రేమతో నా శరీరమును హరించునంతగా నింపివేసెను.

22 ఆయన నా శత్రువులను నా యెదుట వారు వణకునట్లు చేయునంతగా బంగపరచెను.

23 ఇదిగో, ఆయన నా మొరను పగటి యందు ఆలకించెను మరియు ఆయన నాకు రాత్రి సమయమున దర్శనముల ద్వారా జ్ఞానము నిచ్చెను.

24 మరియు పగటి యందు నేను ఆయన ముందు బలమైన ప్రార్థనలో ధైర్యము పొందితిని. అవును, నా స్వరమును నేను ఎత్తునకు పంపితిని; మరియు దేవదూతలు క్రిందికి వచ్చి మరియు నాకు పరిచర్య చేసిరి.

25 మరియు ఆయన ఆత్మ యొక్క రెక్కల పైన నా శరీరము మిక్కిలి ఎత్తైన పర్వతముల పైకి కొని-పోబడెను. మరియు నా కన్నులు గొప్ప దృశ్యము-లను చూచెను, అంతేకాకుండా మనుష్యునికి చాల గొప్పవైనవి. అందువలన, నేను వాటిని వ్రాయ-కూడదని నేను ఆజ్ఞాపించబడితిని.

26 ఓ అప్పుడు, నేను అంత గొప్ప దృశ్యము-లను చూచియున్న యెడల, ప్రభువు మనుష్యుల సంతానము యెడల, ఆయన యొక్క తగ్గింపులో మనుష్యులను అంత గొప్ప కనికరముతో దర్శించిన యెడల, నా బాధలను బట్టి ఎందుకు నా హృదయము రోదించవలెను మరియు నా ఆత్మ దుఃఖపు లోయలో జాగు చేయవలెను మరియు నా శరీరము కృశించవలెను మరియు నా బలము క్షీణించవలెను?

27 మరియు నా శరీరమును బట్టి నేనెందుకు పాపమునకు లోబడవలెను? అవును, నా శాంతిని నాశనము చేసి, నా ఆత్మను బాధ పెట్టుటకు నా హృదయములో అపవాది చోటు కలిగి-యుండునట్లు, నేనెందుకు శోధనలకు లోబడ-వలెను? నేనెందుకు నా శత్రువును బట్టి కోపముగా ఉన్నాను.

28 నా అంతరంగమా మేలుకొనుము! ఎంత మాత్రము పాపములో కృంగకుము. ఓ నా హృదయమా ఆనందించుము మరియు నా ఆత్మ యొక్క శతృవునకు మరెన్నడు స్థానము నియ్యకుము.
29 నా శతృవులను బట్టి తిరిగి కోపముతో ఉండకుము. నా బాధలను బట్టి నా శక్తిని క్షీణింప జేయకుము.
30 ఓ నా హృదయమా ఆనందించుము మరియు ప్రభువునకు మొర పెట్టుము మరియు ప్రకటించుము: ఓ ప్రభువా, నేను నిన్ను నిత్యము స్తుతించెదను. అవును, నా దేవా మరియు నా రక్షణ శైలమా నా అంతరంగము నీ యందు ఆనందించును.
31 ఓ ప్రభువా, నీవు నా ఆత్మను విమోచించవా? నీవు నా శతృవుల యొక్క హస్తములలో నుండి నన్ను విడిపించవా? పాపము యొక్క దృశ్యము-నకు నేను వణకునట్లు నీవు నన్ను చేయవా?
32 నరకపు ద్వారములు నా యెదుట నిరంతరము మూసియుండును గాక, ఎందుకనగా నా హృదయము విరిగెను మరియు నా ఆత్మ నలిగినది! ఓ ప్రభువా నేను సమమైన దారి యందు ఖచ్ఛితముగా ఉండునట్లు, పల్లమైన లోయ యొక్క మార్గమందు నేను నడచునట్లు, నీ నీతి ద్వారములను నా యెదుట మూయకుము.
33 ఓ ప్రభువా నన్ను, నీ నీతి యొక్క వస్త్రములో నీవు చుట్టవా! ఓ ప్రభువా నా శతృవుల యెదుట నుండి, నేను తప్పించుకొనుటకు ఒక మార్గమును నీవు చేయవా! నీవు నా మార్గమును నా యెదుట తిన్నగా చేయవా! నీవు నా మార్గమందు అవరోధం ఉంచకుండ—కానీ నా యెదుట నా మార్గమును నీవు సరాళము చేయుము మరియు నా మార్గమును అడ్డగించక నా శతృవుల మార్గములను చేయుము.
34 ఓ ప్రభువా! నేను నీ యందు నమ్మిక ఉంచి-యున్నాను మరియు నేను శాశ్వతముగా నీ యందు నమ్మిక యుంచెదను; శరీరబాహువందు నేను నమ్మికయుంచను. ఏలయనగా, శరీర-బాహువందు నమ్మికయుంచు వాడు, శాపగ్రస్థుడని నేనెరుగుదును. అవును మనుష్యుని యందు నమ్మికయుంచు వాడు లేక శరీరమును తన బాహువుగా చేసుకొనువాడు శాపగ్రస్థుడు.
35 అవును, అడుగు వానికి దేవుడు ధారాళముగా ఇచ్చునని నేనెరుగుదును. అవును, నా దేవుడు నాకు తప్పు కాని దానిని నేను అడిగిన యెడల ఇచ్చును. కాబట్టి, నేను నా స్వరమును నీకెత్తెదను. అవును నేను నీకు మొర పెట్టెదను, నా దేవా నా నీతి యొక్క శైలమా. ఇదిగో నా శైలమా మరియు నా శాశ్వతుడవైన దేవా, నా స్వరము నీ యొద్దకు నిత్యము ఆరోహణమవును. ఆమేన్.

## అధ్యాయము 5

*నీఫైయులు, లేమనీయుల నుండి తమను వేరు పరచుకొందురు, మోషే యొక్క ధర్మశాస్త్రమును పాటించుదురు, మరియు ఒక ఆలయమును కట్టుదురు — వారి అవిశ్వాసమును బట్టి లేమనీయులు ప్రభువు యొక్క సన్నిధి నుండి కొట్టివేయబడి, శపించబడి మరియు నీఫైయులకు ఒక కొరడా అగుదురు. సుమారు క్రీ. పూ. 588—559. సం.*

ఇదిగో, ఇది జరిగెను, నీఫైయను నేను, ప్రభువైన నా దేవునికి నా సహోదరుల యొక్క కోపమును బట్టి, ఎంతో మొర పెట్టితిని.
2 అయితే ఇదిగో, నాకు వ్యతిరేకముగా వారి కోపము అధికమాయెను, అది వారు నా ప్రాణమును తీసివేయ ప్రయత్నించునంతగా ఆయెను.
3 అవును, వారు నాకు వ్యతిరేకముగా ఇట్లనుచూ సణిగిరి: మన తమ్ముడు మనపై పరిపాలన చేయ-వలెనని తలంచుచున్నాడు; మరియు మనము అతనిని బట్టి చాల శ్రమ పొందియున్నాము. అందువలన, ఇప్పుడు మనము, అతని మాటల వలన అధిక బాధను పొందకుండునట్లు, మనము అతనిని సంహరించుదము. ఏలయనగా ఇదిగో, అతనిని మన అధిపతిగా మనము ఉండనియ్యము. ఏలయనగా, ఈ జనులపై పరిపాలన చేయుట అన్నలమైన మనకు చెందును.
4 ఇప్పుడు, నేను ఈ పలకలపైన వారు నాకు వ్యతిరేకముగా సణిగిన మాటలన్నియు వ్రాయుట లేదు; కానీ వారు నా ప్రాణమును తేసివేయ ప్రయత్నించిరని వ్రాయుట చాలును.
5 మరియు ఇది జరిగెను, నీఫైయను నేను,

మరియు నాతో వెళ్ళదలచిన వారందరితో, వారి నుండి తరలిపోయి మరియు అరణ్యములోనికి పారిపోవలెనని, ప్రభువు నన్ను హెచ్చరించెను.

6 అందువలన, ఇదిజరిగెను, నీఫైయను నేను, నా కుటుంబమును తీసుకొని మరియు జోరమ్ మరియు అతని కుటుంబము కూడ మరియు నా అన్న శామ్ మరియు అతని కుటుంబము, మరియు నా తమ్ముళైన జేకబ్ మరియు జోసఫ్ మరియు నా సహోదరిణులు కూడ మరియు నాతో వెళ్ళు వారందరిని మరియు నాతో వెళ్ళు వారందరు దేవుని యొక్క హెచ్చరికలు మరియు ప్రకటనల యందు విశ్వసించిన వారు; అందువలన, వారు నా మాట-లను ఆలకించిరి.

7 మరియు మేము, మా గుడారములను తీసుకొని మరియు మాకు సాధ్యమైన వస్తువులన్నియు తీసుకొని మరియు అరణ్యములో అనేక దినముల పాటు, మేము ప్రయాణము చేసితిమి మరియు అనేక దినముల పాటు మేము ప్రయాణము చేసిన తరువాత మేము మా గుడారములను వేసు-కొంటిమి.

8 మరియు ఆ స్థలమును నీఫై అని పిలువ-వలెనని, నా జనులు కోరిరి; అందువలన, మేము దానిని నీఫై యని పిలిచితిమి.

9 మరియు నాతో ఉన్నవారందరును తమను నీఫై యొక్క జనులని పిలుచుకొనవలెనని వారు నిశ్చయించుకొనిరి.

10 మరియు మేము ప్రభువు యొక్క తీర్పులను మరియు కట్టడలను మరియు ఆజ్ఞలను, మోషే యొక్క ధర్మశాస్త్రముననుసరించి పాటించుటను ఆచరించితిమి.

11 మరియు ప్రభువు మాతో ఉండెను. మరియు మేము అత్యధికముగా వర్ధిల్లితిమి. ఏలయనగా, మేము విత్తనములు విత్తి మరియు తిరిగి సమృద్ధిగా పంట కోసితిమి; మరియు మేము మందలను మరియు గుంపులను మరియు అన్ని రకముల జంతువులను పెంచుట ప్రారంభించితిమి.

12 మరియు నీఫైయను నేను కంచు యొక్క పలకలపై చెక్కబడి యున్న వృత్తాంతములను మరియు వ్రాయబడిన దానిని బట్టి, నా తండ్రి కొరకు ప్రభువు యొక్క హస్తము ద్వారా సిద్ధపరచ-బడిన గోళము లేక దిక్సూచిని కూడ తెచ్చితిని.

13 మరియు ఇది జరిగెను, మేము అత్యధికముగా వర్ధిల్లుట మరియు ఆ దేశములో విస్తరించుట మొదలు పెట్టితిమి.

14 మరియు నీఫైయను నేను, లేబన్ యొక్క ఖడ్గమును తీసుకొని మరియు దాని మాదిరి ప్రకారము అనేక ఖడ్గములను చేసితిని; లేని యెడల ఇప్పుడు లేమనీయులని పిలువబడిన జనులు మాపై వచ్చి మరియు మమ్ములను నాశనము చేయుదురని, ఏలయనగా నా యెడల, మరియు నా సంతానము మరియు నా జనులని పిలువబడిన వారి యెడల, వారి ద్వేషమును నేనెరుగుదును.

15 మరియు నేను నా జనులకు, భవనములను నిర్మించుట నేర్పితిని మరియు సకల విధముల చెక్క యొక్క పనిచేయుటకు మరియు ఇనుము యొక్క మరియు రాగి యొక్క మరియు కంచు యొక్క మరియు ఉక్కు యొక్క, మరియు బంగారము యొక్క మరియు వెండి యొక్క మరియు ప్రశస్థమైన లోహములు ఏవైతే గొప్ప సమృద్ధిగానుండినవో.

16 మరియు నీఫైయను నేను, ఒక ఆలయమును నిర్మించితిని. మరియు దానిని సొలోమోను యొక్క ఆలయము యొక్క మాదిరిని నిర్మించితిని; కానీ, అది అన్ని ఎక్కువ ప్రశస్థమైన వస్తువులతో నిర్మించలేదు. ఏలయనగా, అవి ఆ దేశములో దొరకలేదు. అందువలన, అది సొలోమోను యొక్క ఆలయము వలే నిర్మించబడలేక పోయెను. అయితే దాని నిర్మాణ విధానము సొలోమోను యొక్క ఆలయము వలే ఉండెను. మరియు దాని పనితనము అత్యధికముగా మేలిరకమైయుండెను.

17 మరియు ఇది జరిగెను, నీఫైయను నేను, నా జనులు పరిశ్రమించు వారుగాను, తమ చేతులతో పనిచేయు వారుగాను చేసితిని.

18 మరియు ఇది జరిగెను, నేను వారికి రాజుగా ఉండ వలెనని వారు కోరిరి. కానీ, నీఫైయను నేను, వారు రాజును కలిగియుండ కూడదని నేను కోరితిని. అయినప్పటికనీ నేను వారి కొరకు నా శక్తి యందున్నదంతయూ చేసితిని.

19 మరియు ఇదిగో, నేను వారి అధిపతిగాను మరియు వారి ఉపదేశకునిగాను ఉండవలెనని, వారిని గూర్చి ఆయన పలికిన, ప్రభువు యొక్క వాక్యములు నా సహోదరులకు నెరవేరెను. ఇప్పుడు, వారు నా ప్రాణము తీసివేయ ప్రయత్నించువరకు, ప్రభువు యొక్క ఆజ్ఞల-

ననుసరించి, నేను వారి అధిపతిగాను మరియు వారి బోధకునిగాను ఉంటిని.

20 ఇప్పుడు, ఆయన ఇట్లని వారితో పలికిన ప్రభువు యొక్క వాక్యము నెరవేరెను అందువలన, వారు నీ మాటలు ఆలకించని కారణముగా వారు ప్రభువు యొక్క సన్నిధి నుండి కొట్టివేయబడుదురు. మరియు ఇదిగో, వారు ఆయన సన్నిధి నుండి కొట్టివేయబడిరి.

21 మరియు ఆయన వారిపై శాపము వచ్చునట్లు చేసెను. అంతేకాకుండా, వారి యొక్క కౄరతను బట్టి ఒక బాధాకరమైన శాపము కూడా. ఏలయనగా ఇదిగో, వారు తమ హృదయములను ఆయనకు వ్యతిరేకముగా కఠినపరచుకొనిరి, వారు ఒక చెకుముకి రాయి వలే అయిరి, ఇప్పుడు వారు తెల్లగాను మరియు అత్యధిక సుందరముగాను మరియు ఆనందకరమైన వారుగా ఉండి, వారు నా జనులకు ఆకర్షణకరము కాకుండునట్లు, ప్రభువైన దేవుడు వారిపైకి నల్లని చర్మము వచ్చునట్లు చేసెను.

22 మరియు ప్రభువైన దేవుడు ఈ విధముగా చెప్పుచున్నాడు: వారు తమ పాపముల విషయమై పశ్చాత్తాపపడితేనే తప్ప వారు నీ జనులకు అసహ్యకరముగా ఉండునట్లు నేను చేసెదను.

23 మరియు వారి సంతానముతో కలియు వాని సంతానము శపించబడును. ఏలయనగా, వారు అదే శాపముతో శపించబడుదురు. మరియు ప్రభువు దానిని పలికెను మరియు అది జరిగెను.

24 మరియు వారిపైనున్న వారి శాపమును బట్టి వారు కీడు మరియు కుయుక్తితో నిండిన ఒక సోమరి జనులైరి; మరియు వారు అరణ్యములో ఇతర జంతువులను చంపి తినే మృగముల కొరకు వెదకిరి.

25 మరియు ప్రభువైన దేవుడు నాతో చెప్పెను: వారు నీ సంతానమునకు నా యొక్క జ్ఞాపకములో పురిగొల్పు ఒక కొరడా వలే నుందురు, మరియు వారు నన్ను జ్ఞాపకము చేసుకొనక మరియు నా మాటలు ఆలకించని యెడల, వారు నాశనమగునట్లు వారిని బాధించుదురు.

26 మరియు ఇది జరిగెను, నీఫైయను నేను, జేకబ్‌ను మరియు జోసఫ్‌ను నా జనుల యొక్క దేశములో వారు యాజకులు మరియు బోధకులుగా ఉండునట్లు ప్రతిష్ఠించితిని.

27 మరియు ఇది జరిగెను, మేము సంతోషకరమైన విధముగా జీవించితిమి.

28 మరియు యెరూషలేమును మేము వదలిన సమయము నుండి ముప్పది సంవత్సరములు గడచిపోయెను.

29 మరియు నీఫైయను నేను, నేను చేసిన నా పలకలపైన ఇంత వరకు నా జనుల యొక్క వృత్తాంతములను వ్రాసితిని.

30 మరియు ఇది జరిగెను, ప్రభువైన దేవుడు నాతో చెప్పెను: ఇతర పలకలను చేయుము; మరియు నా దృష్టి యందు శ్రేష్ఠమైనవాటిని, నీ జనుల యొక్క ప్రయోజనము కొరకు, అనేక వాక్యములు వాటిపై నీవు చెక్కెదవు.

31 అందువలన, నీఫైయను నేను, ప్రభువు యొక్క ఆజ్ఞలకు విధేయుడనైయుండుటకు మరియు నేను ఈ వాక్యములు చెక్కబడియున్న ఈ పలకలను చేసితిని.

32 మరియు దేవునికి ప్రీతికరమైన దానిని నేను చెక్కితిని; మరియు నా జనులు దేవుని యొక్క విషయములతో సంతోషపడిన యెడల, వారు ఈ పలకలపైనున్న నా చెక్కడములతో సంతోషించెదరు.

33 మరియు నా జనులు, నా జనుల యొక్క చరిత్ర యొక్క ప్రత్యేక భాగమును ఆశించిన యెడల, వారు నా ఇతర పలకలను పరిశీలించవలెను.

34 మరియు నలుబది సంవత్సరములు గతించిపోయెనని నేను చెప్పుట చాలును మరియు మేము ఇప్పటికే మా సహోదరులతో యుద్ధములు మరియు వివాదములు కలిగి యుంటిమి.

## అధ్యాయము 6

*జేకబ్ యూదుల చరిత్రను తిరిగి చెప్పును: బబులోను చెర మరియు తిరిగి వచ్చుట; ఇశ్రాయేలు యొక్క పరిశుద్ధుని యొక్క పరిచర్య మరియు సిలువ వేయబడుట; అన్యుల నుండి పొందిన సహాయము; మరియు వారు మెస్సీయ యందు విశ్వాసముంచినప్పుడు యూదుల యొక్క కడవరి దినపు పునఃస్థాపన. సుమారు క్రీ. పూ. 559—545. సం.*

నీఫై సహోదరుడైన జేకబ్, నీఫై యొక్క జనులతో
అతడు పలికిన మాటలు:
2 ఇదిగో, నా ప్రియమైన సహోదరులారా, జేకబ్
అను నేను, దేవుని చేత పిలువబడిన వాడనై
మరియు ఆయన పరిశుద్ధ క్రమము ప్రకారము
నియమింపబడి మరియు మీరు రాజుగా
లేక రక్షకుడుగా చూచుచూన్న మరియు మీరు
మీ క్షేమము కొరకు ఆధారపడియున్న, నా
సహోదరుడైన నీఫై చేత ప్రతిష్ఠింపబడిన వాడనై,
ఇదిగో, నేను మీతో అత్యధికమైన అనేక
వాక్యములను మాట్లాడియున్నానని మీరెరుగుదురు.
3 అయినప్పటికినీ, నేను మీతో తిరిగి
మాట్లాడుదును; ఏలయనగా, నేను మీ ఆత్మల
యొక్క క్షేమమును ఆశించియున్నాను. అవును,
మీ కొరకు నా ఆసక్తి గొప్పది. మరియు అది
ఎల్లప్పుడు ఉండెనని మీకు మీరే ఎరుగుదురు.
ఏలయనగా, నేను సమస్త శ్రద్ధతో మీకు
ఉపదేశించితిని; మరియు నేను మీకు నా తండ్రి
యొక్క మాటలను బోధించితిని; మరియు నేను
లోకము యొక్క సృష్టి నుండి వ్రాయబడిన
విషయములను గూర్చి మీకు చెప్పియున్నాను.
4 మరియు ఇప్పుడు, ఇదిగో నేను మీతో ఉన్న
మరియు రాబోవు పరిణామములను గూర్చి
మాట్లాడుదును. అందువలన, నేను మీకు
యెషయా యొక్క మాటలు చదివెదను; మరియు
ఆ మాటలను నేను మీతో పలుకవలెనని నా
సహోదరుడు ఆశించెను మరియు మీ కొరకు,
మీరు నేర్చుకొని మరియు మీ దేవుని యొక్క
నామమును మహిమ పరచునట్లు మీతో
పలుకుదును.
5 మరియు ఇప్పుడు, నేను చదువు
వాక్యములు, అవి ఇశ్రాయేలు వంశస్థులందరిని
గూర్చి యెషయా పలికినవి; అందువలన, అవి
మీకు పోల్చబడవచ్చును; ఏలయనగా, మీరు
ఇశ్రాయేలు వంశస్థులు. మరియు యెషయా ద్వారా
పలుకబడిన వాక్యములు మీకు పోల్చబడినవి
అనేకమున్నవి ఎందుకనగా మీరు ఇశ్రాయేలు
వంశస్థులు.
6 మరియు ఇప్పుడు ఆ మాటలు ఇవే: ప్రభువైన
దేవుడు ఇట్లు సెలవిచ్చుచున్నాడు: ఇదిగో నేను నా
హస్తమును అన్యుల పైకి ఎత్తుదును మరియు
జనులపై నా ధ్వజమును నిలుపుదును; మరియు
వారు నీ కుమారులను తమ చేతులలో తెచ్చెదరు
మరియు నీ కుమార్తెలు వారి భుజములపై మోయ-
బడుదురు.
7 మరియు రాజులు; నీకు పెంపుడు తండ్రులు-
గాను మరియు వారి రాణులు నీకు సంరక్షణ చేయు
తల్లులై యుందురు. వారు తమ ముఖమును నేలకు
ఉంచి నీకు వంగి నమస్కరింతురు, మరియు నీ
పాదముల యొక్క ధూళిని నాకుదురు; మరియు
నేను ప్రభువునై యున్నానని నీవు తెలుసు-
కొందువు; ఏలయనగా, నా కొరకు కనిపెట్టువారు
సిగ్గుపడరు.
8 మరియు ఇప్పుడు, జేకబ్ అను నేను, ఈ
మాటలను గూర్చి కొంత మాట్లాడవలెనని కోరు-
చున్నాను. ఏలయనగా ఇదిగో, ప్రభువు నాకు
మనము వచ్చిన యెరూషలేము వద్దనున్న వారిని
వారు సంహరించబడి మరియు చెరగా కొని-
పోబడిరని చూపించెను.
9 అయినప్పటికినీ, వారు తిరిగి రావలెనని
ప్రభువు నాకు చూపెను; మరియు ప్రభువైన
దేవుడు, ఇశ్రాయేలు యొక్క పరిశుద్ధుడు, శరీరము
నందు తనను వారికి ప్రత్యక్షపరచుకొనవలెనని
కూడ ఆయన నాకు చూపెను; మరియు నాతో
మాట్లాడిన దేవదూత యొక్క మాటల ప్రకారము
అతడు తనను ప్రత్యక్షపరచుకొనిన తరువాత
వారు అతనిని కొరడాతో కొట్టి మరియు అతనిని
సిలువ వేయవలెను.
10 మరియు వారు ఇశ్రాయేలు యొక్క పరిశుద్ధునికి
వ్యతిరేకముగా తమ హృదయములను కఠిన-
పరచుకొని మరియు తమ మెడలను బిరుసు
చేసుకొనిన తరువాత, ఇదిగో ఇశ్రాయేలు యొక్క
పరిశుద్ధుని యొక్క తీర్పులు వారిపై వచ్చును;
మరియు వారు కొట్టబడి మరియు బాధించబడు
దినము వచ్చును.
11 ఇప్పుడు, వారు అటు-ఇటు తరుమబడిన
తరువాత, ఏలయనగా దేవదూత ఆ విధముగా
చెప్పుచున్నాడు, అనేకులు శరీరమందు బాధింప-
బడుదురు; మరియు విశ్వాసుల యొక్క ప్రార్థనల
మూలముగా నశింపబడనీయ్యరు; వారు చెదర-
గొట్టబడుదురు మరియు కొట్టబడుదురు మరియు
ద్వేషింపబడుదురు; అయినప్పటికినీ, ప్రభువు
వారికి కనికరముగా నుండును, వారు తమ
విమోచకుని యొక్క జ్ఞానమునకు వచ్చినప్పుడు,

వారు తిరిగి తమ స్వాస్థ్యమైన దేశములకు చేర్చ-
బడుదురు.

12 మరియు ప్రవక్త వ్రాసియున్న, ఆ అన్యులు
ధన్యులైయున్నారు: ఏలయనగా ఇదిగో, వారు
పశ్చాత్తాపము పొంది సీయోనుకు వ్యతిరేకముగా
పోరాడని యెడల, ఆ గొప్ప మరియు హేయమైన
సంఘమునకు తమను ఐక్యపరచుకొనని యెడల,
వారు రక్షింపబడుదురు. ఏలయనగా, ప్రభువైన
దేవుడు తన జనులకు ఆయన చేసిన ఆయన
నిబంధనలను నెరవేర్చును; మరియు ఈ కారణము
నిమిత్తము ప్రవక్త ఈ వాక్యములను వ్రాసి-
యుండెను.

13 ఇప్పుడు, సీయోనుకు మరియు ప్రభువు
యొక్క నిబంధన జనులకు వ్యతిరేకముగా
పోరాడువారు వారి పాదముల యొక్క ధూళిని
నాకుదురు; మరియు ప్రభువు యొక్క జనులు
సిగ్గుపడరు; ఏలయనగా, ఆయన కొరకు కనిపెట్టు
వారే ప్రభువు యొక్క జనులైయున్నారు;
ఏలయనగా, వారు మెస్సీయ యొక్క రాక కొరకు
ఇంకా కనిపెట్టుచున్నారు.

14 మరియు ఇదిగో, ప్రవక్త యొక్క మాటల
ప్రకారము, మెస్సీయ రెండవసారి వారిని తిరిగి
పొందుటకు తనను సిద్ధపరచుకొనును; అందు-
వలన, ఆయన తనను వారికి శక్తి మరియు గొప్ప
మహిమ యందు ప్రత్యక్షపరచుకొనును మరియు
వారు ఆయన యందు విశ్వాసముంచు దినము
వచ్చినపుడు, వారి శత్రువుల యొక్క నాశనమునకు
మరియు ఆయన యందు విశ్వాసముంచు వారి-
నెవ్వరిని ఆయన నాశనము చేయడు.

15 మరియు ఆయన యందు విశ్వాసముంచని
వారు నాశనము చేయబడుదురు అగ్ని చేత మరియు
తుఫాను రెండింటి చేత మరియు భూకంపము చేత
మరియు రక్తపాతము చేత మరియు తెగుళ్ళ చేత
మరియు కరవు చేతను నాశనము చేయబడుదురు
మరియు వారు ప్రభువే దేవుడని ఇశ్రాయేలు యొక్క
పరిశుద్ధుడని తెలుసుకొందురు.

16 ఏలయనగా, బలవంతుల నుండి ఎర తీసు-
కొనబడునా? లేక న్యాయమైన బందీ విడుదల
పొందునా?

17 కానీ, ప్రభువు ఇట్లు సెలవిచ్చుచున్నాడు?
బలవంతుని యొక్క బందీలు కూడ తీసుకొని
పోబడవచ్చును మరియు భయంకరుల యొక్క
ఎర విడుదల చేయబడవచ్చును; ఏలయనగా,
బలవంతుడైన దేవుడు తన నిబంధన జనులను
విడిపించును; ఏలయనగా, ప్రభువు ఇట్లు
సెలవిచ్చుచున్నాడు: నీతో యుద్ధము చేయు
వారితో నేను యుద్ధము చేసెదను—

18 మరియు నిన్ను బాధించు వారికి, వారి స్వంత
మాంసమునే నేను తినిపించెదను; మరియు వారు
తియ్యని ద్రాక్షారసము వలే తమ స్వంత రక్తముతో
మత్తులైయుందురు; మరియు సమస్త శరీరులు
ప్రభువైన నేను నీ రక్షకుడనని మరియు నీ
విమోచకుడననీ, యాకోబు యొక్క బలవంతుడ-
నని తెలుసుకొందురు.

## అధ్యాయము 7

*యెషయా, మెస్సీయాను గూర్చి చెప్పును—మెస్సీయ జ్ఞానుల యొక్క భాషను కలిగి-యుండును—ఆయన కొట్టు వారికి తన వీపు-నిచ్చును—ఆయన బంగపడడు—(యెషయా 50 తో పోల్చుము.) సుమారు క్రీ. పూ. 559—545. సం.*

అవును, ప్రభువు ఈలాగు సెలవిచ్చుచున్నాడు:
నేను నిన్ను విడచి పెట్టితినా, లేక నేను నిన్ను
శాశ్వతముగా వదలివేసితినా? ఏలయనగా ప్రభువు
ఈలాగున సెలవిచ్చుచున్నాడు: మీ తల్లిని
విడనాడిన పరిత్యాగ పత్రిక ఎక్కడనున్నది? నేను
నిన్ను ఎవని కొరకు విడచిపెట్టితిని లేక నా ఋణ-
దాతలలో ఎవనికి నేను నిన్ను అమ్మివేసితిని?
అవును, ఎవనికి నేను నిన్ను అమ్మివేసితిని?
ఇదిగో, మీ పాపముల కొరకు మిమ్మలను మీరు
అమ్మివేసుకొంటిరి మరియు మీ అతిక్రమముల
నిమిత్తము మీ తల్లి విడచిపెట్టబడినది.

2 ఇప్పుడు నేను వచ్చినప్పుడు, అక్కడ
మనుష్యుడెవడును లేడు; నేను పిలిచినప్పుడు,
అవును, అక్కడ సమాధాన మిచ్చువాడెవడును
లేడు; ఓ ఇశ్రాయేలు వంశస్థులారా, అది విమోచించ-
కుండునట్లు నా హస్తమంతయూ కురచ అయి-
పోయినదా లేక విడిపించుటకు నాకు శక్తి లేక
పోయెనా? ఇదిగో, నా గద్దింపు చేత నేను

సముద్రమును ఎండిపోజేయుదును; నేను వారి నదులను ఒక అరణ్యముగా జేయుదును; మరియు జలములు ఎండిపోయెను, కావున వారి చేపలు వాసనకొట్టును మరియు అవి దాహము చేత చచ్చును.

3 నేను పరలోకములను నలుపుతో ధరింపజేయుదును మరియు నేను వాటిని గోనెపట్టతో కప్పుదును.

4 ప్రభువైన దేవుడు నాకు జ్ఞానుల యొక్క భాషను ఇచ్చియున్నాడు, అది నేను తగిన కాలమందు మీతో మాట ఎట్లు పలుకవలెనో ఎరుగునట్లు, ఓ ఇశ్రాయేలు వంశస్థులారా మీరు అలసియున్నప్పుడు, ఆయన ప్రతి ఉదయము మేలుకొలుపును, జ్ఞానులవలే వినుటకు ఆయన నా చెవిని మేలుకొలుపును.

5 ప్రభువైన దేవుడు నా చెవిని తెరచెను మరియు నేను తిరుగుబాటు చేయలేదు లేక వెనుకకు తిరిగి పోలేదు.

6 కొట్టు వానికి నా వీపును మరియు వెంట్రుకలను పెరుకు వారికి నా చెంపలను అప్పగించితిని. నా ముఖమును అవమానము నుండి మరియు ఉమ్మివేయుటనుండి దాచుకొనలేదు.

7 ఏలయనగా, ప్రభువైన దేవుడు నాకు సహాయము చేయును, కాబట్టి నేను బంగపరచబడను. కాబట్టి, నేను నా ముఖమును ఒక చెకుముకి రాయి వలే చేసుకొనియున్నాను మరియు నేను సిగ్గు పడనని నేనెరుగుదును.

8 మరియు ప్రభువు ఆసన్నుడైయున్నాడు, మరియు ఆయన నన్ను నీతిమంతునిగా తీర్చును. నాతో ఎవడు పోరాడును? మనము కలసి నిలబడుదము. నా విరోధి ఎవడు? అతనిని నా దగ్గరకు రానిమ్ము మరియు నేను అతనిని నా నోటి యొక్క శక్తితో కొట్టుదును.

9 ఏలయనగా, ప్రభువైన దేవుడు నాకు సహాయము చేయును; మరియు నన్నెవరు నిందించెదరో వారందరు, ఇదిగో, వారందరు ఒక వస్త్రము వలే పాతగిలి పోవుదురు మరియు చిమ్మట వారిని తినివేయును.

10 మీ మధ్య ప్రభువునకు భయపడువాడు, ఆయన సేవకుని యొక్క స్వరమునకు లోబడువాడు, అంధకారములో నడుచుచూ మరియు వెలుగు లేని వాడు ఎవడు ఉన్నాడు?

11 ఇదిగో, అగ్నిని రాజేయు నిప్పురవ్వలతో మిమ్ములను చుట్టుకొను మీరందరూ, మీ అగ్నిలోను మరియు మీరు రాజేసిన నిప్పురవ్వల యొక్క వెలుగులోను నడువుడి. దీనిని మీరు నా చేతి నుండి పొందుదురు—మీరు వేదనలో క్రిందకొరుగుదురు.

## అధ్యాయము 8

*అంత్య దినములలో, ప్రభువు సీయోనును ఆదరించి మరియు ఇశ్రాయేలును చేరదీయును—విమోచింపబడిన వారు గొప్ప సంతోషము మధ్య సీయోనుకు వచ్చెదరు—యెషయా 51 మరియు 52:1–2 పోల్చుము. సుమారు క్రీ. పూ. 559–545. సం.*

నీతిని అనుసరించు వారైన మీరు నన్ను ఆలకించుడి. మీరు ఎచటి నుండి చెక్కబడియున్నారో ఆ బండ వైపు, మరియు మీరు ఎక్కడ నుండి త్రవ్వబడియున్నారో ఆ గోతి యొక్క కన్నము వైపు చూడుడి.

2 మీ తండ్రి అయిన, అబ్రాహాము వైపు మరియు మిమ్ములను కనిన శారా వైపు చూడుడి. ఏలయనగా, నేను అతనిని ఒంటరిగా పిలిచితిని మరియు అతని ఆశీర్వదించితిని.

3 ఏలయనగా, ప్రభువు సీయోనును ఆదరించును, ఆయన ఆమె యొక్క వ్యర్థ ప్రదేశములన్నటినీ ఆదరించును; మరియు అతడు ఆమె అరణ్యమును, ఏదెను వలే మరియు ఆమె ఎడారిని ప్రభువు యొక్క వనమువలే చేయును. ఆనందము మరియు సంతోషము, కృతజ్ఞతాస్తుతి మరియు మధురస్వరము అందు కనబడును.

4 నా జనులారా నన్ను ఆలకించుడి మరియు ఓ నా జనులారా నాకు చెవి యొగ్గుడి. ఏలయనగా, ఒక ఉపదేశము నా నుండి బయలుదేరినది మరియు నేను నా తీర్పును జనులకు ఒక వెలుగుగా నిలుచునట్లు చేయుదును.

5 నా నీతి సమీపముగా నున్నది. నా రక్షణ బయలుదేరినది మరియు నా బాహువు జనులకు తీర్పు తీర్చును. ద్వీపములు నా కొరకు కనిపెట్టును మరియు నా బాహువుపై వారు నమ్మిక యుంచుదురు.

6 మీరు మీ కన్నులు పరలోకముల పైకి ఎత్తుడి మరియు భూమిపై క్రింద చూడుడి. ఏలయనగా, పరలోకములు పొగవలే అదృశ్యమగును మరియు భూమి వస్త్రము వలే పాతగిలిపోవును; మరియు దాని యందు నివసించు వారు అదే విధముగా మరణింతురు. కానీ, నా రక్షణ శాశ్వతముగా-నుండును మరియు నా నీతి రద్దుచేయబడదు.

7 నన్ను ఆలకించుడి, నీతిని ఎరిగియున్న మీరు, ఎవరి హృదయములో నేను నా న్యాయమును వ్రాసియున్నానో ఆ జనులు, మీరు మనుష్యుల యొక్క నిందను గూర్చి భయపడకుడి లేక వారి దూషణలకు మీరు భయపడకుడి.

8 ఏలయనగా, చిమ్మట వారిని ఒక వస్త్రము వలే తినివేయును మరియు పురుగు వారిని ఉన్ని వలే తినును. అయితే నా నీతి శాశ్వతముగా మరియు నా రక్షణ తర-తరములకు ఉండును.

9 మేలుకొనుము, మేలుకొనుము! బలము ధరించుకొనుము; ఓ ప్రభువు యొక్క బాహువా, పురాతన దినములలో వలే మేలుకొనుము. రాహాబును త్రెంచి మరియు ఘటసర్పమును గాయపరచిన వాడవు నీవు కాదా?

10 సముద్రమును ఆ గొప్ప అగాథము యొక్క జలములను, ఎండిపోజేసిన వాడవు, సముద్రము యొక్క లోతులను విమోచింపబడిన వారు దాని పైన నడచి వెళ్ళునట్లు ఒక దారిగా చేసినవాడవు నీవు కాదా?

11 కాబట్టి, ప్రభువు చేత విమోచింపబడిన వారు తిరిగి వత్తురు మరియు పాడుచూ సీయోనుకు వచ్చెదరు; మరియు నిత్యానందము మరియు పరిశుద్ధత వారి తలలపై యుండును; మరియు వారు సంతోషమును మరియు ఆనందమును పొందుదురు. దుఃఖము మరియు సంతాపము పారి పోవును.

12 నేనే ఆయనను. అవును నిన్ను ఆదరించు వాడను నేనే. ఇదిగో గడ్డి వలే చేయబడు మనుష్యుని యొక్క కుమారునికి మరియు చని-పోవు మనుష్యునికి భయపడుటకు నీవెవడవు?

13 మరియు నీ యొక్క సృష్టికర్తను, ఆ పరలోకములను విశాలపరచిన మరియు భూమి యొక్క పునాదులు వేసిన, ప్రభువును మరచి-పోయినావు, మరియు అనుదినము నిరంతరము హింసించు వాని కోపమునకు, అతడు నాశనము చేయుటకు సిద్ధముగానున్నట్లు భయపడి-యున్నావు? మరియు నీ హింసకుని యొక్క కోపము ఎక్కడున్నది?

14 బందీ అయిన దేశభ్రష్టుడు, అతడు విడిపించబడునట్లు, ఆ గోతి యందు అతడు చావకుండునట్లు లేక అతడు తినుటకు రొట్టె ఉండునట్లును త్వరపడును.

15 కానీ, నేనే ప్రభువునైన నీ దేవుడను, నా కెరటములు ఘోషించెను, సైన్యముల కధిపతి నా పేరు.

16 మరియు నేను పరలోకములను నాటునట్లు-ను మరియు భూమి యొక్క పునాదులు వేయు-నట్లును, మరియు ఇదిగో, మీరు నా జనులని సీయోనుతో చెప్పునట్లు, నేను నా మాటలను నీ నోటిలో పెట్టియుంటిని మరియు నా చేతి నీడలో నిన్ను కప్పితిని.

17 మేలుకొనుము, మేలుకొనుము, లేచి నిలువ-బడుము, ప్రభువు యొక్క హస్తము నుండి ఆయన యొక్క ఉగ్రత యొక్క గిన్నె నుండి త్రాగియున్న, ఓ యెరూషలేమా—నీవు వణకుచూ గిన్నె నుండి, పిండి బయటికి తీయబడిన మడ్డిని త్రాగి-యున్నావు—

18 మరియు ఆమె కనిన కుమారులందరిలో ఆమెను నడిపించు వాడెవడును లేడు; లేక ఆమె పెంచిన కుమారులందరిలో ఆమెను చేతితో పట్టుకొను వాడెవడును లేడు.

19 ఈ ఇద్దరు కుమారులు నీయొద్దకు వచ్చి-యున్నారు, వీరు నీ కొరకు విచారపడెదరు—నీ నిర్జనత్వము మరియు నాశనము, మరియు కరవు మరియు ఖడ్గము—మరియు ఎవరి చేత నేను నిన్ను ఆదరించను?

20 ఈ ఇద్దరు తప్ప, నీ కుమారులు సొమ్మసిల్లిరి. వారు వీధులన్నిటి యొక్క ప్రారంభములలో పడి-యున్నారు; వలలోని అడవి దున్న వలే వారు ప్రభువు యొక్క ఉగ్రతతో, నీ దేవుని యొక్క గద్దింపుతో నిండియున్నారు.

21 కాబట్టి, బాధింపబడి మరియు మద్యముతో కాక, మరియు మత్తులైయున్న మీరు ఇది వినుడి.

22 నీ ప్రభువు ఈలాగు చెప్పుచున్నాడు, ప్రభువు మరియు నీ దేవుడు తన జనుల హేతువును వాదించును. ఇదిగో నేను, నీ చేతి నుండి వణకు గిన్నెను, నా ఉగ్రత యొక్క గిన్నె యొక్క మడ్డిని

తీసివేసియున్నాను. నీవు మరెన్నడు దానిని
మరల త్రాగవు.
23 కానీ, నేను నిన్ను బాధించువారి చేతులలో
దానిని పెట్టుదును, ఎవరైతే మేము పైనుండి
వెళ్ళునట్లు క్రిందికి వంగుమని నీ ఆత్మతో
చెప్పిరో—మరియు నీవు నీ శరీరమును నేల వలే
మరియు వీధి వలే పైనుండి నడచి వెళ్ళువారికి వేసి
ఉంచితివి.
24 మేలుకొనుము, మేలుకొనుము, ఓ సీయోనూ,
నీ బలమును ధరించుకొనుము; ఓ పరిశుద్ధ పట్టణ-
మైన యెరూషలేమా, నీ సుందరమైన వస్త్రములు
ధరించుకొనము; ఏలయనగా, ఇది మొదలు
మరెన్నడూ సున్నతిలేని వాడు మరియు అపవిత్రుడు
నీ లోనికి రాడు.
25 ఓ యెరూషలేమా; ధూళి నుండి నిన్ను
దులుపుకొనుము; లెమ్ము, కూర్చొనుము బందీవై-
యున్న ఓ సీయోను కుమారీ, నీ మెడ యొక్క
బంధకముల నుండి నిన్ను విడిపించుకొనుము.

## అధ్యాయము 9

*యూదులు వారి వాగ్దాన దేశములన్నిటిలో చేర్చ-బడుదురు—పతనము నుండి మనుష్యుని ప్రాయశ్చిత్తము విమోచించును—సమాధి నుండి మరణించిన వారి యొక్క శరీరములు మరియు నరకము నుండి మరియు పరదైసు నుండి వారి ఆత్మలు బయటికి వచ్చును—వారు తీర్పు తీర్చ-బడుదురు—ప్రాయశ్చిత్తము, మరణము, నరకము, అపవాది మరియు అంతము లేని పీడనము నుండి రక్షించును—నీతిమంతులు దేవుని యొక్క రాజ్యములో రక్షింపబడుదురు—పాపముల కొరకు దండనములు చెప్పబడినవి—ఇశ్రాయేలు యొక్క పరిశుద్ధుడే ద్వారమును కాయువాడు. సుమారు క్రీ. పూ. 559—545. సం.*

మరియు ఇప్పుడు, నా ప్రియమైన సహోదరులారా,
ఆయన ఇశ్రాయేలు వంశస్థులందరితో నేను చేసి-
యున్న నిబంధనను, ప్రభువు యొక్క నిబంధన-
లను గూర్చి మీరు తెలుసుకొనునట్లు ఈ వాక్యము-
లను చదివియున్నాను.
2 అది ఆయన యూదులకు తన పరిశుద్ధ ప్రవక్తల
యొక్క నోటి ద్వారా పలికిన, ఆది నుండి కూడా,
తరము నుండి తరమునకు, వారు దేవుని యొక్క
నిజమైన సంఘమునకు మరియు మందకు పునః-
స్థాపించబడు సమయము వచ్చు వరకు, ఎప్పుడైతే
వారు ఇంటికి వారి వారసత్వమైన భాగములకు
చేర్చబడి మరియు వారి వాగ్దాన దేశములన్నిటిలో
స్థాపించబడుదురో,
3 ఇదిగో, నా ప్రియమైన సహోదరులారా, నేను
మీరు ఆనందించునట్లు, మరియు నిరంతరము
ప్రభువైన దేవుడు మీ పిల్లలపై దయచేయు
ఆశీర్వాదములను బట్టి, మీ తలలను పైకెత్తుదురని
ఈ వాక్యములను మీతో చెప్పుచున్నాను.
4 ఏలయనగా మీరు చాలా వెదకియున్నారని
నేనెరుగుదును, మీలో అనేకులు రాబోవు
సంఘటనలను గూర్చి తెలుసుకొనవలెనని,
అందువలన మీరు మన శరీరము నశించిపోయి
మరియు మరణించునని ఎరుగుదురని
నేనెరుగుదును. అయినప్పటికినీ, మన శరీరముల
యందు మనము దేవుని చూచెదము.
5 అవును, మనము ఎక్కడ నుండి వచ్చితిమో ఆ
యెరూషలేము వద్దనున్న వారికి శరీరమందు ఆయన
తనను చూపించుకొనునని మీరెరుగుదురని నేను
ఎరుగుదును. ఏలయనగా, అది వారి మధ్యనగుట
అవసరమని విశదపరచబడెను. ఏలయనగా,
మనుష్యులందరు ఆయనకు లోబడునట్లు శరీర-
మందు మనుష్యుని ఆధీనమగుటకు తనను
తాను అనుమతించి మనుష్యులందరి కొరకు చని-
పోవుటకు ఆ గొప్ప సృష్టికర్తకు తగును.
6 ఏలయనగా, మరణము మనుష్యులందరి పైన
వచ్చెను, ఆ గొప్ప సృష్టికర్త యొక్క కనికరము
గల ప్రణాళికను నెరవేర్చుటకు, పునరుత్థానము
యొక్క శక్తి ఉండుట అవసరము మరియు
పునరుత్థానము మనుష్యునికి పతనము
మూలముగా రావలెను; మరియు పతనము
అతిక్రమము మూలముగా వచ్చెను; మరియు
నరుడు పతనమాయెను గనుక వారు ప్రభువు
యొక్క సన్నిధి నుండి కొట్టివేయబడిరి.
7 అందువలన, అది ఒక అపరిమితమైన
ప్రాయశ్చిత్తమైయుండవలెను—అది ఒక
అపరిమితమైన ప్రాయశ్చిత్తమైతే తప్ప ఈ క్షయత,
అక్షయతను ధరించుకొనలేదు; అందువలన,
మనుష్యునిపై వచ్చిన మొదటి తీర్పు అనంత
కాలము పాటు నిలిచియుండును; మరియు

ఆలాగైన, ఈ శరీరము కృళ్ళి మరియు నలిగి, తిరిగి
లేవకుండునట్లు దాని తల్లి భూమికి పాడగుటకు
క్రింద ఉంచబడియుండును.
8 ఓ! ఆ దేవుని యొక్క జ్ఞానము, ఆయన
కనికరము మరియు కృప! ఏలయనగా ఇదిగో,
శరీరము ఇక తిరిగి లేవని యెడల, మరి ఇక లేవ-
కుండునట్లు, శాశ్వత దేవుని యొక్క సన్నిధి
నుండి పడిపోయి మరియు అపవాదియైన ఆ దేవ-
దూతకు మన ఆత్మలు ఆధీనము కావలెను.
9 మరియు మన ఆత్మలు అతని వలే
అయ్యుండును మరియు మనము అపవాదుల-
మగుదుము, అపవాదికి దూతలుగా, మన దేవుని
యొక్క సన్నిధి నుండి మూసివేయబడుటకు
మరియు అబద్ధముల యొక్క తండ్రితో, అతని వలే
దైన్యములో ఉండుటకు. అవును, మన మొదటి
తల్లిదండ్రులను మోసపుచ్చిన ఆ వ్యక్తికి, ఎవడైతే
తనను వెలుగు యొక్క దూతకు దగ్గరగా రూపం
మార్చుకొని మరియు మనుష్యుల యొక్క
సంతానమును హత్య మరియు సకల విధముల
అంధకార రహస్యకార్యముల యొక్క రహస్య
కూడికలకు పురిగొల్పును.
10 ఓ మన దేవుని యొక్క మంచితనము ఎంత
గొప్పది, ఈ భయంకరమైన రాక్షసి యొక్క
పట్టు నుండి మనము తప్పించుకొనుటకు ఒక
మార్గమును సిద్ధపరచును, మరిముఖ్యముగా ఆ
రాక్షసి, మరణము మరియు నరకము వేటిని నేను
శరీరము యొక్క మరణము మరియు ఆత్మ యొక్క
మరణము అని కూడా పిలుచుదును.
11 మరియు ఇశ్రాయేలు యొక్క పరిశుద్ధుడైన,
మన దేవుని యొక్క విడుదల యొక్క మార్గమును
బట్టి, నేను పలికి యున్న ఈ మరణము, ఏదైతే
ఐహిక మైనదో, తన మృతులను అప్పగించి-
వేయునో ఆ మరణమే సమాధి.
12 మరియు నేను పలికియున్న ఈ మరణము,
ఏదైతే ఆత్మీయ మరణమో, తన మృతులను
అప్పగించివేయును; ఆ ఆత్మీయ మరణమే
నరకము; అందువలన, మరణము మరియు
నరకము తమ మృతులను అప్పగించివేయవలెను
మరియు నరకము తన బందీలైన ఆత్మలను
అప్పగించవలెను మరియు సమాధి తన బందీలైన
శరీరములను అప్పగింపవలెను మరియు
మనుష్యుల యొక్క శరీరములు మరియు ఆత్మలు
ఒక దాని కొకటి చేర్చబడును మరియు అది
ఇశ్రాయేలు యొక్క పరిశుద్ధుని యొక్క
పునరుత్థానము యొక్క శక్తి చేతనైయున్నది.
13 ఓ మన దేవుని యొక్క ప్రణాళిక ఎంత
గొప్పది! ఏలయనగా, మరొక ప్రక్క దేవుని
యొక్క పరదైసు నీతిమంతుల యొక్క ఆత్మలను
అప్పగించవలెను మరియు సమాధి నీతిమంతుల
యొక్క శరీరములను అప్పగించవలెను మరియు
ఆత్మ మరియు శరీరము తిరిగి దానికి పునఃస్థాపించ-
బడును మరియు మనుష్యులందరు అక్షయులు
మరియు అమర్త్యులు అగుదురు మరియు వారు
జీవించు ఆత్మలుగా, శరీరమందు మన వలే
జ్ఞానము కలిగియుండి, అది మన జ్ఞానము
పరిపూర్ణమయితే తప్ప.
14 అందువలన, మనము మన సమస్త
అపరాధము మరియు మన అపవిత్రత మరియు
మన దిగంబరత్వము యొక్క పరిపూర్ణ జ్ఞానము
కలిగియుందుము; మరియు నీతిమంతులు వారి
యొక్క ఆనందము మరియు వారి నీతి యొక్క ఒక
పరిపూర్ణ జ్ఞానము కలిగి, పవిత్రతను, అంతే-
కాకుండా, నీతి యొక్క అంగీని ధరించుకొన్నవారై
యుందురు.
15 మరియు ఇది జరుగును, మనుష్యులందరు
వారు అమర్త్యులగునంతగా, ఈ మొదటి మరణము
నుండి జీవములోనికి దాటినప్పుడు, వారు
ఇశ్రాయేలు యొక్క పరిశుద్ధుని యొక్క తీర్పు
సింహాసనము యెదుట అగుపించవలెను; మరియు
అప్పుడు తీర్పు వచ్చును మరియు అప్పుడు
దేవుని యొక్క పరిశుద్ధ తీర్పును బట్టి వారు తీర్పు
తీర్చబడుదురు.
16 మరియు నిశ్చయముగా, ప్రభువు జీవించి-
యుండగా, నీతిమంతులైన వారు ఇంకనూ నీతి-
మంతులుగా ఉందురు మరియు అసహ్యులు
ఇంకనూ అసహ్యులుగా ఉందురు అనునది ఆయన
యొక్క నిత్య వాక్యము, అది గతించి పోదు;
ఏలయనగా, ప్రభువైన దేవుడు దానిని పలికెను;
అందువల్ల, అసహ్యులుగా ఉన్నవారు అపవాది
మరియు అతని దూతలు; మరియు వారి కొరకు
సిద్ధము చేయబడిన నిత్యాగ్నిలోనికి వారు వెళ్ళి-
పోవుదురు; మరియు వారి పీడ అగ్ని మరియు

గంధకము యొక్క గుండము; దాని జ్వాల పైకి
మరి ఎప్పటికినీ మరియు ఎల్లప్పటికినీ పోవును
మరియు దానికి అంతము లేదు.
17 ఓ మన దేవుని యొక్క గొప్పతనము మరియు
న్యాయము! ఏలయనగా, ఆయన తన మాట-
లన్నియు నెరవేర్చును మరియు అవి అతని నోటి
నుండి బయటికి బయలువెళ్ళెను మరియు ఆయన
ధర్మశాస్త్రము నేరవేర్చబడవలెను.
18 అయితే ఇదిగో, నీతిమంతులు ఇశ్రాయేలు
యొక్క పరిశుద్ధుని యొక్క పరిశుద్ధులూ, ఇశ్రాయేలు
యొక్క పరిశుద్ధుని యందు ఎవరు విశ్వాసముంచి-
యున్నారో, వారు లోకము యొక్క సిలువలను
ఎవరు భరించిరో వారు మరియు దాని
అవమానమును లెక్కచేయని వారు, వారు దేవుని
యొక్క రాజ్యమును స్వతంత్రించుకొందురు; అది
వారి కొరకు లోకము యొక్క పునాది వేయబడి-
నప్పటి నుండి సిద్ధము చేయబడెను మరియు వారి
సంతోషము నిత్యము సంపూర్ణముగా ఉండును.
19 ఓ ఇశ్రాయేలు యొక్క పరిశుద్ధుడు, మన దేవుని
యొక్క కనికరము ఎంత గొప్పది! ఏలయనగా,
ఆయన తన పరిశుద్ధులను ఆ భయంకరమైన
రాక్షసియైన అపవాది మరియు మరణము మరియు
నరకము మరియు అంతము లేని పీడ అయిన
అగ్ని మరియు గంధకముల గుండము నుండి
విడిపించును.
20 ఓ మన దేవుని యొక్క పరిశుద్ధత ఎంత
గొప్పది! ఏలయనగా, ఆయన సమస్త విషయము-
లను ఎరుగును మరియు ఆయన ఎరుగక
ఏదియూలేదు.
21 మరియు వారు అతని స్వరమును ఆలకించిన
యెడల, మనుష్యులందరినీ ఆయన రక్షించునట్లు
ఆయన లోకములోనికి వచ్చును. ఏలయనగా
ఇదిగో, ఆయన మనుష్యులందరి యొక్క బాధలను,
అంతేకాకుండా, ఆదాము కుటుంబమునకు చెందిన
పురుషులు, స్త్రీలు మరియు పిల్లలు, జీవించు ప్రతి
ప్రాణి యొక్క బాధలను అనుభవించును.
22 మరియు పునరుత్థానము మనుష్యులందరికి
వచ్చునట్లు, ఆ గొప్ప మరియు తీర్పు దినమున
అందరూ ఆయన యెదుట నిలువబడునట్లు
ఆయన దీనిని అనుభవించును.
23 మరియు వారు ఇశ్రాయేలు యొక్క పరిశుద్ధుని
యందు పరిపూర్ణ విశ్వాసము కలిగి, పశ్చాత్తాపము
పొందవలెనని మరియు ఆయన నామమందు
బాప్తీస్మము పొందవలెననియు మనుష్యులందరిని
ఆయన ఆజ్ఞాపించుచున్నాడు, లేని యెడల, వారు
దేవుని యొక్క రాజ్యములో రక్షింపబడ లేరు.
24 మరియు వారు పశ్చాత్తాపము పొందక,
మరియు ఆయన నామమందు విశ్వసించక,
మరియు ఆయన నామమందు బాప్తీస్మము పొందక
మరియు అంతము వరకు స్థిరముగా ఉండని
యెడల, వారు శిక్షింపబడుదురు; ఏలయనగా,
ప్రభువైన దేవుడు, ఇశ్రాయేలు యొక్క పరిశుద్ధుడు
దీనిని పలికెను.
25 అందువలన, ఆయన ఒక ధర్మశాస్త్రము-
నిచ్చెను మరియు ఎక్కడ ధర్మశాస్త్రముండదో
అక్కడ శిక్ష ఉండదు మరియు ఎక్కడ శిక్ష
ఉండదో అక్కడ దోషారోపణ ఉండదు; మరియు
ఎక్కడ దోషారోపణ ఉండదో వారిపై ఇశ్రాయేలు
యొక్క పరిశుద్ధుని యొక్క కనికరములు ఆ
ప్రాయశ్చిత్తమును బట్టి హక్కు కలిగి యుండును;
ఏలయనగా, ఆయన యొక్క శక్తి ద్వారా వారు
విడుదల పొందియున్నారు.
26 ఏలయనగా, ప్రాయశ్చిత్తము ఆయన యొక్క
న్యాయము యొక్క అర్హతలను ధర్మశాస్త్రము ఇవ్వ-
బడని వారందరిపైన సంతృప్తిపరుచును, అది వారు
ఆ భయంకరమైన రాక్షసి, మరణము మరియు
నరకము మరియు అపవాది మరియు అంతము
లేని పీడ అయిన అగ్ని మరియు గంధకముల
గుండము, ఆ అంతములేని పీడనము నుండి
రక్షింపబడి మరియు వారు వారికి శ్వాసనిచ్చిన ఆ
దేవునికి ఇశ్రాయేలు యొక్క పరిశుద్ధునికి, పునః-
స్థాపించబడుదురు.
27 కానీ, ధర్మశాస్త్రము ఇయ్యబడిన వానికి ఆపద.
అంతేకాదు మన వలే, దేవుని యొక్క ఆజ్ఞలన్నీ
కలిగియుండి మరియు వాటిని అతిక్రమించి,
మరియు తన పరిశీలనా దినములను వృధాచేయు
వానికి. ఏలయనగా, అతని స్థితి భయంకరమై-
యున్నది.
28 ఓ దుష్టుని యొక్క యుక్తిగల ఆ ప్రణాళిక!
ఓ మనుష్యుల యొక్క అహంకారము మరియు
దౌర్భల్యములు మరియు బుద్ధిహీనత! అయితే
వారు విషయపరిజ్ఞానము కలిగియున్న యెడల,
తాము వివేకవంతులమని వారు తలచి మరియు
దేవుని యొక్క ఆలోచనను ఆలకించరు,

ఏలయనగా, తమకై తాము ఊహించుకొని వారు దానిని తిరస్కరించుదురు; అందువలన, వారి జ్ఞానము బుద్ధిహీనత మరియు అది వారికి ప్రయోజనము చేయదు మరియు వారు నశించెదరు.
29 కానీ, వారు దేవుని యొక్క ఆలోచనలను ఆలకించిన యెడల, విషయపరిజ్ఞానము కలిగి-యుండుట మంచిది.
30 కానీ, ఈ ప్రపంచపు వస్తువుల యందు ఐశ్వర్యవంతులైన, ధనవంతులకు ఆపద. ఏలయనగా, వారు ఐశ్వర్యవంతులైన కారణము చేత వారు పేదలను తృణీకరించెదురు మరియు సాత్వీకులను హింసించెదరు మరియు వారి హృదయములు వారి నిధులపైనున్నవి. అందు-వలన, వారి ఐశ్వర్యమే వారి దేవుడు మరియు ఇదిగో, వారి ఐశ్వర్యము వారితో కూడ నశించి-పోవును.
31 మరియు వినని చెవిటి వారికి ఆపద; ఏలయనగా, వారు నశించెదరు.
32 చూడని గ్రుడ్డి వారికి ఆపద; ఏలయనగా, వారు కూడ నశించెదరు.
33 హృదయము యొక్క సున్నతి లేని వారికి ఆపద, ఏలయనగా అంత్య దినమున వారి పాపముల యొక్క జ్ఞానము వారిని కొట్టును.
34 అబద్ధికునికి ఆపద, ఏలయనగా అతడు నరకమున క్రిందికి త్రోయబడును.
35 బుద్ధి పూర్వకముగా చంపు హంతకునికి ఆపద, ఏలయనగా అతడు చనిపోవును.
36 వ్యభిచారము చేయు వారికి ఆపద, ఏలయనగా వారు నరకమునకు క్రిందికి త్రోయబడుదురు.
37 అవును, విగ్రహములను ఆరాధించు వారికి ఆపద, ఏలయనగా అపవాదులందరికి, అపవాది-యైన వాడు వారి యందు ఆనందించును.
38 మరియు క్లుప్తముగా, వారి పాపముల యందు చనిపోవు వారందరికి ఆపద; ఏలయనగా, వారు దేవుని యొద్దకు తిరిగి వచ్చి మరియు ఆయన ముఖమును చూచి మరియు వారి పాపములలోనే నిలచియుందురు.
39 ఓ నా ప్రియమైన సహోదరులారా, ఆ పరిశుద్ధ దేవునికి వ్యతిరేకముగా అతిక్రమము చేయుట ఎంత భయంకరమో మరియు ఆ మోసగాని యొక్క ఎరలకు లోబడుట ఎంత భయంకరమో కూడ జ్ఞాపకము చేసుకొనుడి. శరీర సంబంధమైన ఆలోచన మరణమై యున్నదని, మరియు ఆత్మ సంబంధమైన ఆలోచన నిత్యజీవమై యున్నదని జ్ఞాపకముంచుకొనుడి.
40 ఓ నా ప్రియమైన సహోదరులారా, నా మాట-లకు చెవి యొగ్గుడి. ఇశ్రాయేలు యొక్క పరిశుద్ధుని యొక్క గొప్పతనమును జ్ఞాపకము చేసుకొనుడి; నేను మీకు వ్యతిరేకముగా కఠినమైన మాటలను పలికియున్నానని చెప్పవద్దు; ఏలయనగా మీరు అట్లు చేసిన యెడల, మీరు సత్యమునకు వ్యతిరేకముగా దూషణ చేయుదురు; ఏలయనగా నేను మీ సృష్టికర్త యొక్క మాటలను పలికి-యుంటిని; సత్యవాక్యములు సమస్త అపవిత్రతకు వ్యతిరేకముగా కఠినమైయున్నవని నేనెరుగుదును; అయితే, నీతిమంతులు వాటికి భయపడరు, ఏలయనగా, వారు సత్యమును ప్రేమించుదురు మరియు కదలింపబడరు.
41 అప్పుడు, ఓ నా ప్రియమైన సహోదరులారా, పరిశుద్ధుడైన ప్రభువు వద్దకు రండి; ఆయన మార్గములు పరిశుద్ధమైనవని జ్ఞాపకము చేసు-కొనుడి. ఇదిగో, మనుష్యుని కొరకు మార్గము ఇరుకైనది; అయితే అది ఆయన యెదుట తిన్నని దిశలో ఉన్నది మరియు ద్వారమును కాయు వాడు ఇశ్రాయేలు యొక్క పరిశుద్ధుడు; మరియు ఆయన అక్కడ ఎట్టి సేవకునిని పనిలో పెట్టడు; మరియు ఆ ద్వారము తప్ప మరే ఇతర మార్గమూ లేదు. ఏలయనగా ఆయన మోసగింపబడడు. ఏలయనగా, ప్రభువైన దేవుడు ఆయన పేరు.
42 మరియు తట్టు వానికి ఆయన తెరుచును; మరియు జ్ఞానులు మరియు ప్రవీణులు మరియు ఐశ్వర్యవంతులైన వారు, వారి ప్రవీణత మరియు వారి జ్ఞానము మరియు వారి ఐశ్వర్యమును బట్టి గర్వించు వారు—అవును, ఆయన తృణీకరించు వారు వారే; వారు ఈ వస్తువు-లన్నింటిని విసర్జించి మరియు దేవుని యెదుట తమను బుద్ధిహీనులుగా యెంచుకొని మరియు వినయము యొక్క లోతులలోనికి దిగి రాని యెడల, ఆయన వారికి తెరువడు.
43 కానీ, జ్ఞానుల మరియు వివేకవంతుల యొక్క వస్తువులు వారి నుండి నిత్యము దాయ-బడును—మరిముఖ్యముగా పరిశుద్ధుల కొరకు సిద్ధపరచబడిన ఆ సంతోషము.
44 ఓ నా ప్రియమైన సహోదరులారా నా

మాటలను జ్ఞాపకముంచుకొనుడి; ఇదిగో నేను
నా వస్త్రములను తీసివేసి మరియు నేను
వాటిని మీ యెదుట దులుపుచున్నాను; నేను
నా రక్షణ యొక్క దేవునికి, ఆయన నన్ను
తన సమస్తమును పరిశోధించు నేత్రముతో
పరిశీలించుమని ప్రార్థించెదను; అందువలన
అంత్యదినమున, మనుష్యులందరు తమ క్రియ-
లను బట్టి తీర్పుతీర్చబడునప్పుడు, నేను నా ఆత్మ
నుండి మీ పాపములను దులిపివేసితినని మరియు
ఆయన యెదుట నేను ప్రకాశముతో నిలువ-
బడుదునని మరియు మీ రక్తము నుండి విడుదల
పొందియున్నానని, ఇశ్రాయేలు యొక్క దేవుడు
చూచియున్నాడని మీరెరుగుదురు.
45 ఓ నా ప్రియమైన సహోదరులారా, మీ యొక్క
పాపముల నుండి తొలగుడి, మిమ్ములను గట్టిగా
బంధించు వాని సంకెళ్ళను విదిల్చివేయుడి, మీ
రక్షణ శైలమైన ఆ దేవుని యొద్దకు రండి.
46 మీరు మీ ఆత్మలను, నీతిమంతులకు
న్యాయము చేయబడు ఆ మహిమకరమైన
దినమునకు సిద్ధపరచుకొనుడి, ఆ తీర్పు దినమున
కూడా, మీరు ఆ భయంకరమైన భయముతో
కృంగిపోకుండునట్లు, మీరు మీ భయంకరమైన
దోషమును వివరముగా జ్ఞాపకము చేసుకొన
కుండునట్లు మరియు దానిని గూర్చి ఆశ్చర్యపడక
మరియు ఓ సర్వశక్తిమంతుడవైన ప్రభువైన దేవా,
పరిశుద్ధమైనవి నీ తీర్పులు పరిశుద్ధమైనవి—కానీ
నేను నా దోషము నెరుగుదును; నీ ధర్మశాస్త్రమును
నేను అతిక్రమించితిని మరియు నా అతిక్రమములు
నావి; మరియు నేను అతని భయంకరమైన
దౌర్భాగ్యమునకు ఎరగా ఉండునట్లు అపవాది
నన్ను పొందెను అని ప్రకటించుటకు ప్రేరేపింప-
బడకుండునట్లు,
47 కానీ ఇదిగో నా సహోదరులారా, ఈ
విషయముల యొక్క భయంకరమైన వాస్తవము-
నకు మిమ్ములను నేను మేలుకొలుపుట అవసరమా?
మీ మనస్సులు శుద్ధమైన యెడల, నేను మీ ఆత్మ-
లను బాధపెట్టుదునా? మీరు పాపము నుండి
విముక్తులైన యెడల, సత్యము యొక్క సరళతను
బట్టి నేను మీతో సరళముగా ఉండనా?
48 ఇదిగో మీరు పరిశుద్ధులైయున్న యెడల,
నేను మీతో పరిశుద్ధతను గూర్చి మాట్లాడుదును;
కానీ మీరు పరిశుద్ధులు కానందున మరియు మీరు
నన్ను ఒక ఉపదేశకునిగా చూచుచున్నారు కావున
పాపము యొక్క ఫలితములను గూర్చి నేను మీకు
బోధించుట అవసరమైయున్నది.
49 ఇదిగో, నా ఆత్మ పాపమును ద్వేషించును
మరియు నా హృదయము నీతి యందు
ఆనందించును మరియు నేను నా దేవుని యొక్క
పరిశుద్ధ నామమును స్తుతించెదను.
50 రండి, నా సహోదరులారా, దప్పికగొను
ప్రతివాడు, మీరు జలముల యొద్దకు రండి
మరియు ధనము లేని వాడు వచ్చి కొని మరియు
తినుడి; మరిముఖ్యముగా, వచ్చి ద్రాక్షారసము
మరియు పాలు ధనము లేకుండా మరియు ధర
లేకుండా కొనుడి.
51 అందువలన, విలువ లేని దాని కొరకు
ధనమును లేక తృప్తిపరచని దాని కొరకు మీ
శ్రమను వెచ్చించకుడి; శ్రద్ధగా నన్ను ఆలకించుడి,
మరియు నేను పలికిన మాటలను జ్ఞాపకము
చేసుకొని మరియు ఇశ్రాయేలు యొక్క పరిశుద్ధుని
వద్దకు రండి మరియు నశించని లేక కృళ్ళని
దానితో విందు చేసుకొనుడి; మరియు మీ ఆత్మను
సమృద్ధి యందు సంతోషపడనిమ్ము.
52 ఇదిగో నా ప్రియమైన సహోదరులారా, మీ
దేవుని యొక్క మాటలను జ్ఞాపకము చేసు-
కొనుడి; పగటి యందు నిరంతరము ఆయనకు
ప్రార్థించుడి మరియు రాత్రి యందు ఆయన పరిశుద్ధ
నామమునకు కృతజ్ఞతలు చెల్లించుడి మీ
హృదయములను ఆనందించనియ్యుడి.
53 మరియు ఇదిగో, ప్రభువు యొక్క నిబంధనలు
ఎంత గొప్పవి, మరియు నరుల యొక్క
సంతానము యెడల, ఆయన తగ్గింపు ఎంత
గొప్పది; మరియు ఆయన యొక్క గొప్పతనము
మరియు ఆయన కృప మరియు కనికరమును
బట్టి, ఆయన మనకు మన సంతానము,
శరీరమును బట్టి పూర్తిగా నాశనము చేయబడరని;
కానీ ఆయన వారిని కాపాడునని; మరియు భవిష్య
తరముల వారు, ఇశ్రాయేలు వంశస్థులకు ఒక
పరిశుద్ధ శేషమగుదురని వాగ్దానము చేసి-
యున్నాడు.
54 మరియు ఇప్పుడు, నా సహోదరులారా,
నేనింకనూ ఎక్కువగా మీతో మాట్లాడుదును.
కానీ రేపు నేను నా మాటల యొక్క శేషమును
మీకు ప్రకటించెదను. ఆమేన్.

## అధ్యాయము 10

*యూదులు తమ దేవుని సిలువ వేయుదురు—వారు ఆయన యందు విశ్వాసముంచుట మొదలు-పెట్టు వరకు వారు చెదరగొట్ట బడుదురు—అమెరికా ఏ రాజు పరిపాలించని ఒక స్వేచ్ఛ దేశమై యుండును—దేవునితో మీరు సమాధానపడుడి మరియు ఆయన కృప ద్వారా రక్షణ పొందుడి. సుమారు క్రీ. పూ. 559—545. సం.*

మరియు ఇప్పుడు జేకబ్ అను నేను, నా ప్రియమైన సహోదరులారా, నేను చెప్పిన నీతి శేషమును గూర్చి మీతో తిరిగి మాట్లాడుదును.
2 ఏలయనగా ఇదిగో, మనము పొందిన వాగ్దానములు మనకు శరీరానుసారమైన వాగ్దానములు. ఇప్పుడు మన సంతానములో అనేకులు అవిశ్వాసమును బట్టి శరీరము నందు నశించుదురని నాకు చూపబడినప్పటికినీ, దేవుడు అనేకులకు కనికరముగా నుండును; మరియు వారి విమోచకుని యొక్క నిజమైన జ్ఞానమును ఇచ్చు దానికి వారు వచ్చునట్లు, మన సంతానము తిరిగి పునఃస్థాపించబడుదురు.
3 ఇప్పుడు, నేను మీతో చెప్పినట్లుగా క్రీస్తు (ఏలయనగా నిన్న రాత్రి దేవదూత ఇది ఆయన పేరైయుండునని నాతో చెప్పెను) యూదుల మధ్యన, ఎవరైతే లోకము యొక్క ఎక్కువ దుర్మార్గపు భాగమై యున్నారో వారి మధ్య వచ్చుట అవసరము; మరియు వారు అతనిని సిలువ వేయుదురు—ఏలయనగా, ఆలాగున అది మన దేవునికి తగును మరియు తమ దేవుని సిలువ వేయు ఏ ఇతర జనాంగము భూమి పైన లేదు.
4 ఏలయనగా ఆ గొప్ప అద్భుతములు ఇతర జనముల మధ్యన చేయబడిన యెడల, వారు పశ్చాత్తాపము పొంది మరియు ఆయనే తమ దేవుడని ఎరుగుదురు.
5 కానీ యాజకుల స్వప్రయోజన చర్యలు మరియు పాపములను బట్టి యెరూషలేము వద్ద-నున్న వారు, ఆయన సిలువ వేయబడునట్లు తమ మెడలను ఆయనకు వ్యతరేకముగా బిరుసు చేసు-కొందురు.
6 ఇప్పుడు వారి యొక్క పాపముల నిమిత్తము, వారిపై నాశనములు, కరువులు, తెగులు మరియు రక్తపాతము వచ్చును. మరియు నాశనము చేయబడని వారు జనములన్నిటి మధ్య చెదరి-పోవుదురు.
7 కానీ ఇదిగో, ప్రభువైన దేవుడు ఇట్లు చెప్పు-చున్నాడు: నేనే క్రీస్తునని, వారు నా యందు విశ్వాసముంచు దినము వచ్చినప్పుడు, వారి స్వాస్థ్యమైన దేశముల భూమి పైన పునఃస్థాపించ-బడుదురని, అప్పుడు నేను వారి పితరులతో, వారి శరీరమందు నిబంధన చేసియున్నాను.
8 మరియు ఇది జరుగును, వారు తమ దీర్ఘ విభజన నుండి, సముద్రపు ద్వీపముల నుండి మరియు భూమి యొక్క నాలుగు ప్రాంతముల నుండి వారు కూర్చబడుదురు; మరియు వారిని వారి యొక్క స్వాస్థ్యమైన దేశములకు తీసుకొని పోవుటలో, అన్యుల యొక్క జనములు నా కన్నుల యందు గొప్పగా ఉండునని ప్రభువు చెప్పు-చున్నాడు.
9 అవును, అన్యుల యొక్క రాజులు వారికి సంరక్షించు తండ్రులుగా ఉందురు మరియు వారి రాణులు సంరక్షణ చేయు తల్లులగుదురు; అందు-వలన, అన్యులకు దేవుని యొక్క వాగ్దానములు గొప్పవి; ఏలయనగా ఆయన దానిని పలికెను మరియు ఎవడు వ్యతిరేకించును?
10 కానీ ఇదిగో, ఈ దేశము నీ స్వాస్థ్యమైన దేశముగా ఉండును మరియు ఈ దేశముపై అన్యులు ఆశీర్వదింపబడుదురు అని దేవుడు సెలవిచ్చుచున్నాడు.
11 మరియు ఈ దేశము అన్యులకు ఒక స్వేచ్ఛా దేశమైయుండును మరియు ఈ దేశము పైన, అన్యులకు జన్మించు రాజులెవ్వరును ఉండరు.
12 మరియు నేను ఈ దేశమును సమస్త ఇతర జనములకు వ్యతిరేకముగా బలపరచెదను.
13 మరియు సీయోనుకు వ్యతిరేకముగా పోరాడు వాడు నశించునని దేవుడు సెలవిచ్చుచున్నాడు.
14 ఏలయనగా నాకు వ్యతిరేకముగా ఒక రాజును ఏర్పరుచు వాడు నశించును. ఏలయనగా, నేను, పరలోకము యొక్క రాజును, ప్రభువును, వారి రాజునైయుందును మరియు నా మాటలు వినువారికి నిత్యము ఒక వెలుగుగా ఉందును.
15 ఇప్పుడు ఈ కారణముగా మరియు వారు శరీర-మందున్నప్పుడే నేను వారికి చేయబోవు, నేను నరుల సంతానముతో చేసియున్న నా నిబంధనలు

నెరవేరునట్లు నేను అంధకారము యొక్క రహస్య-
కార్యములను మరియు హత్యలను మరియు
హేయములను తప్పక నాశనము చేయవలెను.
16 అందువలన, సీయోనుకు వ్యతిరేకముగా
పోరాడు వాడు, యూదుడు మరియు అన్యుడు
ఇరువురు, బందీ మరియు స్వతంత్రుడు ఇరువురు,
పురుషుడు మరియు స్త్రీ ఇరువురు, నశించెదరు.
ఏలయనగా, వారే సమస్త భూమి యొక్క
వ్యభిచారులు; ఏలయనగా, నా పక్షము కాని వారు
నాకు విరోధముగా నున్నారని దేవుడు సెలవిచ్చు-
చున్నాడు.
17 ఏలయనగా, నేను నరుల సంతానమునకు
చేసిన నా వాగ్దానములను నేను నెరవేర్చెదను, అది
వారు శరీరమందున్నప్పుడే నేను వారికి చేసెదను.
18 ఇప్పుడు, నా ప్రియమైన సహోదరులారా,
మన దేవుడు ఈలాగు చెప్పుచున్నాడు: నేను నీ
సంతామును అన్యుల యొక్క హస్తము చేత
బాధించెదను. అయినప్పటికినీ, అన్యులు వారికి
ఒక తండ్రివలే యుండునట్లు, నేను అన్యుల
యొక్క హృదయములను మృదువుగా చేసెదను.
అందువలన అన్యులు ఆశీర్వదింపబడి మరియు
ఇశ్రాయేలు వంశస్థుల మధ్యన లెక్కింపబడుదురు.
19 ఇప్పుడు, నేను ఈ దేశమును నీ సంతానము-
నకు మరియు నీ సంతానము మధ్యన లెక్కింప-
బడు వారికి, శాశ్వతముగా వారి యొక్క
స్వాస్థ్యమైన దేశముగా ప్రతిష్ఠించెదను.
ఏలయనగా, అది సమస్త ఇతర దేశములను
మించిన ఒక శ్రేష్ఠమైన దేశమని ప్రభువు నాతో
చెప్పుచున్నాడు; అందువలన, దానిపై నివసించు
మనుష్యులందరు వారు నన్ను ఆరాధించవలెనని
నేను కోరుదునని ప్రభువు చెప్పుచున్నాడు.
20 మరియు ఇప్పుడు, నా ప్రియమైన
సహోదరులారా, మన కనికరము గల దేవుడు
ఈ విషయములను గూర్చిన అంతటి గొప్ప
జ్ఞానమును, మనకు దయచేసి యున్నాడని
చూచి, మనము ఆయనను జ్ఞాపకము చేసుకొని
మరియు మన పాపములను విడిచి పెట్టుదము
మరియు మన తలలను క్రిందికి దించుకొనక,
ఏలయనగా మనము వదలిపెట్టివేయబడలేదు;
అయినప్పటికినీ మనము మన స్వాస్థ్యమైన
దేశము నుండి బయటికి తరిమివేయబడితిమి.
ఆయితే మనము ఒక శ్రేష్ఠమయిన దేశమునకు
నడిపించబడితిమి; ఏలయనగా ప్రభువు
సముద్రమును మనకు మార్గముగా చేసియున్నాడు
మరియు మనము సముద్రము యొక్క ఒక
ద్వీపము పైన ఉన్నాము.
21 కానీ సముద్రము యొక్క ద్వీపముల పైన
ఉన్న వారికి ప్రభువు యొక్క వాగ్దానములు
గొప్పవి, ఇప్పుడు అది ద్వీపములు అని చెప్పు-
చున్నందున, అప్పుడు దీనికన్న ఎక్కువ ఉండ-
వలెను మరియు మన సహోదరులచే అవి
నివసించబడి యుండవలెను.
22 ఏలయనగా ఇదిగో, ప్రభువైన దేవుడు
సమయము నుండి సమయమునకు, ఆయన
చిత్తము మరియు ఇచ్ఛానుసారముగా ఇశ్రాయేలు
వంశములను నడిపించెను. మరియు ఇప్పుడు
ఇదిగో, ప్రభువు విరిచివేయబడిన వారినందరిని
జ్ఞాపకము చేసుకొనును. అందువలన, ఆయన
మనలను కూడ జ్ఞాపకము చేసుకొనును.
23 కాబట్టి, మీ హృదయములను ఓదార్చుకొనుడి
మరియు నిత్యమరణము యొక్క మార్గమును
లేదా నిత్యజీవము యొక్క మార్గమును కోరు-
కొనుటకు—మిమ్ములను మీరు నిర్వహించు-
కొనుటకు మీరు స్వతంత్రులై యున్నారని
జ్ఞాపకముంచుకొనుడి.
24 ఇప్పుడ, నా ప్రియమైన సహోదరులారా,
మిమ్ములను అపవాది మరియు శరీరము యొక్క
చిత్తమునకు కాక, దేవుని యొక్క చిత్తమునకు
సమాధానపరచుకొనుడి; మరియు మీరు దేవునితో
సమాధానపడిన తరువాత, అది కేవలము దేవుని
యొక్క కృప యందు మరియు ద్వారానే మీరు
రక్షింపబడితిరని జ్ఞాపకముంచుకొనుడి.
25 ఇప్పుడు, దేవుడు పునరుత్థానము యొక్క శక్తి
ద్వారా మరణము నుండి మిమ్ములను లేపును గాక,
మరియు ప్రాయశ్చిత్తము యొక్క శక్తి ద్వారా నిత్య-
మరణము నుండి కూడా, మీరు దేవుని యొక్క
శాశ్వత రాజ్యములోనికి చేర్చుకొనబడునట్లు, అది
మీరు ఆయనను దైవ కృప ద్వారా స్తుతించునట్లు,
ఆమేన్.

## అధ్యాయము 11

*జేకబ్ తన విమోచకుని చూచెను—మోషే ధర్మ-
శాస్త్రము క్రీస్తునకు సూచనగా ఉన్నది మరియు*

*ఆయన వచ్చునని ఋజువు చేయును. సుమారు క్రీ. పూ. 559—545. సం.*

మరియు ఇప్పుడు జేకబ్, నా జనులతో ఆ సమయమున ఇంకా చాలా వాక్యములు మాట్లాడెను. అయినప్పటికినీ, ఈ వాక్యములను మాత్రమే నేను వ్రాయబడునట్లు చేసితిని, ఏలయనగా నేను వ్రాసియున్న వాక్యములు నాకు చాలును.

2 మరియు ఇప్పుడు నీఫైయను నేను, యెషయా యొక్క అధికమైన వాక్యములను వ్రాయుదును. ఏలయనగా, నా ఆత్మ అతని వాక్యముల యందు ఆనందించును. ఏలయనగా నేను అతని వాక్యములను నా జనులతో పోల్చుదును, మరియు నేను వాటిని నా సమస్త సంతానమునకు పంపుదును. ఏలయనగా నా విమోచకుని నేను చూచినట్లే, అతడు నిశ్చయముగా ఆయనను చూచెను.

3 మరియు నేను, ఆయనను చూచినట్లే, నా సహోదరుడు జేకబ్ కూడ ఆయనను చూచెను. అందువలన, నా మాటలు నిజమని వారికి ఋజువు చేయునట్లు నేను, వారి యొక్క మాటలను నా సంతానమునకు పంపెదను; అందువలన ముగ్గురి మాటల ద్వారా నేను, నా వాక్యమును స్థిరపరచెదనని దేవుడు చెప్పెను; అయినప్పటికినీ దేవుడు ఎక్కువ సాక్షులను పంపును, మరియు ఆయన వాక్యములన్నటిని ఋజువు చేయును.

4 ఇదిగో, క్రీస్తు యొక్క రాకడను గూర్చి నా జనులకు ఋజువు చేయుటలో నా ఆత్మ ఆనందించుచున్నది; ఏలయనగా ఈ ఉద్దేశము నిమిత్తము మోషే ధర్మశాస్త్రము ఇయ్యబడినది; మరియు లోకము ఆరంభమైనప్పటి నుండి మనుష్యునికి దేవునిచే ఇయ్యబడియున్న సమస్త వస్తువులు ఆయనకు సూచనగా ఉన్నవి.

5 మరియు నా ఆత్మ, మన పితరులతో ఆయన చేసియున్న ప్రభువు యొక్క నిబంధనల యందు కూడ ఆనందించుచున్నది; అవును నా ఆత్మ ఆయన కృప యందు మరియు ఆయన న్యాయమందు మరియు శక్తి మరియు కనికరమందు మరణము నుండి విమోచన యొక్క గొప్ప మరియు శాశ్వత ప్రణాళిక యందు ఆనందించుచున్నది.

6 మరియు నా ఆత్మ క్రీస్తు వస్తే తప్ప, లేని యెడల మనుష్యులందరు నశించవలెనని నా జనులకు ఋజువు చేయుటలో ఆనందించుచున్నది.

7 ఏలయనగా క్రీస్తు లేని యెడల, దేవుడు లేడు మరియు దేవుడు లేని యెడల, మనము లేము. ఏలయనగా, సృష్టి జరిగియుండేది కాదు; కానీ దేవుడున్నాడు, మరియు ఆయనే క్రీస్తు, మరియు ఆయన తన నియమిత కాలములో వచ్చును.

8 మరియు ఇప్పుడు నేను యెషయా యొక్క మాటలలో కొన్నింటిని, నా జనులలో ఈ మాటలను చూచిన వారు, తమ హృదయములను ఎత్తుకొని మరియు ఆనందించునట్లు, నరులందరి కొరకు వ్రాయుచున్నాను. ఇప్పుడు ఆ మాటలు ఇవే, మరియు మీరు వాటిని మీకు మరియు నరులందరికి పోల్చుకొనవచ్చును.

## అధ్యాయము 12

*యెషయా కడవరి-దినపు దేవాలయమును, ఇశ్రాయేలు యొక్క కూటమిని మరియు వెయ్యేళ్ళ తీర్పు మరియు సమాధానమును చూచును— గర్విష్ఠులు మరియు దుష్టులు రెండవ రాకడ యందు క్రిందకు తేబడుదురు — యెషయా 2 పోల్చుము. సుమారు క్రీ. పూ. 559—545. సం.*

ఆమోజు కుమారుడైన యెషయా యూదా మరియు యెరూషలేమును గూర్చి చూచిన వాక్యము.

2 మరియు అంత్యదినములలో ఇది జరుగును. పర్వతముల యొక్క శిఖరము పైన ప్రభువు యొక్క మందిర పర్వతము స్థిరపరచబడినప్పుడు మరియు కొండలన్నిటి కంటే ఎత్తుగా హెచ్చింపబడినప్పుడు మరియు సమస్త జనులు దాని లోనికి ప్రవాహము వలే వచ్చెదరు.

3 మరియు అనేక జనులు వెళ్ళి మరియు చెప్పుదురు. మీరు రండి, మనము ప్రభువు యొక్క పర్వతమునకు, యాకోబు యొక్క దేవుని మందిరమునకు ఎక్కి వెళ్ళుదము; మరియు ఆయన మనకు తన మార్గములను బోధించును మరియు మనము ఆయన త్రోవలో నడచెదము. ఏలయనగా సీయోను నుండి ధర్మశాస్త్రము మరియు యెరూషలేము నుండి ప్రభువు వాక్కు బయలుదేరును.

4 మరియు ఆయన జనముల మధ్య తీర్పు-
తీర్చును మరియు అనేక జనులను గద్దించును:
మరియు వారు తమ ఖడ్గములను నాగటి
నక్కులుగాను మరియు తమ ఈటెలను మచ్చు-
కత్తులుగాను సాగగొట్టెదరు—జనము మీదికి
జనము ఖడ్గము నెత్తక యుండును లేక వారు
యుద్ధము మరెన్నడు నేర్చుకొనరు.
5 ఓ యాకోబు వంశస్థులారా, మీరు రండి
మరియు మనము ప్రభువు యొక్క వెలుగులో
నడిచెదము. అవును, రండి, ఏలయనగా ప్రతి-
వాడు తన దుష్ఠ మార్గములకు మీరందరు త్రోవను
తప్పియున్నారు.
6 కాబట్టి ఓ ప్రభువా, నీవు నీ జనులైన యాకోబు
వంశస్థులను వదలివేసి యున్నావు, వారు తూర్పు
నుండి నింపబడిన కారణముగా మరియు
ఫిలిష్తీయుల వలే సోదె చెప్పు వారికి ఆలకించిరి
మరియు అన్యుల సంతానమందు వారు తమను
తాము సంతోషపెట్టుకొనుచున్నారు.
7 వారి దేశము వెండి మరియు బంగారముతో
నిండియున్నది; వారి నిధులకు ఎట్టి అంతము
లేదు; వారి దేశము గుఱ్ఱములతో కూడ నిండి-
యున్నది; వారి రథములకు కూడ ఎట్టి అంతము
లేదు.
8 వారి దేశము విగ్రహములతో నిండి యున్నది;
వారు తమ చేతుల యొక్క పనిని, తమ వ్రేళ్ళు
చేసిన దానిని ఆరాధింతురు.
9 మరియు సాధారణ మనుష్యుడు క్రిందికి
వంగడు మరియు గొప్పమనుష్యుడు తనను తాను
తగ్గించుకొనడు, కావున అతనిని క్షమించకుము.
10 ఓ దుర్మార్గులైన మీరు, బండలోనికి
ప్రవేశించుడి మరియు ధూళిలో మిమ్ములను దాచు-
కొనుడి. ఏలయనగా ప్రభువు యొక్క భయము
మరియు ఆయన ఘనత యొక్క మహిమ మిమ్ము-
లను కొట్టును.
11 మరియు ఇది జరుగును, నరుని యొక్క
అహంకారపు చూపులు తగ్గింపబడును, మరియు
నరుల గర్వము క్రిందికి దించబడును మరియు ఆ
దినమున ప్రభువు ఒక్కడే హెచ్చింపబడును.
12 ఏలయనగా సైన్యముల కధిపతి యొక్క
దినము జనములన్నిటి పైకి, అంతేకాకుండా ప్రతి-
వానిపై; మరిముఖ్యముగా గర్విష్ఠులు మరియు
అహంకారులపై మరియు ఎవడు హెచ్చించు-
కొనునో వానిపైకి వచ్చును మరియు అతడు
కిందికి తేబడును.
13 అవును మరియు లెబానోను యొక్క
దేవదారులన్నిటి పైన ప్రభువు యొక్క దినము
వచ్చును. ఏలయనగా వారు హెచ్చింపబడి
మరియు గర్విష్టులుగా ఉన్నారు; మరియు బాషాను
యొక్క సింధూరములన్నిటి పైన వచ్చును.
14 మరియు ఎవరు హెచ్చించుకొనిరో అట్టి ఎత్తైన
పర్వతములన్నిటి పైన, మరియు కొండలన్నిటి
పైన, మరియు జనములన్నిటి పైన, మరియు ప్రతి
జనుల పైన.
15 మరియు ప్రతి ఎత్తైన గోపురము పైన, మరియు
ప్రతి కోట గోడ పైన.
16 మరియు సముద్రము యొక్క సమస్త ఓడల
పైన, మరియు తర్షీషు యొక్క సమస్త ఓడల పైన
మరియు సమస్త ప్రీతికరమైన చిత్రముల పైన.
17 మరియు నరుని యొక్క గర్వము క్రిందికి
దించబడును, మరియు నరుల యొక్క
అహంకారము తగ్గించబడును; మరియు ప్రభువు
ఒక్కడే ఆ దినము నందు హెచ్చింపబడును.
18 మరియు ఆయన విగ్రహములను పూర్తిగా
నిషేధించును.
19 మరియు ఆయన భూమిని భయంకరముగా
కదలించుటకు లేచునప్పుడు, వారు బండల
యొక్క కన్నములలోనికి మరియు భూమి యొక్క
గుహలలోనికి వెళ్ళుదురు. ఏలయనగా, ప్రభువును
గూర్చిన భయము వారిపై వచ్చును మరియు
ఆయన ఘనత యొక్క మహిమ వారిని కొట్టును.
20 ఆ దినమందు ఒక మనుష్యుడు
ఆరాధించుటకు తాను వేటిని చేసుకొనెనో, అట్టి
తన వెండి విగ్రహములను మరియు తన బంగారు
విగ్రహములను అడవి ఎలుకలకు మరియు
గబ్బిలములకు వేయును.
21 బండల యొక్క సందులలోనికి, మరియు
శిధిలమైన బండల శిఖరములలోనికి వెళ్ళుటకు.
ఏలయనగా, భూమిని భయంకరముగా
కదలించుటకు ఆయన లేచునప్పుడు, ప్రభువు
యొక్క భయము వారిపై వచ్చును మరియు ఆయన
మహిమ యొక్క ప్రభావము వారిని కొట్టును.
22 మీరు, అతని నాసికారంధ్రములలో ఊపిరి
కలిగియున్న నరునిపై ఆధారపడుట మానుడి;
ఏలయనగా అతడు దేనియందు లెక్కించబడును?

## అధ్యాయము 13

*యూదా మరియు యెరూషలేము వారి యొక్క అవిధేయతను బట్టి శిక్షింపబడుదురు—ప్రభువు తన జనుల కొరకు వాదించును మరియు తీర్పు-తీర్చును—వారు లోక సంబంధులగుట వలన సీయోను కుమార్తెలు శపించబడుదురు మరియు పీడించబడుదురు — యెషయా 3 పోల్చుము. సుమారు క్రీ. పూ. 559—545. సం.*

ఏలయనగా ఇదిగో, ప్రభువు సైన్యముల కధిపతి, యెరూషలేము నుండి మరియు యూదా నుండి, ఆధారము మరియు దండము, రొట్టె యొక్క పూర్ణ దండము మరియు నీటి యొక్క పూర్ణ ఆధారమును తీసివేయును.

2 బలవంతుడైన మనుష్యుడు, మరియు యుద్ధ శూరుడు, న్యాయాధిపతి మరియు ప్రవక్త మరియు వివేకి మరియు ప్రాచీనుడు.

3 ఏబది మంది సైనికుల యొక్క అధికారి మరియు గౌరవనీయుడైన మనుష్యుడు మరియు సలహా-దారుడు మరియు యుక్తి గల పనివాడు మరియు అనర్గళముగా మాట్లాడు వక్త.

4 మరియు నేను పిల్లలను వారికి రాజకుమారులుగా ఉండుటకిచ్చెదను మరియు చిన్న పిల్లలు వారిపై పరిపాలన చేసెదరు.

5 మరియు జనులు ప్రతివాడు మరి యొకనిచే బాధింపబడుదురు మరియు ప్రతివాడు తన పొరుగువాని చేత; పిల్లవాడు తననుతాను ప్రాచీనునికి వ్యతిరేకముగా గర్వముగా ప్రవర్తించును మరియు నీచుడు మర్యాదస్తునికి వ్యతిరేకముగాను.

6 ఎప్పుడైతే, ఒక మనుష్యుడు తన తండ్రి ఇంటి యొక్క తన సహోదరునిని పట్టుకొని మరియు ఈలాగు చెప్పును, నీవు వస్త్రము కలిగియున్నావు, నీవు మాకు అధిపతిగానుండుము మరియు ఈ నాశనము నీ చేతి క్రింద రానియ్యకుము.

7 ఆ దినమున అతడు ఇట్లనుచూ ప్రమాణము చేయును: నేను స్వస్థపరచు వానిగా ఉండను. ఏలయనగా నా ఇంటిలో రొట్టెగానీ వస్త్రముగానీ లేదు; నన్ను జనుల యొక్క అధిపతిగా చేయవద్దు.

8 ఏలయనగా వారి నాలుకలు మరియు వారి పనులు ప్రభువునకు వ్యతిరేకముగా ఉండి, ఆయన మహిమ నేత్రములను రెచ్చగొట్టినందున యెరూషలేము నాశనమాయెను మరియు యూదా పతనమాయెను.

9 వారి ముఖము యొక్క రూపము వారికి ప్రతికూలముగా సాక్ష్యమిచ్చును మరియు వారి పాపము సొదొము వలే కూడ ఉన్నట్లు ప్రకటించును మరియు దానిని వారు దాయలేరు; వారి ఆత్మలకు ఆపద. ఏలయనగా వారు తమకు తాము కీడును ప్రతిఫలమిచ్చుకొని యున్నారు.

10 నీతిమంతులతో వారికి మేలు జరుగునని చెప్పుము; ఏలయనగా, వారు తమ క్రియల యొక్క ఫలమును తినెదరు.

11 దుష్టులకు ఆపద. ఏలయనగా వారు నశించెదరు; ఏలయనగా వారి చేతుల యొక్క ఫలితము వారిపై యుండును.

12 మరియు నా జనులు, పిల్లలు వారిని బాధించువారు మరియు స్త్రీలు వారిపై ఆధిపత్యము చేయుచున్నారు. ఓ నా జనులారా మిమ్మును నడిపించు వారు మీరు తప్పుచేయునట్లు చేయు-చున్నారు మరియు మీ మార్గముల యొక్క బాటను నాశనము చేయుచున్నారు.

13 ప్రభువు వాదించుటకు పైకి నిలువబడును; మరియు జనులకు తీర్పుతీర్చుటకు నిలువబడును.

14 ప్రభువు తన జనుల యొక్క ప్రాచీనులతోనూ మరియు వారి రాజకుమారులతోనూ తీర్పులోనికి ప్రవేశించును; ఏలయనగా మీరు ద్రాక్షాతోటను మరియు పేదల నుండి దోచుకొన్నది మీ ఇండ్లలో తినివేసియున్నారు.

15 మీ ఉద్దేశమేమి? మీరు నా జనులను ముక్కలుగా కొట్టి మరియు పేదల యొక్క ముఖములను రుబ్బుచున్నారని సైన్యముల కధిపతియైన దేవుడు చెప్పుచున్నాడు.

16 ఇంకా ప్రభువు చెప్పుచున్నాడు: సీయోను యొక్క కుమార్తెలు గర్విష్ఠులై మరియు ముందుకు చాచిన మెడలతో మరియు చపలమైన కళ్ళతో నడుచుచున్నారు, వారు నడచుచూ మరియు కులుకుచూ వారి పాదములతో గణగణ చప్పుడు చేయుచున్నారు—

17 కాబట్టి ప్రభువు సీయోను యొక్క కుమార్తెల యొక్క నడినెత్తిని గజ్జితో మొత్తును మరియు ప్రభువు వారి రహస్య భాగములను బయలు-పరచును.

18 ఆ దినము నందు ప్రభువు, వారి యొక్క
గణగణమను ఆభరణముల సొగసును తీసి-
వేయును మరియు తలలో ధరించు నగలు
మరియు చంద్రుని వంటి కంఠహారములు;
19 గొలుసులు మరియు కడియములు మరియు
ముసుగులు;
20 టోపీలు మరియు కాళ్ళ యొక్క ఆభరణములు
మరియు తలకట్టులు మరియు బిళ్ళలు మరియు
కర్ణాభూషణములు;
21 ఉంగరములు మరియు ముక్కు పుడకలు;
22 మార్చగల దుస్తుల వస్త్రములు మరియు
ఉత్తరీయములు, ముసుగులు మరియు మెలితిప్పు-
సూదులు;
23 అద్దములు మరియు సన్నని నార వస్త్రములు,
శాలువలు మరియు మేలిముసుగులు.
24 మరియు ఇది జరుగును, అక్కడ సుగంధము-
నకు బదులుగా చెడువాసన ఉండును. మరియు
నడికట్టుకు బదులుగా త్రాడు మరియు చక్కగా
అమర్చిన తల వెంట్రుకలకు బదులుగా బట్టతల
మరియు అంగీకి బదులుగా గోనె చుట్టుకొనుట,
సౌందర్యమునకు బదులుగా వాత.
25 నీ మనుష్యులు ఖడ్గము చేత మరియు నీ
బలవంతులు యుద్ధములో కూలుదురు.
26 మరియు ఆమె ద్వారములు విలపించును
మరియు సంతాపపడును మరియు ఆమె నిర్జన-
మగును మరియు నేలపై కూర్చొని యుండును.

## అధ్యాయము 14

*సీయోను మరియు ఆమె కుమార్తెలు విమోచింప-
బడుదురు మరియు వెయ్యేళ్ళ పరిపాలన దినమున
శుద్ధి చేయబడుదురు—యెషయా 4 పోల్చుము.
సుమారు క్రీ. పూ. 559—545. సం.*

మరియు ఆ దినము నందు ఏడుగురు స్త్రీలు ఒక్క
పురుషుని పట్టుకొని ఇట్లు చెప్పుదురు: మేము మా
రొట్టెనే తిందుము మా వస్త్రమునే కట్టుకొందుము;
కేవలము మా నిందను తీసివేయుటకు మమ్ములను
నీ పేరుతో పిలువబడనిమ్ము.
2 ఆ దినము నందు ప్రభువు యొక్క శేషము
సుందరముగాను మరియు మహిమకరముగానూ
ఇశ్రాయేలులో తప్పించుకొనిన వారికి భూమి
యొక్క ఫలము అతిశయాస్పదముగాను మరియు
శుభలక్షణముగాను ఉండును.
3 మరియు ఇది జరుగును, సీయోనులో విడువ-
బడిన వారు మరియు యెరూషలేములో నిలచు
వారు పరిశుద్ధులని పిలువబడుదురు. యెరూషలేము
నందు నివసించుచున్న వారి మధ్య వ్రాయబడు
ప్రతివాడు—
4 ప్రభువు సీయోను కుమార్తెల యొక్క
మలినమును కడిగివేసి మరియు తీర్పుతీర్చు ఆత్మ
చేత మరియు దహించు ఆత్మ చేత దాని మధ్య
నుండి యెరూషలేము యొక్క రక్తమును శుద్ధి
చేయు నప్పుడు.
5 మరియు ప్రభువు సీయోను పర్వతము యొక్క
ప్రతి నివాస స్థలముపైన మరియు ఆమె యొక్క
సమాజముల పైన, పగటి యందు ఒక మేఘమును
మరియు పొగను మరియు రాత్రి యందు ఒక
మండుచున్న అగ్ని యొక్క ప్రకాశమును
సృష్టించును. ఏలయనగా సీయోను యొక్క
సమస్త మహిమ పైన ఒక కాపుదల ఉండును.
6 మరియు పగటి యందు వేడి నుండి ఒక ఛాయ
మరియు ఒక ఆశ్రయ స్థలము మరియు తుఫాను
నుండి మరియు వర్షము నుండి ఒక రక్షణ
స్థలముగా ఒక గుడారము అక్కడ ఉండును.

## అధ్యాయము 15

*ప్రభువు యొక్క ద్రాక్షతోట (ఇశ్రాయేలు) నిర్జన-
మగును మరియు ఆయన జనులు చెదరగొట్ట
బడుదురు—వారి యొక్క విశ్వాస భ్రష్టత్వపు
మరియు చెదరియున్న స్థితిలో వారి పైన ఆపదలు
వచ్చును—ప్రభువు ఒక ధ్వజము నెత్తును
మరియు ఇశ్రాయేలును చేరదీయును—యెషయ
5 పోల్చుము. సుమారు క్రీ. పూ. 559—545. సం.*

మరియు అప్పుడు, నేను నా ప్రియునికి ఆతని
ద్రాక్షాతోటను గూర్చి, నా ప్రియుని యొక్క ఒక
గీతమును పాడెదను. నా అతి ప్రియుడు మిక్కిలి
ఫలవంతమైన కొండ యందు ఒక ద్రాక్షతోటను
కలిగియున్నాడు.
2 మరియు అతడు దానికి కంచె వేసెను మరియు
దానిలోని రాళ్ళన్నిటినీ బయటికి తీసివేసెను
మరియు దానిలో శ్రేష్ఠమైన ద్రాక్షావల్లిని నాటెను,

మరియు దాని మధ్య ఒక గోపురమును కట్టెను
మరియు దాని మధ్య ఒక ద్రాక్షాతొట్టిని కూడ
చేసెను; మరియు అది మంచి ద్రాక్షలు ఫలింప-
వలెనని చూచెను, మరియు అది కారు ద్రాక్షలను
ఫలించెను.
3 మరియు ఇప్పుడు, ఓ యెరూషలేము
నివాసులారా, మరియు యూదా యొక్క జనులారా,
నాకును మరియు నా ద్రాక్షతోటకును మధ్య
తీర్పుతీర్చుడని నేను మిమ్ములను కోరుచున్నాను.
4 నేను దాని యందు చేయకుండ ఉన్నది, మరి
ఏది నా ద్రాక్షతోట యందు చేయబడి యుండ
వలెను? ఇప్పుడు, అది ద్రాక్షలు ఫలించవలెనని
నేను చూచినప్పుడు, అది కారు ద్రాక్షలు ఫలించెను.
5 మరియు నేను నా ద్రాక్షతోటకు ఏమి
చేయుదునో మీకు నేను చెప్పుచుండగా
వినుడి—నేను దాని కంచెను తీసివేసెదను
మరియు అది మేయబడును; మరియు నేను దాని
యొక్క గోడను పగులగొట్టెదను, మరియు అది
క్రింద త్రొక్కివేయబడును.
6 మరియు నేను దానిని వ్యర్థముగా చేసెదను
అది శుద్ధి చేయబడదు లేక త్రవ్వబడదు; కానీ
అక్కడ గచ్చపొదలును మరియు ముళ్ళపొదలు
మొలుచును, దానిపై అవి వర్షము కురియకుండు
నట్లు నేను మేఘములకు కూడ ఆజ్ఞనిచ్చెదను.
7 ఏలయనగా ఇశ్రాయేలు వంశము సైన్యముల
కధిపతి యొక్క ద్రాక్షతోట, మరియు యూదా
యొక్క మనుష్యులు ఆయన ప్రీతిగల మొక్కలు.
మరియు ఆయన తీర్పు కొరకు చూచెను, మరియు
ఇదిగో, హింస, నీతి కొరకు చూచెను, కానీ ఇదిగో
ఒక రోధన.
8 భూమి మధ్యలో వారు ఒంటరిగా ఉంచబడ-
వలెనని, ఇంక స్థలము లేకుండ ఉండు వరకు
ఇంటికి ఇంటిని చేర్చుకొను వారికి ఆపద!
9 నిశ్చయముగా అనేకమైన ఇండ్లు నిర్మానుష్యము-
గాను మరియు గొప్ప మరియు సుందరమైన
పట్టణములు నివాసులు లేకండ ఉండునని
సైన్యముల కధిపతి నా చెవులలో చెప్పెను.
10 అవును, పది ఎకరముల ద్రాక్షాతోట, ఒక
పీపాను ఇచ్చును, మరియు పది కొలతల
విత్తనము ఒక కొలత ధాన్యమును పండించును.
11 ఉదయమున పెందలకడనే లేచి వారు బల-
మైన మత్తు పానీయమును పొందునట్లు, అది రాత్రి
వరకు కొనసాగునట్లు, మరియు మద్యము
మండించు వారికి ఆపద!
12 మరియు పెద్ద వీణ, వీణ, గిలక తప్పెట
మరియు పిల్లనగ్రోవి మరియు మద్యము, వారి
విందులలో ఉన్నవి; కానీ వారు ప్రభువు యొక్క
కార్యమును లక్ష్యపెట్టరు లేక ఆయన చేతి
పనులను తలంచరు.
13 కాబట్టి, వారికి జ్ఞానము లేనందున నా
జనులు దాస్యములోనికి వెళ్ళియున్నారు, మరియు
వారి యొక్క గౌరవమైన మనుష్యులు ఆకలితో
అల్లాడుదురు, మరియు వారి సమూహము
దప్పికతో ఎండిపోయెదరు.
14 కాబట్టి నరకము తనను తాను విస్తరించు-
కొన్నది మరియు ఆమె తన నోరును కొలత
లేకుండా తెరచెను; మరియు వారి మహిమ మరియు
వారి సమూహము మరియు వారి ఆడంబరము,
మరియు ఆనందించు వాడు దాని లోనికి దిగి
వెళ్ళును.
15 మరియు సామాన్యుడు క్రిందికి తేబడును;
మరియు బలవంతుడు అణచబడును మరియు
గర్విష్ఠుల యొక్క కన్నులు అణచబడును.
16 అయితే సైన్యముల కధిపతి తీర్పు నందు
హెచ్చింపబడును, మరియు పరిశుద్ధుడైన దేవుడు
నీతి యందు పరిశుద్ధపరచబడును.
17 అప్పుడు గొఱ్ఱె పిల్లలు వాటి అలవాటు
చొప్పున మేత మేయును మరియు క్రొవ్విన వారి
వ్యర్థ స్థలములను అన్యులు తిందురు.
18 అక్రమమును దురభిమానము యొక్క
త్రాళ్ళతో, మరియు పాపమును బండిత్రాళ్ళ వంటి
వాటితో లాగువారికి ఆపద;
19 అతడు వేగిరపడనిమ్ము, మనము దానిని
చూచునట్టు తన పనిని త్వరగా చేయనిమ్ము.
మరియు మనము దాని నెరుగునట్లు ఇశ్రాయేలు
యొక్క పరిశుద్ధుని యొక్క సలహాలు దగ్గరికి
సమీపించి మరియు రానిమ్ము అని చెప్పు వారికి,
20 చెడును మంచి అని, మరియు మంచిని చెడు
అని పిలుచు వారికి, వెలుగుకు అంధకారమును,
అంధకారమునకు వెలుగును పెట్టు వారికి, తీపికి
చేదును, చేదుకు తీపిని పెట్టు వారికి ఆపద!
21 వారి స్వంత కన్నులలో తెలివైన, మరియు
వారి స్వంత దృష్టిలో వివేకులైన వారికి ఆపద.
22 మద్యము త్రాగుటలో బలవంతులైన వారు

మరియు బలమైన మత్తు పానీయము కలుపుటలో
శక్తిమంతులకు ఆపద;
23 ప్రతిఫలమును బట్టి దుష్టులను నీతి-
మంతులుగా తీర్పుతీర్చి, మరియు నీతిమంతుని
యొక్క నీతిని అతని నుండి తీసివేయు వారికి
ఆపద.
24 కాబట్టి అగ్ని గడ్డిని కాల్చివేయునట్లు మరియు
జ్వాల పొట్టును కాల్చివేయునట్లు వారి వేరు కుళ్ళి
పోవును, మరియు వారి మొగ్గలు ధూళి వలే పైకి
పోవును. ఏలయనగా వారు సైన్యముల కధిపతి
యొక్క ధర్మశాస్త్రమును తిరస్కరించిరి, మరియు
ఇశ్రాయేలు యొక్క పరిశుద్ధుని యొక్క వాక్యమును
తృణీకరించిరి.
25 కాబట్టి, ప్రభువు యొక్క కోపము ఆయన
జనులకు వ్యతిరేకముగా రగులుకొన్నది, మరియు
ఆయన తన వారికి వ్యతిరేకముగా తన చేతిని
చాపియున్నాడు, మరియు వారిని కొట్టియున్నాడు.
మరియు కొండలు వణికెను, మరియు వారి మృత-
దేహములు వీధుల మధ్య చింపబడును. అయితే
ఇంకను ఆయన కోపము తిరుగలేదు, కానీ ఆయన
చేయి ఇంకా చాచియున్నది.
26 మరియు ఆయన జనములకు ఒక ధ్వజము
దూరము నుండి ఎత్తును, మరియు భూమి యొక్క
అంచు నుండి వారికి పిలుపు నిచ్చును; మరియు
ఇదిగో వారు వేగముతో త్వరగా వచ్చెదరు, వారి
మధ్య ఎవరును అలసిపోరు లేక తొట్రిల్లరు.
27 ఎవడును కునుకడు లేక నిద్రపోడు. వారి
నడుముల యొక్క దట్టీ విప్పబడదు, వారి చెప్పుల
యొక్క వారు తెంచబడదు.
28 వారి బాణములు వాడిగా ఉండును, మరియు
వారి విల్లులన్నీ ఎక్కుపెట్టి యుండును, మరియు
వారి గుఱ్ఱముల యొక్క గిట్టలు చకుముకి రాయి
వలే నుండును, మరియు వారి చక్రములు సుడి-
గాలి వలే, వారి గర్జన సింహము వలే.
29 వారు సింహ కిశోరములవలే గర్జించెదరు;
అవును వారు గర్జించెదరు, మరియు ఎరను పట్టు-
కొందురు, మరియు క్షేమముగా తీసుకొని-
పోవుదురు, మరియు ఎవరును విడిపించరు.
30 మరియు ఆ దినమున వారు సముద్రము
యొక్క గర్జన వలే వారికి వ్యతిరేకముగా
గర్జించుదురు; మరియు వారు భూమిపై చూచిన
యెడల, ఇదిగో అంధకారము మరియు దుఃఖము
మరియు ఆకాశమందు వెలుగు కూడ అంధకార-
మాయెను.

## అధ్యాయము 16

*యెషయా ప్రభువును చూచును—యెషయా యొక్క పాపములు క్షమించబడును—అతడు ప్రవచించుటకు పిలువబడును—క్రీస్తు బోధలను యూదులు తిరస్కరించుటను గూర్చి అతడు ప్రవచించును—ఒక శేషము తిరిగి వచ్చును—యెషయా 6 పోల్చుము. సుమారు క్రీ. పూ. 559—545. సం.*

రాజైన ఉజ్జియా మృతిచెందిన సంవత్సరమందు,
నేను ప్రభువును ఉన్నతమైన మరియు పైకెత్త-
బడిన సింహాసనము పైన కూర్చొని యుండుట
కూడ చూచితిని, మరియు ఆయన అంగీ అంచులు
దేవాలయము నిండుకొనెను.
2 దాని పైన సెరాపులు నిలిచెను. ప్రతి వానికి ఆరు
రెక్కలుండెను, రెంటితో అతడు తన ముఖమును
కప్పుకొనెను, మరియు రెంటితో అతడు తన
కాళ్ళను కప్పుకొనెను మరియు రెంటితో అతడు
ఎగిరెను.
3 మరియు ఒకనితో ఒకడు అరచి మరియు ఇట్లు
చెప్పిరి: సైన్యముల కధిపతి, పరిశుద్ధుడు,
పరిశుద్ధుడు, పరిశుద్ధుడు భూమియంతయు
ఆయన మహిమతో నిండియున్నది.
4 మరియు అరచిన వాని యొక్క స్వరము వలన
ద్వారము యొక్క కమ్ములు కదిలెను, మరియు
మందిరము ధూమముతో నిండెను.
5 అప్పుడు నేను చెప్పితిని: నాకు ఆపద;
ఏలయనగా, నేను నశించితిని; ఏలయనగా, నేను
అపవిత్రమైన పెదవులు కలవాడను; మరియు
అపవిత్రమైన పెదవులుగల జనుల మధ్య నేను
నివసించుచున్నాను; ఏలయనగా, నా కన్నులు
సైన్యముల కధిపతిని, రాజును చూచియున్నవి.
6 అప్పుడు ఆ సెరాపులలో ఒకడు, అతడు బలి-
పీఠము నుండి పటకారుతో తీసియున్న, మండు-
చున్న బొగ్గును తీసి తన చేతిలో కలిగియుండి నా
యొద్దకు ఎగిరివచ్చెను.
7 మరియు అతడు దానిని నానోటిపైన పెట్టెను
మరియు చెప్పెను: ఇదిగో, ఇది నీ పెదవులను

తాకెను; మరియు నీ దోషము తీసివేయబడినది
మరియు నీ పాపము విమోచింపబడినది.
8 నేనెవనిని పంపవలెను, మరియు మా
నిమిత్తము ఎవడు పోవునని చెప్పుచున్న ప్రభువు
యొక్క స్వరమును కూడ నేను వింటిని;
అప్పుడు, నేను ఇక్కడ ఉన్నాను, నన్ను పంపుము
అని నేనంటిని.
9 మరియు అతడు చెప్పెను; పొమ్ము మరియు ఈ
జనులతో చెప్పుము—మీరు నిజముగా విందురు
గాని, వారు గ్రహించ లేరు; మరియు మీరు
నిజముగా చూచెదరు గాని, వారు తెలుసుకొన
లేరు.
10 ఈ జనుల యొక్క హృదయము క్రొవ్వ-
జేయుము మరియు వారి చెవులు మందపరచి
మరియు వారి కన్నులు మూయుము—లేని
యెడల, వారు తమ కన్నులతోచూచి మరియు
తమ చెవులతో విని, మరియు తమ హృదయముతో
గ్రహించి, మరియు మనసు మార్చుకొని, మరియు
స్వస్థత పొందుదురు.
11 అప్పుడు నేను, ప్రభువా ఎంత కాలము అని
అడిగితిని? మరియు ఆయన నివసించు వాడు లేక
పట్టణములునూ మరియు మనుష్యుడు లేక
ఇండ్లునూ, మరియు దేశము బొత్తిగా నిర్జనమగు-
వరకు అని చెప్పెను.
12 మరియు ప్రభువు మనుష్యులను దూరముగా
తీసికొని పోవు వరకు, ఏలయనగా దేశము యొక్క
మధ్యలో ఒక గొప్ప త్యజింపు జరుగును.
13 కానీ, ఒక పదియవ భాగము ఇంకను అక్కడ
ఉండును, మరియు వారు తిరిగి వత్తురు, మరియు
ఆకులు రాల్చినప్పుడు వాటి మొద్దులు వాటి
యందు నిలిచి యుండు, సింధూర, మస్తకి
వృక్షముల వలే తినివేయబడుదురు; పరిశుద్ధమైన
సంతానము దాని మొద్దు అగును.

## అధ్యాయము 17

*ఎఫ్రాయిము మరియు సిరియా, యూదాకు వ్యతిరేకముగా యుద్ధము చేయుదురు—క్రీస్తు ఒక కన్యకకు జన్మించును—యెషయా 7 పోల్చుము. సుమారు క్రీ. పూ. 559—545. సం.*

మరియు ఇది జరిగెను, యూదా రాజైన ఉజ్జియా
కుమారుడైన, యోతాము కుమారుడునైన, ఆహాజు
దినములలో సిరియా రాజైన రెజీనును, ఇశ్రాయేలు
రాజును, రెమల్యా కుమారుడైన పెకహును
యుద్ధము చేయవలెనని యెరూషలేము మీదికి
వెళ్ళిరి గానీ, దాని మీద గెలువ లేక పోయిరి.
2 మరియు సిరియనులు ఎఫ్రాయిమీయులను
తోడు చేసుకొనిరని, దావీదు వంశస్థులకు చెప్ప-
బడెను, మరియు గాలికి అడవి యొక్క చెట్లు
కదలినట్లు వారి హృదయములును, మరియు వారి
జనుల హృదయములు కదిలెను.
3 అప్పుడు ప్రభువు యెషయాతో చెప్పెను:
ఆహాజు నెదుర్కొనుటకు నీవును మరియు నీ
కుమారుడైన షేయర్యాషూబును చాకిరేవు రహదారి
యందు పైకోనేటి యొక్క కాలువ కడకు పొమ్ము.
4 మరియు అతనితో చెప్పుము: శ్రద్ధగాను
మరియు నిశబ్దముగా నుండుము; భయపడకుము
లేక హృదయమందు పొగరాజుచున్న ఈ రెండు
కొరకంచు కొనలకు సిరియనులతో రెజీనును
మరియు రెమల్యా కుమారుని యొక్క కోపాగ్నికి
జడియకుము.
5 ఏలయనగా సిరియాయు, ఎఫ్రాయిమును
మరియు రెమల్యా కుమారుడును నీకు
వ్యతిరేకముగా కుట్ర చేసి ఇట్లు చెప్పిరి.
6 మనము యూదా దేశమునకు వ్యతిరేకముగా
ఎక్కిపోయి, మరియు దానిని విసిగించి, మరియు
దానిని విడదీసి మరియు దాని మధ్య ఒక రాజును,
అంతేకాకుండా టాబెయేలు యొక్క కుమారుని
నియమించెదము.
7 ప్రభువైన దేవుడు ఈలాగు చెప్పుచున్నాడు;
అది నిలువదు లేక అది జరుగదు.
8 ఏలయనగా, దమస్కు సిరియా రాజధాని,
మరియు దమస్కునకు రెజీను రాజు; మరియు
అరువది అయిదు సంవత్సరములు కాక మునుపు
ఎఫ్రాయిము, అది ఒక జనముగా ఉండకుండా
ముక్కలగును.
9 మరియు సమరయ ఎఫ్రాయిమునకు రాజధాని
మరియు సమరయకు రెమల్యా కుమారుడు రాజు;
మీరు నమ్మకుండిన యెడల, మీరు నిశ్చయముగా
స్థిరపడక యుందురు.
10 ఇంకను, ప్రభువు ఆహాజుతో మాట్లాడి
చెప్పెను:
11 నీ దేవుడైన ప్రభువును ఒక సూచన

నడుగుము; అది లోతులలోనిది లేక పైన ఎత్తుల-
లోనిది అడుగుము.
12 అయితే ఆహాజు చెప్పెను: నేను అడుగను
లేక ప్రభువును నేను శోధించను.
13 మరియు అతడు చెప్పెను: మీరు ఇప్పుడు
వినుడి, ఓ దావీదు వంశస్థులారా, మనుష్యులను
విసికించుట ఒక స్వల్ప విషయము కాదని, మీరు
నా దేవుని కూడ విసిగించెదరా?
14 కాబట్టి, ప్రభువు తానే ఒక సూచనను మీకు
ఇచ్చును—ఇదిగో, ఒక కన్యక గర్భము
ధరించును, మరియు ఒక కుమారుని కనును,
మరియు అతనికి ఇమ్మానుయేలు అని పేరు
పెట్టును.
15 అతడు కీడును విసర్జించి మరియు మేలును
కోరుకొనుట ఎరుగునట్లు అతడు వెన్న మరియు
తేనెను తినును.
16 ఏలయనగా కీడును విసర్జించుటకును
మరియు మేలును కోరుకొనుటకును ఆ బాలుడు
తెలుసుకొనుటకు ముందే, నీవు ద్వేషించు ఆ
దేశము దాని ఇద్దరు రాజుల చేత త్యజించబడును.
17 ప్రభువు నీ మీదికిని మరియు నీ జనము
మీదికినీ, మరియు నీ పితరుల కుటుంబము
మీదికినీ, ఎఫ్రాయిము, యూదా నుండి తొలగిన
దినము నుండి దాని దినములను, అష్షూరు
రాజును రప్పించును.
18 మరియు ఇది జరుగును, ఆ దినమున ప్రభువు
ఐగుప్తు మారుమూల భాగమందున్న జోరీగలను
మరియు అష్షూరు దేశములోని కందిరీగలను
పిలచును.
19 మరియు అవి వచ్చును మరియు అవన్నియు
నిర్మానుష్యమైన లోయలలోను మరియు బండల
సందులలోను మరియు ముండ్ల పొదలన్నిటి పైన
మరియు గడ్డి బీళ్ళన్నిటి పైన దిగి నిలచును.
20 అదే దినమున ప్రభువు కూలికి వచ్చు వానిని
మంగలికత్తి చేతను నది అవతలి నుండి వచ్చు
వారిచే క్షౌరము చేయించును, అనగా అష్షూరు
రాజు చేత తలను మరియు కాళ్ళ వెంట్రుకలను;
మరియు అది గడ్డమును కూడ గీచివేయును.
21 మరియు ఇది జరుగును, ఆ దినమున ఒక
మనుష్యుడు ఒక దూడను మరియు రెండు గొఱ్ఱె-
లను పెంచును.
22 మరియు ఇది జరుగును, అవి ఇచ్చు పాల
యొక్క సమృద్ధి వలన అతడు వెన్న తినును.
ఏలయనగా ఈ దేశములో విడువబడిన ప్రతివాడు
వెన్న మరియు తేనెను తినును.
23 మరియు ఆ దినమున ఇది జరుగును, వెయ్యి
వెండి నాణెముల విలువ గల వెయ్యి ద్రాక్ష చెట్లుండు
ప్రతి స్థలమును, గచ్చపొదలును మరియు ముళ్ళ-
పొదలకై యుండును.
24 దేశమంతయు గచ్చపొద మరియు ముళ్ళ
పొదలై యుండును గనుక బాణములు మరియు
విండ్లతో జనులు అక్కడికి వచ్చెదరు.
25 మరియు పార చేత త్రవ్వబడుచుండిన కొండ-
లన్నిటిలోనున్న గచ్చపొదలు, మరియు ముళ్ళ
పొదల యొక్క భయముచేతను అక్కడికి వెళ్ళరు.
అది ఎడ్లను తోలుటకును, మరియు హీనమైన
పశువులను త్రొక్కుటకును ఉపయోగమగును.

## అధ్యాయము 18

*క్రీస్తు ఒక అడ్డు రాయిగాను మరియు ఒక ఉపద్రవపు బండగాను ఉండును—ప్రభువును వెదకుడి, తొంగిచూచు మంత్రగాళ్లను కాదు—నడిపింపు కోసము ధర్మశాస్త్రము మరియు సాక్ష్యము వైపు తిరుగుడి—యెషయా 8 పోల్చుము. సుమారు క్రీ. పూ. 559–545. సం.*

అంతే కాకుండా ప్రభువు యొక్క వాక్యము నాతో
చెప్పెను: నీవు ఒక గొప్ప చుట్టను తీసికొని దాని
మీద ఒక మనుష్యుని యొక్క కలముతో మహేర్-
షాలాల్-హాష్-బజ్ ను గూర్చి వ్రాయుము.
2 మరియు నేను నా నిమిత్తము నమోదు
చేయుటకు నమ్మకమైన సాక్షులు, యాజకుడైన
ఊరియా మరియు యెబెరెక్యాయ కుమారుడైన
జకర్యాను తీసికొంటిని.
3 నేను ప్రవక్త్రి యొద్దకు వెళ్ళితిని. మరియు ఆమె
గర్భవతియై ఒక కుమారుని కనెను. అప్పుడు
ప్రభువు నాతో చెప్పెను: అతని పేరు మహేర్-
షాలాల్-హాష్-బజ్ అని పెట్టుము.
4 ఏలయనగా ఇదిగో, ఆ బాలుడు నా తండ్రీ
మరియు నా తల్లీ అని కేక పెట్టుటకు తెలివి కలిగి-
యుండక ముందు అష్షూరు రాజు యెదుట నుండి
దమస్కు యొక్క ధనము మరియు సమరయ
యొక్క దోపుడు సొమ్ము తీసికొని పోబడును.

5 ప్రభువు నాతో తిరిగి ఇంకను మాట్లాడి ఇట్లనెను.
6 ఏలయనగా, ఈ జనులు మెల్లగా పారు షిలోహు నీళ్ళు వద్దని చెప్పి రెజీను మరియు రెమల్యా కుమారుని యందు ఆనందించుచున్నారు కావున.
7 కాబట్టి ఇప్పుడు ఇదిగో, ప్రభువు బలమైన మరియు అనేకమైన నది యొక్క జలములను, అష్షూరు రాజును కూడా, మరియు అతని సమస్త మహిమను వారి పైకి తెచ్చును మరియు అతడు, అతని యొక్క కాలువలన్నిటి పైనను వచ్చును మరియు అతని ఒడ్డులన్నిటి మీదను పొర్లిపారును.
8 మరియు అతడు యూదాలో నుండి పోవును. అతడు పొర్లి ప్రవహించును మరియు పొర్లిపారును. అతడు మెడలోతు వరకు కూడ సమీపించును. మరియు ఓ ఇమ్మానుయేలూ, అతని రెక్కలు విప్పుట నీ దేశము వైశాల్యమంతటిని నింపివేయును.
9 ఓ జనులారా మీరు, మిమ్ములను మీరు కలసి రండి మరియు మీరు ముక్కలుగా విరుగ గొట్ట బడుదురు; మరియు దూరదేశస్థులైన మీరు చెవి యొగ్గుడి, మీరు నడుము కట్టుకొనుడి. మరియు మీరు ముక్కలుగా విరుగ గొట్ట బడుదురు; మీరు నడుము కట్టుకొనుడి మరియు మీరు ముక్కలుగా విరుగ గొట్టబడుదురు.
10 కలసి ఆలోచన చేయుడి మరియు అది వ్యర్థ-మగును. మాట పలుకుడి మరియు అది నిలువదు. ఏలయనగా దేవుడు మాతో నున్నాడు.
11 ఏలయనగా, ప్రభువు బలమైన హస్తముతో నాకు చెప్పి మరియు ఉపదేశించెను, ఈ జనుల మార్గమున నేను నడువ కూడదని చెప్పుచూ:
12 ఈ జనులు ఎవరిని ఒక సమాఖ్య అని చెప్పుదురో అది సమాఖ్య అని అనకుడి, వారు భయపడు దానికి భయపడకుడి, దిగులు పడకుడి.
13 సైన్యముల కధిపతియగు ఆయననే పరిశుద్ధ పరచుడి మరియు ఆయనను మీ భయము కానీయుడి మరియు మీ దిగులు ఆయన కోసమై యుండనీయ్యుడి.
14 మరియు ఆయన ఒక పరిశుద్ధ స్థలముగా కానీ, ఇశ్రాయేలు యొక్క రెండు కుటుంబములకు ఒక అడ్డు రాయిగాను మరియు ఒక ఉపద్రవపు బండగాను, యెరూషలేము యొక్క నివాసులకు ఒక బోనుగాను మరియు ఒక వలగాను ఉండును.
15 మరియు వారిలో అనేకులు తొట్రిల్లి మరియు పడి మరియు విరిగి మరియు వలలో చిక్కి మరియు పట్టుబడుదురు.
16 ఈ సాక్ష్యమును కట్టుము, ఈ చట్టమును నా శిష్యుల మధ్య ముద్రించుము.
17 మరియు యాకోబు వంశమునకు తన ముఖమును మరుగు చేసుకొనుచున్న ప్రభువు పైన నేను వేచియుందును మరియు నేను ఆయన కొరకు కనిపెట్టెదను.
18 ఇదిగో, నేను మరియు ప్రభువు నా కిచ్చిన పిల్లలు సీయోను కొండ మీద నివసించు సైన్యముల కధిపతి నుండి సూచనలుగాను మరియు మహత్కార్యములుగాను ఇశ్రాయేలు మధ్యనున్నాము.
19 మరియు వారు నీతో చెప్పుదురు: కర్ణపిశాచి గల వారి యొద్దకును మరియు కిచకిచలాడి మరియు గొణుగు మంత్రజ్ఞుల యొద్దకును వెళ్ళి విచారించుడు—జనులు తమ దేవుని విచారించ-వద్దా, సజీవులు మృతుల నుండి వినుట ఏల?
20 ధర్మశాస్త్రమును మరియు సాక్ష్యమును; మరియు వారు ఈ వాక్య ప్రకారము మాట్లాడని యెడల, అది వారి యందు ఎట్టి వెలుగు లేక-పోవుటను బట్టియే.
21 మరియు వారు దాని గుండా ఇబ్బంది పడుచూ, ఆకలిగొనిపోవుదురు. మరియు ఇది జరుగును, వారు ఆకలిగొనినప్పుడు, వారు కోప-పడుదురు, మరియు తమ రాజును మరియు తమ దేవుని శపించుదురు మరియు మీదికి చూతురు.
22 మరియు వారు భూమి తట్టు చూచుదురు మరియు బాధలును, మరియు అంధకారమును, దుస్సహమైన వేదనయు చూతురు మరియు అంధకారములోనికి త్రోలి వేయబడుదురు.

## అధ్యాయము 19

*యెషయా, మెస్సీయను గూర్చి పలుకును—అంధకారములోనున్న జనులు గొప్ప వెలుగును చూచెదరు—మనకు ఒక శిశువు జన్మించెను—అతడు శాంతి యొక్క రాజకుమారుడై యుండును మరియు దావీదు యొక్క సింహాసనము పైన పరిపాలించును—యెషయా 9 పోల్చుము. సుమారు క్రీ. పూ. 559—545. సం.*

అయినప్పటికినీ, ఆ అంధకారము ఆమె వేదన యందున్నంతగా ఉండదు. అప్పుడు మొదట ఆయన జెబులూను యొక్క దేశము మరియు నఫ్తాలి యొక్క దేశమును కొద్దిగా బాధించెను, మరియు తరువాత అతి తీవ్రముగా ఎఱ్ఱ సముద్రపు మార్గము గుండా జనముల యొక్క గలలియ లోని యోర్దాను అద్దరిని బాధించును.

2 అంధకారములో నడచిన జనులు ఒక గొప్ప వెలుగును చూచి యున్నారు. మరణచ్ఛాయ యొక్క దేశములో నివసించు వారికి, వారి మీద వెలుగు ప్రకాశించెను.

3 నీవు జాతిని వర్థిల్ల చేసియున్నావు మరియు సంతోషము వృద్ధి చేసియున్నావు—నీ ముందు వారు కోతకాలములోని సంతోషము వలే మరియు మనుష్యులు దోపుడు సొమ్ము పంచుకొనునప్పుడు వారు ఆనందించునట్లు సంతోషించుచున్నారు.

4 ఏలయనగా, నీవు అతని భారమైన కాడిని మరియు అతని భుజము పైని కర్రను, వాని బాధించువాని కర్రను విరిచి యున్నావు.

5 ఏలయనగా, యోధుని యొక్క ప్రతి యుద్ధము కలవరమైన శబ్దముతో నున్నది, మరియు వస్త్రములు రక్తములో పొర్లింపబడి; కానీ ఇది దహింపబడును మరియు అగ్నికి ఇంధనమగును.

6 ఏలయనగా, మనకు ఒక శిశువు పుట్టెను, మనకు ఒక కుమారుడు అనుగ్రహింపబడెను; మరియు ఆయన భుజము మీద రాజ్యభార-ముండును; మరియు ఆశ్చర్యకరుడు, ఆలోచనకర్త బలవంతుడైన దేవుడు, నిత్యుడగు తండ్రి, శాంతి యొక్క రాకుమారుడు అని అతనికి పేరు పెట్ట-బడును.

7 అతని ప్రభుత్వము మరియు సమాధానము యొక్క వృద్ధికి అంతము లేదు, దావీదు యొక్క సింహాసనముపైన మరియు అతని రాజ్యముపైన, దానిని ఇక మీదట నిరంతరము దానిని పాలించుటకు, మరియు న్యాయమైన తీర్పుతోను మరియు న్యాయముతోను దానిని స్థాపించుటకు. సైన్యముల కధిపతి యొక్క ఆసక్తి దీనిని నెరవేర్చును.

8 ప్రభువు యాకోబునకు తన వాక్యమును పంపెను, మరియు అది ఇశ్రాయేలుపై దిగి వచ్చెను.

9 మరియు జనులందరు తెలుసుకొందురు, గర్వము మరియు హృదయ కాఠిన్యముతో మాట్లాడు, ఎఫ్రాయిము మరియు సమరయ యొక్క నివాసులు కూడ.

10 ఇటుకలు క్రింద పడిపోయెను; కానీ, మనము చెక్కిన రాళ్ళతో కట్టుదము. రావి చెట్లు నరికి వేయ-బడెను; కానీ, మనము వాటిని దేవదారులుగా మార్చుదము.

11 కాబట్టి, ప్రభువు రెజిను యొక్క విరోధులను అతనిపై నియమించును, మరియు అతని విరోధు-లను కలిపి చేర్చును.

12 సిరియనులు ముందు, మరియు ఫిలిష్తీయులు వెనుక. మరియు వారు ఇశ్రాయేలును తెరచిన నోటితో మ్రింగి వేయుదురు; ఇదంతయూ జరిగినను, ఆయన కోపము తిరుగలేదు, కానీ ఆయన హస్తము ఇంకా చాపబడి యున్నది.

13 ఏలయనగా, జనులు తమను కొట్టువాని తట్టు తిరుగుట లేదు, లేక సైన్యముల కధిపతిని వెదుకుట లేదు.

14 కావున, ప్రభువు ఇశ్రాయేలు నుండి తలను మరియు తోకను, కొమ్మనూ, మరియు రెల్లును ఒక్క దినములోనే కొట్టివేయును.

15 ప్రాచీనుడు, అతడే తల; మరియు అబద్ధములు బోధించు ప్రవక్త, అతడే తోక.

16 ఏలయనగా, ఈ జనుల నాయకులు త్రోవ తప్పించువారు; మరియు వారి చేత నడిపింపబడిన వారు నశింతురు.

17 కావున, ప్రభువు వారి యవ్వనుల యందు ఎట్టి ఆనందము కలిగియుండడు. వారిలో తండ్రులు లేని వారు మరియు విధవరాండ్ర పైన కనికరము కలిగియుండడు; ఏలయనగా వారిలో ప్రతివాడు ఒక వేషధారి, మరియు ఒక దుర్మార్గుడు, మరియు ప్రతి నోరు మూర్ఖముగా మాట్లాడును. ఇదంతయూ జరిగినను, ఆయన కోపము తిరుగలేదు అయితే, ఆయన హస్తము ఇంకనూ చాపబడియున్నది.

18 ఏలయనగా, దుష్టత్వము అగ్నివలే మండు-చున్నది. అది గచ్చ పొదలను మరియు ముళ్ళ పొదలను కాల్చును మరియు అడవి పొదలలో రేగును మరియు అవి పొగవలే చుట్టుకొనుచు పైకి ఎగచును.

19 సైన్యముల కధిపతి యొక్క ఉగ్రత వలన దేశము అంధకారమాయెను, మరియు జనులు అగ్నికి ఇంధనమువలే నున్నారు. ఎవడును తన సహోదరుని విడచి పెట్టడు.

20 మరియు అతడు కుడి చేతి ప్రక్కన పట్టు-
కొనును మరియు ఆకలిగా యుండును; మరియు
అతడు ఎడమ చేతి ప్రక్కన తినును మరియు
వారు తృప్తి పొందక యుందురు, వారిలో ప్రతివాడు
తన బాహువు యొక్క మాంసమును తినును.
21 మనష్షే, ఎఫ్రాయిమును; మరియు ఎఫ్రాయిము,
మనష్షేను; వారు కలసి యూదాకు వ్యతిరేకముగా
ఉందురు; ఇదంతయు జరిగిననూ, ఆయన కోపము
తిరుగలేదు. కానీ ఆయన హస్తము ఇంకా చాచి-
యున్నది.

## అధ్యాయము 20

*అష్షూరు యొక్క నాశనము రెండవ రాకడ సమయమున దుర్మార్గుల యొక్క నాశనమునకు గుర్తుగా ఉన్నది—ప్రభువు తిరిగి వచ్చిన తరువాత కొద్దిమంది జనులు విడిచి పెట్టబడుదురు—ఆ దినమున యాకోబు శేషము తిరిగి వచ్చును—యెషయా 10 పోల్చుము. సుమారు క్రీ. పూ. 559–545. సం.*

అన్యాయమైన విధులను విధించు వారికి, మరియు
వారు చేసిన బాధకరమైన శాసనములను వ్రాయు
వారికి ఆపద.
2 అక్కరలో ఉన్నవారిని న్యాయము నుండి
తిరస్కరించుటకు, మరియు నా జనులలోని పేదల
నుండి వారి హక్కును తీసివేయుటకు, విధవరాండ్రు
వారికి ఆహారముగా ఉండునట్లు, తండ్రి లేని వారి
యొద్ద నుండి దొంగిలించుటకును.
3 మరియు మీరు దర్శన దినమందు ఏమి
చేయుదురు, మరియు దూరము నుండి వచ్చు
ఒంటరితనమందు? మీరు ఎవరి యొద్దకు
సహాయము కొరకు పారిపోవుదురు? మరియు మీ
మహిమను ఎక్కడ దాచుకొందురు?
4 నేను లేకుండా వారు బందీల క్రింద వంగుదురు,
మరియు వారు హతులైన వారి క్రింద పడుదురు;
ఇదంతయు జరిగిననూ ఆయన కోపము తిరుగ-
లేదు; కానీ ఆయన హస్తము ఇంకా చాచబడి-
యున్నది.
5 ఓ అష్షూరీయుడా నా యొక్క కోప దండమా
మరియు వారి చేతిలోని కర్రయే వారి ఆగ్రహమై-
యున్నది.
6 నేను అతనిని ఒక వేషధారియైన జనము-
నకు వ్యతిరేకముగా పంపెదను, మరియు నా
ఉగ్రతకు పాత్రులగు జనులను దోపుడు-
సొమ్ముగా దోచుకొనుటకును మరియు కొల్ల-
గొట్టుటకును మరియు వీధుల యొక్క బురద
వలే వారిని త్రొక్కించుటకును, నేను అతనికి
ఆజ్ఞ ఇచ్చెదను.
7 కానీ, అతడు ఆలాగున అనుకొనడు, లేక
అతని హృదయము అట్లు ఆలోచించదు; కానీ,
అతని హృదయము నందు నాశనము చేయ-
వలెననియు చాల జనములను నిర్మూలము
చేయవలెనని యున్నది.
8 ఏలయనగా, అతడు చెప్పుచున్నాడు: నా
రాకుమారులందరు పూర్తిగా మహారాజులు కారా?
9 కల్నో, కర్కెమీషు వలే లేదా? హమాతు,
అర్పదు వలే లేదా? సమరయ, దమస్కు వలే లేదా?
10 ఏలాగున నా హస్తము చేత విగ్రహముల
యొక్క రాజ్యములు స్థాపించెనో మరియు వాటి
చెక్కిన విగ్రహములు యెరూషలేము యొక్క
మరియు సమరయ యొక్క వాటిని మించినవి.
11 మరి నేను సమరయకును మరియు ఆమె
విగ్రహములకును చేసియున్నట్లుగా, యెరూషలేము-
నకును మరియు ఆమె విగ్రహములకును
చేయవలదా?
12 ఇప్పుడు ఇది జరుగును, సీయోను కొండ-
మీదను యెరూషలేము మీదను ప్రభువు తన
కార్యమంతయు నెరవేర్చినప్పుడు, నేను అష్షూరు
రాజు యొక్క క్రొవ్విన హృదయము యొక్క
ఫలమును, మరియు అతని అహంకారపు చూపుల
మహిమను శిక్షించెదను.
13 ఏలయనగా అతడు చెప్పెను: నా బాహు-
బలము చేతను, మరియు నా బుద్ధి చేతను, నేను
ఈ కార్యములను చేసితిని; ఏలయనగా, నేను
వివేకిని; మరియు నేను జనముల యొక్క
సరిహద్దులను కదల్చివేసితిని మరియు వారి
ఖజానాలను దోచుకొంటిని మరియు నేను ఒక
బలిష్ఠుడైన మనుష్యుని వలే నివాసులను
పడవేసితిని.
14 మరియు నా చేయి పక్షిగూడు వలే జనముల
యొక్క ఐశ్వర్యములను కనుగొనెను; మరియు
ఒకడు విడువబడిన గుడ్లను ఏరుకొనునట్లు, నేను
సమస్త భూమిని కూర్చితిని; మరియు రెక్కను

ఆడించు, లేక నోరు తెరచు, లేక కిచకిచలాడు
వాడెవ్వడూ లేకపోయెను.
15 గొడ్డలి తనతో నరకు వానికి వ్యతిరేకముగా
తాను అతిశయపడునా? రంపము తనను ఆడించు
వానికి వ్యతిరేకముగా తనను హెచ్చించుకొనునా?
దండము దాని నెత్తు వానికి వ్యతిరేకముగా తనను
ఆడించునట్లును, లేక అది చక్క కానట్లు దండము
దానినదే పైకి ఎత్తి నట్లునూ.
16 కావున ప్రభువు, సైన్యముల కధిపతి అతని
బలిసిన వారి మధ్యకు బక్కతనమును పంపును;
మరియు అతని మహిమ క్రింద ఆయన అగ్ని
యొక్క జ్వాల వంటి జ్వాలను రాజేయును.
17 మరియు ఇశ్రాయేలు యొక్క వెలుగు ఒక
అగ్నివలేనుండును మరియు ఆయన పరిశుద్ధుడు
ఒక జ్వాలవలెను మరియు మండును మరియు
అతని గచ్చపొదలను మరియు అతని ముళ్ళ పొద-
లను ఒకే దినమున కాల్చివేయును.
18 మరియు అతని అడవి యొక్క మహిమను
మరియు అతని ఫలవంతమైన పొలము యొక్కయు,
ఆత్మ మరియు శరీరముతో సహా కాల్చివేయును;
మరియు అవి ఒక ధ్వజమును పట్టుకొని పోవు
వాడు మూర్ఛపోయినప్పుడు ఉన్నట్లు ఉండును.
19 మరియు అతని అడవి చెట్ల శేషము,ఒక
బాలుడు వాటిని వ్రాయగలుగునట్లు కొద్దిగా
నుండును.
20 మరియు ఇది జరుగును, ఆ దినమున ఇశ్రా
యేలు యొక్క శేషమును మరియు యాకోబు
యొక్క కుటుంబములో తప్పించుకొనిన వారును,
తమను కొట్టిన వానిపైన ఇక ఏ మాత్రము ఆధార-
పడరు, కానీ సత్యమందు ఇశ్రాయేలీయుల యొక్క
పరిశుద్ధుడైన ప్రభువు పైనే ఆధారపడుదురు.
21 శేషము తిరిగి వచ్చును, మరిముఖ్యముగా,
యాకోబు యొక్క శేషము కూడ బలవంతుడైన
దేవుని తట్టు తిరుగును.
22 ఏలయనగా, నీ జనులైన ఇశ్రాయేలీయులు
సముద్రపు ఇసుక వలే ఉన్నప్పటికినీ, వారిలో
శేషమే తిరిగి వచ్చును; శాశించిన నాశనము నీతితో
పొంగిపొర్లును.
23 ఏలయనగా, సైన్యముల కధిపతియైన దేవుడు
సమస్త దేశమును కూడ నాశనము చేయ
సంకల్పించెను.
24 కాబట్టి, సైన్యముల కధిపతియైన దేవుడు
ఇట్లు చెప్పుచున్నాడు, సీయోనులో నివసించు-
చున్న ఓ నా జనులారా, అష్షూరునికి భయ-
పడకుడి; అతడు ఐగుప్తీయులను అనుసరించి
కర్రతో నిన్ను కొట్టును మరియు నీకు
వ్యతిరేకముగా తన దండమును ఎత్తును.
25 మరి ఇంకా కొద్దికాలము, మరియు ఉగ్రత
ఆగును, మరియు వారి నాశనమందు నా కోపము
చల్లారును.
26 మరియు హోరేబు బండ యొద్ద మిద్యాను
యొక్క హతమును బట్టి సైన్యముల కధిపతి తన
కొరడాను వాని మీద పురిగొలుపును; మరియు
అతని దండము సముద్రముపైనున్నట్లు ఆయన
దానిని ఐగుప్తును చెసిన మాదిరిగా పైకి ఎత్తును.
27 మరియు ఇది జరుగును, ఆ దినమున నీ
భుజము మీద నుండి అతని భారము, మరియు నీ
మెడ మీద నుండి అతని కాడి తీసివేయబడును
మరియు అభిషేకము కారణముగా కాడి నాశనము
చేయబడును.
28 అతడు ఆయాతునకు వచ్చెను, అతడు
మిగ్రోనునకు పోయెను. మిక్మషు వద్ద తన
వాహనములను నిలిపి వేసెను.
29 వారు కొండ సందు దాటి వెళ్ళియున్నారు.
వారు గెబవద్ద తమ బస చేసియున్నారు; రామాతు
భయముతో నున్నది. సౌలు యొక్క గిబియా
పారిపోయెను.
30 ఓ గల్లీము యొక్క కుమారీ స్వరము నెత్తుము;
ఓ ధీనమైన అనాతోతు దానిని లాయీషునకు
వినబడనిమ్ము.
31 మద్మేనా తొలగిపోయెను. గిబిము నివాసులు
పారిపోవుటకు తమను తాము సమకూర్చు కొను-
చున్నారు.
32 ఆ దినమున అతడు నోబులో ఇంకనూ
నిలిచియుండగానే; అతడు సీయోను కుమారి
యొక్క పర్వతమయిన యెరూషలేము యొక్క
కొండ మీద తన చెయ్యి ఆడించును.
33 ఇదిగో, ప్రభువు, సైన్యముల కధిపతి
భీకరముగా కొమ్మలను తెగగొట్టును; మరియు
ఆకారము నందు ఎత్తైనవి నరకబడును. మరియు
గర్విష్ఠులు అణచబడుదురు.
34 మరియు ఆయన అడవి పొదలను

ఇనుముతో కొట్టివేయును, మరియు లెబనోను ఒక బలవంతుని చేత కూలిపోవును.

## అధ్యాయము 21

*యెష్షయి యొక్క మొద్దు (క్రీస్తు) నీతి యందు తీర్పు తీర్చును—వెయ్యేళ్ళ పరిపాలనలో దేవుని యొక్క జ్ఞానము భూమిని కప్పును—ప్రభువు ఒక ధ్వజము నెత్తును మరియు ఇశ్రాయేలును కూర్చును—యెషయా 11 పోల్చుము. సుమారు క్రీ. పూ. 559–545. సం.*

మరియు యెష్షయి మొద్దు నుండి ఒక చిగురు పుట్టును మరియు అతని వేరుల నుండి ఒక కొమ్మ ఎదుగును.

2 మరియు ప్రభువు యొక్క ఆత్మ అతనిపై నిలుచును, ఆత్మ యొక్క జ్ఞానము మరియు వివేకము, ఆ ఆత్మ యొక్క ఆలోచన మరియు బలము, ఆ ఆత్మ యొక్క తెలివి మరియు ప్రభువు యొక్క భయము;

3 మరియు ప్రభువు యొక్క భయమందు చురుకైన వివేచన గలవానిగా అతనిని చేయును. మరియు అతడు తన కంటి చూపును బట్టి తీర్పుతీర్చడు, అతడు విను దానిని బట్టి విమర్శ చేయడు.

4 కానీ, నీతితో బీదలకు అతడు తీర్పుతీర్చును మరియు భూనివాసులలో దీనులైన వారికి యదార్థముగా విమర్శ చేయును; మరియు తన వాగ్దండము చేత అతడు లోకమును కొట్టును మరియు తన పెదవుల ఊపిరి చేత అతడు దుష్టులను సంహరించును.

5 మరియు అతని నడుమునకు నీతియు మరియు అతని తుంట్లకు విశ్వాస్యతయు నడికట్టుగా ఉండును.

6 తోడేలు కూడ గొఱ్ఱెపిల్లతో వాసము చేయును మరియు చిఱుతపులి మేకపిల్లతో పండుకొనును మరియు దూడయు మరియు కొదమ సింహమును మరియు బలిసిన కోడెయు కూడి యుండును; మరియు ఒక చిన్న బాలుడు వాటిని నడిపించును.

7 మరియు ఆవు మరియు ఎలుగుబంటి కలిసి మేయును. వాటి పిల్లలు కలసి పండుకొనును. మరియు ఎద్దు వలే సింహము గడ్డి మేయును.

8 మరియు పాలు కుడుచు పిల్ల నాగుపాము పుట్ట మీద ఆటలాడును మరియు మిడినాగు పుట్ట మీద పాలు విడిచిన పిల్ల తన చేయి పెట్టును.

9 నా పరిశుద్ధ పర్వతమందంతటను అవి హాని చేయవు, నాశనము చేయవు, ఏలయనగా సముద్రము జలముతో నిండి యున్నట్లు లోకము ప్రభువును గూర్చిన జ్ఞానముతో నిండి యుండును.

10 మరియు ఆ దినమున యెష్షయి యొక్క వేరు ఒకటి ఉండును, అది జనులకు ఒక ధ్వజముగా నిలుచును; అన్యులు దానిని వెదకుదురు; మరియు ఆయన విశ్రాంతి మహిమకరమైనదిగా ఉండును.

11 మరియు ఇది జరుగును, ఆ దినమున ప్రభువు విడువబడిన తన జనుల యొక్క శేషమును, అష్షూరులో నుండియు మరియు ఐగుప్తులో నుండియు మరియు పత్రోసులో నుండియు మరియు కూషులో నుండియు మరియు ఏలాములో నుండియు మరియు షినారులో నుండియు మరియు హమాతులో నుండియు మరియు సముద్ర ద్వీపములలో నుండియు తిరిగి పొందుటకు రెండవ మారు తన చేతిని చాచును.

12 మరియు జనముల కొరకు ఒక ధ్వజమును ఆయన నిలువ బెట్టును మరియు ఇశ్రాయేలీయుల యొక్క భ్రష్టులను పోగుచేయును, మరియు భూమి యొక్క నాలుగు మూలల నుండి చెదరిపోయిన యూదా వారిని సమకూర్చును.

13 ఎఫ్రాయిము యొక్క మత్సరము పోవును మరియు యూదా యొక్క విరోధులు కొట్టివేయబడుదురు; ఎఫ్రాయిము యూదా యందు మత్సరపడడు, యూదా ఎఫ్రాయిమును బాధించడు.

14 కానీ, వారు ఫిలిష్తీయుల భుజముల పైన పడమటి వైపునకు ఎగిరిపోవుదురు, వారు ఏకీభవించి తూర్పు వారిని దోచుకొందురు. ఎదోమును మరియు మోయాబును వారు తమ చేతులు వేసెదరు మరియు అమ్మోనీయుల సంతానము వారికి లోబడును.

15 మరియు ప్రభువు ఐగుప్తు సముద్రము యొక్క నాలుకను పూర్తిగా నాశనము చేయును. మరియు తన బలమైన గాలి చేత తన చేతిని నది మీద ఆడించును మరియు దానిని ఏడు వాగులుగా మొత్తును మరియు మనుష్యులు దానిని పాడి చెప్పులతో దాటునట్లు చేయును.

16 మరియు అష్షూరు నుండి విడువబడిన ఆయన జనుల శేషమునకు ఐగుప్తు దేశము నుండి అతడు బయటికి వచ్చిన దినమున ఇశ్రాయేలుకు ఉన్నట్లే ఒక రహదారి ఉండును.

## అధ్యాయము 22

*వెయ్యేళ్ళ పరిపాలన దినమున మనుష్యులందరు ప్రభువును స్తుతించెదరు—ఆయన వారి మధ్య నివసించును — యెషయా 12 పోల్చుము. సుమారు క్రీ. పూ. 559—545. సం.*

మరియు ఆ దినమున మీరు ఈలాగందురు: ఓ ప్రభువా నేను నిన్ను స్తుతించెదను; నీవు నా మీద కోపపడినప్పటికినీ, నీ కోపము తిరిగిపోయెను మరియు నీవు నన్ను ఓదార్చియున్నావు.

2 ఇదిగో, దేవుడు నాకు రక్షణయై యున్నాడు; నేను నమ్ముదును మరియు భయపడను. ఏలయనగా ప్రభువైన యెహోవాయే నా బలము మరియు నా గీతము. ఆయనే నా రక్షణ కూడ ఆయెను.

3 కావున, మీరు ఆనందముతో రక్షణ యొక్క ఊటలలో నుండి నీళ్ళు చేదుకొందురు.

4 మరియు ఆ దినమున మీరు చెప్పుదురు: ప్రభువును స్తుతించుడి, ఆయన నామమున ప్రార్థన చేయుడి, జనుల మధ్య ఆయన క్రియలను ప్రకటించుడి, ఆయన నామము ఘనమైనదని ప్రకటించుడి.

5 ప్రభువునకు పాడుడి; ఏలయనగా ఆయన శ్రేష్ఠమైన పనులను చేసెను. భూమి యందంతట ఇది తెలియబడెను.

6 సీయోను యొక్క నివాసీ, నీవు కేకవేయుము మరియు ఉత్సాహధ్వని చేయుము. ఏలయనగా నీ మధ్యన ఇశ్రాయేలు యొక్క పరిశుద్ధుడు ఘనుడై-యున్నాడు.

## అధ్యాయము 23

*బబులోను యొక్క నాశనము రెండవ రాకడ సమయమున జరుగు నాశనమునకు ఒక సూచన అయియున్నది—అది ఉగ్రత మరియు ప్రతీకారము యొక్క దినమై యుండును — బబులోను (లోకము) శాశ్వతముగా పడిపోవును—యెషయా 13 పోల్చుము. సుమారు క్రీ. పూ. 559—545. సం.*

ఆమోజు కుమారుడైన యెషయా చూచిన, బబులోను యొక్క భారము.

2 మీరు ఎత్తైన పర్వతము పైన ధ్వజము పైకి నిలువబెట్టుడి, వారి ప్రధానుల యొక్క ద్వారములలో ప్రవేశించునట్లు వారి స్వరమును ఎలుగెత్తుడి, చెయ్యి ఊపుడి.

3 నా ప్రతిష్ఠులను నేను ఆజ్ఞాపించియున్నాను నేను నా బలవంతులను కూడ పిలిచితిని, ఏలయనగా నా కోపము నా ఉన్నతస్థితి యందు ఆనందించు వారిపై లేదు.

4 బహుజనుల యొక్క ఘోష వలే పర్వతములలోని జన సమూహము యొక్క శబ్దము, సమకూడి వచ్చు రాజ్యముల జనముల యొక్క అల్లరి శబ్దము. సైన్యముల కధిపతి యుద్ధమునకై సేనలను సమకూర్చుచున్నాడు.

5 వారు ఒక దూరదేశము నుండి వచ్చుచున్నారు, ఆకాశపు అంచు నుండి, మరిముఖ్యముగా ప్రభువు, మరియు ఆయన క్రోధము యొక్క ఆయుధములును, సర్వదేశమును పాడుచేయుటకు వచ్చుచున్నారు.

6 మీరు ప్రలాపించుడి, ఏలయనగా ప్రభువు యొక్క దినము సమీపముగానున్నది. అది సర్వశక్తుని నుండి ఒక నాశనము వలే వచ్చుచున్నది.

7 కావున, బాహువులన్నియు దుర్బలమగును, ప్రతివాని గుండె కరిగిపోవును.

8 మరియు వారు భయముతోనుందురు; వేదనలు మరియు దుఃఖములు వారిని పట్టుకొనును, ఒకరితో మరొకరు ఆశ్చర్యము చెందుదురు; వారి ముఖములు జ్వాలల వలే ఉండును.

9 ఇదిగో ప్రభువు యొక్క దినము, కౄరమైన ఉగ్రతతోను మరియు ప్రచండమైన కోపముతోను, దేశమును పాడుచేయుటకు వచ్చును. మరియు దాని పాపులను దానిలో ఉండకుండ ఆయన నాశనము చేయును.

10 ఏలయనగా ఆకాశ నక్షత్రములును మరియు దాని యొక్క నక్షత్ర రాశులును తమ వెలుగు నియ్యవు, సూర్యుడు తన మార్గమున చీకటి

యగును మరియు చంద్రుడు ఆమె వెలుగును
ప్రకాశించనియ్యడు.
11 మరియు నేను కీడును బట్టి లోకమును
మరియు దుర్మార్గులను వారి యొక్క దోషములను
బట్టి వారిని శిక్షించెదను. నేను అహంకారుల
అతిశయమును మాన్పించెదను, మరియు
బలత్కారుల గర్వమును అణచివేసెదను.
12 బంగారము కంటే ఒక మనుష్యుని, ఓఫీరు
యొక్క సువర్ణము కంటే ఒక మనుష్యుని కూడ
నేను ఎక్కువ శ్రేష్ఠముగా చేసెదను.
13 కావున, నేను ఆకాశములను ఊపెదను
మరియు భూమి ఆమె స్థానము నుండి తొలగి-
పోవును సైన్యముల కధిపతి యొక్క ఉగ్రత
యందు మరియు ఆయన తీవ్ర కోపము యొక్క
దినము నందు.
14 మరియు అది తరుమబడిన జింక వలెను
మరియు ఏ మనిషి తీసుకొనని ఒక గొఱ్ఱె
వలెను ఉండును; మరియు వారిలో ప్రతివాడు తన
స్వజనుల తట్టు తిరుగుదురు, మరియు ప్రతివాడు
తన స్వదేశమునకు పారిపోవును.
15 గర్విష్ఠుడైన ప్రతివాడు పొడవబడును. అవును
మరియు దుష్టులతో చేరిన ప్రతివాడు ఖడ్గము
చేత కూలును.
16 వారి కన్నుల యెదుటనే వారి పసిపిల్లలు
కూడ ముక్కలుగా కొట్టబడుదురు. వారి ఇండ్లు
దోచుకొనబడును మరియు వారి భార్యలు చెఱుప-
బడుదురు.
17 ఇదిగో, వారికి వ్యతిరేకముగా నేను మాదీయు-
లను పురిగొలిపెదను, వారు వెండిని మరియు
బంగారమును లక్ష్యము చేయరు, వారు దాని
యందు ఆనందించరు.
18 వారి విండ్లు యౌవనస్థులను ముక్కలుగా
పడగొట్టును; మరియు గర్భఫలముపైన వారు
జాలిపడరు; వారి కన్నులు పిల్లలను చూచి
కరుణించవు.
19 మరియు బబులోను, రాజ్యముల యొక్క
మహిమ, కల్దీయుల ఘనత యొక్క సౌందర్యమును,
దేవుడు నాశనము చేసిన సొదొమ మరియు
గొమొఱ్ఱల వలే అగును.
20 అది మరెన్నడును నివాసపరచబడదు,
తరము నుండి తరము వరకు అది నివసించబడదు;
లేక అరబీయుడు అక్కడ గుడారము వేయడు, లేక
గొఱ్ఱెల కాపరులు తమ దొడ్లను చేయరు.
21 కానీ, ఎడారి యొక్క క్రూర మృగములు
అక్కడ పండు కొనును, మరియు వారి ఇండ్లు
అరిచే జంతువులతో నిండియుండును; మరియు
గుడ్లగూబలు అక్కడ నివసించును, మరియు
అక్కడ సాతైరులు నాట్యము చేయును.
22 మరియు ద్వీపముల యొక్క క్రూర మృగములు
వారి నిర్జనమైన ఇండ్లలోను, మరియు నక్కలు వారి
సుఖవిలాసమందిరములోను మొరలిడును; మరియు
ఆమె సమయము సమీపించనున్నది మరియు
ఆమె దినము పొడిగింపబడదు. ఏలయనగా నేను
ఆమెను త్వరగా నాశనము చేయుదును; అవును,
ఏలయనగా నేను నా జనులకు కనికరముగా
నుందును, కానీ దుర్మార్గులు నశించెదరు.

## అధ్యాయము 24

*ఇశ్రాయేలు సమకూర్చబడును మరియు వెయ్యేళ్ళ పాలన యొక్క విశ్రాంతిని అనుభవింతురు—లూసిఫరు తిరుగుబాటు నిమిత్తము పరలోకము నుండి బయటికి త్రోసివేయబడెను—ఇశ్రాయేలు బబులోను (లోకము) పై గెలుపు పొందును—యెషయా 14 పోల్చుము. సుమారు క్రీ. పూ. 559—545. సం.*

ఏలయనగా ప్రభువు యాకోబుపై కనికరించును,
మరియు ఇంకను ఇశ్రాయేలును ఎన్నుకొనును,
మరియు వారిని వారి స్వదేశములో స్థిరపరుచును;
మరియు పరదేశులు వారితో కలియుదురు,
మరియు వారు యాకోబు కుటుంబమును హత్తు-
కొందురు.
2 మరియు జనులు వారిని తీసుకొందురు
మరియు వారిని వారి స్థలమునకు, మరి-
ముఖ్యముగా దూరము నుండి భూమి యొక్క
అంచుల వరకు; మరియు వారు తమ వాగ్దాన
దేశములకు తిరిగి వచ్చెదరు. మరియు ఇశ్రాయేలు
వంశస్థులు వారిని స్వాధీన పరచుకొందురు,
మరియు ప్రభువు యొక్క దేశము దాసులకుగాను
మరియు పనికత్తెలకుగాను ఉండును; మరియు
వారు తమను బందీలుగా చేసిన వారిని, బందీలుగా

తీసుకొందురు; మరియు వారు తమను బాధించిన
వారిని ఏలుదురు.
3 మరియు ఇది జరుగును, ప్రభువు నీకు విశ్రాంతి-
నిచ్చు ఆ దినమున నీ బాధ నుండి మరియు నీ
భయము నుండి, మరియు నీ చేత చేయించబడిన
కఠిన దాస్యము నుండి.
4 మరియు ఇది జరుగును, ఆ దినమందు
బబులోను రాజునకు వ్యతిరేకముగా నీవు ఈ
సామెత ఎత్తెదవు మరియు చెప్పెదవు. బాధించిన
వాడు ఎట్లు ఆగెను, బంగారు పట్టణము ఎట్లు
నశించెను.
5 ప్రభువు దుష్టుల కర్రను పాలకుల యొక్క
సార్వభౌమత్వమును విరిచెను.
6 జనులను ఉగ్రత యందు మానక కొట్టిన
వాడు, జనములను కోపముతో ఏలిన వాడు
హింసించబడుచున్నాడు, మరియు ఎవడును
అడ్డగించడు.
7 భూమి యంతయు విశ్రమించుచున్నది మరియు
నిశబ్దముగానున్నది; వారు పాడసాగుచున్నారు.
8 అవును, తమాల వృక్షములు నీకై ఆనందించు-
చున్నవి మరియు లెబనోను దేవదారు వృక్షములు
కూడ ఇట్లనుచూ: నీవు క్రింద పడినప్పటి నుండి
కట్టెలు కొట్టువాడెవడును మాపైకి రాలేదు.
9 నరకము క్రింద నుండి నీవు వచ్చునప్పుడు
నిన్ను కలియుటకు కదిలినది; అది నీ కొరకు
మృతులను పురిగొలుపుచున్నది, భూమి యొక్క
సమస్త ప్రధానులను కూడ; అది జనముల యొక్క
రాజులందరినీ వారి సింహాసనముల నుండి లేపి
యున్నది.
10 వారందరు మాట్లాడి నీతో ఇట్లందురు, నీవు
కూడా మావలే బలహీనుడ వైతివా? నీవు కూడా
మాబోటి వాడవైతివా?
11 నీ వైభవము సమాధిలోనికి తీసుకొని
రాబడెను; నీ స్వర మండలముల శబ్దము వినబడ
లేదు; నీ క్రింద పురుగు వ్యాపించినది మరియు
పురుగులు నిన్ను కప్పును.
12 నీవెట్లు పరలోకము నుండి పడితివి, ఓ
లూసిఫరు, వేకువ కుమారుడా! జనములను
బలహీన పరచిన నీవు నేలమట్టుకు నరకబడితివా?
13 ఏలయనగా, నీవు నీ హృదయమందు ఇట్లను-
కొంటివి, నేను పరలోకములోనికి ఆరోహణ-
మగుదును, నేను నా సింహాసనమును దేవుని
నక్షత్రములకు పైగా హెచ్చించెదను; నేను ఉత్తర
దిక్కున ఉన్న సభాపర్వతము మీద కూడా
కూర్చుందును.
14 నేను మేఘ మండలముల ఎత్తుల మీదికి
ఆరోహణమగుదును; నేను మహోన్నతుని వలే
ఉందును.
15 అయినప్పటికినీ, నీవు నరకమునకు క్రిందికి,
గోతి యొక్క మూలలకు తేబడుదువు.
16 నిన్ను చూచువారు సానుభూతి లేక నిన్ను
చూచి మరియు నిన్ను తలపోయుదురు మరియు
ఇట్లందురు: ఇతడేనా భూమిని కంపింపజేసి
రాజ్యములను వణకించిన మనుష్యుడు.
17 మరియు లోకమును అరణ్యముగా చేసి
మరియు దాని పట్టణములను నాశనము చేసి
మరియు తాను చెరపట్టిన వారి బందీ గృహము-
లను తెరువని వాడు?
18 జనముల యొక్క రాజులందరు, అంతే-
కాకుండా వారందరు, వారిలో ప్రతివాడు తన
స్వంత గృహము నందు, మహిమలో నిద్రించు-
చున్నారు.
19 కానీ నీవు, నీ సమాధి నుండి ఒక హేయ-
మయిన కొమ్మ వలే, మరియు ఖడ్గము చేత
పొడువబడి, సంహరింపబడిన వారి యొక్క శేషము
వలే, గోతి యొక్క రాళ్ళ యొద్దకు దిగుచున్న వారి
వలే; పాదముల క్రింద త్రొక్కబడిన శవము వలే
బయట పడవేయబడి యున్నావు.
20 నీవు, నీ దేశమును పాడుచేసి మరియు నీ
జనులను సంహరించినందువలన నీవు సమాధి
యందు వారితో కలిసియుండవు; దుష్టుల
సంతానము ఎన్నడును ఖ్యాతి పొందదు.
21 వారి పితరుల దోషమును బట్టి వారు పెరుగ-
కుండ, లేక భూమిని స్వాధీన పరచు కొనకుండ,
లేక లోకము యొక్క ముఖమును పట్టణములతో
నింపకుండునట్లు, అతని సంతానము కొరకు
వధ్య స్థలము సిద్ధ పరచుడి.
22 ఏలయనగా నేను వారి మీదకు వ్యతిరేకముగా
పైకి లేచెదనని సైన్యముల కధిపతి చెప్పుచున్నాడు,
మరియు బబులోను నుండి నామము, మరియు
శేషము, మరియు కుమారుని మరియు మేనల్లుని
కొట్టివేసెదనని ప్రభువు చెప్పుచున్నాడు.

23 నేను దానిని తుంబోడికి కూడా
స్వాధీనముగా చేయుదును నీటి మడుగుల గాను;
మరియు నాశనమను చీపురుకట్టతో నేను దానిని
తుడిచివేయుదునని సైన్యముల కధిపతి చెప్పు-
చున్నాడు.
24 సైన్యముల కధిపతి ప్రమాణము చేసి
చెప్పెను: నేను యోచించినట్లు అది నిశ్చయముగా
జరుగును. మరియు నేను ఉద్దేశించినట్లు అది
స్థిరపడును.
25 నేను అష్షూరును నా దేశములోనికి తెచ్చెదను
మరియు నా పర్వతముల పైన, అతనిని పాదముల
క్రింద త్రొక్కుదును; అప్పుడు వాని కాడి వారిపై
నుండి తొలగిపోవును మరియు వాని భారము వారి
భుజముల మీద నుండి తొలగిపోవును.
26 సర్వలోకమును గూర్చి నేను ఉద్దేశించిన
ఉద్దేశమిదే, మరియు జనములందరి మీద చాప-
బడిన బాహువు ఇదే.
27 ఏలయనగా సైన్యముల కధిపతి ఉద్దేశించి
యున్నాడు మరియు ఎవడు రద్దు పరచగలడు?
మరియు ఆయన బాహువు చాపబడి యున్నది,
మరియు ఎవడు దానిని త్రిప్పును?
28 రాజైన ఆహాజు మరణించిన సంవత్సరమందు
ఈ దర్శనము వచ్చెను.
29 సమస్త పాలస్తీనా, నిన్ను కొట్టిన వాని యొక్క
దండము విరువబడెనని నీవు సంతోషించకుము.
ఏలయనగా సర్పబీజము నుండి మిడునాగు
పుట్టును మరియు అతని ఫలము భయంకరమైన
ఎగిరే సర్పము.
30 మరియు పేదల జ్యేష్ఠులు ఆరగించెదరు
మరియు అక్కరలో ఉన్నవారు సురక్షితముగా
పండుకొందురు; మరియు నేను కరవు చేత నీ
బీజమును చంపెదను మరియు అతడు నీ
శేషమును హతము చేయును.
31 ఓ ద్వారమా ప్రలాపించుము, ఓ పట్టణమా
రోదించుము, సంపూర్ణ పాలస్తీనా నీవు కరిగించ-
బడి యున్నావు. ఏలయనగా, ఉత్తర దిక్కు నుండి
పొగ వచ్చుచున్నది, మరియు ఏ ఒక్కడును అతని
నిర్ణయ కాలములలో ఒంటరిగా ఉండడు.
32 ఏది అప్పుడు జనముల యొక్క దూతలకు
ప్రత్యుత్తరమిచ్చును? ప్రభువు సీయోనును స్థాపించి
యున్నాడు మరియు ఆయన జనులలో పేదలైన
వారు దాని యందు నమ్ముకొనెదరు.

## అధ్యాయము 25

*నీఫై సరళత్వమందు సంతోషించును—యెషయా యొక్క ప్రవచనములు అంత్య దినములలో అర్థము చేసుకొనబడును—యూదులు బబులోను నుండి తిరిగి వచ్చెదరు, మెస్సీయను సిలువ వేయుదురు మరియు చెదరిపోవుదురు మరియు శిక్షింపబడుదురు—వారు మెస్సీయ యందు విశ్వసించినప్పుడు పునఃస్థాపించబడుదురు—ఆయన మొదటి సారి లీహై యెరూషలేము వదలి వెళ్ళిన ఆరువందల సంవత్సరముల తరువాత వచ్చును—నీఫైయులు మోషే ధర్మశాస్త్రమును అనుసరించుదురు, మరియు ఇశ్రాయేలు యొక్క పరిశుద్ధుడైన క్రీస్తు నందు విశ్వాసముంచెదరు. సుమారు క్రీ. పూ. 559–545. సం.*

ఇప్పుడు నీఫైయను నేను, నేను వ్రాసిన యెషయా
యొక్క నోటి ద్వార పలుకబడిన మాటలను గూర్చి
కొంత మాట్లాడెదను. ఏలయనగా ఇదిగో,
యెషయా నా జనులు అనేకులు గ్రహించుటకు
కష్టమైన అనేక వాక్యములను పలికెను. ఏలయనగా
యూదుల మధ్య ప్రవచన విధానమును గూర్చి
వారెరుగరు.
2 ఏలయనగా నీఫైయను నేను, యూదుల
యొక్క విధానమును గూర్చి అనేక విషయము-
లను వారికి బోధించలేదు. ఏలయనగా వారి
యొక్క క్రియలు అంధకారము యొక్క క్రియలై
యుండెను మరియు వారి యొక్క కార్యములు
హేయకరమైన కార్యములై యుండెను.
3 ఇప్పుడు నేను నా జనులకు, ఇక పైన నేను
వ్రాయు ఈ వాక్యములను పొందబోవు వారి కందరికి
వారు దేవుని యొక్క తీర్పులను, ఆయన పలికి-
యున్న మాట ప్రకారము, అవి సమస్త జనముల
పైన వచ్చునని ఎరుగునట్లు వ్రాయుచున్నాను.
4 ఇప్పుడు ఇశ్రాయేలు వంశస్థులైన ఓ నా
జనులారా ఆలకించుడి, మరియు నా మాటలకు
చెవి యొగ్గుడి; ఏలయనగా యెషయా యొక్క
మాటలు మీకు సరళముగా లేనప్పటికినీ,
ప్రవచనము యొక్క ఆత్మతో నింపబడిన
వారందరికి అవి సరళముగా ఉన్నవి; కానీ నేను
నా యందున్న ఆత్మను బట్టి మీకు ఒక ప్రవచనము
నిచ్చుచున్నాను. ఇప్పుడు, నా తండ్రితో పాటు

యెరూషలేము నుండి బయటికి నేను వచ్చిన
సమయము నుండి, నాలోనున్న సరళత్వమును
బట్టి నేను ప్రవచించెదను; ఏలయనగా ఇదిగో
వారు నేర్చుకొనునట్లు నా జనులతో సరళముగా
నుండుట యందు నా ఆత్మ ఆనందించును.
5 అవును, మరియు నా ఆత్మ యెషయా యొక్క
మాటల యందు ఆనందించును, ఏలయనగా నేను
యెరూషలేము నుండి బయటికి వచ్చితిని మరియు
నా కన్నులు యూదుల యొక్క క్రియలను
చూచి యుండెను, మరియు యూదులు ప్రవక్తల
వాక్యములను గ్రహించిరని నేనెరుగుదును
మరియు యూదులకు బోధింపబడినట్లు వారికి
బోధింపబడితేనే తప్ప, యూదులకు చెప్పబడిన
వాక్యములను గ్రహించగలిగిన ఇతర జను-
లెవ్వరును లేరు.
6 కానీ ఇదిగో, నీఫైయను నేను నా పిల్లలకు
యూదుల యొక్క పద్ధతి ప్రకారము బోధించ లేదు;
కానీ ఇదిగో, నేను స్వయముగా యెరూషలేము వద్ద
నివసించితిని; అందువలన, దాని చుట్టూ నున్న
ప్రాంతములను గూర్చి నేనెరుగుదును మరియు
యెషయా పలికిన దానినంతటిని బట్టి యూదుల
మధ్య జరిగిన దానిని నా పిల్లలకు వివరించితిని,
దేవుని తీర్పులను గూర్చి నేను నా పిల్లలకు చెప్పి-
యుంటిని, మరియు నేను వాటిని వ్రాయను.
7 కానీ ఇదిగో నా సరళతను బట్టి, నేను నా
ప్రవచనమును సాగించుచున్నాను, దాని యందు
ఏ మనుష్యుడు పొరపడడని నేనెరుగుదును;
అయినప్పటికినీ యెషయా యొక్క ప్రవచనములు
నెరవేరు దినములలో అవి ఎప్పుడు జరుగునో ఆ
కాలములను మనుష్యులు నిశ్చయముగా ఎరిగి-
యుందురు.
8 అందువలన అవి నరుల యొక్క సంతానము-
నకు విలువైనవి మరియు అవి కావని తలంచు-
వానితో నేను ప్రత్యేకముగా మాట్లాడుదును
మరియు మాటలను నా స్వజనమునకే పరిమితము
చేసెదను; ఏలయనగా అవి అంత్యదినములలో
గొప్ప విలువైనవిగా ఉండునని నేను ఎరుగుదును;
ఏలయనగా ఆ దినమందు వారు వాటిని
గ్రహించెదరు; అందువలన, వారి మేలుకొరకు
నేను వాటిని వ్రాసితిని.
9 మరియు పాపమును బట్టి యూదుల మధ్య ఒక
తరము నాశనము చేయబడినట్లు, వారి పాపము-
లను బట్టి ఒక తరము నుండి మరియొక తరము
వరకు వారు కూడ నాశనము చేయబడిరి; మరియు
ప్రభువు యొక్క ప్రవక్తలు వారికి ముందుగా
చెప్పకుండా వారెవరును ఎన్నడును నాశనము
చేయబడలేదు.
10 అందువలన, నా తండ్రి యెరూషలేమును
వదలిన తరువాత వెంటనే, వారిపైకి వచ్చు
నాశనమును గూర్చి వారికి తెలియజేయబడెను;
అయినప్పటికినీ వారు తమ హృదయములను
కఠినపరచుకొనిరి; మరియు నా ప్రవచనము
ప్రకారము బబులోను లోనికి చెరగా కొనిపోబడిన
వారు తప్ప, మిగిలిన వారు నాశనము చేయబడిరి.
11 మరియు ఇప్పుడు, నాలో ఉన్న ఆత్మను బట్టి
దీనిని నేను చెప్పుచున్నాను; మరియు వారు కొని-
పోబడినప్పటికినీ, వారు తిరిగి వచ్చెదరు మరియు
యెరూషలేము దేశమును స్వాధీన పరచుకొందురు;
అందువలన వారి యొక్క స్వాస్థ్యమైన దేశము-
నకు వారు తిరిగి పునఃస్థాపించబడుదురు.
12 కానీ ఇదిగో, వారు యుద్ధములు మరియు
యుద్ధములను గూర్చిన వదంతులు కలిగి
యుందురు; మరియు తండ్రి యొక్క
అద్వితీయునిగా పుట్టిన కుమారుడు, అంతే-
కాకుండా, పరలోకము మరియు భూమి యొక్క
తండ్రి, వారికి తనను తాను శరీరము నందు
ప్రత్యక్ష పరచుకొను దినము వచ్చినప్పుడు,
ఇదిగో వారి యొక్క పాపములు మరియు వారి
హృదయముల యొక్క కఠినత్వము మరియు వారి
మెడబిరుసు తనమును బట్టి వారు అతనిని
తిరస్కరించుదురు.
13 ఇదిగో, వారు అతనిని సిలువ వేయుదురు;
మరియు ఆయన ఒక సమాధిలో మూడు రోజుల
పాటు ఉంచబడిన తరువాత ఆయన మృతులలో-
నుండి తన రెక్కల యందు స్వస్థత కలిగి లేచును;
మరియు ఆయన నామమునందు విశ్వసించు
వారందరు దేవుని రాజ్యమందు రక్షింపబడుదురు;
అందువలన నా ఆత్మ ఆయనను గూర్చి
ప్రవచించుటకు సంతోషించును, ఏలయనగా
నేను ఆయన దినమును చూచితిని మరియు నా
హృదయము ఆయన పరిశుద్ధ నామమును ఘన-
పరచును.
14 మరియు ఇదిగో, ఇది జరుగును, మెస్సీయ
మృతులలో నుండి లేచిన తరువాత, మరియు తన

జనులకు తన నామమందు విశ్వాసముంచిన
వారందరికి తనను ప్రత్యక్ష పరచుకొనిన తరువాత,
ఇదిగో యెరూషలేము తిరిగి నాశనము చేయ-
బడును; ఏలయనగా దేవునికిని మరియు ఆయన
సంఘము యొక్క జనులకును వ్యతిరేకముగా
పోరాడు వారికి ఆపద.
15 అందువలన యూదులు సమస్త జనముల
మధ్య చెదరగొట్టబడుదురు; మరియు బబులోను
కూడ నాశనము చేయబడును; అందువలన
యూదులు ఇతర జనముల ద్వారా చెదరగొట్ట-
బడుదురు.
16 మరియు వారు చెదరగొట్టబడిన తరువాత
మరియు అనేక తరముల పాటు ఇతర జనముల
ద్వారా ప్రభువైన దేవుడు వారిని శిక్షించి, అంతే-
కాకుండా తరము నుండి తరము వరకు క్రీస్తు
నందు, దేవుని యొక్క కుమారుని, మరియు నరుల
జాతియంతటికీ, అపరిమితమైన ప్రాయశ్చిత్తమందు
విశ్వసించుటకు వారు ఒప్పింపబడువరకు—
మరియు వారు క్రీస్తు నందు విశ్వసించి, మరియు
ఆయన నామమందు తండ్రిని శుద్ధ హృదయముల-
తోను మరియు శుభ్రమైన హస్తములతోను
ఆరాధించి మరియు, మరియొక మెస్సీయ కొరకు
ఇక ఏమాత్రము ఎదురు చూడని దినము వచ్చి-
నపుడు, అప్పుడు ఆ సమయమున వారు ఈ
విషయములను విశ్వసించుట అత్యవసరమగు
దినము వచ్చును.
17 మరియు ప్రభువు రెండవ పర్యాయము తన
జనులను వారి యొక్క తప్పిపోయిన మరియు
పతనమైన స్థితి నుండి పునఃస్థాపించుటకు తన
చేతిని తిరిగి నిలుపును. అందువలన ఆయన
నరుల యొక్క సంతానము మధ్య ఒక ఆశ్చర్య
క్రియ మరియు ఒక అద్భుతమును చేయుటకు
మొదలు పెట్టును.
18 అందువలన ఆయన తన మాటలను వారి-
కిచ్చును. ఆ మాటలు వారిని అంత్యదినమున
తీర్పు తీర్చును. ఏలయనగా అవి వారికి, వారి చేత
తిరస్కరించబడిన నిజమైన మెస్సీయాను గూర్చి
వారిని ఒప్పించుటకు, మరియు ఒక మెస్సీయ
రావలెనని వారు ఇక ఏమాత్రము ఎదురు చూడ-
నవసరము లేదని వారిని ఒప్పించు ఉద్దేశమునకై
ఇవ్వబడినవి. ఏలయనగా జనులను మోసపుచ్చు
ఒక అబద్ధ మెస్సీయ తప్ప మరెవడును రాడు;
ఏలయనగా ప్రవక్తలచే చెప్పబడిన మెస్సీయ
ఒక్కడే మరియు ఆ మెస్సీయ యూదుల చేత
తిరస్కరింపబడు అతడే.
19 ఏలయనగా ప్రవక్తల యొక్క మాటల
ప్రకారము, మెస్సీయ నా తండ్రి యెరూషలేమును
వదలిన సమయము నుండి ఆరువందల
సంవత్సరములకు వచ్చును; మరియు ప్రవక్తల
యొక్క మాటల ప్రకారము మరియు దేవుని
యొక్క దేవదూత యొక్క మాట ప్రకారము,
ఆయన పేరు దేవుని యొక్క కుమారుడైన యేసు
క్రీస్తై యుండును.
20 మరియు ఇప్పుడు నా సహోదరులారా, మీరు
పొరపడకుండునట్లు నేను స్పష్టముగా చెప్పితిని;
మరియు ప్రభువైన దేవుడు జీవించి యుండగా
ఐగుప్తు దేశము నుండి ఇశ్రాయేలును బయటికి
తీసికొని వచ్చి మరియు మోషే, జనములు వారు
విషసర్పముల చేత కాటువేయబడిన తరువాత,
అతడు వారి యెదుట పైకెత్తిన సర్పము వైపు వారు
కన్ను లెత్తి చూచిన యెడల, వారిని స్వస్థ-
పరచునట్లు అతనికి శక్తినిచ్చి మరియు అతడు
బండను కొట్టునట్లును మరియు దాని నుండి
జలములుపొంగి వచ్చునట్లును కూడ అతనికి శక్తి
నిచ్చెను; అవును ఇదిగో నేను మీకు చెప్పు-
చున్నాను, ఈ విషయములు నిజమైనట్లు మరియు
ప్రభువైన దేవుడు జీవించి యుండగా, ఈ యేసు
క్రీస్తు తప్ప మనుష్యుడు రక్షింపబడుటకు నేను
చెప్పియున్న దానిని బట్టి ఆకాశము క్రింద ఇయ్య-
బడిన ఇతర నామమేదియు లేదు.
21 అందువలన ఈ హేతువును బట్టి, ప్రభువైన
దేవుడు, నేను వ్రాయుచున్న ఈ వాక్యములు
భద్రము చేయబడునని మరియు కాపాడబడునని
మరియు తరము నుండి తరమునకు నా
సంతానమునకు అందజేయబడునని నాతో
వాగ్దానము చేసెను, భూమి నిలచియున్నంత
కాలము అతని సంతానము నాశనము కాదని
యోసేపునకు చేయబడిన వాగ్దానము నెరవేరు-
నట్లునూ.
22 అందువలన ఈ వాక్యములు భూమి నిలచి-
యున్నంత కాలము తరము నుండి తరమునకు
వెళ్లును; మరియు అవి దేవుని యొక్క చిత్తము

మరియు ఇష్టమును బట్టి వెళ్ళును; మరియు వాటిని కలిగియున్న జనములు వ్రాయబడియున్న మాటలను బట్టి వాటిచే తీర్పుతీర్చబడుదురు.

23 ఏలయనగా క్రీస్తు నందు విశ్వాసముంచమని మరియు దేవునితో సమాధానపడుడని మా సంతానమును మరియు మా సహోదరులను కూడ ఒప్పించుటకు మేము వ్రాయుటకు శ్రద్ధగా కృషి చేయుచున్నాము; ఏలయనగా మనము సమస్తము చేసిన తర్వాత కూడ మనము కృప చేతనే రక్షింపబడియున్నామని మేము ఎరుగుదుము.

24 మరియు అయినప్పటికినీ, మేము క్రీస్తు నందు విశ్వసించుచున్నను, మేము మోషే ధర్మశాస్త్రమును అనుసరించుచున్నాము మరియు ధర్మశాస్త్రము నెరవేరు వరకు క్రీస్తు వైపు నిలకడగా ఎదురు చూచుచున్నాము.

25 ఏలయనగా ఈ ఉద్దేశము నిమిత్తము ధర్మశాస్త్రము ఇయ్యబడెను; అందువలన ధర్మశాస్త్రము మా కొరకు మృతమాయెను మరియు మేము మా విశ్వాసమును బట్టి క్రీస్తు నందు సజీవులముగా చేయబడియున్నాము; అయినప్పటికినీ ఆజ్ఞలను బట్టి మేము ధర్మశాస్త్రమును అనుసరించుచున్నాము.

26 మరియు మేము క్రీస్తు గురించి మాట్లాడుచున్నాము, మేము క్రీస్తు నందు ఆనందించుచున్నాము, మేము క్రీస్తు గురించి బోధించుచున్నాము, మేము క్రీస్తును గూర్చి ప్రవచించుచున్నాము, మరియు మేము, మా ప్రవచనములను బట్టి మా పిల్లలు వారి యొక్క పాపముల యొక్క నివృత్తి కొరకు వారు ఏ మూలాధారమును చూడవలెనో మా సంతానము తెలుసుకొనునట్లు వ్రాయుచున్నాము.

27 అందువలన, మేము ధర్మశాస్త్రమును గూర్చి మా సంతానము ధర్మశాస్త్రము యొక్క మృతమైన స్థితిని తెలుసుకొనునట్లు మాట్లాడుచున్నాము; మరియు వారు, ధర్మశాస్త్రము యొక్క మృతమైన స్థితిని ఎరుగుట ద్వారా, క్రీస్తు నందున్న ఆ జీవము కొరకు నిరీక్షించునట్లు మరియు ధర్మశాస్త్రము ఏ ఉద్దేశము నిమిత్తము ఇయ్యబడినదో ఎరిగియుందురు; మరియు ధర్మశాస్త్రము క్రీస్తు నందు నెరవేరిన తరువాత, వారు తమ హృదయములను ఆయనకు వ్యతిరేకముగా కఠిన పరచుకొను అవసరము ధర్మశాస్త్రమును వదలి వేయవలసినప్పుడు ఉండదు.

28 మరియు ఇప్పుడు ఇదిగో, నా జనులారా మీరు మెడబిరుసు గల జనులు. ఇప్పుడు నేను మీతో స్పష్టముగా మీరు అపార్థము చేసుకొనకుండునట్లు చెప్పియున్నాను; మరియు నేను పలికియున్న మాటలు మీకు వ్యతిరేకముగా ఒక సాక్ష్యము వలే నిలచును; ఏలయనగా ఏ మనుష్యునికైనను సరియైన మార్గము బోధించుటకు అవి చాలును; ఏలయనగా సరియైన మార్గము క్రీస్తు నందు విశ్వసించుట మరియు ఆయనను తిరస్కరింపకుండుటయే; ఏలయనగా ఆయనను తిరస్కరించి మీరు ప్రవక్తలను మరియు ధర్మశాస్త్రమును కూడ తిరస్కరించుదురు.

29 మరియు ఇప్పుడు ఇదిగో మీతో, నేను సరియైన మార్గము క్రీస్తునందు విశ్వసించి మరియు ఆయనను తిరస్కరించకుండుటయేనని చెప్పుచున్నాను; మరియు క్రీస్తు ఇశ్రాయేలు యొక్క పరిశుద్ధుడు; ఇప్పుడు మీరు ఆయన యెదుట క్రిందికి వంగి నమస్కరించవలెను మరియు మీ పూర్ణ బలము, మనస్సు మరియు శక్తి తోను మరియు మీ సంపూర్ణ ఆత్మతోను ఆయనను ఆరాధించుడి మరియు మీరిది చేసిన యెడల, మీరే విధముగాను త్రోసివేయబడరు.

30 మరియు అవసరమైనంత మట్టుకు, మోషేకు ఇయ్యబడిన ధర్మశాస్త్రము నెరవేరు వరకు దేవుని యొక్క ఆచరణలు మరియు విధులు మీరు అనుసరించవలెను.

## అధ్యాయము 26

*క్రీస్తు, నీఫైయులకు పరిచర్య చేయును—నీఫై తన జనుల యొక్క నాశనమును ముందుగా చూచును—వారు ధూళి నుండి మాట్లాడుదురు—అన్యులు అసత్య సంఘములను మరియు రహస్య కూడికలను నిర్మించుదురు—ప్రభువు, యాజక వంచనలను ఆచరించకూడదని మనుషులను నిషేధించుచున్నాడు. సుమారు క్రీ. పూ. 559—545. సం.*

మరియు నాపిల్లలారా మరియు నాసహోదరులారా, క్రీస్తు మృతులలో నుండి లేచిన తరువాత, అతడు

తనను మీకు కనబరచుకొనును, మరియు అతడు
మీతో పలుకు మాటలే మీరు ఆచరించవలసిన
ధర్మశాస్త్రము.
2 ఏలయనగా ఇదిగో నేను అనేక తరములు
గడచిపోవునని మరియు గొప్ప యుద్ధములు
మరియు వివాదములు నా జనుల మధ్య కలుగు-
నని నేను చూచియున్నానని మీతో చెప్పు-
చున్నాను.
3 మరియు మెస్సీయ వచ్చిన తరువాత, ఆయన
పుట్టుక యొక్క మరియు ఆయన మరణము
యొక్క మరియు పునరుత్థానమును గూర్చిన
సూచనలు నా జనులకు ఇవ్వబడును; మరియు
గొప్పదిగాను మరియు భయంకరమైనదిగాను ఆ
దినము దుర్మార్గులకు ఉండును; ఏలయనగా వారు
నశించెదరు; మరియు వారు ప్రవక్తలను మరియు
పరిశుద్ధులను వారు బయటికి త్రోసివేసి మరియు
వారిని రాళ్ళతో కొట్టి, మరియు వారిని సంహరించిన
కారణముగా నశించెదరు; అందువలన పరిశుద్ధుల
యొక్క రక్తము యొక్క మొర వారికి వ్యతిరేకముగా
నేలలో నుండి దేవుని యొద్దకు ఆరోహణమగును.
4 ఇప్పుడు గర్విష్ఠులైన వారందరు మరియు
దుర్మార్గము చేయు వారు, రాబోవు దినము వారిని
కాల్చివేయును అని సైన్యముల కధిపతి చెప్పు-
చున్నాడు. ఏలయనగా వారు దుబ్బవలే ఉందురు.
5 మరియు ప్రవక్తలను మరియు పరిశుద్ధులను
చంపు వారిని, భూమి యొక్క లోతులు వారిని
మ్రింగివేయునని సైన్యముల కధిపతి చెప్పు-
చున్నాడు; మరియు పర్వతములు వారిని కప్పి-
వేయును మరియు సుడిగాలులు వారిని దూరముగా
ఎత్తుకొని పోవును మరియు కట్టడములు వారిపై
కూలును మరియు వారిని ముక్కలుగా నలుగ-
గొట్టును మరియు వారిని పిండి వలే నూరును.
6 మరియు వారు ఉరుములతోను మరియు
మెరుపులతోను మరియు భూకంపములతోను,
మరియు సకలవిధముల నాశనములతోను
దర్శింపబడుదురు; ఏలయనగా ప్రభువు యొక్క
కోపాగ్ని వారిపై మండును మరియు వారు దుబ్బు
వలే నుందురు మరియు ఆ రాబోవు దినము వారిని
కాల్చివేయునని సైన్యముల కధిపతి చెప్పు-
చున్నాడు.
7 ఓ ఆ భాద మరియు నా జనులలో సంహరింప-
బడిన వారి నష్ఠమును బట్టి నా ఆత్మ యొక్క వేదన!
ఏలయనగా నీఫైయను నేను దానిని చూచి
యుంటిని మరియు అది ప్రభువు సముఖము
యెదుట నన్ను దహించివేయుచున్నది. కానీ మీ
యొక్క మార్గములు న్యాయమైనవని, నేను నా
దేవునికి మొరపెట్ట వలయును:
8 కానీ ఇదిగో సమస్త హింసను ఎదురుకొని,
ప్రవక్తల మాటలను ఆలకించి మరియు వారిని
నాశనము చేయక, అయితే క్రీస్తు కొరకు ఇయ్య-
బడిన సూచనల కొరకు నిలకడగా ఎదురు చూచు
నీతిమంతులు—ఇదిగో వారే నశించని వారు.
9 అయితే, పరిశుద్ధ కుమారుడు వారికి ప్రత్యక్ష-
మగును; మరియు ఆయన వారిని స్వస్థపరచును
మరియు మూడు తరములు గడచిపోవు వరకు,
వారు ఆయనతో సమాధానము కలిగియుందురు
మరియు నాలుగవ తరములో అనేకులు పరిశుద్ధత
యందు గడచిపోవుదురు.
10 మరియు ఈ క్రియలు జరిగినప్పుడు, నా
జనులకు ఒక వేగమైన నాశనము వచ్చును;
ఏలయనగా నా ఆత్మ బాధలను ఎదురుకొనినను
నేను దానిని చూచియున్నాను; ఇప్పుడు అది
జరుగునని నేనెరుగుదును; మరియు వారు
శూన్యమునకు తమను అమ్ముకొందురు; ఏలయనగా
వారి గర్వము మరియు వారి మూర్ఖత్వమునకు
బహుమానముగా వారు నాశనమును పొందుదురు;
ఏలయనగా వారు అపవాదికి లోబడి మరియు
వెలుగును కాక అంధకారము యొక్క కార్యము-
లను ఎన్నుకొందురు, కాబట్టి వారు నరకమునకు
దిగి పోవలెను.
11 ఏలయనగా ప్రభువు యొక్క ఆత్మ ఎల్లప్పుడు
నరునితో పోరాడదు; మరియు ఆత్మ నరునితో
పోరాడుట చాలించినప్పుడు, అప్పుడు వేగమైన
నాశనము వచ్చును; మరియు ఇది నా ఆత్మను
బాధించుచున్నది.
12 మరియు యూదులను యేసే ఆ క్రీస్తని,
ఒప్పించుటను గూర్చి నేను మాట్లాడి యున్నట్లు,
అన్యులు కూడ యేసే క్రీస్తని నిత్యదేవుడని
ఒప్పించబడుట అవసరమైయున్నది.
13 మరియు ఆయన తనను, ఆయన యందు
విశ్వాసముంచు వారందరికి, అంతేకాకుండా ప్రతి
జనము, వంశము, భాష మరియు ప్రజలకు, వారి
విశ్వాసమును బట్టి నరుల యొక్క సంతానము
మధ్య బలమైన అద్భుతములు, సూచక క్రియలను

మరియు ఆశ్చర్యములను చేయుచూ పరిశుద్ధాత్మ
యొక్క శక్తిద్వారా ప్రత్యక్ష పరచుకొనును.
14 అయితే ఇదిగో నేను అంత్యదినములను
గూర్చి; ప్రభువైన దేవుడు ఈ వాక్యములను నరుల
యొక్క సంతానమునకు ముందుకు తెచ్చు ఆ
దినములను గూర్చి మీకు ప్రవచించుచున్నాను.
15 నా సంతానము మరియు నా సహోదరుల
యొక్క సంతానము అవిశ్వాసము నందు క్షీణించి
మరియు అన్యులచేత శిక్షింపబడిన తరువాత;
అవును ప్రభువైన దేవుడు వారి చుట్టూ వారికి
వ్యతిరేకముగా శిబిరము వేసి మరియు వారికి వ్యతి
రేకముగా దిబ్బతో ముట్టడి వేసి మరియు వారికి
వ్యతిరేకముగా కోటలు కట్టిన తరువాత మరియు
వారు ఇక లేకుండునట్లు కూడా, వారు ధూళిలో
క్రిందికి అణచబడిన తరువాత, అయినప్పటికీ
పరిశుద్ధుల యొక్క మాటలు వ్రాయబడును మరియు
విశ్వాసుల ప్రార్థనలు వినబడును మరియు
అవిశ్వాసము నందు క్షీణించిన వారు అందరూ
మరువబడరు.
16 ఏలయనగా నాశనము చేయబడియున్నవారు
నేల నుండి వారితో మాట్లాడుదురు, మరియు వారి
వాక్కు క్రింద ధూళిలో నుండి వచ్చును మరియు
వారి స్వరము ఒక కర్ణపిశాచి కలవానివలే ఉండును.
ఏలయనగా ప్రభువైన దేవుడు అతనికి అది నేల
నుండి వచ్చుచున్నట్లు కూడా, అతడు వారిని
గూర్చి గుసగుసలాడునట్లును శక్తి నిచ్చును;
మరియు వారి వాక్కు ధూళిలో నుండి గుసగుస-
లాడును.
17 ఏలయనగా ప్రభువైన దేవుడు ఇట్లు చెప్పు-
చున్నాడు: వారు వారి మధ్య చేయబడు కార్యము-
లను వ్రాయుదురు మరియు అవి ఒక గ్రంథము
నందు వ్రాయబడును మరియు ముద్రవేయబడును
మరియు అవిశ్వాసమందు క్షీణించిన వారు వాటిని
పొందరు; ఏలయనగా వారు దేవుని వస్తువులను
నాశనము చేయటకు ప్రయత్నించెదరు.
18 అందువలన నాశనము చేయబడిన వారు
వేగముగా నాశనము చేయబడిరి; మరియు వారి
యొక్క భయంకరుల సమూహము గాలికి ఎగురు
పొట్టువలె ఉండును—అవును ప్రభువు ఇట్లు
చెప్పుచున్నాడు: ఇది ఒక్క క్షణములోనే హఠాత్తుగా
జరుగును—
19 మరియు ఇది జరుగును, అవిశ్వాసమందు
క్షీణించిన వారు అన్యుల యొక్క హస్తము చేత
బాధింపబడుదురు.
20 మరియు అన్యులు తమ నేత్రముల యొక్క
గర్వమందు ఎత్తబడి యున్నారు మరియు వారి
అవరోధము యొక్క గొప్పతనమును బట్టి
తొట్రుపడియున్నారు, అందును బట్టి వారు అనేక
సంఘములను నిర్మించిరి; అయినప్పటికినీ వారు
దేవుని యొక్క శక్తిని మరియు అద్భుతములను
తిరస్కరించెదరు, మరియు తాము లాభము పొంది
మరియు పేదల ముఖముల పైన రుబ్బునట్లు, తమ
స్వంత జ్ఞానమును మరియు తమ స్వంత
పాండిత్యమును తమకు తామే బోధించు కొందురు.
21 మరియు అసూయలు, మరియు జగడములు,
మరియు ద్వేషమును కలుగజేయు అనేక
సంఘములు నిర్మించబడియున్నవి.
22 మరియు రహస్య కూడికలు కూడ పురాతన
కాలములలో ఉన్నట్లు కూడా, అపవాది యొక్క
కలయికలను బట్టి ఉన్నవి, ఏలయనగా అతడు ఈ
క్రియలన్నిటి యొక్క స్థాపకుడు; అవును నరహత్య
మరియు అంధకారము యొక్క కార్యముల యొక్క
స్థాపకుడు; మరిముఖ్యముగా మరియు అతడు
వారిని తన బలమైన త్రాళ్ళతో శాశ్వతముగా
బంధించు వరకు అతడు వారిని మెడపట్టి ఒక
మెత్తని తాడుతో నడిపించును.
23 ఏలయనగా ఇదిగో నా ప్రియమైన
సహోదరులారా, ప్రభువైన దేవుడు అంధకారములో
పని చేయడని నేను మీతో చెప్పుచున్నాను.
24 ఆయన లోకమునకు, అది ప్రయోజనకర-
మైనదయితే తప్ప దేనిని చేయడు; ఏలయనగా
ఆయన లోకమును ప్రేమించెను, ఆయన తన
స్వప్రాణమును పెట్టి ఆయన మనుష్యులందరినీ
తన వైపు ఆకర్షించునట్లు కూడా. అందువలన
వారాయన రక్షణలో పాలు పొందకూడదని ఎవనిని
ఆయన ఆజ్ఞాపించడు.
25 ఇదిగో నా యొద్ద నుండి తొలగి పొమ్మని
చెప్పుచూ, ఆయన ఎవరికైనను కేక పెట్టెనా?
ఇదిగో నేను లేదని మీతో చెప్పుచున్నాను; కానీ
భూమి యొక్క అంచుల నుండి మీరందరు నా
యొద్దకు రండి, పాలు మరియు తేనె ధనము
లేకుండనే మరియు వెల లేకుండనే కొనుడని
ఆయన చెప్పుచున్నాడు.
26 ఇదిగో ఆయన ఎవరినైనను సమాజ

మందిరములలోనుండి బయటికి, లేక ఆరాధనా మందిరముల నుండి బయటికి వారు వెడలి-పోవలెనని ఆజ్ఞాపించెనా? ఇదిగో నేను లేదు అని మీతో చెప్పుచున్నాను.

27 ఆయన ఎవరి నైనను తన రక్షణలో వారు పాలుపొందరాదని ఆజ్ఞాపించెనా? ఇదిగో నేను లేదు అని మీతో చెప్పుచున్నాను. కానీ ఆయన దానిని మనుష్యులందరికి ఉచితముగా ఇచ్చెను; మరియు మనుష్యులందరినీ వారు పశ్చాత్తాపము-నకు ఒప్పించవలెనని ఆయన తన జనులను ఆజ్ఞాపించెను.

28 ఇదిగో ప్రభువు ఎవరినైనను వారు ఆయన మంచితనము నందు పాలుపొందరాదని ఆజ్ఞాపించెనా? ఇదిగో నేను మీతో చెప్పు-చున్నాను లేదు; కానీ మనుష్యులందరు ఒకని వలే మరియొకడు హక్కు కలిగియున్నారు మరియు ఎవరును నిషేధించబడలేదు.

29 ఆయన యాజక వంచనలు ఉండరాదని ఆజ్ఞాపించుచున్నాడు. ఏలయనగా ఇదిగో యాజక వంచనలు వారు లాభము పొందునట్లును మరియు లోకము చేత పొగడబడునట్లు మనుష్యులు బోధించి మరియు తమను తామే లోకమునకు ఒక వెలుగుగా స్థాపించుకొందురు; కానీ, వారు సీయోను యొక్క శ్రేయస్సును ఆశించరు.

30 ఇదిగో, ప్రభువు ఈ విషయమును నిషేధించి-యున్నాడు; ఇప్పుడు, ప్రభువైన దేవుడు మనుష్యులందరు దాతృత్వము కలిగియుండ-వలెనని ఆజ్ఞ ఇచ్చెను; ఆ దాతృత్వమే ప్రేమ. మరియు వారు దాతృత్వమును కలిగియుండని యెడల వారు శూన్యులు; ఇప్పుడు వారు దాతృత్వము కలిగియుండిన యెడల వారు సీయోనులో పని వారిని నశించనియ్యరు.

31 కానీ సీయోను లోని పనివాడు సీయోను కొరకు పని చేయును; ఏలయనగా వారు ధనము కొరకు పని చేసిన యెడల వారు నశించెదరు.

32 మరియు తిరిగి ప్రభువైన దేవుడు మనుష్యులు నరహత్య చేయరాదని; వారు అబద్ధమాడరాదని; వారు దొంగిలించరాదని; వారు తమ దేవుడైన ప్రభువు యొక్క నామమును వ్యర్థముగా తీసు-కొనరాదని, వారు అసూయపడరాదని, వారు ద్వేషము కలిగియుండరాదని, వారు ఒకనితో నొకడు వాదించరాదని, వారు వ్యభిచారములు చేయరాదని, మరియు ఈ క్రియలలో దేనిని వారు చేయరాదని ఆజ్ఞాపించెను; ఏలయనగా వాటిని చేయువారు నశించెదరు.

33 ఏలయనగా ఈ పాపములేవియూ ప్రభువు నుండి రావు; ఏలయనగా ఆయన నరుల యొక్క సంతానము మధ్య మంచి దానిని చేయును; మరియు ఆయన నరుల యొక్క సంతానమునకు స్పష్టమైతే తప్ప దేనిని చేయడు; మరియు ఆయన వారందరిని తన వద్దకు రమ్మని మరియు తన మంచితనము నుండి పాలుపొందుమని ఆహ్వానించుచున్నాడు; మరియు తన యొద్దకు వచ్చువానిని, నల్లవాడిని మరియు తెల్లవాడిని, దాసుని మరియు స్వతంత్రుని, పురుషుని మరియు స్త్రీని, ఎవ్వరిని ఆయన కాదనడు. మరియు ఆయన అన్యులను జ్ఞాపకము చేసుకొనును; మరియు యూదుడు మరియు అన్యుడు వారు ఇరువురూ దేవునికి ఒకే రీతిగా ఉన్నారు.

## అధ్యాయము 27

*అంధకారము మరియు విశ్వాస భ్రష్టత్వము అంత్య దినములలో భూమిని కప్పును—మోర్మన్ యొక్క గ్రంథము వచ్చును—ముగ్గురు సాక్షులు ఈ గ్రంథమును గూర్చి సాక్ష్యమిచ్చెదరు—పండితుడైన మనుష్యుడు ముద్ర వేయబడిన గ్రంథమును నేను చదువలేనని చెప్పును—ప్రభువు ఒక అద్భుత కార్యము మరియు ఒక ఆశ్చర్యమును చేయును—యెషయా 29 పోల్చుము. సుమారు క్రీ. పూ. 559–545. సం.*

కానీ ఇదిగో అంత్యదినములందు లేక అన్యుల యొక్క దినములందు—అవును ఇదిగో అన్యుల యొక్క మరియు యూదుల యొక్క కూడ సమస్త జనములు, ఈ దేశము పైన వచ్చువారు మరియు ఇతర దేశములపై వారు, అంతేకాకుండా భూమి యొక్క సమస్త దేశములపై వారు, ఇదిగో వారు పాపముతోను మరియు సమస్త విధముల హేయములతోను మత్తులై యుందురు—

2 మరియు ఆ దినము వచ్చినప్పుడు వారు సైన్యముల కధిపతి ద్వారా ఉరుముతోను మరియు భూకంపముతోను మరియు ఒక గొప్ప శబ్దము-తోను మరియు తుఫానుతోను మరియు గాలివాన-

తోను మరియు దహించు అగ్ని యొక్క జ్వాలతోను
దర్శింపబడుదురు.
3 మరియు సీయోనుకు వ్యతిరేకముగా పోరాడి
మరియు ఆమెను కష్ట పెట్టు జనములన్నియు రాత్రి
దర్శనము యొక్క ఒక స్వప్నము వలే ఉండును.
అవును వారికి జరుగునది ఒక ఆకలితోనున్న
మనుష్యుడు స్వప్నమును పొందినట్లు ఉండును;
మరియు ఇదిగో అతడు తినును కానీ, అతడు
మేలుకొనును మరియు అతని ఆత్మ అసంతృప్తిగా
ఉండును, లేక దప్పిక గల ఒక మనుష్యుని
స్వప్నము వలే ఉండును; మరియు అతడు
త్రాగును కానీ, అతడు మేలుకొనును మరియు
అతడు అలసిపోవును మరియు అతని ఆత్మ
ఆకలిగొని యుండును. అవును, అదే విధముగా
సీయోను కొండకు వ్యతిరేకముగా పోరాడు
జనములన్నిటి యొక్క సమూహములు ఉండును.
4 ఏలయనగా ఇదిగో పాపము చేయు
మీరందరూ నిలచియుండుడి మరియు ఆశ్చర్య-
పడుడి, ఏలయనగా మీరు అరచి మరియు మొర
పెట్టుదురు, మీరు మత్తులై యుందురు కానీ
మద్యముతో కాదు; మీరు తడబడుదురు కానీ
మత్తు పానీయముతో కాదు.
5 ఏలయనగా ఇదిగో ప్రభువు మీపైన గాఢనిద్ర
యొక్క ఆత్మను కుమ్మరించి యున్నాడు. ఏలయనగా
ఇదిగో మీరు మీ కన్నులను మూసుకొంటిరి
మరియు ప్రవక్తలను తిరస్కరించితిరి. మరియు మీ
అధిపతులను మరియు మీ దీర్ఘదర్శులకును మీ
దుర్నీతి నిమిత్తము ఆయన కప్పివేసెను.
6 మరియు ఇది జరుగును, ప్రభువైన దేవుడు
మీకు ఒక గ్రంథము యొక్క మాటలను తెచ్చును
మరియు అవి కలత నిద్రలో నున్న వారి మాటలై
యుండును.
7 మరియు ఇదిగో, ఆ గ్రంథము ముద్ర వేయబడి
యుండును; మరియు ఆ గ్రంథము నందు లోకము
యొక్క ఆరంభము నుండి దాని అంతము వరకు
దేవుని నుండి ఒక ప్రకటన ఉండును.
8 అందువలన ముద్ర వేయబడిన వాక్యములను
బట్టి, ముద్ర వేయబడిన వాక్యములు జనుల
యొక్క దుర్మార్గము మరియు హేయముల యొక్క
దినమందు అప్పగించబడవు; అందువలన ఆ
గ్రంథము వారి నుండి దూరముగా ఉంచబడును.
9 కానీ ఆ గ్రంథము ఒక మనుష్యునికి
అప్పగించబడును, మరియు అతడు ధూళి యందు
కలత నిద్రలోనున్న వారి మాటలైన, ఆ గ్రంథము
యొక్క మాటలను అప్పగించును, మరియు అతడు
ఈ మాటలను మరొకనికి అప్పగించును;
10 కానీ ముద్ర వేయబడిన మాటలను అతడు
అప్పగించడు, లేక అతడు ఆ గ్రంథమును
అప్పగించడు; ఏలయనగా ఆ గ్రంథము దేవుని
యొక్క శక్తి ద్వారా ముద్ర వేయబడును, మరియు
ఆ గ్రంథము నందు ముద్ర వేయబడిన ప్రకటన,
అవి బయటకు వచ్చునట్లు, ప్రభువు యొక్క
స్వంత యుక్త సమయము వరకు ఉంచబడును;
ఏలయనగా ఇదిగో అవి లోకము యొక్క పునాది
నుండి దాని అంతము వరకు సమస్త క్రియలను
అవి బయలుపరచును.
11 మరియు ముద్ర వేయబడిన ఆ గ్రంథము
యొక్క మాటలు ఇంటి కప్పుల పైనుండి చదువ-
బడు దినము వచ్చును; మరియు అవి క్రీస్తు యొక్క
శక్తి ద్వారా చదువబడును; మరియు మనుష్యుల
మధ్య జరిగియున్న మరియు లోకము అంతము
వరకు జరుగబోవు సమస్త కార్యములు నరుల
యొక్క సంతానమునకు బయలు పరచబడును.
12 అందువలన ఆ దినమున నేను చెప్పిన
ఆ మనుష్యునికి ఆ గ్రంథము అప్పగించ
బడినప్పుడు, ఆ గ్రంథము లోకము యొక్క
కన్నుల నుండి దాయబడును, ఆ గ్రంథము
అప్పగింపబడిన వానితో పాటు, దానిని ముగ్గురు
సాక్షులు దేవుని యొక్క శక్తి ద్వారా చూచుట తప్ప
మరెవ్వని కనులు దానిని చూడకుండునట్లు,
మరియు వారు ఆ గ్రంథము యొక్క సత్యము
మరియు అందున్న విషయముల యొక్క
సత్యమును గూర్చి వారు సాక్ష్యమిచ్చెదరు.
13 మరియు దేవుని చిత్తానుసారము, ఆయన
యొక్క వాక్యమును గూర్చి నరుల యొక్క
సంతానమునకు సాక్షమిచ్చుటకు, కొందరు తప్ప
ఇతరుడెవ్వడూ దానిని చూడడు; ఏలయనగా
ప్రభువు విశ్వాసుల యొక్క మాటలు అవి మృతు-
లలో నుండి వచ్చుచున్నట్లు మాట్లాడ వలెనని
చెప్పియున్నాడు.
14 అందువలన, ప్రభువైన దేవుడు ఆ గ్రంథము
యొక్క మాటలను జరిగించుటకు బయలుదేరును;
మరియు ఆయనకు ఎంతమంది శ్రేష్ఠమనిపించిన
అంతమంది సాక్షుల ద్వారా ఆయన తన

వాక్యమును స్థాపించును; మరియు దేవుని వాక్యమును తిరస్కరించు వానికి ఆపద.

15 కానీ ఇదిగో ఇది జరుగును, ప్రభువైన దేవుడు ఆ గ్రంథమును అప్పగించిన వానితో ఇట్లు చెప్పును: ముద్ర వేయబడని ఈ మాటలను తీసుకొమ్ము మరియు వాటిని అతడు పండితునికి చూపి, దీనిని చదువుమని నేను నిన్ను కోరుచున్నాను అని చెప్పునట్లు ఇంకొకనికి అప్పగించుము; మరియు ఆ పండితుడు, ఆ గ్రంథమును నా వద్దకు తెమ్ము మరియు నేను చదివెదను అని చెప్పును.

16 మరియు ఇప్పుడు లోకము యొక్క కీర్తిని బట్టి మరియు లాభము పొందుటకే గానీ, దేవుని మహిమ పరచుటకు వారు దీనిని చెప్పరు.

17 మరియు ఆ మనుష్యుడు ఇట్లు చెప్పును: నేను ఆ గ్రంథమును తేలేను; ఏలయనగా అది ముద్ర వేయబడియున్నది.

18 అప్పుడు ఆ పండితుడు ఇట్లు చెప్పును: నేను దానిని చదువలేను.

19 అందువలన ఇది జరుగును, ప్రభువైన దేవుడు తిరిగి ఆ గ్రంథమును మరియు అందున్న మాటలను పండితుడు కాని వానికి అప్పగించును; మరియు పండితుడు కాని ఆ మనుష్యుడు నేను పండితుడను కాను అని చెప్పును.

20 అప్పుడు ప్రభువైన దేవుడు అతనితో చెప్పును: పండితులు వాటిని చదువరు. ఏలయనగా వారు వాటిని తిరస్కరించి యున్నారు మరియు నేను నా స్వకార్యమును జరిగించుటకు సమర్థుడనై యున్నాను; అందువలన నేను నీకు ఇచ్చుచున్న మాటలను నీవు చదివెదవు.

21 ముద్ర వేయబడిన వాక్యములను ముట్టకుము; ఏలయనగా వాటిని నేను నా స్వంత యుక్త సమయములో తెచ్చుదును. ఏలయనగా నా స్వకార్యమును చేయుటకు నేను సమర్థుడనై యున్నానని నరుల యొక్క సంతానమునకు చూపెదను.

22 అందువలన నేను నీకు ఆజ్ఞాపించిన మాటలను, నీవు చదివి మరియు నేను నీకు వాగ్దానము చేసిన సాక్షులను పొందినప్పుడు నీవు ఆ గ్రంథమును తిరిగి ముద్ర వేయుదువు మరియు నీవు చదువని మాటలను నరుల యొక్క సంతానమునకు తెలియజేయుట సరియని నా స్వంత జ్ఞానమునందు నేను చూచువరకు నేను భద్రపరచునట్లు నా కొరకు వాటిని దాచి యుంచుదువు.

23 ఏలయనగా ఇదిగో, నేను దేవుడను మరియు అద్భుతములు చేయు దేవుడను; మరియు నేను నిన్న, నేడు మరియు నిత్యము ఏక రీతిగా ఉన్నానని మరియు వారి విశ్వాసమును బట్టి తప్ప నరుల యొక్క సంతానము మధ్య ఏ కార్యమూ చేయనని నేను లోకమునకు చూపెదను.

24 మరియు తిరిగి ఇది జరుగును, అతనికి అప్పగింపబడు మాటలను చదువు వానితో ప్రభువు ఇట్లు చెప్పును.

25 ఏలయనగా ఈ జనులు తమ నోటితో నా యొద్దకు సమీపించి మరియు వారి యొక్క పెదవులతో నన్ను ఘనపరచిరి, కాని తమ హృదయములను నా నుండి దూరముగా తీసివేసి యున్నారు, మరియు నా యెడల వారి భయము మనుష్యుల విధుల ద్వారా బోధించబడినది—

26 కాబట్టి నేను ఈ జనుల మధ్య ఒక అద్భుత క్రియ, మరిముఖ్యముగా ఒక అద్భుత క్రియ మరియు ఒక ఆశ్చర్యమును చేయుటకు సాగుచున్నాను. ఏలయనగా వారి యొక్క జ్ఞానుల మరియు పండితుల యొక్క జ్ఞానము నశించిపోవును మరియు వారి వివేకుల గ్రహింపు దాచి వేయబడును.

27 మరియు ప్రభువు నుండి తమ ఆలోచనలను లోతుగా మరుగు చేయ ప్రయత్నించు వారికి ఆపద! మరియు వారి కార్యములు అంధకారములో ఉన్నవి; మరియు వారు చెప్పుదురు: మమ్ములను ఎవడు చూచును, మరియు మమ్ములను ఎవడు ఎరుగును? మరియు వారు ఇంకా ఇట్లు చెప్పుదురు: నిశ్చయముగా విషయములను పైకి క్రిందికి మీరు త్రిప్పుట కుమ్మరి వాని మంటి వలే ఎంచబడును; కానీ ఇదిగో వారి క్రియలన్నిటినీ నేనెరుగుదునని నేను వారికి చూపించెదనని సైన్యముల కధిపతి చెప్పుచున్నాడు. ఏలయనగా చేయబడిన వస్తువు దాని చేసిన వానిని గూర్చి ఇతడు నన్ను చేయలేదనవచ్చునా? లేక రూపించబడిన వస్తువు రూపించిన వానిని గూర్చి ఇతనికి బుద్ధి లేదనవచ్చునా?

28 కానీ ఇదిగో సైన్యముల కధిపతి ఇట్లు చెప్పుచున్నాడు; ఇంకను మరి కొద్ది కాలమే నేను నరుల యొక్క సంతానమునకు చూపెదను మరియు

లెబానోను ఒక ఫలవంత మైన పొలముగా మారును మరియు ఫలవంతమైన పొలము ఒక అడవిగా యెంచబడును.

29 మరియు ఆ దినమున చెవిటి వారు గ్రంథము యొక్క వాక్యములు విందురు మరియు గ్రుడ్డివారి కన్నులు అస్పష్టత నుండి మరియు అంధకారము నుండి చూచెదరు.

30 మరియు సాత్వీకులు కూడా వృద్ధి చెందుదురు మరియు వారి సంతోషము ప్రభువు నందుండును మరియు మనుష్యులలో బీదలు ఇశ్రాయేలు యొక్క పరిశుద్ధుని యందు ఆనందించెదరు.

31 ఏలయనగా నిశ్చయముగా ప్రభువు జీవించి యుండగా, భయంకరుడు శూన్యమునకు తేబడుటను మరియు పరిహాసకుడు దహించబడుటను మరియు కీడు చేయచూచు వారందరు కొట్టి వేయబడుటను వారు చూచెదురు.

32 మరియు ఒక్క మాట కొరకు ఒక మనుష్యుని అపరాధిగా చేసి మరియు గద్దించు వానిని పట్టుకొనవలెనని గుమ్మములో ఉరి నొడ్డుచు, శూన్యము కొరకు నీతిమంతుని ప్రక్కకు తొలగ జేయువారు అందరు నశించెదరు.

33 కాబట్టి అబ్రాహామును విమోచించిన ప్రభువు, యాకోబు వంశమును గూర్చి ఇట్లు చెప్పుచున్నాడు: యాకోబు ఇప్పుడు సిగ్గు పడడు, లేక అతని ముఖము ఇప్పుడు తెల్ల బారదు.

34 కానీ అతడు, అతని సంతానమును నా చేతి పనిని అతని మధ్య చూచినప్పుడు, నా నామమును పరిశుద్ధ పరచెదరు మరియు యాకోబు యొక్క పరిశుద్ధుని వారు పరిశుద్ధ పరచెదరు, మరియు ఇశ్రాయేలు యొక్క దేవునికి భయపడుదురు.

35 ఆత్మ యందు పొరపడిన వారు కూడ వివేకులగుదురు మరియు సణుగు వారు సిద్ధాంతములను నేర్చుకొందురు.

## అధ్యాయము 28

*అనేక అబద్ధ సంఘములు అంత్యదినములలో నిర్మించబడును—వారు అబద్ధమైన, వ్యర్థమైన మరియు మూర్ఖమైన సిద్ధాంతములను బోధించుదురు—అబద్ధ బోధకుల వలన విశ్వాస భ్రష్టత్వము పెరుగును—అపవాది మనుష్యుల హృదయములలో విజృంభించును—అతడు సకల విధముల అబద్ధ బోధలను బోధించును. సుమారు క్రీ. పూ. 559–545. సం.*

మరియు ఇప్పుడు ఇదిగో, నా సహోదరులారా నేను మీతో ఆత్మ నన్ను బలవంతము చేసినట్లు మాట్లాడి యుంటిని; అందువలన అవి నిశ్చయముగా జరుగవలెనని నేనెరుగుదును.

2 మరియు ఆ గ్రంథము నుండి వ్రాయబడు వాక్యములు, నరుల యొక్క సంతానమునకు మరియు ముఖ్యముగా ఇశ్రాయేలు వంశస్థుల శేషమైన మన సంతానమునకు గొప్ప విలువైనవిగా ఉండును.

3 ఏలయనగా ఇది జరుగును, ఆ దినమున నిర్మించబడిన సంఘములు మరియు ప్రభువునకు కాదు, అప్పుడు ఒకడు ఇంకొకనితో ఇట్లు చెప్పును: ఇదిగో నేను, నేను ప్రభువు యొక్క వాడను. మరియు ఇతరులు చెప్పుదురు: నేను, నేను ప్రభువు యొక్క వాడను; మరియు ప్రభువునకు కాని సంఘములను నిర్మించిన ప్రతివాడు ఇట్లు చెప్పును.

4 మరియు వారు ఒకనితో నొకడు వాదించుకొందురు; మరియు వారి యాజకులు ఒకనితో నొకడు వాదించుకొందురు; మరియు వారు తమ జ్ఞానముతో బోధించుదురు మరియు మాట నిచ్చు పరిశుద్ధాత్మని తిరస్కరించుదురు.

5 మరియు వారు దేవుని యొక్క శక్తిని ఇశ్రాయేలు పరిశుద్ధుని తిరస్కరించుదురు; మరియు వారు జనులతో ఇట్లందురు: మమ్ములను ఆలకించుడి మరియు మీరు మా సూక్తిని వినుడి. ఏలయనగా ఇదిగో ఈ దినమున దేవుడు లేడు; ఏలయనగా ప్రభువు మరియు విమోచకుడు తన పనిని చేసియున్నాడు, మరియు ఆయన తన శక్తిని మనుష్యులకు ఇచ్చి యున్నాడు.

6 ఇదిగో మీరు నా సూక్తిని ఆలకించుడి; వారు ప్రభువు యొక్క హస్తము చేత చేయబడిన ఒక అద్భుతము ఉన్నదని చెప్పిన యెడల దానిని నమ్మకుడి, ఏలయనగా ఈ దినమున ఆయన అద్భుతముల యొక్క దేవుడు కాడు; ఆయన తన పనిని చేసియున్నాడు.

7 అవును మరియు తినుడి, త్రాగుడి, మరియు

సంతోషముగా ఉండుడి, ఏలయనగా రేపు మనము
చనిపోవుదుము; మరియు మనము క్షేమముగా
ఉందుము అని చెప్పువారు అనేకులు ఉందురు.
8 మరియు అక్కడ ఇట్లు చెప్పువారు అనేకులు
ఉందురు. తినుడి, త్రాగుడి మరియు సంతోషముగా
నుండుడి; అయినప్పటికినీ దేవునికి భయ-
పడుడి—చిన్న పాపమును చేయుటను ఆయన
సమ్మతించును; అవును కొద్దిగా అబద్ధమాడుడి,
ఒకని మాటలను బట్టి అతని నుండి ప్రయోజనము
పొందుడి; మీ పొరుగువాని కొరకు ఒక గోయి
త్రవ్వుడి, ఇందులో ఎట్టి హానియూ లేదు; మరియు
ఈ కార్యములన్నియు చేయుడి; ఏలయనగా రేపు
మనము చనిపోవుదము; మరియు మనము
దోషులైన యెడల, దేవుడు మనలను కొద్ది దెబ్బ-
లతో కొట్టును మరియు అంతమందు మనము
దేవుని రాజ్యములో రక్షింపబడుదము.
9 అవును మరియు ఈ మాదిరిని అబద్ధమైన
మరియు వ్యర్థమైన మరియు మూర్ఖమైన
సిద్ధాంతములను బోధించు వారు అనేకులు
ఉందురు, మరియు వారు తమ హృదయములందు
గర్వించి మరియు తమ ఆలోచనలను ప్రభువు
నుండి దాయుటకు తీవ్రముగా ప్రయత్నించుదురు;
మరియు వారి కార్యములు అంధకారమందుండును.
10 మరియు పరిశుద్ధుల యొక్క రక్తము నేల
నుండి వారికి వ్యతిరేకముగా మొర పెట్టును.
11 అవును వారందరు త్రోవను తప్పి యున్నారు;
వారు చెడిపోయిరి.
12 గర్వము కారణముగా మరియు అబద్ధ
బోధకుల కారణముగా మరియు అబద్ధ సిద్ధాంతముల
కారణముగా వారి సంఘములు చెడిపోయినవి,
మరియు వారి సంఘములు గర్వించినవి;
గర్వమును బట్టి వారు ఉబ్బి యున్నారు.
13 వారి శ్రేష్ఠమైన ఆలయములను బట్టి వారు
పేదలను దోచుకొందురు, వారి మేలిమి వస్త్రముల
కారణముగా వారు పేదలను దోచుకొందురు;
మరియు వారు సాత్వీకులను మరియు హృదయము
నందు దీనులను హింసింతురు; ఏలయనగా వారి
గర్వమును బట్టి వారు ఉబ్బియున్నారు.
14 వారు బిరుసైన మెడలను మరియు ఎత్తైన
తలలను ధరించుకొందురు. అవును గర్వము
మరియు దుర్మార్గము మరియు హేయములు
మరియు వ్యభిచారముల కారణముగా క్రీస్తు
యొక్క వినయముగల అనుచరులు కొద్ది మంది
తప్ప మిగిలిన వారందరు త్రోవను త్రిప్పిపోయి
యున్నారు; అయినప్పటికినీ వారు మనుష్యుల
సూక్తుల ద్వారా బోధింపబడిరి, కావున వారు
అనేక సందర్భములలో తప్పు చేయునట్లు వారు
నడిపింపబడుదురు.
15 ఓ తమ హృదయముల యొక్క గర్వమును
బట్టి ఉబ్బియున్న జ్ఞానులు మరియు పండితులు
మరియు ధనవంతులు మరియు అబద్ధ బోధలు
బోధించు వారందరు మరియు వ్యభిచారములు
చేయు వారందరు మరియు ప్రభువు మార్గమును
చెరుపు వారందరికి ఆపద, ఆపద, ఆపద కలుగును
గాక అని ప్రభువు, దేవుడునైన సర్వశక్తిమంతుడు
చెప్పుచున్నాడు. ఏలయనగా వారు నరకములోనికి
క్రిందికి త్రోయబడుదురు.
16 నీతి మంతులను శూన్యమైన దాని కొరకు
ప్రక్కకు త్రోసి వేయు వారికి మరియు మంచిదైన
దాని వ్యతిరేకముగా దూషించి మరియు దానికి
ఎట్టి విలువయూ లేదని చెప్పువారికి ఆపద!
ఏలయనగా ప్రభువైన దేవుడు భూనివాసులను
దర్శించు దినము వేగముగా వచ్చును మరియు ఆ
దినము నందు దుర్నీతియందు పూర్తిగా పండిన
వారు నశించెదరు.
17 కానీ ఇదిగో భూనివాసులు తమ దుర్మార్గము
మరియు హేయములను బట్టి పశ్చాత్తాపము
పొందిన యెడల వారు నాశనము చేయబడరని
సైన్యముల కధిపతి చెప్పుచున్నాడు.
18 కానీ ఇదిగో ఆ గొప్ప మరియు హేయమైన
సంఘము, సమస్త భూమి యొక్క వ్యభిచారిణి,
భూమికి దొర్లిపడవలెను మరియు దాని పతనము
గొప్పగా నుండవలెను.
19 ఏలయనగా అపవాది యొక్క రాజ్యము
వణకవలెను మరియు దానికి చెందు వారు
పశ్చాత్తాపమునకు పురిగొల్పబడవలెను, లేని
యెడల అపవాది వారిని తన శాశ్వత సంకెళ్లతో
పట్టుకొనును, మరియు వారు కోపమునకు
పురిగొల్పబడి మరియు నశించుదురు.
20 ఏలయనగా ఇదిగో ఆ దినమున అతడు
నరుల యొక్క సంతానము యొక్క హృదయము-
లలో విజృంభించును మరియు వారిని మంచిదైన
దానికి వ్యతిరేకముగా కోపమునకు పురిగొల్పును.
21 మరియు ఇతరులను అతడు శాంతపరచును

మరియు శరీర సంబంధమైన భద్రతలోనికి వారిని
మోసపుచ్చును దానిని బట్టి వారిట్లందురు:
సీయోనులో అంతయు క్షేమమే. అవును. సీయోను
వర్థిల్లును అంతయూ క్షేమమే—మరియు అట్లు
అపవాది వారి ఆత్మలను మోసపుచ్చును మరియు
వారిని జాగ్రత్తగా నరకములోనికి నడపించి
వేయును.

22 మరియు ఇదిగో ఇతరులను అతడు పొగిడి
వేయును మరియు నరకము లేదని వారితో
చెప్పును; మరియు అతడు వారితో ఇట్లనును:
నేను అపవాదిని కాను ఏలయనగా అతడు
లేడు—మరియు అతడు వారిని అచటి నుండి
విడుదల లేని తన భయంకరమైన సంకెళ్ళలో
పట్టుకొనువరకు ఆ విధముగా అతడు వారి చెవుల
యందు గుసగుసలాడును.

23 అవును, వారు మరణము మరియు నరకముతో
పట్టబడి యున్నారు మరియు మరణము మరియు
నరకము మరియు అపవాది మరియు వాటి ద్వారా
పట్టబడిన వారందరు దేవుని సింహాసనము
యెదుట నిలువబడవలసి యున్నది మరియు వారి
క్రియలను బట్టి తీర్పు తీర్చబడవలసి యున్నది;
ఎచటి నుండి వారు తమ కొరకు సిద్ధము చేయ-
బడిన స్థలమునకు, అంతము లేని పీడనమైన, ఆ
అగ్ని మరియు గంధకముల గుండములోనికి
కూడ పోవలెను.

24 కాబట్టి సీయోనులో నెమ్మదిగా యున్నవానికి
ఆపద కలుగును గాక.

25 అంతయు క్షేమమే! అని అరచు వానికి ఆపద
కలుగును గాక.

26 అవును, మనుష్యుల సూక్తులను ఆలకించి
మరియు దేవుని యొక్క శక్తిని మరియు పరిశుద్ధాత్మ
యొక్క బహుమానమును తిరస్కరించు వానికి
ఆపద కలుగును గాక.

27 అవును మేము పొందియున్నాము మరియు
ఇక మాకు అవసరము లేదని చెప్పువానికి ఆపద
కలుగును గాక.

28 మరియు క్లుప్తముగా దేవుని సత్యము
కారణముగా వణకి మరియు కోపపడు వారందరికి
ఆపద! ఏలయనగా ఇదిగో బండ మీద కట్టబడిన
వాడు దానిని సంతోషముతో అందుకొనును;
మరియు ఇసుక యొక్క పునాదిపై కట్టబడిన వాడు
తాను పడిపోవుదునేమోయని వణకును.

29 మేము దేవుని యొక్క వాక్యమును పొంది-
యున్నాము మరియు మాకు ఇక ఎక్కువ దేవుని
యొక్క వాక్యము అవసరము లేదు. ఏలయనగా
మాకు చాలినంత ఉన్నదని చెప్పు వానికి ఆపద
కలుగును గాక.

30 ఏలయనగా ఇదిగో ప్రభువైన దేవుడు ఇట్లు
చెప్పుచున్నాడు: నేను నరుల యొక్క సంతానము-
నకు ఆజ్ఞ వెంబడి ఆజ్ఞ, సూత్రము వెంబడి
సూత్రము, ఇచ్చట కొంత అచ్చట కొంత ఇచ్చెదను;
మరియు నా సూక్తులను ఆలకించు వారు, మరియు
నా సలహాకు చెవి యొగ్గు వారు ధన్యులు,
ఏలయనగా వారు జ్ఞానమును నేర్చుకొందురు;
ఏలయనగా పుచ్చుకొను వానికి నేను మరి ఎక్కువ
ఇచ్చెదను. మరియు మాకు చాలును అని చెప్పు
వారి నుండి వారికి కలిగియున్నది కూడ తీసివేయ-
బడును.

31 మనుష్యుని యందు నమ్మకముంచు వాడు,
లేక శరీరమును తన బాహువుగా చేసుకొను వాడు
పరిశుద్ధాత్మ శక్తి ద్వారా ఇవ్వబడిన సూక్తులను
తప్ప, మనుష్యుల యొక్క సూక్తులను ఆలకించు
వాడు శాపగ్రస్తుడు.

32 అన్యులకు ఆపద కలుగును గాక, అని
సైన్యముల కధిపతియైన దేవుడు చెప్పుచున్నాడు!
ఏలయనగా దిన-దినమునకు నేను వారికి నా
చేతులు చాపినప్పటికినీ వారు నన్ను తిరస్కరించు-
చున్నారు; అయినప్పటికినీ వారు పశ్చాత్తాపము
పొంది మరియు నా యొద్దకు వచ్చిన యెడల,
నేను వారికి కనికరము చూపించెదను అని
ప్రభువైన దేవుడు చెప్పుచున్నాడు. ఏలయనగా
నా చేయి దినమంతయూ చాపబడియున్నదని
సైన్యముల కధిపతియగు దేవుడు చెప్పు-
చున్నాడు.

## అధ్యాయము 29

*అనేక అన్యులు మోర్మన్ యొక్క గ్రంథమును తిరస్కరించెదరు—వారు మాకు ఇంకొక్క బైబిలు అక్కర లేదని వారు చెప్పుదురు—ప్రభువు అనేక జనములతో మాట్లాడును — వ్రాయబడబోవు గ్రంథములలో నుండి ఆయన లోకమును తీర్పు-తీర్చును. సుమారు క్రీ. పూ. 559—545. సం.*

కానీ ఇదిగో అక్కడ అనేకులుందురు—నేను ఒక అద్భుత కార్యమును చేయుటకు నేను సాగు దినమున నరుల యొక్క సంతానమునకు నేను చేసియున్న నానిబంధనలను నేను జ్ఞాపకము చేసుకొనునట్లు ఇశ్రాయేలు వంశస్థులైన నా జను-లను తిరిగి సంపాదించుటకు రెండవ పర్యాయము నేను తిరిగి నా చేయిని ముందుకు సాగించు-నట్లును;

2 మరియు నేను నీఫైయను నీకు మరియు నీ తండ్రికి కూడ నీ సంతానమును జ్ఞాపకము చేసు కొందునని మరియు నీ సంతానము యొక్క మాటలు నా నోటినుండి నీ సంతానమునకు బయలుదేరవలెనని మరియు నా మాటలు ఇశ్రాయేలు వంశస్థులైన నాజనులకు ఒక ధ్వజముగా ఉండుటకు భూమి అంచుల వరకు తీక్షణగా వెళ్ళును.

3 మరియు నా మాటలు తీక్షణగా వెళ్ళు కారణముగా—అన్యులనేకులు ఇట్లు చెప్పుదరు: బైబిలు! బైబిలు! మేము ఒక బైబిలును కలిగి-యున్నాము మరియు ఇంకా ఎక్కువ బైబిలు ఉండలేదు.

4 కానీ ప్రభువైన దేవుడు ఇట్లు చెప్పుచున్నాడు: ఓ మూర్ఖులారా, వారు ఒక బైబిలును కలిగి యుందురు మరియు అది నా పురాతన నిబంధన జనమైన యూదుల నుండి బయలు దేరును. మరియు వారి నుండి పొందియున్న బైబిలు నిమిత్తము వారు యూదులకు ఏమి కృతజ్ఞత తెలియజేసిరి? అవును అన్యుల ఉద్దేశమేమి? వారు యూదుల యొక్క వేదనలు మరియు శ్రమలు, మరియు బాధలను మరియు అన్యులకు రక్షణ తెచ్చుటలో నా యెడల వారి శ్రద్ధను, జ్ఞాపకము చేసుకొనుచున్నారా?

5 ఓ అన్యులారా మీరు యూదులను నా పురాతన నిబంధన జనమును జ్ఞాపకము చేసు కొని-యున్నారా? లేదు కానీ మీరు వారిని శపించితిరి మరియు వారిని ద్వేషించితిరి మరియు వారిని తిరిగి సంపాదించుటకు ప్రయత్నించ లేదు. కానీ ఇదిగో నేను ఈ క్రియలన్నిటినీ మీ స్వంత తలల పైన తిరుగునట్లు చేసెదను; ఏలయనగా ప్రభువునైన నేను నా జనులను మరచిపోలేదు.

6 బైబిలు మేము ఒక బైబిలును కలిగియున్నాము మరియు మాకు ఇంక ఎక్కవ బైబిలు అక్కరలేదు అని చెప్పు ఓ మూర్ఖుడా, యూదుల ద్వారా కాకుండా నీవు బైబిలును పొందితివా?

7 ఒకటి కంటే ఎక్కువ జనాంగములున్నవని మీరెరుగరా? నేను మీ దేవుడనైన ప్రభువును, మనుష్యులందరినీ సృష్టించితినని మరియు సముద్ర ద్వీపముల పైన ఉన్న వారిని నేను జ్ఞాపకము చేసుకొందునని; మరియు నేను పైన పరలోకములందు మరియు క్రింద భూమి యందు పరిపాలన చేయుదునని; మరియు నరుల యొక్క సంతానమునకు,అంతేకాకుండా భూమి యొక్క సమస్త జనముల పైన కూడ నేను నావాక్యమును తెత్తునని మీరెరుగరా?

8 ఏలయనగా మీరు సణుగుచున్నారు, మీరు మరికొంత నా వాక్యమును పొందబోవు కారణము వలననే కాదా? రెండు జనముల సాక్ష్యము మీకు ఒక ప్రమాణమని మీరెరుగరా, నేను దేవుడనని మరియు నేను ఒక జనము వలే మరియొక జనమును జ్ఞాపకము చేసుకొందుననీ? అందు-వలన నేను ఒక జనమువలే మరియొక దానికి అవే మాటలను మాట్లాడుదును. మరియు రెండు జనములు కలసినప్పుడు, రెండు జనముల సాక్ష్యము కూడ కలియును.

9 మరియు నేను, నిన్న, నేడు మరియు శాశ్వతముగా ఏక రీతిగా ఉన్నానని అనేకులకు ఋజువు చేయుటకు ఇది నేను చేయుచున్నాను; మరియు నేను నా మాటలను నా స్వంత ఇష్ఠమును బట్టి మాట్లాడుదునని మరియు నేను ఒక మాటను పలికియున్న కారణము చేత, నేను మరియొకటి మాట్లాడనని మీరు అనుకొనరాదు; ఏలయనగా నా పని ఇంకను పూర్తి కాలేదు, మనుష్యుని అంతము వచ్చువరకు కూడ పూర్తి కాదు, ఆ సమయము నుండి మొదలు కొని మరియు నిరంతరము.

10 ఇప్పుడు మీరు ఒక బైబిలును కలిగియున్న కారణము చేత అది నా మాటలన్నియు కలిగి యున్నదని మీరు అనుకొనరాదు; లేక నేను ఎక్కువ వ్రాయబడునట్లు చేయలేదని మీరు అనుకొన వద్దు.

11 ఏలయనగా మనుష్యులందరిని ఆజ్ఞాపించెదను, తూర్పునందు మరియు పడమర-యందు రెండింటియందు మరియు ఉత్తరము-నందు మరియు దక్షణమునందు మరియు

సముద్రము యొక్క ద్వీపముల యందున్నవారిని,
నేను వారితో చెప్పు మాటలను వారు వ్రాయ-
వలెనని. ఏలయనగా వ్రాయబడు గ్రంథముల
నుండి ప్రతి మనుష్యుని వారి యొక్క క్రియలను
బట్టి వ్రాయబడిన దాని ప్రకారము లోకమునకు
నేను తీర్పు తీర్చెదను.
12 ఏలయనగా ఇదిగో నేను యూదులతో
మాట్లాడుదును మరియు వారు దానిని
వ్రాయుదురు; మరియు నేను నీఫైయులతో కూడ
మాట్లాడుదును మరియు వారు దానిని వ్రాయుదురు;
మరియు నేను దూరముగా నడిపించియున్న,
ఇశ్రాయేలు వంశము యొక్క ఇతర గోత్రములతో
కూడ నేను మాట్లాడుదును మరియు వారు దానిని
వ్రాయుదురు; మరియు నేను భూమి యొక్క సమస్త
జనములతో కూడ మాట్లాడుదును మరియు వారు
దానిని వ్రాయుదురు.
13 మరియు ఇది జరుగును, నీఫైయుల యొక్క
మాటలను యూదులు కలిగియుందురు మరియు
యూదుల యొక్క మాటలను నీఫైయులు
కలిగియుందురు; మరియు నీఫైయులు మరియు
యూదులు ఇశ్రాయేలు యొక్క తప్పిపోయిన
గోత్రముల యొక్క మాటలను కలిగి యుందరు;
మరియు ఇశ్రాయేలు యొక్క తప్పిపోయిన
గోత్రముల వారు యూదుల యొక్కయు మరియు
నీఫైయుల యొక్కయు మాటలను కలిగియుందురు.
14 మరియు ఇది జరుగును, ఇశ్రాయేలు వంశస్థు-
లైన నా జనులు వారి స్వాస్థ్యమైన దేశములోని
ఇంటికి చేర్చబడుదురు; మరియు నా మాట కూడ
ఏకముగా చేర్చబడును; మరియు నా మాటకు
వ్యతిరేకముగా మరియు ఇశ్రాయేలు యొక్క
వంశస్థులైన నా జనులకు వ్యతిరేకముగా పోరాడు
వారికి, నేను దేవుడనై యున్నానని యు మరియు
అతని సంతానమును నిత్యము నేను జ్ఞాపకము
చేసుకొందునని అబ్రాహాముతో నేను నిబంధన
చేసియున్నానని నేను చూపెదను.

## అధ్యాయము 30

*పరివర్తన పొందిన అన్యులు నిబంధన జనులతో
లెక్కింపబడుదురు — అనేక లేమనీయులు
మరియు యూదులు వాక్యమును నమ్మి మరియు
సంతోషభరితులగుదురు — ఇశ్రాయేలు పునః-
స్థాపించబడును మరియు దుర్మార్గులు నాశనము
చేయబడుదురు. సుమారు క్రీ. పూ. 559—545. సం.*

మరియు ఇప్పుడు ఇదిగో నా ప్రియమైన
సహోదరులారా, నేను మీతో మాట్లాడెదను.
ఏలయనగా నీఫై అను నేను, అన్యులు కంటే మీరు
ఎక్కువ నీతిమంతులని మీరు తలంచుట
సహించను; ఏలయనగా ఇదిగో మీరు దేవుని
యొక్క ఆజ్ఞలను పాటించితేనే తప్ప మీరందరూ
అదే విధముగా నశించెదరు; మరియు పలుకబడిన
మాటలను బట్టి అన్యులు పూర్తిగా నాశనము
చేయబడుదురని మీరు తలంచరాదు.
2 ఏలయనగా ఇదిగో, పశ్చాత్తాపము పొందబోవు
అన్యులందరు ప్రభువు యొక్క నిబంధన జనులు;
మరియు పశ్చాత్తాపము పొందని యూదులందరు
కొట్టి వేయబడుదురు. ఏలయనగా పశ్చాత్తాపము
పొంది మరియు ఇశ్రాయేలు యొక్క పరిశుద్ధుడైన,
ఆయన కుమారుని యందు విశ్వాసముంచు వారితో
తప్ప మరెవ్వరితోను ప్రభువు నిబంధన చేయడు.
3 మరియు ఇప్పుడు నేను యూదులు మరియు
అన్యులను గూర్చి కొంత మిక్కుటము
ప్రవచించెదను. ఏలయనగా నేను మాట్లాడియున్న
ఆ గ్రంథము ముందుకు వచ్చి మరియు అన్యులకు
వ్రాయబడి మరియు తిరిగి ప్రభువునకు ముద్ర
వేయబడిన తరువాత వ్రాయబడిన మాటలను
విశ్వసించు వారు అనేకులుందురు; మరియు వారు
వాటిని మా సంతానము యొక్క శేషమునకు
ఎత్తుకొని పోవుదురు.
4 మరియు అప్పుడు మాసంతానము యొక్క
శేషము మమ్ములను గూర్చి మేము యెరూషలేము
నుండి బయటికి ఎట్లు వచ్చితిమని మరియు వారు
యూదుల యొక్క వంశస్థులని తెలుసు కొందురు.
5 మరియు యేసు క్రీస్తు యొక్క సువార్త వారి
మధ్య ప్రకటించబడును; ఇప్పుడు వారు, తమ
పితరుల యొక్క జ్ఞానమునకు మరియు వారి
పితరుల మధ్యనున్న యేసు క్రీస్తు యొక్క
జ్ఞానమునకు కూడ పునఃస్థాపించబడుదురు.
6 మరియు అప్పుడు వారు ఆనందించెదరు.
ఏలయనగా అది దేవుని యొక్క హస్తము నుండి
వారికి ఒక ఆశీర్వాదమని వారు తెలుసుకొందురు;
మరియు వారి అంధకారము యొక్క పొరలు వారి

కన్నుల నుండి పడుట ప్రారంభించును, అనేక తరములు వారు ఒక శుద్ధమైన మరియు సంతోష-మైన జనులుగా ఉంటే తప్ప వారి మధ్య నుండి గతించిపోవు.

7 మరియు ఇది జరుగును, చెదరిపోయిన యూదులు కూడ క్రీస్తునందు విశ్వసించుట మొదలు పెట్టుదురు మరియు భూమి యొక్క ముఖము పైన వారు చేరుట మొదలు పెట్టుదురు మరియు క్రీస్తు నందు విశ్వసించు వారందరు కూడ ఒక సంతోష-కరమైన జనులగుదురు.

8 మరియు ఇది జరుగును, ప్రభువైన దేవుడు భూమి పైన తన జనుల యొక్క పునఃస్థాపనను తెచ్చుటకు తన కార్యమును సమస్త జనములు, వంశములు, భాషలు మరియు ప్రజల మధ్య ప్రారంభించును.

9 మరియు ప్రభువైన దేవుడు పేదలను నీతితో తీర్పుతీర్చును మరియు భూమి యొక్క సాత్వీకు-లకు సమానతతో కడతేర్చును; మరియు ఆయన భూమిని తన నోటి యొక్క దండముతో కొట్టును; మరియు తన పెదవుల ఊపిరితో ఆయన దుష్టు-లను సంహరించును.

10 ఏలయనగా జనుల మధ్య ఒక గొప్ప చీలికను ప్రభువైన దేవుడు కలుగజేయు సమయము వేగముగా వచ్చును మరియు దుష్టులను ఆయన నాశనము చేయును; మరియు అవును ఆయన దుష్టులను అగ్నిచేత నాశనము చేయవలసినను ఆయన తన జనులను విడచును.

11 మరియు అతని నడుమునకు నీతియు మరియు అతని తుంట్లకు విశ్వాస్యతయు నడికట్టుగా ఉండును.

12 మరియు అప్పుడు తోడేలు గొఱ్ఱెపిల్లతో నివాసము చేయును మరియు చిఱుతపులి మేక-పిల్లతో పండుకొనును మరియు దూడతో మరియు కొదమసింహము మరియు పెంచబడిన కోడెయు కలిసియుండును మరియు పసిబాలుడు వాటిని నడిపించును.

13 మరియు ఆవు మరియు ఎలుగుబంటి కూడ మేయును, వాటి పిల్లలు కలసి క్రింద పండుకొనును మరియు సింహము ఎద్దు వలే గడ్డి మేయును.

14 మరియు పాలు కుడుచు పిల్ల నాగుపాము పుట్ట మీద ఆటాడును మరియు మిడినాగు పుట్ట మీద పాలు విడిచిన పిల్ల తన చేయి ఉంచును.

15 నా పరిశుద్ధ పర్వతమందంతటను అవి హాని చేయవు నాశనము చేయవు. ఏలయనగా సముద్రమును జలములు కప్పియునట్లు లోకము ప్రభువు యొక్క జ్ఞానముతో నిండి యుండును.

16 అందువలన సమస్త జనముల క్రియలు తెలియజేయబడును; మరిముఖ్యముగా సమస్త కార్యములు నరుల యొక్క సంతానమునకు తెలియజేయబడును.

17 బయలుపరచబడని రహస్యమేదియు లేదు, వెలుగు నందు ప్రత్యక్షపరచబడని అంధకార క్రియ ఏదియు లేదు; భూమి పైన విప్పబడని దేదియు ముద్ర వేయబడి లేదు.

18 అందువలన నరుల యొక్క సంతానమునకు బయలు పరచబడిన సంగతులన్నియు ఆదినమున బయలుపరచబడును; మరియు అధిక కాలము పాటు సాతాను నరుల యొక్క సంతానము యొక్క హృదయముల మీద మరెన్నడూ అధికారము కలిగియుండడు; మరియు ఇప్పుడు నా ప్రియమైన సహోదరులారా నేను నా మాటలను ముగించెదను.

## అధ్యాయము 31

*నీఫై క్రీస్తు ఎందుకు బాప్తీస్మము పొందెనో చెప్పును—రక్షింపబడుటకు మనుష్యులు క్రీస్తు ననుసరించి, బాప్తీస్మము పొంది, పరిశుద్ధాత్మను పొంది మరియు అంతము వరకు స్థిరముగా నుండ వలెను—పశ్చాత్తాపము మరియు బాప్తీస్మము ఇరుకైన మరియు సంకుచితమైన మార్గమునకు ద్వారమై యున్నవి—బాప్తీస్మము తర్వాత ఆజ్ఞ-లను పాటించు వారికి నిత్యజీవము వచ్చును. సుమారు క్రీ. పూ. 559—545. సం.*

మరియు ఇప్పుడు నా ప్రియమైన సహోదరులారా, నీఫైయను నేను మీకు ప్రవచించుట ముగించుదును; మరియు నిశ్చయముగా జరుగ-వలెనని నేను ఎరిగియున్న కొద్ది క్రియలను మాత్రమే నేను వ్రాయగలను, లేక నా సహోదరుడైన జేకబ్ యొక్క మాటలలో కూడ కొన్నింటిని మాత్రమే నేను వ్రాయగలను.

2 ఇప్పుడు క్రీస్తు యొక్క సిద్ధాంతమును గూర్చి నేను పలుక వలసిన కొద్ది మాటలు తప్ప నేను వ్రాసియున్న వాక్యములు నాకు చాలును; ఇప్పుడు

నేను నా ప్రవచనము యొక్క స్పష్టతను బట్టి, మీతో స్పష్టముగా మాట్లాడెదను.

3 ఏలయనగా నా ఆత్మ స్పష్టత యందు ఆనందించును; ఏలయనగా ఈ మాదిరిని ప్రభు-వైన దేవుడు నరుల యొక్క సంతానము మధ్య పనిచేయును; ఏలయనగా ప్రభువైన దేవుడు వివేచనకు వెలుగు నిచ్చును. ఏలయనగా ఆయన మనుష్యులతో వారి భాషను బట్టి, వారి వివేచన నిమిత్తము మాట్లాడును.

4 అందువలన లోకపాపములను తీసివేయు దేవుని యొక్క గొఱ్ఱెపిల్లకు బాప్తీస్మమిచ్చు ప్రవక్తను గూర్చి ప్రభువు నాకు చూపియున్నాడని నేను మీతోమాట్లాడి యున్నానని మీరు జ్ఞాపకము చేసుకొనవలెనని నేను కోరుచున్నాను.

5 మరియు ఇప్పుడు దేవుని యొక్క గొఱ్ఱెపిల్ల పరిశుద్ధుడై యుండి సమస్త నీతిని నెరవేర్చుటకు నీటి ద్వారా బాప్తీస్మము పొందవలసిన అవసరము కలిగియుండగా, ఓ అప్పుడు అపవిత్రులమైయున్న మనము కూడా మరి ఎంత ఎక్కువగా మరి-ముఖ్యముగా నీటి ద్వారా బాప్తీస్మము పొంద వలసిన అవసరము కలిగియున్నాము?

6 మరియు ఇప్పుడు నా ప్రియ సహోదరులారా నీటి ద్వారా బాప్తీస్మము పొందుటలో దేవుని యొక్క గొఱ్ఱెపిల్ల సమస్త నీతిని ఎట్లు నెరవేర్చెనని నేను మిమ్ములను అడుగుచున్నాను.

7 ఆయన పరిశుద్ధుడైయుండెనని మీరెరుగరా? కానీ ఆయన పరిశుద్ధుడైయున్నప్పటికినీ ఆయన నరుల యొక్క సంతానమునకు శరీరానుసారముగా ఆయన తనను తాను తండ్రి యెదుట తగ్గించు-కొనుచున్నాడని చూపుచున్నాడు. మరియు ఆయన ఆజ్ఞలను పాటించుటలో ఆయనకు తను లోబడి యుండునని తండ్రికి సాక్ష్యమిచ్చుచున్నాడు.

8 అందువలన ఆయన నీటితో బాప్తీస్మము పొందిన తరువాత పరిశుద్ధాత్మ ఆయనపై ఒక పావురము యొక్క రూపములో దిగివచ్చెను.

9 మరియు తిరిగి నరుల యొక్క సంతానము ఆయన వారి యెదుట దానిని ఉదాహరణ ఉంచినట్లుగా, వారు ప్రవేశించ వలసిన మార్గము యొక్క ఇరుకును మరియు ద్వారము యొక్క సంకుచితమును చూపించుచున్నది.

10 మరియు ఆయన, నీవు, నన్ను-అనుసరించుమని నరుల యొక్క సంతానముతో ఇట్లు చెప్పెను: అందువలన నా ప్రియమైన సహోదరులారా తండ్రి యొక్క ఆజ్ఞలను పాటించుటకు మనము సిద్ధమైతేనే తప్ప మనము యేసును వెంబడించగలమా?

11 మరియు తండ్రి చెప్పెను: పశ్చాత్తాపము పొందుడి, పశ్చాత్తాపము పొందుడి మరియు నా ప్రియ కుమారుని యొక్క నామమందు బాప్తీస్మము పొందుడి.

12 మరియు కుమారుని యొక్క స్వరము కూడ నాకు వచ్చి చెప్పెను: నా నామమందు బాప్తీస్మము పొందిన వానికి, తండ్రి నా వలే పరిశుద్ధాత్మను ఇచ్చును. ఇప్పుడు నన్ను అనుసరించుడి, మరియు నేను చేయగా మీరు చూచియున్న క్రియలను చేయుడి.

13 అందువలన నా ప్రియమైన సహోదరులారా మీరు హృదయము యొక్క పూర్ణ ఉద్దేశముతో దేవుని యెదుట ఎట్టి వేషధారణ మరియు మోసము లేకుండా, కానీ నిజమైన ఉద్దేశముతో మీ పాపము-లకు పశ్చాత్తాపపడుచూ బాప్తీస్మము ద్వారా క్రీస్తు యొక్క నామమును మీపైన ధరించుకొనుటకు మీరు సిద్ధముగా ఉన్నారని తండ్రికి సాక్ష్య-మిచ్చుచూ—మరిముఖ్యముగా ఆయన వాక్యాను-సారము నీటిలోనికి మీ ప్రభువును మరియు మీ రక్షకుని అనుసరించిన యెడల; ఇదిగో అప్పుడు మీరు పరిశుద్ధాత్మను పొందుదురని నేనెరుగుదును. మరిముఖ్యముగా అప్పుడు పరిశుద్ధాత్మ యొక్క మరియు అగ్ని యొక్క బాప్తీస్మము వచ్చును. మరియు అప్పుడు మీరు దేవదూతల యొక్క భాషతో మాట్లాడగలరు మరియు ఇశ్రాయేలు యొక్క పరిశుద్ధునికి స్తుతులు చెల్లించెదరు.

14 కానీ ఇదిగో నా ప్రియమైన సహోదరులారా కుమారుని యొక్క స్వరము నాకు వచ్చి ఇట్లు చెప్పెను: మీ పాపముల విషయమై పశ్చాత్తాపము పొందిన తరువాత మరియు నీటి యొక్క బాప్తీస్మము ద్వారా నా ఆజ్ఞలను పాటించెదరని తండ్రికి మీ సాక్ష్యమిచ్చి మరియు పరిశుద్ధాత్మ యొక్క మరియు అగ్ని యొక్క బాప్తీస్మములను పొంది మరియు ఒక క్రొత్త బాషతో మాట్లాడ గలిగి, మరిముఖ్యముగా దేవదూతల యొక్క బాషతో కూడ, మరియు అటు తరువాత నన్ను తిరస్కరించిన యెడల మీరు నన్నుఎరుగకుండుటయే మీకు మేలై యుండును.

15 మరియు తండ్రి యొక్క స్వరము ఇట్లు

చెప్పుట నేను వింటిని: అవును నా ప్రియుని యొక్క మాటలు సత్యము మరియు నమ్మకమైనవి. అంతము వరకు స్థిరముగానుండు వాడు, రక్షించ-బడును.

16 మరియు ఇప్పుడు నా ప్రియమైన సహోదరులారా, దీనిని బట్టి జీవము గల దేవుని యొక్క కుమారుని యొక్క మాదిరిని అనుసరించుటలో, మనుష్యుడు అంతము వరకు స్థిరముగా ఉంటేనే తప్ప అతడు రక్షింపబడలేడని నేనెరుగుదును.

17 అందువలన మీ ప్రభువు మరియు మీ విమోచకుడు చేయుట నేను చూచి యున్నానని నేను మీతో చెప్పియున్న ఆ క్రియలను చేయడి. ఏలయనగా మీరు ఏ ద్వారము గుండా ప్రవేశించ-వలెనో మీరు తెలుసు కొనవలెనన్న హేతువు చేతనే అవి నాకు చూపబడెను. ఏలయనగా మీరు ప్రవేశించవలసిన ద్వారము, పశ్చాత్తాపము మరియు నీటి ద్వారా బాప్తీస్మము, మరియు అప్పుడు అగ్ని మరియు పరిశుద్ధాత్మ ద్వారా మీ పాపముల యొక్క విమోచన వచ్చును.

18 మరియు అప్పుడు మీరు నిత్య జీవమునకు నడిపించు ఈ ఇరుకైన మరియు సంకుచితమైన ఈ మార్గమందున్నారు. అవును మీరు ఆ ద్వారము గుండా ప్రవేశించి యున్నారు. మీరు తండ్రి మరియు కుమారుని యొక్క ఆజ్ఞల ప్రకారము చేసియున్నారు. మరియు మీరు తండ్రి మరియు కుమారుని యొక్క సాక్ష్యమిచ్చు పరిశుద్ధాత్మను పొంది, ఒక వేళ ఆయన మీతో చేసిన వాగ్దానము నెరవేరునట్లు మీరు మార్గము గుండా ప్రవేశించిన యెడల మీరు దానిని పొందుదురు.

19 మరియు ఇప్పుడు నా ప్రియమైన సహోదరులారా, మీరు ఈ ఇరుకైన మరియు సంకుచితమైన మార్గమున ప్రవేశించిన తరువాత, నేను సమస్తము చేయబడెనా అని అడుగుదును? ఇదిగో నేను మీతో లేదని చెప్పుచున్నాను; ఏలయనగా మీరు రక్షించుటకు శక్తిమంతుడైన వాని యోగ్యతలపైన పుర్తిగా ఆధారపడుచూ ఆయన యందు స్థిరమైన విశ్వాసముతో క్రీస్తు వాక్యము వలన తప్ప మరేవిధముగాను ఇంత దూరము రాలేదు.

20 అందువలన, క్రీస్తు నందు ఒక నిలకడతో పరిపూర్ణ మైన ప్రకాశవంతమైన నిరీక్షణ కలిగియుండి మరియు దేవుని యొక్క మరియు మనుష్యులందరి యొక్క ప్రేమను కలిగి ముందుకు త్రోసుకు వెళ్ళవలెను. ఇప్పుడు, మీరు క్రీస్తు వాక్యమను విందారగించుచూ ముందునకు త్రోసుకొనివెళ్ళిపోయి, మరియు అంతము వరకు స్థిరముగానుండిన యెడల, ఇదిగో మీరు నిత్య-జీవమును పొందుదురని తండ్రి ఇట్లు చెప్పు-చున్నాడు.

21 మరియు ఇప్పుడు నా ప్రియమైన సహోదరులారా ఇదియే మార్గము; మరియు దేవుని రాజ్యమందు మనుష్యుడు రక్షింపబడుటకు పరలోకము క్రింద ఇయ్యబడిన ఏ ఇతర మార్గము గాని నామముగానీ లేదు; మరియు ఇప్పుడు ఇదిగో ఇది, క్రీస్తు యొక్క సిద్ధాంతమైయున్నది, మరియు నిరంతరము ఏక దేవుడైయున్న ఆ తండ్రి యొక్కయు, మరియు కుమారుని యొక్కయు, మరియు పరిశుద్ధాత్మ యొక్కయు ఒకే సత్యమైన సిద్ధాంతమైయున్నది. ఆమేన్.

## అధ్యాయము 32

*దేవదూతలు పరిశుద్ధాత్మ యొక్క శక్తి ద్వారా మాట్లాడుదురు—మనుష్యులు ప్రార్థన చేయ-వలెను మరియు పరిశుద్ధాత్మ నుండి తమ కొరకు జ్ఞానము సంపాదించుకొనవలెను. సుమారు క్రీ. పూ. 559—545. సం.*

మరియు ఇప్పుడు ఇదిగో నా ప్రియమైన సహోదరులారా మీరు మార్గమునందు ప్రవేశించిన తరువాత, మీరు చేయవలసిన దానిని గూర్చి మీ-హృదయములందు కొంత తలపోయుచున్నారని నేననుకొందును. కానీ ఇదిగో మీరు ఈ సంగతు-లను మీ హృదయములలో ఎందుకు తలపోయు-చున్నారు?

2 నేను మీతో, మీరు పరిశుద్ధాత్మను పొందిన తరువాత మీరు దేవదూతల యొక్క భాషతో మాట్లాడగలరని చెప్పియున్నానని మీకు జ్ఞాపకము లేదా? మరియు ఇప్పుడు అది పరిశుద్ధాత్మ ద్వారా అయితే తప్ప మరి ఎట్లు మీరు దేవదూతల భాషతో మాట్లాడగలిగితిరి?

3 దేవదూతలు పరిశుద్ధాత్మ యొక్క శక్తి ద్వారా మాట్లాడుదురు: అందువలన వారు క్రీస్తు యొక్క

మాటలను మాట్లాడుదురు. ఇప్పుడు నేను మీతో
క్రీస్తు యొక్క మాటల విందారగించుడని చెప్పితిని;
ఏలయనగా ఇదిగో క్రీస్తు యొక్క మాటలు మీరు
చేయవలసిన కార్యములన్నిటినీ మీకు బోధించును.
4 అందువలన ఇప్పుడు నేను ఈ మాటలను
పలికిన తరువాత మీరు వాటిని గ్రహించలేని
యెడల, అది మీరడగని కారణము చేతనే; లేక
మీరు తట్టరు, అందువలన, మీరు వెలుగు లోనికి
తేబడరు, కానీ అంధకారములోనే నశించవలెను.
5 ఏలయనగా ఇదిగో మరల నేను మీతో చెప్పు-
చున్నాను, మీరు మార్గము ద్వారా మీరు ప్రవేశించి
మరియు పరిశుద్ధాత్మను పొందిన యెడల, ఆయన
మీరు చేయవలసిన కార్యములనన్నిటినీ మీకు
చూపును.
6 ఇదిగో ఇది యేసుక్రీస్తు యొక్క సిద్ధాంతము,
మరియు శరీరము నందు ఆయన తనను తాను
మీకు ప్రత్యక్ష పరచుకొనునంత వరకు మరెక్కువ
సిద్ధాంతము ఇవ్వబడదు; మరియు శరీరమందు
ఆయన మీకు తనను తాను ప్రత్యక్ష పరచుకొను-
నప్పుడు, ఆయన మీతో చెప్పు వాక్యములను
మీరు చేయుటకు శ్రద్ధ వహించుడి.
7 మరియు ఇప్పుడు నీఫైయను నేను, ఎక్కువ
చెప్పలేను; ఆత్మ నా మాటలను ఆపుచున్నది
మరియు నేను మనుష్యుల యొక్క అవిశ్వాసము
మరియు దుర్మార్గము మరియు అజ్ఞానము
మరియు మెడబిరుసుతనమును బట్టి దుఃఖించుటకు
విడువబడియున్నాను. ఏలయనగా వారు
జ్ఞానమును వెదుకరు, అది వారికి వాక్యము ఎంత
స్పష్టముగా ఉండవచ్చునో అంత స్పష్టముగా
వారికి ఇవ్వబడినప్పుడు కూడా గొప్ప జ్ఞానమును
గ్రహించరు.
8 మరియు ఇప్పుడు నా ప్రియమైన
సహోదరులారా మీరు మీ హృదయములలో
ఇంకనూ తలపోయుచున్నారని నేను గ్రహించు-
చున్నాను మరియు ఈ విషయమును గూర్చి నేను
మాట్లాడ వలసి వచ్చుట నాకు బాధగానున్నది.
ఏలయనగా మనుష్యునికి ప్రార్థన చేయమని
బోధించు ఆత్మను మీరు ఆలకించిన యెడల, మీరు
ప్రార్థన చేయవలెనని మీరు తెలుసుకొందురు.
ఏలయనగా దురాత్మ మనుష్యునికి ప్రార్థన చేయ-
మని బోధించదు కానీ అతడు ప్రార్థన చేయరాదని
బోధించును.
9 కానీ ఇదిగో మీరు ఎల్లప్పుడు ప్రార్థన చేయ-
వలెనని మరియు అలసిపోరాదని, నీవు మొదట
తండ్రికి, క్రీస్తు నామమున ప్రార్థన చేయనిదే
నీవు ప్రభువునకు ఏ కార్యమును చేయరాదని,
మీరు చేయునది మీ ఆత్మ యొక్క శ్రేయస్సు కొరకై
యుండవలెనని, నీవు చేయుదానిని నీ కొరకు
ఆయన ప్రతిష్ఠించునని నేను నీతో చెప్పు-
చున్నాను.

## అధ్యాయము 33

*నీఫై యొక్క మాటలు నిజమైనవి—అవి క్రీస్తును గూర్చి సాక్ష్యమిచ్చును—క్రీస్తు నందు విశ్వాసించు వారు నీఫై యొక్క మాటల యందు విశ్వాసించుదురు అతని మాటలు దేవుని న్యాయ సింహాసనము ఎదుట ఒక సాక్షి వలే నిలచును. సుమారు క్రీ. పూ. 559—545. సం.*

మరియు ఇప్పుడు, నీఫైయను నేను, నా జనుల
మధ్య బోధింపబడిన వాక్యములన్నిటినీ వ్రాయ-
లేను; లేక మాట్లాడుట యందున్నట్లుగా, వ్రాయుట
యందు నేను శక్తిమంతుడను కాను. ఏలయనగా
ఒక మనుష్యుడు పరిశుద్ధాత్మ యొక్క శక్తి ద్వారా
మాట్లాడినప్పుడు పరిశుద్ధాత్మ యొక్క శక్తి దానిని
నరుల యొక్క సంతానము యొక్క హృదయము-
లకు కొనిపోవును.
2 కానీ ఇదిగో అనేకులు వారి యందు స్థానము
లేకుండునట్లుగా పరిశుద్ధాత్మకు వ్యతిరేకముగా తమ
హృదయములను కఠినపరచుకొందురు. అందు-
వలన వారు వ్రాయబడిన అనేక వాక్యములను
త్రోసివేసి వాటిని శూన్యముగా భావించెదరు.
3 కానీ, నీఫైయను నేను, నేను వ్రాసినది వ్రాసితిని
మరియు ముఖ్యముగా నా జనుల కొరకు మరియు
నేను దానిని ఎంతో విలువైనదిగా భావించెదను.
ఏలయనగా నేను వారి కొరకు నిరంతరము పగటి
యందు ప్రార్థించుదును మరియు రాత్రి యందు
వారిని బట్టి నా కన్నులు నా తలదిండును
తడుపును; మరియు నేను విశ్వాసముతో దేవునికి
మొర పెట్టుదును మరియు ఆయన నామొర
వినునని నేనెరుగుదును.
4 మరియు ప్రభువైన దేవుడు నా ప్రార్థనలను
నా జనుల యొక్క ప్రయోజనము నిమిత్తము

ప్రతిష్ఠించునని నేనెరుగుదును మరియు నేను బలహీనతలో వ్రాసిన మాటలు వారి కొరకు బలముగా చేయబడును. ఏలయనగా అది వారికి మేలు చేయునట్లు వారిని ఒప్పించును; అది వారి పితరులను గూర్చి వారికి తెలియజేయును. మరియు అది యేసును గూర్చి మాట్లాడును మరియు ఆయన యందు విశ్వాసముంచునట్లు మరియు నిత్యజీవమైన అంతము వరకు స్థిరముగా నుండు-నట్లు వారిని ఒప్పించును.

5 మరియు అది సత్యము యొక్క స్పష్టతనుబట్టి పాపమునకు వ్యతిరేకముగా కఠినముగా మాట్లాడును; అందువలన అతడు అపవాది యొక్క ఆత్మ అయితే తప్ప నేను వ్రాసియున్న మాటలకు ఏ మనుష్యుడును కోపపడడు.

6 నేను స్పష్టత యందు అతిశయించుచున్నాను; నేను సత్యము నందు అతిశయించుచున్నాను. నేను నా యేసు నందు అతిశయించుచున్నాను, ఏలయనగా ఆయన నా ఆత్మను నరకము నుండి విమోచించి యున్నాడు.

7 నేను నా జనుల కొరకు దాతృత్వము, మరియు క్రీస్తు నందు గొప్ప విశ్వాసము కలిగి యున్నాను, అందును బట్టి ఆయన తీర్పు సింహాసనము వద్ద మచ్చలేని అనేక ఆత్మలను నేను కలుసు-కొందును.

8 నేను యూదుని కొరకు దాతృత్వము కలిగియున్నాను—నేను యూదుడు అని చెప్పు-చున్నాను. ఏలయనగా నేను ఎవరి నుండి వచ్చియున్నానో వారిని గూర్చి చెప్పుచున్నాను.

9 నేను అన్యుల కొరకు కూడ దాతృత్వము కలిగియున్నాను. కానీ ఇదిగో వారు క్రీస్తుతో సమాధానపడి మరియు ఇరుకైన ద్వారములోనికి ప్రవేశించి మరియు జీవమునకు నడుపు సంకుచిత-మైన మార్గమున నడచి మరియు వారి పరిశీలనా-దినము ముగియువరకు ఆ మార్గము నందు సాగితేనే తప్ప వారిలో ఎవరిని గూర్చియు నేను నిరీక్షణ కలిగి ఉండలేను.

10 మరియు ఇప్పుడు నా ప్రియమైన సహోదరులారా, మరియు యూదులు కుడా, మీరు కూడా మరియు సమస్త భూదిగంతములారా మీరు ఈ మాటలను ఆలకించుడి మరియు క్రీస్తు నందు విశ్వసించుడి; మరియు మీరు ఈ మాటల యందు విశ్వసించని యెడల, క్రీస్తు నందు విశ్వసించుడి; మరియు మీరు క్రీస్తు నందు విశ్వసించిన యెడల, మీరు ఈ మాటల యందు విశ్వసించెదరు; ఏలయనగా అవి ఆయన నాకు ఇచ్చియున్న క్రీస్తు యొక్క మాటలు; మరియు వారు మేలు చేయవలెనని అవి మనుష్యులందరికి బోధించుచున్నవి.

11 మరియు అవి క్రీస్తు యొక్క మాటలు కాని యెడల మీరు తీర్పు తీర్చుడి—ఏలయనగా అవి ఆయన మాటలని అంత్య దినమున క్రీస్తు శక్తితోను మరియు గొప్ప మహిమతోను మీకు చూపును; మరియు నీవు మరియు నేను ఆయన న్యాయ సింహాసనము యెదుట ముఖా-ముఖిగా నిలచెదము మరియు నా బలహీనత ఉన్నప్పటికినీ ఈ వాక్యములను వ్రాయవలెనని నేను ఆయన ద్వారా ఆజ్ఞాపించబడితినని మీరెరుగుదురు.

12 మరియు ఆ గొప్ప మరియు అంత్య దిన-మందు ఆయన రాజ్యమందు మనలో అందరు కాకపోయినను అనేకులు రక్షింపబడవలెనని నేను తండ్రికి, క్రీస్తు యొక్క నామమున ప్రార్థించు చున్నాను.

13 మరియు ఇప్పుడు, నా ప్రియమైన సహోదరులారా, ఇశ్రాయేలు వంశస్థులైన వారందరు, భూదిగంతములన్నియు, నేను మీతో ధూళిలో నుండి అరుచుచున్న ఒకని స్వరము వలే మాట్లాడుచున్నాను: ఆ గొప్ప దినము వచ్చు-వరకు సెలవు.

14 మరియు దేవుని యొక్క మంచితనమును పాలు పంచుకొనని మరియు యూదుల యొక్క మాటలను మరియు నా మాటలను మరియు దేవుని గొఱ్ఱెపిల్ల యొక్క నోటి నుండి బయలుదేరు మాటలను లక్ష్యపెట్టని వారైన మీరు, ఇదిగో ఈ మాటలు అంత్యదినమున మిమ్ములను నిందించును; కావున నేను మీ వద్ద నుండి శాశ్వతముగా సెలవు తీసుకొనుచున్నాను.

15 ఏలయనగా నేను దేనిని భూమిపై ముద్ర వేయుచున్నానో, అది న్యాయ సింహాసనము వద్ద మీకు వ్యతిరేకముగా తేబడును. ఏలయనగా ప్రభువు ఆ విధముగా నన్ను ఆజ్ఞాపించి యున్నాడు మరియు నేను లోబడవలెను. ఆమేన్.

నీఫై యొక్క సహోదరుడైన

# జేకబ్ యొక్క గ్రంథము

అతని సహోదరులకు అతని బోధన యొక్క మాటలు. క్రీస్తు యొక్క సిద్ధాంతమును పడత్రోయుటకు ప్రయత్నించుచున్న ఒక మనుష్యుని అతడు బంగపరుచును. నీఫై యొక్క జనుల యొక్క చరిత్రను గూర్చిన కొన్ని మాటలు.

## అధ్యాయము 1

*జేకబ్ మరియు జోసఫ్ క్రీస్తు నందు విశ్వసించుమని మరియు ఆయన ఆజ్ఞలను పాటించుమని మనుష్యులను ఒప్పించుటకు ప్రయత్నించెదరు —నీఫై మరణించును—దుర్మార్గము నీఫైయుల మధ్య ప్రబల్యంలో ఉండును. సుమారు క్రీ.పూ. 544–421. సం.*

ఏలయనగా ఇదిగో ఇది జరిగెను, లీహై
యెరూషలేమును వదిలిన సమయము నుండి
ఏబది అయిదు సంవత్సరములు గడచిపోయెను.
అందువలన నీఫై, జేకబ్ అను నాకు ఈ
వాక్యములు చెక్కబడియున్న ఆచిన్న పలకలను
గూర్చి ఒక ఆజ్ఞను ఇచ్చెను.
2 మరియు అతడు జేకబ్ అను నాకు, నేను అతి
విలువైనవిగా భావించిన వాక్యములలో కొన్నింటిని
ఈ పలకలపైన నేను వ్రాయవలెనని, ఒక ఆజ్ఞను
ఇచ్చెను. నీఫై యొక్క జనులని పిలువబడిన ఈ
జనుల యొక్క చరిత్రను గూర్చి నేను స్వల్పముగా
తప్ప ముట్టరాదనెను.
3 ఏలయనగా అతడు తన జనుల యొక్క
చరిత్రను అతని యొక్క ఇతర పలకలపైన
చెక్కింపవలెనని మరియు నేను ఈ పలకలను
భద్రపరచవలెనని మరియు తరము నుండి
తరమునకు, నా సంతానమునకు అందజేయ-
వలెనని చెప్పెను.
4 మరియు ఒక వేళ ఏదైనా పవిత్రమైన బోధన
లేక గొప్ప ప్రకటన లేక ప్రవచనము ఉన్న యెడల
వాటిలో ప్రధానమైన వాటిని నేను ఈ పలకలపైన
చెక్కవలెనని మరియు సాధ్యమైనంత వరకు
వాటిని గూర్చి క్రీస్తు నిమిత్తము మరియు మన
జనుల నిమిత్తము వ్రాయవలెను.
5 ఏలయనగా విశ్వాసము మరియు గొప్ప
ఆతురతను బట్టి మాకు నిజముగా మాజనులను
గూర్చి, వారికి జరుగబోవు క్రియలను గూర్చి
విశదము చేయబడెను.
6 మరియు మేము అనేకమైన ప్రకటనలు మరియు
ఆఆత్మ యొక్క అధిక ప్రవచనమును కూడా
పొందితిమి. అందువలన మేము రాబోవు క్రీస్తును
మరియు ఆతని రాజ్యమును ఎరిగియుంటిమి.
7అందువలన మేము, మా జనుల మధ్య మేము
వారిని క్రీస్తు యొద్దకు వచ్చి మరియు దేవుని
యొక్క మంచితనమును పంచుకొనుమని, అది
వారు ఆయన విశ్రాంతిలో ప్రవేశించునట్లు వారిని
ఒప్పించుటకు, లేని యెడల ఇశ్రాయేలు యొక్క
సంతానము అరణ్యములో ఉన్నప్పుడు శోధనా
దినములలో కోపము పుట్టించినప్పటిలాగా, వారు
లోనికి ప్రవేశించరాదని ఆయన తన ఉగ్రతలో
ప్రమాణము చేయునేమోనని శ్రద్ధతో కృషి చేసితిమి.
8 అందువలన మేము మనుష్యులందరిని
దేవునికి వ్యతిరేకముగా తిరుగుబాటు చేయ
కూడదని, ఆయనను కోపమునకు ప్రేరేపించక,
అయితే మనుష్యులందరు క్రీస్తు నందు విశ్వసించ-
వలెననియు మరియు ఆయన మరణమును
యోచించుమనియు మరియు ఆయన సిలువను
భరించవలెననియు మరియు లోకము యొక్క
అవమానము సహించవలెననియు మనుష్య-
లందరిని ఒప్పించవలెనని దేవునిని ఆశించు-
చున్నాము. అందువలన జేకబ్ అను నేను నా
సహోదరుడైన నీఫై యొక్క ఆజ్ఞను నెరవేర్చుటను
నా పైన తీసికొనియున్నాను.
9 ఇప్పుడు నీఫై ముసలివాడగుట ఆరంభించెను
మరియు అతడు త్వరలో మరణించ వలెనని
అతడు గ్రహించెను. అందువలన రాజుల యొక్క
పరిపాలనను అనుసరించి తన జనుల పైన ఒక
రాజుగాను మరియు ఒక అధిపతిగాను ఉండుటకు
ఒక మనుష్యుని అతడు అభిషేకించెను.
10 జనులు నీఫైని అత్యధికముగా ప్రేమించి
యుండి అతడు వారి కొరకు గొప్ప రక్షకునిగా

ఉండి వారి రక్షణ కొరకు లేబన్ యొక్క ఖడ్గమును ఉపయోగించి మరియు వారి క్షేమము కొరకు తన దినములన్నిటిలో కృషిచేసియుండి—

11 అందువలన జనులు అతని పేరును జ్ఞాపకార్థముగా ఉంచుకొనుటకు కోరిక కలిగియుండిరి. మరియు రాజుల యొక్క పరిపాలనను అనుసరించి అతని స్థానములో ఎవరు పరిపాలించినను అతడు రెండవ నీఫై, మూడవ నీఫై మరియు మొదలగునవి మరియు ఆ విధముగా వారే పేరును కలిగియున్నను, వారు జనులచే పిలువబడిరి.

12 మరియు ఇది జరిగెను, నీఫై మరణించెను.

13 ఇప్పుడు జనులు ఎవరు లేమనీయులు కారో వారు నీఫైయులై యున్నారు. అయినప్పటికినీ వారు నీఫైయులు, జేకబీయులు, జోసఫీయులు, జోరామీయులు, లేమనీయులు, లెముయేలీయులు మరియు ఇష్మాయేలీయులని పిలువబడిరి.

14 కానీ జేకబ్ అను నేను ఇకపై వారిని ఈ పేర్లతో వేరుపరచను కానీ నీఫై యొక్క జనులను నాశనము చేయుటకు ప్రయత్నించు వారిని నేను లేమనీయులని పిలిచెదను మరియు నీఫైతో స్నేహముగా ఉన్న వారిని నేను నీఫైయులని లేక రాజుల యొక్క పరిపాలనను అనుసరించి నీఫై యొక్క జనులని పిలిచెదను.

15 మరియు ఇప్పుడు ఇది జరిగెను, నీఫై యొక్క జనులు, రెండవ రాజు యొక్క పరిపాలనలో, తమ హృదయములందు కఠినమగుట ప్రారంభించిరి మరియు తమను దుష్టాచారముల యందు కొంత వరకు పాలు పంచుకొనుచుండిరి. అది పురాతన కాలపు దావీదు అనేక భార్యలను మరియు ఉపపత్నులను కోరినట్లుగా మరియు అతని కుమారుడు సొలొమోనువలే కూడ.

16 అవును మరియు వారు అధిక బంగారము మరియు వెండిని వెదకుట కూడ మొదలుపెట్టిరి. మరియు కొంత వరకు గర్వమందు ఎత్తుకొనుట మొదలుపెట్టిరి.

17 అందువలన జేకబ్ అను నేను దేవాలయమందు నేను వారికి బోధించుచుండగా, మొదట ప్రభువు నుండి నాపిలుపును పొందిన వాడనై, వారికి ఈ మాటలను ఇచ్చితిని.

18 ఏలయనగా జేకబ్ అను నేను మరియు నా సహోదరుడైన జోసఫ్, నీఫై యొక్క హస్తము ద్వారా ఈ జనుల యొక్క యాజకులు మరియు ఉపదేశకులుగా ప్రతిష్ఠించబడితిమి.

19 మరియు మేము మా పదవిని ప్రభువునకు ఘనపరచితిమి, మాపై బాధ్యత తీసుకొనుచూ మేము దేవుని యొక్క వాక్యమును పూర్ణ శ్రద్ధతో వారికి బోధించని యెడల జనుల యొక్క పాపములను మా స్వంత శిరస్సులపై వహించుకొనుచూ. అందువలన వారి రక్తము మా వస్త్రములపై రాకుండునట్లు మా శక్తితో కృషి చేసితిమి; లేని యెడల వారి రక్తము మా వస్త్రములపై వచ్చునని మరియు అంత్యదినమున మేము మచ్చలేనివారముగా కనబడలేము.

## అధ్యాయము 2

*జేకబ్ ధనము, గర్వము మరియు అపవిత్రతల యొక్క ప్రేమను ఖండించును—నరులు తమ తోటి వారికి సహాయము చేయుటకు ధనమును కోరవచ్చును—జేకబ్ బహు వివాహము యొక్క అనధికార ఆచారమును ఖండించును—ప్రభువు స్త్రీల యొక్క పవిత్రత యందు ఆనందించును. సుమారు క్రీ.పూ. 544—421. సం.*

నీఫై యొక్క మరణము తరువాత, నీఫై యొక్క సహోదరుడైన జేకబ్, నీఫై యొక్క జనులతో పలికిన మాటలు.

2 ఇప్పుడు నా ప్రియమైన సహోదరులారా, జేకబ్ అను నేను, దేవుని యందు నేను కలిగియున్న బాధ్యతను బట్టి నిగ్రహముతో నా పదవిని ఘనపరచుటకు మరియు నా వస్త్రములను మీ పాపముల నుండి విడిపించుకొనుటకు, నేను ఈ దినమున దేవాలయములోనికి మీకు దేవుని యొక్క వాక్యమును ప్రకటించగలుగునట్లు, నేను ఎక్కి వచ్చుచున్నాను.

3 మరియు నేను ఇప్పటి వరకు నాపిలుపు యొక్క పదవిలో శ్రద్ధగా ఉంటినని మీకు మీరే ఎరుగుదురు. కానీ నేను ఇప్పటి వరకు కలిగియున్న దాని కంటే ఎక్కువగా మీ ఆత్మల యొక్క శ్రేయస్సు కొరకు అధికమైన కోరిక మరియు ఆతురతతో నేను ఈ దినమున భారముతో ఉన్నాను.

4 ఏలయనగా ఇదిగో నేను ఇప్పటి వరకు మీకు ఇచ్చియున్న ప్రభువు యొక్క వాక్యమునకు మీరు విధేయులై యున్నారు.

5 కానీ ఇదిగో మీరు నన్ను ఆలకించుడి మరియు ఆకాశము మరియు భూమి యొక్క సర్వశక్తి-మంతుడైన సృష్టికర్త యొక్క సహాయము ద్వారా నేను మీ తలంపులను గూర్చి, మీరు ఎట్లు పాపము నందు కృషి చేయుట మొదలు పెట్టుచున్నారో, ఆపాపము నాకు మిక్కిలి హేయముగా, అంతే-కాకుండా మరియు దేవునికి హేయముగా కనబడు-చున్నది.

6 అవును నేను మీ హృదయముల యొక్క దుర్మార్గతను గూర్చి మీకు సాక్ష్యమిచ్చుట నా ఆత్మను దుఃఖపెట్టుచున్నది మరియు నాసృష్టికర్త యొక్క సన్నిధి యెదుట సిగ్గుతో నన్ను కృంగ జేయు-చున్నది.

7 మరియు నేను మీ భార్యలు మరియు మీ పిల్లల యెదుట మిమ్ములను గూర్చి అంత ఎక్కువ ధైర్య-మైన భాషను ఉపయోగించవలసి వచ్చుట కూడా నన్ను దుఃఖపెట్టుచున్నది, వారిలో అనేకుల యొక్క భావనలు దేవుని యెదుట అత్యధికముగా సున్నితమైనవి మరియు పవిత్రమైనవి మరియు కోమలమైనవి. ఈ భావన దేవునికి ప్రీతికరముగా-నున్నది.

8 మరియు వారు దేవుని యొక్క ప్రీతికరమైన వాక్యమును, అవును గాయపడిన ఆత్మను స్వస్థ-పరచు వాక్యమును వినుటకు ఇక్కడకి వచ్చి-యున్నారని నాకు అనిపించుచున్నది.

9 అందువలన దేవుని నుండి నేను పొంది-యున్న ఖండితమైన ఆజ్ఞనుబట్టి మీ నేరముల విషయమై మిమ్ములను మందలించుటకు, ఇప్పటికే గాయపడియున్న వారిని ఆదరించి మరియు వారి గాయములను స్వస్థపరచుటకు బదులుగా వారి గాయములను విస్తరింప జేయుటకును మరియు గాయపరచబడని వారిని ప్రీతికరమైన దేవుని యొక్క వాక్యముతో విందు చేయుటకు బదులుగా వారి ఆత్మలను పొడుచుటకును మరియు వారి కోమలమైన మనస్సులను గాయపరచుటకు బాకులు ఉంచుటకును, నేను బలవంతము చేయ-బడుటను బట్టి నా ఆత్మ భారముగా ఉన్నది.

10 కానీ ఈ పని గొప్పదైనప్పటికినీ, నేను దేవుని యొక్క ఖండితమైన ఆజ్ఞల ప్రకారము చేయవలెను మరియు మీకు, మీ యొక్క దుర్మార్గత మరియు హేయములను గూర్చి, హృదయమందు శుద్ధులైన మరియు విరిగిన హృదయము గల వారి సమక్షమందు మరియు సర్వశక్తిమంతుడైన దేవుని యొక్క వాడి కంటి చూపు క్రింద చెప్పవలెను.

11 అందువలన దేవుని వాక్యము యొక్క స్పష్టతను బట్టి సత్యమును నేను మీకు చెప్ప-వలెను. ఏలయనగా ఇదిగో నేను ప్రభువు నుండి విచారణ చేయుచుండగా, ఈ విధముగా చెప్పుచూ వాక్యము నాకు వచ్చెను: జేకబ్, ఉదయమున దేవాలయములోనికి నీవు లేచి వెళ్ళుము మరియు నేను నీకు ఇచ్చు వాక్యమును ఈ జనులకు ప్రకటించుము.

12 మరియు ఇప్పుడు ఇదిగో నాసహోదరులారా ఇదే నేను మీకు ప్రకటించు వాక్యము, మీలో అనేకులు బంగారము కొరకును మరియు వెండి కొరకును మరియు అన్ని రకములైన విలువైన ముడి లోహముల కొరకు వెదకుట మొదలు పెట్టి-యున్నారు. మీకు మరియు మీ సంతానమునకు ఒక వాగ్దాన దేశమైన ఈ దేశము, వాటి యందు మిక్కిలి ఎక్కువ సమృద్ధి కలిగియున్నది.

13 మరియు దైవ హస్తము మీపై మిక్కిలి ప్రీతికరముగా మందహాసము చేసెను, మీరు అధిక సంపదను పొందియున్నారు, మరియు మీలో కొంతమంది మీ సహోదరులు కలిగియున్నదాని కంటే ఎక్కువ అధికముగా పొందియున్న కారణము చేత మీరు మీ హృదయముల యొక్క గర్వమందు ఎత్తబడియున్నారు మరియు మీ వస్త్రము యొక్క అధిక వెలను బట్టి బిరుసైన మెడలను మరియు ఎత్తైన తలలను ధరించుకొని యున్నారు మరియు వారి కంటే మీరు గొప్పవారని మీరనుకొని మీ సహోదరులను హింసించుచున్నారు.

14 మరియు ఇప్పుడు నా సహోదరులారా మీరు, దేవుడు మిమ్ములను ఈ క్రియలలో నీతిమంతులుగా తీర్పుతీర్చునని అనుకొనుచున్నారా? ఇదిగో నేను మీతో చెప్పుచున్నాను లేదు. కానీ ఆయన మిమ్ము-లను ఖండించును మరియు ఈ క్రియలలో మీరు కొనసాగిన యెడల ఆయన తీర్పులు మీకు వేగముగా రావలెను.

15 ఓ! మిమ్ములను ఆయన పొడిచి వేయ-

గలడనియు మరియు ఆయన కంటి యొక్క, ఒక్క చూపుతో మిమ్ములను ఆయన ధూళికి కొట్టివేయగలడని మీకు చూపవలెను!

16 ఓ! ఈ దుర్నీతి మరియు హేయము నుండి ఆయన మిమ్ములను విడిపించియుండును. మరియు ఓ! మీరు ఆయన ఆజ్ఞల యొక్క వాక్యమును ఆలకించిన యెడల మరియు మీ హృదయముల యొక్క ఈ గర్వము మీ ఆత్మలను నాశనము చేయకుండా చూసియుందురు.

17 మీ సహోదరులను మీవలే భావించుడి మరియు అందరితో స్నేహముగాను మరియు వారు మీవలే ధనవంతులగునట్లు మీ సామగ్రి విషయములో ఉదారముగా ఉండుడి.

18 కానీ మీరు ధనము కొరకు వెదకుటకు ముందుగా దేవుని యొక్క రాజ్యము కొరకు మీరు వెదకుడి.

19 మరియు మీరు క్రీస్తు నందు ఒక నిరీక్షణను పొందిన తరువాత మీరు వాటిని వెదకిన యెడల మీరు ఐశ్వర్యములను పొందుదురు మరియు మీరు వాటిని మేలు చేయు ఉద్దేశముతో కోరుదురు—దిగంబరులకు వస్త్రము ధరింపజేయుటకు, ఆకలితో ఉన్నవారికి ఆహారము పెట్టుటకు మరియు బందీలను విడుదల చేయుటకు మరియు రోగులకు మరియు బాధించబడిన వారికి సహాయము అందజేయుటకు.

20 మరియు ఇప్పుడు నా సహోదరులారా నేను మీతో గర్వమును గూర్చి మాట్లాడియున్నాను. మరియు మీలో దేవుడు మీకు ఇచ్చిన వస్తువులను బట్టి మీ హృదయముల యందు మీరు గర్విష్ఠులైన కారణముగా తమ పొరుగు వానిని బాధించి మరియు వానిని హింసించిన వారు, దానిని గూర్చి మీరేమందురు?

21 అట్టి క్రియలు సమస్త శరీరులను సృష్టించిన ఆయనకు హేయమైనవని మీరు భావించుట లేదా? మరియు ఒక జీవి ఆయన దృష్టిలో మరొకదానంత విలువైనదే మరియు సమస్త శరీరులు ధూళి యొక్క వారును మరియు వారు ఆయన ఆజ్ఞలను గైకొనవలెనని మరియు శాశ్వతముగా ఆయనను మహిమపరచవలెనన్న ఏకైక ఉద్దేశము నిమిత్తము, ఆయన వారిని సృష్టించెను.

22 మరియు ఇప్పుడు గర్వమును గూర్చి మీతో మాట్లాడుట నేను ముగించెదను మరియు నేను మీతో మరి తీవ్రమైన నేరమును గూర్చి మాట్లాడవలసి రానియెడల, మిమ్ములను గూర్చి నా హృదయము అధికముగా ఆనందించియుండును.

23 కానీ దేవుని యొక్క వాక్యము మీ తీవ్రమైన నేరములను బట్టి నాకు భారము కలుగజేయుచున్నది. ఏలయనగా ఇదిగో ప్రభువు ఇట్లు చెప్పుచున్నాడు: ఈ జనులు దుర్నీతి యందు వృద్ధి చెందుట మొదలు పెట్టుచున్నారు, వారు లేఖనములను గ్రహించ లేక యున్నారు ఏలయనగా వారు, దావీదు మరియు అతని కుమారుడు సొలొమోనును గూర్చి వ్రాయబడిన వాక్యములను బట్టి, వ్యభిచారములు చేయుట యందు తమను సమర్థించుకొనుటకు ప్రయత్నించుచున్నారు.

24 ఇదిగో దావీదు మరియు సొలొమోను నిజముగా అనేక భార్యలను మరియు ఉపపత్నులను కలిగియుండిరి. ఆ విషయము నా యెదుట హేయమైనదిగా యుండెనని ప్రభువు చెప్పుచున్నాడు.

25 అందువలన ప్రభువు ఇట్లు చెప్పుచున్నాడు, యోసేపు యొక్క కన్న సంతానము నుండి ఒక నీతిగల కొమ్మను నాకొరకు నేను స్థాపించునట్లు నేను ఈ జనులను యెరూషలేము దేశము నుండి బయటికి నాబాహువు యొక్క శక్తి చేత ముందుకు నడిపించి యున్నాను.

26 అందువలన ప్రభువైన దేవుడనగు నేను ఈ జనులు పురాతన కాలపు వారి వలే చేయుట అనుమతించను.

27 అందువలన నా సహోదరులారా నన్ను వినుడి మరియు ప్రభువు యొక్క వాక్యమును ఆలకించుడి: ఏలయనగా మీలో ఏ మనుష్యుడూ ఒక్క భార్యను మాత్రమే కలిగియుండి, మరియు ఉపపత్నులు ఎవ్వరిని అతడు కలిగియుండకూడదు.

28 ఏలయనగా నేను ప్రభువైన దేవుడను, స్త్రీల యొక్క పవిత్రత యందు ఆనందించుదును. మరియు వ్యభిచారములు నా యెదుట ఒక హేయమైయున్నవి: సైన్యముల కధిపతి ఇట్లు చెప్పుచున్నాడు.

29 ఇప్పుడు ఈ జనులు నా ఆజ్ఞలను గైకొందురని సైన్యముల కధిపతి చెప్పుచున్నాడు, లేని యెడల వారి నిమిత్తము భూమి శపించబడును.

30 ఏలయనగా నేను, నా కొరకు సంతానమును వృద్ధి చేసెదనని సైన్యములకధిపతి చెప్పు-చున్నాడు, నేను నా జనులను ఆజ్ఞాపించెదను. లేని యెడల వారు ఈ వాక్యములను ఆలకించెదరు.
31 ఏలయనగా ఇదిగో నేను ప్రభువును, యెరూషలేము దేశములోను మరియు నా జనుల యొక్క సమస్త దేశములన్నిటిలోను, వారి భర్తల యొక్క దుర్మార్గత మరియు హేయములను బట్టి, నా జనుల కుమార్తెల యొక్క దుఃఖమును చూచి మరియు ఏడ్పును విని యున్నాను.
32 మరియు నేను సైన్యములకధిపతిని చెప్పు-చున్నాను, యెరూషలేము యొక్క దేశము నుండి నేను బయటికి నడిపించియున్న, ఈ జనుల యొక్క సుందరమైన కుమార్తెల యొక్క ఏడుపులు, నా జనుల యొక్క పురుషులకు వ్యతిరేకముగా నాయొద్దకు ఎక్కి వచ్చుట నేను సహించనని సైన్యములకధిపతి చెప్పుచున్నాడు.
33 ఏలయనగా నేను వారిని ఒక బాధాకరమైన శాపముతో నాశనము చేయువరకు దర్శించితేనే తప్ప, వారు నా జనుల కుమార్తెలను వారి కోమలత్వమును బట్టి బందీలుగా కొనిపోరాదు. ఏలయనగా వారు పురాతన కాలపు వారివలే వ్యభిచారములు చేయరాదని సైన్యముల కధిపతి చెప్పుచున్నాడు.
34 మరియు ఇప్పుడు ఇదిగో నా సహోదరులారా, ఈ ఆజ్ఞలు మన తండ్రి లీహైకి ఇయ్యబడినవని మీరెరుగుదురు. అందువలన వాటిని మీరు ముందే ఎరిగియున్నారు మరియు మీరు గొప్ప నిందకు వచ్చియున్నారు. ఏలయనగా మీరు చేసి యుండ-కూడని ఈ క్రియలను మీరు చేసియున్నారు.
35 ఇదిగో మీరు మన సహోదరులైన లేమనీయుల కంటే తీవ్రమైన పాపములు చేసి-యున్నారు; వారి ఎదుట మీ చెడు ఉదాహరణమును బట్టి మీరు మీ కోమలమైన భార్యల యొక్క హృదయములను విరిచియున్నారు మరియు మీ పిల్లల యొక్క నమ్మకమును పోగొట్టుకొని యున్నారు. మరియు వారి హృదయముల యొక్క రోదనలు మీకు వ్యతిరేకముగా దేవునికి ఆరోహణమగుచున్నవి. మరియు మీకు వ్యతిరేకముగా మీపై దిగివచ్చుచున్న దేవుని యొక్క వాక్యము యొక్క కఠినత్వమును బట్టి అనేక హృదయములు తీవ్రమైన గాయములతో గ్రుచ్చబడి మరణించినవి.

## అధ్యాయము 3

*హృదయమందు శుద్ధులైన వారు ప్రీతికరమైన దేవుని యొక్క వాక్యమును పొందుదురు—లేమనీయుల నీతి నీఫైయుల నీతిని అధిగ-మించును—జేకబ్ జారత్వము, కామాతురత మరియు ప్రతి పాపమునకు వ్యతిరేకముగా హెచ్చరించును. సుమారు క్రీ.పూ. 544—421. సం.*

కానీ ఇదిగో హృదయమందు శుద్ధులైన మీతో జేకబ్ అను నేను మాట్లాడుదును, నిలకడగల మనస్సుతో దేవుని వైపు చూడుడి మరియు ఆయనకు అధిక విశ్వాసముతో ప్రార్థన చేయుడి మరియు ఆయన మీ శ్రమలలో మిమ్ములను ఓదార్చును మరియు ఆయన మీ హేతువును బట్టి వాదించును మరియు మీ నాశనమును కోరుకొను వారిపై న్యాయమును పంపించును.
2 ఓ హృదయమందు శుద్ధులైన మీరందరూ మీ-తలలను పైకెత్తుడి మరియు దేవుని యొక్క ప్రీతికరమైన వాక్యమును అందుకొనుడి మరియు ఆయన ప్రేమపై విందారగించుడి. ఏలయనగా మీరు, మీ మనస్సులు స్థిరముగా నుండిన యెడల శాశ్వతముగా చేయవచ్చును.
3 కానీ, హృదయమందు శుద్ధులు కాని మీకు, ఈ దినమున దేవుని యెదుట మలినముగా ఉన్న వారికి ఆపద, ఆపద. ఏలయనగా మీరు పశ్చాత్తాపము పొందితే తప్ప భూమి మీ నిమిత్తము శపించబడినది మరియు మీ వలే మలినముగా లేని లేమనీయులు ఒక బాధాకరమైన శాపముతో వారు శపించబడినప్పటికినీ మిమ్ములను నాశనమునకు కూడా బాధించెదరు.
4 మరియు మీరు పశ్చాత్తాపము పొందితే తప్ప మీ స్వాస్థ్యమైన దేశమును వారు స్వాధీన పరచుకొందురు మరియు మీ మధ్యలోనుండి నీతిమంతులను ప్రభువైన దేవుడు దూరముగా నడిపించివేయు సమయము వేగముగా వచ్చును.
5 ఇదిగో వారి యొక్క మలినతను బట్టి మరియు వారి చర్మములపై వచ్చియున్న శాపమును బట్టి మీరు

ద్వేషించుచున్న మీ సహోదరులైన లేమనీయులు మీ కంటే అధిక నీతిమంతులు. ఏలయనగా మన తండ్రికి ఇవ్వబడిన ప్రభువు యొక్క ఆజ్ఞను వారు మరచిపోలేదు—అది వారు ఒక భార్యను మాత్రమేకలిగియుండి మరియు ఉపపత్నులెవ్వరిని వారు కలిగియుండరాదని మరియు వారి మధ్య వ్యభిచారములు జరగకూడదని.

6 మరియు ఇప్పుడు ఈ ఆజ్ఞను పాటించుటను వారు ఆచరించుచున్నారు. అందువలన ఈ ఆజ్ఞను పాటించుటలో ఆచరణను బట్టి, ప్రభు-వైన దేవుడు వారిని నాశనము చేయడు కానీ వారికి కనికరము చూపించును మరియు వారు ఒక దినమున ఒక ఆశీర్వదింపబడిన జనులగుదురు.

7 ఇదిగో వారి భర్తలు, వారి భార్యలను ప్రేమించు-చున్నారు మరియు వారి భార్యలు, వారి భర్తలను ప్రేమించుచున్నారు మరియు వారి భర్తలు మరియు వారి భార్యలు, వారి పిల్లలను ప్రేమించుచున్నారు మరియు వారి అవిశ్వాసము మరియు మీ యెడల వారి ద్వేషము వారి పితరుల దుర్నీతిని బట్టియై-యున్నది. అందువలన మీ గొప్ప సృష్టికర్త యొక్క దృష్టిలో మీరు వారికన్న ఎంత ఎక్కువ మేలైన-వారుగా ఉన్నారు?

8 ఓ నా సహోదరులారా మీరు, మీ పాపముల నిమిత్తము పశ్చాత్తాపము పొందితేనే తప్ప, మీరు దేవుని యొక్క సింహాసనము యెదుటికి తేబడి-నప్పుడు, వారి చర్మములు మీ కంటె తెల్లగా నుండు నేమోనని నేను భయపడుచున్నాను.

9 అందువలన వారి చర్మముల యొక్క నలుపును బట్టి, మీరిక మీదట వారికి వ్యతిరేకముగా దూషించరాదని ఒక ఆజ్ఞను నేను మీకు ఇచ్చు-చున్నాను, అది దేవుని వాక్యమే, లేక వారి మలినతను బట్టి కూడ వారికి వ్యతిరేకముగా మీరు దూషించరాదు, కానీ మీరు మీ స్వంత మలినతను జ్ఞాపకము చేసుకొని మరియు వారి మలినత వారి పితరులను బట్టి వచ్చెనని జ్ఞాపకము చేసుకొనుడి.

10 అందువలన మీరు, మీ పిల్లల యెదుట ఉంచిన ఉదాహరణను బట్టి ఎట్లు మీరు వారి హృదయములను నొప్పించితిరోజ్ఞాపకము చేసు-కొనుడి మరియు మీ మలినతను బట్టి మీ పిల్లలను నాశనమునకు తేగలరని మరియు వారి పాపములు అంత్యదినమున మీ తలలపై గుమ్మరించబడునని కూడ జ్ఞాపకముంచుకొనుడి.

11 ఓ నా సహోదరులారా నా మాటలను ఆలకించుడి. మీ ఆత్మల యొక్క మనోశక్తులను ప్రోత్సహించుడి. మరణము యొక్క నిద్ర నుండి మీరు మేలుకొనునట్లు మిమ్ములను కుదుపు కొనుడి మరియు రెండవ మరణమైన ఆ అగ్ని మరియు గంధకపు గుండము లోనికి పడవేయ బడుటకు మీరు అపవాదికి దూతలు కాకుండ నరకపు బాధల నుండి మిమ్ములను మీరు విడిపించుకొనుడి.

12 మరియు ఇప్పుడు జేకబ్ అను నేను నీఫై యొక్క జనులకు అనేక అధికమైన వాక్యములను చెప్పితిని, వారిని జారత్వము మరియు కామాతురత మరియు ప్రతి విధమైన పాపమునకు వ్యతిరేకముగా వాటి యొక్క భయంకరమైన పరిణామములను గూర్చి వారికి చెప్పుచూ హెచ్చరించితిని.

13 మరియు ఇప్పుడు అధిక సంఖ్యాకులు అగుట మొదలు పెట్టిన, ఈ జనులకు జరిగిన కార్యకలాపముల యొక్క ఒక నూరవ భాగము ఈ పలకలపైన వ్రాయబడలేదు; కానీ వారి యొక్క కార్యకలాపములు అనేకము, పెద్ద పలకల పైన వ్రాయబడియున్నవి మరియు వారి యుద్ధములు మరియు వారి వివాదములు మరియు వారి యొక్క రాజుల పరిపాలనలు.

14 ఈ పలకలు జేకబ్ యొక్క పలకలని పిలువ-బడినవి మరియు అవి నీఫై యొక్క హస్తము ద్వారా చేయబడినవి మరియు ఈ మాటలను మాట్లాడుట నేను ముగించెదను.

## అధ్యాయము 4

*ప్రవక్తలందరు తండ్రిని క్రీస్తు యొక్క నామమందు ఆరాధించిరి—అబ్రాహాము, ఇస్సాకును బలి ఇచ్చుట, దేవుడు మరియు ఆయన అద్వితీయునగా పుట్టిన కుమారుని యొక్క ప్రతిరూపముగా ఉండెను —మనుష్యులు తమను దేవునితో ప్రాయశ్చిత్తము ద్వారా సమాధాన పరచుకొనవలెను—యూదులు పునాదిరాయిని తిరస్కరించెదరు. సుమారు క్రీ.పూ. 544—421. సం.*

ఇప్పుడు ఇదిగో ఇది జరిగెను, జేకబ్ అను నేను

నా జనులకు వాక్యమందు అధికముగా పరిచర్య
చేసియుండి (మరియు నేను మా మాటలను
పలకలపై చెక్కుటలోని కఠినత కారణముగా నా
మాటలలో కొన్నింటిని మాత్రమే వ్రాయగలను)
మరియు మేము పలకలపై వ్రాయుచున్న వాక్యములు
నిలిచి యుండవలెనని మేమెరుగుదుము.
2 కానీ మేము ఏ వాక్యములైనా పలకలపైన తప్ప
ఇతర దేని పైననూ వ్రాసిన యెడల నశించి
మరియు అదృశ్యమైపోవలెను. కానీ మేము కొన్ని
మాటలనే పలకలపైన వ్రాయగలము. అవి మా
వంశస్థులకు మరియు మా ప్రియమైన సహోదరు-
లకు కూడ, మా గురించి లేక వారి పితరులను
గూర్చి కొంతవరకు జ్ఞానమును ఇచ్చును—
3 ఇప్పుడు ఈ కార్యమందు మేము
ఆనందించుచున్నాము. మరియు ఈ మాటలు, మా
ప్రియమైన సహోదరులు మరియు మా వంశస్థులు
వాటిని కృతజ్ఞతాభరితమైన హృదయములతో
స్వీకరించుదురని మరియు వారి మొదటి తల్లి
దండ్రులను గూర్చి సంతోషముతో వారు
తెలుసుకొనునట్లును మరియు దుఃఖముతో లేక
తిరస్కారముతో కాక వాటిని చూచెదరని
ఆశించుచూ పలకలపై చెక్కుటకు మేము శ్రద్ధగా
కృషి చేయుచున్నాము.
4 ఏలయనగా ఈ ఉద్దేశము నిమిత్తము మేము ఈ
వాక్యములను వ్రాసియున్నాము, వారు మేము
క్రీస్తును గూర్చి ఎరిగియున్నామని వారు తెలుసు-
కొనునట్లు మరియు ఆయన రాకడకు అనేక
వందల సంవత్సరముల ముందుగానే ఆయన
మహిమ యొక్క నిరీక్షణను మేము కలిగి
యున్నామని మరియు మేము మాత్రమే ఆయన
మహిమ యొక్క నిరీక్షణ కలిగియుండ లేదు గాని
మాముందున్న పరిశుద్ధ ప్రవక్తలందరు కూడా;
5 ఇదిగో వారు క్రీస్తు నందు విశ్వసించి మరియు
తండ్రిని ఆయన నామమందు ఆరాధించిరి మరియు
మేము కూడ తండ్రిని ఆయన నామమందు
ఆరాధించుచున్నాము మరియు ఈ ఉద్దేశము
నిమిత్తము మేము మోషే యొక్క ధర్మశాస్త్రమును
పాటించుచున్నాము, అది మా ఆత్మలను ఆయన
వైపు కేంద్రీకరించుచున్నది; మరియు ఈ
కారణము చేత అబ్రాహామునకు అరణ్యమందు
దేవుని యొక్క ఆజ్ఞలకు విధేయుడగుటకు
తన కుమారుడైన ఇస్సాకును బలి ఇచ్చుటలో
పరిగణించబడినట్లుగానే అది మాకు నీతిగా
పరిశుద్ధపరచబడినది, అది దేవుని యొక్క మరియు
ఆయన అద్వితీయునిగా పుట్టిన కుమారుని
పోలియున్నది.
6 అందువలన మేము ప్రవక్తలను పరిశీలించు-
చున్నాము మరియు మేము అనేక ప్రకటనలు
మరియు ప్రవచనము యొక్క ఆత్మను కలిగి
యున్నాము; మరియు ఈ సాక్ష్యములన్నిటినీ కలిగి
యుండి మేము ఒక నిరీక్షణను పొందుదుము.
మరియు మా విశ్వాసము నిశ్చలమగును, మేము
నిజముగా యేసు నామము నందు ఆజ్ఞాపించ-
గలుగునంతగా మరియు చెట్లు కూడ మాకు
లోబడును లేక పర్వతములు లేక సముద్రము
యొక్క అలలు.
7 అయినప్పటికినీ ప్రభువైన దేవుడు మాకు మా
బలహీనతలను చూపును అది మేము తెలుసు-
కొనుటకు అది ఆయన కృప మరియు మనుష్య
సంతానము కొరకు ఆయన గొప్ప తగ్గింపులను
బట్టియే అది మనము ఈ కార్యములను చేయుటకు
శక్తి కలిగి యున్నాము.
8 ఇదిగో ప్రభువు యొక్క కార్యములు గొప్పవి
మరియు అద్భుత మైనవి, ఆయన యొక్క
మర్మముల యొక్క లోతులు ఎంతో వెదుక జాలనివి;
మరియు మనుష్యునికి ఆయన మార్గములన్నిటినీ
కనుగొనుట అసాధ్యము మరియు ఏ
మనుష్యుడును అతనికి ప్రకటించబడితేనే తప్ప
ఆయన మార్గములు ఎరుగడు; అందువలన
సహోదరులారా దేవుని యొక్క ప్రకటనలను
తృణీకరించవద్దు.
9 ఏలయనగా ఇదిగో ఆయన వాక్యము యొక్క
శక్తి ద్వారా మనుష్యుడు భూమి యొక్క ముఖము
పైన వచ్చెను, ఆ భూమి ఆయన వాక్యము యొక్క
శక్తి ద్వారా సృష్టించబడెను. అందువలన దేవుడు
మాట్లాడ గలిగి యుండి మరియు లోకము ఉనికి
లోనికి వచ్చిన యెడల మరియు మాట్లాడి యుండి
మరియు మనుష్యుడు సృష్టింపబడిన యెడల ఓ
అప్పుడు ఎందుకు భూమిని లేక దాని ముఖము-
పైనున్న ఆయన హస్తముల యొక్క పనితనమును
ఆయన చిత్తము మరియు సంతోషమును బట్టి
ఆజ్ఞాపించలేడు?
10 అందువలన సహోదరులారా ప్రభువునకు
సలహా ఇచ్చుటకు ప్రయత్నించవద్దు కానీ

ఆయన హస్తము నుండి సలహా తీసుకొనుటకు. ఏలయనగా ఇదిగో మీకు మీరే ఆయన వివేకము నందు మరియు న్యాయమందును మరియు గొప్పకనికరమందును ఆయన క్రియలన్నిటి పైనా సలహా ఇచ్చునని ఎరుగుదురు.

11 అందువలన ప్రియమైన సహోదరులారా, క్రీస్తు యొక్క ఆయన అద్వితీయునిగా పుట్టిన కుమారుని ప్రాయశ్చిత్తము ద్వారా ఆయనతో సమాధాన పడుడి మరియు మీరు పునరుత్థానమును, క్రీస్తు నందున్న పునరుత్థాన శక్తిని బట్టి పొందవచ్చును మరియు క్రీస్తు యొక్క ప్రథమ ఫలములుగా దేవునికి ఆయన శరీరమందు తననుతాను ప్రత్యక్షపరచుకొనుటకు ముందే విశ్వాసము కలిగియుండి, మరియు ఆయన యందు మహిమ యొక్క మంచి నిరీక్షణను పొందియుండి సమర్పించబడుదురు.

12 మరియు ఇప్పుడు ప్రియులారా నేను ఈ వాక్యములను మీతో చెప్పుచున్నానని ఆశ్చర్య-పడవద్దు. ఏలయనగా ఎందుకు క్రీస్తు యొక్క ప్రాయశ్చిత్తమును గూర్చి మాట్లాడి మరియు పునరుత్థానము మరియు రాబోవు లోకము యొక్క జ్ఞానమునకు ఎదుగుటకు ఆయన యొక్క పరిపూర్ణ జ్ఞానమునకు ఎదగరాదు ?

13 ఇదిగో నా సహోదరులారా ప్రవచించు వానిని మనుష్యుల యొక్క గ్రహింపునకు ప్రవచన-చేయనీయ్యుడి. ఏలయనగా ఆత్మ సత్యమును పలుకును మరియు అబద్ధమాడదు. అందువలన అది వస్తువులను గూర్చి అవి వాస్తవముగా ఉన్నట్లు మరియు వస్తువులను గూర్చి అవి వాస్తవముగా ఉండబోవునట్లు పలుకును. అందువలన మన ఆత్మల యొక్క రక్షణ నిమిత్తము ఈ సంగతులు మనకు స్పష్టముగా విశదపరచబడెను. కానీ ఇదిగో ఈ సంగతులలో మేము మాత్రమే సాక్షులము కాము; ఏలయనగా దేవుడు వాటిని పురాతన కాలపు ప్రవక్తలకు కూడ చెప్పెను.

14 కానీ ఇదిగో యూదులు ఒక మెడ బిరుసు జనులు. మరియు వారు స్పష్టమైన మాటలను తృణీకరించిరి మరియు ప్రవక్తలను హతమార్చిరి మరియు వారు గ్రహించలేని సంగతుల కొరకు వెదకిరి. ఇప్పుడు వారి గుడ్డి తనమును బట్టి, ఆ గుడ్డితనము గురిని దాటి చూచుట వలన వచ్చెను, వారు తప్పక పతనముకావలెను. ఏలయనగా దేవుడు వారి నుండి తన సరళతను తీసివేసెను మరియు వారు దానిని కోరియుండిరి, కాబట్టి వారు గ్రహించలేని అనేక సంగతులను వారికి దయ-చేసెను మరియు వారు దానిని కోరిరి కాబట్టి దేవుడు దానిని వారు తొట్రుపడునట్లు చేసెను.

15 మరియు ఇప్పుడు జేకబ్ అను నేను ఆత్మ ద్వారా ప్రవచించుటకు నడిపించబడితిని. ఏలయనగా నేను నా యందున్న ఆత్మ యొక్క క్రియల ద్వారా, యూదుల యొక్క తొట్రపడుట ద్వారా వారు నిర్మించి మరియు సురక్షిత పునాది కలిగి యుండ వలసిన రాయిని తిరస్కరించుదురని గ్రహించుచున్నాను.

16 కానీ ఇదిగో లేఖనముల ప్రకారము ఈ రాయి గొప్ప మరియు చివరి మరియు దానిపై యూదులు నిర్మించగల ఏకైక నిశ్చయమైన పునాది అగును.

17 మరియు ఇప్పుడు నా ప్రియులారా వీరు ఏకైక నిశ్చయమైన పునాదిని తిరస్కరించి యుండిన తరువాత, అది వారి మూలకు తలరాయిఅగునట్లు దాని పైన ఎప్పటికైనా నిర్మించ గలుగుట ఎట్లు సాధ్యము?

18 ఇదిగో నా ప్రియమైన సహోదరులారా, ఒకవేళ ఆత్మ యందున్న నా నిబ్బరము నుండి ఏ విధముగానైననూ నేను కదలిపోయిన యెడల మరియు మీ నిమిత్తము నాకున్న అధిక ఆందోళ-నను బట్టి తడబడిన యెడల తప్ప నేను ఈ మర్మమును మీకు విప్పెదను.

## అధ్యాయము 5

*జీనస్‌ను పెంపుడు మరియు అడవి ఒలీవ చెట్ల యొక్క చిహ్నమును గూర్చి జేకబ్ ఉదహరించును —అవి ఇశ్రాయేలు మరియు అన్యుల యొక్క ఒక పోలికలై యున్నవి — ఇశ్రాయేలు యొక్క చెదరిపోవుట మరియు సమకూడుట ముందుగా చిత్రీకరించబడినవి — నీఫైయులు మరియు లేమనీయులు మరియు ఇశ్రాయేలు వంశస్థు-లందరిని గూర్చి సూచనలు చేయబడినవి— అన్యులు ఇశ్రాయేలులోనికి అంటు గట్టబడుదురు —చివరకు ఒలీవతోట దహించ బడును. సుమారు క్రీ.పూ. 544—421. సం.*

ఇదిగో నా సహోదరులారా ఇశ్రాయేలు వంశస్థు-

లతో ఇట్లు చెప్పుచూ అతడు పలికిన జీనస్ ప్రవక్త యొక్క మాటలను చదివియున్నట్లు మీకు జ్ఞాపకము లేదా:

2 ఓ ఇశ్రాయేలు వంశస్థులారా మీరు ఆలకించుడి మరియు ప్రభువు యొక్క ప్రవక్తనైన నా యొక్క మాటలను వినుడి.

3 ఏలయనగా ఇదిగో ప్రభువు ఇట్లు చెప్పు-చున్నాడు, ఓ ఇశ్రాయేలు యొక్క వంశమా నేను, నిన్ను, ఒక మనుష్యుడు తీసుకొని మరియు తన ఒలీవతోట యందు పోషించిన, ఒక పెంపుడు ఒలీవ చెట్టుతో పోల్చుదును. మరియు అది పెరిగెను మరియు ముసలిదాయెను మరియు కుళ్ళుట మొదలు పెట్టెను.

4 మరియు ఇది జరిగెను ఆ ఒలీవతోట యొక్క యజమాని ముందుకు వెళ్ళెను మరియు అతడు తన ఒలీవ చెట్టు కుళ్ళుట మొదలు పెట్టెనని చూచెను. మరియు అతడు చెప్పెను: నేను దాని యొక్క పనికిరాని కొమ్మలను నరికి వేయుదును మరియు దాని చుట్టూ త్రవ్వెదను మరియు దానిని పోషించెదను, బహుశ అది చిన్న మరియు లేత కొమ్మలు మొలిపించి మరియు అది నశించక యుండునేమో.

5 మరియు ఇది జరిగెను అతడు దాని పనికిరాని-కొమ్మలను నరికి వేసెను మరియు దాని చుట్టూ త్రవ్వెను మరియు తన మాట ప్రకారము దానిని పోషించెను.

6 మరియు ఇది జరిగెను అనేక దినముల తరువాత అది కొన్ని చిన్న మరియు లేత కొమ్మ-లను మొలిపించుట మొదలు పెట్టెను, కానీ ఇదిగో దాని యొక్క ముఖ్యమైన పైభాగము నశించుట మొదలు పెట్టెను.

7 మరియు ఇది జరిగెను ఆ ఒలీవతోట యొక్క యజమాని దానిని చూచెను మరియు అతడు తన సేవకునితో చెప్పెను: నేను ఈ చెట్టును పోగొట్టు కొనుట నాకు బాధ కలిగించు చున్నది; అందు-వలన వెళ్ళి ఒక అడవి ఒలీవ చెట్టు నుండి కొమ్మలు త్రెంచుము మరియు వాటిని ఇక్కడకు నా దగ్గరకు తెమ్ము; మరియు మనము వాడి పోవుటకు మొదలు-పెట్టుచున్న ఆ ప్రధానమైన కొమ్మలను మనము త్రెంచి వేయుదము మరియు అవి కాల్చివేయబడు-నట్లు మనము వాటిని అగ్నిలోనికి పడవేయుదము.

8 మరియు ఇదిగో ఆ ఒలీవతోట యొక్క ప్రభువు చెప్పుచున్నాడు. నేను ఈ చిన్న మరియు లేత కొమ్మలలో అనేకమును తీసుకొందును మరియు నేను నా కిష్టమయిన చోట వాటిని అంటు కట్టుదును మరియు ఈ చెట్టు యొక్క వేరు నశించిపోయినను అది అంత ప్రాముఖ్యమైనది. కాదు నేను దాని యొక్క ఫలమును నా కొరకు భద్రపరచుకొనవచ్చును. అందువలన నేను ఈ చిన్న మరియు లేత కొమ్మలను తీసుకొందును మరియు నాకు ఇష్టము వచ్చినచోట వాటిని నేను అంటు కట్టుదును.

9 నీవు అడవి ఒలీవ చెట్టు యొక్క కొమ్మలను తీసుకొనుము మరియు వీటికి బదులుగా, వాటిని లోనికి అంటుకట్టుము; మరియు నేను త్రెంచి వేసిన వాటిని, నా ఒలీవతోట యొక్క నేలను అవి వికారము చేయకుండునట్లు నేను అగ్నిలోనికి పడవేసి మరియు కాల్చెదను.

10 మరియు ఇది జరిగెను ఆ ఒలీవతోట యొక్క ప్రభువు యొక్క సేవకుడు ఆ ఒలీవతోట యొక్క ప్రభువు యొక్క మాట ప్రకారము చేసెను మరియు అడవి ఒలీవ చెట్టు యొక్క కొమ్మలను అంటు-గట్టెను.

11 మరియు ఆ ఒలీవతోట యొక్క ప్రభువు, తన సేవకునితో ఇట్లు చెప్పుచూ, దాని చుట్టూ త్రవ్వ-బడునట్లును మరియు పనికిరాని దాని కొమ్మలు త్రుంచి వేయబడునట్లును మరియు పోషించ బడునట్లు చేసెను: నేను ఈ చెట్టును పోగొట్టు-కొనుట నన్ను బాధించుచున్నది; అందువలన బహుశ అవి నశించకుండునట్లు దాని యొక్క వ్రేళ్ళను నేను కాపాడ గలుగునట్లు అది నేను వాటిని నా కొరకు కాపాడ గలుగునట్లు నేను ఈ కార్యమును చేసియున్నాను.

12 అందువలన నీ త్రోవను వెళ్ళుము, ఆ చెట్టును గమనించుము మరియు నా మాటల ప్రకారము దానిని పోషించుము.

13 మరియు వీటిని నేను నా ఒలీవతోట యొక్క సుదూరమైన భాగములో నేనెక్కడ కోరుదునో అక్కడ ఉంచెదను. అది నీకు ముఖ్యము కాదు; మరియు నేను ఆ చెట్టు యొక్క ప్రకృతి సిద్ధమైన కొమ్మలను నేను నా కొరకు భద్రపరచునట్లును చేయుచున్నాను; మరియు నా కొరకు ఋతువు-నకు ముందుగా దాని ఫలమును నేను కూర్చు-కొనునట్లు కూడా; ఏలయనగా నేను ఈ చెట్టును

మరియు దాని ఫలమును పోగొట్టుకొనుట నన్ను బాధించుచున్నది.
14 మరియు ఇది జరిగెను ఆ ఒలీవతోట యొక్క ప్రభువు తన మార్గమున వెళ్ళెను మరియు ఆ పెంపుడు ఒలీవ చెట్టు యొక్క ప్రకృతి సిద్ధమైన కొమ్మలను ఆ ఒలీవతోట యొక్క సుదూరమైన భాగములలో తన చిత్తము మరియు సంతోషమును బట్టి కొన్నిటిని ఒక చోట మరియు కొన్నిటిని ఇంకొకచోట దాచెను.
15 మరియు ఇది జరిగెను, దీర్ఘ కాలము గడచి-పోయెను మరియు ఆ ఒలీవతోట యొక్క ప్రభువు తన సేవకునితో చెప్పెను: రమ్ము మనము ఒలీవ-తోటలో పని చేయునట్లు మనము ఒలీవ తోట-లోనికి దిగిపోవుదము.
16 మరియు ఇది జరిగెను, ఒలీవతోట యొక్క ప్రభువు మరియు అతని సేవకుడు కూడా ఒలీవ తోటలోనికి పనిచేయుటకు దిగివెళ్ళిరి. మరియు ఇది జరిగెను, ఆ సేవకుడు తన యజమానితో చెప్పెను: ఇదిగో ఇటు చూడుము; చెట్టును చూడుము.
17 మరియు ఇది జరిగెను ఆ ఒలీవతోట యొక్క ప్రభువు చూచెను మరియు దాని యందు అడవి ఒలీవ కొమ్మలు అంటుగట్టబడిన ఆ చెట్టును చూచెను. మరియు అది పెరుగుచుండెను మరియు ఫలమును ఫలించుట మొదలు పెట్టెను. మరియు అతడు అది మంచిదని చూచెను; మరియు దాని ఫలము ప్రకృతి సిద్ధమైన ఫలము వలే ఉండెను.
18 మరియు అతడు సేవకునితో చెప్పెను: ఇదిగో అడవిచెట్టు యొక్క కొమ్మలు దాని వేరు యొక్క తేమను పట్టు తీసికొని యున్నవి. అందును బట్టి ఆ వేరు అధిక బలమును పొందియున్నది. మరియు దాని వేరు యొక్క అధిక బలమును బట్టి అడవి కొమ్మలు పెంపుడు ఫలమును ఫలించి యున్నవి. ఇప్పుడు మనము ఈ కొమ్మలను అంటు-గట్టి యుండని యెడల ఆ చెట్టు నశించి యుండేది మరియు ఇప్పుడు ఇదిగో నేను ఆ చెట్టు తెచ్చిన అధిక ఫలమును కూర్చు కొందును. మరియు దాని యొక్క ఫలమును నాకొరకు ఋతువునకు ముందుగా నేను కూర్చు కొనెదను.
19 మరియు ఇది జరిగెను ఆ ఒలీవతోట యొక్క ప్రభువు సేవకునితో చెప్పెను: రమ్ము మనము ఒలీవతోట యొక్క సుదూరమైన భాగమునకు వెళ్ళుదము మరియు ఆ చెట్టు యొక్క ప్రకృతి సిద్ధమైన కొమ్మలు కూడ నా కొరకు దాని ఫలమును కాలమునకు ముందుగా నేను కూర్చు కొనునట్లు అధిక ఫలమును ఫలించి యుండ లేదేమో చూచెదము.
20 మరియు ఇది జరిగెను, వారు ఆ యజమాని ఆ చెట్టు యొక్క ప్రకృతి సిద్ధమైన కొమ్మలను ఎక్కడ దాచి యుంచెనో అక్కడికి వారు వెళ్ళిరి మరియు అతడు సేవకునితో చెప్పెను: వీటిని చూడుము; మరియు అతడు మొదటి దానిని అది అధిక ఫలము ఫలించి యుండెనని చూచెను మరియు అది మంచిదైయుండుట కూడ అతడు చూచెను మరియు అతడు సేవకునితో చెప్పెను: దాని ఫలమును తీసికొనుము మరియు నేను దానిని నాకొరకు భద్రపరచునట్లు ఋతువునకు ముందుగా దానిని కూర్చుము. ఏలయనగా ఇదిగో ఈసుదీర్ఘ-కాలము నేను దానిని పోషించితిని మరియు అది అధిక ఫలమును ఫలించెను అని అతడు చెప్పెను.
21 మరియు ఇది జరిగెను ఆ సేవకుడు తన యజమానితో చెప్పెను: నీవు ఈ చెట్టు లేక చెట్టు యొక్క ఈ కొమ్మను పాతుటకు ఇక్కడకు ఎట్లు వచ్చితివి? ఏలయనగా ఇదిగో అది నీ ఒలీవతోట యొక్క భూమియంతటిలో అతి నిస్సారమైన స్థలమైయుండెను.
22 మరియు ఆ ఒలీవతోట యొక్క ప్రభువు అతనితో చెప్పెను: నాకు సలహా ఇయ్యవద్దు. అది నేల యొక్క ఒక నిస్సారమైన స్థలమని నేనెరుగుదును. అందువలన నేను నీతో దానిని ఈ సుదీర్ఘకాలము పోషించితినని చెప్పితిని మరియు అది అధిక ఫలము ఫలించియున్నదని నీవు చూచుచున్నావు.
23 మరియు ఇది జరిగెను, ఆ ఒలీవతోట యొక్క ప్రభువు తన సేవకునితో చెప్పెను: ఇటు చూడుము. ఇదిగో నేను మరియొక చెట్టు యొక్క కొమ్మను కూడ నాటి యున్నాను మరియు ఈ నేల యొక్క స్థలము మొదటి దాని కంటె ఎక్కువ నిస్సార-మైనదని నీవెరుగుదువు కానీ చెట్టును చూడుము. నేను ఈ సుదీర్ఘకాలము దానిని పోషించితిని మరియు అది అధిక ఫలమును ఫలించెను, కాబట్టి దానిని పోగుచేయుము మరియు నేను దానిని నాస్వయమునకు భద్ర పరచునట్లు దానిని ఋతువునకు ముందుగా కూర్చుము.
24 మరియు ఇది జరిగెను ఆ ఒలీవతోట యొక్క

ప్రభువు తిరిగి తన సేవకునితో చెప్పెను: ఇటు చూడుము మరియు నేను నాటియున్న మరియొక కొమ్మను కూడ చూడుము; నేను దానిని కూడ పోషించియున్నానని చూడుము మరియు అది ఫలము ఫలించియున్నది.
25 మరియు అతడు సేవకునితో చెప్పెను: ఇటు చూడుము మరియు చివరి దానిని చూడుము. ఇదిగో దీనిని నేను నేల యొక్క మంచి స్థలము నందు నాటితిని. మరియు నేను దానిని ఈ సుదీర్ఘ-కాలము పోషించితిని మరియు ఆ చెట్టు యొక్క ఒక భాగము పెంపుడు ఫలమును మాత్రమే ఫలించెను మరియు చెట్టు యొక్క మిగిలిన భాగము అడవి ఫలమును ఫలించెను. ఇదిగో నేను ఈ చెట్టును ఇతర వాటివలే పోషించియున్నాను.
26 మరియు ఇది జరిగెను, ఆ ఒలీవతోట యొక్క ప్రభువు సేవకునితో చెప్పెను: మంచి ఫలమును ఫలించని కొమ్మలను త్రెంచి వేయుము మరియు వాటిని అగ్నిలో పడవేయుము.
27 కానీ ఇదిగో ఆ సేవకుడు అతనితో చెప్పెను: మనము దానిలోని పనికిరాని కొమ్మలను త్రుంచి-వేయుదము మరియు దాని చుట్టూ త్రవ్వుదము మరియు దానిని ఇంకకొంత కాలము పోషించుదము, బహుశ అది నీ కొరకు మంచి ఫలము ఫలించునేమో నీవు దానిని ఋతువునకు ముందుగా కూర్చు కొందువు.
28 మరియు ఇది జరిగెను ఆ ఒలీవతోట యొక్క ప్రభువు మరియు ఆ ఒలీవతోట యొక్క ప్రభువు యొక్క సేవకుడు ఆ ఒలీవతోట యొక్క ఫల-మంతటిని పోషించిరి.
29 మరియు ఇది జరిగెను ఒక సుదీర్ఘకాలము గడిచిపోయెను మరియు ఆ ఒలీవతోట యొక్క ప్రభువు తన సేవకునితో చెప్పెను: రమ్ము మనము తిరిగి ఒలీవతోటలో పనిచేయునట్లు మనము ఒలీవ తోటలోనికి దిగి వెళ్ళుదము. ఏలయనగా ఇదిగో సమయము దగ్గరగా వచ్చుచున్నది మరియు అంతము త్వరలో వచ్చుచున్నది. అందువలన నేను నా స్వయమునకు ఋతువునకు ముందుగా ఫలమును కూర్చుకొనవలెను.
30 మరియు ఇది జరిగెను ఆ ఒలీవతోట యొక్క ప్రభువు మరియు సేవకుడు, ఒలీవతోట లోనికి దిగివెళ్ళిరి. మరియు దాని ప్రకృతి సిద్ధమైన కొమ్మలు విరువబడి మరియు అడవి కొమ్మలు అంటుగట్ట-బడిన ఆచెట్టు వద్దకు వారు వచ్చిరి; మరియు ఇదిగో అన్నిరకముల ఫలము ఆచెట్టును కప్పి-యుండెను.
31 మరియు ఇది జరిగెను ఆ ఒలీవతోట యొక్క ప్రభువు ఫలమును దాని సంఖ్యను బట్టి ప్రతి రకమును రుచి చూచెను మరియు ఆ ఒలీవతోట యొక్క ప్రభువు చెప్పెను: ఇదిగో ఈ సుదీర్ఘ-కాలము మనము ఈ చెట్టును పోషించితిమి మరియు నేను నా కొరకు అధిక ఫలమును ఋతువునకు ముందుగా కూర్చుకొనియున్నాను.
32 కానీ ఇదిగో ఈ సమయమున అది అధిక ఫలమును ఫలించెను మరియు అందులో ఏ ఒక్కటీ మంచిది లేదు మరియు ఇదిగో అక్కడ అన్నిరకములైన చెడుఫలములున్నవి మరియు మనము సమస్త శ్రమనుపడినప్పటికినీ అది నాకు ఏప్రయోజనమూ చేయలేదు; మరియు ఇప్పుడు నేను ఈ చెట్టును పోగొట్టుకొనుట నాకు బాధ కలిగించుచున్నది.
33 మరియు ఆ ఒలీవతోట యొక్క ప్రభువు సేవకునితో చెప్పెను: నేను నా స్వయమునకు తిరిగి దాని యొక్క మంచి ఫలమును భద్రపరచు-కొనునట్లు ఆ చెట్టునకు మనము ఏమి చేయుదము?
34 మరియు ఆ సేవకుడు తన యజమానితో చెప్పెను: ఇదిగో నీవు అడవి ఒలీవచెట్టు యొక్క కొమ్మలను అంటుగట్టితివి కాబట్టి అవి వ్రేళ్ళను పోషించినవి కావున అవి సజీవముగానున్నవి మరియు అవి నశించలేదు. అందువలన అవి ఇంకను మంచివని నీవు చూచుచున్నావు.
35 మరియు ఇది జరిగెను ఆ ఒలీవతోట యొక్క యజమాని తన సేవకునితో చెప్పెను: అవి చెడు ఫలమును ఫలించినంత కాలము ఆ చెట్టు వలన నాకే ప్రయోజనమూలేదు మరియు ఆ వ్రేళ్ళ వలన నాకే ప్రయోజనమూ లేదు.
36 అయినప్పటికినీ వ్రేళ్ళు మంచివని నేనెరుగుదును మరియు నా స్వంత ఉద్దేశము నిమిత్తము నేను వాటిని భద్రపరచితిని; మరియు వాటి యొక్క అధిక బలమును బట్టి అవి అడవి కొమ్మల నుండి ఇది వరకు మంచి ఫలమును ఫలించియున్నవి.
37 కానీ ఇదిగో అడవి కొమ్మలు పెరిగి మరియు దాని యొక్క వ్రేళ్ళను అధిగమించినవి; మరియు

అడవి కొమ్మలు దాని యొక్క వ్రేళ్ళను అధిగమించిన కారణముగా అది అంత అధికముగా చెడు ఫలమును ఫలించియున్నది కాబట్టి అది నశించుట మొదలు పెట్టుచున్నదని నీవు చూచుచున్నావు మరియు దానిని కాపాడుటకు దాని కొరకు మనము ఏదైనా చేయని యెడల అది అగ్నిలోనికి పడవేయబడునట్లు అది త్వరలో కృశ్శిపోవును.

38 మరియు ఇది జరిగెను, ఆ ఒలీవతోట యొక్క ప్రభువు తన సేవకునితో చెప్పెను: మనము ఒలీవతోట యొక్క సుదూరమైన భాగములలోనికి దిగి వెళ్ళుదము మరియు ప్రకృతి సిద్ధమైన కొమ్మలు కూడ చెడు ఫలమును ఫలించియున్నవేమో చూచెదము.

39 మరియు ఇది జరిగెను వారు ఆ ఒలీవతోట యొక్క సుదూరమైన భాగములోనికి దిగి వెళ్ళిరి. మరియు ఇది జరిగెను, ప్రకృతి సిద్ధమైన కొమ్మల యొక్క ఫలము కూడ చెడిపోయి యుండుట వారు గమనించిరి. మరిముఖ్యముగా మొదటిది మరియు రెండవది మరియు చివరిది కూడ మరియు అవన్నియు చెడిపోయిఉండెను.

40 మరియు చివరిదాని యొక్క అడవి ఫలము మంచి ఫలమును ఫలించిన చెట్టు యొక్క ఆ భాగమును జయించియుండెను. అందును బట్టి ఆ కొమ్మ వాడిపోయెను మరియు చనిపోయెను.

41 మరియు ఇది జరిగెను, ఆఒలీవతోట యొక్క ప్రభువు ఏడ్చెను మరియు సేవకునితో చెప్పెను: నేను నా ఒలీవతోట కొరకు ఇంక ఎక్కువ ఏమి చేసియుండవలెను?

42 ఇదిగో ఇవి తప్ప ఒలీవతోట యొక్క సమస్త ఫలము చెడిపోయి ఉన్నదని నేనెరుగుదును మరియు ఇవి ఒకప్పుడు మంచి ఫలము ఫలించి యుండి ఇప్పుడు అవి కూడ చెడుగా మారినవి మరియు ఇప్పుడు నా ఒలీవతోట యొక్క చెట్లన్నియు నరకబడి మరియు అగ్నిలో పడవేయ-బడుటకు తప్ప దేనికినీ పనికిరావు.

43 మరియు చూడుము దాని కొమ్మ వాడిపోయిన ఈ చివరి దానిని, నేను నేల యొక్క మంచి స్థలములో నాటితిని. అంతేకాకుండా అది నా ఒలీవతోట యొక్క భూమి యొక్క మిగత అన్ని భాగముల కంటె కూడ నాకు ఎన్నికైనది.

44 మరియు నీవు చూచుచున్నావు, దాని స్థానములో నేను ఈ చెట్టును నాట గలుగునట్లు నేల యొక్క ఈభాగమును కప్పియున్న దానిని కూడ నేను నరికి వేసితిని.

45 మరియు నీవు చూచుచున్నావు. దాని యొక్క ఒక భాగము మంచి ఫలము ఫలించెను మరియు దాని యొక్క ఒక భాగము అడవి ఫలము ఫలించెను; మరియు నేను దాని యొక్క కొమ్మలను త్రుంచివేసి మరియు వాటిని అగ్నిలో పడవేయ-లేదు కాబట్టి, ఇదిగో అవి మంచి కొమ్మను జయించినవి అందువలన అది వాడి పోయినది.

46 మరియు ఇప్పుడు, ఇదిగో నా ఒలీవతోటను గూర్చి మనము సమస్త శ్రద్ధ తీసుకొన్నప్పటికి దాని యొక్క చెట్లు చెడుగా మారినవి. అందువలన అవి ఎట్టి మంచి ఫలమును ఫలించవు మరియు వీటిని నేను భద్రపరచవలెనని నా స్వయమునకు ఋతువునకు ముందుగా దాని యొక్క ఫలమును నా స్వయమునకు కూర్చుకొనవలెనని ఆశించితిని; కానీ ఇదిగో అవి అడవి ఒలీవ చెట్టువలే మారినవి మరియు అవి నరకబడి మరియు అగ్నిలో పడవేయబడుటకు తప్ప ఎట్టి విలువ కలిగిలేవు మరియు నేను వాటిని పోగొట్టుకొనవలెనని నాకు బాధగానున్నది.

47 కానీ నా ఒలీవతోటలో నేను మరిఎక్కువ యేమి చేసియుండగలను? నేను దానిని పోషించ-కుండా నా చేతిని సడలించితినా? లేదు నేను దానిని పోషించితిని మరియు దాని చుట్టూ నేను త్రవ్వితిని మరియు దాని పనికిరాని కొమ్మలను నేను విరిచితిని మరియు నేను దానికి ఎరువు వేసితిని మరియు నేను సుమారు దినమంతయూ నా చేతిని చాపితిని మరియు అంతము త్వరలో వచ్చుచున్నది మరియు నేను నాఒలీవతోట యొక్క చెట్లన్నిటినీ నరికి వేసి మరియు అవి కాల్చివేయబడునట్లు వాటిని అగ్నిలో పడవేయ-వలెనని నన్ను బాధించుచున్నది. ఎవడు నాఒలీవ-తోటను కలుషితము చేసినది?

48 మరియు ఇది జరిగెను ఆ సేవకుడు తన యజమానితో చెప్పెను: అది నీఒలీవతోట యొక్క చెట్ల ఎత్తు కాదా—దాని యొక్క కొమ్మలు మంచి-వైన వ్రేళ్ళను జయించలేదా? మరియు కొమ్మలు దాని యొక్క వ్రేళ్ళను జయించియున్న కారణముగా ఇదిగో అవి బలమును తమకే తీసుకొనుచూ వ్రేళ్ళ

యొక్క బలము కంటే వేగముగా పెరిగినవి. ఇదిగో
నేను చెప్పుచున్నాను నీ ఒలీవతోట యొక్క చెట్లు
చెడిపోవుటకు కారణమిది కాదా?
49 మరియు ఇది జరిగెను, ఒలీవతోట యొక్క
ప్రభువు ఆ సేవకునితో చెప్పెను: మనము వెళ్ళి
ఒలీవతోట యొక్క చెట్లను అవి నా ఒలీవతోట
యొక్క నేలను కప్పివేయకుండునట్లు, నరికి
వేసి మరియు వాటిని అగ్నిలో పడవేయుదము.
ఏలయనగా నేను సమస్తము చేసితిని. నేను నా
ఒలీవతోట కొరకు మరి ఎక్కువ యేమి చేసి
యుండవలెను?
50 కానీ ఇదిగో సేవకుడు ఆ ఒలీవతోట యొక్క
ప్రభువుతో చెప్పెను: ఇంకకొంత కాలము దానిని
విడిచిపెట్టుము.
51 మరియు ప్రభువు చెప్పెను: అవును ఇంక-
కొంత కాలము నేను దానిని విడిచి పెట్టెదను,
ఏలయనగా నేను నా ఒలీవతోట యొక్క చెట్లను
పోగొట్టుకొనుట నన్ను బాధించుచున్నది.
52 అందువలన నా ఒలీవతోట యొక్క సుదూర-
మైన భాగములలో నేను నాటియున్న వీటి యొక్క
కొమ్మలను మనము తీసుకొందము మరియు అవి
వచ్చిన ఆ చెట్టులోనికి మనము వాటిని అంటు-
గట్టుదము; మరియు ఆ చెట్టు నుండి దేని ఫలము
మిక్కిలి చేదుగానున్నదో ఆ కొమ్మలను మనము
త్రెంచుదము మరియు వాటి స్థానములో చెట్టు
యొక్క ప్రకృతి సిద్ధమైన కొమ్మలను అంటు-
గట్టుదము.
53 మరియు ఇది నేను ఆ చెట్టు నశించ-
కుండునట్లు, బహుశ నా కొరకు దాని యొక్క
వ్రేళ్ళను నా స్వంత ఉద్దేశము కొరకు నేను భద్ర-
పరచునట్లు చేయుదును.
54 మరియు ఇదిగో నేను నాకిష్టమొచ్చినచోట
నాటిన చెట్టు యొక్క ప్రకృతి సిద్ధమైన కొమ్మల
యొక్క వ్రేళ్ళు ఇంకనూ సజీవముగానున్నవి.
అందువలన నేను వాటిని కూడ నా స్వంత
ఉద్దేశము కొరకు భద్రపరచునట్లు నేను ఈ చెట్టు
యొక్క కొమ్మలను తీసుకొందును, మరియు నేను
వాటిని వాటితో అంటు కట్టుదును. మరి-
ముఖ్యముగా నేను వాటి తల్లి చెట్టు యొక్క కొమ్మ-
లను, వ్రేళ్ళను కూడా నా స్వయమునకు
భద్రపరచునట్లు నేను వాటికి అంటుగట్టుదును.
అవి తగినంతగా బలపడినప్పుడు బహుశ అవి
నాకొరకు మంచి ఫలము ఫలించునేమో మరియు
నేను ఇంకా నాఒలీవతోట యొక్క ఫలము నందు
మహిమ పొందవచ్చును.
55 మరియు ఇది జరిగెను వారు అడవి చెట్టుగా
మారిన ప్రకృతి సిద్ధమైన చెట్టు నుండి తీసుకొని
మరియు అవి కూడా అడివి చెట్లుగా మారిన
ప్రకృతి సిద్ధమైన చెట్లకు అంటుగట్టిరి.
56 మరియు వారు అడవి చెట్లుగా మారిన ప్రకృతి
సిద్ధమైన చెట్ల నుండి కూడ తీసుకొని మరియు
వాటి తల్లి చెట్టుకు అంటుగట్టిరి.
57 మరియు ఒలీవతోట యొక్క ప్రభువు ఆ
సేవకునితో చెప్పెను: మిక్కిలి చేదుగానున్న వాటిని
తప్ప చెట్ల నుండి అడవి కొమ్మలను త్రెంచవద్దు
మరియు వాటియందు నేను చెప్పిన దానిని బట్టి
మీరు అంటుగట్టుదురు.
58 మరియు ఒలీవతోట యొక్క చెట్లను మనము
తిరిగి పోషించుదము మరియు దాని యొక్క
కొమ్మలను మనము క్రమముగా తొలగించెదము
మరియు మనము నశించవలసిన కృశ్శిన కొమ్మ-
లను చెట్లనుండి త్రెంచుదము మరియు అగ్నిలో
పడవేయుదము.
59 మరియు నేను దీనిని బహుశ వాటి మంచి-
తనమును బట్టి, వాటి యొక్క వ్రేళ్ళు బలము పొంద-
వచ్చును మరియు కొమ్మల యొక్క మార్పును బట్టి
మంచి, చెడును అధిగమించునట్లు చేయుదును.
60 మరియు నేను ప్రకృతి సిద్ధమైన కొమ్మలను
మరియు వాటి యొక్క వ్రేళ్ళను భద్రపరచి యున్న
కారణమును బట్టి మరియు నేను ప్రకృతి సిద్ధమైన
కొమ్మలను తిరిగి వాటి తల్లి చెట్టునకు అంటుగట్టి-
యుండుట చేత, మరియు వాటి తల్లి చెట్టు యొక్క
వ్రేళ్ళను భద్రపరచితిని; బహుశ నా ఒలీవతోట
యొక్క చెట్లు తిరిగి మంచి ఫలమును ఫలించు-
నట్లును మరియు నా ఒలీవతోట యొక్క ఫలము
నందు నేను తిరిగి సంతోషము కలిగి యుండు-
నట్లును మరియు బహుశ ప్రథమ ఫలము యొక్క
వ్రేళ్ళను మరియు కొమ్మలను నేను భద్రపరచి
యున్నానని నేను అధికముగా ఆనందించు-
నట్లునూ—
61 అందువలన వెళ్ళుము మరియు మనము
ఒలీవతోట యందు మన శక్తితో శ్రద్ధగా పని-
చేయునట్లును, నేను ప్రకృతి సిద్ధమైన ఫలమును
తిరిగి ఫలింపజేయునట్లు, మనము మార్గము సిద్ధ

పరచునట్లును సేవకులను పిలువుము; ఆ ప్రకృతి సిద్ధమైన ఫలము మంచిది మరియు ఇతర ఫలములన్నిటి కంటే మిక్కిలి శ్రేష్ఠ మైనది.
62 అందువలన మనము వెళ్ళుదము మరియు ఈ చివరి సారి మన శక్తితో పని చేయుదము. ఏలయనగా ఇదిగో అంతము సమీపించుచున్నది మరియు ఈ చివరి సారి నేను నా ఒలీవతోటను శుద్ధి చేయుదును.
63 కొమ్మలను అంటుగట్టుడి. అవి మొదటివగునట్లు మరియు మొదటివి చివరివగునట్లు చివరి వాటి వద్ద మొదలు పెట్టుడి మరియు పెద్ద మరియు చిన్న రెండును, మొదటిది మరియు చివరిది మరియు చివరిది మరియు మొదటిది, అన్నియు చివరి సారిగా మరియొక సారి తిరిగి పోషించబడునట్లు, చెట్ల చుట్టూ త్రవ్వుడి.
64 అందువలన వాటి చుట్టూ త్రవ్వుడి మరియు వాటిని శుద్ధి చేయుడి మరియు చివరిసారిగా వాటికి మరియొకసారి ఎరువు వేయుడి. ఏలయనగా అంతము సమీపించుచున్నది మరియు ఒకవేళ ఈ చివరి అంట్లు పెరిగిన యెడల మరియు ప్రకృతి సిద్ధమైన ఫలమును ఫలించిన యెడల అప్పుడు అవి పెరుగునట్లు మీరు వాటి కొరకు మార్గము సిద్ధపరచుడి.
65 మరియు అవి పెరుగుట ప్రారంభించగానే మంచి వాటి యొక్క బలము మరియు వాటి యొక్క పరిమాణమును బట్టి చేదు ఫలమును ఫలించు కొమ్మలను మీరు తీసివేయుడి. మరియు మీరు ఒక్కసారిగా వాటి యొక్క చెడ్డవాటినన్నిటినీ తీసివేయరాదు, లేని యెడల వాటి యొక్క వ్రేళ్ళు అంటుకు అధిక బలము కలిగియుండి మరియు వాటి యొక్క అంటు నశించును మరియు నేను నా ఒలీవతోట యొక్క చెట్లను పోగొట్టుకొందును.
66 ఏలయనగా నేను నా ఒలీవతోట యొక్క చెట్లను పోగొట్టుకొనుట నన్ను బాధించుచున్నది. అందువలన మీరు మంచి వాటి యొక్క పెరుగుదలను బట్టి చెడ్డవాటిని తీసివేయుడి, అది వేరు మరియు పైభాగము బలమునందు సమానముగా యుండునట్లు అది చెడు వాటిని మంచివి జయించి మరియు చెడ్డవి నరికి వేయబడి మరియు అగ్నిలో పడవేయబడు వరకు అవి నా ఒలీవతోట యొక్క నేలను కప్పకుండునట్లు; మరియు ఆ విధముగా నేను నా ఒలీవతోట నుండి చెడ్డ వాటిని తుడిచివేయుదును.
67 మరియు ప్రకృతి సిద్ధమైన చెట్టు యొక్క కొమ్మలను, నేను తిరిగి ప్రకృతి సిద్ధమైన చెట్టునకు అంటుగట్టుదును.
68 మరియు ప్రకృతి సిద్ధమైన చెట్టు యొక్క కొమ్మలను, నేను చెట్టు యొక్క ప్రకృతి సిద్ధమైన కొమ్మలకు అంటుగట్టుదును, అట్లు నేను వాటిని అవి ప్రకృతి సిద్ధమైన ఫలమును ఫలించునట్లు తిరిగి దగ్గరకు తెచ్చెదను మరియు అవి ఏకమగును.
69 మరియు చెడ్డవి పడవేయబడును. అంతేకాకుండా నా ఒలీవతోట యొక్క భూమి యంతటికి బయటకు కూడ. ఏలయనగా ఇదిగో ఈ ఒక్కసారి మాత్రమే నేను నా ఒలీవతోటను శుద్ధి చేయుదును.
70 మరియు ఇది జరిగెను ఆ ఒలీవతోట యొక్క ప్రభువు తన సేవకుని పంపెను మరియు ఆ సేవకుడు వెళ్ళి మరియు ప్రభువు అతనికి ఆజ్ఞాపించినట్లు చేసెను మరియు ఇతర సేవకులను తెచ్చెను; మరియు వారు కొద్దిమంది ఉండిరి.
71 మరియు ఆ ఒలీవతోట యొక్క ప్రభువు వారితో చెప్పెను: వెళ్ళుడి మరియు మీ శక్తితో ఒలీవతోటలో పని చేయుడి; ఏలయనగా ఇదిగో నేను నా ఒలీవతోటను ఈ చివరి సారి పోషించెదను; ఏలయనగా అంతము అతి సమీపముగా నున్నది మరియు ఋతువు త్వరగా వచ్చుచున్నది మరియు మీ శక్తితో మీరు నాతో పనిచేసిన యెడల త్వరలో రాబోవు కాలమునకు ముందుగా నా కొరకు నేను కూర్చుకొను ఫలమునందు మీరు సంతోషము కలిగియుందురు.
72 మరియు ఇది జరిగెను సేవకులు వెళ్ళిరి మరియు తమ శక్తితో పనిచేసిరి మరియు ఒలీవతోట యొక్క ప్రభువు కూడ వారితో పనిచేసెను మరియు వారు అన్ని విషయములలో ఒలీవతోట యొక్క ప్రభువు యొక్క ఆజ్ఞలను పాటించిరి.
73 మరియు ఆ ఒలీవతోట యందు తిరిగి ప్రకృతి సిద్ధమైన ఫలముండుట మొదలాయెను; మరియు ప్రకృతి సిద్ధమైన కొమ్మలు అధికముగా యెదుగుట మరియు వర్ధిల్లుట మొదలు పెట్టెను. మరియు అడవి కొమ్మలు విరిచివేయబడి మరియు పడవేయబడుట మొదలాయెను మరియు వాటి యొక్క

బలమును బట్టి వారు, వాటి యొక్క వేరు మరియు పైభాగమును సమానముగా ఉంచిరి.

74 మరియు వారు ఆ విధముగా సమస్త శ్రద్ధతో ఒలీవతోట ప్రభువు యొక్క ఆజ్ఞలన్నిటి ప్రకారము పనిచేసిరి; చెడ్డవి ఒలీవతోట బయటికి పడవేయబడు వరకు కూడా మరియు చెట్లు తిరిగి ప్రకృతి సిద్ధమైన ఫలమును ఫలించు వాటిగా అయినట్లు ప్రభువు తన కొరకు భద్రపరచుకొనెను. మరియు అవి ఏకశరీరము వలేఆయెను మరియు ఫలములు సమానమగా నుండెను మరియు ఒలీవతోట యొక్క ప్రభువు, మొదటి నుండి అతనికి అతిశ్రేష్ఠమయిన, ఆ ప్రకృతి సిద్ధమైన ఫలమును తన కొరకు భద్రపరచుకొనెను.

75 మరియు ఇది జరిగెను, ఒలీవతోట యొక్క ప్రభువు తన ఫలము మంచిదని మరియు తన ఒలీవతోట ఇక ఏ మాత్రమూ చెడుగా లేదని చూచినప్పుడు అతడు తన సేవకులను పిలిచెను మరియు వారితో చెప్పెను: ఇదిగో ఈ చివరి సారి మనము నా ఒలీవతోటను పోషించితిమి. మరియు నేను నా ఇష్ట ప్రకారము చేసియున్నానని మీరు చూచుచున్నారు మరియు అది మంచిదని అది మొదట ఉన్నట్లు కూడా ఉన్నదని, నేను ప్రకృతి సిద్ధమైన ఫలమును భద్రపరచియున్నాను మరియు మీరు ధన్యులు. ఏలయనగా మీరు నా ఒలీవతోట యందు నాతో పని చేయుటలో శ్రద్ధ కలిగియున్నారు మరియు నా ఆజ్ఞలను పాటించియున్నారు మరియు నాకు తిరిగి ప్రకృతి సిద్ధమైన ఫలమును తెచ్చియున్నారు. అది నా ఒలీవతోట ఇక ఏ మాత్రము చెడిపో లేదు మరియు చెడ్డవి పడవేయబడినవి. ఇదిగో మీరు నాతో నా ఒలీవతోట యొక్క ఫలమును బట్టి సంతోషము కలిగియుందురు.

76 ఏలయనగా ఇదిగో ఒక సుదీర్ఘ కాలము వరకు నేను నా కొరకు త్వరగా వచ్చుచున్న ఋతువునకు ముందుగా నా ఒలీవతోట యొక్క ఫలమును కూర్చెదను, మరియు చివరి సారిగా నేను నా ఒలీవతోటను పోషించితిని మరియు దానిని శుద్ధిచేసితిని మరియు దాని చుట్టూ త్రవ్వితిని మరియు దానికి ఎరువు వేసితిని; అందువలన నేను చెప్పియున్న దానిని బట్టి ఒక సుదీర్ఘ కాలము వరకు నేను నా కొరకు ఫలమును కూర్చుకొనెదను.

77 మరియు నా ఒలీవతోటలోనికి చెడు ఫలము తిరిగి వచ్చు సమయము వచ్చినప్పుడు, అప్పుడు నేను మంచివి మరియు చెడ్డవి పోగుచేయబడునట్లు చేసెదను. మరియు మంచి వాటిని నేను నా కొరకు భద్రపరచెదను మరియు చెడ్డవాటిని నేను వాటి స్వంత స్థలము లోనికి పడవేయుదును. మరియు అప్పుడు ఋతువు మరియు అంతము వచ్చును: మరియు నా ఒలీవతోట అగ్నితో కాల్చబడునట్లు నేను చేయుదును.

## అధ్యాయము 6

*ప్రభువు ఇశ్రాయేలును అంత్య దినములలో తిరిగి రక్షించును—లోకము అగ్నిచేత కాల్చబడును—మనుష్యులు అగ్ని మరియు గంధకము యొక్క గుండమును తప్పించు కొనుటకు క్రీస్తును అనుసరించవలెను. సుమారు క్రీ.పూ. 544—421. సం.*

మరియు ఇప్పుడు, నాసహోదరులారా మీతో నేను ప్రవచించుదునని చెప్పియున్నట్లుగా, ఇదిగో ఇదే నాప్రవచనము—ప్రవక్త జీనస్ ఇశ్రాయేలు వంశస్థులను గూర్చి, అతడు వారిని ఒక పెంపుడు ఒలీవ చెట్టుతో పోల్చిచెప్పిన ఆవాక్యములు నిశ్చయముగా తప్పక జరుగవలెను.

2 మరియు ఏదినమున ఆయన తన జనులను తిరిగి రక్షించుటకు రెండవసారి తిరిగి తన చేయి చాపునో, అవును చివరిసారి కూడ ప్రభువు యొక్క సేవకులు ఆయన ఒలీవతోటను పోషించి మరియు శుద్ధి చేయుటకు ఆయన శక్తితో ముందుకు వెళ్ళు దినము అదే, మరియు దాని తరువాత అంతము త్వరగా వచ్చును.

3 మరియు ఆయన ఒలీవతోటయందు శ్రద్ధగా పనిచేసిన వారెంత ధన్యులు మరియు తమ స్వస్థలములోనికి పడవేయబడువారెంత శాపగ్రస్తులు! మరియు లోకము అగ్నిచే కాల్చబడును.

4 మరియు మన దేవుడు మన యెడల ఎంత కనికరముగల వాడు. ఏలయనగా ఆయన ఇశ్రాయేలు వంశస్థులను, వ్రేళ్ళు మరియు కొమ్మలతోసహా జ్ఞాపకము చేసుకొనును; మరియు ఆయన తన చేతులను దినమంతయు వారికి చాపును మరియు వారు ఒక మెడబిరుసు మరియు ఒక

ఎదురాడు జనులై యున్నారు; కానీ తమ హృదయములను కఠిన పరచుకొనని వారందరు దేవుని యొక్క రాజ్యమందు రక్షించబడుదురు.

5 అందువలన నా ప్రియమైన సహోదరులారా, నేను మిమ్మలను గంభీరమైన మాటలతో మీరు పశ్చాత్తాపము పొందవలెనని మరియు హృదయము యొక్క సంపూర్ణ సంకల్పముతో రావలెనని మరియు ఆయన మిమ్మలను అంటి పెట్టుకొని యున్నట్లు, దేవుని అంటి పెట్టుకొని యుండుడని బ్రతిమాలుకొనుచున్నాను, మరియు ఆయన కనికరహస్తము మీ వైపు దినము యొక్క వెలుగులో అందించబడుచుండగా మీహృదయములను కఠిన పరచుకొనకుడి.

6 అవును ఈదినమున మీరు ఆయన స్వరమును విని మీహృదయములను కఠిన పరచు కొనకుడి. ఏలయనగా మీరెందుకు చనిపోయెదరు?

7 ఏలయనగా ఇదిగో దేవుని యొక్క మంచి వాక్యము ద్వార దినమంతయు మీరు పోషింపబడిన తరువాత మీరు నరికి వేయబడి మరియు అగ్నిలో పడవేయబడుటకు మీరు చెడు ఫలమును ఫలించుదురా?

8 ఇదిగో మీరు ఈ మాటలను తిరస్కరించుదురా? మీరు ప్రవక్తల యొక్క మాటలను తిరస్కరించుదురా మరియు ఆయనను గూర్చి అనేకులు చెప్పియుండిన తరువాత క్రీస్తును గూర్చి చెప్పబడియున్న మాటలన్నిటినీ మీరు తిరస్కరించుదురా: మరియు క్రీస్తు యొక్క మంచి వాక్యమును మరియు దేవుని యొక్క శక్తిని మరియు పరిశుద్ధాత్మ యొక్క బహుమానమును తిరస్కరించెదరా మరియు పరిశుద్ధాత్మను అణచుదురా మరియు మీకొరకు సిద్ధము చేయబడిన గొప్ప విమోచన ప్రణాళికను ఎగతాళి చేయుదురా?

9 మీరీ క్రియలను చేసిన యెడల క్రీస్తు నందున్న విమోచన మరియు పునరుత్థానము యొక్క శక్తి మిమ్మలను, దేవుని న్యాయపీఠము యెదుట సిగ్గు మరియు భయంకరమైన నేరారోపణతో నిలబడుటకు తెచ్చుననని మీరెరుగరా?

10 మరియు న్యాయము యొక్క శక్తిని బట్టి, ఏలయనగా న్యాయము త్రోసివేయబడదు, మీరు అగ్ని మరియు గంధకము యొక్క గుండములోనికి వెళ్ళవలెను, దాని జ్వాలలు ఆర్పబడవు మరియు దానిపొగ ఎప్పుడు మరియు నిరంతరము ఆరోహణమగును. ఆ అగ్ని మరియు గంధకము యొక్క గుండము అంతము లేని వేదన.

11 ఓ అప్పుడు, నా ప్రియమైన సహోదరులారా మీరు నిత్యజీవమును పొందు వరకు మీరు పశ్చాత్తాపపడుడి మరియు ఇరుకైన ద్వారమందు ప్రవేశించుడి మరియు సంకుచితమయిన మార్గమందు సాగుడి.

12 ఓ, జ్ఞానులుగా యుండుడి: నేనింక ఎక్కువ ఏమి చెప్పగలను?

13 చివరిగా నేను దేవుని యొక్క న్యాయ పీఠము యెదుట నేను మిమ్మలను కలుసు కొనువరకు మీ నుండి సెలవు తీసు కొనుచున్నాను, ఆ న్యాయపీఠము దుర్మార్గులను భయంకరమైన భీతి మరియు భయముతో కొట్టును. ఆమేన్.

## అధ్యాయము 7

*షేర్రమ్ క్రీస్తును తిరస్కరించును. జేకబ్‌తో వాదించును, ఒక సూచనను కోరును మరియు దేవునిచేత మొత్తబడును—ప్రవక్తలందరు క్రీస్తును మరియు ఆయన ప్రాయశ్చిత్తమును గూర్చి చెప్పి యున్నారు—నీఫైయులు శ్రమయందు జన్మించి మరియు లేమనీయులచే ద్వేషింపబడి దేశదిమ్మరులుగ తమ దినములు జీవించియున్నారు. సుమారు క్రీ.పూ. 544—421. సం.*

మరియు ఇప్పుడు ఇది జరిగెను, కొన్ని సంవత్సరములు గడిచి పోయిన తరువాత, నీఫై యొక్క జనుల మధ్య షేర్రమ్ అను పేరుగల ఒక మనుష్యుడు వచ్చెను.

2 మరియు ఇది జరిగెను, అతడు జనుల మధ్య బోధించి మరియు క్రీస్తు రాడని వారికి ప్రకటించుట మొదలు పెట్టెను: మరియు జనులకు అనుకూలమైన అనేక వాక్యములను అతడు బోధించెను; మరియు ఇది తాను క్రీస్తు యొక్క సిద్ధాంతమును పడద్రోయవలెనని అతడు చేసెను.

3 మరియు అతడు తానుజనుల యొక్క హృదయములను నడిపించి వేయవలెనని, అతడు శ్రద్ధగా పనిచేసెను ఎంతగాననగా, అతడు నిజముగ అనేక హృదయములను నడిపించి వేసెను: మరియు అతడు రాబోవు క్రీస్తునందు జేకబ్‌అను నేను విశ్వాసము కలిగియున్నానని

ఎరిగిన వాడై అతడు నాయొద్దకు రావలెనని
అవకాశమును అతడు అధికముగా కోరెను.
4 మరియు అతడు ప్రవీణుడు గనుక అతడు
జనుల భాష యొక్క పరిపూర్ణ జ్ఞానమును కలిగి-
యుండెను. అందువలన అపవాది యొక్క శక్తిని
బట్టి అతడు అధికముగా పొగడ్తను మరియు
అధికముగా మాట యొక్క శక్తిని ఉపయోగించ
గలిగెను.
5 మరియు అతడు నేను అనేక ప్రకటనలు
మరియు అనేక విషయములు ఈదృశ్యములను
గూర్చి చూచియున్నప్పటికినీ, నన్ను విశ్వాసము-
నుండి కదిలించివేయగలడని ఆశ కలిగియుండెను.
ఏలయనగా నేను నిజముగా దేవదూతలను చూచి-
యుంటిని మరియు వారు నాకు పరిచర్య చేసిరి,
మరియు ప్రభువు యొక్క స్వరమును కూడ నేను
సమయము నుండి సమయమునకు వాస్తవమైన
వాక్యములతో నాతోమాట్లాడుట వినియున్నాను.
అందువలన నేను కదిలించబడను.
6 మరియు ఇది జరిగెను, అతడు నాయొద్దకు
వచ్చెను మరియు ఈవిధముగా అతడు నాతో
మాట్లాడుచూ చెప్పెను: సహోదరుడా జేకబ్, నేను
నీతో మాట్లాడవలెనని అవకాశమును అధికముగా
నేను వెదకితిని. ఏలయనగా నేను నీవు సువార్త
లేక క్రీస్తు యొక్క సిద్ధాంతము అని పిలుచుచున్న
దానిని బోధించుచూ, నీవు అధికముగా
ప్రయాణించెదవని వినియున్నాను మరియు
ఎరుగుదును కూడ.
7 మరియు నీవు ఈ జనులలో అనేకులను
నడిపించివేసియున్నావు. అందును బట్టి వారు
దేవుని యొక్క సరియైన మార్గమును మరచి
మరియు సరియైన మార్గమైన మోషే ధర్మశాస్త్రమును
పాటించుట లేదు; మరియు మోషే ధర్మశాస్త్రమును
ఇప్పటి నుండి అనేక వందల సంవత్సరములకు
వచ్చునని మీరు చెప్పుచున్న ఒక వ్యక్తి యొక్క
ఆరాధనలోనికి మార్చుచున్నారు, మరియు ఇప్పుడు
ఇదిగో షేర్రమ్ అను నేను నీకు ప్రకటించు-
చున్నాను, ఇది దేవదూషణయై యున్నది.
ఏలయనగా ఏమనుష్యుడును అట్టి సంగతులను
ఎరుగడు. ఏలయనగా అతడు రాబోవు క్రియలను
చెప్పలేడు, మరియు ఈ విధముగా షేర్రమ్ నాకు
వ్యతిరేకముగా వాదించెను.
8 కానీ ఇదిగో, ప్రభువైన దేవుడు నా ఆత్మలోనికి
తన ఆత్మను, నేను అతని మాటలన్నిటియందు
అతనిని బంగపరచునంతగా కుమ్మరించెను.
9 మరియు నేను అతనితో చెప్పితిని: రాబోవు
క్రీస్తును నీవు తిరస్కరించుచున్నావా? మరియు
అతడు చెప్పెను: క్రీస్తు ఉన్నయెడల నేనతనిని
తిరస్కరించను. కానీ ఏ క్రీస్తూ లేడని, ఎన్నడు
ఉండియుండ లేదని, ఎన్నడు ఉండబోడని
నేనెరుగుదును.
10 మరియు నేనతనితో చెప్పితిని: నీవు
లేఖనములను నమ్ముచున్నావా? మరియు అతడు
చెప్పెను, అవును.
11 మరియు నేనతనితో చెప్పితిని: అప్పుడు
నీవు వాటిని గ్రహించలేదు. ఏలయనగా అవి
నిజముగా క్రీస్తును గూర్చి సాక్ష్యమిచ్చుచున్నవి.
ఇదిగో, ప్రవక్తలలో ఏ ఒక్కరూ క్రీస్తును గూర్చి
వారు మాట్లాడకుండ వ్రాయలేదని, ప్రవచించ-
లేదని, నేను నీతో చెప్పుచున్నాను.
12 మరియు ఇదియే సమస్తము కాదు—ఇది
నాకు విశదము చేయబడినది. ఏలయనగా నేను
విని మరియు చూచియున్నాను; మరియు ఇది నాకు
పరిశుద్ధాత్మ యొక్క శక్తి ద్వారా కూడ విశదము
చేయబడెను. అందువలన ప్రాయశ్చిత్తము చేయ-
బడని యెడల సమస్త మనుష్యజాతి నశించి
పోవలసినదని నేనెరుగుదును.
13 మరియు ఇది జరిగెను, అతడు నాతో చెప్పెను:
నీవు అంత ఎక్కువగా ఎరిగిన ఆ పరిశుద్ధాత్మ
యొక్క ఈ శక్తి ద్వారా నాకు ఒక సూచనను
చూపుము.
14 మరియు నేను అతనితో చెప్పితిని: నేనేపాటి-
వాడను? దేవుని నేను నీవు నిజముఅని ఎరిగిన
విషయములో నీకు ఒక సూచనను చూపునట్లు
శోధించుటకు అయినప్పటికినీ, నీవు దానిని
తిరస్కరించుదువు. ఏలయనగా నీవు అపవాది
సంబంధివి. అయినప్పటికినీ, నా చిత్తము జరగదు;
కానీ దేవుడు నిన్ను మొత్తిన యెడల ఆయన
పరలోకము మరియు భూమి యందు శక్తి కలిగి
యున్నాడని మరియు క్రీస్తు వచ్చునని అది నీకు
ఒక సూచనగా ఉండనిమ్ము. మరియు నీ చిత్తము ఓ
ప్రభువా జరుగునుగాక నాచిత్తము కాదు.
15 మరియు ఇది జరిగెను, జేకబ్ అను నేను, ఈ
మాటలను పలికినప్పుడు ప్రభువు యొక్క శక్తి
అతడు భూమిపై పడునంతగా అతనిపై వచ్చెను.

మరియు ఇది జరిగెను,అతడు అనేక దినముల పాటు పోషింపబడెను.

16 మరియు ఇది జరిగెను, అతడు జనులతో చెప్పెను: రేపు కలసి కూడుకొనుడి, ఏలయనగా నేను చనిపోయెదను: అందువలన నేను చనిపోవుటకు ముందు నేను జనులతో మాట్లాడగోరుచున్నాను.

17 మరియు ఇది జరిగెను, ఉదయమున సమూహము సమకూడిరి. మరియు అతడు వారితో సరళముగా మాట్లాడి మరియు అతడు వారికి బోధించియుండిన వాక్యములను తిరస్కరించెను మరియు క్రీస్తును మరియు పరిశుద్ధాత్మ యొక్క శక్తిని మరియు దేవదూతల యొక్క పరిచర్యను ఒప్పుకొనెను.

18 మరియు అతడు వారితో సరళముగా తాను అపవాది యొక్క శక్తిచేత మోసగించబడి యున్నానని చెప్పెను. మరియు అతడు నరకము మరియు అనంతము మరియు అనంతమైన శిక్షను గూర్చి మాట్లాడెను.

19 మరియు అతడు చెప్పెను: నేను క్షమించరాని పాపమును చేసియున్నానేమోనని నేను భయపడుచున్నాను. ఏలయనగా నేను దేవునితో అబద్ధమాడి యున్నాను. ఏలయనగా నేను క్రీస్తును తిరస్కరించి మరియు నేను లేఖనములను విశ్వసించియున్నానని చెప్పితిని. మరియు అవి నిజముగా ఆయనను గూర్చి సాక్ష్యమిచ్చుచున్నవి. మరియు నేను ఆ విధముగా దేవునితో అబద్ధమాడి యున్నందున నేను నా స్థితి భయంకరమగునేమోనని అధికముగా భయపడుచున్నాను. కానీ నేను దేవునికి ఒప్పుకొందును.

20 మరియు ఇది జరిగెను, అతడు ఈ మాటలు చెప్పినప్పుడు, అతడింక ఏమి ఎక్కువ చెప్పలేకపోయెను మరియు అతడు ప్రాణము విడచెను.

21 మరియు అతడు, తన ప్రాణమును విడచుటకు సిద్ధముగా ఉండి అతడు ఈవాక్యములను చెప్పుట సమూహము చూచినప్పుడు వారు అధికముగా ఆశ్చర్యపడిరి; దేవుని యొక్క శక్తి వారు జయించబడునంతగా వారి పైన దిగివచ్చెను మరియు వారు నేలపై పడిరి.

22 ఇప్పుడు, ఈసంగతి జేకబ్‌అను నాకు సంతోషకరముగా ఉండెను. ఏలయనగా నేను పరలోకమందున్న నాతండ్రి నుండి దీనిని నేను కోరియున్నాను. ఏలయనగా ఆయన నా మొరను వినెను మరియు నా ప్రార్థనకు జవాబిచ్చెను.

23 మరియు ఇది జరిగెను, దేవుని యొక్క సమాధానము మరియు ప్రేమ తిరిగి జనుల మధ్య పునఃస్థాపించబడెను; మరియు వారు లేఖనములను వెదకిరి మరియు ఇక ఏ మాత్రము ఈ దుర్మార్గుడైన మనుష్యుని యొక్క మాటలను వినలేదు.

24 మరియు ఇది జరిగెను, అనేక మార్గములు లేమనీయులను సత్యము యొక్క జ్ఞానమునకు పునఃస్థాపించుటకు మరియు సరిదిద్దుటకు కల్పించబడినవి; కానీ అది అంతయూ వ్యర్థమాయెను, ఏలయనగా వారు యుద్ధములు మరియు రక్తపాతమందు ఆనందించిరి మరియు వారి సహోదరులమైన మాకు వ్యతిరేకముగా వారు నిత్యద్వేషమును కలిగియుండిరి మరియు వారి ఆయుధముల యొక్క శక్తి ద్వారా వారు మమ్ములను నిరంతరము నాశనము చేయుటకు ప్రయత్నించిరి.

25 అందువలన నీఫై యొక్క జనులు వారికి వ్యతిరేకముగా, తమ ఆయుధములతో మరియు తమ సమస్త బలముతో దేవుడు మరియు తమ రక్షణ శైలమందు విశ్వసించుచు బలపరచుకొనిరి. అందువలన వారు ఇంకను తమ శత్రువులను గెలిచిన వారుగా ఉండిరి.

26 మరియు ఇది జరిగెను, జేకబ్‌అను నేను ముసలివాడనగుటకు ప్రారంభించితిని; మరియు ఈజనుల యొక్క వృత్తాంతము నీఫై యొక్క ఇతర పలకలపై ఉంచబడుచున్నది, అందువలన నేను ఈవృత్తాంతమును, నేను ఎరిగినంత మట్టుకు నేను వ్రాసియున్నానని ప్రకటించుచూ, మాతో కాలము గడచి పోయెనని మరియు మాజీవితములు కూడ ఒక స్వప్నమువలే గడచి పోయెనని, మేము ఒక ఒంటరివారమైన మరియు ఒక గంభీరమైన జనులమై యుండి దేశదిమ్మరులుగ, యెరూషలేము నుండి బయటకు త్రోసి వేయబడి శ్రమలో అరణ్యములో జన్మించి మరియు మాసహోదరులచే ద్వేషించబడితిమి, అది యుద్ధములను మరియు వివాదములను కలిగించెను, అందువలన మేము మాదినములను దుఃఖములో గడిపితిమని చెప్పుచు ముగించెదను.

27 మరియు జేకబ్ అను నేను, నా సమాధికి త్వరలో దిగి పోవలెనని నేను గ్రహించితిని; అందువలన నేను నాకుమారుడు ఈనస్‌తో

చెప్పితిని: ఈ పలకలను తీసుకొనుము, మరియు నేను అతనికి నాసహోదరుడైన నీఫైనన్ను ఆజ్ఞాపించిన వాక్యములను చెప్పితిని మరియు అతడు ఆ ఆజ్ఞలకు విధేయతను వాగ్దానము చేసెను, మరియు నేను ఈ పలకలపై నా వ్రాత యొక్క ముగింపును చేయుదును, ఆ వ్రాత చిన్నదై యుండెను; మరియు నా సహోదరులలో అనేకులు నామాటలను చదువుదురని ఆశించుచూ చదువు-వాని నుండి నేను సెలవు తీసుకొనుచున్నాను. సహోదరులారా, సెలవు.

# ఈనస్ యొక్క గ్రంథము

*ఈనస్ బలముగా ప్రార్థించును మరియు తన పాపముల యొక్క క్షమాపణను పొందును— ప్రభువు యొక్క స్వరము అతని మేధస్సులోనికి భవిష్యత్తులో ఒక దినమున లేమనీయుల కొరకు రక్షణను వాగ్దానము చేయుచు వచ్చును— నీఫైయులు, లేమనీయులను మార్చుటకు ప్రయత్నించిరి—ఈనస్ తన విమోచకుని యందు ఆనందించును. సుమారు. క్రీ.పూ. 420. సం.*

ఇదిగో ఇది జరిగెను, ఈనస్ అను నేను, నా తండ్రి అతడొక నీతిమంతుడైన మనుష్యుడని ఎరిగి-యుండి—ఏలయనగా అతడు నాకు తన భాషలో మరియు ప్రభువు యొక్క శిక్షణ మరియు ఉపదేశములో కూడబోధించెను—మరియు దాని నిమిత్తము నాదేవుని యొక్క నామము దీవించ-బడును గాక—
2 మరియు నేను నాపాపముల యొక్క
క్షమాపణను నేను పొందకముందు దేవుని యెదుట నేను కలిగియుండిన పెనుగులాటనుగూర్చి నేను మీకు చెప్పెదను.
3 ఇదిగో, నేను అడవులలో మృగములను
వేటాడుటకు వెళ్ళితిని; మరియు నేను తరచుగా నా తండ్రి నిత్యజీవము మరియు పరిశుద్ధుల యొక్క సంతోషమును, గూర్చి పలుకగా వినిన మాటలు నాహృదయములో లోతుగా నాటుకున్నవి.
4 మరియు నాఆత్మ ఆకలిగొనెను; మరియు నేను
నాసృష్టికర్త యెదుట మోకాళ్ళూనితిని మరియు నాస్వంత ఆత్మ నిమిత్తము బలమైన ప్రార్థన మరియు యాచనయందు, నేను ఆయనకు మొర పెట్టితిని; మరియు దినమంతయు నేను ఆయనకు మొర పెట్టితిని: అవును మరియు రాత్రి వచ్చినప్పుడు నేను ఇంకను, నాస్వరమును అది పరలోకము-లకు చేరునట్లు పైకెత్తితిని.
5 మరియు ఒక స్వరము నా యొద్దకు వచ్చి
ఇట్లనెను: ఈనస్, నీయొక్క పాపములు, నీకు క్షమించబడినవి మరియు నీవు ఆశీర్వదించ-బడుదువు.
6 మరియు ఈనస్ అనునేను, దేవుడు అబద్ధ-
మాడడని ఎరుగుదును. అందువలన నా దోషము తుడిచి వేయబడెను.
7 మరియు నేను చెప్పితిని; ప్రభువా ఇది ఎట్లు
చేయబడెను.
8 మరియు అతడు నాతో చెప్పెను: నీవు
ముందెన్నడను వినని మరియు చూచియుండని ఆ క్రీస్తు నందున్న నీవిశ్వాసమునుబట్టి మరియు ఆయన శరీరమునందు తనను తాను ప్రత్యక్ష-పరచు కొనుటకుముందు అనేక సంవత్సరములు గడచి పోవును; అందువలన వెళ్ళుము, నీవిశ్వాసము నిన్ను స్వస్థపరచెను.
9 ఇప్పుడు, ఇది జరిగెను, నేను ఈ మాటలను
వినినప్పుడు నేను, నా సహోదరులైన నీఫైయుల యొక్క క్షేమము నిమిత్తమొక కోరికను కలిగి యుండుట మొదలు పెట్టితిని. అందువలన నేను నా సంపూర్ణ ఆత్మను దేవునికి వారి కొరకు కుమ్మరించితిని.
10 మరియు నేనట్లు ఆత్మయందు ప్రయాస
పడుచుండగా, ఇదిగో ప్రభువు యొక్క స్వరము నా మనస్సులోనికి తిరిగివచ్చి ఇట్లనెను: నేను నీ సహోదరులను నా ఆజ్ఞలను అనుసరించుటలో వారిశ్రద్ధనుబట్టి దర్శించెదను. నేను వారికి ఈ దేశమును ఇచ్చియున్నాను మరియు ఇది ఒక పరిశుద్ధ దేశము; మరియు దుర్నీతి కారణము చేత

తప్ప నేను దానిని మరి దేనికీ శపించను; అందువలన నేను నీ సహోదరులను నేను చెప్పినదాని ప్రకారము దర్శించెదను. మరియు వారి అతిక్రమములను నేను దుఃఖముతో వారి స్వంత తలలపై తెచ్చెదను.

11 మరియు ఈనస్ అను నేను ఈ మాటలను వినిన తరువాత ప్రభువునందు నా విశ్వాసము నిశ్చలమగుట మొదలాయెను; మరియు నేను ఆయనకు నా సహోదరులైన లేమనీయుల కొరకు అనేక దీర్ఘ ప్రయాసములతో ప్రార్థించితిని.

12 మరియు ఇది జరిగెను, నేను పూర్ణ శ్రద్ధతో ప్రార్థించి మరియు శ్రమపడిన తరువాత, ప్రభువు నాతోచెప్పెను: నీవిశ్వాసమును బట్టి నేను నీ కోరికల ప్రకారము నీకు దయచేయుదును.

13 మరియు ఇప్పుడు ఇదిగో నేను ఆయన నుండి కోరిన కోరిక ఇదియైయున్నది—నా జనులైన నీఫైయులు అతిక్రమములో పడి మరియు ఏకారణము చేతనైనను నాశనము చేయబడి మరియు లేమనీయులు నాశనముకాక ఉండినయెడల ప్రభువైన దేవుడు నా జనులైన నీఫైయుల యొక్క ఒక వృత్తాంతమును భద్రపరచవలెను అది ఆయన పరిశుద్ధ బాహువు యొక్క శక్తి చేత చేయబడ వలసినప్పటికి కూడ, భవిష్యత్తులో ఒక దినమున లేమనీయుల కొరకు అది ముందుకు తేబడునట్లును, వారు రక్షణకు తేబడునట్లు—

14 ఏలయనగా ప్రస్తుత సమయమున వారిని సత్యమైన విశ్వాసమునకు పునఃస్థాపించుటలో మాప్రయాసములు వ్యర్థమైనవి. మరియు వారు తమ ఉగ్రతలో సాధ్యమైన యెడల వారు మా వృత్తాంతములను మరియు మమ్ములను మరియు మా పితరుల యొక్క సమస్త పారంపర్యాచారములను కూడ నాశనము చేయుదురని ఒట్టు పెట్టుకొనిరి.

15 అందువలన నేను ప్రభువైన దేవుడు మా వృత్తాంతములను రక్షించుటకు సమర్థుడని ఎరిగియుండి, నేను ఆయనకు నిరంతరము మొర పెట్టితిని ఏలయనగా ఆయన నాతో చెప్పి యుండెను: క్రీస్తు నామమందు మీరు పొందుదురని నమ్ముచూ, విశ్వాసమందు మీరేది అడిగినను మీరు దానిని పొందుదురు.

16 మరియు నేను విశ్వాసము కలిగి యుంటిని మరియు నేను దేవునికి ఆయన వృత్తాంతములను రక్షించవలెనని మొరపెట్టితిని; మరియు ఆయన తన నియమిత కాలములో లేమనీయులకు ఆయన వాటిని ముందుకు తెచ్చునని ఆయన నాతో నిబంధన చేసెను.

17 మరియు ఈనస్ అను నేను, ఆయన చేసియున్న నిబంధన ప్రకారమే జరుగునని ఎరిగితిని. అందువలన నాఆత్మ విశ్రమించెను.

18 మరియు ప్రభువు నాతో చెప్పెను: నీ పితరులు కూడ నానుండి ఈసంగతిని కోరి యుండిరి: మరియు వారి విశ్వాసమును బట్టి అది వారికి చేయబడును. ఏలయనగా వారి విశ్వాసము నీ వంటిదైయుండెను.

19 మరియు ఇప్పుడు ఇది జరిగెను,ఈనస్ అను నేను, నీఫై యొక్క జనుల మధ్య రాబోవు పరిణామములను గూర్చి ప్రవచించుచూ మరియు నేను విని మరియు చూచియున్న దృశ్యములనుగూర్చి సాక్ష్యమిచ్చుచూ పయనించితిని.

20 మరియు నీఫై యొక్క జనులు, లేమనీయులను దేవునిలోని నిజమైన విశ్వాసమునకు పునఃస్థాపించుటకు శ్రద్ధగా ప్రయత్నించిరని నేను సాక్ష్యమిచ్చుచున్నాను. కానీ మాశ్రమలు వ్యర్థమాయెను; వారి ద్వేషము స్థిరమైనది మరియు వారు తమ దుస్స్వభావమును బట్టి వారు ఆటవిక మరియు ఉగ్రముగాను మరియు రక్తపిపాసులైన జనులుగాను విగ్రహారాధన మరియు మలినతనముతో నిండినవారై; ఇతర జంతువులను చంపి తిను మృగములపై ఆధారపడుచూ, గుడారములలో నివసించుచు, తమ నడుముల చుట్టూ ఒక చిన్న చర్మపు దట్టీతోను మరియు తమ తలలు బోడిచేసుకొని అరణ్యమందు తిరుగులాడుచు మృగములవలే అగునట్లు నడిపించబడిరి. మరియు వారి ప్రవీణత విల్లు నందు మరియు వంకకత్తియందు మరియు గొడ్డలి అయి ఉండెను మరియు వారిలో అనేకులు పచ్చిమాంసము తప్ప దేనిని తినలేదు. మరియు వారు నిరంతరము మమ్ములను నాశనము చేయుటకు ప్రయత్నించుచుండిరి.

21 మరియు ఇది జరిగెను,నీఫై యొక్క జనులు భూమిని దున్నిరి మరియు అన్నిరకములైన ధాన్యము మరియు ఫలము మరియు గొఱ్ఱెల మందలు, ఆవుల మందలు మరియు ప్రతి విధమైన, అన్నిరకములైన పశువుల మందలు మరియు

మేకలు మరియు అడవి మేకలు మరియు అనేక గుఱ్ఱములను కూడ పెంచిరి.

22 మరియు మామధ్య అధికముగా అనేక ప్రవక్త-లుండిరి మరియు ఆ జనులు ఒక మెడబిరుసు జనులుగాను, గ్రహించుటకు ఇష్టపడని జనులు-గాను ఉండిరి.

23 మరియు అధికమైన కఠినత తప్ప యుద్ధములు మరియు పోరాటములు మరియు నాశనములను గూర్చి బోధించుట మరియు ప్రవచించుట మరియు నిరంతరము వారికి మరణము యొక్క జ్ఞాపకము చేయుట మరియు అనంత కాలపరిమితి మరియు దేవుని యొక్క న్యాయతీర్పులు మరియు శక్తి ఈవిషయములన్ని—నిరంతరము వారిని ప్రభువు యొక్క భయము-నందు ఉంచుటకు పురికొల్పుచు, నేను మీతో ఈవిషయములు మరియు భాష యొక్క అధికమైన గొప్ప సరళత తప్ప వారిని వేగముగా నాశనము-నకు దిగిపోకుండ కాపాడేదేదియు లేదని చెప్పు-చున్నాను; మరియు ఈవిధముగా నేను వారిని గూర్చి వ్రాయుచున్నాను.

24 మరియు నేను నాదినముల యొక్క సమయములో నీఫైయులకు మరియు లేమనీయు-లకు మధ్య యుద్ధములను చూచితిని.

25 మరియు ఇది జరిగెను, నేను ముసలి-వాడనగుట ప్రారంభించితిని మరియు మా తండ్రి అయిన లీహై యెరూషలేమును వదిలిన సమయము నుండి నూట డెబ్బది తొమ్మిది సంవత్సరములు గడచిపోయెను.

26 మరియు నేను త్వరలో నా సమాధికి దిగి వెళ్ళవలెనని నేను గ్రహించితిని. దేవుని యొక్క శక్తి-ద్వార నేను ఈజనులకు బోధించవలెనని మరియు ప్రవచించవలెనని మరియు క్రీస్తు నందున్న సత్యమును బట్టి వాక్యమును ప్రకటించవలెనని ప్రభావింపబడిన వాడనైయుండి మరియు నా దినములన్నిటను, నేను దానిని ప్రకటించితిని మరియు లోకము కంటే ఎక్కువగా దానియందు ఆనందించి యున్నాను.

27 మరియు నేను త్వరలో నా విశ్రాంతి యొక్క స్థలమునకు వెళ్ళుదును. అది నా విమోచకునితో నైయున్నది. ఏలయనగా ఆయనయందు నేను విశ్రాంతి పొందుదునని నేనెరుగుదును: మరియు నా క్షయత, అక్షయతను ధరించుకొని మరియు ఆయన ముందు నిలబడు దినమునందు నేను ఆనందించుదును. అప్పుడు నేను ఆయన ముఖమును సంతోషముతో చూచెదను మరియు ఆయన నాతో చెప్పును: ఆశీర్వదింపబడిన నీవు నా యొద్దకు రమ్ము, నా తండ్రి యొక్క భవనములలో నీ కొరకు ఒక స్థలము సిద్ధ పరచబడినది. ఆమేన్.

# జారోమ్ యొక్క గ్రంథము

*నీఫైయులు మోషే ధర్మశాస్త్రమును పాటించుదురు, క్రీస్తు యొక్క రాక కొరకు ఎదురు చూచెదరు మరియు దేశమునందు వర్ధిల్లుదురు—అనేక ప్రవక్తలు జనులను సత్యమార్గములో ఉంచుటకు కృషి చేయుదురు. సుమారు క్రీ.పూ. 399—361. సం.*

ఇప్పుడు ఇదిగో జారోమ్ అను నేను, మా వంశా-వళి భద్రము చేయబడునట్లు, నా తండ్రి ఈనస్ యొక్క ఆజ్ఞ ప్రకారము కొద్ది మాటలను వ్రాయు-చున్నాను.

2 మరియు ఈ పలకలు చిన్నవైనందున మరియు ఈ వాక్యములు మా సహోదరులైన లేమనీయుల ప్రయోజనము నిమిత్తము వ్రాయబడినవి, అందు-వలన నేను కొద్దిగా వ్రాయుట అవసరము. కానీ, నేను నా ప్రవచనములు లేక నా ప్రకటనల యొక్క వాక్యములను వ్రాయను. ఏలయనగా నా పితరులు వ్రాసియున్న దానికన్న అధికముగా నేనేమి వ్రాయ-గలను? ఏలయనగా వారు రక్షణ ప్రణాళికను ప్రకటించలేదా? నేను మీతో చెప్పుచున్నాను: అవును మరియు ఇది నాకు చాలును.

3 ఇదిగో, ఈజనుల మధ్య వారి హృదయముల యొక్క కఠినత్వము మరియు వారి చెవుల యొక్క చెవిటితనము మరియు వారి మనస్సుల యొక్క గ్రుడ్డితనము మరియు వారి మెడల యొక్క బిరుసుతనమును బట్టి ఎక్కువ పని చేయబడుట అవసరము; అయినప్పటికినీ దేవుడు వారికి

అధికముగ కనికరము గలిగియున్నాడు మరియు భూమి యొక్క ముఖము నుండి వారిని ఇంకను తుడిచివేయలేదు.

4 మరియు మా మధ్యన అనేకులు అధికముగ ప్రకటనలు పొందినవారున్నారు. ఏలయనగా వారందరు మెడబిరుసుతనము గలవారు కారు మరియు బిరుసు మెడలు లేని వారు మరియు విశ్వాసము కలిగియున్న వారందరు వారి విశ్వాసమును బట్టి మనుష్యుల సంతానమునకు విశదపరచు పరిశుద్ధాత్మతో అన్యోన్య సహవాసము కలిగియున్నారు.

5 మరియు ఇప్పుడు ఇదిగో రెండు వందల సంవత్సరములు గడచి పోయినవి మరియు నీఫై యొక్క జనులు దేశమందు బలవంతులైరి. వారు మోషే ధర్మశాస్త్రమును మరియు సబ్బాతు దినమును ప్రభువునకు పరిశుద్ధముగా ఆచరించుటకు శ్రద్ధగా పాటించిరి: మరియు వారు అపచారము చేయలేదు, లేక వారు దైవదూషణ చేయలేదు; మరియు దేశము యొక్క చట్టములు అధికముగా కఠినముగా-నుండెను.

6 మరియు వారు భూమి యొక్క ముఖము యొక్క అధికభాగము చెదరి యుండిరి మరియు లేమనీయులు కూడ: మరియు వారు నీఫైయుల వారి కంటె అత్యధిక సంఖ్యలో ఉండిరి, మరియు వారు నరహత్యను ప్రేమించిరి మరియు మృగముల యొక్క రక్తమును త్రాగిరి.

7 మరియు ఇది జరిగెను, వారు, నీఫైయులమైన మాకు వ్యతిరేకముగా అనేక పర్యాయములు యుద్ధమునకు వచ్చిరి. కానీ మా రాజులు మరియు మా నాయకులు ప్రభువు యొక్క విశ్వాసమందు బలవంతులైన మనుష్యులైయుండిరి, మరియు వారు జనులకు ప్రభువు యొక్క మార్గములు బోధించిరి. అందువలన మేము లేమనీయులను ఎదుర్కొని మరియు వారిని మా దేశముల నుండి బయటికి తుడిచివేసితిమి మరియు మా పట్టణములలో లేక మా స్వాస్థ్యమైన స్థలములలో కోటలు కట్టుట ప్రారంభించితిమి.

8 మరియు మేము అధికముగా విస్తరించితిమి మరియు భూమి యొక్క ముఖము పైన వ్యాపించితిమి మరియు బంగారము మరియు వెండి మరియు వెలగల వస్తువులయందు మరియు చెక్క యొక్క శ్రేష్ఠమైన పనితనమందు, భవనముల యందు మరియు యంత్రముల యందు మరియు ఇనుము మరియు రాగి యందు కూడ మరియు కంచు మరియు ఉక్కునందు, నేలను దున్నుటకు ప్రతి విధమైన అన్నిరకములైన పనిముట్లను మరియు యుద్ధము యొక్క ఆయుధములను— మరిముఖ్యముగా, పదునైన కొనదేలిన బాణములు మరియు అంబుల పొది మరియు ఈటె మరియు చిన్నఈటె మరియు యుద్ధము కొరకు అన్ని ఏర్పాట్లు చేయుచు అధికముగా ధనవంతుల-మైతిమి.

9 మరియు ఆవిధముగా లేమనీయులను ఎదుర్కొనుటకు సిద్ధపడియుండుట చేత, వారు మాకు వ్యతిరేకముగా వర్ధిల్లలేదు. కానీ, మీరు నా ఆజ్ఞలను పాటించినంతవరకు మీరు దేశములో వర్ధిల్లుదురు, అని చెప్పుచూ ఆయన మన పితరు-లతో చెప్పిన ప్రభువు యొక్క వాక్యము ధృవపరచబడెను.

10 మరియు ఇది జరిగెను,ప్రభువు యొక్క ప్రవక్తలు వారు ఆజ్ఞలను పాటించక, కానీ అతిక్రమములో పడిన యెడల భూమి యొక్క ముఖము నుండి వారు నాశనము చేయబడుదురని దేవుని యొక్క వాక్యమును బట్టి నీఫై యొక్క జనులను హెచ్చరించిరి.

11 అందువలన ప్రవక్తలు మరియు యాజకులు మరియు ఉపదేశకులు సమస్త దీర్ఘశాంతముతో శ్రద్ధ కలిగి యుండవలెనని జనులను హెచ్చరించుచు మోషే ధర్మశాస్త్రమును మరియు అది ఇయ్యబడిన ఉద్దేశమును బోధించుచు మెస్సీయ వైపు ఎదురు చూచుటకు మరియు రాబోవు ఆయన వచ్చి-యునట్లుగా విశ్వసించుటకు వారిని ఒప్పించుచు శ్రద్ధగ కృషిచేసిరి మరియు ఈ విధముగ వారు వారికి బోధించిరి.

12 మరియు ఇది జరిగెను,అట్లు చేయుట ద్వార వారు భూమి యొక్క ముఖముపైన నాశనము చేయబడకుండ వారిని కాపాడిరి, ఏలయనగా వారు, వారి హృదయములను వాక్యముతో నిరంతరము పశ్చాత్తాపమునకు వారిని పురి-కొల్పుచూ గుచ్చిరి.

13 మరియు ఇది జరిగెను, రెండు వందల ముప్పది ఎనిమిది సంవత్సరములు—అధిక కాలముపాటు యుద్ధములు మరియు పోరాటములు మరియు కలహములలో గడచిపోయెను.

14 మరియు జారోమ్ అను నేను మరి ఎక్కువ
వ్రాయను. ఏలయనగా పలకలు చిన్నవి. కానీ
ఇదిగో నా సహోదరులారా, మీరు నీఫై యొక్క
ఇతర పలకలను పోల్చవచ్చును. ఏలయనగా
ఇదిగో రాజుల యొక్క వ్రాతలననుసరించి, లేక
వారు వ్రాయబడునట్లు చేసిన వాటిని బట్టి మా
యుద్ధముల యొక్క వృత్తాంతములు వాటిపై చెక్క-
బడినవి.
15 మరియు నేను ఈ పలకలను నా
కుమారుడైన ఓంనై యొక్క చేతికి అవి నాపితరుల
యొక్క ఆజ్ఞల ప్రకారము భద్రపరచబడునట్లు
అప్పగించుచున్నాను.

# ఓంనై యొక్క గ్రంథము

*ఓంనై, అమరోన్, కెమిష్, అబినాదోమ్ మరియు అమలేకి ప్రతివాడు తన స్థానములో గ్రంథములను భద్రపరచును — మోషైయ, సిద్కియా దినములలో యెరూషలేము నుండి వచ్చిన జారహెమ్ల యొక్క జనులను కనుగొనును— మోషైయ వారి పై రాజుగా చేయబడును— ములేకీయులు, జెరెడీయులలో చివరి వాడైన కోరియాంటమర్‌ను కనుగొనిరి — మోషైయ తరువాత బెంజిమెన్ రాజగును—మనుష్యులు తమ ఆత్మలను క్రీస్తుకు ఒక అర్పణముగా అర్పించవలెను. సుమారు క్రీ.పూ. 323—130. సం.*

ఇదిగో ఇది జరిగెను, ఓంనై అను నేను, నా తండ్రి
జారోమ్ చేత మా వంశావళిని భద్రపరచుటకు
నేను ఈ పలకలపై కొంత వ్రాయవలెనని
ఆజ్ఞాపించబడితిని.
2 అందువలన నాదినములలో, నేను ఖడ్గముతో,
నాజనులైన నీఫైయులను, వారి శత్రువులైన
లేమనీయుల యొక్క చేతులలో పడకుండా
కాపాడుటకు ఎక్కువగా యుద్ధము చేసితినని
మీరు తెలుసు కొనవలెనని నేను కోరుచున్నాను.
కానీ ఇదిగో, నేనే ఒక దుష్ఠ మనుష్యుడనై-
యున్నాను మరియు నేను చేసియుండవలసినట్లు,
నేను ప్రభువు యొక్క కట్టడలను మరియు ఆజ్ఞ-
లను పాటించలేదు.
3 మరియు ఇది జరిగెను, రెండు వందల డెబ్బది
ఆరు సంవత్సరములు గడచిపోయెను మరియు
మేము అనేక కాలములు శాంతిని కలిగియుంటిమి;
మరియు మేము గంభీరమైన యుద్ధములు మరియు
రక్తముపాతముల యొక్క అనేక కాలములు కలిగి-
యుంటిమి: అవును, నిజమునకు రెండు వందల
ఎనుబది రెండు సంవత్సరములు గడచిపోయెను
మరియు నేను ఈ పలకలను నా పితరుల యొక్క
ఆజ్ఞల ప్రకారము వ్రాసియుంచితిని; మరియు
నేను వాటిని నా కుమారుడైన అమరోన్‌కు
అప్పగించితిని. మరియు నేను ముగించెదను.
4 మరియు ఇప్పుడు, అమరోన్ అను నేను,
వ్రాయచున్న వాక్యములను కొద్దిగానున్నందున,
నా తండ్రి యొక్క గ్రంథమందు వ్రాయుచున్నాను.
5 ఇదిగో ఇది జరిగెను, మూడువందల ఇరువది
సంవత్సరములు గడచిపోయెను మరియు
నీఫైయులలోని ఎక్కువ దుర్మార్గులైన వారు
నశించిపోయిరి.
6 ఏలయనగా ప్రభువు ఆయన వారిని
యెరూషలేము యొక్క దేశము నుండి బయటకు
నడిపించి మరియు వారిని, వారి యొక్క శతృవుల
చేతులలో పడకుండా కాపాడి మరియు భద్రపరచిన
తరువాత అనుమతించడు, అవును ఎంత మట్టుకు
మీరు నా ఆజ్ఞలను పాటించరో అంతవరకు మీరు
భూమియందు వర్థిల్లరు, అని చెప్పుచూ ఆయన
మన పితరులతో పలికిన మాటలు నిరూపించ-
బడకుండుట ఆయన అనుమతించడు.
7 అందువలన ప్రభువు వారిని గొప్ప తీర్పు-
నందు దర్శించెను; అయినప్పటికినీ, ఆయన
నీతిమంతులు నశించకూడదని వారిని రక్షించెను,
కానీ వారి శతృవుల యొక్క హస్తములలో నుండి
వారిని బయటికి విడిపించెను.
8 మరియు ఇది జరిగెను, నేను పలకలను నా
సహోదరుడైన కెమిష్‌నకు అప్పగించితిని.
9 ఇప్పుడు కెమిష్ అను నేను, నా సహోదరుడు
వ్రాసియున్న అదే గ్రంథములో నేను వ్రాయ
దలచిన కొద్ది వాక్యములను వ్రాయుచున్నాను.

ఏలయనగా ఇదిగో, అతడు చివరిగా వ్రాసిన దానిని అతడు తన స్వహస్తముతో వ్రాసెనని నేను చూచితిని. మరియు అతడు దానిని నాకు అప్పగించిన దినమున అతడు వాటిని వ్రాసెను. మరియు ఈ విధముగా మేము వృత్తాంతములను భద్రపరచితిమి. ఏలయనగా అది మా పితరుల యొక్క ఆజ్ఞలను బట్టి యున్నది; మరియు నేను ముగించుదును.

10 ఇదిగో, అబినాదోమ్ అను నేను కెమిష్ యొక్క కుమారుడను. ఇదిగో ఇది జరిగెను, నేను నా జనులైన నీఫైయులు మరియు లేమనీయుల మధ్య అధికమైన యుద్ధము మరియు వివాదములను చూచితిని; మరియు నేను, నా సహోదరులను కాపాడుటకు నాస్వంత ఖడ్గముతో అనేక లేమనీయుల యొక్క ప్రాణములను తీసియున్నాను.

11 మరియు ఇదిగో, ఈజనుల యొక్క వృత్తాంతము తరములను బట్టి రాజుల వద్ద ఉన్న పలకల పైన చెక్కబడియున్నది మరియు వ్రాయబడినది తప్ప మరి ఏ ప్రకటనను లేక ప్రవచనమును నేనెరుగను. అందువలన ఏది సరిపోవునో అది వ్రాయబడినది. మరియు నేను ముగించెదను.

12 ఇదిగో నేను అబినాదోమ్ యొక్క కుమారుడైన అమాలేకిని. ఇదిగో జారహెమ్ల యొక్క దేశముపైన రాజుగా చేయబడిన మోషైయను గూర్చి నేను మీతో కొంత మాట్లాడుదును. ఏలయనగా ఇదిగో అతడు ప్రభువు చేత నీఫై యొక్క దేశమునుండి బయటికి పారిపోవలెనని మరియు ప్రభువు యొక్క స్వరమును ఎందరు ఆలకించుదురో వారందరు కూడ అతనితో పాటు దేశము నుండి బయటికి అరణ్యములోనికి వెడలిపోవలెనని హెచ్చరించబడెను.

13 మరియు ఇది జరిగెను,అతడు ప్రభువు అతనిని ఆజ్ఞాపించినట్లు చేసెను. మరియు ప్రభువు యొక్క స్వరమును ఆలకించువారందరు, వారు దేశము నుండి బయటికి అరణ్యములోనికి వెడలిపోయిరి; మరియు వారు అనేక బోధలు మరియు ప్రవచనముల ద్వార నడిపించబడిరి. మరియు వారు దేవుని వాక్యము చేత నిరంతరము ఉపదేశించబడిరి; మరియు వారు అరణ్యము గుండ జారహెమ్ల యొక్క దేశము అని పిలువబడిన దేశములోనికి వారు దిగి వచ్చువరకు ఆయన హస్తము యొక్క శక్తిద్వారా వారు నడిపించబడిరి.

14 మరియు వారు ఒక జనులను కనుగొనిరి, వారు జారహెమ్ల యొక్క జనులని పిలువబడిరి. ఇప్పుడు జారహెమ్ల యొక్క జనుల మధ్య గొప్ప ఆనందము కలిగెను; మరియు జారహెమ్ల కూడ ప్రభువు మోషైయ యొక్క జనులను యూదుల యొక్క వృత్తాంతమును కలిగియున్న కంచు యొక్క పలకలతో పంపించియున్నాడని అధికముగ ఆనందించెను.

15 ఇదిగో ఇది జరిగెను, మోషైయ జారహెమ్ల యొక్క జనులు యూదా రాజైన సిద్కియా, బబులోనులోనికి బందీగ కొనిపోబడిన సమయమున యెరూషలేము నుండి బయటికి వచ్చిరని కనుగొనెను.

16 మరియు వారు అరణ్యములో ప్రయాణము చేసి మరియు ప్రభువు యొక్క హస్తము చేత గొప్పజలముల మీదుగా మోషైయ వారిని కనుగొన్న దేశములోనికి తేబడిరి; మరియు వారు ఆ సమయము నుండి అక్కడ నివసించిరి.

17 మరియు మోషైయ వారిని కనుగొనిన సమయమున వారు మిక్కిలి అధిక సంఖ్యాకులయిరి. అయినప్పటికినీ, వారు అనేక యుద్ధములు మరియు గంభీరమైన పోరాటములు కలిగియుండిరి మరియు సమయము నుండి సమయమునకు ఖడ్గము చేత కూలి యుండిరి; మరియు వారి భాష చెడి పోయియుండెను; మరియు వారు ఏ వృత్తాంతములు వారితో తెచ్చుకొనలేదు; మరియు వారి యొక్క సృష్టికర్త యొక్క ఉనికినే వారు తిరస్కరించిరి; మరియు మోషైయ లేక మోషైయ యొక్క జనులు వారిని అర్థముచేసుకొనలేక పోయిరి.

18 కానీ ఇది జరిగెను, మోషైయ వారు అతని భాషలో బోధింపబడునట్లు చేసెను. మరియు ఇది జరిగెను, వారు మోషైయ యొక్క భాషలో బోధింపబడిన తరువాత జారహెమ్ల తన పితరుల యొక్క ఒక వంశావళిని అతని జ్ఞాపకశక్తిని బట్టి ఇచ్చెను: మరియు అవి వ్రాయబడెను కాని ఈ పలకలపైన కాదు.

19 మరియు ఇది జరిగెను, జారహెమ్ల యొక్క మరియు మోషైయ యొక్క జనులు ఒక్కటిగా కలసిపోయిరి: మరియు మోషైయ వారి రాజుగా నియమించబడెను.

20 మరియు మోషైయ దినములతో ఇది జరిగెను, దానిపై చెక్కడములతో ఒక పెద్ద రాయి అతని యొద్దకు తేబడెను. మరియు అతడు చెక్కడములకు దేవుని యొక్క శక్తి మరియు బహుమానము ద్వార అర్థము చెప్పెను.

21 మరియు అవి కోరియాంటమర్ అను ఒకని మరియు సంహరింపబడిన అతని జనుల యొక్క వృత్తాంతమును ఇచ్చెను: మరియు కోరియాంటమర్ జారహెమ్ల యొక్క జనుల ద్వారా కనుగొనబడెను; మరియు అతడు వారితో తొమ్మిది చంద్రుల కాలము నివసించెను;

22 అది అతని పితరులను గూర్చి కూడ కొన్నిమాటలను చెప్పెను. మరియు అతని మొదటి తల్లిదండ్రులు, ప్రభువు జనుల యొక్క భాషను తారుమారు చేసిన సమయమున గోపురము నుండి బయటికి వచ్చిరి; మరియు న్యాయమైన ఆయన తీర్పులను బట్టి, ప్రభువు యొక్క కఠినత వారిపై పడెను; మరియు వారి ఎముకలు దేశమునకు ఉత్తరముగా చెదరి పడి యుండెను.

23 ఇదిగో, అమాలేకి యను నేను, మోషైయ యొక్క దినములలో జన్మించితిని: మరియు నేను అతని మరణమును చూచుటకు జీవించియుంటిని; మరియు అతని కుమారుడైన బెంజిమెన్ అతని స్థానములో పాలించుచున్నాడు.

24 మరియు ఇదిగో నేను రాజైన బెంజిమెన్ యొక్క దినములలో నీఫైయులు మరియు లేమనీయుల మధ్య, ఒక గొప్ప యుద్ధము మరియు అధిక రక్తపాతమును చూచితిని. కానీ ఇదిగో నీఫైయులు వారి పైన, మరిముఖ్యముగా, రాజైన బెంజిమెన్ వారిని జారహెమ్ల నుండి బయటికి పారద్రోలునంతగ గొప్ప ఆధిక్యతను పొందిరి.

25 మరియు ఇది జరిగెను, నేను ముసలివాడనగుట ప్రారంభించితిని: మరియు సంతానము లేక యుండుటచేత మరియు నేను రాజైన బెంజిమెన్ ప్రభువు యెదుట ఒక న్యాయవంతుడైన మనుష్యుడని ఎరిగియుండి; అందువలన ఈ పలకలను, అతనికి మనుష్యులందరు ఇశ్రాయేలు యొక్క పరిశుద్ధుడైన దేవుని యొద్దకు రమ్మని మరియు ప్రవచనమందు మరియు ప్రకటనలందు మరియు దేవదూతల యొక్క పరిచర్యయందు మరియు భాషలతో మాట్లాడు బహుమానమందు మరియు భాషలకు అర్థము చెప్పు బహుమానమందు మరియు మంచివైన అన్ని వాక్యములయందు విశ్వాసముంచవలెనని, హెచ్చరించుచూ అప్పగించెదను. ఏలయనగా మంచిదేదియు ప్రభువు నుండి తప్పరాదు మరియు చెడు అయినది అపవాది నుండి వచ్చును.

26 మరియు ఇప్పుడు నా ప్రియమైన సహోదరులారా, మీరు ఇశ్రాయేలు యొక్క పరిశుద్ధుడైన క్రీస్తు వద్దకు రావలెనని మరియు ఆయన రక్షణ మరియు ఆయన విమోచన యొక్క శక్తి యందు పాలుపొందవలెనని నేను కోరుదును. అవును, ఆయన యొద్దకు రండి, మీ సంపూర్ణ ఆత్మలను ఆయనకు ఒక అర్పణముగ అర్పించుడి మరియు ఉపవాసము మరియు ప్రార్థన యందు కొనసాగుడి మరియు అంతము వరకు స్థిరముగానుండుడి: మరియు ప్రభువు జీవంచియుండగ మీరు రక్షింపబడుదరు.

27 మరియు ఇప్పుడు నేను, నీఫై యొక్క దేశమునకు తిరిగి వెళ్ళుటకు అరణ్యములోనికి ఎక్కివెళ్ళిన ఒక సంఖ్యను గూర్చి కొంత మాట్లాడెదను. వారి యొక్క స్వాస్థ్యమైన దేశమును స్వాధీన పరచుకొనుటకు కోరిక గలిగిన అధికసంఖ్యాకులు అక్కడ ఉండిరి.

28 అందువలన వారు అరణ్యములోనికి ఎక్కివెళ్ళిరి: మరియు వారి యొక్క నాయకుడు ఒక బలమైన మరియు శక్తిగల మనుష్యుడు మరియు ఒక మెడబిరుసు మనుష్యుడైయుండెను, అందువలన అతడు వారి మధ్య ఒక వివాదము కలుగజేసెను; మరియు ఏబది మంది తప్ప వారందరూ అరణ్యములో సంహరింపబడిరి మరియు వారు జారహెమ్ల యొక్క దేశమునకు తిరిగి వచ్చిరి.

29 మరియు ఇది జరిగెను, వారు ఒక అధిక సంఖ్యలో ఇతరులను కూడా తీసికొనిరి మరియు తిరిగి అరణ్యములోనికి తమ ప్రయాణము చేసిరి.

30 మరియు అమాలేకి యను నేను, ఒక సహోదరుని కలిగియుంటిని, అతడు వారితో కూడ వెళ్ళెను; మరియు నాకు అప్పటి నుండి వారిని గూర్చి తెలియలేదు: మరియు నేను, నా సమాధిలో పరుండబోవుచున్నాను. మరియు ఈ పలకలు సంపూర్ణమైనవి, మరియు నేను, నా మాటలను ముగించుదును.

# మోర్మన్ యొక్క వాక్యములు

*నీఫై యొక్క పెద్ద పలకలను మోర్మన్ సంక్షిప్తము చేయును—అతడు చిన్న పలకలను ఇతర పలకలతో పాటు పెట్టును—రాజైన బెంజిమెన్ దేశమందు శాంతిని స్థాపించును. సుమారు క్రీ. శ. 385. సం.*

మరియు ఇప్పుడు మోర్మన్ అను నేను, నేను చేయుచున్న వృత్తాంతమును నాకుమారుడైన మొరోనై యొక్క చేతులకు అప్పగించుటకు సిద్ధముగా యున్నాను; ఇదిగో నాజనులైన నీఫైయుల యొక్క సుమారుగా నాశనమంతటిని నేను చూచియున్నాను.

2 మరియు ఇది క్రీస్తు రాకడకు అనేక వందల సంవత్సరముల తరువాత నేను ఈ వృత్తాంతములను నాకుమారుని యొక్క చేతులకు అప్పగించుచున్నాను: మరియు నాకు అతడు నాజనుల యొక్క సంపూర్ణ నాశనమును చూచుననుకొనుచున్నాను. కానీ, దేవుడు అది బహుశ ఏదో ఒక దినమున అది వారికి లాభించునట్లు, అతడు వారిని గూర్చి కొంత మరియు క్రీస్తును గూర్చి కొంత వ్రాయునట్లు అతడు వారి తరువాత కూడ జీవించునట్లు అనుగ్రహించుగాక.

3 మరియు ఇప్పుడు నేను వ్రాసియున్న దానిని గూర్చి నేను కొంత పలికెదను. ఏలయనగా నేను నీఫై యొక్క పలకలనుండి అమాలేకి పలికియున్న ఆ రాజైన బెంజిమెన్ యొక్క పరిపాలన వరకు ఒక సంక్షిప్తము నేను చేసిన తరువాత, నా చేతులలోనికి అప్పగించబడిన వృత్తాంతములను నేను వెదకితిని మరియు జేకబ్ నుండి ఈరాజైన బెంజిమెన్ యొక్క పరిపాలన వరకు మరియు నీఫై యొక్క మాటలలో కూడ అనేకమైన వాటిని ప్రవక్తల యొక్క ఒక చిన్న వృత్తాంతమును కలిగియున్న ఈ పలకలను నేను కనుగొంటిని.

4 మరియు క్రీస్తు యొక్క రాకడను గూర్చిన ప్రవచనములను బట్టి ఈ పలకలపైయున్న వాక్యములు నన్ను సంతోషపరచినవి; మరియు నాపితరులు వాటిలో అనేకము నెరవేరినవని ఎరుగుదురు. అవును మరియు ఈదినము వరకు మమ్ములను గూర్చి ఎన్నివాక్యములు ప్రవచింపబడినవో అవి నెరవేరియున్నవని మరియు ఈ దినము నుండి ముందుకు సంబంధించినవి అవి తప్పక జరుగవలెనని కూడ నేనెరుగుదును.

5 అందువలన నేను వీటిని వాటి పై నావృత్తాంతమును ఈ వాక్యములతో ముగించవలెనని ఎన్నుకొంటిని, ఈ నావృత్తాంతము యొక్క శేష భాగమును నేను నీఫై యొక్క పలకల నుండి తీసుకొందును మరియు నాజనుల యొక్క క్రియలలో నూరవ భాగమును కూడా నేను వ్రాయలేను.

6 కానీ ఇదిగో నేను, ఈ ప్రవచనములను మరియు ప్రకటనలను కలిగియున్న ఈ పలకలను తీసికొందును మరియు వాటిని నా వృత్తాంతము యొక్క శేషభాగముతో ఉంచెదను. ఏలయనగా అవి నాకు ఎన్నికైనవి మరియు అవి నాసహోదరులకు కూడ ఎన్నిక చేయబడినవగునని నేనెరుగుదును.

7 మరియు నేను దీనిని ఒక తెలివైన ఉద్దేశము నిమిత్తము చేయుచున్నాను. ఏలయనగా అది నా యందున్న ప్రభువు యొక్క ఆత్మ యొక్క కార్యములను బట్టి, అది నన్ను ప్రేరేపించుచున్నది. మరియు ఇప్పుడు నేను అన్ని విషయములను ఎరుగను. కానీ, ప్రభువు రాబోవు సంగతులన్నిటినీ ఎరుగును; అందువలన ఆయన చిత్తమును బట్టి, ఆయన నాయందు పని చేయును.

8 మరియు దేవునికి నా ప్రార్థన, నాసహోదరులను గూర్చియైయున్నది, వారు తిరిగి మరియొకసారి దేవుని యొక్క జ్ఞానమునకు, అంతేకాకుండ వారు తిరిగి మరియొకసారి ఒక సంతోషకరమైన జనమగునట్లు క్రీస్తు యొక్క విమోచనమునకు రావలెను.

9 మరియు ఇప్పుడు మోర్మన్ అను నేను, నీఫై యొక్క పలకల నుండి తీసుకొనుచున్న నావృత్తాంతమును ముగించుటకు సాగుచున్నాను; మరియు నేను దానిని దేవుడు నాకిచ్చియున్న జ్ఞానము మరియు గ్రహింపును బట్టి చేయుచున్నాను.

10 అందువలన ఇది జరిగెను,అమాలేకి ఈ పలకలను రాజైన బెంజిమెన్ యొక్క చేతులలోనికి అప్పగించిన తరువాత, అతడు వాటిని తీసుకొనెను మరియు వాటిని రాజైన బెంజిమెన్ యొక్క

దినముల వరకు తరము నుండి తరము వరకు రాజుల ద్వారా, అందజేయబడిన వృత్తాంతములను కలిగియున్న ఇతర పలకలతో ఉంచెను.

11 మరియు అవి రాజైన బెంజిమెన్ నుండి తరము నుండి తరము వరకు అవి నా చేతులలో పడువరకు అందజేయబడెను: మరియు మోర్మన్ అను నేను, దేవునికి అవి ఈసమయము నుండి భద్ర పరచబడవలెనని ప్రార్థన చేసితిని. మరియు అవి భద్రపరచబడునని నేనెరుగుదును. ఏలయనగా గొప్ప వాక్యములు వాటిపైన వ్రాయబడియున్నవి, వ్రాయబడియున్న దేవుని వాక్యమును బట్టి ఆగొప్ప మరియు అంత్య-దినమున నాజనులు మరియు వారి సహోదరులు తీర్పు తీర్చబడుదురు.

12 మరియు ఇప్పుడు రాజైన బెంజిమెన్ గూర్చి—అతడు తన స్వజనుల మధ్య కొన్ని వివాదములు కలిగి యుండెను.

13 మరియు ఇది జరిగెను,లేమనీయుల యొక్క సైన్యములు కూడ, నీఫై యొక్క దేశము నుండి బయటికి, నా జనులకు వ్యతిరేకముగ యుద్ధము చేయుటకు దిగివచ్చెను. కానీ ఇదిగో, రాజైన బెంజిమెన్ తన సైన్యములను కూర్చుకొనెను; మరియు అతడు వారికి ముందుగా నిలిచెను, మరియు అతడు తన స్వహస్తము యొక్క శక్తితో లేబన్ యొక్క ఖడ్గము చేత పోరాడెను.

14 మరియు వారు ప్రభువు యొక్క శక్తియందు తమ శతృవులతో అనేక వేల లేమనీయులను సంహరించు వరకు, వారు పోరాడిరి. మరియు ఇది జరిగెను, వారు లేమనీయులను వారి స్వాస్థ్యమైన దేశములన్నిటి నుండి తరిమి వేయువరకు వారు వారికి వ్యతిరేకముగా పోరాడిరి.

15 మరియు ఇది జరిగెను, అబద్ధ క్రీస్తులు అక్కడకు వచ్చిన తరువాత మరియు వారి నోళ్లు మూయించబడెను మరియు వారి నేరములను బట్టి వారు శిక్షింపబడిరి.

16 మరియు అక్కడ అబద్ధ ప్రవక్తలు మరియు అబద్ధ బోధకులు మరియు ఉపదేశకులు జనుల మధ్య ఉండిన తరువాత, మరియు వారందరు తమ నేరములను బట్టి శిక్షింపబడిరి: మరియు గొప్ప వివాదము, మరియు అనేక కలహములు లేమనీయులలో చేరుటకు కలిగిన తరువాత, ఇదిగో ఇది జరిగెను, రాజైన బెంజిమెన్ జనుల మధ్య ఉన్న పరిశుద్ధ ప్రవక్తల యొక్క సహాయముతో—

17 ఏలయనగా ఇదిగో రాజైన బెంజిమెన్ ఒక పరిశుద్ధ మనుష్యుడు మరియు అతడు నీతి యందు తన జనులపై పరిపాలన చేసెను: మరియు దేశమందు అనేక పరిశుద్ధ మనుష్యులుండిరి మరియు వారు దేవుని యొక్క వాక్యమును, శక్తితోను మరియు అధికారముతోను పలికిరి. మరియు జనుల యొక్క మెడబిరుసు తనమును బట్టి వారు ఎక్కువ దృఢమైన భాషను ఉప-యోగించిరి.

18 అందువలన రాజైన బెంజిమెన్ వీరి సహాయముతో, తన శరీరము యొక్క సంపూర్ణ బలముతోను మరియు తన సంపూర్ణ ఆత్మ యొక్క సామర్థ్యముతోను మరియు ప్రవక్తలు కూడ పని చేయుచు మరియొకసారి దేశమందు శాంతిని స్థాపించెను.

# మోషైయ యొక్క గ్రంథము

## అధ్యాయము 1

*రాజైన బెంజిమెన్ తన కుమారులకు వారి యొక్క పితరుల యొక్క భాషను మరియు ప్రవచనములను బోధించును—అనేక పలకలపై ఉంచబడిన వృత్తాంతముల మూలముగా వారి యొక్క మతము మరియు నాగరికత భద్రపరచబడెను—మోషైయ రాజుగా ఎన్నుకొనబడెను మరియు ఆ వృత్తాంతముల యొక్క మరియు ఇతర వస్తువుల యొక్క సంరక్షణ బాధ్యత ఇవ్వబడెను. సుమారు క్రీ. పూ. 130—124. సం.*

మరియు ఇప్పుడు రాజైన బెంజిమెన్‌నకు చెందిన జనులందరి మధ్య జారహెమ్ల యొక్క దేశమంతటా ఏ వివాదము లేకుండెను, అందును బట్టి రాజైన బెంజిమెన్ తన శేష దినములన్నిటిలో నిరంతర-మైన సమాధానము కలిగియుండెను.

2 మరియు ఇది జరిగెను, అతనికి ముగ్గురు కుమారులుండిరి. మరియు అతడు వారి పేరులు మోషైయ మరియు హెలోరమ్ మరియు హీలమన్ అని పిలిచెను. మరియు దానిని బట్టి వారు వివేకముగల మనుష్యులగునట్లు; మరియు వారి పితరుల యొక్క నోళ్ళ ద్వారా పలుకబడి ప్రభువు యొక్క హస్తము ద్వారా వారికి అప్పగించబడిన ప్రవచనములను గూర్చి వారు తెలుసుకొనునట్లు, వారు అతని పితరుల యొక్క భాష అంతటిలో బోధింపబడునట్లు అతడు చేసెను.

3 మరియు అతడు, వారికి కంచు యొక్క పలకలపై చెక్కబడియున్న వృత్తాంతములను గూర్చి కూడ, బోధించి ఇట్లు చెప్పెను: నాకుమారులారా, ఈ వృత్తాంతములను మరియు ఈ ఆజ్ఞలను కలిగియున్న ఈ పలకలు లేనియెడల, మనము ఈ ప్రస్తుత కాలమున కూడ, దేవుని యొక్క మర్మములను ఎరుగక అజ్ఞానములో బాధపడి యుండే వారమని మీరు జ్ఞాపకము చేసుకొనవలెనని నేను కోరుచున్నాను.

4 ఏలయనగా ఈ పలకల యొక్క సహాయము చేతనే తప్ప, మన పితరుడైన లీహై ఈ విషయములన్నియు జ్ఞాపకముంచుకొని, వాటిని తన సంతానమునకు బోధించియుండుట అసాధ్యము; ఏలయనగా అతడు ఐగుప్తీయుల యొక్క భాష యందు బోధింపబడియుండెను. కాబట్టి అతడు ఈ చెక్కడములను చదువగలిగి యుండెను. మరియు వాటిని తన సంతానమునకు బోధించెను. అందు మూలముగా వారు తమ సంతానమునకు వాటిని బోధించగలిగిరి. మరియు అట్లు చేయుట ద్వారా, ఈ ప్రస్తుత కాలము వరకు కూడ, దేవుని యొక్క ఆజ్ఞలను నేరవేర్చిరి.

5 నా కుమారులారా, మనము ఆయన మర్మములను చదివి మరియు గ్రహించి మరియు ఆయన, ఆజ్ఞలను ఎల్లప్పుడు, మన కన్నుల యెదుట కలిగియుండునట్లు, దేవుని యొక్క హస్తము ద్వారా కాపాడబడి మరియు భద్రపరచబడిన ఈ వస్తువులు లేకుండిన యెడల, అప్పుడు మన పితరులు కూడ అవిశ్వాసమందు క్షీణించి యుండే వారు మరియు వాస్తవము కాని వారి పితరుల యొక్క పారంపర్యాచారములను బట్టి, ఈ విషయములను గూర్చి ఏమియు ఎరుగని, లేక వారికి ఈ విషయములు బోధించబడినప్పుడు కూడ, వాటి యందు విశ్వాసించని మన సహోదరులైన, లేమనీయులవలే మనము కూడా ఉండే వారమని నేను మీతో చెప్పుచున్నాను.

6 ఓ నా కుమారులారా, ఈ మాటలు సత్యమైయున్నవని మరియు ఈ వృత్తాంతములు కూడ సత్యమైనవని మీరు జ్ఞాపకము చేసుకొనవలెనని నేను కోరుచున్నాను. మరియు ఇదిగో నీఫై యొక్క పలకలు కూడ, యెరూషలేమును వారు వదలిన సమయము నుండి ఇప్పటి వరకు మన పితరుల యొక్క వృత్తాంతములు మరియు మాటలను కలిగియున్నవి. మరియు అవి సత్యమై యున్నవి. మరియు మనము వాటిని, మన కన్నుల యెదుట కలిగియున్నాము. కాబట్టి, మనము వాటి యధార్థతను ఎరుగగలము.

7 మరియు ఇప్పుడు నా కుమారులారా, మీరు వాటి ద్వారా లాభము పొందునట్లు, వాటిని శ్రద్ధగా వెదుకవలెనని మీరు జ్ఞాపకముంచుకొనవలెనని నేను కోరుచున్నాను. మరియు ప్రభువు మన పితరులకు చేసిన వాగ్దానముల ప్రకారము, మీరు భూమి యందు వర్ధిల్లునట్లు, మీరు దేవుని యొక్క ఆజ్ఞలను గైకొనవలెనని నేను కోరుచున్నాను.

8 మరియు ఈ గ్రంథమందు వ్రాయబడని అనేక అధికమైన విషయములను రాజైన బెంజిమెన్ తన కుమారులకు బోధించెను.

9 మరియు ఇది జరిగెను, రాజైన బెంజిమెన్, తన కుమారులకు బోధించుట ముగించిన తరువాత అతడు ముసలివాడయ్యెను. మరియు సమస్త భూమి యొక్క మార్గమున అతడు అతి త్వరలో వెళ్ళ వలసియున్నదని అతడు గ్రహించెను; కాబట్టి అతడు రాజ్యమును అతని కుమారులలో ఒకరి పైన ఉంచుట యుక్తమైనదని అతడు తలంచెను.

10 కాబట్టి అతడు మోషైయను తన యెదుటికి రప్పించెను. మరియు అతడు, అతనితో చెప్పుచూ పలికిన మాటలు ఇవి: నా కుమారుడా. నేను, నీవు ఈ సమస్త దేశమంతటా ఈజనులందరు లేక జారహెమ్ల యొక్క జనులు మరియు దేశమందు నివసించు, మోషైయ యొక్క జనుల మధ్య దానిని బట్టి, వారు సమకూడి చేరునట్లు ఒక ప్రకటన చేయవలెనని కోరుచున్నాను. ఏలయనగా రేపు నేను నా స్వంత నోటితో, ఈ నా జనులకు నీవు ఈ

జనుల పైన, ప్రభువైన మా దేవుడు, మాకు దయ-
చేసిన ఒక రాజు మరియు ఒక అధిపతివై-
యున్నావని ప్రకటించెదను.
11 మరియు అంతేకాకుండా నేను ఈ జనులకు
దానిని బట్టి, వారు యెరూషలేము దేశము
నుండి ప్రభువైన దేవుడు బయటికి తీసికొని
వచ్చిన, జనులందరి నుండి ప్రత్యేక పరచ-
బడునట్లు ఒక పేరును ఇచ్చెదను; మరియు దీనిని,
వారు ప్రభువు యొక్క ఆజ్ఞలను గైకొనుటలో శ్రద్ధ
కలిగిన జనులైయుండిన కారణముగా నేను
చేయుదును.
12 మరియు అతిక్రమము ద్వారానే తప్ప,
మరెన్నడును తుడిచివేయబడని ఒక పేరును నేను
వారికిచ్చెదను.
13 అవును మరియు అంతేకాకుండా నేను మీతో
చెప్పుచున్నాను. ప్రభువు యొక్క ఈ అధిక
అనుగ్రహము పొందిన జనులు అతిక్రమములో
పడి మరియు ఒక దుర్మార్గమైన మరియు ఒక
వ్యభిచరించు జనులుగా మారిన యెడల, అప్పుడు
దానిని బట్టి వారు, వారి సహోదరుల వలే
బలహీనులగునట్లు ప్రభువు వారిని అప్పగించి-
వేయును; మరియు ఆయన, ఇంత వరకు మన
పితరులను కాపాడినట్లు తన సాటిలేని మరియు
అద్భుతమైన శక్తి ద్వారా ఆయన వారిని ఇక
ఏమాత్రము కాపాడడు.
14 ఏలయనగా నేను మీతో చెప్పుచున్నాను. మన
పితరులను కాపాడుటలో ఆయన తన బాహువును
చాపియుండని యెడల, వారు లేమనీయుల యొక్క
హస్తములలో పడియుండెడి వారు. మరియు వారి
ద్వేషమునకు బలి అయ్యేవారు.
15 మరియు ఇది జరిగెను, రాజైన బెంజిమెన్ తన
కుమారునితో ఈ మాటలు చెప్పుట చాలించిన
తరువాత, అతడు అతనికి రాజ్యము యొక్క
సమస్త వ్యవహారముల పైన అధికారమనిచ్చెను.
16 మరియు అంతేకాకుండా అతడు కంచు యొక్క
పలకల పైన చెక్కబడియున్న వృత్తాంతములు
మరియు నీఫై యొక్క పలకలు కూడ మరియు
లేబన్ యొక్క ఖడ్గము మరియు ప్రతి వానిని, వారు
ఆయనకు ఇచ్చిన లక్ష్యమును మరియు శ్రద్ధను
బట్టి, వారు దాని ద్వారా నడిపింపబడునట్లు,
ప్రభువు యొక్క హస్తము ద్వారా సిద్ధము చేయబడి,
అరణ్యము గుండా మా పితరులను నడిపించిన ఆ
గోళము లేక దిక్సూచిని గూర్చిన అధికారము
కూడ అతనికిచ్చెను.
17 కాబట్టి వారు అవిశ్వాసులుగా ఉన్నందున
వారు తమ ప్రయాణములో వర్థిల్లలేదు లేక వృద్ధి
చెందలేదు. కానీ వెనుకకు తరుమబడి మరియు
దేవుని యొక్క అయిష్టతను తమపై పొందిరి.
మరియు అందువలన వారు కరవు మరియు తీవ్ర-
మైన బాధలతో వారి యొక్క కర్తవ్యము యొక్క
జ్ఞాపకమందు పురిగొల్పుటకు వారు మొత్తబడిరి.
18 మరియు ఇప్పుడు ఇది జరిగెను, మోషైయ
వెళ్ళెను. మరియు అతని తండ్రి అతనిని
ఆజ్ఞాపించినట్లు చేసెను. మరియు దానిని బట్టి,
వారితో అతని తండ్రి చెప్పే మాటలను వినుటకు
దేవాలయమునకు ఎక్కి వెళ్ళుటకు వారు, తమను
తాము కూడుకొనునట్లు జారహెమ్ల యొక్క
దేశములో ఉన్న జనులందరికి ప్రకటించెను.

## అధ్యాయము 2

*రాజైన బెంజిమెన్ తన జనులను సంబోధించును—అతడు తన పరిపాలన యొక్క ధర్మము, న్యాయము మరియు ఆత్మీయతను జ్ఞాపకము-చేయును—అతడు వారి యొక్క పరలోకపు రాజును సేవించవలెనని వారికి ఆలోచన చెప్పును—దేవునికి వ్యతిరేకముగా తిరుగుబాటు చేయువారు ఆరని అగ్ని వంటి వేదన భరించెదరు. సుమారు క్రీ. పూ. 124. సం.*

మరియు ఇది జరిగెను, అతని తండ్రి అతనిని
ఆజ్ఞాపించినట్లు మోషైయ చేసి మరియు
దేశమంతటా ఒక ప్రకటన చేసిన తరువాత, రాజైన
బెంజిమెన్ వారితో చెప్పబోవు మాటలను వినుటకు
వారు దేవాలయమునకు వెళ్ళునట్లు దేశమంతటిలో
నుండి జనులు తమను సమకూడుకొనిరి.
2 మరియు అక్కడ, వారిని లెక్కపెట్టలేనంత
అధికమైన ఒక గొప్ప సంఖ్యగా, కూడ వారుండిరి.
ఏలయనగా వారు అధికముగా విస్తరించి మరియు
దేశమందు అధిక వృద్ధి పొందిరి.
3 మరియు వారు మోషే ధర్మశాస్త్రము ప్రకారము
బలి మరియు దహనబలి అర్పణములను
అర్పించునట్లు, వారి మందల యొక్క తొలిచూలు
పిల్లలను కూడ వారు తీసుకొనిరి.

4 మరియు వారిని, యెరూషలేము దేశము నుండి బయటికి తీసుకొనివచ్చి మరియు వారిని, వారి శత్రువుల యొక్క చేతులలోనుండి విడిపించి మరియు వారి బోధకులుగా ఉండుటకు నీతిమంతులైన మనుష్యులను నియమించి మరియు జారహెమ్ల యొక్క దేశమందు సమాధానమును స్థాపించి మరియు వారు ఆనందించునట్లు మరియు దేవుని యొక్క మరియు సమస్త మనుష్యుల యెడల ప్రేమతో నిండియుండునట్లు, దేవుని ఆజ్ఞలను గైకొనుటకు వారికి బోధించిన నీతిమంతుడైన ఒక మనుష్యుని వారి యొక్క రాజుగా ఉండుటకు నియమించిన ఆ ప్రభువైన వారి యొక్క దేవునికి వారు కృతజ్ఞతలు కూడ చెల్లించుటకు.

5 మరియు ఇది జరిగెను, వారు దేవాలయమునకు వచ్చినప్పుడు, అతని భార్య మరియు అతని కుమారులు మరియు అతని కుమార్తెలు మరియు వారి కుమారులు మరియు వారి కుమార్తెలతో కూడిన తన కుటుంబము చొప్పున ప్రతి మనుష్యుడు పెద్దవాని నుండి చిన్నవాని వరకు, ప్రతి కుటుంబము ఒక దాని నుండి మరియొకటి వేరుగా ఉండి, వారు దేవాలయము చుట్టూ తమ గుడారములను వేసుకొనిరి.

6 మరియు దానిని బట్టి, వారు తమ గుడారములలో నిలచియుండి మరియు రాజైన బెంజిమెన్ వారితో చెప్పే మాటలను వినగలుగునట్లు, ప్రతి మనుష్యుడు దాని ద్వారము దేవాలయము వైపు ఉండునట్లు తన గుడారమును కలిగి, వారు తమ గుడారములను దేవాలయము చుట్టూ వేసుకొనిరి.

7 ఆ సమూహము మిక్కిలి గొప్పదగుట వలన. రాజైన బెంజిమెన్ వారందరికి దేవాలయము యొక్క గోడల మధ్య బోధించలేకపోయెను. కాబట్టి అతడు ఒక గోపురము నిర్మించబడునట్లు, అది దాని ద్వారా అతడు వారితో చెప్పే మాటలను, తన జనులు వినగలుగునట్లు చేసెను.

8 మరియు ఇది జరిగెను, అతడు ఆ గోపురము నుండి తన జనులతో మాటలాడుట ప్రారంభించెను. మరియు సమూహము యొక్క ఆధిక్యతను బట్టి వారందరూ అతని మాటలను వినలేకపోయిరి. కాబట్టి అతడు, తాను పలికిన మాటలు వ్రాయబడునట్లు చేసి వారు కూడ తన మాటలను అందుకొనునట్లు అతని స్వరము యొక్క శబ్దము క్రింద లేని వారి మధ్యకు పంపించెను.

9 మరియు అతడు, చెప్పుచూ పలికి మరియు వ్రాయబడునట్లు చేసిన మాటలు ఇవి: నా సహోదరులారా ఈదినమున నేను మీతో చెప్పబోవు మాటలను వినగలిగిన మీరు, మిమ్ములను సమకూడి చేరి వచ్చిన మీరందరు; ఏలయనగా నేను పలుకు మాటలను వ్యర్థము చేయుటకు కాదు కాని, మీరు నన్ను ఆలకించవలెనని మరియు మీరు వినునట్లు మీ చెవులు మరియు మీరు గ్రహించునట్లు మీ హృదయములు మరియు మీ దృష్టి యందు దేవుని యొక్క మర్మములు విశదమగునట్లు మీ మనస్సులు తెరువవలెనని, నేను మిమ్ములను ఇక్కడకు ఎక్కి రమ్మని ఆజ్ఞాపించితిని.

10 మీరు నాకు భయపడవలెనని లేక, నాకై నేను ఒక అశాశ్వతుడైన మనుష్యునికన్న ఎక్కువైన వాడనని మీరు తలంచవలెనని మీరు ఇక్కడకు ఎక్కి రావలెనని నేను మిమ్ములను ఆజ్ఞాపించి యుండ లేదు.

11 కానీ నేను శరీరము మరియు మనస్సునందలి అన్ని విధములైన దౌర్భాగ్యములన్నిటికి లోనైన మీవంటి వాడను. అయినప్పటికినీ నేను ఈ జనుల ద్వారా ఎన్నుకొనబడి, నా తండ్రి చేత ప్రతిష్ఠింపబడి మరియు ఈజనులపైన, నేను ఒక అధిపతిగా మరియు ఒక రాజుగా ఉండుటకు ప్రభువు యొక్క హస్తము ద్వారా అంగీకరించబడితిని. మరియు ప్రభువు నాకు దయచేసిన సమస్త బలము, మనస్సు మరియు శక్తితో మీకు సేవ చేయుటకు ఆయన సాటిలేని శక్తి ద్వారా ఉంచబడి కాపాడబడితిని.

12 ఈ సమయము వరకు కూడ, నాదినములన్నియు మీసేవలో గడుపుటకు నేను అంగీకరించబడితిని. మరియు బంగారము లేక వెండి మరేవిధమైన ధనమును, మీ నుండి నేను కోరలేదని నేను మీతో చెప్పుచున్నాను.

13 కానీ మీరు చెరసాలలలో బంధింపబడటకు లేక మీరు ఒకనికొకరు బానిసలుగా చేసుకొనుటకు లేక మీరు నరహత్య చేయుటకు లేక దోచుకొనుటకు లేక దొంగిలించుటకు లేక వ్యభిచరించుటకు నేను అంగీకరించ లేదు. లేక మీరు ఏ విధమైన దుర్మార్గమును జరిగించుటకు నేను అంగీకరించి యుండలేదు, మరియు ఆయన, మిమ్ములను ఆజ్ఞాపించిన విషయములన్నిటిలో

ప్రభువు యొక్క ఆజ్ఞలను మీరు గైకొనవలెనని మీకు బోధించియున్నాను—

14 మరియు నేను, మీకు సేవ చేయునట్లు మరియు మీపై పన్నుల భారముండరాదని మరియు భరించుటకు కష్టమైనదేదియు మీపై రాకూడదని నాకై నేను నా స్వహస్తములతో శ్రమపడి యున్నాను కూడ—మరియు నేను పలికియున్న ఈ వాక్యములన్నిటికి మీకై మీరే ఈ దినమున సాక్షులైయున్నారు.

15 అయినప్పటికిని నా సహోదరులారా, నేను గొప్పలు చెప్పుకొనుటకు ఈ క్రియలను నేను చేసియుండలేదు, లేక వాటిని బట్టి నేను మీపై నింద మోపుటకు నేను ఈ వాక్యములను చెప్పుట లేదు. కానీ నేను నేడు దేవుని యెదుట ఒక మంచి మనస్సాక్షితో సమాధానమివ్వగలనని మీరు తెలుసుకొనవలెనని, నేను ఈ వాక్యములు చెప్పు-చున్నాను.

16 ఇదిగో నేను మీతో చెప్పుచున్నాను, నేను మీ సేవలో నా దినములు గడిపియున్నానని, నేను మీతో చెప్పితిని; కాబట్టి నేను గొప్ప చెప్పుకొన-గోరను. ఏలయనగా నేను కేవలము దేవుని సేవలో ఉన్నాను.

17 మరియు ఇదిగో మీరు జ్ఞానమును నేర్చు-కొనునట్లు, ఈ విషయములను నేను మీకు చెప్పు-చున్నాను; మీ తోటి ప్రాణుల యొక్క సేవలో, మీరున్న యెడల, మీరు మీ దేవుని యొక్క సేవలో మాత్రమే ఉన్నారని మీరు నేర్చుకొనవలెను.

18 ఇదిగో మీరు నన్ను మీ యొక్క రాజు అని పిలువబడిన మరియు మీరు, మీ యొక్క రాజు అని పిలచుచున్న నేను, మీకు సేవ చేయుటకు శ్రమ-పడిన యెడల; అప్పుడు మీరు ఒకరికొకరు సేవ చేసుకొనుటకు శ్రమపడవద్దా?

19 మరియు ఇదిగో అంతేకాకుండా, మీరు ఎవరినైతే మీ యొక్క రాజు అని పిలచుచున్నారో, ఎవరైతే తన దినములు మీ యొక్క సేవలోగడపి-యున్నాడో మరియు అయినప్పటికినీ దేవుని యొక్క సేవలో ఉండియున్న నేను, మీ నుండి ఎట్టి కృతజ్ఞతలకైనను యోగ్యుడనైన యెడల, ఓ మీరెంతగా మీ పరలోకపు రాజుకు కృతజ్ఞత చెల్లించవలసి యున్నారు!

20 నా సహోదరులారా, నేను మీతో చెప్పు-చున్నాను, మిమ్ములను సృష్టించి మరియు ఉంచి మరియు మిమ్ములను కాపాడి, మీరు ఆనందించునట్లు చేసి మరియు మీరు ఒకనితో నొకడు సమాధానమందు నివసించునట్లు చేసిన, ఆ దేవునికి మీరు మీ సంపూర్ణ ఆత్మ కలిగి-యుండటకు శక్తి కలిగియున్న సమస్త కృతజ్ఞత మరియు స్తుతి మీరు చెల్లించిన యెడల—

21 నేను, మీతో చెప్పుచున్నాను. ఆది నుండి మిమ్ములను సృష్టించి మరియు మీరు జీవించునట్లు మరియు మీ స్వంత చిత్తమును బట్టి సంచరించి మరియు చేయుటకు మీకు ఊపిరి నిచ్చుట ద్వారా దినము నుండి దినమునకు మిమ్ములను కాపాడుచూ మరియు ఒక క్షణము నుండి మరియొక దానికి మీకు సహాయపడుచూ కూడ ఉండిన ఆయనకు మీరు సేవ చేసిన యెడల—నేను చెప్పుచున్నాను. మీ సంపూర్ణ ఆత్మలన్నిటితో మీరు ఆయనకు సేవ చేసిన యెడల, ఇంకనూ మీరు అప్రయోజకులైన సేవకులైయుందురు.

22 మరియు ఇదిగో ఆయన మీ నుండి కోరున-దంతయు ఆయన ఆజ్ఞలను గైకొనుటయే. మరియు మీరు ఆయన ఆజ్ఞలను గైకొనిన యెడల, మీరు భూమిలో వర్ధిల్లుదురని, ఆయన మీకు వాగ్దానము చేసియున్నాడు. మరియు ఆయన, చెప్పియున్న దాని నుండి ఆయన ఎన్నడును మారడు. కాబట్టి మీరు ఆయన ఆజ్ఞలను గైకొనిన యెడల, ఆయన మిమ్ములను ఆశీర్వదించును మరియు మిమ్ములను వర్ధిల్లజేయును.

23 మరియు ఇప్పుడు మొదటిగా ఆయన మిమ్ము-లను సృష్టించియున్నాడు మరియు మీ జీవితము-లను మీకు అనుగ్రహించియున్నాడు. దాని కొరకు మీరు ఆయనకు ఋణపడియున్నారు.

24 మరియు రెండవదిగా, ఆయన మిమ్ములను ఆజ్ఞాపించినట్లుగా మీరు చేయవలెనని ఆయన కోరుచున్నాడు. కాబట్టి మీరు దీనిని చేసిన యెడల ఆయన వెంటనే మిమ్ములను ఆశీర్వదించును. మరియు అందువలన ఆయన మీకు చెల్లించి-యున్నాడు. మరియు మీరు ఇంకనూ ఆయనకు ఋణపడియుంటిరి మరియు ఉన్నారు మరియు ఎప్పటికి మరియు నిరంతరముండెదరు. కాబట్టి గొప్ప చెప్పుకొనుటకు మీకు ఏమున్నది?

25 మరియు ఇప్పుడు మిముల్మను గూర్చి ఏమైన మీరు చెప్పగలరా, అని నేను అడుగుచున్నాను? లేదని. నేను జవాబిచ్చుచున్నాను. మీరు భూమి

యొక్క ధూళియంతటి వారని కూడ మీరు చెప్పలేరు; అయినప్పటికినీ మీరు భూమి యొక్క ధూళి నుండి సృష్టించబడి యున్నారు; కానీ ఇదిగో అది మిమ్ములను సృష్టించిన ఆయనకు చెందును.

26 మరియు మీరు, మీ రాజని పిలుచుచున్న నేను, నేను కూడ మీ కంటే ఏమియు ఎక్కువ కాదు. ఏలయనగా నేను కూడ ధూళి నుండి వచ్చినవాడను మరియు నేను ముసలి వాడనని మరియు ఈ అశాశ్వతమైన ఆకారమును దాని తల్లి భూమికి అప్పగించబోవుచున్నానని మీరు చూచుచున్నారు.

27 కాబట్టి దేవుని యెదుట ఒక నిర్మలమైన మనస్సాక్షితో నడచుచూ నేను మీకు సేవ చేసియున్నానని, నేను మీతో చెప్పియున్నాను; ఇంకను అట్లే మిమ్ములను గూర్చి ఆయన నాకు ఆజ్ఞాపించియున్న, ఆ వాక్యములను గూర్చి దేవుని చేత తీర్పుతీర్చబడుటకు నేను నిలబడునప్పుడు నేను నిర్దోషిగా కనబడునట్లు మరియు మీ రక్తము నాపై రాకుండునట్లు మీరు మిమ్ములను సమకూడుకొనునట్లు నేను ఈ సమయమున చేసియుంటిని.

28 నేను, నా సమాధిలోనికి దిగిపోబోవుచున్న ఈ సమయమున నేను సమాధానముతో దిగిపోవునట్లు మరియు నా శాశ్వతమైన ఆత్మ పైనున్న గాయకులతో ఒక నీతిమంతుడైన దేవుని యొక్క స్తుతులు గానము చేయుటయందు చేరునట్లు మీ రక్తము నుండి నా వస్త్రములను విడిపించుకొనునట్లు మిమ్ములను మీరు సమకూడి చేరివచ్చునట్లు నేను చేసి యుంటినని నేను మీతో చెప్పుచున్నాను.

29 మరియు ఇంకా నేను ఇకపైన ఏ మాత్రము మీకు ఉపదేశకుని గాను లేక మీ రాజుగాను ఉండలేనని నేను మీకు ప్రకటించునట్లు మిమ్ములను మీరు సమకూడి చేరివచ్చునట్లు నేను చేసియున్నానని నేను మీతో చెప్పుచున్నాను.

30 ఏలయనగా ఈ సమయమున కూడ, మీతో మాట్లాడుటకు ప్రయత్నించుచుండగా నా సంపూర్ణ శరీరము అధికముగా వణకుచున్నది. కానీ ప్రభువైన దేవుడు నాకు సహాయము చేయుచున్నాడు మరియు నేను మీతో మాట్లాడుటకు నన్ను అంగీకరించియున్నాడు మరియు నా కుమారుడైన మోషైయ మీ పైన ఒక రాజు మరియు ఒక అధిపతియైయున్నాడని, ఈ దినమున నేను, మీకు ప్రకటించవలెనని నన్ను ఆజ్ఞాపించియున్నాడు.

31 మరియు ఇప్పుడు నా సహోదరులారా, మీరింత వరకూ చేసియున్న దానిని మీరు చేయవలెనని నేను కోరుచున్నాను. మీరు ఎట్లు నా ఆజ్ఞలను మరియు నా తండ్రి ఆజ్ఞలను కూడ, గైకొని మరియు వర్ధిల్లి మరియు మీ యొక్క శతృవుల యొక్క చేతులలోనికి పడకుండా ఉంచబడినట్లే మీరు నా కుమారుని యొక్క ఆజ్ఞలను లేక అతని ద్వారా మీకు అప్పగించబడు దేవుని యొక్క ఆజ్ఞలను కూడ, గైకొనిన యెడల, మీరు దేశమందు వర్ధిల్లుదురు మరియు మీ శతృవులు మీపై ఎట్టి అధికారము లేకయుందురు.

32 కానీ ఓ నా జనులారా మీ మధ్య కలహములు లేచునేమో మరియు నా తండ్రి మోషైయ ద్వారా పలుకబడిన దురాత్మకు లోబడుటకు మీరు కోరుకొందురెమోనని జాగ్రత్తపడుడి.

33 ఏలయనగా ఇదిగో ఆ ఆత్మకు లోబడుటకు కోరుకొను వానిపై ప్రకటించబడిన ఒక శాపమున్నది. ఏలయనగా అతడు అతనికి లోబడుటకు కోరుకొనిన యెడల, మరియు తన పాపముల యందు నిలచి మరియు మరణించిన యెడల, అతడు తన స్వంత ఆత్మకు శిక్షను పానము చేయును. ఏలయనగా అతని స్వంత జ్ఞానమునకు వ్యతిరేకముగానున్న దేవుని ధర్మశాస్త్రమును అతిక్రమించిన వాడై తన జీతముగా ఒక శాశ్వత శిక్షను అతడు పొందును.

34 ఈ విషయములను గూర్చి బోధింపబడని వారు మీ చిన్న పిల్లలు తప్ప, మీలో ఎవరును లేరని నేను మీతో చెప్పుచున్నాను. కానీ మీరు కలిగియున్నది మరియు మీరేమైయున్నారో అంతయు ఆయనకు చెల్లించుటకు మీ పరలోకపు తండ్రికి నిత్యము మీరు ఋణపడియున్నారని ఎవరికి తెలియదు. మరియు మన పితరుడైన లీహై, యెరూషలేమును వదలిన సమయము వరకు పరిశుద్ధ ప్రవక్తల ద్వారా పలుకబడియున్న ప్రవచనములను కలిగియున్న గ్రంథములను గూర్చి కూడ బోధించబడియున్నారు.

35 మరియు ఇప్పటి వరకు, మన పితరుల ద్వారా

పలుకబడిన దంతయు కూడ మరియు ఇదిగో
వారు ప్రభువు ద్వారా వారికి ఆజ్ఞాపింపబడిన
దానిని వారు పలికిరి కూడ; కాబట్టి అవి న్యాయ-
మైనవి మరియు సత్యమైనవి.
36 మరియు ఇప్పుడు నా సహోదరులారా, నేను
మీతో చెప్పుచున్నాను. మీరు ఈ విషయము-
లన్నియు తెలుసుకొని మరియు బోధింప-
బడియున్న తరువాత మీరు అతిక్రమించి మరియు
పలుకబడిన దానికి వ్యతిరేకముగా వెళ్ళిన యెడల,
అది మిమ్ములను జ్ఞానము యొక్క మార్గములలో
నడిపించుటకు మీరు దీవించబడి, వర్ధిల్లి మరియు
రక్షింపబడుటకు అది మీ యందు స్థానము లేక-
పోవునట్లు మీరు ప్రభువు యొక్క ఆత్మ నుండి
మిమ్ములను, మీరు దూరపరచుకొందురు—
37 దీనిని చేయు మనుష్యుడు అతడు దేవునికి
వ్యతిరేకముగా బాహాటముగా తిరుగుబాటులోనికి
వచ్చునని నేను మీతో చెప్పుచున్నాను. కాబట్టి
అతడు దురాత్మకు లోబడుటకు కోరును మరియు
సమస్త నీతికి శత్రువగును. కాబట్టి ప్రభువుకు
అతని యందు స్థలము లేదు. ఏలయనగా ఆయన
అపరిశుద్ధమైన దేవాలయములలో నివసించడు.
38 కాబట్టి ఆమనుష్యుడు పశ్చాత్తాపము పొందని
యెడల మరియు దేవునికి శత్రువుగా నిలచి
మరియు మరణించిన యెడల, దైవిక న్యాయము
యొక్క అక్కరలు అతని శాశ్వతమైన ఆత్మను
అతని స్వంత దోషము యొక్క ఒక సజీవమైన
భావమునకు మేలుకొలుపును. అది అతనిని
దేవుని సన్నిధి నుండి కృంగిపోవునట్లు చేయును.
మరియు అతని రొమ్మును దోషము మరియు బాధ
మరియు వేదనతో నింపును. అది ఆరని అగ్ని వలే
ఉండును. దాని జ్వాల పైకి ఎప్పటికి మరియు
మరెప్పటికిని పైకి ఎగచుచుండును.
39 మరియు ఇప్పుడు నేను మీతో చెప్పు-
చున్నాను; ఆ మనుష్యునిపై కనికరము ఎట్టి అర్హత
కలిగియుండదు. కాబట్టి అతని చివరిగతి ఇక
ఎన్నటికి అంతమొందని వేదన భరించుటయై
యున్నది.
40 ఓ, ఈ నా మాటలను గ్రహించగలిగిన ముసలి-
వారైన మీరందరు మరియు యౌవనస్థులైన మీరు
కూడ మరియు చిన్న పిల్లలైన మీరు. ఏలయనగా
మీరు గ్రహించగలుగునట్లు నేను మీతో సరళముగా
మాట్లాడియున్నాను. అతిక్రమములో పడియున్న
వారి భయంకరమైన స్థితి యొక్క జ్ఞాపకమునకు
మీరు మేలుకొనవలెనని నేను ప్రార్థించుచున్నాను.
41 మరియు ఇంకను, దేవుని యొక్క ఆజ్ఞలను
గైకొను వారి ఆశీర్వాదకరమైన మరియు సంతోష-
మైన స్థితిని మీరు తలంచవలెనని నేను కోరు-
చున్నాను. ఏలయనగా ఇదిగో, వారు ఐహికమైన
మరియు ఆత్మ సంబంధమైన రెండింటి యందు
అన్ని వస్తువులలో ఆశీర్వదింపబడి యున్నారు.
మరియు వారు అంతము వరకు విశ్వాసముతో
స్థిరముగా ఉండిన యెడల వారు పరలోకము-
లోనికి చేర్చుకొనబడుదురు, దానిని బట్టి వారు
దేవునితో ఎన్నడును అంతముకాని సంతోషము
యొక్క స్థితిలో నివసించెదరు. ఓ, జ్ఞాపకముంచు-
కొనుడి. ఈ వాక్యములు సత్యమని జ్ఞాపక-
ముంచుకొనుడి. ఏలయనగా ప్రభువైన దేవుడు
దానిని పలికియున్నాడు.

## అధ్యాయము 3

*రాజైన బెంజిమెన్ తన ప్రసంగమును కొనసాగించును—సర్వశక్తిమంతుడైన ప్రభువు ఒక మట్టి గుడారములో మనుష్యుల మధ్య పరిచర్య జరిగించును—లోకము యొక్క పాపముల కొరకు ఆయన ప్రాయశ్చిత్తఃము చేయగా ప్రతి రంధ్రము నుండి రక్తము వచ్చును — ఆయన ఏకైక నామము ద్వారానే రక్షణ వచ్చును—మనుష్యులు ప్రకృతి సంబంధమైన మనుష్యుని విసర్జించి ప్రాయశ్చిత్తఃము ద్వారా పరిశుద్ధులు కావచ్చును—దుర్మార్గుల యొక్క వేదన ఒక అగ్ని మరియు గంధకముల గుండము వలే ఉండును. సుమారు క్రీ. పూ. 124. సం.*

మరియు తిరిగి నా సహోదరులారా, నేను మీ
ధ్యానమును కోరుదును. ఏలయనగా నేను మీతో
చెప్పవలసినది ఇంకా కొంత వున్నది. ఏలయనగా
ఇదిగో రాబోవుచున్న దానిని గూర్చి మీతో
చెప్పుటకు నేను విషయములను కలిగియున్నాను.
2 మరియు నేను మీతో చెప్పే విషయములు
దేవుని నుండి ఒక దేవదూత ద్వారా నాకు
తెలియజేయబడినవి. మరియు అతడు నాతో

చెప్పెను: మేలుకొనుము; మరియు నేను మేలు-
కొంటిని. మరియు ఇదిగో అతడు నా యెదుట
నిలిచెను.
3 మరియు అతడు, నాతో చెప్పెను: మేలు-
కొనుము, మరియు నేను నీతో చెప్పే మాటలను
వినుము. ఏలయనగా ఇదిగో నీకు గొప్ప
సంతోషము యొక్క ఆనందకరమైన వర్తమానము
తెలియజేయుటకు నేను వచ్చితిని.
4 ఏలయనగా ప్రభువు నీ ప్రార్థనలను విని-
యున్నాడు. మరియు నీ నీతిని బట్టి తీర్పుతీర్చి
యున్నాడు. మరియు నీవు ఆనందించునట్లు,
నీకు ప్రకటించుటకు మరియు నీవు, నీ జనులకు
ప్రకటించునట్లు వారు కూడ సంతోషముతో
నిండునట్లును నన్ను పంపియున్నాడు.
5 ఏలయనగా ఇదిగో సమయము వచ్చును
మరియు అది ఎంతో దూరము లేదు, శక్తితో
పరిపాలనచేయువాడు, సమస్త అనంతము నుండి
సమస్త అనంతము వరకు ఉండి, మరియు ఉన్న ఆ
సర్వశక్తిమంతుడైన ప్రభువు పరలోకము నుండి
నరుల యొక్క సంతానము మధ్యకు దిగివచ్చును.
మరియు ఒక మట్టి గుడారములో నివసించును.
మరియు గొప్ప అద్భుతములను చేయుచూ
మనుష్యుల మధ్య ముందుకు వెళ్ళును. అవేవనగా,
రోగులను స్వస్థపరచుట, మృతులను లేపుట,
కుంటివారు నడుచునట్లు, గ్రుడ్డివారు తమ చూపును
పొందునట్లు మరియు చెవిటివారు వినునట్లు
చేయుట మరియు అన్నివిధములైన వ్యాధులను
బాగుచేయును.
6 మరియు ఆయన, నరుల యొక్క సంతానము
యొక్క హృదయములలో నివసించే దయ్యము-
లను లేక దురాత్మలను వెడలగొట్టును.
7 మరియు ఇదిగో అది మరణమునకు తప్ప,
మనుష్యుడు సహించగలిగిన దాని కంటే
అధికముగా కూడ, ఆయన శోధనలను మరియు
శరీరము యొక్క బాధను, ఆకలి, దాహము
మరియు అలసటను సహించును. ఏలయనగా
ఇదిగో ప్రతి రంధ్రము నుండి రక్తము వచ్చును.
ఆయన జనుల యొక్క దుర్మార్గము మరియు
అసహ్యముల కొరకు అతని వేదన అంత
గొప్పగా ఉండును.
8 మరియు అతడు యేసు క్రీస్తని దేవుని యొక్క
కుమారుడని పరలోకము మరియు భూమి
యొక్క తండ్రి యని, ఆది నుండి అన్ని వస్తువుల
యొక్క సృష్టికర్త యని పిలువబడును. మరియు
అతని తల్లి మరియ అని పిలువబడును.
9 మరియు ఇదిగో ఆయన నామమందు
విశ్వాసముంచుట ద్వారా కూడ నరుల యొక్క
సంతానమునకు రక్షణ రావలెనని ఆయన తన
స్వంత జనుల యొద్దకు వచ్చును. మరియు దీని
యంతటి తరువాత కూడ, వారు అతనిని ఒక
మనుష్యునిగా భావించుదురు. మరియు అతడు
ఒక దయ్యమును కలిగియున్నాడని చెప్పెదరు;
మరియు అతనిని కొరడాతో కొట్టుదురు మరియు
అతనిని సిలువ వేయుదురు.
10 మరియు ఆయన, మూడవ దినమున
మృతులలో నుండి లేచును. మరియు ఇదిగో
ఆయన లోకమును తీర్పు తీర్చుటకు నిలచును.
మరియు ఇదిగో నరుల యొక్క సంతానము పైన
ఒక పరిశుద్ధ తీర్పు వచ్చునట్లు ఈ కార్యము-
లన్నియు చేయబడెను.
11 ఏలయనగా ఇదిగో మరియు ఆదాము యొక్క
అతిక్రమము ద్వారా పతనమైన వారిని గూర్చి
దేవుని చిత్తమును తెలియకనే మరణించియున్న
లేక అజ్ఞానము వలన పాపము చేసి యున్న వారి
యొక్క పాపముల కొరకు కూడా ఆయన రక్తము
ప్రాయశ్చిత్తఃము చేయును.
12 కానీ ఆపద, అతడు దేవునికి వ్యతిరేకముగా
తిరుగుబాటు చేయుచున్నాడని ఎరుగు వానికి
ఆపద. ఏలయనగా పశ్చాత్తాపము మరియు
ప్రభువైన యేసు క్రీస్తు పైన విశ్వాసము ద్వారానే
తప్ప రక్షణ ఎవనికినీ రాదు.
13 మరియు క్రీస్తు వచ్చునని దాని ద్వారా ఎవరు
విశ్వసించుదురో వారు వారి పాపముల యొక్క
క్షమాపణ పొందునట్లు మరియు ఆయన వారి మధ్య
అప్పటికే వచ్చియున్నట్టు కూడ అత్యధికమైన
గొప్ప సంతోషముతో ఆనందించునట్లు ఈ
విషయములు ప్రతి వంశము, జనము, మరియు
భాషలకు ప్రకటించునట్లు ప్రభువైన దేవుడు నరుల
యొక్క సంతానమందరి మధ్యకు తన పరిశుద్ధ
ప్రవక్తలను పంపియున్నాడు.
14 అయినప్పటికినీ ప్రభువైన దేవుడు తన
జనులు ఒక మెడబిరుసు జనులైయున్నారని

చూచెను; మరియు ఆయన వారికి ఒక ధర్మ-శాస్త్రమును, మోషే ధర్మశాస్త్రమును కూడ నియమించెను.
15 మరియు ఆయన, వారికి తన రాకడను గూర్చి అనేక సూచకక్రియలు మరియు అద్భుతములు మరియు సూచనలు మరియు ఛాయలు చూపించెను. మరియు పరిశుద్ధ ప్రవక్తలు కూడ వారికి ఆయన రాకడను గూర్చి చెప్పిరి. మరియు అయినప్పటికినీ వారు తమ హృదయములను కఠినపరచుకొనిరి మరియు ఆయన రక్తము యొక్క ప్రాయశ్చిత్తఃము ద్వారానే తప్ప మోషే ధర్మ-శాస్త్రము ఏ ప్రయోజనమును చేయదని గ్రహించ-లేక పోయిరి.
16 మరియు చిన్న పిల్లలు పాపము చేయుట సాధ్యమైన యెడల, వారు కూడ రక్షింపబడలేరు; కానీ వారు ఆశీర్వదింపబడిన వారని నేను మీతో చెప్పుచున్నాను. ఏలయనగా ఇదిగో ఆదామును బట్టి లేక స్వాభావమును బట్టి వారు పతనము చెందుదురు. అయినప్పటికి కూడ క్రీస్తు యొక్క రక్తము వారి పాపముల కొరకు ప్రాయశ్చిత్తఃము చేయును.
17 మరియు అంతేకాకుండా నేను మీతో చెప్పు-చున్నాను, కేవలము సర్వశక్తిమంతుడైన ప్రభువైన క్రీస్తు యొక్క నామము నందు మరియు ద్వారానే తప్ప, నరుల యొక్క సంతానమునకు దాని ద్వారా రక్షణ వచ్చును; మరి ఏ ఇతర నామము లేక ఏ ఇతర మార్గము లేక సాధనము ఉండదు.
18 ఏలయనగా ఇదిగో ఆయన తీర్పుతీర్చును మరియు ఆయన తీర్పు న్యాయమైనది. మరియు తన శైశవమందు మరణించు శిశువు నశించదు. కానీ వారు తమను తాము తగ్గించుకొని మరియు చిన్న పిల్లల వలే మారి మరియు ప్రభువు సర్వశక్తి-మంతుడైన క్రీస్తు యొక్క ప్రాయశ్చిత్తః రక్తము నందు మరియు ద్వారానే రక్షణ ఉండెనని మరియు ఉన్నదని మరియు రావలెనని విశ్వసించితేనే తప్ప మనుష్యులు తమ స్వంత ఆత్మలకు శిక్షను పానము చేయుదురు.
19 ఏలయనగా పరిశుద్ధాత్మ యొక్క ప్రేరేపణలకు లోబడి మరియు ప్రకృతి సంబంధియైన మనుష్యుని విసర్జించి మరియు ప్రభువైన క్రీస్తు యొక్క ప్రాయశ్చిత్తఃము ద్వారా ఒక పరిశుద్ధుడై మరియు విధేయుడు, సాత్వికుడు, వినయము, సహనము కలిగి ప్రేమతో నిండి ఒక పిల్లవాడు తన తండ్రికి లోబడునట్లు కూడ అతనిపై చేయుటకు తగినవని ప్రభువు చూచు విషయములన్నిటికి లోబడుటకు ఇష్టపడు ఒక పిల్లవాని వలే అయితేనే తప్ప ప్రకృతి సంబంధియైన మనుష్యుడు దేవునికి ఒక శత్రువై-యున్నాడు. మరియు ఆదాము యొక్క పతనము నుండి ఉండియున్నాడు మరియు ఎప్పటికి నిరంతరముండును.
20 మరియు ఇంకను రక్షకుని యొక్క జ్ఞానము ప్రతి జనము, వంశము, భాష మరియు ప్రజలందరి మధ్య వ్యాపించు సమయము వచ్చునని నేను మీతో చెప్పుచున్నాను.
21 మరియు ఇదిగో చిన్న పిల్లలు, కేవలము పశ్చాత్తాపము మరియు సర్వశక్తిమంతుడైన ప్రభువైన దేవుని యొక్క నామముపై విశ్వాసము ద్వారానే తప్ప, సమయము వచ్చినప్పుడు దేవుని యెదుట నిర్దోషులుగా ఎవరును కనుగొనబడరు.
22 మరియు ప్రభువైన నీ దేవుడు నీకు ఆజ్ఞాపించిన వాక్యములు; నీవు నీ జనులకు బోధించి యున్నప్పుడు ఈ సమయమున కూడ అప్పుడు కూడ నేను నీకు ఆజ్ఞాపించిన మాటల ప్రకారము మాత్రమే తప్ప, వారు దేవుని దృష్టి యందు ఏ మాత్రము నిర్దోషులు కారు.
23 మరియు ఇప్పుడు ప్రభువైన దేవుడు నాకు ఆజ్ఞాపించిన మాటలను నేను పలికియున్నాను.
24 మరియు ప్రభువు ఇట్లు చెప్పుచున్నాడు: అవి ఈ జనులకు వ్యతిరేకముగా తీర్పు దినమున ఒక స్పష్టమైన సాక్షముగా నిలుచును. వాటిని బట్టి అవి మంచివే కాని లేక అవి చెడ్డవే కాని ప్రతి మనుష్యుడు తన క్రియల చొప్పున వారు తీర్పు-తీర్చబడుదురు.
25 మరియు అవి చెడ్డవైన యెడల, అక్కడ నుండి వారు తిరిగి రాలేని ఒక దౌర్భాగ్యము మరియు అంతము లేని వేదన యొక్క స్థితి లోనికి ప్రభువు యొక్క సన్నిధి నుండి వారిని కృంగి పోవునట్లు చేయు వారి స్వంత దోషము మరియు అసహ్యముల యొక్క ఒక భయంకరమైన దర్శనమునకు వారు అప్పగించబడుదురు. అందు-వలన వారి స్వంత ఆత్మల కొరకు వారు శిక్షను పానము చేసిరి.
26 కాబట్టి వారు దేవుని యొక్క ఉగ్రతాపాత్ర-లోనిది త్రాగియున్నారు, ఆదాము నిషేధింపబడిన

ఫలమును భుజించుట ద్వారా పతనమగుటను
తిరస్కరించనట్లే వారికి న్యాయము ఏ మాత్రము
తిరస్కరించబడదు. కాబట్టి కనికరము మరియిక
నిరంతరము ఎన్నటికినీ వారిపై అర్హత కలిగి
యుండదు.
27 మరియు వారి వేదన, అగ్ని మరియు
గంధకముల ఒక గుండము వలే ఉన్నది. దాని
జ్వాలలు ఆర్పబడలేవు. మరియు దాని పొగ
నిరంతరము మరియు ఎప్పటికీ పైకి ఎగుచు-
చుండును. ప్రభువు ఆ విధముగా నన్ను
ఆజ్ఞాపించెను. ఆమేన్.

## అధ్యాయము 4

*రాజైన బెంజిమెన్ తన ప్రసంగము కొనసాగించును—ప్రాయశ్చిత్తఃమును బట్టి రక్షణ వచ్చును—రక్షింపబడుటకు దేవుని యందు విశ్వాసముంచుడి—విశ్వాసనీయత ద్వారా మీ పాపముల యొక్క క్షమాపణను నిలబెట్టుకొనుడి—మీకున్న దానిలో నుండి పేదలకు పంచుడి—అన్ని క్రియలను జ్ఞానము మరియు క్రమము నందు చేయుడి. సుమారు క్రీ. పూ. 124. సం.*

మరియు ఇప్పుడు ఇది జరిగెను, రాజైన బెంజిమెన్,
ప్రభువు యొక్క దేవదూత ద్వారా అతనికి
అప్పగించబడిన మాటలను చెప్పుట చాలించి-
నప్పుడు అతడు తన కన్నులను చుట్టూ
సమూహము పైన వేసెను. మరియు ఇదిగో ప్రభువు
యొక్క భయము వారి పైన వచ్చినందున వారు
భూమికి పడియుండుట చూచెను.
2 మరియు వారు తమను తమ స్వంత శారీరక
స్థితిలో భూమి యొక్క ధూళి కంటే తక్కువగా
పరిగణించుకొనిరి. మరియు వారందరు ఏక
స్వరముతో ఇట్లు చెప్పుచూ కేకవేసిరి: ఓ,
కనికరము చూపించుము మరియు మేము మా
పాపముల యొక్క క్షమాపణను పొందునట్లు
మరియు మా హృదయములు శుద్ధియగునట్లు క్రీస్తు
యొక్క ప్రాయశ్చిత్తః రక్తము ఉపయోగించుము.
ఏలయనగా పరలోకమును మరియు భూమిని
మరియు అన్ని వస్తువులను సృష్టించిన, మనుష్య
సంతానము మధ్యకు వచ్చే ఆ దేవుని యొక్క
కుమారుడైన యేసు క్రీస్తు నందు మేము
విశ్వసించుచున్నాము.
3 మరియు ఇది జరిగెను, వారు ఈ మాటలు
పలికిన తరువాత ప్రభువు యొక్క ఆత్మ వారిపైకి
వచ్చెను, మరియు రాజైన బెంజిమెన్ వారితో
పలికిన మాటల ప్రకారము రాబోవు యేసు
క్రీస్తు నందు వారు కలిగియున్న, అత్యధిక
విశ్వాసమును బట్టి వారి పాపముల యొక్క
క్షమాపణను పొందియుండి మరియు మనస్సాక్షి
యొక్క సమాధానమును కలిగి మరియు వారు
సంతోషముతో నిండి యుండిరి.
4 మరియు రాజైన బెంజిమెన్ తిరిగి తన నోరు
తెరచి మరియు వారితో మాట్లాడుట మొదలుపెట్టి
చెప్పెను: నా స్నేహితులారా మరియు నా
సహోదరులారా మరియు నా వంశస్థులారా మరియు
నా జనులారా నేను మీతో చెప్పే నా మాటల
యొక్క శేష భాగమును మీరు విని మరియు
గ్రహించునట్లు నేను తిరిగి మీ ధ్యానమును
కోరుదును.
5 ఏలయనగా ఇదిగో దేవుని యొక్క మంచి-
తనమును గూర్చిన జ్ఞానము ఈ సమయమున
మీ శూన్యతను మరియు మీ పనికి రాని మరియు
పతనమైన స్థితి యొక్క భావమునకు మిమ్మలను
మేలుకొలిపిన యెడల—
6 నేను మీతో చెప్పుచున్నాను, దానిని బట్టి
ప్రభువు నందు తన నమ్మకము ఉంచు వానికి
రక్షణ వచ్చునట్లు మరియు ఆయన ఆజ్ఞలను
గైకొనుటలో శ్రద్ధగా ఉండునట్లు మరియు తన
జీవము అనగా అశాశ్వతమైన శరీరము యొక్క
జీవము యొక్క అంతము వరకు కూడ విశ్వాసము
నందు కొనసాగిన యెడల, మీరు దేవుని మంచి-
తనము మరియు ఆయన సాటిలేని శక్తి మరియు
ఆయన వివేకము మరియు ఆయన సహనము
మరియు నరుల యొక్క సంతానము యెడల,
ఆయన దీర్ఘశాంతము మరియు ఇంకను లోకము
యొక్క పునాది నుండి సిద్ధము చేయబడిన
ప్రాయశ్చిత్తఃము యొక్క జ్ఞానమునకు వచ్చిన
యెడల—
7 ఆదాము యొక్క పతనము నుండి ఉండిన లేక
ఉన్న లేక లోకము యొక్క అంతము వరకు కూడి-
యుండు సమస్త మనుష్యజాతి కొరకు లోకము

యొక్క పునాది నుండి సిద్ధము చేయబడిన ఆ ప్రాయశ్చిత్తఃము ద్వారా రక్షణ పొందు మనుష్యుడు ఇతడే అని నేను చెప్పుచున్నాను.

8 మరియు రక్షణ వచ్చు సాధనము ఇదే; మరియు ఈ చెప్పబడినది తప్ప మరి ఇతరమైన రక్షణ ఏదియు లేదు. లేక నేను మీకు చెప్పియున్న ఆ షరతులు తప్ప మనుష్యులు రక్షణ పొందగలుగు షరతులు ఏవియు లేవు.

9 దేవుని యందు విశ్వాసించుడి. ఆయన ఉన్నాడని మరియు ఆయన పరలోకమందు మరియు భూమి యందు రెండింటి సమస్త వస్తువులను సృష్టించియున్నాడని విశ్వసించుడి. ఆయన పరలోకమందు మరియు భూమి యందు రెండింటి సమస్త జ్ఞానము మరియు సమస్త అధికారము కలిగియున్నాడని విశ్వసించుడి. ప్రభువు గ్రహించగలిగినట్లు సమస్త విషయములను మనుష్యుడు గ్రహించలేడని విశ్వసించుడి.

10 మరియు తిరిగి మీ పాపముల నిమిత్తము మీరు పశ్చాత్తాప్పము పొంది మరియు వాటిని విడచిపెట్టి మరియు దేవుని యెదుట మిమ్మును తగ్గించుకొనవలెనని విశ్వసించుడి. మరియు ఆయన మిమ్మును క్షమించవలెనని హృదయము యొక్క యథార్థతతో అడుగుడి మరియు ఇప్పుడే మీరు ఈ విషయములన్నిటినీ విశ్వసించిన యెడల మీరు వాటిని చేయునట్లు చూచుకొనుడి.

11 మరియు నేను ముందు చెప్పినట్లే తిరిగి నేను మీతో చెప్పుచున్నాను, దేవుని మహిమ యొక్క జ్ఞానమునకు మీరు వచ్చియున్నారు కావున లేక మీ ఆత్మలలో అట్టి అధికమైన గొప్ప ఆనందమును కలుగజేయు, ఆయన మంచితనమును మీరు ఎరిగి మరియు ఆయన ప్రేమను రుచిచూచి మరియు మీ పాపముల యొక్క క్షమాపణను పొందియున్న యెడల అట్లు కూడ జ్ఞాపకముంచుకొనవలెనని అయోగ్యులైన జీవులారా మీరు దేవుని గొప్పతనమును మరియు మీ స్వంత శూన్యతను మరియు మీ యెడల, ఆయన మంచితనము మరియు దీర్ఘశాంతమును మరియు ఎల్లప్పుడు జ్ఞాపకమందు ఉంచుకొనవలెనని మరియు తగ్గింపు యొక్క లోతులలోనికి కూడ మిమ్మును తగ్గించుకొనవలెనని ప్రతి దినము ప్రభువునకు ప్రార్థన చేయుచూ, దేవదూత యొక్క నోటిద్వారా చెప్పబడిన రాబోవుచున్న దాని యొక్క విశ్వాసమందు స్థిరముగా నిలబడ వలెనని నేను కోరుచున్నాను.

12 మరియు ఇదిగో మీరు దీనిని చేసిన యెడల, మీరు ఎల్లప్పుడు ఆనందించెదరు మరియు దేవుని యొక్క ప్రేమతో నింపబడుదురు మరియు ఎల్లప్పుడు మీ పాపముల యొక్క క్షమాపణను నిలుపుకొందురు. మరియు మిమ్మును సృష్టించిన ఆయన మహిమ యొక్క జ్ఞానమందు లేక న్యాయమైన మరియు సత్యమైనదాని యొక్క జ్ఞానమందు మీరు ఎదుగుదురని నేను మీతో చెప్పుచున్నాను.

13 మరియు మీరు ఒకరి నొకరు గాయపరచుటకు కాక, సమాధానముతో నివసించుటకేగాని మరియు ప్రతి మనుష్యునికి అతనికి తగిన దానిని బట్టి చెల్లించుటకు మనస్సును కలిగియుందురు.

14 మరియు మీ పిల్లలు వారు ఆకలితో లేక దిగంబరముగా ఉండుటను మీరు అనుమతించరు లేక వారు దేవుని ధర్మశాస్త్రములను అతిక్రమించి మరియు ఒకనితో నొకడు పోట్లాడుట మరియు కలహించుట మరియు పాపము యొక్క యజమాని లేక, సమస్త నీతికి శత్రువైయుండిన వానిని గూర్చి మన పితరుల చేత చెప్పబడిన, దురాత్మ అయున్న ఆ అపవాదిని సేవించునట్లు మీరు అనుమతించరు.

15 కానీ మీరు వారికి సత్యము మరియు శాంతము యొక్క మార్గములందు నడచుటకు బోధించెదరు మరియు మీరు వారికి ఒకరికొకరు పరిచర్య చేసుకొనునట్లు ఒకరినొకరు ప్రేమించు కొనునట్లు బోధించెదరు.

16 మరియు ఇంకను మీరు మీ సహాయము యొక్క అవసరమున్న వారికి మీరే సహాయము చేయుదురు. అవసరములో ఉన్న వానికి మీ వస్తువులలో నుండి మీరు ఇచ్చెదరు. మరియు బిచ్చగాడు తన విజ్ఞాపనను మీకు వ్యర్థముగా పెట్టుట మీరు అనుమతించరు మరియు నశించి పోవుటకు అతనిని బయటకు పంపరు.

17 బహుశ నీవు చెప్పవచ్చును: ఆ మనుష్యుడు తన దౌర్భాగ్యమును తనపై తెచ్చుకొనెను. కాబట్టి నేను నా చేతిని ఆపెదను మరియు అతడు బాధపడకుండ ఉండుట కొరకు అతనికి నా ఆహారము నుండి ఇయ్యను లేక నా వస్తువుల నుండి అతనికి పంచను. ఏలయనగా అతని శిక్షలు న్యాయమైనవి—

18 కానీ నేను మీతో చెప్పుచున్నాను. ఓ మనుష్యుడా దీనిని చేయు వాడెవడైనను అతడు పశ్చాత్తాపము పొందవలసిన గొప్ప అవసరము కలిగియున్నాడు. మరియు తాను చేసిన దానిని బట్టి అతడు పశ్చాత్తాపము పొందితేనే తప్ప అతడు శాశ్వతముగా నశించును మరియు దేవుని రాజ్యమందు ఎట్టి శ్రద్ధను కలిగియుండడు.

19 ఏలయనగా ఇదిగో మనమందరము బిచ్చగాళ్లము కామా? మనము కలిగియున్న ఆ సమస్త వస్తువుల కొరకు ఆహారము మరియు వస్త్రము రెండింటికొరకు మరియు బంగారము కొరకు మరియు వెండి కొరకు మరియు మనము కలిగియున్న ప్రతి విధమైన సమస్త ధనము కొరకు ఒకే వ్యక్తి ఆ దేవుని మీదనే కూడ మనమందరమూ ఆధారపడిలేమా?

20 మరియు ఇదిగో ఈ సమయమున కూడ మీరు ఆయన నామమున ప్రార్థించుచూ మరియు మీ పాపముల యొక్క క్షమాపణ కొరకు యాచించుకొనుచున్నారు. మరియు మీరు వ్యర్థముగా యాచించునట్లు ఆయన అనుమతించియున్నాడా? లేదు. ఆయన మీ పైన తన ఆత్మను కుమ్మరించియున్నాడు. మరియు మీ హృదయములు సంతోషముతో నింపబడునట్లు చేసియున్నాడు. మరియు పలుకుటకు మాటలు కనుగొనలేకుండునట్లు మీ నోళ్ళు మూయబడునట్లు చేసియున్నాడు. మీ సంతోషము అధికముగా అంత గొప్పదాయెను.

21 మరియు ఇప్పుడు మిమ్ములను సృష్టించి మీ జీవితములు మరియు మీరు కలిగియున్న మరియు అయ్యున్న సమస్తము కొరకు మీరు ఆధారపడియున్న ఆ దేవుడు మీరు విశ్వాసమందు సరియైన దానిని పొందుదురని నమ్ముచూ, దేనిని మీరు అడిగినను మీకు దయచేసిన యెడల, ఓ అప్పుడు మీకు కలిగిన ఈ వస్తువులను ఒకరితోనొకరు ఎంతగా పంచుకొనవలెను.

22 మరియు అతడు నశించకుండునట్లు మీ వస్తువుల కొరకు మీకు తన విజ్ఞాపన పెట్టు మనుష్యునికి మీరు తీర్పుతీర్చి మరియు దోషారోపణ చేసిన యెడల మీకు కాక, కానీ మీ జీవితము కూడ చెందు ఆ దేవునికే చెందిన మీ వస్తువులను ఇవ్వక ఆపినందుకు మీ శిక్షావిధి మరి ఎంత ఎక్కువ న్యాయమైనదిగా ఉండును. మరియు ఇంకను మీరు ఎట్టి విజ్ఞాపనను చేయరు లేక మీరు చేసియున్న కార్యమును బట్టి పశ్చాత్తాపము పొందరు.

23 ఆ మనుష్యునికి ఆపద. ఏలయనగా అతని వస్తువులు అతనితో పాటు నశించునని నేను మీతో చెప్పుచున్నాను. మరియు ఇప్పుడు ఈ లోకము యొక్క వస్తువులకు సంబంధించి ధనవంతులైన వారికి నేను ఈ వాక్యములు చెప్పుచున్నాను.

24 మరియు తిరిగి నేను పేదవారితో చెప్పుచున్నాను. మీరు కలిగియున్నవారు కారు మరియు అయినప్పటికిని దిన దినము మీరు జీవించియుండనట్లు తగినంత కలిగియున్నారు. మీరు కలిగియుండ లేదు. కావున బిచ్చగానికి లేదను మీఅందరికి నేను చెప్పుచున్నాను. నేను కలిగి యుండ లేదు. కాబట్టి నేను ఇచ్చుట లేదు. కానీ నేను కలిగియున్న యెడల, నేను ఇచ్చెదనని మీ హృదయములలో మీరు అనవలెనని నేను కోరుచున్నాను.

25 మరియు ఇప్పుడు మీరు దీనిని మీ హృదయములలో అనిన యెడల, మీరు నిర్దోషులై యుందురు లేని యెడల, మీరు శిక్షావిధికి లోనై యున్నారు: మరియు మీ శిక్షావిధి న్యాయమైనది. ఏలయనగా మీరు మీకు లేని దానిని కూడ ఆశించియున్నారు.

26 మరియు ఇప్పుడు నేను మీతో చెప్పియున్న ఈ వాక్యముల నిమిత్తము—అనగా మీరు దేవుని యెదుట నిర్దోషులుగా నడచునట్లు దినము నుండి దినము మీ పాపముల యొక్క క్షమాపణను నిలుపుకొనుటకు—ప్రతి మనుష్యుడు అతడు కలిగియున్న దానిని బట్టి పేదలకు మీ వస్తువుల నుండి పంచవలెనని అనగా ఆకలిగొన్న వానికి ఆహారము తినిపించుట, దిగంబరికి వస్త్రము, రోగులను దర్శించుట మరియు వారి ఉపశమునము కొరకు ఆత్మీయముగాను మరియు ఐహిక సంబంధముగానూ వారి కోరికలను బట్టి పరిచర్య చేయుట చేయవలెనని నేను కోరుచున్నాను.

27 మరియు ఈ క్రియలన్నియు జ్ఞానము మరియు క్రమమందు చేయబడునట్లు చూడుము. ఏలయనగా ఒక మనుష్యుడు తన శక్తికి మించి ఎక్కువ వేగముగా పరుగెత్తుట అవసరము కాదు. మరియు తిరిగి దాని ద్వారా అతడు బహుమానము గెలుచుకొనునట్లు అతడు శ్రద్ధగా ఉండుట

అవసరము. కాబట్టి సమస్త క్రియలు క్రమమందు చేయబడవలెను.

28 మరియు మీ మధ్య ఎవడైనను తన పొరుగు వాని నుండి అప్పు తీసుకొనిన యెడల, అతడు అప్పుగా తీసుకొనిన ఆ వస్తువును అతడు ఒప్పుకొనిన ప్రకారము తిరిగి ఇచ్చి వేయవలెనని మీరు జ్ఞాపకముంచుకొనవలెనని నేను కోరుచున్నాను. లేని యెడల మీరు పాపము చేయుదురు. మరియు బహుశ నీ పొరుగు వాడు కూడ పాపము చేయునట్లు నీవు చేయుదువు.

29 మరియు చివరిగా నేను మీరు పాపము చేయు క్రియలన్నిటినీ మీకు చెప్పలేను. ఏలయనగా అనేక మార్గములు మరియు సాధనములు ఉన్నవి. నేను వాటిని లెక్కించ లేనంత ఎక్కువగా కూడ.

30 కానీ ఇంత మట్టుకు నేను మీతో చెప్పగలను మీరు మిమ్ములను మరియు మీ తలంపులను మరియు మీ మాటలను మరియు మీ క్రియలను కాచుకొనక మరియు దేవుని ఆజ్ఞలను పాటించి మరియు మన ప్రభువు యొక్క రాకడను గూర్చి మీరు వినియున్న ఆ యొక్క విశ్వాసమందు మీ జీవితముల యొక్క అంతము వరకు కూడ కొనసాగని యెడల మీరు నశించెదరురు. మరియు ఇప్పుడు ఓ మనుష్యుడా జ్ఞాపక ముంచుకొనుము మరియు నశించకుము.

## అధ్యాయము 5

*పరిశుద్ధులు విశ్వాసము ద్వారా క్రీస్తు యొక్క కుమారులు మరియు కుమార్తెలగుదురు—అప్పుడు వారు క్రీస్తు యొక్క నామముతో పిలువబడుదురు—సత్కార్యముల యందు నిలకడగ మరియు కదలక ఉండవలెనని రాజైన బెంజిమెన్ వారిని హెచ్చరించును. సుమారు క్రీ. పూ. 124. సం.*

మరియు ఇప్పుడు ఇది జరిగెను, రాజైన బెంజిమెన్ తన జనులతో ఆ విధముగా పలికి యున్నప్పుడు, అతడు వారితో చెప్పియున్న ఆ మాటలను వారు విశ్వసించిరని తన జనుల నుండి తెలుసుకొనగోరినవాడై అతడు వారి మధ్యకు పంపించెను.

2 మరియు వారందరు ఇట్లనుచూ ఏక స్వరముతో కేక వేసి చెప్పిరి: అవును నీవు మాతో చెప్పిన మాటలన్నిటినీ మేము నమ్ముచున్నాము. మరియు ఇంకను ప్రభువు సర్వశక్తిమంతుని యొక్క ఆత్మను బట్టి మేము వాటి యధార్థతను మరియు సత్యమును ఎరుగుదుము. ఆ ఆత్మ మేము చెడు చేయుటకు ఇక ఏ మాత్రము కోరిక లేక కానీ నిరంతరము మంచి చేయుటకు కోరిక కలిగి యుండునట్లు మా యందు లేక మా హృదయములందు ఒక గొప్ప మార్పు కలుగజేసెను.

3 మరియు మాకు మేము దేవుని యొక్క అపరిమితమైన మంచితనము మరియు ఆయన ఆత్మ యొక్క ప్రత్యక్షతల ద్వారా కూడ రాబోవు దానిని గూర్చిన గొప్ప అభిప్రాయములు కలిగి యున్నాము. మరియు అవసరమైన యెడల మేము అన్ని విషయములను గూర్చి ప్రవచించగలము.

4 మరియు మా రాజు మాతో చెప్పిన ఆవాక్యములపై మేము కలిగియుండిన విశ్వాసమే మమ్ములను ఈ గొప్ప జ్ఞానమునకు తెచ్చియున్నది. దానిని బట్టి మేము అధికమైన గొప్ప ఆనందముతో సంతోషించుచున్నాము.

5 మరియు మేము ఆయన చిత్తమును చేయుటకు మరియు దేవదూత ద్వారా చెప్పబడి యున్నట్లు ఎన్నటికినీ అంతముకాని వేదనను మాపై మేము తెచ్చుకొనకుండునట్లు దేవుని ఉగ్రత యొక్క పాత్రలో నుండి మేము త్రాగకుండునట్లు మేము ఆయన చిత్తమును చేయుటకు మరియు ఆయన మాకు ఆజ్ఞాపించిన ఆయన ఆజ్ఞలను అన్ని విషయములలో మా శేష దినములన్నియు లోబడుటకు మా దేవుని యొక్క నిబంధనలోనికి ప్రవేశించుటకు మేము ఆశించుచున్నాము.

6 మరియు ఇప్పుడు రాజైన బెంజిమెన్ వారి నుండి కోరిన మాటలు ఇవే. మరియు అందునుబట్టి, అతడు వారితో చెప్పెను: నేను కోరిన మాటలను మీరు పలికియున్నారు. మరియు మీరు చేసిన నిబంధన ఒక పరిశుద్ధమైన నిబంధనయైయున్నది.

7 మరియు ఇప్పుడు మీరు చేసిన నిబంధన కారణముగా, మీరు క్రీస్తు యొక్క సంతానమని ఆయన కుమారులని మరియు ఆయన, కుమార్తెలని పిలువబడుదురు. ఏలయనగా ఇదిగో ఈ దినమున ఆయన మిమ్ములను ఆత్మీయముగా కనియున్నాడు. ఏలయనగా ఆయన నామమందలి విశ్వాసము ద్వారా మీహృదయములు మారినవని

మీరు చెప్పుచున్నారు. కాబట్టి మీరు ఆయన ద్వారా జన్మించియున్నారు మరియు ఆయన, కుమారులు మరియు ఆయన, కుమార్తెలైయున్నారు.

8 మరియు ఈ నామము క్రింద మీరు స్వతంత్రులుగా చేయబడియున్నారు. మరియు మీరు దాని ద్వారా స్వతంత్రులుగ చేయబడగలుగుటకు మరే ఇతర నామము లేదు. దాని ద్వారా రక్షణ వచ్చుటకు ఇవ్వబడిన మరే ఇతర నామము లేదు. కాబట్టి మీ జీవితముల యొక్క అంతము వరకు, మీరు విధేయులై యుందురని దేవునితో నిబంధనలోనికి ప్రవేశించిన మీరందరు క్రీస్తు యొక్క నామమును మీపైన మీరు తీసుకొనవలెనని నేను కోరుచున్నాను.

9 మరియు ఇది జరుగును, దీనిని చేయువాడు దేవుని కుడిపార్శ్వమున కనబడును. ఏలయనగా అతడు తాను పిలువబడియున్న నామమును ఎరుగును. ఏలయనగా అతడు క్రీస్తు యొక్క నామము చేత పిలువబడును.

10 మరియు ఇప్పుడు ఇది జరుగును, క్రీస్తు నామమును తనపై తీసుకొనని వాడు వేరొక నామమున పిలువబడవలెను. కాబట్టి అతడు తనను దేవుని ఎడమ పార్శ్వమున కనుగొనును.

11 మరియు అది అతిక్రమము ద్వారానే తప్ప ఎన్నడును తుడిచి వేయబడని దానిని నేను మీకు ఇవ్వవలసియున్నదని, నేను చెప్పిన నామము ఇదేనని మీరు జ్ఞాపకము ఉంచుకొనవలెనని కూడ నేను కోరుచున్నాను. కాబట్టి ఆ నామము మీ హృదయములలో నుండి తుడిచివేయబడ కుండునట్లు మీరు అతిక్రమము చేయకుండా జాగ్రత్తపడుడి.

12 మీ హృదయములలో ఎల్లప్పుడు వ్రాయబడిన ఆ నామమును నిలుపుకొనుటకు మీరు జ్ఞాపకముంచుకొనవలెనని నేను కోరుచున్నాను, మీరు దేవుని ఎడమ పార్శ్వమున కనుగొనబడకూడదని; కానీ మీరు పిలువబడు స్వరమును మరియు ఆయన మిమ్ములను పిలచు ఆ పేరును కూడ మీరు విని ఎరుగవలెనని నేను చెప్పుచున్నాను.

13 ఏలయనగా అతడు సేవించియుండని మరియు అతనికి పరదేశియైన మరియు అతని హృదయము యొక్క ఆలోచనలు మరియు తలంపుల నుండి దూరముగా ఉన్న యజమానిని ఒక మనుష్యుడు ఎట్లు ఎరుగగలడు?

14 మరియు తిరిగి ఒక మనుష్యుడు తన పొరుగువానిదైన ఒక గాడిదను తీసికొని మరియు దానిని ఉంచుకొనునా? నేను మీతో చెప్పుచున్నాను. లేదు. అది అతని మందల మధ్య మేయుటకు అతడు అనుమతించడు గాని, అతడు దానిని తరిమివేసి మరియు బయటికి త్రోలివేయును. మీరు పిలువబడియున్న ఆ పేరును మీరు ఎరుగని యెడల, మీ మధ్య కూడ అట్లే జరుగునని నేను మీతో చెప్పుచున్నాను.

15 కాబట్టి మీరు ఎల్లప్పుడు సత్క్రియలయందు విస్తరించుచూ నిలకడగాను మరియు స్థిరముగాను ఉండవలెనని, ప్రభువైన దేవుడు సర్వశక్తిమంతుడైన క్రీస్తు మిమ్ములను తన వారిగ ముద్ర వేయవలెనని, మీరు పరలోకమునకు తేబడవలెనని పరలోకమందు మరియు భూమి యందు సమస్త వస్తువులను సృష్టించిన, అందరిపైన దేవుడైయున్న ఆయన యొక్క జ్ఞానము మరియు శక్తి మరియు కనికరము, మరియు న్యాయము ద్వారా మీరు నిత్యమైన రక్షణ మరియు నిత్యజీవము కలిగియుండవలెనని నేను కోరుచున్నాను. ఆమేన్.

## అధ్యాయము 6

*రాజైన బెంజిమెన్ జనుల పేర్లను వ్రాసిపెట్టును మరియు వారికి భోధించుటకు యాజకులను నియమించును—మోషైయ ఒక నీతిగల రాజుగా పరిపాలించును. సుమారు క్రీ. పూ. 124—121. సం.*

మరియు ఇప్పుడు రాజైన బెంజిమెన్ జనులతో మాట్లాడుట ముగించిన తరువాత ఆయన ఆజ్ఞలు గైకొనుటకు దేవునితో ఒక నిబంధనలోనికి ప్రవేశించిన వారందరి పేర్లను అతడు వ్రాయుట ఆవశ్యమైనదని తలంచెను.

2 మరియు ఇది జరిగెను, చిన్నపిల్లలు తప్ప నిబంధనలోనికి ప్రవేశించక మరియు తమపై క్రీస్తు నామమును ధరించకయున్న ఒక్క ఆత్మ కూడ అక్కడ లేకుండెను.

3 మరియు తిరిగి ఇది జరిగెను, రాజైన బెంజిమెన్ ఈ విషయములన్నిటి యొక్క ముగింపు చేసినప్పుడు మరియు తన కుమారుడైన మోషైయను తన జనుల పైన ఒక అధిపతిగా మరియు ఒక

రాజుగా ప్రతిష్ఠించి మరియు అతినికి రాజ్యమును గూర్చిన సమస్త ఆజ్ఞలు ఇచ్చి మరియు దాని ద్వారా వారు దేవుని ఆజ్ఞలను విని ఎరుగునట్లును మరియు వారు చేసిన ప్రమాణము యొక్క జ్ఞాపకమునకు వారిని పురికొల్పునట్లును జనులకు బోధించుటకు యాజకులను కూడ నియమించి అతడు సమూహమును పంపివేసెను, మరియు ప్రతివాడు తమ కుటుంబముల ప్రకారము వారి స్వంత గృహములకు వారు తిరిగి వెళ్ళిరి.

4 మరియు మోషైయ తన తండ్రి స్థానములో పరిపాలించుట ప్రారంభించెను. మరియు అంతయును కలిపి లీహై యెరూషలేమును వదలిన సమయము నుండి సుమారు నాలుగువందల డెబ్బది ఆరు సంవత్సరములు పూర్తి చేయు వరకు తన ముప్పైయవ సంవత్సరమున అతడు పరిపాలించుట ప్రారంభించెను.

5 మరియు రాజైన బెంజిమెన్ మూడు సంవత్సరములు జీవించెను మరియు అతడు మరణించెను.

6 మరియు ఇది జరిగెను, రాజైన మోషైయ ప్రభువు యొక్క మార్గములలో నడిచెను మరియు ఆయన, న్యాయతీర్పులను మరియు ఆయన, ధర్మశాస్త్రములను పాటించెను మరియు ఆయన, అతనికి ఆజ్ఞాపించిన విషయములన్నిటి యందు ఆయన ఆజ్ఞలను గైకొనెను.

7 మరియు రాజైన మోషైయ తన జనులచే వారు భూమిని సాగుచేయునట్లు చేసెను. మరియు ఆయన, కూడ భూమిని స్వయముగా దున్నెను. తన జనులకు భారము కాకుండునట్లు ఆ విధముగ చేసెను. తన తండ్రి అన్ని విషయముల యందు చేసినట్లు తాను కూడ చేసెను. మరియు మూడు సంవత్సరముల వరకు అతని జనులందరి మధ్య ఎటువంటి కలహములు లేకుండెను.

## అధ్యాయము 7

*అమ్మోన్, లింహై రాజుగా ఉన్న ఆ లీహై-నీఫై యొక్క దేశమును కనుగొనును—లింహై యొక్క జనులు లేమనీయులకు దాస్యములోనున్నారు—వారి చరిత్రను లింహై చెప్పును—క్రీస్తు దేవుడని మరియు సమస్త వస్తువుల యొక్క తండ్రి యని ఒక ప్రవక్త (అబినడై) సాక్ష్య మిచ్చును—మలినమును విత్తు వారు సుడిగాలిని కోత కోయుదురు మరియు ప్రభువు నందు తమ నమ్మికయుంచు వారు విడుదల పొందుదురు. సుమారు క్రీ. పూ. 121. సం.*

మరియు ఇప్పుడు ఇది జరిగెను, రాజైన మోషైయ మూడు సంవత్సరముల పాటు నిరంతరమైన సమాధానము కలిగియుండిన తరువాత అతడు లీహై-నీఫై యొక్క దేశమందు, లేక లీహై-నీఫై యొక్క పట్టణమందు నివసించుటకు ఎక్కివెళ్ళిన జనులను గూర్చి తెలుసుకొనగోరెను. ఏలయనగా వారు జారహెమ్ల యొక్క దేశమును వదలిన సమయము నుండి అతని జనులు వారి యొద్ద నుండి ఏమియు విని యుండ లేదు. కాబట్టి వారు అతనిని తమ ప్రశ్నలతో విసిగించిరి.

2 మరియు ఇది జరిగెను, తమ సహోదరులను గూర్చి వెదకుటకు లీహై-నీఫై యొక్క దేశమునకు ఎక్కివెళ్ళునట్లు వారి బలవంతులైన మనుష్యులలో నుండి పదహారుగురిని రాజైన మోషైయ అనుమతించెను.

3 మరియు ఇది జరిగెను, వారు ఉదయమున ఎక్కివెళ్ళుటకు మొదలు పెట్టిరి తమతో ఒక బలమైన మరియు శూరుడైన మనుష్యుని మరియు జారహెమ్ల యొక్క ఒక వంశస్థుడు అయిన అమ్మోన్ అను ఒకని కలిగియుండిరి మరియు అతడు వారికి నాయకుడు కూడ.

4 మరియు ఇప్పుడు లీహై-నీఫై యొక్క దేశమునకు ఎక్కి వెళ్ళుటకు అరణ్యమందు వారు ప్రయాణము చేయవలసిన మార్గమును వారు ఎరుగరు. కాబట్టి వారు అరణ్యమందు అనేక దినములు తిరుగులాడిరి. నలుబది దినములు కూడ వారు తిరుగులాడిరి.

5 మరియు వారు నలుబది దినములు తిరుగులాడిన తరువాత షైలోమ్ దేశమునకు ఉత్తరమున ఉన్న ఒక కొండ వద్దకు వారు వచ్చిరి మరియు అక్కడ వారు తమ గుడారములను వేసుకొనిరి.

6 మరియు అమ్మోన్ తన సహోదరులలో ముగ్గురిని తీసుకొనెను మరియు వారి పేర్లు అమాలేకి, హీలమ్ మరియు హెమ్ మరియు వారు నీఫై యొక్క దేశములోనికి దిగివెళ్ళిరి.

7 మరియు ఇదిగో నీఫై యొక్క దేశమందు, మరియు షైలోమ్ యొక్క దేశమందు ఉన్న జనుల

యొక్క రాజును వారు కలిసిరి. మరియు వారు రాజు
యొక్క భటులచే చుట్టబడి మరియు తీసుకొనబడి
మరియు కట్టబడి మరియు చెరసాలకు అప్పగించ-
బడిరి.
8 మరియు ఇది జరిగెను, వారు రెండు దినములు
చెరసాలలో ఉండినప్పుడు వారు తిరిగి రాజు
ముందుకు తేబడిరి మరియు వారి కట్లు విప్పబడెను.
మరియు వారు రాజు ఎదుట నిలచి మరియు అతడు
వారిని అడుగు ప్రశ్నలకు వారు సమాధానమివ్వ-
వలెనని అనుమతించబడిరి లేక ఒక విధముగా
ఆజ్ఞాపించబడిరి.
9 మరియు అతడు వారితో చెప్పెను: ఇదిగో
నేను, వారి పితరుల యొక్క దేశమైయున్న ఈ
దేశమును స్వాస్థ్యముగా పొందుటకు జారహెమ్ల
యొక్క దేశము నుండి బయటికి ఎక్కివచ్చిన
జనుల యొక్క స్వరము చేత రాజుగా చేయబడిన
జెనిఫ్ యొక్క కుమారుడైన నోవాహ్ యొక్క
కుమారుడైన లింహైని.
10 మరియు ఇప్పుడు నేనే ద్వారము వెలుపల
నా భటులతో ఉన్నప్పుడు పట్టణము యొక్క
ప్రాకారములకు దగ్గరకు వచ్చునంతగా మీరు
ధైర్యము తెచ్చుకొనుటకు కారణమేమో తెలుసు-
కొనుటకు నేను కోరుచున్నాను.
11 మరియు ఇప్పుడు నేను మీ నుండి ప్రశ్నించి
తెలుసుకొనునట్లు ఈ కారణము చేతనే మీరు
జీవించుటకు నేను అనుమతించితిని లేని
యెడల, నా భటులు మిమ్ములను చంపునట్లు నేను
చేసియుండే వాడను. మీరు మాట్లాడుటకు
అనుమతించబడియున్నారు.
12 మరియు ఇప్పుడు అతడు మాట్లాడుటకు
అనుమతించబడియున్నాడని అమ్మోను చూచి-
నప్పుడు అతడు ముందుకు వెళ్ళెను మరియు రాజు
యెదుట తాను వందనము చేయుటకు సాష్టాంగ-
పడెను, మరియు తిరిగి లేచి అతడు చెప్పెను: ఓ
రాజా నేను ఇంకను బ్రతికియున్నానని మరియు
మాట్లాడుటకు అనుమతించబడినందుకు ఈ
దినమున దేవుని యెదుట నేను చాల కృతజ్ఞుడనై
యున్నాను. మరియు నేను ధైర్యముతో
మాట్లాడుటకు ప్రయత్నించెదను.
13 ఏలయనగా నీవు నన్ను ఎరిగియుండిన
యెడల, నేను ఈ బంధకములను ధరించి
యుండుటను నీవు అనుమతించియుండవని
నేను నమ్మకముతో ఉన్నాను. ఏలయనగా నేను
అమ్మోన్‌ను. మరియు జారహెమ్ల యొక్క
వంశస్థుడను మరియు జెనిఫ్ ఆ దేశము నుండి
బయటికి తీసుకొని వచ్చిన మా సహోదరులను
గూర్చి తెలుసుకొనుటకు జారహెమ్ల యొక్క దేశము
నుండి ఎక్కి వచ్చియున్నాను.
14 మరియు ఇప్పుడు ఇది జరిగెను, లింహై,
అమ్మోన్ యొక్క మాటలను విన్న తరువాత అతడు
అధికముగా సంతోషించెను మరియు చెప్పెను:
ఇప్పుడు జారహెమ్ల యొక్క దేశమందు ఉన్న నా
సహోదరులు ఇంకా జీవించియున్నారని నేను
ఖచ్చితముగా ఎరుగుదును. మరియు ఇప్పుడు
నేను సంతోషించెదను, మరియు ఉదయమున నా
జనులు కూడ సంతోషించునట్లు నేను చేయుదును.
15 ఏలయనగా ఇదిగో మేము లేమనీయుల
దాస్యమందున్నాము మరియు భరించుటకు అతి-
కష్టమైన ఒక పన్నుతో పన్నువేయబడియున్నాము.
మరియు ఇప్పుడు ఇదిగో మన సహోదరులు
మనలను దాస్యములో నుండి బయటికి లేక
లేమనీయుల యొక్క హస్తముల నుండి
విడిపించుదురు. మరియు మనము వారి దాసులై-
యుందుము. ఏలయనగా లేమనీయుల యొక్క
రాజుకు కప్పము కట్టుట కంటే మనము
నీఫైయులకు దాసులుగా ఉండుట మంచిది.
16 మరియు ఇప్పుడు వారు ఇక ఏ మాత్రము
అమ్మోన్‌ను లేక అతని సహోదరులను బంధించ-
కూడదని తన భటులకు రాజైన లింహై
ఆజ్ఞాపించెను. కానీ వారు షైలోమ్‌నకు ఉత్తరమున
ఉన్న కొండకు వెళ్ళి, మరియు వారు తిని మరియు
త్రాగి ప్రయాణము యొక్క ప్రయాసల నుండి వారు
విశ్రాంతి తీసుకొనునట్లు వారి సహోదరులను
పట్టణములోనికి తీసుకొని వచ్చునట్లు చేసెను.
ఏలయనగా వారు అనేక శ్రమలు అనుభవించి-
యుండిరి. వారు ఆకలి, దాహము, మరియు అలసట
అనుభవించియుండిరి.
17 మరియు ఇప్పుడు ఉదయమున ఇది జరిగెను,
రాజైన లింహై తన జనులందరి మధ్య ఒక
చాటింపును వేయించెను దానిని బట్టి అతడు
వారితో మాట్లాడు మాటలను వినుటకు వారు
దేవాలయమునకు తమను సమకూడిరావలెను.
18 మరియు ఇది జరిగెను, వారు తమను సమ-
కూడి చేరినప్పుడు అతడు వారితో ఈ విధముగా

చెప్పుచూ పలికెను: ఓ నాజనులైన మీరు మీ తలలు పైకెత్తుడి మరియు ఓదార్పును పొందుడి. ఏలయనగా ఇదిగో వ్యర్థమైపోయిన మన అనేక పోరాటములు ఉన్నప్పటికినీ మనము మన శత్రువులకు దాస్యములో ఇక ఏ మాత్రము ఉండని సమయము సమీపించియున్నది లేక ఎక్కువ దూరమున లేదు. అయినప్పటికినీ ఒక సార్థకమైన పోరాటము చేయుట మిగిలియున్నదని నేను నమ్ముచున్నాను.

19 కాబట్టి మీ తలలు పైకెత్తుడి మరియు ఆనందించుడి మరియు దేవుని యందు మీ నమ్మిక యుంచుడి. అబ్రాహాము, మరియు ఇస్సాకు మరియు యాకోబు యొక్క దేవుడైన, ఆ దేవుని యందు మరియు ఇశ్రాయేలు సంతానమును ఐగుప్తు దేశము నుండి బయటికి తీసుకొనివచ్చిన దేవుని యందు మరియు వారు ఎఱ్ఱ సముద్రము గుండా ఆరిన నేలను నడచునట్లు చేసి మరియు అరణ్యమందు వారు నశించకుండునట్లు మన్నాతో వారిని పోషించి; మరియు ఆయన, వారికొరకు అనేకమైన ఎక్కవ క్రియలను చేసెను.

20 మరియు తిరిగి ఆ దేవుడే మన పితరులను యెరూషలేము దేశము నుండి బయటికి తీసుకొని-వచ్చెను మరియు ఇప్పటివరకు కూడ తన జను-లను కాచి మరియు భద్రపరచెను. మన పాపములు మరియు అసహ్యముల కారణమును బట్టియే ఆయన మనలను దాస్యములోనికి తెచ్చెను.

21 మరియు మీరందరు ఈ దినమున సాక్షులై-యున్నారు, ఈ జనులపై రాజుగా చేయబడిన జెనిఫ్ తన పితరుల యొక్క దేశమును స్వాస్థ్యముగా పొందుటకు అత్యాశక్తి గలవాడై యుండెను. కాబట్టి రాజైన జెనిఫ్‌తో ఒక సంధిలోనికి ప్రవేశించిన రాజైన లేమన్ యొక్క కుయుక్తి మరియు నేర్పరి తనము ద్వారా మోసపోయినవాడై మరియు దేశము యొక్క భాగమును లేక లీహై-నీఫై యొక్క పట్టణమును కూడ మరియు షైలోమ్ పట్టణమును మరియు దాని చుట్టూ ఉన్న దేశమును అతని చేతులలోనికి అప్పగించివేసెను—

22 మరియు ఈ జనులను దాస్యములోనికి లేక బానిసత్వములోనికి తెచ్చు ఏకైక ఉద్దేశము నిమిత్తము అతడు ఇదంతయు చేసెను, మరియు ఇదిగో మన యొక్క జొన్న మరియు మన బార్లీ మరియు ఇంకను ప్రతివిధమైన మన సమస్త ధాన్యముల యొక్క ఒక సగభాగము యొక్క మొత్తమును మరియు మన మందలు మరియు మన గుంపుల యొక్క పెరుగుదలలోఒక సగ-భాగమును, మనము లేమనీయుల యొక్క రాజుకు ఈ సమయమున కప్పము కట్టు చున్నాము. మరియు మనమందరము కలిగియున్న లేక స్వాధీన పరచుకొన్నదాని యొక్క ఒక సగ-భాగమును కూడ లేక మన ప్రాణములను లేమనీయుల రాజు మన నుండి కోరుచున్నాడు.

23 మరియు ఇప్పుడు ఇది భరించుటకు అతి-కష్టమైనది కాదా? మరియు ఈ మన శ్రమ, గొప్పది కాదా? ఇప్పుడు ఇదిగో మనము దుఃఖించుటకు ఎంత గొప్ప హేతువు కలిగియున్నాము.

24 అవును నేను మీతో చెప్పుచున్నాను మనము దుఃఖించవలసిన హేతువులు గొప్పవి. ఏలయనగా ఇదిగో ఎంతమంది మన సహోదరులలో సంహరింపబడియున్నారు మరియు వారి రక్తము వ్యర్థముగా చిందించబడినది మరియు అంతయు అధర్మమమును బట్టియే.

25 ఏలయనగా ఈ జనులు అతిక్రమములోనికి పడియుండని యెడల, మనపై ఈ గొప్పచెడు వచ్చుటను ప్రభువు అనుమతించియుండే వాడు కాడు. కానీ ఇదిగో వారు ఆయన మాటలను ఆలకించలేదు. కానీ వారి మధ్య వారు రక్తము చిందించునంత ఎక్కువగా కూడ వారి మధ్య వివాదములు లేచెను.

26 మరియు ప్రభువు యొక్క ఒక ప్రవక్తను మరి-ముఖ్యముగా వారి దుర్మార్గము మరియు అసహ్యములను గూర్చి వారికి చెప్పిన మరియు రాబోవు అనేక విషయములను, మరిముఖ్యముగా క్రీస్తు యొక్క రాకడను కూడ ప్రవచించిన దేవుని చేత ఎన్నుకొనబడిన ఒక మనుష్యుని వారు సంహరించియుండిరి.

27 మరియు ఏలయనగా క్రీస్తు దేవుడని సమస్త వస్తువుల యొక్క తండ్రియని, అతడు వారితో చెప్పెను మరియు అతడు తనపై మనుష్య రూపము ధరించుకొనవలెనని మరియు అది, ఆది యందు మనుష్యుడు సృష్టించబడిన రూపమై-యుండవలెనని చెప్పెను, లేక ఇతర పదములలో మనుష్యుడు దేవుని స్వరూపమున సృష్టించ-బడెనని మరియు దేవుడు నరుల యొక్క సంతానము మధ్యకు దిగి రావలెనని మరియు

మాంసము మరియు రక్తమును తనపై ధరించు-
కొనవలెనని మరియు భూముఖముపైన ముందుకు
వెళ్ళవలెనని అతడు చెప్పెను—
28 మరియు ఇప్పుడు అతడు దీనిని చెప్పి-
నందుకు వారతనిని చంపిరి మరియు అనేకమైన
ఎక్కువ విషయములు వారు చేసిరి అవి వారి
పైన దేవుని యొక్క ఉగ్రతను క్రిందికి తెచ్చెను.
కాబట్టి వారు దాస్యమందు ఉన్నారని మరియు
కష్టమైన శ్రమలతో మొత్తబడియున్నారని ఎవడు
ఆలోచించును?
29 ఏలయనగా ఇదిగో ప్రభువు చెప్పియున్నాడు:
వారి అతిక్రమము యొక్క దినమందు నేను నా
జనులకు సహాయము చేయను. కానీ వారు వర్ధిల్ల-
కుండా వారి మార్గమునకు నేను కంచె వేసెదను.
మరియు వారి క్రియలు వారి ముందు ఒక అడ్డు-
బండగా ఉండును.
30 మరియు తిరిగి అతడు చెప్పెను: నా జనులు
మలినతను విత్తిన యెడల, వారు దాని యొక్క
పొట్టును సుడిగాలి యందు కోతకోయుదురు;
మరియు దాని యొక్క ఫలితము విషము.
31 మరియు తిరిగి ఆయన చెప్పెను: నా జనులు
మలినతను విత్తిన యెడల, వారు తూర్పు గాలిని
కోతకోయుదురు; అది తక్షణమైన నాశనమును
తెచ్చును.
32 మరియు ఇప్పుడు ఇదిగో ప్రభువు యొక్క
వాగ్దానము నెరవేరియున్నది మరియు మీరు
మొత్తబడి మరియు బాధింపబడియున్నారు.
33 కానీ మీరు హృదయము యొక్క సంపూర్ణ
సంకల్పముతో ప్రభువు తట్టు తిరిగి మరియు
ఆయన, యందు మీరు నమ్మకముంచి మరియు
మనస్సు యొక్క సమస్త శ్రద్ధతో ఆయనను
సేవించిన యెడల, దీనిని మీరు చేసిన యెడల,
ఆయన తన స్వంత చిత్తము మరియు ఇష్టము
చొప్పున మిమ్ములను దాస్యము నుండి బయటికి
విడిపించును.

## అధ్యాయము 8

*లింహై యొక్క జనులకు అమ్మోన్ బోధించును—
అతడు ఇరువది నాలుగు జెరెడీయుల పలకలను
గూర్చి తెలుసుకొనును—ప్రాచీన గ్రంథములు
దీర్ఘదర్శుల ద్వారా అనువాదము చేయబడవచ్చును
—దీర్ఘదర్శకత్వము కంటే ఏ బహుమానము
గొప్పది కాదు. సుమారు క్రీ. పూ. 121. సం.*

మరియు ఇది జరిగెను, రాజైన లింహై తన జనులతో
మాట్లాడుట ముగించిన తరువాత, ఏలయనగా
అతడు వారితో అనేక వాక్యములు మాట్లాడెను.
మరియు వాటిలో కొద్ది వాటిని మాత్రమే నేను ఈ
గ్రంథమందు వ్రాసియున్నాను. అతడు తన జను-
లకు జారహెమ్ల యొక్క దేశమందు ఉన్న వారి
సహోదరులను గూర్చి అన్ని విషయములు చెప్పెను.
2 మరియు అతడు అమ్మోన్ సమూహము
ముందర నిలువబడునట్లు మరియు జెనిఫ్ దేశము
నుండి బయటికి ఎక్కివెళ్ళిన సమయము నుండి
అతడు తాను దేశము నుండి బయటికి ఎక్కి
వచ్చిన సమయము వరకు కూడ వారి సహోదరు-
లకు జరిగినదంతటిని వారికి చెప్పునట్లు చేసెను.
3 మరియు అతడు కూడ రాజైన బెంజిమెన్ వారికి
బోధించిన ఆ చివరి మాటలను వారికి చెప్పెను
మరియు అతడు పలికిన మాటలన్ని వారు
గ్రహించగలుగునట్లు వాటిని రాజైన లింహై యొక్క
జనులకు వివరించెను.
4 మరియు ఇది జరిగెను, అతడు ఇదంతయు
చేసిన తరువాత రాజైన లింహై సమూహమును
పంపివేసెను మరియు వారు ప్రతివాడు తన స్వంత
గృహమునకు వెళ్ళునట్లు చేసెను.
5 మరియు ఇది జరిగెను, వారు జారహెమ్ల యొక్క
దేశమును వదలిన సమయము నుండి అతని
జనుల యొక్క వృత్తాంతమును కలిగియున్న
పలకలను అతడు వాటిని చదువగలుగునట్లు
అమ్మోన్ ముందుకు తేబడునట్లు అతడు చేసెను.
6 ఇప్పుడు అమ్మోన్ వృత్తాంతమును చదివిన
వెంటనే అతడు భాషలకు అర్థము చెప్పగలడేమో
తెలుసుకొనుటకు రాజు అతనిని విచారించెను
మరియు తాను చేయలేనని అమ్మోన్ అతనికి
చెప్పెను.
7 మరియు రాజు అతనితో చెప్పెను: నా జనుల
యొక్క బాధల నిమిత్తము నొచ్చుకొనిన వాడనై
దానిని బట్టి వారు జారహెమ్ల యొక్క దేశమును
కనుగొనునట్లు మమ్ములను దాస్యములో నుండి
బయటికి విడిపించునట్లు మేము మా సహోదరు-
లకు మొరపెట్టుకొనునట్లు నేను నా జనుల యొక్క

నలుబది ముగ్గురిని అరణ్యములోనికి ప్రయాణము చేయునట్లు చేసితిని.

8 మరియు వారు అనేక దినముల పాటు అరణ్యమందు తప్పిపోయిరి. అయినప్పటికినీ వారు శ్రద్ధగానుండిరి మరియు జారహెమ్ల యొక్క దేశమును కనుగొన లేదు కాని అనేక జలముల మధ్యనున్న ఒక దేశమందు ప్రయాణించి యుండి, మనుష్యుల మరియు అడవి జంతువుల ఎముకలతో కప్పబడియున్న మరియు ప్రతి విధమైన భవనముల యొక్క శిథిలములతో కూడ కప్పబడియున్న ఒక దేశమును కనుగొనియుండి ఇశ్రాయేలు యొక్క అన్ని గోత్రములంతగా అధిక సంఖ్యాకులైయున్న జనులతో నిండియున్న ఒక దేశమును కనుగొని ఈ దేశమునకు తిరిగి వచ్చిరి.

9 మరియు వారు చెప్పిన విషయములు సత్యమనుటకు ఒక సాక్ష్యముగా, వారు చెక్కడములతో నిండిన ఇరువది నాలుగు పలకలను వారు తెచ్చిరి మరియు అవి మేలిమి బంగారువి.

10 మరియు ఇదిగో ఇంకను వారు వక్షస్థల కవచములను తెచ్చిరి. అవి పెద్దవి మరియు అవి కంచు మరియు రాగివి మరియు అవి పరిపూర్ణమైనవిగా ఉన్నవి.

11 మరియు తిరిగి వారు ఖడ్గములను తెచ్చియుండిరి. వాటి పిడులు పోయి ఉండెను. మరియు దాని అలుగులు తుప్పు చేత తినివేయబడి యుండెను. మరియు పలకలపై ఉన్న చెక్కడములను లేక భాషకు అర్థము చెప్పగలిగిన వాడెవడును దేశమందు లేకుండెను. కాబట్టి నేను నీతో చెప్పితిని: నీవు అనువాదము చేయగలవా?

12 మరియు నేను తిరిగి నీతో చెప్పుచున్నాను: అనువాదము చేయగలవాడెవనినైనను నీవెరుగుదువా? ఏలయనగా ఈ వృత్తాంతములు మా భాషలోనికి అనువాదము చేయబడవలెనని నేను కోరిక కలిగియున్నాను. ఏలయనగా బహుశ ఈ వృత్తాంతములు వచ్చిన ఆ నాశనము చేయబడిన జనుల యొక్క శేషమును గూర్చిన జ్ఞానమును అవి ఇవ్వవచ్చును, లేక బహుశ నాశనము చేయబడిన ఈ జనులను గూర్చిన ఒక జ్ఞానమును అవి మనకు ఇవ్వవచ్చును మరియు వారి నాశనము యొక్క హేతువును తెలుసుకొనవలెనని నేను కోరిక కలిగియున్నాను.

13 అప్పుడు అమ్మోన్ అతనితో చెప్పెను: ఓ రాజా వృత్తాంతములు అనువాదము చేయగలిగిన ఒక మనుష్యుని గూర్చి నేను నీకు నమ్మకముగా చెప్పగలను. ఏలయనగా అతడు తాను అందులోనికి చూచి మరియు ప్రాచీన కాలమునకు చెందిన వృత్తాంతములన్నిటినీ అనువాదము చేయగలిగిన సాధనమును కలిగియున్నాడు, మరియు అది దేవుని నుండి బహుమానమై యున్నది, మరియు ఆ వస్తువులు అనువాదకారకములని పిలువబడినవి మరియు అతడు ఆజ్ఞాపించబడితేనే తప్ప ఏ మనుష్యుడును వాటిలోనికి చూడలేడు, లేని యెడల అతడు చూడ కూడని దాని కొరకు చూచి మరియు అతడు నశించును, మరియు వాటి లోనికి చూడవలెనని ఆజ్ఞాపించబడు వాడే దీర్ఘదర్శి అని పిలువబడును.

14 మరియు ఇదిగో జారహెమ్ల యొక్క దేశమందు ఉన్న జనుల యొక్క రాజు ఈ కార్యములు చేయుటకు ఆజ్ఞాపించబడిన మనుష్యుడనియు మరియు అతడు దేవుని నుండి ఈ ఉన్నతమైన బహుమానమును పొందియున్నాడు.

15 మరియు ఒక దీర్ఘదర్శి ఒక ప్రవక్త కన్న గొప్పవాడని రాజు చెప్పెను.

16 మరియు అమ్మోన్ చెప్పెను దీర్ఘదర్శి ఒక ప్రకటనకారుడు మరియు ఒక ప్రవక్త కూడ అయిఉన్నాడు, మరియు అతడు దేవుని శక్తి కలిగి యుంటేనే తప్ప అంతకన్న గొప్పదైన బహుమానమును ఏ మనుష్యుడు పొందలేడు, దానిని ఏ మనుష్యుడును పొందలేడు. అయినప్పటికినీ అతినికి దేవుని నుండి ఇయ్యబడిన గొప్పశక్తిని మనుష్యుడు కలిగియుండవచ్చును.

17 కానీ దీర్ఘదర్శి జరిగి పోయిన విషయములను గూర్చి మరియు రాబోవు విషయములను గూర్చి కూడ తెలుసుకొనగలడు మరియు వారి ద్వారా సమస్త విషయములు బయలుపరచబడును లేక ఇంకను మేలుగా రహస్యమైన విషయములు విశదము చేయబడును, మరియు దాయబడిన విషయములు వెలుగునకు వచ్చును, మరియు తెలియబడని విషయములు వారి ద్వారా తెలియజేయబడును మరియు ఇతర విధముగా తెలియజాలని విషయములు కూడ వారి ద్వారా తెలియజేయబడును.

18 ఆవిధముగా మనుష్యుడు విశ్వాసము ద్వారా బలమైన అద్భుతకార్యములను చేయునట్లు ఒక

సాధనమును దేవుడు దయచేసి యుండెను; కాబట్టి అతడు తన తోటివారికి ఒక గొప్ప ప్రయోజన కారణమగును.

19 మరియు ఇప్పుడు అమ్మోన్ ఈ మాటలను చెప్పుట ముగించినప్పుడు రాజు మిక్కిలి సంతోషించెను మరియు దేవునికి కృతజ్ఞతలు చెల్లించుచూ చెప్పెను: నిస్సందేహముగా ఈ పలకల యందు ఒక గొప్ప మర్మము కలిగియున్నవి మరియు ఈ అనువాదకారకములు నరుల యొక్క సంతానమునకు మర్మములన్నిటిని బయలుపరచు ఉద్దేశము కొరకు నిస్సందేహముగా సిద్ధము చేయబడియున్నవి.

20 ఓ, ప్రభువు యొక్క కార్యములు ఎంత అద్భుతమైనవి మరియు ఆయన, తన జనులను ఎంత కాలము సహించును; అవును నరుల యొక్క సంతానము యొక్క అవగాహనలు ఎంత గుడ్డివి మరియు అభేద్యమైనవి. ఏలయనగా వారు జ్ఞానమును వెదుకరు లేక ఆమె వారిపై పరిపాలన చేయుటను వారు కోరరు.

21 అవును వారు కాపరి నుండి పరుగెత్తి మరియు చెదరి మరియు తరుమబడి మరియు అడవి మృగములచే తినివేయబడు ఒక అడవి మంద వలే ఉన్నారు.

---

జెనిఫ్ యొక్క వృత్తాంతము—వారు జారహెమ్ల యొక్క దేశమును వదలిన సమయము నుండి వారు లేమనీయుల చేతుల నుండి విడిపించబడిన సమయము వరకు అతని జనుల యొక్క వృత్తాంతము.

*9 నుండి 22 అధ్యాయములు కలిగి యున్నది.*

---

## అధ్యాయము 9

*లీహై-నీఫై యొక్క దేశమును స్వాధీన పరచుకొనుటకు జెనిఫ్ ఒక గుంపును జారహెమ్ల నుండి నడిపించును—లేమనీయుల రాజు వారి దేశమును స్వాధీన పరచుకొనుటకు అనుమతించును—జెనిఫ్ యొక్క జనులు మరియు లేమనీయుల మధ్య యుద్ధముండెను. సుమారు క్రీ. పూ. 200—187. సం.*

జెనిఫ్ అను నేను, నీఫైయుల యొక్క సమస్త భాషలో బోధింపబడి, మరియు నీఫై యొక్క దేశము యొక్క లేక మా పితరుల మొదటి స్వాస్థ్యమైన దేశము యొక్క జ్ఞానమును కలిగియుండి, మరియు నేను మా సైన్యము వారి పైకి వచ్చి మరియు వారిని నాశనము చేయునట్లు వారి సైన్యములను నేను వేగు చూచునట్లు లేమనీయుల మధ్య ఒక వేగువానిగా పంపబడియుంటిని—కానీ నేను వారి మధ్య మేలైన దానిని చూచినప్పుడు వారు నశనము చేయబడరాదని నేను కోరితిని.

2 కాబట్టి నేను అరణ్యమందు నా సహోదరులతో వాదించితిని. ఏలయనగా మన పాలకుడు వారితో సంధి చేసుకొనవలెనని నేను కోరితిని. కానీ అతడు ఒక కఠినమైన మరియు ఒక రక్తపిపాసియైన మనుష్యుడయిఉండి, నేను సంహరింపబడవలెనని ఆజ్ఞాపించెను. కానీ అధికమైన రక్తపాతము ద్వారా నేను తప్పించబడితిని. ఏలయనగా మా సైన్యము యొక్క అధికసంఖ్య అరణ్యమందు నాశనము చేయబడువరకు తండ్రికి వ్యతిరేకముగా తండ్రి మరియు సహోదరునికి వ్యతిరేకముగా సహోదరుడు పోరాడెను. మరియు మేము మరియు మాలో విడచిపెట్టబడిన వారు జారహెమ్ల యొక్క దేశమునకు వారి భార్యలు మరియు వారి పిల్లలకు ఆ కథను చెప్పుటకు తిరిగి వెళ్ళితిమి.

3 మరియు ఇంకా మా పితరుల యొక్క దేశమును స్వాధీన పరచుకొనుటకు నేను అత్యాసక్తి గలవాడనై ఆ దేశమును స్వాధీన పరచుకొనుటకు ఎక్కి వెళ్ళుటకు కోరిక కలిగియుండిన వారినందరిని పోగుచేసితిని మరియు ఆ దేశమునకు ఎక్కివెళ్ళుటకు అరణ్యములోనికి మా ప్రయణముపై తిరిగి బయలుదేరితిమి కాని కరవు మరియు తీవ్రమైన శ్రమల చేత మొత్తబడితిమి. ఏలయనగా మా దేవుడైన ప్రభువును జ్ఞాపకము చేసుకొనుటకు మేము ఆలస్యముగానుంటిమి.

4 అయినప్పటికినీ అరణ్యమందు అనేక దినములు తిరుగులాడిన తరువాత మేము మా గుడారములను మా సహోదరులు సంహరింపబడిన స్థలమందు వేసుకొంటిమి. అది మా పితరుల యొక్క దేశమునకు దగ్గరగానుండెను.

5 మరియు ఇది జరిగెను, నేను రాజు యొక్క స్వభావమును తెలుసుకొనునట్లు మరియు నేను

నా జనులతో లోనికి వెళ్ళి మరియు సమాధానముతో
దేశమును స్వాధీనపరచుకొనగలనేమో నేను
తెలుసుకొనునట్లు నా మనుష్యులలో నలుగురితో
పట్టణములోనికి రాజు వద్దకు లోనికి నేను తిరిగి
వెళ్ళితిని.
6 మరియు నేను రాజు వద్దకు లోనికి వెళ్ళితిని
మరియు నేను లీహై-నీఫై యొక్క దేశమును
మరియు షైలోమ్ యొక్క దేశమును స్వాధీన-
పరచుకొనునట్లు అతడు నాతో నిబంధన చేసెను.
7 మరియు అతడు తన జనులను దేశము నుండి
బయటికి వెడలిపోవలెనని కూడ ఆజ్ఞాపించెను
మరియు మేము దానిని స్వాధీనపరచుకొనునట్లు
నేను మరియు నాజనులు దేశములోనికి వెళ్ళితిమి.
8 మరియు మేము భవనములు నిర్మించుటకు
మరియు పట్టణము యొక్క గోడలు, మరి-
ముఖ్యముగా లీహై-నీఫై పట్టణము మరియు
షైలోమ్ పట్టణము యొక్క గోడలు కూడ
మరమ్మత్తు చేయుటకు మొదలుపెట్టితిమి.
9 మరియు మేము భూమిని సాగుచేయుట
మొదలుపెట్టితిమి, మరిముఖ్యముగా అన్ని-
రకములైన విత్తనములతో ధాన్యముల విత్తనము-
లతో మరియు గోధుమ విత్తనములతో మరియు
బార్లీ మరియు నియాసుతో మరియు షియుముతో
మరియు అన్నిరకములైన ఫలముల యొక్క
విత్తనములతో కూడ. మరియు మేము దేశమందు
వృద్ధి పొందుటకు మరియు వర్ధిల్లుటకు మొదలు-
పెట్టితిమి.
10 మరియు మేము దానిని స్వాధీనపరచు-
కొనునట్లు దేశమును అతడు అప్పగించివేయుట
నా జనులను దాస్యములోనికి తెచ్చుటకు రాజైన
లేమన్ యొక్క కపటము మరియు యుక్తియై
యున్నది.
11 కాబట్టి ఇది జరిగెను, మేము దేశమందు
పన్నెండు సంవత్సరముల పాటు నివసించిన
తరువాత ఏ కారణము చేతనైనను నా జనులు
దేశమందు అధిక బలవంతులు అగుదురెమోనని
మరియు వారు వారిని జయించి మరియు దాస్యము-
లోనికి తేలేకపోదురేమోనని రాజైన లేమన్
వ్యాకులపడుట మొదలుపెట్టెను.
12 ఇప్పుడు వారు సోమరులైన మరియు
విగ్రహారాధికులైన జనులైయున్నారు, కాబట్టి మా
చేతుల శ్రమపైన వారు తిని వెక్కసమగునట్లు,
అవును మా పొలముల యొక్క మందలపైన
వారు తమకు విందుచేసుకొనునట్లు మమ్మలను
దాస్యములోనికి తెచ్చుటకు వారు కోరిరి.
13 కాబట్టి ఇది జరిగెను, వారు నా జనులతో
పోరాడవలెనని రాజైన లేమన్ తన జనులను
పురికొల్పుట ప్రారంభించెను. కాబట్టి దేశమందు
యుద్ధములు మరియు పోరాటములు ఉండుట
మొదలుపెట్టెను.
14 ఏలయనగా షైలోమ్ దేశమునకు దక్షణమున
దూరముగా నున్న నీఫై యొక్క దేశమందు నా
పరిపాలన యొక్క పదమూడవ సంవత్సరమందు
నా జనులు వారి మందలకు నీళ్ళు పెట్టుచూ మరియు
మేతమేపుచూ మరియు వారి భూములను సాగు
చేసుకొనుచున్నప్పుడు లేమనీయుల యొక్క గొప్ప
సైన్యమొకటి వారిపైకి వచ్చెను మరియు వారిని
సంహరించుట వారి మందలను మరియు వారి
పొలముల యొక్క ధాన్యమును తీసుకొనుట
మొదలుపెట్టెను.
15 అవును మరియు ఇది జరిగెను, పట్టుబడని
వారందరు నీఫై యొక్క పట్టణములోనికి కూడ
పారిపోయిరి మరియు రక్షణ కొరకు నన్ను వేడు-
కొనిరి.
16 మరియు ఇది జరిగెను, నేను వారిని విల్లులతో
మరియు బాణములతో, ఖడ్గములతో మరియు వంక
కత్తులతో మరియు గదలతో మరియు వడిసెలలతో
మరియు మేము కనిపెట్ట గలిగిన అన్ని రకములైన
ఆయుధములతో సాయుధులనుజేసితిని. మరియు
నేను మరియు నా జనులు లేమనీయులకు
వ్యతిరేకముగా యుద్ధము చేయుటకు ముందుకు
వెళ్ళితిమి.
17 అవును ప్రభువు యొక్క బలమందు
లేమనీయులకు వ్యతిరేకముగా యుద్ధము
చేయుటకు మేము ముందుకు వెళ్ళితిమి. ఏలయనగా
మా శత్రువుల చేతులలో నుండి మమ్మలను ఆయన
విడిపించవలెనని నేను మరియు నా జనులు
ప్రభువునకు బలముగా మొర్రపెట్టితిమి. ఏలయనగా
మన పితురుల విడుదల యొక్క జ్ఞాపకమునకు
మేము మేల్కొలుపబడితిమి.
18 మరియు దేవుడు మా మొర్రలను వినెను
మరియు మా ప్రార్థనలకు సమాధానమిచ్చెను.
మరియు మేము ఆయన బలమందు ముందుకు
వెళ్ళితిమి. అవును మేము లేమనీయులకు

వ్యతిరేకముగా ముందుకు వెళ్ళితిమి మరియు ఒక
పగలు మరియు ఒక రాత్రిలో మేము మూడు వేల
నలుబది ముగ్గురిని సంహరించితిమి. వారిని మా
దేశము నుండి బయటికి మేము తరిమివేయువరకు
కూడ మేము వారిని సంహరించితిమి.
19 మరియు నేను, నా స్వంత చేతులతో నేనే
వారి మృతులను పాతిపెట్టుటకు సహాయపడితిని.
మరియు ఇదిగో మా గొప్ప దుఃఖము మరియు
విలాపమునకు మా సహోదరులలో రెండు వందల
డెబ్బది తొమ్మిది మంది సంహరింపబడిరి.

## అధ్యాయము 10

*రాజైన లేమన్ మరణించును—అతని జనులు దుష్టులు మరియు క్రూరమైన వారు మరియు తప్పుడు ఆచారములందు విశ్వసించుదురు—జెనిఫ్ మరియు అతని జనులు వారికి వ్యతిరేకముగా నెగ్గుదురు. సుమారు క్రీ. పూ. 187–160. సం.*

మరియు ఇది జరిగెను, మేము రాజ్యము స్థాపించుట
తిరిగి మొదలు పెట్టితిమి మరియు మేము
సమాధానముతో దేశమును స్వాధీన పరచుకొనుట
తిరిగి మొదలు పెట్టితిమి. మరియు దాని ద్వారా
లేమనీయులు నా జనులకు వ్యతిరేకముగా
యుద్ధము చేయుటకు తిరిగి వచ్చు సమయమునకు
ఎదురుగా నా జనుల కొరకు నేను ఆయుధములు
కలిగియుండునట్లు ప్రతి విధముగా చేయబడిన
యుద్ధ ఆయుధములు అక్కడ ఉండునట్లు నేను
చేసితిని.
2 మరియు లేమనీయులు తిరిగి మామీదికి
తెలియకుండా వచ్చి మరియు మమ్ములను నాశనము
చేయకుండునట్లు దేశము చుట్టూ నేను కావలి
వారిని ఉంచితిని. మరియు అధికముగా నేను నా
జనులను మరియు నామందలను కావలి కాచితిని
మరియు మా శత్రువుల చేతిలోనికి పడకుండా
వారిని ఉంచితిని.
3 మరియు ఇది జరిగెను, మేము మా పితరుల
దేశమును అనేక సంవత్సరములపాటు మరి-
ముఖ్యముగా ఇరువది రెండు సంవత్సరముల
పాటు స్వతంత్రించుకొంటిమి.
4 మరియు పురుషులు నేలను సాగుచేసి మరియు
అన్ని రకముల ధాన్యము మరియు అన్నిరకముల
ప్రతివిధమైన ఫలములను పండించునట్లు నేను
చేసితిని.
5 మరియు స్త్రీలు నేతనేసి మరియు శ్రమపడి
మరియు పనిచేసి మరియు మేము మా
దిగంబరత్వముపై వస్త్రము ధరించుకొనునట్లు
అన్నిరకముల శ్రేష్ఠమైన వస్త్రములను చేయునట్లు
నేను చేసితిని. మరియు ఆవిధముగా దేశమందు
వర్థిల్లితిమి—ఆ విధముగా మేము దేశమందు
ఇరువది రెండు సంవత్సరముల కాలము పాటు
నిరంతరమైన సమాధానమును కలిగియుంటిమి.
6 మరియు ఇది జరిగెను, రాజైన లేమన్
మరణించెను మరియు అతని స్థానములోఅతని
కుమారుడు పరిపాలించుట మొదలుపెట్టెను.
మరియు అతడు తన జనులను నా జనులకు
వ్యతిరేకముగా తిరుగుబాటునందు పైకి పురి-
గొల్పుట మొదలుపెట్టెను. కాబట్టి వారు యుద్ధము
కొరకు మరియు నా జనులకు వ్యతిరేకముగా
యుద్ధము చేయుటకు పైకి వచ్చుటకు సిద్ధపడుట
మొదలుపెట్టిరి.
7 కానీ నేను వారికి వ్యతిరేకముగా కాచు-
కొనునట్లు వారు నా జనుల పైకి వచ్చి మరియు
వారిని నాశనము చేయకుండునట్లు వారి
సన్నాహములను నేను కనుగొనునట్లు షెమ్లోన్
యొక్క దేశము చుట్టూ నేను నా వేగులను
బయటికి పంపితిని.
8 మరియు ఇది జరిగెను, వారు షైలోమ్ దేశము
యొక్క ఉత్తరము పైకి వారి లెక్కలేనన్ని సైన్యము-
లతో పురుషులు విల్లులతో మరియు బాణములతో
మరియు ఖడ్గములతో మరియు వంక కత్తులతో
మరియు రాళ్ళతో మరియు వడిసెలను ధరించిన
వారై పైకి వచ్చిరి. మరియు బోడిగా ఉండునట్లు
వారి తలలు వారు క్షౌరము చేసుకొనిరి. మరియు
వారి నడుముల చుట్టూ వారు ఒక తోలు దట్టి
చుట్టుకొనియుండిరి.
9 మరియు ఇది జరిగెను, నా జనుల యొక్క స్త్రీలు
మరియు పిల్లలు అరణ్యమందు దాయబడునట్లు
నేను చేసితిని. మరియు ఆయుధములు మోయ-
గలిగిన నా వృద్ధులందరు మరియు ఆయుధములు
మోయుటకు శక్తిగల నా యౌవనస్థులందరు

కూడ లేమనీయులకు వ్యతిరేకముగా యుద్ధము చేయుటకు పోవుటకు తమను కలసి సమకూడుకొనునట్లు కూడ నేను చేసితిని. మరియు ప్రతివానిని వాని వాని వయసు ప్రకారము వారి వరుసలో నేను వారిని నిలిపితిని.

10 మరియు ఇది జరిగెను, మేము లేమనీయులకు వ్యతిరేకముగా యుద్ధము చేయుటకు పైకి వెళ్ళితిమి. మరియు నేను కూడ, నా వృద్ధాప్యములో, లేమనీయులకు వ్యతిరేకముగా నేను యుద్ధము చేయుటకు పైకి వెళ్ళితిని. మరియు ఇది జరిగెను, మేము ప్రభువు యొక్క శక్తి యందు యుద్ధము చేయుటకు పైకి వెళ్ళితిమి.

11 ఇప్పుడు లేమనీయులు ప్రభువును లేక ప్రభువు యొక్క శక్తిని గూర్చి ఏమియు ఎరుగరు. కాబట్టి వారు తమ స్వంతశక్తి పైననే ఆధారపడిరి. అయినప్పటికినీ మనుష్యుల శక్తిని బట్టి వారు ఒక బలమైన జనులైయుండిరి.

12 వారు ఒక దుష్టమైన మరియు క్రూరమైన మరియు రక్త పిపాసులైన జనులైయుండిరి. వారి పితరుల యొక్క సంప్రదాయమందు విశ్వాసముంచిరి, అది ఇదే—వారి పితరుల యొక్క దుర్నీతుల నిమిత్తము వారు యెరూషలేము దేశము నుండి తరిమి వేయబడిరి మరియు వారు అరణ్యమందు వారి సహోదరుల ద్వారా అన్యాయము చేయబడిరి. మరియు సముద్రము దాటుచుండగా కూడ వారు అన్యాయము చేయబడిరని విశ్వసించిరి.

13 మరియు తిరిగి వారు సముద్రమును దాటిన తరువాత వారి ప్రథమ స్వాస్థ్యమైన దేశములోనున్నప్పుడు వారు అన్యాయము చేయబడిరి. ఇదంతయు ప్రభువు యొక్క ఆజ్ఞలను పాటించుటలో నీఫై అధికముగా విశ్వాసము కలిగియుండుటను బట్టి—కాబట్టి అతడు ప్రభువు వలన దయపొందెను. ఏలయనగా ప్రభువు అతని ప్రార్థనలను వినెను మరియు వాటికి సమాధానమిచ్చెను మరియు అరణ్యమందు వారి ప్రయాణములో అతడు నడిపించెను.

14 మరియు అతని సహోదరులు అతనితో కోపముగా నుండిరి. ఏలయనగా వారు ప్రభువు యొక్క వ్యవహారములను గ్రహించ లేదు. వారు జలముల పైన కూడ అతనితో కోపముగా నుండిరి. ఏలయనగా వారు ప్రభువునకు వ్యతిరేకముగా తమ హృదయములను కఠినపరచుకొనిరి.

15 మరియు తిరిగి వారు వాగ్దాన దేశములోనికి వచ్చి చేరినప్పుడు వారు అతనితో కోపముగా నుండిరి. ఏలయనగా అతడు జనుల యొక్క పరిపాలన వారి చేతులలో నుండి తీసివేసి యున్నాడని వారు చెప్పిరి. మరియు వారు అతనిని చంపుటకు ప్రయత్నించిరి.

16 మరియు తిరిగి వారు అతనితో కోపముగా నుండిరి. ఏలయనగా ప్రభువు అతనికి ఆజ్ఞాపించినట్లు అతడు అరణ్యములోనికి వెడలిపోయెను. మరియు కంచు యొక్క పలకలపై చెక్కబడియున్న వృత్తాంతములను తీసుకొనెను. ఏలయనగా అతడు వారి నుండి దొంగిలించెనని వారనిరి.

17 మరియు ఆ విధముగా వారు, వారిని ద్వేషించవలెనని మరియు వారు, వారిని హత్య చేయవలెనని మరియు వారు, వారిని దోచుకొనవలెనని మరియు కొల్లగొట్టవలెనని వారిని నాశనము చేయుటకు వారు చేయగలిగిన దంతయు చేయవలెనని వారు, వారి సంతానమునకు బోధించియుండిరి. కాబట్టి వారు నీఫై యొక్క సంతానము యెడల శాశ్వతమైన ద్వేషమును కలిగి యుండిరి.

18 సరిగా ఈ కారణము నిమిత్తమే రాజైన లేమన్, అతని కుయుక్తి మరియు అబద్ధమాడు కపటము మరియు అతని అందమైన అబద్ధముల చేత నన్ను మోసగించెను. అందును బట్టి వారు, వారిని నాశనము చేయునట్లు నేను ఈ నా జనులను ఈ దేశములోనికి ఎక్కి తీసుకొని వచ్చితిని. అవును మరియు మేము ఈ అనేక సంవత్సరములు దేశమందు బాధపడి యున్నాము.

19 మరియు ఇప్పుడు జెనిఫ్ అను నేను, లేమనీయులను గూర్చి ఈ విషయములన్నియు నా జనులకు చెప్పిన తరువాత, నేను వారిని, వారి విశ్వాసము ప్రభువు నందుంచుచు వారి బలముతో యుద్ధమునకు వెళ్ళుటకు ఉద్రేకపరచితిని. కాబట్టి మేము వారితో ముఖాముఖిగా పోరాడితిమి.

20 మరియు ఇది జరిగెను, మేము వారిని మా దేశము నుండి తిరిగి తరిమివేసితిమి. మరియు మేము వారిని ఒక గొప్ప సంహారముతో సంహరించితిమి. మేము వారిని లెక్కించలేనంతగా అంత ఎక్కువ మందిని కూడ.

21 మరియు ఇది జరిగెను, మేము మా స్వంత దేశమునకు తిరిగి వచ్చితిమి మరియు నా జనులు

తిరిగి వారి మందలను కాయుటకు మరియు వారి భూమిని సాగుచేసుకొనుటకు మొదలుపెట్టిరి.

22 మరియు ఇప్పుడు నేను వృద్ధుడనైయుండి రాజ్యమును నాకుమారులలో ఒకనికి అప్పగించితిని. కాబట్టి నేనిక ఏమాత్రము మాట్లాడను. మరియు ప్రభువు నా జనులను ఆశీర్వదించుగాక. ఆమేన్.

## అధ్యాయము 11

*రాజైన నోవాహ్ దుర్మార్గము నందు పరిపాలించును—అతడు తన భార్యలు మరియు ఉపపత్నులతో అల్లరి జీవితమందు తుళ్ళుచుండును—జనులు దాస్యములోనికి తీసుకొనబడుదురని అబినడై ప్రవచించును—రాజైన నోవాహ్ అతని ప్రాణమును కోరును. సుమారు క్రీ. పూ. 160—150. సం.*

మరియు ఇప్పుడు ఇది జరిగెను, జెనిఫ్ రాజ్యమును తన కుమారులలో ఒకడైన నోవాహ్‌కు అప్పగించెను. కాబట్టి నోవాహ్ అతని స్థానములో పరిపాలించుట మొదలు పెట్టెను. మరియు అతడు తన తండ్రి యొక్క మార్గములలో నడువ లేదు.

2 ఏలయనగా ఇదిగో అతడు దేవుని ఆజ్ఞలను పాటించ లేదు. కాని తన స్వంత హృదయపు కోరికలను బట్టి నడిచెను. మరియు అతడు అనేక భార్యలను మరియు ఉపపత్నులను కలిగి యుండెను. మరియు అతడు తన జనులు పాపము చేయునట్లు మరియు ప్రభువు యొక్క దృష్టిలో అసహ్యమైన దానిని చేయునట్లు చేసెను. అవును మరియు వారు జారత్వములను మరియు అన్ని విధములైన దుర్మార్గమును జరిగించిరి.

3 మరియు అతడు వారు కలిగినదంతటిలో ఒక ఐదవ భాగమును వారి బంగారము మరియు వారి వెండి యొక్క ఐదవ భాగము మరియు వారి జిఫ్ యొక్క మరియు వారి రాగి యొక్క మరియు వారి కంచు మరియు వారి ఇనుము యొక్క ఒక ఐదవ భాగము మరియు వారి క్రొవ్విన వాటి యొక్క ఒక ఐదవ భాగము, మరి వారి సమస్త ధాన్యము యొక్క ఒక ఐదవ భాగమును కూడ పన్నుగా వేసెను.

4 మరియు ఇదంతయు అతడు తనను మరియు తన భార్యలను మరియు తన ఉపపత్నులను మరియు తన యాజకులను మరియు వారి భార్యలను మరియు వారి ఉపపత్నులను కూడ పోషించుట కొరకు తీసుకొనెను. ఆ విధముగా అతడు రాజ్యము యొక్క వ్యవహారములను మార్చివేసెను.

5 ఏలయనగా అతడు తన తండ్రి చేత ప్రతిష్ఠించ-బడిన యాజకుల నందరినీ తీసివేసెను మరియు వారి స్థానములో క్రొత్తవారిని తమ హృదయముల యొక్క గర్వమందు పైకెత్తబడిన వారిని ప్రతిష్ఠించెను.

6 అవును మరియు ఆ విధముగా వారు తమ సోమరితనమందు మరియు వారి విగ్రహారాధన యందు మరియు వారి జారత్వము లందు రాజైన నోవాహ్ తన జనులపై విధించిన పన్నుల ద్వారా పోషింపబడిరి. ఆ విధముగా దుర్నీతిని పోషించుటకు జనులు అధికముగా శ్రమపడిరి.

7 అవును మరియు వారు రాజు మరియు యాజకుల యొక్క వ్యర్థమైన మరియు ఇచ్ఛకపు మాటల ద్వారా మోసపోయిరి. కాబట్టి వారు కూడ విగ్రహారాధికులయ్యిరి. ఏలయనగా వారు వారితో ఇచ్ఛకపు మాటలు మాట్లాడిరి.

8 మరియు ఇది జరిగెను, రాజైన నోవాహ్ అనేక సుందరమైన మరియు విశాలమైన భవనములను కట్టించెను. మరియు అతడు వాటిని కర్ర యొక్క మరియు అన్ని విధములైన విలువైన వస్తువుల యొక్క బంగారము యొక్క మరియు వెండి యొక్క మరియు ఇనుము యొక్క మరియు కంచు యొక్క మరియు జిఫ్ యొక్క మరియు రాగి యొక్క శ్రేష్ఠ-మైన పనితో అలంకరించెను.

9 మరియు అతడు తనకు ఒక విశాలమైన రాజభవనమును మరియు దాని మధ్యలోఒక సింహాసనమును కూడ నిర్మించెను, అదంతయు శ్రేష్ఠమైన కలపతో ఉండెను మరియు బంగారము మరియు వెండితోను మరియు విలువైన వస్తువు-లతో అలంకరించబడెను.

10 మరియు అతని పనివారు దేవాలయము యొక్క గోడల యందు శ్రేష్ఠమైన కర్రయొక్క మరియు రాగి యొక్క మరియు కంచు యొక్క అన్ని రకములైన శ్రేష్ఠమైన పని చేయునట్లు కూడ అతడు చేసెను.

11 మరియు మిగిలిన ఆసనములన్నిటి కంటె పైనున్న ప్రధాన యాజకుల కొరకు ప్రత్యేక పరచబడిన ఆసనములను అతడు మేలిమి

బంగారముతో అలంకరించెను, మరియు వారు అతని జనులకు అబద్ధమైన మరియు వ్యర్థమైన మాటలు చెప్పుచుండగా వారు తమ శరీరములను మరియు తమ చేతులను దానిపై ఆనుకొనునట్లు వారి యెదుట ఛాతీ ఎత్తు పిట్టగోడ ఒకటి కట్టబడునట్లు అతడు చేసెను.

12 మరియు ఇది జరిగెను, అతడు దేవాలయమునకు దగ్గరగా ఒక గోపురమును కట్టెను. మరిముఖ్యముగా ఒక చాల ఎత్తైన గోపురము, ఎంత ఎత్తుకూడ అనగా, అతడు దానిపైన నిలుచుండి మరియు షైలోమ్ యొక్క దేశమును మరియు లేమనీయులు చేత స్వాధీనము చేసుకొనబడిన షెమ్లోన్ యొక్క దేశమును కూడ పైనుండి చూడగలడు. మరియు చుట్టూ ఉన్న దేశమంతటిని కూడ అతడు చూడగలడు.

13 మరియు ఇది జరిగెను, అతడు షైలోమ్ దేశమందు అనేక భవనములు కట్టబడునట్లు చేసెను. మరియు అతడు వారు దేశము నుండి బయటికి పారిపోయిన సమయమున నీఫై యొక్క సంతానము కొరకు ఒక ఆశ్రయ స్థలముగా ఉండిన షైలోమ్ దేశమునకు ఉత్తరమున ఉన్న కొండపైన ఒక గొప్ప గోపురము కట్టబడునట్లు చేసెను. మరియు ఆ విధముగా తన జనులకు పన్ను వేయుట ద్వారా అతడు సంపాదించిన ధనముతో అతడు చేసెను.

14 మరియు ఇది జరిగెను, అతడు తన హృదయమును తన ధనముపై ఉంచెను మరియు అతడు తన సమయమును తన భార్యలు మరియు తన ఉపపత్నులతో అల్లరి జీవితములో గడిపెను. మరియు అతని యాజకులు కూడ తమ సమయమును వేశ్యలతో అట్లే గడిపిరి.

15 మరియు ఇది జరిగెను, అతడు దేశమందు చుట్టూర ద్రాక్షతోటలను నాటెను. మరియు అతడు ద్రాక్ష తొట్లను కట్టించెను మరియు విస్తారముగా ద్రాక్షారసమును తయారు చేసెను. మరియు అందును బట్టి అతడు ద్రాక్షారసమును ఎక్కువగా త్రాగు వాడాయెను మరియు అతని జనులు కూడ.

16 మరియు ఇది జరిగెను, లేమనీయులు చిన్న సంఖ్యలో అతని జనుల పైన వచ్చి మరియు వారి పొలములలో మరియు వారు తమ మందలను కాచుకొనుచుండగా వారిని సంహరిచుట మెదలు పెట్టిరి.

17 మరియు రాజైన నోవాహ్ వారిని దూరముగా ఉంచుటకు భటులను దేశము చుట్టూర పంపించెను. కానీ అతడు తగిన సంఖ్యను పంపించ లేదు మరియు లేమనీయులు వారిపైన వచ్చి మరియు వారిని చంపిరి మరియు దేశము నుండి వారి మందలనేకములను బయటికి తరిమి వేసిరి. ఆవిధముగా లేమనీయులు వారిని నాశనము చేయుటకు మరియు వారి పైన తమ ద్వేషమును సాధించుటకు మొదలుపెట్టిరి.

18 మరియు ఇది జరిగెను, రాజైన నోవాహ్ వారికి వ్యతిరేకముగా తన సైన్యములను పంపెను. మరియు వారు వెనుకకు తరుమ బడిరి లేక కొంత సమయము పాటు వారిని వెనుకకు తరిమిరి. కాబట్టి వారి దోపిడిసొత్తు నందు సంతోషించుచూ వారు వెనుకకు వచ్చిరి.

19 మరియు ఇప్పుడు ఈ గొప్ప విజయమును బట్టి వారు తమ హృదయముల గర్వమందు పైకెత్తబడిరి. లేమనీయుల వేలమంది కెదురుగా వారి యొక్క ఏబదిమంది నిలువబడ గలిగిరని చెప్పుచూ వారి స్వంత శక్తి యందు వారు గొప్పచెప్పుకొనిరి మరియు ఆవిధముగా వారు గొప్పచెప్పుకొనిరి మరియు రక్తమందు మరియు తమ సహోదరుల యొక్క రక్తపాతమందు ఆనందించిరి మరియు ఇది వారి రాజు మరియు యాజకుల యొక్క దుర్మార్గమును బట్టియే.

20 మరియు ఇది జరిగెను, వారి మధ్య అబినడై అను పేరుగల ఒక మనుష్యుడు ఉండెను మరియు అతడు వారి మధ్య ముందుకు వెళ్ళెను మరియు ఇట్లు చెప్పుచూ ప్రవచించుట మొదలు పెట్టెను. ఇదిగో ప్రభువు ఇట్లు చెప్పుచున్నాడు మరియు ఆయన, నన్ను ఆజ్ఞాపించి ఇట్లు చెప్పెను, ముందుకు వెళ్ళుము మరియు ఈ జనులతో చెప్పుము. ప్రభువు ఇట్లు చెప్పుచున్నాడు—ఈ జనులకు ఆపద, ఏలయనగా వారి అసహ్యములను మరియు వారి దుర్మార్గమును మరియు వారి జారత్వములను నేను చూచి యున్నాను. మరియు వారు పశ్చాత్తాపము పొందని యెడల నేను వారిని నా ఉగ్రత యందు దర్శించెదను.

21 మరియు వారు పశ్చాత్తాపము పొంది మరియు వారి దేవుడైన ప్రభువు వైపునకు తిరుగని యెడల ఇదిగో నేను వారి శత్రువుల యొక్క చేతులలోనికి వారిని అప్పగించెదను. అవును మరియు వారు

దాస్యములోనికి తేబడుదురు. మరియు వారి శత్రువుల యొక్క హస్తము ద్వారా వారు బాధింపబడుదురు.

22 మరియు ఇది జరుగును, నా జనుల యొక్క పాపములను దర్శించుచూ నేను వారి దేవుడైన ప్రభువునని మరియు ఒక ఈర్ష్యపడు దేవుడనని వారు తెలుసుకొందురు.

23 మరియు ఇది జరుగును, ఈ జనులు పశ్చాత్తాపము పొంది మరియు వారి దేవుడైన ప్రభువు వైపునకు తిరుగని యెడల, వారు దాస్యములోనికి తేబడుదురు. మరియు సర్వశక్తిమంతుడు దేవుడైన ప్రభువు తప్ప మరి ఎవడును వారిని విడిపించడు.

24 అవును మరియు ఇది జరుగును, వారు నాకు మొర్ర పెట్టునప్పుడు నేను వారి మొర్రలు వినుటకు ఆలస్యము చేయుదును. అవును మరియు వారు తమ శత్రువుల చేత కొట్టబడుటకు అనుమతించెదను.

25 మరియు వారు గోనెపట్ట మరియు ధూళి యందు పశ్చాత్తాపము పొంది మరియు వారి దేవుడైన ప్రభువునకు బలముగా మొరపెట్టని యెడల, నేను వారి ప్రార్ధనలను వినను లేక వారి శ్రమల నుండి నేను వారిని విడిపించను. మరియు ప్రభువు ఇట్లు చెప్పుచున్నాడు మరియు ఆవిధముగా ఆయన నన్ను ఆజ్ఞాపించి యున్నాడు.

26 ఇప్పుడు ఇది జరిగెను, అబినడై వారితో ఈ మాటలు పలికియున్నప్పుడు వారు అతనిపై కోపముతో నుండిరి మరియు అతని ప్రాణము తీసివేయుటకు ప్రయత్నించిరి. కానీ ప్రభువు వారి చేతుల నుండి అతనిని విడిపించెను.

27 ఇప్పుడు అబినడై జనులతో పలికిన మాటలను రాజైన నోవాహ్ వినినప్పుడు అతడు కూడ కోపముతో నుండెను. మరియు అతడు చెప్పెను, అతని ద్వారా నేను మరియు నా జనులు తీర్పు తీర్చబడుటకు అబినడై ఎవడు లేక నా జనులపై అట్టి గొప్ప ఆపదను తీసుకొనివచ్చు దేవుడెవడు?

28 ఒకరి పై నొకడు కోపగించుకొనునట్లు నా జనులను అతడు పురికొల్పునట్లును మరియు నా జనుల మధ్య వివాదములు పెంచుటకును అతడు ఈ వాక్యములను చెప్పియున్నాడు, కావున నేనతనిని సంహరించునట్లు అబినడైని ఇక్కడకు తెమ్మని నేను మీకు ఆజ్ఞాపించుచున్నాను. కాబట్టి నేను అతనిని సంహరించుదును.

29 ఇప్పుడు జనుల యొక్క కన్నులు గృడ్డి చేయబడెను. అందువలన వారు అబినడై యొక్క మాటలకు వ్యతిరేకముగా తమ హృదయములను కఠినపరచుకొనిరి మరియు ఆ సమయము మొదలుకొని వారతనిని పట్టుకొనుటకు ప్రయత్నించిరి. మరియు రాజైన నోవాహ్ ప్రభువు వాక్యమునకు వ్యతిరేకముగా తన హృదయమును కఠినపరచుకొనెను మరియు అతడు తన చెడు కార్యముల విషయమై పశ్చాత్తాపము పొంద లేదు.

## అధ్యాయము 12

*జనుల నాశనమును మరియు రాజైన నోవాహ్ మరణమును ప్రవచించినందుకు అబినడై చెరలో పెట్ట బడును—అబద్ధ యాజకులు లేఖనములను ఉల్లేఖించుదురు మరియు మోషే ధర్మశాస్త్రమును పాటించినట్లు నటించెదరు—అబినడై వారికి పది ఆజ్ఞలు బోధించుట ప్రారంభించును. సుమారు క్రీ. పూ. 148. సం.*

మరియు ఇది జరిగెను, రెండు సంవత్సరముల తరువాత అబినడై అతనిని వారు ఎరుగకుండునట్లు వారి మధ్యకు మారు వేషములో వచ్చెను. మరియు వారి మధ్య ప్రవచించుట మొదలు పెట్టి ఇట్లు చెప్పెను: ఈ విధముగా ప్రభువు నాకు ఆజ్ఞాపించి చెప్పెను—అబినడై వెళ్లుము. మరియు ఈ నాజనులకు ప్రవచించుము. ఏలయనగా వారు నా వాక్యములకు వ్యతిరేకముగా తమ హృదయములను కఠిన పరచుకొనియున్నారు. వారు తమ చెడు క్రియలను గూర్చి పశ్చాత్తాపము పొందకయున్నారు. కాబట్టి నేను నాఉగ్రత యందు వారిని దర్శించెదను. అంతేకాకుండా నా భయంకరమైన ఉగ్రత యందు నేను వారి దుర్ణీతులు మరియు అసహ్యముల యందు వారిని దర్శించెదను.

2 అవును ఈ తరమునకు ఆపద కలుగును గాక! మరియు ప్రభువు నాతో చెప్పెను: నీ చేయి చాపుము మరియు ప్రవచించి చెప్పుము: ప్రభువు ఇట్లు చెప్పుచున్నాడు. ఇది జరుగును ఈ తరము వారి

దుర్ణీతుల నిమిత్తము దాస్యములోనికి తేబడును మరియు చెంప మీద కొట్టబడును, అవును మరియు మనుష్యులచే తరుమబడును మరియు సంహరించబడును ఆకాశపు రాబందులు మరియు కుక్కలు, అవును మరియు అడవి మృగములు వారి మాంసమును తినివేయును.

3 మరియు ఇది జరుగును, రాజైన నోవహ్ ప్రాణము ఒక వేడి కొలిమిలోని వస్త్రము వలే పరిగణించబడును. ఏలయనగా నేను ప్రభువునని అతడు తెలుసుకొనును.

4 మరియు ఇది జరుగును, నేను ఈ నా జనులను కఠినమైన ఆపదలతో, అవును కరవుతో మరియు తెగుళ్ళతో మొత్తెదను. మరియు వారు దిన-మంతయు మొరుగునట్లు నేను చేసెదను.

5 అవును మరియు వారి వీపుల పైన కట్టబడిన భారములను వారు కలిగియుండునట్లు నేను చేసెదను. మరియు వారు ఒక మూగ గాడిదవలే ముందుకు త్రోలబడుదురు.

6 మరియు ఇది జరుగును, నేను వారి మధ్యకు వడగళ్ళను ముందుకు పంపెదను మరియు అది వారిని కొట్టును. మరియు వారు తూర్పుగాలితో కూడ కొట్టబడుదురు. మరియు పురుగులు వారి భూములను చికాకుపరచును మరియు వారి ధాన్యమును తినును.

7 మరియు వారు ఒక గొప్ప తెగులుతో కొట్ట-బడుదురు—మరియు ఇదంతయు నేను వారి దుర్ణీతులు మరియు అసహ్యముల నిమిత్తము చేయుదును.

8 మరియు ఇది జరుగును, వారు పశ్చాత్తాపము పొందని యెడల, వారిని భూముఖముపై నుండి నేను పూర్తిగా నాశనము చేయుదును. అయి-నప్పటికినీ వారి వెనుక ఒక వృత్తాంతమును వారు వదలుదురు. మరియు నేను దేశమును స్వాధీనము చేసుకొను ఇతర జనముల కొరకు వాటిని భద్ర-పరచెదను. అవును నేను ఈ జనుల అసహ్యము-లను ఇతర జనములకు చూపునట్లు దీనిని కూడ నేను చేయుదును. మరియు ఈ జనులకు వ్యతిరేకముగా ఆనేక పరిణామములను అబినడై ప్రవచించెను.

9 మరియు ఇది జరిగెను, వారు అతనిపై కోపముతో నుండిరి. మరియు వారు అతనిని తీసుకొనిరి మరియు అతనిని కట్టివేసి, రాజు వద్దకు మోసుకొనిపోయిరి. మరియు రాజుతో చెప్పిరి: ఇదిగో నీ జనులను గూర్చి చెడును ప్రవచించిన వాడు మరియు దేవుడు వారిని నాశనము చేయునని చెప్పిన ఆమనుష్యుని మేము నీ ముందుకు తెచ్చి-యున్నాము.

10 మరియు అతడు నీ ప్రాణమును గూర్చి కూడ చెడుగా ప్రవచించుచున్నాడు మరియు నీ ప్రాణము నిప్పు కొలిమిలోని ఒక వస్త్రమువలే ఉండునని చెప్పుచున్నాడు.

11 మరియు తిరిగి అతడు చెప్పుచున్నాడు నీవు ఒక కాడవలే మృగములచే తొక్కివేయబడి మరియు పాదముల క్రింద తొక్కి వేయబడు పొలములోని ఒక ఎండిన కాడవలే కూడ ఉందువని అతడు చెప్పుచున్నాడు.

12 మరియు తిరిగి పూర్తిగా అది పండినప్పుడు గాలి వీచిన యెడల, అది భూముఖము పైన ముందుకు కొట్టుకొనిపోవు ముండ్లచెట్టు యొక్క పువ్వులవలే నీవు ఉందువని అతడు చెప్పు-చున్నాడు. మరియు అది ప్రభువే చెప్పియున్నాడని అతడు నాటకమాడుచున్నాడు. మరియు నీవు పశ్చాత్తాపము పొందని యెడల ఇదంతయు నీ పైన వచ్చునని మరియు ఇది నీ దుర్ణీతుల నిమిత్తమే-ననియు అతడు చెప్పుచున్నాడు.

13 మరియు ఇప్పుడు ఓ రాజా, మనము దేవునిచే శిక్షింపబడుటకు లేక ఈ మనుష్యునిచే తీర్పు తీర్చ-బడుటకు నీవేమి గొప్ప కీడు చేసియున్నావు లేక నీ జనులేమి గొప్ప పాపములు చేసియున్నారు?

14 మరియు ఇప్పుడు ఓ రాజా ఇదిగో, మేము నిర్దోషులము మరియు నీవు ఓ రాజా పాపము చేయలేదు. కాబట్టి ఈ మనుష్యుడు నిన్ను గూర్చి అబద్ధమాడియున్నాడు మరియు అతడు వ్యర్థముగా ప్రవచించియున్నాడు.

15 మరియు ఇదిగో మనము బలవంతులము. మనము దాస్యములోనికి రాము. లేక మన శత్రువుల ద్వారా చెరపట్టబడము. అవును మరియు నీవు ఈ దేశమందు వర్ధిల్లియున్నావు, మరియు నీవు వర్ధిల్లుతూ కూడ ఉందువు.

16 ఇదిగో ఆ మనుష్యుడు ఇక్కడ ఉన్నాడు. మేము అతనిని నీ చేతుల లోనికి అప్పగించి-యున్నాము. నీవు అతనితో నీకు మంచిదని తోచినది చేయవచ్చును.

17 మరియు ఇది జరిగెను, అబినడై చెరసాలలో

వేయబడునట్లు రాజైన నోవాహ్ చేసెను. మరియు అతడు అతనిని ఏమి చేయవలెనో దాని గూర్చి ఒక సభ అతడు ఏర్పాటు చేయునట్లు యాజకులు కలసి సమకూడునట్లు అతడు ఆజ్ఞాపించెను.

18 మరియు ఇది జరిగెను, వారు రాజుతో చెప్పిరి: మేము అతనిని ప్రశ్నించునట్లు అతనిని ఇక్కడకు తెమ్ము. మరియు అతడు వారి యెదుటికి తేబడవలెనని రాజు ఆజ్ఞాపించెను.

19 మరియు దాని ద్వారా అతనిపై నేరారోపణ చేయుటకేదైనా వారు కలిగియుండునట్లు వారతనిని అడ్డగించునట్లు వారు అతనిని ప్రశ్నించుట మొదలుపెట్టిరి. కానీ అతడు వాటికి ధైర్యముగా సమాధానమిచ్చెను. మరియు వారి ప్రశ్నలన్నింటికి, అంతేకాకుండా వారి ఆశ్చర్యమునకు తట్టుకొనెను. ఏలయనగా అతడు వారి ప్రశ్నలన్నింటిలో వారిని తట్టుకొనెను మరియు వారి మాటలన్నింటిలో వారిని బంగపరచెను.

20 మరియు ఇది జరిగెను, వారిలో ఒకడు అతనితో చెప్పెను: ఇట్లు చెప్పుచూ వ్రాయబడి యున్న మరియు మన పితరుల ద్వారా బోధించబడిన మాటలకు అర్థమేమి?

21 పర్వతముల పైన సువార్తను తెచ్చువాని, సమాధానమును ప్రచురించు వాని; మేలు యొక్క సువార్తను తెచ్చు వాని; రక్షణ ప్రచురించు వాని; సీయోనుకు నీ దేవుడు పరిపాలించుచున్నాడని చెప్పు వాని పాదములు ఎంత సుందరమైనవి;

22 నీ యొక్క కావలి వారు స్వరమునెత్తుదురు; వారు ఏక స్వరముతో కూడి పాడుదురు. ఏలయనగా ప్రభువు సీయోనును తెచ్చునప్పుడు వారు ముఖాముఖిగా చూచెదరు.

23 సంతోషించుము యెరూషలేము యొక్క వ్యర్థ ప్రదేశములారా మీరు కలసి పాడుడి. ఏలయనగా ప్రభువు తన జనులను ఓదార్చెను. ఆయన యెరూషలేమును విమోచించెను.

24 ప్రభువు తన పరిశుద్ధ బాహువును సమస్త దేశముల కన్నుల యెదుట బయలుపరచెను. మరియు భూమి యొక్క అంచులన్నియు మన దేవుని యొక్క రక్షణను చూచును.

25 మరియు ఇప్పుడు అబినడై వారితో చెప్పెను: మీరు యాజకులా మరియు ఈ జనులకు బోధించునట్లు మరియు ప్రవచనపు ఆత్మను గ్రహించినట్లు నటించుదురా మరియు అయినప్పటికినీ ఈ విషయముల అర్థమేమిటో నా నుండి తెలుసుకొనుటకు కోరుచున్నారా?

26 ప్రభువు యొక్క మార్గములను చెరిచినందుకు మీకు ఆపదఅని నేను చెప్పుచున్నాను! ఏలయనగా మీరు ఈ వాక్యములను గ్రహించిన యెడల మీరు వాటిని బోధించలేదు. కాబట్టి మీరు ప్రభువు యొక్క మార్గములను చెరిపి యున్నారు.

27 మీరు, మీ హృదయములను గ్రహించుటకు ఉపయోగించలేదు. కాబట్టి మీరు వివేకముగా ఉండలేదు. కాబట్టి మీరు ఈ జనులకు ఏమి బోధించితిరి?

28 మరియు వారు చెప్పిరి: మేము మోషే ధర్మశాస్త్రమును బోధించియున్నాము.

29 మరియు తిరిగి అతడు వారితో చెప్పెను: మీరు మోషే ధర్మశాస్త్రమును బోధించిన యెడల, దానిని మీరెందుకు పాటించరు? మీ హృదయములను మీరు ధనముపైన ఎందుకు నిలిపియున్నారు? మీరెందుకు జారత్వములు జరిగించుచున్నారు మరియు మీ బలమును వేశ్యలతో వెచ్చించెదరు, ఈ జనులకు వ్యతిరేకముగా, అంతేకాకుండా ఈ జనులకు వ్యతిరేకముగా ఒక గొప్ప కీడును కూడ ప్రవచించుటకు నన్ను పంపుటకు ఆ ప్రభువుకు కారణముండునట్లు. మరిముఖ్యముగా మరియు ఎందుకు ఈ జనులు పాపము చేయునట్లు చేయుచున్నారు?

30 నేను సత్యము చెప్పుచున్నానని మీరెరుగరా? అవును నేను సత్యము పలుకుచున్నానని మీరెరుగుదురు. మరియు మీరు దేవుని యెదుట వణకవలెను.

31 మరియు ఇది జరుగును, మీరు మోషే ధర్మశాస్త్రమును బోధించుచున్నామని మీరు చెప్పియున్నారు కావున, మీరు మీ దుర్ణీతుల నిమిత్తము మొత్తబడుదరు. మరియు మోషే ధర్మశాస్త్రమును గూర్చి మీరేమి ఎరుగుదురు? రక్షణ మోషే ధర్మశాస్త్రము ద్వారా వచ్చునా? మీరేమి చెప్పుదురు?

32 మరియు వారు సమాధానమిచ్చిరి. మరియు రక్షణ మోషే ధర్మశాస్త్రము ద్వారా వచ్చియున్నదని చెప్పిరి.

33 కానీ ఇప్పుడు అబినడై వారితో చెప్పెను: మీరు దేవుని ఆజ్ఞలను పాటించిన యెడల, మరిముఖ్యముగా సీనాయి పర్వతము పైన ఇట్లు

చెప్పుచూ ప్రభువు మోషేకు అప్పగించిన ఆజ్ఞ-
లను మీరు పాటించిన యెడల మీరు రక్షింప-
బడుదురు.
34 ఐగుప్తు దేశము నుండి బయటికి, దాస్యపు
గృహము నుండి బయటికి, మిమ్ములను తీసుకొని
వచ్చిన మీ దేవుడైన ప్రభువును నేనే.
35 నా యెదుట నీవు మరే ఇతర దేవుణ్ణి కలిగి
యుండరాదు.
36 నీ కొరకు ఏ చెక్కిన విగ్రహమును లేక
పైన పరలోకమందలి ఏ వస్తువు యొక్క లేక
క్రింద భూమి యందున్న వస్తువుల యొక్క ఏ
స్వరూపమును గాని నీవు చేసుకొనకూడదు.
37 ఇప్పుడు అబినడై వారితో చెప్పెను. మీరు
ఇదంతయు చేసియున్నారా? నేను మీతో చెప్పు-
చున్నాను లేదు. మీరు చేసియుండ లేదు. మరియు
వారు ఈ కార్యములన్నియు చేయవలెనని మీరు
ఈ జనులకు బోధించి యున్నారా? నేను మీతో
చెప్పుచున్నాను, లేదు. మీరు చెప్పియుండ లేదు.

## అధ్యాయము 13

*అబినడై దైవశక్తి ద్వారా కాపాడబడును—అతడు పది ఆజ్ఞలను బోధించును—రక్షణ కేవలము మోషే యొక్క ధర్మశాస్త్రము ద్వారానే రాదు—దేవుడు తానే ఒక ప్రాయశ్చిత్తము చేయును మరియు తన జనులను విమోచించును. సుమారు క్రీ. పూ. 148. సం.*

మరియు ఇప్పుడు రాజు ఈ మాటలను విని-
నప్పుడు, అతడు యాజకులతో చెప్పెను: ఈ
మనుష్యుని తీసుకొని వెళ్ళుడి మరియు అతనిని
సంహరించుడి. ఏలయునగా అతనితో మనము
చేయుటకు ఏమియు లేదు, ఏలయనగా అతడు
పిచ్చివాడు.
2 మరియు వారు నిలువబడిరి మరియు
అతనిపై తమ చేతులుంచుటకు ప్రయత్నించిరి.
కానీ అతడు వారిని ఎదురుకొనెను మరియు
వారితో చెప్పెను.
3 నన్ను తాకవద్దు. ఏలయనగా మీరు నా
పైన చేతులుంచిన యెడల దేవుడు మిమ్ములను
మొత్తును. ఏలయనగా ప్రభువు నన్ను అప్పగించు-
మని పంపిన సందేశమును నేను అప్పగించ
లేదు లేక నేను చెప్పవలెనని మీరు వేడుకొనిన
దానిని నేను మీకు చెప్ప లేదు. కాబట్టి, ఈ
సమయమున నేను నాశనము చేయబడుటకు
దేవుడు అనుమతించడు.
4 కానీ దేవుడు నన్ను ఆజ్ఞాపించిన, ఆజ్ఞలను
నేను నెరవేర్చవలెను. మరియు నేను మీతో
సత్యము చెప్పియున్నాను, కాబట్టి మీరు నాతో
కోపముగా ఉన్నారు. మరియు తిరిగి నేను దేవుని
వాక్యమును పలికియున్నాను కాబట్టి నేను పిచ్చి-
వాడనని మీరు నన్ను తీర్పు తీర్చియున్నారు.
5 ఇప్పుడు అబినడై ఈ మాటలు పలికిన
తరువాత ఇది జరిగెను, రాజైన నోవాహ్ యొక్క
జనులు అతనిపై తమ చేతులుంచుటకు ధైర్యము
చేయలేదు. ఏలయనగా ప్రభువు ఆత్మ అతనిపై
ఉండెను. మరియు ప్రభువుతో మాట్లాడుచుండగా
సీనాయి పర్వతము పైన ఉండగా జరిగినట్లు, మోషే
వలే అతని ముఖము కూడ అధిక ప్రకాశముతో
ప్రకాశించెను.
6 మరియు అతడు దేవుని నుండి శక్తి మరియు
అధికారముతో పలికెను. మరియు అతడు తన
మాటలను కొనసాగించుచు ఇట్లు చెప్పెను:
7 నన్ను సంహరించుటకు మీరు శక్తి కలిగిలేరని
మీరు చూచుచున్నారు. కాబట్టి నేను నా
సందేశమును ముగించెదను. అవును మరియు
మీ పాపములను గూర్చి నేను మీతో సత్యము
చెప్పుచున్నాను కాబట్టి అది మిమ్ములను మీ
హృదయముల వరకు కోయుచున్నదని నేను
చూచుచున్నాను.
8 అవును మరియు నా మాటలు మిమ్ములను
అద్భుతము మరియు ఆశ్చర్యముతోను మరియు
కోపముతో నింపుచున్నవి.
9 కానీ నేను, నా సందేశమును ముగించెదను.
మరియు అప్పుడు నేను రక్షింపబడిన యెడల,
నేనెక్కడికి పోవుదునో అది ప్రాముఖ్యము కాదు.
10 కానీ నేను, మీతో ఈ మట్టుకు చెప్పు-
చున్నాను. దీని తర్వాత మీరు నాతో ఏమి
చేయుదురన్నది రాబోవు పరిణామముల యొక్క
సూచన మరియు ఒక ఛాయగా ఉండును.
11 మరియు ఇప్పుడు నేను మీకు దేవుని ఆజ్ఞల
శేషమును చదివెదను. ఏలయనగా అవి మీ
హృదయములలో వ్రాయబడి లేవని నేను చూచు-
చున్నాను. మీ జీవితముల అధిక భాగము, మీరు

దుర్ణీతిని చదివి మరియు బోధించియున్నారని నేను చూచుచున్నాను.

12 మరియు ఇప్పుడు నేను మీతో చెప్పి-
యున్నానని మీరు జ్ఞాపక ముంచుకొనుడి: మీ కొరకు మీరు ఎట్టి చెక్కిన విగ్రహమును లేక పైన ఆకాశమందు, లేక క్రింద భూమి యందు, లేక భూమి క్రింద నీటిలో ఉన్న ఏ వస్తువుల యొక్క స్వరూపమునూ చేసుకొనకూడదు.

13 మరియు తిరిగి: నీవు వాటికి సాగిల పడ-
కూడదు లేక వాటిని సేవించకూడదు. ఏలయనగా నన్ను ద్వేషించు వారి తండ్రుల దుర్ణీతులను పిల్లలపై మూడు మరియు నాలుగవ తరముల వరకు దర్శించుచూ, నీ దేవుడనైన ప్రభువును ఒక ఈర్ష్యగల దేవుడనైయున్నాను.

14 మరియు నన్ను ప్రేమించి మరియు నా ఆజ్ఞ-
లను పాటించు వేల మందికి కనికరము చూపించుదును.

15 నీ దేవుడైన ప్రభువు యొక్క నామమును నీవు వ్యర్థముగా తీసుకొనరాదు. ఏలయనగా ఆయన నామమును వ్యర్థముగా తీసుకొను వానిని ప్రభువు నిర్దోషిగా ఎంచడు.

16 సబ్బాతు దినమును పరిశుద్ధముగా ఆచరించుటకు జ్ఞాపక ముంచుకొనుము.

17 ఆరు దినములు నీవు శ్రమ పడవలెను. మరియు నీ పని యంతయు చేయవలెను.

18 కానీ నీ దేవుడైన ప్రభువు యొక్క సబ్బాతు అయిన ఏడవ దినమున నీవు ఏ పనిని చేయ-
కూడదు. నీవు లేక నీ కుమారుడు లేక నీ కుమార్తె, నీ సేవకుడు లేక నీ సేవకురాలు లేక నీ పశువులు లేక నీ ద్వారములలోనున్న నీ అతిథి.

19 ఏలయనగా ఆరు దినములలో ప్రభువు ఆకాశమును మరియు భూమిని మరియు సముద్రమును మరియు వాటిలో ఉన్నవాటన్నిటినీ చేసెను. అందువల్ల ప్రభువు సబ్బాతు దినమును ఆశీర్వదించెను మరియు పరిశుద్ధ పరచెను.

20 నీ దేవుడైన ప్రభువు నీకిచ్చు దేశముపైన నీ దినములు అధికమగునట్లు నీ తండ్రిని, నీ తల్లిని సన్మానించుము.

21 నీవు, హత్య చేయరాదు.

22 నీవు, వ్యభిచారము చేయరాదు. నీవు దొంగి-
లించ కూడదు.

23 నీ పొరుగువానికి వ్యతిరేకముగా నీవు అబద్ధ సాక్ష్యము పలుకకూడదు.

24 నీ పొరుగు వాని ఇల్లును నీవు ఆశించకూడదు. నీవు, నీ పొరుగు వాని భార్యను లేక అతని సేవకుని లేక అతని సేవకురాలిని, లేక అతని ఎద్దును లేక అతని గాడిదను, లేక నీ పొరుగు వానిదైన ఏ వస్తువునూ ఆశించకూడదు.

25 మరియు అబినడై ఈ మాటల యొక్క ఒక ముగింపు చేసిన తరువాత, అతడు వారితో చెప్పెను: ఈ ఆజ్ఞలను పాటించుట కొరకు ఈ క్రియలన్నియు చేయుటకు వారు కనిపెట్టుకొన వలెనని ఈ జనులకు మీరు బోధించియున్నారా?

26 లేదు అని నేను చెప్పుచున్నాను. ఏలయనగా మీరు చేసిన యెడల, నేను ముందుకు వచ్చి మరియు ఈ జనులను గూర్చి కీడు ప్రవచించునట్లు ప్రభువు నన్ను పంపియుండెడి వాడు కాడు.

27 మరియు ఇప్పుడు రక్షణ మోషే యొక్క ధర్మ-
శాస్త్రము ద్వారా వచ్చునని మీరు చెప్పియున్నారు. ఇంకను మీరు మోషే ధర్మశాస్త్రమును పాటించుట అవసరమని నేను మీతో చెప్పుచున్నాను. కానీ మోషే ధర్మశాస్త్రము పాటించుట ఇక ఏ మాత్రము అవసరము కాని సమయము వచ్చునని నేను మీతో చెప్పుచున్నాను.

28 మరియు అంతేకాకుండా నేను మీతో చెప్పు-
చున్నాను. రక్షణ కేవలము ధర్మశాస్త్రము ద్వారానే రాదు, తన జనుల యొక్క పాపములు మరియు దుర్ణీతుల నిమిత్తము దేవుడు తానే చేయబోవు ప్రాయశ్చిత్తఃము వలన లేని యెడల, మోషే యొక్క ధర్మశాస్త్రము ఉన్నప్పటికినీ వారందరు తప్పక నశించిపోవలెను.

29 మరియు ఇప్పుడు ఇశ్రాయేలు సంతానము-
నకు ఇవ్వబడిన ధర్మశాస్త్రము, అంతేకాకుండా ఒక కఠినమైన ధర్మశాస్త్రము ఉండుట అవసరమని నేను మీతో చెప్పుచున్నాను. ఏలయనగా వారు దుర్ణీతి జరిగించుటకు తొందరగా మరియు వారి దేవుడైన ప్రభువును జ్ఞాపకము చేసుకొనుటకు ఆలస్యము చేయు ఒక మెడబిరుసు జనులై-
యున్నారు.

30 కాబట్టి వారికి ఇవ్వబడిన ఒక ధర్మశాస్త్రము, మరిముఖ్యముగా ఉత్సవములు మరియు విధుల యొక్క ఒక ధర్మశాస్త్రము, వారిని దేవుని యొక్క

మరియు ఆయన యెడల వారి కర్తవ్యము యొక్క జ్ఞాపకమందుంచుటకు ప్రతిదినము వారు ఖచ్చితముగా పాటించవలసిన ఒక ధర్మశాస్త్రము ఉండెను.

31 కానీ ఇదిగో ఈ విషయములన్నియు రాబోవు విషయముల యొక్క సూచనలై ఉన్నవని నేను మీతో చెప్పుచున్నాను.

32 మరియు ఇప్పుడు వారు ధర్మశాస్త్రము గ్రహించియున్నారా? లేదు అని నేను మీతో చెప్పుచున్నాను. వారందరు ధర్మశాస్త్రమును గ్రహించలేదు. మరియు ఇది వారి హృదయముల కాఠిన్యమును బట్టియే. ఏలయనగా దేవుని విమోచన ద్వారానే తప్ప ఏ మనుష్యుడు రక్షింపబడలేడని వారు గ్రహించలేదు.

33 ఏలయనగా ఇదిగో మెస్సీయ యొక్క రాకడను గూర్చి మరియు దేవుడు తన జనులను విమోచించునని మోషే వారికి ప్రవచించ లేదా? అవును మరియు లోకము ప్రారంభమయినది మొదలుకొని ప్రవచించిన ప్రవక్తలందరు—వారు అంతో లేక ఇంతో ఈ విషయములను గూర్చి పలికి యుండలేదా?

34 దేవుడు తానే నరుల యొక్క సంతానము మధ్యకు క్రిందికి దిగి రావలెను మరియు తన పైన మానవరూపము ధరించుకొనవలెను మరియు భూముఖము పైన గొప్పశక్తి యందు ముందుకు వెళ్ళవలెనని వారు చెప్పియుండలేదా?

35 అవును మరియు అతడు మృతుల యొక్క పునరుత్థానమును తేవలెనని మరియు అతడు తానే హింసించబడవలెనని మరియు బాధింపబడవలెనని కూడ వారు చెప్పియుండ లేదా?

## అధ్యాయము 14

*యెషయా మెస్సీయను గూర్చి మాట్లాడును—మెస్సీయ యొక్క అవమానము మరియు శ్రమలు వివరించబడినవి—ఆయన తన ఆత్మను పాపము కొరకు ఒక అర్పణముగా చేయును మరియు అతిక్రమకారుల కొరకు విజ్ఞాపన చేయును—యెషయ 53 తో పోల్చుము. సుమారు క్రీ. పూ. 148. సం.*

అవును ఇంక యెషయా ఇట్లు చెప్పలేదా: మా సమాచారము ఎవడు నమ్మెను మరియు ఎవనికి ప్రభువు యొక్క బాహువు బయలుపరచబడెను?

2 లేత మొక్కవలెను మరియు ఎండిన భూమి నుండి మొలిచిన వేరు వలెను, అతడు ఆయన యెదుట పెరుగును. సురూపమైనను లేక సొగసైనను అతడు కలిగియుండలేదు మరియు మనము అతని చూచినప్పుడు మనము అతని ఆపేక్షించునట్లుగా ఏ సొగసు లేదు.

3 అతడు మనుష్యుల చేత తృణీకరింపబడెను మరియు విసర్జింపబడెను. దుఃఖములనెరిగిన మనుష్యుడు మరియు శోకము నెరిగిన వాడు. మరియు అతని నుండి అవి మన ముఖములైనట్లు మనము దాచుకొంటిమి. అతడు తృణీకరింపబడెను మరియు మనము అతనిని ఎన్నిక చేయకపోతిమి.

4 నిశ్చయముగా అతడు మన శోకములను భరించెను. మరియు మన దుఃఖములను మోసెను. అయినను మనము అతనిని కొట్టబడిన వానిగాను, దేవునిచే మొత్తబడిన వాని గాను, మరియు బాధింపబడిన వాని గాను ఎంచితిమి.

5 కానీ మన అతిక్రమములను బట్టి అతడు గాయపరచబడెను. మన దుర్నీతుల నిమిత్తము అతడు నలుగగొట్టబడెను. మన సమాధానార్థమైన శిక్ష అతని మీద పడెను. మరియు అతని దెబ్బలతో మనము స్వస్థపరచబడియున్నాము.

6 మనమందరము గొఱ్ఱెల వలే త్రోవ తప్పిపోయి ఉన్నాము. మనలో ప్రతివాడు తన స్వంత త్రోవను తొలిగెను. మరియు ప్రభువు మన అందరి దోషములు అతనిపై మోపెను.

7 అతడు దౌర్జన్యమునొందెను. మరియు అతడు బాధింపబడెను. అయినను అతడు తన నోరు విప్పలేదు. వధకు తేబడు గొఱ్ఱెపిల్లవలే అతడు తేబడెను. మరియు తన బొచ్చు కత్తిరించు వారి యెదుట గొఱ్ఱె మౌనముగా ఉండునట్లు అతడు తన నోరు తెరువలేదు.

8 అతడు చెరసాల నుండి మరియు తీర్పు నుండి కొనిపోబడెను. మరియు ఎవడు అతని తరమును ప్రకటించును? ఏలయనగా సజీవుల భూమిలో నుండి అతడు కొట్టివేయబడెను. నా జనుల యొక్క అతిక్రమములను బట్టి అతడు చంపబడెను.

9 మరియు అతడు దుర్మార్గులతో తన సమాధి చేసుకొనెను. మరియు మరణమందు ధనవంతులతో ఉంచబడెను. ఏలయనగా అతడే కీడుయు చేయలేదు లేక అతని నోట ఏ కపటమును లేదు.

10 అయినను అతనిని నలుగగొట్టుటకు ప్రభువుకు ఇష్ఠమాయెను. ఆయన అతనిని శోకమునకు పెట్టెను. నీవు అతని ఆత్మను పాపము కొరకు ఒక అర్పణముగా చేసినప్పుడు అతడు తన సంతానమును చూచును. అతడు తన దినములు పొడిగించును. మరియు ప్రభువు యొక్క సంతోషము అతని చేతి యందు వర్ధిల్లును.

11 అతడు తన ఆత్మ యొక్క వేదనను చూచును మరియు తృప్తినొందును. అతని జ్ఞానము చేత నీతిమంతుడైన నాసేవకుడు అనేకులను నిర్దోషులుగా చేయును. ఏలయనగా అతడు వారి దోషములను భరించును.

12 కాబట్టి గొప్ప వారితో నేను అతనికి పాలుపంచెదను. మరియు బలవంతులతో అతడు దోపుడుసొమ్ము విభజించుకొనును. ఏలయనగా మరణమునకు అతడు తన ఆత్మను ధారపోసెను. మరియు అతడు అతిక్రమము చేయు వారితో యెంచబడెను. మరియు అనేకుల పాపములను భరించెను మరియు అతిక్రమము చేయు వారి కొరకు విజ్ఞాపన చేసెను.

## అధ్యాయము 15

*ఎట్లు క్రీస్తు తండ్రి మరియు కుమారుడు రెండును అయి ఉన్నాడు—ఆయన విజ్ఞాపన చేయును మరియు ఆయన, జనుల యొక్క అతిక్రమములను భరించును — వారు మరియు పరిశుద్ధ ప్రవక్తలందరు ఆయన సంతానము — ఆయన పునరుత్థానమును తెచ్చును — చిన్న పిల్లలు నిత్యజీవము కలిగియున్నారు. సుమారు క్రీ. పూ. 148. సం.*

మరియు ఇప్పుడు అబినడై వారితో చెప్పెను: దేవుడు తానే నరుల యొక్క సంతానము మధ్యకు దిగివచ్చునని మరియు తన జనులను విమోచించునని మీరు గ్రహించవలెనని నేను కోరుచున్నాను.

2 మరియు ఆయన, శరీరమందు నివసించును. కాబట్టి ఆయన దేవుని యొక్క కుమారుడని పిలువబడును. మరియు శరీరమును తండ్రి యొక్క చిత్తమునకు లోబరచియుండి తండ్రి మరియు కుమారుడై యుండును—

3 తండ్రి ఎందుకనగా, ఆయన దేవుని శక్తి చేత గర్భము ధరింపబడియున్నాడు. మరియు కుమారుడు ఎందుకనగా శరీరమును బట్టి. ఆ విధముగా తండ్రి మరియు కుమారుడు—

4 మరియు వారు ఏక దేవుడైయున్నారు. మరిముఖ్యముగా నిజముగా పరలోకము యొక్క మరియు భూమి యొక్క నిత్యతండ్రి.

5 మరియు ఆ విధముగా శరీరము ఆత్మకు లేక కుమారుడు తండ్రికి లోబడి ఏక దేవుడై యుండి శోధనను సహించును, మరియు శోధనకు లోబడడు. కానీ వెక్కిరింపబడుటకు కొరడాతో కొట్టబడుటకు బయటికి త్రోసివేయబడుటకు మరియు తన జనుల చేత తృణీకరింపబడుటకు తనను అనుమతించును.

6 మరియు దీని అంతటి తర్వాత నరుల యొక్క సంతానము మధ్య అనేక గొప్ప అద్భుతములను చేసిన తరువాత, అవును యెషయా చెప్పినట్లు కూడ బొచ్చు కత్తిరించు వాని యెదుట గొఱ్ఱెపిల్ల మౌనముగా ఉన్నట్లు అతడు నడిపించబడును. కావున అతడు తన నోరు విప్పలేదు.

7 అవును ఇంకను అట్లే శరీరము మరణమునకు కూడ లోబడి, కుమారుని యొక్క చిత్తము తండ్రి యొక్క చిత్తమందు ఉపసంహరించబడి, అతడు నడిపించబడును, సిలువ వేయబడును మరియు సంహరించబడును.

8 మరియు మరణముపై జయము పొందినవాడై, ఆ విధముగా దేవుడు మరణ బంధకములను త్రెంచును. నరుల యొక్క సంతానము కొరకు విజ్ఞాపన చేయుటకు కుమారునికి శక్తినిచ్చును—

9 పరలోకమునకు ఆరోహణుడైన వాడై, కనికరము కలిగి, నరుల యొక్క సంతానము యెడల, జాలితో నిండినవాడై. వారికిని మరియు న్యాయమునకును మధ్య నిలిచి మరణ బంధకములను త్రెంచి వారి దోషము మరియు వారి అతిక్రమములు తనపై వేసుకొని వారిని విమోచించి మరియు న్యాయపు అక్కరలను తృప్తిపరచెను.

10 మరియు ఇప్పుడు నేను మీతో చెప్పు-
చున్నాను. ఎవడు అతని తరమును ప్రకటించును?
ఇదిగో నేను మీతో చెప్పుచున్నాను. అతని
ఆత్మ పాపము కొరకు అర్పణముగా చేయబడి
యున్నప్పుడు అతడు తన సంతానమును
చూచును. మరియు ఇప్పుడు మీరేమి చెప్పుదురు?
మరియు ఎవరు ఆయన సంతానమగుదురు?
11 ఇదిగో నేను మీతో చెప్పుచున్నాను. ప్రవక్తలు
మరిముఖ్యముగా, ప్రభువు యొక్క రాకడను
గూర్చి ప్రవచించియున్న ఆ ప్రవక్తలందరి మాటలు
విన్నవారందరు—నేను మీతో చెప్పుచున్నాను,
వారి మాటలను విని మరియు ప్రభువు తన జను-
లను విమోచించునని విశ్వసించి మరియు తమ
పాపముల యొక్క క్షమాపణ కొరకు ఆ దినము
కొరకు ఎదురు చూచియున్న వారందరు, నేను
మీతో చెప్పుచున్నాను, వీరే ఆయన సంతానము
లేక వారు దేవుని రాజ్యము యొక్క వారసులు.
12 ఏలయనగా ఆయన ఎవరి పాపములు
భరించెనో వారు వీరే. వారి అతిక్రమముల నుండి
వారిని విడిపించుటకు ఆయన చనిపోయిన వారు
వీరే. మరియు ఇప్పుడు వారు ఆయన సంతానము
కారా?
13 అవును మరియు ప్రవక్తలు కాదా, అతిక్రమము-
లోనికి పడక ప్రవచించుటకు తన నోరు తెరచిన
ప్రతివాడు, లోకము మొదలయినప్పటి నుండి
పరిశుద్ధ ప్రవక్తలందరూ అని నా ఉద్దేశము. వారు
ఆయన సంతానమని నేను మీతో చెప్పుచున్నాను.
14 మరియు సమాధానమును ప్రకటించిన వారు,
మేలు యొక్క మంచి వార్తలను తెచ్చిన వారు, రక్షణ
ప్రకటించిన వారు, మరియు సీయోనుతో నీ దేవుడు
పరిపాలించుచున్నాడని చెప్పిన వారు వీరే.
15 మరియు పర్వతముల పైన వారి పాదములు
ఎంత సుందరముగా ఉండెను!
16 మరియు తిరిగి పర్వతముల పైన
సమాధానము ఇంకను ఎవరు ప్రకటించుదురో
వారి పాదములు ఎంత సుందర మైనవి.
17 మరియు తిరిగి ఇకపైన అవును ఈ సమయము
నుండి ఇక ముందుకు మరియు నిరంతరము ఎవరు
సమాధానమును ప్రకటించుదురో వారి పాదములు
పర్వతముల పైన ఎంత సుందరమైనవి.
18 మరియు ఇదిగో నేను మీతో చెప్పుచున్నాను,
ఇంతేకాదు, ఏలయనగా మంచివార్తలు తెచ్చువాని
సమాధాన స్థాపకుని మరిముఖ్యముగా ప్రభువు
కూడ, తన జనులను విమోచించిన మరి-
ముఖ్యముగా తన జనులకు రక్షణ అనుగ్రహించిన
వాని యొక్క పాదములు పర్వతముల పైన ఎంత
సుందరమైనవి.
19 ఏలయనగా లోకము యొక్క పునాది నుండి
సిద్ధము చేయబడిన అతడు తన జనుల కొరకు
చేసిన విమోచనను బట్టి కాని యెడల, నేను మీతో
చెప్పుచున్నాను, దీనిని బట్టి కాని యెడల సమస్త
మనుష్యజాతి నశించి యుండవలెను.
20 కానీ ఇదిగో, మరణము యొక్క బంధకములు
త్రెంచబడును. మరియు కుమారుడు పరిపాలించును.
మరియు మృతుల పైన అధికారము కలిగి-
యుండును. కాబట్టి అతడు మృతుల
పునరుత్థానమును తెచ్చును.
21 మరియు అక్కడ ఒక పునరుత్థానము,
మొదటి పునరుత్థానము కూడ వచ్చును. మరి-
ముఖ్యముగా ఉండియున్నవారు మరియు ఉన్న-
వారు మరియు క్రీస్తు పునరుత్థానము వరకు కూడ
ఉండే వారి యొక్క పునరుత్థానము కూడ—
ఏలయనగా అతడు అట్లు పిలువ బడును.
22 మరియు ఇప్పుడు ప్రవక్తలందరి మరియు
వారి మాటలందు విశ్వాసముంచియున్న వారందరి
లేక దేవుని ఆజ్ఞలను పాటించిన వారందరి
పునరుత్థానము మొదటి పునరుత్థానమందు
వచ్చును. కాబట్టి వారు మొదటి పునరుత్థానము.
23 వారిని విమోచించిన దేవునితో నివసించుటకు
వారు లేపబడుదురు. ఆ విధముగా మరణము
యొక్క బంధకములను త్రెంచిన క్రీస్తు ద్వారా వారు
నిత్యజీవమును కలిగియున్నారు.
24 మరియు ఎవరు మొదటి పునరుత్థానమందు
పాలు కలిగియున్నారో వారు వీరే. మరియు వీరు
తమ అజ్ఞానములో రక్షణ వారికి ప్రకటించబడి
యుండకుండా, క్రీస్తు వచ్చుటకు ముందు
మరణించిన వారు. మరియు ప్రభువు వీరి పునః-
స్థాపనను ఆవిధముగా తెచ్చును. మరియు వారు
ప్రభువు చేత విమోచింపబడి మొదటి పునరుత్థాన-
మందు పాలు కలిగియున్నారు లేక నిత్యజీవమును
కలిగియున్నారు.
25 మరియు చిన్నపిల్లలు కూడ నిత్యజీవము
కలిగియున్నారు.
26 కానీ చూడుడి మరియు భయపడుడి మరియు

దేవుని యెదుట వణకుడి. ఏలయనగా మీరు వణక వలసియున్నారు. ఏలయనగా ఆయనకు వ్యతిరేకముగా తిరుగుబాటు చేయువానిని మరియు వారి పాపములలో మరణించువాని నెవనిని ప్రభువు విమోచించడు. మరిముఖ్యముగా లోకము మొదలయినప్పటి నుండి తమ పాపములలో నశించిన వారందరు కూడ దేవునికి వ్యతిరేకముగా ఇష్ట పూర్వకముగా తిరుగుబాటు చేసిన వారు దేవుని ఆజ్ఞలను ఎరిగియుండి మరియు వాటిని పాటించని వారు మొదటి పునరుత్థానమందు పాలు లేని వారు వీరే.

27 కాబట్టి మీరు వణకనవసరము లేదా? ఏలయనగా అట్టి వారెవరికీ రక్షణ రాదు. ఏలయనగా అట్టి వారినెవ్వరినీ ప్రభువు విమోచించి-యుండలేదు. అవును లేక అట్టి వారిని ప్రభువు విమోచించ లేడు. ఏలయనగా అతడు తనను-తాను తిరస్కరించ లేడు. ఏలయనగా అది దాని, దావాను కలిగియున్నప్పుడు అతడు న్యాయమును తిరస్కరించలేడు.

28 మరియు ఇప్పుడు ప్రభువు యొక్క రక్షణ ప్రతి జనము, వంశము, భాష మరియు ప్రజలకు ప్రకటించబడు సమయము వచ్చునని నేను మీతో చెప్పుచున్నాను.

29 అవును ప్రభువా, నీ కావలి వారు తమ స్వరమును పైకెత్తుదురు. వారు ఏక స్వరముతో కలసి పాడుదురు. ఏలయనగా ప్రభువు సీయోనును తిరిగి తెచ్చునప్పుడు వారు ముఖాముఖిగా చూచెదరు.

30 యెరూషలేము యొక్క వ్యర్థ ప్రదేశములారా సంతోషించుడి, కలసిపాడుడి. ఏలయనగా ప్రభువు తన జనులను ఓదార్చెను. ఆయన యెరూషలేమును విమోచించెను.

31 ప్రభువు తన పరిశుద్ధ బాహువును సమస్త దేశముల కన్నుల యెదుట బయలుపరచెను. మరియు భూమి యొక్క అంచులన్నియు మన దేవుని యొక్క రక్షణను చూచును.

## అధ్యాయము 16

*దేవుడు మనుష్యులను వారి తప్పిపోయిన మరియు పతనమైన స్థితి నుండి విమోచించును—శరీర-సంబంధులు వారు విమోచన లేనట్లే యుందురు—అంతము లేని జీవమునకు లేక అంతము లేని శిక్షకు క్రీస్తు ఒక పునరుత్థానమును తెచ్చును. సుమారు క్రీ. పూ. 148. సం.*

మరియు ఇప్పుడు ఇది జరిగెను, అబినడై ఈ మాటలు పలికిన తరువాత అతడు తన చేయి ముందుకు చాచెను మరియు చెప్పెను: మన-మందరము ప్రభువు యొక్క రక్షణను చూచు సమయము వచ్చును. అప్పుడు ప్రతి జనము, వంశము, భాష, మరియు ప్రజలు ముఖాముఖిగా చూచెదరు మరియు ఆయన, తీర్పులు న్యాయ-మైనవని దేవుని యెదుట ఒప్పుకొందురు.

2 మరియు అప్పుడు దుర్మార్గులు బయటికి త్రోసి-వేయబడుదురు. మరియు వారు ప్రలాపించుటకు మరియు ఏడ్చుటకు మరియు రోదన చేయుట మరియు తమ పండ్లు కొరుకుటకు కారణము కలిగియుందురు. మరియు ఇది వారు ప్రభువు యొక్క స్వరమును ఆలకించకుండుటను బట్టియే. కాబట్టి ప్రభువు వారిని విమోచించడు.

3 ఏలయనగా వారు శరీర సంబంధులు మరియు అపవాది యొక్క సంబంధులు మరియు అపవాది వారిపై అధికారము కలిగియుండును. మరి-ముఖ్యముగా మన మొదటి తల్లి దండ్రులను మోసగించిన ఆ పురాతన సర్పము కూడ. అది వారి పతనమునకు కారణమాయెను. అది సమస్త మనుష్యజాతి శరీర సంబంధులు, కామాతురులు, అపవాది సంబంధులు అగుటకు మంచి నుండి చెడును తెలుసుకొని, అపవాదికి తమను లోబరచుకొనుటకు కారణమాయెను.

4 ఆ విధముగా మనుష్యజాతి అంతయు తప్పి-పోయెను. మరియు ఇదిగో వారి తప్పిపోయిన మరియు పడిపోయిన స్థితి నుండి తన జనులను దేవుడు విమోచించని యెడల, వారు నిరంతరము తప్పిపోయి ఉండే వారు.

5 కానీ తన స్వంత శరీర సంబంధమైన స్వభావము నందు కొనసాగి మరియు పాపము యొక్క మార్గములందు మరియు దేవునికి వ్యతిరేకముగా తిరుగుబాటు నందు పోవు వాడు తన పతన స్థితిలో నిలిచియుండును. మరియు అపవాది అతనిపై సమస్త అధికారము కలిగి-యుండును అని జ్ఞాపకము చేసుకొనుము.

కాబట్టి దేవునికి శత్రువైయుండి అతడు అసలు
విమోచన చేయబడ నట్లే ఉండును. మరియు
అపవాది కూడ దేవునికి శత్రువైయున్నాడు.
6 మరియు ఇప్పుడు రాబోవు క్రియలను గూర్చి
అవి ఇదివరకే వచ్చియున్నట్లు మాట్లాడిన క్రీస్తు,
లోకములోనికి వచ్చియుండని యెడల అసలు
విమోచన ఉండదు.
7 మరియు సమాధికి ఏ విజయము లేకుండునట్లు
మరియు మరణమునకు ఎట్టి ముల్లు లేకుండునట్లు,
క్రీస్తు మృతుల నుండి లేచి యుండని యెడల, లేక
మరణము యొక్క బంధకములను త్రెంచియుండని
యెడల పునరుత్థానము ఉండదు.
8 కానీ పునరుత్థానమున్నది మరియు మరణము
యొక్క ముల్లు క్రీస్తు నందు మ్రింగి వేయబడినది;
కాబట్టి సమాధికి విజయము లేదు.
9 ఆయన లోకము యొక్క వెలుగు మరియు
జీవమైయున్నాడు. మరిముఖ్యముగా అంతములేని
ఎన్నడు చీకటి కాని ఒక వెలుగు. మరిముఖ్యముగా
అంతములేని ఇక ఏ మాత్రము మరణముండని
ఒక జీవము కూడ.
10 ఈ అశాశ్వతమైనది కూడ శాశ్వతమును
ధరించుకొనును. మరియు ఈ క్షయమైనది
అక్షయతను ధరించుకొనును. మరియు అవి
మంచివే కాని లేక చెడ్డవే గాని వారి క్రియలను బట్టి
ఆయన ద్వారా తీర్పుతీర్చ బడుటకు దేవుని
యొక్క న్యాయస్థానము యెదుట నిలువబడుటకు
తేబడుదురు—
11 అవి మంచివైన యెడల, అంతము లేని జీవము
మరియు సంతోషము యొక్క పునరుత్థానము-
నకు. మరియు అవి చెడ్డవైన యెడల, వారిని శిక్షా-
విధి యొక్క స్థితికి వారిని లోబరిచిన అపవాదికి
అప్పగించబడినవారై అంతము లేని శిక్ష యొక్క
పునరుత్థానమునకు—
12 వారి శరీర సంబంధమైన చిత్తములు మరియు
కోరికలను బట్టి వెళ్ళిన వారై, కనికరము యొక్క
బాహువులు వారి వైపు చాచబడియుండగా
ఎన్నడును ప్రభువు నామమున ప్రార్థన చేయక,
ఏలయనగా కనికరము యొక్క బాహువులు వారి
వైపు చాచబడెను మరియు వారు దానిని
అంగీకరించ లేదు. వారు తమ దోషములను బట్టి
హెచ్చరింపబడిరి మరియు అయినప్పటికినీ వారు
వాటి నుండి వెడలిపో లేదు. మరియు పశ్చాత్తాపము
పొందుటకు వారు ఆజ్ఞాపించబడిరి మరియు
అయినప్పటికినీ వారు పశ్చాత్తాపము పొందలేదు.
13 మరియు ఇప్పుడు మీ పాపములను గూర్చి
మీరు వణకి మరియు పశ్చాత్తాపము పొందవలెను.
మరియు కేవలము క్రీస్తు నందు మరియు ద్వారానే
మీరు రక్షింపబడగలరని జ్ఞాపకము చేసుకొన-
వలెను కదా?
14 కాబట్టి మీరు మోషే ధర్మశాస్త్రమును బోధించిన
యెడల, అది రాబోవు పరిణామముల యొక్క ఒక
నీడ అని కూడ బోధించుడి—
15 నిజముగా శాశ్వత తండ్రి అయిన ఆ ప్రభువైన
క్రీస్తు ద్వారానే విమోచన వచ్చునని వారికి
బోధించుడి. ఆమేన్.

## అధ్యాయము 17

*అబినడై యొక్క మాటలను ఆల్మా విశ్వసించును మరియు వ్రాయును—అబినడై అగ్ని ద్వారా మరణమును అనుభవించును—తన హంతకుల-పైన వ్యాధి మరియు అగ్ని ద్వారా మరణమును అతడు ప్రవచించును. సుమారు క్రీ. పూ. 148. సం.*

మరియు ఇప్పుడు ఇది జరిగెను, అబినడై ఈ
మాటలను ముగించినప్పుడు యాజకులు అతనిని
పట్టుకొని మరియు అతడు చంపబడునట్లు చేయ-
వలెనని రాజు ఆజ్ఞాపించెను.
2 కానీ వారి మధ్య ఆల్మా అను పేరుగల ఒకడు
అక్కడ ఉండెను. అతడు నీఫై యొక్క వంశస్థుడు
కూడ అయి ఉండెను. మరియు అతడు ఒక
యౌవనస్థుడయి ఉండి, మరియు అతడు అబినడై
పలికిన మాటలను విశ్వసించెను. ఏలయనగా వారికి
వ్యతిరేకముగా అబినడై సాక్ష్యమిచ్చిన దుర్నీతిని
గూర్చి అతడు ఎరిగియుండెను; కాబట్టి అతడు
అబినడైతో కోపముగా ఉండవద్దని, కానీ అతనిని
సమాధానముతో పోవుటకు అనుమతించుమని
రాజును బ్రతిమాలుకొనుట మొదలుపెట్టెను.
3 కానీ రాజు మరి ఎక్కువ కోపపడెను. మరియు
ఆల్మా వారి మధ్య నుండి బయటికి త్రోసివేయ-
బడునట్లు చేసెను. మరియు వారతనిని
సంహరించునట్లు తన సేవకులను అతని వెనుక
పంపెను.
4 కానీ అతడు వారి నుండి పారిపోయెను,

మరియు వారతనిని కనుగొనకుండునట్లు అతడు తనను దాచుకొనెను. మరియు అతడు అనేక దినములు పాటు దాగియుండి అబినడై పలికిన మాటలన్నీ వ్రాసెను.

5 మరియు ఇది జరిగెను, రాజు తన భటులను అబినడైని చుట్టునట్లు మరియు అతనిని పట్టుకొనునట్లు చేసెను. మరియు వారతనిని కట్టివేసిరి మరియు చెరసాల యందు వేసిరి.

6 మరియు మూడు దినముల తర్వాత తన యాజకులతో సంప్రదించినవాడై అతనిని తన ముందుకు తిరిగి తేబడునట్లు అతడు చేసెను.

7 మరియు అతడు అతనితో చెప్పెను: అబినడై మేము నీకు వ్యతిరేకముగా ఒక నేరారోపణ కనుగొనియున్నాము. మరియు నీవు మరణమునకు పాత్రుడవు.

8 ఏలయనగా దేవుడు తానే నరుల యొక్క సంతానము మధ్యకు దిగి రావలెనని నీవు చెప్పియున్నావు. మరియు ఇప్పుడు ఈ కారణమును బట్టి నన్ను మరియు నా జనులను గూర్చి నీవు చెడు పలికిన మాటలన్నీ నీవు తిరిగి తీసుకుంటేనే తప్ప నీవు చంపబడుదువు.

9 ఇప్పుడు అబినడై అతనితో చెప్పెను: ఈ జనులను గూర్చి నేను నీతో పలికిన మాటలను నేను వెనుకకు తీసుకొనననని నేను నీతో చెప్పుచున్నాను. ఏలయనగా అవి సత్యమై యున్నవి. మరియు వాటి వాస్తవమును నీవు తెలుసుకొనునట్లు నేను నీ చేతులలో పడునట్లు నాకై నేనుగా చేసుకొంటిని.

10 అవును మరియు నేను మరణము వరకు కూడ అనుభవించెదను మరియు నేను నా మాటలను వెనుకకు తీసుకొనను మరియు అవి నీకు వ్యతిరేకముగా ఒక సాక్ష్యమువలే నిలువబడును. మరియు నీవు నన్ను సంహరించిన యెడల నీవు ఒక నిర్దోషి యొక్క రక్తమును చిందించెదవు. మరియు అంత్య దినమున ఇది కూడ నీకు వ్యతిరేకముగా ఒక సాక్ష్యమువలే నిలచును.

11 మరియు ఇప్పుడు రాజైన నోవాహ్ అతనిని విడుదల చేయబోయెను. ఏలయనగా అతడు అతని మాటలకు భయపడెను. ఏలయనగా దేవుని యొక్క తీర్పులు అతనిపై వచ్చునని అతడు భయపడెను.

12 కానీ యాజకులు అతనికి వ్యతిరేకముగా తమ స్వరములను పైకెత్తిరి. మరియు అతనిపై నేరారోపణ చేయుట మొదలు పెట్టి ఇట్లు చెప్పిరి: అతడు రాజును అవమానపరచెను. కాబట్టి రాజు అతనికి వ్యతిరేకముగా కోపమందు పురికొల్పబడెను. మరియు అతడు సంహరింపబడునట్లు అతడు అతనిని అప్పగించెను.

13 మరియు ఇది జరిగెను, వారతనిని పట్టుకొనిరి. మరియు అతనిని కట్టి వేసిరి. మరియు మరిముఖ్యముగా మరణమగువరకు అతని చర్మమును కాలుచున్న కొమ్మలతో కొరడా దెబ్బలు కొట్టిరి.

14 మరియు ఇప్పుడు మంటలు అతనిని కాల్చుచున్నప్పుడు అతడు వారికి కేకవేసి చెప్పెను:

15 ఇదిగో మీరు నాకు చేసినట్లే కూడ నేను అనుభవించుచున్న బాధలను అగ్ని చేత మరణము యొక్క బాధలు కూడ అనేకులు అనుభవించునట్లు నీ సంతానమునకు చేయునట్లు జరుగును. మరియు ఇది వారి దేవుడైన ప్రభువు యొక్క రక్షణ యందు వారు విశ్వాసించుటను బట్టియే.

16 మరియు ఇది జరుగును, మీ పాపములను బట్టి మీరు అన్నిరకములైన వ్యాధులతో మొత్తబడుదురు.

17 అవును మరియు మీరు ప్రతి చేతి పైనను మొత్త బడుదురు మరియు అడవి మందల చేత భయంకరమైన మరియు అడవి మృగముల చేత తరుమబడునట్లు కూడ ముందుకు మరియు వెనుకకు తరుమబడుదురు మరియు చెదరగొట్టబడుదురు.

18 మరియు ఆ దినమందు మీరు వేటాడబడుదురు మరియు మీరు మీశతృవుల చేతి ద్వారా పట్టుకొనబడుదరు. మరియు అప్పుడు నేను బాధపడుచున్నట్టు అగ్నిద్వారా మరణము యొక్క బాధలను మీరు అనుభవించెదరు.

19 ఆ విధముగా తన జనులను నాశనము చేయువారి పైన దేవుడు పగతీర్చుకొనును. ఓ దేవా నా ఆత్మను తీసుకొనుము.

20 మరియు ఇప్పుడు అబినడై ఈ మాటలు చెప్పినప్పుడు అగ్ని చేత మరణమును అనుభవించిన వాడై, అవును తన మరణము ద్వారా తన మాటల యొక్క సత్యమునకు ముద్రవేసిన వాడై, అతడు దేవుని ఆజ్ఞలను తిరస్కరించలేదు, కావున చంపబడిన వాడై అతడు పడిపోయెను.

## అధ్యాయము 18

*ఆల్మా రహస్యముగా బోధించును — అతడు బాప్తీస్మము యొక్క నిబంధనను వివరించును మరియు మోర్మన్ యొక్క జలములలో బాప్తీస్మమిచ్చును — అతడు క్రీస్తు యొక్క సంఘమును నిర్మించును మరియు యాజకులను నియమించును — వారు తమను తాము పోషించుకొందురు మరియు జనులకు బోధించుదురు — ఆల్మా మరియు అతని జనులు రాజైన నోవాహ్ నుండి అరణ్యములోనికి పారిపోవుదురు. సుమారు క్రీ. పూ. 147—145. సం.*

మరియు ఇప్పుడు ఇది జరిగెను, రాజైన నోవాహ్
యొక్క సేవకుల నుండి పారిపోయిన ఆల్మా
తన పాపములు మరియు దోషములను గూర్చి
పశ్చాత్తాపము పొందెను. మరియు జనుల మధ్య
రహస్యముగా వెళ్ళెను, మరియు అబినడై యొక్క
మాటలను బోధించుట ప్రారంభించెను—
2 మరిముఖ్యముగా రాబోవు దానిని గూర్చి
మరియు మృతుల పునరుత్థానమును మరియు క్రీస్తు
యొక్క శక్తి మరియు శ్రమలు మరియు మరణము
మరియు ఆయన, పునరుత్థానము మరియు
పరలోకము లోనికి ఆరోహణము ద్వారా తేబడు
విమోచనను గూర్చి కూడ.
3 మరియు అతని మాట వినువారందరికి అతడు
బోధించెను మరియు అది రాజు యొక్క జ్ఞానము-
నకు రాకుండునట్లు అతడు వారికి రహస్యముగా
బోధించెను మరియు అనేకులు అతని మాటలను
విశ్వసించిరి.
4 మరియు ఇది జరిగెను, అతనిని ఎంతమంది
విశ్వసించిరో, వారు మోర్మన్ అని పిలువబడిన ఒక
స్థలమునకు వెళ్ళిరి, అది దాని పేరును రాజు నుండి
పొందెను, దేశము యొక్క సరిహద్దులలో ఉండి
సంవత్సరములో అనేక సమయములు అడవి
మృగములచే దాడి చేయబడుచుండెను.
5 ఇప్పుడు అక్కడ మోర్మన్ నందు ఒక శుద్ధమైన
నీటి ఊట ఒకటి యుండెను. మరియు ఆల్మా
అక్కడికి వెళ్ళెను. అక్కడ నీటి సమీపమున చిన్న
చెట్లపొద ఒకటి ఉండెను. అక్కడ అతడు పగటి
సమయమందు రాజు యొక్క వెదుకులాటల నుండి
తనను దాచుకొనెను.
6 మరియు ఇది జరిగెను, అతని యందు
విశ్వసించిన వారందరు అతని మాటలు వినుటకు
అక్కడికి వెళ్ళిరి.
7 మరియు ఇది జరిగెను, అనేక దినముల
తరువాత ఆల్మా యొక్క మాటలు వినుటకు మోర్మన్
స్థలమందు ఒక మంచి సంఖ్య అక్కడ కలసి సమ-
కూడిరి; అవును అతని మాట యందు విశ్వసించిన
వారందరు అతనిని వినుటకు కలసి సమకూడిరి.
మరియు అతడు వారికి బోధించెను మరియు
వారికి పశ్చాత్తాపము మరియు విమోచన మరియు
ప్రభువు పైన విశ్వాసమును బోధించెను.
8 మరియు ఇది జరిగెను, అతడు వారితో చెప్పెను:
ఇదిగో మోర్మన్ యొక్క జలములు ఇక్కడున్నవి
(ఏలయనగా అవి ఆ విధముగా పిలువ బడినవి)
మరియు ఇప్పుడు మీరు దేవుని యొక్క
సముదాయములోనికి రావలెనని మరియు ఆయన,
జనులని పిలువబడుటకు కోరిక కలిగి యున్నారు
మరియు అవి తేలికగునట్లు ఒకరి భారములు
ఒకరు భరించుటకు ఇష్టపడుచున్నందున;
9 అవును మరియు మీరు దుఃఖించు వారితో
దుఃఖపడుటకు, అవును ఆదరణ యొక్క
అవసరములో ఉన్నవారిని ఆదరించుటకు మరియు
మీరు దేవుని ద్వారా విమోచింపబడునట్లు, మరియు
మొదటి పునరుత్థానము వారిలో లెక్కింపబడుటకు
మీరు నిత్యజీవము కలిగి యుండుటకు, మరణము
వరకు కూడ మీరు ఉండు అన్ని సమయములలో
మరియు అన్ని విషయములలో మరియు అన్ని
స్థలములలో దేవునికి సాక్షులుగా నిలబడుటకు
ఇష్టపడుచున్నారు—
10 ఇప్పుడు నేను మీతో చెప్పుచున్నాను. ఇది
మీ హృదయముల యొక్క కోరిక అయిన యెడల,
ఆయన మీ పైన తన ఆత్మను అధిక విస్తారముగా
కుమ్మరించునట్లు మీరు ఆయనను సేవించుదురని
మరియు ఆయన, ఆజ్ఞలు పాటించుదురని
మీరు ఆయనతో ఒక నిబంధనలోనికి ప్రవేశించి-
యున్నారు. కావున ఆయన యెదుట ఒక సాక్షిగా
ప్రభువు నామమందు బాప్తీస్మము పొందుటకు
వ్యతిరేకముగా మీరేమి కలిగియున్నారు?
11 మరియు ఇప్పుడు జనులు ఈ మాటలను
వినినప్పుడు, వారు తమ చేతులతో సంతోషము-
నకు చప్పట్లు కొట్టిరి మరియు కేకవేసిరి: మా
హృదయముల యొక్క కోరిక ఇదే.
12 మరియు ఇప్పుడు ఇది జరిగెను, ఆల్మా,

హీలమ్‌ను తీసుకొనెను (అతడు మొదటి వారిలో ఉండెను) మరియు వెళ్ళి మరియు నీటి యందు ముందు నిలబడెను. మరియు ఇట్లు చెప్పుచూ కేకవేసెను: ఓ ప్రభువా హృదయ పరిశుద్ధతతో అతడు నీ పని చేయునట్లు నీ సేవకునిపై నీ ఆత్మను క్రుమ్మరించుము.

13 మరియు అతడు ఈ మాటలు చెప్పినప్పుడు ప్రభువు యొక్క ఆత్మ అతనిపై ఉండెను. మరియు అతడు చెప్పెను: హీలమ్, సర్వశక్తిమంతుడైన దేవుని నుండి అధికారము కలిగియుండి నేను, నీకు అశాశ్వతమైన శరీరము విషయమై నీవు మరణించు వరకు ఆయనను సేవించుటకు, నీవు ఒక నిబంధనలోనికి ప్రవేశించినట్లు ఒక సాక్ష్యముగా బాప్తీస్మమిచ్చుచున్నాను, మరియు ప్రభువు యొక్క ఆత్మ నీపై క్రుమ్మరింపబడును గాక. మరియు లోకము పునాది నుండి ఆయన సిద్ధము చేసిన క్రీస్తు యొక్క విమోచన ద్వారా ఆయన నీకు నిత్యజీవమును అనుగ్రహించును గాక.

14 మరియు ఆల్మా ఈ మాటలు చెప్పిన తరువాత ఆల్మా మరియు హీలమ్ ఇద్దరు నీటిలో పాతిపెట్టబడిరి. మరియు ఆత్మతో నింపబడిన వారై వారు లేచి నీటిలో నుండి సంతోషించుచూ బయటికి ముందుకు వచ్చిరి.

15 మరియు తిరిగి ఆల్మా మరి యొకనిని తీసుకొనెను. మరియు నీటి లోనికి రెండవసారి ముందుకు వెళ్ళెను. మరియు మొదటి వాని వలే అతనికి బాప్తీస్మమిచ్చెను, కేవలము అతడు తనను తిరిగి నీటి యందు పాతిపెట్టుకొనలేదు.

16 మరియు ఈ మాదిరిని అతడు మోర్మన్ స్థలమునకు వెళ్ళిన ప్రతివానికి బాప్తీస్మమిచ్చెను. మరియు వారు సంఖ్యలో రెండు వందల నాలుగు ఆత్మలు, అవును మరియు వారు మోర్మన్ జలములలో బాప్తీస్మము పొందిరి. మరియు దేవుని కృపతో నింపబడిరి.

17 మరియు ఆ సమయము నుండి ముందుకు వారు దేవుని యొక్క సంఘమని లేక క్రీస్తు యొక్క సంఘమని పిలువబడిరి. మరియు ఇది జరిగెను, దేవుని యొక్క శక్తి మరియు అధికారము ద్వారా బాప్తీస్మము పొందిన వారు ఆయన సంఘమునకు చేర్చబడిరి.

18 మరియు ఇది జరిగెను, దేవుని యొద్ద నుండి అధికారము గలవాడై, ఆల్మా యాజకులను నియమించెను. వారికి బోధించుటకు మరియు దేవుని యొక్క రాజ్యమునకు సంబంధించిన సూక్తులను వారికి బోధించుటకు వారి సంఖ్యలో ప్రతి ఏబది మందికి ఒక యాజకుని కూడ ఆయన నియమించెను.

19 మరియు అతడు బోధించిన మరియు పరిశుద్ధ ప్రవక్తల నోటి ద్వారా పలుకబడినవి తప్ప మరేమియు వారు బోధించరాదని ఆయన వారికాజ్ఞాపించెను.

20 అవును పశ్చాత్తాపము మరియు తన జనులను విమోచించు ఆ ప్రభువు పైన విశ్వాసము తప్ప మరేదియు వారు బోధించరాదని కూడ అతడు వారికాజ్ఞాపించెను.

21 మరియు ఒకనితో మరొకనికి ఎట్టి వివాదములు ఉండరాదని, కానీ ఒకే విశ్వాసము మరియు ఒకే బాప్తీస్మము కలిగియుండి, ఒకరి యెడల ఒకరు ఐక్యత యందు మరియు ప్రేమ యందు వారి హృదయములు కలసి మెలసియుండి వారు ఒక్క లాగునే ముందుకు చూడవలెనని అతడు వారిని ఆజ్ఞాపించెను.

22 మరియు ఆ విధముగా అతడు వారిని బోధించుటకు ఆజ్ఞాపించెను. మరియు ఆ విధముగా వారు దేవుని సంతానమైరి.

23 మరియు వారు సబ్బాతుదినమును ఆచరించవలెనని మరియు దానిని పరిశుద్ధముగా ఉంచవలెనని మరియు ప్రతిదినము వారు తమ దేవుడైన ప్రభువునకు కృతజ్ఞతలు చెల్లించవలెనని కూడ అతడు వారిని ఆజ్ఞాపించెను.

24 మరియు అతడు నియమించిన యాజకులు తమ పోషణ నిమిత్తము తమ స్వంత చేతులతో పని చేయవలెనని కూడ అతడు వారిని ఆజ్ఞాపించెను.

25 మరియు జనులకు బోధించుటకు మరియు వారి దేవుడైన ప్రభువును ఆరాధించుటకు వారు తమను కలసి సమకూడునట్లు ప్రతివారమందు ప్రత్యేకపరచబడిన ఒకదినము ఉండెను మరియు ఇంకను అది వారిశక్తి యందు ఉన్నంత మట్టుకు ఎంత తరచుగా వీలయిన అంత తరచుగా తమను కలసి సమకూడవలెను.

26 మరియు యాజకులు తమ పోషణ నిమిత్తము జనులపై ఆధార పడకూడదు; కానీ వారు దేవుని నుండి శక్తి మరియు అధికారముతో బోధించునట్లు

దేవుని జ్ఞానము కలిగియుండి వారు ఆత్మ యందు బలముగా ఎదుగునట్లు వారి శ్రమ నిమిత్తము వారు దేవుని కృపను పొందవలసియున్నారు.
27 మరియు తిరిగి ప్రతివాడు తాను కలిగియున్న-దానిని బట్టి సంఘము యొక్క జనులు తమ ఆస్థిని పంచుకొనవలెనని ఆల్మా ఆజ్ఞాపించెను. అతడు అధిక విస్తారముగా కలిగియున్న యెడల, అతడు అధిక విస్తారముగా పంచవలెను, మరియు కొద్దిగా కలవాని నుండి అయితే కొద్దిగా కోరవలెను, మరియు లేని వానికి ఇయ్యవలెను.
28 మరియు అట్లు వారు తమ ఆస్థిని దేవుని వైపు తమ స్వంత స్వతంత్ర చిత్తము మరియు దేవుడు మరియు అవసరములో నున్న ఆ యాజకులు, అవును మరియు ప్రతి అక్కర కలిగిన దిగంబరి-యైన ఆత్మ యెడల, మంచి కోరికలను బట్టి పంచ-వలెను.
29 మరియు దేవుని చేత ఆజ్ఞాపించబడిన వాడై అతడు దీనిని వారితో చెప్పెను. మరియు వారు వారి అక్కరలు మరియు వారి కోరికలను బట్టి ఒకనికొకడు ఐహికముగాను మరియు ఆత్మీయము-గాను పాలు పంచుకొనుచూ దేవుని యెదుట న్యాయముగా నడిచిరి.
30 మరియు ఇప్పుడు ఇది జరిగెను, ఇదంతయు మోర్మన్ నందు మరిముఖ్యముగా మోర్మన్ యొక్క జలముల యొద్ద, మోర్మన్ యొక్క జలముల దగ్గర-నున్న అడవి యందు చేయబడెను. అవును మోర్మన్ యొక్క స్థలము, మోర్మన్ యొక్క జలములు, మోర్మన్ యొక్క అడవి వారి విమోచకుని యొక్క జ్ఞానమునకు వచ్చిన వారి కన్నులకు అవి ఎంత సుందరమైనవి. అవును అవి ఎంత ధన్యమైనవి. ఏలయనగా అవి నిరంతరము ఆయన స్తుతికి పాటలు పాడును.
31 మరియు ఈ క్రియలు రాజు యొక్క జ్ఞానము-నకు రాకుండునట్లు దేశము యొక్క సరిహద్దుల యందు చేయబడెను.
32 కానీ ఇదిగో ఇది జరిగెను, రాజు జనుల మధ్య ఒక కదలికను కనుగొనిన వాడై వారిని కనిపెట్టుటకు తన సేవకులను పంపించెను. కాబట్టి ప్రభువు యొక్క వాక్యమును వినుటకు తమను కలసి సమకూడుచున్న దినమున వారు రాజుచే కనుగొనబడిరి.
33 మరియు ఇప్పుడు ఆల్మా తనకు వ్యతిరేకముగా జనులను పురిగొలుపు చున్నాడని రాజు చెప్పెను. కాబట్టి వారిని నాశనము చేయుటకు అతడు తన సైన్యమును పంపెను.
34 మరియు ఇది జరిగెను, రాజు యొక్క సైన్యము యొక్క రాకను గూర్చి ఆల్మా మరియు ప్రభువు యొక్క జనులు తెలియజేయబడిరి. కాబట్టి వారు తమ గుడారములను మరియు తమ కుటుంబములను తీసుకొని మరియు అరణ్యము-లోనికి వెడలిపోయిరి.
35 మరియు వారు సంఖ్యలో సుమారు నాలుగు వందల యేబది ఆత్మలు.

## అధ్యాయము 19

*గిడియన్ రాజైన నోవాహ్‌ను సంహరించుటకు ప్రయత్నించును — లేమనీయులు దేశముపై దండెత్తుదురు — రాజైన నోవాహ్ అగ్ని ద్వారా మరణమును అనుభవించును — లింహై ఒక సామంత రాజుగా పరిపాలించును. సుమారు క్రీ. పూ. 145—121. సం.*

మరియు ఇది జరిగెను, ప్రభువు యొక్క జనుల కొరకు వ్యర్థముగా వెదకినవారై రాజు యొక్క సైన్యములు తిరిగివచ్చెను.
2 మరియు ఇప్పుడు ఇదిగో, రాజు యొక్క సైన్యములు చిన్నవి. ఏలయనగా అవి తగ్గిపోయెను మరియు జనులలో మిగిలిన వారి మధ్య ఒక చీలిక ఉండుట మొదలాయెను.
3 మరియు చిన్నభాగము రాజుకు వ్యతిరేకముగా బెదిరింపులనిచ్చుట మొదలుపెట్టెను మరియు వారి మధ్య ఒక గొప్ప వివాదము ఉండుట మొదలాయెను.
4 మరియు ఇప్పుడు వారి మధ్య గిడియన్ అను పేరుగల ఒక మనుష్యుడు ఉండెను. మరియు అతడు ఒక బలవంతుడైన మనుష్యుడు మరియు రాజునకు శత్రువైయుండెను కాబట్టి అతడు తన ఖడ్గమును దూసెను మరియు అతడు రాజును సంహరించుదునని తన కోపమందు ఒట్టు పెట్టు-కొనెను.
5 మరియు ఇది జరిగెను, అతడు రాజుతో పోరాడెను. మరియు అతడు తనను ఓడించ-బోవుట రాజు చూచినప్పుడు అతడు పారిపోయెను

మరియు పరిగెత్తెను మరియు దేవాలయమునకు దగ్గరగా నున్న గోపురముపైకి చేరెను.

6 మరియు గిడియన్ అతనిని తరిమెను మరియు రాజును సంహరించుటకు గోపురముపైకి చేరబోయెను. మరియు రాజు షెమ్లోన్ యొక్క దేశము వైపు చుట్టుచూచెను మరియు ఇదిగో లేమనీయుల యొక్క సైన్యము దేశము యొక్క సరిహద్దులలో ఉండెను.

7 మరియు ఇప్పుడు రాజు తన ఆత్మ యొక్క వేదనలో కేకవేసి చెప్పెను: గిడియన్ నన్ను విడిచి పెట్టుము. ఏలయనగా లేమనీయులు మనపై ఉన్నారు. మరియు వారు మనలను నాశనము చేయుదురు. ఆవును వారు నా జనులను నాశనము చేయుదురు.

8 మరియు ఇప్పుడు రాజు తన స్వంత ప్రాణమును గూర్చి అతడు వ్యాకులము చెందినంత అధికముగా తన జనులను గూర్చి చెందలేదు. అయినప్పటికినీ గిడియన్ అతని ప్రాణమును విడచిపెట్టెను.

9 మరియు వారు లేమనీయుల యెదుట పారిపోవలెనని రాజు జనులను ఆజ్ఞాపించెను. మరియు అతడు తానే వారి ముందు వెళ్ళెను. మరియు వారు తమ స్త్రీలు మరియు తమ పిల్లలతో అరణ్యములోనికి పారిపోయిరి.

10 మరియు ఇది జరిగెను, లేమనీయులు వారిని తరిమిరి. మరియు వారిని పట్టుకొనిరి మరియు వారిని సంహరించుట మొదలుపెట్టిరి.

11 ఇప్పుడు ఇది జరిగెను, పురుషులందరు తమ స్త్రీలను మరియు తమ పిల్లలను వదలి వేయవలెనని మరియు లేమనీయుల యెదుట పారిపోవలెనని రాజు వారిని ఆజ్ఞాపించెను.

12 ఇప్పుడు వారిని వదిలివేయక అయితే వారితో నిలిచి మరియు నశించిపోవుటకు ఇష్టపడిన వారు అనేకులు అక్కడ ఉండిరి. మరియు మిగిలిన వారు వారి భార్యలను మరియు వారి పిల్లలను వదిలిరి మరియు పారిపోయిరి.

13 మరియు ఇది జరిగెను, తమ భార్యలతోను మరియు తమ పిల్లలతోను నిలిచినవారు తమ అందమైన కుమార్తెలు ముందు నిలబడి మరియు వారు తమను సంహరించరాదని లేమనీయులతో బ్రతిమాలుకొనునట్లు చేసిరి.

14 మరియు ఇది జరిగెను, లేమనీయులకు వారిపై కనికరము కలిగెను. ఏలయనగా వారి స్త్రీల యొక్క సౌందర్యము చేత వారు ముగ్ధులైరి.

15 కాబట్టి లేమనీయులు వారి ప్రాణములను విడచిపెట్టిరి మరియు వారిని దాసులుగా తీసుకొనిరి మరియు వారిని వెనుకకు నీఫై యొక్క దేశమునకు తీసుకొనిపోయిరి. మరియు వారు రాజైన నోవాహ్‌ను లేమనీయుల చేతులలోనికి వారు అప్పగించుదురని మరియు వారి ఆస్థిని, వారు కలిగియున్న సమస్తములో సగమును కూడ వారి యొక్క బంగారము మరియు వారి వెండి మరియు వారి సమస్త వెలగల వస్తువుల సగమును అప్పగించివేయవలెనను నియమముల క్రింద వారు దేశమును స్వాధీన పరచుకొనునట్లు వారికి అనుగ్రహించిరి. మరియు ఆ విధముగా సంవత్సరము నుండి సంవత్సరమునకు లేమనీయుల రాజునకు వారు కప్పము కట్టవలెను.

16 మరియు ఇప్పుడు దాసులుగా తీసుకొనబడిన వారి మధ్య రాజు యొక్క కుమారులలో ఒకడు అక్కడ ఉండెను. అతని పేరు లింహై.

17 మరియు ఇప్పుడు తన తండ్రి నాశనము చేయబడరాదని లింహై కోరియుండెను. అయినప్పటికినీ అతడు తాను ఒక నీతిమంతుడైన మనుష్యుడైయుండి తన తండ్రి యొక్క దోషములను గూర్చి ఎరుగకయుండలేదు.

18 మరియు ఇది జరిగెను, రాజు మరియు అతనితోనున్న వారి కొరకు వెదకుటకు గిడియన్ అరణ్యములోనికి మనుష్యులను రహస్యముగా పంపించెను; మరియు ఇది జరిగెను, వారు అరణ్యమందు జనులను రాజు మరియు అతని యాజకులు తప్ప అందరిని కలుసుకొనిరి.

19 ఇప్పుడు వారు నీఫై యొక్క దేశమునకు తిరిగి వెళ్ళుదురని మరియు వారి భార్యలు మరియు వారి పిల్లలు మరియు వారితోఉన్నవారు కూడ సంహరింపబడిన యెడల మరియు వారితో నశించిపోవుటకు కూడ తమ హృదయముల యందు ఒట్టుపెట్టుకొనిరి.

20 మరియు వారు తిరిగి వెళ్ళరాదని రాజు వారిని ఆజ్ఞాపించెను. మరియు వారు రాజుపై కోపముగానుండిరి మరియు అతడు అగ్ని చేత మరణించువరకు కూడ బాధపడునట్లు చేసిరి.

21 మరియు వారు యాజకులను కూడ తీసుకొని మరియు వారిని చంపబోయిరి మరియు వారు వారి యెదుట నుండి పారిపోయిరి.

22 మరియు ఇది జరిగెను, వారు నీఫై యొక్క దేశమునకు తిరిగి వెళ్ళబోవుచుండిరి మరియు వారు గిడియన్ యొక్క మనుష్యులను కలుసుకొనిరి. మరియు గిడియన్ మనుష్యులు వారికి వారి భార్య-లకు మరియు వారిపిల్లలకు జరిగిన దంతయు మరియు వారికి కలిగియున్న దంతటిలో ఒక సగము లేమనీయులకు కప్పముగా చెల్లించుట ద్వారా దేశమును వారు స్వాదీనపరచు కొనునట్లు లేమనీయులు వారికి దయచేసిరని చెప్పిరి.

23 మరియు జనులు తాము రాజును సంహరించి యుంటిమని మరియు అతని యాజకులు వారి నుండి దూరముగా అరణ్యములోనికి పారి-పోయిరని గిడియన్ యొక్క మనుష్యులతో చెప్పిరి.

24 మరియు ఇది జరిగెను, వారు కూటమి ముగించిన తరువాత వారి భార్యలు మరియు వారి పిల్లలు సంహరింపబడలేదు కావున, సంతోషించుచు నీఫై యొక్క దేశమునకు తిరిగి వెళ్ళిరి. మరియు వారు రాజునకు ఏమి చేసి-యున్నారో వారు గిడియన్‌కు చెప్పిరి.

25 మరియు ఇది జరిగెను, తన జనులు వారిని సంహరించరని లేమనీయుల యొక్క రాజు వారితో ఒక ఒట్టు పెట్టుకొనెను.

26 మరియు ఇంకను లింహై, రాజు యొక్క కుమారుడైయుండి, జనుల ద్వారా అతని పై రాజ్యము అనుగ్రహించబడిన వాడై తన జనులు అతనికి ఒక కప్పము, వారు కలిగియున్న అంతటిలో ఒక సగము కూడ చెల్లించవలెనని లేమనీయుల యొక్క రాజుతో ప్రమాణము చేసెను.

27 మరియు ఇది జరిగెను, లింహై రాజ్యమును స్థాపించుటకు మరియు తన జనుల మధ్య సమాధానమును స్థాపించుట మొదలుపెట్టెను.

28 మరియు లేమనీయుల యొక్క రాజు, లింహై యొక్క జనులను దేశమందు తాను ఉంచ-గలుగునట్లు వారు అరణ్యములోనికి వెడలి-పోకుండునట్లు దేశము చుట్టూ భటులను ఉంచెను. మరియు నీఫైయుల నుండి తాను అందుకొన్న కప్పము నుండి అతడు తన భటులను పోషించెను.

29 మరియు ఇప్పుడు లేమనీయులు వారిని తొందర పెట్ట లేదు లేక వారిని నాశనము చేయుటకు ప్రయత్నించలేదు, కావున రాజైన లింహై తన రాజ్యమందు రెండు సంవత్సరముల పాటు నిరంతరమైన సమాధానము కలిగియుండెను.

## అధ్యాయము 20

*కొంతమంది లేమనీయుల కుమార్తెలు నోవాహ్ యొక్క యాజకులచే ఎత్తుకొనిపోబడుదురు—లేమనీయులు లింహై మరియు అతని జనుల పైన యుద్ధము చేయుదురు—లేమనీయుల సైన్యములు వెనుకకు త్రోయబడుదురు మరియు శాంత పరచ-బడుదురు. సుమారు క్రీ. పూ. 145—123. సం.*

ఇప్పుడు లేమనీయుల కుమార్తెలు పాడుటకు మరియు నాట్యము చేయుటకు మరియు తమను సంతోషపరచుకొనుటకు వారు కలసి చేరు ఒక స్థలము అక్కడ షెమ్లోన్ నందు ఉండెను.

2 మరియు ఇది జరిగెను, అక్కడ ఒక దినమున ఒక చిన్న సంఖ్యలో వారు పాడుటకు మరియు నాట్యము చేయుటకు కలసి చేరిరి.

3 మరియు ఇప్పుడు రాజైన నోవాహ్ యొక్క యాజకులు నీఫై యొక్క పట్టణమునకు తిరిగి వెళ్ళుటకు సిగ్గుపడినవారైరి, అవును మరియు జనులు వారిని సంహరించుదురేమోనని కూడ భయపడిరి. కాబట్టి వారి భార్యలు మరియు వారి పిల్లల వద్దకు తిరిగి వెళ్ళుటకు వారు ధైర్యము చేయలేదు.

4 మరియు అరణ్యమందు నిలిచియుండి మరియు లేమనీయుల కుమార్తెలను కనుగొనిన వారై, వారు దాగి మరియు వారి మీద కన్నువేసియుండిరి.

5 మరియు అక్కడ వారిలో కొద్ది మంది మాత్రమే నాట్యము చేయుటకు కలసి చేరి యున్నప్పుడు వారు తమ రహస్య స్థలముల నుండి ముందుకు బయటకు వచ్చిరి మరియు వారిని పట్టుకొనిరి, మరియు వారిని అరణ్యములోనికి తీసుకొని-పోయిరి. మరిముఖ్యముగా లేమనీయుల కుమార్తె-లలో ఇరువది నలుగురిని వారు అరణ్యములోనికి తీసుకొనిపోయిరి.

6 మరియు ఇది జరిగెను, తమ కుమార్తెలు కనబడుట లేదని లేమనీయులు కనుగొని నప్పుడు

వారు లింహై యొక్క జనులపై కోపము తెచ్చు-
కొనిరి. ఏలయనగా అది లింహై యొక్క జనులే అని
వారు తలంచిరి.
7 కాబట్టి వారు వెంటనే తమ సైన్యములను
ముందుకు పంపిరి. అంతేకాకుండా రాజు కూడ
తన జనుల ముందు తానే వెళ్ళెను. మరియు లింహై
యొక్క జనులను నాశనము చేయుటకు వారు నీఫై
యొక్క దేశమునకు ఎక్కివెళ్ళిరి.
8 మరియు ఇప్పుడు లింహై వారిని గోపురము
పైనుండి కనుగొనెను యుద్ధము కొరకు వారి సిద్ధ-
పాటులన్నియు కూడ అతడు కనుగొనెను. కాబట్టి
అతడు తన జనులను కలిపి చేర్చెను మరియు
పొలములందు మరియు అడవులందు వారి కొరకు
దాగి వేచియుండిరి.
9 మరియు ఇది జరిగెను, లేమనీయులు పైకి
వచ్చినప్పుడు లింహై యొక్క జనులు తాము
వేచియున్న స్థలముల నుండి వారి పై పడుట
ప్రారంభించిరి మరియు వారిని సంహరించుట
మొదలుపెట్టిరి.
10 మరియు ఇది జరిగెను, యుద్ధము మిక్కిలి
తీవ్రమాయెను. ఏలయనగా వారు తమ ఎర కొరకు
సింహముల వలె పోట్లాడిరి.
11 మరియు ఇది జరిగెను, లింహై యొక్క జనులు
లేమనీయులను తమ యెదుట నుండి తరిమి-
వేయుటకు మొదలుపెట్టిరి. అయినప్పటికినీ వారు
లేమనీయులలో సగము సంఖ్య అంత కూడ లేరు.
కానీ వారు తమ ప్రాణముల కొరకు మరియు తమ
భార్యల కొరకు మరియు తమ పిల్లల కొరకు
పోరాడిరి. కాబట్టి వారు తమ శక్తినంతటినీ ఉప-
యోగించిరి మరియు ఘటసర్పముల వలే వారు
పోరాడిరి.
12 మరియు ఇది జరిగెను, వారి మృతుల సంఖ్య
మధ్య లేమనీయుల రాజును వారు కనుగొనిరి.
అయినప్పటికినీ గాయపడి మరియు నేలపై విడచి-
వేయబడిన వాడై అతడు మరణించలేదు, అతని
జనులు అంత త్వరగా పారిపోయిరి.
13 మరియు వారు అతనిని తీసుకొనిరి మరియు
అతని గాయములకు కట్టుకట్టిరి మరియు లింహై
యెదుటికి అతనిని తెచ్చిరి మరియు చెప్పిరి: ఇదిగో
లేమనీయుల రాజు ఇక్కడ ఉన్నాడు. అతడు ఒక
గాయమును పొందినవాడై వారి మృతుల మధ్య
పడియుండెను మరియు వారు అతనిని వదలి-
వేసిరి మరియు ఇదిగో మేము అతనిని నీ యొద్దకు
తెచ్చియున్నాము మరియు ఇప్పుడు మమ్ములను
అతనిని సంహరించనిమ్ము.
14 కానీ లింహై వారితో చెప్పెను: మీరతనిని
సంహరించరాదు; కానీ నేనతనిని చూచునట్లు
అతనిని ఇక్కడకు తీసుకొనిరండి. మరియు
వారతనిని తెచ్చిరి. మరియు లింహై అతనితో
చెప్పెను: నాజనులకు వ్యతిరేకముగా యుద్ధము
చేయుటకు ఎక్కివచ్చుటకు మీకేమి కారణ-
మున్నది? ఇదిగో నేను మీతో చేసిన
ప్రమాణమును నాజనులు మీరలేదు. కాబట్టి మీరు
నా జనులకు చేసియున్న ప్రమాణమును ఎందుకు
మీరవలెను?
15 మరియు ఇప్పుడు రాజు చెప్పెను: నీజనులు
నాజనుల యొక్క కుమార్తెలను తీసికొని పోయిరి
కావున, నేను ప్రమాణమును మీరియున్నాను.
కాబట్టి నా కోపములో నీజనులకు వ్యతిరేకముగా
యుద్ధమునకు నాజనులు ఎక్కి వచ్చినట్లు నేను
చేసితిని.
16 మరియు ఇప్పుడు లింహై ఈ విషయమును
గూర్చి ఏమియు వినియుండలేదు, కాబట్టి అతడు
చెప్పెను: నేను నా జనుల మధ్య వెదుకుదును
మరియు ఈ కార్యమును చేసిన వాడెవడైనను
నశించును. కాబట్టి తన జనుల మధ్య ఒక
అన్వేషణను అతడు చేయించెను.
17 ఇప్పుడు ఈ విషయములను గిడియన్ విని-
యున్నప్పుడు, అతడు రాజు యొక్క సేనాపతి
అయి ఉండి అతడు ముందుకు వెళ్ళి మరియు
రాజుతో చెప్పెను: తాళుము మరియు ఈ జనులను
వెదుకవద్దు మరియు ఈ క్రియను గూర్చి వారిపై
నింద వేయవద్దని నేను నీతో చెప్పుచున్నాను.
18 ఏలయనగా ఈ జనులు నాశనము చేయ-
గోరిన నీ తండ్రి యొక్క యాజకులు నీకు
జ్ఞాపకము లేరా? మరియు వారు అరణ్యమందు
లేరా? వారు కాదా లేమనీయుల యొక్క కుమార్తె-
లను దొంగిలించిన వారు?
19 మరియు ఇప్పుడు చూడుము మరియు వారు
మన యెడల సమాధానపడునట్లు అతడు తన
జనులకు చెప్పునట్లు ఈ విషయములను రాజుకు
చెప్పుము. ఏలయనగా మనకు వ్యతిరేకముగా
వచ్చుటకు వారు ఇప్పటికే సిద్ధపడుచున్నారు.
మరియు ఇదిగో మనము కొద్దిగా ఉన్నాము.

20 మరియు ఇదిగో వారు అనేకమైన సైన్యము-
లతో వచ్చుచున్నారు. మరియు రాజు వారిని మన
యెడల, సమాధానపరచని యెడల మనము
నశించెదము.
21 ఏలయనగా అతడు మనకు వ్యతిరేకముగా
ప్రవచించిన అబినడై యొక్క మాటలు నెరవేర-
లేదా—మరియు ఇదంతయు మనము ప్రభువు
యొక్క మాటలను వినకుండుట మరియు
మన దోషముల నుండి తిరుగకుండుట చేతనే
కాదా?
22 మరియు ఇప్పుడు మనము రాజును సమాధాన
పరచుదము మరియు మనము అతనితో చేసిన
ప్రమాణమును మనము నెరవేర్చుదము, ఏలయనగా
మనము మన ప్రాణములను పోగొట్టు కొనుట
కంటే మనము దాస్యములో ఉండుట మంచిది,
కాబట్టి అంత అధిక రక్తపాతమును మనము
అంతము చేయుదము.
23 మరియు ఇప్పుడు తన తండ్రి మరియు
అరణ్యములోనికి పారిపోయిన అతని యాజకు-
లను గూర్చి అన్ని విషయములు లింహై రాజునకు
చెప్పెను. మరియు వారి కుమార్తెలను ఎత్తు కొని-
పోవుటను గూర్చి వారిని ఆరోపించెను.
24 మరియు ఇది జరిగెను, అతని జనుల యెడల,
రాజు సమాధానపడెను. మరియు అతడు వారితో
చెప్పెను: ఆయుధములు లేకుండా మనము నా
జనులను కలుసుకొనుటకు ముందుకు వెళ్ళుదము.
మరియు నాజనులు నీజనులను సంహరించరని
నేను ఒక ప్రమాణముతో ఒట్టు పెట్టుకొను-
చున్నాను.
25 మరియు ఇది జరిగెను, వారు రాజును
వెంబడించిరి. మరియు లేమనీయులను కలుసు
కొనుటకు ఆయుధములు లేకుండా ముందుకు
వెళ్ళిరి. మరియు ఇది జరిగెను, వారు లేమనీయు-
లను కలిసిరి. మరియు లేమనీయుల రాజు వారి
యెదుట తాను వంగెను మరియు లింహై యొక్క
జనుల పక్షమున బ్రతిమాలెను.
26 మరియు లింహై యొక్క జనులను వారు
ఆయుధములు లేకుండా ఉండిరని లేమనీయులు
చూచినప్పుడు వారు వారిపై జాలి తెచ్చుకొనిరి
మరియు వారి యెడల సమాధాన పడిరి.
మరియు తమ రాజుతో తమ స్వదేశమునకు
సమాధానముతో తిరిగి వెళ్ళిరి.

## అధ్యాయము 21

*లింహై యొక్క జనులు లేమనీయులచే దాడి చేయ-
బడి మరియు ఓడించబడుదురు—లింహై యొక్క
జనులు అమ్మోన్‌ను కలుసు కొందురు మరియు
పరివర్తన చెందుదురు—వారు అమ్మోన్‌కు ఇరువది
నాలుగు జెరెడీయుల పలకలను గూర్చి చెప్పుదురు.
సుమారు క్రీ. పూ. 122—121. సం.*

మరియు ఇది జరిగెను, లింహై మరియు అతని
జనులు నీఫై యొక్క పట్టణమునకు తిరిగి వెళ్ళిరి
మరియు తిరిగి దేశమందు సమాధానములో
నివసించుట మొదలుపెట్టిరి.
2 మరియు ఇది జరిగెను, అనేకదినముల తర్వాత
నీఫైయులకు వ్యతిరేకముగా లేమనీయులు కోప-
మందు పురిగొల్పబడుట తిరిగి ప్రారంభమాయెను
మరియు దేశము యొక్క సరిహద్దులలో చుట్టూ
వారు వచ్చుట మొదలుపెట్టిరి.
3 ఇప్పుడు వారు, వారి రాజు లింహైతో చేసిన
ప్రమాణమును బట్టి వారిని సంహరించుటకు
తెగించలేదు. కానీ వారు వారిని చెంపల మీద
కొట్టుదురు మరియు వారిపై అధికారము
చేయుదురు. మరియు వారి వీపులపై బరువైన
భారములు పెట్టి మరియు ఒక మూగ గాడిదను
చేయునట్లు వారు వారిని తరుముట మొదలు-
పెట్టిరి—
4 అవును ప్రభువు యొక్క మాట నెరవేరునట్లు
ఇదంతయు జరిగెను.
5 మరియు ఇప్పుడు నీఫైయుల యొక్క శ్రమలు
గొప్పవైయుండెను మరియు వారు వారి చేతుల
నుండి తమను విడిపించుకొనగల మార్గమేదియు
అక్కడ లేకుండెను ఏలయనగా లేమనీయులు
వారిని ప్రతి వైపున చుట్టియుండిరి.
6 మరియు ఇది జరిగెను, వారి శ్రమలను బట్టి
జనులు రాజుతో సణుగుట మొదలుపెట్టిరి. మరియు
వారికి వ్యతిరేకముగా యుద్ధమునకు వెళ్ళుటకు
కోరుట మొదలుపెట్టిరి మరియు వారు తమ
ఫిర్యాదులతో రాజును తీవ్రముగా బాధించిరి. కాబట్టి
వారు తమ కోరికలను బట్టి పోవునట్లు అతడు
వారికి అనుగ్రహించెను.
7 మరియు వారు తమను తిరిగి కలసి చేరి
మరియు వారి కవచమును ధరించిరి మరియు

వారి దేశము నుండి వారిని తరిమి వేయుటకు లేమనీయులకు వ్యతిరేకముగా ముందుకు వెళ్ళిరి.
8 మరియు ఇది జరిగెను, లేమనీయులు వారిని కొట్టిరి మరియు వారిని వెనుకకు తరిమి వేసిరి మరియు వారిలో అనేకులను సంహరించిరి.
9 మరియు ఇప్పుడు విధవరాలు తన భర్త కొరకు, కుమారుడు మరియు కుమార్తె తన తండ్రి కొరకు మరియు సహోదరులు వారి సహోదరుల కొరకు శోకించుచూ అక్కడ లింహై యొక్క జనుల మధ్య ఒక గొప్ప శోకము మరియు విలాపము ఉండెను.
10 ఇప్పుడు అక్కడ దేశమందు అనేక విధవరాండ్రు ఉండిరి. మరియు వారు దినదినము గొప్పగా శోకించిరి. ఏలయనగా వారి పైన లేమనీయుల యొక్క ఒక గొప్ప భయము వచ్చెను.
11 మరియు ఇది జరిగెను, నిరంతరమైన వారి ఏడ్పులు లింహై యెక్క జనులలో మిగిలిన వారిని లేమనీయులకు వ్యతిరేకముగా కోపమునకు పురిగొల్పెను మరియు వారు యుద్ధమునకు తిరిగి వెళ్ళిరి, కానీ అధిక నష్ఠము భరించుచు వారు తిరిగి వెనుకకు తరుమబడిరి.
12 అవును వారు తిరిగి మూడవ సారి కూడ వెళ్ళిరి. మరియు అదే విధముగా బాధపడిరి. మరియు సంహరింపబడని వారు నీఫై యొక్క పట్టణమునకు తిరిగి వెళ్ళిరి.
13 మరియు వారి శతృవుల కోరికల ప్రకారము దాస్యము యొక్క కాడికి తమను లోబరచుకొనుచు కొట్టబడుటకు తమను అప్పగించుకొనుచు మరియు ముందు వెనుకలకు తరుమ బడుచు భారముతో తమనుతాము ధూళికి కూడ తగ్గించుకొనిరి.
14 మరియు వారు తగ్గింపు యొక్క లోతులకు కూడ తమను తగ్గించుకొనిరి. మరియు వారు దేవునికి బలముగా మొరపెట్టిరి. అవును ఆయన వారిని, వారి శ్రమల నుండి విడిపించునేమోనని దినమంతయు కూడ వారు తమ దేవునికి మొరపెట్టిరి.
15 మరియు ఇప్పుడు వారి దోషముల నిమిత్తము ప్రభువు వారి మొరవినుటకు ఆలస్యముగా నుండెను. అయినప్పటికినీ ప్రభువు వారి మొరలను వినెను మరియు వారు, వారి భారములు తేలిక చేయునట్లు లేమనీయుల హృదయములను మృదువుచేయుట మొదలుపెట్టెను. అయినప్పటికి వారిని దాస్యములో నుండి విడిపించుట మంచిదని ప్రభువు అనుకొనలేదు.
16 మరియు ఇది జరిగెను, వారు దేశమందు కొద్ది కొద్దిగా వర్ధిల్లుట మొదలుపెట్టిరి, మరియు వారు ఆకలితో బాధ పడకుండునట్లు అధిక విస్తారముగా ధాన్యము మరియు గుంపులు మరియు మందలను పెంచుటకు ప్రారంభించిరి.
17 ఇప్పుడు అక్కడ ఒక గొప్ప సంఖ్యలో స్త్రీలు అక్కడ పురుషుల కంటే ఎక్కువగా ఉండిరి, కాబట్టి వారు ఆకలితో నశించిపోకుండునట్లు విధవరాండ్రు మరియు వారి పిల్లల పోషణకు ప్రతి మనుష్యుడు పాలుగొనవలెనని రాజైన లింహై ఆజ్ఞాపించెను. మరియు సంహరింపబడిన వారి యొక్క సంఖ్య గొప్పది కాబట్టి వారు దీనిని చేసిరి.
18 ఇప్పుడు లింహై యొక్క జనులు సాధ్యమైనంత మట్టుకు ఒక్క సమూహముగా కలిసి యుండిరి మరియు వారి ధాన్యము మరియు వారి గొఱ్ఱెలమందలను కాపాడుకొనిరి.
19 మరియు తాను ఏదో విధముగా లేమనీయుల చేతులలోనికి పడుదునేమోనన్న భయముతో తనతో తన భటులను తీసుకొనియుంటేనే తప్ప పట్టణము యొక్క ప్రాకారముల బయట తనకు క్షేమమున్నదని రాజు తానే నమ్మలేదు.
20 మరియు లేమనీయుల యొక్క కుమార్తెలను దొంగిలించి మరియు వారిపై అట్టి గొప్ప నాశనము వచ్చునట్లు చేసిన అరణ్యములోనికి పారిపోయిన ఆయాజకులను వారు ఏదో విధముగా పట్టుకొనునట్లు దేశము చుట్టూ తన జనులు కావలికాయునట్లు అతడు చేసెను.
21 ఏలయనగా వారు వారిని శిక్షించునట్లు వారిని పట్టుకొనుటకు వారు కోరియుండిరి. ఏలయనగా వారు రాత్రి యందు నీఫై యొక్క దేశములోనికి వచ్చి మరియు వారి ధాన్యమును మరియు వారి యొక్క అనేకమైన విలువైన వస్తువులను తీసుకొనిపోయిరి, కాబట్టి వారు, వారి కొరకు దాగి కనిపెట్టిరి.
22 మరియు ఇది జరిగెను, అమ్మోన్ మరియు అతని సహోదరులు దేశములోనికి వచ్చిన సమయము వరకు కూడ లేమనీయులు మరియు లింహై యొక్క జనుల మధ్య అక్కడ ఎట్టి తొందర లేకుండెను.
23 మరియు రాజు పట్టణము యొక్క ద్వారము

బయట తన భటులతో ఉండినవాడై, అమ్మోన్ మరియు అతని సహోదరులను కనుగొనెను మరియు వారిని నోవాహ్ యొక్క యాజకులని తలంచి అందును బట్టి వారు పట్టుకొనబడునట్లు మరియు కట్టివేయబడునట్లు మరియు చెరసాలలో వేయబడునట్లు అతడు చేసెను. మరియు వారు నోవాహ్ యొక్క యాజకులయి ఉండిన యెడల, వారు చంపబడునట్లు అతడు చేసియుండే వాడు.

24 కానీ వారు కారని అయితే వారు తన సహోదరులని మరియు జారహెమ్ల యొక్క దేశము నుండి వచ్చియున్నారని అతడు కనుగొని-నప్పుడు అతడు మిక్కిలి గొప్ప సంతోషముతో నిండిపోయెను.

25 ఇప్పుడు అమ్మోన్ యొక్క రాకకు పూర్వము రాజైన లింహై జారహెమ్ల యొక్క దేశము కొరకు వెదకుటకు ఒక కొద్ది సంఖ్యలో మనుష్యులను పంపియుండెను. కానీ వారు దానిని కనుగొనలేక-పోయిరి మరియు వారు అరణ్యమందు తప్పి-పోయిరి.

26 అయినప్పటికినీ జనులు నివాసమున్న ఒక దేశమును వారు కనుగొనిరి, అవును ఎండిన ఎముకలచే కప్పబడియున్న ఒక దేశము, అవును జనులు నివాసముండిన మరియు నాశనము చేయ-బడిన ఒక దేశము; మరియు వారు అది జారహెమ్ల యొక్క దేశమని తలంచి అమ్మోన్ యొక్క రాకకు కొద్ది దినములు ముందు దేశము యొక్క సరిహద్దులలోనికి వచ్చిచేరి యున్నవారై నీఫై యొక్క దేశమునకు తిరిగి వచ్చిరి.

27 మరియు వారు ఒక వృత్తాంతమును ఎవరి ఎముకలను వారు కనుగొనియున్నారో ఆ జనుల యొక్క ఒక వృత్తాంతమును కూడ వారితో తెచ్చిరి. మరియు అది ముడి లోహము యొక్క పలకలపై చెక్కబడెను.

28 మరియు ఇప్పుడు దాని ద్వారా అట్టి చెక్కడములకు అతడు అర్థము చెప్పగలుగు దేవుని నుండి ఒక బహుమానమును రాజైన మోషైయ కలిగియున్నాడని అమ్మోన్ యొక్క నోటి నుండి తెలుసుకొనినప్పుడు లింహై తిరిగి సంతోషముతో నిండెను. అవును మరియు అమ్మోన్ కూడ సంతోషించెను.

29 అయినప్పటికినీ వారి సహోదరులలో అనేకులు సంహరింపబడినందున అమ్మోన్ మరియు అతని సహోదరులు దుఃఖముతో నిండిరి.

30 మరియు రాజైన నోవాహ్ మరియు అతని యాజకులు దేవునికి వ్యతిరేకముగా అనేక పాపములు మరియు దుర్ణీతులు జనులు చేయునట్లు చేసియుండిరని కూడ మరియు వారు అబినడై యొక్క మరణమును గూర్చి కూడ శోకించిరి మరియు దేవుని బలము మరియు శక్తి మరియు అబినడై ద్వారా పలుకబడిన మాటలపై విశ్వాసము ద్వారా దేవుని యొక్క సంఘమును ఏర్పాటు చేసిన ఆల్మా మరియు అతనితో వెళ్ళిన జనుల యొక్క వెడలిపోవుటను గూర్చి కూడ.

31 అవును వారి వెడలి పోవుటను గూర్చివారు దుఃఖించిరి. ఏలయనగా వారు ఎక్కడకు పారి-పోయిరో వారెరుగరు, ఇప్పుడు వారు సంతోషముగా వారితో చేరి యుండే వారు. ఏలయనగా ఆయనను సేవించుటకు మరియు ఆయన, ఆజ్ఞలను పాటించుటకు వారు తామే ఒక నిబంధనలోనికి ప్రవేశించియున్నారు.

32 మరియు ఇప్పుడు అమ్మోన్ వచ్చినప్పటి నుండి రాజైన లింహై కూడ మరియు అతని జను-లలో అనేకులు కూడ ఆయనను సేవించుటకు మరియు ఆయన, ఆజ్ఞలు పాటించుటకు దేవునితో ఒక నిబంధనలోనికి ప్రవేశించియుండిరి.

33 మరియు ఇది జరిగెను, రాజైన లింహై మరియు అతని జనులలో అనేకులు బాప్తీస్మము పొందుటకు కోరిరి, కానీ దేవుని నుండి అధికారము కలిగిన-వాడెవడు అక్కడ దేశమందు లేకుండెను. మరియు తాను ఒక అయోగ్యుడైన సేవకుడని తలంచుచూ ఈ కార్యమును చేయుటకు అమ్మోన్ నిరాకరించెను.

34 కాబట్టి ప్రభువు యొక్క ఆత్మ కొరకు కనిపెట్టుచూ వారు ఆ సమయమున తమను ఒక సంఘముగా ఏర్పాటు చేసుకొనలేదు, ఇప్పుడు వారు అరణ్యములోనికి పారిపోయిన ఆ ఆల్మా మరియు అతని సహోదరులవలే అగుటకు కోరిరి.

35 వారి సంపూర్ణ హృదయములతో సేవించుటకు వారు సిద్ధముగా ఉన్నారని ఒక సాక్ష్యము మరియు ప్రమాణముగా బాప్తీస్మము పొందుటకు కోరిక కలిగి-యుండిరి. అయినప్పటికినీ వారు సమయమును సాగించిరి. మరియు వారి బాప్తీస్మము యొక్క వృత్తాంతము దీని తరువాత ఇవ్వబడును.

36 మరియు ఇప్పుడు అమ్మోన్ మరియు అతని జనులు మరియు రాజైన లింహై మరియు అతని జనుల యొక్క ఆలోచన అంతయు లేమనీయుల యొక్క చేతుల నుండి మరియు దాస్యము నుండి తమను విడిపించుకొనుటకై ఉండెను.

## అధ్యాయము 22

*లేమనీయుల దాస్యము నుండి జనులు తప్పించు కొనుటకు ప్రణాళికలు వేయబడును— లేమనీయులు మత్తులుగా చేయబడుదురు— జనులు తప్పించుకొందురు. జారహెమ్లకు తిరిగి వెళ్ళుదురు. మరియు రాజైన మోషైయ పరిపాలన-లోనికి వచ్చెదరు. సుమారు క్రీ. పూ. 121—120. సం.*

మరియు ఇప్పుడు ఇది జరిగెను, అమ్మోన్ మరియు రాజైన లింహై వారు ఎట్లు తమను దాస్యము నుండి బయటికి విడుదల చేసుకొనవలెనని జనులతో ఆలోచించుట మొదలుపెట్టిరి. మరియు జను-లందరు తమను కలసి కూడుకొనునట్లు కూడ వారు చేసిరి. మరియు ఆ విషయమును గూర్చి జనుల యొక్క స్వరమును వారు పొందునట్లు వారు దీనిని చేసిరి.

2 మరియు ఇది జరిగెను, వారి స్త్రీలు మరియు పిల్లలు మరియు వారి గుంపులు మరియ వారి మందలు మరియు వారి గుడారములు తీసుకొని మరియు అరణ్యములోనికి వెడలిపోవుట తప్ప దాస్యములో నుండి తమను విడుదల చేసు-కొనుటకు వారు ఏ మార్గమును కనుగొనలేక-పోయిరి. ఏలయనగా లేమనీయులు ఎంతో అధిక సంఖ్యాకులు ఖడ్గము ద్వారా దాస్యము నుండి బయటికి తమను విడిపించుకొనుటకు ఆలోచించిన లింహై యొక్క జనులకు వారితో పోరాడుట అసాధ్యము.

3 ఇప్పుడు ఇది జరిగెను, గిడియన్ ముందుకు వెళ్ళెను మరియు రాజు ముందు నిలిచెను. మరియు అతనితో చెప్పెను: ఇప్పుడు ఓ రాజా మనము, మన సహోదరులైన లేమనీయులతో పోరాడు-చుండినప్పుడు అనేక సార్లు నీవు నా మాటలను ఆలకించియున్నావు.

4 మరియు ఇప్పుడు ఓ రాజా, నేను అప్రయోజకుడనైన సేవకుడనని నీవు నన్ను కనుగొనని యెడల లేక నీవు నా మాటలను ఏ మాత్రమైనను ఇంత వరకు వినియున్న యెడల మరియు అవి నీకు ఉపయోగపడిన యెడల అట్లే ఈ సమయమున కూడ నీవు నా మాటలు విన-వలెనని కూడ నేను కోరుచున్నాను మరియు నేను నీ సేవకుడనై యుందును మరియు ఈ జనులను దాస్యము నుండి బయటికి విడిపించెదను.

5 మరియు అతడు మాట్లాడునట్లు రాజు అతనికి దయచేసెను. మరియు గిడియన్ అతనితో చెప్పెను.

6 పట్టణము యొక్క వెనుక వైపునున్న వెనుక గోడలోనున్న వెనుక దారిని చూడుము. లేమనీయులు లేక లేమనీయుల యొక్క భటులు రాత్రి వేళ మత్తులై యుందురు, కాబట్టి వారు వాటిని రాత్రివేళ అరణ్యములోనికి నడిపించునట్లు వారు తమ మందలను మరియు గుంపులను కలసి చేర్చుకొనవలెనని ఈ జనులందరి మధ్య ఒక ప్రకటన మనము చేయుదము.

7 మరియు నేను నీ ఆజ్ఞ ప్రకారము వెళ్ళుదును మరియు లేమనీయులకు మద్యము యొక్క చివరి కప్పము చెల్లించెదను మరియు వారు మత్తులై యుందురు. మరియు వారు మత్తులై మరియు నిద్రలో ఉన్నప్పుడు వారి శిబిరమునకు ఎడమ ప్రక్కగానున్న రహస్య మార్గము ద్వారా మనము వెళ్ళుదము.

8 ఆ విధముగా మనము, మన స్త్రీలు మరియు మన పిల్లలు, అరణ్యములో మన గుంపులు మరియు మన మందలతో వెడలిపోవుదము. మరియు మనము షైలోమ్ దేశము చుట్టూ ప్రయాణము చేయుదుము.

9 మరియు ఇది జరిగెను, రాజు గిడియన్ యొక్క మాటలను అంగీకరించెను.

10 మరియు తన జనులు వారి మందలను కలిపి చేర్చునట్లు రాజైన లింహై చేసెను మరియు అతడు లేమనీయులకు మద్యము యొక్క కప్పమును పంపెను మరియు అతడు వారికి ఒక బహుమానము వలే ఎక్కువ మద్యమును కూడ పంపెను. మరియు రాజైన లింహై వారికి పంపించిన మద్యమును వారు ఉచితముగా త్రాగిరి.

11 మరియు ఇది జరిగెను, రాజైన లింహై యొక్క జనులు తమ గుంపులతో మరియు తమ మంద-లతో అరణ్యములోనికి రాత్రి వేళ వెడలిపోయిరి.

మరియు వారు అరణ్యములో షైలోమ్ దేశము
చుట్టూ వెళ్ళిరి. మరియు అమ్మోన్ మరియు అతని
సహోదరుల ద్వారా నడిపించబడిన వారై జారహెమ్ల
యొక్క దేశము వైపు తమ మార్గమును మళ్ళించిరి.
12 మరియు వారు మోయగలిగినంత వారి సమస్త
బంగారము మరియు వెండి మరియు వారి విలువైన
వస్తువులు మరియు వారి ఆహార సామగ్రి కూడ
అరణ్యములోనికి వారితో తీసుకొనిరి; మరియు
వారి ప్రయాణమును వారు కొనసాగించిరి.
13 మరియు అరణ్యమందు అనేక దినములు
ఉన్న తరువాత వారు జారహెమ్ల యొక్క దేశమందు
వచ్చిచేరిరి. మరియు మోషైయ యొక్క జనులను
చేరిరి మరియు అతని జనులైరి.
14 మరియు ఇది జరిగెను, మోషైయ
సంతోషముతో వారిని చేర్చుకొనెను. మరియు
ఇంకను వారి వృత్తాంతములను మరియు లింహై
యొక్క జనుల చేత కనుగొనబడిన వృత్తాంతము-
లను కూడ అతడు పుచ్చుకొనెను.
15 మరియు ఇప్పుడు ఇది జరిగెను, లింహై
యొక్క జనులు రాత్రివేళ దేశము నుండి బయటికి
వెడలిపోయిరని లేమనీయులు కనుగొనినప్పుడు
వారు, వారిని తరుముటకు అరణ్యములోనికి ఒక
సైన్యమును పంపిరి.
16 మరియు వారు వారిని రెండు రోజులు తరిమిన
తరువాత వారిక ఏమాత్రము వారి జాడలను బట్టి
వెంబడించలేకపోయిరి. కాబట్టి వారు అరణ్య-
మందు తప్పిపోయిరి.

---

రాజైన నోవాహ్ యొక్క జనుల ద్వారా అరణ్యము-
లోనికి తరిమి వేయబడిన ఆల్మా మరియు ప్రభువు
యొక్క జనుల యొక్క వృత్తాంతము.

*23 మరియు 24 అధ్యాయములు*
*కలిగి యున్నది.*

---

## అధ్యాయము 23

*రాజుగా ఉండుటకు ఆల్మా తిరస్కరించును—అతడు ఒక ప్రధాన యాజకునిగా సేవించును—ప్రభువు తన జనులకు బుద్ధిచెప్పును మరియు లేమనీయులు హీలమ్ దేశమును జయించుదురు—రాజైన నోవాహ్ యొక్క దుర్మార్గులయిన యాజకుల నాయకుడు అమ్యులోన్ లేమనీయుల రాజుకు లోబడి పరిపాలించును. సుమారు క్రీ. పూ. 145—121. సం.*

ఇప్పుడు ఆల్మా, రాజైన నోవాహ్ యొక్క సైన్యములు
వారిపై దాడి చేయునని ప్రభువు చేత హెచ్చరింప-
బడిన వాడై మరియు అది తన జనులకు తెలియ-
జేసెను, కాబట్టి వారు కలిసి తమ మందలను పోగు-
చేసుకొనిరి మరియు వారి ధాన్యమును తీసుకొని
మరియు రాజైన నోవాహ్ యొక్క సైన్యముల
ముందు అరణ్యములోనికి వెడలిపోయిరి.
2 మరియు రాజైన నోవాహ్ యొక్క జనులు వారిని
నాశనము చేయుటకు వారిని వెంబడించి పట్టు-
కొనకుండ ప్రభువు వారిని బలపరచెను.
3 మరియు వారు అరణ్యములోనికి ఎనిమిది
దినముల ప్రయాణము వరకు పారిపోయిరి,
4 మరియు వారు ఒక దేశమునకు మరి-
ముఖ్యముగా ఒక చాల సుందరమైన మరియు
సంతోషకరమైన దేశమునకు మరియు శుద్ధమైన
జలముల యొక్క దేశమునకు వచ్చిరి.
5 మరియు వారు తమ గుడారములను వేసుకొని
మరియు భూమిని సేద్యపరచుటకు మొదలుపెట్టిరి
మరియు భవనములు కట్టుట మొదలుపెట్టిరి
అవును వారు శ్రమపడు వారు మరియు ఎక్కువగా
పనిచేసిరి.
6 మరియు ఆల్మా వారి రాజుగా ఉండవలెనని
జనులు కోరిరి. ఏలయనగా అతడు తన జనులకు
అతి ప్రియుడైయుండెను.
7 కానీ అతడు వారితో చెప్పెను: ఇదిగో మనము
ఒక రాజును కలిగియుండుట అవసరము కాదు.
ఏలయనగా ప్రభువు ఇట్లు చెప్పుచున్నాడు: మీరు
ఒక మనుష్యుని మరియొకని కంటే హెచ్చుగా
యెంచరాదు లేక ఒక మనుష్యుడు తనను తాను
మరియొకని కంటే ఎక్కువగా తలంచరాదు; కాబట్టి
మీరు ఒక రాజును కలిగియుండుట ప్రయోజనము
కాదని నేను మీతో చెప్పుచున్నాను.
8 అయినప్పటికినీ మీరు ఎల్లప్పుడు న్యాయ-
వంతులైన మనుష్యులు మీ రాజులుగా యుండుట
సాధ్యమయిన యెడల, ఒక రాజును కలిగి-
యుండుట మీకు మంచిదగును.

9 కానీ రాజైన నోవాహ్ మరియు అతని యాజకుల యొక్క దోషమును జ్ఞాపకము తెచ్చుకొనుడి మరియు నాకు నేనే ఉచ్చులో చిక్కుకొనియున్నాను మరియు ప్రభువు దృష్టిలో అసహ్యమైన అనేక కార్యములను చేసియున్నాను, అవి నాకు తీవ్రమైన పశ్చాత్తాపమును కలుగజేసెను.
10 అయినప్పటికినీ అధిక శ్రమ తరువాత ప్రభువు నామొరలను వినెను మరియు నా ప్రార్థనలకు జవాబిచ్చెను, మరియు ఆయన సత్యము యొక్క జ్ఞానమునకు మీలో అనేకులను తెచ్చుటకు ఆయన చేతులలో నన్ను ఒక సాధనముగా చేసెను.
11 అయినప్పటికినీ దీని యందు నేను అతిశయ-పడను. ఏలయనగా నన్నుగూర్చి అతిశయ-పడుటకు నేను అయోగ్యుడను.
12 మరియు ఇప్పుడు నేను మీతో చెప్పు-చున్నాను, రాజైన నోవాహ్ ద్వారా మీరు వేధించ-బడి యున్నారు మరియు అతనికి మరియు అతని యాజకుల యొక్క దాస్యమందు ఉండిరి మరియు వారి ద్వారా దుర్ణీతిలోనికి తేబడియున్నారు, కాబట్టి మీరు దుర్ణీతి యొక్క కట్లతో కట్టబడి యున్నారు.
13 మరియు ఇప్పుడు మీరు ఈ కట్ల నుండి, అవును రాజైన నోవాహ్ మరియు అతని జనుల చేతులలో నుండి కూడ మరియు దుర్ణీతి యొక్క కట్ల నుండి కూడ దేవుని శక్తి ద్వారా విడిపించబడి యున్నారు; కావున అట్లే దేని ద్వారా మీరు స్వతంత్రులుగా చేయబడిన ఈ స్వాతంత్ర్యమందు మీరు నిలకడగా ఉండవలెనని మరియు మీపై ఒక రాజుగా ఉండుటకు ఏ మనుష్యుని నమ్మవద్దని నేను కోరుచున్నాను.
14 మరియు అతడు ఒక దైవజనుడైయుండి ఆయన మార్గములందు నడచుచు మరియు ఆయన ఆజ్ఞలను పాటించితేనే తప్ప ఎవనిని మీఉపదేశకునిగాను లేక మీ సేవకునిగాను కూడ నమ్మవద్దు.
15 ఆ విధముగా ప్రతిమనుష్యుడు తన పొరుగు వానిని తనకు వలే ప్రేమించవలెనని, వారి మధ్య ఏ వివాదము ఉండరాదని, ఆల్మా తన జనులకు బోధించెను.
16 మరియు ఇప్పుడు అతడు వారి సంఘము యొక్క స్థాపకుడై యుండి ఆల్మా వారి ప్రధాన యాజకుడై యుండెను.
17 మరియు ఇది జరిగెను, అది దేవుని నుండి అతని ద్వారా అయితేనే తప్ప ఎవడును బోధించుటకును లేక ఉపదేశించుటకును అధికారము పొందలేదు, కాబట్టి అతడు వారి యాజకులనందరిని మరియు వారి ఉపదేశకు-లందరినీ ప్రతిష్ఠపరచెను మరియు వారు నీతి-మంతులైన మనుష్యులయితేనే తప్ప ఎవడును ప్రతిష్ఠింపబడలేదు.
18 కాబట్టి వారు, వారి జనుల పైన కనిపెట్టి-యుండిరి మరియు నీతిని గూర్చిన వాక్యములతో వారిని పోషించిరి.
19 మరియు ఇది జరిగెను, వారు దేశమందు మిక్కిలిగా వర్ధిల్లుట మొదలుపెట్టిరి మరియు వారు ఆ దేశమును హీలమ్ అని పిలచిరి.
20 మరియు ఇది జరిగెను, వారు హీలమ్ దేశ-మందు వృద్ధిచెంది మరియు మిక్కిలిగా వర్ధిల్లిరి; మరియు వారు ఒక పట్టణమును నిర్మించిరి, దానిని వారు హీలమ్ పట్టణమని పిలిచిరి.
21 అయినప్పటికినీ ప్రభువు తన జనులకు బుద్ధి చెప్పుట సరియని చూచును. అవును ఆయన వారి యొక్క సహనమును మరియు వారి యొక్క విశ్వాసమును పరీక్షించును.
22 అయినప్పటికినీ—ఆయన యందు విశ్వాస-ముంచు వాడే అంత్య దినమున పైకి ఎత్తబడును. అవును మరియు ఈ జనులతో అట్లే ఉండెను.
23 ఏలయనగా ఇదిగో, వారు దాస్యములోనికి తేబడిరని మరియు వారి దేవుడైన ప్రభువు, అంతే-కాకుండా అబ్రాహాము మరియు ఇస్సాకు మరియు యాకోబు దేవుడు తప్ప ఎవడును వారిని విడిపించ లేకపోయెనని నేను మీకు చూపెదను.
24 మరియు ఇది జరిగెను, ఆయన వారిని విడిపించెను మరియు వారికి తన గొప్ప శక్తిని చూపెను మరియు వారి సంతోషములు గొప్పవై-యుండెను.
25 ఏలయనగా ఇదిగో ఇది జరిగెను, వారు హీలమ్ దేశములో మరిముఖ్యముగా హీలమ్ పట్టణములో ఉన్నప్పుడు చుట్టూ ఉన్న దేశమును సేద్యపరచుచుండగా, ఇదిగో లేమనీయుల యొక్క ఒక సైన్యము దేశము యొక్క సరిహద్దులలో ఉండెను.
26 మరియు ఇది జరిగెను, ఆల్మా యొక్క సహోదరులు తమ పొలముల నుండి పారిపోయిరి. మరియు హీలమ్ పట్టణమందు తమను సమ-

కూడిరి మరియు లేమనీయుల ప్రత్యక్షతను బట్టి
వారు ఎక్కువగా భయపడిరి.
27 కానీ ఆల్మా ముందుకు వెళ్ళి మరియు వారి
మధ్య నిలిచెను మరియు వారు భయపడరాదని,
కానీ వారు తమ దేవుడైన ప్రభువును జ్ఞాపకము
చేసుకొనవలెనని మరియు ఆయన వారిని
విడిపించునని వారిని హెచ్చరించెను.
28 కాబట్టి వారు తమ భయములను అణచుకొనిరి
మరియు వారు, వారిని మరియు వారి యొక్క
భార్యలను మరియు వారి యొక్క పిల్లలను విడచి
పెట్టునట్లు ఆయన లేమనీయుల హృదయములను
మృదువు చేయవలెనని ప్రభువునకు మొరపెట్టుట
ప్రారంభించిరి.
29 మరియు ఇది జరిగెను, ప్రభువు లేమనీయుల
హృదయములను మృదువు చేసెను మరియు ఆల్మా
మరియు అతని సహోదరులు ముందుకు వెళ్ళి
మరియు వారి చేతులలోనికి తమను అప్పగించు-
కొనిరి మరియు లేమనీయులు హీలమ్ దేశమును
స్వాధీనము చేసుకొనిరి.
30 ఇప్పుడు రాజైన లింహై యొక్క జనుల వెనుక
వెంబడించిన లేమనీయుల యొక్క సైన్యములు
అరణ్యమందు అనేక దినముల పాటు తప్పిపోయి
ఉండెను.
31 మరియు ఇదిగో అమ్యులోన్ అని పిలువ-
బడిన ఒక స్థలములో వారు రాజైన నోవాహ్
యొక్క ఆ యాజకులను కనుగొనిరి. మరియు
వారు అమ్యులోన్ దేశమును స్వాధీనపరచు-
కొనుట మొదలుపెట్టిరి మరియు భూమిని సేద్యము
చేయుట మొదలుపెట్టిరి.
32 ఇప్పుడు ఆ యాజకుల యొక్క నాయకుని
పేరు అమ్యులోన్.
33 మరియు ఇది జరిగెను, లేమనీయులతో
అమ్యులోన్ బ్రతిమాలెను మరియు వారు తమ
భర్తలను నాశనము చేయరాదని తమ సహోదరు-
లతో బ్రతిమాలుటకు లేమనీయుల కుమార్తెలై
యున్న తమ భార్యలను కూడ అతడు పంపెను.
34 మరియు లేమనీయులు అమ్యులోన్ మరియు
అతని సహోదరులపై జాలి పొందిరి మరియు వారి
భార్యలను బట్టి వారిని నాశనము చేయలేదు.
35 మరియు అమ్యులోన్ మరియు అతని
సహోదరులు లేమనీయులతో కలసిపోయిరి
మరియు ఆల్మా మరియు అతని సహోదరుల చేత
స్వాధీన పరచుకొనబడిన హీలమ్ యొక్క
దేశమును వారు కనుగొనినప్పుడు వారు అరణ్య-
మందు నీఫై యొక్క దేశమును వెదకుచూ
ప్రయాణము చేయుచుండిరి.
36 మరియు ఇది జరిగెను, వారు నీఫై యొక్క
దేశమునకు నడిపించు మార్గమును వారికి చూపిన
యెడల వారు, వారి ప్రాణములను మరియు
వారికి స్వాతంత్ర్యమును అనుగ్రహించెదరని
లేమనీయులు, ఆల్మా మరియు అతని సహోదరు-
లకు వాగ్దానము చేసిరి.
37 కానీ నీఫై యొక్క దేశమునకు నడిపించు
మార్గమును ఆల్మా వారికి చూపిన తర్వాత
లేమనీయులు తమ వాగ్దానమును నిలుపుకొనలేదు,
కాని ఆల్మా మరియు అతని సహోదరుల పైన
హీలమ్ దేశము చుట్టూ వారు కావలి వారిని
నియమించిరి.
38 మరియు వారిలో మిగిలినవారు నీఫై యొక్క
దేశమునకు వెళ్ళిరి, మరియు వారిలో ఒక భాగము
హీలామ్ దేశమునకు తిరిగి వచ్చిరి మరియు దేశ-
మందు విడువబడిన కావలివారి యొక్క భార్యలను
మరియు పిల్లలను కూడ వారితో తెచ్చిరి.
39 మరియు లేమనీయుల రాజు అమ్యులోన్‌కు
అతడు హీలమ్ దేశమందున్న అతని జనుల పైన
ఒక రాజు మరియు పరిపాలకుడుగా ఉండునట్లు
అనుగ్రహించెను, అయినప్పటికినీ లేమనీయుల
రాజు యొక్క చిత్తమునకు వ్యతిరేకముగా ఏ
కార్యమును చేయుటకు అతనికి ఎట్టి అధికారము
లేకుండెను.

## అధ్యాయము 24

*ఆల్మా మరియు అతని జనులను అమ్యులోన్ హింసించును—వారు ప్రార్థన చేసిన యెడల, వారు చంపబడవలెను—ప్రభువు వారి భారములను తేలికగా కనబడునట్లు చేయును—అతడు వారిని దాస్యము నుండి విడిపించును. మరియు వారు జారహెమ్లకు తిరిగి వచ్చెదరు. సుమారు క్రీ. పూ. 145–120. సం.*

మరియు ఇది జరిగెను, అమ్యులోన్, లేమనీయుల
రాజు యొక్క కన్నుల యందు అనుగ్రహము
సంపాదించెను, కాబట్టి లేమనీయుల రాజు అతనికి

మరియు అతని సహోదరులకు, వారు అతని
జనులపైన మరిముఖ్యముగా షెమ్లోన్ యొక్క దేశ-
మందు మరియు షైలోమ్ యొక్క దేశమందు
మరియు అమ్యులోన్ యొక్క దేశమందున్న
జనుల మీద కూడ, ఉపదేశకులుగా నియమించ-
బడునట్లు అనుగ్రహించెను.
2 ఏలయనగా లేమనీయులు ఈ దేశములన్నిటిని
స్వాధీనము చేసుకొనిరి, కాబట్టి లేమనీయుల రాజు
ఈ దేశములన్నిటిపైన రాజులను నియమించెను.
3 మరియు ఇప్పుడు తన తండ్రి యొక్క పేరును
బట్టి పిలువబడిన వాడైన లేమనీయుల రాజు యొక్క
పేరు లేమన్ అయిఉండెను, మరియు అందువల్ల
అతడు లేమన్ రాజు అని పిలువబడెను, మరియు
అతడు ఒక అసంఖ్యాకమయిన జనులపైన రాజుగా
ఉండెను.
4 మరియు అతని జనులచేత స్వాధీనము చేసు-
కొనబడిన ప్రతి దేశమందు అతడు అమ్యులోన్
సహోదరులను ఉపదేశకులుగా నియమించెను
మరియు ఆ విధముగా నీఫై యొక్క భాష
లేమనీయుల యొక్క సమస్త జనుల మధ్య
బోధింపబడుట మొదలాయెను.
5 మరియు వారు ఒకరితో నొకరు ఒక స్నేహము
గల జనులుగ ఉండిరి, అయినప్పటికినీ వారు
దేవుని నెరుగకయుండిరి, లేక అమ్యులోన్ యొక్క
సహోదరులు వారికి, వారి దేవుడైన ప్రభువును లేక
మోషే ధర్మశాస్త్రమును గూర్చి ఏమియు ఉపదేశించ-
లేదు లేక వారు అబినడై యొక్క మాటలు వారికి
ఉపదేశించలేదు.
6 కానీ వారు తమ వృత్తాంతమును ఉంచుకొన-
వలెనని మరియు వారు ఒకనికి మరొకడు వ్రాయ-
వచ్చునని వారు, వారికి ఉపదేశించిరి.
7 మరియు ఆ విధముగా లేమనీయులు ఐశ్వర్య-
మందు వర్ధిల్లుట మెదలుపెట్టిరి మరియు ఒకనితో
మరొకడు వ్యాపారము చేయుట మరియు గొప్ప-
వారగుట మొదలుపెట్టిరి మరియు లోకము యొక్క
జ్ఞానమును బట్టి ఒక కపటమైన మరియు ఒక
తెలివైన జనులు, అవును వారి స్వంత సహోదరుల
మధ్య తప్ప సమస్త విధములైన దుర్మార్గము
మరియు దోపిడి యందు ఆనందించుచూ చాల
కపటమైన జనులగుట మొదలుపెట్టిరి.
8 మరియు ఇది జరిగెను, అమ్యులోన్, ఆల్మా
మరియు అతని సహోదరులపైన అధికారము
చలాయించుట మొదలు పెట్టెను, మరియు అతనిని
హింసించుట మరియు తన పిల్లలు, వారి పిల్లలను
హింసించునట్లు చేయుట మొదలుపెట్టెను.
9 ఏలయనగా ఆల్మా, అతడు రాజు యొక్క
యాజకులలో ఒకడైయుండెనని మరియు అబినడై
యొక్క మాటలను విశ్వసించినది అతడేనని
మరియు రాజు యెదుట నుండి తరిమివేయబడెనని
అమ్యులోన్ ఎరిగియుండెను మరియు అందువల్ల
అతడు అతనిపై కోపముతోనుండెను. ఏలయనగా
అతడు రాజైన లేమన్‌కు లోబడియుండెను,
అయినప్పటికినీ అతడు వారిపై అధికారము
చెలాయించెను మరియు వారి పైన పనులు
మోపెను మరియు వారిపై కార్య-నిర్వాహకులను
నియమించెను.
10 మరియు ఇది జరిగెను, వారి శ్రమలు ఎంత
గొప్పవనగా, వారు దేవునికి బలముగా మొర
పెట్టుట మొదలుపెట్టిరి.
11 మరియు వారు తమ మొరలను ఆపవలెనని
అమ్యులోన్ వారిని ఆజ్ఞాపించెను మరియు
ఎవడు దేవునికి ప్రార్థన చేయుచు కనిపించునో
అతడు చంపబడునట్లు వారిని కనిపెట్టుటకు
అతడు వారిపై కావలివారిని పెట్టెను.
12 మరియు ఆల్మా మరియు అతని జనులు తమ
దేవుడైన ప్రభువునకు తమ స్వరముల నెత్తలేదు
కాని ఆయనకు తమ హృదయములను కుమ్మరించిరి
మరియు వారి హృదయముల తలంపులను ఆయన
యెరిగెను.
13 మరియు ఇది జరిగెను, ప్రభువు యొక్క
స్వరము వారి శ్రమలయందు వారికి ఇట్లు చెప్పుచూ
వచ్చెను: మీ తలలు పైకెత్తుడి మరియు మంచి
ఓదార్పును పొందుడి. ఏలయనగా మీరు నాతో
చేసిన నిబంధనను నేనెరుగుదును మరియు నేను
నాజనులతో నిబంధన చేయుదును మరియు
వారిని దాస్యములో నుండి విడిపించెదను.
14 మరియు మీ భుజములపై నున్న భారములను
నేను సడలించెదను, అందువలన మీరు
దాస్యములోఉన్నప్పుడు కూడ మీరు వాటిని మీ
వీపులపైన కూడ తెలుసుకొనరు మరియు ఇక
మీదట మీరు నాకు సాక్షులుగా నిలబడునట్లు
మరియు నేను ప్రభువైన దేవుడను నా జనులను

వారి యొక్క శ్రమలలో దర్శించుదునని మీరు నిశ్చయముగా తెలుసు కొనునట్లు నేను దీనిని చేసెదను.

15 మరియు ఇప్పుడు ఇది జరిగెను, ఆల్మా మరియు అతని సహోదరులపైన ఉంచబడిన భారములు తేలిక చేయబడెను, మరిముఖ్యముగా వారు తమ భారములను సునాయాసముగా భరించునట్లు ప్రభువు వారిని బలపరచెను మరియు వారు సంతోషముగాను మరియు సహనముతోను ప్రభువు యొక్క చిత్తమంతటికి లోబడిరి.

16 మరియు ఇది జరిగెను, వారి విశ్వాసము మరియు వారి సహనము ఎంత గొప్పదనగా ప్రభువు యొక్క స్వరము ఇట్లు చెప్పుచూ వారికి తిరిగి వచ్చెను: మంచి ఓదార్పును పొందుడి ఏలయనగా రేపు నేను మిమ్ములను దాస్యము నుండి విడిపించెదను.

17 మరియు అతడు ఆల్మాతో చెప్పెను: నీవు ఈ జనులకు ముందు వెళ్ళుదువు మరియు నేను నీతో వెళ్ళుదును మరియు ఈ జనులను దాస్యము నుండి విడిపించెదను.

18 ఇప్పుడు ఇది జరిగెను, ఆల్మా మరియు అతని జనులు రాత్రి సమయమున వారి మందలను కలపి పోగుచేసిరి; మరియు వారి ధాన్యమును కూడ, అవును రాత్రి సమయమంతయు కూడ వారు మందలను కలిపి పోగుచేయుచుండిరి.

19 మరియు ఉదయమున ప్రభువు లేమనీయుల పైన ఒక గాఢమైన నిద్రను కలుగజేసెను. అవును మరియు వారి కార్య-నిర్వాహకులందరు ఒక మహా నిద్ర యందు ఉండిరి.

20 మరియు ఆల్మా మరియు అతని జనులు అరణ్యములోనికి వెడలిపోయిరి మరియు వారు దినమంతయు ప్రయాణము చేసియున్నప్పుడు వారు తమ గుడారములను ఒక లోయలో వేసు-కొనిరి. మరియు వారు ఆలోయను ఆల్మా అని పిలిచిరి. ఎందుచేతననగా అతడు అరణ్యమందు వారి మార్గమును నడిపించెను.

21 అవును మరియు ఆల్మా లోయయందు వారు దేవునికి తమ కృతజ్ఞతలు కుమ్మరించిరి, ఎందు-చేతననగా ఆయన వారికి కనికరము చూపించెను మరియు వారి భారములు సడలించెను, మరియు వారిని దాస్యము నుండి విడిపించెను; ఏలయనగా వారు దాస్యమందు ఉండిరి. మరియు వారి దేవుడైన ప్రభువు తప్ప ఎవడును వారిని విడిపించలేకపోయెను.

22 మరియు వారు దేవునికి కృతజ్ఞతలు చెల్లించిరి మరిముఖ్యముగా మాట్లాడగలిగిన వారి పిల్లలందరు, వారి పురుషులందరు మరియు వారి స్త్రీలందరు వారి దేవునికి స్తుతులందు తమ స్వరములనెత్తిరి.

23 మరియు ఇప్పుడు ప్రభువు ఆల్మాతో చెప్పెను: నీవు త్వరపడుము మరియు నీవు మరియు నీ జనులు ఈ దేశము నుండి బయటికి వెళ్ళుడి, ఏలయనగా లేమనీయులు నిద్ర లేచియున్నారు మరియు నిన్ను తరుముచున్నారు, కావున నీవు ఈ దేశము నుండి బయటికి వెళ్ళుము. మరియు వారు ఈ జనులను వెంబడించుచూ ఇక మీ పైకి రాకుండునట్లు లేమనీయులను నేను ఈ లోయలో ఆపెదను.

24 మరియు ఇది జరిగెను, వారు లోయలో నుండి వెడలిపోయిరి మరియు అరణ్యములోనికి వారి ప్రయాణమును కొనసాగించిరి.

25 మరియు వారు అరణ్యములో పన్నెండు దినములు ఉండిన తరువాత వారు జారహెమ్ల యొక్క దేశమందు వచ్చిచేరిరి; మరియు రాజైన మోషైయ వారిని కూడ సంతోషముతో చేర్చు-కొనెను.

## అధ్యాయము 25

*మ్యులెక్ వంశస్థులు జారహెమ్ల వద్ద నీఫైయు-లగుదురు—వారు ఆల్మా మరియు జెనిఫ్ యొక్క జనులను గూర్చి తెలుసుకొందురు — లింహై మరియు అతని జనులందరికి ఆల్మా బాప్తీస్మ-మిచ్చును — దేవుని సంఘమును ఏర్పాటు చేయుటకు మోషైయ ఆల్మాకు అధికారమిచ్చును. సుమారు క్రీ. పూ. 120. సం.*

మరియు ఇప్పుడు జనులందరు కలసి చేర్చ-బడునట్లు రాజైన మోషైయ చేసెను.

2 ఇప్పుడు మ్యులెక్ యొక్క వంశస్థుడైన జారహెమ్ల యొక్క జనులు మరియు అతనితో పాటు అరణ్యములోనికి వచ్చిన వారు అక్కడ

ఉన్నంతగా నీఫై యొక్క సంతానము అంతమంది
లేక నీఫై యొక్క వంశస్థులైన వారు అంతమంది
అక్కడ లేరు.
3 మరియు అక్కడ లేమనీయులు ఉన్నంతగా,
నీఫై యొక్క జనులు మరియు జారహెమ్ల యొక్క
జనులు లేరు, అంతేకాకుండా సగము సంఖ్య
కూడ వారు లేరు.
4 మరియు ఇప్పుడు నీఫై యొక్క సమస్త జనులు
మరియు జారహెమ్ల యొక్క సమస్త జనులు కూడ,
కూడి సమావేశమయిరి మరియు వారు రెండు
సమూహములుగా కూడి చేరిరి.
5 మరియు ఇది జరిగెను, మోషైయ తన జనులకు
జెనిఫ్ యొక్క వృత్తాంతములను చదివెను మరియు
చదువబడునట్లు చేసెను మరిముఖ్యముగా వారు
జారహెమ్ల యొక్క దేశమును వదలిన సమయము
నుండి వారు తిరిగి వచ్చిన సమయము వరకు జెనిఫ్
యొక్క జనుల వృత్తాంతములను అతడు చదివెను.
6 మరియు వారు జారహెమ్ల యొక్క దేశమును
వదలిన సమయము నుండి వారు తిరిగి వచ్చిన
సమయము వరకు ఆల్మా మరియు అతని
సహోదరుల యొక్క వృత్తాంతము మరియు వారి
శ్రమలన్నియు కూడ అతడు చదివెను.
7 మరియు ఇప్పుడు మోషైయ వృత్తాంతములను
చదువుట ముగించినప్పుడు దేశమందు నిలిచి-
యున్న అతని జనులు ఆశ్చర్యముతోను మరియు
విస్మయముతోను నిండిరి.
8 ఏలయనగా వారు ఏమి తలంచవలెనో ఎరుగ-
కుండిరి, ఏలయనగా దాస్యము నుండి విడదుల
పొందిన వారిని వారు చూచినప్పుడు వారు మిక్కిలి
గొప్ప సంతోషముతో నిండిపోయిరి.
9 మరియు తిరిగి లేమనీయుల చేత సంహరించ-
బడినవారి సహోదరులను గూర్చి వారు తలంచి-
నప్పుడు, వారు దుఃఖముతో నిండిపోయిరి
మరియు దుఃఖముతో అనేక కన్నీళ్ళు కూడ విడిచిరి.
10 మరియు తిరిగి దేవుని తక్షణపు మంచితనము
మరియు లేమనీయుల చేతుల మరియు
దాస్యములో నుండి ఆల్మా మరియు అతని
సహోదరులను విడిపించుటలో ఆయన శక్తిని
వారు తలంచినప్పుడు దేవునికి కృతజ్ఞతలు
చెల్లించుటలో వారు తమ స్వరములను ఎత్తిరి.
11 మరియు తిరిగి వారి సహోదరులైన
లేమనీయులు వారి పాపపు మరియు అపవిత్రపు
స్థితిని గూర్చి వారు తలచినప్పుడు, వారి ఆత్మల
క్షేమము కొరకు వారు బాధ మరియు వేదనతో
నిండిరి.
12 మరియు ఇది జరిగెను, అమ్యులోన్ మరియు
ఆతని సహోదరుల యొక్క సంతానము
లేమనీయుల కుమార్తెలను భార్యలుగా తీసుకొని-
యున్న వారు తమ తండ్రుల నడతతో అయిష్ఠ
పడిరి మరియు తమ తండ్రుల పేర్లతో పిలువ-
బడుటకు కోరలేదు, కాబట్టి వారు నీఫై యొక్క
సంతానమని పిలువబడునట్లు మరియు నీఫైయు-
లని పిలువబడిన వారి మధ్య లెక్కింపబడునట్లు
వారు తమపైన నీఫై యొక్క పేరును తీసుకొనిరి.
13 మరియు ఇప్పుడు జారహెమ్ల యొక్క జను-
లందరు నీఫైయులతో లెక్కింపబడిరి మరియు ఇది
ఎందుచేతననగా ఎవరు నీఫై యొక్క వంశస్థులో
వారికి తప్ప ఎవని మీదను రాజ్యము
అనుగ్రహింపబడి యుండలేదు.
14 మరియు ఇప్పుడు ఇది జరిగెను, మోషైయ
తన జనులతో మాట్లాడుట మరియు చదువుట
ముగించినప్పుడు అతడు ఆల్మా కూడ జనులతో
మాట్లాడవలెనని కోరెను.
15 మరియు వారు పెద్ద సమూహములుగా కూడి
సమావేశమైనప్పుడు ఆల్మా వారితో మాట్లాడెను
మరియు ఒక సమూహము నుండి మరియొక
దానికి జనులకు పశ్చాత్తాపము మరియు ప్రభువు
పైన విశ్వాసమును బోధించుచు వెళ్ళెను.
16 మరియు వారిని విడిపించినది ప్రభువేనని
వారు జ్ఞాపక ముంచుకొనవలెనని లింహై యొక్క
జనులను మరియు అతని సహోదరులను
దాస్యము నుండి విడిపింపబడిన వారినందరిని
అతడు హెచ్చరించెను.
17 మరియు ఇది జరిగెను, ఆల్మా జనులకు
అనేక విషయములు బోధించి మరియు వారితో
మాట్లాడుట ముగించిన తరువాత, రాజైన లింహై
అతడు బాప్తీస్మము పొందవలెనని కోరియుండెను,
మరియు అతని జనులందరు వారు కూడ
బాప్తీస్మము పొందవలెనని కోరియుండిరి.
18 కాబట్టి ఆల్మా నీటిలోనికి ముందుకు వెళ్ళెను
మరియు వారికి బాప్తీస్మమిచ్చెను; మరిముఖ్యముగా,
అతడు తన సహోదరులకు మోర్మన్ యొక్క
జలముల యందు ఇచ్చిన ప్రకారము, అతడు వారికి
బాప్తీస్మమిచ్చెను. అవును మరియు అతడు బాప్తీస్మ-

మిచ్చిన వారందరు దేవుని సంఘమునకు చెందిరి మరియు ఇది ఆల్మా యొక్క మాటలపై వారి విశ్వాసమును బట్టియే.

19 మరియు ఇది జరిగెను, జారహెమ్ల యొక్క దేశమంతటా అతడు సంఘములు స్థాపించునట్లు రాజైన మోషైయ ఆల్మాకు అనుగ్రహించెను మరియు ప్రతి సంఘము పైన యాజకులను మరియు ఉపదేశకులను నియమించుటకు అతనికి అధికారమిచ్చెను.

20 ఇప్పుడు వారందరు ఒక ఉపదేశకుని ద్వారా పాలింపబడలేనంతగా అక్కడ అంత ఎక్కువ జనులుండిరి. కాబట్టి ఇది చేయబడెను లేక వారందరు ఒక సమావేశమందు దేవుని వాక్యమును వినలేకుండిరి.

21 కాబట్టి వారు సంఘములు అని పిలువబడిన వివిధ సమూహములందు తమను సమకూడి సమావేశమయిరి, ప్రతి సంఘము తమ యాజకులను మరియు తమ ఉపదేశకులను కలిగియుండెను మరియు ప్రతి యాజకుడు అతనికి ఆల్మా యొక్క నోటి ద్వారా అప్పగించబడిన ప్రకారము బోధించెను.

22 మరియు ఆ విధముగా అక్కడ అనేక సంఘములున్నను అవన్నియు ఒకే సంఘముగా మరిముఖ్యముగా దేవుని సంఘముగా కూడ; ఏలయనగా పశ్చాత్తాపము మరియు దేవుని యందు విశ్వాసము తప్ప మరేదియు సంఘములన్నిటిలో బోధింపబడలేదు.

23 మరియు ఇప్పుడు జారహెమ్ల యొక్క దేశమందు ఏడు సంఘములు ఉండెను మరియు ఇది జరిగెను, క్రీస్తు యొక్క లేక దేవుని యొక్క నామమును తమపై తీసుకొనుటకు కోరిన వారు దేవుని సంఘములను చేరిరి.

24 మరియు వారు దేవుని యొక్క జనులని పిలువబడిరి, మరియు ప్రభువు తన ఆత్మను వారిపై కుమ్మరించెను మరియు వారు ఆశీర్వదింపబడిరి మరియు దేశమందు వర్ధిల్లిరి.

## అధ్యాయము 26

*సంఘము యొక్క అనేక సభ్యులు అవిశ్వాసుల ద్వారా పాపములోనికి నడిపించబడుదురు—ఆల్మాకు నిత్యజీవము వాగ్దానము చేయబడును—పశ్చాత్తాపము పొంది మరియు బాప్తీస్మము పొందువారు పాప క్షమాపణ పొందుదురు—పాపము నందున్న సంఘ సభ్యులు ఎవరైతే పశ్చాత్తాపము పొంది మరియు ఆల్మాకు మరియు దేవునికి ఒప్పుకొందురో వారు క్షమింపబడుదురు. లేని యెడల, వారు సంఘము యొక్క జనుల మధ్య లెక్కింపబడరు. సుమారు క్రీ. పూ. 120—100. సం.*

ఇప్పుడు ఇది జరిగెను, అతడు తన జనులతో మాట్లాడినప్పుడు చిన్న పిల్లలైయుండి, రాజైన బెంజిమెన్ యొక్క మాటలను గ్రహించలేక పోయిన యువతరము వారిలో, అనేకులు అక్కడ ఉండిరి మరియు వారు తమ పితురుల యొక్క సంప్రదాయములందు విశ్వసించలేదు.

2 వారు మృతుల పునరుత్థానమును గూర్చి చెప్పబడిన దానిని విశ్వసించలేదు, క్రీస్తు యొక్క రాకడను గూర్చి కూడ వారు విశ్వసించలేదు.

3 మరియు ఇప్పుడు వారి అవిశ్వాసమును బట్టి వారు దేవుని వాక్యమును గ్రహించలేక పోయిరి మరియు వారి హృదయములు కఠినపరచబడెను.

4 మరియు వారు బాప్తీస్మము పొందకుండ ఉండిరి లేక సంఘమును వారు చేరలేదు మరియు వారి అవిశ్వాసమును బట్టి వారు ఒక వేరైన జనులుగా ఉండిరి మరియు వారి శరీరసంబంధమైన మరియు పాపపు స్థితి యందు కూడ తరువాత ఎప్పటికినీ అట్లే ఉండిరి. ఏలయనగా వారి దేవుడైన ప్రభువునకు వారు ప్రార్థన చేయలేదు.

5 మరియు ఇప్పుడు మోషైయ పరిపాలనలో వారు దేవుని పిల్లలలో సగము సంఖ్య అంత కూడలేరు, కానీ సహోదరుల మధ్య కలతల కారణముగా వారు అధిక సంఖ్యాకులైరి.

6 ఏలయనగా ఇది జరిగెను, సంఘములో ఉన్నవారిని వారు తమ పొగడ్తలమాటలతో అనేకులను మోసగించిరి మరియు అనేక పాపములు చేయునట్లు వారిని చేసిరి, కాబట్టి సంఘములో ఉండి ఎవరు పాపము చేసిరో వారు సంఘము చేత బుద్ధి చెప్పబడుట అవసరము.

7 మరియు ఇది జరిగెను, వారు యాజకుల యెదుటికి తేబడిరి మరియు ఉపదేశకుల ద్వారా యాజకులకు అప్పగించబడిరి మరియు యాజకులు వారిని ప్రధాన యాజకుడైన ఆల్మా యెదుటికి తెచ్చిరి.

8 ఇప్పుడు రాజైన మోషైయ సంఘముపై అధికారమును ఆల్మాకు ఇచ్చి యుండెను.

9 మరియు ఇది జరిగెను, వారిని గూర్చి ఆల్మా ఎరిగియుండలేదు, కానీ వారికి వ్యతిరేకముగా అనేక సాక్షులుండిరి; అవును జనులు నిలవబడి మరియు వారి దుర్ణీతిని గూర్చి విస్తారముగా సాక్ష్యమిచ్చిరి.

10 ఇప్పుడు సంఘమందు అట్టి సంగతి ఏదియు ముందు అక్కడ జరిగియుండలేదు. కాబట్టి ఆల్మా తన ఆత్మయందు కలవరము చెందెను మరియు వారు రాజు ఎదుటికి తేబడునట్లు అతడు చేసెను.

11 మరియు అతడు రాజుతో చెప్పెను: ఇదిగో నీ సహోదరుల చేత నేరారోపణ చేయబడి మేము నీఎదుటికి తీసుకొనివచ్చియున్న వారనేకులు, అవును వారు వివిధ దుర్ణీతుల యందు పట్టబడి-యున్నారు మరియు వారు తమ దుర్ణీతుల విషయమై పశ్చాత్తాపము పొందకయున్నారు; కాబట్టి వారి నేరములను బట్టి నీవు వారికి తీర్పు-తీర్చునట్లు మేము వారిని నీ యెదుటికి తెచ్చి-యున్నాము.

12 కానీ రాజైన మోషైయ ఆల్మాతో చెప్పెను: ఇదిగో నేను వారికి తీర్పుతీర్చను, కాబట్టి తీర్పు-తీర్చబడునట్లు నేను వారిని నీ చేతులలోనికి అప్పగించుచున్నాను.

13 మరియు ఇప్పుడు ఆల్మా యొక్క ఆత్మ తిరిగి కలవరము చెందెను, మరియు ఈ విషయమును గూర్చి తానేమి చేయవలెనో అని అతడు వెళ్ళి మరియు ప్రభువు వద్ద విచారించెను, ఏలయనగా దేవుని దృష్టిలో తాను పొరపాటు చేయుదు-నేమోయని అతడు భయపడెను;

14 మరియు ఇది జరిగెను, అతడు తన సంపూర్ణ ఆత్మను దేవునికి క్రుమ్మరించిన తరువాత ప్రభువు యొక్క స్వరము ఇట్లు చెప్పుచూ అతనికి వచ్చెను.

15 ఆల్మా నీవు ధన్యుడవు. మరియు మోర్మన్ యొక్క జలముల యందు బాప్తీస్మము పొందిన వారందరు ధన్యులు, కేవలము నా సేవకుడైన అబినడై యొక్క మాటల యందు నీ యొక్క అధిక-మైన విశ్వాసమును బట్టి నీవు ధన్యుడవు.

16 మరియు కేవలము నీవు వారితో పలికిన మాటల యందు వారి అధికమైన విశ్వాసమును బట్టి వారు ధన్యులు.

17 మరియు జనుల మధ్య నీవు ఒక సంఘమును స్థాపించియున్నావు, కాబట్టి నీవు ధన్యుడవు మరియు వారు స్థిరపరచబడుదురు మరియు వారు నా జనులైయుందురు.

18 అవును నా నామమును ధరించుటకు ఇష్టపడుచున్న ఈ జనులు ధన్యులు, ఏలయనగా నా నామమందు వారు పిలువబడుదురు మరియు వారు నావారు.

19 మరియు అతిక్రమకారుని గూర్చి నీవు నన్ను విచారించియున్నావు, కావున నీవు ధన్యుడవు.

20 నీవు నా సేవకుడవు మరియు నీవు నిత్య-జీవమును కలిగియుందువని నేను నీతో నిబంధన చేయుదును మరియు నీవు నాకు సేవచేసెదవు మరియు నా నామమందు ముందుకు వెళ్ళెదవు మరియు నా గొఱ్ఱెలను కలిపి చేర్చెదవు.

21 మరియు నా స్వరమును విను వాడు నా గొఱ్ఱెయై యుండును మరియు అతనిని నీవు సంఘములోనికి చేర్చుకొనెదవు మరియు అతనిని నేను కూడ చేర్చుకొనెదను.

22 ఏలయనగా ఇదిగో ఇది నా సంఘము, ఎవడు బాప్తీస్మము పొందునో వాడు పశ్చాత్తాపమునకు బాప్తీస్మము పొందును మరియు ఎవనిని మీరు చేర్చుకొందురో వాడు నా నామమునందు విశ్వసించును మరియు అతనిని నేను స్వేచ్ఛగా క్షమించెదను.

23 ఏలయనగా నేనే లోకము యొక్క పాపము-లను నా పైన తీసుకొనుచున్నాను. ఏలయనగా వారిని సృష్టించినది నేనే మరియు అంతము వరకు విశ్వసించు వానికి నాకుడి పార్శ్వమున ఒక స్థలమును అనుగ్రహించు వాడను నేనే.

24 ఏలయనగా ఇదిగో నా నామమందు వారు పిలువబడి యున్నారు, మరియు వారు నన్ను ఎరిగియున్న యెడల, వారు ముందుకు వచ్చెదరు మరియు నిత్యము నాకుడి పార్శ్వమున ఒక స్థలమును కలిగియుందురు.

25 మరియు ఇది జరుగును, రెండవ బూర శబ్దము చేయబడినప్పుడు నన్నెన్నడు ఎరుగని వారు ముందుకు వచ్చెదరు మరియు నాయెదుట నిలిచెదరు.

26 మరియు అప్పుడు వారు నేనే వారి దేవుడనైన ప్రభువునని, నేనే వారి విమోచకుడనని తెలుసు-కొందురు, కానీ వారు విమోచింపబడరు.

27 మరియు అప్పుడు నేను వారినెరుగనని నేను

వారితో ఒప్పుకొొందును, మరియు అపవాది
మరియు అతని దూతల కొరకు సిద్ధము చేయ-
బడిన నిత్యాగ్నిలోనికి వారు వెడలి పోవుదురు.
28 కాబట్టి నేను మీతో చెప్పుచున్నాను, నా
స్వరమును వినని వానిని మీరు నా సంఘము-
లోనికి చేర్చుకొనరాదు; ఏలయనగా అంత్య-
దినమున నేనతని చేర్చుకొనను.
29 కాబట్టి నేను నీతో చెప్పుచున్నాను వెళ్లుము
మరియు నాకు వ్యతిరేకముగా అతిక్రమము చేయు-
వానిని అతడు చేసియున్న పాపములను బట్టి
మీరు తీర్పు తీర్చెదరు మరియు అతడు నీ
యెదుట మరియు నా యెదుట తన పాపములను
ఒప్పుకొనిన యెడల మరియు తన హృదయము
యొక్క యథార్థతతో పశ్చాత్తాపము పొందిన
యెడల అతనిని మీరు క్షమించుదురు మరియు
నేను కూడ అతనిని క్షమించెదను.
30 అవును మరియు ఎంత తరచుగా నా
ప్రజలు పశ్చాత్తాపము పొందుదురో అంతగా నాకు
వ్యతిరేకముగా వారి అతిక్రమములను నేను వారికి
క్షమించుదును.
31 మరియు మీరు కూడ ఒకరిని మరొకరు
మీ అతిక్రమములను క్షమించవలెను. ఏలయనగా
నిశ్చయముగా నేను మీతో చెప్పుచున్నాను అతడు
పశ్చాత్తాపము పొందియున్నాడని చెప్పినప్పుడు
తన పొరుగు వాని యొక్క అతిక్రమములను
క్షమించని వాడు తనను శిక్షావిధికి తెచ్చుకొనును.
32 ఇప్పుడు నేను నీతో చెప్పుచున్నాను వెళ్లుము
మరియు తన పాపముల విషయము పశ్చాత్తాపము
పొందని వాడు నా ప్రజల మధ్య లెక్కింపబడడు
మరియు ఇది ఈ సమయము నుండి ముందుకు
పాటించబడును.
33 మరియు ఇది జరిగెను, ఆల్మా ఈ మాటలను
విన్నప్పుడు అతడు వాటిని కలిగి యుండునట్లు
మరియు దేవుని ఆజ్ఞల ప్రకారము సంఘము
యొక్క జనులకు అతడు తీర్పు తీర్చునట్లు అతడు
వాటిని వ్రాసుకొనెను.
34 మరియు ఇది జరిగెను, ఆల్మా వెళ్లెను మరియు
ప్రభువు వాక్యమును బట్టి దుర్నీతి యందు పట్టు-
బడిన వారికి తీర్పుతీర్చెను.
35 మరియు తమ పాపముల విషయమై
పశ్చాత్తాపము పొంది మరియు వాటిని ఒప్పుకొనిన
వారిని అతడు సంఘము యొక్క జనుల మధ్య
లెక్కించెను.
36 మరియు తమ పాపములను ఒప్పుకొనక
మరియు తమ దుర్నీతి విషయమై పశ్చాత్తాపము
పొందని వారు సంఘము యొక్క జనుల మధ్య
లెక్కింపబడలేదు మరియు వారి పేర్లు తుడిచి
వేయబడెను.
37 మరియు ఇది జరిగెను, ఆల్మా సంఘము
యొక్క వ్యవహారములన్నిటినీ క్రమపరచెను.
మరియు వారు తిరిగి సమాధానము కలిగి మరియు
సంఘము యొక్క వ్యవహారములలో మిక్కిలిగా
వర్ధిల్లుట మొదలుపెట్టిరి; దేవుని యెదుట జాగ్రత్తగా
నడచుచూ అనేకులను చేర్చుకొనుచూ మరియు
అనేకులకు బాప్తిస్మమిచ్చుచూ.
38 మరియు ఇప్పుడు ఆల్మా మరియు సంఘము-
పైనున్న అతని తోటి పనివారు సమస్త శ్రద్ధయందు
నడచుచు అన్ని కార్యములలో దేవుని వాక్యమును
బోధించుచు, సమస్త విధములైన బాధలను
అనుభవించుచు, దేవుని సంఘమునకు చెందని
వారందరి వలన హింసింపబడుచూ ఈ విషయము-
లన్నియు చేసిరి.
39 మరియు వారు తమ సహోదరులకు బుద్ధి-
చెప్పిరి. మరియు నిరంతరము ప్రార్థన చేయవలెనని
మరియు అన్ని విషయములలో కృతజ్ఞతాస్తుతులు
చెల్లించవలెనని దేవుని చేత ఆజ్ఞాపింపబడిన వారై,
దేవుని వాక్యము చేత ప్రతివాడు అతని పాపములు
లేక అతడు చేసియున్న పాపములను బట్టి వారు
కూడ బుద్ధి చెప్పబడిరి.

## అధ్యాయము 27

*మోషైయ హింసను నిషేధించును మరియు సమానత్వమును ఆజ్ఞాపించును—చిన్నవాడగు ఆల్మా మరియు మోషైయ నలుగురు కుమారులు సంఘమును నాశనము చేయుటకు కోరుదురు—ఒక దేవదూత కనబడును మరియు తమ చెడు-తనమును విడువుమని వారిని ఆజ్ఞాపించును—ఆల్మా మూగవానిగా చేయబడును—సమస్త మనుష్యజాతి రక్షణ పొందుటకు తిరిగిజన్మించ-వలెను—ఆల్మా మరియు మోషైయ కుమారులు*

*సంతోష వార్తలను ప్రకటించుదురు. సుమారు క్రీ. పూ. 100—92. సం.*

మరియు ఇప్పుడు ఇది జరిగెను, అవిశ్వాసుల ద్వారా సంఘముపైన చేయబడిన హింసలు సంఘము సణుగునంతగా గొప్పవయినవి మరియు ఆ విషయమును గూర్చి తమ నాయకులకు ఫిర్యాదు చేయుట మొదలు పెట్టెను మరియు వారు ఆల్మాకు ఫిర్యాదు చేసిరి మరియు ఆల్మా వారి వ్యాజ్యమును రాజైన మోషైయ ముందు ఉంచెను మరియు మోషైయ తన యాజకులతో ఆలోచన చేసెను.

2 మరియు ఇది జరిగెను, రాజైన మోషైయ ఏ అవిశ్వాసియు దేవుని సంఘమునకు చెందిన వారిలో ఎవరినీ హింసించరాదని దేశమంతటా ఒక ప్రకటన పంపించెను.

3 మరియు వారి మధ్య ఎట్టి హింసలు ఉండరాదని మనుష్యలందరి మధ్య ఒక సమానత్వముండవలెనని సమస్త సంఘములంతటా ఒక కఠినమైన ఆజ్ఞ ఉండెను.

4 ఎట్టి గర్వము లేక అహంకారము వారి సమాధానమును కలతపరచునట్లు వారు చేయనివ్వరాదని తమ పోషణ కొరకు తమ స్వహస్తములతో పనిచేయుచూ ప్రతి మనుష్యుడు తన పొరుగువానిని తన వలెనే ఎంచవలెనని.

5 అవును మరియు సమస్త యాజకులు మరియు ఉపదేశకులు వ్యాధి యందు లేక అధిక లేమి యందు తప్ప అన్ని సందర్భములలో తమ పోషణ నిమిత్తము తమ స్వహస్తములతో పనిచేయవలెనని మరియు ఈ కార్యములు చేసిన వారు దేవుని కృప యందు వృద్ధి పొందిరి.

6 మరియు దేశమందు అధిక సమాధానముండుట మొదలాయెను మరియు జనులు అధిక సంఖ్యాకులగుట ప్రారంభమాయెను మరియు మరిముఖ్యముగా ఉత్తరము మరియు దక్షిణము, తూర్పు మరియు పడమర, దేశము యొక్క సమస్త భాగములలో పెద్ద పట్టణములను మరియు గ్రామములను కట్టుచూ భూముఖముపైన బయటికి చెదరుట మొదలుపెట్టిరి.

7 మరియు ప్రభువు వారిని దర్శించెను మరియు వారిని వర్ధిల్లజేసెను మరియు వారు ఒక విస్తారమైన మరియు ధనవంతులైన జనులైరి.

8 ఇప్పుడు మోషైయ యొక్క కుమారులు అవిశ్వాసుల మధ్య లెక్కింపబడిరి మరియు ఆల్మా యొక్క కుమారులలో ఒకడు కూడ, అతని తండ్రిని బట్టి అతడు ఆల్మా అని పిలువబడి వారి మధ్య లెక్కింపబడెను, అయినప్పటికినీ అతడు ఒక చాలా దుర్మార్గుడైన మరియు ఒక విగ్రహారాధికుడైన మనుష్యుడాయెను మరియు అతడు అధిక మాటల యొక్క మనుష్యుడై యుండెను మరియు జనులకు ఎక్కువ పొగడ్తగా మాట్లాడెను, కాబట్టి అతడు జనులలో అనేకులను తన దుర్నీతుల పద్ధతిని బట్టి నడిపించెను.

9 మరియు అతడు దేవుని సంఘము యొక్క వృద్ధికి ఒక గొప్ప ఆటంకమాయెను, జనుల యొక్క హృదయములను దొంగిలించుచూ జనుల మధ్య అధిక విభేదములు కలుగజేయుచూ దేవుని యొక్క శత్రువుకు వారిపైన తన అధికారమును చెలాయించుటకు ఒక అవకాశమిచ్చెను.

10 మరియు ఇప్పుడు ఇది జరిగెను, అతడు దేవుని సంఘమును నాశనము చేయుటకు వెళ్ళుచుండగా, ఏలయనగా సంఘమును నాశనము చేయుటకు అతడు మోషైయ కుమారులతో రహస్యముగా వెళ్ళి యుండెను; మరియు దేవుని యొక్క ఆజ్ఞలకు లేక రాజుకు కూడ వ్యతిరేకముగా ప్రభువు యొక్క జనులను దారి తప్పించుటకు—

11 మరియు నేను మీతో చెప్పినట్లు వారు దేవునికి వ్యతిరేకముగా తిరుగుబాటు చేయుచూ వెళ్ళుచున్నప్పుడు, ఇదిగో ప్రభువు యొక్క దేవదూత వారికి ప్రత్యక్షమాయెను మరియు అతడు ఒక మేఘములో నుండి అగునట్లు దిగివచ్చెను; మరియు అది ఒక ఉరుము శబ్దము వలే అతడు మాట్లాడెను, అది వారు నిలిచియున్న భూమిని వణుకునట్లు చేసెను.

12 మరియు వారి ఆశ్చర్యము ఎంత గొప్పదనగా వారు నేలకు పడిరి మరియు అతడు వారితో పలికిన మాటలను గ్రహించలేకపోయిరి.

13 అయినప్పటికినీ అతడు తిరిగి కేకవేసి చెప్పెను: ఆల్మా లెమ్ము మరియు నిలువబడుము; ఏలయనగా నీవు దేవుని సంఘమును ఎందుకు హింసించుచున్నావు? ఏలయనగా ప్రభువు చెప్పియున్నాడు: ఇది నా సంఘము మరియు నేను దానిని స్థాపించెదను మరియు నా జనుల యొక్క

అతిక్రమము తప్ప ఏదియు దానిని పడద్రోయజాలదు.

14 మరియు తిరిగి ఆ దేవదూత చెప్పెను: ఇదిగో ప్రభువు తన జనుల యొక్క ప్రార్థనలను మరియు తన సేవకుడైన నీ తండ్రి ఆల్మా యొక్క ప్రార్థనలు కూడ వినియున్నాడు; ఏలయనగా నీవు సత్యము యొక్క జ్ఞానమునకు తేబడవలెనని నిన్నుగూర్చి అధిక విశ్వాసముతో అతడు ప్రార్థన చేసియున్నాడు, కాబట్టి ఈ ఉద్దేశము నిమిత్తము ఆయన సేవకుల యొక్క ప్రార్థనలు వారి విశ్వాసమును బట్టి జవాబు పొందునట్లు దేవుని యొక్క శక్తి మరియు అధికారమును గూర్చి నిన్ను ఒప్పించుటకు నేను వచ్చియున్నాను.

15 మరియు ఇప్పుడు ఇదుగో దేవుని శక్తిని మీరు కాదనగలరా? ఏలయనగా ఇదిగో నా స్వరము భూమిని కంపింప చేయుటలేదా? మరియు మీరు నన్ను కూడ మీయెదుట చూడలేదా? మరియు నేను దేవుని నుండి పంపబడితిని.

16 ఇప్పుడు నేను నీతో చెప్పుచున్నాను: వెళ్ళుము మరియు హీలమ్ దేశమందు మరియు నీఫై యొక్క దేశమందు నీ పితరుల దాస్యమును జ్ఞాపకము చేసుకొనుము మరియు ఆయన, వారి కొరకు ఎంత గొప్ప క్రియలను చేసెనో జ్ఞాపకము చేసుకొనుము; ఏలయనగా వారు దాస్యము నందుండిరి మరియు ఆయన, వారిని విడిపించెను మరియు ఇప్పుడు నేను నీతో చెప్పుచున్నాను. ఆల్మా వెళ్ళుము నీ మార్గమున వెళ్ళుము మరియు వారి ప్రార్థనలకు సమాధానమివ్వబడునట్లు సంఘమును నాశనము చేయుటకు ఇక ఏమాత్రము ప్రయత్నించవద్దు మరియు ఇది కూడా నిన్ను నీవే త్రోసివేయబడుటకు కోరిన యెడల.

17 మరియు ఇప్పుడు ఇది జరిగెను, ఇవి ఆల్మాతో దేవదూత మాట్లాడిన ఆఖరి మాటలు మరియు అతడు వెడలిపోయెను.

18 మరియు ఇప్పుడు ఆల్మా మరియు అతనితోనున్న వారు తిరిగి నేలపైన పడిరి, ఏలయనగా వారి ఆశ్చర్యము అంత గొప్పదైయుండెను; ఏలయనగా వారి స్వంత కన్నులతో వారు ప్రభువు యొక్క దేవదూతను చూసి యుండిరి మరియు అతని స్వరము ఉరుము వలే ఉండెను, అది భూమిని కంపింప జేసెను మరియు అది దేవుని శక్తి తప్ప ఏదియు భూమిని కంపింప జేసి మరియు అది ముక్కలు అగునట్లు దాని వణికింప జేయగలిగినదేదియు అక్కడలేదని వారెరిగిరి.

19 మరియు ఇప్పుడు ఆల్మా యొక్క ఆశ్చర్యము ఎంత గొప్పదనగా అతడు మూగవాడాయెను; దానిని బట్టి అతడు తన నోరు తెరువలేకపోయెను. అవును మరియు తన చేతులను కదిలించలేనంతగా కూడ అతడు బలహీనుడాయెను, కాబట్టి అతడు అతని తండ్రి యెదుట ఉంచబడునంత వరకు కూడ అతడు అతనితో నున్నవారి చేత తీసుకొనబడి మరియు అసహాయుడుగా మోసుకొనిపోబడెను.

20 మరియు వారికి జరిగిన దంతయు వారు అతని తండ్రికి తెలియజేసిరి మరియు అది దేవుని యొక్క శక్తియని అతడు ఎరిగినందున అతని తండ్రి సంతోషించెను.

21 మరియు ప్రభువు అతని కుమారునికి మరియు అతనితోనున్న వారికి కూడ ఏమి చేసి యున్నాడో వారు చూచునట్లు ఒక సమూహము కలసిచేరునట్లు అతడు చేసెను.

22 మరియు యాజకులు తమను కూడి సమావేశమగునట్లు అతడు చేసెను మరియు ఆయన ఆల్మా యొక్క నోరు తెరచునట్లు అతడు మాట్లాడగలుగునట్లు మరియు అతని కాళ్ళు చేతులు శక్తిని పొందునట్లు కూడ—దేవుని మంచితనమును మరియు మహిమను చూచుటకు మరియు తెలుసుకొనుటకు జనుల కన్నులు తెరువబడునట్లును వారు ఉపవాసము చేయుటకును మరియు వారి దేవుడైన ప్రభువునకు ప్రార్థన చేయుటకును మొదలుపెట్టిరి.

23 మరియు ఇది జరిగెను, రెండు పగళ్ళు మరియు రెండు రాత్రులపాటు వారు ఉపవాసముండి మరియు ప్రార్థన చేసియున్న తరువాత ఆల్మా యొక్క కాళ్ళుచేతులు వాటి శక్తిని పొందెను; మరియు అతడు లేచి నిలువబడెను మరియు వారికి మంచి ఓదార్పును చెప్పుచూ వారితో మాట్లాడుట మెదలుపెట్టెను.

24 అతడు చెప్పెను; ఏలయనగా నేను నా పాపముల విషయమై పశ్చాత్తాపము పొందియున్నాను మరియు ప్రభువు నుండి విమోచన పొందియున్నాను; ఇదిగో నేను ఆత్మ ద్వారా జన్మించియున్నాను.

25 మరియు ప్రభువు నాతో చెప్పెను: సమస్త మనుష్య జాతి, మరిముఖ్యముగా, పురుషులు మరియు స్త్రీలు, సమస్త జనములు, వంశములు, బాషలు మరియు ప్రజలు తిరిగిజన్మించవలెనని ఆశ్చర్యపడవద్దు. మరిముఖ్యముగా దేవుని వలన జన్మించి వారి శరీరసంబంధమైన మరియు పతనమైన స్థితి నుండి ఒక పరిశుద్ధమయిన స్థితికి మారి దేవునిచే విమోచింపబడి ఆయన కుమారులు మరియు కుమార్తెలు కావలెను.

26 మరియు ఆ విధముగా వారు నూతన సృష్టి అగుదురు మరియు వారిది చేయని యెడల వారేవిధముగాను దేవుని యొక్క రాజ్యమును స్వతంత్రించుకొనలేరు.

27 నేను మీతో చెప్పుచున్నాను; ఈ విధముగా జరుగని యెడల వారు కొట్టివేయబడవలెను మరియు నేను కొట్టివేయబడబోతిని కాబట్టి నేనిది ఎరుగుదును.

28 అయినప్పటికినీ అధిక శ్రమ యందు ప్రయాసముతో సాగిపోయి మరణమునకు దగ్గరవునంతగా పశ్చాత్తాపము పొందిన తరువాత నిత్యాగ్ని నుండి నన్ను లాగివేయుట సరియని ప్రభువు కనికరమందు చూచెను మరియు నేను దేవుని వలన జన్మించియున్నాను.

29 నా ఆత్మ ఘోర దుష్టత్వము మరియు దుర్నీతి యొక్క బంధకముల నుండి విమోచింపబడినది. నేను చీకటి అఘాథములో ఉంటిని, కానీ ఇప్పుడు దేవుని యొక్క అద్భుత వెలుగును చూచియున్నాను, నా ఆత్మ నిత్య వేదనతో బాధింపబడినది, కానీ నేను లాగబడితిని మరియు నా ఆత్మ ఇక ఏ మాత్రము బాధ పడుటలేదు.

30 నేను నా విమోచకుని తిరస్కరించితిని మరియు మన పితరుల చేత పలుకబడియున్న దానిని కాదంటిని, కానీ ఇప్పుడు ఆయన వచ్చునని మరియు ఆయన, సృష్టి యొక్క ప్రతిప్రాణిని ఆయన జ్ఞాపకముంచుకొనునని వారు ముందుగా చూచునట్లు ఆయన తనను అందరికీ ప్రత్యక్ష పరచుకొనును.

31 అవును ప్రతి మోకాలు వంగును, మరియు ప్రతి నాలుక ఆయన ముందు ఒప్పుకొనును, అవును అంత్య దినమున కూడ ఆయన చేత తీర్పుతీర్చబడుటకు మనుష్యులందరు నిలువబడినప్పుడు ఆయన దేవుడని వారు ఒప్పుకొందురు. అప్పుడు నిత్యశిక్ష యొక్క తీర్పు వారిపైన న్యాయమేనని లోకములో దేవుడు లేకుండా జీవించువారు ఒప్పుకొందురు, మరియు వారు కంపించుదురు మరియు వణకుదురు మరియు ఆయన, అన్నిటినీ వెదకు కంటి చూపు క్రింద ముడుచుకుపోవుదురు.

32 మరియు ఇప్పుడు ఇది జరిగెను, ఆల్మా ఈ సమయము నుండి జనులకు బోధించుట ప్రారంభించెను, మరియు దేవదూత వారికి ప్రత్యక్షమయిన సమయమున ఆల్మాతో ఉన్నవారు సమస్త దేశమంతటా, చుట్టూ ప్రయాణము చేయుచూ వారు విని మరియు చూసియున్న విషయములు ప్రజలందరికి ప్రకటించుచూ మరియు అధిక శ్రమయందు దేవుని వాక్యమును బోధించుచూ అవిశ్వాసులైనవారి చేత ఎక్కువగా హింసింపబడుచూ వారిలో అనేకులచే కొట్టబడుచూ ఉండిరి.

33 కానీ ఇదంతయు అయినప్పటికినీ వారి విశ్వాసమును ధృఢ పరచుచు మరియు దేవుని ఆజ్ఞలను పాటించుటకు దీర్ఘశాంతము మరియు అధిక శ్రమతో హెచ్చరించుచు వారు సంఘమునకు అధిక ఓదార్పును ఇచ్చిరి.

34 మరియు వారిలో నలుగురు మోషైయ యొక్క కుమారులు మరియు వారి పేర్లు అమ్మోన్ మరియు అహరోను, మరియు ఓమ్నేరు మరియు హిమ్ని; ఇవి మోషైయ యొక్క కుమారుల యొక్క పేర్లు.

35 మరియు సంఘమునకు వారు చేసిన కీడులన్ని సరిచేయుటకు శ్రద్ధగా ప్రయత్నించుచు తమ పాపములను ఒప్పుకొనుచు మరియు వారు చూసియున్న సమస్త విషయములను ప్రకటించుచు మరియు వారి నుండి వినుటకు కోరిన వారందరికి ప్రవచనములను మరియు లేఖనములను వివరించుచు వారు సమస్త జారహెమ్ల దేశమంతటా మరియు రాజైన మోషైయ పరిపాలన క్రింద ఉన్న జనులందరి మధ్య ప్రయాణము చేసిరి.

36 మరియు ఆ విధముగా అనేకులను సత్యము యొక్క జ్ఞానమునకు మరిముఖ్యముగా వారి విమోచకుని యొక్క జ్ఞానమునకు తెచ్చుటలో వారు దేవుని చేతులలో సాధనములుగా ఉండిరి.

37 మరియు వారెంత ధన్యులు! ఏలయనగా వారు సమాధానమును ప్రకటించిరి, వారు మేలును గూర్చిన మంచివార్తను ప్రకటించిరి మరియు వారు జనులకు ప్రభువు పరిపాలించుచున్నాడని ప్రకటించిరి.

## అధ్యాయము 28

*మోషైయ యొక్క కుమారులు లేమనీయులకు బోధించుటకు వెళ్ళుదురు—దీర్ఘదర్శి రెండు రాళ్ళను ఉపయోగించుచూ మోషైయ జెరెడీయుల పలకలను అనువాదము చేయును. సుమారు క్రీ. పూ. 92. సం.*

ఇప్పుడు ఇది జరిగెను, మోషైయ కుమారులు ఈ కార్యములన్నిటినీ చేసిన తరువాత వారు ఒక చిన్న సంఖ్యను వారితో తీసుకొనిరి మరియు తమ తండ్రియైన రాజు యొద్దకు తిరిగి వెళ్ళిరి మరియు తాము వినియున్న విషయములను వారు బోధించ గలుగునట్లు మరియు తమ సహోదరులైన లేమనీయులకు దేవుని వాక్యమును తాము ఇవ్వ-గలుగునట్లు వారు, వారు ఎన్నుకొనిన వారితో నీఫై యొక్క దేశమునకు ఎక్కి వెళ్ళగలుగునట్లు అతడు వారికి దయచేయవలెనని అతనిని కోరిరి—

2 అది బహుశ వారు, వారి దేవుడైన ప్రభువును గూర్చిన జ్ఞానమునకు వారిని తేవచ్చును మరియు వారి పితరుల దోషమును గూర్చి వారిని ఒప్పించ-వచ్చును, మరియు బహుశ వారు నీఫైయుల యెడల, వారి ద్వేషమును గూర్చి వారిని బాగుచేయ-వచ్చును, వారు కూడ వారి దేవుడైన ప్రభువు నందు సంతోషమునకు తేబడవచ్చును, వారు ఒకనితో మరొకడు స్నేహము కావచ్చును మరియు వారి దేవుడైన ప్రభువు వారికి ఇచ్చియున్న సమస్త దేశములో అక్కడ ఏవివాదములూ ఉండకూడదు.

3 ఇప్పుడు రక్షణ ప్రతిప్రాణికి ప్రకటింపబడ-వలెనని వారు కోరిరి, ఏలయనగా ఏ మానవ ఆత్మయు నశించిపోవుట వారు సహించలేక పోయిరి, అంతేకాకుండా ఏ ఆత్మ యైన అంతము లేని వేదనను అనుభవించవలెనన్న తలంపు కూడ వారిని కంపించునట్లు మరియు వణకునట్లు చేసెను.

4 మరియు ఆ విధముగా ప్రభువు యొక్క ఆత్మ వారిపై పనిచేసెను; ఏలయనగా వారు మిక్కిలి దుష్టులైన పాపులై యుండిరి మరియు ప్రభువు తన అమితమైన కనికరమందు వారిని విడచిపెట్టుట సరియని చూచెను, అయినప్పటికినీ అధికముగా బాధననుభవించుచు మరియు వారు నిత్యము కొట్టివేయబడుదురేమోనని భయపడుచు వారు తమ దుర్నీతుల నిమిత్తము ఆత్మ యొక్క అధిక వేదనను అనుభవించిరి.

5 మరియు ఇది జరిగెను, వారు నీఫై యొక్క దేశమునకు ఎక్కివెళ్ళునట్లు వారు తమ తండ్రితో అనేక దినములు బ్రతిమాలుకొనిరి.

6 మరియు రాజైన మోషైయ వెళ్ళి మరియు వాక్యము బోధించుటకు లేమనీయుల మధ్యకు తన కుమారులు ఎక్కివెళ్ళుటకు అతడు అనుమతించ-వలెనా అని ప్రభువుతో విచారించెను.

7 మరియు ప్రభువు మోషైయతో చెప్పెను: వారిని ఎక్కి వెళ్ళనిమ్ము. ఏలయనగా వారి మాటలపైన అనేకులు విశ్వసించెదరు, మరియు వారు నిత్య-జీవమును కలిగియుందురు, మరియు నేను నీ కుమారులను లేమనీయుల చేతులలో నుండి విడిపించెదను.

8 మరియు ఇది జరిగెను, వారు వెళ్ళి వారి కోరిక ప్రకారము చేయునట్లు మోషైయ అనుగ్రహించెను.

9 మరియు వారు ఎక్కి వెళ్ళి మరియు లేమనీయుల మధ్య వాక్యమును బోధించునట్లు అరణ్యములో తమ ప్రయాణము చేసిరి మరియు వారి వ్యవహారముల యొక్క ఒక వృత్తాంతమును నేను ఇక మీదట ఇచ్చెదను.

10 ఇప్పుడు రాజైన మోషైయ అతనిపై రాజ్యమును అనుగ్రహించుటకు ఎవడును లేకుండెను. ఏలయనగా రాజ్యమును అంగీకరించువారెవరును అతని కుమారులలో లేకుండిరి.

11 కాబట్టి అతడు కంచు యొక్క పలకలపై చెక్కబడియున్న వృత్తాంతములను తీసుకొని మరియు నీఫై యొక్క పలకలను కూడ మరియు దేవుని ఆజ్ఞల ప్రకారము అతడు ఉంచి మరియు భద్రపరచిన అన్ని వస్తువులను లింహై యొక్క జనులచే కనుగొనబడిన లింహై చేతి ద్వారా అతనికి అప్పగించబడిన బంగారు పలకలపై ఉన్న వృత్తాంతములను అనువాదము చేసియుండి మరియు వ్రాయబడునట్లు చేసిన తరువాత;

12 మరియు దీనిని అతడు, అతని జనుల యొక్క గొప్ప ఆసక్తిని బట్టి చేసెను. ఏలయనగా నాశనము చేయబడిన ఆ జనులను గూర్చి తెలుసు-కొనుటకు వారు అపరిమితముగా కోరిరి.

13 మరియు ఇప్పుడు అతడు వాటిని ఒక చట్రము యొక్క రెండు అంచులలో కట్టబడి యున్న ఆ రెండు రాళ్ళ సాధనము ద్వారా అనువాదము చేసెను.

14 ఇప్పుడు ఈ వస్తువులు ఆది నుండి సిద్ధము చేయబడెను మరియు బాషలకు అర్థము చెప్పు ఉద్దేశము నిమిత్తము తరము నుండి తరమునకు అందించబడెను.

15 మరియు ఆయన, జనుల యొక్క దుర్నీతులను మరియు అసహ్యములను; దేశమును స్వాధీన పరచుకొను ప్రతి ప్రాణికి ఆయన బయల్పరచునట్లు అవి ప్రభువు యొక్క హస్తము ద్వారా ఉంచబడి మరియు భద్రపరచబడియున్నవి.

16 మరియు పురాతన కాలముల పద్ధతిని బట్టి, ఈ వస్తువులను కలిగియున్నవాడు దీర్ఘదర్శియని పిలువబడెను.

17 ఇప్పుడు మోషైయ ఈ వృత్తాంతములను అనువాదము చేయుట ముగించిన తరువాత ఇదిగో అది నాశనము చేయబడిన వారి యొక్క ఒక వృత్తాంతమును వారు నాశనము చేయబడిన సమయము నుండి వెనుకకు వారు గొప్ప-గోపురమును కట్టుచున్నప్పుడు ప్రభువు జనుల యొక్క భాషను బంగపరచిన సమయము వరకు ఇచ్చెను మరియు వారు సమస్త భూముఖముపైన దూరముగా చెదిరి పోయిరి అవును మరియు ఆ సమయము నుండి కూడ వెనుకకు ఆదాము యొక్క సృష్టి వరకు కూడా.

18 ఇప్పుడు ఈ వృత్తాంతము మోషైయ యొక్క జనులు మిక్కిలిగా దుఃఖించునట్లు చేసెను. అవును వారు దుఃఖముతో నిండిరి, అయినప్పటికినీ అది వారికి అధిక జ్ఞానమును ఇచ్చెను, దాని యందు వారు సంతోషించిరి.

19 మరియు ఈ వృత్తాంతము ఇక పైన వ్రాయ-బడును. ఏలయనగా ఇదిగో ఈ వృత్తాంతము నందు వ్రాయబడిన విషయములు జనులందరు తెలుసుకొనుట అవసరమైయున్నది.

20 మరియు ఇప్పుడు నేను మీతో చెప్పినట్లు; రాజైన మోషైయ ఈ క్రియలను చేసిన తరువాత, అతడు ఉంచియున్న సమస్త వస్తువులను తీసుకొని మరియు వాటిని ఆల్మా యొక్క కుమారుడైన ఆల్మాకు వాటిని అప్పగించెను. నిజముగా అన్ని వృత్తాంతములు మరియు అనువాదాంశములను కూడ; మరియు వాటన్నిటిని అతని మీద ఉంచి మరియు అతడు వాటిని ఉంచవలెననియు మరియు వాటిని భద్రపరచవలెననియు మరియు జనుల యొక్క వృత్తాంతమును కూడా ఉంచి ఒక తరము నుండి మరియొక దానికి అందించుచూ, అవి లీహై యెరూషలేము వదలిన సమయము నుండి అందించబడుచున్నవని కూడ అతనిని ఆజ్ఞాపించెను.

## అధ్యాయము 29

*రాజు యొక్క స్థానములో న్యాయాధిపతులు ఎన్నుకొనబడవలెనని మోషైయ యోచన చేయును —అవినీతిపరులైన రాజులు వారి జనులను పాపములోనికి నడిపించుదురు—జనుల యొక్క స్వరము ద్వారా చిన్న ఆల్మా ప్రధాన న్యాయాధిపతిగా ఎన్నుకొనబడును — అతడు సంఘము పైన ప్రధాన యాజకుడు కూడ—పెద్ద వాడైన ఆల్మా మరియు మోషైయ మరణించెదరు. సుమారు క్రీ. పూ. 92—91. సం.*

ఇప్పుడు మోషైయ దీనిని చేసినప్పుడు వారి రాజు ఎవరు కావలెనో దానిని గూర్చి వారి చిత్తమును తెలుసుకొనుటకు కోరి అతడు సమస్త దేశమంతటా సమస్త జనుల మధ్య సందేశమును పంపించెను.

2 మరియు ఇది జరిగెను, జనుల యొక్క స్వరము ఇట్లు చెప్పుచూ వచ్చెను: నీ కుమారుడైన అహరోను మాకు రాజు మరియు మా పరిపాలకుడు కావలెనని మేము కోరుచున్నాము.

3 ఇప్పుడు అహరోను, నీఫై యొక్క దేశమునకు ఎక్కి వెళ్ళియుండెను, కాబట్టి రాజు అతనికి రాజ్యము ఇవ్వలేకపోయెను. అహరోను కూడ రాజ్యమును తనపై తీసుకొనలేదు లేక మోషైయ కుమారులలో ఒక్కరు కూడ తమపై రాజ్యమును తీసుకొనుటకు ఇష్టపడలేదు.

4 కాబట్టి రాజైన మోషైయ తిరిగి జనుల మధ్య సందేశము పంపెను మరిముఖ్యముగా ఒక వ్రాయబడిన మాటను కూడ అతడు జనుల మధ్య పంపెను మరియు ఇట్లనుచూ వ్రాయబడిన మాటలు ఇవి;

5 ఇదిగో ఓ నా జనులారా లేక నా సహోదరులారా, ఏలయనగా నేను మిమ్ములను అట్లు ఎంచు-చున్నాను, మీరు ఆలోచన చేయుటకు పిలువబడిన

విషయమును, మీరు యోచించవలెనని నేను
కోరుచున్నాను—ఏలయనగా మీరు రాజును
కలిగియుండవలెనని కోరుచున్నారు.
6 ఇప్పుడు ఎవనికి రాజ్యము న్యాయముగా
చెందునో అతడు తిరస్కరించియున్నాడు మరియు
రాజ్యమును తనపై తీసుకొనడని నేను మీకు
ప్రకటించుచున్నాను.
7 మరియు ఇప్పుడు అతని స్థానములో
మరియొకని నియమించిన యెడల ఇదిగో, మీ
మధ్య వివాదములు లేచునని నేను భయపడు-
చున్నాను మరియు అది రాజ్యమునకు చెందిన
నా కుమారుడే కోపము తెచ్చుకొని మరియు
జనుల యొక్క ఒక భాగమును తన వైపు తిప్పు-
కొనునేమో; అది మీ మధ్య యుద్ధములకు
మరియు వివాదములకు కారణమగునని
ఎవరెరుగుదురు, అది అధిక రక్తపాతమునకు
మరియు ప్రభువు యొక్క మార్గమును చెరుపుటకు
కారణమవునని, అవును మరియు అనేక జనుల
ఆత్మలను నాశనము చేయును.
8 ఇప్పుడు నేను మీతో చెప్పుచున్నాను.
మనము జ్ఞానము కలిగి యుందము మరియు ఈ
విషయములను యోచించుదము. ఏలయనగా
నాకుమారుని నాశనము చేయుటకు మనకే హక్కు-
లేదు మరియొకడు అతనికి బదులుగా నియమింప-
బడిన యెడల, అతనిని నాశనము చేయుటకు
కూడ మనము ఏ హక్కు కలిగియుండకూడదు.
9 మరియు నా కుమారుడు తిరిగి తన గర్వము-
నకు మరియు వ్యర్థమైన క్రియలకు తిరిగిన
యెడల, అతడు తాను చెప్పియున్న విషయము-
లను వెనుకకు తీసుకొనును, మరియు రాజ్యము-
నకు తన హక్కును కోరుకొనును; అది అతనిని
మరియు ఈ జనులను కూడ ఎక్కువ పాపము
చేయునట్లు చేయును.
10 మరియు ఇప్పుడు మనము జ్ఞానము కలిగి
యుందము మరియు ఈ పరిణామముల కొరకు
ఎదురు చూచెదము మరియు ఈ జనుల యొక్క
సమాధానమునకు ఏది చేయవలెనో దానిని
చేయుదము.
11 కాబట్టి నా దినముల శేషభాగము నేను మీ
రాజునై యుందును, అయినప్పటికినీ ఈ జనులను
మన చట్టమును బట్టి తీర్పుతీర్చుటకు మనము
న్యాయాధిపతులను నియమించుదము. మరియు
ఈ యొక్క జనుల వ్యవహారములను మనము
క్రొత్తగా ఏర్పాటు చేయుదము; ఏలయనగా దేవుని
యొక్క ఆజ్ఞల ప్రకారము ఈ జనులను తీర్పు
తీర్చు జ్ఞానులైన మనుష్యులను మనము
న్యాయాధిపతులుగా ఉండుటకు నియమించెదము.
12 ఇప్పుడు మనుష్యుడు మానవుని కంటే
దేవుని ద్వారా తీర్పు తీర్చబడుట మేలు. ఏలయనగా
దేవుని తీర్పులు ఎల్లప్పుడు న్యాయమైనవి, కానీ
మనుష్యుని తీర్పులు ఎల్లప్పుడు న్యాయమైనవి
కావు.
13 కాబట్టి దేవుని యొక్క న్యాయములను
స్థాపించుము మరియు ఆయన, ఆజ్ఞలను బట్టి ఈ
జనులకు తీర్పు తీర్చు న్యాయమైన మనుష్యులను
మీరు రాజులుగా కలిగియుండుట సాధ్యమైన
యెడల అవును నా తండ్రియైన బెంజిమెన్ ఈ
జనుల కొరకు చేసినట్లు కూడ చేయు మనుష్యు-
లను మీరు రాజులుగా కలిగియుండగలిగిన
యెడల—నేను మీతో చెప్పుచున్నాను, ఇది
ఎల్లప్పుడు వాస్తవము కాగలిగిన యెడల, అప్పుడు
మీ పై పరిపాలన చేయుటకు మీరు ఎల్లప్పుడు
రాజులను కలిగియుండుట కోరదగినదై యుండును.
14 మరియు ఏ యుద్ధములు లేక పోరాటములు
లేక దొంగతనము లేక దోపిడి లేక నరహత్య
లేక ఏవిధమైన దుర్ణీతి అక్కడ లేకుండునట్లు
నేను కూడ, నేను కలిగియున్న నాసమస్త
శక్తి మరియు సామర్థ్యములతో దేవుని యొక్క
ఆజ్ఞలను బోధించుటకు మరియు దేశమంతటా
సమాధానమును స్థాపించుటకు శ్రమపడి
యున్నాను.
15 మరియు దుర్ణీతి చేసిన వానిని అతడు చేసిన
నేరమును బట్టి మనకు మన పితరుల ద్వారా
ఇయ్యబడిన న్యాయమును బట్టి నేను అతనిని
శిక్షించియున్నాను.
16 ఇప్పుడు నేను మీతో చెప్పుచున్నాను
మనుష్యులందరు న్యాయవంతులు కారు, కాబట్టి
మీపై పరిపాలన చేయుటకు మీరు ఒక రాజు లేక
రాజులను కలిగియుండుట కోరదగినది కాదు.
17 ఏలయనగా ఇదిగో ఒక దుర్మార్గుడైన రాజు
ఎంతో ఎక్కువ దుర్ణీతి జరిగించబడునట్లు చేయ-
గలడు, అవును మరియు ఎంత గొప్ప నాశనము!
18 అవును రాజైన నోవాహ్ అతని దుర్మార్గము
మరియు అతని అసహ్యములను మరియు అతని

జనుల యొక్క దుర్మార్గము మరియు అసహ్యములను కూడ జ్ఞాపకము చేసుకొనుడి; ఇదిగో వారి పైన ఎంత గొప్ప నాశనము వచ్చెను, మరియు వారి దుర్ణీతులను బట్టి కూడ వారు దాస్యములోనికి తేబడిరి.

19 మరియు అది, వారి సమస్త జ్ఞాని యైన సృష్టికర్త యొక్క జోక్యం చేత తప్ప మరియు ఇది వారి యధార్థమైన పశ్చాత్తాపమును బట్టియే, వారు తప్పక అనివార్యముగా దాస్యమందు ఇప్పటి వరకు నిలిచియుండవలెను.

20 కానీ ఇదిగో ఆయన వారిని విడిపించెను. ఎందుకనగా వారు తమను ఆయన ఎదుట తగ్గించుకొనిరి, మరియు వారు ఆయనకు బలముగా మొరపెట్టిరి కావున ఆయన వారిని దాస్యము నుండి విడిపించెను; మరియు ఆ విధముగా ప్రభువు తన యందు నమ్మిక యుంచు వారి యెడల, తన కనికరబాహువును చాచుచూ మనుష్యుల మధ్య అన్ని విషయములలో తన శక్తితో పనిచేయును.

21 మరియు ఇదిగో ఇప్పుడు నేను మీతో చెప్పుచున్నాను. అధిక పోరాటము మరియు అధిక రక్తపాతము ద్వారా తప్ప ఒక దుష్టుడైన రాజును మీరు సింహాసనము నుండి దించలేరు.

22 ఏలయనగా ఇదిగో అతడు దుర్ణీతి యందు తన స్నేహితులను కలిగియున్నాడు మరియు అతడు తన భటులను తన చుట్టూ ఉంచుకొనును మరియు అతని ముందుగా ఎవరు నీతి యందు పరిపాలన చేసియున్నారో వారి యొక్క చట్టములను అతడు చించివేయును మరియు దేవుని ఆజ్ఞలను అతడు తన పాదముల క్రింద త్రొక్కివేయును.

23 మరియు అతడు చట్టములను చేయును మరియు వాటిని జనుల మధ్యకు ముందుకు పంపును; మరిముఖ్యముగా అతని స్వంత దుర్మార్గమును తెలుపు చట్టములు కూడ మరియు అతని చట్టములకు లోబడనివాడు నాశనమగునట్లు చేయును మరియు అతనికి వ్యతిరేకముగా తిరుగబడు వారికి వ్యతిరేకముగా యుద్ధము చేయుటకు అతడు తన సైన్యములను పంపును. మరియు అతనికి సాధ్యమయితే అతడు వారిని నాశనము చేయును మరియు ఆ విధముగా ఒక అవినీతిపరుడైన రాజు సమస్త నీతి మార్గములను చెరుపును.

24 మరియు ఇప్పుడు ఇదిగో నేను మీతో చెప్పుచున్నాను. అట్టి అసహ్యములు మీపైన వచ్చుట కోరదగినది కాదు.

25 కాబట్టి మీకు మన తండ్రుల ద్వారా ఇవ్వబడిన సరియైన మరియు వారికి ప్రభువు యొక్క హస్తము ద్వారా ఇవ్వబడియున్న ఆ చట్టముల ద్వారా మీరు తీర్పు తీర్చబడునట్లు మీరు ఈ జనుల ద్వారా న్యాయాధిపతులను ఎన్నుకొనుడి.

26 ఇప్పుడు సరియైన దానికి వ్యతిరేకమైన ఏ విషయమునైనను జనుల యొక్క స్వరము కోరుట అనునది సాధారణమైనది కాదు, కానీ సరియైనది కాని దానిని కోరుట జనులలో అల్ప సంఖ్యాకులకు సాధారణము కాబట్టి దీనిని—జనుల యొక్క స్వరము ద్వారా మీ వ్యవహారములను చేయుట మీరు పాటించుడి మరియు అది మీచట్టముగా చేయుడి.

27 మరియు జనుల యొక్క స్వరము దుర్ణీతిని కోరుకొను సమయము వచ్చిన యెడల, అదే దేవుని యొక్క తీర్పులు మీపై వచ్చు సమయము; అవును అదే ఆయన ఈ దేశమును ఇంత వరకు దర్శించియున్నట్లు కూడ మిమ్ములను గొప్ప నాశనముతో ఆయన దర్శించు సమయము.

28 మరియు ఇప్పుడు మీరు న్యాయాధిపతులను కలిగియున్న యెడల మరియు వారు మీకు ఇవ్వబడియున్న చట్టమును బట్టి తీర్పుతీర్చని యెడల, వారు ఒక ఉన్నతమైన న్యాయాధిపతి ద్వారా తీర్పు తీర్చబడునట్లు మీరు చేయవచ్చును.

29 మీ అత్యున్నతమైన న్యాయాధిపతులు న్యాయమైన తీర్పులు తీర్చని యెడల, మీ క్రింది న్యాయాధిపతుల యొక్క ఒక చిన్న సంఖ్యలో కూడి చేరునట్లు మరియు వారు జనుల యొక్క స్వరమును బట్టి మీ అత్యున్నత న్యాయాధిపతులను తీర్పు తీర్చునట్లు మీరు చేయవలెను.

30 మరియు మీరు ప్రభువు యొక్క భయమందు ఈ కార్యములను చేయవలయునని నేను మీకు ఆజ్ఞాపించుచున్నాను మరియు ఈ జనులు పాపములు మరియు దుర్ణీతులను జరిగించిన యెడల, వారు తమ స్వంత తలల పైననే సమాధాన మిచ్చునట్లు ఈ కార్యములను చేయుమని మరియు

మీరు ఏ రాజును కలిగి యుండరాదని నేను మీకు ఆజ్ఞాపించుచున్నాను.

31 ఏలయనగా ఇదిగో నేను మీతో చెప్పు-చున్నాను, అనేక జనుల యొక్క పాపములు వారి రాజుల యొక్క దుర్ణీతుల ద్వారా చేయబడియున్నవి, కాబట్టి వారి దుర్ణీతులు వారి రాజుల యొక్క తలల పైన జవాబివ్వబడినవి.

32 మరియు ఇప్పుడు ఈ అసమానత్వము ఇక మీదట ఈ దేశమందు, ప్రత్యేకముగా ఈ నా జనుల మధ్య ఉండరాదని నేను కోరుచున్నాను. కానీ మనము జీవించుట మరియు దేశమును స్వతంత్రించుకొనుట మంచిదని ప్రభువు చూచు నంతమట్టుకు, అవును భూమి యొక్క ముఖము పైన మన సంతతి ఎవ్వరైన నిలచియున్నంత మట్టుకు కూడ ఈ దేశము ఒక స్వేచ్ఛా దేశముగా ఉండవలెనని మరియు ప్రతి మనుష్యుడు తన హక్కులు మరియు ఆధిక్యతలు అందరి వలే అనుభవించవలెనని నేను కోరుచున్నాను.

33 మరియు ఒక నీతిగల రాజు యొక్క శోధన-లను మరియు బాధలను అన్నిటినీ, అవును వారి జనుల కొరకు వారి ఆత్మల యొక్క ప్రయాసము-లన్నియు మరియు వారి రాజుకు జనుల యొక్క సణుగులన్నియు కూడ, వారికి తెలియజేయుచూ అనేక అధికమైన విషయములను రాజైన మోషైయ వారికి వ్రాసెను.

34 మరియు ఈ విషయములు అట్లుండరాదని, కానీ ప్రతి మనుష్యుడు తన వంతు భరించునట్లు జనులందరి పైన భారము రావలెనని అతడు వారికి చెప్పెను.

35 మరియు తమపై పరిపాలించుటకు ఒక అవినీతిపరుడైన రాజును కలిగి యుండుట ద్వారా, వారు శ్రమపడియుండిన ఆ నష్ఠములన్నిటినీ కూడ అతడు వారికి తెలియజేసెను.

36 మరిముఖ్యముగా అతని సమస్త దుర్ణీతులను మరియు అసహ్యములను మరియు యుద్ధములను మరియు పోరాటములను మరియు రక్తపాతములను మరియు దొంగతనములను మరియు దోచు-కొనుటను జారత్వములు జరిగించుటలన్నియు మరియు లెక్కింపబడలేని దుర్ణీతుల యొక్క సమస్త విధములు—ఈ విషయములు అట్లుండ రాదని అవి దేవుని ఆజ్ఞలకు స్పష్ఠముగా అసహ్య-మైనవని చెప్పెను.

37 మరియు ఇప్పుడు ఇది జరిగెను, రాజైన మోషైయ ఈ వాక్యములను జనుల మధ్యకు ముందుకు పంపియున్న తరువాత వారు అతని మాటల యొక్క సత్యమును గూర్చి నమ్మిక పొందిరి.

38 కాబట్టి వారు ఒక రాజు కొరకు తమ కోరిక-లను విడిచిపెట్టిరి మరియు సర్వదేశమంతటా ప్రతి మనుష్యుడు సమాన అవకాశము కలిగి యుండ-వలెనని మిక్కిలి ఆసక్తి గలవారైరి, అవును మరియు ప్రతి మనుష్యుడు తన స్వంత పాపముల కొరకు జవాబిచ్చుటకు సిద్ధపాటును తెలియజేసిరి.

39 కాబట్టి ఇది జరిగెను, వారికి ఇవ్వబడియున్న న్యాయమును బట్టి వారికి తీర్పు తీర్చుటకు ఎవరు వారికి న్యాయాధిపతులుగా ఉండవలెనో దానిని గూర్చి తమ సమ్మతములను తెలియ జేయుటకు, దేశమంతటా వారు సమూహములుగా తమను కూడి సమావేశమైరి మరియు వారికి అనుగ్రహింప-బడిన స్వాతంత్ర్యమును బట్టి వారు అధికముగా సంతోషించిరి.

40 మరియు మోషైయ యెడల ప్రేమ యందు వారు బలముగా పెరిగిరి; అవును వారు అతనిని ఏ ఇతర మనుష్యుని కన్నను అధికముగా యెంచిరి. ఏలయనగా వారు అతనిని లాభము కొరకు మరి-ముఖ్యముగా ఆత్మను క్షయము చేయు ఆ ధనము కొరకు చూచు ఒక క్రూర పరిపాలకునిగా చూడ-లేదు. ఏలయనగా అతడు వారి నుండి ధనమును తీసుకొనలేదు లేక అతడు రక్తపాతమందు ఆనందించలేదు, కానీ దేశమందు శాంతిని స్థాపించెను మరియు అన్నిరకములైన వారి దాస్యము నుండి వారు విడిపింపబడునట్లు అతడు తన జనులకు అనుగ్రహించెను, కాబట్టి అంతే-కాకుండా వారు మిక్కిలిగా అతనిని మితి లేకుండా గౌరవించిరి.

41 మరియు ఇది జరిగెను, వారిపై పరిపాలన చేయుటకు లేక న్యాయమును బట్టి వారికి తీర్పు-తీర్చుటకు వారు న్యాయాధిపతులను నియమించిరి మరియు దీనిని వారు దేశమంతటా చేసిరి.

42 మరియు ఇది జరిగెను, ఆల్మా మొట్ట మొదటి ప్రధాన న్యాయాధిపతిగా నియమింపబడెను; అతడు ప్రధాన యాజకుడు కూడ అయి ఉండెను; అతని తండ్రి ఆ పదవిని అతనిపై ఉంచెను మరియు సంఘము యొక్క వ్యవహారములన్నిటిని గూర్చి అతనికి బాధ్యత నిచ్చియుండెను.

43 మరియు ఇప్పుడు ఇది జరిగెను, ఆల్మా ప్రభువు మార్గముల యందు నడిచెను మరియు అతడు ఆయన ఆజ్ఞలను పాటించెను మరియు అతడు న్యాయమైన తీర్పులు తీర్చెను. మరియు దేశమందు నిరంతరమైన సమాధానముండెను.
44 మరియు ఆ విధముగా జారహెమ్ల యొక్క సమస్త దేశమంతటా, నీఫైయులని పిలువబడిన జనులందరి మధ్య న్యాయాధిపతుల పరిపాలన ప్రారంభమాయెను మరియు ఆల్మా మొదటి మరియు ప్రధాన న్యాయాధిపతి.
45 మరియు ఇప్పుడు ఇది జరిగెను, అతని తండ్రి ఎనుబది రెండు సంవత్సరముల వాడై దేవుని ఆజ్ఞలను నెరవేర్చుటకు జీవించిన వాడై మృతి బొందెను.
46 మరియు ఇది జరిగెను, మోషైయ కూడ అతని పరిపాలన యొక్క ముప్పది మూడవ సంవత్సరమున అరువది మూడు సంవత్సరముల వాడై మృతి బొందెను. అది మొత్తము లీహై యెరూషలేమును వదిలిన సమయము నుండి ఐదు వందల తొమ్మిది సంవత్సరములు అగును.
47 మరియు ఆ విధముగా నీఫై యొక్క జనులపైన రాజుల యొక్క పరిపాలన ముగిసెను; మరియు వారి సంఘము యొక్క స్థాపకుడైన ఆల్మా యొక్క దినములు ఆ విధముగా ముగిసెను.

ఆల్మా యొక్క కుమారుడైన

# ఆల్మా యొక్క గ్రంథము

నీఫై యొక్క జనులపైన మొదటి మరియు ముఖ్యన్యాయాధిపతియు మరియు సంఘము యొక్క ప్రధాన యాజకుడైన ఆల్మా యొక్క వృత్తాంతము ఎవరైతే ఆల్మా యొక్క కుమారుడు. న్యాయాధిపతుల యొక్క పరిపాలన మరియు జనుల మధ్య యుద్ధములు మరియు పోరాటములను గూర్చిన ఒక వృత్తాంతము: మరియు మొదటి మరియు ముఖ్యన్యాయాధిపతి అయిన ఆల్మా యొక్క వృత్తాంతమును బట్టి, నీఫైయులు మరియు లేమనీయుల మధ్య యుద్ధమును గూర్చిన ఒక వృత్తాంతము కూడ.

## అధ్యాయము 1

*నీహోర్ అబద్ధ సిద్ధాంతములను బోధించును, ఒక సంఘమును స్థాపించును, యాజకవంచనలను ప్రవేశపెట్టును మరియు గిడియన్‌ను సంహరించును—అతని నేరముల నిమిత్తము నీహోర్ ఉరి తీయబడును—యాజకవంచనలు మరియు హింసలు జనుల మధ్య వ్యాపించును. యాజకులు తమను తాము పోషించుకొందురు, జనులు పేద వారి యెడల శ్రద్ధ వహించెదరు మరియు సంఘము వర్ధిల్లును. సుమారు క్రీ. పూ. 91–88. సం.*

ఇప్పుడు ఇది జరిగెను, నీఫై యొక్క జనులపైన న్యాయాధిపతుల యొక్క పరిపాలన యొక్క మొదటి సంవత్సరమందు, ఈ సమయము నుండి మొదలుకొని, రాజైన మోషైయ సమస్త భూమి యొక్క మార్గమున వెళ్ళియుండి ఒక మంచి పోరాటమును పోరాడి, దేవుని యెదుట యథార్థముగ నడచుచు అతని స్థానములో పరిపాలించుటకు ఎవ్వరిని విడిచియుండలేదు, అయినప్పటికినీ అతడు న్యాయములను స్థాపించెను మరియు అవి జనుల ద్వారా అంగీకరించబడినవి, కాబట్టి అతడు చేసిన న్యాయములను అనుసరించుటకు వారు బద్ధులైయుండిరి.
2 మరియు ఇది జరిగెను, న్యాయపీఠమందు ఆల్మా యొక్క పరిపాలన యొక్క మొదటి సంవత్సరమందు, అతని యెదుట తీర్పు తీర్చబడుటకు ఒక మనుష్యుడు తేబడెను, ఒక విశాలముగా ఉన్న మనుష్యుడు మరియు అతని అధిక శక్తిని బట్టి, ప్రఖ్యాతి చెందిన వాడు.
3 మరియు అతడు, జనుల మధ్యన, సంఘమునకు వ్యతిరేకముగా, అతడు దేవుని యొక్క వాక్యమని చెప్పిన దానిని వారికి బోధించుచూ, ప్రతి యాజకుడూ మరియు ఉపదేశకుడూ జన సమ్మతము కావలెనని మరియు తమ చేతులతో వారు పని

చేయరాదని, కానీ వారు జనుల చేత పోషింపబడవలెనని జనులకు ప్రకటించుచూ జనుల మధ్య అతడు వెళ్ళి యుండెను.

4 మరియు సమస్త మనుష్యజాతి అంత్యదినమున రక్షింపబడుననని, మరియు వారు భయపడుటకు లేక వణకుటకు అవసరము లేదని, కానీ వారు తమ తలలు పైకెత్తుకొని మరియు ఆనందించవలెనని కూడ; ఏలయనగా ప్రభువు మనుష్యులందరినీ సృష్టించెను మరియు మనుష్యులందరినీ విమోచించెను కూడ, మరియు అంతమందు మనుష్యులందరు నిత్యజీవమును పొందుదురని అతడు జనులకు సాక్ష్యమిచ్చెను.

5 మరియు ఇది జరిగెను, అతడు ఈ వాక్యములను బోధించెను. అనేకులు అతని మాటలపైన విశ్వసించునంతగా, ఇంకా అనేకులు కూడా వారు, అతనిని పోషించి మరియు అతనికి ధనమిచ్చుట మొదలుపెట్టిరి.

6 మరియు అతడు, తన హృదయము యొక్క గర్వమందు ఎత్తబడుటకు మరియు మిక్కిలి వెలగల వస్త్రములు ధరించుటకు మొదలుపెట్టెను. అవును మరియు అతని బోధననుసరించి ఒక సంఘమును కూడా స్థాపించుటకు మొదలుపెట్టెను.

7 మరియు ఇది జరిగెను, అతని వాక్యము పైన విశ్వసించిన వారికి, అతడు బోధించుటకు వెళ్ళుచుండగా, అతడు దేవుని యొక్క సంఘమునకు చెందిన ఒక మనుష్యుని, మరిముఖ్యముగా వారి ఉపదేశకులలో ఒకనిని కూడ అతడు కలుసుకొనెను: మరియు అతడు, సంఘము యొక్క జనులను బయటికి నడిపించివేయునట్లు, అతడు, తీక్షణముగా అతనితో వాదించుట మొదలుపెట్టెను. కానీ ఆ మనుష్యుడు దేవుని యొక్క వాక్యములతో అతనిని గద్దించుచూ అతనిని ఎదుర్కొనెను.

8 ఇప్పుడు ఆ మనుష్యుని యొక్క పేరు, గిడియన్; మరియు అతడే లింహై యొక్క జనులను దాస్యములో నుండి విడిపించుటలో, దేవుని యొక్క హస్తములలో ఒక సాధనముగా ఉండెను.

9 ఇప్పుడు దేవుని యొక్క వాక్యములతో గిడియన్ అతనిని ఎదుర్కొనెను. కాబట్టి అతడు గిడియన్‌తో కోపముగానుండెను: మరియు తన ఖడ్గమును దూసెను మరియు అతనిని కొట్టుట ప్రారంభించెను; ఇప్పుడు గిడియన్ మిక్కిలి వృద్ధుడు, కాబట్టి అతని దెబ్బలను అతడు ఎదుర్కొనలేక పోయెను. కాబట్టి అతడు ఖడ్గము చేత హతము చేయబడెను.

10 మరియు అతనిని సంహరించిన మనుష్యుడు సంఘము యొక్క జనుల ద్వారా పట్టుకొనబడి మరియు అతడు చేసిన నేరములను బట్టి, తీర్పు తీర్చబడుటకు ఆల్మా యెదుటికి తేబడెను.

11 మరియు ఇది జరిగెను, ఆల్మా యెదుట అతడు నిలువబడెను మరియు తన నిమిత్తము అధిక ధైర్యముతో వాదించుకొనెను.

12 కానీ ఆల్మా అతనితో చెప్పెను: ఇదిగో, ఈ జనుల మధ్య యాజకవంచనలు ప్రవేశ పెట్టబడుట ఇది మొదటి పర్యాయము మరియు ఇదిగో, నీవు యాజకవంచనలను బట్టి మాత్రమే దోషివి కావు, కానీ దానిని ఖడ్గము చేత బలవంతముగా విధించుటకు ప్రయత్నించి యున్నావు; మరియు యాజకవంచనలు ఈ జనుల మధ్య బలవంతముగా విధించబడిన యెడల అది, వారి యొక్క సంపూర్ణ నాశనమును నిరూపించును.

13 మరియు నీవు ఒక నీతిమంతుడైన మనుష్యుని, మరిముఖ్యముగా ఈ జనుల మధ్య అధిక మేలును చేసిన ఒక మనుష్యుని యొక్క రక్తమును చిందించియున్నావు: మరియు మేము నిన్ను విడిచిన యెడల అతని రక్తము ప్రతీకారము నిమిత్తము మా పైన వచ్చును.

14 కాబట్టి మన చివరి రాజైన మోషైయ ద్వారా మనకియ్యబడిన న్యాయము ప్రకారము, నీవు మరణమునకు దండించబడియున్నావు. మరియు అది ఈ జనుల చేత అంగీకరించబడినది. కాబట్టి ఈ జనులు న్యాయమునకు లోబడవలెను.

15 మరియు ఇది జరిగెను, అతనిని వారు పట్టుకొనిరి మరియు అతని పేరు నీహోర్. మరియు అతనిని మాంటై యొక్క కొండ పైకి వారు మోసుకొని పోయిరి మరియు అతడు, జనులకు బోధించినది దేవుని యొక్క వాక్యమునకు వ్యతిరేకమని, అక్కడ ఆకాశములు మరియు భూమి మధ్య అతడు బలవంతము చేయబడెను లేక ముఖ్యముగా ఒప్పుకొనెను: మరియు అక్కడ, అతడు ఒక అగౌరవమైన మరణమును అనుభవించెను.

16 అయినప్పటికినీ ఇది యాజకవంచనలు దేశమంతటా వ్యాపించుటను అంతము చేయలేదు. ఏలయనగా లోకము యొక్క వ్యర్థమైన వస్తువు-

లను ప్రేమించు వారు, అనేకులు అక్కడ ఉండిరి మరియు వారు అబద్ధ బోధలను బోధించుచూ వెళ్ళిరి మరియు దీనిని వారు ఐశ్వర్యము మరియు ఘనత కొరకు చేసిరి.

17 అయినప్పటికినీ తెలియబడునేమోనని న్యాయము యొక్క భయమును బట్టి, వారు అబద్ధ-మాడుటకు ధైర్యము చేయలేదు. ఏలయనగా అబద్ధికులు శిక్షింపబడిరి, కాబట్టి వారు తమ విశ్వాసమును బట్టి బోధించుచున్నట్లు నటించిరి: మరియు ఇప్పుడు న్యాయము అతని విశ్వాసమును బట్టి, ఏ మనుష్యుని పైన శక్తిని కలిగిలేదు.

18 మరియు వారు, న్యాయము యొక్క భయమును బట్టి దొంగిలించుటకు ధైర్యము చేయలేదు. ఏలయనగా అట్టి వారుశిక్షింపబడిరి, లేక వారు దోచుకొనుటకు లేక హత్య చేయుటకు సాహసించలేదు. ఏలయనగా హత్య చేసిన వాడు మరణముతో శిక్షించబడెను.

19 కానీ ఇది జరిగెను, దేవుని యొక్క సంఘము-నకు చెందని వారు దేవుని యొక్క సంఘమునకు చెందిన మరియు క్రీస్తు యొక్క నామమును తమపై తీసుకొనిన వారిని హింసించుట ప్రారంభించిరి.

20 అవును వారు వారిని హింసించిరి మరియు అన్నిరకములైన మాటలతో వారిని బాధించిరి. మరియు ఇది వారి యొక్క వినయమును బట్టియే. ఏలయనగా తమ నేత్రముల యందు వారు గర్వము లేక యుండిరి మరియు ఏలయనగా వారు ఒకని-కొకడు దేవుని వాక్యమును, ధనము లేకయే మరియు వెల లేకయే పంచిరి.

21 ఇప్పుడు సంఘము యొక్క జనుల మధ్య ఒక ఖచ్చితమైన న్యాయముండెను. సంఘమునకు చెందిన ఏ మనుష్యుడూ లేచి మరియు సంఘము-నకు చెందని వారిని హింసించ రాదు, మరియు వారి మధ్య ఎట్టి హింస ఉండ రాదు.

22 అయినప్పటికినీ గర్విష్ఠులగుచున్న వారు, అనేకులు వారి మధ్య ఉండిరి: మరియు తమ విరోధులతో దెబ్బల వరకు కూడ కోపముగా వాదించుకొనుటకు మొదలుపెట్టిరి. మరి-ముఖ్యముగా వారు ఒకరినొకరు తమ పిడికిళ్ళతో కొట్టుకొనిరి.

23 ఇప్పుడు ఇది, ఆల్మా పరిపాలన యొక్క రెండవ సంవత్సరములో అయ్యున్నది మరియు ఇది, సంఘమునకు అధిక దుఃఖము యొక్క కారణ-మాయెను. అవును ఇది సంఘమునకు అధిక శోధనకు కారణమాయెను.

24 ఏలయనగా అనేకుల యొక్క హృదయములు కఠినమాయెను: మరియు వారి యొక్క పేర్లు, వారు దేవుని యొక్క జనుల మధ్య ఇక ఏ మాత్రమూ జ్ఞాపకము చేసుకొనబడకుండ కొట్టివేయబడెను: మరియు అనేకులు వారి మధ్య నుండి తమను వెనుకకు తిప్పుకొనిరి.

25 ఇప్పుడు ఇది విశ్వాసమందు నిలకడగా ఉన్న వారికి, ఒక గొప్ప శోధన ఆయెను. అయి-నప్పటికినీ వారు దేవుని యొక్క ఆజ్ఞలను పాటించుట యందు నిలకడగాను మరియు కదలకనే యుండిరి మరియు వారి పైన కుమ్మరించ-బడిన హింసను వారు సహనముతో భరించిరి.

26 మరియు యాజకులు, దేవుని యొక్క వాక్యమును, జనులకు బోధించుటకు తమ పనిని వదలినప్పుడు, జనులు కూడ దేవుని యొక్క వాక్యమును వినుటకు, తమ పనులను విడచి-వెళ్ళిరి. మరియు యాజకుడు వారికి, దేవుని యొక్క వాక్యమును బోధించినప్పుడు, వారందరూ శ్రద్ధగా తమ పనులకు తిరిగి వెళ్ళిరి; మరియు యాజకుడు, వినువారి కంటే హెచ్చుగా తనను భావించలేదు. ఏలయనగా ఉపదేశకుడు వినువాని కంటే ఎంత-మాత్రము హెచ్చైనవాడు కాడు లేక నేర్చుకొను వాని కంటే గురువు ఎంతమాత్రము హెచ్చైన వాడు కాడు మరియు ఆ విధముగా వారందరూ సమానముగా ఉండిరి, మరియు వారందరు ప్రతి మనుష్యుడు తన శక్తిని బట్టి, పని చేసిరి.

27 మరియు ప్రతి మనుష్యుడు తాను కలిగియున్న దానిని బట్టి, పేద వారికి మరియు అవసరములో ఉన్నవారికి మరియు రోగులకు మరియు బాధితులకు, వారు తమ వస్తువుల నుండి ఇచ్చిరి. మరియు వారు వెలగల వస్త్రములను ధరించలేదు, అయినప్పటికినీ వారు శుభ్రముగాను మరియు ఆకర్షణీయముగాను ఉండిరి.

28 మరియు ఆ విధముగా సంఘము యొక్క వ్యవహారములు వారు నిర్వహించిరి మరియు ఆ విధముగా వారు, వారి యొక్క హింసలు కలిగియున్నప్పటికినీ తిరిగి నిరంతరమైన సమాధానమును కలిగియుండుట మొదలుపెట్టిరి.

29 మరియు ఇప్పుడు సంఘము యొక్క నిలకడను బట్టి, వారు అధికముగా ధనవంతు-

లగుట మొదలుపెట్టి, వారు అవసరములో ఉన్న
వస్తువులన్నిటి యొక్క సమృద్ధిని—మందలు
మరియు గుంపులు మరియు ప్రతి విధమైన క్రొవ్విన
దూడల యొక్క సమృద్ధి మరియు ధాన్యము యొక్క
మరియు బంగారము యొక్క మరియు వెండి
యొక్క మరియు ప్రశస్థమైన వస్తువుల యొక్క
సమృద్ధి కూడా మరియు పట్టు మరియు సన్నని
పేనిన నార మరియు సకల విధముల, మేలైన గృహ
వస్త్రము యొక్క సమృద్ధిని కలిగియుండిరి.
30 మరియు ఆ విధముగా, వారి యొక్క అభివృద్ధి
పరిస్థితులలో వారు దిగంబరముగానున్న, లేక
ఆకలితోనున్న, లేక దాహములోనున్న, లేక రోగిగా
ఉన్న, లేక పోషించబడని వారిని పంపివేయలేదు.
మరియు వారు, తమ హృదయములను ధనముపైన
ఉంచలేదు. కాబట్టి వారు అందరి యెడల వృద్ధులు
మరియు యౌవనస్థులు ఉభయులు, దాసులు
మరియు స్వతంత్రులు ఉభయులు, పురుషులు
మరియు స్త్రీలు ఉభయులు, సంఘము వెలుపల
నేమి లేక సంఘమందేమి అవసరమందున్న
వారి యొక్క విషయములోని వ్యక్తుల యెడల
పక్షపాతము లేక ఉదారముగా ఉండిరి.
31 మరియు ఆ విధముగా వారు వర్ధిల్లిరి: మరియు
వారి యొక్క సంఘమునకు చెందని వారి కంటే
మిక్కిలి ఎక్కువ ధనవంతులైరి.
32 ఏలయనగా వారి సంఘమునకు చెందని
వారు, మంత్రజాలములందు మరియు విగ్రహారాధన
మరియు సోమరితనమందు మరియు వదురుటల
యందు మరియు అసూయలు మరియు జగడముల-
యందు తమను తృప్తి పరచుకొనిరి, విలువైన
వస్త్రములు ధరించి, తమ స్వనేత్రముల యొక్క
గర్వమందు ఎత్తబడిన వారై, హింసించుచూ, అబద్ధ-
మాడుచూ, దొంగిలించుచూ, దోచుకొనుచూ,
జారత్వములు మరియు హత్యలు మరియు అన్ని
రకములైన దుర్మార్గము జరిగించిరి, అయినప్పటికినీ
సాధ్యమైనంత వరకు దానిని అతిక్రమించిన
వారందరి పైన న్యాయము అమలు చేయబడెను.
33 మరియు ఇది జరిగెను, వారి పైన
న్యాయమును ఆ విధముగా అమలు పరచుట-
ద్వారా ప్రతి మనుష్యుడు, తాను చేసిన దానిని
బట్టి అనుభవించుచూ, వారు ఎక్కువ నిశ్చలమైరి:
మరియు అది తెలిసి, ఏ దుర్మార్గమును
జరిగించుటకు ధైర్యము చేయలేదు; కాబట్టి
న్యాయాధిపతుల యొక్క పరిపాలన యొక్క
అయిదవ సంవత్సరము వరకు, నీఫై యొక్క
జనుల మధ్య అధిక సమాధానముండెను.

## అధ్యాయము 2

*ఆమ్లిసై రాజుగా ఉండగోరును మరియు జనుల యొక్క స్వరము చేత తిరస్కరించబడును—అతని అనుచరులు, అతనిని రాజుగా చేయుదురు—అమ్లిసీయులు, నీఫైయుల పైన యుద్ధము చేయుదురు మరియు ఓడించబడుదురు—లేమనీయులు మరియు అమ్లిసీయులు సేనలను కలుపుకొందురు మరియు ఓడించబడుదురు—ఆల్మా ఆమ్లిసైని సంహరించును. సుమారు క్రీ. పూ. 87. సం.*

మరియు వారి పరిపాలన యొక్క అయిదవ
సంవత్సరము యొక్క ప్రారంభమందు ఇది
జరిగెను, జనుల మధ్య ఒక వివాదము ఉండుట
ప్రారంభమాయెను; ఏలయనగా ఆమ్లిసై అని
పిలువబడిన ఒక మనుష్యుడు, అతడు ఒక మిక్కిలి
కపటియైన మనుష్యుడైయుండి, మరిముఖ్యముగా
లోకము యొక్క తెలివిని బట్టి, ఒక తెలివిగల
మనుష్యుడు, అతడు ఖడ్గము చేత గిడియన్‌ను
సంహరించి, న్యాయమును బట్టి మరణశిక్ష పొందిన
మనుష్యుని యొక్క క్రమమునకు చెందిన వాడు.
2 ఇప్పుడు ఈ ఆమ్లిసై తన కపటము చేత అధిక
జనులను తన వెనుక ఆకర్షించెను, వారు మిక్కలి
శక్తిమంతులగునంతగా కూడ మొదలుపెట్టిరి:
మరియు జనులపైన ఒక రాజుగా ఉండుటకు వారు
ఆమ్లిసైని నియమించుటకు ప్రయత్నించుట
మొదలుపెట్టిరి.
3 ఇప్పుడు ఇది సంఘము యొక్క జనులకు
మరియు ఆమ్లిసై యొక్క ఒప్పింపులను బట్టి,
ఆకర్షింపబడని వారందరికి కూడ భయము
కలుగించినదైయుండెను. ఏలయనగా వారి యొక్క
న్యాయమును బట్టి, అట్టి విషయములు జనుల
యొక్క స్వరము ద్వారా నియమించబడవలెనని
వారెరుగుదురు.
4 కాబట్టి ఆమ్లిసై, జనుల యొక్క స్వరమును
పొందుట సాధ్యమైన యెడల ఒక దుర్మార్గుడైన
మనుష్యుడైయుండుట వలన, అతడు వారికి

సంఘములోని వారి యొక్క హక్కులు మరియు అదనపు సౌకర్యములను లేకుండా చేయును. ఏలయనగా దేవుని యొక్క సంఘమును పాడుచేయుట అతని ఉద్దేశమైయుండెను.

5 మరియు ఇది జరిగెను, ప్రతి వాడు తన మనస్సును బట్టి, ఆమ్లిసై కొరకుగాని, లేక వ్యతిరేకముగా గాని వేర్వేరు సమూహములుగా ఒకనితో మరొకడు, అధిక వాదము మరియు వితండ వివాదములు కలిగి, సమస్త దేశమంతటా జనులు తమను తాము సమకూర్చుకొనిరి.

6 మరియు ఆ విధముగా, ఆ విషయమును గూర్చి తమ స్వరసమ్మతిని తెలియజేయుటకు తమను తాము సమకూర్చుకొనిరి మరియు అవి న్యాయాధిపతుల యెదుట ఉంచబడెను.

7 మరియు ఇది జరిగెను, జనుల యొక్క స్వరము ఆమ్లిసైకి వ్యతిరేకముగా వచ్చెను. అందును బట్టి, అతడు జనుల పైన రాజుగా నియమింపబడలేదు.

8 ఇప్పుడు ఇది అతనికి వ్యతిరేకముగానున్న వారి యొక్క హృదయములలో అధిక సంతోషమును కలుగజేసెను. కానీ ఆమ్లిసై అతని పక్షమున ఉన్న వారిని, అతని పక్షములో లేని వారికి వ్యతిరేకముగా కోపమునకు పురిగొల్పెను.

9 మరియు ఇది జరిగెను, వారు తమను ఒక్కటిగా సమావేశ పరచుకొనిరి మరియు ఆమ్లిసైని తమ రాజుగా ఉండుటకు ప్రతిష్ఠించిరి.

10 ఇప్పుడు ఆమ్లిసై వారిపై రాజుగా చేయబడినప్పుడు, వారి యొక్క సహోదరులకు వ్యతిరేకముగా వారు ఆయుధములు తీసుకొనవలెనని, అతడు వారిని ఆజ్ఞాపించెను. మరియు వారిని, అతడు తనకు లోబరచుకొనునట్లు దీనిని చేసెను.

11 ఇప్పుడు ఆమ్లిసై యొక్క జనులు, ఆమ్లిసై యొక్క పేరు ద్వారా గుర్తింపబడిరి మరియు అమ్లిసీయులు అని పిలువబడిరి మరియు మిగిలిన వారు నీఫైయులని లేక దేవుని యొక్క జనులని పిలువబడిరి.

12 కాబట్టి నీఫైయుల యొక్క జనులు అమ్లిసీయుల యొక్క ఉద్దేశము ఎరిగియుండి మరియు అందువలన, వారిని ఎదురుకొనుటకు వారు సిద్ధపడిరి; మరిముఖ్యముగా వారు తమను ఖడ్గములతో మరియు వంక కత్తులతో మరియు విల్లులతో మరియు బాణములతో మరియు రాళ్ళతో మరియు వడిసెలలతో మరియు ప్రతి రకమైన, అన్నివిధముల యుద్ధ ఆయుధములతో సాయుధులను చేసుకొనిరి.

13 మరియు ఆ విధముగా, వారు అమ్లిసీయులను, వారు దాడి చేయు సమయమున ఎదురుకొనుటకు సిద్ధముగానుండిరి, వారి యొక్క సంఖ్యలను బట్టి, అధికారులు మరియు పై అధికారులు మరియు ప్రధాన అధికారులుగా నియమించబడిరి.

14 మరియు ఇది జరిగెను, ఆమ్లిసై తన మనుష్యులను ప్రతి రకమైన అన్నివిధములైన యుద్ధ ఆయుధములతో సాయుధులను చేసెను: మరియు తన జనుల పైన వారిని, వారి యొక్క సహోదరులకు వ్యతిరేకముగా యుద్ధమున నడపుటకు, అధిపతులను మరియు నాయకులను కూడ నియమించెను.

15 మరియు ఇది జరిగెను, అమ్లిసీయులు జారహెమ్ల యొక్క దేశము ప్రక్కగా పారుచుండిన సిదోన్ నదికి తూర్పున ఉన్న అమ్నిహు కొండ పైకి వచ్చిరి మరియు అక్కడ వారు నీఫైయులతో యుద్ధము చేయుట ఆరంభించిరి.

16 ఇప్పుడు ప్రధాన న్యాయాధిపతియైన ఆల్మా మరియు నీఫై యొక్క జనుల యొక్క పరిపాలకుడై యుండెను, కాబట్టి అతడు అమ్లిసీయులకు వ్యతిరేకముగా యుద్ధము చేయుటకు తన జనులతో, మరిముఖ్యముగా తన అధికారులతో మరియు ప్రధాన అధికారులతో, అంతేకాకుండా, తన సైన్యముల ముందు ఎక్కివెళ్ళెను.

17 మరియు వారు అమ్లిసీయులను, సిదోన్‌కు తూర్పున ఉన్న కొండ పైన మరియు అమ్లిసీయులు నీఫైయులతో గొప్ప బలముతో సంహరించుటకు ప్రారంభించిరి, నీఫైయులలో అనేకులు అమ్లిసీయుల యెదుట కూలునంతగా పోరాడిరి.

18 అయినప్పటికినీ ప్రభువు నీఫైయుల యొక్క హస్తమును బలపరచెను. వారు అమ్లిసీయులను గొప్ప సంహారముతో సంహరించిరి, అందువలన వారు, వారి యెదుట నుండి పారిపోవుటకు మొదలుపెట్టిరి.

19 మరియు ఇది జరిగెను, నీఫైయులు, అమ్లిసీయులను దినమంతా తరిమిరి మరియు అధిక సంహారముతో, అక్కడ అమ్లిసీయుల యొక్క పన్నెండు వేల అయిదువందల ముప్పది రెండు ఆత్మలు సంహరింపబడునంతగా వారిని

సంహరించిరి: మరియు అక్కడ నీఫైయుల యొక్క ఆరు వేల అయిదు వందల అరువది రెండు ఆత్మలు సంహరింపబడెను.

20 మరియు ఇది జరిగెను, ఆల్మా అమ్లిసీయులను ఇక ఏ మాత్రము తరుమలేకపోయినప్పుడు, అతడు తన జనులు గిడియన్ యొక్క లోయలో తమ గుడారములు వేసుకొనునట్లు చేసెను. ఆ లోయ నీహోర్ యొక్క హస్తము ద్వారా ఖడ్గముతో సంహరించబడిన, ఆ గిడియన్‌ను అనుసరించి పిలువబడెను: మరియు ఈ లోయ యందు నీఫైయులు ఆ రాత్రి కొరకు తమ గుడారములు వేసుకొనిరి.

21 మరియు అతడు, వారి యొక్క యోచనలను మరియు వారి యొక్క దురాలోచనలను తెలుసు-కొనగలుగునట్లు, దానిని బట్టి, అతడు వారికి వ్యతిరేకముగా తనను కాచుకొనునట్లును, నాశనము చేయబడుట నుండి తన జనులను అతడు కాపాడుకొనగలుగునట్లును, ఆల్మా అమ్లిసీయుల యొక్క శేషమును వెంబడించుటకు వేగులను పంపెను.

22 ఇప్పుడు అమ్లిసీయుల యొక్క దండును కనిపెట్టుటకు అతడు బయటికి పంపిన వారు జెరామ్ మరియు అమ్నోర్ మరియు మంటి మరియు లింహెర్ అని పిలువబడిరి, అమ్లిసీయుల యొక్క దండును కనిపెట్టుటకు తమ మనుష్యులలోనికి వెళ్ళిన వారు వీరే.

23 మరియు ఇది జరిగెను, మరుసటి దినమున, వారు నీఫైయుల యొక్క దండులోనికి గొప్ప వేగిరములో, గొప్ప ఆశ్చర్యము చెంది మరియు అధిక భయముతో నిండిన వారై, ఇట్లు చెప్పుచూ తిరిగి వచ్చిరి.

24 ఇదిగో, మేము అమ్లిసీయుల దండును వెంబడించితిమి మరియు మా గొప్ప ఆశ్చర్యము-నకు, మినోన్ యొక్క దేశమందు జారహెమ్ల దేశము పైన నీఫై యొక్క దేశము యొక్క దారిలో లేమనీయుల యొక్క గొప్ప సైన్యమును, మేము చూచితిమి మరియు ఇదిగో, అమ్లీసీయులు వారిని చేరిరి.

25 మరియు వారు, ఆ దేశమందున్న మన సహోదరుల పైన పడిరి. మరియు వారు, వారి యెదుట తమ మందలతో మరియు తమ భార్య-లతో మరియు తమ పిల్లలతో, మన పట్టణము వైపునకు పారిపోవుచున్నారు; మరియు మనము వేగిరపడని యెడల వారు మన పట్టణమును స్వాధీనపరచుకొందురు మరియు మన తండ్రులు మరియు మన భార్యలు మరియు మన పిల్లలు సంహరింపబడుదురు.

26 మరియు ఇది జరిగెను, నీఫై యొక్క జనులు తమ గుడారములను తీసివేసి మరియు గిడియన్ యొక్క లోయ నుండి బయటికి తమ పట్టణము వైపునకు వెడలిపోయిరి; అదియే జారహెమ్ల యొక్క పట్టణము.

27 మరియు ఇదిగో, వారు సిదోన్ నదిని దాటు-చుండగా లేమనీయులు మరియు అమ్లిసీయులు సముద్రము యొక్క ఇసుక రేణువులంత ఉన్నట్లుగా దాదాపు అంత అధిక సంఖ్యలో ఉండి, వారిని నాశనము చేయుటకు వారి పైకి వచ్చిరి.

28 అయినప్పటికినీ ఆయన వారిని, వారి యొక్క శత్రువుల చేతులలో నుండి విడిపించవలెనని ఆయనకు బలముగా ప్రార్థన చేసియుండిన నీఫైయులు ప్రభువు యొక్క హస్తము ద్వారా బల-పరచబడిరి. కాబట్టి ప్రభువు, వారి యొక్క మొరలను వినెను; మరియు వారిని బలపరచెను మరియు లేమనీయులు మరియు అమ్లిసీయులు వారి యెదుట కూలిరి.

29 మరియు ఇది జరిగెను, ఆల్మా, ఆమ్లిసైతో ముఖాముఖిగా ఖడ్గముతో యుద్ధము చేసెను; మరియు వారు ఒకనితో నొకడు బలముగా పోరాడిరి.

30 మరియు ఇది జరిగెను, ఆల్మా ఒక దైవజనుడై యుండి అధిక విశ్వాసముతో సాధన చేసినవాడై ఇట్లు చెప్పుచూ మొరపెట్టెను: ఓ ప్రభువా! ఈ జను-లను రక్షించి మరియు కాపాడుటకు నేను, నీ చేతు-లలో ఒక సాధనముగా ఉండునట్లు కనికరించుము మరియు నా ప్రాణమును విడిపించుము.

31 ఇప్పుడు ఆల్మా ఈ మాటలు చెప్పినప్పుడు, అతడు ఆమ్లిసైతో తిరిగి పోరాడెను: మరియు, అతడు ఆమ్లిసైని ఖడ్గముతో సంహరించునంతగా అతడు బలపరచబడెను.

32 మరియు అతడు, లేమనీయుల రాజుతో కూడ పోరాడెను. కానీ లేమనీయుల రాజు ఆల్మా యెదుట నుండి వెనుకకు పారిపోయెను: మరియు ఆల్మాతో పోరాడుటకు తన భటులను పంపెను.

33 కానీ ఆల్మా తన భటులతో, అతడు వారిని

సంహరించి మరియు వారిని వెనుకకు తరుము వరకు, లేమనీయుల రాజు యొక్క భటులతో పోరాడెను.

34 మరియు ఆ విధముగా దానిని బట్టి, అతని జనులు దాటుటకు చోటు కలిగియుండి సిదోన్ నది యొక్క పడమటి వైపు పైన లేమనీయులు మరియు అమ్లిసీయులతో పోరాడునట్లు సంహరించబడిన లేమనీయుల శరీరములను సిదోన్ జలములలోనికి విసురుచూ నేలను లేక వాస్తవమునకు సిదోన్ నది యొక్క పడమరనున్న ఒడ్డును అతడు ఖాళీ చేసెను.

35 మరియు ఇది జరిగెను, వారందరు సిదోన్ నదిని దాటినప్పుడు లేమనీయులు మరియు అమ్లిసీయులు వారు లెక్కింపబడలేనంతగా అధిక-సంఖ్యలో ఉన్నప్పటికినీ, వారి యెదుట నుండి పారిపోవుట మొదలుపెట్టిరి.

36 మరియు వారు, నీఫైయుల యెదుటి దేశము సరిహద్దులకు అవతల దూరమున, పడమర మరియు ఉత్తరమున ఉన్న అరణ్యము వైపునకు పారిపోయిరి మరియు నీఫైయులు తమ శక్తితో వారిని తరిమి మరియు వారిని సంహరించిరి.

37 అవును వారు పడమర వైపు నుండి మరియు ఉత్తరమునకు చెదరి, హెర్మోంటులు అని పిలువబడిన అరణ్యమును, వారు చేరు వరకు, వారు ప్రతి వైపు నుండి ఎదుర్కొనబడిరి మరియు సంహరించబడిరి మరియు తరిమివేయబడిరి: మరియు అది అడవి మృగములు మరియు ఆకలి వలన క్రూరమైన మృగముల చేత నిండియున్న అరణ్యము యొక్క భాగము.

38 మరియు ఇది జరిగెను, అరణ్యమందు అనేకులు, వారి యొక్క గాయములను బట్టి మరణించిరి మరియు ఆ మృగములు మరియు ఆకాశపు గ్రద్దల చేత కూడ తినివేయబడిరి మరియు వారి యొక్క ఎముకలు కనుగొనబడెను మరియు భూమిపైన కుప్పగా పోయబడెను.

## అధ్యాయము 3

*అమ్లిసీయులు ప్రవచనము యొక్క వాక్యమును బట్టి, తమను ముద్ర వేసుకొనిరి—లేమనీయులు తమ తిరుగుబాటు నిమిత్తము శపించబడిరి—మనుష్యులు తమ స్వంత శాపములను తమపైకి తెచ్చుకొందురు—నీఫైయులు మరియొక లేమనీయుల సైన్యమును ఓడించుదురు. సుమారు క్రీ. పూ. 87—86. సం.*

మరియు ఇది జరిగెను, యుద్ధ ఆయుధముల చేత సంహరింపబడిని ఆ నీఫైయులు, వారి సంహరింపబడిన వారిని పాతిపెట్టిన తరువాత—ఏలయనగా వారి యొక్క సంఖ్య యొక్క గొప్పతనమును బట్టి, ఇప్పుడు సంహరింపబడిన వారి సంఖ్య లెక్కింపబడలేదు—వారు తమ మృతులను పాతిపెట్టుట ముగించిన తరువాత, వారందరు తమ దేశములకు మరియు తమ గృహములు మరియు తమ భార్యలు మరియు తమ పిల్లల యొద్దకు తిరిగి వెళ్ళిరి.

2 ఇప్పుడు అనేక స్త్రీలు మరియు పిల్లలు ఖడ్గము చేత సంహరింపబడిరి మరియు వారి మందలు మరియు గుంపులు అనేకములు కూడ మరియు వారి యొక్క పొలముల యొక్క ధాన్యము అనేకము కూడ నాశనము చేయబడెను. ఏలయనగా అవి మనుష్యుల సైన్యముల చేత త్రొక్కివేయబడెను.

3 మరియు ఇప్పుడు సిదోన్ నది ఒడ్డు పైన సంహరింపబడిన లేమనీయులు మరియు అమ్లిసీయులు, అనేకులు సిదోన్ యొక్క జలములలోనికి పడవేయబడిరి. మరియు ఇదిగో, వారి యొక్క ఎముకలు సముద్రము యొక్క లోతులలో ఉన్నవి; మరియు అవి అనేకము.

4 మరియు అమ్లిసీయులు నీఫైయుల నుండి వేరుగా గుర్తింపును కలిగియున్నారు. ఏలయనగా లేమనీయుల సాంప్రదాయమును బట్టి వారు తమను, తమ నొసళ్ళయందు ఎరుపుతో ముద్ర వేసుకొనియున్నారు, అయినప్పటికినీ లేమనీయులకు వలే వారు తమ తలలను గొరిగించుకొనలేదు.

5 ఇప్పుడు లేమనీయుల తలలు గొరగబడియుండెను: మరియు వారి యొక్క నడుములకు చుట్టుకున్న చర్మము తప్ప వారు దిగంబరులుగా ఉండిరి మరియు వారు చుట్టూ చుట్టుకున్న వారి యొక్క కవచము కూడ మరియు వారి యొక్క విల్లులు మరియు వారి యొక్క బాణములు మరియు వారి యొక్క రాళ్ళు మరియు వారి యొక్క వడిసెలలు మరియు మొదలైనవి.

6 మరియు వారి యొక్క పితరులపైన ఉంచబడిన గుర్తును బట్టి, లేమనీయుల చర్మములు నల్లగా

ఉండెను. అది వారి యొక్క అతిక్రమము మరియు
వారి యొక్క సహోదరులకు వ్యతిరేకముగా వారి
యొక్క తిరుగుబాటు కారణము చేత వారి మీద ఒక
శాపముగా ఉండెను. ఆ సహోదరులు నీఫై, జేకబ్
మరియు జోసఫ్ మరియు శామ్; వీరు న్యాయ-
వంతులు మరియు పరిశుద్ధులైన మనుష్యులు.
7 మరియు వారి యొక్క సహోదరులు వారిని
నాశనము చేయుటకు కోరిరి. కావున వారు శపించ-
బడిరి. మరియు ప్రభువైన దేవుడు వారి మీద, మరి-
ముఖ్యముగా లేమన్ మరియు లెమ్యుయెల్
మరియు ఇష్మాయెల్ కుమారులు కూడ మరియు
ఇష్మాయేలీయుల స్త్రీల మీద ఒక గుర్తును ఉంచెను.
8 మరియు వారి యొక్క సంతానము వారి
సహోదరుల యొక్క సంతానము నుండి ప్రత్యేక
పరచబడునట్లు దానిని బట్టి, ప్రభువైన దేవుడు
తన జనులను కాపాడగలుగునట్లు వారు కలసి-
పోయి మరియు వారి యొక్క నాశనమునకు
నడిపించు తప్పుడు ఆచారములందు విశ్వసించ-
కుండునట్లు ఇది చేయబడెను.
9 మరియు ఇది జరిగెను, ఎవడైతే తన
సంతానమును లేమనీయుల దానిలో కలుపునో,
అదే శాపము తన సంతానము పైకి తెచ్చుకొనును.
10 కాబట్టి ఎవడైతే లేమనీయుల చేత నడిపించి-
వేయబడుటకు తనను అనుమతించుకొనునో,
వాడు ఆ పేరున పిలువబడెను. మరియు అతని
పైన ఒక గుర్తు ఉంచబడెను,
11 మరియు ఇది జరిగెను, లేమనీయుల ఆచార-
మందు విశ్వసించక, కానీ యెరూషలేము యొక్క
దేశము నుండి బయటికి తేబడిన ఆ వృత్తాంతము-
లను మరియు సత్యమైన, వారి పితరుల యొక్క
ఆచారములందు కూడ విశ్వసించిన వారు, దేవుని
ఆజ్ఞల యందు నమ్మికయుంచి మరియు వాటిని
గైకొని, వారు ఆ సమయము మొదలుకొని
నీఫైయులు లేక నీఫై యొక్క జనులని పిలువ-
బడిరి—
12 మరియు వీరే, వారి జనుల యొక్క సత్యమైన
మరియు లేమనీయుల యొక్క జనుల యొక్క
కూడ వృత్తాంతములను భద్రపరచిన వారు.
13 ఇప్పుడు మనము తిరిగి అమ్లిసైయుల
యొద్దకు తిరిగి వెళ్ళుదము. ఏలయనగా వారు కూడ
తమ మీద ఒక గుర్తుగా ఉంచుకొనియున్నారు.
మరిముఖ్యముగా వారు తమ పైన గుర్తు ఉంచు-
కొనియున్నారు. మరిముఖ్యముగా వారి నొసళ్ళ
మీద కూడ ఒక ఎర్రటి గుర్తును.
14 ఆ విధముగా దేవుని యొక్క వాక్యము
నెరవేరెను. ఏలయనగా అతడు నీఫైకి చెప్పిన
మాటలు ఇవే. ఇదిగో, లేమనీయులను నేను
శపించియున్నాను: మరియు నేను వారి మీద
కనికరము కలిగియుండునట్లు వారు తమ
దుర్మార్గమును గూర్చి పశ్చాత్తాపము పొంది మరియు
నా వైపు తిరుగని యెడల ఈ సమయము నుండి
మొదలుకొని మరియు వారు నిరంతరము మరియు
వారి సంతానము మీరు మరియు మీ సంతానము
నుండి వేరు చేయబడునట్లు, నేను వారి పైన ఒక
గుర్తును ఉంచెదను.
15 మరియు తిరిగి: తన సంతానమును నీ
సహోదరులలో కలుపు వానిని, వారు కూడ
శపించబడునట్లు నేను అతనిపైన ఒక గుర్తును
ఉంచెదను.
16 మరియు తిరిగి: నీకు మరియు నీ సంతానము-
నకు వ్యతిరేకముగా యుద్ధము చేయు వానిపైన
నేను ఒక గుర్తును ఉంచెదను.
17 మరియు తిరిగి, నీ నుండి విడిపోవు వాడు ఇక
ఏ మాత్రము నీ సంతానమని పిలువబడడని నేను
చెప్పుచున్నాను: మరియు ఇక నుండి మరియు
నిరంతరము నిన్ను మరియు నీ సంతానమని
పిలువబడిన వారెవరైనను, నేను ఆశీర్వదించెదను.
మరియు ఇవే నీఫైకి మరియు అతని సంతానము-
నకు ప్రభువు యొక్క వాగ్దానములు.
18 ఇప్పుడు వారు తమను తమ నొసళ్ళ యందు
గుర్తు చేసుకొనుట ప్రారంభించినప్పుడు, తాము
దేవుని యొక్క వాక్యములను నెరవేర్చుచున్నామని
అమ్లిసైయులు ఎరుగరు. అయినప్పటికినీ వారు
దేవునికి వ్యతిరేకముగా బహిరంగ తిరుగుబాటు
యందు బయటికి వచ్చిరి. కాబట్టి వారి పైన శాపము
వచ్చుట అవసరమాయెను.
19 ఇప్పుడు వారు తమ పైన శాపమును
తెచ్చుకొన్నారని మీరు చూడవలెనని నేను కోరు-
చున్నాను. మరియు ఆ విధముగానే శపించబడిన
ప్రతి మనుష్యుడు తన పైన తన స్వంత శిక్షా విధిని
తెచ్చుకొనును.
20 ఇప్పుడు ఇది జరిగెను, జారహెమ్ల దేశమందు
లేమనీయులు మరియు అమ్లిసైయుల చేత
యుద్ధము చేయబడిన తరువాత, అధిక దినములు

కాకుండగనే మొదటి సైన్యము అమ్లిసైయులను కలుసుకొనిన అదే స్థలమందు లేమనీయుల మరియొక సైన్యము నీఫై యొక్క జనులపైన వచ్చి-పడెను.

21 మరియు ఇది జరిగెను, వారి యొక్క దేశము నుండి వారిని బయటికి తరిమివేయుటకు ఒక సైన్యము పంపబడెను.

22 ఇప్పుడు ఆల్మా, తాను ఒక గాయము చేత బాధింపబడుచున్నవాడై, ఈ సమయమున లేమనీయులకు వ్యతిరేకముగా యుద్ధము చేయుటకు ఎక్కి వెళ్ళలేదు.

23 కానీ అతడు వారి పైకి వ్యతిరేకముగా ఒక అసంఖ్యాకమైన సైన్యమును పంపెను. మరియు వారు ఎక్కి వెళ్ళిరి మరియు లేమనీయుల యొక్క అనేకులను సంహరించిరి. మరియు వారి యొక్క శేషమును వారి దేశము యొక్క సరిహద్దులలో నుండి బయటికి పారద్రోలిరి.

24 మరియు అప్పుడు, ఒక కాలము పాటు తమ శత్రువుల చేత, ఇక ఏ మాత్రము కలత చెందక వారు తిరిగి వెనుకకు వచ్చిరి మరియు దేశమందు సమాధానమును స్థాపించుట ప్రారంభించిరి.

25 ఇప్పుడు ఈ క్రియలన్నియు జరిగెను. మరిముఖ్యముగా ఈ యుద్ధములు మరియు వివాదములన్నియు ప్రారంభమై న్యాయాధిపతుల పరిపాలన యొక్క అయిదవ సంవత్సరము అంతమాయెను.

26 మరియు అవి మంచివే గాని, లేక అవి చెడ్డవే గాని, వారి యొక్క క్రియలను బట్టి, వారు తమ ప్రతిఫలమును పొందునట్లు, అది మంచి ఆత్మయే గాని, లేక ఒక చెడ్డదే గాని, వారు దేనికి లోబడుటకు ఎన్నుకొనియున్నారో, ఆ ఆత్మను బట్టి, నిత్య సంతోషము లేక నిత్య దౌర్భాగ్యమును పొందుటకు ఒక సంవత్సరమందు వేలు మరియు
పదుల వేల ఆత్మలు నిత్య లోకమునకు పంపబడిరి.

27 ఏలయనగా ప్రతి మనుష్యుడు లోబడుటకు అతడు ఎన్నుకొను వాని నుండి జీతము తీసు-కొనును. మరియు ఇది ప్రవచనము యొక్క ఆత్మ యొక్క వాక్యములను బట్టి జరుగును. కాబట్టి అది సత్యమును బట్టి ఉండనిమ్ము. మరియు ఆ విధముగా న్యాయాధిపతుల పరిపాలన యొక్క అయిదవ సంవత్సరము అంతమాయెను.

## అధ్యాయము 4

*పరివర్తన పొందిన వేల మందికి ఆల్మా బాప్తీస్మ-మిచ్చును—సంఘమందు దుర్నీతి ప్రవేశించును. మరియు సంఘము యొక్క అభివృద్ధి ఆటంక-పరచబడును. నెఫిహా ముఖ్యన్యాయాధిపతిగా నియమించబడును—ప్రధానయాజకునిగా ఆల్మా పరిచర్యకు తన పూర్ణ సమయమును కేటాయించును. సుమారు క్రీ. పూ. 86—83. సం.*

ఇప్పుడు ఇది జరిగెను, నీఫై యొక్క జనుల పైన న్యాయాధిపతుల పరిపాలన యొక్క ఆరవ సంవత్సరమందు, జారహెమ్ల యొక్క దేశమందు ఏ పోరాటములు మరియు యుద్ధములు లేకుండెను.

2 కానీ లేమనీయుల చేత పాదముల క్రింద త్రొక్కివేయబడిన మరియు నాశనము చేయబడిన వారి సహోదరుల యొక్క నష్ఠము వలన మరియు వారి యొక్క మందలు మరియు గుంపుల యొక్క నష్ఠము వలన కూడ మరియు వారి పొలముల యొక్క ధాన్యము యొక్క నష్ఠము వలన కూడ, జనులు బాధింపబడిరి. అంతేకాకుండా, అధికముగా బాధింపబడిరి.

3 మరియు వారి యొక్క బాధలు, ప్రతి ఆత్మ శోకించుటకు కారణము కలిగియుండునంతగా ఉండెను: మరియు వారి యొక్క దుర్మార్గము మరియు ఇది వారి యొక్క అసహ్యముల నిమిత్తము, వారి పైన దేవుని యొక్క తీర్పులని వారు విశ్వసించిరి. కాబట్టి వారు వారి కర్తవ్యము యొక్క జ్ఞాపకము-నకు మేల్కొలపబడిరి.

4 మరియు వారు అధిక సంపూర్ణముగా సంఘమును స్థాపించుటకు మొదలుపెట్టిరి. అవును మరియు అనేకులు సిదోన్ యొక్క జలములలో బాప్తీస్మము పొందిరి: మరియు దేవుని యొక్క సంఘమునకు చేర్చబడిరి. అవును అతని తండ్రి ఆల్మా యొక్క హస్తము ద్వారా సంఘము యొక్క జనుల పైన, ప్రధాన యాజకునిగా ప్రతిష్ఠించబడిన ఆల్మా యొక్క హస్తము ద్వారా వారు బాప్తీస్మము పొందిరి.

5 మరియు ఇది జరిగెను, న్యాయాధిపతుల పరిపాలన యొక్క ఏడవ సంవత్సరమందు, తమను దేవుని యొక్క సంఘమునకు ఐక్యపరచు-కొనిన మరియు బాప్తీస్మము పొందిన మూడు వేల

అయిదు వందల ఆత్మలు అక్కడ ఉండిరి; మరియు నీఫై యొక్క జనుల పైన న్యాయాధిపతుల పరిపాలన యొక్క ఏడవ సంవత్సరము ఆ విధముగా ముగిసెను. మరియు అక్కడ ఆ సమయమంతటిలో నిరంతరమైన సమాధానముండెను.

6 మరియు న్యాయాధిపతుల పరిపాలన యొక్క ఎనిమిదవ సంవత్సరమందు, ఇది జరిగెను. వారి యొక్క పరిశ్రమ ద్వారా వారు సంపాదించిన వారి యొక్క అధికమైన ఐశ్వర్యము మరియు వారి యొక్క శ్రేష్ఠమైన పట్టు వస్త్రములు మరియు వారి పేనిన సన్నని నారను బట్టి మరియు వారి యొక్క అనేక మందలు మరియు గుంపులు మరియు వారి యొక్క బంగారము మరియు వారి యొక్క వెండి మరియు అన్ని విధములైన ప్రశస్థమైన వస్తువులను బట్టి, సంఘము యొక్క జనులు గర్వమందు ఎత్తబడుట ప్రారంభించిరి. మరియు ఈ వస్తువులన్నిటిలో వారు తమ నేత్రముల యొక్క గర్వమందు పైకెత్తబడిరి. ఏలయనగా వారు చాల ఖరీదైన వస్త్రములు ధరించుట మొదలుపెట్టిరి.

7 ఇప్పుడు ఇది ఆల్మాకు, అవును మరియు ఎవరిని సంఘము పైన ఉపదేశకులు మరియు యాజకులు మరియు పెద్దలుగా ఆల్మా ప్రతిష్ఠించియుండెనో ఆ జనులలో అనేకులకు అధిక బాధకు కారణమాయెను. అవును వారు వారి జనుల మధ్య ఉండుటకు మొదలుపెట్టుటను చూచిన ఆ దుర్మార్గమును బట్టి, వారిలో అనేకులు తీవ్రముగా దుఃఖించిరి.

8 ఏలయనగా సంఘము యొక్క జనులు తమ కన్నుల యొక్క గర్వమందు ఎత్తబడుటకు మరియు తమ హృదయములను ధనమందు మరియు లోకము యొక్క వ్యర్థమైన వస్తువుల యందు ఉంచుటకు మొదలుపెట్టిరని, వారు ఒకరి యెడల మరొకరు ద్వేషముతో నుండుటకు మొదలుపెట్టిరని మరియు తమ స్వంత ఇష్ఠము మరియు సంతోషమును బట్టి, విశ్వసించు వారిని హింసించుటకు వారు మొదలుపెట్టిరని, గొప్ప విచారముతో చూచిరి; మరియు కనుగొనిరి.

9 మరియు ఆ విధముగా న్యాయాధిపతుల పరిపాలన యొక్క ఎనిమిదవ సంవత్సరమందు, సంఘము యొక్క జనుల మధ్య గొప్ప వివాదములుండుట మొదలాయెను; మరిముఖ్యముగా అసూయలు మరియు కలహము మరియు మత్సరము మరియు హింసలు మరియు దేవుని సంఘమునకు చెందని వారి యొక్క గర్వము కంటే మించిన గర్వముండెను.

10 మరియు ఆ విధముగా న్యాయాధిపతుల పరిపాలన యొక్క ఎనిమిదవ సంవత్సరము ముగిసెను. మరియు సంఘము యొక్క దుర్మార్గము, ఎవరు సంఘమునకు చెందరో వారికి ఒక గొప్ప అడ్డు బండ ఆయెను; మరియు ఆ విధముగా, సంఘము తన అభివృద్ధి నందు విఫలమగుట ప్రారంభమాయెను.

11 మరియు తొమ్మిదవ సంవత్సరము యొక్క ప్రారంభములో ఇది జరిగెను. ఆల్మా సంఘము యొక్క దుర్మార్గమును చూచెను. మరియు సంఘము యొక్క ఉదాహరణ అవిశ్వాసులైన వారిని ఒక దుర్నీతి క్రియ నుండి మరియొక దానికి నడిపించుచున్నదని ఆ విధముగా జనుల యొక్క నాశనమును తెచ్చుచున్నదని కూడ, అతడు చూచెను.

12 అవును కొంతమంది తమ గర్వములో తమను హెచ్చించుకొనుచూ ఇతరులను ద్వేషించుచూ అవసరము కలిగిన వారికి మరియు దిగంబరులకు మరియు ఆకలిగా ఉన్న వారికి మరియు దప్పిగొనియున్న వారికి మరియు రోగులు మరియు బాధింపబడియున్న వారికి తమ వీపులను త్రిప్పుచూ, జనుల మధ్య గొప్ప అసమానత్వమును అతడు చూచెను.

13 ప్రవచనము యొక్క ఆత్మను బట్టి, రావలసిన క్రీస్తు నిమిత్తము ఇతరులు పేదలకు మరియు అవసరము కలిగిన వారికి తాము కలిగియున్న దాని నుండి పంచి ఇచ్చుచూ, ఆకలిగానున్న వారికి ఆహారమిచ్చుచూ, సమస్త విధములైన బాధలను అనుభవించుచూ, వారి సహాయము అవసరమున్న వారికి సహాయపడుచూ తమను తగ్గించుకొనిరి.

14 ఆ దినము కొరకు ఎదురు చూచుచూ, ఆ విధముగా తమ పాపముల యొక్క క్షమాపణను ఉంచుకొనుచూ, యేసు క్రీస్తు యొక్క చిత్తము మరియు శక్తి మరియు మరణము యొక్క బంధకముల నుండి విడుదలను బట్టి, మృతుల పునరుత్థానము వలన గొప్ప సంతోషముతో నిండియుండిన వారైయుండగా, ఇప్పుడు ఇది, జనుల మధ్య విలాపములకు ఒక గొప్ప కారణమాయెను.

15 మరియు ఇప్పుడు ఇది జరిగెను, ఆల్మా

దేవుని యొక్క వినయముగల శిష్యుల యొక్క బాధలను మరియు వారి పైన అతని జనుల యొక్క మిగిలిన వారి చేత క్రుమ్మరించబడిన హింసలను చూచియుండి మరియు వారి యొక్క సమస్త అసమానత్వమును చూచి, మిక్కిలి దుఃఖాక్రాంతుడగుట ప్రారంభించెను. అయినప్పటికినీ ప్రభువు యొక్క ఆత్మ, అతనిని విడువ లేదు.

16 మరియు అతడు, సంఘము యొక్క పెద్దల మధ్య ఉన్న ఒక జ్ఞానియైన మనుష్యుని ఎన్నుకొనెను. మరియు ఇవ్వబడిన న్యాయములను బట్టి, న్యాయములు జరిగించుటకు మరియు జనుల యొక్క దుర్మార్గము మరియు నేరములను బట్టి, వాటిని విధించుటకు అతడు శక్తి కలిగియుండునట్లు జనుల యొక్క స్వరమును బట్టి, అతనికి శక్తినిచ్చెను.

17 ఇప్పుడు ఈ మనుష్యుని పేరు నెఫిహా. మరియు అతడు, ముఖ్యన్యాయాధిపతిగా నియమింపబడెను. మరియు జనులకు తీర్పు తీర్చుటకు మరియు పరిపాలించుటకు అతడు న్యాయ పీఠమందు కూర్చుండెను.

18 ఇప్పుడు ఆల్మా సంఘము మీద ప్రధాన యాజకునిగా ఉండు పదవిని అతనికి అనుగ్రహించ లేదు. కానీ అతడు ప్రధాన యాజకుని పదవిని తనకై ఉంచుకొనెను. కానీ న్యాయ పీఠమును అతడు నెఫిహాకు అప్పగించెను.

19 మరియు వారి కర్తవ్యము యొక్క జ్ఞాపకమందు, వారిని పురిగొల్పుటకు, వారికి దేవుని యొక్క వాక్యమును అతడు బోధించగలుగునట్లు మరియు వారికి వ్యతిరేకముగా శుద్ధమైన సాక్ష్యము ఇచ్చుట తప్ప, అతడు వారిని తిరిగి పొందు మార్గమేదియు లేదని చూచి, అతడు దేవుని యొక్క వాక్యము ద్వారా, తన జనుల మధ్యనున్న సమస్త గర్వము మరియు కుటిలత మరియు సమస్త వివాదములను, అతడు కూల్చి వేయగలుగునట్లు, అతడు తన జనులు లేక నీఫై యొక్క జనుల మధ్య ముందుకు వెళ్ళగలుగునట్లు, అతడు దీనిని చేసెను.

20 మరియు ఆ విధముగా, నీఫై యొక్క జనుల పైన న్యాయాధిపతుల పరిపాలన యొక్క తొమ్మిదవ సంవత్సరము యొక్క ప్రారంభమందు, ఆల్మా న్యాయ పీఠమును, నేఫిహాకు అప్పగించి వేసెను. మరియు తనను పూర్తిగా దేవుని యొక్క పరిశుద్ధ క్రమము యొక్క ప్రధాన యాజకత్వమునకు, ప్రకటన మరియు ప్రవచనము యొక్క ఆత్మను బట్టి, వాక్యము యొక్క సాక్ష్యమునకు సమర్పించుకొనెను.

---

దేవుని పరిశుద్ధ క్రమమునననుసరించి ప్రధాన యాజకుడైన ఆల్మా, దేశమంతటా వారి యొక్క పట్టణములు మరియు పల్లెలలో జనులకు అప్పగించిన మాటలు.

*5వ అధ్యాయము కలిగి యున్నది.*

---

## అధ్యాయము 5

*రక్షణ పొందుటకు మనుష్యులు పశ్చాత్తాపము పొంది మరియు ఆజ్ఞలను పాటించవలెను. పునఃజన్మించి, క్రీస్తు యొక్క రక్తము ద్వారా తమ వస్త్రములను కడుగుకొనవలెను. వినయము కలిగి గర్వము మరియు అసూయ నుండి తమను వదిలించుకొనవలెను. మరియు నీతి కార్యములను చేయవలెను—మంచి కాపరి తన జనులను పిలచును—దుష్క్రియలు జరిగించు వారు అపవాది సంతానము—ఆల్మా తన బోధ యొక్క సత్యమును గూర్చి సాక్ష్యమిచ్చును మరియు పశ్చాత్తాపము పొందుమని మనుష్యులను ఆజ్ఞాపించును—నీతిమంతుల యొక్క పేర్లు జీవ గ్రంథమందు వ్రాయబడును. సుమారు క్రీ. పూ. 83. సం.*

ఇప్పుడు ఇది జరిగెను, మొదట జారహెమ్ల దేశమందును మరియు అక్కడ నుండి సమస్త దేశమందంతటను ఆల్మా, జనులకు దేవుని యొక్క వాక్యమును అప్పగించుట మొదలుపెట్టెను.

2 ఇట్లు చెప్పుచూ, అతని స్వంత వృత్తాంతమును అనుసరించి, జారహెమ్ల యొక్క పట్టణమందు స్థాపించబడిన సంఘమందున్న జనులకు, అతడు పలికిన మాటలు ఇవే.

3 ఆల్మా అను నేను, ఈ క్రియలను చేయుటకు దేవుని నుండి శక్తి మరియు అధికారమును కలిగియుండిన, నా తండ్రి, ఆల్మా చేత దేవుని సంఘము పైన ఒక ప్రధాన యాజకునిగా ఉండుటకు ప్రతిష్ఠించబడియుండి; ఇదిగో, నీఫై యొక్క సరిహద్దులలో ఉన్న దేశమందు ఒక సంఘమును

స్థాపించుటకు, అతడు మొదలు పెట్టెనని, నేను మీతో చెప్పుచున్నాను. మరిముఖ్యముగా మోర్మన్ యొక్క దేశమని పిలువబడిన దేశము. అవును మరియు తన సహోదరులకు మోర్మన్ యొక్క జలములలో అతడు బాప్తీస్మమిచ్చెను.

4 మరియు ఇదిగో, దేవుని యొక్క కనికరము మరియు శక్తి ద్వారా, రాజైన నోవహ్ జనుల యొక్క చేతులలో నుండి వారు విడిపించబడిరని, నేను మీతో చెప్పుచున్నాను.

5 మరియు ఇదిగో, దాని తర్వాత వారు అరణ్యమందు, లేమనీయుల యొక్క చేతుల ద్వారా దాస్యములోనికి తేబడిరి. అవును వారు దాస్యములో ఉండిరి: మరియు తిరిగి ప్రభువు వారిని తన వాక్యము యొక్క శక్తి చేత, దాస్యము నుండి బయటికి విడిపించెనని, నేను మీతో చెప్పుచున్నాను; మరియు మనము ఈ దేశములోనికి తేబడితిమి. మరియు ఇక్కడ మనము ఈ దేశమంతటిలో కూడ, దేవుని యొక్క సంఘమును స్థాపించుటకు ప్రారంభించితిమి.

6 మరియు ఇప్పుడు ఇదిగో, నేను మీతో చెప్పుచున్నాను; నా సహోదరులారా ఈ సంఘమునకు చెందిన మీరు, మీ పితరుల యొక్క దాస్యమును మీరు తగినంతగా జ్ఞాపకముంచుకొని యున్నారా? అవును మరియు వారి యెడల ఆయన కనికరము మరియు దీర్ఘశాంతమును మీరు తగినంతగా జ్ఞాపకముంచుకొనియున్నారా? మరియు ఇంకను వారి ఆత్మలను నరకము నుండి ఆయన విడిపించి యున్నాడని, మీరు తగినంతగా జ్ఞాపకముంచుకొని యున్నారా?

7 ఇదిగో, ఆయన వారి యొక్క హృదయములను మార్చియున్నాడు. అవును ఆయన వారిని ఒక గాఢమైన నిద్ర నుండి మేల్కొలిపియున్నాడు; మరియు వారు దేవుని కొరకు మేలుకొనియున్నారు. ఇదిగో, వారు అంధకారము మధ్యనుండిరి. అయినప్పటికినీ వారి యొక్క ఆత్మలు శాశ్వత వాక్యము యొక్క వెలుగు ద్వారా ప్రకాశింపజేయబడినవి. అవును వారు మరణము యొక్క బంధకములు మరియు నరకము యొక్క సంకెళ్ళ చేత చుట్టబడియున్నారు. మరియు ఒక శాశ్వత నాశనము వారిని కనిపెట్టుచున్నది.

8 మరియు ఇప్పుడు, నా సహోదరులారా, నేను మిమ్ములను అడుగుచున్నాను, వారు నాశనము చేయబడిరా? ఇదిగో, నేను మీతో చెప్పుచున్నాను. లేదు. వారు నాశనము చేయబడలేదు.

9 మరియు తిరిగి నేను అడుగుచున్నాను. మరణము యొక్క బంధకములు వీడెనా మరియు వారి చుట్టూ చుట్టుకొన్న నరకము యొక్క సంకెళ్ళు వదులు చేయబడెనా? నేను మీతో చెప్పుచున్నాను, అవును అవి వదులు చేయబడెను: మరియు వారి ఆత్మలు వృద్ధి పొందెను: మరియు వారు విమోచించు ప్రేమను గూర్చి పాడిరి: మరియు వారు రక్షింపబడిరని నేను మీతో చెప్పుచున్నాను.

10 మరియు ఇప్పుడు నేను మిమ్ములనడుగుచున్నాను. వారు ఏ షరతుల పైన రక్షణ పొందిరి? అవును రక్షణ కొరకు నిరీక్షణ కలిగి యుండుటకు వారు ఏ హేతువులు కలిగియుండిరి? మరణము యొక్క బంధకములు, అవును మరియు నరకము యొక్క సంకెళ్ళ నుండి కూడ, వారు వదులు చేయబడుటకు హేతువేమి?

11 ఇదిగో, నేను మీకు చెప్పగలను—అబినడై యొక్క నోటి ద్వారా అప్పగించబడిన మాటల యందు నా తండ్రి ఆల్మా విశ్వసించ లేదా? మరియు అతడు, ఒక పరిశుద్ధ ప్రవక్త కాడా? దేవుని మాటలను అతడు చెప్పలేదా మరియు నా తండ్రి ఆల్మా వాటిని విశ్వసించ లేదా?

12 మరియు అతని విశ్వాసమును బట్టి, అతని హృదయమందు ఒక బలమైన మార్పు జరిగెను. ఇది అంతయూ సత్యమని, ఇదిగో, నేను మీతో చెప్పుచున్నాను.

13 మరియు ఇదిగో, అతడు మీ పితరులకు వాక్యమును బోధించెను: మరియు వారి యొక్క హృదయముల యందు కూడ ఒక బలమైన మార్పు వచ్చెను; మరియు వారు తమను తగ్గించుకొనిరి. మరియు నిజమైన మరియు సజీవుడైన దేవుని యందు తమ విశ్వాసముంచిరి. మరియు ఇదిగో, అంతము వరకు వారు విశ్వాసముతో నుండిరి. కాబట్టి వారు రక్షింపబడిరి.

14 మరియు ఇప్పుడు ఇదిగో, సంఘము యొక్క నా సహోదరులారా నేను మిమ్ములను అడుగుచున్నాను. మీరు దేవుని ద్వారా ఆత్మీయముగా జన్మించియున్నారా? మీ ముఖముల యందు ఆయన స్వరూపమును మీరు పొందియున్నారా? మీ హృదయముల యందు ఈ బలమైన మార్పును మీరు అనుభవించియున్నారా?

15 మిమ్ములను సృష్టించిన, అతని యొక్క విమోచన యందు మీరు విశ్వసించుచున్నారా? మీరు విశ్వాసము యొక్క కంటితో ఎదురు చూచుచున్నారా. మరియు అశాశ్వతమైన శరీరమందు మీరు చేసియున్న క్రియలను బట్టి, తీర్పు తీర్చబడుటకు దేవుని యెదుట నిలువబడుటకు ఈ అశాశ్వతమైన శరీరము శాశ్వతమందు లేపబడుట మరియు క్షయత, అక్షయత యందు లేపబడుటను దృష్టించుచున్నారా?

16 నేను మీతో చెప్పుచున్నాను. ఆ దినమున మీతో ఇట్లు చెప్పుచూ ప్రభువు యొక్క స్వరమును మీరు విందురని మీకై మీరు ఊహించగలరా: ఆశీర్వదించబడిన మీరు నా యొద్దకు రండి. ఏలయనగా ఇదిగో, మీ క్రియలు భూముఖము మీద నీతి క్రియలైయుండెను?

17 లేక ఆ దినమున మీరు ప్రభువుతో ఇట్లు చెప్పుచూ, అబద్ధమాడగలరని మరియు ప్రభువా మా క్రియలు భూముఖము మీద నీతి క్రియలైయుండెనని—చెప్పగలరని మరియు ఆయన మిమ్ములను రక్షించునని మీకై మీరు ఊహించుచున్నారా?

18 లేక, లేని యెడల మీ ఆత్మలు దోషము మరియు దుఃఖముతో నిండి మీ సమస్త దోషము యొక్క ఒక జ్ఞాపకము. అవును మీ సమస్త దుర్మార్గము యొక్క ఒక పరిపూర్ణ జ్ఞాపకము. అవును మీరు దేవుని ఆజ్ఞలను ఎదిరించియున్నారను ఒక జ్ఞాపకము కలిగి దేవుని న్యాయస్థానము యెదుటకు తేబడుటను మీకై మీరు ఊహించగలరా?

19 నేను మీతో చెప్పుచున్నాను. ఆ దినమున శుద్ధమైన హృదయము మరియు శుభ్రమైన చేతులతో దేవుని వైపు మీరు చూడగలరా? నేను మీతో చెప్పుచున్నాను. మీ ముఖముల పైన దేవుని స్వరూపము చెక్కబడి యుండి మీరు పైకి చూడగలరా?

20 నేను మీతో చెప్పుచున్నాను. అపవాది యొక్క దాసులగుటకు మిమ్ములను మీరు అప్పగించుకొనియున్నప్పుడు, రక్షింపబడుటను మీరు ఆలోచించగలరా?

21 నేను మీతో చెప్పుచున్నాను. మీరు రక్షింపబడలేరని ఆ దినమున మీరు తెలుసుకొందురు. ఏలయనగా అతని వస్త్రములు తెల్లగా కడుగబడని యెడల ఏ మనుష్యుడును రక్షింపబడ లేడు. అవును తన జనులను వారి పాపముల నుండి విమోచించుటకు రావలయునని మన పితరుల ద్వారా చెప్పబడిన ఆయన రక్తము ద్వారా సమస్త మరకల నుండి వారు శుద్ధిచేయబడువరకు అతని వస్త్రములు పరిశుద్ధ పరచబడవలెను.

22 మరియు నా సహోదరులారా, ఇప్పుడు నేను మిమ్ములను అడుగుచున్నాను. మీ వస్త్రములు రక్తము మరియు సమస్త విధములైన మలినముతో మరకలైయుండగా దేవుని యొక్క న్యాయస్థానము యెదుట మీరు నిలువబడిన యెడల మీలో ఎవడైనను ఎట్లు అనుకొందురు? ఇదిగో, ఈ వస్తువులన్నియు మీకు వ్యతిరేకముగా ఏమని సాక్ష్యమిచ్చును?

23 ఇదిగో, మీరు నరహంతకులని, అవును మరియు మీరు సమస్త విధములైన దుర్మార్గములో దోషులైయున్నారని కూడ అవి సాక్ష్యమియ్యవా?

24 ఇదిగో, నా సహోదరులారా, అట్టి వాడు, వారి వస్త్రములు శుద్ధి చేయబడి మరియు మచ్చ లేక, శుద్ధముగా మరియు తెల్లగా ఉన్న, ఆ అబ్రాహాముతో, ఇస్సాకుతో మరియు యాకోబుతో మరియు పరిశుద్ధులైన ప్రవక్తలందరితో కూడ, దేవుని యొక్క రాజ్యమందు కూర్చుండుటకు స్థానము కలిగియుండగలడని మీరు అనుకొనుచున్నారా?

25 నేను మీతో చెప్పుచున్నాను. లేదు. మన సృష్టికర్తను ఆది నుండి మీరు ఒక అబద్ధికునిగా చేసి, లేక ఆది నుండి ఆయన ఒక అబద్ధికుడైయుండెనని తలంచితేనే తప్ప, అట్టి వారు పరలోక రాజ్యమందు స్థానము కలిగియుండగలరని మీరనుకొనలేరు. కానీ వారు అపవాది యొక్క రాజ్యము యొక్క సంతానము. కావున, వారు బయటికి త్రోసి వేయబడుదురు.

26 మరియు ఇప్పుడు ఇదిగో, నా సహోదరులారా, నేను మీతో చెప్పుచున్నాను. మీరు హృదయము యొక్క మార్పును అనుభవించిన యెడల మరియు విమోచించు ప్రేమ యొక్క గీతమును మీకు పాడవలెననిపించిన యెడల నేను అడుగుచున్నాను. ఇప్పుడు మీరు ఆలాగున భావించగలరా?

27 దేవుని యెదుట మిమ్ములను నిర్దోషులుగా ఉంచుకొనుచూ మీరు నడచియున్నారా? ఈ సమయమున మరణించుటకు మీరు పిలువబడిన యెడల మీ యందు మీరు తగినంతగా తగ్గింపు

కలిగియున్నారని తన జనులను వారి యొక్క పాపముల నుండి విమోచించుటకు రాబోవు, ఆ క్రీస్తు యొక్క రక్తము ద్వారా మీ వస్త్రములు కడుగబడి మరియు తెల్లగా చేయబడినవని మీరు చెప్పగలరా?

28 ఇదిగో, మీరు గర్వము నుండి తొలగించబడి-యున్నారా? నేను మీతో చెప్పుచున్నాను. మీరు తొలగించబడని యెడల మీరు దేవుని కలుసు-కొనుటకు సిద్ధముగా లేరు. ఇదిగో, మీరు త్వరగా సిద్ధపడవలెను. ఏలయనగా పరలోకరాజ్యము త్వరగా సమీపించుచున్నది. మరియు అట్టి వాడు నిత్యజీవమును కలిగియుండడు.

29 ఇదిగో, నేను చెప్పుచున్నాను. మీ మధ్య అసూయ నుండి తొలగించబడని వాడెవడైన ఉన్నాడా? నేను మీతో చెప్పుచున్నాను. అట్టివాడు, సిద్ధపడి లేడు. మరియు అతడు, త్వరగా సిద్ధపడ-వలెనని నేను కోరుచున్నాను. ఏలయనగా సమయము చాలా సమీపముగానున్నది మరియు సమయము ఎప్పుడు వచ్చునో అతడు ఎరుగడు. ఏలయనగా అట్టివాడు నిర్దోషిగా కనుగొనబడడు.

30 మరియు తిరిగి నేను మీతో చెప్పుచున్నాను. తన సహోదరుని ఎగతాళి చేయువాడు లేక అతనిపై హింసలు కుమ్మరించువాడు మీ మధ్య ఎవడైన ఉన్నాడా?

31 అట్టి వానికి ఆపద. ఏలయనగా అతడు సిద్ధముగా లేడు. మరియు సమయము సమీపించి-యున్నది, అతడు పశ్చాత్తాపము పొందవలెను. లేని యెడల అతడు రక్షింపబడలేడు.

32 అవును. దుర్నీతిని జరిగించు మీ అందరికి కూడ ఆపద. పశ్చాత్తాపము పొందుడి. పశ్చాత్తాపము పొందుడి. ఏలయనగా ప్రభువైన దేవుడు దీనిని పలికెను.

33 ఇదిగో, మనుష్యులందరిని ఆయన ఆహ్వానించుచున్నాడు. ఏలయనగా కరుణా బాహువులు వారి వైపు చాపబడియున్నవి. మరియు పశ్చాత్తాపము పొందుడి మరియు నేను మిమ్ములను చేర్చుకొందునని ఆయన చెప్పుచున్నాడు.

34 అవును ఆయన చెప్పుచున్నాడు: నా యొద్దకు రండి మరియు మీరు జీవవృక్షము యొక్క ఫలమును పాలుపొందుదురు; అవును మీరు జీవము యొక్క రొట్టెను మరియు జీవజలములను ఉచితముగా తిందురు మరియు త్రాగెదరు.

35 అవును నా యొద్దకు రండి మరియు నీతి కార్యములు ఫలించుడి మరియు మీరు నరికి వేయబడరు మరియు అగ్నిలోనికి పడవేయబడరు.

36 ఏలయనగా ఇదిగో, మంచి ఫలమును ఫలించని వాడు, లేక నీతి కార్యములు చేయని వాడు రోదించి మరియు దుఃఖించుటకు హేతువు కలిగియుండు సమయము సమీపముగానున్నది.

37 ఓ ఈ దుర్నీతిని జరిగించువారైన మీరు, లోకము యొక్క వ్యర్థమైన వస్తువుల యందు గర్వించు మీరు, నీతి యొక్క మార్గములను ఎరిగి యున్నామని చెప్పుకొన్న వారు, అయినప్పటికినీ కాపరి మిమ్ములను పిలచియుండి మరియు ఇంకను పిలచుచున్నాడు. కానీ మీరు ఆయన స్వరమును ఆలకించక, కాపరి లేని గొఱ్ఱెల వలే దారి తప్పి-పోయి ఉన్నారు.

38 ఇదిగో, మంచి కాపరి మిమ్ములను పిలచు-చున్నాడని నేను మీతో చెప్పుచున్నాను. అవును తన స్వనామమందు ఆయన మిమ్ములను పిలచు-చున్నాడు. అది క్రీస్తు యొక్క నామము. మరియు మీరు మంచి కాపరి యొక్క స్వరమునకు, పిలువబడియున్న, ఆ నామమును ఆలకించని యెడల ఇదిగో, మీరు మంచి కాపరి యొక్క గొఱ్ఱెలు కారు.

39 మరియు ఇప్పుడు మీరు మంచి కాపరి యొక్క గొఱ్ఱెలు కాని యెడల మీరు ఏ మందకు చెందిన వారు? ఇదిగో, అపవాది మీ కాపరియని మరియు మీరు అతని మందయని నేను మీతో చెప్పు-చున్నాను. మరియు ఇప్పుడు ఎవడు దీనిని కాదనగలడు? ఇదిగో, ఎవడు దీనిని కాదనునో అతడు అబద్ధికుడు మరిము అపవాది యొక్క సంతానమై యున్నాడని నేను మీతో చెప్పు-చున్నాను.

40 ఏలయనగా మంచిదేదైనను దేవుని నుండి మరియు చెడ్డదేదైనను అపవాది నుండి వచ్చునని నేను మీతో చెప్పుచున్నాను.

41 కాబట్టి ఒక మనుష్యుడు మంచి కార్యములు చేసిన యెడల అతడు మంచి కాపరి యొక్క స్వరమును ఆలకించును. మరియు అతడు, ఆయనను వెంబడించును. కానీ చెడు కార్యములను చేయువాడు అపవాది యొక్క సంతానమగును. ఏలయనగా అతడు వాని యొక్క స్వరమును ఆలకించును. మరియు అతనిని వెంబడించును.

42 మరియు దీనిని చేసిన వాడెవడైనను, అతని నుండి తన జీతమును పొందవలెను. కాబట్టి సమస్త సత్క్రియలకు మరణించిన వాడై, నీతికి సంబంధించిన విషయముల విషయములో తన జీతముగా అతడు మరణమును పొందును.

43 మరియు ఇప్పుడు నా సహోదరులారా, మీరు నన్ను వినవలెనని నేను కోరుచున్నాను. ఏలయనగా నా ఆత్మ యొక్క శక్తితో నేను మాట్లాడుచున్నాను. ఏలయనగా ఇదిగో, మీరు పొరపాటు చేయకుండునట్లు నేను మీతో తేటగా పలికియున్నాను. లేక దేవుని యొక్క ఆజ్ఞలను బట్టి పలికియున్నాను.

44 ఏలయనగా క్రీస్తు యేసు నందున్న దేవుని యొక్క పరిశుద్ధ క్రమమును బట్టి, ఈ విధముగా పలుకుటకు నేను పిలువబడియున్నాను. అవును రాబోవు విషయముల విషయమై మన పితరుల ద్వారా పలుకబడిన విషయములను, ఈ జనులకు నిలువబడి మరియు సాక్ష్యమిచ్చుటకు నేను ఆజ్ఞాపించబడియున్నాను.

45 మరియు ఇదియే సమస్తము కాదు, నాకై నేను ఈ విషయములను ఎరుగుదునని మీరు అనుకొనుట లేదా? ఇదిగో, నేను పలికిన వాటిని గూర్చి ఈ విషయములు సత్యమని నేను ఎరుగుదునని నేను మీకు సాక్ష్యమిచ్చుచున్నాను. మరియు ఎట్లు వాటి యధార్థతను నేను ఎరుగుదునని మీరనుకొనుచున్నారు?

46 ఇదిగో, అవి నాకు దేవుని యొక్క పరిశుద్ధాత్మ ద్వారా తెలియజేయబడెనని నేను మీకు చెప్పుచున్నాను. ఇదిగో, నేను ఈ విషయములను నాకుగా తెలుసుకొనవలెనని నేను అనేక దినములు ఉపవాసముండి మరియు ప్రార్థన చేసితిని మరియు అవి సత్యమని, ఇప్పుడు నాకై నేను ఎరుగుదును. ఏలయనగా ప్రభువైన దేవుడు వాటిని నాకు పరిశుద్ధాత్మ ద్వారా ప్రత్యక్షపరచెను. మరియు ఇది నాలో ఉన్న ఆత్మ యొక్క ప్రకటన.

47 మరియు ఇంకను మన పితరుల ద్వారా పలుకబడిన ఆ మాటలు సత్యమైనవని నాకు ఆ విధముగా బయల్పరచబడియున్నదని నేను మీతో చెప్పుచున్నాను. నా యందున్న ఆత్మ యొక్క ప్రవచనము బట్టి, దేవుని యొక్క ఆత్మ యొక్క ప్రత్యక్షత ద్వారా కూడ అయియున్నది.

48 రాబోవుచున్న దాని విషయమై నేను మీకు చెప్పబోవుచున్నదేదైనను, అది సత్యమైయున్నదని నాకై నేను ఎరుగుదునని నేను మీతో చెప్పుచున్నాను. మరియు యేసు క్రీస్తు అవును తండ్రి యొక్క అద్వితీయునిగా పుట్టిన కుమారుడు, కృప మరియు కనికరము మరియు సత్యముతో నిండి వచ్చునని నేనెరుగుదునని నేను మీతో చెప్పుచున్నాను. మరియు ఇదిగో, లోకము యొక్క పాపములను, అవును ఆయన నామము పైన స్థిరముగా విశ్వసించు ప్రతి మనుష్యుని యొక్క పాపములను తీసివేయుటకు వచ్చునది ఆయనే.

49 మరియు ఇప్పుడు నేను పిలువబడిన క్రమము ఇదేనని, నేను మీతో చెప్పుచున్నాను. అవును నా ప్రియమైన సహోదరులకు, అవును మరియు దేశమందు నివసించుచున్న ప్రతి వానికి బోధించుటను, అవును వృద్ధులు మరియు యౌవనులు ఇరువురు, దాసులు మరియు స్వతంత్రులు ఇరువురు అందరికీ బోధించుటకు అవును ముసలివారు మరియు మధ్య వయస్కులు కూడ మరియు ఉద్భవించనున్న తరము. అవును వారు పశ్చాత్తాపము పొంది మరియు పునఃజన్మించునట్లు వారికి మొర పెట్టునట్లు నేను మీతో చెప్పుచున్నాను.

50 అవును ఆత్మ ఇట్లు చెప్పుచున్నాడు: భూదిగంతములలోనున్న మీరందరూ పశ్చాత్తాపము పొందుడి. ఏలయనగా పరలోకరాజ్యము త్వరగా సమీపించుచున్నది, అవును దేవుని యొక్క కుమారుడు ఆయన మహిమలో ఆయన బలము, ప్రభావము, శక్తి మరియు ఆధిపత్యమందు వచ్చును. అవును నా ప్రియమైన సహోదరులారా, భూమి యొక్క రాజు మహిమను చూడుడి మరియు పరలోకము యొక్క రాజు కూడ, మనుష్య సంతానమందరి మధ్య అతి త్వరలో ప్రకాశించునని ఆత్మ చెప్పుచున్నాడని, నేను మీతో చెప్పుచున్నాను.

51 మరియు ఆత్మ ఇంకా ఇట్లు చెప్పుచూ నాతో పలికెను. అంతేకాకుండా, ఒక బలమైన స్వరముతో నాకు కేకవేసెను: ముందుకు వెళ్ళుడి మరియు ఈ జనులతో చెప్పుడి—పశ్చాత్తాపము పొందుడి. ఏలయనగా మీరు పశ్చాత్తాపము పొందని యెడల పరలోక రాజ్యమందు మీరు ఏ విధముగాను ప్రవేశించలేరు.

52 మరియు తిరిగి ఆత్మ ఇట్లు చెప్పుచున్నాడని,

నేను మీతో చెప్పుచున్నాను: ఇదిగో, గొడ్డలి చెట్టు
యొక్క వేరు యొద్ద ఉంచబడినది, కాబట్టి మంచి
ఫలము ఫలించని ప్రతి చెట్టు నరికివేయబడును
మరియు అగ్ని, అంతేకాకుండా, దహించి-
వేయబడని ఒక అగ్ని, ఒక ఆరని అగ్నిలోనికి
వేయబడును. చూడుడి మరియు జ్ఞాపకముంచు-
కొనుడి. పరిశుద్ధుడు దానిని పలికి యున్నాడు.
53 మరియు ఇప్పుడు నా ప్రియమైన
సహోదరులారా, నేను మీతో చెప్పుచున్నాను. ఈ
మాటలకు మీరు నిలువబడగలరా, అవును మీరు
ఈ విషయములను ప్రక్కకు పెట్టి మరియు పరిశుద్ధుని
మీ పాదముల క్రింద త్రొక్కివేయగలరా, అవును మీ
హృదయముల యొక్క గర్వమందు ఎత్తబడగలరా;
అవును విలువైన వస్త్రములు ధరించుట మరియు
లోకము యొక్క వ్యర్థమైన వస్తువులపైన, మీ
ధనము పైన మీ హృదయములుంచుటయందు
మీరు ఇంకను కొనసాగించుదురా?
54 అవును మీరు ఒకని కంటే మరియొకడు
మేలని అనుకొనుట యందు మీరు కొనసాగుదురా;
అవును తమను తగ్గించుకొని మరియు పరిశుద్ధాత్మ
ద్వారా పరిశుద్ధ పరచబడిన వారై మరియు వారు
పశ్చాత్తాపమునకు తగిన క్రియలు తెచ్చుచూ దాని
ద్వారా వారు సంఘములోనికి తేబడిన దేవుని
యొక్క ఆ పరిశుద్ధ క్రమమును బట్టి, నడుచుచున్న
మీ సహోదరులను హింసించుటలో మీరు కొన-
సాగుదురా?
55 అవును మరియు పేదవారు మరియు
అవసరములోనున్న వారికి మీ వీపులు త్రిప్పుట
యందు మరియు వారి నుండి మీరు కలిగిన దానిని
ఉపసంహరించుట యందు మీరు కొనసాగుదురా?
56 మరియు చివరిగా దుర్మార్గమందు కొనసాగు
మీరందరూ, త్వరగా పశ్చాత్తాపము పొందని యెడల
నరికివేయబడి మరియు అగ్నిలోనికి వేయబడు
వారు వీరే అని నేను మీతో చెప్పుచున్నాను.
57 మరియు ఇప్పుడు నేను మీతో చెప్పు-
చున్నాను. మంచి కాపరి యొక్క స్వరమును
వెంబడించగోరిన మీరందరూ దుర్మార్గుల నుండి
బయటికి రండి మరియు మీరు వేరుగా ఉండుడి
మరియు వారి యొక్క అపవిత్రమైన వాటిని
ముట్టకుడి మరియు ఇదిగో, దుష్టుల పేర్లు నీతి-
మంతుల పేర్ల మధ్య లెక్కింపబడకుండునట్లు
దుష్టుల పేర్లు నా జనుల పేర్లతో కలుపబడవని
చెప్పుచున్న దేవుని యొక్క వాక్యము నెరవేరునట్లు
వారి యొక్క పేర్లు తుడిచివేయబడును.
58 ఏలయనగా నీతిమంతుల పేర్లు జీవ
గ్రంథమందు వ్రాయబడును. మరియు వారికి
నా కుడి పార్శ్వమున ఒక స్వాస్థ్యమును నేను
అనుగ్రహించెదను. మరియు ఇప్పుడు నా
సహోదరులారా, దీనికి వ్యతిరేకముగా చెప్పుటకు
మీరేమి కలిగియున్నారు? నేను మీతో చెప్పు-
చున్నాను మీరు దానికి వ్యతిరేకముగా మాట్లాడిన
యెడల ఏమియూ కాదు, ఏలయనగా దేవుని
యొక్క వాక్యము నేరవేరవలెను.
59 ఏలయనగా తోడేళ్ళు ప్రవేశించి మరియు అతని
మందను తినివేయకుండునట్లు వాటిపైన కావలి
కాయకుండు అనేకమైన గొఱ్ఱెలు కలిగిన ఏ కాపరి
మీ మధ్య ఉన్నాడు? మరియు ఇదిగో, ఒక తోడేలు
అతని మందను ప్రవేశించిన యెడల అతడు దానిని
బయటికి త్రోలివేయడా? అవును. మరియు చివరిగా
అతనికి సాధ్యమైన అతడు దానిని నాశనము-
చేయును.
60 మరియు ఇప్పుడు మంచి కాపరి మిమ్ములను
పిలచుచున్నాడని నేను మీతో చెప్పుచున్నాను.
మరియు మీరు అతని స్వరమును వినిన యెడల
ఆయన మిమ్ములను తన మందలోనికి తెచ్చును.
మరియు మీరు ఆయన గొఱ్ఱెలు మరియు మీరు
నాశనము కాకుండునట్లు క్రూరమైన తోడేలు మీ
మధ్య మీరు ప్రవేశించనీయవలదని ఆయన
మిమ్ములను ఆజ్ఞాపించుచున్నాడు.
61 మరియు ఇప్పుడు ఆల్మా, నేను మీతో పలికిన
మాటలను మీరు పాటించవలెనని నన్ను
ఆజ్ఞాపించిన ఆయన యొక్క భాషలో మిమ్ములను
ఆజ్ఞాపించుచున్నాను.
62 సంఘమునకు చెందిన మీకు, నేను ఆజ్ఞా-
పూర్వకముగా మాట్లాడెదను. మరియు సంఘము-
నకు చెందని వారికి నేను ఆహ్వానపూర్వకముగా
ఇట్లు పలుకుచూ చెప్పెదను: మీరు కూడ జీవ
వృక్షము యొక్క ఫలమందు పాలుపొందు-
వారగనట్లు రండి మరియు పశ్చాత్తాపమునకు
బాప్తీస్మము పొందుడి.

## అధ్యాయము 6

*జారహెమ్ల యందున్న సంఘము శుద్ధి చేయ-*

*బడెను మరియు క్రమ పరచబడెను — ఆల్మా బోధించుటకు గిడియన్‌కు వెళ్ళును. సుమారు క్రీ. పూ. 83. సం.*

మరియు ఇప్పుడు ఇది జరిగెను, జారహెమ్ల పట్టణమందు స్థాపించబడిన సంఘము యొక్క జనులతో మాట్లాడుట ఆల్మా ముగించిన తర్వాత సంఘము పైన అధ్యక్షత వహించి మరియు కనిపెట్టి యుండుటకు దేవుని యొక్క క్రమము చొప్పున అతని చేతులుంచుట ద్వారా అతడు యాజకులను మరియు పెద్దలను నియమించెను.

2 మరియు ఇది జరిగెను, తమ పాపముల విషయమై పశ్చాత్తాపము పొంది మరియు పశ్చాత్తాపము నిమిత్తము బాప్తీస్మము పొందిన సంఘమునకు చెందని వారు సంఘమందు చేర్చుకొనబడిరి.

3 మరియు ఇది కూడ జరిగెను, తమ దుర్మార్గము విషయమై పశ్చాత్తాపము పొందక మరియు దేవుని యెదుట తమను తగ్గించుకొనని సంఘమునకు చెందిన వారు—తమ హృదయముల గర్వమందు పైకెత్తబడిన వారని నా ఉద్దేశము—వారు తిరస్కరించబడిరి మరియు వారి యొక్క పేర్లు నీతిమంతుల వాటి మధ్య లెక్కింపబడకుండునట్లు వారి యొక్క పేర్లు తుడిచివేయబడెను.

4 మరియు ఆ విధముగా, జారహెమ్ల యొక్క పట్టణమందున్న సంఘము యొక్క క్రమమును వారు స్థాపించుటకు మొదలుపెట్టిరి.

5 ఇప్పుడు దేవుని యొక్క వాక్యము అందరికీ ఉదారముగా ఉండెనని దేవుని యొక్క వాక్యము వినుటకు తమను సమకూర్చుకొను అవకాశము నుండి ఎవరు తొలగించబడలేదని మీరు గ్రహించవలెనని నేను కోరుచున్నాను.

6 అయినప్పటికినీ వారు, వారే తరచుగా కూడవలెనని దేవునిని ఎరిగిన వారి ఆత్మల యొక్క క్షేమము నిమిత్తము ఉపవాసము మరియు బలమైన ప్రార్థన యందు కలుసుకొనవలెనని దేవుని యొక్క సంతానము ఆజ్ఞాపించబడెను.

7 మరియు ఇప్పుడు ఇది జరిగెను, ఆల్మా ఈ విధులను చేసియున్న తర్వాత, అతడు వారి నుండి మరిముఖ్యముగా జారహెమ్ల యొక్క పట్టణములోనున్న సంఘము నుండి వెడలిపోయెను. మరియు సిదోన్ నది యొక్క తూర్పు భాగము పైన గిడియన్ లోయలోనికి వెళ్ళెను. అక్కడ ఒక పట్టణము కట్టబడియుండెను అది గిడియన్ పట్టణమని పిలువబడెను. అది గిడియన్ అని పిలువబడిన, నీహోర్ యొక్క చేతి ద్వారా ఖడ్గము చేత హతము చేయబడిన ఆ మనుష్యుని అనుసరించి పిలువబడిన లోయయందుండెను.

8 మరియు ఆల్మా వెళ్ళెను మరియు అతని పితరుల చేత పలుకబడిన వాక్యము యొక్క సత్యము యొక్క బయల్పాటును బట్టి మరియు అతని యందున్న ప్రవచనము యొక్క ఆత్మను బట్టి, తన జనులను వారి యొక్క పాపముల నుండి విమోచించుటకు రావలసిన దేవుని యొక్క కుమారుడైన ఆ యేసు క్రీస్తు యొక్క సాక్ష్యమును బట్టి మరియు అతడు, పిలువబడిన ఆ పరిశుద్ధ క్రమమును బట్టి, గిడియన్ లోయలో స్థాపించబడిన సంఘమునకు దేవుని యొక్క వాక్యమును ప్రకటించుట మొదలుపెట్టెను. మరియు అది ఆ విధముగా వ్రాయబడెను. ఆమేన్.

---

ఆల్మా యొక్క స్వంత వృత్తాంతమును బట్టి, గిడియన్‌లోనున్న అతని జనులకు అతడు అప్పగించిన మాటలు.

*7వ అధ్యాయము కలిగి యున్నది.*

## అధ్యాయము 7

*మరియకు క్రీస్తు జన్మించును—ఆయన మరణము యొక్క బంధకములను విడిపించును మరియు తన జనుల యొక్క పాపములను భరించును—పశ్చాత్తాపము పొంది బాప్తీస్మము పొంది మరియు ఆజ్ఞలను పాటించు వారు నిత్యజీవము కలిగియుందురు—మలినము, దేవుని యొక్క రాజ్యమును స్వతంత్రించుకొనలేదు—వినయము, విశ్వాసము నిరీక్షణ మరియు దాతృత్వము కావలెను. సుమారు క్రీ. పూ. 83. సం.*

ఇదిగో, నా ప్రియమైన సహోదరులారా, మీ యొద్దకు వచ్చుటకు నేను అనుమతించబడి యున్నానని చూచితిని, నేను పూర్తిగా న్యాయ పీఠమునకు అంకితమైయుండి నేను మీ యొద్దకు రాలేనంతగా అధికమైన పని కలిగియుండి నా

నోటి యొక్క మాటల ద్వారా నేను మీతో మాట్లాడినది, ఇది మొదటి సారి అని చూచితిని. కాబట్టి నేను మిమ్ములను నా భాషలో అంతే-కాకుండా, నా స్వంత నోటితో సంబోధించుటకు నేను ప్రయత్నించుచున్నాను.

2 మరియు నా స్థానములో పరిపాలించుటకు న్యాయ పీఠము మరియొకనికి ఇయ్యబడి యుండని యెడల ఇప్పుడు ఈ సమయమున కూడ నేను వచ్చియుండ లేక పోవుదును. మరియు నేను మీ యొద్దకు రావలెనని ప్రభువు అధిక కనికరమందు అనుగ్రహించెను.

3 మరియు ఇదిగో, మీరు దేవుని యెదుట మిమ్ము-లను తగ్గించుకొనియున్నారని మరియు మీరు ఆయన కృప కొరకు ప్రార్థించుట యందు సాగి-యున్నారని నేను కనుగొనవలెనని, మీరు ఆయన ఎదుట నిర్దోషులుగా ఉన్నట్లు నేను కనుగొన-వలెనని, జారహెమ్ల యొద్ద మన సహోదరులు ఉన్న ఘోరమైన సందిగ్ధమందు మీరు లేరని, నేను కనుగొనవలెనని గొప్ప నిరీక్షణలు మరియు నేను అధికమైన కోరిక కలిగి వచ్చియున్నాను.

4 కానీ దేవుని యొక్క నామము ధన్యమగు గాక, నేను తెలుసుకొనుటకు ఆయన అనుగ్రహించెను. అవును ఆయన నీతి యందు వారు తిరిగి స్థిరపడియున్నారని తెలుసుకొను మిక్కిలి గొప్ప సంతోషమును నాకు అనుగ్రహించియున్నాడు.

5 మరియు నా యందున్న దేవుని యొక్క ఆత్మను బట్టి, మిమ్ములను గూర్చి కూడ నేను సంతోషము కలిగియుందునని నేను నమ్ముచున్నాను. అయి-నప్పటికినీ మిమ్ములను గూర్చిన నా సంతోషము జారహెమ్ల యొద్ద సహోదరుల కొరకు, నేను కలిగియున్న అధికమైన శ్రమలు మరియు దుఃఖము కారణము ద్వారా రావలెనని నేను కోరను. ఏలయనగా ఇదిగో, వారిని గూర్చిన నా సంతోషము అధిక శ్రమ మరియు దుఃఖము తరువాత వచ్చెను.

6 కానీ ఇదిగో, మీ సహోదరులున్నంత అధిక అవిశ్వాసపు స్థితిలో మీరు లేరని నేను నమ్ము-చున్నాను. మీరు మీ హృదయముల యొక్క గర్వ-మందు పైకెత్తబడలేదని నేను నమ్ముచున్నాను. అవును మీరు మీ హృదయములను ధనము మరియు లోకము యొక్క వ్యర్థమైన వస్తువుల పైన ఉంచలేదని నేను నమ్ముచున్నాను. అవును మీరు విగ్రహములను ఆరాధించరని, కానీ నిజమైన మరియు సజీవుడగు దేవుని మీరు ఆరాధించు-చున్నారని మరియు రాబోవు ఒక నిత్య-విశ్వాసములో మీ యొక్క పాపముల క్షమాపణ కొరకు మీరు ఎదురు చూచుచున్నారని నేను నమ్ముచున్నాను.

7 ఏలయనగా ఇదిగో, నేను మీతో చెప్పు-చున్నాను అనేక పరిణామములు రావచ్చును. మరియు ఇదిగో, వాటన్నిటి కంటే అధిక ప్రాముఖ్యత కలిగినది ఒకటున్నది—ఏలయనగా ఇదిగో, విమోచకుడు జీవించి మరియు తన జనుల మధ్య వచ్చు సమయము ఎంతో దూరము లేదు.

8 ఇదిగో, తన అశాశ్వతమైన గుడారమందు తాను నివసించు సమయమున ఆయన మన మధ్య వచ్చునని నేను చెప్పుట లేదు. ఏలయనగా ఇదిగో, ఇట్లు జరుగునని ఆత్మ నాతో చెప్పి యుండలేదు. ఇప్పుడు ఈ సంగతిని గూర్చి నేనెరుగను. కానీ ఇంత మట్టుకు నేను ఎరుగుదును ఆయన యొక్క వాక్యము ప్రకారమైన అన్ని క్రియలను చేయుటకు ప్రభువైన దేవుడు శక్తిని కలిగియున్నాడు.

9 కానీ ఇదిగో, ఆత్మ నాతో ఈ జనులకు ప్రకటించుడి అని చెప్పుచూ ఇంత మట్టుకు చెప్పెను—మీరు పశ్చాత్తాపము పొందుడి మరియు ప్రభువు యొక్క మార్గమును సిద్ధపరచుడి మరియు తిన్నని ఆయన త్రోవలలో నడువుడి. ఏలయనగా ఇదిగో, పరలోకరాజ్యము సమీపించియున్నది మరియు దేవుని యొక్క కుమారుడు భూముఖము పైన వచ్చును.

10 మరియు ఇదిగో, ఆయన మన పితరుల దేశ-మైన యెరూషలేము యొద్ద మరియకు జన్మించును. ఆమె ఒక కన్యయై ఒక అమూల్యమైన మరియు ఎన్నుకొనబడిన పాత్రయై, పరిశుద్ధాత్మ యొక్క శక్తి చేత కమ్ముకొనబడి మరియు గర్భము ధరించి ఒక కుమారుని అంతేకాకుండా, దేవుని యొక్క కుమారుని కూడ కనును.

11 మరియు ఆయన ప్రతి రకమైన బాధలు మరియు శ్రమలు మరియు శోధనలు అనుభవించుచూ ముందుకు వెళ్ళును. మరియు ఇది, తన జనుల యొక్క బాధలు మరియు రోగములను ఆయన తనపైన తీసుకొనును; అని చెప్పిన వాక్యము నెరవేరుటకు,

12 మరియు ఆయన జనులను కట్టి ఉంచు మరణము యొక్క బంధకములను, ఆయన వదులు చేయునట్లు, ఆయన మరణమును తనపైన తీసుకొనును. మరియు శరీరమును బట్టి ఆయన ప్రేగులు కనికరముతో నిండవలెనని, వారి యొక్క బలహీనతలను బట్టి, తన జనులను ఎట్లు ఆదరించవలెనో శరీరమును బట్టి, ఆయన ఎరుగునట్లు ఆయన వారి యొక్క బలహీనతలను తన పైన తీసుకొనును.

13 ఇప్పుడు ఆత్మ అన్ని విషయములను ఎరుగును. అయినప్పటికినీ తన జనుల యొక్క పాపములను ఆయన తనపైన తీసుకొనునట్లు, ఆయన విడుదల యొక్క శక్తిని బట్టి, వారి యొక్క అతిక్రమములను ఆయన తుడిచివేయునట్లు దేవుని యొక్క కుమారుడు శరీరమును బట్టి, శ్రమపడును. మరియు ఇప్పుడు ఇదుగో నా యందున్న సాక్ష్యము ఇదే.

14 ఇప్పుడు మీరు పశ్చాత్తాపము పొందవలెనని మరియు పునఃజన్మించవలెనని నేను మీతో చెప్పుచున్నాను. ఏలయనగా మీరు పునఃజన్మించని యెడల మీరు పరలోకరాజ్యమును స్వతంత్రించుకొనలేరని ఆత్మ చెప్పుచున్నాడు. కాబట్టి మీరు మీ యొక్క పాపముల నుండి కడుగబడునట్లు లోక పాపములను తీసికొనిపోవు, సమస్త దుర్నీతి నుండి రక్షించి మరియు శుద్ధి చేయుటకు బలవంతుడైన, ఆ దేవుని యొక్క గొఱ్ఱెపిల్ల యందు మీరు విశ్వాసము కలిగియుండునట్లు రండి మరియు పశ్చాత్తాపము నిమిత్తము బాప్తీస్మము పొందుడి.

15 అవును నేను మీతో చెప్పుచున్నాను. రండి మరియు భయపడకుడి మరియు మిమ్ములను సులువుగా చిక్కులు పెట్టి మిమ్ములను నాశనమునకు క్రిందికి కట్టివేయు ప్రతి పాపమును విడచి పెట్టుడి, అవును మరియు రండి మరియు ముందుకు వెళ్ళుడి మీరు మీ యొక్క పాపముల విషయమై పశ్చాత్తాపము పొంది మరియు ఆయన ఆజ్ఞలను గైకొనుటకు ఆయనతో ఒక నిబంధనలోనికి ప్రవేశించి మరియు బాప్తీస్మము యొక్క జలములలోనికి వెళ్ళుట ద్వారా ఈ దినమున ఆయనకు సాక్ష్యమిచ్చుటకు మీరు ఇష్టపడుచున్నారని మీ దేవునికి చూపుడి.

16 మరియు దీనిని చేయువాడు మరియు అప్పటి నుండి దేవుని యొక్క ఆజ్ఞలను గైకొను వ్యక్తి, నేను అతనితో చెప్పుచున్నానని జ్ఞాపకముంచుకొనును. అవును నాతో సాక్ష్యమిచ్చు పరిశుద్ధాత్మ యొక్క సాక్ష్యమును బట్టి, అతడు నిత్యజీవము కలిగియుండునని నేను అతనితో చెప్పియున్నానని అతడు జ్ఞాపకము చేసుకొనును.

17 మరియు ఇప్పుడు నా ప్రియమైన సహోదరులారా మీరీ విషయములను నమ్ముచున్నారా? ఇదిగో, నేను మీతో చెప్పుచున్నాను. అవును మీరు వాటిని నమ్ముచున్నారని నేనెరుగుదును. మరియు మీరు వాటిని నమ్ముచున్నారని నేను ఎరిగిన విధానము నా యందున్న ఆత్మ యొక్క ప్రత్యక్షతను బట్టియే మరియు ఇప్పుడు దానిని గూర్చి అంతేకాకుండా, నేను పలికియున్న విషయములను గూర్చి మీ విశ్వాసము బలమైనది. కావున, నా సంతోషము గొప్పది.

18 ఏలయనగా మీరు మీ యొక్క సహోదరుల వలే సందిగ్ధ స్థితిలో ఉండరాదని నేను అధిక వాంఛ కలిగియుంటినని, నేను మీతో మొదటి నుండి చెప్పియున్నట్లు అట్లే నా వాంఛలు సంతృప్తి పరచబడినవని కూడ నేను కనుగొనియున్నాను.

19 ఏలయనగా మీరు, నీతి యొక్క త్రోవలలో ఉన్నారని నేను చూచుచున్నాను. మీరు దేవుని యొక్క రాజ్యమునకు నడిపించు త్రోవలో ఉన్నారని నేను చూచుచున్నాను. అవును మీరు ఆయన త్రోవలను సరాళము చేయుచున్నారని నేను చూచుచున్నాను.

20 ఆయన వంకర త్రోవలలో నడువ లేడని, ఆయన చెప్పిన దాని నుండి ఆయన మారడని ఆయన కుడి నుండి ఎడమకు, లేక సరియైన దాని నుండి తప్పినదానికి కొంచెమైనను తిరిగే నీడను కలిగిలేడని, ఆయన వాక్యము యొక్క సాక్ష్యము ద్వారా అది మీకు తెలియ జేయబడియున్నదని నేను చూచుచున్నాను. కాబట్టి ఆయన మార్గము ఒక శాశ్వత వృత్తమైయున్నది.

21 మరియు అపవిత్రమైన ఆలయములలో ఆయన నివసించడు. మలినము లేక అపరిశుద్ధమైనదేదైనను దేవుని యొక్క రాజ్యమందు స్వీకరించబడదు. కాబట్టి మలినముగా ఉన్న వాడు అతని మలినతలో నిలిచియుండు సమయము వచ్చునని, అవును మరియు అది అంత్య దినమున జరుగునని నేను మీతో చెప్పుచున్నాను.

22 మరియు ఇప్పుడు నా ప్రియమైన

సహోదరులారా, దేవుని యెడల మీ కర్తవ్యము యొక్క జ్ఞానమునకు, నేను మిమ్ములను మేల్కొలుపు-నట్లు, మీరు ఆయన యెదుట నిర్దోషులుగా నడచునట్లును దానిని బట్టి, మీరు స్వీకరించబడి దేవుని యొక్క పరిశుద్ధ క్రమమును బట్టి, మీరు నడువవలెనని నేను ఈ విషయములను మీకు చెప్పితిని.

23 మరియు ఇప్పుడు మీరు వినయము కలిగియుండవలెనని, లోబడియుండవలెనని మరియు మృదువుగా యుండవలెనని, సుళువుగా వేడుకొనబడు వారిని సహనము మరియు దీర్ఘ-శాంతముతో నిండి సమస్త విషయములలో మితముగా ఉండి అన్ని సమయములలో దేవుని ఆజ్ఞలు గైకొనుట యందు శ్రద్ధగా ఉండి మీరు పొందు వస్తువుల కొరకు దేవునికి ఎల్లప్పుడు కృతజ్ఞతలు చెల్లించుచూ ఆత్మీయమైన మరియు శారీరికమైన రెంటిలో, మీరు అవసరములో నిలిచి-యున్న వస్తువుల కొరకు అడుగవలెనని నేను కోరుచున్నాను.

24 మరియు మీరు విశ్వాసము, నిరీక్షణ మరియు దాతృత్వము కలిగియుండునట్లు చూచుకొనుడి. మరియు అప్పుడు, మీరు ఎల్లప్పుడు సత్క్రియల యందు విస్తరించుదురు.

25 మరియు అబ్రాహాము, ఇస్సాకు మరియు యాకోబు మరియు లోకము మొదలైనప్పటి నుండి కూడ ఉండిన, పరిశుద్ధ ప్రవక్తలతో మీ వస్త్రములు, వారి యొక్క వస్త్రములు మచ్చలేక ఉన్నట్లే, మీ వస్త్రములు మచ్చలేకయుండి ఇక ఏ మాత్రము బయటికి వెళ్ళకుండ పరలోక రాజ్య-మందు కూర్చొనుటకు మీరు తేబడునట్లు ప్రభువు మిమ్ములను ఆశీర్వదించు గాక మరియు మీ వస్త్రములను మచ్చలేకయుంచును గాక.

26 మరియు ఇప్పుడు నా ప్రియమైన సహోదరులారా. నాలో సాక్ష్యమిచ్చు ఆత్మను బట్టి, నేను మీకు ఈ మాటలను పలికియున్నాను. మరియు నా మాటకు మీరు ఇచ్చిన అధికమైన శ్రద్ధ మరియు లక్ష్యమును బట్టి, నా ఆత్మ అధికముగా సంతోషించుచున్నది.

27 మరియు ఇప్పుడు ఈ సమయము నుండి మొదలుకొని మరి నిరంతరము మీ యొక్క విశ్వాసము మరియు సత్క్రియలను బట్టి, మీ మీద మరియు మీ యొక్క గృహములు మరియు దేశముల పైన మరియు మీ యొక్క గుంపులు మరియు మందలు మరియు మీకు కలిగినదంతయు, మీ యొక్క స్త్రీలు మరియు మీ యొక్క పిల్లల పైన దేవుని యొక్క సమాధానము నిలచునుగాక. మరియు నేను ఆ విధముగా మాట్లాడి యున్నాను. ఆమేన్.

## అధ్యాయము 8

*ఆల్మా బోధించును మరియు మీలెక్ నందు బాప్తీస్మమిచ్చును—అతడు అమ్మోనైహా యందు తిరస్కరించబడును మరియు విడిచి వెళ్ళును—తిరిగి వెళ్ళవలెనని మరియు జనులకు పశ్చాత్తాపము ప్రకటించవలెనని ఒక దేవదూత అతనిని ఆజ్ఞాపించును—అతడు అమ్యులెక్ ద్వారా స్వీకరించబడును. మరియు వారిద్దరు అమ్మోనైహా యందు బోధించుదురు. సుమారు క్రీ. పూ. 82. సం.*

మరియు ఇప్పుడు ఇది జరిగెను, వ్రాయబడలేని అనేక వాక్యములను గిడియన్ యొక్క జనులకు బోధించిన తరువాత, జారహెమ్ల దేశమందు ముందు అతడు చేసినట్టుగా సంఘము యొక్క క్రమమును స్థాపించి గిడియన్ దేశము నుండి ఆల్మా తిరిగి వచ్చెను. అవును అతడు చేసిన పనుల నుండి తాను విశ్రాంతి పొందుటకు జారహెమ్ల యొద్ద తన స్వంత ఇంటికి అతడు తిరిగి వచ్చెను.

2 మరియు నీఫై యొక్క జనుల పైన న్యాయాధిపతుల పరిపాలన యొక్క తొమ్మిదవ సంవత్సరము ఆ విధముగా ముగిసెను.

3 మరియు నీఫై యొక్క జనుల పైన న్యాయాధిపతుల పరిపాలన యొక్క పదవ సంవత్సరము ప్రారంభమందు ఇది జరిగెను, ఆల్మా అక్కడ నుండి వెడలిపోయెను. మరియు సిదోన్ నది యొక్క పడమటి వైపు అరణ్యము యొక్క సరిహద్దుల ప్రక్కన పడమటి వైపు ఉన్న మీలెక్ దేశములోనికి తన ప్రయాణమును సాగించెను.

4 మరియు అతడు, పిలువబడిన ఆ దేవుని యొక్క పరిశుద్ధ క్రమమును బట్టి, మీలెక్ దేశము నందున్న జనులకు బోధించుట ప్రారంభించెను. మరియు మీలెక్ దేశమంతటనున్న జనులకు అతడు బోధించుట ప్రారంభించెను.

5 మరియు ఇది జరిగెను, అరణ్యము వైపున

ఉన్న దేశము యొక్క సమస్త సరిహద్దుల నుండి జనులు, అతని యొద్దకు వచ్చిరి మరియు సమస్త దేశమందు వారు బాప్తీస్మము పొందిరి.

6 అందును బట్టి, మీలెక్ వద్ద అతడు తన పనిని ముగించుకొని యున్నప్పుడు అతడు అక్కడ నుండి వెడలిపోయెను. మరియు మీలెక్ దేశము యొక్క ఉత్తరముగా మూడు దినముల ప్రయాణమును చేసెను. మరియు అమ్మోనైహా అని పిలువబడిన ఒక పట్టణమునకు అతడు వచ్చెను.

7 ఇప్పుడు నీఫై యొక్క జనులకు వారి యొక్క దేశములను మరియు వారి యొక్క పట్టణములను మరియు వారి యొక్క పల్లెలను, అంతేకాకుండా, వారి యొక్క చిన్న పల్లెలన్నిటినీ కూడ, వాటిని మొదట స్వాధీనపరచుకొనిన వాని పేరును బట్టి, పిలుచుట ఆనవాయితీ మరియు అది అమ్మోనైహా దేశములో ఆ విధముగా ఉండెను.

8 మరియు ఇది జరిగెను, అమ్మోనైహా పట్టణమునకు ఆల్మా వచ్చినప్పుడు, వారికి దేవుని యొక్క వాక్యమును అతడు బోధించుట ప్రారంభించెను.

9 ఇప్పుడు సాతాను, అమ్మోనైహా పట్టణము యొక్క జనుల హృదయముల పైన గొప్ప పట్టు కలిగియుండెను. కాబట్టి వారు ఆల్మా యొక్క మాటలను ఆలకించకుండిరి.

10 అయినప్పటికినీ పట్టణమందున్న జనుల పైన ఆయన తన ఆత్మను కుమ్మరించవలెనని అతడు వారికి పశ్చాత్తాపమునకు బాప్తీస్మమిచ్చునట్లు కూడ, ఆయన అనుగ్రహించవలెనని బలమైన ప్రార్థన యందు దేవునితో పెనుగులాడుచూ ఆత్మ యందు ఆల్మా అధికముగా శ్రమపడెను.

11 అయినప్పటికినీ ఇదిగో, నీవు ఆల్మా యని మేమెరుగుదుము. మరియు మీ యొక్క ఆచారములను బట్టి, దేశము యొక్క అనేక భాగముల యందు నీవు స్థాపించియున్న సంఘము పైన నీవు ప్రధాన యాజకుడవని మేము ఎరుగుదుము; మరియు మేము నీ సంఘమునకు చెందము; మరియు మేము అట్టి మూర్ఖమైన ఆచారముల యందు మేము విశ్వసించము అని, అతనితో చెప్పుచూ వారు తమ హృదయములను కఠినపరచుకొనిరి.

12 మరియు ఇప్పుడు మేము ఎరుగుదుము మేము మీ యొక్క సంఘము వారము కాము. కాబట్టి నీవు మా పైన ఎట్టి అధికారమును కలిగి-లేవని మేమెరుగుదుము; మరియు నీవు న్యాయ పీఠమును నెఫీహాకు అప్పగించి వేసితివి. కాబట్టి నీవు మా పైన ముఖ్యన్యాయాధిపతివి కావు.

13 ఇప్పుడు జనులు ఇది చెప్పి, అతని మాటలన్నిటికి ఎదురు నిలిచి మరియు అతనిని ఎగతాళి చేసి మరియు అతనిపై ఉమ్మివేసి మరియు వారి యొక్క పట్టణము నుండి అతడు బయటికి గెంటి వేయబడునట్లు చేసినప్పుడు, అతడు అక్కడ నుండి వెడలిపోయెను మరియు అహరోను అని పిలువబడిన పట్టణము వైపునకు తన ప్రయాణము చేసెను.

14 మరియు ఇది జరిగెను, అమ్మోనైహా పట్టణమందున్న జనుల దుర్మార్గమును బట్టి అధిక దుఃఖముతో కృంగియున్న వాడై, అధిక శ్రమ మరియు ఆత్మ యొక్క దుఃఖమందు నడచుచూ, అతడు ప్రయాణము చేయుచుండగా, ఆల్మా దుఃఖముతో ఆ విధముగా బరువెక్కియుండగా, ఇది జరిగెను, ఇదిగో, ప్రభువు యొక్క ఒక దేవదూత అతనికి కనిపించి ఇట్లనెను.

15 ఆల్మా నీవు ధన్యుడవు, కాబట్టి నీ తలను పైకెత్తుము మరియు సంతోషించుము. ఏలయనగా సంతోషించుటకు నీవు హేతువు కలిగియున్నావు. ఏలయనగా దేవుని నుండి నీ మొదటి సందేశమును నీవు అందుకొన్న సమయము నుండి ఆయన ఆజ్ఞలను పాటించుటలో నీవు నమ్మకముగా ఉన్నావు. ఇదిగో, దానిని నేనే నీకు అందించిన వాడను.

16 మరియు ఇదిగో, నీవు అమ్మోనైహా పట్టణమునకు తిరిగి వెళ్ళవలెనని మరియు ఆ పట్టణపు జనులకు తిరిగి బోధించవలెనని, అవును నిన్ను ఆజ్ఞాపించుటకు నేను పంపబడితిని, వారికి బోధించుమని, అవును వారు పశ్చాత్తాపము పొందని యెడల ప్రభువైన దేవుడు వారిని నాశనము చేయునని వారితో చెప్పుమని.

17 ఏలయనగా ఇదిగో, వారు నీ జనుల యొక్క స్వాతంత్ర్యమును నాశనము చేయుటకు, వారు ఈ సమయమున యోచన చేయుచున్నారు (ఏలయనగా ప్రభువు ఇట్లు చెప్పుచున్నాడు), అది ఆయన తన జనులకు ఇచ్చిన నియమములు మరియు తీర్పులు మరియు ఆజ్ఞలకు వ్యతిరేకమై యున్నది.

18 ఇప్పుడు ఇది జరిగెను, ప్రభువు యొక్క

దేవదూత నుండి ఆల్మా తన సందేశమును
అందుకొనిన తరువాత, అతడు వేగముగా
అమ్మోనైహా దేశమునకు తిరిగి వెళ్ళెను. మరియు
అతడు, ఆ పట్టణమునకు మరొక మార్గమున,
మరిముఖ్యముగా అమ్మోనైహా పట్టణమునకు
దక్షణమున ఉన్న మార్గము ద్వారా ప్రవేశించెను.
19 మరియు అతడు, పట్టణమున ప్రవేశించగా
అతడు ఆకలి గొనెను. మరియు అతడు, ఒక
మనుష్యునితో చెప్పెను: దేవుని యొక్క ఒక దీన
సేవకునికి నీవు తినుటకు ఏదైనా ఇచ్చెదవా?
20 మరియు ఆ మనుష్యుడు అతనితో చెప్పెను:
నేను ఒక నీఫైయుడను. మరియు నీవు దేవుని
యొక్క ఒక పరిశుద్ధ ప్రవక్తవని నేనెరుగుదును.
ఏలయనగా నీవు చేర్చుకొందువని దర్శనమందు
దేవదూత ఎవరిని గూర్చి చెప్పెనో ఆ
మనుష్యుడవు నీవే, కాబట్టి నీవు, నా ఇంటి లోనికి
నాతో రమ్ము. మరియు నా ఆహారములో నుండి
నేను నీకు పాలుపంచెదను. మరియు నీవు నాకు
మరియు నా ఇంటికి ఒక ఆశీర్వాదముగా
ఉండెదవని నేనెరుగుదును.
21 మరియు ఇది జరిగెను, ఆ మనుష్యుడు
అతనిని తన ఇంటి లోనికి చేర్చుకొనెను. మరియు
ఆ మనుష్యుడు అమ్యులెక్ అని పిలువబడెను.
మరియు అతడు, ఆల్మా యెదుట రొట్టెను మరియు
మాంసమును తెచ్చి పెట్టెను.
22 మరియు ఇది జరిగెను, ఆల్మా రొట్టెను
తినెను మరియు తృప్తి పొందెను. మరియు
అతడు, అమ్యులెక్‌ను మరియు అతని ఇంటిని
ఆశీర్వదించెను. మరియు అతడు, దేవునికి
కృతజ్ఞతలు చెల్లించెను.
23 మరియు అతడు, తిని మరియు తృప్తి
పొందిన తరువాత అతడు అమ్యులెక్‌తో చెప్పెను:
నేను ఆల్మాను మరియు దేశమందంతటా, దేవుని
యొక్క సంఘము పైన ప్రధాన యాజకుడను.
24 మరియు ఇదిగో, బయల్పాటు మరియు
ప్రవచనము యొక్క ఆత్మను బట్టి, ఈ జనులందరి
మధ్య దేవుని యొక్క వాక్యమును ప్రకటించుటకు
నేను పిలువబడియున్నాను. మరియు నేను ఈ
దేశమందు ఉంటిని మరియు వారు నన్ను చేర్చు-
కొనలేదు, కానీ వారు నన్ను బయటకు త్రోసివేసిరి
మరియు నేను నా వీపును నిరంతరము ఈ దేశము
వైపు తిప్పిపోవుచుంటిని.
25 కానీ ఇదిగో, నేను తిరిగి రావలెనని మరియు
ఈ జనులకు ప్రవచించవలెనని అవును మరియు
వారి యొక్క దుర్ణీతుల నిమిత్తమై, వారికి
వ్యతిరేకముగా సాక్ష్యమియ్యవలెనని, నేను
ఆజ్ఞాపించబడితిని.
26 మరియు ఇప్పుడు అమ్యులెక్ నీవు నాకు
ఆహారమును పెట్టితివి మరియు నన్ను లోనికి
చేర్చుకొంటివి; కావున, నీవు ధన్యుడవు.
ఏలయనగా నేను ఆకలి గొనియుంటిని. ఏలయనగా
నేను అనేక దినములు ఉపవాసముంటిని.
27 మరియు జనులకు అతడు బోధించుట
ప్రారంభించుటకు ముందు ఆల్మా అనేక దినములు
అమ్యులెక్‌తో నివసించెను.
28 మరియు ఇది జరిగెను, జనులు తమ
దుర్ణీతుల యందు ఎక్కువ అధికముగా
విస్తరించిరి.
29 మరియు వెళ్ళుము. మరియు ముందుకు వెళ్ళి
మీరు పశ్చాత్తాపము పొందుడి. ఏలయనగా మీరు
పశ్చాత్తాపము పొందని యెడల నేను నా
కోపముతో ఈ జనులను దర్శించెదనని అవును
మరియు నా తీవ్రమైన కోపమును నేను త్రిప్పి-
వేయనని ప్రభువు చెప్పుచున్నాడని చెప్పుచూ
ఈ జనులకు ప్రవచించుమని నా సేవకుడైన
అమ్యులెక్‌తో కూడ చెప్పుమని చెప్పుచూ ఆల్మాకు
వాక్కు వచ్చెను.
30 మరియు వారికి, దేవుని యొక్క వాక్యములను
ప్రకటించుటకు జనుల మధ్య ఆల్మా మరియు
అమ్యులెక్ కూడ ముందుకు వెళ్ళిరి మరియు వారు
పరిశుద్ధాత్మతో నింపబడిరి.
31 మరియు వారికి ఇవ్వబడిన శక్తిని వారు కలిగి-
యుండిరి, వారు చెరసాలల యందు బంధింపబడ-
కుండిరి. అంతేకాక, ఏ మనుష్యునికైనను
వారిని సంహరించుట అసాధ్యమాయెను. అయి-
నప్పటికినీ వారు బంధకములలో బంధింపబడి
మరియు చెరసాలలో పడవేయబడు వరకు వారి
శక్తిని వారు ఉపయోగించ లేదు, ఇప్పుడు వారి
యందు తన శక్తిని ప్రభువు చూపగలుగునట్లు
ఇది జరిగెను.
32 మరియు ఇది జరిగెను, వారు ముందుకు
వెళ్ళిరి మరియు ప్రభువు వారికి ఇచ్చిన ఆత్మ మరియు
శక్తిని బట్టి, జనులకు బోధించుటకు మరియు
ప్రవచించుటకు మొదలుపెట్టిరి.

అమ్మోనైహా దేశమందున్న జనులకు ప్రకటించబడిన ఆల్మా యొక్క మాటలు మరియు అమ్యులెక్ యొక్క మాటలు కూడ. మరియు ఇంకను ఆల్మా యొక్క వృత్తాంతమును బట్టి, వారు చెరసాలలో వేయబడిరి మరియు వారి యందున్న దేవుని యొక్క అద్భుత శక్తి ద్వారా విడిపించబడిరి.

*9 నుండి 14 అధ్యాయములు కలిగి యున్నది.*

## అధ్యాయము 9

*అమ్మోనైహా యొక్క జనులను పశ్చాత్తాపము పొందుమని ఆల్మా ఆజ్ఞాపించును—అంత్య దినములందు ప్రభువు లేమనీయులకు కనికరము చూపించును—నీఫైయులు వెలుగును త్యజించిన యెడల వారు లేమనీయుల ద్వారా నాశనము చేయబడుదురు—దేవుని యొక్క కుమారుడు త్వరగా వచ్చును—పశ్చాత్తాపము పొంది, బాప్తీస్మము పొంది మరియు ఆయన నామమందు విశ్వసించు వారిని ఆయన విమోచించును. సుమారు క్రీ. పూ. 82. సం.*

మరియు తిరిగి ఆల్మా యను నేను, అమ్యులెక్‌ను నేను తీసుకొని మరియు ముందుకు వెళ్ళి మరియు ఈ జనులకు లేక అమ్మోనైహా పట్టణమందున్న జనులకు తిరిగి బోధించవలెనని దేవుని చేత ఆజ్ఞాపించబడియుండి నేను వారికి బోధించుట ప్రారంభించగా ఇది జరిగెను, వారు నాతో వాదించుట మొదలుపెట్టి చెప్పిరి:
2 నీ వెవడవు? భూమి గతించిపోవలెనని అతడు మాకు బోధించినప్పటికినీ మేము ఒక మనుష్యుని సాక్ష్యమును నమ్ముదుమని నీవనుకొనుచున్నావా?
3 ఇప్పుడు వారేమి పలికియున్నారో ఆ మాటలు వారు గ్రహించలేదు. ఏలయనగా భూమి గతించిపోవలెనని వారు ఎరిగియుండలేదు.
4 మరియు వారింకను చెప్పిరి: ఈ గొప్ప పట్టణము ఒక్క దినమందే నాశనమగునని నీవు ప్రవచించినను మేము నీ మాటలను నమ్మము.
5 ఇప్పుడు దేవుడు అట్టి అద్భుత క్రియలను చేయగలడని వారు ఎరిగియుండలేదు. ఏలయనగా వారు కఠిన హృదయము గల మరియు ఒక మెడబిరుసు జనులైయుండిరి.
6 మరియు వారు చెప్పిరి: వారికి అట్టి గొప్ప మరియు అద్భుతమైన విషయముల యొక్క సత్యమును ప్రకటించుటకు ఈ జనుల మధ్య ఒక్క మనుష్యుని కంటే ఇక ఎక్కువ అధికారము పంపని దేవుడెవడు?
7 మరియు నాపై వారి యొక్క చేతులుంచుటకు వారు నిలువబడిరి. కానీ ఇదిగో, వారు ఉంచలేదు. మరియు నేను వారికి ప్రకటించుటకు నేను ధైర్యముతో నిలువబడితిని. అవును నేను వారికి ఇట్లు చెప్పుచూ ధైర్యముగా సాక్ష్యమిచ్చి చెప్పితిని.
8 ఇదిగో, ఓ ఈ దుర్మార్గులైన మరియు చెడ్డ తరము వారైన మీరు మీ పితరుల యొక్క ఆచారమును ఎట్లు మరచిపోయి యున్నారు, అవును ఎంత త్వరగా మీరు దేవుని యొక్క ఆజ్ఞలను మరచిపోయి యున్నారు.
9 మన పితరుడైన లీహై, దేవుని యొక్క హస్తము ద్వారా యెరూషలేము నుండి బయటికి తీసుకొనిరాబడెనని మీకు జ్ఞాపకము లేదా? వారందరు అరణ్యమందు ఆయన ద్వారా నడిపించబడిరని మీకు జ్ఞాపకము లేదా?
10 మరియు ఎన్నిసార్లు ఆయన మన పితరులను వారి యొక్క శతృవుల చేతులలో నుండి విడిపించెనో మరియు వారి యొక్క స్వంత సహోదరుల చేతులలో నుండి కూడ, వారిని నాశనము కాకుండా కాపాడెనో అంత త్వరగా మీరు మరిచిపోయియున్నారా?
11 అవును మరియు మన యెడల ఆయన సాటిలేని శక్తి మరియు ఆయన కనికరము మరియు ఆయన దీర్ఘశాంతమును బట్టి, కాని యెడల మనము ఈ సమయమునకు ఎంతోకాలము ముందుగానే భూముఖము నుండి తప్పనిసరిగా కొట్టివేయబడియుండే వారము. మరియు బహుశ ఒక అంతము లేని దౌర్భాగ్యము మరియు దుఃఖమునకు అప్పగించబడియుండే వారము.
12 ఇదిగో, మీరు పశ్చాత్తాపము పొందవలెనని ఆయన, మీకు ఆజ్ఞాపించుచున్నాడని ఇప్పుడు నేను మీతో చెప్పుచున్నాను. మరియు మీరు పశ్చాత్తాపము పొందని యెడల మీరేవిధముగాను దేవుని యొక్క రాజ్యమును స్వతంత్రించుకొనలేరు. కానీ ఇదిగో, సమస్తము ఇదియే కాదు—పశ్చాత్తాపము పొందుడని ఆయన మీకు ఆజ్ఞాపించియున్నాడు, లేని యెడల ఆయన

మిమ్ములను భూముఖము పైనుండి పూర్తిగా నాశనము చేయును. అవును ఆయన తన కోపమందు మిమ్ములను దర్శించును మరియు తన తీవ్రమైన కోపమందు ఆయన మరలిపోడు.

13 ఇదిగో, మీరు నా ఆజ్ఞలను పాటించినంత మటుకు దేశమందు మీరు వర్ధిల్లుదురని చెప్పుచూ ఆయన లీహైతో పలికిన మాటలు మీకు జ్ఞాపకము లేవా? మరియు తిరిగి ఇది చెప్పబడెను: మీరు నా ఆజ్ఞలను పాటించనంతమటుకు ప్రభువు యొక్క సన్నిధి నుండి మీరు కొట్టివేయబడుదురు.

14 ఇప్పుడు లేమనీయులు దేవుని యొక్క ఆజ్ఞలను గైకొనలేదు కావున వారు ప్రభువు యొక్క సన్నిధి నుండి కొట్టివేయబడియున్నారని మీరు జ్ఞాపకము చేసుకొనవలెనని నేను కోరుచున్నాను. ఈ విషయములో ప్రభువు యొక్క వాక్యము ఋజువైనదని మనము ఇప్పుడు చూచుచున్నాము. మరియు దేశమందు వారి యొక్క అతిక్రమముల ఆరంభము నుండి లేమనీయులు ఆయన యొక్క సన్నిధి నుండి కొట్టివేయబడియున్నారు.

15 అయినప్పటికినీ నేను మీతో చెప్పుచున్నాను. మీ పాపములలో మీరు నిలిచియున్న యెడల తీర్పు దినమున మీ కంటె వారికి అది అధిక సహింపతరమగును. అవును మరియు మీరు పశ్చాత్తాపము పొందని యెడల ఈ జీవితమందు మీ కంటే వారికి ఇంకను ఎక్కువ సహింపతరమగును.

16 ఏలయనగా లేమనీయులకు అందించబడిన ఎన్నో వాగ్దానములున్నవి. ఏలయనగా వారి పితరుల యొక్క ఆచారములే వారి యొక్క అజ్ఞానపు స్థితి యందు వారు నిలచునట్లు చేసినది. కాబట్టి ప్రభువు వారికి కనికరము చూపించును మరియు దేశమందు వారి యొక్క ఉనికిని పొడిగించును.

17 మరియు ఏదోఒక సమయమున ఆయన వాక్యమందు విశ్వసించుటకు మరియు వారి యొక్క పితరుల ఆచారముల యొక్క పొరపాటును వారు తెలుసుకొనుటకు వారు తేబడుదురు మరియు వారిలో అనేకులు రక్షింపబడుదురు. ఏలయనగా ఆయన నామమున ఎవరు ప్రార్థన చేయుదురో వారందరికి ప్రభువు కనికరము చూపించును.

18 కానీ ఇదిగో, నేను మీతో చెప్పుచున్నాను మీ యొక్క దుర్మార్గమందు మీరు కొనసాగిన యెడల దేశమందు మీ దినములు పొడిగించబడవు. ఏలయనగా మీ పైకి లేమనీయులు పంపబడుదురు, మరియు మీరు పశ్చాత్తాపము పొందని యెడల మీరు ఎరుగని ఒక సమయమందు వారు వచ్చెదరు మరియు మీరు పూర్తి నాశనముతో దర్శింపబడుదురు మరియు అది ప్రభువు యొక్క తీవ్రమైన కోపమును బట్టి, యుండును.

19 ఏలయనగా ఆయన జనులను నాశనము చేయునట్లు మీ దుర్ణీతుల యందు మీరు నివసించుటకు ఆయన మిమ్ములను అనుమతించడని, నేను మీతో చెప్పుచున్నాను. లేదు. అంత ఎక్కవ వెలుగును కలిగి యుండి మరియు వారి యొక్క దేవుడైన ప్రభువు చేత వారికి అంత ఎక్కువ జ్ఞానము ఇవ్వబడిన తరువాత వారు పాపములు మరియు అతిక్రమములలో పడుట, సాధ్యమైతే నీఫై యొక్క జనులని పిలువబడిన ఆ జనులందరినీ లేమనీయులు నాశనము చేయునట్లు ఆయన మనసార అనుమతించును.

20 అవును ప్రభువు చేత అంత అధికముగా అనుగ్రహము పొందిన జనులై యుండిన తరువాత అంతేకాకుండా ఇతర ప్రతి జనము, జాతి, భాష, లేక ప్రజల కంటే ఎక్కువ అనుగ్రహము పొందియుండిన తరువాత, వారి యొక్క కోరికలు మరియు వారి యొక్క విశ్వాసము మరియు ప్రార్థనలను బట్టి, ఉండిన మరియు ఉన్న మరియు రాబోవు అన్ని విషయములు వారికి తెలియజేయబడి యుండిన తరువాత;

21 దేవుని యొక్క ఆత్మ ద్వారా దర్శించబడియుండి దేవదూతలతో మాట్లాడియుండి ప్రభువు యొక్క స్వరము ద్వారా పలుకబడి యుండి ప్రవచనము యొక్క ఆత్మ మరియు ప్రకటన యొక్క ఆత్మ మరియు ఇంకను అనేక బహుమానములు, భాషలతో మాట్లాడు బహుమానము మరియు బోధించు బహుమానము మరియు పరిశుద్ధాత్మ యొక్క బహుమానము మరియు అనువాదము యొక్క బహుమానము కలిగి,

22 అవును మరియు ప్రభువు యొక్క హస్తము ద్వారా యెరూషలేము దేశము నుండి బయటికి దేవుని ద్వారా విడిపించబడిన తరువాత కరవు నుండి మరియు వ్యాధి మరియు ప్రతిరకమైన

సమస్త విధమైన వ్యాధుల నుండి కాపాడబడి మరియు వారు నాశనము చేయబడ కుండునట్లు యుద్ధమందు వారు బలవంతులుగా ఎదిగియుండి సమయము నుండి సమయమునకు దాస్యము నుండి బయటికి తేబడి మరియు ఇప్పటి వరకు ఉంచబడి మరియు కాపాడబడి యుండి మరియు సమస్త విధములైన వస్తువుల యందు వారు ఐశ్వర్యవంతులగు వరకు వారు వర్ధిల్లజేయబడిరి.

23 మరియు ఇప్పుడు ఇదిగో, నేను మీతో చెప్పుచున్నాను ప్రభువు యొక్క హస్తము నుండి ఎంతో ఎక్కువ ఆశీర్వాదములు పొందిన ఈ జనులు వారికి కలిగిన వెలుగు మరియు జ్ఞానమునకు వ్యతిరేకముగా అతిక్రమము చేసిన యెడల నేను మీతో చెప్పుచున్నాను. ఇది వాస్తవమైన యెడల వారు అతిక్రమములో పడిన యెడల వారి కంటే లేమనీయులకు అది చాల ఎక్కువ సహింప తరమగును.

24 ఏలయనగా ఇదిగో, ప్రభువు యొక్క వాగ్దానములు లేమనీయులకు అందించబడినవి. కానీ మీరు అతిక్రమము చేసిన యెడల అవి మీకు కావు. ఏలయనగా మీరు ఆయనకు వ్యతిరేకముగా తిరుగుబాటు చేసిన యెడల మీరు భూముఖము నుండి పూర్తిగా నాశనము చేయబడుదురని, ప్రభువు ప్రత్యేకముగా వాగ్దానము చేసి మరియు ఖచ్చితముగా నిర్ణయించి యుండలేదా?

25 మరియు ఇప్పుడు మీరు నాశనము కాబడరాదను ఈ హేతువు నిమిత్తము ప్రభువు తన దేవదూతను జనులలో అనేకులను వారు ముందుకు వెళ్ళవలెనని మరియు మీరు పశ్చాత్తాపము పొందుడి. ఏలయనగా పరలోక రాజ్యము సమీపముగా ఉన్నదని చెప్పుచూ ఈ జనులకు గట్టిగా కేకవేసి చెప్పుడని వారికి ప్రకటించుచూ దర్శించుటకు పంపించెను.

26 మరియు ఇప్పటి నుండి అనేక దినములు కాకుండనే దేవుని యొక్క కుమారుడు తన మహిమలో వచ్చును. మరియు ఆయన మహిమ తండ్రి యొక్క అద్వితీయునిగా పుట్టిన వాని యొక్క మహిమగా, కృప, న్యాయము మరియు సత్యముతో నిండి సహనము, కనికరము మరియు దీర్ఘశాంతముతో నిండి తన జనుల యొక్క మొరలు వినుటకు మరియు వారి యొక్క ప్రార్థనలకు ఉత్తరమిచ్చుటకు వేగిరముగా ఉండును.

27 మరియు ఇదిగో, ఆయన నామమందలి విశ్వాసము ద్వారా పశ్చాత్తాపము నిమిత్తము బాప్తీస్మము పొందు వారిని విమోచించుటకు ఆయన వచ్చును.

28 కాబట్టి ప్రభువు యొక్క మార్గమును మీరు సిద్ధపరచుడి. ఏలయనగా వారేమైయున్నారో దానిని బట్టి, మనుష్యులందరు వారి యొక్క క్రియల యొక్క ప్రతిఫలమును బట్టి, సమయము బహుసమీపముగా ఉన్నది—వారు నీతిమంతులైయుండిన యెడల యేసు క్రీస్తు యొక్క శక్తి మరియు విడుదలను బట్టి, వారి యొక్క ఆత్మల యొక్క రక్షణ వారు పొందుదురు; మరియు వారు దుష్టులైన యెడల అపవాది యొక్క శక్తి మరియు బందీలు చేయుటను బట్టి, వారు వారి యొక్క ఆత్మల యొక్క నాశనమును పొందుదురు.

29 ఇప్పుడు ఇదిగో, ఇది జనులకు కేక వేయు దేవదూత యొక్క స్వరము.

30 మరియు ఇప్పుడు నా ప్రియమైన సహోదరులారా ఏలయనగా మీరు నా సహోదరులు మరియు మీరు ప్రియులైయుండవలెను మరియు మీ హృదయములు దేవుని యొక్క వాక్యమునకు వ్యతిరేకముగా పూర్తిగా కఠిన పరచబడినవని చూచి మరియు మీరు ఒక తప్పిపోయిన మరియు ఒక దిగజారిన జనులని చూచి పశ్చాత్తాపమునకు తగిన క్రియలను మీరు జరిగించవలెను.

31 ఇప్పుడు ఇది జరిగెను, ఆల్మా యను నేను ఈ మాటలను పలికినప్పుడు ఇదిగో, జనులు నాతో కోపముగా నుండిరి. ఏలయనగా వారు కఠిన హృదయులని మరియు మెడబిరుసు జనులని నేను వారితో చెప్పితిని.

32 మరియు వారు ఒక తప్పిపోయిన మరియు ఒక దిగజారిన జనులని నేను వారితో చెప్పినందుకు కూడ వారు నాతో కోపముగా నుండిరి మరియు వారు నన్ను చెరసాలలో వేయునట్లు నాపై వారి చేతులుంచుటకు కోరిరి.

33 కానీ ఇది జరిగెను, ఆ సమయమున వారు నన్ను తీసుకొని మరియు నన్ను చెరసాలలో వేయుటకు ప్రభువు వారిని అనుమతించ లేదు.

34 మరియు ఇది జరిగెను, అమ్యులెక్ వెళ్ళెను మరియు ముందు నిలిచెను. మరియు వారికి బోధించుటకు కూడ ప్రారంభించెను. మరియు ఇప్పుడు అమ్యులెక్ యొక్క మాటలన్నియు

వ్రాయబడలేదు, అయినప్పటికినీ అతని మాటలలో ఒక భాగము ఈ వృత్తాంతమందు వ్రాయబడెను.

## అధ్యాయము 10

*లీహై మనష్షే వంశస్థుడు—అతడు ఆల్మాను పరామర్శించవలెనను దేవదూత యొక్క ఆజ్ఞను అమ్యులెక్‌కు వివరించును—నీతిమంతుల యొక్క ప్రార్థనలు జనులు శిక్షించబడక విడువబడునట్లు చేయును—అవినీతిపరులైన న్యాయవాదులు మరియు న్యాయాధిపతులు జనుల నాశనము యొక్క పునాదిని వేయుదురు. సుమారు క్రీ. పూ. 82. సం.*

ఇప్పుడు అమ్మోనైహా దేశమందు ఉన్న ఆ జను-
లకు చెప్పుచూ అమ్యులెక్ బోధించిన మాటలు ఇవి.
2 నేను అమ్యులెక్‌ను. నేను అమినది
వంశస్థుడైన ఇష్మాయెల్ కుమారుడైన గిద్దొనా
యొక్క కుమారుడను. మరియు దేవుని యొక్క
చేతి వ్రేలు ద్వారా వ్రాయబడిన దేవాలయము
యొక్క గోడ పైనున్న వ్రాతకు అర్థము చెప్పినది
ఆ అమినదియే.
3 మరియు అమినది తన సహోదరుల యొక్క
చేతుల ద్వారా ఐగుప్తులోనికి అమ్మివేయబడిన
యోసేపు యొక్క కుమారుడైన మనష్షె యొక్క ఒక
వంశస్థుడను యెరూషలేము దేశము నుండి
బయటికి వచ్చిన లీహై యొక్క కుమారుడైన నీఫై
యొక్క వంశస్థుడు.
4 మరియు ఇదిగో, నన్ను ఎరుగిన వారందరి
మధ్యన నేను కూడ తక్కువ ప్రఖ్యాతి గలవాడను
కాను, అవును మరియు ఇదిగో, నేను అనేక
బంధువులను మరియు స్నేహితులను కలిగి
యున్నాను మరియు నా పరిశ్రమ యొక్క చేతి
ద్వారా, నేను ఎంతో ధనమును కూడ సంపాదించి
యున్నాను.
5 అయినప్పటికినీ, దీని యంతటి తరువాత
కూడ ప్రభువు యొక్క మార్గములు మరియు
ఆయన మర్మములు; అవును ఈ జనుల యొక్క
జీవితములను కాపాడుటలో కూడ మరియు
అద్భుత శక్తిని గూర్చి నేను అధికముగా ఎరుగ-
కుంటిని, నేను ఈ విషయములను గూర్చి ఎక్కువ
ఎరుగక యుంటినని నేనంటిని, కానీ ఇదిగో,
నేను పొరపాటు చేయుచున్నాను ఏలయనగా నేను
ఆయన మర్మములు మరియు ఆయన అద్భుతశక్తి
యొక్క అనేక మైన వాటిని నేను చూచియుంటిని.
6 అయినప్పటికినీ నేను నా హృదయమును
కఠిన పరచుకొంటిని. ఏలయనగా నేను అనేక
పర్యాయములు పిలువబడితిని మరియు నేను
వినకుంటిని, కాబట్టి నేను ఈ విషయములను
గూర్చి ఎరిగి యుంటిని, అయినను నేను
ఎరుగుటకు ఇష్టపడ లేదు, కాబట్టి న్యాయాధిపతుల
పరిపాలన యొక్క పదవ సంవత్సరమందు ఈ
ఏడవ నెల యొక్క నాలుగవ దినము వరకు కూడ
నా హృదయము యొక్క దుష్టత్వమందు దేవునికి
వ్యతిరేకముగా నేను తిరుగుబాటు చేయుచూ
వెళ్ళితిని.
7 నేను ఒక చాల దగ్గర బంధువును చూచుటకు
ప్రయాణము చేయుచుండగా, ఇదిగో, ప్రభువు
యొక్క ఒక దేవదూత నాకు కనబడెను మరియు
చెప్పెను: అమ్యులెక్ నీ స్వంత ఇంటికి తిరిగి
వెళ్ళుము ఏలయనగా నీవు ప్రభువు యొక్క ఒక
ప్రవక్తకు ఆహారము పెట్టుదువు, మరిముఖ్యముగా
అతడు ఒక పరిశుద్ధ మనుష్యుడు దేవుని చేత ఒక
ఎన్నుకొనబడిన మనుష్యుడు. ఏలయనగా అతడు
ఈ జనుల యొక్క పాపములను బట్టి, అనేక
దినములు ఉపవాసమున్నాడు మరియు అతడు,
ఆకలిగొనియున్నాడు మరియు నీవు అతనిని నీ
ఇంటిలోనికి చేర్చుకొందువని మరియు అతనికి
భోజనము పెట్టుదువు మరియు అతడు, నిన్ను
మరియు నీ ఇంటిని ఆశీర్వదించును మరియు
ప్రభువు యొక్క ఆశీర్వాదము నీ పైన మరియు నీ
ఇంటిపైన నిలచును.
8 మరియు ఇది జరిగెను, నేను దేవదూత
యొక్క స్వరమునకు లోబడి మరియు నా ఇంటి
వైపు తిరిగి వెళ్ళితిని మరియు నేను అక్కడకు
వెళ్ళుచుండగా దేవదూత నీ ఇంటి లోనికి చేర్చు
కొందువు అని నాకు చెప్పిన ఆ మనుష్యుని నేను
కనుగొంటిని మరియు ఇదిగో, దేవుని యొక్క
విషయములను గూర్చి మీతో మాట్లాడుచున్నది
ఈ మనుష్యుడే.
9 మరియు అతడు, ఒక పరిశుద్ధ మనుష్యుడని
దేవదూత నాతో చెప్పెను. అందువల్ల అతడు

ఒక పరిశుద్ధ మనుష్యుడని నేనెరుగుదును. ఏలయనగా అది దేవుని యొక్క ఒక దేవదూత ద్వారా చెప్పబడెను.

10 మరియు తిరిగి అతడు సాక్ష్యమిచ్చియుండిన ఆ విషయములు సత్యమని నేనెరుగుదును. ఏలయనగా ఇదిగో, నేను మీతోచెప్పుచున్నాను. ఎట్లు ప్రభువు జీవించి యున్నాడో అట్లే ఈ విషయములను నాకు విశదపరచుటకు ఆయన తన దేవదూతను కూడ పంపెను. మరియు దీనిని ఆయన ఈ ఆల్మా నా ఇంటి యొద్ద ఉండినప్పుడు చేసియుండెను.

11 ఏలయనగా ఇదిగో, అతడు నా ఇంటిని ఆశీర్వదించెను. అతడు నన్ను మరియు నా స్త్రీలను మరియు నా పిల్లలను మరియు నా తండ్రి మరియు నా బంధువులను ఆశీర్వదించెను. మరిముఖ్యముగా నా బంధువులందరినీ కూడ అతడు ఆశీర్వదించెను. మరియు ప్రభువు యొక్క ఆశీర్వాదము అతడు పలికిన మాటలను బట్టి, మా మీద నిలచెను.

12 మరియు ఇప్పుడు అమ్యులెక్ ఈ మాటలు పలికినప్పుడు వారు నేరము మోపబడిన ఆ విషయములను గూర్చి మరియు రాబోవు విషయములను గూర్చి కూడ వారి యందున్న ప్రవచనము యొక్క ఆత్మను బట్టి, సాక్ష్యమిచ్చిన వారు అక్కడ ఒకని కంటే అధిక సాక్షులుండుట చూచినపుడు జనులు ఆశ్చర్యపడుట ప్రారంభించిరి.

13 అయినప్పటికినీ వారు తమ కపటపు తంత్రములతో వారిని వారి యొక్క మాటలలో పట్టుకొనవలెనని వారు వారికి వ్యతిరేకముగా సాక్ష్యమును కనుగొనవలెనని వారు న్యాయమును బట్టి, తీర్పు తీర్చబడునట్లు వారు వారిని న్యాయాధిపతులకు అప్పగించవలెనని మరియు వారికి వ్యతిరేకముగా వారు కనబడునట్లు చేయు, లేక సాక్ష్యమిచ్చిన నేరమును బట్టి, వారు సంహరింపబడవలెనని లేక చెరలో వేయబడవలెనని వారిని ప్రశ్నించుటకు తలంచిన వారు, వారిలో కొందరు అక్కడ ఉండిరి.

14 ఇప్పుడు వారిని నాశనము చేయుటకు కోరిన ఆ మనుష్యులు వారు న్యాయవాదులై యుండిరి, వారి యొక్క విచారణల సమయములప్పుడు లేక న్యాయాధిపతుల యెదుట జనుల నేరముల యొక్క విచారణలప్పుడు న్యాయము జరిగించుటకు జనుల చేత పారితోషకమునకు పెట్టు కొనబడిన లేక నియమించబడిన వారు.

15 ఇప్పుడు ఈ న్యాయవాదులు జనుల యొక్క సమస్త కళలు మరియు కుయుక్తుల యందు జ్ఞానులై యుండిరి మరియు ఇది వారి యొక్క వృత్తి యందు వారు నేర్పు కలిగియుండుటకు వారిని సమర్థులను చేయుటకైయుండెను.

16 మరియు ఇది జరిగెను, దాని ద్వారా వారు, అతడు తన మాటలను అడ్డుకొనునట్లు లేక అతడు మాట్లాడబోవు మాటలను వ్యతిరేకించునట్లు అమ్యులెక్‌ను ప్రశ్నించుటకు వారు ప్రారంభించిరి.

17 ఇప్పుడు అమ్యులెక్ వారి యొక్క ఉద్దేశములను తెలుసుకొనగలడని వారు ఎరుగక యుండిరి. కానీ ఇది జరిగెను, వారు అతనిని ప్రశ్నించుటకు ప్రారంభించగా, అతడు వారి యొక్క ఆలోచనలను గ్రహించెను. మరియు అతడు, వారితో చెప్పెను: ఓ ఈ దుర్మార్గులు మరియు చెడ్డ తరము వారైన మీరు, న్యాయవాదులైన మీరు మరియు వేషధారులు. ఏలయనగా మీరు అపవాది యొక్క పునాదులు వేయుచున్నారు. ఏలయనగా మీరు దేవుని యొక్క పరిశుద్ధులను పట్టుకొనుటకు బోనులు మరియు ఉచ్చులు వేయుచున్నారు.

18 మీరు నీతిమంతుల మార్గములను చెరుపుటకు మరియు ఈ జనుల యొక్క పూర్తి నాశనమునకు కూడ మీ యొక్క తలల పైన దేవుని యొక్క ఉగ్రతను తెచ్చుటకు ప్రణాళికలు వేయుచున్నారు.

19 అవును మీ చివరి రాజైన ఆ మోషైయ, అతడు దాని నిచ్చుటకు ఎవడును లేని వాడై యుండి, రాజ్యమును అప్పగించుటకు సిద్ధపడి ఈ జనులు తమ స్వంత స్వరముల చేత పరిపాలించబడునట్లు చేసినప్పుడు బాగుగా చెప్పెను—అవును అతడు బాగుగా చెప్పెను. ఈ జనుల యొక్క స్వరము దుర్నీతిని కోరుకొను సమయము వచ్చిన యెడల అనగా ఈ జనులు అతిక్రమములో పడు సమయము వచ్చిన యెడల వారు నాశనమునకు పరిపక్వమగుదురు.

20 మరియు ఇప్పుడు నేను మీతో చెప్పుచున్నాను. ప్రభువు మీ యొక్క దుర్నీతులను బట్టి, బాగుగా తీర్పు తీర్చియున్నాడు, మీరు పశ్చాత్తాపము పొందుడి, పశ్చాత్తాపము పొందుడి. ఏలయనగా పరలోక రాజ్యము సమీపించియున్నదని తన

దేవదూతల యొక్క స్వరము ద్వారా ఆయన ఈ
జనులకు బాగుగా ఎలుగెత్తి చెప్పెను.
21 అవును నేను నా జనుల మధ్య నా చేతులలో
ధర్మము మరియు న్యాయముతో దిగి వచ్చెదనని
తన దేవదూతల యొక్క స్వరము ద్వారా ఆయన
బాగుగా ఎలుగెత్తి చెప్పెను.
22 అవును మరియు నేను మీతో చెప్పుచున్నాను
దేశమందు ఇప్పుడు ఉన్న ఆ నీతిమంతుల యొక్క
ప్రార్థన వలన తప్ప మీరు ఇప్పుడు కూడ పూర్తి
నాశనముతో దర్శింపబడి యుండెడి వారు, అయి-
నప్పటికినీ అది నోవాహ్ యొక్క దినముల
యందు జనులున్నట్లు అది జలప్రళయము వలన
కాకుండును కానీ అది కరవు వలన మరియు
తెగుళ్ళ వలన మరియు ఖడ్గము వలన జరుగును.
23 కానీ మీరు విడిచిపెట్టబడినది ఆ నీతి-
మంతుల యొక్క ప్రార్థనల వలననే ఉన్నది, కాబట్టి
ఇప్పుడు మీరు మీ మధ్యనుండి నీతిమంతులను
బయటికి త్రోసివేసిన యెడల అప్పుడు ప్రభువు తన
చేతిని ఆపడు, కాని తన తీవ్రమైన కోపమందు
మీకు వ్యతిరేకముగా, ఆయన వచ్చును. అప్పుడు
మీరు కరవు చేత మరియు తెగుళ్ళ చేత మరియు
ఖడ్గము చేత మొత్తబడుదురు మరియు మీరు
పశ్చాత్తాపము పొందని యెడల ఆ సమయము
త్వరలో సమీపించుచున్నది.
24 మరియు ఇప్పుడు ఇది జరిగెను, జనులు
అమ్యులెక్‌తో ఎక్కువ కోపముగా నుండిరి
మరియు వారు ఎలుగెత్తి చెప్పిరి: ఈ మనుష్యుడు
న్యాయమైన మన నియమములు మరియు మనము
ఎన్నుకొనిన వారైన మన తెలివైన న్యాయ-
వాదులకు వ్యతిరేకముగా దూషించుచున్నాడు.
25 కానీ అమ్యులెక్ తన చేతిని ముందుకు
చాపెను మరియు వారికి బలముగా ఎలుగెత్తి ఇట్లు
చెప్పెను: ఓ ఈ దుష్టులైన మరియు చెడ్డ తరము
వారైన మీరు మీ యొక్క హృదయముల పైన
సాతాను అంతగొప్ప పట్టును ఎందుకు కలిగి-
యున్నాడు? వాటి సత్యమును బట్టి, పలుకబడిన
మాటలను మీరు గ్రహించకుండునట్లు మీ కన్ను-
లకు గృడ్డితనము కలుగజేయుటకు అతడు
మీపై అధికారము కలిగియుండునట్లు మీరెందుకు
అతనికి మిమ్మును లోబరచుకొనుచున్నారు?
26 ఏలయనగా ఇదిగో, నేను మీ యొక్క
న్యాయమునకు వ్యతిరేకముగా సాక్ష్యమిచ్చి-
యున్నానా? మీరు గ్రహించకున్నారు, నేను మీ
యొక్క న్యాయమునకు వ్యతిరేకముగా మాట్లాడి-
యున్నానని మీరు చెప్పుచున్నారు, కానీ నేను
మాట్లాడియుండలేదు, కానీ మీ యొక్క శిక్షావిధికి
నేను మీ యొక్క న్యాయము పక్షమున మాట్లాడి-
యున్నాను.
27 మరియు ఇప్పుడు ఇదిగో, నేను మీతో
చెప్పుచున్నాను. ఈ జనుల నాశనము యొక్క పునాది
మీ న్యాయవాదులు మరియు మీ న్యాయాధిపతుల
యొక్క దుర్నీతి ద్వారా వేయబడుచున్నది.
28 మరియు ఇప్పుడు ఇది జరిగెను, అమ్యులెక్
ఈ మాటలను పలికినప్పుడు, జనులు అతనికి
వ్యతిరేకముగా ఎలుగెత్తి ఇట్లు చెప్పిరి: ఇప్పుడు
ఈ మనుష్యుడు అపవాది యొక్క సంతానమని
మేమెరుగుదుము. ఏలయనగా అతడు మనతో
అబద్ధమాడి యున్నాడు; ఏలయనగా అతడు
మన న్యాయమునకు వ్యతిరేకముగా మాట్లాడి-
యున్నాడు మరియు ఇప్పుడు అతడు దానికి
వ్యతిరేకముగా మాట్లాడియుండ లేదని అతడు
చెప్పుచున్నాడు.
29 మరియు తిరిగి అతడు మన న్యాయవాదులు
మరియు మన న్యాయాధిపతులకు వ్యతిరేకముగా
దూషించియున్నాడు.
30 మరియు ఇది జరిగెను, వారు అతనికి
వ్యతిరేకముగా ఈ విషయములను జ్ఞాపకముంచు
కొనవలెనని న్యాయవాదులు దానిని వారి యొక్క
హృదయములలో ఉంచిరి.
31 మరియు వారి మధ్య జీజ్రొమ్ అను పేరుగల
ఒకడు ఉండెను. ఇప్పుడతడు వారి మధ్య మిక్కిలి
నేర్పరులలో ఒకడైయుండి జనుల మధ్య చేయుటకు
అధిక వ్యాపారము కలిగి యుండి అమ్యులెక్
మరియు ఆల్మాలను నేరారోపణ చేయుటకు అతడు
అందరి కన్న ముందుండెను.
32 ఇప్పుడు ఈ న్యాయవాదుల యొక్క ఉద్దేశము
లాభము సంపాదించుట అయ్యున్నది. మరియు
వారు వారి యొక్క పనిని బట్టి, లాభము పొందిరి.

## అధ్యాయము 11

*నీఫైయుల ద్రవ్య చలామణి విధానము వివరించ-
బడును—అమ్యులెక్ జీజ్రొమ్‌తో వాదించును—*

*క్రీస్తు తమ పాపములయందున్న జనులను రక్షించడు—పరలోక రాజ్యమును స్వతంత్రించుకొను వారు మాత్రమే రక్షింపబడుదురు—మనుష్యులందరు శాశ్వతముగా లేచెదరు—పునరుత్థానము తర్వాత ఇక మరణము లేదు. సుమారు క్రీ. పూ. 82. సం.*

ఇప్పుడు న్యాయము యొక్క ఒక న్యాయాధిపతిగా ఉన్న ప్రతి మనుష్యుడు లేక న్యాయాధిపతులుగా నియమించబడిన వారు, వారి ముందు తీర్పు తీర్చబడుటకు, తేబడిన వారికి తీర్పు తీర్చుటకు వారు పనిచేసిన సమయమును బట్టి, జీతము తీసుకొనవలెనని మోషైయ న్యాయమందు ఉండెను.

2 ఇప్పుడు ఒక మనుష్యుడు మరియొకనికి రుణపడియుండిన యెడల మరియు అతడు, రుణపడియున్న దానిని అతడు చెల్లించకున్న యెడల అతనికి వ్యతిరేకముగా న్యాయాధిపతికి ఫిర్యాదు చేయబడెను; మరియు న్యాయాధికారి అధికారమును ఉపయోగించెను మరియు ఆ మనుష్యుడు తన యెదుటికి తేబడునట్లు అధికారులను పంపెను. మరియు అతడు, ఆ మనుష్యునికి న్యాయము మరియు అతనికి వ్యతిరేకముగా తేబడిన సాక్ష్యములను బట్టి, తీర్పుతీర్చెను. మరియు ఆవిధముగా ఆ మనుష్యుడు తాను రుణపడియున్న దానిని చెల్లించుటకు, లేక అతడు కలిగియున్న దాని నుండి తీసివేయబడుటకు లేక ఒక దొంగ మరియు దోచుకొను వాని వలే, జనుల మధ్య నుండి త్రోసివేయబడుటకు బలవంతము చేయబడెను.

3 మరియు న్యాయాధిపతి తన సమయమును బట్టి, తన జీతము కొరకు—ఒక దినము కొరకు ఒక బంగారపు సెనైన్ లేక ఒక వెండి సెనమ్‌ను అది ఒక బంగారపు సెనైన్‌తో సమానము పొందెను. మరియు ఇది ఇవ్వబడిన న్యాయమును బట్టియైయుండెను.

4 ఇప్పుడు ఇవి వాటి యొక్క విలువను బట్టి, వారి బంగారము యొక్క మరియు వారి వెండి యొక్క వేర్వేరు ముక్కల యొక్క పేర్లు అయ్యుండెను. మరియు ఆ పేర్లు నీఫైయుల ద్వారా ఇవ్వబడెను. ఏలయనగా వారు యెరూషలేము వద్దనున్న యూదుల పద్ధతిని బట్టి, లెక్కించలేదు, లేక యూదుల పద్ధతిని బట్టి, వారు కొలవలేదు, కానీ వారు రాజైన మోషైయ ద్వారా స్థాపింపబడిన న్యాయాధిపతుల పరిపాలన వరకు ప్రతి తరములోనున్న జనుల యొక్క మనస్సులు మరియు పరిస్థితులను బట్టి, వారి లెక్క మరియు వారి యొక్క కొలతను వారు మార్చిరి.

5 ఇప్పుడు ఆ లెక్క ఇట్లుండెను—బంగారము యొక్క ఒక సెనైన్, బంగారము యొక్క ఒక సియోన్, బంగారము యొక్క ఒక షుమ్ మరియు బంగారము యొక్క ఒక లిమ్నా.

6 వెండి యొక్క ఒక సెనమ్, వెండి యొక్క ఒక అమ్నోర్, వెండి యొక్క ఒక ఎజ్రొమ్ మరియు వెండి యొక్క ఒక ఓంటై.

7 వెండి యొక్క ఒక సెనమ్, బంగారము యొక్క ఒక సెనైన్‌నకు మరియు బార్లీ యొక్క ఒక కొలతకు మరియు ప్రతి విధమైన ధాన్యము యొక్క ఒక కొలతకు సమానము.

8 ఇప్పుడు బంగారము యొక్క ఒక సియోన్ ఒక సెనైన్ యొక్క విలువకు రెట్టింపైయుండెను.

9 మరియు బంగారము యొక్క ఒక షుమ్ ఒక సియోన్ యొక్క విలువకు రెట్టింపై యుండెను.

10 మరియు బంగారము యొక్క ఒక లిమ్నా వాటన్నిటి విలువ అయ్యుండెను.

11 మరియు వెండి యొక్క ఒక అమ్నోర్ రెండు సెనమ్‌లంత గొప్పది.

12 మరియు వెండి యొక్క ఒక ఎజ్రొమ్ నాలుగు సెనమ్‌లంత గొప్పది.

13 మరియు ఒక ఓంటై వాటన్నిటి యంత గొప్పది.

14 ఇప్పుడు వారి యొక్క లెక్క యొక్క తక్కువ అంకెల యొక్క విలువ ఇది.

15 ఒక షిబ్లోన్ ఒక సెనము యొక్క సగము కాబట్టి ఒక షిబ్లోన్ బార్లీ యొక్క ఒక కొలతలో సగమునకు సమానము.

16 మరియు ఒక షిబ్లమ్ ఒక షిబ్లోన్ యొక్క సగము.

17 మరియు ఒక లియా ఒక షిబ్లమ్ యొక్క సగము.

18 ఇప్పుడు వారి యొక్క లెక్క ప్రకారము ఇది వారి యొక్క అంకె.

19 ఇప్పుడు బంగారము యొక్క ఒక ఆంటియోన్ మూడు షిబ్లోన్‌లకు సమానము.

20 ఇప్పుడు అది లాభము సంపాదించు ఏకైక ఉద్దేశము నిమిత్తమైయుండెను. ఏలయనగా వారి పనిని బట్టి, తమ జీతములను వారు తీసుకొనిరి, కాబట్టి వారు మరి ఎక్కువ పని కలిగియుండునట్లు వారి యెదుట తేబడిన వ్యాజ్యములను బట్టి, వారు ధనము సంపాదించునట్లు వారు జనులను అల్లర్లకు మరియు అన్నివిధములైన కలతలకు మరియు దుర్మార్గమునకు పురిగొల్పిరి. కాబట్టి వారు జనులను ఆల్మా మరియు అమ్యులెక్‌కు వ్యతిరేకముగా పురిగొల్పిరి.

21 మరియు ఈ జీజ్రొమ్, అమ్యులెక్‌ను ప్రశ్నించుట ప్రారంభించి ఇట్లు చెప్పెను: నేను మీతో అడుగబోవు కొన్ని ప్రశ్నలకు, నీవు నాకు సమాధానమిచ్చెదవా? ఇప్పుడు మంచిదైన దానిని అతడు నాశనము చేయునట్లు జీజ్రొమ్ అపవాది యొక్క కుయుక్తులన్నిటి యందు నిపుణుడైన ఒక మనుష్యుడైయుండెను. కాబట్టి అతడు అమ్యులెక్‌తో చెప్పెను: నేను నీకు, వేయు ప్రశ్నలకు నీవు సమాధానమిచ్చెదవా?

22 మరియు అమ్యులెక్ అతనితో చెప్పెను: అవును నాలోఉన్న ప్రభువు యొక్క ఆత్మను బట్టి, అయిన యెడల. ఏలయనగా ప్రభువు యొక్క ఆత్మకు వ్యతిరేకమైన దేనినైనను నేను చెప్పను. మరియు జీజ్రొమ్ అతనితో చెప్పెను: ఇదిగో, ఇక్కడ వెండి యొక్క ఆరు ఓంటైలు ఉన్నవి. మరియు నీవు ఒక సర్వోన్నతుడైన, దేవుని యొక్క ఉనికిని తిరస్కరించిన యెడల వీటన్నటినీ నేను నీకు ఇచ్చెదను.

23 ఇప్పుడు అమ్యులెక్ చెప్పెను: ఓ నరకము యొక్క సంతానమైన నీవు, నీవు నన్నెందుకు శోధించెదవు? అట్టి శోధనలలో వేటికి నీతి లొంగదని నీవెరుగవా?

24 దేవుడు లేడని నీవు నమ్ముచున్నావా? నేను నీతో చెప్పుచున్నాను. లేదు, దేవుడున్నాడని నీవు ఎరుగుదువు, కాని, నీవు ఆయన కంటే ధనమును ఎక్కువగా ప్రేమించుచున్నావు.

25 మరియు ఇప్పుడు నీవు, దేవుని యెదుట నాతో అబద్ధమాడియున్నావు, వాటిని నా కివ్వకుండ ఉంచుకొనవలెనని నీ హృదయములో అనుకొన్నప్పుడు—ఇదిగో, గొప్ప విలువ కలగిన ఈ ఆరు ఓంటైలను చూడుము నేను నీకు ఇచ్చెదనని నీవు నాతో చెప్పియున్నావు. కేవలము నన్ను నాశనము చేయుటకు నీకు హేతువు కలిగి ఉండునట్లు, నేను సత్యమైన మరియు సజీవుడైన దేవుని తిరస్కరించవలెనని నీ కోరిక అయిఉన్నది. మరియు ఇప్పుడు ఇదిగో, ఈ గొప్ప చెడు నిమిత్తము నీవు, నీ ప్రతిఫలము పొందెదవు.

26 మరియు జీజ్రొమ్ అతనితో చెప్పెను: ఒక సత్యమైన మరియు సజీవుడైన దేవుడున్నాడని నీవు చెప్పుచున్నావా?

27 మరియు అమ్యులెక్ చెప్పెను: అవును సత్యమైన మరియు సజీవుడైన ఒక దేవుడున్నాడు.

28 ఇప్పుడు జీజ్రొమ్ చెప్పెను: ఒక్క దేవుని కంటే ఎక్కువ ఉన్నారా?

29 మరియు అతడు, సమాధాన మిచ్చెను; లేదు.

30 ఇప్పుడు జీజ్రొమ్ తిరిగి అతనితో చెప్పెను: ఈ విషయములను నీవెట్లు ఎరుగుదువు?

31 మరియు అతడు, చెప్పెను: ఒక దేవదూత వాటిని నాకు తెలియజేసెను.

32 మరియు జీజ్రొమ్ తిరిగి చెప్పెను: రాబోయేదెవరు? దేవుని యొక్క కుమారుడా?

33 మరియు అతడు, అతనితో చెప్పెను: అవును.

34 మరియు జీజ్రొమ్ తిరిగి చెప్పెను: ఆయన తన జనులను వారి యొక్క పాపములలోనే రక్షించునా? మరియు అమ్యులెక్ సమాధానమిచ్చెను మరియు అతనితో చెప్పెను: ఆయన రక్షించడని నేను నీతో చెప్పుచున్నాను. ఏలయనగా ఆయన వాక్యమును తిరస్కరించుట ఆయనకు అసాధ్యము.

35 ఇప్పుడు జీజ్రొమ్ జనులతో చెప్పెను: ఈ విషయములను మీరు జ్ఞాపకముంచు కొనునట్లు చూచుకొనుడి. ఏలయనగా దేవుడు ఒక్కడే ఉన్నాడని అతడు చెప్పెను. అయినప్పటికినీ దేవుని యొక్క కుమారుడు వచ్చునని, కానీ ఇతనికి దేవునిని ఆజ్ఞాపించుటకు అధికారము కలిగియున్నట్టు అతడు తన జనులను రక్షించడని అతడు చెప్పుచున్నాడు.

36 ఇప్పుడు అమ్యులెక్ తిరిగి అతనితో చెప్పెను: ఇదిగో, నీవు అబద్ధమాడియున్నావు. ఏలయనగా ఆయన తన జనులను వారి యొక్క పాపములలో రక్షించడని నేను చెప్పితిని కాబట్టి దేవుని ఆజ్ఞాపించుటకు నేను అధికారము కలిగియున్నట్లు నేను మాట్లాడితినని నీవు చెప్పుచున్నావు.

37 మరియు నేను తిరిగి నీతో చెప్పుచున్నాను

ఆయన వారి యొక్క పాపముల యందు వారిని
రక్షించలేడు. ఏలయనగా ఆయన వాక్యమును
నేను తిరస్కరించలేను. మరియు అపరిశుద్ధమైన
వస్తువేదియు పరలోక రాజ్యమును స్వతంత్రించు-
కొనలేదని ఆయన చెప్పియున్నాడు, కాబట్టి మీరు
పరలోక రాజ్యమును స్వంతంత్రించు కొనని
యెడల మీరెట్లు రక్షింపబడగలరు? కాబట్టి మీరు
మీ యొక్క పాపములలో రక్షింపబడలేరు.
38 ఇప్పుడు జీజ్రొమ్ తిరిగి అతనితో చెప్పెను:
దేవుని యొక్క కుమారుడు నిత్యుడైన తండ్రియేనా?
39 మరియు అమ్యులెక్ అతనితో చెప్పెను:
అవును ఆయన పరలోకము యొక్క మరియు
భూమి యొక్క మరియు వాటి యందున్న సమస్త
వస్తువుల యొక్క నిత్య తండ్రియే, ఆయన ఆది
మరియు అంతము, మొదటి వాడను మరియు
కడపటివాడను.
40 మరియు తన జనులను విమోచించుటకు
ఆయన లోకములోనికి వచ్చును. మరియు
ఆయన నామము పైన విశ్వసించు వారి యొక్క
అతిక్రమములను తన పైన తీసుకొనును. మరియు
నిత్య జీవము కలిగియుండు వారు వీరే మరియు
రక్షణ మరి ఎవనికినీ రాదు.
41 కాబట్టి దుష్టులు మరణము యొక్క
బంధకముల నుండి విడిపించబడుట తప్ప ఎట్టి
విమోచన చేయబడనట్లే నిలిచియుందురు.
ఏలయనగా ఇదిగో, అందరు మృతులలో నుండి
లేచి మరియు దేవుని యెదుట నిలిచి మరియు తమ
క్రియలను బట్టి, తీర్పు తీర్చబడు దినము వచ్చును.
42 ఇప్పుడు శారీరిక మరణము అని పిలువబడిన
ఒక మరణము ఉన్నది మరియు క్రీస్తు యొక్క
మరణము ఈ శారీరిక మరణము యొక్క
బంధకముల నుండి విడిపించును. ఈ శారీరిక
మరణము నుండి అందరు లేపబడుదురు.
43 ఆత్మ మరియు శరీరము దాని పరిపూర్ణ రూప-
మందు తిరిగి ఐక్యమగును, అవయవము
మరియు కీళ్ళు రెండు, మనము ఈ సమయమున
ఉన్నట్లు కూడ దాని సరియైన ఆకారమునకు
పునఃస్థాపించబడును. మరియు మనము ఇప్పుడు
ఎరిగినట్లే మరియు మన సమస్త దోషము యొక్క
కాంతివంతమైన జ్ఞాపకము కలిగి దేవుని
యెదుట నిలువబడుటకు మనము తేబడుదుము.
44 ఇప్పుడు ఈ పునఃస్థాపన వృద్ధులు మరియు
యౌవనస్థులు ఇరువురు, దాసులు మరియు
స్వతంత్రులు ఇరువురు, పురుషులు మరియు స్త్రీలు
ఇరువురు, దుష్టులు మరియు నీతిమంతులు
ఇరువురు, అందరికి వచ్చును. మరియు వారి తలల
యొక్క ఒక్క వెంట్రుక కూడ నశించదు. కానీ
ప్రతిది ఇప్పుడున్నట్లు గానే లేక శరీరమందు దాని
పరిపూర్ణ ఆకారమునకు పునఃస్థాపించబడును.
మరియు అవి మంచివే కాని లేక అవి చెడ్డవే గాని
వారి క్రియలను బట్టి, తీర్పుతీర్చబడుటకు ఏక
శాశ్వత దేవుడును, కుమారుడైన క్రీస్తు మరియు
తండ్రియైన దేవుడు మరియు పరిశుద్ధాత్మ యొక్క
న్యాయస్థానము యెదుటికి జవాబు చెప్పుటకు
తేబడుదురు.
45 ఇప్పుడు ఇదిగో, నేను అశాశ్వతమైన
శరీరము యొక్క మరణమును గూర్చి మరియు
అశాశ్వతమైన శరీరము యొక్క పునరుత్థానమును
గూర్చి కూడ నేను మీతో చెప్పియున్నాను.
నేను మీతో చెప్పుచున్నాను ఇక వారేమాత్రము
మరణించకుండునట్లు ఈ అశాశ్వతమైన శరీరము
అనగా మరణము నుండి, శాశ్వతమైన శరీరము-
నకు మొదటి మరణము నుండి కూడ జీవమునకు
లేపబడును. వారి యొక్క ఆత్మలు వారి యొక్క
శరీరములతో మరెన్నడూ విభజించబడనట్లు
సంధించబడును ఆ విధముగా వారిక ఏ మాత్రమూ
క్షయతను చూడకుండునట్లు పరిపూర్ణముగా
ఆత్మీయమైనది మరియు శాశ్వతమైనది అగును.
46 ఇప్పుడు అమ్యులెక్ ఈ మాటలను ముగించి-
నప్పుడు జనులు తిరిగి ఆశ్చర్యపడుటకు మొదలు
పెట్టిరి మరియు జీజ్రొమ్ కూడ వణకుట మొదలు-
పెట్టెను. మరియు అమ్యులెక్ యొక్క మాటలు ఆ
విధముగా ముగిసెను లేక నేను వ్రాసియున్న-
దంతయు ఇదియే.

## అధ్యాయము 12

*ఆల్మా జీజ్రొముతో వాదించును—దేవుని యొక్క మర్మములు విశ్వాసులకు మాత్రమే అందించ-బడును—మనుష్యులు వారి యొక్క ఆలోచనలు, నమ్మకములు, మాటలు మరియు క్రియల ద్వారా తీర్పు తీర్చబడుదురు—దుష్టులు ఒక ఆత్మీయ మరణమును అనుభవించుదురు—ఈ అశాశ్వత-*

*మైన జీవితము ఒక పరిశీలన స్థితియైయున్నది—విమోచన ప్రణాళిక పునరుత్థానమును మరియు విశ్వాసము ద్వారా పాపముల యొక్క క్షమాపణను తెచ్చును—పశ్చాత్తాపము పొందిన వారు అద్వితీయునిగా పుట్టిన కుమారుని ద్వారా కనికరమునకు అర్హత పొందుదురు. సుమారు క్రీ. పూ. 82. సం.*

ఇప్పుడు ఆల్మా, అమ్యులెక్ యొక్క మాటలు జీజ్రొమ్‌ను మాట్లాడకుండ చేసెనని చూచెను. ఏలయనగా అమ్యులెక్ తనను నాశనము చేయుటకు అతని అబద్ధము మరియు మోసమందు అతనిని పట్టుకొనెనని అతడు చూచెను. మరియు అతడు, తన దోషము యొక్క జ్ఞానములో వణకుటకు మొదలు పెట్టెనని చూచి అతడు తన నోరు తెరచెను. మరియు అతనితో మాట్లాడుటకు మరియు అమ్యులెక్ యొక్క మాటలను స్థిరపరచుటకు మరియు అనేక విషయములను వివరించుటకు లేక అమ్యులెక్ చెప్పియున్న వాటిని అనేక లేఖనముల ద్వారా వివరించుట మొదలు పెట్టెను.

2 ఇప్పుడు ఆల్మా, జీజ్రొమ్‌తో పలికిన మాటలను చుట్టూ ఉన్న జనులు వినిరి. ఏలయనగా సమూహము అధికముగా ఉండెను. మరియు అతడు, ఈ విధముగా మాట్లాడెను.

3 ఇప్పుడు జీజ్రొమ్ నీవు నీ యొక్క అబద్ధము మరియు కుయుక్తి యందు పట్టబడియున్నావని చూచుచున్నావు. ఏలయనగా నీవు మనుష్యులతో మాత్రమే అబద్ధమాడలేదు కాని దేవునితో కూడ అబద్ధమాడి యున్నావు. ఏలయనగా ఇదిగో, ఆయన నీ యొక్క తలంపులన్నిటినీ ఎరిగియున్నాడు, మరియు నీ యొక్క తలంపులు ఆయన ఆత్మ ద్వారా మాకు తెలియజేయబడినవని నీవు చూచుచున్నావు.

4 మరియు నీవు వారిని మాకు వ్యతిరేకముగా చేయుటకు, మమ్ములను దూషించి మరియు మమ్ములను బయటికి త్రోసివేయుటకు అబద్ధమాడి మరియు ఈ జనులను మోసగించుటకు నీ యొక్క ప్రణాళిక అపవాది యొక్క కుయుక్తిని బట్టి, చాల కుయుక్తిగల ప్రణాళిక అని మేము ఎరిగి యున్నామని నీవు చూచుచున్నావు.

5 ఇప్పుడు ఇది నీ శతృవు యొక్క ప్రణాళికయైయున్నది మరియు అతడు, నీలో తన శక్తిని ఉపయోగించియున్నాడు, ఇప్పుడు నేను నీతో చెప్పుచున్నది నేనందరికీ చెప్పుచున్నానని నీవు జ్ఞాపకముంచుకొనవలెనని నేను కోరుచున్నాను.

6 మరియు ఇదిగో, ఇదంతయూ అతని యొక్క దాస్యము యొక్క శక్తిని బట్టి, అతడు తన సంకెళ్ళతో మిమ్ములను చుట్టివేయునట్లు అతడు మిమ్ములను నిత్య నాశనమునకు సంకెళ్ళు వేయునట్లును అతడు మిమ్ములను తన స్వాధీనము లోనికి తెచ్చునట్లును ఈ జనులను పట్టుకొనుటకు అతడు వేసియుంచిన అపవాది యొక్క ఉచ్చు అని నేను మీతో చెప్పుచున్నాను.

7 ఇప్పుడు ఆల్మా ఈ మాటలను పలికినప్పుడు జీజ్రొమ్ అత్యధికముగా వణకుట మొదలు పెట్టెను. ఏలయనగా అతడు దేవుని యొక్క శక్తిని గూర్చి ఎక్కువగా మరి ఎక్కువగా నమ్మకమును పొందెను. మరియు ఆల్మా మరియు అమ్యులెక్ అతనిని గూర్చి జ్ఞానము కలిగియున్నారని, కూడ అతడు నమ్మకము పొందెను. ఏలయనగా అతని హృదయము యొక్క తలంపులు మరియు ఉద్దేశములు వారు ఎరిగియున్నారని అతడు నమ్మకము పొందెను. ఏలయనగా ప్రవచనము యొక్క ఆత్మను బట్టి, వారు ఈ విషయములను ఎరుగునట్లు వారికి శక్తి అనుగ్రహించబడెను.

8 మరియు జీజ్రొమ్ దేవుని యొక్క రాజ్యమును గూర్చి తాను ఎక్కువ తెలుసుకొనునట్లు వారి నుండి శ్రద్ధగా అడిగి తెలుసుకొనుట ప్రారంభించెను. మరియు అతడు, ఆల్మాతో చెప్పెను: నీతిమంతులు మరియు దుష్టులు ఇరువురు, అందరు మృతులలో నుండి లేచెదరని మరియు వారి యొక్క క్రియలను బట్టి, తీర్పుతీర్చబడుటకు దేవుని యెదుట నిలచుటకు తేబడుదురని మృతుల పునరుత్థానమును గూర్చి అమ్యులెక్ చెప్పిన దాని అర్థమేమి?

9 మరియు ఇప్పుడు ఆల్మా అతనికి ఈ విషయములను వివరించుటకు మొదలుపెట్టి ఇట్లు చెప్పెను: దేవుని యొక్క మర్మములు తెలుసుకొనుటకు అనేకులకు అనుగ్రహించబడినది, అయినప్పటికినీ వారు ఆయనకు ఇచ్చిన లక్ష్యము మరియు శ్రద్ధను బట్టి, మనుష్య సంతానమునకు ఆయన అనుగ్రహించిన, ఆయన వాక్యము యొక్క ఆ భాగము మాత్రమే, వారు తెలియ జేయవలెనను ఖచ్చితమైన ఆజ్ఞానుసారము అవి ఉంచబడినవి.

10 మరియు కాబట్టి తన హృదయమును కఠిన పరచుకొను వాడు, అతడు వాక్యము యొక్క తక్కువ భాగమును పొందును. మరియు తన హృదయమును కఠిన పరచుకొనని వాడు, అతడు వాటిని పూర్తిగా తెలుసుకొను వరకు దేవుని యొక్క మర్మములు తెలుసుకొనుటకును, అది అతనికి ఇవ్వబడు వరకు వాక్యము యొక్క అధిక భాగము అతనికి ఇవ్వబడును.

11 మరియు తమ హృదయములను వారు కఠిన-పరచుకొని, వారు ఆయన యొక్క మర్మములను గూర్చి ఏమియు ఎరుగక యుండునంతగా వాక్యము యొక్క తక్కువ భాగము వారికి ఇవ్వ-బడినది మరియు అప్పుడు వారు అపవాది ద్వారా చెరపట్టబడి మరియు అతని చిత్తము ద్వారా నాశనమునకు క్రిందికి నడిపించబడుదురు, ఇప్పుడు నరకము యొక్క సంకెళ్ళనగా అర్థము ఇదే.

12 మరియు అమ్యులెక్ మరణము మరియు ఈ అశాశ్వత నుండి ఒక శాశ్వతమైన స్థితికి లేప-బడుట మరియు మన క్రియలను బట్టి, తీర్పుతీర్చ-బడుటకు దేవుని యొక్క న్యాయ పీఠము ఎదుటికి తేబడుటను గూర్చి స్పష్టముగా మాట్లాడి-యున్నాడు.

13 అప్పుడు మన హృదయములు కఠిన పరచ-బడియున్న యెడల అవును అది మనలో కనబడకపోవునంతగా మన హృదయములను వాక్యమునకు వ్యతిరేకముగా మనము కఠినపరచు కొన్న యెడల అప్పుడు మన స్థితి భయంకరము. ఏలయనగా అప్పుడు మనము శిక్షింపబడుదుము.

14 ఏలయనగా మన మాటలు మనలను ఖండించును. అవును మన సమస్త క్రియలు మనలను ఖండించును, మనము మచ్చలేక కనుగొనబడము. మరియు మన తలంపులు కూడ మనలను ఖండించును. మరియు ఈ భయంకర-మైన స్థితి యందు మనము మన దేవుని వైపు చూచుటకు ధైర్యము చేయలేము. మరియు ఆయన సన్నిధి నుండి మనలను దాచుటకు మనపై పడవలెనని బండలను మరియు పర్వతములను మనము ఆజ్ఞాపించగలిగిన యెడల మనము సంతోషించెదము.

15 కానీ ఇది జరుగదు, మనము ముందుకు రావలెను మరియు ఆయన మహిమ యందు మరియు ఆయన శక్తి యందు మరియు ఆయన బలము, ప్రభావము మరియు ఆధిపత్యమందు ఆయన యెదుట నిలువబడవలెను. మరియు ఆయన తీర్పులన్నియు న్యాయమైనవని తన క్రియలన్నిటి యందు ఆయన నీతిమంతుడని మరియు మనుష్య సంతానము యెడల ఆయన కనికరము కలిగియున్నాడని మరియు ఆయన నామము పైన విశ్వసించు మరియు పశ్చాత్తాపము-నకు తగిన ఫలమును ఫలించు ప్రతి మనుష్యుని రక్షించుటకు ఆయన సమస్త శక్తి కలిగియున్నాడని మన నిత్య అవమానమునకు ఒప్పుకొనవలెను.

16 మరియు ఇప్పుడు ఇదిగో, అప్పుడొక మరణము, రెండవ మరణము కూడ వచ్చునని నేను మీతో చెప్పుచున్నాను. అది ఆత్మీయ మరణము, అప్పుడు తన పాపముల యందు ఒక భౌతిక మరణమును బట్టి, మరణించు వాడు ఒక ఆత్మీయ మరణమును బట్టి కూడ మరణించు సమయము. అవును నీతికి సంబధించిన వస్తువు-లను బట్టి, అతడు మరణించును.

17 అప్పుడు వారి వేదనలు ఒక అగ్ని మరియు గంధకముల గుండము వలే ఉండు సమయము, దాని జ్వాల ఎప్పటికి మరియు నిరంతరము ఆరోహణమగుచుండును. మరియు అతడు, తన చిత్తమును బట్టి, వారిని లోబరచుకొనియుండిన సాతాను యొక్క శక్తి మరియు చెరను బట్టి, వారు ఒక నిత్య నాశనమునకు సంకెళ్ళలో బంధించబడు సమయము.

18 అప్పుడు నేను మీతో చెప్పుచున్నాను వారు ఏ విమోచన చేయబడనట్లే ఉందురు. ఏలయనగా వారు దేవుని న్యాయమును బట్టి, విమోచింపబడ లేరు మరియు ఇక అశాశ్వతత్వము ఏ మాత్రము లేక పోవుటను బట్టి, వారు మరణించలేరు.

19 ఇప్పుడు ఇది జరిగెను, ఆల్మా ఈ మాటలను చెప్పుట ముగించినప్పుడు జనులు మరి ఎక్కువగా ఆశ్చర్యపడుట మొదలుపెట్టిరి.

20 కానీ వారి మధ్య ఒక ముఖ్య అధికారి అయిన ఆంత్యోనా అను ఒకడుండెను. అతడు ముందుకు వచ్చి మరియు అతనితో చెప్పెను: ఆత్మ ఎన్నడును మరణించకుండునట్లు మనుష్యుడు మృతులలో-నుండి లేవవలెను మరియు ఈ అశాశ్వతమైన దాని నుండి ఒక శాశ్వతమైన స్థితికి మారవలెనని నీవు చెప్పినదేమిటి?

21 మన ప్రథమ తల్లిదండ్రులు ప్రవేశించి మరియు

జీవ వృక్షము యొక్క ఫలము తిని మరియు నిత్యము జీవించకుండా ఏదేను వనము యొక్క తూర్పున దేవుడు కెరూబులను మరియు ఒక మండుచున్న ఖడ్గమును ఉంచియున్నాడని చెప్పిన లేఖనము యొక్క అర్థమేమి? మరియు ఆ విధముగా వారు నిత్యము జీవించుటకు ఎట్టి అవకాశము లేదని మనము చూచుచున్నాము.

22 ఇప్పుడు ఆల్మా అతనితో చెప్పెను: నేను వివరించబోవు విషయము ఇదియే, ఇప్పుడు దేవుని యొక్క వాక్యమును బట్టి, నిషేధింపబడిన ఫలమును తినుట ద్వారా ఆదాము పతనమాయెనని మనము చూచుచున్నాము. మరియు అతని పతనము ద్వారా సమస్త మనుష్యజాతి ఒక తప్పిపోయిన మరియు పతనమైన జనులైరని ఆ విధముగా మనము చూచుచున్నాము.

23 మరియు ఇప్పుడు ఇదిగో, నేను మీతో చెప్పుచున్నాను ఆ సమయమున జీవవృక్షము యొక్క ఫలమును తినుటకు ఆదామునకు సాధ్యమైయుండిన యెడల మరణము ఉండేది కాదు. మరియు దేవునిని ఒక అబద్ధకునిగా చేయుచూ వాక్యము నిరర్థకమైయుండేది. ఏలయనగా నీవు తినిన యెడల నిశ్చయముగా నీవు చనిపోయెదవని ఆయన చెప్పెను.

24 మరియు మనుష్యుల పైకి మరణము వచ్చెనని మనము చూచియున్నాము. మరిముఖ్యముగా అమ్యులెక్ చేత చెప్పబడిన మరణము, అది భౌతిక మరణము. అయినప్పటికినీ అతడు పశ్చాత్తాపము పొందునట్లు మనుష్యునికి ఒక సమయము అనుగ్రహించబడెను. కాబట్టి ఈ జీవితము ఒక పరిశీలన స్థితి ఆయెను. దేవునిని కలుసుకొనుటకు సిద్ధపడుటకు ఒక సమయము; మా ద్వారా చెప్పబడిన మృతుల యొక్క పునరుత్థానము తర్వాత వచ్చు ఆ అంతము లేని స్థితి కొరకు సిద్ధపడుటకు ఒక సమయము.

25 ఇప్పుడు లోకము యొక్క పునాది వేయబడినప్పటి నుండి సిద్ధము చేయబడిన విమోచన ప్రణాళిక లేని యెడల మృతుల యొక్క పునరుత్థానము ఉండేది కాదు, కానీ చెప్పబడిన ఆ మృతుల యొక్క పునరుత్థానమును తెచ్చు ఒక విమోచన ప్రణాళిక చేయబడినది.

26 మరియు ఇప్పుడు ఇదిగో, మన మొదటి తల్లిదండ్రులు ముందుకు వెళ్ళి మరియు జీవ వృక్షము నుండి తినుట సాధ్యమైతే సిద్ధపాటు స్థితి ఏదియూ లేక వారు నిత్యము దౌర్భాగ్యులై యుండే వారు మరియు ఆ విధముగా విమోచనా ప్రణాళిక వ్యర్థమై యుండేది మరియు దేవుని యొక్క వాక్యము ఫలితము లేక నిరర్థకమైయుండేది.

27 కానీ ఇదిగో, అది అట్లు లేదు. కానీ వారు మరణించవలెనని మనుష్యులకు నియమించబడినది మరియు మరణము తర్వాత వారు తీర్పునకు, ఏది అంతమో దేనిని గూర్చి మేము చెప్పియున్నామో ఆ తీర్పుకు కూడ రావలెను.

28 మరియు ఈ పరిణామములు మనుష్యులకు రావలెనని దేవుడు నియమించిన తరువాత ఇదిగో, అప్పుడు ఆయన వారికి నియమించిన పరిణామములను గూర్చి మనుష్యుడు తెలుసుకొనుట అవసరమైయుండెనని ఆయన చూచెను.

29 కాబట్టి ఆయన వారితో మాట్లాడుటకు దేవదూతలను పంపెను. వారు ఆయన మహిమను మనుష్యులు చూచునట్లు చేసిరి.

30 మరియు వారు ఆ సమయము నుండి ఆయన నామమున ప్రార్థన చేయుట మొదలు పెట్టిరి, కాబట్టి దేవుడు మనుష్యులతో మాట్లాడెను. మరియు లోకము యొక్క పునాది వేసినప్పటి నుండి సిద్ధము చేయబడిన విమోచన ప్రణాళికను వారికి తెలియజేసెను. మరియు వారి యొక్క విశ్వాసము మరియు పశ్చాత్తాపము మరియు వారి యొక్క పరిశుద్ధ క్రియలను బట్టి, ఇది ఆయన వారికి తెలియజేసెను.

31 అందువల్ల భౌతికమైన విషయములను గూర్చిన మొదటి ఆజ్ఞలను వారు మొదట అతిక్రమించి మరియు దేవుళ్ళ వలే అయి, చెడు నుండి మంచిని ఎరిగి, నిర్వహించుకొను స్థితిలో వారిని ఉంచుకొని లేక చెడు చేయుటకే గాని, లేక మంచి చేయుటకే గాని వారి యొక్క చిత్తములు మరియు కోరికలను బట్టి, నిర్వహించుకొను స్థితియందు ఉంచబడియుండగా, ఆయన మనుష్యులకు ఆజ్ఞలు ఇచ్చెను.

32 కాబట్టి వారు చెడు చేయరాదని, దాని జీతము రెండవ మరణమని, అది నీతికి సంబంధించిన విషయముల విషయమై ఒక నిత్య మరణమైయున్నదని వారికి విమోచన ప్రణాళికను తెలియజేసిన తరువాత దేవుడు వారికి ఆజ్ఞలనిచ్చెను. ఏలయనగా అట్టివారి మీద విమోచన ప్రణాళిక ఎట్టి

అధికారమును కలిగి యుండలేదు. ఏలయనగా దేవుని యొక్క సర్వోత్తమమైన మంచితనమును బట్టి, న్యాయము యొక్క క్రియలు నాశనము చేయబడవు.

33 కానీ (ఇది సిద్ధము చేయబడిన విమోచన ప్రణాళిక అయ్యుండి), దేవుడు తన కుమారుని యొక్క నామమందు మనుష్యులను పిలిచి ఇట్లు చెప్పెను: మీరు పశ్చాత్తాపము పొంది మరియు మీ హృదయములను కఠిన పరచుకొనని యెడల అప్పుడు నేను నా అద్వితీయ కుమారునిగా పుట్టిన వాని ద్వారా మీ పైన కనికరము కలిగియుందును;

34 కాబట్టి పశ్చాత్తాపము పొంది మరియు తన హృదయమును కఠిన పరచుకొనని వాడు నా అద్వితీయ కుమారునిగా పుట్టిన వాని ద్వారా, తన పాపముల యొక్క క్షమాపణకు, నా కనికరమునకు హక్కు కలిగియుండును. మరియు వీరు నా విశ్రాంతిలోనికి ప్రవేశించెదరు.

35 మరియు తన హృదయమును కఠినపరచుకొని మరియు దుర్ణీతిని జరిగించు వాడు ఇదిగొ అతడు నా విశ్రాంతిలోనికి ప్రవేశించడని నా ఉగ్రతలో నేను ఒట్టు పెట్టుకొనుచున్నాను.

36 మరియు ఇప్పుడు నా సహోదరులారా ఇదిగో, నేను మీతో చెప్పుచున్నాను. మీరు మీ హృదయములను కఠినపరచుకొనిన యెడల మీరు ప్రభువు యొక్క విశ్రాంతిలోనికి ప్రవేశించరు. కాబట్టి మీ యొక్క దుర్ణీతి ఆయనను కోపమునకు పురిగొల్పును. దానిని బట్టి, మొదటిసారి కోపమునకు పురిగొల్పినప్పుడు; అవును ఆయన వాక్యమును బట్టి, చివరి సారి మరియు మొదటి సారి కోపమునకు పురిగొల్పినప్పటి వలే మీ యొక్క ఆత్మల నిత్య నాశనమునకు, కాబట్టి ఆయన వాక్యమును బట్టి, చివరి మరణమునకు మొదటి దానికి కూడ ఆయన తన ఉగ్రతను మీ పైకి పంపును.

37 మరియు ఇప్పుడు నా సహోదరులారా మనము ఈ విషయములను ఎరుగుదుము. మరియు అవి సత్యమైనవి కాబట్టి ఆయన మనకు ఇచ్చియున్న, ఆయన యొక్క ఈ రెండవ ఆజ్ఞల యందు ఆయన ఉగ్రతను మనపై దింపుటకు, మన దేవుడైన ప్రభువును మనము కోపమునకు పురిగొల్పకుండునట్లు; మనము పశ్చాత్తాపము పొందుదము మరియు మన హృదయములను కఠినపరచుకొనక యుందము. కానీ ఆయన వాక్యమును బట్టి, సిద్ధము చేయబడిన దేవుని యొక్క విశ్రాంతిలోనికి మనము ప్రవేశించెదము.

## అధ్యాయము 13

*వారి అధికమైన విశ్వాసము మరియు సత్‌క్రియలను బట్టి, మనుష్యులు ప్రధాన యాజకులుగా పిలువబడుదురు—వారు ఆజ్ఞలను బోధించవలెను—నీతి ద్వారా వారు పరిశుద్ధ పరచబడుదురు మరియు ప్రభువు యొక్క విశ్రాంతి యందు ప్రవేశించెదరు—మెల్కీసెదెకు వారిలో ఒకడు—దేవదూతలు దేశమంతటా సువార్తలను ప్రకటించుచున్నారు—వారు క్రీస్తు యొక్క వాస్తవమైన రాకడను తెలియజేయుదురు. సుమారు క్రీ.పూ. 82. సం.*

మరియు తిరిగి నా సహోదరులారా ప్రభువైన దేవుడు తన సంతానమునకు ఈ ఆజ్ఞలు ఇచ్చినప్పటి సమయమును, మీరు జ్ఞాపకము చేసుకొనవలెనని నేను కోరుచున్నాను. మరియు ఈ విషయములను బోధించుటకు ప్రభువైన దేవుడు ఆయన యొక్క కుమారుని యొక్క క్రమమును అనుసరించి తన పరిశుద్ధ క్రమము చొప్పున యాజకులను నియమించెనని, మీరు జ్ఞాపకము చేసుకొనవలెనని నేను కోరుచున్నాను.

2 మరియు విమోచన కొరకు జనులు, ఏ విధముగా ఆయన కుమారుని కొరకు ఎదురు చూడవలెనో దాని ద్వారా తెలుసుకొను విధమందు యాజకులు ఆయన కుమారుని యొక్క క్రమమును బట్టి, నియమించబడియున్నారు.

3 మరియు వారు నియమింపబడిన విధానము ఇది—వారి యొక్క అధిక విశ్వాసము మరియు సత్‌క్రియలను బట్టి, దేవుని యొక్క భవిష్యత్ జ్ఞానమును బట్టి, లోకము యొక్క పునాది వేయబడినప్పటి నుండి పిలువబడి మరియు సిద్ధపరచబడియున్నారు. మొదటగా మంచి లేక చెడును ఎన్నుకొనుటకు విడువబడియుండి, కాబట్టి వారు మంచిని ఎన్నుకొని మరియు అధికముగా గొప్ప విశ్వాసమును చూపియుండి ఒక పరిశుద్ధమైన పిలుపుతో, మరిముఖ్యముగా అట్టివారి కొరకు ఒక

సిద్ధపరచిన విమోచనతోను మరియు దానిని బట్టి, సిద్ధము చేయబడిన ఆ పరిశుద్ధ పిలుపుతో పిలువబడియున్నారు.

4 మరియు ఇతరులు వారి యొక్క హృదయము యొక్క కాఠిన్యము మరియు వారి యొక్క మనస్సుల యొక్క అంధత్వమును బట్టి, దేవుని యొక్క ఆత్మను తిరస్కరించగా వారు ఆ విధముగా వారి యొక్క విశ్వాసమును బట్టి, ఈ పరిశుద్ధ పిలుపునకు పిలువబడియున్నారు, అట్లుండగా దీని కారణము చేతనే తప్ప వారు, వారి యొక్క సహోదరుల వలే గొప్ప అవకాశము కలిగియుండేవారు.

5 లేక సూక్ష్మముగా, మొదట వారు తమ సహోదరులతో సమానముగానుండి, ఆ విధముగా సిద్ధము చేయబడియున్న ఆ అద్వితీయ కుమారునిగా పుట్టిన వాని యొక్క ప్రాయశ్చిత్త-మందు మరియు ద్వారా, తమ హృదయములను కఠిన పరచుకొనని వారి కొరకు లోకము యొక్క పునాది వేయబడినప్పటి నుండి ఈ పరిశుద్ధ పిలుపు సిద్ధము చేయబడినది.

6 మరియు వారు కూడ, ఆయన విశ్రాంతి లోనికి ప్రవేశించునట్లు మనుష్య సంతానమునకు ఆయన ఆజ్ఞలను బోధించుటకు, ఈ పరిశుద్ధ పిలుపు ద్వారా ఆ విధముగా పిలువబడిరి మరియు దేవుని యొక్క పరిశుద్ధ క్రమము యొక్క ప్రధాన యాజకత్వమునకు నియమించబడిరి.

7 ఈ ప్రధాన యాజకత్వము లోకము యొక్క పునాది వేయబడినప్పటి నుండి ఉన్న క్రమమైన, ఆయన కుమారుని యొక్క క్రమమును బట్టి, యుండెను, లేక వేరు మాటలలో సమస్త విషయములను గూర్చిన ఆయన భవిష్యత్ జ్ఞానమును బట్టి, అనంతము నుండి సమస్త అనంతము వరకు సిద్ధపరచబడి, దినముల యొక్క ప్రారంభము లేక మరియు సంవత్సరముల యొక్క అంతము లేక యుండెను.

8 ఇప్పుడు వారు ఈ విధముగా నియమించబడి-యున్నారు—ఒక పరిశుద్ధ పిలుపుతో పిలువబడి మరియు ఒక పరిశుద్ధ విధితో నియమించబడి మరియు పరిశుద్ధ క్రమము యొక్క ప్రధాన యాజకత్వమును వారిపై తీసుకొనిరి, ఆ పిలుపు మరియు విధి మరియు ప్రధాన యాజకత్వము ఆది మరియు అంతము లేక యుండెను.

9 ఆ విధముగా వారు దినముల యొక్క ఆది మరియు సంవత్సరముల యొక్క అంతము లేక, కృప, న్యాయము మరియు సత్యముతో నిండి-యున్న తండ్రి యొక్క ఆ అద్వితీయునిగా పుట్టిన కుమారుని యొక్క క్రమమును బట్టి, నిత్యము ప్రధాన యాజకులైరి, మరియు అది అట్లుండెను. ఆమేన్.

10 ఇప్పుడు పరిశుద్ధ క్రమము లేక ప్రధాన యాజకత్వమును గూర్చి నేను చెప్పినట్లు నియమించబడి మరియు దేవుని యొక్క ప్రధాన యాజకులైన వారు అనేకులుండిరి మరియు అది వారి యొక్క అధికమైన విశ్వాసము మరియు పశ్చాత్తాపము మరియు దేవుని యెదుట వారి యొక్క నీతి నశించి పోవుట కంటె పశ్చాత్తాపము పొంది మరియు నీతి జరిగించుటకు వారు కోరు-కొనుటను బట్టి, ఉండెను.

11 కాబట్టి వారు ఈ పరిశుద్ధ క్రమమును బట్టి, పిలువబడిరి మరియు పరిశుద్ధపరచబడిరి. మరియు వారి వస్త్రములు గొఱ్ఱెపిల్ల యొక్క రక్తము ద్వారా తెల్లగా కడుగబడినవి.

12 ఇప్పుడు వారు పరిశుద్ధాత్మ ద్వారా పరిశుద్ధ పరచబడి వారి వస్త్రములు తెల్లగా చేయబడి, దేవుని యెదుట శుద్ధముగాను మరియు మచ్చలేక ఉండిన తరువాత పాపము వైపు అసహ్యముతో తప్ప చూడలేరు మరియు శుద్ధము చేయబడి మరియు వారి యొక్క దేవుడైన ప్రభువు యొక్క విశ్రాంతిలోనికి ప్రవేశించిన వారు అనేకులు, మిక్కిలి అధికమైన అనేకులుండిరి.

13 మరియు ఇప్పుడు నా సహోదరులారా మీరు కూడ ఆ విశ్రాంతిలో ప్రవేశించునట్లు మీరు దేవుని యెదుట మిమ్మును తగ్గించుకొనవలెనని మరియు పశ్చాత్తాపమునకు తగిన ఫలమును ఫలింప-వలెనని నేను కోరుచున్నాను.

14 అవును నేను చెప్పిన ఇదే క్రమమును బట్టి, ఒక ప్రధాన యాజకుడు కూడ అయ్యి తనపై ప్రధాన యాజకత్వమును కూడ శాశ్వతముగా తీసుకొన్న మెల్కీసెదెకు యొక్క దినములందున్న జనులవలె కూడ మిమ్ములను తగ్గించుకొనుడి.

15 మరియు అబ్రాహాము దశమ భాగములు చెల్లించిన ఈ మెల్కీసెదెకునకే, అంతేకాకుండా, మన పితరుడైన అబ్రాహాము కూడ తాను కలిగి-

యున్న అంతటిలో ఒక పదియవ బాగమును
దశమ భాగములుగా చెల్లించెను.
16 ఇప్పుడు అది ఆయన క్రమమునకు ఒక
గుర్తు అయి ఉండగా లేక అది ఆయన క్రమమై
యుండగా దాని ద్వారా జనులు దేవుని యొక్క
కుమారుని కొరకు ఎదురు చూచునట్లు ఈ విధులు
ఆ విధముగా ఇవ్వబడెను. మరియు ఇది వారి
యొక్క పాపముల యొక్క క్షమాపణ కొరకు వారు
ఆయన కొరకు ఎదురు చూచుటకు, వారు ప్రభువు
యొక్క విశ్రాంతిలోనికి ప్రవేశించుటకైయుండెను.
17 ఇప్పుడు ఈ మెల్కీసెదెకు, షాలేము యొక్క
దేశము పైన ఒక రాజై యుండెను. మరియు అతని
జనులు దుర్నీతి మరియు అసహ్యమందు బలముగా
వృద్ధిచెందిరి, అవును వారందరు త్రోవ తప్పి-
పోయిరి, వారు సమస్త విధమైన దుర్మార్గములో
నిండిపోయిరి.
18 కానీ మెల్కీసెదెకు బలమైన విశ్వాసమును
ఆచరించి మరియు దేవుని యొక్క పరిశుద్ధ
క్రమమును బట్టి, ప్రధాన యాజకత్వపు పదవిని
పొందియుండి, తన జనులకు పశ్చాత్తాపమును
బోధించెను. మరియు ఇదిగో, వారు పశ్చాత్తాపమును
పొందిరి మరియు మెల్కీసెదెకు, తన దినములలో
దేశమందు సమాధానమును స్థాపించెను. కాబట్టి
అతడు సమాధానము యొక్క రాకుమారుడని
పిలువబడెను. ఏలయనగా అతడు షాలేము
యొక్క రాజు మరియు అతడు, తన తండ్రి క్రింద
పరిపాలించెను.
19 ఇప్పుడు అతని ముందు అనేకులు ఉండిరి
మరియు తరువాత కూడ అనేకులు ఉండిరి. కానీ
ఎవడును అతని కంటే గొప్పవారు కారు, కాబట్టి
అతనిని గూర్చి వారు ఎక్కువ ప్రత్యేకముగా
ఉదహరించిరి.
20 ఇప్పుడు నేను విషయమును పునరుచ్ఛరించ
వలసిన అవసరములేదు, మీరు దానిని మెలిపెట్టిన
యెడల అది మీ నాశనమునకై యుండును, నేను
చెప్పినది చాలును. ఇదిగో లేఖనములు మీ
ముందున్నవి.
21 మరియు ఇప్పుడు ఇది జరిగెను, ఆల్మా వారికి
ఈ మాటలను చెప్పినప్పుడు అతడు తన చేతిని
వారికి ముందుకు చాపెను. మరియు ఒక బలమైన
స్వరములో ఎలుగెత్తి ఇట్లు చెప్పెను. పశ్చాత్తాపము
పొందుటకు ఇప్పుడే సమయము. ఏలయనగా
రక్షణ దినము సమీపించుచున్నది.
22 అవును మరియు ప్రభువు యొక్క స్వరము
దేవదూతల యొక్క నోటి ద్వారా సమస్త జనము-
లకు దానిని తెలియజేసెను. అవును గొప్ప
సంతోషము యొక్క మంచి వార్తలను వారు
కలిగియుండునట్లు దానిని తెలియజేసెను. అవును
మరియు ఆయన ఈ మంచి వార్తలను
ఆయన జనులందరి మధ్య మరిముఖ్యముగా
భూముఖముపైన నలువైపులా చెదరియున్న వారికి
కూడ ప్రకటించెను. అందువలన వారు మన
యొద్దకు వచ్చియున్నారు.
23 మరియు మనము గ్రహించునట్లు మనము
పొరపడకుండునట్లు అవి మనకు స్పష్టమైన
మాటలతో తెలియజేయబడెను. మరియు ఇది
మనము ఒక పరదేశములో తిరుగులాడు వారమై
యుండుటను బట్టియే, కాబట్టి మనము అధికముగా
ఆశీర్వదింపబడియున్నాము. ఏలయనగా మన
ద్రాక్షతోట యొక్క అన్ని భాగములలో మనకు
తెలియజేయబడిన ఈ మంచివార్తలను మనము
కలిగి యున్నాము.
24 ఏలయనగా ఇదిగో, ఈ సమయమున మన
దేశమందు దేవదూతలు దానిని అనేకులకు
తెలియ జేయుచున్నారు మరియు ఇది ఆయన
మహిమలో ఆయన యొక్క రాడక సమయమున
ఆయన వాక్యమును అంగీకరించుటకు మనుష్య
సంతానము యొక్క హృదయములను సిద్ధపరచు
ఉద్దేశము నిమిత్తమై యున్నది.
25 మరియు ఇప్పుడు ఆయన రాకడను గూర్చి
దేవదూతల యొక్క నోటి ద్వారా మనకు
తెలియజేయబడిన సంతోషకరమైన వార్తలను
వినుటకు మాత్రమే మనము వేచియున్నాము.
ఏలయనగా సమయము వచ్చుచున్నది ఎంత
త్వరగానో మనము ఎరుగము. అది నా దినమున
కావలెనని దేవునిని కోరుచున్నాను. కానీ అది
త్వరగా నైనా లేక ఆలస్యముగా నైనా కానిమ్ము,
దాని యందు నేను ఆనందించెదను.
26 మరియు వారిలో ఉన్న ప్రవచనము యొక్క
ఆత్మను బట్టి, వారు ఆయనను గూర్చి చెప్పిన
దానిని బట్టి, మన పితరుల యొక్క మాటలు
నెరవేరునట్లు ఆయన రాడక యొక్క సమయమున

దేవదూతల యొక్క నోటి ద్వారా అది నీతిగల మరియు పరిశుద్ధ మనుష్యులకు తెలియజేయబడును.

27 మరియు ఇప్పుడు నా సహోదరులారా మీరు నా మాటలను ఆలకించవలెనని మరియు మీ పాపములను విడిచి వేయవలెనని మరియు మీ పశ్చాత్తాపము యొక్క దినమును ఆలస్యము చేయరాదని నేను, నా హృదయము యొక్క సన్నిహిత భాగము నుండి అంతేకాకుండా బాధ కలుగునంతగా కూడ, అధిక ఆసక్తితో కోరుచున్నాను.

28 కానీ మీరు సహించ గలిగిన దాని కంటే అధికముగా మీరు శోధింపబడకుండునట్లు, దేవుని ఎదుట మిమ్ములను మీరు తగ్గించుకొని మరియు ఆయన పరిశుద్ధ నామమున ప్రార్థనచేసి మరియు కనిపెట్టి మరియు నిరంతరము ప్రార్థించుదురని మరియు వినయము గల వారు, సాత్వీకులు, లోబడువారు, సహనము గలవారిగా, ప్రేమ మరియు సమస్త దీర్ఘశాంతము గలవారై ఆ విధముగా పరిశుద్ధాత్మ ద్వారా నడిపించబడవలెనని కోరుచన్నాను.

29 మీరు అంత్య దినమున పైకి లేపబడి మరియు ఆయన విశ్రాంతి లోనికి ప్రవేశించునట్లు, ప్రభువు నందు విశ్వాసము కలిగి, మీరు నిత్యజీవమును పొందుదురను ఒక నిరీక్షణను కలిగి మీ యొక్క హృదయముల యందు ఎల్లప్పుడు దేవుని యొక్క ప్రేమను కలిగియుండవలెను.

30 మరియు మీ పైన ఆయన కోపమును మీరు తెచ్చుకొనకుండునట్లును మీరు నరకము యొక్క సంకెళ్ల చేత బంధించబడ కుండనట్లును మీరు రెండవ మరణము అనుభవించకుండునట్లును ప్రభువు మీకు పశ్చాత్తాపమును అనుగ్రహించుగాక.

31 మరియు ఈ గ్రంథమందు వ్రాయబడని అనేక అధికమైన మాటలను ఆల్మా జనులకు చెప్పెను.

## అధ్యాయము 14

*ఆల్మా మరియు అమ్యులెక్ చెరసాలలో వేయబడుదురు మరియు కొట్టబడుదురు—విశ్వాసులు మరియు వారి యొక్క పరిశుద్ధ లేఖనములు, అగ్ని చేత కాల్చబడును—మరియు ఈ హతసాక్షులు ప్రభువు ద్వారా మహిమలో చేర్చు కొనబడుదురు—చెరసాల గోడలు పగులును మరియు పడిపోవును—ఆల్మా మరియు అమ్యులెక్ విడిపించబడుదురు మరియు వారి యొక్క హింసకులు సంహరించబడుదురు. సుమారు క్రీ. పూ. 82—81. సం.*

మరియు ఇది జరిగెను, అతడు జనులతో మాట్లాడుట ముగించిన తరువాత, వారిలో అనేకులు అతని మాటల పైన విశ్వసించిరి మరియు పశ్చాత్తాపము పొందుటకు మరియు లేఖనములు పరిశీలించుటకు మొదలుపెట్టిరి.

2 కానీ వారిలో అధిక భాగము, ఆల్మా మరియు అమ్యులెక్‌ను నాశనము చేయవలెనని కోరిరి. ఏలయనగా జీజ్రామ్‌తో అతని మాటల యొక్క స్పష్టతను బట్టి, వారు ఆల్మాతో కోపముగానుండిరి. మరియు అమ్యులెక్ వారితో అబద్ధమాడెనని మరియు వారి యొక్క న్యాయము మరియు వారి యొక్క న్యాయవాదులు మరియు న్యాయాధిపతులకు వ్యతిరేకముగా, అతడు దూషించెనని కూడా వారు చెప్పిరి.

3 మరియు వారు, ఆల్మా మరియు అమ్యులెక్‌తో కూడ కోపముగానుండిరి మరియు వారు, వారి యొక్క దుష్టత్వమునకు వ్యతిరేకముగా వారు అంత స్పష్టముగా సాక్ష్యమిచ్చినందున వారిని రహస్యముగా చంపి వేయుటకు కోరిరి.

4 కానీ ఇది జరిగెను, వారట్లు చేయలేదు. కాని వారు వారిని పట్టుకొని మరియు బలమైన తాళ్లతో వారిని కట్టి మరియు దేశము యొక్క ముఖ్యన్యాయాధిపతి యెదుటికి, వారిని తీసుకొని వెళ్లిరి.

5 మరియు జనులు ముందుకు వెళ్లిరి మరియు వారికి వ్యతిరేకముగా సాక్ష్యమిచ్చిరి—వారు న్యాయము మరియు దేశము యొక్క న్యాయవాదులు మరియు న్యాయాధిపతులు మరియు దేశమందున్న జనులందరికి వ్యతిరేకముగా కూడ దూషించిరని సాక్ష్యమిచ్చిరి మరియు దేవుడు ఒక్కడే ఉన్నాడని మరియు ఆయన, తన కుమారుని జనుల మధ్యకు పంపునని కానీ ఆయన వారిని రక్షించడని కూడ సాక్ష్యమిచ్చిరి మరియు అట్టి అనేక విషయములను జనులు, ఆల్మా మరియు అమ్యులెక్‌కు వ్యతిరేకముగా సాక్ష్యమిచ్చిరి.

ఇప్పుడు ఇది దేశము యొక్క ముఖ్యన్యాయాధిపతి యెదుట చేయబడెను.

6 మరియు ఇది జరిగెను, చెప్పబడిన మాటలకు జీజ్రొమ్ ఆశ్చర్యపడెను. మరియు అతడు, మనస్సుల యొక్క అంధత్వమును గూర్చి కూడ ఎరిగెను. దానిని అతడు తన అబద్ధపు మాటల చేత జనుల మధ్య కలుగజేసెను. మరియు అతని ఆత్మ అతని స్వంత దోషము యొక్క జ్ఞానము క్రింద వేదన చెందుటకు మొదలుపెట్టెను. అవును అతడు నరకపు బాధల చేత చుట్టబడుటకు మొదలు పెట్టెను.

7 మరియు ఇది జరిగెను, అతడు జనులకు కేక వేయుట మొదలుపెట్టి ఇట్లు చెప్పెను: ఇదిగో, నేను దోషినైయున్నాను మరియు ఈ మనుష్యులు దేవుని యెదుట మచ్చలేకయున్నారు మరియు అతడు వారి కొరకు, ఆ సమయము నుండి బ్రతిమాలుట ప్రారంభించెను. కానీ వారతనిని దూషించి, నీవు కూడ దయ్యము పట్టియున్నావా అని చెప్పిరి మరియు వారు అతనిపై ఉమ్మి వేసిరి మరియు వారి మధ్య నుండి అతనిని మరియు ఆల్మా మరియు అమ్యులెక్ చేత చెప్పబడిన మాటలందు విశ్వసించిన వారందరినీ కూడ బయటకు త్రోసివేసిరి మరియు వారు బయటికి వారిని త్రోసివేసిరి. మరియు వారిపై రాళ్ళు విసురుటకు మనుష్యులను పంపిరి.

8 మరియు వారి యొక్క భార్యలను మరియు పిల్లలను చేర్చుకొని మరియు దేవుని యొక్క వాక్యమందు విశ్వసించిన లేక విశ్వసించుటకు బోధింపబడిన వారిని, వారు తెచ్చి వారు అగ్నిలో పడవేయబడునట్లు చేసిరి మరియు పరిశుద్ధ లేఖనములను కలిగియున్న వారి యొక్క వృత్తాంతములను కూడ వారు తెచ్చిరి మరియు అవి అగ్ని చేత కాల్చబడి మరియు నాశనము చేయబడవలెనని వాటిని కూడ అగ్నిలో పడవేసిరి.

9 మరియు ఇది జరిగెను, వారు ఆల్మా మరియు అమ్యులెక్‌లను పట్టుకొనిరి మరియు వారు అగ్ని చేత కాల్చివేయబడిన వారి యొక్క నాశనమును చూచునట్లు, ఆ హతసాక్షుల స్థలమునకు వారిని తీసుకొనిపోయిరి.

10 మరియు అగ్నిలో కాల్చబడుచున్న స్త్రీల మరియు పిల్లల యొక్క వేదనలను అమ్యులెక్ చూచినప్పుడు, అతడు కూడ వేదనచెందెను. మరియు అతడు, ఆల్మాతో చెప్పెను: ఈ భయంకరమైన దృశ్యమును మన మెట్లు చూడగలము? కాబట్టి మనము మన చేతులను చాపుదము. మరియు మనలో ఉన్న దేవుని యొక్క శక్తిని ఉపయోగించెదము. మరియు వారిని జ్వాలల నుండి రక్షించెదము.

11 కానీ ఆల్మా అతనితో చెప్పెను: నేను నా చేతిని చాపరాదని ఆత్మ నన్ను ఆపుచున్నది. ఏలయనగా ఇదిగో, ప్రభువు వారిని మహిమలో తన యొద్దకు చేర్చుకొనుచున్నాడు మరియు ఆయన తన ఉగ్రత యందు వారిపై చేయు తీర్పులు న్యాయమైనవైయుండునట్లు వారి హృదయముల యొక్క కాఠిన్యమును బట్టి, వారీ కార్యము చేయునట్లు లేక జనులు వారికి ఈ కార్యమును చేయునట్లు ఆయన అనుమతించుచున్నాడు మరియు నిర్దోషుల యొక్క రక్తము వారికి వ్యతిరేకముగా ఒక సాక్ష్యముగా నిలచును. అవును మరియు వారికి వ్యతిరేకముగా అంత్యదినమున బలముగా మొరపెట్టును.

12 ఇప్పుడు అమ్యులెక్ ఆల్మాతో చెప్పెను: ఇదిగో, బహుశ వారు మనలను కూడ కాల్చి వేయుదురు.

13 మరియు ఆల్మా చెప్పెను: ప్రభువు యొక్క చిత్తమును బట్టి, జరుగనిమ్ము. కానీ ఇదిగో, మన పని ముగియలేదు. కాబట్టి వారు మనలను కాల్చరు.

14 ఇప్పుడు ఇది జరిగెను, అగ్నిలో వేయబడిన వారి యొక్క శరీరములు మరియు వారితో వేయబడినట్టి వృత్తాంతములు కూడ కాల్చబడినప్పుడు దేశము యొక్క ముఖ్యన్యాయాధిపతి వచ్చెను. మరియు ఆల్మా మరియు అమ్యులెక్‌ల యెదుట నిలువబడెను. ఏలయనగా వారు బంధింపబడియుండిరి. మరియు అతడు, వారిని వారి యొక్క చెంపలపై తన చేతులతో కొట్టి మరియు వారితో చెప్పెను: మీరు చూచియున్న దాని తర్వాత వారు అగ్ని మరియు గంధకముల గుండములో వేయబడునట్లు మీరు ఈ జనులకు తిరిగి బోధించెదరా?

15 ఇదిగో, అగ్నిలోనికి వేయబడిన వారిని రక్షించుటకు మీరు శక్తి లేకయున్నారని మీరు చూచుచున్నారు. లేక వారు నీ విశ్వాసము వారైనందున దేవుడు రక్షించియుండ లేదు మరియు న్యాయాధిపతి తిరిగి వారి యొక్క చెంపల మీద వారిని కొట్టెను మరియు అడిగెను: మీరు మీ కొరకు ఏమి చెప్పు కొందురు?

16 ఇప్పుడు ఈ న్యాయాధిపతి గిడియన్‌ను

సంహరించినట్టి నీహోర్ యొక్క క్రమము మరియు విశ్వాసుడైయుండెను.

17 మరియు ఇది జరిగెను, ఆల్మా మరియు అమ్యులెక్ అతనికేమియు బదులుచెప్పలేదు. మరియు అతడు, వారిని తిరిగి కొట్టెను మరియు చెరసాలలో వేయబడుటకు, వారిని అధికారులకు అప్పగించెను.

18 మరియు వారు మూడు దినములు చెరసాలలో వేయబడినప్పుడు నీహోర్ యొక్క వృత్తి వారైన అనేక న్యాయవాదులు మరియు న్యాయాధిపతులు మరియు యాజకులు మరియు ఉపదేశకులు వచ్చి మరియు వారిని చూచుటకు చెరసాల లోనికి వచ్చిరి మరియు వారు అనేక మాటలను గూర్చి వారిని ప్రశ్నించిరి, కానీ వారు వారికి ఏమియు బదులు చెప్ప లేదు.

19 మరియు ఇది జరిగెను, న్యాయాధిపతి వారి యెదుట నిలిచెను మరియు చెప్పెను: ఈ జనుల యొక్క మాటలకు మీరెందుకు బదులు చెప్పరు? నేను మిమ్ములను జ్వాలలకు అప్పగించుటకు శక్తి కలిగియున్నానని మీరెరుగరా? మరియు వారు మాట్లాడవలెనని అతడు ఆజ్ఞాపించెను. కానీ వారు ఏమియు బదులు చెప్ప లేదు.

20 మరియు ఇది జరిగెను, వారు వెడలి పోయిరి మరియు తమ త్రోవల యందు వెళ్ళిపోయిరి. కాని మరసటి దినమున తిరిగి వచ్చిరి మరియు న్యాయాధిపతి కూడ తిరిగి వారిని వారి యొక్క చెంపల మీద కొట్టెను. మరియు అనేకులు కూడి వచ్చిరి మరియు వారిని కొట్టి చెప్పిరి: మీరు తిరిగి నిలువబడి మరియు ఈ జనులకు తీర్పు తీర్చుదురా మరియు మా చట్టమును నిందించెదరా? మీకంత గొప్ప శక్తి ఉన్న యెడల మిమ్ములను మీరెందుకు విడిపించుకొనలేదు?

21 మరియు అట్టి అనేకమైన మాటలను వారు వారికి చెప్పి, వారి మీద తమ పండ్లు కొరుకుచూ మరియు వారి మీద ఉమ్మి వేయుచూ మరియు చెప్పిరి: మేము ఖండించబడినప్పుడు మేమెట్లు కనబడుదుము?

22 మరియు అట్టి అనేక మాటలను అంతే-కాకుండా అన్ని విధములైన అట్టి మాటలను వారు వారికి చెప్పిరి: మరియు వారిని అనేక దినములు వారు ఎగతాళి చేసిరి మరియు వారు ఆకలిగొ-నునట్లు వారు, వారికి ఆహారమును మరియు వారు దప్పిక గొనునట్లు నీటిని ఇవ్వక యుండిరి. మరియు వారు దిగంబరులుగా ఉండునట్లు వారు వారి నుండి వారి యొక్క వస్త్రములను కూడ తీసు-కొనిరి. మరియు ఆ విధముగా వారు బలమైన తాళ్ళతో కట్టబడి మరియు చెరసాలలో బంధింప-బడిరి.

23 మరియు వారు అనేక దినములు ఆ విధముగా బాధపడిన తరువాత (మరియు అదియు నీఫై యొక్క జనుల పైన న్యాయాధిపతుల పరిపాలన యొక్క పదియవ సంవత్సరము యొక్క పదియవ నెలలోని పన్రెండవ దినమున) ఇది జరిగెను. అమ్మోనైహా యొక్క దేశము పైన ముఖ్య-న్యాయాధిపతి మరియు అనేకమైన వారి యొక్క ఉపదేశకులు మరియు వారి యొక్క న్యాయ-వాదులు ఆల్మా మరియు అమ్యులెక్ తాళ్ళతో ఎక్కడ బంధింపబడియున్నారో ఆ చెరసాల లోనికి వెళ్ళిరి.

24 మరియు ముఖ్యన్యాయాధిపతి వారి యెదుట నిలిచెను. మరియు వారిని కొట్టి మరియు వారితో చెప్పెను: మీరు దేవుని యొక్క శక్తిని కలిగియున్న యెడల ఈ బంధకముల నుండి మీరు మిమ్ములను విడిపించుకొనుడి మరియు అప్పుడు నీ మాటల ప్రకారము ప్రభువు ఈ జనులను నాశనము చేయునని మేము విశ్వసించెదము.

25 మరియు ఇది జరిగెను, వారందరు ముందుకు వెళ్ళి మరియు చివరివాని వరకు అదే మాటలను చెప్పుచూ వారిని కొట్టిరి మరియు చివరివాడు వారితో మాట్లాడినప్పుడు దేవుని యొక్క శక్తి ఆల్మా మరియు అమ్యులెక్ పైన ఉండెను. మరియు వారు లేచి మరియు వారి యొక్క కాళ్ళపై నిలువబడిరి.

26 మరియు ఆల్మా ఎలుగెత్తి చెప్పెను: ఓ ప్రభువా ఎంత కాలము మేము ఈ గొప్ప బాధలను అనుభవించవలెను? ఓ ప్రభువా మేము విడుదలగు-నంతగా క్రీస్తునందున్న మా విశ్వాసమును బట్టి, మాకు శక్తి నిమ్ము. మరియు వారు బంధింపబడిన ఆ యొక్క తాళ్ళను వారు త్రెంచిరి. మరియు జనులు దీనిని చూచినపుడు వారు పారిపోవుటకు మొదలు-పెట్టిరి. ఏలయనగా నాశనమును గూర్చిన భయము వారి మీదికి వచ్చియుండెను.

27 మరియు ఇది జరిగెను; వారి భయము ఎంత గొప్పదనగా వారు నేలకు పడిరి మరియు చెరసాల యొక్క బయటి ద్వారమును చేరలేకపోయిరి మరియు భూమి బలముగా కంపించెను. మరియు

చెరసాల యొక్క గోడలు రెండుగా చీలిపోయెను. కావున వారు నేలకు పడిపోయిరి. మరియు ముఖ్య-న్యాయాధిపతి మరియు న్యాయవాదులు మరియు యాజకులు మరియు ఉపదేశకులు, ఆల్మా మరియు అమ్యులెక్ లను కొట్టిన వారందరు, వాటి పాటు వలన సంహరింపబడిరి.

28 మరియు ఆల్మా మరియు అమ్యులెక్ చెరసాలలో నుండి బయటికి వచ్చిరి మరియు వారు గాయము లేకయుండిరి. ఏలయనగా క్రీస్తు నందున్న వారి యొక్క విశ్వాసమును బట్టి, ప్రభువు వారికి శక్తి ననుగ్రహించెను. మరియు వారు చెరసాల నుండి తిన్నగా బయటకు వచ్చిరి మరియు వారి బంధకముల నుండి వారు విడిపించబడిరి. మరియు చెరసాల నేలకు కూలెను. మరియు ఆల్మా మరియు అమ్యులెక్ తప్ప గోడల మధ్యనున్న ప్రతి ఆత్మ సంహరింపబడెను. మరియు వారు తిన్నగా పట్టణము లోనికి వచ్చిరి.

29 ఇప్పుడు జనులు ఒక గొప్ప శబ్దము విని-యుండి దానికి కారణము తెలుసుకొనుటకు సమూహములుగా కలసి పరుగెత్తి వచ్చిరి మరియు వారు ఆల్మా మరియు అమ్యులెక్‌లను చెరసాలలో నుండి బయటికి వచ్చుట మరియు దాని గోడలు నేలకు కూలియుండుట చూచినపుడు వారు మిక్కిలి భీతి చెందిరి మరియు రెండు సింహముల నుండి ఒక మేక తన పిల్లలతో పారిపోవునట్లుగా ఆల్మా మరియు అమ్యులెక్‌ల నుండి పారిపోయిరి. మరియు వారు ఆ విధముగా ఆల్మా మరియు అమ్యులెక్‌ల సన్నిధి నుండి పారిపోయిరి.

## అధ్యాయము 15

*ఆల్మా మరియు అమ్యులెక్ సైడమ్ నకు వెళ్ళుదురు మరియు ఒక సంఘమును స్థాపించుదురు—ఆల్మా, జీజ్రామ్‌ను స్వస్థపరచును. అతడు సంఘమందు చేరును—అనేకులు బాప్తీస్మము పొందుదురు మరియు సంఘము వృద్ధిచెందును ఆల్మా మరియు అమ్యులెక్ జారహెమ్లకు వెళ్ళుదురు. సుమారు క్రీ. పూ. 81. సం.*

మరియు ఇది జరిగెను, ఆల్మా మరియు అమ్యులెక్ పట్టణము నుండి బయటకు వెడలిపోవలెనని ఆజ్ఞాపించబడిరి. మరియు వారు వెడలిపోయిరి మరియు సైడమ్ యొక్క దేశము లోనికి కూడ వచ్చిరి. మరియు ఇదిగో, ఆల్మా యొక్క మాటల యందు వారు విశ్వసించి నందుకు బయటికి త్రోసి వేయబడి మరియు రాళ్ళతో కొట్టబడి అమ్మోనైహా యొక్క దేశము నుండి బయటికి వెడలిపోయిన ఆ జనులందరినీ వారు అక్కడ కనుగొనిరి.

2 మరియు వారు వారి యొక్క భార్యలు మరియు పిల్లలకు జరిగినదంతయు మరియు వారిని గూర్చి కూడ మరియు వారి విడుదల యొక్క శక్తిని గూర్చి వారికి తెలియజేసిరి.

3 మరియు ఇంకను జీజ్రామ్ ఒక కాలుచున్న జ్వరముతో సైడమ్ వద్ద పడియుండెను. అది అతని దుర్మార్గమును బట్టి, అతని మనస్సు యొక్క గొప్ప శ్రమల ద్వారా కలిగెను. ఏలయనగా ఆల్మా మరియు అమ్యులెక్ ఇక లేరని అతడు తలంచెను మరియు అతని దుర్నీతిని బట్టి, వారు సంహరింప-బడిరని అతడు తలచెను. మరియు అది ఎట్టి విడుదల లేక మిక్కిలి తీవ్రమగు వరకు ఈ గొప్ప పాపము మరియు అతని ఇతర పాపములు, అతని మనస్సును వేధించెను. కాబట్టి అతడు మండు-చున్న వేడిలో కాలిపోవుట మొదలుపెట్టెను.

4 ఇప్పుడు అతడు ఆల్మా మరియు అమ్యులెక్, సైడమ్ యొక్క దేశమందు ఉన్నారని వినినప్పుడు, అతని హృదయము ధైర్యము తెచ్చుకొనుటకు ప్రారంభించెను. మరియు వారు అతని యొద్దకు రావలెనని కోరుచూ, అతడు వెంటనే వారికి ఒక సందేశమును పంపెను.

5 మరియు ఇది జరిగెను, వారికి అతడు పంపిన సందేశమునకు లోబడి, వారు వెంటనే వెళ్ళిరి. మరియు వారు జీజ్రామ్ వద్దకు ఇంటి లోనికి వెళ్ళిరి. మరియు వారు అతనిని మంచము పైన రోగిగా, ఒక కాలుచున్న జ్వరముతో చాల బలహీనముగా కనుగొనిరి మరియు అతని యొక్క దుర్నీతుల కారణము చేత అతని మనస్సు కూడ అధికముగా బాధింపబడెను. మరియు అతడు, వారిని చూచి-నపుడు, అతడు తన చేతిని ముందుకు చాపెను మరియు వారు అతనిని, స్వస్థపరచవలెనని వారిని కోరెను.

6 మరియు ఇది జరిగెను, ఆల్మా అతనిని చేతితో పట్టుకొని అతనితో చెప్పెను: విమోచన కొరకు క్రీస్తు యొక్క శక్తి యందు నీవు నమ్ముచున్నావా?

7 మరియు అతడు, సమాధానమిచ్చి మరియు

చెప్పెను: అవును నీవు బోధించిన మాటలన్నిటినీ నేను నమ్ముచున్నాను.

8 మరియు ఆల్మా చెప్పెను: నీవు క్రీస్తు యొక్క విమోచన యందు విశ్వాసముంచిన యెడల నీవు స్వస్థపడగలవు.

9 మరియు అతడు, చెప్పెను: అవును నీ మాటలను బట్టి, నేను విశ్వసించుచున్నాను.

10 మరియు అప్పుడు ఆల్మా ప్రభువునకు, ఎలుగెత్తి చెప్పెను: మా దేవుడవైన ఓ ప్రభువా, ఈ మనుష్యుని పై కనికరము చూపుము మరియు క్రీస్తు యందున్న, అతని విశ్వాసమును బట్టి, అతనిని స్వస్థపరచుము.

11 మరియు ఆల్మా ఈ మాటలను చెప్పినప్పుడు, జీజ్రొమ్ అతని పాదముల పైన నిలువబడెను. మరియు నడచుటకు మొదలుపెట్టెను మరియు జనులందరి గొప్ప ఆశ్చర్యమునకు ఇది జరిగెను మరియు దీని సమాచారము సైడమ్ యొక్క సమస్త దేశమంతట వెళ్ళెను.

12 మరియు ఆల్మా, జీజ్రొమ్‌నకు ప్రభువు నామమున బాప్తిస్మమిచ్చెను. మరియు ఆ సమయము నుండి, అతడు జనులకు బోధించుట ప్రారంభించెను.

13 మరియు ఆల్మా, సైడమ్ యొక్క దేశమందు ఒక సంఘమును స్థాపించెను. మరియు బాప్తిస్మము పొందుటకు కోరిన వారందరికి, బాప్తిస్మమిచ్చుటకు దేశమందు యాజకులను మరియు ఉపదేశకులను ప్రతిష్ఠించెను.

14 మరియు ఇది జరిగెను, వారు అనేకులుండిరి. ఏలయనగా సైడమ్ చుట్టూ ఉన్న ప్రాంతమంతటి నుండి వారు గుంపులుగా వచ్చి మరియు బాప్తిస్మము పొందిరి.

15 కానీ అమ్మోనైహా యొక్క దేశములో ఉన్న జనులు, వారు ఇంకను ఒక కఠిన హృదయము కలిగి మరియు ఒక మెడబిరుసు జనులుగా నిలిచియుండిరి మరియు ఆల్మా మరియు అమ్యులెక్ యొక్క శక్తి యంతయు అపవాదిదని చెప్పుచూ వారు తమ పాపముల విషయమై పశ్చాత్తాపము పొందలేదు. ఏలయనగా వారు నీహోర్ యొక్క వృత్తికి చెందినవారు మరియు వారి యొక్క పాపములను గూర్చి పశ్చాత్తాపమందు విశ్వాసముంచలేదు.

16 మరియు ఇది జరిగెను, ఆల్మా మరియు అమ్యులెక్. అమ్యులెక్ తన సమస్త బంగారమును, వెండి మరియు తన ప్రశస్థవస్తువులను అమ్మోనైహా దేశమందున్నట్టి వాటిని, దేవుని యొక్క వాక్యము నిమిత్తము వదలివేసిన వాడై మరియు ఒకప్పటి, అతని స్నేహితులు మరియు అతని తండ్రి మరియు అతని బంధువుల చేత కూడ తిరస్కరించబడెను.

17 కాబట్టి ఆల్మా సైడమ్ వద్ద ఒక సంఘమును స్థాపించిన తరువాత ఒక గొప్ప నియంత్రణ చూచియుండి మరియు జనులు వారి హృదయముల యొక్క గర్వము విషయములో నియంత్రణ చేయబడిరని మరియు దేవుని యెదుట తమను తగ్గించుకొనుటకు మొదలు పెట్టిరని మరియు వారు సాతాను నుండి మరియు మరణము నుండి మరియు నాశనము నుండి విడిపించబడునట్లు నిరంతరము కనిపెట్టుచూ మరియు ప్రార్థించుచూ, బలిపీఠము యెదుట దేవుని ఆరాధించుటకు పరిశుద్ధాలయముల వద్ద తమను సమకూడుకొనుటకు మొదలుపెట్టిరని చూచిరి.

18 ఇప్పుడు నేను చెప్పినట్లు ఈ కార్యములన్నిటినీ, ఆల్మా చూచి యుండెను. కాబట్టి అతడు అమ్యులెక్‌ను తీసుకొనెను. మరియు జారహెమ్ల యొక్క దేశమునకు వచ్చెను. మరియు అతనిని తన స్వంత ఇంటికి తీసుకొని వెళ్ళెను. మరియు అతని శ్రమల యందు అతనికి పరిచర్య చేసెను. మరియు అతనిని ప్రభువు నందు బలపరచెను.

19 మరియు ఆ విధముగా నీఫై యొక్క జనుల పైన న్యాయాధిపతుల పరిపాలన యొక్క పదవ సంవత్సరము ముగిసెను.

## అధ్యాయము 16

*లేమనీయులు అమ్మోనైహా యొక్క జనులను నాశనము చేయుదురు—జోరమ్, నీఫైయులను, లేమనీయుల పైన విజయమునకు నడిపించును—ఆల్మా మరియు అమ్యులెక్ మరియు ఇతరులనేకులు వాక్యమును బోధించుదురు—తన పునరుత్థానము తరువాత క్రీస్తు, నీఫైయులకు కనిపించునని వారు బోధించుదురు. సుమారు క్రీ.పూ. 81—77. సం.*

మరియు ఇది జరిగెను, నీఫై యొక్క జనుల పైన న్యాయాధిపతుల పరిపాలన యొక్క పదకొండవ

సంవత్సరమందు, రెండవ నెల యొక్క అయిదవ దినమున, జారహెమ్ల యొక్క దేశమందు అధిక సమధానము అక్కడ ఉండెను, కొన్ని సంవత్సరముల వరకు, పదకొండవ సంవత్సరము నందు రెండవ నెల అయిదవ దినము వరకు కూడ, అక్కడ ఎట్టి యుద్ధములు మరియు వివాదములు లేక యుండిన తరువాత దేశమంతటా వినబడిన యుద్ధమును గూర్చిన ఒక నినాదముండెను.

2 ఏలయనగా ఇదిగో, లేమనీయుల సైన్యములు అరణ్యము వైపు నుండి, దేశము యొక్క సరిహద్దులలోనికి అమ్మోనైహా పట్టణము లోనికి కూడ వచ్చియుండెను. మరియు జనులను సంహరించుటకు మరియు పట్టణమును నాశనము చేయుటకు మొదలుపెట్టెను.

3 మరియు ఇప్పుడు ఇది జరిగెను, దేశము నుండి వారిని బయటికి తరిమి వేయుటకు తగినంత సైన్యమును నీఫైయులు కూర్చక ముందే, వారు అమ్మోనైహా పట్టణమందున్న జనులను మరియు నోవహ్ యొక్క సరిహద్దుల చుట్టూ కొందరిని కూడ నాశనము చేసిరి. మరియు ఇతరులను అరణ్యములోనికి దాసులుగా తీసుకొనిపోయిరి.

4 ఇప్పుడు ఇది జరిగెను, అరణ్యము లోనికి దాసులుగా తీసుకొని పోబడిన వారిని పొందుటకు నీఫైయులు కోరిక కలిగియుండిరి.

5 కాబట్టి నీఫైయుల యొక్క సైన్యముల పైన ముఖ్య అధికారిగా నియమింపబడిన వాడు (మరియు అతని పేరు జోరమ్ మరియు అతనికి, లీహై మరియు ఆహా అను ఇద్దరు కుమారులుండిరి)—ఇప్పుడు జోరమ్ మరియు అతని ఇద్దరు కుమారులు, ఆల్మా సంఘము పైన ప్రధాన యాజకుడైయున్నాడని ఎరిగి మరియు అతడు, ప్రవచనము యొక్క ఆత్మను కలిగియున్నాడని వినియుండిరి. కాబట్టి వారు అతని యొద్దకు వెళ్ళిరి మరియు లేమనీయుల చేత దాసులుగా తీసుకొనబడిన, తమ సహోదరుల యొక్క అన్వేషణలో వారు అరణ్యములోనికి, ఎటు వెళ్ళవలెనని ప్రభువు కోరుచున్నాడో తెలుసుకొనుటకు అతని నుండి విచారించిరి.

6 మరియు ఇది జరిగెను, ఆ విషయమును గూర్చి, ఆల్మా ప్రభువు యొద్ద విచారించెను. మరియు ఆల్మా తిరిగి వచ్చెను మరియు వారితో చెప్పెను: ఇదిగో, దక్షిణ అరణ్యమందు మాంటై దేశము యొక్క సరిహద్దులకు అవతల దూరముగా లేమనీయులు సిదోన్ నదిని దాటుదురు. మరియు ఇదిగో, అక్కడ సిదోన్ నది యొక్క తూర్పున మీరు వారిని కలుసుకొందురు మరియు అక్కడ లేమనీయుల చేత దాసులుగా తీసుకొనబడిన మీ యొక్క సహోదరులను ప్రభువు మీకు అప్పగించును.

7 మరియు ఇది జరిగెను, జోరమ్ మరియు అతని కుమారులు వారి యొక్క సైన్యములతో సిదోన్ నదిని దాటిరి. మరియు సిదోన్ నది యొక్క తూర్పు వైపున ఉన్న దక్షిణ అరణ్యములోనికి మాంటై యొక్క సరిహద్దులకు అవతలకు దూరముగా నడచిపోయిరి.

8 మరియు వారు లేమనీయుల సైన్యముల పైకి వచ్చిరి. మరియు లేమనీయులు చెదరిపోయి మరియు అరణ్యములోనికి తరుమబడిరి. మరియు లేమనీయుల చేత దాసులుగా తీసుకొనిపోబడిన, వారి యొక్క సహోదరులను వారు తీసుకొనిరి. మరియు దాసులుగా తీసుకొనబడిన వారిలో ఏ ఒక్క ఆత్మయు నశించి యుండ లేదు మరియు వారు తమ స్వంత దేశములను స్వాధీన పరచుకొనుటకు తమ సహోదరుల ద్వారా తీసుకొనిరాబడిరి.

9 మరియు ఆ విధముగా న్యాయాధిపతుల యొక్క పదకొండవ సంవత్సరము ముగిసెను. లేమనీయులు దేశము నుండి బయటికి తరిమి వేయబడి యుండి మరియు అమ్మోనైహా యొక్క జనులు నాశనము చేయబడిరి. అంతేకాకుండా, అమ్మోనిహయుల యొక్క జీవించుచున్న ప్రతి ఆత్మ నాశనము చేయబడెను. మరియు దాని యొక్క గొప్పతనమును బట్టి, దేవుడు నాశనము చేయలేడని వారు చెప్పిన వారి యొక్క గొప్ప పట్టణము కూడ.

10 కానీ ఇదిగో, అది ఒక్క దినమందే నిర్మానుష్యముగా విడువబడెను మరియు శవములు కుక్కలు మరియు అరణ్యము యొక్క అడవి మృగముల చేత ఆరగించబడెను.

11 అయినప్పటికినీ అనేక దినముల తరువాత వారి యొక్క మృతదేహములు భూముఖము పైన కుప్పగా పోయబడెను. మరియు వారు ఒక పలుచని ఆచ్ఛాదనమును కప్పిరి. మరియు ఇప్పుడు దాని యొక్క వాసన ఎంత గొప్పదనగా, జనులు అనేక

సంవత్సరముల పాటు అమ్మోనైహా యొక్క దేశమును స్వాధీన పరచుకొనుటకు లోనికి వెళ్ళలేదు. మరియు అది నీహోర్‌ల యొక్క శిధిల-మని పిలువబడెను. ఏలయనగా వారు నీహోర్ యొక్క వృత్తివారు, వారు సంహరింపబడిరి. మరియు వారి యొక్క దేశములు శిధిలముగా నిలిచెను.

12 మరియు నీఫై యొక్క జనుల పైన న్యాయాధిపతుల పరిపాలన యొక్క పదునాలుగవ సంవత్సరము వరకు లేమనీయులు, నీఫైయులకు వ్యతిరేకముగా యుద్ధము చేయుటకు తిరిగి రాలేదు మరియు ఆ విధముగా మూడు సంవత్సరముల పాటు నీఫై యొక్క జనులు దేశమంతటిలో నిరంతరమైన సమాధానమును కలిగియుండిరి.

13 మరియు ఆల్మా మరియు అమ్యులెక్ యూదుల పద్ధతిని బట్టి, కట్టబడిన వారి యొక్క దేవాలయములందు మరియు వారి యొక్క పరిశుద్ధా-లయములందు మరియు వారి యొక్క సమాజ-మందిరములందు కూడ జనులకు పశ్చాత్తాపమును బోధించుచూ ముందుకు వెళ్ళిరి.

14 మరియు వారి యొక్క మాటలను ఎంత మంది ఆలకించిరో వారు దేవుని యొక్క వాక్యమును వ్యక్తుల యొక్క ఎట్టి పక్షపాతము లేకుండా నిరంతరము వారికి బోధించిరి.

15 మరియు ఆ విధముగా సమస్త దేశమంతటా వాక్యమును బోధించుటకు, ఆల్మా మరియు అమ్యులెక్ మరియు ఆ పనికి ఎన్నుకొనబడిన అనేక అధికమైన వారు కూడ ముందుకు వెళ్ళిరి. మరియు సంఘము యొక్క స్థాపన దేశ-మందంతటను, చుట్టూనున్న సమస్త ప్రాంతము-లలో, నీఫైయుల యొక్క సమస్త జనుల మధ్య వ్యాపించెను.

16 మరియు వారి మధ్య ఎట్టి అసమానత్వము లేదు. ఆయన రాకడ సమయమున వారి మధ్య బోధింపబడవలసిన వాక్యమును అంగీకరించుటకు మనుష్య సంతానము యొక్క మనస్సులను సిద్ధ పరచుటకు, లేక వారి యొక్క హృదయములను సిద్ధ పరచుటకు—

17 వారు వాక్యమునకు వ్యతిరేకముగా కఠిన పరచబడకూడదని, వారు అవిశ్వాసులుగా ఉండి మరియు నాశనమునకు పోరాదని, కానీ నిజమైన ద్రాక్షావల్లికి ఒక కొమ్మ అంటు కట్టబడినట్లు, వాక్యమును సంతోషముతో వారు అంగీకరించ-వలెనని, వారి యొక్క దేవుడైన ప్రభువు యొక్క విశ్రాంతి లోనికి, వారు ప్రవేశించవలెనని దేశము యొక్క ముఖమంతటి పైన, ప్రభువు తన ఆత్మను కుమ్మరించెను.

18 ఇప్పుడు జనుల మధ్య ముందుకు వెళ్ళిన ఆ యాజకులు ఈ క్రియలు ఇట్లుండరాదని, సమస్త అబద్ధములు మరియు మోసములను మరియు అసూయలను మరియు ద్వేషము మరియు దూషణలు మరియు దొంగతనము, దోచుకొనుట, కొల్లగొట్టుట, నరహత్య, వ్యభిచారము జరిగించుట మరియు సమస్త విధములైన కామాతురతకు వ్యతిరేకముగా బోధించిరి.

19 త్వరలో రాబోవు పరిణామములను ముందుకు పట్టుకొని, మరిముఖ్యముగా దేవుని యొక్క కుమారుని యొక్క రాకడను. ఆయన శ్రమలు మరియు మరణము మరియు మృతుల యొక్క పునరుత్థానమును కూడ ముందుకు పట్టుకొనిరి.

20 మరియు జనులలో అనేకులు, దేవుని యొక్క కుమారుడు ఎక్కడ రావలెనని, ఆ స్థలమును గూర్చి ప్రశ్నించిరి. మరియు ఆయన వారికి ఆయన పునరుత్థానము తరువాత కనిపించునని బోధింప-బడిరి. మరియు దీనిని జనులు గొప్ప సంతోషము మరియు ఆనందముతో ఆలకించిరి.

21 మరియు సమస్త దేశమందంతటా సంఘము స్థాపించబడిన తరువాత—అపవాది పైన విజయము పొందియుండి మరియు దేశమంతటా, దేవుని యొక్క వాక్యము దాని పవిత్రతలో బోధింపబడి మరియు ప్రభువు జనుల పైన, తన ఆశీర్వాదములు కుమ్మరించుచుండగా—ఆ విధముగా, నీఫై యొక్క జనుల పైన న్యాయాధిపతుల పరిపాలన యొక్క పదునాలుగవ సంవత్సరము ముగిసెను.

---

దేవుని వాక్యము నిమిత్తము రాజ్యమునకైన వారి యొక్క హక్కులను తిరస్కరించి మరియు లేమనీయులకు బోధించుటకు నీఫై యొక్క దేశమునకు ఎక్కివెళ్ళిన మోషైయ కుమారుల యొక్క వృత్తాంతము. వారి యొక్క శ్రమలు మరియు విడుదల—ఆల్మా యొక్క గ్రంథమును బట్టి.

*17 నుండి 27 అధ్యాయములు కలిగి యున్నది.*

## అధ్యాయము 17

*మోషైయ కుమారులు ప్రవచనము మరియు ప్రకటన యొక్క ఆత్మను కలిగియున్నారు—లేమనీయులకు వాక్యమును ప్రకటించుటకు వారు తమ వేరొక మార్గమున వెళ్ళుదురు—ఇష్మాయెల్ యొక్క దేశమునకు అమ్మోన్ వెళ్ళును మరియు రాజైన లమోనై యొక్క సేవకుడగును— రాజు యొక్క మందలను అమ్మోన్ రక్షించును మరియు అతని శత్రువులను సీబస్ యొక్క జలముల వద్ద సంహరించును. 1–3 వచనములు సుమారు క్రీ. పూ. 77. 4 వచనము సుమారు క్రీ. పూ. 91–77. మరియు 5–39 వచనములు సుమారు క్రీ. పూ. 91. సం.*

మరియు ఇప్పుడు ఇది జరిగెను; ఆల్మా, గిడియన్ యొక్క దేశము నుండి దక్షిణము వైపు మాంటై యొక్క దేశమునకు దూరముగా ప్రయాణము చేయుచుండగా ఇదిగో, అతని ఆశ్చర్యమునకు అతడు జార‌హెమ్ల యొక్క దేశము వైపునకు ప్రయాణము చేయుచున్న మోషైయ యొక్క కుమారులను కలుసుకొనెను.

2 ఇప్పుడు దేవదూత మొదట అతనికి కనబడిన సమయమున, మోషైయ యొక్క ఈ కుమారులు ఆల్మాతో నుండిరి. కాబట్టి తన సహోదరులను చూచినందున ఆల్మా అత్యధికముగా సంతోషించెను. మరియు వారు ఇంకను ప్రభువు నందు అతని సహోదరులుగా ఉన్నారన్నది అతని సంతోషమును అధికం చేసెను. అవును మరియు వారు సత్యము యొక్క జ్ఞానమందు బలముగా ఎదిగిరి. ఏలయనగా వారు స్థిరమైన తెలివిగల మనుష్యులై-యుండిరి మరియు దేవుని యొక్క వాక్యమును వారు తెలుసుకొనునట్లు లేఖనములను వారు శ్రద్ధగా పరిశీలించిరి.

3 కానీ అంతయూ ఇదే కాదు. వారు తమను అధికమైన ప్రార్థన మరియు ఉపవాసమునకు అప్పగించుకొనిరి. కాబట్టి వారు ప్రవచనము యొక్క ఆత్మ మరియు పకటన యొక్క ఆత్మను కలిగి యుండిరి. మరియు వారు బోధించినప్పుడు వారు దేవుని యొక్క శక్తి మరియు అధికారముతో బోధించిరి.

4 మరియు సత్యము యొక్క జ్ఞానమునకు అనేకులను తెచ్చుటలో, అధిక జయము కలిగి యుండి, వారు లేమనీయులకు దేవుని యొక్క వాక్యమును పదునాలుగు సంవత్సరముల పాటు బోధించుచుండిరి. అవును వారి మాటల యొక్క శక్తి ద్వారా అనేకులు, ఆయన నామమున ప్రార్థన చేయుటకు మరియు ఆయన యెదుట తమ పాపములు ఒప్పుకొనుటకు, దేవుని యొక్క బలి-పీఠము యెదుటికి తేబడిరి.

5 ఇప్పుడు వారి యొక్క ప్రయాణములలో వారిని అనుసరించిన పరిస్థితులు ఇవి. ఏలయనగా వారు అనేక శ్రమలు కలిగి యుండిరి. వారు శరీరమందు మరియు మనస్సునందు, ఉదాహరణకు ఆకలి, దాహము మరియు అలసట మరియు ఆత్మ యందు, అధిక శ్రమను పొంది వారు కూడ అధికముగా బాధ పడిరి.

6 ఇప్పుడు ఇవి వారి యొక్క ప్రయాణములు: న్యాయాధిపతుల యొక్క మొదటి సంవత్సరములో తమ తండ్రియైన మోషైయను విడిచి వెళ్ళిన తరువాత వారి యొక్క తండ్రి వారి పైన ఉంచుటకు కోరిన రాజ్యమును తిరస్కరించిన తరువాత, మరియు జనుల యొక్క మనస్సులు కూడ ఇదియే అయి ఉండెను.

7 అయినప్పటికినీ వారు జార‌హెమ్ల యొక్క దేశము నుండి బయటికి వెడలిపోయిరి. మరియు తమ ఖడ్గములు మరియు తమ బల్లెములు మరియు తమ విల్లులను మరియు తమ బాణము-లను మరియు తమ వడిసెలలను తీసుకొనిరి. మరియు వారు అరణ్యములో ఉన్నప్పుడు తమ కొరకు ఆహారము సిద్ధము చేసుకొనునట్లు దీనిని వారు చేసిరి.

8 మరియు ఆ విధముగా లేమనీయులకు, దేవుని యొక్క వాక్యమును బోధించుటకు, నీఫై యొక్క దేశమునకు ఎక్కి వెళ్ళుటకు, వారు ఎన్నుకొనిన వారి యొక్క సంఖ్యలతో వారు అరణ్యములోనికి వెడలిపోయిరి.

9 మరియు ఇది జరిగెను, అరణ్యమందు అనేక దినములు వారు ప్రయాణము చేసిరి. మరియు అధికముగా ఉపవాసముండిరి. మరియు అది సాధ్యమైతే వారి యొక్క సహోదరులైన లేమనీయులను సత్యము యొక్క జ్ఞానమునకు సరియైనవి కాని వారి యొక్క పితరుల ఆచారముల యొక్క హీనత్వము నుండి జ్ఞానమునకు

తెచ్చుటకు దేవుని యొక్క హస్తములలో వారు ఒక
సాధనముగా ఉండునట్లు, వారితో వెళ్ళుటకు
మరియు వారితో నిలిచియుండుటకు, ఆయన
ఆత్మ యొక్క ఒక భాగమును, ప్రభువు వారికి
అనుగ్రహించవలెనని ప్రార్థించిరి.
10 మరియు ఇది జరిగెను, ప్రభువు వారిని తన
ఆత్మతో దర్శించెను మరియు వారితో చెప్పెను:
ఓదార్చబడుడి. మరియు వారు ఓదార్చబడిరి.
11 మరియు ప్రభువు వారికి కూడా చెప్పెను: మీ
సహోదరులైన లేమనీయుల మధ్యన ముందుకు
వెళ్ళుడి మరియు నా యొక్క వాక్యమును
స్థాపించుడి, అయినప్పటికినీ నా యందు మీరు
మంచి ఉదాహరణను వారి యొక్క ముందు
చూపునట్లు మీరు దీర్ఘశాంతము మరియు శ్రమల
యందు సహనము కలిగి యుందురు మరియు
నేను అనేక ఆత్మల యొక్క రక్షణ కొరకు మిమ్ము నా
చేతులలో ఒక సాధనముగా చేయుదును.
12 మరియు ఇది జరిగెను, మోషైయ యొక్క
కుమారులు మరియు వారితోనున్న వారి యొక్క
హృదయములు కూడ, దేవుని యొక్క వాక్యమును
వారికి ప్రకటించుటకు లేమనీయుల యొద్దకు
వెళ్ళుటకు ధైర్యము తెచ్చుకొనెను.
13 మరియు ఇది జరిగెను, లేమనీయుల దేశము
యొక్క సరిహద్దులలోనికి వారు వచ్చి చేరి-
నప్పుడు, వారు తమను విభజించుకొని మరియు
వారి యొక్క కోత సమీపమున తిరిగి వారు
కలుసుకొనవలెనని, ప్రభువు నందు విశ్వసించుచు,
ఒకని నుండి మరియొకడు విడిపోయిరి.
ఏలయనగా వారు చేయుటకు మొదలు పెట్టిన పని,
గొప్పదని తలంచిరి.
14 మరియు నిశ్చయముగా అది గొప్పదై
యుండెను. ఏలయనగా వారు ఒక అడవి
మనుష్యులైన మరియు ఒక కఠినపరచబడిన
మరియు ఒక రౌద్రులైన జనులకు దేవుని యొక్క
వాక్యమును బోధించుటకు పూనుకొనిరి.
నీఫైయులను హత్యచేయుట యందు మరియు
వారిని దోచుకొని మరియు కొల్లగొట్టుట యందు
ఆనందించు జనులు. మరియు వారి యొక్క
హృదయములు ధనము పైన లేక బంగారము లేక
వెండి మరియు ప్రశస్థమైన రాళ్ళపైన ఉంచబడినవి.
అయినప్పటికినీ వాటి కొరకు తమ స్వంత
చేతులతో వారు పని చేయనవసరము లేకుండా,
హత్య చేయుట మరియు కొల్లగొట్టుట ద్వారా, ఈ
వస్తువులను సంపాదించవలెనని వారు కోరిరి.
15 ఆ విధముగా, వారు చాల సోమరియైన
జనులు. వారిలో చాల మంది విగ్రహములను
ఆరాధించిరి. మరియు వారి తండ్రుల యొక్క
ఆచారములను బట్టి, దేవుని యొక్క శాపము వారి
మీదికి వచ్చెను. అయినప్పటికినీ పశ్చాత్తాపము
యొక్క షరతుల పైన, ప్రభువు యొక్క
వాగ్దానములు వారికి అందించబడెను.
16 కాబట్టి బహుశ వారు, వారిని పశ్చాత్తాపము-
నకు తేగలరేమో, బహుశ వారు విమోచన
ప్రణాళికను ఎరుగుటకు వారిని తేగలరేమో-
ననునదే మోషైయ కుమారులు, ఆ పనికి పూను-
కొనుటకు కారణమైయున్నది.
17 కాబట్టి వారు తమను ఒకని నుండి ఒకడు
వేరుపరచుకొని మరియు ప్రతి మనుష్యుడు
ఒంటరిగా, అతనికి ఇవ్వబడిన దేవుని యొక్క
వాక్యము మరియు శక్తిని బట్టి, వారి మధ్య
ముందుకు వెళ్ళిరి.
18 ఇప్పుడు అమ్మోన్ వారి యొక్క మధ్యన
ముఖ్యుడైయుండెను లేక ముఖ్యముగా అతడు
వారికి పరిచర్యచేసెను. మరియు వారి యొక్క
వేర్వేరు స్థానములను బట్టి, వారిని ఆశీర్వదించి
వారికి దేవుని యొక్క వాక్యమును బోధించి లేక
అతడు వెడలిపోవుటకు ముందు, వారికి పరిచర్య-
చేసిన తరువాత అతడు వారి యొద్ద నుండి
వెడలిపోయెను. మరియు ఆ విధముగా వారు దేశ-
మందంతటా వారి యొక్క వివిధ ప్రయాణములు
చేసిరి.
19 మరియు అమ్మోన్, ఇష్మాయెల్ యొక్క
దేశమునకు వెళ్ళెను. ఆ దేశము ఇష్మాయెల్ యొక్క
కుమారులను బట్టి, పిలువబడెను. వారు కూడ
లేమనీయులైరి.
20 మరియు అమ్మోన్, ఇష్మాయెల్ యొక్క
దేశమును ప్రవేశించగా, వారి యొక్క చేతులలో
పడిన నీఫైయులనందరినీ బంధించుట మరియు
వారిని రాజు వద్దకు తీసుకొనిపోవుట వారి యొక్క
ఆచారము. కాబట్టి లేమనీయులు అతనిని పట్టు-
కొని మరియు అతనిని బంధించిరి. మరియు
ఆ విధముగా అతని చిత్తము మరియు

సంతోషమును బట్టి, వారిని సంహరించుటకు లేక వారిని దాస్యములో కొనసాగించుటకు, లేక వారిని చెరసాలలో వేయుటకు, లేక వారిని అతని దేశము నుండి బయటికి గెంటి వేయుటకు, అది రాజు యొక్క కోరికకు వదలివేయబడెను.

21 మరియు ఆ విధముగా అమ్మోన్, ఇష్మాయెల్ యొక్క దేశముపైనున్న రాజు యెదుటకు తీసుకొనిపోబడెను. మరియు అతడు, ఇష్మాయెల్ యొక్క వంశస్థుడైయుండెను. మరియు అతని పేరు లమోనై.

22 మరియు లేమనీయుల మధ్య, లేక అతని జనుల మధ్య, దేశమందు నివసించుట అతని కోరికయై యున్నదాయని రాజు అమ్మోన్‌ను ప్రశ్నించెను.

23 మరియు అమ్మోన్ అతనితో చెప్పెను: అవును నేను ఈ జనుల మధ్య ఒక కాలము పాటు నివసించుటకు కోరుచున్నాను. అవును మరియు బహుశ నేను మరణించు దినమువరకు.

24 మరియు ఇది జరిగెను, అమ్మోన్ యెడల రాజైన లమోనై అధికముగా సంతోషించెను. మరియు అతని బంధకములు వదులు చేయబడునట్లు చేసెను; మరియు అమ్మోన్ అతని కుమార్తెలలో ఒకరిని భార్యగా చేసుకొనవలెనని అతడు కోరెను.

25 కానీ అమ్మోన్ అతనితో చెప్పెను: కాదు, గాని నేను నీ యొక్క సేవకునిగా ఉండెదను. కాబట్టి అమ్మోన్ రాజైన లమోనైకి ఒక సేవకుడయ్యెను. మరియు ఇది జరిగెను, లేమనీయుల యొక్క ఆచారమును బట్టి, లమోనై యొక్క మందలను కాయుటకు, అతడు ఇతర సేవకుల మధ్య ఉంచబడెను.

26 మరియు అతడు, రాజు యొక్క సేవలో మూడు దినములు ఉన్న తరువాత అతడు లమానీయ సేవకులతో ఉండి వారి యొక్క మందలతో సీబస్ యొక్క జలమని పిలువబడిన, జలముల యొక్క స్థలమునకు వెళ్ళుచూ ఉండగా మరియు అవి నీటిని తీసుకొనునట్లు లేమనీయులందరు తమ మందలను అక్కడికి తీసుకొని పోవుదురు.

27 కాబట్టి అమ్మోన్ మరియు రాజు యొక్క సేవకులు తమ మందలను, ఈ నీటి స్థలమునకు తోలుకొనిపోవుచుండగా; ఇదిగో, నీటి కొరకు తమ మందలతో వచ్చిన లేమనీయుల యొక్క ఒక సంఖ్య నిలువబడిరి. మరియు అమ్మోన్ మరియు రాజు యొక్క సేవకుల యొక్క మందలను చెదరగొట్టిరి. మరియు వారు అవి అనేక త్రోవలను పారిపోవునంతగా వాటిని చెదరగొట్టిరి.

28 ఇప్పుడు రాజు యొక్క సేవకులు ఇట్లు చెప్పుచూ గొణగ సాగిరి: ఇప్పుడు ఈ మనుష్యుల యొక్క దుర్మార్గమును బట్టి, వారి యొక్క మందలు చెదరగొట్టబడినవి కాబట్టి మన సహోదరులకు అతడు చేసియున్నట్టుగా, రాజు మనలను సంహరించును. మరియు ఇదిగో, మన మందలు ఇప్పటికే చెదరిపోయియున్నవని చెప్పుచూ వారు అధికముగా దుఃఖించుటకు మొదలుపెట్టిరి.

29 ఇప్పుడు సంహరింపబడుదుమన్న భయమును బట్టి, వారు దుఃఖించిరి. ఇప్పుడు అమ్మోన్ దీనిని చూచి నప్పుడు, అతని హృదయము అతనిలో సంతోషముతో ఉప్పొంగెను. ఏలయనగా అతడు చెప్పెను: నా మాటల యందు విశ్వసించుటకు నేను వారిని నడిపించునట్లు నా ఈ తోటి సేవకుల యొక్క హృదయములను నేను గెలుచునట్లును రాజునకు ఈ మందలను పునఃస్థాపించుటలో నేను నా ఈ తోటి-సేవకులకు నా శక్తిని లేక నా యందున్న శక్తిని చూపెదను.

30 మరియు ఇప్పుడు తన సహోదరులని, అతడు తలంచిన వారి శ్రమలను అతడు చూచినప్పుడు అమ్మోన్ యొక్క తలంపులు ఇవి.

31 మరియు ఇది జరిగెను, అతడు వారిని తన మాటల చేత పొగడి ఇట్లు చెప్పెను: నా సహోదరులారా ధైర్యముగా ఉండుడి మరియు మనము మందలను వెదకుటకు వెళ్ళుదము. మరియు మనము వాటిని సమకూర్చుదము మరియు వాటిని నీటి స్థలమునకు తిరిగి తెచ్చెదము. మరియు ఆ విధముగా మనము మందలను రాజు కొరకు భద్రపరచెదము. మరియు అతడు, మనలను సంహరించడు.

32 మరియు ఇది జరిగెను, వారు మందలను వెదకుచూ వెళ్ళిరి. మరియు వారు అమ్మోన్‌ను వెంబడించిరి. మరియు వారు అతి వేగముతో చొచ్చుకు పోయిరి మరియు రాజు యొక్క మందల ముందుకు చేరిరి. మరియు నీటి యొక్క స్థలమునకు వాటిని తిరిగి సమకూర్చి చేర్చిరి.

33 మరియు వారి యొక్క మందలను చెదర-
గొట్టుటకు ఆ మనుష్యులు తిరిగి నిలువబడిరి.
కానీ అమ్మోన్ తన సహోదరులకు చెప్పెను: అవి
పారిపోకుండునట్లు మందల చుట్టూ, చుట్టు-
కొనుడి. మరియు నేను వెళ్ళి మన మందలను
చెదరగొట్టునట్టి ఈ మనుష్యులతో పోరాడెదను.
34 కాబట్టి వారు అమ్మోన్ వారికి ఆజ్ఞాపించి-
నట్లు చేసిరి. మరియు అతడు ముందుకు వెళ్ళెను
మరియు సీబస్ యొక్క జలముల వద్ద నిలిచి-
యున్న వారితో పోరాడుటకు నిలిచెను. మరియు
వారు సంఖ్యలో కొద్దిగా లేరు.
35 కాబట్టి వారు అమ్మోన్‌కు భయపడలేదు.
ఏలయనగా వారి యొక్క ఇష్ఠమును బట్టి, ఆ
మనుష్యులలో ఒకడు అతనిని సంహరించగలడని
వారు తలంచిరి. ప్రభువు మోషైయకు ఆయన
కుమారులను వారి యొక్క శత్రువుల చేతుల నుండి
బయటికి, ఆయన విడిపించునని వాగ్దానము
చేసియున్నాడని వారెరుగరు, లేక ప్రభువును
గూర్చి వారేమియు ఎరుగరు. కాబట్టి వారు, వారి
సహోదరుల యొక్క నాశనమందు ఆనందించిరి.
మరియు ఈ కారణమును బట్టి, వారు రాజు యొక్క
మందలను చెదర గొట్టుటకు నిలువబడిరి.
36 కానీ అమ్మోన్ ముందుకు వెళ్ళెను మరియు
తన వడిసెలతో వారి పైకి రాళ్ళను విసరుట
ప్రారంభించెను. అవును గొప్ప బలముతో అతడు
వారి మధ్య వడిసెలతో రాళ్ళను విసిరెను. మరియు
ఆ విధముగా అతడు వారిలో కొంతమందిని
సంహరించెను. ఎంతగాననగా అతని శక్తికి
ఆశ్చర్యపడుటకు వారు ప్రారంభించిరి. అయి-
నప్పటికినీ సంహరింపబడిన వారి సహోదరుల
నిమిత్తము వారు కోపముగానుండిరి. మరియు
అతడు, కూలవలెనని వారు నిశ్చయించుకొనిరి.
కాబట్టి వారు, అతనిని తమ రాళ్ళతో కొట్ట లేక
పోయిరని చూచి, వారు గధలతో అతనిని
సంహరించుటకు ముందుకు వచ్చిరి.
37 కానీ ఇదిగో, అమ్మోన్‌ను కొట్టుటకు తన
గధను ఎత్తిన ప్రతి మనుష్యునిని అతడు తన
ఖడ్గముతో వారి యొక్క చేతులను నరికివేసెను.
ఏలయనగా అతడు వారి యొక్క చేతులను తన
ఖడ్గము యొక్క అంచుతో కొట్టుచు వారు ఆశ్చర్య-
పడుటకు ప్రారంభించునంతగా వారి యొక్క దెబ్బ-
లను తట్టుకొనెను. మరియు అతని యెదుట వారు
పారిపోవుటకు మొదలుపెట్టిరి. అవును వారు
సంఖ్యలో కొద్ది మంది కారు. మరియు అతడు,
తన చేతి యొక్క బలము చేత వారిని పారిపోవు-
నట్లు చేసెను.
38 ఇప్పుడు వారిలో ఆరుగురు వడిసెల ద్వారా
కూలిరి. కానీ అతడు తన ఖడ్గముతో వారి యొక్క
నాయకుని తప్ప మరి ఎవనిని సంహరించలేదు.
మరియు అతనికి వ్యతిరేకముగా ఎంతమంది
చేతులను ఎత్తిరో అంతమందిని అతడు నరికి-
వేసెను మరియు వారు కొద్దిమంది కారు.
39 మరియు అతడు, వారిని దూరముగా
తరిమివేసినప్పుడు అతడు తిరిగి వచ్చెను మరియు
వారు తమ మందలకు నీరు పెట్టిరి మరియు
వాటిని రాజు యొక్క పచ్చిక బయళ్ళకు తిరిగి
తీసుకొనిపోయిరి. మరియు అప్పుడు అతనిని
సంహరించుటకు చూచిన వారిని, అమ్మోన్ యొక్క
ఖడ్గము చేత నరికివేయబడిన హస్తములను
మోయుచూ రాజు యొద్దకు వెళ్ళిరి. మరియు వాటిని
వారు చేసిన క్రియల యొక్క సాక్ష్యము కొరకు
వారు రాజు యొద్దకు కొనిపోయిరి.

## అధ్యాయము 18

*అమ్మోన్ గొప్ప ఆత్మయని, రాజైన లమోనై తలంచును—అమ్మోన్ రాజుకు సృష్టిని గూర్చి, మనుష్యులతో దేవుని యొక్క వ్యవహారములను గూర్చి మరియు క్రీస్తు ద్వారా వచ్చు విమోచనను గూర్చి బోధించును—లమోనై విశ్వసించును మరియు చచ్చిన వానివలె నేలకుపడును. సుమారు క్రీ. పూ. 90. సం.*

మరియు ఇది జరిగెను, రాజైన లమోనైకి తన
సేవకులు లేచి నిలువబడి మరియు ఆ విషయమును
వారు చూచిన క్రియలన్నిటిని గూర్చి సాక్ష్యమిచ్చు-
నట్లు చేసెను.
2 మరియు వారు అందరు చూచిన క్రియలకు
సాక్ష్యమిచ్చి తన మందలను భద్రపరచుట యందు
అమ్మోన్ యొక్క విశ్వాసమును గూర్చి మరియు
అతనిని సంహరించవలెనని కోరిన వారికి
వ్యతిరేకముగా పోరాడుట యందు, అతని గొప్ప
శక్తిని గూర్చి అతడు తెలుసుకొనినప్పుడు, అతడు
అధికముగా ఆశ్చర్యపడెను మరియు చెప్పెను:

నిశ్చయముగా ఇతడు ఒక మనుష్యుని కంటే
గొప్పవాడు. ఇదిగో, వారి యొక్క హత్యలను బట్టి,
ఈ జనుల పైన అట్టి గొప్ప శిక్షలను పంపు గొప్ప
ఆత్మ ఇతడే కాడా?
3 మరియు వారు రాజుకు సమాధానమిచ్చి
మరియు చెప్పిరి: అతడు గొప్ప ఆత్మయో, లేక ఒక
మనుష్యుడో మేమెరుగము. కానీ అతడు, రాజు
యొక్క శత్రువుల చేత సంహరింపబడలేడని ఇంత
మట్టుకు మేమెరుగుదుము. లేక అతని యొక్క
నేర్పరి తనము మరియు గొప్పశక్తిని బట్టి, అతడు
మాతో ఉన్నప్పుడు రాజు యొక్క మందలను
వారు చెదరగొట్టలేరు. కాబట్టి అతడు రాజునకు
స్నేహితుడైయున్నాడని మేమెరుగుదుము. మరియు
ఇప్పుడు ఓ రాజా ఒక మనుష్యుడు అట్టి గొప్ప
శక్తి కలిగియున్నాడని మేము విశ్వసించము.
ఏలయనగా అతడు సంహరింపబడలేడు.
4 మరియు ఇప్పుడు రాజు ఈ మాటలను విని-
నప్పుడు అతడు వారితో చెప్పెను: ఇప్పుడు
అతడు గొప్ప ఆత్మ అయ్యున్నాడని నేనెరుగుదును.
మరియు నేను మీ సహోదరులను చేసినట్లే నేను
మిమ్ములను సంహరించకుండునట్లు మీ ప్రాణము-
లను కాపాడుటకు ఈ సమయమున అతడు దిగి
వచ్చియున్నాడు. ఇప్పుడు ఎవరిని గూర్చి మన
పితరులు చెప్పియున్నారో ఆ గొప్ప ఆత్మ ఇదియే.
5 ఇప్పుడు తన తండ్రి నుండి పొందిన లమోనై
యొక్క సంప్రదాయము, ఇది ఒక గొప్ప ఆత్మయై
ఉన్నదని ఆ ఒక గొప్ప ఆత్మ యందు వారు
విశ్వసించినప్పటికినీ, వారు ఏమి చేసినను
సరియని వారు తలంచిరి. అయినప్పటికినీ తన
సేవకులను సంహరించుటలో తాను తప్పు చేసి-
యున్నానేమోయని లమోనై అధికముగా భయ-
పడుట ప్రారంభించెను.
6 ఏలయనగా వారి యొక్క మందలను నీటి
స్థలము వద్ద చెదర గొట్టిన వారి యొక్క
సహోదరులను బట్టి, అతడు వారిలో అనేకులను
సంహరించియుండెను; మరియు ఆ విధముగా వారి
యొక్క మందలు చెదరి యుండుటను బట్టి, వారు
సంహరించబడిరి.
7 ఇప్పుడు అది వారి మధ్యన ఒక కొల్లగొట్టు
అభ్యాసమై ఉండి, తమ స్వంత దేశమునకు
చెదరియున్న వాటిననేకములను వారు తరిమి
వేయునట్లు, జనుల యొక్క మందలను చెదర-
గొట్టుటకు సీబస్ యొక్క జలముల వద్ద నిల-
బడుట ఈ లేమనీయుల యొక్క అలవాటు
అయ్యుండెను.
8 మరియు ఇది జరిగెను, రాజైన లమోనై తన
సేవకులను ప్రశ్నించుచు ఇట్లు చెప్పెను: అట్టి గొప్ప
శక్తి కలిగియున్న ఈ మనుష్యుడు ఎక్కడున్నాడు?
9 మరియు వారు అతనితో చెప్పిరి: ఇదిగో
అతడు నీ గుఱ్ఱములకు మేత వేయుచున్నాడు.
ఇప్పుడు వారు అతని గుఱ్ఱములను మరియు
రథములను సిద్ధము చేయవలెనని మరియు
అతనిని నీఫై యొక్క దేశమునకు ముందుకు
నడిపించవలెనని వారి యొక్క మందలకు నీరు
పెట్టు సమయమునకు ముందు, రాజు తన
సేవకులను ఆజ్ఞాపించియుండెను. ఏలయనగా
దేశమంతటిపైన రాజైన లమోనై యొక్క తండ్రి
ద్వార, నీఫై యొక్క దేశమందు ఒక గొప్ప విందు
ఏర్పాటు చేయబడెను.
10 ఇప్పుడు అమ్మోన్ తన గుఱ్ఱములను
మరియు తన రథములను సిద్ధపరచుచున్నాడని,
రాజైన లమోనై వినినప్పుడు అమ్మోన్ యొక్క
విశ్వాస్యతను బట్టి, అతడు ఎక్కువ ఆశ్చర్యపడి
ఇట్లు చెప్పెను: నిశ్చయముగ నా సేవకులందరి
మధ్య ఈ మనుష్యుని యంత విశ్వాసము గల ఏ
సేవకుడును ఉండియుండలేదు. ఏలయనగా నా
ఆజ్ఞలన్నిటినీ కూడ నేరవేర్చుటకు వాటిని
అతడు జ్ఞాపక ముంచుకొనుచున్నాడు.
11 ఇప్పుడు నిశ్చయముగ ఇతడే ఆ గొప్ప ఆత్మ-
యని నేనెరుగుదును; మరియు అతడు, నా
యొద్దకు లోనికి రావలెనని నేను కోరుచున్నాను.
కానీ నేను ధైర్యము చేయలేను.
12 మరియు ఇది జరిగెను, అమ్మోన్ గుఱ్ఱము-
లను మరియు రథములను రాజు మరియు అతని
సేవకుల కొరకు సిద్ధము చేసినప్పుడు, అతడు
రాజు వద్దకు లోనికి వెళ్ళెను; మరియు రాజు యొక్క
ముఖము మారెనని అతడు చూచెను. కాబట్టి అతని
సన్నిధి నుండి అతడు తిరిగి వెళ్ళనై యుండెను.
13 మరియు రాజు యొక్క సేవకులలో ఒకడు
అతనితో చెప్పెను. రబ్బానా, అనగా దాని అర్థము
వారి యొక్క రాజులు శక్తిమంతులని తలంచుటను
బట్టి, దాని అర్థము శక్తి గల లేక గొప్పరాజా,
మరియు ఆ విధముగా అతడు, అతనితో చెప్పెను.
రబ్బానా, రాజు నిన్ను ఆగుమని కోరుచున్నాడు.

14 కాబట్టి అమ్మోన్ రాజు వైపునకు తనను త్రిప్పుకొనెను మరియు అతనితో చెప్పెను: ఓ రాజా నీ కొరకు నేను ఏమి చేయవలెనని కోరుచున్నావు? మరియు రాజు వారి యొక్క సమయమును బట్టి, ఒక గంట సేపు అతనికి సమాధానమియ్యలేదు. ఏలయనగా అతడు, అతనికి ఏమి చెప్పవలెనో అతడు ఎరుగకయుండెను.

15 మరియు ఇది జరిగెను, అమ్మోన్ తిరిగి అతనితో చెప్పెను: నా నుండి నీ వేమి కోరుచున్నావు? కానీ రాజు అతనికి సమాధానమియ్యలేదు.

16 మరియు ఇది జరిగెను, అమ్మోన్ దేవుని యొక్క ఆత్మతో నింపబడెను. కాబట్టి అతడు రాజు యొక్క తలంపులను గ్రహించగలిగెను; మరియు అతడు, అతనితో చెప్పెను: నీ యొక్క సేవకులను మరియు నీ యొక్క మందలను కాపాడి మరియు వారి యొక్క సహోదరులలో ఏడుగురిని వడిసెలతో మరియు ఖడ్గముతో సంహరించి మరియు ఇతరుల యొక్క చేతులను నరికి వేసి నీ మందలను కాపాడియున్నానని నీవు వినియుంటివి. కాబట్టి ఇదిగో, ఇది నీకు ఆశ్చర్యమును కలుగజేయుచున్నదా?

17 నేను నీతో చెప్పుచున్నాను. నీ యొక్క ఆశ్చర్యములు అంత గొప్పగా ఉండుటకు ఇది ఏమి? ఇదిగో, నేను ఒక మనుష్యుడను మరియు నీ యొక్క సేవకుడను కాబట్టి సరియైన దానిని, నీవు కోరిన దానిని నేను చేయుదును.

18 ఇప్పుడు, రాజు ఈ మాటలను వినినప్పుడు, అతడు తిరిగి ఆశ్చర్యము చెందెను. ఏలయనగా అమ్మోన్, అతని తలంపులను వివేచించగలడని అతడు చూచెను. ఇట్లయినప్పటికినీ, రాజైన లమోనై తన నోరు తెరచి మరియు అతనితో చెప్పెను: నీవు ఎవరవు? సమస్త విషయములను ఎరిగిన ఆ గొప్ప ఆత్మవు నీవేనా?

19 అమ్మోన్ అతనికి సమాధానమిచ్చెను: నేను కాదు.

20 మరియు రాజు చెప్పెను: నాహృదయము యొక్క తలంపులను నీ వెట్లు ఎరుగుదువు? నీవు ధైర్యముగ మాట్లాడవచ్చును: మరియు ఈ విషయములను గూర్చి నాకు చెప్పుము. మరియు నా మందలను చెదరగొట్టిన నాసహోదరుల యొక్క చేతులను, ఏ శక్తి ద్వార నీవు సంహరించి మరియు నరికివేసి యున్నావో కూడ నాకు చెప్పుము.

21 మరియు ఇప్పుడు ఈ విషయములను గూర్చి, నీవు నాకు చెప్పిన యెడల నీవేమి కోరినను నేను నీకు ఇచ్చెదను. మరియు అది అవసరమైతే నేను నిన్ను నా సైన్యములతో కావలి కాచెదను. కానీ వారందరి కంటే నీవు అధిక శక్తిమంతుడవని నేనెరుగుదును. అయినప్పటికినీ నా నుండి నీవేమి కోరినను నేను దానిని నీకు ఇచ్చెదను.

22 ఇప్పుడు అమ్మోన్ తెలివైన వాడైయుండి అయినప్పటికినీ హానికరము కాక అతడు లమోనైతో చెప్పెను: నేను ఏశక్తి ద్వార ఈ క్రియలను చేయుచున్నానో, నేను నీకు చెప్పిన యెడల నీవు నామాటలను ఆలకించెదవా? మరియు నీ నుండి నేను కోరుచున్నది ఇదే.

23 మరియు రాజు అతనికి సమాధానమిచ్చెను మరియు చెప్పెను: అవును నీ యొక్క మాటలన్నిటినీ నేను విశ్వసించెదను; మరియు ఆ విధముగ అతడు యుక్తి ద్వార పట్టుకొనబడెను.

24 మరియు అమ్మోన్ అతనితో ధైర్యముగ మాట్లాడుటకు ప్రారంభించెను: మరియు అతనితో చెప్పెను: ఒక దేవుడున్నాడని నీవు నమ్ముచున్నావా?

25 మరియు అతడు, సమాధాన మిచ్చెను మరియు అతనితో చెప్పెను: దాని అర్థమేమో నేనెరుగను.

26 మరియు అప్పుడు అమ్మోన్ చెప్పెను: ఒక గొప్ప ఆత్మ ఉన్నదని నీవు నమ్ముచున్నావా?

27 మరియు అతడు, చెప్పెను. అవును.

28 మరియు అమ్మోన్ చెప్పెను: ఇదియే దేవుడు. మరియు అమ్మోన్ అతనితో తిరిగి చెప్పెను: దేవుడైయున్న ఈ గొప్ప ఆత్మ పరలోకమందు మరియు భూమి యందు ఉన్న సమస్త వస్తువులను సృష్టించెనని నీవు నమ్ముచున్నావా?

29 మరియు అతడు, చెప్పెను: అవును భూమి యందు ఉన్న వాటన్నిటినీ అతడు సృష్టించెనని నేను నమ్ముచున్నాను. కానీ పరలోకములను నేను ఎరుగను.

30 మరియు అమ్మోన్ అతనితో చెప్పెను: దేవుడు మరియు అతని పరిశుద్ధ దేవదూతలు నివసించు స్థలము పరలోకము.

31 మరియు రాజైన లమోనై చెప్పెను: అది భూమికి పైన ఉన్నదా?

32 మరియు అమ్మోన్ చెప్పెను: అవును మరియు అతడు, మనుష్య సంతానమందరి పైన క్రిందికి చూచును. మరియు అతడు, హృదయము యొక్క సమస్త తలంపులు మరియు ఉద్దేశములను ఎరుగును. ఏలయనగా ఆయన చేతి ద్వార, వారందరు మొదటి నుండి సృష్టించబడిరి.

33 మరియు రాజైన లమోనై చెప్పెను: నీవు పలికిన ఈ విషయములన్నిటినీ నేను నమ్ముచున్నాను. నీవు దేవుని చేత పంపబడితివా?

34 అమ్మోన్ అతనితో చెప్పెను: నేను ఒక మనుష్యుడను. మరియు మనుష్యుడు ఆదిలో దేవుని స్వరూపమందు చేయబడెను. మరియు ఏది న్యాయమో మరియు సత్యమో దాని యొక్క ఒక జ్ఞానమునకు వారు తేబడునట్లు, ఈ జనులకు ఈ విషయములను బోధించుటకు పరిశుద్ధాత్మ ద్వార నేను పిలువబడి యున్నాను.

35 మరియు ఆ ఆత్మ యొక్క ఒక భాగము నాలో నివసించుచున్నది. మరియు దేవుని యందు ఉన్న నా యొక్క విశ్వాసము మరియు కోరికలను బట్టి, అది నాకు జ్ఞానమును మరియు శక్తిని కూడ ఇచ్చును.

36 ఇప్పుడు అమ్మోన్ ఈ మాటలను చెప్పి-నప్పుడు అతడు లోకము యొక్క సృష్టి మరియు ఆదాము యొక్క సృష్టి వద్ద కూడ మొదలుపెట్టెను. మరియు మనుష్యుని యొక్క పతనమును గూర్చిన సమస్త విషయములను అతనికి చెప్పెను. మరియు వివరించెను మరియు వారి యొక్క తండ్రియైన లీహై యెరూషలేమును వదలిన సమయము వరకు కూడ, ప్రవక్తల ద్వార పలుకబడిన జనుల యొక్క వృత్తాంతములు మరియు పరిశుద్ధ లేఖనములను అతని యెదుట ఉంచెను.

37 మరియు అతడు, అరణ్యమందు వారి యొక్క పితరుల యొక్క ప్రయాణములన్నిటినీ మరియు ఆకలి మరియు దప్పికలతో, వారి యొక్క బాధ-లన్నిటినీ మరియు వారి యొక్క వేదనలను మరియు మొదలైనవాటిని వారికి (ఏలయనగా అది రాజు మరియు అతని సేవకులకై యుండెను) వివరించెను.

38 మరియు అతడు, వారికి లేమన్ మరియు లెమూయెల్ మరియు ఇష్మాయెల్ యొక్క కుమారుల యొక్క తిరుగుబాటులను గూర్చి వివరించెను. అంతేకాకుండ వారి యొక్క తిరుగుబాట్లన్నిటిని అతడు వారికి చెప్పెను: మరియు లీహై యెరూషలేమును వదలిన సమయము నుండి ప్రస్తుత సమయము వరకు గల వృత్తాంతములు మరియు లేఖనములన్నిటినీ అతడు వారికి వివరించెను.

39 కానీ అంతయు ఇదియే కాదు. ఏలయనగా లోకము యొక్క పునాది నుండి సిద్ధపరచబడిన విమోచన ప్రణాళికను అతడు వారికి వివరించెను: మరియు అతడు, వారికి క్రీస్తు యొక్క రాకడను గూర్చి కూడ తెలియజేసెను; మరియు ప్రభువు యొక్క పనులన్నిటిని అతడు వారికి తెలియ-జేసెను.

40 మరియు ఇది జరిగెను, అతడు ఈవాక్యము-లన్నిటినీ చెప్పి మరియు వాటిని రాజుకు వివరించిన తరువాత, రాజు అతని మాటలన్నిటినీ విశ్వసించెను.

41 మరియు అతడు, ప్రభువునకు మొర పెట్టుట ప్రారంభించి ఇట్లు చెప్పెను: ఓ ప్రభువా, నీపై యొక్క జనులపై నీవు కలిగిన విస్తారమైన కనికరమును బట్టి, నాపైన మరియు నా యొక్క జనులపైన కనికరము చూపించుము.

42 మరియు ఇప్పుడు అతడు దీనిని చెప్పి-నప్పుడు, అతడు చచ్చిన వాని వలే, అతడు నేలను పడెను.

43 మరియు ఇది జరిగెను, అతని సేవకులు అతనిని తీసుకొని మరియు అతని భార్య వద్దకు అతనిని తీసుకొనిపోయిరి. మరియు అతనిని మంచముపై ఉంచిరి. మరియు రెండు పగళ్లు మరియు రెండు రాత్రులు, అతడు చచ్చియున్న వాని వలే, అతడు పడి యుండెను. మరియు అతనిని పోగొట్టుకొన్నందకు గొప్పగా విలపించుచూ, లేమనీయుల యొక్క ఆచారమును బట్టి, అతని భార్య మరియు అతని కుమారులు మరియు అతని కుమార్తెలు, అతనిని గూర్చి సంతాపపడిరి.

## అధ్యాయము 19

*లమోనై నిత్యజీవము యొక్క వెలుగును పొందును మరియు విమోచకుని చూచును — అతని కుటుంబము ఒక పారవశ్యములోనికి పడును. మరియు అనేకులు దేవదూతలను చూచెదరు—*

*అమ్మోన్ అద్భుత రీతిగ కాపాడబడును—అతడు అనేకులకు బాప్తీస్మమిచ్చును మరియు వారి మధ్య ఒక సంఘమును స్థాపించును. సుమారు క్రీ. పూ. 90. సం.*

మరియు ఇది జరిగెను, రెండు పగళ్లు మరియు రెండు రాత్రుల తరువాత, వారు అతని శరీరమును తీసుకొని మరియు దానిని తమ మృతులను పాతిపెట్టుటకు చేసిన ఒక సమాధిలో వారు ఉంచబోయిరి.
2 ఇప్పుడు రాణి అమ్మోన్ యొక్క కీర్తిని విని-యుండెను. కాబట్టి ఆమె పంపెను మరియు అతడు, ఆమె వద్దకు లోనికి రావలెనని కోరెను.
3 మరియు ఇది జరిగెను, అమ్మోన్ తనకు ఆజ్ఞాపించబడినట్లు చేసెను: మరియు రాణి యొద్దకు లోనికి వెళ్లెను. మరియు అతడేమి చేయ-వలెనని ఆమె కోరుచున్నదో తెలుసుకొనగోరెను.
4 మరియు ఆమె అతనితో చెప్పెను: నీవు ఒక పరిశుద్ధ దేవుని యొక్క ఒక ప్రవక్తవని మరియు ఆయన నామమందు అనేక బలమైన కార్యములు చేయుటకు నీవు శక్తి కలిగియున్నావని, నా భర్త యొక్క సేవకులు నాకు తెలియజేసియున్నారు.
5 కాబట్టి ఇది నిజమైన యెడల నీవులోనికి వెళ్లి మరియు నాభర్తను చూడవలెనని నేను కోరు-చున్నాను. ఏలయనగా అతడు రెండు పగళ్లు మరియు రెండు రాత్రుల పాటు అతని మంచము మీద పడియున్నాడు మరియు అతడు చనిపోలేదని కొందరు చెప్పుచున్నారు, కానీ ఇతరులు అతడు చనిపోయిఉన్నాడని మరియు అతడు, వాసన-కొట్టుచున్నాడని మరియు అతడు, సమాధిలో ఉంచబడవలెనని చెప్పుచున్నారు, కాని నాకైతే అతడు వాసనకొట్టుట లేదు.
6 ఇప్పుడు అమ్మోన్ కోరినది ఇదియే, ఏలయనగా రాజైన లమోనై దేవుని యొక్క శక్తి క్రింద ఉన్నాడని, అతడు ఎరిగి యుండెను. అవిశ్వాసము యొక్క అంధకారపు తెర అతని మనస్సు నుండి తీసివేయబడుచున్నదని అతడు ఎరిగెను: మరియు దేవుని మహిమ యొక్క వెలుగైన, ఆయన మంచితనము యొక్క అద్భుత-మైన వెలుగు, అతని మనస్సును వెలిగించిన, ఆ వెలుగు—అవును ఈ వెలుగు అతని ఆత్మ యందు, అట్టి సంతోషమును నింపెను. అంధకారము యొక్క మేఘము చెదరగొట్టబడి-యుండెను: మరియు నిత్యజీవము యొక్క వెలుగు అతని ఆత్మను వెలిగించెనని. అవును ఇది అతని భౌతిక శరీరమును జయించెనని మరియు అతడు దేవుని యందు కొనిపోబడెనని అతడెరిగెను.
7 కాబట్టి రాణి అతని నుండి కోరినదే, అతని కోరిక అయియుండెను. కాబట్టి రాణి అతనిని కోరియున్న ప్రకారము, అతడు రాజును చూచుటకు లోనికి వెళ్లెను: మరియు అతడు రాజును చూచెను మరియు అతడు మరణించలేదని, అతడు ఎరిగి-యుండెను.
8 మరియు అతడు రాణితో చెప్పెను: అతడు మరణించ లేదు, కానీ అతడు దేవుని యందు విశ్రమించుచున్నాడు మరియు ఉదయమున అతడు తిరిగి లేచును. కాబట్టి అతనిని సమాధి చేయవద్దు.
9 మరియు అమ్మోన్ ఆమెతో చెప్పెను: నీవు దీనిని నమ్ముచున్నావా? మరియు ఆమె అతనితో చెప్పెను: నీయొక్క మాట మరియు మాసేవకుల యొక్క మాట తప్ప, నేను ఏసాక్ష్యమును కలిగి లేను. అయినప్పటికినీ అది నీవు చెప్పిన ప్రకారమే జరుగునని, నేను నమ్ముచున్నాను.
10 మరియు అమ్మోన్ ఆమెతో చెప్పెను: నీ అధికమైన విశ్వాసమును బట్టి, నీవు ధన్యురాలవు. ఓ స్త్రీ నేను నీతో చెప్పుచున్నాను. నీఫైయుల యొక్క జనులందరి మధ్య ఇట్టి గొప్ప విశ్వాసము ఎక్కడను లేదు.
11 మరియు ఇది జరిగెను, ఆమె ఆ సమయము నుండి అతడు లేచునని, అమ్మోన్ నియమించిన ఉదయకాల సమయము వరకు కూడ, ఆమె భర్త యొక్క మంచముపైన కనిపెట్టుకొని యుండెను.
12 మరియు ఇది జరిగెను, అమ్మోన్ యొక్క మాటల ప్రకారము అతడు లేచెను: మరియు అతడు లేవగా, అతడు తన చేతిని ఆ స్త్రీ వైపు ముందుకు చాపి మరియు చెప్పెను: దేవుని యొక్క నామము ధన్యమగుగాక మరియు నీవు ధన్యురాలవు.
13 ఏలయనగా నీవు జీవించుచున్నంత నిశ్చయముగా ఇదిగో నేను, నావిమోచకుని చూచియున్నాను: మరియు అతడు ముందుకు వచ్చును మరియు ఒక స్త్రీకి జన్మించును మరియు ఆయన నామమందు విశ్వసించు సమస్త మనుష్య-జాతిని ఆయన విమోచించును. ఇప్పుడు అతడు ఈమాటలు చెప్పినప్పుడు, అతని హృదయము

అతనిలో ఉప్పొంగెను: మరియు అతడు సంతోషముతో తిరిగి పడిపోయెను: మరియు రాణి కూడ ఆత్మ యొక్క వశముచేయబడుటచేత పడిపోయెను.
14 ఇప్పుడు వారి యొక్క దుర్ణీతులు మరియు వారి యొక్క ఆచారములను బట్టి, నీఫైయుల మధ్య లేక దేవుని యొక్క జనులందరి మధ్య, అంత అధికమైన దుఃఖమునకు కారణమైయుండిన, లేమనీయుల మీద అతని ప్రార్థనలను బట్టి, ప్రభువు యొక్క ఆత్మ కుమ్మరింపబడుట అమ్మోన్ చూచి, అతడు అతని మోకాళ్ళపై పడెను: మరియు ఆయన తన సహోదరుల కొరకు చేసిన దాని కొరకు, దేవునికి ప్రార్థన మరియు కృతజ్ఞతా స్తోత్రమందు, తన ఆత్మను కుమ్మరించుటకు మొదలుపెట్టెను; మరియు అతడు, సంతోషముతో వశము తప్పెను కూడ; మరియు ఆ విధముగ వారందరు, ముగ్గురు నేలకు పడిపోయిరి.
15 ఇప్పుడు రాజు యొక్క సేవకులు, వారు పడిపోయిరని చూచినప్పుడు, వారు కూడ దేవునికి మొర పెట్టుటకు మొదలు పెట్టిరి. ఏలయనగా ప్రభువు యొక్క భయము వారి మీదకు కూడ వచ్చెను. ఏలయనగా రాజు యెదుట నిలువబడి మరియు అమ్మోన్ యొక్క గొప్ప శక్తిని గూర్చి సాక్ష్యమిచ్చినది వీరే.
16 మరియు ఇది జరిగెను, లేమనీయ స్త్రీలలో ఒకతెతప్ప వారందరు నేలను పడువరకు కూడ వారు తమ శక్తితో ప్రభువు యొక్క నామమున ప్రార్థించిరి. ఆమె పేరు ఏబిష్, ఆమె తండ్రి యొక్క ఒక అసాధారణమైన దర్శనమును బట్టి, ఆమె ప్రభువునకు అనేక సంవత్సరముల ముందు పరివర్తన చెందియుండెను.
17 ఆ విధముగా ప్రభువునకు పరివర్తన చెందియుండి మరియు ఎన్నడును దానిని తెలియ జేయకయుండి, కాబట్టి లమోనై యొక్క సేవకులందరు నేలకు పడియున్నారని మరియు ఆమె యజమానురాలు రాణి మరియు రాజు మరియు అమ్మోన్ నేలపైన సాష్టాంగ పడియున్నారని ఆమె చూచినప్పుడు ఆమె అది దేవుని యొక్క శక్తియని ఎరిగెను; మరియు ఈ అవకాశము, వారి మధ్య వారికి జరిగినది జనులకు తెలియజేయుట ద్వార, ఈ దృశ్యమును చూచుట ద్వార, అది వారిని దేవుని యొక్క శక్తి యందు విశ్వసించునట్లు చేయునని తలంచెను. కాబట్టి జనులకు దానిని తెలియజేయుచూ ఆమె ఇంటి నుండి ఇంటికి పరుగెట్టెను.
18 మరియు రాజు యొక్క ఇంట తమను తాము కలసి సమావేశమగుటకు వారు ప్రారంభించిరి. మరియు అక్కడకు ఒక సమూహము వచ్చెను: మరియు వారి యొక్క ఆశ్చర్యమునకు, వారు నేలపై సాష్టాంగపడిన రాజు మరియు రాణి మరియు వారి యొక్క సేవకులను చూచిరి: మరియు వారందరు అక్కడ వారు చనిపోయినట్లు పడియుండిరి: మరియు వారు అమ్మోన్‌ను కూడ చూచిరి మరియు ఇదిగో అతడు ఒక నీఫైయుడు.
19 మరియు ఇప్పుడు వారిపైన లేక రాజు మరియు అతని ఇంటిపైన నీఫైయుడు దేశమందు ఉండునట్లు అతడు అనుమతించినందున ఈగొప్పకీడు వచ్చెనని కొందరు చెప్పుచూ, జనులు వారిలో సణుగుటకు మొదలుపెట్టిరి.
20 కానీ ఇతరులు ఇట్లు చెప్పుచు వారిని గద్దించిరి: రాజు ఈకీడును తన ఇంటిపైకి తెచ్చియున్నాడు. ఏలయనగా అతడు సీబస్ యొక్క జలముల యొద్ద తమ మందలు చెదరగొట్టబడి యుండిన తన సేవకులను అతడు సంహరించెను.
21 మరియు వారు సీబస్ యొక్క జలముల వద్ద నిలువబడి మరియు రాజుకు చెందిన మందలను చెదర గొట్టిన, ఆ మనుష్యుల ద్వార కూడ గద్దింపబడిరి. ఏలయనగా రాజు యొక్క మందలను కాపాడుచుండగా, సీబస్ యొక్క జలముల వద్ద అతడు సంహరించిన, వారి యొక్క సహోదరుల సంఖ్యను బట్టి, వారు అమ్మోన్‌తో కోపముగానుండిరి.
22 ఇప్పుడు తన సహోదరుడు అమ్మోన్ యొక్క ఖడ్గము చేత సంహరింపబడియుండిన వారిలో, ఒకడు అమ్మోన్‌తో మిక్కిలి కోపముగా ఉండి మరియు అతనిని సంహరించుటకు అమ్మోన్‌పై పడునట్లు చేయుటకు అతడు తన ఖడ్గమును దూసెను మరియు ముందుకు వెళ్ళెను; మరియు అతనిని కొట్టుటకు అతడు తన ఖడ్గమును ఎత్తగా, ఇదిగో అతడు చచ్చిపడెను.
23 ఇప్పుడు అమ్మోన్ సంహరింపబడలేదని మనము చూచుచున్నాము. ఏలయనగా ప్రభువు అతని తండ్రి మోషైయకు చెప్పియుండెను: నేను

అతనిని బ్రతికింతును మరియు నీవిశ్వాసమును బట్టి, అది అతనికి జరుగును—కాబట్టి మోషైయ అతనిని ప్రభువునకు అప్పగించెను.

24 మరియు ఇది జరిగెను, అమ్మోన్‌ను సంహరించుటకు ఖడ్గమును ఎత్తిన ఆ మనుష్యుడు చచ్చిపడెనని సమూహము చూచినపుడు వారందరి పైన భయము వచ్చెను; మరియు అతనిని లేక పడియున్న వారిలో ఎవరినీ ముట్టుటకు వారి యొక్క చేతులను చాపుటకు వారు ధైర్యము చేయలేదు; మరియు ఈ గొప్పశక్తి యొక్క కారణమేమైయుండునో అని, లేక ఈ విషయములన్నిటి అర్థమేమోయని వారిలో వారు ఆశ్చర్యపడుటకు మొదలుపెట్టిరి.

25 మరియు ఇది జరిగెను, అమ్మోన్ గొప్ప ఆత్మయని చెప్పిన వారు అనేకులు, వారి మధ్య అక్కడ ఉండిరి: మరియు ఇతరులు అతడు గొప్ప ఆత్మ చేత పంపబడెనని చెప్పిరి.

26 కానీ అతడు వారిని యాతన పెట్టుటకు నీఫైయుల ద్వార పంపబడిన ఒక రాక్షసుడని చెప్పుచూ, ఇతరులు వారందరినీ గద్దించిరి.

27 మరియు వారి యొక్క దుర్నీతులను బట్టి, వారిని బాధించుటకు గొప్ప ఆత్మ ద్వార, అమ్మోన్ పంపబడెనని మరియు అది నీఫైయులను ఎల్లప్పుడు అనుసరించి మరియు వారి యొక్క చేతులలోనుండి ఎల్లప్పుడు వారిని విడిపించిన గొప్ప ఆత్మయని చెప్పిన వారు అక్కడ కొందరు ఉండిరి: మరియు లేమనీయులైన వారి సహోదరులలో అంత ఎక్కువ మందిని నాశనము చేసినది, ఈగొప్ప ఆత్మయే అని వారు చెప్పిరి.

28 మరియు ఆ విధముగా, వారి మధ్య వివాదము మిక్కిలి పరుషమగుట ప్రారంభించెను. మరియు వారు ఆ విధముగా వాదించుకొనుచుండగా సమూహమును సమకూడునట్లు చేసిన, ఆ మహిళా సేవకురాలు వచ్చెను: మరియు సమూహము మధ్య ఉన్న వివాదమును ఆమె చూచినపుడు, ఆమె కన్నీళ్ళ వచ్చునంతగా కూడ మిక్కిలి దుఃఖము కలదాయెను.

29 మరియు ఇది జరిగెను, ఆమె వెళ్ళెను మరియు బహుశ ఆమె నేలనుండి ఆమెను లేపవచ్చునని రాణిని చేతితో పట్టుకొనెను; మరియు ఆమె యొక్క చేతిని ఆమె ముట్టిన వెంటనే ఆమె లేచెను మరియు తన కాళ్ళపై నిలువబడి మరియు ఒక పెద్ద స్వరముతో కేక పెట్టి చెప్పెను: ఒక భయంకరమైన నరకము నుండి నన్ను రక్షించిన, ఓ ధన్యుడవైన యేసూ! ధన్యుడవైన ఓ దేవా, ఈ జనుల పైన కనికరము చూపించుము.

30 మరియు ఆమె ఇది చెప్పినప్పుడు ఆమె తన చేతులను కలిపి పట్టుకొని సంతోషముతో నిండి, అర్థము కాని అనేక మాటలను పలికెను: మరియు ఆమె దీనిని చేసిన తరువాత ఆమె రాజైన లమోనైని చేతితో పట్టుకొనెను: మరియు ఇదిగో అతడు లేచి మరియు అతని కాళ్ళపై నిలువబడెను.

31 మరియు అతని జనుల మధ్య వివాదము చూచి వెంటనే, అతడు ముందుకు వెళ్ళెను మరియు వారిని గద్దించుటకు మరియు అమ్మోన్ యొక్క నోటి నుండి అతడు వినిన మాటలను వారికి బోధించుటకు మొదలు పెట్టెను; మరియు అతని మాటలను వినిన వారందరు విశ్వసించిరి; మరియు ప్రభువునకు పరివర్తన చెందిరి.

32 కానీ అతని మాటలను వినని వారు, అనేకులు వారిలో ఉండిరి. అందువల్ల వారి యొక్క త్రోవను వారు వెళ్ళిరి.

33 మరియు ఇది జరిగెను, అమ్మోన్ లేచినప్పుడు అతడు కూడ వారికి పరిచర్య చేసెను మరియు లమోనై యొక్క సేవకులందరు కూడ మరియు అదే సంగతిని వారందరు వారి యొక్క హృదయములు పరివర్తన చెందినవని కీడు చేయుటకు వారిక ఎట్టి కోరిక లేక ఉన్నారని జనులకు ప్రకటించిరి.

34 మరియు ఇదిగో వారు దేవదూతలను చూచియున్నారని మరియు వారితో మాట్లాడి యున్నారని అనేకులు జనులకు ప్రకటించిరి; మరియు ఆ విధముగ వారు వారికి దేవుని యొక్క మరియు ఆయన నీతి యొక్క విషయములను చెప్పిరి.

35 మరియు ఇది జరిగెను, వారి యొక్క మాటలయందు విశ్వసించిన వారు అక్కడ అనేకులుండిరి: మరియు విశ్వసించిన వారందరు బాప్తీస్మము పొందిరి; మరియు వారు ఒక నీతిమంతులైన జనులైరి, మరియు వారి మధ్య ఒక సంఘమును వారు స్థాపించిరి.

36 మరియు ఆ విధముగ లేమనీయుల మధ్య దేవుని పని ప్రారంభమాయెను. ఆ విధముగ ప్రభువు తన ఆత్మను వారిపై కుమ్మరించుట మొదలుపెట్టెను: మరియు పశ్చాత్తాపము పొంది

మరియు ఆయన నామమందు విశ్వాసముంచు జనులందరికీ, ఆయన చేయి చాపబడియున్నదని మనము చూచుచున్నాము.

## అధ్యాయము 20

*ప్రభువు చెరసాలలో ఉన్న అమ్మోన్ యొక్క సహోదరులను విడిపించుటకు అతనిని మిద్దోనికి పంపును—అమ్మోన్ మరియు లమోనై దేశమంతటిపైన రాజైన లమోనై యొక్క తండ్రిని కలుసుకొందురు—అమ్మోన్ తన సహోదరుల విడుదలకు అంగీకరించునట్లు ముసలి రాజును బలవంతము చేయును. సుమారు క్రీ. పూ. 90. సం.*

మరియు ఇది జరిగెను, దేశమందు ఒక సంఘమును వారు స్థాపించినప్పుడు, అతడు తన తండ్రిని అతనికి చూపగలుగునట్లు అమ్మోన్, తనతో నీఫై యొక్క దేశమునకు వెళ్ళ వలెనని రాజైన లమోనై కోరెను.

2 మరియు ప్రభువు యొక్క స్వరము ఇట్లు చెప్పుచూ అమ్మోన్‌కు వచ్చెను: నీవు నీఫై యొక్క దేశమునకు ఎక్కి వెళ్ళరాదు. ఏలయనగా ఇదిగో రాజు నీ ప్రాణము కోరును. కానీ నీవు మిద్దోని దేశమునకు వెళ్ళుము. ఏలయనగా ఇదిగో నీసహోదరుడు ఆహరోను మరియు ములొకి మరియు ఆమ్మా చెరసాలలో ఉన్నారు.

3 ఇప్పుడు ఇది జరిగెను, అమ్మోన్ దీనిని విని-నప్పుడు అతడు లమోనైతో చెప్పెను: ఇదిగో, నా సహోదరుడు మరియు సహోదరులు మిద్దోని చెరసాలలో ఉన్నారు మరియు నేను వారిని విడిపించుటకు నేను వెళ్ళెదను.

4 ఇప్పుడు లమోనై అమ్మోన్‌తో చెప్పెను: ప్రభువు యొక్క బలమందు నీవు అన్ని కార్యము-లను చేయగలవని నేనెరుగుదును. కానీ ఇదిగో, నేను నీతో మిద్దోని యొక్క దేశమునకు వెళ్ళెదను. ఏలయనగా మిద్దోని దేశము యొక్క రాజు నాకు స్నేహితుడు, అతని పేరు అంత్యోమ్నో. కాబట్టి ఆ దేశము యొక్క రాజును నేను పొగడునట్లు మిద్దోని యొక్క దేశమునకు నేను వెళ్ళెదను; మరియు అతడు, నీ సహోదరులను చెరసాల-నుండి బయటికి తీసివేయును. ఇప్పుడు లమోనై అతనితో చెప్పెను. నీ సహోదరులు చెరసాలలో ఉన్నారని, ఎవరు నీతో చెప్పిరి?

5 మరియు అమ్మోన్ అతనితో చెప్పెను: దేవుడు తప్ప మరి ఎవరును నాకు చెప్పియుండలేదు మరియు అతడు, నాతోచెప్పెను—వెళ్ళుము మరియు నీ సహోదరులను విడిపించుము. ఏలయనగా వారు మిద్దోని యొక్క దేశమందు చెరసాలలో ఉన్నారు.

6 ఇప్పుడు లమోనై దీనిని వినినప్పుడు, అతని సేవకులు అతని గుఱ్ఱములను మరియు అతని రథములను సిద్ధము చేయునట్లు అతడు చేసెను.

7 మరియు అతడు, అమ్మోన్‌తో చెప్పెను: నేను నీతో మిద్దోని యొక్క దేశమునకు దిగి వెళ్ళెదను; మరియు అక్కడ నీ సహోదరులను చెరసాలలో నుండి అతడు బయటికి తీసి వేయవలెనని నేను రాజును బ్రతిమాలుకొనెదను.

8 మరియు ఇది జరిగెను, అమ్మోన్ మరియు లమోనై ప్రయాణము చేయుచుండగా సమస్త దేశముపైన రాజైన లమోనై యొక్క తండ్రిని వారు కలుసుకొనిరి.

9 మరియు ఇదిగో లమోనై యొక్క తండ్రి అతనితో చెప్పెను: నేను నాకుమారులకు మరియు నాజనులకు విందు చేసినప్పుడు ఆ గొప్ప-దినమున నీవెందుకు ఈవిందుకు రాలేదు?

10 మరియు అతడు ఇంకను చెప్పెను: ఒక అబద్ధికుని సంతానములో ఒకడైన ఈ నీఫైయునితో నీవెక్కడకి వెళ్ళుచున్నావు?

11 మరియు ఇది జరిగెను, అతడెక్కడకు వెళ్ళు-చున్నాడో లమోనై అతనికి చెప్పెను. ఏలయనగా అతని నొప్పించెదనేమోయని అతడు భయ-పడెను.

12 మరియు అతడు, అతని తండ్రి యొద్దకు, అతడు సిద్ధపరచిన విందుకు పోకుండ తన స్వంత రాజ్యములోనే తాను నిలిచియుండుటకు కారణమంతయు కూడ అతనికి చెప్పెను.

13 మరియు ఇప్పుడు లమోనై అతనికి ఈ విషయములన్నిటినీ చెప్పినప్పుడు ఇదిగో, అతని ఆశ్చర్యమునకు అతని తండ్రి అతనితో కోపముగా ఉండెను మరియు చెప్పెను: లమోనై ఒక అబద్ధికుని కుమారులైన ఈ నీఫైయులను నీవు విడిపించబోవుచున్నావు. ఇదిగో అతడు మన

తండ్రులను దోచుకొనెను: మరియు ఇప్పుడు అతని సంతానము కూడ వారి యొక్క మోసము మరియు వారి యొక్క అబద్ధముల చేత వారు మనలను మోసగించునట్లు వారు తిరిగి మన ఆస్థిని మననుండి దోచుకొనుటకు వచ్చియున్నారు.

14 ఇప్పుడు అతడు అమ్మోన్‌ను తన ఖడ్గముతో సంహరించవలెనని లమోనై యొక్క తండ్రి అతనిని ఆజ్ఞాపించెను: మరియు అతడు, మిద్దోని యొక్క దేశమునకు వెళ్ళరాదని, కానీ అతడు, అతనితో ఇష్మాయెల్ యొక్క దేశమునకు తిరిగి వెళ్ళవలెనని కూడ అతడు, అతనిని ఆజ్ఞాపించెను.

15 కానీ లమోనై అతనితో చెప్పెను: నేను అమ్మోన్‌ను సంహరించను లేక నేను ఇష్మాయెల్ యొక్క దేశమునకు తిరిగి వెళ్ళను. కానీ వారు న్యాయవంతులైన మనుష్యులు మరియు నిజమైన దేవుని యొక్క పరిశుద్ధ ప్రవక్తలని నేను ఎరుగుదును. కాబట్టి అమ్మోన్ యొక్క సహోదరు-లను నేను విడిపించునట్లు, నేను మిద్దోని యొక్క దేశమునకు వెళ్ళెదను.

16 ఇప్పుడు అతని తండ్రి ఈ మాటలు విని-నప్పుడు అతడు, అతనితో కోపము తెచ్చుకొనెను; మరియు అతనిని నేలకు అతడు కొట్టునట్లు అతడు తన ఖడ్గమును దూసెను.

17 కానీ అమ్మోన్ నిలువబడి మరియు అతనితో చెప్పెను: ఇదిగో, నీవు నీకుమారుని సంహరించ-రాదు. అయినప్పటికినీ నీకంటే అతడు పడుట మేలు. ఏలయనగా ఇదిగో, అతడు తన పాపముల విషయమై పశ్చాత్తాపము పొందియున్నాడు. కానీ నీవు ఈ సమయమున నీ కోపముతో పడిన యెడల నీ ఆత్మ రక్షింపబడదు.

18 మరియు తిరిగి నీవు సహించుట అవసరము. ఏలయనగా నీవు నీ కుమారుని సంహరించిన యెడల అతడు ఒక నిర్దోషియైన మనుష్యుడై యుండి, నీపై ఒక ప్రతీకారముగా వచ్చుటకు అతని రక్తము అతని దేవుడైన ప్రభువునకు నేలనుండి మొరపెట్టును; మరియు బహుశ నీవు నీ యొక్క ఆత్మను పోగొట్టుకొందువు.

19 ఇప్పుడు అమ్మోన్ ఈ మాటలను అతనికి చెప్పినప్పుడు; అతడు, అతనికి సమాధాన-మిచ్చెను: నేను నా కుమారుని సంహరించిన యెడల నేను నిర్దోషి రక్తము చిందించుదునని నేనెరుగుదును, ఏలయనగా అతనిని నాశనము చేయకోరినది నీవు.

20 మరియు అతడు, అమ్మోన్‌ను సంహరించుటకు తన చేతిని చాపెను. కానీ అమ్మోన్ అతని దెబ్బ-లను కాచుకొని మరియు అతడు, ఉపయోగించ లేక పోవునట్లు అతని చేతిని కూడ కొట్టెను.

21 ఇప్పుడు అమ్మోన్ అతనిని సంహరించ-గలడని రాజు చూచినపుడు; అతడు, అతని జీవమును వదలి పెట్టవలెనని అతడు అమ్మోన్‌ను బ్రతిమాలుట ప్రారంభించెను.

22 కానీ అమ్మోన్ తన ఖడ్గమును ఎత్తి. మరియు అతనితో చెప్పెను: ఇదిగో నా సహోదరులు చెరసాల బయటికి తీసివేయబడవలెనని నీవు నాకు అనుగ్రహించితేనే తప్ప, నేను నిన్ను కొట్టుదును.

23 ఇప్పుడు రాజు తన ప్రాణమును పోగొట్టుకొందునేమోనని భయపడుచూ చెప్పెను: నీవు నన్ను వదలిన యెడల నీవు అడుగు దేనినైనను, రాజ్యము యొక్క సగమును కూడ, నేను నీకు అనుగ్రహించెదను.

24 ఇప్పుడు తన కోరికను బట్టి, వృద్ధ రాజు పైన తాను పనిచేసియున్నాడని అమ్మోన్ చూచినప్పుడు: అతడు, అతనితో చెప్పెను: నా సహోదరులు చెరసాలలో నుండి బయటికి తీయబడవలెనని నీవనుగ్రహించి మరియు లమోనై తన రాజ్యము ఉంచుకొనునట్లు కూడ మరియు నీవు అతనితో అయిష్టముగా ఉండ-కూడదని, కానీ అతడు, తలంచిన ఏ కార్య-మందైనను అతని స్వంత ఇష్టము చొప్పున అతడు చేయునట్లు అనుగ్రహించిన యెడల అప్పుడు నేను నిన్ను విడిచిపెట్టెదను: లేని యెడల నేను నిన్ను నేలకు పడగొట్టుదును.

25 ఇప్పుడు అమ్మోన్ ఈ మాటలను చెప్పి-నప్పుడు, తన ప్రాణము నిమిత్తము రాజు సంతోషించుట మొదలుపెట్టెను.

26 మరియు అతనిని నాశనము చేయుటకు అమ్మోన్ ఎట్టి కోరికయు కలిగి లేడని, అతడు చూచినప్పుడు మరియు తన కుమారుడైన లమోనై యెడల అతడు కలిగియున్న గొప్ప ప్రేమను కూడ అతడు చూచినప్పుడు, అతడు అధికముగ ఆశ్చర్యపడెను మరియు చెప్పెను: నేను నీ సహోదరులను విడుదల చేయవలెనని మరియు

నా కుమారుడు లమోనై తన రాజ్యమును నిలుపు కొనుటకు అనుమతించవలెనని నీవు కోరిన దంతయు ఇదియే. కాబట్టి ఇదిగో, ఈ సమయము నుండి ఎప్పటికి నాకుమారుడు తన రాజ్యమును నిలుపుకొనవచ్చునని నేను నీకు అనుగ్రహించెదను: మరియు నేను ఇక మీదట ఏమాత్రము అతనిని పరిపాలించను.

27 మరియు నీ సహోదరులు చెరసాలలో నుండి బయటికి తీసివేయబడునట్లు కూడ నేను నీకు అనుగ్రహించెదను: మరియు నీవు మరియు నీ సహోదరులు నాయొద్దకు నారాజ్యములోనికి రావచ్చును. ఏలయనగా నిన్ను చూచుటకు నేను ఎక్కువగా కోరెదను. ఏలయనగా రాజు అతడు పలికియున్న మాటలకు మరియు తన కుమారుడైన లమోనై చేత పలుకబడిన మాటలకు అధికముగా ఆశ్చర్యపోయెను. కాబట్టి వాటిని తెలుసుకొనుటకు అతడు కోరిక గలవాడైయుండెను.

28 మరియు ఇది జరిగెను, అమ్మోన్ మరియు లమోనై మిద్దోని యొక్క దేశము వైపు తమ ప్రయాణము సాగించిరి: మరియు లమోనై దేశము యొక్క రాజు కనులలో అనుగ్రహమును పొందెను. కాబట్టి అమ్మోన్ యొక్క సహోదరులు చెరసాల నుండి బయటికి తీసుకొనిరాబడిరి.

29 మరియు అమ్మోన్ వారిని కలసినప్పుడు అతడు మిక్కిలి దుఃఖక్రాంతుడాయెను. ఏలయనగా ఇదిగో వారు దిగంబరులుగా ఉండిరి మరియు వారి యొక్క చర్మములు బలమైన త్రాళ్ళలో కట్టియుండుట చేత అధికముగ వాడిపోయెను. మరియు వారు ఆకలి, దాహము మరియు అన్నిరకములైన బాధలను కూడ అనుభవించియుండిరి. అయినప్పటికినీ వారి యొక్క బాధలన్నిటి యందు వారు సహనము కలిగియుండిరి.

30 మరియు అది జరిగియుండగా ఒక అధికముగా కఠినపరచబడిన మరియు ఒక అధిక మెడబిరుసు జనుల యొక్క చేతుల లోనికి పడుట వారి యొక్క భాగ్యమైయుండెను. కాబట్టి వారి యొక్క మాటలను వారు ఆలకించలేదు: మరియు వారు, వారిని బయటికి త్రోసివేసిరి. మరియు వారిని కొట్టిరి; మరియు గృహము నుండి గృహమునకు మరియు స్థలము నుండి స్థలమునకు, మిద్దోని యొక్క దేశములోవచ్చి చేరువరకు కూడ వారిని తరిమిరి; మరియు అక్కడ వారు పట్టుకొనబడిరి, మరియు బలమైన త్రాళ్ళతో కట్టబడిరి మరియు అనేక దినముల పాటు చెరసాలలో ఉంచబడిరి; మరియు లమోనై మరియు అమ్మోన్ చేత విడిపించబడిరి.

---

లేమనీయులకు అహరోను మరియు ములొకి మరియు వారి యొక్క సహోదరుల యొక్క బోధ యొక్క వృత్తాంతము.

*21 నుండి 26 అధ్యాయములు కలిగి యున్నది.*

---

## అధ్యాయము 21

*క్రీస్తు మరియు ఆయన ప్రాయశ్చిత్తమును గూర్చి, అహరోను అమలేకీయులకు బోధించును—అహరోను మరియు అతని సహోదరులు మిద్దోని యందు చెరసాలలో వేయబడుదురు—వారి యొక్క విడుదల తరువాత, వారు సమాజమందిరములలో బోధించుదురు మరియు అనేకులను పరివర్తన చెందినవారిగా చేయుదురు—ఇష్మాయెల్ యొక్క దేశమందు జనులకు లమోనై మత స్వాతంత్ర్యమును అనుగ్రహించును. సుమారు క్రీ. పూ. 90—77. సం.*

ఇప్పుడు అమ్మోన్ మరియు అతని సహోదరులు లేమనీయుల దేశము యొక్క సరిహద్దుల యందు, తమను వేరు పరచుకొనినప్పుడు. ఇదిగో వారి యొక్క పితరుల జన్మస్థానము యొక్క దేశమును బట్టి, దానిని పిలుచుచూ యెరూషలేమని, లేమనీయుల చేత పిలువబడిన దేశము వైపు అహరోను తన ప్రయాణమును చేసెను. మరియు అది మోర్మన్ యొక్క సరిహద్దులను కలుపుచూ దూరముగా ఉండెను.

2 ఇప్పుడు లేమనీయులు మరియు అమలేకీయులు మరియు అములోను యొక్క జనులు యెరూషలేము అని పిలువబడిన ఒక గొప్ప పట్టణమును కట్టిరి.

3 ఇప్పుడు లేమనీయులు వారే తగినంత కఠినపరచబడిరి. కానీ అమలేకీయులు మరియు అములోనీయులు ఇంకా కఠినమైన వారు; కాబట్టి వారు లేమనీయులు, దుర్మార్గమందు మరియు వారి

యొక్క అసహ్యములయందు వారు బలముగ వృద్ధిపొందవలెనని తమ హృదయములను కఠిన పరచుకొనునట్లు చేసిరి.

4 మరియు ఇది జరిగెను, అహరోను యెరూషలేము పట్టణమునకు వచ్చి మరియు మొదట అమలేకీయులకు బోధించుట మొదలు పెట్టెను. మరియు అతడు వారి యొక్క సమాజ-మందిరములలో వారికి బోధించుట మొదలు-పెట్టెను. ఏలయనగా వారు నీహోర్‌ల యొక్క క్రమము చొప్పున సమాజమందిరములను కట్టిరి. ఏలయనగా అమలేకీయులు మరియు అములోనీయులలో అనేకులు నీహోర్‌ల క్రమము వారు.

5 కాబట్టి అహరోను జనులకు బోధించుటకు వారి యొక్క సమాజమందిరములలో ఒక దాని లోనికి ప్రవేశించగా మరియు అతడు, వారితో మాట్లాడుచుండగా: ఇదిగో, అక్కడ అమలేకీయుడు ఒకడు లేచి మరియు అతనితో వాదించుటకు మొదలుపెట్టి చెప్పెను: నీవు సాక్ష్యమిచ్చినదేమిటి? నీవు ఒక దేవదూతను చూచితివా? దేవదూతలు మాకెందుకు ప్రత్యక్షము కారు? ఇదిగో ఈ జనులు, నీ జనులంత మంచివారు కారా?

6 మేము పశ్చాత్తాపము పొందని యెడల మేము నశించెదమని కూడ నీవు చెప్పుచున్నావు, మా హృదయముల యొక్క తలంపులు మరియు ఉద్దేశములు నీవెట్లు ఎరుగుదువు? మేము పశ్చాత్తాపము పొందుటకు హేతువు కలిగి-యున్నామని నీవెట్లు ఎరుగుదువు? మేము నీతి-మంతులైన మనుష్యులము కామని నీవెట్లు ఎరుగుదువు? ఇదిగో, మేము పరిశుద్ధాలయము-లను కట్టియున్నాము మరియు దేవుని ఆరాధించుటకు మమ్ములను మేము సమావేశ-పరచుకొనుచున్నాము. మనుష్యులందరినీ దేవుడు రక్షించునని మేము నమ్ముచున్నాము.

7 ఇప్పుడు అహరోను అతనితో చెప్పెను: మనుష్యజాతిని వారి యొక్క పాపముల నుండి విమోచించుటకు దేవుని యొక్క కుమారుడు వచ్చునని నీవు నమ్ముచున్నావా?

8 మరియు ఆ మనుష్యుడు అతనితో చెప్పెను: అట్టి ఏ సంగతిని నీవు ఎరుగుదువని మేము నమ్ముటలేదు. ఈ మూర్ఖపు సంప్రదాయముల-యందు మేము విశ్వసించము. రాబోవు పరిణామములను నీవు ఎరుగుదువని మేము నమ్ముటలేదు లేక నీ పితరులు మరియు మా పితరులు కూడ, రాబోవు దానిని గూర్చి, వారు చెప్పిన విషయములను గూర్చి ఎరుగుదురని మేము నమ్ముటలేదు.

9 ఇప్పుడు క్రీస్తు యొక్క రాకడను గూర్చి మరియు మృతుల యొక్క పునరుత్థానమును గూర్చి కూడ మరియు క్రీస్తు యొక్క మరణము మరియు శ్రమలు మరియు ఆయన రక్తము యొక్క ప్రాయశ్చిత్తము ద్వార తప్ప మనుష్యజాతికి ఎట్టి విమోచన ఉండలేదని అహరోను వారికి లేఖనములను విప్పుట ప్రారంభించెను.

10 మరియు ఇది జరిగెను, అతడు ఈ విషయములను వారికి వివరించుట మొదలుపెట్టగ వారు అతనితో కోపముగానుండిరి. మరియు అతనిని ఎగతాళి చేయుట మొదలుపెట్టిరి, మరియు అతడు, మాట్లాడిన మాటలను వారు వినకుండిరి.

11 కాబట్టి వారు అతని మాటలను వినరని అతడు చూచినపుడు, అతడు వారి యొక్క సమాజమందిరము నుండి బయటికి వెడలి-పోయెను; మరియు అని-అంతి అని పిలువబడిన ఒక గ్రామమునకు వచ్చి చేరెను; మరియు అక్కడ అతడు ములొకి మరియు ఆమ్మా కూడ మరియు అతని సహోదరులు వారికి వాక్యమును బోధించుటను కనుగొనెను; మరియు వారు అనేకులతో వాక్యమును గూర్చి వాదించిరి.

12 మరియు ఇది జరిగెను, జనులు తమ హృదయములను కఠినపరచుకొందురని వారు చూచిరి. కాబట్టి వారు వెడలిపోయిరి మరియు మిద్దొని యొక్క దేశము లోనికి వచ్చిచేరిరి. మరియు వారు అనేకులకు వాక్యమును బోధించిరి మరియు వారు బోధించిన మాటలపైన కొద్దిమంది విశ్వసించిరి.

13 అయినప్పటికినీ అహరోను మరియు అతని సహోదరులలో ఒక సంఖ్య పట్టుకొనబడి మరియు చెరసాలలో వేయబడిరి మరియు వారిలో మిగిలిన వారు మిద్దొని యొక్క దేశము నుండి బయటికి చుట్టూ ఉన్న ప్రాంతములకు పారిపోయిరి.

14 మరియు చెరసాలలో వేయబడిన వారు అనేక బాధలను అనుభవించిరి; మరియు వారు లమోనై

మరియు అమ్మోన్ యొక్క హస్తము చేత విడిపించబడిరి; మరియు వారు ఆహారము పెట్టబడిరి మరియు వస్త్రము ధరింపజేయబడిరి.

15 మరియు వారు వాక్యమును ప్రకటించుటకు తిరిగి ముందుకు వెళ్ళిరి; మరియు ఆ విధముగ మొదటిసారి చెరసాల నుండి వారు విడిపించబడిరి మరియు ఆ విధముగ వారు శ్రమపడిరి.

16 మరియు వారు అమలేకీయుల యొక్క ప్రతి సమాజమందిరములో, లేక వారు ప్రవేశించుటకు అనుమతించబడిన, లేమనీయుల యొక్క ప్రతి సమాజములో దేవుని యొక్క వాక్యము బోధించుచు, ప్రభువు యొక్క ఆత్మ చేత వారెక్కడికి నడిపించబడిరో అక్కడకు వెళ్ళిరి.

17 మరియు ఇది జరిగెను, ప్రభువు వారిని ఆశీర్వదించుట మొదలుపెట్టెను. వారు అనేకులను సత్యము యొక్క జ్ఞానమునకు తెచ్చునంతగా, మరిముఖ్యముగా వారు అనేకులకు వారి యొక్క పాపములను గూర్చి మరియు వారి యొక్క పితరుల దురాచారములను గూర్చి ఒప్పించిరి.

18 మరియు ఇది జరిగెను, అమ్మోన్ మరియు లమోనై వారి యొక్క స్వాస్థ్యమైన దేశము ఇష్మాయెల్ యొక్క దేశమునకు మిద్దోని యొక్క దేశము నుండి తిరిగి వచ్చిరి.

19 మరియు అమ్మోన్ తనకు సేవచేయుట లేక తన సేవకునిగ ఉండుటకు రాజు లమోనై ఒప్పుకొనలేదు.

20 కానీ అతడు ఇష్మాయెల్ యొక్క దేశమందు సమాజమందిరములు కట్టబడునట్లు అతడు చేసెను. అతడు తన జనులు, లేక తన పరిపాలన క్రింద ఉన్న జనులు తమను సమావేశపరచుకొనునట్లు చేసెను.

21 మరియు అతడు, వారిని గూర్చి ఆనందించెను, మరియు అతడు, వారికి అనేక విషయములను బోధించెను, మరియు వారు అతని క్రింద ఉన్న జనులని మరియు వారు ఒక స్వతంత్ర జనులని, అతని తండ్రి రాజు యొక్క నిరంకుశపాలన నుండి వారు స్వతంత్రులని కూడా, అతడు వారికి ప్రకటించెను. ఏలయనగా ఇష్మాయెల్ యొక్క దేశమందు మరియు చుట్టూ ఉన్న దేశమంతటి యందుఉన్న జనులపైన అతడు పరిపాలించునట్లు అతని తండ్రి అతనికి అనుగ్రహించెను.

22 మరియు అది రాజైన లమోనై యొక్క పరిపాలనలో ఉన్న దేశమందయిన యెడల, వారే స్థలములో ఉన్నను వారి యొక్క కోరికలను బట్టి, వారి యొక్క దేవుడైన ప్రభువును ఆరాధించుటకు వారు స్వాతంత్ర్యము కలిగియుండవచ్చునని కూడ, అతడు వారికి ప్రకటించెను.

23 మరియు అమ్మోన్, రాజైన లమోనై యొక్క జనులకు బోధించెను, మరియు ఇది జరిగెను. అతడు వారికి నీతికి సంబంధించిన అన్ని విషయములను గూర్చి బోధించెను; మరియు అతడు, ప్రతిదినము సమస్త శ్రద్ధతో వారిని హెచ్చరించెను; మరియు వారు అతని వాక్యమును లక్ష్యపెట్టిరి మరియు వారు దేవుని యొక్క ఆజ్ఞలను పాటించుటకు ఆసక్తి కలిగియుండిరి.

## అధ్యాయము 22

*అహరోను, లమోనై యొక్క తండ్రికి సృష్టి, ఆదాము యొక్క పతనము మరియు క్రీస్తు ద్వార విమోచన ప్రణాళికను గూర్చి బోధించును—రాజు మరియు అతని ఇంటి వారందరు పరివర్తన చెందుదురు—నీఫైయులు మరియు లేమనీయుల మధ్య దేశము యొక్క విభజన వివరించబడినది. సుమారు క్రీ. పూ. 90–77. సం.*

ఇప్పుడు ఆ విధముగ అమ్మోన్, లమోనై యొక్క జనులకు నిరంతరముగ బోధించుచుండగా, మనము అహరోను మరియు అతని సహోదరుల యొక్క వృత్తాంతమునకు తిరిగి వచ్చెదము. ఏలయనగా అతడు మిద్దోనై యొక్క దేశము నుండి వెడలిపోయిన తరువాత, అతడు ఆత్మ చేత నీఫై యొక్క దేశమునకు, ఇష్మాయెల్ యొక్క దేశము తప్ప మిగిలిన దేశమంతటి పైయున్న రాజు యొక్క ఇంటికి కూడ నడిపించబడెను: మరియు అతడు లమోనై యొక్క తండ్రి.

2 మరియు ఇది జరిగెను: అతడు, అతని యొద్దకు లోనికి, రాజు యొక్క భవనములోనికి తన సహోదరులతో వెళ్ళి మరియు రాజు యెదుట అతడు వంగి నమస్కరించెను మరియు అతనితో చెప్పెను: ఇదిగో ఓ రాజా, మేము నీవు చెరసాల నుండి విడుదల చేసిన అమ్మోన్ యొక్క సహోదరులము.

3 మరియు ఇప్పుడు ఓ రాజా, నీవు మా ప్రాణము-

లను విడిచిన యెడల, మేము నీ సేవకులముగ ఉండెదము; మరియు రాజు వారితో చెప్పెను: లేవండి, ఏలయనగా నేను, మీ ప్రాణములను మీకు అనుగ్రహించుచున్నాను; మరియు మీరు నా సేవకులుగా ఉండుట నేను అనుమతించను; కానీ మీరు, నాకు పరిచర్య చేయవలెనని నేను నొక్కి చెప్పుచున్నాను. ఏలయనగా మీ సహోదరుడైన అమ్మోన్ యొక్క మాటల యొక్క ఔదార్యము మరియు గొప్పతనమును బట్టి, నేను మనసు నందు కొంత కలత చెందియున్నాను మరియు అతడు మీతో మిద్దోనై నుండి బయటికి ఎందుకు ఎక్కి రాలేదో కారణమును తెలుసుకొనుటకు నేను కోరుచున్నాను.

4 మరియు అహరోను రాజుతో చెప్పెను: ఇదిగో ప్రభువు యొక్క ఆత్మ అతనిని మరొక మార్గమున పిలిచెను; అతడు లమోనై యొక్క జనులకు బోధించుటకు ఇష్మాయెల్ యొక్క దేశమునకు వెళ్ళెను.

5 ఇప్పుడు రాజు వారితో చెప్పెను: ప్రభువు యొక్క ఆత్మను గూర్చి మీరు చెప్పినదేమిటి? ఇదిగో నన్ను ఈ సంగతియే కలత పరచుచున్నది.

6 మరియు ఇంకను—మీరు పశ్చాత్తాపము పొందిన యెడల మీరు రక్షింపబడుదురు; మరియు మీరు పశ్చాత్తాపము పొందని యెడల, మీరు అంత్యదినమున కొట్టివేయబడుదురు—అని అమ్మోన్ చెప్పినదేమిటి?

7 మరియు అహరోను అతనికి సమాధానమిచ్చి మరియు అతనితో చెప్పెను: ఒక దేవుడున్నాడని నీవు నమ్ముచున్నావా? మరియు రాజు చెప్పెను: ఒక దేవుడున్నాడని అమలేకీయులు చెప్పుచున్నారని నేను ఎరుగుదును మరియు ఆయనను ఆరాధించుటకు వారు తమను సమకూడుకొనునట్లు వారు పరిశుద్ధాలయములు నిర్మించవలెనని, నేను వారికి అనుగ్రహించి యున్నాను మరియు ఇప్పుడు ఒక దేవుడున్నాడని నీవు చెప్పిన యెడల, ఇదిగో నేను నమ్మెదను.

8 మరియు ఇప్పుడు అహరోను దీనిని విన్నప్పుడు, అతని హృదయము ఆనందించుట మొదలు పెట్టెను: మరియు అతడు చెప్పెను: ఇదిగో నీవు జీవించుచున్నంత నిశ్చయముగా ఓ రాజా ఒక దేవుడున్నాడు.

9 మరియు రాజు చెప్పెను: దేవుడు యెరూషలేము దేశము నుండి బయటికి మన పితరులను తెచ్చిన ఆ గొప్ప ఆత్మయేనా?

10 మరియు అహరోను అతనితో చెప్పెను: అవును ఆయనే ఆ గొప్ప ఆత్మ; మరియు ఆయన పరలోకమందు మరియు భూమి యందు సమస్త వస్తువులను సృష్టించెను, నీవు దీనిని నమ్మెదవా?

11 మరియు అతడు చెప్పెను: అవును గొప్ప ఆత్మ సమస్త వస్తువులను సృష్టించెనని, నేను నమ్ముచున్నాను మరియు ఈ సంగతులన్నిటిని గూర్చి మీరు నాకు చెప్పవలెనని నేను కోరుచున్నాను మరియు నేను మీ మాటలను నమ్మెదను.

12 మరియు ఇది జరిగెను, రాజు అతని మాటలను నమ్మునని అహరోను చూచినప్పుడు, అతడు—దేవుడు మనుష్యుని, తన స్వరూపమందు సృష్టించెనని మరియు దేవుడు అతనికి ఆజ్ఞలను ఇచ్చెనని మరియు అతిక్రమమును బట్టి మనుష్యుడు పడిపోయెనని రాజునకు లేఖనములు చదువుచు, ఆదాము యొక్క సృష్టి నుండి మొదలుపెట్టెను.

13 మరియు అహరోను మనుష్యుని పతనమును మరియు వారి శరీర సంబంధమైన స్థితిని మరియు ఆయన నామముపైన విశ్వసించు వారందరికి క్రీస్తు ద్వార లోకము యొక్క పునాది నుండి సిద్ధపరచబడిన విమోచన యొక్క ప్రణాళికను కూడ, అతని ముందుంచుచు ఆదాము యొక్క సృష్టి నుండి లేఖనములను అతనికి వివరించెను.

14 మరియు మనుష్యుడు పతనమైనందున అతడు తనకుగా ఏ యోగ్యతను సంపాదించుకొనలేడు, కానీ క్రీస్తు యొక్క శ్రమలు మరియు మరణము, విశ్వాసము మరియు పశ్చాత్తాపము ద్వార వారి పాపముల కొరకు ప్రాయశ్చిత్తఃము చేయును మరియు మొదలయినవి: మరియు ఆయన మరణము యొక్క బంధకములను తెంచునని, సమాధి ఇక ఏవిజయమును కలిగిలేదని మరియు మరణము యొక్క ముల్లు మహిమ యొక్క నిరీక్షణలలో హరించివేయబడవలెనని మరియు అహరోను ఈసంగతులన్నిటినీ రాజుకు వివరించెను.

15 మరియు ఇది జరిగెను, అహరోను ఈసంగతులను అతనికి వివరించిన తరువాత రాజు చెప్పెను: నీవు చెప్పిన ఈనిత్యజీవమును నేను పొందుటకు నేనేమిచేయవలెను? అవును నేను దేవుని ద్వార

జన్మించుటకు, ఈదుర్మార్గపు ఆత్మను నారొమ్ము నుండి బయటికి పెకలించుటకు మరియు నేను ఆనందముతో నింపబడునట్లు ఆయన ఆత్మను స్వీకరించుటకు అంత్య దినమున నేను కొట్టి-వేయబడకుండుటకు నేనేమి చేయవలెను? ఇదిగో అతడు చెప్పెను; నేను కలిగినదంతయు నేను ఇచ్చి వేసెదను, అంతేకాకుండ నేను ఈగొప్ప సంతోషమును పొందునట్లు నేను నా రాజ్యమును వదలివేసెదను.

16 కానీ అహరోను అతనితో చెప్పెను: నీవు ఈవిషయమును కోరిన యెడల నీవు దేవుని యెదుట వంగి నమస్కరించిన యెడల, అవును నీవు నీ పాపములన్నిటి విషయమై నీవు పశ్చాత్తాపము పొంది మరియు దేవుని యెదుట వంగి నమస్కరించి మరియు నీవు పొందుదువని నమ్ముచు విశ్వాసముతో ఆయన నామమున ప్రార్థన చేసిన యెడల, అప్పుడు నీవు కోరిన నిరీక్షణను నీవు పొందుదువు.

17 మరియు ఇది జరిగెను, అహరోను ఈమాట-లను చెప్పినప్పుడు; రాజు, ప్రభువు యెదుట తన మోకాళ్ళపైన వంగి నమస్కరించెను, అంతేకాకుండ అతడు భూమిపైన తాను సాష్టాంగ పడెను కూడ మరియు ఇట్లు చెప్పుచు బలముగా అరిచెను:

18 ఓ దేవా, ఒక దేవుడున్నాడని, అహరోను నాతో చెప్పియున్నాడు మరియు ఒక దేవుడున్న యెడల మరియు నీవు దేవుడైన యెడల; నిన్ను, నీవు నాకు తెలియపరచుకొనవా మరియు నేను మృతుల నుండి లేపబడునట్లు మరియు అంత్యదినమున రక్షింపబడునట్లు నిన్ను తెలుసు కొనుటకు నేను, నా పాపములన్నిటినీ వదలి వేసెదను మరియు రాజు ఈమాటలను పలికినప్పుడు అతడు చని-పోయిన వానివలే పడిపోయెను.

19 మరియు ఇది జరిగెను, అతని సేవకులు పరుగెత్తి మరియు రాజుకు జరిగినదంతయు రాణికి చెప్పిరి మరియు ఆమె రాజు వద్దకు లోనికి వచ్చి; మరియు అతడు చనిపోయినట్లు ఆయన పడి-యుండుట మరియు అహరోను మరియు అతని సహోదరులు, వారు అతడు పడిపోవుటకు కారణ-మైనట్లుగ నిలువబడియుండుటను ఆమె చూచి-నపుడు, ఆమె వారిపై కోపము తెచ్చుకొని మరియు తన సేవకులు లేక రాజు యొక్క సేవకులు వారిని పట్టుకొని మరియు వారిని సంహరించవలెనని ఆజ్ఞాపించెను.

20 ఇప్పుడు సేవకులు రాజు పడిపోవుటకు కారణమును చూచియుండిరి, కాబట్టి వారు అహరోను మరియు అతని సహోదరులపైన తమ చేతులుంచుటకు ధైర్యము చేయలేదు, మరియు వారు ఇట్లు చెప్పుచు రాణితో వాదించిరి: ఇదిగో వారిలో ఒకడు మాఅందరి కంటే బలవంతుడై-యుండగ, ఈ మనుష్యులను మేము సంహరించ-వలెనని నీవెందుకు ఆజ్ఞాపించుచున్నావు? కాబట్టి మేము వారి యెదుట కూలెదము.

21 ఇప్పుడు సేవకుల యొక్క భయమును రాణి చూచినప్పుడు, ఆమె కూడ, తన పైన కీడు వచ్చు-నేమోయని మిక్కిలి భయపడుట ప్రారంభించెను; మరియు వారు అహరోను మరియు అతని సహోదరులను సంహరించునట్లు వారు వెళ్ళి మరియు జనులను పిలువవలెనని ఆమె తన సేవకులను ఆజ్ఞాపించెను.

22 ఇప్పుడు అహరోను, రాణి యొక్క నిర్ణయమును గ్రహించినప్పుడు, అతడు జనుల యొక్క హృదయముల కఠినత్వమును కూడ, ఎరిగిన వాడై ఒక సమూహము తమను సమ-కూడుకొని మరియు అక్కడ గొప్ప కలహము మరియు వారి మధ్య అలజడి ఉండునేమోనని భయపడెను. కాబట్టి అతడు తన చేతిని ముందుకు చాచి మరియు రాజును నేల నుండి లేపి మరియు అతనితో చెప్పెను: నిలువబడుము మరియు అతడు తన శక్తిని పొంది తన కాళ్ళ పైన నిలువబడెను.

23 ఇప్పుడు ఇది రాణి మరియు అనేక సేవకుల సమక్షమున చేయబడెను; మరియు వారు దానిని చూచినపుడు వారు మిక్కిలి ఆశ్చర్యము పొంది మరియు భయపడుట మొదలుపెట్టిరి, మరియు రాజు లేచి నిలువబడి మరియు వారికి పరిచర్య చేయుట మొదలుపెట్టెను: మరియు అతడు తన ఇంటి వారందరు ప్రభువునకు పరివర్తన చెందు-నంతగా వారికి పరిచర్య చేసెను.

24 ఇప్పుడు రాణి యొక్క ఆజ్ఞను బట్టి అక్కడ ఒక సమూహము సమకూడియుండెను, మరియు అహరోను మరియు అతని సహోదరులను బట్టి వారి మధ్య గొప్ప సణుగులాటలు ఉండుట మొదలాయెను.

25 కానీ రాజు వారి మధ్య ముందు నిలిచి మరియు వారికి పరిచర్య చెసెను మరియు వారు అహరోను మరియు అతనితోనుండిన వారితో సమాధానపడిరి.

26 మరియు ఇది జరిగెను, జనులు సమాధాన పరచబడిరని రాజు చూచినపుడు, అతడు అహరోను మరియు అతని సహోదరుల సమూహము మధ్య ముందు నిలువబడి మరియు వారు వాక్యమును వారికి బోధించునట్లు చేసెను.

27 మరియు ఇది జరిగెను, రాజు సమస్త దేశమంతట అతని దేశమంతటనున్న, అతని జనులందరి మధ్య ఒక ప్రకటన పంపించెను, వారు చుట్టు ఉన్న ప్రాంతములన్నిటిలో ఉండిరి. అది తూర్పున మరియు పడమటి వైపున సముద్రము వరకు కూడ, సరిహద్దును కలిగియుండెను. అది జారహెమ్ల యొక్క దేశము నుండి అరణ్యము యొక్క ఒక ఇరుకైన భాగము ద్వార విడదీయబడెను. అది సముద్రము యొక్క తూర్పు నుండి సముద్రము యొక్క పడమర వరకు మరియు సముద్రపు ఒడ్డు యొక్క సరిహద్దులపైన మరియు జారహెమ్ల దేశము ప్రక్కగా ఉత్తరమునున్న అరణ్యము యొక్క సరిహద్దుల చుట్టు మాంటై యొక్క సరిహద్దుల గుండా తూర్పు నుండి పడమటికి పారుచున్న సిదోన్ నది యొక్క శిరస్సు ప్రక్కగా సాగెను— మరియు ఆ విధముగ లేమనీయులు మరియు నీఫైయులు విభజింపబడిరి.

28 ఇప్పుడు లేమనీయులలో సోమరులైన అధికభాగము అరణ్యమందు జీవించిరి; మరియు గుడారములలో నివసించిరి మరియు వారు పడమరనున్న అరణ్యముగుండా నీఫై యొక్క దేశమందు, అవును మరియు జారహెమ్ల దేశము యొక్క పడమర వైపున కూడ, సముద్రపు ఒడ్డు ప్రక్క సరిహద్దులయందు మరియు నీఫై యొక్క దేశమందు పడమర వైపున, తమ పితరుల ప్రథమ స్వాస్థ్యమైన స్థలమందు వ్యాపించియుండిరి; మరియు ఆ విధముగ సముద్రము ఒడ్డున దాని ప్రక్కనే సరిహద్దుగా ఉండిరి.

29 మరియు నీఫైయులు వారిని తరిమి వేసిన స్థలములో సముద్రపు ఒడ్డు ప్రక్కన తూర్పు వైపున కూడ, అనేక లేమనీయులుండిరి; మరియు ఆవిధముగ నీఫైయులు సుమారుగా, లేమనీయుల చేత చుట్టబడియుండిరి. అయినప్పటికినీ, నీఫైయులు సిదోన్ నది యొక్క శిరస్సు వద్ద తూర్పు నుండి పడమటికి, అరణ్యము ప్రక్కన చుట్టును, వారు సమృద్ధియని పిలిచిన దేశమునకు వచ్చువరకు కూడ, అరణ్యముపైన సరిహద్దుగా ఉన్న దేశము యొక్క ఉత్తరపు భాగములన్నిటిని, స్వాధీనము చేసుకొనియుండిరి.

30 మరియు అది వారు నిర్జనమని పిలువబడిన దేశము యొక్క సరిహద్దున ఉండెను, కాబట్టి అది జనులు నివసించి మరియు నాశనము చేయబడిన వారి ఎముకలను గూర్చి మేము మాట్లాడిన వారు, మొదట కాలుపెట్టిన స్థలమైయుండి జారహెమ్ల యొక్క జనుల చేత కనుగొనబడిన దేశములోనికి వచ్చినట్లు, అది ఎంతో దూరమున ఉత్తరము వైపున ఉండెను.

31 మరియు వారు అక్కడ నుండి దక్షిణపు అరణ్యములోనికి ఎక్కి వచ్చిరి, ఆ విధముగ ఉత్తరము వైపున ఉన్న దేశము నిర్జనమని పిలువబడెను: మరియు దక్షిణము వైపునున్న దేశము సమృద్ధియని పిలువబడెను. అది ప్రతివిధమైన సమస్త రకముల అడవి జంతువులతో నిండిన అరణ్యమై యుండెను, వారిలో ఒక భాగము ఉత్తరము వైపు దేశము నుండి ఆహారము కొరకు వచ్చియుండెను.

32 మరియు ఇప్పుడు సమృద్ధి మరియు నిర్జనము యొక్క దేశము మధ్య సరిహద్దు వెంబడి తూర్పు నుండి పడమటి సముద్రమునకు ఒక నీఫైయునికి ఒక రోజున్నర ప్రయాణపు దూరము మాత్రమే, మరియు ఆ విధముగ నీఫై యొక్క దేశము మరియు జారహెమ్ల యొక్క దేశము సుమారుగ నీటితో చుట్టబడి యుండెను, ఉత్తరము వైపు దేశము మరియు దక్షిణము వైపు దేశము మధ్యన ఉన్న ఒక చిన్న కంఠమువలే యుండెను.

33 మరియు ఇది జరిగెను, నీఫైయులు తూర్పు నుండి పడమటి సముద్రమునకు కూడ, సమృద్ధి దేశమందు నివసించిరి మరియు ఆవిధముగ నీఫైయులు తమ వివేకమందు దాని ద్వార, వారు ఉత్తరము వైపున ఇక ఏ మాత్రము స్వాధీన పరచుకొనకుండునట్లు, వారు ఉత్తరము వైపు దేశమును దాటి రాకుండునట్లు తమ భటులు మరియు తమ సైన్యములతో దక్షిణమున లేమనీయులను ఆపు చేసిరి.

34 కాబట్టి లేమనీయులు, నీఫై యొక్క దేశము

మరియు దాని చుట్టు ఉన్న అరణ్యమందు తప్ప ఏ మాత్రము స్వాధీనములు లేకుండిరి—లేమనీయులు వారికి శత్రువులైనందున, వారు ప్రతి వైపున తమ శ్రమలను అనుమతించకుండిరి; మరియు తమ కోరికలను బట్టి ఎక్కడికైన వారు పారిపోవుటకు ఒక దేశమును కూడ కలిగి యుండునట్లు—ఇప్పుడు ఇది నీఫైయుల యందున్న వివేకము.

35 మరియు ఇప్పుడు నేను దీనిని చెప్పిన తరువాత తిరిగి అమ్మోన్ మరియు అహరోను, ఓమ్నేర్ మరియు హిమ్ని మరియు వారి సహోదరుల యొక్క వృత్తాంతమునకు తిరిగి వెళ్ళెదను.

## అధ్యాయము 23

*మత స్వాతంత్ర్యము ప్రకటింపబడెను—ఏడు దేశములు మరియు పట్టణములందు లేమనీయులు పరివర్తన పొందుదురు—వారు తమను ఆంటై-నీఫై-లీహైయులని పిలుచుకొందురు మరియు శాపము నుండి విడిపించబడుదురు—అమలేకీయులు మరియు అమ్యులోనీయులు సత్యమును తిరస్కరించుదురు. సుమారు క్రీ. పూ. 90—77. సం.*

ఇదిగో ఇప్పుడు ఇది జరిగెను, అమ్మోన్ లేక అహరోను లేక ఓమ్నేర్ లేక హిమ్ని లేక వారి సహోదరులలో ఎవరి పైనను వారు తమ చేతులుంచరాదని లేమనీయుల యొక్క రాజు తన జనులందరి మధ్యకు, వారి దేశము యొక్క ఏ భాగములో నైనను వారున్న ఎట్టి స్థలమందైనను వారు దేవుని యొక్క వాక్యమును ప్రకటించుచు ముందుకు వెళ్ళవలెనని ఒక ప్రకటనను పంపించెను.

2 అవును వారు, వారిని బంధించుటకు లేక వారిని చెరసాలలో వేయుటకు వారు, వారిపైన తమ చేతులుంచరాదని వారు, వారిపైన ఉమ్మి వేయ-రాదని లేక వారిని కొట్టరాదని లేక వారిని తమ సమాజ మందిరములలో నుండి వెలివేయరాదని లేక వారిని కొరడాలతో కొట్టరాదని లేక వారు వారి పైకి రాళ్ళు విసరరాదని, కానీ వారికి తమ ఇండ్లకు మరియు వారి ఆలయములకు మరియు వారి పరిశుద్ధాలయములకు స్వేచ్ఛా ప్రవేశములుండ-వలెనని అతడు వారి మధ్యకు ఒక ఆజ్ఞను పంపెను.

3 మరియు ఆ విధముగ వారు, వారి కోరికలను బట్టి ముందుకు వెళ్ళి మరియు వాక్యమును బోధించగలిగిరి. ఏలయనగా రాజు మరియు అతని ఇంటి వారందరు ప్రభువునకు పరివర్తన పొందిరి. కాబట్టి దేవుని యొక్క వాక్యమునకు ఏ అడ్డు లేకుండ, కానీ అది సమస్త దేశమంతటా ముందుకు వెళ్ళునట్లు అతని జనులు వారి పితరుల యొక్క దుష్ట సాంప్రదాయములను గూర్చి ఒప్పించ-బడునట్లు మరియు వారందరు సహోదరులని మరియు వారు నరహత్య చేయరాదని, దోచుకొన-రాదని, దొంగతనము చేయరాదని, వ్యభిచారము చేయరాదని లేక ఏ విధమైన దుర్మార్గము చేయ-రాదని, అతడు తన జనులకు దేశమంతట తన ప్రకటనను పంపించెను.

4 మరియు ఇప్పుడు ఇది జరిగెను, రాజు ఈ ప్రకటనను ముందుకు పంపినప్పుడు వారి మధ్యకు దేవుని యొక్క వాక్యమును బోధించుటకు మరియు ఉపదేశించుటకు లేమనీయుల మధ్య దేశమంతట సంఘములను స్థాపించుచు మరియు యాజకులు మరియు బోధకులను ప్రతిష్ఠించుచు, అహరోను మరియు అతని సహోదరులు పట్టణము నుండి పట్టణమునకు, ఒక ఆరాధన గృహము నుండి మరియొక దానికి ముందుకు వెళ్ళిరి. మరియు ఆ విధముగ వారు, గొప్ప సఫలమును పొందుట మొదలుపెట్టిరి.

5 మరియు వేలజనులు ప్రభువును గూర్చిన జ్ఞానమునకు తేబడిరి. అంతేకాకుండ వేల జనులు నీఫైయుల సాంప్రదాయముల యొక్క విశ్వాసము-నకు తేబడిరి: మరియు వారు ప్రస్తుత కాలము వరకు కూడ, క్రిందికి అందించబడిన వృత్తాంతములు మరియు ప్రవచనములు బోధించబడిరి.

6 మరియు ప్రభువు జీవించుట ఎంత నిశ్చయమో, అంత నిశ్చయముగ ప్రకటన మరియు ప్రవచనము యొక్క ఆత్మ మరియు వారి మధ్య అద్భుతములను జరిగించు దేవుని యొక్క శక్తిని బట్టి అమ్మోన్ మరియు అతని సహోదరుల యొక్క బోధ ద్వార విశ్వసించిన వారందరు లేక సత్యము యొక్క జ్ఞానమునకు తేబడిన వారందరు—అవును నేను మీతో చెప్పు చున్నాను. ప్రభువు జీవించి-

యున్నట్లు, లేమనీయులలో వారి బోధయందు విశ్వసించిన వారందరు మరియు ప్రభువునకు పరివర్తన చెందిన వారు ఎన్నడును పడిపోలేదు.
7 ఏలయనగా వారు ఒక నీతిమంతులైన జనులైరి. వారు తమ తిరుగుబాటు యొక్క ఆయుధములను క్రింద పడ వేసిరి. కాబట్టి వారు ఇక ఏమాత్రము దేవునికి వ్యతిరేకముగ లేక వారి సహోదరులలో ఎవరికిని వ్యతిరేకముగ పోరాడలేదు.
8 ఇప్పుడు వీరే ప్రభువునకు పరివర్తన చెందిన వారు.
9 ఇష్మాయెల్ యొక్క దేశమందు ఉన్న లేమనీయుల యొక్క జనులు.
10 మరియు మిద్దోనై యొక్క దేశములో ఉన్న లేమనీయుల యొక్క జనులు కూడ.
11 మరియు నీఫై యొక్క పట్టణమందు ఉన్న లేమనీయుల యొక్క జనులు కూడ.
12 మరియు షైలోమ్ యొక్క దేశమందు ఉన్న మరియు షెమ్లోన్ యొక్క దేశమందు మరియు లెముయెల్ యొక్క పట్టణమందు మరియు షిమ్నిలోమ్ యొక్క పట్టణమందు ఉన్న లేమనీయుల యొక్క జనులు కూడ.
13 మరియు ఇవి, ప్రభువునకు పరివర్తన చెందిన లేమనీయుల యొక్క పట్టణముల పేర్లు. మరియు వీరు తమ తిరుగుబాటు యొక్క ఆయుధములను మరిముఖ్యముగా వారి యుద్ధ ఆయుధములన్నియు క్రింద పడవేసిన వారు మరియు వారందరు లేమనీయులు.
14 మరియు ఒకే ఒక్కడు తప్ప అమలేకీయులు పరివర్తన పొంద లేదు. లేక అమ్యులోనీయులలో ఎవడును పొందలేదు. కానీ వారు తమ హృదయములను కఠిన పరచుకొనిరి; మరియు వారు నివసించిన దేశము యొక్క ఆ భాగము, మరిముఖ్యముగా మరియు వారి సమస్త పల్లెలు మరియు వారి సమస్త పట్టణములందు లేమనీయుల యొక్క హృదయములను కూడ, కఠిన పరచిరి.
15 కాబట్టి వారు పశ్చాత్తాపము పొంది మరియు సత్యము యొక్క జ్ఞానమునకు వచ్చి మరియు పరివర్తన పొందిన లేమనీయుల యొక్క పట్టణము-లన్నిటినీ మేము పేర్కొంటిమి.
16 మరియు ఇప్పుడు ఇది జరిగెను, దానిని బట్టి వారు, వారి సహోదరుల నుండి ప్రత్యేక పరచబడునట్లు, రాజు మరియు పరివర్తన పొందిన వారు, వారొక పేరును కలిగియుండవలెనని కోరిరి. కాబట్టి వారు ప్రత్యేక పరచబడునట్లు వారు తమ పైన తీసుకొనవలసిన పేరును గూర్చి రాజు అహరోను మరియు వారి యాజకులలో అనేకు-లను సంప్రదించెను.
17 మరియు ఇది జరిగెను; వారు, తమ పేర్లను ఆంటై-నీఫై-లీహైయులని పిలచిరి మరియు వారు ఈ పేరుతో పిలువబడిరి మరియు ఇక ఏమాత్రము లేమనీయులని పిలువబడలేదు.
18 మరియు వారు, అధికముగా పరిశ్రమించు జనులగుట మొదలుపెట్టిరి. అవును మరియు వారు నీఫైయులతో స్నేహముగ ఉండిరి. కాబట్టి వారు వారితో ఉత్తర ప్రత్యుత్తరములు ప్రారంభించిరి; మరియు దేవుని యొక్క శాపము మరెన్నడును వారిని వెంబడించలేదు.

## అధ్యాయము 24

*లేమనీయులు దేవుని యొక్క జనులకు వ్యతిరేకముగా వత్తురు—ఆంటై-నీఫై-లీహైయులు క్రీస్తు నందు ఆనందించుదురు మరియు దేవ-దూతల చేత దర్శించబడుదురు—తమను కాపాడు కొనుట కంటే మరణమును అనుభవించుటను వారు కోరుకొందురు—లేమనీయులలో అధికులు పరివర్తన పొందుదురు. సుమారు క్రీ. పూ. 90—77. సం.*

మరియు ఇది జరిగెను, అమలేకీయులు మరియు అమ్యులోనీయులు మరియు లేమనీయులు, అమ్యులోను యొక్క దేశమందు మరియు హీలాము యొక్క దేశమందు కూడ ఉన్న మరియు యెరూషలేము యొక్క దేశమందు మరియు సంక్షిప్తముగా చుట్టూనున్న దేశమంతటా ఉన్న పరివర్తన పొందని మరియు తమపైన ఆంటై-నీఫై-లీహై యొక్క నామమును తీసికొనని వారు అమలేకీయుల చేత మరియు అమ్యులోనీయుల చేత వారి సహోదరులకు వ్యతిరేకముగ కోపము-నకు పురిగొల్పబడిరి.
2 మరియు వారి ద్వేషము వారికి వ్యతిరేకముగా, వారు తమ రాజుకు వ్యతిరేకముగా తిరుగు బాటు చేయుటకు కూడ మొదలు పెట్టునంతగా, అతడు

తమ రాజుగా ఉండుటకు వారు ఇష్టపడనంతగ మిక్కిలి తీవ్రమాయెను, కాబట్టి వారు ఆంటై-నీఫై-లీహై యొక్క జనులకు వ్యతిరేకముగ ఆయుధములను తీసుకొనిరి.
3 ఇప్పుడు రాజు రాజ్యమును తన కుమారునికి అప్పగించి మరియు అతడు అతని పేరును ఆంటై-నీఫై-లీహైయని పిలిచెను.
4 మరియు దేవుని యొక్క జనులకు వ్యతిరేకముగ లేమనీయులు యుద్ధమునకు ఏర్పాట్లు చేయుట ప్రారంభించిన సంవత్సరమందే రాజు మరణించెను.
5 ఇప్పుడు అమ్మోన్ మరియు అతని సహోదరులు మరియు అతనితో ఎక్కివచ్చిన వారందరు తమ సహోదరులను నాశనము చేయుటకు, లేమనీయుల యొక్క ఏర్పాట్లను చూచినప్పుడు వారు మిద్యాను యొక్క దేశమునకు ముందుకు వచ్చిరి మరియు అక్కడ అమ్మోన్ తన సహోదరులందరినీ కలుసుకొని మరియు వారు లమోనైతో మరియు అతని సహోదరుడైన ఆంటై-నీఫై-లీహైతో, లేమనీయులకు వ్యతిరేకముగ తమను కాపాడుకొనుటకు వారేమి చేయవలెనని వారు, ఒక సభ చేయునట్లు, అక్కడ నుండి వారు ఇష్మాయెల్ యొక్క దేశమునకు వచ్చిరి.
6 ఇప్పుడు ప్రభువునందు, పరివర్తన పొందిన జనులందరి మధ్య, తమ సహోదరులకు వ్యతిరేకముగా ఆయుధములను తీసుకొను, ఒక్క ఆత్మ కూడ అక్కడ లేకుండెను, అంతేకాదు వారు యుద్ధము కొరకు ఏర్పాట్లు కూడ, చేయలేదు; అవును మరియు వారి రాజు కూడ, వారు అది చేయరాదని వారిని ఆజ్ఞాపించెను.
7 ఇప్పుడు ఆ విషయమును గూర్చి అతడు జనులకు చెప్పిన మాటలు ఇవి: నేను నా దేవునికి కృతజ్ఞత చెల్లించుచున్నాను, నా ప్రియులైన జనులారా మన గొప్ప దేవుడు మంచితనమందు మన సహోదరులైన వీరిని, నీఫైయులను మన యొద్దకు, మనకు బోధించుటకు మరియు దుర్మార్గులైన మన పితరుల యొక్క ఆచారములను గూర్చి మనలను ఒప్పించుటకు పంపియున్నాడు.
8 మరియు ఇదిగో నేను, నాగొప్ప దేవునికి మనము ఈ సహోదరులైన నీఫైయులతో ఉత్తర ప్రత్యుత్తరములను ప్రారంభించునట్లు, మన హృదయములను మృదువు చేయుటకు తన ఆత్మ యొక్క భాగమును, ఆయన మనకు ఇచ్చియున్నాడని కృతజ్ఞత చెల్లించుచున్నాను.
9 మరియు ఇదిగో ఈఉత్తర ప్రత్యుత్తరములను ప్రారంభించుట ద్వార మనము మన పాపములను గూర్చి మరియు మనము చేసిన అనేక హత్యలను గూర్చి, మనము ఒప్పించబడి యున్నామని కూడ, నేను నా దేవునికి కృతజ్ఞత చెల్లించుచున్నాను.
10 మరియు నేను, నా దేవునికి, అంతేకాకుండ నా గొప్ప దేవునికి, మనము ఈ సంగతులను గూర్చి పశ్చాత్తాపము పొందునట్లు ఆయన, మనకు అనుగ్రహించియున్నాడని మరియు మనము చేసిన మన యొక్క అనేక పాపములు మరియు హత్యల విషయమై ఆయన మనలను క్షమించియున్నాడని మరియు ఆయన కుమారుని యొక్క యోగ్యతల ద్వార మన హృదయముల నుండి, దోషమును తీసివేసెనని కూడ, కృతజ్ఞత చెల్లించుచున్నాను.
11 మరియు ఇప్పుడు ఇదిగో నా సహోదరులారా (మనము సమస్త మానవ జాతిలో మిక్కిలిగా తప్పిపోయిన వారమైనందున) కావున మన సమస్త పాపములు మరియు మనము చేసిన అనేక హత్యల విషయమై పశ్చాత్తాపము పొందుట మరియు వాటిని మన హృదయముల నుండి దేవుడు తీసివేయునట్లు చేయుట, మనము చేయగలిగినదంతయు ఇదియైయుండి; ఏలయనగా ఆయన మన కళంకమును తీసివేయునట్లు మనము చేయగలిగిన దంతయు దేవుని యెదుట తగినంతగ పశ్చాత్తాపము పొందుటయే—
12 ఇప్పుడు నా ఉత్తమ ప్రియులైన సహోదరులారా, దేవుడు మన కళంకమును తీసివేసెను. మరియు మన ఖడ్గములు కాంతివంతమైనవి, ఇక మనము మన ఖడ్గములను మరెన్నడు మన సహోదరుల యొక్క రక్తముతో కళంకపరచవద్దు.
13 ఇదిగో నేను, మీతో చెప్పుచున్నాను. వద్దు, అవి మన సహోదరుల యొక్క రక్తముతో కళంకమవ్వకుండునట్లు మనము మన ఖడ్గములను ఉంచుకొనెదము, ఏలయనగా ఒక వేళ మనము మన ఖడ్గములను తిరిగి కళంకపరచుకొనిన యెడల మన పాపముల యొక్క ప్రాయశ్చిత్తఃము కొరకు చిందింపబడు, మన గొప్ప దేవుని కుమారుని యొక్క రక్తము ద్వార అవి మరెన్నడు కాంతివంతముగ కడుగబడవు.

14 మరియు ఆ గొప్ప దేవుడు మనపైన కనికరము కలిగియుండెను; మరియు మనము నశించకుండునట్లు మనకు ఈసంగతులను తెలియజేసెను, అవును మరియు ఆయన మనకు ఈ సంగతులను ముందుగానే తెలియజేసెను. ఏలయనగా ఆయన మన ఆత్మలను ప్రేమించుచున్నాడు మరియు ఆయన మన సంతానమును ప్రేమించుచున్నాడు. కాబట్టి రక్షణ ప్రణాళిక మనకు మరియు రాబోవు తరములకు తెలియజేయబడునట్లు తన కనికరమందు ఆయన మనలను తన దేవదూతల ద్వార దర్శించును.

15 ఓ మన దేవుడు ఎంత కనికరము గలవాడు! మరియు ఇప్పుడు ఇదిగో మన కళంకములు మన నుండి తీసి వేయబడునట్లు, మనము చేయగలిగినదంతయు అయినందున మరియు మన ఖడ్గములు కాంతివంతముగ చేయబడునట్లు చేయుటకు, ఆయన మనకు తన వాక్యమును అందించి మరియు దాని ద్వార మనలను శుద్ధులను చేసియున్నప్పటి నుండి, మనము మన ఖడ్గములను మన సహోదరుల యొక్క రక్తముందు కళంకపరచలేదని, అంత్యదినమున లేక తీర్పుతీర్చబడుటకు ఆయన యెదుట నిలువబడుటకు, మనము తేబడు దినమున, మన దేవునికి ఒక సాక్ష్యముగ అవి కాంతివంతముగ ఉంచబడునట్లు వాటిని మనము దాచివేయుదము.

16 మరియు ఇప్పుడు నా సహోదరులారా, మన సహోదరులు మనలను నాశనము చేయ గోరిన యెడల, ఇదిగో మనము మన ఖడ్గములను దాచి వేయుదము, మరిముఖ్యముగా అంత్యదినమున వాటిని మనము ఎన్నడును వాడలేదని ఒక సాక్ష్యముగ అవి కాంతివంతముగ ఉంచబడునట్లు మన ఖడ్గములను మనము దాచివేయుదము. అవును మనము వాటిని భూమిలో కూడ, లోతుగా పాతి పెట్టెదము; మరియు మన సహోదరులు మనలను నాశనము చేసిన యెడల ఇదిగో మనము, మన దేవుని యొద్దకు వెళ్ళెదము మరియు రక్షింపబడెదము.

17 మరియు ఇప్పుడు ఇది జరిగెను, రాజు ఈ మాటలను ముగించి మరియు జనులందరు సమకూడి వారు తమ ఖడ్గములను మరియు మనుష్యుని యొక్క రక్తమును చిందించుటకు వాడబడిన ఆయధములనన్నిటినీ తీసుకొని మరియు వారు వాటిని భూమి యందు లోతుగా పాతి పెట్టిరి.

18 మరియు వారు తిరిగి ఆయుధములను మనుష్యుని యొక్క రక్తమును చిందించుటకు ఎన్నడును వాడరని వారి దృష్టియందు ఇది దేవునికి మరియు మనుష్యులకు కూడ, ఒక సాక్ష్యమైయుండుటకు దీనిని వారు చేసిరి, మరియు తమ సహోదరుల రక్తము చిందించుట కంటే వారు తమ స్వంత ప్రాణములను ఇచ్చివేయుదమని మరియు ఒక సహోదరుని నుండి తీసివేయుట కంటే వారతనికిచ్చెదరని మరియు తమ దినములను సోమరితనమందు గడపుట కంటే, వారు తమ చేతులతో అధికముగా పనిచేయుదమని దేవునితో వాగ్దానము చేయుచు మరియు నిబంధన చేయుచు వారు దీనిని చేసిరి.

19 మరియు ఆ విధముగ, ఈ లేమనీయులు సత్యమును విశ్వసించుటకు మరియు ఎరుగుటకు తేబడినప్పుడు వారు స్థిరముగానుండిరి, మరియు పాపము చేయుట కంటే మరణము వరకు కూడ, శ్రమపడుదురని మనము చూచుచున్నాము, మరియు ఆ విధముగ వారు తమ శాంతి యొక్క ఆయుధములను పాతిపెట్టిరని లేక వారు యుద్ధ ఆయుధములను శాంతి కొరకు పాతిపెట్టిరని మనము చూచుచున్నాము.

20 మరియు ఇది జరిగెను, వారి సహోదరులు లేమనీయులు యుద్దమునకు ఏర్పాట్లు చేసి, మరియు రాజును నాశనము చేయు ఉద్దేశము నిమిత్తము మరియు అతని స్థానములో మరి యొకనిని ఉంచుటకు మరియు దేశము నుండి ఆంటై-నీఫై-లీహై యొక్క జనులను నాశనము చేయుటకు కూడ, నీఫై యొక్క దేశమునకు ఎక్కి వచ్చిరి.

21 ఇప్పుడు వారు వారికి వ్యతిరేకముగ వచ్చుచున్నారని జనులు చూచినప్పుడు వారు వారిని కలుసుకొనుటకు బయటికి వెళ్ళి మరియు వారి యెదుట భూమిపైన వారు సాష్టాంగ పడిరి. మరియు ప్రభువు యొక్క నామమున ప్రార్థన చేయుట ప్రారంభించిరి మరియు ఆ విధముగ లేమనీయులు వారి పైన పడుట మొదలుపెట్టి మరియు వారిని ఖడ్గముతో సంహరించుట మొదలుపెట్టినప్పుడు వారు ఈ విధముగ ఉండిరి.

22 మరియు ఆ విధముగ ఏ నిరోధమును

ఎదుర్కొనకయే వారు, వారిలో ఒక వేయి మరియు
ఐదుగురిని సంహరించిరి, మరియు వారు
ఆశీర్వదింపబడిరని మనమెరుగుదుము, ఏలయనగా
వారు, వారి దేవునితో నివసించుటకు వెళ్ళిరి.
23 ఇప్పుడు వారి సహోదరులు ఖడ్గము నుండి
పారిపోరని లేక వారు కుడి వైపునకు లేక ఎడమ
వైపునకు ప్రక్కకు తిరుగరని, కానీ వారు క్రింద పడి
మరియు నశించి పోవుదురని మరియు ఖడ్గము
క్రింద నశింపబడు క్రియయందు కూడ, దేవుని
స్తుతింతురని లేమనీయులు చూచినపుడు—
24 ఇప్పుడు లేమనీయులు దీనిని వారు చూచి-
నపుడు, వారిని సంహరించుట మానిరి. మరియు
ఖడ్గము క్రింద కూలిన వారి సహోదరులలోని
వారి కొరకు వారిలో హృదయములుప్పొంగిన
వారు అనేకులు అక్కడ ఉండిరి, ఏలయనగ వారు
చేసిన క్రియల విషయమై వారు పశ్చాత్తాపము
పొందిరి.
25 మరియు ఇది జరిగెను, వారు తమ యుద్ధ
ఆయుధములను క్రింద పడవేసిరి, మరియు వాటిని
తిరిగి తీసుకొనకుండిరి, ఏలయనగా వారు చేసిన
హత్యల విషయమై వారు బాధపడిరి, మరియు
వారు, వారి సహోదరులవలే కూడ, వారిని
సంహరించుటకు ఆయుధములను ఎత్తిన వారి
యొక్క కనికరములపైన ఆధారపడుచూ క్రిందకు
వచ్చిరి.
26 మరియు ఇది జరిగెను, ఆ దినమున
సంహరింపబడిన వారి సంఖ్య కంటే అధికులు
దేవుని యొక్క జనులలో చేర్చబడిరి, మరియు
సంహరింపబడిన వారు నీతిమంతులైన జనులు,
కాబట్టి వారు రక్షింపబడిరని తప్ప సందేహించుటకు
మనకు ఏ హేతువు లేదు.
27 మరియు వారి మధ్య దుర్మార్గుడైన ఒక్క
మనుష్యుడు సంహరింపబడ లేదు, కానీ సత్యము
యొక్క జ్ఞానమునకు తేబడిన వారు ఒక వెయ్యి
కంటే అధికులు అక్కడ ఉండిరి, ఆ విధముగ
ప్రభువు తన జనుల యొక్క రక్షణ కొరకు అనేక
మార్గములందు పనిచేయునని మనము చూచు-
చున్నాము.
28 ఇప్పుడు వారి సహోదరులలో అంతగా
అనేకులను సంహరించిన లేమనీయులలో
అత్యధిక సంఖ్య అమలేకీయులు మరియు
అమ్యులోనీయులయియుండిరి. వారిలో అత్యధిక
సంఖ్య నీహోర్‌ల యొక్క క్రమమునకు చెందిన
వారు.
29 ఇప్పుడు ప్రభువు యొక్క జనులను చేరిన
వారి మధ్య అక్కడ అమలేకీయులు లేక
అమ్యులోనీయులు లేక నీహోర్ యొక్క క్రమము-
నకు చెందిన వారు ఎవరును లేరు, కానీ వారు
వాస్తవమునకు లేమన్ మరియు లెముయెల్
యొక్క వంశస్థులైయుండిరి.
30 మరియు మనము స్పష్ఠముగా వివేచించ
వలయును; ఆ విధముగ ఒక జనము దేవుని
యొక్క ఆత్మ ద్వార ఒకసారి ప్రకాశింపబడి మరియు
నీతికి సంబంధించిన విషయముల యొక్క గొప్ప
జ్ఞానము కలిగియుండిన తరువాత మరియు
అప్పుడు పాపము మరియు అతిక్రమము లోనికి
పడిపోయిన యెడల, వారు ఎక్కువ కఠిను-
లగుదురు మరియు ఆ విధముగ వారి యొక్క స్థితి,
వారు ఈ విషయములను ఎన్నడును ఎరుగ
కుండిన దాని కంటే అధిక చెడ్డదగునని.

## అధ్యాయము 25

*లేమనీయుల దాడులు విస్తరించును—అబినడై ప్రవచించినట్లు నోవాహ్ యొక్క యాజకుల సంతానము నశించును—అనేక లేమనీయులు పరివర్తన పొందుదురు మరియు ఆంటై-నీఫై-లీహై యొక్క జనులను చేరుదురు—వారు క్రీస్తు నందు విశ్వసించుదురు మరియు మోషే ధర్మశాస్త్రమును పాటించుదురు. సుమారు క్రీ. పూ. 90—77. సం.*

మరియు ఇదిగో ఇప్పుడు ఇది జరిగెను,
లేమనీయులు ఎక్కువ కోపముగ ఉండిరి
ఏలయనగా వారు తమ సహోదరులను
సంహరించిరి, కాబట్టి వారు నీఫైయులపైన పగ
తీర్చుకొనుటకు ఒట్టు పెట్టుకొనిరి; మరియు
వారు ఆ సమయమున ఆంటై-నీఫై-లీహై యొక్క
జనులను సంహరించుటకు ఇక ఏ మాత్రము
ప్రయత్నము చేయలేదు.
2 కానీ వారు తమ సైన్యములను తీసుకొని
మరియు జారహెమ్ల దేశము యొక్క సరిహద్దులను
దాటిలోనికి వెళ్ళిరి మరియు అమ్మోనైహా యొక్క
దేశములోనున్న జనులపైన పడి మరియు వారిని
నాశనము చేసిరి.

3 మరియు దాని తరువాత వారు నీఫైయులతో అనేక యుద్ధములు కలిగియుండిరి. వారు వాటిలో తరుమబడిరి మరియు సంహరించబడిరి.

4 మరియు లేమనీయుల మధ్య సంహరింపబడిన వారు దాదాపు అందరు అమ్యులోను మరియు అతని సహోదరుల యొక్క సంతానమే, వారు నోవాహ్ యొక్క యాజకులు, మరియు వారు నీఫైయుల యొక్క చేతుల ద్వార సంహరించబడిరి.

5 మరియు మిగిలిన వారు తూర్పు అరణ్యములోనికి పారిపోయి మరియు లేమనీయుల మీద శక్తి మరియు అధికారమును అక్రమముగ తీసుకొనియుండి, లేమనీయులలో అనేకులను వారి విశ్వాసమును బట్టి అగ్నిచేత నశించునట్లు చేసిరి.

6 ఏలయనగా వారిలో అనేకులు అధిక నష్టము మరియు ఎన్నో అనేక శ్రమలు అనుభవించిన తరువాత, వారి దేశములో అహరోను మరియు అతని సహోదరులు వారికి బోధించిన మాటల యొక్క జ్ఞాపకమందు పురికొల్పబడుటకు మొదలుపెట్టిరి. కాబట్టి వారి పితరుల యొక్క ఆచారములను వారు నమ్మక మరియు ప్రభువునందు విశ్వసించుటకు మరియు ఆయన నీఫైయులకు గొప్ప శక్తిని ఇచ్చెనని నమ్ముట ప్రారంభించిరి మరియు ఆ విధముగ అరణ్యములో పరివర్తన చెందిన వారిలో అనేకులు అక్కడ ఉండిరి.

7 మరియు ఇది జరిగెను, అమ్యులోను యొక్క సంతానము యొక్క శేషమైన ఆ పాలకులు, అవును ఈవిషయములయందు విశ్వసించిన వారందరు చంపబడునట్లు వారు చేసిరి.

8 ఇప్పుడు ఈ హతసాక్షము వారి సహోదరులలో అనేకులు కోపమునకు పురిగొల్పబడునట్లు చేసెను మరియు అరణ్యములో పోరాటము ప్రారంభమాయెను; మరియు లేమనీయులు అమ్యులోను మరియు అతని సహోదరుల యొక్క సంతానమును వేటాడుట మొదలుపెట్టిరి మరియు వారిని సంహరించుట మొదలుపెట్టిరి మరియు వారు తూర్పు అరణ్యములోనికి పారిపోయిరి.

9 మరియు ఇదిగో వారు ఈదినమున లేమనీయుల చేత వేటాడబడుచున్నారు, ఆ విధముగ అతడు అగ్ని ద్వార మరణించునట్లు చేసిన యాజకుల సంతానమును గూర్చి అతడు చెప్పిన అబినడై యొక్క మాటలు నెరవేరెను.

10 ఏలయనగా అతడు వారితో చెప్పెను: మీరు నాకు చేయునది రాబోవు పరిణామముల యొక్క ఒక సూచనఅయియున్నది.

11 మరియు ఇప్పుడు దేవుని యందు, అతని విశ్వాసమును బట్టి అగ్ని చేత మరణమును అనుభవించిన మొదటివాడు అబినడై. ఇప్పుడు అతడు చెప్పిన దాని అర్థము ఇదియై యుండెను. అతడు అనుభవించినట్లే అనేకులు అగ్ని ద్వారా మరణమును అనుభవించవలెను.

12 మరియు అతడు చంపబడిన విధముగనే అనేకులు చంపబడునట్లు వారి సంతానము చేయవలెనని మరియు గొఱ్ఱెల కాపరి లేని ఒక గొఱ్ఱె అడవి జంతువుల చేత తరుమబడి మరియు సంహరింపబడినట్లు కూడ, వారు దూరముగ చెదరగొట్టబడవలెనని అతడు నోవాహ్ యొక్క యాజకులకు చెప్పెను. మరియు ఇప్పుడు ఇదిగో ఈమాటలు ఋజువాయెను. ఏలయనగా వారు లేమనీయుల ద్వార తరుమబడిరి మరియు వారు వేటాడబడిరి మరియు వారు కొట్టివేయబడిరి.

13 మరియు ఇది జరిగెను, లేమనీయులు వారు నీఫైయులను జయించలేరని చూచినపుడు, వారి స్వదేశమునకు వారు తిరిగివెళ్ళిరి, మరియు వారిలో అనేకులు ఇష్మాయెల్ యొక్క దేశము మరియు నీఫై యొక్క దేశమందు నివసించుటకు వచ్చి, మరియు ఆంటై-నీఫై-లీహై యొక్క జనులైన దేవుని యొక్క జనులకు తమను చేర్చుకొనిరి.

14 మరియు తమ సహోదరులవలే తమ యుద్ధ ఆయుధములను వారు పాతిపెట్టిరి కూడ, మరియు వారు ఒక నీతిమంతులైన జనులుగా ఉండుట మొదలుపెట్టిరి, మరియు వారు ప్రభువు యొక్క మార్గములందు నడచిరి, మరియు ఆయన ఆజ్ఞలు మరియు ఆయన కట్టడలను పాటించుటను అనుసరించిరి.

15 అవును మరియు వారు మోషే ధర్మశాస్త్రమును పాటించిరి. ఏలయనగా వారు ఇంకను మోషే ధర్మశాస్త్రమును పాటించుట అవసరము, ఏలయనగా అది ఇంకను పూర్తిగా నెరవేరలేదు, కానీ మోషే ధర్మశాస్త్రమున్నప్పటికినీ, వారు, మోషే ధర్మశాస్త్రము, ఆయన రాకడ యొక్క

సూచనయై యుండెనని గ్రహించుచు మరియు ఆయన వారికి బయలు పరచబడు సమయము వరకు వారు ఆ బాహ్య ఆచరణలను పాటించవలెనని విశ్వసించుచు వారు క్రీస్తు యొక్క రాకడ కొరకు ముందుకు చూచిరి.

16 ఇప్పుడు రక్షణ మోషే ధర్మశాస్త్రము ద్వారా వచ్చెనని వారు తలంచ లేదు, కానీ మోషే ధర్మశాస్త్రము క్రీస్తునందు వారి విశ్వాసమును బలపరచుటకు పనిచేసెను; మరియు ఆ విధముగ రాబోవు సంగతులను గూర్చి చెప్పిన ప్రవచనము యొక్క ఆత్మపై ఆధారపడుచు వారు నిత్యరక్షణ కొరకు విశ్వాసము ద్వారా ఒక నిరీక్షణను నిలుపుకొనిరి.

17 మరియు ఇప్పుడు ఇదిగో అమ్మోన్ మరియు అహరోను మరియు ఓమ్నేర్ మరియు హిమ్ని మరియు వారి సహోదరులు, ప్రభువు వారికి, వారి యొక్క ప్రార్థనల ప్రకారము అనుగ్రహించెనని మరియు ప్రతి వివరమందు తన వాక్యమును ఆయన వారికి ఋజువు పరచెనని కూడ చూచుచూ, లేమనీయుల మధ్య, వారు పొందిన విజయము నిమిత్తము అధికముగ సంతోషించిరి.

## అధ్యాయము 26

*అమ్మోన్, ప్రభువును మహిమపరచును—విశ్వాసులు, ప్రభువు చేత బలపరచబడుదురు మరియు జ్ఞానము ఇవ్వబడును—విశ్వాసము చేత మనుష్యులు వేల ఆత్మలను పశ్చాత్తాపమునకు తేవచ్చును—దేవుడు సమస్త శక్తిని కలిగియుండి మరియు అన్ని సంగతులను గ్రహించును. సుమారు క్రీ. పూ. 90—77. సం.*

మరియు ఇప్పుడు ఇవి; అతని సహోదరులకు ఇట్లు పలుకుచున్న అమ్మోన్ యొక్క మాటలు: నా సహోదరులు మరియు నాసహోదరులారా, ఇదిగో నేను, మీతో చెప్పుచున్నాను. సంతోషించుటకు మనము ఎంత గొప్ప హేతువును కలిగియున్నాము? ఏలయనగా దేవుడు మనకు అట్టి గొప్ప ఆశీర్వాదములను అనుగ్రహించునని జారహెమ్ల యొక్క దేశము నుండి మనము బయలుదేరినపుడు మనము తలంచితిమా?

2 మరియు ఇప్పుడు నేను అడుగుచున్నాను, ఎంత గొప్ప ఆశీర్వాదములను ఆయన మనకు ఇచ్చియున్నాడు? మీరు చెప్పగలరా?

3 ఇదిగో నేను, మీకు సమాధాన మిచ్చుచున్నాను. ఏలయనగా మన సహోదరులైన లేమనీయులు అంధకారములో, అంతేకాకుండ మిక్కిలి అంధకారమైన అగాధములో కూడ, ఉండిరి, కానీ చూడుడి వారిలో ఎందరు దేవుని యొక్క అద్భుతమైన వెలుగును చూచుటకు తేబడియున్నారు! మరియు ఇది మనపై ఇవ్వబడిన ఆశీర్వాదము, ఈ గొప్ప పనిని తెచ్చుటకు దేవుని యొక్క చేతులలో మనము సాధనములుగా చేయబడియున్నాము.

4 ఇదిగో వారిలో వేలమంది ఆనందించుచున్నారు, మరియు దేవుని యొక్క మందలోనికి తేబడియున్నారు.

5 ఇదిగో పొలము పండినది, మరియు మీరు ఆశీర్వదింపబడియున్నారు, ఏలయనగా మీరు కొడవలిని త్రోసి, మరియు మీ బలముతో కోత కోసియున్నారు, అంతేకాకుండా మీరు దినమంత పని చేసియున్నారు; మరియు మీ పనల సంఖ్యను చూడుడి! మరియు అవి వృధా కాకుండునట్లు అవి కొట్లలోనికి కూర్చబడును.

6 అవును అవి అంత్య దినమున తుఫాను చేత కొట్టివేయబడవు, అవును లేక అవి సుడిగాలుల చేత చెదరగొట్టబడవు, కానీ సుడిగాలులు వాటి యొద్దకు ప్రవేశించకుండునట్లు తుఫాను వచ్చినపుడు అవి వాటి స్థలములో సమకూర్చబడును, అవును లేక తీవ్రమైన గాలులతో అవి కొట్టుకొనిపోబడవు శత్రువు వాటిని మోసుకొని పోవలెనని కోరి.

7 కానీ ఇదిగో అవి కోత యజమాని చేతులలో ఉన్నవి మరియు అవి ఆయనవి, మరియు అంత్య దినమున ఆయన వారిని పైకి లేపును.

8 మన దేవుని నామము ఆశీర్వదింపబడును గాక, మనము ఆయనకు స్తుతి పాడెదము. అవును మనము ఆయన పరిశుద్ధ నామమునకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించెదము. ఏలయనగా ఆయన నిత్యము నీతిని జరిగించును.

9 ఏలయనగా మనము జారహెమ్ల యొక్క దేశము నుండి బయటికి ఎక్కి వచ్చియుండని యెడల ఈమన మిక్కిలి ప్రియులైన సహోదరులు, మనలను మిక్కిలిగా ప్రేమించిన వారు, ఇంకా

మనకు వ్యతిరేకముగా ద్వేషముతో వేధించబడియుండే వారు, అవును మరియు వారు దేవునికి పరులుగా కూడ యుండే వారు.

10 మరియు ఇది జరిగెను, అమ్మోన్ ఈ మాటలను చెప్పినప్పుడు; అతని సహోదరుడైన అహరోను అతనిని గద్దించి చెప్పెను: అమ్మోన్, నీ సంతోషము నిన్ను అతిశయమునకు కొని పోవునని నేను భయపడుచున్నాను.

11 కానీ అమ్మోన్ అతనితో చెప్పెను: నేను నా స్వశక్తియందు లేక నా స్వంత వివేకమందు అతిశయించుట లేదు. కానీ ఇదిగో నా సంతోషము సంపూర్ణమాయెను. అవును నా హృదయము సంతోషముతో నిండియున్నది, మరియు నేను నా దేవుని యందు ఆనందించుచున్నాను.

12 అవును నేను శూన్యుడనని నేనెరుగుదును, నా శక్తికి సంబంధించి నేను బలహీనుడను. కాబట్టి నన్ను గూర్చి నేను అతిశయించను, కానీ నేను నా దేవుని గూర్చి అతిశయించెదను. ఏలయనగా ఆయన శక్తియందు నేను సమస్త క్రియలను చేయగలను. అవును ఇదిగో ఈ దేశమందు మనము అనేక గొప్ప అద్భుతములను చేసియున్నాము, వాటి నిమిత్తము మనము నిత్యము ఆయన నామమును స్తుతించెదము.

13 ఇదిగో మన సహోదరులలో ఎన్ని వేలమందిని నరకము యొక్క వేదనల నుండి ఆయన విడిపించిరి మరియు వారు విమోచించు ప్రేమను కీర్తించుటకు తేబడియున్నారు మరియు ఇది మనయందున్న ఆయన వాక్యము యొక్క శక్తిని బట్టియే, కాబట్టి మనము సంతోషించుటకు గొప్ప హేతువును కలిగి లేమా?

14 అవును ఆయనను నిత్యము స్తుతించుటకు మనము హేతువు కలిగియున్నాము, ఏలయనగా ఆయన అత్యున్నత దేవుడు, మరియు మన సహోదరులను నరకము యొక్క బంధకముల నుండి విడిపించియున్నాడు.

15 అవును వారు నిత్య అంధకారము మరియు నాశనముతో చుట్టబడియుండిరి, కానీ ఇదిగో ఆయన వారిని నిత్య వెలుగు లోనికి, అవును నిత్యరక్షణ లోనికి తెచ్చియున్నాడు మరియు వారు ఆయన ప్రేమ యొక్క సాటిలేని ఔదార్యముతో చుట్టబడియున్నారు, అవును మరియు ఈ గొప్ప మరియు అద్భుతమైన పని చేయుటకు ఆయన చేతులలో మనము సాధనములుగా యుంటిమి.

16 కాబట్టి మనము మహిమ పరచుదము, అవును ప్రభువు నందు మనము మహిమ పరచుదము, అవును మనము ఆనందించుదము, ఏలయనగా మన సంతోషము సంపూర్ణమాయెను. అవును మనము మన దేవుని నిత్యము స్తుతించెదము, ఇదిగో ప్రభువు నందు ఎవరు ఎక్కువగా మహిమపరచెదరు? అవును మనుష్య సంతానము యెడల ఆయన గొప్ప శక్తిని గూర్చి మరియు ఆయన కనికరమును గూర్చి మరియు ఆయన దీర్ఘశాంతమును గూర్చి ఎవరు అతి ఎక్కువగా చెప్పగలరు? ఇదిగో నేను, మీతో చెప్పుచున్నాను, నేననుభవించుచున్న దాని అతి చిన్నభాగమును నేను చెప్పలేను.

17 మన భయంకరమైన పాపపు మరియు కలుషితమైన స్థితి నుండి మనలను లాగి వేయునంత కనికరము, మన దేవుడు కలిగియుండునని ఎవరు తలచియుందురు?

18 ఇదిగో ఆయన సంఘమును నాశనము చేయుటకు కోపముతో మరియు బలమైన బెదిరింపులతో కూడ, మనము ముందుకు వెళ్ళితిమి.

19 ఓ అప్పుడు, ఆయన మనలను ఒక భయంకరమైన నాశనమునకు ఎందుకు అప్పగించలేదు, అవును ఆయన న్యాయము యొక్క ఖడ్గము మనపైన పడునట్లును మరియు మనము శాశ్వత నిరాశకు లోనుచేయలేదు?

20 ఓ, నా ఆత్మ ఆ తలంపునకే సుమారుగ పారిపోవునట్లనిపించును. ఇదిగో ఆయన తన న్యాయమును మనపై అమలు పరచలేదు. కానీ ఆయన యొక్క గొప్ప కనికరముతో మనలను ఆ మరణము మరియు దౌర్భాగ్యము యొక్క ఆ నిత్య అగాధముపై నుండి మన ఆత్మల యొక్క రక్షణకు కూడ, తెచ్చియున్నాడు.

21 మరియు ఇప్పుడు ఇదిగో నాసహోదరులారా, ఏ ప్రకృతి సంబంధియైన మనుష్యుడు ఈ సంగతులను ఎరుగును? నేను మీతో చెప్పుచున్నాను. పశ్చాత్తాపపడువారు తప్ప ఈ సంగతులను ఎరుగు వాడెవ్వడు లేడు.

22 అవును పశ్చాత్తాపము పొంది మరియు విశ్వాసమును అభ్యసించి మరియు సత్క్రియలను

ఫలించి మరియు ఆగక నిరంతరము ప్రార్థన చేయు వానికి—అట్టి వానికి దేవుని యొక్క మర్మములు తెలుసుకొనుటకు ఇవ్వబడినది, అవును అట్టి వానికి ఎన్నడును బయలుపరచబడని సంగతులను బయలుపరచుటకు ఇవ్వబడును, అవును మరియు ఈ మన సహోదరులను పశ్చాత్తాపమునకు తెచ్చుటకు మనకు ఇయ్యబడినట్లుగానే వేలమంది ఆత్మలను పశ్చాత్తాపమునకు తెచ్చుటకు అట్టి వానికి ఇవ్వబడును.

23 ఇప్పుడు నా సహోదరులారా మన సహోదరులయిన లేమనీయులకు బోధించుటకు మనము నీఫై యొక్క దేశమునకు ఎక్కిపోవుదమని జారహెమ్ల యొక్క దేశముందున్న మన సహోదరులకు మనము చెప్పితిమని మరియు వారు మన యెడల తిరస్కారముతో నవ్వియున్నారని మీకు జ్ఞాపకమున్నదా?

24 ఏలయనగా వారు నాతో చెప్పిరి: లేమనీయులను సత్యము యొక్క జ్ఞానమునకు మీరు తేగలరని మీరు తలంచుచున్నారా? ఎవరి హృదయములు రక్తము చిందించుటయందు సంతోషించి, వారి దినములు మొత్తము దుర్నీతియందు గడపబడిన వారి మార్గములు మొదటి నుండి ఒక అతిక్రమకారుని యొక్క మార్గములైయుండి వారు అంత మెడబిరుసు జనులైయుండగ, వారి పితరుల ఆచారముల యొక్క తప్పిదమును గూర్చి మీరు లేమనీయులను ఒప్పించగలరని మీరు తలంచుచున్నారా? ఇప్పుడు నాసహోదరులారా, ఇది వారి భాషయని మీకు జ్ఞాపకమున్నదా?

25 మరియు వారింకనూ చెప్పిరి: వారు మనలను పాడుచేసి మరియు మనలను నాశనము చేయకుండునట్లు, మనము దేశమునుండి వారిని మరియు వారి దుర్నీతిని నాశనము చేయునట్లు మనము వారికి వ్యతిరేకముగా ఆయుధములను పైకి తీసుకొందము.

26 కానీ ఇదిగో నా ప్రియమైన సహోదరులారా, మనము అరణ్యములోనికి మన సహోదరులను నాశనము చేయు ఉద్దేశముతోరాలేదు గాని, బహుశ మనము వారి ఆత్మలలో కొందరిని రక్షించవచ్చునేమోనను ఉద్దేశముతో వచ్చితిమి.

27 ఇప్పుడు మన హృదయములు కృంగి మరియు మనము వెనుకకు తిరిగి పోబోవుచున్నప్పుడు, ఇదిగో ప్రభువు మనలను ఓదార్చెను మరియు చెప్పెను: నీ సహోదరులైన లేమనీయుల మధ్యకు వెళ్ళుము, మరియు నీ శ్రమలను సహనముతో భరించుము; మరియు నేను నీకు విజయమునిచ్చెదను.

28 మరియు ఇప్పుడు ఇదిగో మనము వచ్చి మరియు వారి మధ్య ముందు ఉంటిమి: మరియు మనము మన బాధలలో సహనము కలిగి మరియు ప్రతి లేమిని అనుభవించితిమి, అవును లోకము యొక్క కనికరములపైన—లోకము యొక్క కనికరములపైన మాత్రమే కాదు దేవుని యొక్క కనికరములపైన ఆధారపడుచూ గృహము నుండి గృహమునకు మనము ప్రయాణము చేసితిమి.

29 మరియు మనము వారి యొక్క గృహములలో ప్రవేశించితిమి మరియు వారికి బోధించితిమి మరియు మనము వారి యొక్క వీధులలో వారికి బోధించితిమి. అవును మరియు మనము వారి యొక్క కొండల పైన వారికి బోధించితిమి మరియు మనము వారి యొక్క ఆలయములలో మరియు వారి యొక్క సమాజ మందిరములలో కూడ, ప్రవేశించితిమి మరియు వారికి బోధించితిమి; మరియు మనము వెలుపలకు త్రోసివేయబడితిమి, మరియు ఎగతాళి చేయబడితిమి, మరియు మీద ఉమ్మివేయబడితిమి మరియు మన చెంపలపై కొట్టబడితిమి మరియు మనము రాళ్ళతో కొట్టబడితిమి, మరియు పట్టుకొనబడితిమి; మరియు బలమైన త్రాళ్ళతో బంధింపబడితిమి, మరియు చెరసాలలో వేయబడితిమి మరియు దేవుని యొక్క శక్తి మరియు వివేకము ద్వార మనము తిరిగి విడుదల చేయబడితిమి.

30 మరియు మనము అన్నివిధములైన శ్రమలను అనుభవించితిమి మరియు ఇదంతయు బహుశ ఏ కొద్ది ఆత్మలనైనా రక్షించుటకు మనము సాధనముగ ఉండవలెననియే మరియు కొంతమందిని రక్షించుటకు బహుశ మనము సాధనముగ ఉండిన యెడల మన సంతోషము సంపూర్ణమగునని మనము తలంచితిమి.

31 ఇప్పుడు ఇదిగో మనము ముందుకు చూడగలము మరియు మన శ్రమల యొక్క ఫలములను చూడగలము. మరియు అవి కొద్దిగానున్నవా? నేను మీతో చెప్పుచున్నాను, లేదు అవి చాలా ఉన్నవి. అవును మరియు వారి యధార్థతను గూర్చి

మనము సాక్ష్యమివ్వగలము, ఏలయనగా వారి యొక్క సహోదరుల యెడల మరియు మన యెడల కూడ, వారికున్న ప్రేమను బట్టియే.

32 ఏలయనగా ఇదిగో వారి శత్రువు యొక్క ప్రాణమును తీయుట కంటే కూడ, వారు తమ ప్రాణములను బలి చేయుటకు కోరిరి, మరియు వారి యొక్క సహోదరుల యెడల వారి యొక్క ప్రేమను బట్టి వారు వారి యుద్ధ ఆయుధములను భూమియందు లోతుగా పాతిపెట్టిరి.

33 మరియు ఇప్పుడు ఇదిగో నేను, మీతో చెప్పుచున్నాను, సమస్త భూమియందు అంత గొప్ప ప్రేమ ఉండియున్నదా? ఇదిగో నేను, మీతో చెప్పుచున్నాను, లేదు, నీఫైయుల మధ్య కూడ, లేదు.

34 ఏలయనగా ఇదిగో వారు తమ సహోదరులకు వ్యతిరేకముగా ఆయుధములనుపైకి తీసుకొందురు, వారు సంహరింపబడుటకు తమను అనుమతించరు. కానీ ఇదిగో వీరిలో ఎంతమంది తమ ప్రాణములను పెట్టిరి, మరియు వారి ప్రేమను బట్టి మరియు పాపము యెడల వారి ద్వేషమును బట్టి వారు వారి యొక్క దేవుని యొద్దకు వెళ్ళియున్నారని మనము ఎరుగుదుము.

35 ఇప్పుడు మనము సంతోషించుటకు హేతువు కలిగి లేమా? అవును నేను మీతో చెప్పుచున్నాను, లోకము ప్రారంభమైనప్పటి నుండి మనవలే సంతోషించుటకు అంత గొప్ప హేతువు కలిగిన మనుష్యులు ఎన్నడును లేరు; అవును మరియు నా సంతోషము నా దేవునియందు అతిశయించునంతగా కొనిపోయినది, ఏలయనగా ఆయన సమస్త శక్తి, సమస్త వివేకము. మరియు సమస్త గ్రహింపును కలిగియున్నాడు, ఆయన అన్ని సంగతులను గ్రహించును. మరియు పశ్చాత్తాపము పొంది మరియు ఆయన నామమందు విశ్వసించు వారి రక్షణ కొరకు కూడ, ఆయన ఒక కనికరముగల వ్యక్తియై యున్నాడు.

36 ఇప్పుడు ఇది అతిశయించుట అయిన యెడల అట్లు కూడ, నేను అతిశయించెదను. ఏలయనగా ఇదే నాజీవము మరియు నావెలుగు, నాసంతోషము మరియు నా రక్షణ మరియు నిత్య వేదన నుండి నా విమోచనయై యున్నది, అవును ఇశ్రాయేలు వృక్షము యొక్క ఒక కొమ్మయై మరియు ఒక అన్యదేశములో దానిశరీరము నుండి తప్పిపోయిన, ఈజనులను గూర్చి ఆలోచన కలిగియున్న నాదేవుని యొక్క నామము ఆశీర్వదింపబడునుగాక. అవును నేను చెప్పుచున్నాను, ఒక అన్యదేశములో తిరుగులాడు వారైన మనలను గూర్చి ఆలోచన కలిగియున్న నా దేవుని యొక్క నామము ఆశీర్వదింపబడునుగాక.

37 ఇప్పుడు నాసహోదరులారా వారే దేశములో ఉన్నను దేవుడు ప్రతి జనులను గూర్చి ఆలోచన కలిగియున్నాడు, అవును ఆయన తన జనులను లెక్కించుచున్నాడు, మరియు ఆయన కనికరము గల భావములు, సమస్త భూమిపైన ఉన్నవి. ఇప్పుడు ఇది నాసంతోషము, మరియు నా గొప్ప కృతజ్ఞతాస్తోత్రము: అవును మరియు నేను నా దేవునికి నిత్యము కృతజ్ఞతలు చెల్లించెదను. ఆమేన్.

## అధ్యాయము 27

*ఆంటై-నీఫై-లీహై యొక్క జనులను క్షేమమునకు నడిపించుమని ప్రభువు అమ్మోన్‌ను ఆజ్ఞాపించును —ఆల్మాను కలసినప్పుడు, అమ్మోన్ యొక్క సంతోషము అతని శక్తిని హరించివేయును— నీఫైయులు ఆంటై-నీఫై-లీహైయులకు జెర్షోన్ యొక్క దేశమును ఇత్తురు—వారు అమ్మోన్ యొక్క జనులని పిలువబడిరి. సుమారు క్రీ. పూ. 90—77. సం.*

ఇప్పుడు ఇది జరిగెను, నీఫైయులకు వ్యతిరేకముగ యుద్ధము చేయుటకు వెళ్ళిన లేమనీయులు, వారిని నాశనము చేయుటకు, వారి అనేక ప్రయత్నముల తరువాత, వారి యొక్క నాశనమును కోరుట వ్యర్థమని వారు చూచినపుడు, వారు మరల నీఫై యొక్క దేశమునకు తిరిగి వెళ్ళిరి.

2 మరియు ఇది జరిగెను, అమలేకీయులు వారి నష్టమును బట్టి మిక్కిలి కోపముగా నుండిరి. మరియు వారు నీఫైయులకు వ్యతిరేకముగ పగను కోరలేక పోయిరని వారు చూచినపుడు, వారు, వారి యొక్క సహోదరులు ఆంటై-నీఫై-లీహై యొక్క జనులకు వ్యతిరేకముగ జనులను పురిగొల్పుటకు మొదలుపెట్టిరి, కాబట్టి వారు వారిని తిరిగి నాశనము చేయుట మొదలుపెట్టిరి.

3 ఇప్పుడు ఈజనులు వారి ఆయుధములను తీయుటకు తిరిగి తిరస్కరించిరి మరియు వారి

శత్రువుల కోరికలను బట్టి సంహరింపబడుటకు వారు తమను అనుమతించుకొనిరి.

4 ఇప్పుడు వారు అంత మిక్కిలిగ ప్రేమించిన వారి మధ్య మరియు వారిని అంత మిక్కిలిగ ప్రేమించు వారి మధ్య ఈ నాశన క్రియను అమ్మోన్ మరియు అతని సహోదరులు చూచినపుడు—ఏలయనగా వారు, వారిని నిత్య నాశనము నుండి రక్షించుటకు దేవుని నుండి పంపబడిన దేవ-దూతలుగ వారు చూడబడిరి—కాబట్టి అమ్మోన్ మరియు అతని సహోదరులు ఈ గొప్ప నాశన-క్రియను చూచినపుడు వారు జాలితో కదలిపోయిరి మరియు వారు రాజుతో చెప్పిరి.

5 మనము ప్రభువు యొక్క ఈజనులను సమకూర్చుదము, మరియు మనము మన సహోదరులైన నీఫైయుల యొద్దకు జారహెమ్ల యొక్క దేశమునకు మనము దిగి వెళ్ళుదము. మరియు మనము నాశనము చేయబడకుండునట్లు మన శత్రువుల చేతులలో నుండి బయటకి పారి పోవుదము.

6 కానీ రాజు వారితో చెప్పెను: ఇదిగో వారికి వ్యతిరేకముగ మేము చేసిన అనేక హత్యలు మరియు పాపములను బట్టి నీఫైయులు మమ్ము-లను నాశనము చేసెదరు.

7 మరియు అమ్మోన్ చెప్పెను: నేను వెళ్ళి మరియు ప్రభువు వద్ద విచారించెదను; మరియు ఆయన మనతో మన సహోదరుల యొద్దకు వెళ్ళుమని చెప్పిన యెడల మీరు వెళ్ళెదరా?

8 మరియు రాజు అతనితో చెప్పెను: ప్రభువు వెళ్ళుమని మాతో చెప్పిన యెడల మేము మన సహోదరుల యొద్దకు దిగివెళ్ళెదము; మరియు వారికి వ్యతిరేకముగ మేము చేసిన అనేక హత్యలు మరియు పాపములను మేము వారికి బాగుచేయు వరకు మేము వారి బానిసలుగా ఉందుము.

9 కానీ అమ్మోన్ అతనితో చెప్పెను: నా తండ్రి చేత స్థాపించబడిన మన సహోదరుల యొక్క న్యాయమునకు వారి మధ్య బానిసలుండుట వ్యతిరేకము. కాబట్టి మనము దిగి వెళ్ళుదము మరియు మన సహోదరుల యొక్క కనికరములపై ఆధారపడెదము.

10 కానీ రాజు అతనితో చెప్పెను: ప్రభువు వద్ద విచారించుము మరియు వెళ్ళుమని ఆయన మనకు చెప్పిన యెడల మనము వెళ్ళుదము, లేని యెడల మనము దేశమందే నశించెదము.

11 మరియు ఇది జరిగెను, అమ్మోన్ వెళ్ళెను మరియు ప్రభువు వద్ద విచారించెను మరియు ప్రభువు అతనితో చెప్పెను:

12 వారు నాశనము కాకుండునట్లు ఈజనులను ఈదేశము నుండి బయటికి తీసికొని పొమ్ము. ఏలయనగా వారిని సంహరించుటకు తమ సహోదరులకు వ్యతిరేకముగ లేమనీయులను కోపమునకు పురిగొలుపే, అమలేకీయుల యొక్క హృదయములపైన సాతాను గొప్పపట్టు కలిగి-యున్నాడు. కాబట్టి ఈదేశము నుండి నీవు బయటికి పొమ్ము మరియు నేను వారిని కాపాడుదును, కావున ఈతరములోని ఈజనులు ఆశీర్వదింపబడియున్నారు.

13 మరియు ఇప్పుడు ఇది జరిగెను, అమ్మోన్ వెళ్ళెను: మరియు ప్రభువు అతనితో చెప్పిన మాట-లన్నిటినీ రాజుకు చెప్పెను.

14 మరియు వారు, వారి సమస్త జనులు మరి-ముఖ్యముగా, ప్రభువు యొక్క సమస్త జనులు సమకూడిరి మరియు వారి సమస్త మందలు మరియు గుంపులతో సమకూడి, మరియు దేశము నుండి బయటికి వెడలిపోయిరి: మరియు నీఫై-యొక్క దేశమును జారహెమ్ల యొక్క దేశము నుండి విడదీయు అరణ్యములోనికి వచ్చిరి: మరియు దేశము యొక్క సరిహద్దు వద్దకు వచ్చిరి.

15 మరియు ఇది జరిగెను, అమ్మోన్ వారితో చెప్పెను: ఇదిగో నేను మరియు నాసహోదరులు జారహెమ్ల యొక్క దేశములోనికి ముందుకు వెళ్ళెదము, మరియు మేము తిరిగి వచ్చు వరకు మీరిక్కడ నిలిచి యుండెదరు; మరియు మీరు వారి దేశము లోనికి రావలెనని వారు కోరుదురేమోనని, మన సహోదరుల యొక్క హృదయములను మేము ప్రయత్నించెదము.

16 మరియు ఇది జరిగెను, అమ్మోన్ దేశము-లోనికి ముందుకు పోవుచుండగా అతడు మరియు అతని సహోదరులు చెప్పబడిన స్థలమందు, ఆల్మాను కలుసుకొనిరి; మరియు ఇదిగో ఇది ఒక సంతోషకరమైన కలయిక అయిఉండెను.

17 ఇప్పుడు అమ్మోన్ యొక్క సంతోషము ఎంత గొప్పదాయెననగా, అతడు నిండి పోయెను కూడ.

అవును అతని శక్తి హరించునంతగ కూడ, అతడు దేవుని యొక్క సంతోషమందు కొనిపోబడెను; మరియు అతడు తిరిగి నేలను పడెను.

18 ఇప్పుడు ఇది అధికమైన సంతోషము కాదా? ఇదిగో ఇది నిజమైన పశ్చాత్తాపము కలిగి మరియు సంతోషమును వినయముగ వెదకువాడు తప్ప, ఎవడును పొందని సంతోషము.

19 ఇప్పుడు అతని సహోదరులను కలుసుకొనుటలో ఆల్మా యొక్క సంతోషము నిజముగా గొప్పది, మరియు అహరోను యొక్క, ఓమ్నెర్ మరియు హిమ్ని యొక్క సంతోషము కూడ. కానీ ఇదిగో వారి సంతోషము వారి శక్తిని మించినది కాదు.

20 మరియు ఇప్పుడు ఇది జరిగెను, ఆల్మా అతని సహోదరులను జారహెమ్ల యొక్క దేశమునకు అతని స్వంత గృహమునకు కూడ, నడిపించెను; మరియు వారు వెళ్ళి మరియు వారి యొక్క సహోదరులైన లేమనీయుల మధ్య నీఫై యొక్క దేశమందు వారికి జరిగిన క్రియలన్నిటినీ ప్రధాన న్యాయాధిపతికి చెప్పిరి.

21 మరియు ఇది జరిగెను, ఆంటై-నీఫై-లీహై యొక్క జనులైన వారి సహోదరులను అనుమతించుటను గూర్చి జనుల యొక్క స్వరమును కోరుచు, సమస్త దేశమంతట ఒక ప్రకటనను ప్రధాన న్యాయాధిపతి పంపెను.

22 మరియు ఇది జరిగెను, జనుల యొక్క స్వరము ఇట్లు చెప్పుచు వచ్చెను: ఇదిగో సముద్రము ప్రక్కగ తూర్పున సమృద్ధి యొక్క దేశము సరిహద్దునున్న జెర్షోన్ యొక్క దేశమును మేము వారికి ఇచ్చివేయుదుము, అది సమృద్ధి యొక్క దేశము యొక్క దక్షిణమున ఉన్నది మరియు ఈ జెర్షోన్ యొక్క దేశము మనము మన సహోదరులకు ఒక స్వాస్థ్యముగ ఇచ్చు దేశము.

23 మరియు ఇదిగో మనము జెర్షోన్ యొక్క దేశములో, మన సహోదరులను కాపాడగలుగునట్లు మనము మన సైన్యములను జెర్షోన్ యొక్క దేశము మరియు నీఫై యొక్క దేశము మధ్య పెట్టుదము: మరియు ఇది మన సహోదరుల కొరకు వారు పాపము చేయుదురని, వారి సహోదరులకు వ్యతిరేకముగ ఆయుధములను పైకెత్తుటకు వారి భయము కారణముగ మనము చేయుదము: మరియు వారి యొక్క అనేక హత్యలు మరియు భయంకరమైన దుర్మార్గమును బట్టి వారు పొందిన కఠినమైన పశ్చాత్తాపమును బట్టి, వారికి ఈగొప్ప భయము వచ్చెను.

24 మరియు ఇప్పుడు ఇదిగో వారు జెర్షోన్ యొక్క దేశమును స్వాస్థ్యపరచు కొనునట్లు దీనిని మనము మన సహోదరుల కొరకు చేయుదము, మరియు మనము మన సైన్యములను పోషించునట్లు వారు కలిగియున్న దానినుండి ఒక భాగమును వారు మనకు ఇచ్చెదరను షరతుపైన, మనము మన సైన్యములతో వారిని వారి యొక్క శత్రువుల నుండి రక్షించెదము.

25 ఇప్పుడు ఇది జరిగెను, అమ్మోన్ దీనిని వినినప్పుడు అతడు మరియు అతనితో ఆల్మా కూడ, ఆంటై-నీఫై-లీహై యొక్క జనుల యొద్దకు, వారు తమ గుడారములను వేసుకొనిన అరణ్యములోనికి తిరిగి వెళ్ళి, మరియు వారికి ఈ సంగతులన్నిటినీ తెలియజేసిరి, మరియు ఆల్మా కూడ, అమ్మోన్ మరియు అహరోను మరియు అతని సహోదరులతో తన పరివర్తనను వారికి వివరించెను.

26 మరియు ఇది జరిగెను, అది వారి మధ్య గొప్ప సంతోషమును కలుగజేసెను: మరియు వారు జెర్షోన్ యొక్క దేశములోనికి వెళ్ళి మరియు జెర్షోన్ యొక్క దేశమును స్వాధీనము చేసుకొనిరి; మరియు వారు నీఫైయుల చేత అమ్మోన్ యొక్క జనులని పిలువబడిరి, కాబట్టి తరువాత వారు ఎల్లప్పుడు ఆ పేరు చేత ప్రత్యేకపరచబడిరి.

27 మరియు వారు నీఫై యొక్క జనుల మధ్య ఉండి, మరియు దేవుని యొక్క సంఘము వారైన జనుల మధ్య కూడ, లెక్కింపబడిరి: మరియు దేవుని యెడల మరియు మనుష్యుల యెడల కూడ, వారి ఆసక్తి నిమిత్తము కూడ, వారు ప్రత్యేకపరచబడిరి. ఏలయనగా వారు అన్ని సంగతులలో పరిపూర్ణముగ నమ్మకముగాను మరియు నిజాయితీగాను ఉండిరి మరియు చివరి వరకు కూడ, వారు క్రీస్తు యొక్క విశ్వాసమందు స్థిరముగా యుండిరి.

28 మరియు వారు వారి సహోదరుల యొక్క రక్తమును చిందించుటను మిక్కిలి అసహ్యముతో చూచిరి, మరియు వారి యొక్క సహోదరులకు వ్యతిరేకముగ ఆయుధములనుపైకెత్తుటకు వారెన్నడును ఒప్పించబడలేదు మరియు వారి నిరీక్షణ మరియు క్రీస్తు మరియు పునరుత్థానము

యొక్క ఉద్దేశముల నిమిత్తము, వారు మరణమును ఎట్టి స్థాయిలోను భీతితో ఎన్నడును చూడలేదు. కాబట్టి దానిపైన క్రీస్తు యొక్క విజయము ద్వార వారికి మరణము మ్రింగి వేయబడెను.

29 కాబట్టి వారిని కొట్టుటకు, వారు ఖడ్గము లేక వంక కత్తిని దూయుటకు ముందు వారు, వారి యొక్క సహోదరుల చేత విధించబడు మిక్కిలి తీవ్రమైన మరియు చింతను కలుగజేయు విధముగ మరణమును అనుభవింతురు.

30 మరియు ఆ విధముగ వారు ఆసక్తి కలిగిన మరియు ప్రియులైన జనులు, అత్యున్నతముగ అనుగ్రహింపబడిన ప్రభువు యొక్క జనులు.

## అధ్యాయము 28

*లేమనీయులు ఒక భయంకరమైన యుద్ధమందు ఓడించబడుదురు—పదుల వేలమంది సంహరించ బడుదురు—దుర్మార్గులు అంతము లేని వేదన యొక్క స్థితికి అప్పగించబడుదురు. నీతిమంతులు ఎన్నడును అంతము కాని సంతోషమును సంపాదింతురు. సుమారు క్రీ. పూ. 77—76. సం.*

మరియు ఇప్పుడు ఇది జరిగెను, అమ్మోన్ యొక్క జనులు జెర్షోన్ యొక్క దేశమందు స్థిరపడి మరియు జెర్షోన్ యొక్క దేశమందు ఒక సంఘము కూడ, స్థాపించబడి మరియు నీఫైయుల సైన్యములు జెర్షోన్ యొక్క దేశము చుట్టును, అవును జారహేమ్ల యొక్క దేశము చుట్టు ఉన్న సరిహద్దులన్నిటి-యందు నిలిచిన తరువాత, ఇదిగో లేమనీయుల యొక్క సైన్యములు వారి యొక్క సహోదరులను అరణ్యములోనికి వెంబడించెను.

2 మరియు ఆ విధముగ అక్కడ ఒక భయంకర-మైన యుద్ధముండెను, అంతేకాకుండ లీహై యెరూషలేమును వదలిన సమయము నుండి దేశ-మందున్న సమస్త జనుల మధ్య ఎన్నడును తెలియని దాని వంటిది కూడ. అవును లేమనీయుల యొక్క పదుల వేలమంది సంహరించబడిరి మరియు దూరముగా చెదరగొట్టబడిరి.

3 అవును మరియు ఇంకను నీఫై యొక్క జనుల మధ్య ఒక భయంకరమైన సంహారముండెను, అయినప్పటికినీ, లేమనీయులు తరుమబడిరి మరియు చెదరగొట్టబడిరి: మరియు నీఫై యొక్క జనులు వారి దేశమునకు తిరిగి వచ్చిరి.

4 మరియు ఇప్పుడు సమస్త దేశమంతట నీఫై యొక్క జనులందరి మధ్య ఒక గొప్ప దుఃఖము మరియు విలాపము ఉన్న సమయము ఇది.

5 అవును వారి భర్తల కొరకు విధవరాండ్ర యొక్క దుఃఖము మరియు వారి కుమారుల కొరకు, తండ్రుల మరియు సహోదరుని కొరకు, కుమార్తె మరిముఖ్యముగా, తండ్రి కొరకు, సహోదరుని యొక్క దుఃఖము కూడ, రోదన, మరియు ఆ విధముగ సంహరించబడిన వారి బంధువుల కొరకు దుఃఖించుచు వారందరి మధ్య దుఃఖము యొక్క రోదన వినబడెను.

6 మరియు ఇప్పుడు నిశ్చయముగ ఇది ఒక దుఃఖపూరితమైన దినమైయుండెను, అవును ఒక గంభీరమైన సమయము, మరియు అధిక ఉపవాసము మరియు ప్రార్థన యొక్క సమయము.

7 మరియు ఆ విధముగ నీఫై యొక్క జనులపైన న్యాయాధిపతుల పరిపాలన యొక్క పదిహేనవ సంవత్సరము ముగిసెను.

8 మరియు ఇది అమ్మోన్ మరియు అతని సహోదరులు నీఫై యొక్క దేశమందు వారి యొక్క ప్రయాణములు, దేశమందు వారి యొక్క బాధల, వారి యొక్క దుఃఖముల మరియు వారి యొక్క శ్రమల మరియు వారి యొక్క గ్రహింప శక్యము కాని సంతోషము మరియు జెర్షోన్ యొక్క దేశ-మందు సహోదరుల యొక్క స్వాగతము మరియు క్షేమము యొక్క వృతాంతము: మరియు ఇప్పుడు ప్రభువు మనుష్యులందరి యొక్క విమోచకుడు నిత్యము వారి ఆత్మలను ఆశీర్వదించును గాక.

9 మరియు ఇది నీఫైయుల మధ్య యుద్ధములు మరియు పోరాటములు మరియు నీఫైయులు మరియు లేమనీయుల మధ్య యుద్దముల యొక్క కూడ, వృత్తాంతము: మరియు న్యాయాధిపతుల పరిపాలన యొక్క పదిహేనవ సంవత్సరము ముగిసెను.

10 మరియు మొదటి సంవత్సరము నుండి పదిహేనవదాని వరకు అనేక వేల ప్రాణముల నాశనము జరిగెను, అవును అది రక్తపాతము యొక్క భయంకరమైన దృశ్యమును జరిగించెను.

11 మరియు అనేక వేలమంది యొక్క శరీరములు

భూముఖముపైన రాసులగ కృళ్ళుచుండగ, అనేక వేల మంది యొక్క శరీరములు, భూమియందు క్రింద ఉంచబడినవి, అవును మరియు అనేక వేలమంది వారి బంధువుల యొక్క నష్ఠము నిమిత్తము దుఃఖించుచున్నారు. ఏలయనగా ప్రభువు యొక్క వాగ్దానముల ప్రకారము వారు అంతములేని వేదన యొక్క ఒక స్థితికి అప్పగించబడియున్నారని భయపడుటకు వారు కారణము కలిగియున్నారు.

12 ఇతరులలో అనేక వేలమంది వారి బంధువుల యొక్క నష్ఠము నిమిత్తము నిజముగ దుఃఖించు-చున్నప్పటికినీ వారు సంతోషించుదురు; మరియు నీరీక్షణ యందు ఆనందించుదురు మరియు ప్రభువు యొక్క వాగ్దానముల ప్రకారము వారు దేవుని యొక్క కుడి పార్శ్వమున ఎన్నడు అంతము కాని సంతోషము యొక్క స్థితిలో నివసించుటకు లేప-బడుదురని కూడ, ఎరుగుదురు.

13 మరియు ఆ విధముగ పాపము మరియు అతిక్రమము మరియు మనుష్యుల యొక్క హృదయములను వలలో చిక్కించుకొనుటకు అతడు పన్నిన మోసకరపు ప్రణాళికల ద్వార వచ్చు అపవాది యొక్క శక్తిని బట్టి మనుష్యుని యొక్క అసమానత్వము ఎంత గొప్పదో మనము చూచుచున్నాము.

14 మరియు ఆ విధముగ ప్రభువు యొక్క ద్రాక్షా-తోటలందు శ్రద్ధగా పనిచేయుటకు, మనుష్యుల యొక్క గొప్ప పిలుపును మనము చూచు-చున్నాము, మరియు ఆ విధముగ మనము దుఃఖము మరియు సంతోషము యొక్క కూడ, గొప్ప హేతువును—మనుష్యుల మధ్య మరణము మరియు నాశనమును బట్టి దుఃఖము మరియు జీవమునకు క్రీస్తు యొక్క వెలుగును బట్టి సంతోషమును చూచుచున్నాము.

## అధ్యాయము 29

*ఆల్మా దేవదూతల ఆసక్తితో పశ్చాత్తాపమును ప్రకటించుటకు కోరును — ప్రభువు సమస్త జనములకు బోధకులను అనుగ్రహించును— ఆల్మా, ప్రభువు యొక్క పని యందు మరియు అమ్మోన్ మరియు అతని సహోదరుల యొక్క విజయమందు ఆనందించును. సుమారు క్రీ. పూ. 76. సం.*

ఓ నేను ఒక దేవదూతనైయుండిన మరియు నేను ముందుకు వెళ్ళి మరియు భూమిని కదలించి వేయు, ఒక స్వరముతో ప్రతి జనులకు పశ్చాత్తాపమును ప్రకటించుటకు మరియు దేవుని యొక్క బూరతో మాట్లాడవలెనను నాహృదయము యొక్క కోరిక నెరవేర్చుకొన గలిగిన ఎంత మేలు.

2 అవును భూముఖమంతటిపైన ఇక ఏ మాత్రము దుఃఖము ఉండకుండునట్లు వారు పశ్చాత్తాపము పొంది మరియు మన దేవుని యొద్దకు రావలెనని ఉరుము యొక్క స్వరము వంటి స్వరముతో, ప్రతి ఆత్మకు నేను పశ్చాత్తాపము మరియు విమోచన యొక్క ప్రణాళికను ప్రకటించెదను.

3 కానీ ఇదిగో నేను, ఒక మనుష్యుడను మరియు నా కోరికయందు పాపము చేయుచున్నాను, ఏలయనగా ప్రభువు నాకు అప్పగించిన వస్తువు-లతో నేను సంతృప్తిపడవలయును.

4 నేను నా కోరికలయందు ఒక న్యాయ-వంతుడైన దేవుని యొక్క స్థిరమైన విధిని మార్చుటకు ప్రయత్నించ రాదు, ఏలయనగా మరణమునకు లేక జీవమునకు, వారి కోరికను బట్టి ఆయన మనుష్యులకు అనుగ్రహించునని నేను ఎరుగుదును, అవును ఆయన మనుష్య-లకు అప్పగించునని, అవును వారికి విధులను విధించునని, అవి రక్షణకు లేక నాశనమునకు వారి చిత్తములను బట్టి అవి మార్చబడనివని నేనెరుగుదును.

5 అవును మరియు మంచి మరియు చెడు, మనుష్యులందరి ముందు వచ్చియున్నవని నేనెరుగుదును, చెడు నుండి మంచిని ఎరుగని వాడు నిర్దోషి, కానీ మంచి మరియు చెడును ఎరిగి-నవానికి అతడు కోరుకొను అతని కోరికలను బట్టి, మంచి లేక చెడు, జీవము లేక మరణము, సంతోషము లేక మనస్సాక్షి యొక్క పశ్చాత్తాపము ఇవ్వబడును.

6 ఇప్పుడు నేను ఈసంగతులను ఎరిగి-యున్నానని చూచి, నేను పిలువబడిన ఆ పనిని నెరవేర్చుటకంటే అధికముగ నేనెందుకు కోర-వలెను?

7 భూమి యొక్క సమస్త అంచులకు నేను

మాట్లాడునట్లు నేనొక దేవదూతను కావలెనని నేనెందుకు కోరుకొనవలెను?

8 ఏలయనగా ఇదిగో వారి స్వంత జనము మరియు భాషనుండియే ఆయన వాక్యమును బోధించుటకు, అవును వారు కలిగి యుండుటకు సరియైనదని ఆయన వివేకమందు చూచు సమస్తమును, ప్రభువు సమస్త జనములకు అనుగ్రహించును, కాబట్టి న్యాయమైన మరియు సత్యమైన దానిని బట్టి ప్రభువు వివేకమందు ఆలోచన చేయునని మనము చూచుచున్నాము.

9 ప్రభువు నాకిచ్చిన ఆజ్ఞను నేనెరుగుదును మరియు దానియందు నేను అతిశయించెదను, నన్ను గూర్చి నేను అతిశయించనుగాని ప్రభువు నాకిచిన ఆజ్ఞయందు నేను అతిశయించెదను. అవును మరియు ఏ ఆత్మనైనా పశ్చాత్తాపమునకు తెచ్చుటకు దేవుని యొక్క హస్తములలో బహుశ నేను ఒక సాధనముగ ఉందునేమోననునది నాఅతిశయమైయున్నది, మరియు ఇది నా సంతోషమైయున్నది.

10 మరియు ఇదిగో నా సహోదరులలో అనేకులు నిజముగా పశ్చాత్తాపము పొందుట మరియు వారి దేవుడైన ప్రభువు వద్దకు వచ్చుట, నేను చూచినప్పుడు, నా ఆత్మ సంతోషముతో నిండి పోవును, అప్పుడు ప్రభువు నాకు చేసిన దానిని, మరిముఖ్యముగా ఆయన నాప్రార్థన వినియున్నాడని కూడ, నేను జ్ఞాపకము చేసుకొందును, అవును అప్పుడు నేను ఆయన నావైపు చాపిన ఆయన కనికరముగల హస్తమును జ్ఞాపకము చేసుకొందును.

11 అవును మరియు నేను, నాపితరుల యొక్క చెరను కూడ, జ్ఞాపకము చేసుకొందును. ఏలయనగా ప్రభువు వారిని దాస్యమునుండి బయటికి విడిపించెనని మరియు దీని ద్వార ఆయన సంఘమును స్థాపించెనని, నిశ్చయముగా నేనెరుగుదును. అవును ప్రభువైన దేవుడు, అబ్రాహాము యొక్క దేవుడు, ఇస్సాకు యొక్క దేవుడు మరియు యాకోబు యొక్క దేవుడు, వారిని దాస్యము నుండి బయటికి విడిపించెను.

12 అవును నేను ఎల్లప్పుడు నాపితరుల యొక్క చెరను జ్ఞాపకము చేసుకొంటిని మరియు వారిని ఐగుప్తీయుల చేతులలో నుండి బయటికి విడిపించిన ఆ దేవుడే వారిని దాస్యము నుండి బయటికి విడిపించెను.

13 అవును మరియు ఆ దేవుడే వారి మధ్య, ఆయన సంఘమును స్థాపించెను, అవును మరియు ఆ దేవుడే నన్ను ఈజనులకు వాక్యమును బోధించుటకు ఒక పరిశుద్ధ పిలుపుతో పిలిచియున్నాడు మరియు నాకు అధిక విజయమునిచ్చియున్నాడు, దాని యందు నాసంతోషము సంపూర్ణమైనది.

14 కానీ నేను నా స్వంత విజయమందు మాత్రమే సంతోషించను, కానీ నీఫై యొక్క దేశమునకు ఎక్కి వెళ్ళిన, నా సహోదరుల యొక్క విజయమును బట్టి నాసంతోషము అధిక సంపూర్ణమైనది.

15 ఇదిగో వారు, అధికముగా శ్రమపడి; మరియు అధిక ఫలమును ఫలించిరి, మరియు వారి బహుమానము ఎంత గొప్పగానుండును.

16 ఇప్పుడు ఈ నాసహోదరుల యొక్క విజయమును గూర్చి నేను తలంచినప్పుడు నా ఆత్మ, శరీరము నుండి వేరు చేయబడుటకు కూడ, అది ఉన్నట్లు కొనిపోబడును. నా సంతోషము అంతగొప్పది.

17 మరియు ఇప్పుడు వారు దేవుని యొక్క రాజ్యమందు కూర్చొనునట్లు, దేవుడు, ఈ నాసహోదరులకు అనుగ్రహించు గాక. అవును వారికమీదట బయటికి పోకుండునట్లును, కానీ వారు ఆయనను నిత్యము స్తుతించునట్లు, వారి శ్రమల ఫలమైన వారందరికి కూడ, మరియు నా మాటల ప్రకారము నేను పలికినట్లు కూడ, జరుగునట్లు దేవుడు అనుగ్రహించుగాక. ఆమేన్.

## అధ్యాయము 30

*క్రీస్తు విరోధి అయిన కొరిహోర్, క్రీస్తు, ప్రాయశ్చిత్తఃము మరియు ప్రవచనము యొక్క ఆత్మను వెక్కిరించును—దేవుడు లేడని, మనుష్యుని యొక్క పతనము లేదని, పాపమునకు శిక్ష లేదని మరియు క్రీస్తు లేడని, అతడు బోధించును—క్రీస్తు వచ్చునని మరియు ఒక దేవుడున్నాడని సమస్త వస్తువులు సూచించునని ఆల్మా సాక్ష్యమిచ్చును—కొరిహోర్ ఒక సూచనను కోరును మరియు మూగవానిగ మొత్తబడును—*

*అపవాది కొరిహోర్‌కు ఒక దేవదూత వలే కనిపించి మరియు ఏమి పలుకవలెనో అతనికి బోధించెను —కొరిహోర్ త్రొక్కివేయబడును మరియు మరణించును. సుమారు క్రీ. పూ. 76—74. సం.*

ఇదిగో ఇప్పుడు ఇది జరిగెను, అమ్మోన్ యొక్క జనులు, జెర్షోన్ యొక్క దేశమందు స్థిరపడిన తరువాత, అవును మరియు లేమనీయులు దేశము నుండి బయటికి తరిమి వేయబడి మరియు వారి మృతులు దేశము యొక్క జనుల చేత పాతిపెట్టబడిన తరువాత కూడ.

2 ఇప్పుడు వారి సంఖ్యల యొక్క గొప్పతనమును బట్టి వారి మృతులు లెక్కింపబడలేదు, లేక నీఫైయుల మృతులు లెక్కింపబడలేదు—కానీ ఇది జరిగెను, వారు, వారి మృతులను పాతిపెట్టిన తరువాత మరియు ఉపవాసము మరియు దుఃఖము మరియు ప్రార్థన దినముల తరువాత (మరియు అది నీఫై యొక్క జనులపైన న్యాయాధిపతుల పరిపాలన యొక్క పదహారవ సంవత్సరమునందై యుండెను) సమస్త దేశమంతట అక్కడ నిరంతరమైన సమాధానముండుట మొదలాయెను.

3 అవును మరియు జనులు ప్రభువు యొక్క ఆజ్ఞలను పాటించిరి, మరియు వారు మోషే ధర్మశాస్త్రమును బట్టి దేవుని యొక్క విధులను ఆచరించుటయందు ఖచ్ఛితముగ ఉండిరి. ఏలయనగా అది నెరవేరు వరకు మోషే ధర్మశాస్త్రమును పాటించవలెనని వారు బోధింపబడిరి.

4 మరియు ఆ విధముగ జనులు నీఫై యొక్క జనులపై న్యాయాధిపతుల పరిపాలన యొక్క పదహారవ సంవత్సరమంతయు ఎట్టి అల్లరి లేక యుండిరి.

5 మరియు ఇది జరిగెను, న్యాయాధిపతుల పరిపాలన యొక్క పదిహేడవ సంవత్సరము యొక్క ప్రారంభమందు, అక్కడ నిరంతర సమాధానముండెను.

6 కానీ ఇది జరిగెను, పదిహేడవ సంవత్సరము యొక్క కడపటి అంతమందు, జారహెమ్ల యొక్క దేశమందు, ఒక మనుష్యుడు వచ్చెను మరియు అతడు క్రీస్తు విరోధియై యుండెను. ఏలయనగా అతడు క్రీస్తు యొక్క రాకను గూర్చి ప్రవక్తల చేత పలుకబడిన ప్రవచనములకు వ్యతిరేకముగా జనులకు బోధించుట ప్రారంభించెను.

7 ఇప్పుడు మనుష్యుని విశ్వాసమునకు వ్యతిరేకముగా, అక్కడ ఏ న్యాయము లేదు, ఏలయనగా మనుష్యులను అసమానతలపైకి తెచ్చు చట్టముండుట దేవుని యొక్క ఆజ్ఞలకు ఖచ్ఛితముగా వ్యతిరేకమైనది.

8 ఏలయనగా లేఖనము ఈవిధముగ చెప్పుచున్నది: మీరు ఈదినమున ఎవరిని సేవించెదరో మీరు కోరుకొనుడి.

9 ఇప్పుడు మనుష్యుడు దేవుని సేవించుటకు కోరుకొనిన యెడల, అది అతని హక్కు అయి యున్నది, లేక అతడు దేవుని యందు విశ్వసించిన యెడల ఆయనను సేవించుట హక్కు అయి యున్నది, కానీ అతడు ఆయనయందు విశ్వసించని యెడల అతనిని శిక్షించుటకు ఏ న్యాయము లేకుండెను.

10 కానీ అతడు హత్య చేసిన యెడల, అతడు మరణము వరకు శిక్షించబడెను: మరియు అతడు దోచుకొనిన యెడల కూడ, అతడు శిక్షించబడెను: మరియు అతడు దొంగిలించిన యెడల కూడ, అతడు శిక్షించబడెను మరియు అతడు వ్యభిచరించిన యెడల కూడ, అతడు శిక్షించబడెను. అవును ఈ సమస్త దుర్మార్గము నిమిత్తము వారు శిక్షించబడిరి.

11 ఏలయనగా వారి నేరములను బట్టి మనుష్యులు తీర్పు తీర్చబడవలెనని ఒక న్యాయముండెను, అయినప్పటికినీ, ఒక మనుష్యుని యొక్క విశ్వాసమునకు వ్యతిరేకముగ అక్కడ ఏన్యాయము లేకుండెను, కాబట్టి అతడు చేసిన నేరముల నిమిత్తము మాత్రమే ఒక మనుష్యుడు శిక్షించబడెను. కాబట్టి మనుష్యులందరు సమానతలముపైన ఉండిరి.

12 మరియు కొరిహోర్ అను పేరుగల ఈ క్రీస్తు విరోధి, ఏ క్రీస్తు ఉండడని జనులకు బోధించుట ప్రారంభించెను (మరియు న్యాయము అతనిపైన ఎట్టి పట్టు కలిగియుండ లేక పోయెను) మరియు ఈమాదిరిని అతడు బోధించుచు చెప్పెను:

13 ఓ, ఒక మూర్ఖమైన మరియు ఒక వ్యర్థమైన నిరీక్షణ క్రింద కట్టివేయబడిన మీరు అట్టి మూర్ఖమైన సంగతులతో మిమ్ములను మీరు ఎందుకు

భారము చేసుకొనుచున్నారు? మీరెందుకు ఒక క్రీస్తు కొరకు ఎదురు చూచుచున్నారు? రాబోవు ఏ క్రియలను గూర్చి ఏ మనుష్యుడు ఎరుగలేడు.

14 ఇదిగో ప్రవచనములు అని మీరు పిలచుచున్న పరిశుద్ధ ప్రవక్తల ద్వార క్రిందికి అందించబడినవని మీరు చెప్పుచున్న, ఈ విషయములు, ఇదిగో అవి మీ పితరుల యొక్క మూర్ఖపు సాంప్రదాయములై యున్నవి.

15 వాటి యధార్థతను మీరెట్లు ఎరుగుదురు? ఇదిగో మీరు చూడని సంగతులను గూర్చి మీరెరుగలేరు, కాబట్టి క్రీస్తు ఉండునని మీరెరుగలేరు.

16 మీరు ముందుకు ఎదురు చూచెదరు మరియు మీ పాపముల యొక్క క్షమాపణను, మీరు చూచుచున్నారని చెప్పుచున్నారు, కానీ ఇదిగో, ఇది ఒక వెర్రిపట్టిన మనస్సు యొక్క ఫలితమైయున్నది, మరియు మీ మనస్సుల యొక్క, ఈ కలవరము లేని సంగతుల యొక్క విశ్వాసములోనికి మిమ్ములను నడిపించి వేసిన మీ తండ్రుల యొక్క సాంప్రదాయములను బట్టి వచ్చును.

17 మరియు మనుష్యుల యొక్క పాపముల కొరకు చేయబడిన ఏ ప్రాయశ్చిత్తఃము ఉండదని, కానీ ప్రతి మనుష్యుడు సృష్టి యొక్క నిర్వాహణను బట్టి ఈజీవితమందు సాధించునని, కాబట్టి ప్రతి మనుష్యుడు తన మేధస్సును బట్టి వర్థిల్లెనని మరియు ప్రతి మనుష్యుడు తన బలమును బట్టి జయించెనని మరియు మనుష్యుడు ఏమి చేసినను నేరముకాదనిన అనేక సంగతులను అతడు వారితో చెప్పెను.

18 మరియు ఆ విధముగా అనేకుల యొక్క హృదయములను నడిపించివేయుచు, వారి తలలను వారి దుర్మార్గమందు వారు పైకెత్తునట్లు చేయుచు అవును అనేక స్త్రీలను మరియు పురుషులను కూడ, జారత్వములను చేయుటకు నడిపించి వేయుచు—ఒక మనుష్యుడు మరణించినప్పుడు అది దాని యొక్క అంతమని వారికి చెప్పుచు అతడు వారికి బోధించెను.

19 ఇప్పుడు ఒకప్పుడు లేమనీయుల యొక్క జనులైన అమ్మోన్ యొక్క జనుల మధ్య ఈ సంగతులను బోధించుటకు ఈమనుష్యుడు జెర్షోన్ యొక్క దేశమునకు కూడ, వెళ్ళెను.

20 కానీ ఇదిగో వారు నీఫైయులలో అనేకులకంటే అధిక తెలివైనవారు, ఏలయనగా వారు అతనిని పట్టుకొని, మరియు అతనిని బంధించి మరియు అతనిని ఆ జనులపైన ఒక ప్రధాన యాజకునిగ ఉన్న అమ్మోన్ ఎదుటికి మోసుకొనిపోయిరి.

21 మరియు ఇది జరిగెను, అతడు దేశము నుండి బయటికి మోసుకొని పోబడునట్లు అతడు చేసెను; మరియు అతడు గిడియన్ యొక్క దేశములోనికి వచ్చెను; మరియు వారికి కూడ, బోధించుటకు ప్రారంభించెను: మరియు ఇక్కడ అతడు అధిక విజయమును పొందలేక పోయెను. ఏలయనగా అతడు పట్టుకొనబడెను మరియు బంధింపబడెను మరియు ప్రధాన యాజకుడు మరియు దేశముపైన ముఖ్య న్యాయాధిపతి యెదుటికి కూడ, మోసికొనిపోబడెను.

22 మరియు ఇది జరిగెను, ప్రధాన యాజకుడు అతనితో చెప్పెను: నీ వెందుకు, దేవుని యొక్క మార్గములను చెరుపుచు పోవుచున్నావు? వారి ఆనందములను ఆటంకపరచుటకు, ఏ క్రీస్తు ఉండడని నీ వెందుకు, ఈ జనులకు బోధించుచున్నావు? పరిశుద్ధ ప్రవక్తల యొక్క ప్రవచనములన్నిటికి వ్యతిరేకముగా నీవెందుకు మాటలాడుచున్నావు?

23 ఇప్పుడు ప్రధాన యాజకుని పేరు గిడ్డోనా మరియు కొరిహోర్ అతనితో చెప్పెను: నేను, మీ పితరుల యొక్క మూర్ఖపు సాంప్రదాయములను బోధించను. మరియు వారు, తమ తలలను పైకెత్తక, కానీ నీ మాటల ప్రకారము క్రిందికి తేబడునట్లు, వారి పైన శక్తి మరియు అధికారము అపహరించుటకు వారిని అజ్ఞానములో ఉంచుటకు పురాతన యాజకులచేత ఉంచబడిన మూర్ఖపు విధులు మరియు ఆచరణముల క్రింద తమను బంధించుకొనుటకు ఈ జనులకు నేను బోధించను.

24 ఈ జనులు ఒక స్వతంత్రులైన జనులని మీరు చెప్పుచున్నారు, ఇదిగో వారు దాస్యమందు ఉన్నారని నేను చెప్పుచున్నాను, ఆ పురాతన ప్రవచనములు సత్యమని మీరు చెప్పుచున్నారు, ఇదిగో అవి సత్యమని మీరెరుగరని నేను చెప్పుచున్నాను.

25 ఒక తండ్రి యొక్క అతిక్రమమును బట్టి, ఈ జనులు దోషులై మరియు పడిపోయిన జనులై-

యున్నారని మీరు చెప్పుచున్నారు. ఇదిగో తన
తల్లిదండ్రులను బట్టి ఒక బిడ్డ దోషి కాదని నేను
చెప్పుచున్నాను.
26 మరియు క్రీస్తు వచ్చునని కూడ, మీరు చెప్పు-
చున్నారు. కానీ ఇదిగో క్రీస్తు ఉండునని
మీరెరుగరని నేను చెప్పుచున్నాను మరియు
అతడు లోకము యొక్క పాపముల నిమిత్తము
సంహరింపబడునని కూడ, మీరు చెప్పు-
చున్నారు—
27 మరియు ఆ విధముగ మీరు ఈజనులను మీ
పితరుల యొక్క మూర్ఖపు సాంప్రదాయముల వెనుక
మరియు మీ స్వంత కోరికలను బట్టి నడిపించి-
వేసితిరి, మరియు వారి చేతుల యొక్క శ్రమలతో
మిమ్ములను మీరు మితిమీరి నింపుకొనునట్లు,
వారు ధైర్యముతో పైకి చూచుటకు తెగించ-
కుండునట్లు మరియు వారు వారి యొక్క హక్కులు
మరియు ఆధిక్యతలు అనుభవించుటకు తెగించ-
కుండునట్లు దాస్యమందు ఉన్నట్లు కూడ, మీరు
వారిని క్రింద ఉంచుచున్నారు.
28 అవును వారి కోరికలను బట్టి వారిని కాడికట్టి
మరియు వారు వారి యొక్క మాటల ప్రకారము
చేయని యెడల వారు దేవుడని చెప్పుచున్న
ఒక తెలియని జీవి-ఎన్నడును చూసి లేక
ఎరిగియుండని ఎన్నడను ఉండియుండని లేక
ఎన్నడును ఉండబోని, ఒక జీవిని వారు
నొప్పించుదరని వారి యొక్క సాంప్రదాయములు
మరియు వారి యొక్క కలలు మరియు వారి
యొక్క పిచ్చి ఉహలు మరియు వారి యొక్క
దర్శనములు మరియు వారి యొక్క కపటపు
మర్మములచేత వారిని నమ్ముటకు తెచ్చిన, తమ
యాజకులను తాము నొప్పించుదుమేమోయని,
వారి స్వంతమైన దానిని ఉపయోగించుటకు
వారు తెగించరు.
29 ఇప్పుడు ప్రధాన యాజకుడు మరియు
ముఖ్యన్యాయాధిపతి అతని హృదయము యొక్క
కఠినత్వమును చూచినపుడు, అవును అతడు
దేవునికి వ్యతిరేకముగ కూడ, దూషించునని వారు
చూచినపుడు, వారు అతని మాటలకు ఏమీ బదులు
చెప్పక కానీ అతడు బంధింపబడునట్లు వారు
చేసిరి మరియు ఆల్మా మరియు సమస్త దేశముపైన
పరిపాలకుడైన ముఖ్య న్యాయాధిపతి యెదుటికి
అతడు తేబడునట్లు, వారు, అతనిని అధికారుల
యొక్క చేతులలోనికి అప్పగించివేసిరి: మరియు
జారహెమ్ల యొక్క దేశమునకు అతనిని పంపిరి.
30 మరియు ఇది జరిగెను: అతడు, ఆల్మా
మరియు ముఖ్య న్యాయాధిపతి యెదుటికి తేబడి-
నప్పుడు, అతడు, గిడియన్ యొక్క దేశమందు
చేసిన ప్రకారము అతడు సాగెను, అవును అతడు
దేవదూషణ చేయుట సాగించెను.
31 మరియు అతడు, ఆల్మా యెదుట గొప్ప
నేర్పుయిన మాటలందుపైకి లేచెను: మరియు జనుల
యొక్క శ్రమలపైన మితిమీరి తినివేయుటకు వారి
పితరుల యొక్క అవివేకపు సాంప్రదాయముల
వెంట జనులను నడిపించి వేయుటను వారికి
ఆరోపించుచు యాజకులు మరియు ఉపదేశకులకు
వ్యతిరేకముగ దూషించెను.
32 ఇప్పుడు ఆల్మా అతనితో చెప్పెను: ఈజనుల
యొక్క శ్రమలపైన మమ్ములను మేము మితిమీరి
తిండితో నింపుకొనమని, నీవు ఎరుగుదువు,
ఏలయనగా ఇదిగో నాజనులకు దేవుని యొక్క
వాక్యమును ప్రకటించుటకు దేశము చుట్టు
నాఅనేక ప్రయాణములున్నను, న్యాయాధిపతుల
యొక్క పరిపాలన నుండి ఇప్పటి వరకు కూడ,
నాఆధారము కొరకు నా స్వంత చేతులతో నేను
పనిచేసియున్నాను.
33 మరియు సంఘమందు నేను చేసిన అనేక
పనులున్నను నాశ్రమకు ఒక్క సెనైన్ అంత కూడ,
నేను ఎన్నడును, లేక నాసహోదరులలో ఎవ్వరు
కూడ, న్యాయపీఠమందు తప్ప, ఎన్నడును పొంది
యుండలేదు మరియు అప్పుడు మాసమయము
కొరకు న్యాయమును బట్టి మాత్రమే మేము
పొందితిమి.
34 మరియు ఇప్పుడు సంఘమందు మాశ్రమల
కొరకు మేము ఏమియు పొందని యెడల మా
సహోదరుల యొక్క సంతోషమందు మేము
హర్షములు కలిగియుండునట్లు సత్యమును
ప్రకటించుటకు తప్ప, సంఘమందు పనిచేయుట
మాకేమి లాభము కలుగజేయును.
35 మేమే లాభము పొందమని, నీకై నీవు ఎరిగి-
నప్పుడు లాభము పొందుటకు మేము ఈ జనులకు
బోధించుచున్నామని నీవెందుకు చెప్పుచున్నావు?
మరియు ఇప్పుడు వారి హృదయములలో అట్టి
సంతోషము కలుగజేయునట్లు మేము ఈజనులను
మోసగించుచున్నామని నీవు నమ్ముచున్నావా?

36 మరియు కొరిహోర్ అతనికి, అవునని
సమాధానమిచ్చెను.
37 మరియు అప్పుడు, ఆల్మా అతనితో చెప్పెను:
ఒక దేవుడున్నాడని నీవు నమ్ముచున్నావా?
38 మరియు అతడు, లేదని సమాధాన మిచ్చెను.
39 ఇప్పుడు ఆల్మా అతనితో చెప్పెను: ఒక
దేవుడున్నాడని నీవు తిరిగి నిరాకరించెదవా
మరియు క్రీస్తును కూడ, నిరాకరించుదువా?
ఏలయనగా ఇదిగో నేను నీతో చెప్పుచున్నాను,
ఒక దేవుడున్నాడని మరియు క్రీస్తు వచ్చునని
కూడ, నేను ఎరుగుదును.
40 మరియు ఇప్పుడు ఏ దేవుడును లేడని లేక
క్రీస్తు రాడని నీవేమి సాక్ష్యము కలిగి యున్నావు? నీ
మాట తప్ప నీవేమియు కలిగి లేవని నేను నీతో
చెప్పుచున్నాను.
41 కానీ ఇదిగో ఈసంగతులు సత్యమని
సాక్ష్యముగా నేను అన్నిసంగతులను కలిగి-
యున్నాను: మరియు అవి సత్యమని నీకు ఒక
సాక్ష్యముగ నీవు కూడ, అన్ని సంగతులు కలిగి
యున్నావు, మరియు నీవు వాటిని తిరస్కరించెదవా?
ఈ సంగతులు సత్యమని నీవు నమ్ముచున్నావా?
42 ఇదిగో నీవు నమ్ముచున్నావని నేను
ఎరుగుదును. కానీ నీవు, అబద్ధమాడు ఆత్మతో
పట్టబడియున్నావు, మరియు నీవు అది నీయందు
ఎట్టి స్థానము లేకుండునట్లు దేవుని యొక్క
ఆత్మను విడిచిపెట్టియున్నావు, కానీ అపవాది నీపైన
శక్తి కలిగియున్నాడు, మరియు అతడు దేవుని
యొక్క పిల్లలను నాశనము చేయునట్లు యుక్తు-
లను చేయుచు అతడు నిన్ను కొనిపోవుచున్నాడు.
43 మరియు ఇప్పుడు కొరిహోర్, ఆల్మాతో
చెప్పెను, ఒక దేవుడున్నాడని నేను ఒప్పించ-
బడునట్లు నీవు నాకు ఒక సూచనను చూపిన
యెడల అంతేకాకుండ, అతడు శక్తి కలిగి
యున్నాడని నాకు చూపుము, మరియు అప్పుడు
నేను నీమాటల యొక్క సత్యమును గూర్చి నేను
ఒప్పించబడుదును.
44 కానీ ఆల్మా అతనితో చెప్పెను: నీవు తగినన్ని
సూచనలు కలిగియున్నావు. నీవు నీ దేవునిని
శోధించెదవా? ఈ నీసహోదరులందరి మరియు
సమస్త పరిశుద్ధ ప్రవక్తల యొక్క, సాక్ష్యమును కూడ
నీవు కలిగియున్నప్పుడు, నాకు ఒక సూచనను
చూపుమని నీవు చెప్పెదవా? లేఖనములు నీయెదుట
ఉంచబడియున్నవి, అవును మరియు అన్ని
వస్తువులు ఒక దేవుడున్నాడని సూచించుచున్నవి;
అవును భూమి కూడ మరియు దాని ముఖముపైన
ఉన్న సమస్త విషయములు, అవును మరియు
దానిగమనము అవును మరియు తమ క్రమమైన
రీతిలో కదలు సమస్త గ్రహములు కూడ, సర్వశ్రేష్ఠ-
మైన సృష్టికర్త ఉన్నాడని సాక్ష్యమిచ్చుచున్నవి.
45 మరియు ఇంకను నీవు ఏ దేవుడు లేడని వారికి
సాక్ష్యమిచ్చుచు ఈజనుల యొక్క హృదయము-
లను నడిపించివేయుచు నీవు ముందుకు వెళ్లెదవా?
మరియు ఇంకను ఈ సాక్ష్యులందరికి వ్యతిరేకముగ
నీవు నిరాకరించెదవా? మరియు అతడు చెప్పెను:
అవును మీరు నాకు ఒక సూచనను చూపితేనే
తప్ప నేను నిరాకరించెదను.
46 మరియు ఇప్పుడు ఇది జరిగెను, ఆల్మా
అతనితో చెప్పెను: ఇదిగో నీహృదయము యొక్క
కాఠిన్యమును బట్టి, మరిముఖ్యముగా నీఆత్మ
నాశనము చేయబడునట్లు సత్యము యొక్క ఆత్మను
నీవింకను ఎదిరించెదవని నేను నొచ్చుకొను-
చున్నాను.
47 కానీ ఇదిగో నీముఖఃస్తుతి మాటలచేతను నీ
అబద్ధములచేతను అనేక ఆత్మలను నాశనమునకు
క్రిందకు తెచ్చుటకు నీవు సాధనముగ ఉండుట
కంటే, నీ ఆత్మ నాశనమగుట మేలు. కాబట్టి నీవు
తిరిగి నిరాకరించిన యెడల నీవు మూగ
వాడివగునట్లు, నీవు ఇక ఏమాత్రము నీనోరు
ఎన్నడును తెరువకుండునట్లు, నీవు ఈజనులను
ఇక ఏమాత్రము మోసగించకుండునట్లు, ఇదిగో
దేవుడు నిన్ను మొత్తును.
48 ఇప్పుడు కొరిహోర్ అతనితో చెప్పెను: నేను
ఒక దేవుని యొక్క ఉనికిని తిరస్కరించను, కానీ
ఒక దేవుడున్నాడని నేను విశ్వసించను: మరియు
ఒక దేవుడున్నాడని మీరు ఎరుగరని కూడ, నేను
చెప్పుచున్నాను మరియు మీరు నాకు ఒక సూచన
చూపితేనే తప్ప నేను విశ్వసించను.
49 ఇప్పుడు ఆల్మా అతనితో చెప్పెను: దీనిని
నేను నీకు ఒక సూచనగా ఇచ్చెదను, నా మాట-
లను బట్టి నీవు మూగవానిగ మొత్తబడెదవు,
మరియు నేను చెప్పుచున్నాను, దేవుని యొక్క
నామమందు నీవికమీదట ఏమాత్రము పలుక
లేకుండునట్లు నీవు మూగవానిగ మొత్తబడెదవు.
50 ఇప్పుడు ఆల్మా ఈమాటలను చెప్పినప్పుడు,

ఆల్మా యొక్క మాటల ప్రకారము అతడు పలుక లేకుండునట్లు కొరిహోర్ మూగవానిగ మొత్త-బడెను.

51 మరియు ఇప్పుడు ముఖ్య న్యాయాధిపతి దీనిని చూచినపుడు అతడు తన చేతిని ముందుకు చాపి మరియు ఇట్లు చెప్పుచు కొరిహోర్‌కు వ్రాసెను: నీవు దేవుని యొక్క శక్తిని గూర్చి ఒప్పించ-బడినావా? ఎవరి యందైతే ఆల్మా తన సూచన ముందుకు చూపవలెనని నీవు కోరి యున్నావు? నీకు ఒక సూచన చూపుటకు అతడు ఇతరులను బాధించవలెనని నీవు కోరితివా? ఇదిగో అతడు నీకు ఒక సూచన చూపియున్నాడు మరియు ఇప్పుడు ఇంకను వాదించెదవా?

52 మరియు కొరిహోర్ తన చేతిని ముందుకు చాపి మరియు ఇట్లు చెప్పుచు వ్రాసెను: నేను మూగవానినని నేనెరుగుదును. ఏలయనగా నేను మాట్లాడలేను: మరియు దేవుని శక్తి తప్ప మరేదియు దీనిని నా పైన తీసుకొనిరాలేదని నేనెరుగుదును, అవును మరియు ఒక దేవుడుండె-నని నేను ఎల్లప్పుడు ఎరిగితిని.

53 కానీ ఇదిగో అపవాది నన్ను మోసగించెను. ఏలయనగా అతడు నాకు ఒక దేవదూత ఆకారములో కనబడెను: మరియు నాతో చెప్పెను: వెళ్ళుము మరియు ఈ ప్రజలను సరిదిద్దుము. ఏలయనగా వారందరు ఒక తెలియని దేవుని వెనుక త్రోవ తప్పిపోయిఉన్నారు, మరియు అతడు నాతో చెప్పెను: ఏ దేవుడు లేడు. అవును మరియు నేను చెప్పవలసిన దానిని అతడు నాకు బోధించెను: మరియు నేను అతని మాటలను బోధించితిని, మరియు నేను వాటిని బోధించితిని ఏలయనగా అవి నా శరీర సంబంధమైన మనస్సుకు ప్రీతికరముగానుండెను మరియు అవి సత్యమని నేను నిజముగా విశ్వసించునంతగ నేను అధిక విజయము పొందువరకు కూడ, నేను వాటిని బోధించితిని; మరియు ఈ కారణము నిమిత్తము ఈ గొప్ప శాపము నాపైకి నేను తెచ్చుకొను వరకు కూడ, నేను సత్యమును ఎదిరించితిని.

54 ఇప్పుడు అతడు దీనిని చెప్పినప్పుడు అతని నుండి శాపము తీసి వేయబడవలెనని ఆల్మా దేవునికి ప్రార్థన చేయవలెనని అతడు బ్రతిమాలెను.

55 కానీ ఆల్మా అతనితో చెప్పెను: ఈ శాపము నీ నుండి తీసివేయబడిన యెడల నీవు ఈ జనుల హృదయములను తిరిగి నడిపించివేయుదువు, కాబట్టి దేవుని చిత్తప్రకారము కూడ, అది నీకు జరుగును.

56 మరియు ఇది జరిగెను, కొరిహోర్ నుండి శాపము తీసివేయబడలేదు, కానీ అతడు బయటికి త్రోసివేయబడెను మరియు తన ఆహారము కొరకు ఇంటి నుండి ఇంటికి అడుగుకొనుచు ముందుకు వెళ్ళెను.

57 ఇప్పుడు కొరిహోర్‌కు ఏమి జరిగెనను జ్ఞానము, వెంటనే సమస్త దేశమంతట ప్రచారము చేయబడెను. అవును వారు వేగముగా పశ్చాత్తాపము పొందవలెనని లేని యెడల అదే తీర్పులు వారికి వచ్చునని కొరిహోర్ యొక్క మాటలయందు విశ్వసించిన వారికి ప్రకటించుచు దేశములోని జనులందరికి ముఖ్య న్యాయాధిపతి చేత చాటింపు ముందుకు పంపబడెను.

58 మరియు ఇది జరిగెను, వారందరు కొరిహోర్ యొక్క దుష్టత్వము విషయమై ఒప్పించబడిరి, కాబట్టి వారందరు తిరిగి ప్రభువునకు పరివర్తన చెందిరి, మరియు ఇది కొరిహోర్ మాదిరి వంటి దుర్నీతికి ముగింపు పెట్టెను: మరియు అతని ఆధారము కొరకు ఆహారము భిక్షమెత్తుకొనుచు కొరిహోర్ ఇంటి నుండి ఇంటికి ముందుకు వెళ్ళెను.

59 మరియు ఇది జరిగెను, అతడు జనుల మధ్య ముందుకు వెళ్ళగ మరిముఖ్యముగా, నీఫైయుల నుండి తమను వేరుపరచుకొని మరియు జోరము అని పేరున్న ఒక మనుష్యుని చేత నడిపించబడి తమను జోరమీయులుఅని పిలచుకొన్న ఒక జనుల మధ్య—మరియు అతడు, వారి మధ్య ముందుకు వెళ్ళుచుండగ ఇదిగో అతడు మరణించు వరకు మీదుగా పరుగెత్తబడి మరియు క్రింద త్రొక్కివేయబడెను.

60 మరియు ఆ విధముగా ప్రభువు యొక్క మార్గములను చెరుపు వాని యొక్క అంతమును మనము చూచుచున్నాము; మరియు ఆ విధముగా అంత్యదినమందు అపవాది అతని సంతానము-నకు సహాయపడడని, కానీ వారిని వేగముగ నరకమునకు ఈడ్చుకు పోవునని మనము చూచుచున్నాము.

## అధ్యాయము 31

*మతభ్రష్టులైన జోరమీయులను సరిదిద్దుటకు ఒక మత సేవకు ఆల్మా ఆధిపత్యము వహించును— జోరమీయులు క్రీస్తును నిరాకరించుదురు ఎన్నికను గూర్చి ఒక అసత్యపు భావన యందు విశ్వసించుదురు మరియు నియమింపబడిన ప్రార్థనలతో ఆరాధింతురు — మతసేవకులు పరిశుద్ధాత్మతో నింపబడుదురు — వారి శ్రమలు క్రీస్తు యొక్క సంతోషమందు హరించి-వేయబడును. సుమారు క్రీ. పూ. 74. సం.*

ఇప్పుడు ఇది జరిగెను, కొరిహోర్ యొక్క అంతము తర్వాత జోరమీయులు ప్రభువు యొక్క మార్గములను చెరుపుచున్నారని మరియు వారి నాయకుడైన జోరము మూగ విగ్రహములకు వంగి నమస్కరించుటకు జనుల యొక్క హృదయములను నడిపించి వేయుచున్నాడను వార్తలను ఆల్మా అందుకొనినప్పుడు అతని హృదయము జనుల యొక్క దుర్ణీతిని బట్టి తిరిగి వ్యాధి చెందుట మొదలుపెట్టెను.

2 ఏలయనగా తన జనుల మధ్య దుర్ణీతిని గూర్చి తెలుసుకొనుట ఆల్మాకు గొప్ప దుఃఖమునకు కారణమాయెను, కాబట్టి నీఫైయుల నుండి జోరమీయుల యొక్క వేర్పాటును బట్టి అతని హృదయము మిక్కిలి దుఃఖపడెను.

3 ఇప్పుడు జోరమీయులు ఆంటియోనమ్ అని వారు పిలిచిన దేశమందు తమను సమకూడి యుండిరి. అది జెర్షోన్ యొక్క దేశమునకు దక్షిణమున ఉన్న సముద్రపు ఒడ్డునకు సుమారు సరిహద్దు పైన ఉన్న జారహెమ్ల యొక్క దేశమునకు తూర్పున ఉండెను, అది అరణ్యము సరిహద్దుపైన కూడ ఉండెను, ఆ అరణ్యము లేమనీయులతో నిండియుండెను.

4 ఇప్పుడు జోరమీయులు, లేమనీయులతో ఉత్తర ప్రత్యుత్తరములోనికి ప్రవేశించుదురని మరియు దాని అర్థము నీఫైయుల విషయములో గొప్ప నష్టమగునని నీఫైయులు అధికముగా భయపడిరి.

5 మరియు ఇప్పుడు వాక్యము యొక్క బోధ న్యాయమైన దానిని చేయుటకు జనులను నడిపించుటకు గొప్ప గుణము కలిగియుండెను. కావున—అవును ఖడ్గము లేక వారికి సంభవించిన ఇతర వాటి కంటే జనుల యొక్క మనసులపైన అధిక శక్తివంతమైన ప్రభావము కలిగి-యుండెను—కాబట్టి దేవుని యొక్క వాక్యము యొక్క ప్రభావమును వారు ప్రయత్నించుట ప్రయోజనకరమని ఆల్మా తలంచెను.

6 కాబట్టి అతడు అమ్మోన్ మరియు అహరోను మరియు ఓమ్నేర్‌ను తీసుకొనెను: మరియు హిమ్నిని అతడు జారహెమ్లయందున్న సంఘ-మందు విడిచెను. కానీ ముందు ముగ్గురినీ అతడు తనతో తీసుకొని మరియు మీలెక్ వద్దనున్న అమ్యులెక్ మరియు జీజ్రామ్ కూడ, మరియు అతడు తన కుమారులలో ఇద్దరిని కూడ, తీసుకొనెను.

7 ఇప్పుడు అతని కుమారులలో అందరి కన్న పెద్దవానిని అతడు తనతో తీసుకొనలేదు: మరియు అతని పేరు హీలమన్ అయి ఉండెను. కానీ అతనితో తీసుకొనిన వారి యొక్క పేర్లు షిబ్లోన్ మరియు కోరియాంటన్ అయి ఉండెను: మరియు ఇవి వారికి వాక్యమును బోధించుటకు జోరమీయుల మధ్య అతనితో వెళ్ళిన వారి యొక్క పేర్లు.

8 ఇప్పుడు జోరమీయులు, నీఫైయుల నుండి అసమ్మతితో విడిపోయిన వారు; కాబట్టి వారు దేవుని యొక్క వాక్యము వారికి బోధింపబడి-యుండిరి.

9 కానీ వారు గొప్ప తప్పిదములలో పడి-యుండిరి, ఏలయనగా వారు మోషే ధర్మ-శాస్త్రమును బట్టి దేవుని యొక్క ఆజ్ఞలను మరియు ఆయన శాసనములను పాటించుటకు అనుసరించరు.

10 లేక వారు శోధనలోనికి ప్రవేశించకుండునట్లు ప్రతిదినము దేవునికి ప్రార్థన మరియు యాచనల-యందు కొనసాగుటకు సంఘము యొక్క ఆచరణములను వారు పాటించరు.

11 అవును సంక్షిప్తముగా వారు మిక్కిలి అధిక సందర్భములలో ప్రభువు యొక్క మార్గములను చెరిపిరి, కాబట్టి ఈహేతువు చేత, ఆల్మా మరియు అతని సహోదరులు, వారికి వాక్యమును బోధించుటకు దేశములోనికి వెళ్ళిరి.

12 ఇప్పుడు వారు దేశములోనికి వచ్చినప్పుడు, ఇదిగో వారి ఆశ్చర్యమునకు జోరమీయులు సమాజ మందిరములను కట్టియుండిరని మరియు ప్రభువు యొక్క దినమని వారు పిలిచిన వారము యొక్క ఒక

దినమున వారు తమను కూడి సమావేశమయిరని వారు కనుగొనిరి: మరియు వారు ఆల్మా మరియు అతని సహోదరులు ఎన్నడును చూసియుండని మాదిరిలో ఆరాధించిరి.

13 ఏలయనగా వారి సమాజ మందిరము యొక్క మధ్యలో వారు ఒక స్థలమునుపైకి కట్టిరి, తలకుపైగా నిలువబడుటకు ఎత్తుగానున్న ఒక స్థలము, మరియు దాని యొక్క పైభాగము ఒక్క వ్యక్తిని మాత్రమే అనుమతించును.

14 కాబట్టి ఆరాధించుటకు కోరిన వాడెవడైనను ముందుకు వెళ్ళ వలెను మరియు దానిపై భాగము మీద నిలువబడి మరియు తన చేతులను పరలోకము వైపునకు ముందుకు చాపి మరియు ఒక పెద్ద స్వరముతో ఇట్లు చెప్పుచు కేకవేయవలెను.

15 పరిశుద్ధ, పరిశుద్ధ దేవా, నీవు దేవుడవని మేము నమ్ముచున్నాము: మరియు నీవు పరిశుద్ధుడవని మరియు నీవు ఆత్మయైయుంటివని; మరియు నీవు ఆత్మయైయున్నావని మరియు నీవు మరెప్పటికీ ఆత్మయైయుందువని మేము నమ్ముచున్నాము.

16 పరిశుద్ధ దేవా, నీవు మమ్ములను మా సహోదరుల నుండి వేరుపరచియున్నావు మరియు వారి పితురుల యొక్క చిన్నతనము ద్వార వారికి అందించబడిన మా సహోదరుల యొక్క సాంప్రదాయమందు మేము నమ్ముటలేదు, కానీ నీవు మమ్ములను నీ పరిశుద్ధ సంతానముగ ఎన్నుకున్నావని మేము నమ్ముచున్నాము; మరియు ఏ క్రీస్తు ఉండబోడని నీవు దానిని మాకు తెలియజేసియున్నావు.

17 కానీ నీవు నిన్న, నేడు మరియు మరెప్పటికినీ, ఏక రీతిగా ఉన్నావు, మరియు మా చుట్టు ఉన్నవారందరు నీ ఉగ్రత ద్వార నరకమున పడవేయబడుటకు ఎన్నుకొనబడగా మేము రక్షింపబడవలెనని, నీవు మమ్ములను ఎన్నుకొని యున్నావు, ఆ పరిశుద్ధత నిమిత్తము, ఓ దేవా మేము నీకు కృతజ్ఞత చెల్లించుచున్నాము: మరియు వారిని క్రీస్తు యొక్క విశ్వాసమునకు క్రిందికి బంధించివేయు, మా దేవుడైన నీ నుండి దూరముగా తిరుగులాడుటకు వారి హృదయములను నడిపించిన ఆ మాసహోదరుల యొక్క మూర్ఖపు సాంప్రదాయముల వెనుక మేము నడిపించి వేయబడకుండునట్లు నీవు మమ్ములను ఎన్నుకున్నావని కూడ, మేము నీకు కృతజ్ఞత చెల్లించుచున్నాము.

18 మరియు ఓ దేవా మేము ఒక ఎన్నుకొనబడిన మరియు ఒక పరిశుద్ధ జనులైయున్నామని, మేము తిరిగి నీకు కృతజ్ఞత చెల్లించుచున్నాము. ఆమేన్.

19 ఇప్పుడు ఇది జరిగెను, ఆల్మా మరియు అతని సహోదరులు మరియు అతని కుమారులు ఈ ప్రార్థనలను విన్న తరువాత, వారు సమస్త పరిమాణమునకు మించి అచ్చెరువొందిరి.

20 ఏలయనగా ఇదిగో ప్రతి మనుష్యుడు ముందుకు వెళ్ళి మరియు అదే ప్రార్థనలను పైకి అర్పించెను.

21 ఇప్పుడు ఆ స్థలము వారి చేత రమీయంప్టమ్ అని పిలువబడెను. దాని అర్థము పరిశుద్ధ బల్ల.

22 ఇప్పుడు వారు ఆ బల్ల నుండే ప్రతి మనుష్యుడు, వారు ఆయన ద్వార ఎన్నిక చేయబడిరని మరియు ఆయన వారిని, వారి సహోదరుల యొక్క సాంప్రదాయము వెనుక నడిపించి వేయలేదని మరియు దాని గూర్చి వారేమియు ఎరుగని రాబోవు సంగతులయందు విశ్వాసముంచుటకు వారి హృదయములు దొంగిలించి వేయబడలేదని వారి దేవునికి కృతజ్ఞతలు చెల్లించుచు సరిగా అదే ప్రార్థనను దేవునికి అర్పించిరి.

23 ఇప్పుడు జనులందరు ఈ మాదిరి చొప్పున కృతజ్ఞతలు అర్పించిన తరువాత, వారు వారి మాదిరి చొప్పున కృతజ్ఞతలు అర్పించుటకు పరిశుద్ధ బల్లకు తిరిగి వారు కలసి సమావేశమగు వరకు, వారు దేవుని గూర్చి ఎన్నడు మాట్లాడక వారి గృహములకు తిరిగి వెళ్ళిరి.

24 ఇప్పుడు ఆల్మా దీనిని చూచినపుడు అతని హృదయము నొచ్చుకొనెను, ఏలయనగా వారు ఒక దుష్టులైన మరియు ఒక వక్రబుద్ధిగల జనులని అతడు చూచెను, అవును వారి హృదయములు బంగారముపైన మరియు వెండిపైన మరియు అన్నిరకములైన శ్రేష్ఠమైన వస్తువులపై ఉన్నవని అతడు చూచెను.

25 అవును మరియు వారి గర్వమందు వారి హృదయములు గొప్ప అతిశయమునకు పైకెత్తబడెనని కూడ, అతడు చూచెను.

26 మరియు అతడు తన స్వరమును పరలోకమునకు ఎత్తి మరియు ఇట్లు చెప్పుచు కేక

వేసెను: ఓ ఎంతకాలము ఓ ప్రభువా మనుష్యుల యొక్క సంతానము మధ్య ఈ మహా దుష్టత్వమును చూచుటకు ఇక్కడ క్రింద నీ సేవకులు శరీరమందు నివసించుటకు నీవు అనుమతించెదవు?

27 ఇదిగో ఓ దేవా వారు నీకు మొరపెట్టుచున్నారు మరియు ఇంకను వారి హృదయములు వారి గర్వ-
మందు హరించివేయబడియున్నవి, ఇదిగో ఓ దేవా లోకము యొక్క వ్యర్థమైన సంగతులతో గొప్ప-
తనమునకు కూడ, వారు హెచ్చించుకొనుచుండగా తమ నోళ్ళతో వారు నీకు మొర పెట్టుచున్నారు.

28 ఇదిగో ఓ నా దేవా, వారి ఖరీదైన వస్త్రములు మరియు వారి ఉంగరములు మరియు వారి కడియములు మరియు వారి బంగారు ఆభరణములు మరియు వారు ఆభరణములుగా ధరించుకున్న వారి సమస్త ప్రశస్థ వస్తువులను చూడుము, మరియు ఇదిగో వారి హృదయములు వాటి పైన ఉన్నవి. మరియు ఇంకను వారు, ఓ దేవా మేము నీకు కృతజ్ఞత చెల్లించుచున్నాము, ఏలయనగా ఇతరులు నశించుచుండగా మేము నీకు ఏర్పరచ-
బడిన జనులైయున్నాము అని నీకు మొర పెట్టుచున్నారు మరియు చెప్పుచున్నారు.

29 అవును మరియు ఏ క్రీస్తు ఉండబోడని నీవు వారికి తెలియజేసితివని వారు చెప్పుచున్నారు.

30 ఓ ప్రభువైన, దేవా, ఈజనుల మధ్యఅట్టి దుష్టత్వము మరియు విశ్వాస రాహిత్యమును ఉండవలెనని ఎంత కాలము నీవు అనుమతించెదవు? ఓ ప్రభువా, నేను నా బలహీనతలను భరించ గలుగునట్లు నీవు నాకు శక్తి నియ్యవా, ఏలయనగా నేను బలహీనుడను మరియు ఈ జనుల మధ్య అట్టి దుష్టత్వము నా ఆత్మను బాధపెట్టును.

31 ఓ ప్రభువా, నా హృదయము మిక్కిలి దుఃఖముతోనున్నది. నా ఆత్మను నీవు క్రీస్తు నందు ఓదార్చవా. ఓ ప్రభువా నేను శక్తి కలిగియుండునట్లు ఈజనుల యొక్క దుర్నీతిని బట్టి నాపైన రాబోవు ఈ శ్రమలను నేను సహనముతో అనుభవించ గలుగునట్లు నన్ను నీవు అనుగ్రహించవా.

32 ఓ ప్రభువా నీవు నా ఆత్మను ఓదార్చవా మరియు నాకు విజయము నియ్యవా మరియు నాతోనున్న నాతోటి పనివారికి—మరిముఖ్యముగా అమ్మోన్ మరియు అహరోను మరియు ఓమ్నోరు మరియు అమ్యులెక్ కూడ మరియు జీజ్రామ్ మరియు నా ఇద్దరు కుమారులకు కూడ—అవును వీరందరినీ కూడ, ఓ ప్రభువా, నీవు ఓదార్చవా, అవును వారి ఆత్మలను నీవు క్రీస్తునందు ఓదార్చవా.

33 ఈ జనుల యొక్క దుర్నీతులను బట్టి వారి పైన రాబోవు వారి బాధలను వారు సహించగలుగునట్లు వారు శక్తి కలిగియుండునట్లు నీవు వారికి అనుగ్రహించవా.

34 ఓ ప్రభువా వారిని క్రీస్తు నందు నీ యొద్దకు తిరిగి తీసుకొని వచ్చుటలో మేము విజయము పొందునట్లు నీవు మాకు అనుగ్రహించవా.

35 ఇదిగో ఓ ప్రభువా, వారి ఆత్మలు శ్రేష్ఠమైనవి, మరియు వారిలో అనేకులు మా సహోదరులు, కాబట్టి ఓ ప్రభువా మేము వీరిని, మా సహోదరు-
లను తిరిగి నీ యొద్దకు తీసుకొని రాగలుగునట్లు మాకు శక్తి మరియు తెలివిని ఇమ్ము.

36 ఇప్పుడు ఇది జరిగెను, ఆల్మా ఈ మాటలను చెప్పినప్పుడు, అతడు తనతోనున్న వారందరి పైన అతను చప్పట్లు కొట్టి ఉంచెను మరియు ఇదిగో అతడు వారి పైన తన చప్పట్లు చరిచి ఉంచగా వారు పరిశుద్ధాత్మతో నింపబడిరి.

37 మరియు దాని తరువాత వారేమి తిందురో లేక వారేమి త్రాగుదురో లేక వారేమి ధరించెదరో-
యని తమను గూర్చి ఏ ఆలోచన చేయక వారు తమను ఒకరి నుండి మరొకరు వేరు చేసుకొనిరి.

38 మరియు వారు ఆకలిగొన రాదని లేక దప్పికగొన రాదని ప్రభువు వారికి సమకూర్చెను, అవును మరియు క్రీస్తు యొక్క సంతోషమందు హరించివేయబడినవి తప్ప ఏ విధమైన శ్రమలను వారు అనుభవించరాదని ఆయన వారికి శక్తిని కూడ ఇచ్చెను. ఇప్పుడు ఇది, ఆల్మా యొక్క ప్రార్థనను బట్టియే మరియు ఇది అతడు విశ్వాసముతో ప్రార్థించెను కాబట్టి.

## అధ్యాయము 32

*తమ శ్రమల వలన తగ్గించుకొనునట్లు చేసిన ఆ బీదవారికి ఆల్మా బోధించును—విశ్వాసము చూడలేని, కానీ సత్యమైన దాని యందు ఒక నిరీక్షణయైయున్నది—దేవదూతలు పురుషులకు, స్త్రీలకు మరియు పిల్లలకు పరిచర్య చేయునని ఆల్మా సాక్ష్యమిచ్చును—ఆల్మా వాక్యమును ఒక*

*విత్తనముతో పోల్చును—అది నాటబడి మరియు పోషించబడవలెను — అప్పుడు అది ఒక వృక్షముగా ఎదిగి దాని నుండి నిత్యజీవమును ఫలము కోయబడును. సుమారు క్రీ. పూ. 74. సం.*

మరియు ఇది జరిగెను, వారు ముందుకు వెళ్ళి
మరియు వారి సమాజ మందిరములలోనికి మరియు
వారి ఇండ్లలోనికి ప్రవేశించుచు జనులకు దేవుని
యొక్క వాక్యము బోధించుట ప్రారంభించిరి.
అవును మరియు వారి వీధుల యందు కూడ, వారు
వాక్యమును బోధించిరి.
2 మరియు ఇది జరిగెను, వారి మధ్య అధిక
ప్రయాసము తర్వాత జనుల యొక్క పేద వర్గము
వారి మధ్య వారు సఫలము పొందుట
మొదలాయెను, ఏలయనగా ఇదిగో వారి వస్త్రముల
యొక్క సాధారణతను బట్టి వారు సమాజ
మందిరముల నుండి బయటికి త్రోసివేయబడిరి.
3 కాబట్టి మలినముగా భావించబడి దేవుని
ఆరాధించుటకు వారి సమాజ మందిరములలోనికి
ప్రవేశించుటకు వారు అనుమతించబడలేదు, వారు
పేదవారు, కాబట్టి అవును వారు, వారి సహోదరుల
చేత చెత్తగా భావించబడిరి. కాబట్టి లోకము యొక్క
వస్తువుల విషయములో వారు పేదవారు: మరియు
వారు హృదయమందు కూడ దీనులు.
4 ఇప్పుడు ఒనీడా కొండ పైన ఆల్మా, జనులకు
బోధించుచు మరియు మాటలాడుచుండగా,
మనము మాట్లాడుచున్న, లోకము యొక్క
వస్తువుల విషయమై వారి పేదతనము నిమిత్తము
హృదయమందు దీనులైన వారిదైన ఒక గొప్ప
సమూహము ఆయన యొద్దకు అక్కడకు వచ్చెను.
5 మరియు వారు ఆల్మా యొద్దకు వచ్చిరి, మరియు
వారి మధ్య అందరికన్న ముందున్న వాడు
అతనితో చెప్పెను: ఇదిగో ఈ నా సహోదరులు
ఏమి చేయవలెను, ఏలయనగా వారి బీదరికమును
బట్టి వారు మనుష్యులందరి చేత, అవును మరియు
మరిముఖ్యముగా మా యాజకుల చేత తృణీకరింప-
బడిరి, ఏలయనగా మా స్వంత చేతులతో
కట్టుటకు మేము విస్తారముగ శ్రమపడిన మా
సమాజ మందిరముల నుండి వారు మమ్ములను
బయటికి గెంటివేసిరి: మరియు మా అధికమైన
బీదరికమును బట్టి వారు మమ్మును బయటికి
గెంటివేసిరి, మరియు మా దేవుని ఆరాధించుటకు
మేము ఏ స్థలము లేక యున్నాము, మరియు
ఇదిగో మేమేమి చేయవలెను?
6 మరియు ఇప్పుడు ఆల్మా దీనిని వినినప్పుడు
అతడు తన ముఖము సరిగా, అతని ఎదురుగా
అతనిని చుట్టు తిప్పుకొనెను మరియు అతడు
గొప్ప సంతోషముతో చూచెను. ఏలయనగా వారి
శ్రమలు వారిని నిజముగ తగ్గించుకొనునట్లు
చేసెనని మరియు వారు దేవుని యొక్క వాక్యమును
వినుటకు ఒక సిద్ధపాటులో ఉన్నారని అతడు
చూచెను.
7 కాబట్టి అతడు మిగతా సమూహమునకు ఇక
ఏమియు చెప్పలేదు, కానీ అతడు తన చేతిని
ముందుకు చాపి మరియు అతడు చూచిన
నిజముగా పశ్చాత్తాపపడిన వారికి కేక వేసి
మరియు వారితో చెప్పెను:
8 మీరు దీనమనస్సు గలవారని నేను చూచు-
చున్నాను: మరియు అట్లయిన యెడల మీరు
ధన్యులు.
9 ఇదిగో నీ సహోదరుడు చెప్పియున్నాడు,
మేమేమి చేయవలెను?—ఏలయనగా మేము మా
దేవుని ఆరాధించలేక పోవునట్లు మేము మా
సమాజ మందిరముల నుండి బయటికి గెంటి
వేయబడితిమి.
10 ఇదిగో నేను, మీతో చెప్పుచున్నాను; మీ
సమాజ మందిరములలో మాత్రమే తప్ప మీరు
దేవుని ఆరాధించలేరని మీరు తలంచుచున్నారా?
11 మరియు ఇంకను నేను అడుగుదును, మీరు
వారములో ఒక్కసారి తప్ప దేవుని ఆరాధించ-
కూడదని మీరు తలంచుచున్నారా?
12 నేను మీతో చెప్పుచున్నాను, మీరు తగ్గించు-
కొనునట్లు మరియు మీరు జ్ఞానమును నేర్చు-
కొనునట్లు మీరు మీ సమాజ మందిరముల నుండి
బయటికి గెంటి వేయబడుట మేలు. ఏలయనగా
మీరు జ్ఞానము నేర్చుకొనుట అవసరము.
ఏలయనగా మీరు బయటికి గెంటి వేయబడినారు
కాబట్టి మీ సహోదరుల చేత తృణీకరింపబడినారు.
మీ అధికమైన బీదరికమును బట్టి మీరు ఒక దీన-
మనస్సుకు తేబడియున్నారు, ఏలయనగా మీరు
అవసరమును బట్టి తగ్గింపునకు తేబడియున్నారు.
13 మరియు ఇప్పుడు తగ్గింపు కలిగి
యుండుటకు మీరు బలవంతము చేయబడినారు
కాబట్టి మీరు ధన్యులు, ఏలయనగా కొన్ని

సమయములు ఒక మనుష్యుడు తగ్గింపు కలిగి-యుండుటకు అతడు బలవంతము చేయబడిన యెడల పశ్చాత్తాపమును కోరును; మరియు ఇప్పుడు నిశ్చయముగా పశ్చాత్తాపము పొందు వాడు కనికరము కనుగొనును; మరియు కనికరమును కనుగొని మరియు అంతము వరకు స్థిరముగానుండు వాడు రక్షింపబడును.

14 మరియు ఇప్పుడు తగ్గింపు కలిగి యుండుటకు మీరు బలవంతము చేయబడిరి, కాబట్టి మీరు ధన్యులు, అని నేను మీతో చెప్పినట్లు, వాక్యమును బట్టి నిజముగా తమను తగ్గించుకొను వారు, అధిక ధన్యులని మీరు తలంచుట లేదా?

15 అవును తనను నిజముగా తగ్గించుకొని మరియు తన పాపముల విషయమై పశ్చాత్తాపము పొంది మరియు అంతము వరకు స్థిరముగానుండు వాడు ఆశీర్వదింపబడును—అంతేకాకుండ వారి అధికమైన బీదరికమును బట్టి తగ్గింపు కలిగి-యుండుటకు బలవంతము చేయబడిన వారి కంటే చాల అధికముగా ఆశీర్వదింపబడును.

16 కాబట్టి తగ్గింపు కలిగియుండుటకు బలవంతము చేయబడకుండ తమను తగ్గించు-కొను వారు ధన్యులు, లేక విశేషముగా ఇతర మాటలలో హృదయ కాఠిన్యము లేక అవును వారు విశ్వసించుటకు ముందు వాక్యము తెలుసుకొనుటకు తేబడకుండ తెలుసుకొనుటకు బలవంతము చేయబడకుండ దేవుని యొక్క వాక్యమందు విశ్వసించి మరియు బాప్తిస్మము పొందు వాడు ధన్యుడు.

17 అవును నీవు పరలోకము నుండి మాకు ఒక సూచనను చూపిన యెడల, అప్పుడు మేము ఖచ్చితముగ తెలుసుకొందుము, అప్పుడు మేము విశ్వసించెదము అని చెప్పు వారు అనేకు-లున్నారు.

18 ఇప్పుడు నేను అడుగుచున్నాను, ఇది విశ్వాసమా? ఇదిగో నేను మీతో చెప్పుచున్నాను, కాదు. ఏలయనగా ఒక మనుష్యుడు ఒక సంగతిని ఎరిగిన యెడల విశ్వసించుటకు అతడే హేతువును కలిగిలేడు. ఏలయనగా అతడు దానిని ఎరిగి-యున్నాడు.

19 మరియు ఇప్పుడు కేవలము విశ్వసించు లేక విశ్వసించుటకు హేతువు మాత్రమే కలిగిన మరియు అతిక్రమములోనికి పడువాని కంటే దేవుని చిత్తమును ఎరిగి మరియు దానిని చేయని వాడు ఎంత ఎక్కువ అధికముగ శాపగ్రస్థుడు.

20 ఇప్పుడు ఈ సంగతిని మీరు తీర్పు తీర్చ-వలెను, ఇదిగో నేను, మీతో చెప్పుచున్నాను, ఒక హస్తమెంతో, రెండవది కూడ అంతే, మరియు ప్రతి మనుష్యునికి అతని క్రియను బట్టి అది జరుగును.

21 మరియు ఇప్పుడు విశ్వాసమును గూర్చి నేను చెప్పినట్లుగా—విశ్వాసము విషయముల యొక్క పరిపూర్ణ జ్ఞానము కలిగియుండుట కాదు, కాబట్టి మీరు విశ్వాసము కలిగియున్న యెడల మీరు చూడని, కానీ సత్యమైన సంగతుల కొరకు మీరు నిరీక్షించెదరు.

22 మరియు ఇప్పుడు ఇదిగో నేను, మీతో చెప్పుచున్నాను మరియు ఆయన నామముపైన విశ్వసించు వారందరికి దేవుడు కనికరముగల వాడని మీరు జ్ఞాపకము చేసుకొనవలెనని నేను కోరు చున్నాను, కాబట్టి మొదటగా మీరు విశ్వసించవలెను, అవును ఆయన వాక్యముపైన కూడ, అని ఆయన కోరుచున్నాడు.

23 మరియు ఇప్పుడు ఆయన తన వాక్యమును పురుషులకు, అవును పురుషులకు మాత్రమే కాదు, స్త్రీలకు కూడ, దేవదూతల ద్వార తెలియజేయును, ఇప్పుడు ఇదియే అంతయు కాదు, చిన్నపిల్లలు, వారికి జ్ఞానులు మరియు ప్రవీణులను బంగ-పరుచు మాటలు అనేక సమయములు ఇవ్వబడి-యున్నారు.

24 మరియు ఇప్పుడు నా ప్రియమైన సహోదరులారా మీరు బాధింపబడి మరియు బయటికి గెంటివేయబడియున్నారు, కావున మీరేమి చేయవలెనని నా నుండి తెలుసుకొనుటకు మీరు కోరియున్నారు, కావున—ఇప్పుడు సత్యమైన దానిని బట్టి మాత్రమే నేను మిమ్ములను తీర్పు తీర్చనుద్దేశించుచున్నానని మీరు తలంచవలెనని నేను కోరుట లేదు—

25 ఏలయనగా మీరందరు తగ్గింపు కలిగి-యుండుటకు బలవంతము చేయబడిరని నేను ఉద్దేశించలేదు, ఏలయనగా వారే పరిస్థితులలో ఉండిననూ తమను తగ్గించుకొనువారు మీలో ఉన్నారని నేను నిశ్చయముగా నమ్ముచున్నాను.

26 ఇప్పుడు అది ఒక పరిపూర్ణ జ్ఞానము కాదని—విశ్వాసమును గూర్చి నేను చెప్పినట్టు—నా మాటల విషయము కూడ, అంతే విశ్వాసము

ఒక పరిపూర్ణ జ్ఞానమెంత కాదో అంతే పరిపూర్ణత వరకు వాటి యొక్క నిశ్చయతను మొదట మీరు తెలుసుకొనలేరు.

27 కానీ ఇదిగో నామాటలపైన ఒక ప్రయోగమునకు కూడ, మీరు మేలుకొని మరియు మీ సామర్థ్యములను లేపిన యెడల మరియు ఒక రేణువంత విశ్వాసమును వినియోగించి, అవును విశ్వసించుటకు కూడ, ఆశించుట తప్ప, నామాటల యొక్క ఒక భాగము నిమిత్తము మీరు స్థానమిచ్చు ఒక మాదిరిలో మీరు విశ్వసించు వరకు కూడ, ఈ కోరికను మీలో పనిచేయనియ్యుడి.

28 ఇప్పుడు మనము వాక్యమును ఒక విత్తనముతో పోల్చుదము, ఇప్పుడు మీ హృదయమందు ఒక విత్తనము నాటబడునట్లు మీరు స్థలమిచ్చిన యెడల, ఇదిగో అది ఒక నిజమైన విత్తనము లేక ఒక మంచి విత్తనమైన యెడల, మీరు ప్రభువు యొక్క ఆత్మను ఎదిరించునట్లు, మీ అవిశ్వాసము ద్వార మీరు దానిని బయటికి పడవేయని యెడల, ఇదిగో అది మీ రొమ్ములలో పొంగుట మొదలుపెట్టును: మరియు మీరు ఈ పొంగుచున్న కదలికలను అనుభవించినప్పుడు మీరు మీతో ఇట్లు చెప్పుటకు మొదలుపెట్టుదురు—ఇది ఒక మంచి విత్తనము లేక వాక్యము మంచిదైయుండవలెను, ఏలయనగా అది నాఆత్మను పెద్దదిగా చేయుట మొదలుపెట్టుచున్నది. అవును అది నా గ్రహింపును వెలిగించుటకు మొదలుపెట్టుచున్నది, అవును అది నాకు రుచికరముగా ఉండుట మొదలుపెట్టెను.

29 ఇప్పుడు ఇదిగో ఇది మీ విశ్వాసమును అధికము చేయదా? నేను మీతో చెప్పుచున్నాను, అవును అయినప్పటికినీ, అది ఒక పరిపూర్ణ జ్ఞానమునకు ఎదుగలేదు.

30 కానీ ఇదిగో విత్తనము ఉబ్బి మరియు మొలిచి మరియు పెరుగుటకు ప్రారంభించగా, అప్పుడు విత్తనము మంచిదని మీరు చెప్పవలసియున్నది. ఏలయనగా ఇదిగో అది ఉబ్బును మరియు మొలుచును మరియు పెరుగుట ప్రారంభించును: మరియు ఇప్పుడు ఇదిగో ఇది మీ విశ్వాసమును బలపరచదా? అవును అది మీ విశ్వాసమును బలపరచును. ఏలయనగా ఇది ఒక మంచి విత్తనమని నేనెరుగుదునని మీరు చెప్పెదరు, ఏలయనగా ఇదిగో అది మొలుచును మరియు పెరుగుట ప్రారంభించును.

31 మరియు ఇప్పుడు ఇదిగో ఇది మంచి విత్తనమని మీరు నిశ్చయముగా ఉన్నారా? నేను మీతో చెప్పుచున్నాను, అవును: ఏలయనగా ప్రతి విత్తనము దాని స్వంత పోలికచొప్పున ముందుకు తెచ్చును.

32 కాబట్టి ఒక విత్తనము పెరిగిన యెడల అది మంచిది, కానీ అది పెరగని యెడల అది మంచిది కాదు, కాబట్టి అది పారవేయబడును.

33 మరియు ఇప్పుడు ఇదిగో మీరు ఈ ప్రయోగమును ప్రయత్నించియున్నారు: మరియు విత్తనమును నాటియున్నారు మరియు అది ఉబ్బును మరియు మొలుచును మరియు పెరుగుట ప్రారంభించును కాబట్టి విత్తనము మంచిదని మీరు తెలుసుకొనవలసియున్నది.

34 మరియు ఇప్పుడు ఇదిగో మీ జ్ఞానము పరిపూర్ణ మైనదా? అవును దాని యందు మీ జ్ఞానము పరిపూర్ణమైనది మరియు మీ విశ్వాసము నిద్రాణమైనది: మరియు ఇది మీరు ఎరిగి యున్నారు. కావున, ఏలయనగా వాక్యము మీ ఆత్మలలో పొందియున్నదని మీరెరుగుదురు మరియు అదిపైకి మొలిచినదని మీ గ్రహింపు వెలిగించబడుటకు మొదలాయెనని మరియు మీ మనస్సు విశాలమగుటకు మొదలాయెనని కూడ, మీరు ఎరుగుదురు.

35 ఓ అప్పుడు ఇది వాస్తవము కాదా? నేను మీతో చెప్పుచున్నాను. అవును ఏలయనగా అది వెలుగైయున్నది, మరియు వెలుగైనదేదైనను మంచిది, ఏలయనగా అది వివేచింపబడగలదు, కాబట్టి అది మంచిదని మీరు తెలుసుకొనవలెను: మరియు ఇప్పుడు ఇదిగో మీరు ఈ వెలుగును రుచిచూచిన తరువాత మీ జ్ఞానము పరిపూర్ణమైనదా?

36 ఇదిగో నేను, మీతో చెప్పుచున్నాను: లేదు, మరియు మీరు మీ విశ్వాసమును ప్రక్కకు విడిచిపెట్టరాదు, ఏలయనగా విత్తనము మంచిదేమో తెలుసుకొనుటకు మీరు ప్రయోగమును ప్రయత్నించునట్లు, విత్తనము నాటుటకు మీరు, మీ విశ్వాసమును సాధన మాత్రమే చేసియున్నారు.

37 మరియు ఇదిగో చెట్టు పెరుగుట మొదలుపెట్టునప్పుడు మీరు చెప్పెదరు: అది వేరు

పొందునట్లు అదిపైకి పెరుగునట్లు మరియు ఫలము ఫలించునట్లు మనము దానిని ఎక్కువ శ్రద్ధతో పోషించెదము, మరియు ఇప్పుడు ఇదిగో మీరు దానిని ఎక్కువ శ్రద్ధతో పోషించిన యెడల, అది వేరును పొందును మరియు పైకి పెరుగును మరియు ఫలమును ఫలించును.

38 కానీ మీరు చెట్టును నిర్లక్ష్యము చేసిన యెడల మరియు దాని పోషణ కొరకు ఎట్టి ఆలోచన-చేయని యెడల ఇదిగో అది ఎట్టి వేరును పొందదు మరియు సూర్యుని యొక్క వేడిమి వచ్చి మరియు దానిని మాడ్చి వేసినప్పుడు దానికి వేరు లేనందున అది వాడి పోవును మరియు మీరు దానినిపైకి పెరికివేసి మరియు బయట పారవేయుదురు.

39 ఇప్పుడు ఇది విత్తనము మంచిది కాక పోవుటను బట్టి కాదు, లేక దాని ఫలము కోరదగనిదైయుండుటను బట్టి కాదు, కానీ అది మీది బంజరు భూమి కాబట్టి మరియు మీరు చెట్టును పోషించరు, కాబట్టి మీరు దాని యొక్క ఫలమును పొందలేరు.

40 మరియు ఆ విధముగ దాని ఫలము వైపు ఒక విశ్వాసము యొక్క నేత్రముతో ఎదురు చూచుచు, మీరు వాక్యమును పోషించని యెడల మీరెన్నడును జీవ వృక్షము యొక్క ఫలమును త్రెంచ లేరు.

41 కానీ మీరు వాక్యమును పోషించిన యెడల అవును దానియొక్క ఫలము వైపు ముందుకు చూచుచు, అధిక శ్రద్ధ మరియు సహనముతో మీ విశ్వాసము ద్వార అది పెరుగుచుండగా, చెట్టును పోషించిన యెడల అది వేరు పారును మరియు ఇదిగో అది నిత్య జీవమునకుపైకి లేచు ఒక వృక్షము వలేనుండును.

42 మరియు అది మీలో వేరు పారవలెనని దానిని పోషించుటలో వాక్యము యెడల మీ శ్రద్ధ మరియు మీ విశ్వాసము మరియు మీ సహనమును బట్టి, ఇదిగో చివరికి మీరు దాని ఫలమును కోయుదురు, అది మిక్కిలి శ్రేష్ఠమైనది, అది తియ్యనైన సమస్తము కంటే తియ్యనైనది మరియు అది తెలుపైన సమస్తము కంటే తెలుపైనది, అవును శుద్ధమైన సమస్తము కంటే పవిత్ర మైనది, మరియు మీరు ఆకలిగొనకుండునట్లు లేక దప్పికగొనకుండునట్లు మీరు నింపబడు వరకు కూడ, ఈ ఫలముపైన మీరు విందు చేసుకొనెదరు.

43 అప్పుడు నా సహోదరులారా, చెట్టు మీకు ఫలము ఫలించుటకు కని పెట్టుచు మీ విశ్వాసము మరియు మీ శ్రద్ధ మరియు సహనము మరియు దీర్ఘ శాంతము యొక్క బహుమానములను మీరు పొందుదురు.

## అధ్యాయము 33

*మనుష్యులు ఎల్లప్పుడు అన్ని స్థలములలో ప్రార్థన చేయవలెనని మరియు ఆరాధించవలెనని మరియు కుమారుని కారణముగ తీర్పులు త్రిప్పి-వేయబడినవని జీనోస్ బోధించెను—కుమారుని కారణముగ కనికరము అనుగ్రహించబడినదని జీనోక్ బోధించెను—మోషే అరణ్యమందు దేవుని యొక్క కుమారుని గూర్చిన ఒక సూచనను ఎత్తి యుండెను. సుమారు క్రీ. పూ. 74. సం.*

ఇప్పుడు ఆల్మా ఈమాటలను పలికిన తరువాత అతడు చెప్పిన ఈఫలమును వారు పొంద-గలుగునట్లు, వారు ఒకే దేవునియందు విశ్వాస-ముంచవలెనా లేక వారి హృదయములలో నాటబడవలెనని అతడు చెప్పిన విత్తనము లేక అతడు చెప్పిన వాక్యమును వారెట్లు నాటవలెనో లేక ఏమాదిరిని వారు విశ్వాసమును సాధన చేయవలెనో తెలుసుకొనగోరుచు వారతని యొద్దకు పంపిరి.

2 మరియు ఆల్మా వారితో చెప్పెను: ఇదిగో మీరు మీ సమాజ మందిరముల నుండి బయటికి గెంటి వేయబడినందున మీరు మీ దేవుని ఆరాధించలేక పోయిరని మీరు చెప్పియున్నారు, కానీ ఇదిగో నేను, మీతో చెప్పుచున్నాను, మీరు దేవుని ఆరాధించలేరని మీరు తలంచిన యెడల మీరు తీవ్రముగా పొరపాటు చేయుచున్నారు మరియు మీరు మీ లేఖనములను పరిశీలించవలసి-యున్నారు. అవి మీకు దీనిని బోధించినవని మీరు తలంచిన యెడల మీరు వాటిని గ్రహించలేదు.

3 ప్రార్థన లేక ఆరాధనను గూర్చి పురాతన కాలపు ప్రవక్త జీనోస్ ఏమి చెప్పియున్నాడో చదివి-యున్నారని మీకు గుర్తున్నదా?

4 ఏలయనగా అతడు చెప్పెను: ఓ దేవా నీవు కనికరము గలవాడవు. ఏలయనగా నేను అరణ్యములో ఉన్నప్పుడు కూడ, నీవు నా ప్రార్థన వినియున్నావు, అవును నాకు శత్రువులైన వారిని

గూర్చి నేను ప్రార్థించినప్పుడు నీవు కనికరము
కలిగియుంటివి మరియు నీవు వారిని నా వైపు
త్రిప్పియుంటివి.
5 అవును ఓ దేవా మరియు నా పొలములో నేను
నీకు మొర పెట్టినప్పుడు నీవు నా యెడల
కనికరము కలిగియుంటివి, నా ప్రార్థనయందు
నేను నీకు మొరపెట్టినప్పుడు మరియు నీవు
నన్ను వింటివి.
6 మరియు తిరిగి, ఓ దేవా నేను, నా ఇంటికి
తిరిగినపుడు నీవు నన్ను నా ప్రార్థన యందు
వింటివి.
7 మరియు ఓ ప్రభువా నేను నా గదికి తిరిగి-
నపుడు మరియు నీకు ప్రార్థన చేసినపుడు నీవు
నన్ను వింటివి.
8 అవును. మరియు మనుష్యుల చేత కాక, నీ
చేత వినబడవలెనని వారు నీకు మొర పెట్టి-
నప్పుడు, నీవు నీ సంతానము యెడల కనికరము
కలిగియున్నావు, మరియు నీవు వారిని విందువు.
9 అవును ఓ దేవా నీవు నా యెడల కనికరము
కలిగి యుంటివి మరియు నీ సమాజముల మధ్య
నామొరను వింటివి.
10 అవును మరియు నేను బయటికి గెంటి
వేయబడినప్పుడు మరియు నా శత్రువుల చేత
తృణీకరించబడినప్పుడు కూడ, నీవు నన్ను
వింటివి. అవును నీవు నా మొరలను వింటివి,
మరియు నా శత్రువులతో కోపముగా ఉంటివి
మరియు నీవు వారిని, నీ కోపములో నాశనముతో
వేగముగా దర్శించితివి.
11 మరియు నా శ్రమలు మరియు నా యథార్థతను
బట్టి, నీవు, నన్ను వినియున్నావు మరియు నీ
కుమారుని బట్టి నీవు, నా యెడల కనికరము కలిగి
యున్నావు. కాబట్టి నా శ్రమలన్నిటిలో నేను నీకు
మొర పెట్టెదను, ఏలయనగా నాసంతోషము
నీయందు ఉన్నది. ఏలయనగా నీవు నీ కుమారుని
బట్టి నీ తీర్పులను నా నుండి త్రిప్పివేసియున్నావు.
12 మరియు ఇప్పుడు ఆల్మా వారితో చెప్పెను:
పురాతన కాలము వారి ద్వార వ్రాయబడిన ఆ
లేఖనములను మీరు నమ్ముచున్నారా?
13 ఇదిగో మీరు నమ్మిన యెడల మీరు జీనస్
చెప్పిన దానిని నమ్మవలెను, ఏలయనగా ఇదిగో
అతడు చెప్పెను: నీవు నీ కుమారుని బట్టి
నీతీర్పులను త్రిప్పివేసియున్నావు.
14 ఇప్పుడు ఇదిగో నాసహోదరులారా, మీరు
లేఖనములను చదివియున్నారా అని, నేను
అడుగుచున్నాను? మీరు చదివిన యెడల మీరెట్లు
దేవుని యొక్క కుమారుని పైన అవిశ్వాసముతో
ఉండగలరు?
15 ఏలయనగా జీనస్ ఒక్కడే ఈసంగతులను
గూర్చి చెప్పియున్నాడని వ్రాయబడలేదు. కానీ
జినోక్ కూడ, ఈ సంగతులను గూర్చి చెప్పెను.
16 ఏలయనగా ఇదిగో అతడు చెప్పెను: ఓ
ప్రభువా, నీవు ఈ జనులతో కోపముగా నున్నావు,
ఏలయనగా నీవు, నీ కుమారుని బట్టి వారి పైన
అనుగ్రహించిన నీకనికరములను వారు గ్రహించరు.
17 మరియు ఇప్పుడు నా సహోదరులారా,
పురాతన కాలపు ఒక రెండవ ప్రవక్త దేవుని యొక్క
కుమారుని గూర్చి సాక్ష్యమిచ్చియున్నాడని మీరు
చూచుచున్నారు మరియు జనులు అతని మాట-
లను గ్రహించలేకపోయిరి కాబట్టి వారతనని
రాళ్ళతో కొట్టిచంపిరి.
18 కానీ ఇదిగో ఇది అంతయు కాదు. దేవుని
యొక్క కుమారుని గూర్చి చెప్పిన వారు, వీరు
మాత్రమే కాదు.
19 ఇదిగో అతడు మోషే ద్వార చెప్పబడెను,
అవును మరియు ఇదిగో దాని వైపు చూచు-
వారెవరైనా జీవించునట్లు అరణ్యమందు ఒక
సూచన పెకెత్తబడెను: మరియు అనేక మంది
చూచి మరియు జీవించిరి.
20 కానీ కొందరే ఆ సంగతుల యొక్క అర్థమును
గ్రహించిరి మరియు ఇది వారి హృదయముల యొక్క
కఠినత్వమును బట్టియే. కానీ వారు చూడకుండ
కఠినపరచబడిన వారు అక్కడ అనేకులు ఉండిరి,
కాబట్టి వారు నశించిరి. ఇప్పుడు వారు చూడ
కుండుటకు కారణము అది వారిని స్వస్థపరచునని
వారు నమ్మలేదు.
21 ఓ నా సహోదరులారా, మీరు స్వస్థపరచ-
బడునట్లు మీ కన్నులుంచినంత మాత్రము చేత
మీరు స్వస్థపరచబడిన యెడల మీరు త్వరగ
చూడరా లేక మీరు నశించునట్లు మీ హృదయము-
లను అవిశ్వాసమందు కఠినపరచుకొని, మీ
కన్నులుంచక సోమరులుగా ఉందురా?
22 అట్లయిన యెడల మీ పైకి ఆపద వచ్చును.
కానీ అట్లు కాని యెడల అప్పుడు మీ కన్నులుంచి
మరియు దేవుని యొక్క కుమారుని యందు,

ఆయన తన జనులను విమోచించుటకు వచ్చునని మరియు ఆయన వారి పాపముల యొక్క ప్రాయశ్చిత్తఃము కొరకు శ్రమపడి మరియు మరణించునని మరియు ఆయన మృతులలో నుండి లేచునని అది వారి క్రియలను బట్టి అంత్య మరియు తీర్పు దినమున తీర్పు తీర్చబడుటకు మనుష్యులందరు ఆయన యెదుట నిలువబడునట్లు పునరుత్థానమును తెచ్చునని నమ్ముట మొదలు పెట్టుడి.

23 మరియు ఇప్పుడు నా సహోదరులారా మీరు ఈ వాక్యమును మీ హృదయములలో నాటుకొనవలెనని నేను కోరుచున్నాను మరియు అది పొంగుటకు మొదలు పెట్టగానే కూడ, మీ విశ్వాసము ద్వార దానిని పోషించుడి మరియు ఇదిగో అది మీలో నిత్య జీవమునకు మొలకెత్తుచు ఒక వృక్షమగును: మరియు అప్పుడు ఆయన కుమారుని యందలి సంతోషము ద్వార మీ భారములు తేలికగునట్లు దేవుడు మీకు అనుగ్రహించుగాక, మరియు మీరు కోరిన యెడల ఇదంతయు కూడ, మీరు చేయగలరు. ఆమేన్.

## అధ్యాయము 34

*రక్షణ కొరకు వాక్యము క్రీస్తు నందు ఉన్నదని అమ్యులెక్ సాక్ష్యమిచ్చును—ఒక ప్రాయశ్చిత్తఃము చేయబడని యెడల సమస్త మానవ జాతి నశించును—మోషే ధర్మశాస్త్రము అంతయు దేవుని యొక్క కుమారుని యొక్క బలి వైపు చూపించును—విమోచన యొక్క నిత్య ప్రణాళిక విశ్వాసము మరియు పశ్చాత్తాపముపై ఆధారపడియున్నది — భౌతికమైన మరియు ఆత్మీయ ఆశీర్వాదముల కొరకు ప్రార్థించుడి — ఈ జీవితములో దేవుని కలుసుకొనుటకు మనుష్యుల కొరకు సిద్ధపాటు సమయమై యున్నది—మీ రక్షణను దేవుని యెదుట భయముతో సాధించుకొనుడి. సుమారు క్రీ. పూ. 74. సం.*

మరియు ఇప్పుడు ఇది జరిగెను, ఆల్మా ఈమాటలను వారితో చెప్పిన తరువాత, అతడు నేలపై కూర్చుండెను: మరియు అమ్యులెక్ లేచి మరియు ఇట్లు చెప్పుచు వారికి బోధించుట మొదలు పెట్టెను:

2 నా సహోదరులారా దేవుని యొక్క కుమారుడై యున్నాడని మాచేత బోధించబడిన ఆ క్రీస్తు యొక్క రాకడను గూర్చి చెప్పబడిన సంగతులను గూర్చి, మీకు తెలియకుండుట అసాధ్యమని నేను తలంచుచున్నాను, అవును మీరు మా నుండి విడిపడుటకు ముందు, ఈ సంగతులు మీకు విస్తారముగా బోధింపబడినవని నేనెరుగుదును.

3 మరియు మీ శ్రమలను బట్టి మీరేమి చేయవలెనో అతడు మీకు తెలియజేయవలెనని మీరు నా ప్రియసహోదరుని కోరగా మరియు మీ మనస్సులను సిద్ధము చేయుటకు, అతడు మీకు కొంత చెప్పియున్నాడు. అవును మరియు అతడు మిమ్ములను విశ్వాసమునకు మరియు సహనమునకు హెచ్చరించియున్నాడు.

4 అవును దాని మంచితనము యొక్క ప్రయోగమును మీరు ప్రయత్నించునట్లు, మీ హృదయములలో వాక్యము నాటుటకు కూడ, తగినంత విశ్వాసమును మీరు కలిగి యుండునట్లు కూడ.

5 మరియు వాక్యము దేవుని యొక్క కుమారుని యందున్నదా లేక ఏ క్రీస్తు ఉండడా, అన్నది మీ మనస్సులలో ఉన్న గొప్ప ప్రశ్నయై యున్నదని మేము కనుగొంటిమి.

6 మరియు రక్షణ కొరకు వాక్యము క్రీస్తు నందున్నదని అనేక ఉదాహరణలతో నా సహోదరుడు మీకు ఋజువు చేసియున్నాడని కూడ, మీరు చూచితిరి.

7 విమోచన దేవుని యొక్క కుమారుని ద్వార వచ్చునని జీనస్ యొక్క మాటలను మరియు జీనోక్ యొక్క మాటలను కూడ, నా సహోదరుడు ఉదహరించెను: మరియు ఈ సంగతులు సత్యమని ఋజువు చేయుటకు అతడు మోషేను కూడ, ఉదహరించెను.

8 మరియు ఇప్పుడు ఇదిగో, ఈ సంగతులు సత్యమని, నాకై నేను, మీకు సాక్ష్యమిచ్చుచున్నాను. ఇదిగో తన జనుల యొక్క పాపములను తనపై తీసుకొనుటకు క్రీస్తు మనుష్య సంతానము మధ్య వచ్చునని మరియు లోకము యొక్క పాపముల కొరకు అతడు ప్రాయశ్చిత్తఃము చేయునని నేనెరుగుదునని, నేను మీతో చెప్పు-

చున్నాను. ఏలయనగా ప్రభువైన దేవుడు దానిని పలికియున్నాడు.

9 ఏలయనగా ప్రాయశ్చిత్తఃము చేయబడుట అవసరము, ఏలయనగా నిత్య దేవుని యొక్క గొప్ప ప్రణాళికను బట్టి, ఒక ప్రాయశ్చిత్తఃము చేయబడవలెను, లేని యెడల సమస్త మానవ జాతి తప్పక నశించవలెను. అవును అందరు కఠినులయిరి. అవును అందరు పతనమైయున్నారు మరియు తప్పిపోయియున్నారు: మరియు చేయబడుట అవసరమైన ఆ ప్రాయశ్చిత్తఃము ద్వార తప్ప నశించవలసియున్నది.

10 ఏలయనగా ఒక గొప్ప మరియు చివరి బలి ఉండుట అవసరము. అవును మనుష్యుని యొక్క లేక జంతువు యొక్క లేక ఏ విధమైన పక్షి యొక్క బలికాదు, ఏలయనగా అది ఒక మానవ బలి కాదు, కానీ అది ఒక అనంతమైన మరియు నిత్యమైన బలి కావలెను.

11 ఇప్పుడు మరియొకని పాపముల కొరకు ప్రాయశ్చిత్తఃము చేసి, తన స్వంత రక్తమును బలిచేయగలిగిన మనుష్యుడెవడును లేడు, ఇప్పుడు ఒక మనుష్యుడు హత్యచేసిన యెడల ఇదిగో న్యాయమైన మన చట్టము అతని సహోదరుని యొక్క ప్రాణమును తీయునా? లేదని, నేను మీతో చెప్పుచున్నాను.

12 కానీ హత్య చేసిన వాని ప్రాణమును చట్టము కోరును; కాబట్టి లోకము యొక్క పాపముల కొరకు సరిపోయిన ఒక అనంతమైన ప్రాయశ్చిత్తఃమునకు తక్కువైనదేదియు ఉండదు,

13 కాబట్టి ఒక గొప్పమరియు చివరి బలియుండుట అవసరము మరియు అప్పుడు రక్తము చిందించుటకు ఆపుదల ఉండును లేక ఉండుట అవసరము, అప్పుడు మోషే ధర్మశాస్త్రము నెరవేర్చబడును, అవును అది నేరవేర్చబడును, ప్రతి పొల్లు మరియు ప్రతి చుక్క మరియు ఏదియు గతించిపోదు.

14 మరియు ఇదిగో ఇది ధర్మశాస్త్రము యొక్క సంపూర్ణ అర్థమైయున్నది, ప్రతి లేశము ఆ గొప్ప మరియు చివరి బలి వైపు చూపించును: మరియు ఆ గొప్ప మరియు చివరి బలి దేవుని యొక్క కుమారుడైయుండును, అవును అది అనంతమైనది మరియు నిత్యమైనది.

15 మరియు ఆయన నామము పైన విశ్వసించు వారందరికి ఆయన రక్షణను తెచ్చును: న్యాయమును జయించి మరియు వారు విశ్వాసము పశ్చాత్తాపమునకు కలిగి యుండునట్లు మనుష్యులకు సాధనము తెచ్చు, కనికరపు భావనలను తెచ్చుట, ఈ చివరి బలి యొక్క ఉద్దేశ్యమై యుండి.

16 పశ్చాత్తాపమునకు ఎట్టి విశ్వాసమును సాధన చేయని వాడు న్యాయము యొక్క అక్కరల యొక్క సంపూర్ణ చట్టమునకు గురి చేయబడియుండగా, ఆ విధముగ కనికరము న్యాయము యొక్క అక్కరలను సంతృప్తిపరచగలదు మరియు భద్రత యొక్క బాహువులందు వారిని చుట్టును, కాబట్టి పశ్చాత్తాపము నిమిత్తము, విశ్వాసము కలిగిన వారికి, మాత్రమే విమోచన యొక్క గొప్ప మరియు నిత్య ప్రణాళిక తేబడును.

17 కాబట్టి నా సహోదరులారా పశ్చాత్తాపము నిమిత్తము మీ విశ్వాసమును సాధన చేయుటకు, మీరు మొదలు పెట్టునట్లు, మీరు ఆయన పరిశుద్ధ నామమున ప్రార్థన చేయుటకు మొదలు పెట్టవలెనని ఆయన మీ పైన కనికరము కలిగియుండునట్లు, దేవుడు మీకు అనుగ్రహించును గాక.

18 అవును కనికరము కొరకు ఆయనకు మొరపెట్టుడి. ఏలయనగా రక్షించుటకు ఆయన శక్తిమంతుడైయున్నాడు.

19 అవును మిమ్ములను మీరు తగ్గించుకొని మరియు ఆయన ప్రార్థనయందు కొనసాగుడి.

20 మీరు మీ పొలములలో ఉన్నప్పుడు, అవును మీ సమస్త మందల కొరకు ఆయనకు మొర పెట్టుడి.

21 ఉదయము, మధ్యాహ్నము మరియు సాయంకాలము మీ సమస్త కుటుంబము కొరకు, అవును మీ ఇండ్లలో ఆయనకు మొర పెట్టుడి.

22 అవును మీ శతృవుల యొక్క శక్తికి వ్యతిరేకముగా ఆయనకు మొరపెట్టుడి.

23 అవును సమస్త నీతికి శతృవైన అపవాదికి వ్యతిరేకముగ మొరపెట్టుడి.

24 మీరు వాటి యందు వర్థిల్లునట్లు, మీ పొలముల యొక్క పంటల కొరకు ఆయనకు మొరపెట్టుడి.

25 అవి వృద్ధి చెందునట్లు మీ పొలములలోని మందల కొరకు మొర పెట్టుడి.

26 కానీ ఇదియే అంతయు కాదు, మీరు మీ
గదులయందు మరియు మీ రహస్య స్థలములు
మరియు మీ అరణ్యములందు మీ ఆత్మలను
క్రుమ్మరించుడి.
27 అవును మరియు మీరు ప్రభువునకు
మొరపెట్టునప్పుడు మీ క్షేమము కొరకు మరియు
మీ చుట్టూ ఉన్నవారి యొక్క క్షేమము కొరకు
కూడ, నిరంతరము ఆయనకు ప్రార్థనయందు
ఆకర్షింపబడి మీ హృదయములు నిండుగా ఉండ-
నియ్యుడి.
28 మరియు ఇప్పుడు ఇదిగో నా ప్రియ
సహోదరులారా ఇదియే అంతయు అని తలంచ-
వద్దని నేను మీతో చెప్పుచున్నాను. ఏలయనగా
ఈ క్రియలన్నిటినీ, మీరు చేసిన తరువాత, మీరు
అక్కరలోనున్న వారిని మరియు దిగంబరులను,
త్రిప్పి పంపివేసిన యెడల మరియు రోగులను
మరియు బాధితులను దర్శించక మరియు మీరు
కలిగియున్న యెడల మీరు కలిగిన దానినుండి
అక్కరలో నిలచియున్న, వారికి పంచి ఇవ్వని
యెడల—ఈ క్రియలలో దేనిని మీరు చేయకుండిన
యెడల, ఇదిగో మీ ప్రార్థన వ్యర్థము మరియు
మీకు ఏమియు ప్రయోజనము ఉండదు, మరియు
మీరు విశ్వాసమును తిరస్కరించు వేషధారులవలే
ఉన్నారని నేను మీతో చెప్పుచున్నాను.
29 కాబట్టి మీరు దాతృత్వము కలిగి యుండుటకు,
జ్ఞాపకము చేసుకొనని యెడల మీరు (అది ఏ
విలువ లేక యుండి) కంసాలి బయటికి విసరి-
వేయు మరియు మనుష్యుల యొక్క పాదముల
క్రింద త్రొక్కి వేయబడు మడ్డివలే నుందురు.
30 మరియు ఇప్పుడు నా సహోదరులారా, మీరు
అంత అధికమైన సాక్ష్యములను పొందిన తరువాత,
పరిశుద్ధ లేఖనములు ఈ సంగతులను గూర్చి సాక్ష్య
మిచ్చుచున్నవని చూచుచు, మీరు ముందుకు
వచ్చి మరియు పశ్చాత్తాపమునకు ఫలము ఫలించ-
వలెనని నేను కోరుచున్నాను.
31 అవును మీరు ముందుకు రావలెనని మరియు
ఇక ఏ మాత్రము మీ హృదయములను కఠినపరచు-
కొన రాదని, నేను కోరుచున్నాను, ఏలయనగా
ఇదిగో ఇప్పుడే మీ రక్షణ యొక్క దినము మరియు
సమయుము: మరియు కాబట్టి మీరు పశ్చాత్తాపము
పొంది మరియు మీ హృదయములను కఠినపరచు-
కొనక యుండిన యెడల, వెంటనే విమోచన
యొక్క గొప్ప ప్రణాళిక మీకు తేబడును.
32 ఏలయనగా ఇదిగో ఈజీవితము దేవుని
కలుసుకొనుటకు మనుష్యులు సిద్ధపడు
సమయమైయున్నది. అవును ఇదిగో ఈజీవితము
యొక్క దినము మనుష్యులు వారి పనులు చేయు
దినము.
33 మరియు ఇప్పుడు నేను ముందు మీతో
చెప్పినట్లు, మీరు అంత అధికమైన సాక్ష్యములు
కలిగియుంటిరి కావున, అంతము వరకు మీ
పశ్చాత్తాపము యొక్క దినమును, మీరు వాయిదా
వేయవద్దని, నేను మిమ్ములను బ్రతిమాలు-
కొనుచున్నాను. ఏలయనగా శాశ్వతమునకు సిద్ధ-
పడుటకు, మనకు ఇయ్యబడిన జీవితము యొక్క
దినము తరువాత, ఇదిగో ఈజీవితములో ఉండ-
గానే, మనము మన సమయమును మెరుగు-
పరచుకొనని యెడల అప్పుడు దానియందు ఎట్టి
పని చేయబడలేని అంధకారమైన రాత్రి వచ్చును.
34 మీరు ఆ భయంకరమైన క్లిష్ఠ పరిస్థితికి
తేబడినప్పుడు, నేను పశ్చాత్తాపము పొందుదునని,
నేను నా దేవుని యొద్దకు తిరిగి వెళ్ళుదునని మీరు
చెప్పలేరు, లేదు మీరు దీనిని చెప్పలేరు.
ఏలయనగా ఈజీవితము నుండి మీరు వెళ్ళిపోవు
సమయమున మీ శరీరములను ఏ ఆత్మ స్వాధీన-
పరచుకొనియున్నదో అదే ఆత్మ నిత్యలోకములో
మీ శరీరమును స్వాధీనపరచుకొనుటకు శక్తి కలిగి
యుండును.
35 ఏలయనగా ఇదిగో మీరు, మీ పశ్చాత్తాపము
యొక్క దినమును మరణము వరకు కూడ,
వాయిదా వేసిన యెడల ఇదిగో మీరు అపవాది
యొక్క ఆత్మకు లోబడియున్నారు మరియు అతడు
మిమ్ములను తన వారిగా ముద్ర వేయును, కాబట్టి
ప్రభువు యొక్క ఆత్మ మీ నుండి తొలగిపోయి
మరియు మీయందు ఎట్టి స్థానము కలిగియుండదు:
మరియు అపవాది మీ పైన సమస్త అధికారము
కలిగియున్నాడు; మరియు దుష్టుల యొక్క చివరి
స్థితి ఇదియే.
36 మరియు ఇది నేను ఎరుగుదును, ఏలయనగా
అపరిశుద్ధమైన ఆలయములలో ఆయన
నివసించడని, కానీ నీతిమంతుల యొక్క
హృదయములందు ఆయన నివసించునని ప్రభువు

చెప్పియున్నాడు, అవును మరియు ఆయన ఇంకను చెప్పెను, నీతిమంతులు ఇక ఏమాత్రము బయటికి వెళ్ళక, ఆయన రాజ్యమందు కూర్చుందురు. కానీ వారి వస్త్రములు గొఱ్ఱెపిల్ల యొక్క రక్తము ద్వారా తెల్లగా చేయబడును.

37 మరియు ఇప్పుడు నా ప్రియ సహోదరులారా, మీరు ఈసంగతులను జ్ఞాపకముంచు కొనవలెనని మరియు మీరు దేవుని యెదుట భయముతో, మీ రక్షణను సాధించుకొనవలెనని మరియు క్రీసు యొక్క రాకడను మీరిక ఏమాత్రము తిరస్కరించరాదని,

38 మీరిక, ఏ మాత్రము పరిశుద్ధాత్మకు వ్యతిరేకముగ పోరాడరాదని, కానీ మీరు దానిని పొందవలెనని మరియు మీ పైన క్రీసు యొక్క నామమును ధరించవలెనని, మీరు ధూళి వలే కూడ, మిమ్ములను తగ్గించుకొనవలెనని మరియు మీరే స్థలములో ఉన్నను, ఆత్మయందు మరియు సత్యమందు, దేవుని ఆరాధించవలెనని, ఆయన మీపైన అనుగ్రహించు, అనేక కనికరములు మరియు ఆశీర్వాదముల కొరకు మీరు ప్రతిదినము కృతజ్ఞత చెల్లించుటయందు, జీవించవలెనని నేను కోరుచున్నాను.

39 అవును మరియు నా సహోదరులారా, మీరు అపవాది యొక్క శోధనల చేత నడిపించి వేయబడకుండునట్లు అతడు మిమ్ములను జయించకుండునట్లు అంత్యదినమున మీరు వాని పౌరులు కాకుండునట్లు, మీరు నిరంతరము ప్రార్థన యందు కనిపెట్టియుండుడని కూడ, నేను మిమ్ములను హెచ్చరించుచున్నాను. ఏలయనగా ఇదిగో అతడు మీకు ఏమంచి వస్తువులను బహుమానమియ్యడు.

40 మరియు ఇప్పుడు నా ప్రియ సహోదరులారా సహనము కలిగియుండుమని మరియు అన్ని రకములైన శ్రమలను మీరు సహించవలెనని మీరు వారివలే పాపులవ్వకుండునట్లు, మీ అధికమైన బీదరికమును బట్టి మిమ్ములను బయటికి గెంటివేయు వారికి వ్యతిరేకముగ, మీరు దూషించవద్దని నేను మిమ్ములను హెచ్చరించుచున్నాను.

41 కానీ మీరు సహనము కలిగియుండి, మీ శ్రమలన్నిటి నుండి మీరు ఒక దినమున విశ్రాంతి పొందుదురను ఒక గట్టి నమ్మకముతో, ఆ శ్రమలన్నిటినీ సహించుడి.

## అధ్యాయము 35

*వాక్యము యొక్క బోధ, జోరమీయుల యొక్క వృత్తిని నాశనము చేయును—పరివర్తన పొందిన వారిని, వారు బహిష్కరింతురు అప్పుడు వారు జెర్షోన్‌లో, అమ్మోన్ యొక్క జనులను చేరుదురు—జనుల యొక్క దుష్టత్వమును బట్టి ఆల్మా దుఃఖించును. సుమారు క్రీ. పూ. 74. సం.*

ఇప్పుడు ఇది జరిగెను, అమ్యులెక్ ఈమాటల యొక్క ముగింపును చేసిన తరువాత, వారు సమూహము నుండి తమను ఉపసంహరించుకొని, మరియు జెర్షోన్ యొక్క దేశములోనికి వచ్చిరి.

2 అవును మరియు సహోదరులలో మిగిలినవారు కూడ, వారు జోరమీయులకు వాక్యమును బోధించిన తరువాత, జెర్షోన్ యొక్క దేశములోనికి వచ్చిరి.

3 మరియు ఇది జరిగెను, వారికి బోధించబడిన మాటలను గూర్చి, జోరమీయుల యొక్క అధిక జనాదరణగల భాగము సమాలోచన చేసిన తరువాత, వాక్యమును బట్టి వారు కోపముతో నుండిరి, ఏలయనగా అది వారి వృత్తిని నాశనము చేసెను, కాబట్టి వారు, వారి మాటలను ఆలకించలేదు.

4 మరియు వారు పంపి మరియు సమస్త దేశమంతట జనులందరినీ సమకూర్చి మరియు చెప్పబడిన మాటలను గూర్చి వారితో సమాలోచన చేసిరి.

5 ఇప్పుడు వారి ఇచ్ఛలను గూర్చి, వారి అధికారులు మరియు వారి యాజకులు మరియు వారి ఉపదేశకులు జనులను తెలుసుకొననివ్వలేదు. కాబట్టి వారు జనులందరి యొక్క మనస్సులను రహస్యముగ తెలుసుకొనిరి.

6 మరియు ఇది జరిగెను, జనులందరి యొక్క మనస్సులను వారు తెలుసుకొన్న తరువాత, ఆల్మా మరియు అతని సహోదరుల చేత చెప్పబడిన మాటల పక్షముగానున్న వారిని, దేశము నుండి బయటికి గెంటివేసిరి మరియు వారు అనేకులు మరియు వారు కూడ, జెర్షోన్ యొక్క దేశమునకు వచ్చిరి.

7 మరియు ఇది జరిగెను, ఆల్మా మరియు అతని సహోదరులు వారికి పరిచర్య చేసిరి.

8 ఇప్పుడు జోరమీయుల యొక్క జనులు జెర్షోన్ యొక్క దేశములో ఉన్నట్టి అమ్మోన్ యొక్క జనులతో కోపముగానుండిరి, మరియు జోరమీయుల యొక్క ప్రధాన అధిపతి, ఒక చాలా దుర్మార్గుడైన మనుష్యుడైయుండి, తమ నుండి వారి దేశములోనికి వచ్చిన వారినందరినీ వారు, వారి దేశము నుండి బయటికి గెంటివేయవలెనని వారిని కోరుచు, అమ్మోన్ యొక్క జనుల వద్దకు పంపెను.
9 మరియు అతడు వారికి వ్యతిరేకముగ అనేక బెదరింపులను పలికెను. మరియు ఇప్పుడు అమ్మోన్ యొక్క జనులు, వారి మాటలకు భయపడలేదు. కాబట్టి వారు, వారిని బయటికి గెంటివేయలేదు కానీ, వారి దగ్గరకు వచ్చిన జోరమీయుల యొక్క సమస్త బీదవారిని వారు చేర్చుకొనిరి; మరియు వారు వారిని పోషించి మరియు వారికి వస్త్రము ధరింపజేసి, మరియు వారికి, వారి స్వాస్థ్యములుగా భూములనిచ్చిరి మరియు వారు, వారి యొక్క అక్కరలను బట్టి వారికి పరిచర్య చేసిరి.
10 ఇప్పుడు ఇది జోరమీయులను అమ్మోన్ యొక్క జనులకు వ్యతిరేకముగా పురిగొల్పెను: మరియు వారికి వ్యతిరేకముగ వారిని కూడ, కోపమునకు పురిగొల్పునట్లు వారు లేమనీయులతో కలుసుకొనుట మొదలుపెట్టిరి.
11 మరియు ఆ విధముగ జోరమీయులు మరియు లేమనీయులు అమ్మోన్ యొక్క జనులకు వ్యతిరేకముగా మరియు నీఫైయులకు కూడ, వ్యతిరేకముగా యుద్ధమునకు సన్నాహములు చేయుట మొదలుపెట్టిరి.
12 మరియు ఆ విధముగా నీఫై యొక్క జనులపై న్యాయాధిపతుల పరిపాలన యొక్క పదిహేడవ సంవత్సరము ముగిసెను.
13 మరియు అమ్మోన్ యొక్క జనులు జెర్షోన్ యొక్క దేశము నుండి బయటికి వెడలిపోయిరి, మరియు మీలెక్ యొక్క దేశములోనికి వచ్చిరి మరియు లేమనీయుల యొక్క సైన్యములతో మరియు జోరమీయుల యొక్క సైన్యములతో వారు పోరాడునట్లు నీఫైయుల యొక్క సైన్యములకు, జెర్షోన్ యొక్క దేశమందు చోటిచ్చిరి మరియు ఆ విధముగ లేమనీయులు మరియు నీఫైయుల మధ్య, న్యాయాధిపతుల పరిపాలన యొక్క పదునెనిమిదవ సంవత్సరమందు ఒక యుద్ధము మొదలాయెను: మరియు ఇక మీదట వారి యుద్ధముల యొక్క ఒక వృత్తాంతము ఇవ్వబడును.
14 మరియు జోరమీయులలో అనేకులను పశ్చాత్తాపమునకు తెచ్చుటకు దేవుని యొక్క చేతులలో సాధనములుగ ఉన్న తరువాత, ఆల్మా మరియు అమ్మోన్ మరియు అతని సహోదరులు మరియు ఆల్మా యొక్క ఇద్దరు కుమారులు కూడ, జారహెమ్ల యొక్క దేశమునకు తిరిగి వెళ్ళిరి: మరియు పశ్చాత్తాపమునకు తేబడిన వారందరు వారి యొక్క దేశము నుండి బయటికి తరిమివేయబడిరి. కానీ వారు జెర్షోన్ యొక్క దేశమందు వారి స్వాస్థ్యమునకు భూములు కలిగియుండిరి; మరియు వారు తమను మరియు తమ భార్యలను మరియు పిల్లలను మరియు వారి యొక్క భూములను కాపాడుకొనుటకు ఆయుధములను తీసుకొనిరి.
15 ఇప్పుడు ఆల్మా జనుల యొక్క దుర్నీతి నిమిత్తము, మరిముఖ్యముగా, వారి మధ్యనున్న యుద్ధములు మరియు రక్తపాతములు మరియు వివాదముల నిమిత్తము, నొచ్చుకొనిన వాడై మరియు ప్రతి పట్టణమందు సమస్త జనుల మధ్య వాక్యమును ప్రకటించుటకు వెళ్ళియున్న లేక పంపబడిన వాడై మరియు జనుల యొక్క హృదయములు కఠినము చెందుచున్నవని మరియు వారు వాక్యము యొక్క ఖచ్ఛితమగుటను బట్టి, వారు నొచ్చుకొనుట మొదలు పెట్టిరని చూచి అతని హృదయము మిక్కిలి దుఃఖముగా ఉండెను.
16 కాబట్టి నీతికి సంబంధించిన సంగతులను గూర్చి, వారిలో ప్రతి ఒక్కనికి అతని కర్తవ్యమును వేరు వేరుగా అతడు ఇచ్చునట్లు, అతడు తన కుమారులు సమావేశమగునట్లు చేసెను: మరియు అతని స్వంత వృత్తాంతమును బట్టి, అతడు వారికి ఇచ్చిన, అతని ఆజ్ఞల యొక్క ఒక వృత్తాంతము మనము కలిగియున్నాము.

---

తన కుమారుడైన హీలమన్‌కు ఆల్మా యొక్క ఆజ్ఞలు.

*36 మరియు 37 అధ్యాయములు కలిగి యున్నది.*

## అధ్యాయము 36

*ఒక దేవదూతను చూచిన తరువాత, తన పరివర్తనను గూర్చి, ఆల్మా హీలమన్‌కు సాక్ష్యమిచ్చును—శిక్షా విధికి లోనై ఆత్మ యొక్క వేదనలను అతడు అనుభవించును, అతడు యేసు యొక్క నామమున ప్రార్థన చేసెను మరియు అప్పుడు దేవుని వలన జన్మించెను—మధురమైన సంతోషము, అతని ఆత్మను నింపెను—దేవదూతల యొక్క సమూహములు దేవుని స్తుతించుట అతడు చూచెను—అతడు రుచిచూచి మరియు చూచినట్లే పరివర్తన పొందిన అనేకులు రుచిచూచి మరియు చూచెను. సుమారు క్రీ. పూ. 74. సం.*

నా కుమారుడా, నా మాటలకు చెవి యొగ్గుము; ఏలయనగా నీవు దేవుని యొక్క ఆజ్ఞలను గైకొనినంత మట్టుకు, నీవు దేశమందు వర్థిల్లెదవు అని నేను నీతో ప్రమాణము చేయుచున్నాను.

2 మన పితరుల యొక్క చెరను జ్ఞాపకము చేసుకొనుటయందు నేను చేసినట్లే, నీవు చేయవలెనని, నేను కోరుచున్నాను, ఏలయనగా వారు దాస్యమందుండిరి మరియు అబ్రాహాము యొక్క దేవుడు మరియు ఇస్సాకు యొక్క దేవుడు మరియు యాకోబు యొక్క దేవుడు తప్ప, ఎవడును వారిని విడిపించలేకయుండెను: మరియు ఆయన నిశ్చయముగ వారి శ్రమల నుండి, వారిని విడిపించెను.

3 మరియు ఇప్పుడు ఓ నా కుమారుడవైన, హీలమన్. ఇదిగో నీవు, నీ యౌవనములో ఉన్నావు: మరియు అందువల్ల, నీవు, నా మాటలనువిని మరియు నా నుండి నేర్చుకొనవలెనని, నేను నిన్ను బ్రతిమాలుకొనుచున్నాను. ఏలయనగా దేవునియందు తమ నమ్మికయుంచు వారెవరైనను, వారి శోధనలందు మరియు వారి కష్టములందు మరియు వారి శ్రమలందు సహాయము పొందుదురని మరియు అంత్యదినమున లేపబడుదురని నేనెరుగుదును.

4 మరియు నాకై నేను ఎరుగుదును; అని నీవు తలంచవలెనని నేను కోరను—ఐహికముగ కాదు కానీ ఆత్మీయముగ శరీర సంబంధమైన మనస్సును బట్టికాదుగాని, దేవునిని బట్టి.

5 ఇప్పుడు ఇదిగో నేను, నీతో చెప్పుచున్నాను; నేను దేవుని వలన జన్మించియుండని యెడల నేను ఈ సంగతులను ఎరిగి యుండను. కానీ దేవుడు తన యొక్క పరిశుద్ధ దేవదూత నోటి ద్వార ఈ సంగతులను నాకు తెలియజేసియున్నాడు, నా యొక్క ఏ యోగ్యతను బట్టి కాదు.

6 ఏలయనగా దేవుని యొక్క సంఘమును నాశనము చేయుటకు కోరుచూ నేను మోషైయ యొక్క కుమారులతో వెళ్ళితిని, కానీ ఇదిగో దారియందు మమ్ములను ఆపుటకు దేవుడు తన పరిశుద్ధ దేవదూతను పంపెను.

7 మరియు ఇదిగో ఒక ఉరుము వంటి స్వరముతో ఆయన మాతో మాట్లాడెను మరియు సమస్త భూమి మా పాదముల క్రింద వణికెను: మరియు మేమందరము నేలకు పడితిమి ఏలయనగా ప్రభువు యొక్క భయము మా మీదికి వచ్చెను.

8 కానీ ఇదిగో ఆ స్వరము నాతో చెప్పెను: లెమ్ము: మరియు నేను లేచి మరియు పైకి నిలువబడితిని మరియు దేవదూతను చూచితిని.

9 మరియు అతడు నాతో చెప్పెను: నీకు నీవే నాశనము కావలెనని కోరిన యెడల, దేవుని యొక్క సంఘమును నాశనము చేయుటకు, ఇక ఏమాత్రము ప్రయత్నించకుము.

10 మరియు ఇది జరిగెను, నేను నేలకు పడితిని, మరియు మూడు పగళ్ళు మరియు మూడు రాత్రుల పాటు నేను నానోరు తెరువలేకయుంటిని లేక నా అవయవముల యొక్క ఉపయోగమును నేను కలిగియుండ లేదు.

11 మరియు ఆ దేవదూత నాతో అధిక వాక్యములు చెప్పెను, వాటిని నా సహోదరులు వినిరి. కానీ నేను వాటిని వినలేదు, ఏలయనగా—నీకు నీవే నాశనము కావలెనని, దేవుని యొక్క సంఘమును ఇక ఏ మాత్రము నాశనము చేయుటకు ప్రయత్నించకుము—అను, మాటలను నేను విన్నప్పుడు బహుశ నేను నాశనమగుదునేమోనను గొప్ప భయము మరియు ఆశ్చర్యముతో కొట్టబడి, నేను నేలకు పడితిని మరియు నేను ఇక ఏ మాత్రము వినలేదు.

12 కానీ నేను నిత్యవేదనతో బాధింపబడితిని. ఏలయనగా నా ఆత్మ తీవ్రమైన స్థితికి వేధించబడెను మరియు నా పాపములన్నిటితో బాధింపబడితిని.

13 అవును నేను నరకము యొక్క బాధలతో వేధింపబడి నాపాపములు మరియు దుర్ణీతులన్నిటినీ నేను జ్ఞాపకము చేసుకొంటిని, అవును

నేను నా దేవునికి వ్యతిరేకముగ తిరుగబడితినని మరియు నేను ఆయన పరిశుద్ధ ఆజ్ఞలను గైకొనలేదని నేను చూచితిని.

14 అవును మరియు నేను ఆయన యొక్క పిల్లలను అనేకులను హత్యచేసితినని లేక ఇతర మాటలలో వారిని నాశనమునకు నడిపివేసితినని, అవును మరియు సంక్షిప్తముగ నాదుర్ణీతులు ఎంత గొప్పవనగ, నాదేవుని యొక్క సన్నిధిలోనికి వచ్చుట యొక్క తలంపు మాత్రమే నా ఆత్మను చెప్పలేని భీతితో బాధించెను.

15 ఓ! నా క్రియలను బట్టి తీర్పుతీర్చబడుటకు నాదేవుని యొక్క సన్నిధిలో నిలువబడుటకు, నేను తేబడకుండునట్లు, నేను బహిష్కరింపబడి మరియు ఆత్మ మరియు శరీరము రెండు నశించిపోయి యుండగలిగిన మేలు అని నేను తలంచితిని.

16 మరియు ఇప్పుడు మూడు పగళ్ళు మరియు మూడు రాత్రుల వరకు ఒక శిక్షావిధి పొందిన ఆత్మ యొక్క భాధలతో కూడ, నేను బాధింపబడితిని.

17 మరియు ఇది జరిగెను,నేను ఆ విధముగ వేదనతో బాధింపబడుచుండగ నాఅనేక పాపముల యొక్క జ్ఞాపకము చేత నేను బాధింపబడుచుండగ, ఇదిగో లోకము యొక్క పాపముల కొరకు ప్రాయశ్చిత్తఃము చేయుటకు, దేవుని యొక్క కుమారుడైన ఒక యేసు క్రీస్తు యొక్క రాకడను గూర్చి, జనులకు నా తండ్రి ప్రవచించుట వినియుంటినని కూడ, నేను జ్ఞాపకము చేసుకొంటిని.

18 ఇప్పుడు నా మనస్సునకు ఈ ఆలోచన రాగానే, నేను నాహృదయమందు మొరపెట్టితిని: ఓ యేసు దేవుని యొక్క కుమారుడవైన నీవు ఘోర దుష్టత్వములోనున్న మరియు మరణము యొక్క నిత్య బంధకములచేత చుట్టబడియున్న నాపై కనికరము చూపించుము.

19 మరియు ఇప్పుడు ఇదిగో నేను, దీనిని తలంచినప్పుడు నేను నా బాధలను ఇక ఏ మాత్రము జ్ఞాపకము చేసుకొనకయుంటిని, అవును నేను నాపాపముల యొక్క జ్ఞాపకము చేత ఇక ఏ మాత్రము బాధింపబడలేదు.

20 మరియు ఓ! ఏమి ఆనందము మరియు ఏమి ఆశ్చర్యకరమైన వెలుగును నేను కనుగొంటిని, అవును నాబాధ ఎంతయో, అంత ఎక్కువగ ఆనందముతో నాఆత్మ నింపబడెను.

21 అవును నా కుమారుడా, నా బాధలున్నంత తీవ్రము మరియు అంత చేదు మరేదియు లేదని నేను నీతోచెప్పుచున్నాను, అవును మరియు దానికి వ్యతిరేకముగ నా ఆనందమంత తీవ్రమైనది మరియు మధురమైనది, మరేదియు ఉండదని, నా కుమారుడా, నేను తిరిగి నీకు చెప్పుచున్నాను.

22 అవును మన తండ్రియైన లీహై చూచినట్లు కూడ, దేవుడు తన సింహాసనము పైన కూర్చుండి లెక్కలేనన్ని దేవదూతల సమూహములు వారి యొక్క దేవుని స్తుతించు మరియు కీర్తించు తీరులో చుట్టబడి యుండుట నేను చూచితినని నాకనిపించెను. అవును మరియు నా ఆత్మ అక్కడ ఉండుటకు కోరుకొనెను.

23 కానీ ఇదిగో నా అవయవములు తిరిగి వాటి శక్తిని పొందెను మరియు నేను కాళ్ళ పై నిలువబడితిని మరియు నేను దేవుని వలన జన్మించితినని జనులకు తెలియజేసితిని.

24 అవును మరియు ఆ సమయము నుండి ఇప్పటి వరకు కూడ, ఆత్మలను పశ్చాత్తాపమునకు నేను తేగలుగునట్లు, నేను రుచిచూచిన అధిక సంతోషము యొక్క రుచికి, నేను వారిని తేగలుగునట్లు వారు కూడ, దేవుని వలన జన్మించి మరియు పరిశుద్ధాత్మతో నింపబడునట్లు మానక నేను శ్రమపడియుంటిని.

25 అవును మరియు ఇప్పుడు ఇదిగో ఓ నా కుమారుడా, నా శ్రమల యొక్క ఫలమందు ప్రభువు నాకు మిక్కిలి అధిక సంతోషమును ఇచ్చియున్నాడు.

26 ఏలయనగా నాకు, ఆయన అనుగ్రహించిన వాక్యమును బట్టి, ఇదిగో అనేకులు దేవుని వలన జన్మించియున్నారు: మరియు నేను రుచి చూచినట్లు, రుచి చూచియున్నారు మరియు నేను చూచియున్నట్లు, కన్నులారా చూచియున్నారు. కాబట్టి నేను చెప్పిన ఈ సంగతులను గూర్చి నేను ఎరిగినట్లే వారు ఎరిగియున్నారు మరియు నేను కలిగియున్న జ్ఞానము దేవునిది.

27 మరియు నేను ప్రతివిధమైన శోధనలు మరియు కష్టములలో, అవును మరియు అన్నివిధములైన శ్రమలలో నేను సహాయము చేయబడియున్నాను, అవును దేవుడు నన్ను చెరసాల నుండి మరియు బంధకముల నుండి మరియు మరణము నుండి విడిపించియున్నాడు, అవును మరియు నేను, నా నమ్మిక ఆయనయందు

ఉంచెదను. మరియు ఆయన ఇంకను నన్ను విడిపించును.

28 మరియు ఆయనతో మహిమయందు నివసించుటకు అంత్యదినమున ఆయన నన్ను పైకి లేపునని నేనెరుగుదును, అవును మరియు నేను, ఆయనను నిరంతరము స్తుతించెదను. ఏలయనగా ఆయన మన పితరులను ఐగుప్తు నుండి బయటికి తీసుకొని వచ్చియున్నాడు మరియు ఆయన ఎఱ్ర సముద్రమందు ఐగుప్తీయులను మ్రింగి వేసెను మరియు ఆయన తన శక్తి ద్వార వారిని వాగ్దాన దేశములోనికి నడిపించెను, అవును మరియు సమయము నుండి సమయమునకు ఆయన వారిని దాస్యము మరియు చెర నుండి విడిపించెను.

29 అవును మరియు ఆయన మన పితరులను యెరూషలేము దేశము నుండి బయటికి కూడ తెచ్చెను: మరియు సమయము నుండి సమయమునకు, ప్రస్తుత దినమునకు కూడ, ఆయన తన నిత్యశక్తి ద్వార, దాస్యము మరియు చెర నుండి, వారిని విడిపించియున్నాడు కూడ: మరియు నేను, ఎల్లప్పుడు వారి చెరను జ్ఞాపకమందు నిలుపుకొనియున్నాను, అవును మరియు నేను చేసినట్లుగా వారి చెరను జ్ఞాపకమందు మీరు కూడ, నిలుపుకొనవలెను.

30 కానీ ఇదిగో నా కుమారుడా, ఇదియే అంతయు కాదు, ఏలయనగా మీరు దేవుని యొక్క ఆజ్ఞలను పాటించినంత మట్టుకు మీరు దేశమందు వర్థిల్లుదురని, నేను ఎరిగినట్లు మీరు కూడ ఎరిగి యుండవలెను; మరియు మీరు దేవుని యొక్క ఆజ్ఞలను పాటించనంత మట్టుకు మీరు ఆయన సన్నిధి నుండి కొట్టివేయబడుదురని కూడ, మీరు ఎరుగవలెను, ఇప్పుడు ఇది ఆయన వాక్యమును బట్టియై యున్నది.

## అధ్యాయము 37

*ఆత్మలను రక్షణకు తెచ్చుటకు కంచు యొక్క పలకలు మరియు ఇతర లేఖనములు భద్రము చేయబడినవి—జెరెడీయులు వారి దుర్మార్గమును బట్టి నాశనము చేయబడిరి—వారి రహస్య ప్రమాణములు మరియు నిబంధనలు జనుల నుండి దూరముగ ఉంచబడవలెను—నీ కార్యములన్నిటిలో ప్రభువుతో ఆలోచన చేయుము—లయహోనా నీఫైయులను నడిపించినట్లు, క్రీస్తు యొక్క వాక్యము మనుష్యులను, నిత్యజీవమునకు నడిపించును. సుమారు క్రీ. పూ. 74. సం.*

మరియు ఇప్పుడు నా కుమారుడైన హీలమన్, నాకు అప్పగించబడిన వృత్తాంతములను నీవు తీసుకొనవలెనని నేను ఆజ్ఞాపించుచున్నాను.

2 మరియు నేను చేసినట్లు, ఈజనుల యొక్క వృత్తాంతమును నీవు నీఫై యొక్క పలకలపైన ఉంచుమని మరియు నేను ఉంచిన ఈ సమస్త వస్తువులను, నేను వాటిని ఉంచినట్టుగానే కూడ, పవిత్రముగా ఉంచుమని, నేను నిన్ను ఆజ్ఞాపించుచున్నాను, ఏలయనగా ఒక తెలివైన ఉద్దేశము నిమిత్తము అవి ఉంచబడినవి.

3 మరియు ఈ కంచు యొక్క పలకలు, ఈ చెక్కడములను కలిగి, వాటిపైన పరిశుద్ధ లేఖనముల యొక్క వృత్తాంతములను కలిగి, ఆది నుండి కూడ, మన పితరుల యొక్క వంశావళిని కలిగియున్నవి—

4 ఇదిగో అవి ఉంచబడి మరియు ఒక తరము నుండి మరియొక తరమునకు క్రిందికి అందించబడవలెనని మరియు వాటి యందు ఉన్న మర్మములను వారు తెలుసుకొనునట్లు అవి ప్రతి జనము, జాతి, భాష మరియు ప్రజలకు ముందుకు వెళ్ళు వరకు ప్రభువు యొక్క హస్తము ద్వార ఉంచబడి మరియు భద్రము చేయబడవలెనని మన పితరుల చేత ప్రవచించబడియున్నది.

5 మరియు ఇప్పుడు ఇదిగో అవి ఉంచబడిన యెడల అవి వాటి యొక్క ప్రకాశమును నిలుపుకొనవలెను, అవును మరియు అవి వాటి ప్రకాశమును నిలుపుకొనును; అవును మరియు పరిశుద్ధ లేఖనమైన దానిని కలిగిన సమస్త పలకలు కూడ.

6 ఇప్పుడు ఇది నాయందు మూర్ఖత్వమని మీరు తలంచవచ్చును. కానీ ఇదిగో చిన్న మరియు సాధారణమైన వస్తువుల ద్వార గొప్ప క్రియలు జరిగించబడునని మరియు చిన్న సాధనములు, అనేక సందర్భములలో జ్ఞానులను బంగపరుచునని నేను మీతో చెప్పుచున్నాను.

7 మరియు ప్రభువైన దేవుడు, ఆయన యొక్క

గొప్ప మరియు నిత్య సంకల్పములను తెచ్చుటకు
సాధనము ద్వార పనిచేయును: మరియు అతి
చిన్న సాధనము ద్వార, ప్రభువు జ్ఞానులను
బంగపరుచును మరియు అనేక ఆత్మలకు రక్షణ
తెచ్చును.
8 మరియు ఇప్పుడు ఈవస్తువులు భద్రము
చేయబడవలెనని ఇంతవరకు ఇది దేవునియందు
వివేకమైయున్నది, ఏలయనగా ఇదిగో అవి
ఈ జనుల యొక్క జ్ఞాపకమును విస్తరించినవి,
అవును మరియు వారి మార్గముల యొక్క పొర-
పాటును గూర్చి అనేకులను ఒప్పించియున్నవి.
మరియు వారి ఆత్మల యొక్క రక్షణకు, వారి దేవుని
యొక్క జ్ఞానమునకు వారిని తెచ్చినవి.
9 అవును ఈ పలకలపైనున్న ఈ వృత్తాంతములు
కలిగియున్న ఈ సంగతుల నిమిత్తము కాని యెడల
వారి పితరుల యొక్క తప్పుడు సాంప్రదాయము-
లను గూర్చి లేమనీయుల యొక్క అనేక వేల-
మందిని అమ్మోన్ మరియు అతని సహోదరులు
అంతగా ఒప్పించ గలిగియుండే వారు కారు,
అవును ఈ వృత్తాంతములు మరియు వారి యొక్క
మాటలు వారిని పశ్చాత్తాపమునకు తెచ్చెను.
అనగా వారు, వారి యొక్క దేవుడైన, ప్రభువు
యొక్క జ్ఞానమునకు మరియు వారి యొక్క
విమోచకుడైన యేసుక్రీస్తునందు సంతోషించుటకు
వారిని తెచ్చిరి.
10 మరియు వారి యొక్క అనేక వేల మందిని,
అవును మరియు పాపము మరియు దుర్నీతుల
యందు వారి యొక్క విమోచకుని జ్ఞానమునకు
తమ హృదయములను ఇప్పుడు కఠినము చేసు-
కొనుచున్నట్టి మన మెడబిరుసు సహోదరులైన
నీఫైయుల యొక్క అనేక వేలమందిని కూడ,
తెచ్చుటకు సాధనముగా వారు ఉందురెమో ఎవరికి
తెలియును?
11 ఇప్పుడు ఈ మర్మములు ఇంకను, నాకు
పూర్తిగా తెలియ జేయబడలేదు, కాబట్టి నేను
ఊరకుందును.
12 మరియు అవి ఒక తెలివైన ఉద్దేశము
నిమిత్తము భద్రపరచబడినవని మాత్రము నేను
చెప్పిన యెడల అది చాలును. ఆ ఉద్దేశము
దేవునికే తెలియును. ఏలయనగా ఆయన,
తన పనులన్నిటిపైన వివేకమునందు ఆలోచన
చేయును: మరియు ఆయన మార్గములు తిన్ననివి.
మరియు ఆయన దారి ఒక శాశ్వత వృత్తమై-
యున్నది.
13 ఓ, నా కుమారుడవైన హీలమన్, జ్ఞాపక
ముంచుకొనుము దేవుని యొక్క ఆజ్ఞలు ఎంత
ఖచ్చితమైనవో జ్ఞాపకముంచుకొనుము: మరియు
ఆయన చెప్పెను: మీరు నా ఆజ్ఞలను పాటించిన
యెడల మీరు దేశమందు వర్ధిల్లుదురు—కానీ
మీరు ఆయన ఆజ్ఞలను పాటించని యెడల మీరు
ఆయన సన్నిధి నుండి కొట్టివేయబడుదురు.
14 మరియు ఇప్పుడు నా కుమారుడా, ఆయన
ముందు తరములకు తన శక్తిని ప్రదర్శించునట్లు,
పవిత్రమైన వాటిని ఆయన పవిత్రముగా ఉంచి
మరియు ఆయన యందు ఒక తెలివైన ఉద్దేశము
నిమిత్తము ఆయన ఉంచి మరియు కాపాడిన, ఈ
వస్తువులను, దేవుడు నీకు అప్పగించియున్నాడని
జ్ఞాపకముంచుకొనుము.
15 మరియు ఇప్పుడు ఇదిగో మీరు దేవుని
యొక్క ఆజ్ఞలను అతిక్రమించిన యెడల, ఇదిగో
పవిత్రమైన ఈ సంగతులు దేవుని యొక్క శక్తి
ద్వార మీ నుండి తీసివేయబడును: మరియు
అతడు మిమ్ములను గాలియెదుట పొట్టువలే
జల్లించును. మీరు సాతానుకు అప్పగించి వేయ-
బడుదురని, ప్రవచనము యొక్క ఆత్మ ద్వార నేను
మీకు చెప్పుచున్నాను.
16 కానీ మీరు దేవుని యొక్క ఆజ్ఞలను
పాటించి మరియు ప్రభువు మీకు ఆజ్ఞాపించి-
యున్న ప్రకారము పవిత్రమైన ఈవిషయములను
చేసిన యెడల, (ఏలయనగా వాటి యెడల మీరు
చేయవలసిన, సమస్త క్రియల నిమిత్తము, మీరు
ప్రభువునకు మొర పెట్టుకొనవలెను) ఇదిగో
భూమి లేక నరకము యొక్క ఏశక్తి వాటిని మీ-
నుండి తీసివేయలేదు, ఏలయనగా దేవుడు తన
సమస్త వాక్యములను నెరవేర్చుటకు శక్తిమంతుడు.
17 ఏలయనగా ఆయన మీతో చేయు, ఆయన
సమస్త వాగ్దానములను, ఆయన నెరవేర్చును.
ఏలయనగా ఆయన మన పితరులకు చేసిన,
ఆయన వాగ్దానములను ఆయన నెరవేర్చి-
యున్నాడు.
18 ఏలయనగా ముందు తరములకు తన శక్తిని
ఆయన ప్రదర్శించునట్లు ఆయనయందు ఒక

తెలివైన ఉద్దేశము నిమిత్తము, ఆయన ఈ వస్తువు-
లను కాపాడునని, ఆయన వారికి వాగ్దానము
చేసెను.
19 మరియు ఇప్పుడు ఇదిగో సత్యము యొక్క
జ్ఞానమునకు లేమనీయుల యొక్క అనేక వేల-
మంది యొక్క పునఃస్థాపనకు కూడ, ఒక
ఉద్దేశమును ఆయన నెరవేర్చియున్నాడు; మరియు
ఆయన వాటియందు తన శక్తిని చూపియున్నాడు
మరియు ఆయన వాటి యందు తన శక్తిని ముందు
తరములకు కూడ, ఇంకను ప్రదర్శించును, కావున
అవి కాపాడబడును.
20 కాబట్టి నా కుమారుడవైన హీలమన్; నా
మాటలన్నిటినీ నెరవేర్చుటయందు, నీవు శ్రద్ధగా
ఉండుము: మరియు అవి వ్రాయబడినట్టుగా దేవుని
యొక్క ఆజ్ఞలను పాటించుట యందు, నీవు
శ్రద్ధగా ఉండుమని, నేను నిన్ను ఆజ్ఞాపించు-
చున్నాను.
21 మరియు ఇప్పుడు ఆ ఇరువది నాలుగు పలక-
లను గూర్చి, మీరు వాటిని ఉంచుకొన్నట్టుగా నేను
నీతో చెప్పుచున్నాను. మర్మములు మరియు
అంధకారము యొక్క కార్యములు మరియు వారి
రహస్య కార్యములు లేక నాశనము చేయబడి-
యున్న, ఆ జనుల యొక్క రహస్య కార్యములు, ఈ
జనులకు విశదపరచబడునట్లు, మరిముఖ్యముగా,
వారి యొక్క సమస్త హత్యలు మరియు దొంగ-
తనములు మరియు వారి యొక్క కొల్లగొట్టుటను
మరియు వారి యొక్క సమస్త దుర్మార్గము మరియు
అసహ్యములు ఈ జనులకు విశదపరచబడునట్లు,
అవును మరియు ఈ అనువాదక సాధనములను
మీరు కాపాడుడని.
22 ఏలయనగా ఇదిగో ఆయన జనులు
అంధకారమందు పని చేయుటకు మరిముఖ్యముగా
రహస్య హత్యలు మరియు అసహ్యములు
చేయుటకు, మొదలు పెట్టియున్నారని ప్రభువు
చూచెను. కాబట్టి వారు పశ్చాత్తాపము పొందని
యెడల, వారు భూముఖము నుండి నాశనము
చేయబడవలెనని ప్రభువు చెప్పెను.
23 మరియు ప్రభువు చెప్పెను: నాకు సేవచేయు
నా జనులకు నేను తెలియజేయునట్లు నేను
వారికి వారి యొక్క సహోదరుల యొక్క క్రియలను
మరిముఖ్యముగా వారి యొక్క రహస్య క్రియలను
వారి అంధకారము యొక్క క్రియలను మరియు
వారి యొక్క దుర్మార్గము మరియు అసహ్యములను
తెలియజేయునట్లు, అంధకారమందు వెలుగు
కొరకు ప్రకాశించు, ఒక రాయిని, నేను, నా
సేవకుడు గజిలిము కొరకు సిద్ధపరచెదను.
24 మరియు ఇప్పుడు నా కుమారుడా, దేవుని
యొక్క వాక్యము నెరవేర్చబడునట్లు ఈ అనువాదక
సాధనములు సిద్ధము చేయబడెను, ఇట్లు చెప్పుచు,
ఆయన పలికెను.
25 వారి సమస్త అంధకారము యొక్క కార్యము-
లను మరియు వారి యొక్క అసహ్యములను,
నేను అంధకారములో నుండి వెలుగులోనికి
తెచ్చెదను మరియు వారు పశ్చాత్తాపము పొందని
యెడల నేను వారిని భూముఖము నుండి నాశనము
చేసెదను. మరియు ఇక మీదట దేశమును
స్వాధీనము చేసుకొను ప్రతి జనమునకు వారి
యొక్క సమస్త రహస్యములను మరియు
అసహ్యములను, నేను వెలుగునకు తెచ్చెదను.
26 మరియు ఇప్పుడు నా కుమారుడా, వారు
పశ్చాత్తాపము పొందలేదని మనము చూచు-
చున్నాము, కాబట్టి వారు నాశనము చేయబడి-
యున్నారు: మరియు అంత మట్టుకు దేవుని
వాక్యము నెరవేరినది, అవును వారి యొక్క
రహస్య అసహ్యములు చీకటిలో నుండి బయటికి
తేబడినవి మరియు మనకు తెలియజేయబడి-
యున్నవి.
27 మరియు ఇప్పుడు నా కుమారుడా, వారి
యొక్క ప్రమాణములు మరియు వారి యొక్క
నిబంధనలు మరియు వారి యొక్క రహస్య
అసహ్యములందలి వారి ఒప్పందములన్నిటినీ
నీవు దాయవలెనని నేను నిన్ను ఆజ్ఞాపించు-
చున్నాను. అవును మరియు వారి గుర్తులను
మరియు వారి అద్భుతములన్నిటినీ, వారు వాటిని
ఎరుగ కుండునట్లు నీవు ఈ జనుల నుండి దాయ-
వలెను, లేని యెడల బహుశ వారు కూడ,
అంధకారములో పడి మరియు నాశనమగుదురు.
28 ఏలయనగా ఇదిగో ఆ అంధకారము యొక్క
కార్యములు జరిగించు వారందరి పైన వారు పూర్తిగ
పండినప్పుడు, దేవుని యొక్క శక్తిని బట్టి,
నాశనము వచ్చునని, ఈ సమస్త దేశము పైన ఒక
శాపమున్నది, కాబట్టి ఈ జనులు నాశనము చేయ-
బడరాదని నేను కోరుచున్నాను.
29 కాబట్టి ఈ జనుల నుండి వారి యొక్క

ప్రమాణములు మరియు వారి యొక్క నిబంధనల యొక్క ఈ రహస్య ప్రణాళికలను మీరు దాయుదురు మరియు కేవలము వారి దుర్మార్గము మరియు వారి యొక్క హత్యలు మరియు వారి యొక్క అసహ్యములను మీరు వారికి తెలియజేయుదురు. మరియు అట్టి దుర్మార్గము మరియు అసహ్యములు మరియు హత్యలను ద్వేషించుటకు, మీరు వారికి బోధించెదరు. మరియు వారి యొక్క దుర్మార్గము మరియు అసహ్యములు మరియు వారి యొక్క హత్యలను బట్టి ఈ జనులు నాశనము చేయబడిరని కూడ, మీరు వారికి బోధించెదరు.

30 ఏలయనగా ఇదిగో వారి దుర్నీతులను గూర్చి వారికి ప్రకటించుటకు వారి మధ్యకు వచ్చిన ప్రభువు యొక్క సమస్త ప్రవక్తలను వారు హతమార్చిరి, మరియు వారు హత్యచేసిన వారి యొక్క రక్తము వారి హంతకులైన వారిపైన ప్రతీకారము కొరకు, వారి యొక్క దేవుడైన ప్రభువునకు మొరపెట్టెను మరియు ఆ విధముగ దేవుని యొక్క తీర్పులు, ఈ అంధకారము మరియు రహస్య కూడికల యొక్క పని వారిపై వచ్చెను.

31 అవును మరియు వారు పూర్తిగా పండుటకు ముందు వారు పశ్చాత్తాపము పొందితేనే తప్ప ఆ అంధకారము మరియు రహస్య కూడికల యొక్క పనివారి పైన నాశనమునకు కూడ, ఎప్పటికి, మరెప్పటికినీ దేశము శపించబడును.

32 మరియు ఇప్పుడు నా కుమారుడా, నేను నీతో చెప్పిన మాటలను జ్ఞాపకము చేసుకొనుము, ఆ రహస్య ప్రణాళికలను ఈ జనులకు తెలియజేయకుము. కానీ వారికి పాపము మరియు దుర్నీతికి వ్యతిరేకముగ ఒక నిత్య ద్వేషమును బోధించుము.

33 వారికి పశ్చాత్తాపము మరియు ప్రభువైన యేసు క్రీస్తునందు విశ్వాసమును బోధించుము. తమను తగ్గించుకొనుటకు మరియు సాత్వీకులుగాను మరియు దీనమనస్సు కలిగి యుండుటకును, వారికి బోధించుము. ప్రభువైన యేసు క్రీస్తుపైన వారు విశ్వాసముతో అపవాది యొక్క ప్రతి శోధనను తట్టుకొనుటకు వారికి బోధించుము.

34 సత్‌క్రియల విషయములో ఎన్నడును అలసిపోక, కానీ సాత్వీకులు మరియు దీనమనస్సుగల వారుగ ఉండుటకు, వారికి బోధించుము. ఏలయనగా అట్టి వారు, వారి యొక్క ఆత్మలకు విశ్రాంతిని కనుగొనెదరు.

35 ఓ నా కుమారుడా, జ్ఞాపకముంచుకొనుము. మరియు నీ యౌవనమందు జ్ఞానమును నేర్చుకొనుము, అవును దేవుని యొక్క ఆజ్ఞలను పాటించుటకు నీ యౌవనమందు నేర్చుకొనుము.

36 అవును మరియు నీ సమస్త సహాయము కొరకు దేవునికి మొర పెట్టుము. అవును నీ కార్యములన్ని ప్రభువునకై ఉండనిమ్ము మరియు నీవు ఎక్కడకు వెళ్ళినను అది ప్రభువునందైె ఉండనిమ్ము, అవును నీ తలంపులన్నీ ప్రభువు వైపు నడిపింపబడనిమ్ము. అవును నీ హృదయ వ్యామోహములు నిత్యము ప్రభువుపైన ఉంచుము.

37 నీ పనులన్నిటిలో ప్రభువుతో ఆలోచన చేయుము మరియు ఆయన నిన్ను మేలు కొరకు నడిపించును, అవును ఆయన నీనిద్రలో నీపైన కాచునట్లు, రాత్రి యందు నీవు పరుండునప్పుడు ప్రభువు కొరకు క్రింద పరుండుము: మరియు ఉదయమందు నీవు లేచునప్పుడు నీ హృదయము దేవునికి కృతజ్ఞతలతో నిండి యుండనిమ్ము; మరియు ఈ క్రియలను నీవు చేసిన యెడల అంత్యదినమున నీవు పైకి లేపబడుదువు.

38 మరియు ఇప్పుడు నా కుమారుడా, మన పితరులు ఒక గోళము లేక మార్గదర్శి అని పిలచిన లేక మన పితరులు లయహోనా అని పిలిచిన, దాని అర్థము, ఒక దిక్సూచి అయిన వస్తువును గూర్చి, నేను కొంత చెప్పవలసియున్నది మరియు దానిని ప్రభువు సిద్ధపరచెను.

39 మరియు ఇదిగో అంత విచిత్రమైన పనితనము యొక్క మాదిరిని, ఏ మనుష్యుడును చేయలేడు మరియు ఇదిగో అరణ్యమందు వారు ప్రయాణము చేయవలసిన మార్గమును, మన పితరులకు చూపుటకు అది తయారు చేయబడెను.

40 మరియు దేవునియందలి వారి యొక్క విశ్వాసమును బట్టి, అది వారి కొరకు పనిచేసెను, కాబట్టి వారు వెళ్ళవలసిన మార్గమును, ఆ కదురులు చూపునట్లు దేవుడు చేయగలడని నమ్ముటకు, వారు విశ్వాసము కలిగియున్న యెడల, ఇదిగో అది జరిగెను, కాబట్టి ఈ సూచక క్రియను మరియు దినదినము దేవుని యొక్క శక్తి ద్వార చేయబడిన అనేక ఇతర సూచక క్రియలను కూడ, వారు కలిగి యుండిరి.

41 అయినప్పటికినీ, ఆ సూచక క్రియలు, చిన్న సాధనముల ద్వార జరిగించబడినందువల్ల, అది వారికి అద్భుత మైన క్రియలను చూపెను. వారు సోమరులైరి: మరియు వారి యొక్క విశ్వాసమును మరియు శ్రద్ధను సాధన చేయుటకు మరచిపోయిరి; మరియు అప్పుడు ఆ అద్భుతమైన క్రియలు ఆగి-పోయెను, మరియు వారి యొక్క ప్రయాణములో వారు ముందుకు సాగలేదు.

42 కాబట్టి వారు అరణ్యములో నిలిచిరి లేక ఒక తిన్నని మార్గమున ప్రయాణము చేయలేదు మరియు వారి యొక్క అతిక్రమములను బట్టి, ఆకలి మరియు దాహముతో బాధింపబడిరి.

43 మరియు ఇప్పుడు నా కుమారుడా, ఈ వస్తువులు ఒక ఛాయ లేకుండలేవని మీరు గ్రహించవలెనని, నేను కోరుచున్నాను. ఏలయనగా మన పితరులు ఈ దిక్సూచికి, శ్రద్ధ ఇచ్చుటలో సోమరులైనందువల్ల వారు వర్థిల్లలేదు. (ఇప్పుడు ఈ వస్తువులు ఐహిక మైనవి) ఆత్మీయమైన వస్తువుల విషయము కూడ, అంతే.

44 ఏలయనగా ఇదిగో వాగ్దాన దేశమునకు ఒక తిన్నని మార్గమును, వారికి చూపు ఈ దిక్సూచికి, శ్రద్ధ చూపుటకు మన పితరులకు ఉండినట్లు, నిత్య పరమానందమునకు ఒక తిన్నని మార్గమును, మీకు చూపు, క్రీస్తు యొక్క వాక్యమునందు శ్రద్ధ చూపుట అంతే సులభమైయున్నది.

45 మరియు ఇప్పుడు నేను చెప్పుచున్నాను. ఈ సంగతియందు ఒక సూచన లేదా? ఏలయనగా ఈ మార్గదర్శి మన పితరులను దాని మార్గము వెంబడించుట ద్వారా, వాగ్దాన దేశమునకు నిశ్చయముగ తెచ్చినట్లు, క్రీస్తు యొక్క వాక్యములు మనము వాటి మార్గమును వెంబడించిన యెడల మనలను ఈ దుఃఖపులోయ ఆవతల ఒక అధిక శ్రేష్ఠమైన వాగ్దాన దేశములోనికి తీసుకొని-పోవును.

46 ఓ నా కుమారుడా, మార్గము సులభము కాబట్టి మనము సోమరులుగా ఉండరాదు. ఏలయనగా అది మన పితరులకు అట్లేయుండెను. ఏలయనగా వారు చూచిన యెడల వారు జీవించునట్లు అది అట్లు వారి కొరకు సిద్ధము చేయబడెను. మనకు కూడ అది అంతే, మార్గము సిద్ధ పరచబడినది మరియు మనము చూచిన యెడల మనము నిరంతరము జీవించెదము.

47 మరియు ఇప్పుడు నా కుమారుడా, మీరు ఈ పవిత్రమైన వస్తువుల విషయమై జాగ్రత్త గలిగి-యుండునట్లు చూడుడి, అవును దేవుని వైపు చూచి మరియు జీవించునట్లు చూడుడి. ఈ జనుల వద్దకు వెళ్ళి మరియు వాక్యమును ప్రకటించుడి మరియు నిశ్చలముగా యుండుడి నా కుమారుడా, వీడ్కోలు.

---

అతని కుమారుడైన షిబ్లోన్‌కు ఆల్మా యొక్క ఆజ్ఞలు.

*38వ అధ్యాయము కలిగి యున్నది.*

---

## అధ్యాయము 38

*షిబ్లోన్ నీతి నిమిత్తము హింసింపబడును—రక్షణ క్రీస్తు నందు ఉన్నది. ఆయన లోకమునకు జీవము మరియు వెలుగై యున్నాడు—మీ కామోద్రేకములన్నిటికి కళ్లెము వేయుడి. సుమారు క్రీ. పూ. 74. సం.*

నా కుమారుడా, నా మాటలకు చెవి యొగ్గుము. ఏలయనగా మీరు దేవుని యొక్క ఆజ్ఞలను పాటించినంత మట్టుకు మీరు దేశమందు వర్థిల్లుదురు; మరియు మీరు దేవుని యొక్క ఆజ్ఞ-లను పాటించనంత మట్టుకు, మీరు ఆయన సన్నిధి నుండి కొట్టివేయబడుదురని, హీలమన్‌కు నేను చెప్పినట్టు కూడ, నేను నీతో చెప్పుచున్నాను.

2 మరియు ఇప్పుడు నా కుమారుడా, దేవుని యెడల నీ నిలకడ మరియు నీ విశ్వాసమును బట్టి నీయందు, నేను గొప్ప సంతోషము కలిగి-యుండెదనని నేను నమ్ముచున్నాను; ఏలయనగా నీ దేవుడైన ప్రభువు వైపు చూచుటకు నీ యౌవన-మందు, నీవు ఎట్లు మొదలు పెట్టియున్నావో అట్లే కూడ, ఆయన ఆజ్ఞలను పాటించుట యందు నీవు కొనసాగుదువని నేను ఆశించుచున్నాను. ఏలయనగా అంతము వరకు స్థిరముగానున్నవాడు ధన్యుడు.

3 నా కుమారుడా, జోరమీయుల యొక్క జనుల మధ్య, నీ యొక్క విశ్వాసము మరియు నీ శ్రద్ధ మరియు నీ సహనము మరియు నీ దీర్ఘ-శాంతమును బట్టి, నేను, నీ యందు ఇప్పటికే

గొప్ప సంతోషము కలిగి యుంటినని నేను, నీతో చెప్పుచున్నాను.

4 ఏలయనగా నీవు బంధకములలో యుంటివని నేనెరుగుదును, అవును మరియు వాక్యము నిమిత్తము నీవు రాళ్ళతో కొట్టబడితివని కూడ, నేను ఎరుగుదును. మరియు ప్రభువు నీతో ఉన్నందున ఈ కష్ఠములనన్నిటినీ నీవు ఓపికతో సహించియున్నావు. మరియు ప్రభువు నిన్ను విడిపించెనని, ఇప్పుడు నీవు ఎరుగుదువు.

5 మరియు ఇప్పుడు నా కుమారుడా, షిబ్లోన్ ఎంతగా నీవు దేవునియందు నీ నమ్మిక యుంచెదవో అంత ఎక్కువగా కూడ, నీ శోధనలు మరియు నీ కష్ఠములు మరియు నీ శ్రమల నుండి నీవు విడిపించబడెదవని నీవు జ్ఞాపకముంచుకొనవలెనని నేను కోరుచున్నాను మరియు అంత్యదినమున నీవు పైకెత్తబడెదవు.

6 ఇప్పుడు నా కుమారుడా, నేను ఈ విషయములను, నిన్ను బట్టియే ఎరుగుదునని, నీవు తలంచవలెనని, నేను కోరను, కానీ నాకు ఈ విషయములను తెలియజేయునది నాయందున్న దేవుని యొక్క ఆత్మయే. ఏలయనగా నేను దేవునివలన జన్మించియుండని యెడల నేను ఈ విషయములను ఎరిగియుండను.

7 కానీ ఇదిగో ఆయన జనుల మధ్య నాశనము యొక్క కార్యమును నేను ఆపవలెనని నాకు తెలియజేయుటకు, ప్రభువు తన గొప్పకనికరమందు తన దేవదూతను పంపెను. అవును మరియు నేను ఒక దేవదూతను ముఖాముఖిగా చూచియున్నాను: మరియు అతడు నాతో మాట్లాడెను మరియు అతని స్వరము ఉరుమువలే ఉండెను. మరియు అది సమస్త భూమిని కదిలించెను.

8 మరియు ఇది జరిగెను, నేను మూడు పగళ్ళు మరియు మూడు రాత్రులు ఆత్మ యొక్క మిక్కిలి చేదైన బాధ మరియు వేదన యందుంటిని మరియు కనికరము కొరకు, ప్రభువైన యేసు క్రీస్తుకు నేను మొరపెట్టు వరకు, నేను ఎన్నడు నా పాపముల యొక్క ఒక క్షమాపణను పొందలేదు, కానీ ఇదిగో నేను, ఆయనకు మొర పెట్టితిని మరియు నేను నా ఆత్మకు సమాధానమును కనుగొంటిని.

9 మరియు ఇప్పుడు నా కుమారుడా, నీవు జ్ఞానమును నేర్చుకొనునట్లు మనుష్యుడు రక్షింపబడగల మరే ఇతర మార్గము లేక సాధనము లేదని, కేవలము క్రీస్తు నందు మరియు ద్వారనే అని, నీవు నా నుండి నేర్చుకొనవలెనని, నేను దీనిని నీకు చెప్పియున్నాను, ఇదిగో ఆతడు జీవము మరియు లోకము యొక్క వెలుగైయున్నాడు, ఇదిగో ఆయన సత్యము మరియు నీతి యొక్క వాక్యమైయున్నాడు.

10 మరియు ఇప్పుడు నీవు బోధించుటకు ప్రారంభించినట్లు కూడ, నీవు బోధించుటకు కొనసాగించుచుండవలెనని నేను కోరుచున్నాను: మరియు నీవు అన్ని విషయములలో శ్రద్ధగాను మరియు మితముగాను ఉండెదవని నేను కోరుచున్నాను.

11 నీవు గర్వమునకు పైకెత్తబడ కుండ చూచుకొనుము, అవును నీ స్వంత జ్ఞానమందు లేక నీ అధిక బలమును బట్టి నీవు ఆడంబరములు పలుకకుండ చూచుకొనుము.

12 ధైర్యమునుపయోగించుడి, కానీ అధిగమించుట కాదు: మరియు మీరు ప్రేమతో నింపబడునట్లు, మీ కామోద్రేకములన్నిటికి మీరు కళ్ళెము వేయునట్లు కూడ చూచుకొనుడి, మీరు సోమరితనమునకు దూరముగా ఉండునట్లు చూచుకొనుడి.

13 జోరమీయులు చేయునట్లు, ప్రార్థన చేయవద్దు, ఏలయనగా వారు మనుష్యులు వినవలెనని మరియు వారి తెలివి నిమిత్తము పొగడబడవలెనని, వారు ప్రార్థించుచురని మీరు చూచి యున్నారు.

14 ఓ దేవా, మేము, మా సహోదరులకంటే బాగున్నామని, నేను నీకు కృతజ్ఞత చెల్లించుచున్నాను అని చెప్ప వద్దు; కానీ ఇట్లు చెప్పుడి: ఓ ప్రభువా, నా అయోగ్యతను క్షమించుము, మరియు నా సహోదరులను కనికరమందు జ్ఞాపకముంచుకొనుము—అవును అన్ని సమయములందు దేవుని యెదుట నీ అయోగ్యతను ఒప్పుకొనుము.

15 మరియు సమాధానమందు కూర్చొనుటకు ప్రభువు నీ ఆత్మను ఆశీర్వదించి మరియు అంత్యదినమున, ఆయన రాజ్యములోనికి నిన్ను చేర్చుకొనును గాక. ఇప్పుడు నా కుమారుడా, వెళ్ళుము మరియు ఈ జనులకు వాక్యమును బోధించుము. నిశ్చలముగా నుండుము, నా కుమారుడా, వీడ్కోలు.

అతని కుమారుడైన కోరియాంటన్‌కు ఆల్మా యొక్క ఆజ్ఞలు.

*39 నుండి 42 అధ్యాయములు కలిగి యున్నది.*

## అధ్యాయము 39

*లైంగిక పాపము ఒక హేయము—కోరియాంటన్ యొక్క పాపములు జోరమీయులను వాక్యమును అంగీకరించకుండా ఉంచును—క్రీస్తు యొక్క విమోచన దానికి ముందు వచ్చిన విశ్వాసులను రక్షించుట యందు, ప్రతిచర్యను కలిగియున్నది. సుమారు క్రీ. పూ. 74. సం.*

మరియు ఇప్పుడు నా కుమారుడా, నేను నీ సహోదరునికి చెప్పిన దాని కంటే, నీకు కొంత ఎక్కువ చెప్పవలసిన దానిని నేను కలిగి-యున్నాను, ఏలయనగా దేవుని యొక్క ఆజ్ఞలను పాటించుటలో నీ సహోదరుని యొక్క నిలకడ, అతని విశ్వాస్యత మరియు అతని శ్రద్ధ నీవు గమనించి యుండలేదా? ఇదిగో అతడు నీకు ఒక మంచి ఉదాహరణముగ యుండలేదా?

2 ఏలయనగా జోరమీయుల యొక్క జనుల మధ్య, నీ సహోదరుడు ఇచ్చినంత ఎక్కువగా, నీవు నా మాటలకు శ్రద్ధ ఇవ్వలేదు, ఇప్పుడు నీకు వ్యతిరేకముగా నేను కలిగినది ఇదియే. నీవు నీ బలము మరియు నీ జ్ఞానమందు ఆడంబరములు పలుకుటకు వెళ్ళియున్నావు.

3 మరియు నా కుమారుడా, అంతయు ఇదియే కాదు, నాకు బాధాకరమైన దానిని నీవు చేసి యున్నావు. నీవు పరిచర్యను వదలివేసి మరియు లేమనీయుల యొక్క సరిహద్దుల మధ్య సిరాన్ యొక్క దేశములోనికి వేశ్య ఇసబెల్ వెనుక వెళ్ళితివి.

4 అవును ఆమె అనేకుల హృదయములను దొంగిలించివేసెను; కానీ నా కుమారుడా, ఇది నీ కొరకు ఎట్టి సాకు కాదు, నీకు అప్పగించబడిన పరిచర్యను నీవు జరిగించవలసినది.

5 నా కుమారుడా, ఈ క్రియలు ప్రభువు యొక్క దృష్టియందు హేయమని నీవు ఎరుగవా. అంతే-కాకుండా నిర్దోషమైన రక్తము లేక పరిశుద్ధాత్మను తిరస్కరించుట తప్ప, అన్ని పాపముల కంటే అధిక హేయమైనది.

6 ఏలయనగా ఇదిగో అది ఒకసారి నీ యందు స్థానము కలిగియుండిన తరువాత నీవు పరిశుద్ధాత్మను నిరాకరించిన మరియు నీవు దానిని నిరాకరించితివని, మీరు ఎరిగిన యెడల ఇదిగో ఇది ఒక క్షమించరానట్టి పాపమైయున్నది, అవును మరియు దేవుని యొక్క వెలుగు మరియు జ్ఞానమునకు వ్యతిరేకముగ హత్య చేయువాడు క్షమాపణ పొందుట అతనికి సులభము కాదు. అవును క్షమాపణ పొందుట అతనికి అంత సులభము కాదని నా కుమారుడా నేను నీతో చెప్పుచున్నాను.

7 మరియు ఇప్పుడు నా కుమారుడా, అంత గొప్పదైన నేరము విషయమై నీవు దోషియై యుండ లేదని నేను దేవుని కోరుదును. అది నీ మేలు కొరకు, కాని యెడల నీ ఆత్మను వేధించుటకు నీ నేరములనుగూర్చి నేను మాట్లాడను.

8 కానీ ఇదిగో నీవు నీ నేరములను దేవుని నుండి దాచలేవు మరియు నీవు పశ్చాత్తాపము పొందని యెడల, అవి అంత్యదినమున నీకు వ్యతిరేకముగ, ఒక సాక్ష్యము వలే నిలువబడును.

9 ఇప్పుడు నా కుమారుడా, నీవు పశ్చాత్తాపము పొంది మరియు నీ పాపములను విడిచిపెట్ట-వలెనని మరియు నీ కన్నుల యొక్క కామేచ్ఛల వెనుక, ఇక ఏ మాత్రము వెళ్ళరాదని, కానీ ఈ విషయములన్నిటి యందు నిన్ను సిలువ వేసుకొనవలెనని, నేను కోరుచున్నాను. ఏలయనగా నీవు దీనిని జరిగించితేనే తప్ప నీవు దేవుని యొక్క రాజ్యమును ఏ విధముగను స్వతంత్రించుకొనలేవు. ఓ, జ్ఞాపకముంచు-కొనుము మరియు దీనిని నీ పైన తీసుకొనుము మరియు ఈ విషయములయందు నిన్ను సిలువ-వేసుకొనుము.

10 మరియు నీ ప్రయత్నములలో నీ సహోదరు-లతో ఆలోచన చేయుటకు దానిని నీ పైన తీర్మానించుకొనుమని, నేను నిన్ను ఆజ్ఞాపించు-చున్నాను. ఏలయనగా ఇదిగో నీవు నీ యౌవన-మందున్నావు మరియు నీ సహోదరుల చేత పోషించబడు అవసరములో నీవు నిలిచియున్నావు, మరియు వారి ఆలోచనకు శ్రద్ధనియ్యుము.

11 ఏదైన వ్యర్థమైన మరియు మూర్ఖపు విషయము చేత నడిపించి వేయబడుటకు నిన్ను అనుమతించుకొనవద్దు, ఆ దుష్టులైన వేశ్యల

వెనుక నీ హృదయమును తిరిగి నడిపించివేయుటకు అపవాదిని అనుమతించ వద్దు. ఇదిగో నా కుమారుడా, జోరమీయులపైన నీవు ఎంత గొప్ప దుర్నీతిని తెచ్చియున్నావు. ఏలయనగా వారు నీ నడవడిని చూచినప్పుడు వారు నా మాటలయందు విశ్వసించలేదు.

12 మరియు ఇప్పుడు ప్రభువు యొక్క ఆత్మ నాతో చెప్పెను: మేలు చేయుటకు నీ సంతానమునకు ఆజ్ఞ ఇమ్ము, లేని యెడల వారు అనేకుల యొక్క హృదయములను నాశనమునకు నడిపించివేయుదురు, కాబట్టి నా కుమారుడా, నీ పాపములను, నీవు మానుమని.

13 నీ సమస్త మనస్సు, బలము. మరియు శక్తితో, ప్రభువు వైపునకు తిరుగుమని, దుర్మార్గము జరిగంచుటకు ఇక నీవు ఎవరి హృదయములను నడిపించివేయరాదని, కానీ వారి యొద్దకు తిరిగివెళ్ళి మరియు నీ పొరపాట్లను మరియు నీవు చేసిన ఆ తప్పును ఒప్పుకొనుమని నేను దేవుని భయమునందు, నిన్ను ఆజ్ఞాపించుచున్నాను.

14 ధనమును లేక ఈ లోకము యొక్క వ్యర్థమైన విషయములను కోరకుము, ఏలయనగా ఇదిగో నీవు వాటిని నీతో మోసికొని పోలేవు.

15 మరియు ఇప్పుడు నా కుమారుడా, క్రీస్తు యొక్క రాకడను గూర్చి నేను నీకు కొంత చెప్పెదను, ఇదిగో లోకము యొక్క పాపములను తీసివేయుటకు నిశ్చయముగ రాబోవు వ్యక్తి ఆయనేనని నేను నీతో చెప్పుచున్నాను, అవును రక్షణ యొక్క సంతోషవార్తలను తన జనులకు ప్రకటించుటకు అతడు వచ్చును.

16 మరియు ఇప్పుడు నా కుమారుడా; ఈ సంతోషవార్తలను, ఈ జనులకు ప్రకటించుటకు వారి మనస్సులను సిద్ధపరచుటకు లేక రక్షణ వారి యొద్దకు వచ్చునట్లు వారు, వారి సంతానము యొక్క మనస్సులను ఆయన రాకడ సమయమున వాక్యమును వినుటకు సిద్ధ పరచునట్లు, నీవు పిలువబడిన పరిచర్య ఇదే.

17 మరియు ఇప్పుడు ఈ విషయముపై నీ మనస్సుకు, నేను కొంత ఉపశమనము చేసెదను. ఇదిగో అంత ఎక్కువ ముందుగానే, ఈ క్రియలు ఎందుకు తెలియజేయబడవలెనని నీవు ఆశ్చర్యము చెందుచుండవచ్చును. ఇదిగో ఒక ఆత్మ ఆయన రాక సమయమున ఎంత విలువైనదిగా ఉండునో, అదే ఒక ఆత్మ ఈ సమయమున దేవునికి లేదా అని నేను నీతో చెప్పుచున్నాను.

18 వారి సంతానముతో పాటు, ఈజనులకు కూడ విమోచన ప్రణాళిక తెలియజేయబడుట అవసరము కాదా?

19 మన సంతానమునకు లేక ఆయన రాక యొక్క సమయము తర్వాతవలే, మనకు ఈ సంతోష వార్తలను తెలియజేయుటకు తన దేవదూతను పంపుటకు ప్రభువునకు, ఈ సమయమున సులభము కాదా?

## అధ్యాయము 40

*క్రీస్తు మనుష్యులందరి పునరుత్థానమును తెచ్చును—వారి పునరుత్థానము యొక్క దినమును ఎదురుచూచుటకు నీతిమంతులైన మృతులు పరదైసునకు మరియు దుర్మార్గులు వెలుపలి అంధకారమునకు వెళ్ళుదురు—పునరుత్థానమందు అన్ని వస్తువులు వాటి సరియైన మరియు పరిపూర్ణమైన రూపమునకు పునరుద్ధరింపబడును. సుమారు క్రీ. పూ. 74. సం.*

ఇప్పుడు నా కుమారుడా, నీతో నేను చెప్పుటకు మరికొంత ఇక్కడ ఉన్నది, ఏలయనగా మృతుల యొక్క పునరుత్థానమునుగూర్చి నీ మనస్సు కలతచెందియున్నదని నేను చూచుచున్నాను.

2 ఇదిగో క్రీస్తు యొక్క రాకడ తరువాత వరకు ఏ పునరుత్థానము లేదని—లేక ఇతర మాటలలో నేను చెప్పుచున్నాను, ఈ అశాశ్వతమైనదేదియు అమరత్వమును ధరించుకొనదని, ఈ క్షయత, అక్షయతను ధరించుకొనదని, నేను నీతో చెప్పుచున్నాను.

3 ఇదిగో ఆయన మృతుల యొక్క పునరుత్థానమును తెచ్చును, కానీ ఇదిగో నా కుమారుడా, పునరుత్థానము ఇప్పుడే కాదు; ఇప్పుడు నేను నీకు ఒక మర్మమును తెలియజేయుచున్నాను. అయినప్పటికినీ, దేవుడు తానుతప్ప ఎవడును ఎరుగని రహస్యముగ ఉంచబడిన అనేక మర్మములున్నవి, కానీ నేను తెలుసుకొనవలెనని దేవుని నుండి నేను శ్రద్ధగా

విచారించిన ఒక విషయమును నేను నీకు చూపెదను—అది పునురుత్థానమును గూర్చినది.

4 ఇదిగో మృతుల నుండి అందరు బయటికి వచ్చు ఒక సమయమున్నది, ఇప్పుడు ఈ సమయము, ఎప్పుడు వచ్చునో ఎవడును ఎరుగడు; కానీ ఆయన నియమించిన సమయమును దేవుడు ఎరుగును.

5 ఇప్పుడు మనుష్యులు మృతుల నుండి బయటికి వచ్చు ఒక సమయము లేక ఒక రెండవ సమయము లేక ఒక మూడవ సమయము ఉండునా అన్నది ప్రాముఖ్యమైనది కాదు. ఏలయనగా ఈసంగతులన్నిటినీ దేవుడు ఎరుగును: మరియు ఇది పరిస్థితియని—మృతుల నుండి అందరు లేచుటకు నియమించబడిన ఒక సమయ-మున్నదని ఎరుగుట నాకు చాలును.

6 ఇప్పుడు మరణము యొక్క సమయమునకు మరియు పునరుత్థానము యొక్క సమయమునకు మధ్య ఒక ఎడము ఉండుట అవసరము.

7 మరియు ఇప్పుడు మరణము యొక్క ఈ సమయము నుండి పునరుత్థానము కొరకు నియమించబడిన సమయము వరకు, మనుష్యుల యొక్క ఆత్మలకు ఏమి జరుగునో, నేను విచారించెదను.

8 ఇప్పుడు లేచుటకు మనుష్యులకు నియమించ-బడిన ఒక సమయము కంటే ఎక్కువ ఉన్నదా, అనునది ప్రాముఖ్యమైనది కాదు. ఏలయనగా అందురు ఒక్కసారే మరణించరు మరియు ఇది ప్రాముఖ్యము కాదు. దేవునికి అంతయు ఒక్క దినమువలే ఉన్నది; మరియు మనుష్యులకు మాత్రమే కాలము కొలువబడును.

9 కాబట్టి మృతుల నుండి వారు లేచుటకు, ఒక సమయము మనుష్యులకు నియమించబడి యున్నది మరియు మరణము యొక్క సమయము-నకు మరియు పునరుత్థానమునకు మధ్య ఒక ఎడమున్నది మరియు ఇప్పుడు సమయము యొక్క ఈ ఎడమును గూర్చి, మనుష్యుల యొక్క ఆత్మలకు, ఏమి జరుగునో అదియే నేను, ప్రభువు నుండి తెలుసుకొనుటకు శ్రద్ధగా విచారించినది: మరియు నేను ఎరిగిన విషయము ఇదియే.

10 మరియు అందరును లేచు సమయము వచ్చినప్పుడు, మనుష్యునికి నియమించబడిన అన్ని సమయములను దేవుడు ఎరుగునని వారు తెలుసుకొందురు.

11 ఇప్పుడు మరణము మరియు పునరుత్థానము మధ్య ఆత్మ యొక్క స్థితిని గూర్చి—ఇదిగో మనుష్యులందరి యొక్క ఆత్మలు ఈ అశాశ్వతమైన శరీరము నుండి వారు వెడలిపోయిన వెంటనే, అవును మనుష్యులందరి యొక్క ఆత్మలు అవి మంచివే కాని లేక చెడ్డవే కాని వారికి జీవమును అనుగ్రహించిన ఆ దేవుని యొద్దకు, ఇంటికి తీసుకొనిపోబడునని, నాకు ఒక దేవదూత ద్వార తెలియజేయబడెను.

12 మరియు అప్పుడు ఇది జరుగును, నీతి-మంతులైన వారి యొక్క ఆత్మలు పరదైసు అని పిలువబడిన సంతోషము యొక్క స్థితి, విశ్రాంతి యొక్క స్థితి, సమాధానము యొక్క స్థితిలోనికి చేర్చుకొనబడును. అక్కడ వారు, వారి సమస్త ఇబ్బందుల నుండి మరియు వారి సమస్త చింత మరియు దుఃఖము నుండి విశ్రాంతి పొందుదురు.

13 మరియు అప్పుడు ఇది జరుగును దుర్మార్గుల యొక్క ఆత్మలు, అవును చెడు అయిన వారు—ఏలయనగా ఇదిగో వారు ప్రభువు యొక్క ఆత్మ యొక్క ఏ భాగమును లేక పాలు లేక యున్నారు. ఏలయనగా ఇదిగో, వారు మేలును కాక, కీడును కోరుకొందురు. కాబట్టి అపవాది యొక్క ఆత్మ వారి యందు ప్రవేశించెను: మరియు వారి ఇంటిని స్వాధీనపరచుకొనెను—మరియు వీరు వెలుపల అంధకారములోనికి గెంటి వేయబడుదురు, అక్కడ, ఏడ్పు మరియు రోదన మరియు పండ్లు-కొరకుటయు ఉండును, మరియు ఇది అపవాది యొక్క చిత్తమును బట్టి బందీలుగా కొనిపోబడి, వారి స్వంత దుర్నీతి యొక్క కారణము చేతనై యున్నది.

14 ఇప్పుడు దుర్మార్గుల ఆత్మల యొక్క స్థితి, ఇది. అవును అంధకారమందు మరియు భయంకరమైన మరియు భీతి గొలిపించు ఒక స్థితి, ఏలయనగా దేవుని ఉగ్రత యొక్క తీక్షణమైన ఆగ్రహము వారి-పైన ఉండెను. ఆ విధముగ వారి పునరుత్థానము యొక్క సమయము వరకు వారు ఈ స్థితి యందు మరియు నీతిమంతులు పరదైసునందు నిలిచి-యుందురు.

15 ఇప్పుడు పునరుత్థానమునకు ముందు

ఆత్మ యొక్క ఈ సంతోషమైన స్థితి మరియు
ఈ దౌర్భాగ్యమైన స్థితి, ఇది ఒక మొదటి
పునరుత్థానము అని గ్రహించియున్న వారు
కొందరున్నారు. అవును చెప్పబడిన మాటల
ప్రకారము ఆత్మ లేక ఆత్మ యొక్క లేచుట మరియు
సంతోషము లేక దౌర్భాగ్యమునకు వారు
అప్పగించబడుట ఒక పునరుత్థానము అని
పిలువబడవచ్చునని నేను ఒప్పుకొనుచున్నాను.
16 మరియు ఇదిగో ఒక మొదటి పునరుత్థాన-
మున్నదని మృతుల నుండి క్రీస్తు యొక్క
పునరుత్థానము వరకు ఉండిన లేక ఉన్న లేక
ఉండు వారందరి యొక్క ఒక పునరుత్థానమని
అది తిరిగి చెప్పబడియుండెను.
17 ఇప్పుడు ఈ మాదిరిని చెప్పబడిన, ఈ మొదటి
పునరుత్థానము ఆత్మల యొక్క పునరుత్థానము
మరియు సంతోషము లేక దౌర్భాగ్యమునకు వారి
అప్పగింత అగునని మనము తలంచము, దాని
అర్థము ఇదియని మీరు తలంచలేరు.
18 ఇదిగో కాదని, నేను మీతో చెప్పుచున్నాను.
అయితే దాని అర్థము ఆదాము యొక్క దినముల
నుండి క్రీస్తు యొక్క పునరుత్థానము వరకు ఉన్న
వారి యొక్క శరీరముతో ఆత్మ యొక్క తిరిగి
కలయుటయై యున్నది.
19 ఇప్పుడు చెప్పబడిన వారి యొక్క ఆత్మలు
మరియు శరీరములు, దుర్మార్గులు మరియు నీతి-
మంతులు ఒక్కసారే తిరిగి కలయుదురో లేదో
నేను చెప్పను, వారందరు బయటికి వత్తురని లేక
ఇతర మాటలలో వారి పునరుత్థానము క్రీస్తు
యొక్క పునరుత్థానము తరువాత, మరణించు వారి
యొక్క పునరుత్థానమునకుముందు జరుగునని
నేను చెప్పుట చాలును.
20 ఇప్పుడు నా కుమారుడా, వారి
పునరుత్థానము క్రీస్తు యొక్క పునరుత్థానము
సమయమున వచ్చునని, నేను చెప్పుట లేదు.
కానీ ఇదిగో క్రీస్తు యొక్క పునరుత్థానము మరియు
పరలోకములోనికి ఆయన ఆరోహణ సమయమున
నీతిమంతుల యొక్క ఆత్మలు మరియు శరీరములు
తిరిగి కలిసినవని అది నా అభిప్రాయముగా నేను
ఇచ్చియున్నాను.
21 కానీ అది, ఆయన పునరుత్థానము
సమయమున లేక తరువాతనాయని నేను చెప్పను:
కానీ ఇంత మట్టుకు నేను చెప్పుచున్నాను,
మరణము మరియు పునరుత్థానము మధ్య
మరియు సంతోషము లేక దౌర్భాగ్యము నుండి
మృతులు బయటికి వచ్చి మరియు ఆత్మ మరియు
శరీరము రెంటితో తిరిగి కలసి మరియు వారి
క్రియలను బట్టి తీర్పుతీర్చబడుటకు దేవుని
యెదుట నిలువబడుటకు తేబడుటకు, దేవుని
చేత నియమించబడిన సమయము వరకు, ఒక
ఎడమున్నది.
22 అవును ఇది ప్రవక్తల యొక్క నోళ్ళ ద్వార
చెప్పబడిన, ఆ వస్తువుల యొక్క పునఃస్థాపనను
తెచ్చును.
23 ఆత్మ శరీరమునకు పునఃస్థాపించబడును
మరియు శరీరము ఆత్మకు, అవును మరియు ప్రతి
అవయవము మరియు కీలు దాని శరీరమునకు
పునఃస్థాపించబడును, మరిముఖ్యముగా తల
యొక్క ఒక వెంట్రుక కూడ, నశించిపోదు కానీ
సమస్త వస్తువులు వాటి సరియైన మరియు
పరిపూర్ణ రూపమునకు పునఃస్థాపించబడును.
24 మరియు ఇప్పుడు నా కుమారుడా, ప్రవక్తల
యొక్క నోళ్ళ ద్వార చెప్పబడిన పునఃస్థాపన ఇదే.
25 మరియు అప్పుడు నీతిమంతులు దేవుని
యొక్క రాజ్యములో ప్రకాశించెదరు.
26 కానీ ఇదిగో దుర్మార్గులకు ఒక భయంకరమైన
మరణము వచ్చును, ఏలయనగా వారు నీతి
యొక్క విషయములకు సంబంధించిన సంగతుల
విషయమై మరణించియున్నారు. ఏలయనగా వారు
అపవిత్రులు మరియు అపవిత్రమైనదేదియు దేవుని
రాజ్యమును స్వతంత్రించుకొనలేదు. కానీ వారు
బయటికి గెంటి వేయబడిరి, మరియు చెడ్డవైన వారి
శ్రమలు లేక వారి క్రియల యొక్క ఫలములను
తినుటకు అప్పగించబడియున్నారు మరియు వారు
ఒక చేదైన గిన్నెయొక్క మడ్డిని త్రాగుదురు.

## అధ్యాయము 41

*పునరుత్థానమందు మనుష్యులు అంతము లేని సంతోషము లేక అంతము లేని దౌర్భాగ్యము యొక్క స్థితికి లేచి వచ్చెదరు—దుర్మార్గము ఎన్నడును సంతోషము కాదు—శరీర సంబంధులైన మనుష్యులు, లోకమందు దేవుడు లేక-యున్నారు—అశాశ్వతమందు సంపాదించుకొన్న*

*స్వభావములు మరియు గుణములను, ప్రతీ మనుష్యుడు పునరుత్థానమందు తిరిగి పొందును. సుమారు క్రీ. పూ. 74. సం.*

మరియు ఇప్పుడు నా కుమారుడా, చెప్పబడిన దాని యొక్క పునఃస్థాపనను గూర్చి చెప్పవలసినది కొంత నేను కలిగియున్నాను. ఏలయనగా ఇదిగో కొందరు లేఖనములను మెలిపెట్టియున్నారు మరియు ఈ విషయమును బట్టి దూరముగా దారి త్రిప్పిపోయియున్నారు, మరియు ఈ విషయమును గూర్చి నీ మనస్సు కూడ, కలత చెందియున్నదని నేను చూచుచున్నాను, కానీ ఇదిగో నేను దానిని నీకు వివరించెదను.

2 నా కుమారుడా, దేవుని యొక్క న్యాయమును బట్టి పునఃస్థాపన యొక్క ప్రణాళిక అవశ్యమైయున్నదని, నేను నీతో చెప్పుచున్నాను, ఏలయనగా అన్ని వస్తువులు వాటి సరియైన క్రమమునకు పునఃస్థాపించబడుట అవశ్యమైయున్నది, ఇదిగో క్రీస్తు యొక్క శక్తి మరియు పునరుత్థానమును బట్టి మనుష్యుని యొక్క ఆత్మ, దాని శరీరమునకు పునఃస్థాపించబడవలెను. మరియు శరీరము యొక్క ప్రతి భాగము దానికి పునఃస్థాపించబడుట అవశ్యము మరియు న్యాయమై యున్నది.

3 మరియు మనుష్యులు వారి క్రియలను బట్టి తీర్పు తీర్చబడుట, దేవుని యొక్క న్యాయమును బట్టి అవశ్యమైయున్నది మరియు ఈ జీవితమందు వారి క్రియలు మంచివైన మరియు వారి హృదయముల యొక్క కోరికలు మంచివైన యెడల వారు కూడ, అంత్య దినమున మంచిదైన దానికి పునఃస్థాపించబడవలెను.

4 మరియు వారి క్రియలు చెడ్డవైన యెడల చెడు నిమిత్తము, వారు వారికి పునఃస్థాపించబడవలెను, కాబట్టి అన్ని వస్తువులు తమ సరియైన క్రమమునకు పునఃస్థాపించబడవలెను, ప్రతి వస్తువు దాని ప్రకృతి సిద్ధమైన ఆకారమునకు—అశాశ్వతము, అమరత్వమునకు, క్షయత, అక్షయతకు లేపబడును—ఒకవైపున ఒకడు అంతము లేని సంతోషమునకు దేవుని యొక్క రాజ్యమును స్వతంత్రించుకొనుటకు లేక ఇంకొకడు రెండవ వైపున అంతము లేని దౌర్భాగ్యమునకు అపవాది యొక్క రాజ్యమును స్వతంత్రించుకొనుటకు లేపబడును.

5 సంతోషము కొరకు అతని కోరికలను బట్టి సంతోషమునకు లేక మేలు కొరకు అతని కోరికలను బట్టి మేలునకు ఒకడు లేపబడును మరియు మరియొకడు అతని చెడు కోరికలను బట్టి కీడునకు. ఏలయనగా దినమంతయు కీడు చేయుటకు అతడు కోరియుండి రాత్రి వచ్చినపుడు కూడ అతడు అట్లే, అతని కీడు యొక్క బహుమానమును పొందును.

6 మరియు మరొక వైపున అది ఆలాగునే, అతడు తన పాపముల విషయమై పశ్చాత్తాపము పొంది మరియు అతని దినముల యొక్క అంతము వరకు నీతిని కోరిన యెడల కూడ అతడు అట్లే నీతి కొరకు బహుమానమును పొందును.

7 ప్రభువు వలన విమోచింపబడిన వారు వీరే, అవును వెలుపలకు తీయబడిన అంధకారము యొక్క అంతము లేని రాత్రి నుండి విడిపించబడిన వారు వీరే, మరియు ఆవిధముగ వారు నిలువబడుదురు లేక పడిపోదురు. ఏలయనగా ఇదిగో మేలు చేయుటకు లేక కీడు చేయుటకు వారు వారి యొక్క స్వంత న్యాయాధిపతులైయున్నారు.

8 ఇప్పుడు దేవుని యొక్క తీర్పులు మార్చబడవు, కాబట్టి ఇష్టపడువాడు దానియందు నడచి మరియు రక్షింపబడునట్లు మార్గము సిద్ధపరచబడినది.

9 మరియు ఇప్పుడు ఇదిగో నా కుమారుడా, పాపము చేయుటకు నీవు ఇంత వరకు తెగించినట్లు, సిద్ధాంతము యొక్క ఆ అంశములపైన నీ దేవునికి వ్యతిరేకముగ మరియొక, నేరము చేయుటకు తెగించవద్దు.

10 పునరుత్థానమును గూర్చి చెప్పబడియున్నది, కావున నీవు పాపము నుండి సంతోషమునకు పునఃస్థాపించబడుదువని తలంచవద్దు. ఇదిగో నేను, నీతో చెప్పుచున్నాను దుర్మార్గము ఎన్నడును సంతోషము కాలేదు.

11 మరియు ఇప్పుడు నా కుమారుడా, ప్రకృతి సంబంధమైన స్థితి లేదా నేను చెప్పుచున్న, ఒక శరీర సంబంధమైన స్థితిలోఉన్న మనుష్యులందరు, ఘోర దుష్టత్వమందు మరియు దుర్నీతి బంధకములందు ఉన్నారు; వారు లోకమందు దేవుడు లేక యున్నారు. మరియు వారు దేవుని యొక్క స్వభావమునకు వ్యతిరేకముగ వెళ్ళియున్నారు.

కాబట్టి వారు సంతోషము యొక్క స్వభావమునకు వ్యతిరేకమైన ఒక స్థితి యందున్నారు.

12 మరియు ఇప్పుడు ఇదిగో పునరుత్థానమను మాటకు అర్థము ప్రకృతి సంబంధమైన స్థితి యందున్న ఒక వస్తువును తీసుకొని, ప్రకృతికి వ్యతిరేకమైన స్థితి యందు దానిని ఉంచుట లేక దానిని దానిస్వభావమునకు వ్యతిరేకమైన ఒక స్థితి యందు ఉంచుటయా?

13 ఓ నా కుమారుడా, పరిస్థితి ఇది కాదు. కాని పునరుత్థానము యొక్క అర్థము చెడుకు, చెడు లేక శరీర సంబంధమైన దానికి, శరీర సంబంధమైన దానిని లేక అపవాది సంబంధమైన దానికి, అపవాది సంబంధమైన దానిని—మంచిదైన దానికి, మంచి దానిని. నీతియైన దానికి, నీతియైన దానిని, న్యాయమైన దానికి, న్యాయమైన దానిని, కనికరముగల దానికి, కనికరముగల దానిని తిరిగి కూర్చుటయై యున్నది.

14 కాబట్టి నా కుమారుడా, నీవు, నీ సహోదరులకు కనికరము గలిగియుండునట్లు చూచుకొనుము, న్యాయముగా వ్యవహరించుము నీతిగా తీర్పు తీర్చుము, మరియు నిరంతరము మేలు చేయుము: మరియు నీవు ఈ క్రియలన్నిటినీ చేసిన యెడల అప్పుడు నీవు నీ బహుమానమును పొందెదవు. అవును నీవు కనికరమును, నీకు తిరిగి పునఃస్థాపించబడి కలిగియుందువు. నీవు, నీకు న్యాయము తిరిగి పునఃస్థాపించబడి కలిగియుందువు. నీవు, నీకు పునఃస్థాపించబడిన ఒక న్యాయమైన తీర్పును తిరిగి కలిగియుందువు. మరియు నీవు తిరిగి నీకు బహుమానముగా ఇయ్యబడిన మంచిని కలిగియుందువు.

15 ఏలయనగా నీవు బయటికి పంపినదే, నీకు తిరిగి వచ్చును: మరియు పునఃస్థాపించబడును. కాబట్టి పునఃస్థాపన అనుమాట ఎక్కువ సంపూర్ణముగా పాపిని ఖండించును: మరియు ఏమాత్రము అతనిని నీతిమంతునిగా తీర్పుతీర్చదు.

## అధ్యాయము 42

*పశ్చాత్తాపము పొంది మరియు దేవుని సేవించుటకు మనుష్యుని శక్తిమంతుని చేయుటకు అశాశ్వతత్వము, ఒక పరిశీలన సమయము—పతనము సమస్త మనుష్యజాతి పైన ఐహికమైన మరియు ఆత్మ సంబంధమైన మరణమును తెచ్చెను—విమోచన పశ్చాత్తాపము ద్వారా వచ్చును—లోకము యొక్క పాపముల నిమిత్తము, దేవుడు తానే ప్రాయశ్చిత్తఃము చేయును—కనికరము పశ్చాత్తాపము పొందు వారి కొరకైయున్నది—మిగిలిన వారందరు దేవుని యొక్క న్యాయమునకు లోబడి యున్నారు—కనికరము, ప్రాయశ్చిత్తఃము కారణముగా వచ్చును—నిజముగా పశ్చాత్తాపము పొందిన వారు మాత్రమే, రక్షింపబడుదురు. సుమారు క్రీ. పూ. 74. సం.*

మరియు ఇప్పుడు నా కుమారుడా, నీ మనస్సును కలత పరచుచున్నది, మరికొంత ఉన్నదని నేను చూచుచున్నాను. అది నీవు గ్రహించ లేక యున్నావు—అది పాపి యొక్క శిక్ష యందు దేవుని యొక్క న్యాయమును గూర్చియైయున్నది, ఏలయనగా పాపి ఒక దౌర్భాగ్యపు స్థితికి అప్పగించబడుట అన్యాయమని తలంచుటకు నీవు ప్రయత్నించుచున్నావు.

2 ఇప్పుడు ఇదిగో నా కుమారుడా, నేను ఈ సంగతిని నీకు తెలియజేసెదను. ఏలయనగా ఇదిగో ప్రభువైన దేవుడు మన మొదటి తల్లిదండ్రులను తీయబడిన, ఆ నేలను దున్నుటకు, ఏదేను తోటనుండి బయటికి పంపిన తరువాత—అవును ఆయన మనుష్యుని బయటికి తీసివేసెను; మరియు ఆయన ఏదేను తోట యొక్క తూర్పు అంచున కెరూబులను, జీవవృక్షమును కాయుటకు అన్ని వైపుల తిరుగు ఒక మండుచున్న ఖడ్గములను ఉంచెను.

3 ఇప్పుడు మంచి మరియు చెడులను ఎరిగి మనుష్యుడు దేవునివలే ఆయెను అనిమనము చూచుచున్నాము: మరియు అతడు తన చేతిని ముందుకు చాచి మరియు జీవవృక్షము నుండి కూడ తీసికొని మరియు తిని మరియు నిత్యము జీవించునేమోయని అతడు ఆ ఫలమును తినకూడదని, ప్రభువైన దేవుడు కెరూబులను మరియు మండుచున్న ఖడ్గములను ఉంచెను.

4 మరియు ఆ విధముగ పశ్చాత్తాపము పొందుటకు మనుష్యునికి అనుగ్రహించబడిన ఒక సమయమున్నదని మనము చూచుచున్నాము, అవును ఒక పరిశీలన సమయము పశ్చాత్తాపము

పొంది మరియు దేవుని సేవించుటకు ఒక సమయము.
5 ఏలయనగా ఇదిగో ఆదాము వెంటనే తన
చేతిని ముందుకు చాచియుండి మరియు జీవ-వృక్షము యొక్క ఫలమును తినిన యెడల దేవుని యొక్క వాక్యమును బట్టి పశ్చాత్తాపము కొరకు ఎట్టి సమయము లేక, అతడు నిత్యము జీవించే వాడు. అవును మరియు దేవుని యొక్క వాక్యము కూడ, వ్యర్థమైయుండును; మరియు రక్షణ యొక్క గొప్ప ప్రణాళిక నిష్ఫలము చేయబడి యుండును.
6 కానీ ఇదిగో మనుష్యునికి మరణించ-
వలెనని నియమించబడెను — కాబట్టి వారు జీవవృక్షము నుండి కొట్టివేయబడియున్నారు. కావున వారు భూముఖము నుండి కొట్టివేయబడ-వలసియున్నది — మరియు మనుష్యుడు శాశ్వతముగా తప్పిపోయెను. అవును వారు పడి-పోయిన మనుష్యులయ్యెను.
7 మరియు ఇప్పుడు మన మొదటి తల్లిదండ్రులు
ప్రభువు యొక్క సన్నిధి నుండి ఐహికముగ మరియు ఆత్మసంబంధముగా కొట్టి వేయబడిరని దీని ద్వార నీవు చూచుచున్నావు మరియు ఆ విధముగ వారి స్వంత చిత్తమును బట్టి వెంబడించుటకు వారు లోబడిన వారైరి, అని మనము చూచుచున్నాము.
8 ఇప్పుడు ఇదిగో మనుష్యుడు ఈ ఐహిక
మరణము నుండి రక్షించబడుట ప్రయోజనకరము కాదు. ఏలయనగా అది సంతోషము యొక్క గొప్ప ప్రణాళికను నాశనము చేయును.
9 కాబట్టి ఆత్మ ఎన్నడును మరణించలేదు,
మరియు పతనము సమస్త మానవజాతిపైన ఒక ఆత్మీయ మరణము మరియు ఒక ఐహికమైనది కూడ తెచ్చియుండెను. అనగా వారు ప్రభువు యొక్క సన్నిధి నుండి కొట్టివేయబడిరి, కావున మానవజాతి ఈ ఆత్మీయ మరణము నుండి రక్షింపబడుట అవసరమైయున్నది.
10 కాబట్టి స్వభావ సిద్ధముగ వారు శరీర-
సంబంధులుగ ఇంద్రియ సుఖాసక్తులుగా మరియు అపవాది సంబంధులుగా అయిరి. కావున, ఈ పరిశీలన స్థితి వారి కొరకు ఒక పరిశీలనా స్థితి ఆయెను, అది ఒక సిద్ధపాటు స్థితి ఆయెను.
11 మరియు ఇప్పుడు నా కుమారుడా, జ్ఞాపక-
ముంచుకొనుము. అది విమోచనా ప్రణాళికను బట్టి కాని యెడల, (దానిని ప్రక్కకు పెట్టిన) వారు మరణించిన వెంటనే వారి ఆత్మలు ప్రభువు యొక్క సన్నిధి నుండి కొట్టివేయబడిన వారై దురావస్థలో ఉండేవి.
12 మరియు ఇప్పుడు అతని స్వంత
అవిధేయతను బట్టి మనుష్యుడు తనపై తెచ్చు-కొనిన ఈ పడిపోయిన స్థితి నుండి, మనుష్యు-లను రక్షించుటకు ఏ సాధనము లేకుండెను.
13 కాబట్టి న్యాయమును బట్టి ఈ పరిశీలన స్థితి,
అవును ఈ సిద్ధపాటు స్థితి యందు మనుష్యుల పశ్చాత్తాపము యొక్క షరతులపైన తప్ప, విమోచన ప్రణాళిక తేబడదు. ఏలయనగా ఈ షరతుల నిమిత్తము తప్ప అది న్యాయము యొక్క పనిని నాశనము చేస్తే తప్ప, కనికరము ఫలమును పొందదు. ఇప్పుడు న్యాయము యొక్క పని నాశనము చేయబడదు. అట్లయిన, దేవుడు, దేవునిగా ఉండుట మానును.
14 మరియు ఆ విధముగ సమస్త మానవజాతి
పడిపోయెనని మరియు వారు న్యాయము యొక్క పట్టు నందు ఉండిరని మనము చూచుదుము, అంతేకాకుండ ఆయన సన్నిధి నుండి శాశ్వతముగా కొట్టివేయబడుటకు వారిని అప్పగించిన దేవుని యొక్క న్యాయము.
15 మరియు ఇప్పుడు ఒక ప్రాయశ్చిత్తఃము చేయ-
బడితేనే తప్ప కనికరము యొక్క ప్రణాళిక తేబడదు. కాబట్టి కనికరము యొక్క ప్రణాళికను తెచ్చుటకు, న్యాయము యొక్క అక్కరలను సంతృప్తిపరచుటకు, దేవుడు, ఒక పరిపూర్ణ న్యాయమైన దేవుడు మరియు ఒక కనికరము గల దేవునిగా కూడ ఉండునట్లు, దేవుడు తానే లోకము యొక్క పాపముల కొరకు ప్రాయశ్చిత్తఃము చేయును.
16 ఇప్పుడు ఒక శిక్ష ఉంటేనే తప్ప, మనుష్యు-
లకు పశ్చాత్తాపము రాదు. ఆ శిక్ష కూడ ఆత్మ యొక్క జీవమువలే, నిత్యమై సంతోషము యొక్క ప్రణాళికకు వ్యతిరేకముగ ఉంచబడినది. ఆ సంతోషము ఆత్మ యొక్క జీవమువలే శాశ్వతమై-యుండెను.
17 ఇప్పుడు అతడు పాపము చేసియుంటేగాని
ఒక మనుష్యుడు ఎట్లు పశ్చాత్తాపము పొంద-

గలడు? ఏ ధర్మశాస్త్రము లేనియెడల అతడెట్లు పాపము చేయగలడు? ఒక శిక్ష లేకుండా, ఒక ధర్మశాస్త్రమెట్లుండగలదు?

18 ఇప్పుడు ఒక శిక్ష విధించబడినది, మరియు ఒక న్యాయమైన ధర్మశాస్త్రము ఇవ్వ బడినది, అది మనస్సాక్షి యొక్క పశ్చాత్తాపమును మనిషికి తెచ్చినది.

19 ఇప్పుడు ఒక మనుష్యుడు; హత్యచేసిన యెడల, అతడు మరణించవలెను. అని ఏ చట్టము ఇవ్వబడని యెడల అతడు హత్యచేసిన యెడల అతడు మరణించునని అతడు భయపడునా?

20 మరియు ఇంకను, పాపమునకు వ్యతిరేకముగా, ఏ ధర్మశాస్త్రము ఇవ్వబడని యెడల, పాపము చేయుటకు మనుష్యులు భయపడరు.

21 మరియు ఏ ధర్మశాస్త్రము ఇవ్వబడని యెడల మనుష్యులు పాపము చేసిన యెడల, న్యాయము లేక, కనికరము ఏమి చేయగలిగి యుండును, ఏలయనగా అవి ప్రాణిపై ఎట్టి దావా కలిగిలేవు.

22 కానీ ఒక ధర్మశాస్త్రము ఇవ్వబడినది మరియు ఒక శిక్ష విధించబడినది, మరియు పశ్చాత్తాపము అనుగ్రహించబడినది, ఆ పశ్చాత్తాపమును, కనికరము దావా వేయును, లేని యెడల న్యాయము ప్రాణిపై దావావేయును మరియు ఆ ధర్మ-శాస్త్రమును నెరవేర్చును; మరియు ధర్మశాస్త్రము శిక్షను విధించును. అట్లు, కాని యెడల న్యాయము యొక్క పనులు నాశనము చేయబడును; మరియు దేవుడు దేవునిగా ఉండుట మానును.

23 కానీ దేవుడు, దేవునిగా ఉండుట మానడు. మరియు కనికరము పశ్చాత్తాపపడు వారిపై దావా వేయును మరియు కనికరము ప్రాయశ్చిత్తఃమును బట్టి వచ్చును: మరియు ప్రాయశ్చిత్తఃము మృతుల పునరుత్థానమును తెచ్చును: మరియు మృతుల పునరుత్థానము మనుష్యులను తిరిగి దేవుని యొక్క సన్నిధిలోనికి తెచ్చును; మరియు ఆ విధముగ వారు ధర్మశాస్త్రము మరియు న్యాయము ప్రకారము వారి క్రియలను బట్టి తీర్పు తీర్చబడుటకు ఆయన సన్నిధిలోనికి పునఃస్థాపించబడిరి.

24 ఏలయనగా ఇదిగో న్యాయము అతని అక్కర-లన్నిటినీ వినియోగించును మరియు కనికరము కూడ, ఆమె స్వంతమైన వాటిన్నిటినీ కోరును. మరియు ఆ విధముగ నిజముగ పశ్చాత్తాపము-గలవారు తప్ప ఎవరును రక్షింపబడరు.

25 ఏమి, కనికరము న్యాయమును దోచు-కొనునని మీరను కొనుచున్నారా? నేను నీతో చెప్పుచున్నాను లేదు రవంత కూడ కాదు; అట్లయిన దేవుడు దేవునిగా ఉండక మానును.

26 మరియు ఆ విధముగ లోకము యొక్క పునాది వేసినప్పటి నుండి సిద్ధము చేయబడిన ఆయన యొక్క గొప్ప మరియు నిత్య సంకల్పములను దేవుడు జరుగజేయును: మరియు మనుష్యుల యొక్క రక్షణ మరియు విమోచన మరియు వారి నాశనము మరియు దౌర్భాగ్యము కూడ వచ్చును.

27 కాబట్టి నా కుమారుడా, రావలెనని కోరు వాడు వచ్చి మరియు జీవజలములను ఉచితముగ పుచ్చుకొనవలెను: మరియు రాని వాడు వచ్చుటకు బలవంతము చేయబడడు. కానీ అంత్యదినమున అతని పనులను బట్టి అతనికి పునఃస్థాపించ-బడును.

28 అతడు చెడును చేయగోరి మరియు అతని దినముల యందు పశ్చాత్తాపము పొందియుండని యెడల, ఇదిగో దేవుని యొక్క పునఃస్థాపన ప్రకారము, అతనికి చెడు చేయబడును.

29 మరియు ఇప్పుడు నా కుమారుడా, ఈ సంగతులు నిన్ను ఇక ఏ మాత్రము కష్టపెట్ట-నియ్యకుమని నేను కోరుచున్నాను: మరియు మిమ్ములను పశ్చాత్తాపమునకు తెచ్చు ఆ కష్టముతో, నీ పాపములు మాత్రము నిన్ను కష్టపెట్టనిమ్ము.

30 ఓ నా కుమారుడా, నీవు ఇక ఏ మాత్రము దేవుని యొక్క న్యాయమును తిరస్కరించరాదని నేను కోరుచున్నాను. దేవుని యొక్క న్యాయమును తిరస్కరించుట ద్వార, నీ పాపముల విషయమై, అతి చిన్న అంశములో కూడ, మిమ్ములను సమర్థించు కొనుటకు ప్రయత్నించవద్దు. కానీ దేవుని యొక్క న్యాయము మరియు ఆయన కనికరము మరియు ఆయన దీర్ఘ శాంతము, నీ హృదయమందు పూర్తి అధికారమును కలిగి యుండనిమ్ము, మరియు అది నిన్ను వినయమందు ధూళికి నిన్ను క్రిందికి తేనిమ్ము.

31 మరియు ఇప్పుడు ఓ నా కుమారుడా, ఈ జనులకు వాక్యమును బోధించుటకు నీవు దేవుని వలన పిలువబడితివి మరియు ఇప్పుడు నా కుమారుడా, నీ మార్గమున వెళ్లుము. నీవు ఆత్మ-లను పశ్చాత్తాపమునకు తెచ్చునట్లు కనికరము

యొక్క గొప్ప ప్రణాళిక వారిపైన దావా కలిగి-యుండునట్లు సత్యము మరియు నిశ్చలముగా వాక్యమును ప్రకటించుము, మరియు దేవుడు నా మాటల ప్రకారము కూడ, నీకు దయచేయును గాక. ఆమేన్.

## అధ్యాయము 43

*ఆల్మా మరియు అతని కుమారులు వాక్యమును బోధింతురు—జోరమీయులు మరియు ఇతర నీఫైయుల అసమ్మతి వారు లేమనీయులగుదురు—లేమనీయులు నీఫైయులకు వ్యతిరేకముగ యుద్ధమునకు వత్తురు—మొరోనై, నీఫైయులతో సంరక్షక కవచములను ధరింపజేయును—ప్రభువు, ఆల్మాకు, లేమనీయుల యొక్క యుద్ధ తంత్రమును తెలియజేయును—నీఫైయులు తమ ఇండ్లను, స్వేచ్ఛను, కుటుంబములను మరియు మతమును సంరక్షించుకొందురు—మొరోనై మరియు లీహై యొక్క సైన్యములు, లేమనీయు-లను చుట్టును. సుమారు క్రీ. పూ. 74. సం.*

మరియు ఇప్పుడు ఇది జరిగెను, ఆల్మా యొక్క కుమారులు జనుల మధ్య వారికి వాక్యమును ప్రకటించుటకై ముందుకు వెళ్ళిరి, మరియు ఆల్మా కూడ, తాను విశ్రాంతి పొందకపోయెను మరియు అతడు కూడ ముందుకు వెళ్ళెను.

2 ఇప్పుడు వారు వాక్యమును మరియు సత్యమును, ప్రవచనము మరియు ప్రకటన యొక్క ఆత్మను బట్టి బోధించిరని తప్ప, మనము వారి బోధను గూర్చి మరేమియు చెప్పము మరియు వారు పిలువబడిన దేవుని యొక్క పరిశుద్ధ క్రమము చొప్పున వారు బోధించిరి.

3 మరియు ఇప్పుడు నేను న్యాయాధిపతుల పరిపాలన యొక్క పదునెనిమిదవ సంవత్సర-మందు నీఫైయులు మరియు లేమనీయుల మధ్య యుద్ధముల యొక్క ఒక వృత్తాంతమునకు తిరిగి వెళ్ళెదను.

4 ఏలయనగా ఇదిగో ఇది జరిగెను, జోరమీయులు, లేమనీయులైరి, కాబట్టి పదునెనిమిదవ సంవత్సరము యొక్క ప్రారంభములో, లేమనీయులు వారిపైకి వచ్చుచున్నారని నీఫైయులు చూచిరి, కాబట్టి వారు యుద్ధమునకు సన్నాహములు చేసిరి, మరి-ముఖ్యముగా వారు జెర్షోన్ యొక్క దేశమందు వారిసైన్యములతో సమావేశమైరి.

5 మరియు ఇది జరిగెను, లేమనీయులు వారి వేలమందితో వచ్చిరి, మరియు వారు జోరమీయుల యొక్క దేశమైన ఆంటియోనమ్ యొక్క దేశము-లోనికి వచ్చిరి: మరియు జారహెమ్న అను పేరు-గల ఒక మనుష్యుడు వారి నాయకుడైయుండెను.

6 మరియు ఇప్పుడు ఏలయనగా వారికి అమలేకీయులు, వారు లేమనీయుల కంటే అధిక దుర్మార్గమైన మరియు హత్యా స్వభావము కలిగిన వారైయుండిరి. కాబట్టి జారహెమ్న, లేమనీయుల-పైన ముఖ్య అధికారులను నియమించెను; మరియు వారందరు అమలేకీయులు మరియు జోరమీయులు.

7 ఇప్పుడు అతని ప్రణాళికల యొక్క సఫలము-నకు, అతడు వారిని విధేయతలోనికి తేగలుగునట్లు నీఫైయుల యెడల, వారి ద్వేషమును, అతడు కాపాడునట్లు దీనిని అతడు చేసెను.

8 ఏలయనగా ఇదిగో అతని ప్రణాళికలు లేమనీయులను, నీఫైయులకు వ్యతిరేకముగ కోపమునకు పురిగొలుపుటకై యుండెను, అతడు వారి పైన గొప్ప అధికారమును అన్యాయముగ సంపాదించునట్లు మరియు వారిని దాస్యము-లోనికి తెచ్చుట ద్వార అతడు నీఫైయులపైన అధికారము సంపాదించునట్లు కూడ దీనిని అతడు చేసెను.

9 మరియు ఇప్పుడు వారు, నీఫైయుల యొక్క ప్రణాళికలు, వారి భూములను మరియు వారి గృహములను మరియు వారి భార్యలను మరియు వారి పిల్లలను, వారి శత్రువుల యొక్క చేతులలో నుండి కాపాడుకొనునట్లు, వారి హక్కులను మరియు వారి విశేషాధికారములను అవును మరియు వారి స్వేచ్ఛను కూడ, వారి కోరికల ప్రకారము వారు దేవుని ఆరాధించగలుగునట్లు కాపాడుకొనుటకైయుండెను.

10 ఏలయనగా వారు ఎరిగిరి, వారు లేమనీయుల యొక్క చేతులలోనికి పడిన యెడల సత్యమైన మరియు జీవముగల దేవుని ఆత్మయందు మరియు సత్యమందు ఆరాధించు వారెవరైనను లేమనీయులు నాశనము చేయుదురు.

11 అవును మరియు అమ్మోను యొక్క జనులని

పిలువబడిన ఆంటై-నీఫై-లీహై యొక్క జనులైయుండిన, వారి సహోదరుల యెడల లేమనీయుల యొక్క తీవ్రమైన ద్వేషమును కూడ, వారు ఎరిగిరి—మరియు వారు ఆయుధములను పైకెత్తకుండిరి, అవును వారు ఒక నిబంధనలోనికి ప్రవేశించిరి మరియు వారు దానిని మీరరు—కాబట్టి వారు లేమనీయుల యొక్క చేతులలోనికి పడిన యెడల వారు నాశనము చేయబడుదురు.

12 మరియు వారు నాశనము చేయబడుటను, నీఫైయులు అనుమతించరు, కాబట్టి వారి స్వాస్థ్యము నిమిత్తము వారు దేశములనిచ్చిరి.

13 మరియు అమ్మోను యొక్క జనులు, నీఫైయులకు తమ వస్తువుల యొక్క ఒక పెద్ద భాగమును, వారి సైన్యములకు సహాయపడుటకు ఇచ్చిరి: మరియు ఆ విధముగ లేమన్ మరియు లెముయెల్ మరియు ఇష్మాయెల్ యొక్క కుమారుల మిశ్రమమైన లేమనీయులు మరియు అమలేకీయులు మరియు జోరమీయులు మరియు నోవాహ్ యాజకుల యొక్క వంశస్థులు, నీఫైయుల నుండి అసమ్మతితో విడిపోయిన వారందరికి వ్యతిరేకముగ, ఒంటరిగా, నిలువబడుటకు నీఫైయులు బలవంతము చేయబడిరి.

14 ఇప్పుడు ఆ వంశస్థులు నీఫైయులు, ఎంతో సుమారుగా అంత అధిక సంఖ్యాకులు, మరియు ఆ విధముగ నీఫైయులు తమ సహోదరులతో రక్తపాతమునకు కూడ పోరాడుటకు బలవంతము చేయబడిరి.

15 మరియు ఇది జరిగెను, లేమనీయుల యొక్క సైన్యములు ఆంట్యోనమ్ యొక్క దేశమందు సమకూడియుండగ, ఇదిగో నీఫైయుల యొక్క సైన్యములు జెర్షోన్ యొక్క దేశమందు వారిని ఎదురుకొనుటకు సిద్ధపడిరి.

16 ఇప్పుడు నీఫైయుల యొక్క నాయకుడు లేక నీఫైయులపైన ముఖ్యాధికారిగా ఉండుటకు నియమింపబడిన మనుష్యుడు—ఇప్పుడు ముఖ్యాధికారి నీఫైయుల యొక్క సమస్త సైన్యముల యొక్క అధికారమును తీసుకొనెను—మరియు అతని పేరు మొరోనై.

17 మరియు మొరోనై సమస్త అధికారము మరియు వారి యుద్ధముల యొక్క ప్రభుత్వమును తీసుకొనెను, మరియు నీఫైయుల యొక్క సైన్యములపైన ముఖ్యాధికారిగా అతడు నియమింపబడినప్పుడు, అతడు కేవలము ఇరువది అయిదు సంవత్సరముల వాడు.

18 మరియు ఇది జరిగెను, అతడు లేమనీయులను జెర్షోన్ యొక్క సరిహద్దుల యందు ఎదురుకొనెను మరియు అతని జనులు ఖడ్గములతో మరియు వంక ఖడ్గములతో మరియు అన్నివిధములైన యుద్ధ ఆయుధములను ధరించియుండిరి.

19 మరియు నీఫై యొక్క జనులు లేక మొరోనై తన జనులను వక్షస్థల కవచములతో మరియు చేతి డాలులు, అవును మరియు వారి తలలను కాపాడుటకు డాలులతో కూడ సిద్ధపరచి యున్నాడని మరియు వారు మందమైన వస్త్రములను ధరించియున్నారని కూడ, లేమనీయుల యొక్క సైన్యములు చూచినప్పుడు—

20 ఇప్పుడు జారహెమ్న, యొక్క సైన్యము అట్టి దేనితోనూ సిద్ధపడియుండలేదు, వారు వారి ఖడ్గములు మరియు వారి వంకఖడ్గములు, వారి విల్లులు మరియు వారి బాణములు, వారి రాళ్ళు మరియు వారి వడిసెలలను మాత్రమే కలిగియుండిరి, మరియు వారి నడుముల చుట్టు చుట్టబడియున్న ఒక చర్మము తప్ప, వారు దిగంబరులుగ ఉండిరి. అవును జోరమీయులు మరియు అమలేకీయులు తప్ప, అందరు దిగంబరులుగ ఉండిరి.

21 కానీ వారు వక్షస్థల కవచములు మరియు డాలులను ధరించియుండలేదు—కావున వారి సంఖ్య నీఫైయుల కంటే, అంత ఎక్కువ గొప్పదయినప్పటికినీ వారి ఆయుధములను బట్టి వారు నీఫైయుల యొక్క సైన్యములను గూర్చి మిక్కిలిగా భయపడిరి.

22 ఇదిగో ఇప్పుడు ఇది జరిగెను, జెర్షోన్ యొక్క సరిహద్దులయందు నీఫైయులకు వ్యతిరేకముగ వచ్చుటకు, వారు ధైర్యము చేయలేదు, కాబట్టి వారు ఆంట్యోనమ్ యొక్క దేశము నుండి బయటికి అరణ్యములోనికి వెడలిపోయిరి. మరియు వారు మాంటై యొక్క దేశములోనికి వచ్చి మరియు దేశమును స్వాధీనపరచుకొనునట్లు సిదోన్ నది యొక్క తలభాగము వెంట దూరముగ అరణ్యములోనికి చుట్టూ తిరిగి తమ ప్రయాణమును చేసిరి. ఏలయనగా వారెక్కడకు వెళ్ళిరో, మొరోనై యొక్క సైన్యములు తెలుసుకొందురని వారు తలంచలేదు.

23 కానీ ఇది జరిగెను, వారు అరణ్యములోనికి
వెడలిపోయిన వెంటనే, వారి దండును కనిపెట్టుటకు
మొరోనై వేగులను అరణ్యములోనికి పంపెను
మరియు మొరోనై ఆల్మా యొక్క ప్రవచనములను
కూడ ఎరిగియుండి, నీఫైయుల యొక్క సైన్యములు
లేమనీయులకు వ్యతిరేకముగ తమను కాపాడు-
కొనుటకు వెళ్ళవలెనాయని, ప్రభువు యొద్ద అతడు
విచారించవలెనని, అతనిని కోరుచు కొంతమంది
మనుష్యులను అతని యొద్దకు పంపెను.

24 మరియు ఇది జరిగెను, ప్రభువు యొక్క
వాక్యము ఆల్మాకు వచ్చెను, మరియు వారు మాంటై
యొక్క దేశములోనికిపైకి రాగలుగునట్లు, వారు
జనుల యొక్క బలహీనమైన భాగముపైన దాడిని
ప్రారంభించునట్లు, లేమనీయుల యొక్క సైన్యములు
అరణ్యమందు చుట్టు తిరిగి నడచుచున్నవని
ఆల్మా, మొరోనై యొక్క వార్తాహరులకు తెలియ-
జేసెను మరియు ఆ వార్తాహరులు వెళ్ళి మరియు
సందేశమును మొరోనైకి అప్పగించిరి.

25 ఇప్పుడు మొరోనై ఏ విధము చేతనైనను
లేమనీయుల యొక్క ఒక భాగము ఆ దేశము
లోనికి వచ్చి మరియు పట్టణమును స్వాధీనము
చేసుకొనకుండ, అతని సైన్యము యొక్క ఒక
భాగమును జెర్షోన్ యొక్క దేశమందు వదలి,
అతని సైన్యము యొక్క మిగిలిన భాగమును
తీసుకొని మరియు మాంటై యొక్క దేశములోనికి-
పైకి నడిచెను.

26 మరియు వారి స్థలములు మరియు వారి
దేశము, వారి హక్కులు మరియు వారి స్వేచ్ఛలను
రక్షించుకొనుటకు, లేమనీయులకు వ్యతిరేకముగ
యుద్ధము చేయుటకు దేశము యొక్క ఆ స్థావర-
మందలి జనులందరు తమను, సమకూడునట్లు
అతడు చేసెను. కాబట్టి లేమనీయుల రాక యొక్క
సమయమునకు ఎదురుగ వారు సిద్ధపడియుండిరి.

27 మరియు ఇది జరిగెను, సిదోన్ నది యొక్క
ఒడ్డుకు దగ్గరగానున్న అరణ్యమందు, సిదోన్
నది యొక్క పడమటి వైపున ఉన్న లోయలో తన
సైన్యము దాయబడునట్లు మొరోనై చేసెను.

28 మరియు లేమనీయుల యొక్క దండు,
ఎప్పుడు వచ్చునో అతడు ఎరుగునట్లు మొరోనై
అన్నివైపుల వేగులనుంచెను.

29 మరియు ఇప్పుడు వారి సహోదరులను
నాశనము చేయుట లేక సమస్త దేశముపైన
వారు తమ కొరకు ఒక రాజ్యమును స్థాపించ-
గలుగునట్లు వారిని లోబరచుకొని మరియు వారిని
దాస్యములోనికి తెచ్చుట వారి ఉద్దేశమని మొరోనై
లేమనీయుల యొక్క ఉద్దేశమును ఎరిగెను.

30 మరియు వారి స్థలములను మరియు వారి
స్వేచ్ఛ మరియు వారి సంఘమును కాపాడుకొనుట,
నీఫైయుల యొక్క ఏకైక కోరిక అయియుండెనని
కూడ అతడు ఎరిగెను, కాబట్టి వారిని యుక్తి ద్వార
అతడు కాపాడుట ఎట్టి పాపము కాదని అతడు
తలంచెను, కాబట్టి లేమనీయులు ఏ మార్గమును
తీసుకొన బోవుచున్నారో అతడు తన వేగుల
ద్వార కనుగొనెను.

31 కాబట్టి అతడు తన సైన్యమును విభజించి
మరియు ఒక భాగమును లోయలోనికి తెచ్చెను.
మరియు రిప్లా కొండ యొక్క తూర్పున మరియు
దక్షిణమున వారిని దాచెను.

32 మరియు శేషమును, అతడు సిదోన్ నది
యొక్క పశ్చిమమున, పడమటిలోయ యందు
మరియు అట్లే మాంటై దేశము యొక్క సరిహద్దుల-
లోను దాచెను.

33 మరియు తన కోరిక ప్రకారము తన
సైన్యమును ఆ విధముగ ఉంచి యుండి వారిని
ఎదురుకొనుటకు అతడు సిద్ధపడియుండెను.

34 మరియు ఇది జరిగెను, లేమనీయులు కొండ
యొక్క ఉత్తరమున ఎక్కివచ్చిరి, అక్కడ మొరోనై
యొక్క సైన్యము యొక్క ఒక భాగము దాచబడి-
యుండెను.

35 మరియు లేమనీయులు రిప్లా కొండను దాటి-
యుండి మరియు లోయలోనికి వచ్చి మరియు
సిదోన్ నదిని దాటుటకు ప్రారంభించగా, కొండ
యొక్క దక్షిణమున దాచబడియున్న లీహై అను
పేరుగల ఒక మనుష్యుని చేత నడిపించబడిన
సైన్యము మరియు అతడు తన సైన్యమును
ముందుకు నడిపెను మరియు లేమనీయులను
తూర్పు వైపున వారి వెనుకగా చుట్టిరి.

36 మరియు ఇది జరిగెను, వారి వెనుకలో
నీఫైయులు వారిపైన వచ్చుటను వారు చూచి-
నపుడు, లేమనీయులు వెనుకకు తిరిగి, మరియు
లీహై యొక్క సైన్యముతో పోరాడుట ప్రారంభించిరి.

37 మరియు మృత్యువు యొక్క క్రియ రెండు
వైపుల పని చేయుట మొదలాయెను, కానీ, అది
లేమనీయుల మధ్య అధిక భయంకరమైయుండెను.

ఏలయనగా వారి దిగంబరత్వము, వారి ఖడ్గములు మరియు వారి వంక ఖడ్గములతో నీఫైయుల యొక్క భారమైన దెబ్బలకు బయలు చేయబడెను, అది రమారమి ప్రతిదెబ్బకు మరణమును తెచ్చెను.
38 కానీ మరొక ప్రక్క అక్కడ అప్పుడప్పుడు నీఫైయుల మధ్య ఒక మనుష్యుడు వారి ఖడ్గముల చేత కూలెను, మరియు రక్తము యొక్క నష్ట-మాయెను. ఏలయనగా వారు శరీరము యొక్క అధిక ప్రాముఖ్యమైన భాగములపైన రక్షించబడిరి లేక వారి వక్షస్థల కవచములు మరియు వారి చేతి డాలులు మరియు వారి శిర-స్త్రాణముల ద్వార, శరీరము యొక్క అధిక ప్రాముఖ్యమైన భాగములు లేమనీయుల యొక్క దెబ్బల నుండి రక్షించబడినవి, మరియు ఆ విధముగ నీఫైయులు, లేమనీయుల మధ్య మృత్యు క్రియను కొనసాగించిరి.
39 మరియు ఇది జరిగెను, వారి మధ్య గొప్ప నాశనమును బట్టి, వారు సిదోన్ నదివైపు పారి-పోవుట మొదలు పెట్టు వరకు కూడ, లేమనీయులు భయపడిరి.
40 మరియు వారు లీహై మరియు అతని మనుష్యుల చేత తరుమబడిరి, మరియు వారు లీహై చేత, సిదోన్ యొక్క జలములలోనికి తరుమబడిరి, మరియు వారు సిదోన్ యొక్క జలములను దాటిరి మరియు వారు దాటరాదని లీహై తన సైన్యములను, సిదోన్ నది యొక్క ఒడ్డుపైన నిలిపెను.
41 మరియు ఇది జరిగెను, మొరోనై మరియు అతని సైన్యము లేమనీయులను లోయ యందు, సిదోన్ నది యొక్క అవతలి వైపున కలిసిరి మరియు వారి పైన పడుటకు మరియు వారిని సంహరించుటకు మొదలుపెట్టిరి.
42 మరియు లేమనీయులు తిరిగి వారి యెదుట నుండి మాంటై యొక్క దేశము వైపునకు పారి-పోయిరి మరియు వారు మొరోనై యొక్క సైన్యము-లచే తిరిగి కలుసుకొనబడిరి.
43 ఇప్పుడు ఈ పరిస్థితిలో లేమనీయులు అధికముగ పోరాడిరి, అవును లేమనీయులు అంత అధికమైన గొప్ప బలము మరియు ధైర్యముతో పోరాడుట ఎన్నడును తెలియబడలేదు. లేదు, ప్రారంభము నుండి కూడ లేదు.
44 మరియు వారు, వారి ముఖ్యాధికారులు మరియు నాయకులైన జోరమీయులు మరియు అమలేకీయులు చేత మరియు వారి ముఖ్యాధికారి లేక వారి ముఖ్యనాయకుడు మరియు సేన నాయకుడైన జారహెమ్న చేత ప్రేరేపణపొందిరి, అవును వారు ఘటసర్పములవలే పోరాడిరి, మరియు వారి చేతుల ద్వార నీఫైయులలో అనేకులు సంహరింపబడిరి. అవును ఏలయనగా వారు వారి శిర-స్త్రాణములు అనేకమును రెండుగా కొట్టిరి, మరియు వారి వక్షస్థల కవచములనేకములను వారు చీల్చిరి, మరియు వారి ఆయుధములనేకములను కొట్టి వేసిరి. మరియు ఆ విధముగ లేమనీయులు వారి భయంకరమైన కోపములో కొట్టిరి.
45 అయినప్పటికినీ నీఫైయులు ఒక శ్రేష్ఠమైన హేతువు చేత ప్రేరేపణ పొందిరి. ఏలయనగా వారు రాజరికము లేక అధికారము నిమిత్తము పోరాడుట లేదు, కాని వారి గృహములు మరియు వారి స్వేచ్ఛలు, వారి భార్యలు మరియు వారి పిల్లలు మరియు వారి సమస్తము, మరిముఖ్యముగా, వారి ఆరాధన ఆచరణలు మరియు వారి సంఘము కొరకు పోరాడుచున్నారు.
46 మరియు వారు, వారి దేవునికి రుణపడి-యున్న కర్తవ్యమని వారు భావించినట్టి దానిని వారు చేయుచుండిరి. ఏలయనగా ప్రభువు వారితో మరియు వారి పితరులతో కూడ చెప్పియుండెను. మీరు మొదటి నేరము లేక రెండవ దాని విషయములో దోషులు కాని యెడల, మీ శతృవుల యొక్క చేతుల ద్వార సంహరింపబడుటకు మిమ్ములను మీరు అనుమతించరు.
47 మరియు తిరిగి ప్రభువు చెప్పెను: రక్త పాతము వరకు కూడ మీరు మీ కుటుంబములను రక్షించుదురు, కాబట్టి ఈ కారణము నిమిత్తము వారిని మరియు వారి కుటుంబములను మరియు వారి దేశములను మరియు వారి హక్కులను మరియు వారి మతమును రక్షించుకొనుటకు నీఫైయులు లేమనీయులతో పోరాడుచుండిరి.
48 మరియు ఇది జరిగెను, మొరోనై యొక్క మనుష్యులు లేమనీయుల యొక్క భీకరత్వమును మరియు కోపమును చూచినపుడు వారు కృంగి మరియు వారి యొద్ద నుండి పారిపోబోయిరి, మరియు మొరోనై వారి ఉద్దేశమును చూచి పంపెను మరియు వారి హృదయములను ఈ తలంపు-

లతో—మరిముఖ్యముగా, వారి భూములు, వారి స్వేచ్ఛ, అంతేకాకుండ, దాస్యము నుండి వారి విడుదల యొక్క తలంపులతో ప్రేరేపించెను.

49 మరియు ఇది జరిగెను, వారు లేమనీయులపైన తిరుగబడిరి, మరియు వారి స్వేచ్ఛ మరియు దాస్యము నుండి వారి విడుదల కొరకు, ప్రభువైన వారి దేవునికి ఏక స్వరముతో మొరపెట్టిరి.

50 మరియు వారు లేమనీయులకు వ్యతిరేకముగ శక్తితో నిలువబడుటకు మొదలుపెట్టిరి. మరియు వారి విడుదల కొరకు వారు ప్రభువునకు మొరపెట్టిన, అదే గంటలో లేమనీయులు వారి యెదుట నుండి పారిపోవుట మొదలుపెట్టిరి, మరియు వారు సిదోన్ యొక్క జలములకు కూడ పారిపోయిరి.

51 ఇప్పుడు లేమనీయులు అధిక సంఖ్యాకులు, అంతేకాకుండ, నీఫైయుల యొక్క సంఖ్య కంటే రెండింతల కంటే ఎక్కువ, అయినప్పటికినీ, వారు ఎంతగ తరుమబడిరనగా వారు ఏక శరీరముగా లోయయందు సిదోన్ నది యొక్క ఒడ్డు పైన సమకూర్చబడిరి.

52 కాబట్టి మొరోనై యొక్క సైన్యములు చుట్టు మరిముఖ్యముగా, నది యొక్క రెండు వైపుల వారిని చుట్టెను. ఏలయనగా ఇదిగో తూర్పున లీహై యొక్క మనుష్యులుండిరి.

53 కాబట్టి జారహెమ్న లీహై యొక్క మనుష్యులను సిదోన్ నది యొక్క తూర్పున మరియు మొరోనై యొక్క సైన్యములను సిదోన్ నది యొక్క పశ్చిమమున వారు నీఫైయుల చేత చుట్టు చుట్టబడియున్నట్లు చూచినపుడు వారు భయముతో నిండిరి.

54 ఇప్పుడు మొరోనై, వారి భయమును చూచినపుడు వారు, వారి రక్తమును చిందించుట ఆపవలెనని తన మనుష్యులను ఆజ్ఞాపించెను.

## అధ్యాయము 44

*ఒక సమాధానము యొక్క నిబంధన చేయుట లేదా నాశనము చేయబడుటకు మొరోనై, లేమనీయులను ఆజ్ఞాపించును—జారహెమ్న ప్రస్తావనను తిరస్కరించును మరియు యుద్ధము కొనసాగును—మొరోనై యొక్క సైన్యములు, లేమనీయులను ఓడించును. సుమారు క్రీ. పూ. 74—73. సం.*

మరియు ఇది జరిగెను, వారు ఆగిరి మరియు వారి నుండి కొంత దూరము వెనుకకు ఉపసంహరించుకొనిరి మరియు మొరోనై, జారహెమ్నతో చెప్పెను: ఇదుగో జారహెమ్న, మేము రక్తపు మనుష్యులుగ ఉండుటకు కోరుటలేదని చూడుము, మీరు మా చేతులలో ఉన్నారని నీవు ఎరుగుదువు, అయినప్పటికినీ మిమ్ములను సంహరించుటకు మేము కోరుటలేదు.

2 ఇదిగో అధికారము నిమిత్తము మీరక్తము మేము చిందించునట్లు మీకు వ్యతిరేకముగ యుద్ధము చేయుటకు మేము బయటికి వచ్చియుండ లేదు, లేక ఎవనినైనను దాస్యము యొక్క కాడికి తెచ్చుటకు మేము కోరుటలేదు, కానీ మాకు వ్యతిరేకముగ మీరు వచ్చిన కారణము ఇదియే, అవును మరియు మా మతము నిమిత్తము మీరు మాతో కోపముగాయున్నారు.

3 కానీ ఇప్పుడు ప్రభువు మాతో ఉన్నాడని మీరు చూచుచున్నారు మరియు ఆయన మిమ్ములను మా చేతులలోనికి అప్పగించియున్నాడని మీరు చూచుచున్నారు మరియు ఇప్పుడు మా మతము మరియు క్రీస్తు నందు మా విశ్వాసమును బట్టియే, ఇది మాకు చేయబడెనని మీరు గ్రహించవలెనని నేను కోరుచున్నాను, మరియు ఇప్పుడు మీరు ఈ మా విశ్వాసమును నాశనము చేయలేరని, మీరు చూచుచున్నారు.

4 ఇప్పుడు ఇది దేవుని యొక్క సత్యమైన విశ్వాసమని మీరు చూచుచున్నారు, అవును మేము ఆయనకు మరియు మా విశ్వాసము మరియు మా మతమునకు ఎంత వరకు నమ్మకముగ ఉందుమో, అంత వరకు దేవుడు మాకు సహాయము చేసి, ఉంచి మరియు కాపాడునని మీరు చూచుచున్నారు, మరియు మేము అతిక్రమములో పడి మరియు మా విశ్వాసమును తిరస్కరించితేనే తప్ప, మేము నాశనమగుటకు ప్రభువు ఎన్నడును అనుమతించడు.

5 మరియు ఇప్పుడు జారహెమ్న, మా విశ్వాసము ద్వార మా మతము ద్వార మరియు ఆరాధన యొక్క మా ఆచరణల ద్వార మరియు మా సంఘము ద్వార మరియు మా భార్యలు మరియు మా పిల్లలకు మేము ఋణపడియున్న పవిత్రమైన ఆధారము ద్వార మమ్ములను మా స్థలములకు మరియు మా దేశమునకు కట్టి ఉంచు ఆ స్వేచ్ఛ

ద్వార, అవును మరియు మేము మా సర్వ సంతోషమును ఋణపడియున్న ఆ దేవుని పవిత్ర వాక్యము యొక్క నిర్వహణ ద్వార కూడ. మరియు మాకు అతి ప్రియమైన దానియంతటి ద్వార మేము, మీ మీద అధికారమును సంపాదించి యున్నట్లు మా చేతులను బలపరచిన ఆ సర్వశక్తి-మంతుడైన దేవుని యొక్క నామమునందు నేను నిన్ను ఆజ్ఞాపించుచున్నాను.

6 అవును మరియు ఇదియే అంతయు కాదు, మీరు మీ యుద్ధ ఆయుధములను మాకు అప్పగించి వేయవలెనని, మీరు జీవము కొరకు కలిగియున్న సమస్త కోరికలను బట్టి నేను మిమ్ము-లను ఆజ్ఞాపించుచున్నాను మరియు మేము మీ రక్తమును కోరము, కాని మీరు, మీ దారిని వెళ్ళి మరియు మాకు వ్యతిరేకముగ యుద్ధము చేయుటకు తిరిగిరాని యెడల మీ జీవములను మేము విడచిపెట్టెదము.

7 మరియు ఇప్పుడు మీరు దీనిని చేయని యెడల ఇదిగో మీరు మా చేతులలో ఉన్నారు, మరియు వారు మీ పైన పడి మరియు మీరు నశించి-పోవునట్లు మీ శరీరములయందు మృత్యువు యొక్క గాయములను చేయునట్లు, నేను నా మనుష్యులను ఆజ్ఞాపించెదను మరియు అప్పుడు, ఈ జనులపైన ఎవరు అధికారము కలిగి యుండెదరో మేము చూచెదము, అవును ఎవరు దాస్యములోనికి తేబడెదరో మేము చూచెదము.

8 మరియు ఇప్పుడు ఇది జరిగెను, జారహెమ్న ఈ మాటలను వినినప్పుడు అతడు ముందుకు వచ్చెను మరియు అతని ఖడ్గమును మరియు అతని వంక కత్తి మరియు అతని విల్లును మొరోనై యొక్క చేతులలోనికి అప్పగించి వేసెను, మరియు అతనితో చెప్పెను: ఇదిగో ఇక్కడ మా యుద్ధ ఆయుధములున్నవి, మేము వాటిని మీకు అప్పగించి వేసెదము, కానీ, మీతో ఒక ఒట్టు పెట్టుకొనుటకు మమ్ములను మేము అనుమతించము, దానిని మేము మరియు మా పిల్లలు కూడ, మీరుదుమని మేమెరుగుదుము, కానీ, మా యుద్ధ ఆయుధములను తీసుకొని, మరియు మేము అరణ్యములోనికి వెడలి-పోవునట్లు అనుమతించుము, లేని యెడల మేము మా ఖడ్గములను ఉంచు కొనెదము మరియు మేము నశించెదము లేక జయించెదము.

9 ఇదిగో మేము, మీ విశ్వాసము వారము కాము, మమ్ములను మీ చేతులలోనికి అప్పగించినది, దేవుడని మేము విశ్వసించము, కానీ మిమ్ములను మా ఖడ్గముల నుండి కాపాడినది మీ జిత్తులమారి-తనము అని మేము విశ్వసించుచున్నాము, ఇదిగో మిమ్ములను కాపాడినది మీ వక్షస్థల కవచములు మరియు మీ డాలులైయున్నవి.

10 మరియు ఇప్పుడు జారహెమ్న, ఈ మాటలు పలుకుటను ముగించినప్పుడు మొరోనై, అతడు అందుకొనిన ఖడ్గమును మరియు యుద్ధ ఆయుధములను జారహెమ్నకు తిరిగి ఇచ్చి చెప్పెను: ఇదిగో మనము పోరు ముగించెదము.

11 ఇప్పుడు నేను పలికిన మాటలను, నేను వెనుకకు తీసుకొనలేను, కాబట్టి ప్రభువు జీవించి-యున్నట్లు, మాకు వ్యతిరేకముగ యుద్ధము చేయుటకు, మీరు తిరిగిరారని ఒక ఒట్టుతో మీరు వెడలని యెడల మీరు వెడలిపోరు, ఇప్పుడు మీరు మా చేతులలో ఉన్నారు. కావున మేము మీ రక్తమును నేలపైన చిందించెదము, లేక నేను ప్రతిపాదించిన షరుతులకు మీరు లోబడెదరు.

12 మరియు ఇప్పుడు మొరోనై ఈ మాటలను చెప్పినప్పుడు, జారహెమ్న తన ఖడ్గమును ఉంచుకొనెను, మరియు అతడు మొరోనైతో కోపముతోనుండెను, మరియు అతడు మొరోనైని సంహరించునట్లు, అతడు ముందుకు ఉరికెను. కానీ అతడు తన ఖడ్గమును ఎత్తగ ఇదిగో మొరోనై సైనికులలో ఒకడు దానిని నేలకు కూడ కొట్టెను మరియు అది పిడివద్ద విరిగెను, మరియు అతడు జారహెమ్నను కూడ కొట్టెను. అతడు, అతని తలపైభాగమును కొట్టివేసెను, మరియు అది నేలకు పడెను మరియు జారహెమ్న వారి యెదుటనుండి అతని సైనికుల యొక్క మధ్య-లోనికి వెనుకకు వెళ్ళెను.

13 మరియు ఇది జరిగెను, జారహెమ్న యొక్క తలపైభాగమును కొట్టివేసిన ప్రక్కన నిలబడిన ఆ సైనికుడు తలపైభాగమును జుట్టుతో నేల నుండి పైకెత్తి మరియు దానిని తన ఖడ్గము యొక్క మొన పైన ఉంచెను మరియు ఒక పెద్ద స్వరముతో వారికి ఇట్లు చెప్పుచు, దానిని వారి ముందుకు చాచెను.

14 మీ నాయకుని యొక్క తలపైభాగమైన, ఈ తల పైభాగము నేలకు పడినట్లు కూడ, మీ యుద్ధ

ఆయుధములను అప్పగించివేసి మరియు ఒక సమాధానపు నిబంధనతో వెడలిపోని యెడల అట్లె మీరు నేలకు పడెదరు.

15 వారు ఈ మాటలు విని మరియు ఖడ్గముపైన ఉన్న తల పైభాగమును చూచినపుడు భయముతో కొట్టబడిన వారు ఇప్పుడు అక్కడ అనేకులు ఉండిరి మరియు అనేకులు ముందుకు వచ్చి, మరియు వారి యుద్ధ ఆయుధములను మొరోనై యొక్క పాదముల క్రింద పడవేసిరి మరియు ఒక సమాధానము యొక్క నిబంధనలోనికి ప్రవేశించిరి మరియు నిబంధనలోనికి ప్రవేశించిన అందరిని, వారు అరణ్యములోనికి వెడలిపోవుటకు అనుమతించిరి.

16 ఇప్పుడు ఇది జరిగెను, జారహెమ్న మిక్కిలి కోపము చెందెను మరియు అతడు అతని సైనికులలో మిగిలిన వారిని, నీఫైయులకు వ్యతిరేకముగ అధిక శక్తితో పోరాడుటకు కోపమునకు పురిగొల్పెను.

17 మరియు ఇప్పుడు మొరోనై, లేమనీయుల యొక్క మొండితనమును బట్టి కోపముతో ఉండెను, కాబట్టి వారిపై పడవలెనని మరియు వారిని సంహరించవలెనని, అతడు తన జనులను ఆజ్ఞాపించెను. మరియు ఇది జరిగెను వారు వారిని సంహరించుట మొదలుపెట్టిరి, అవును మరియు లేమనీయులు వారి ఖడ్గములతో మరియు వారి బలముతో పోరాడిరి.

18 కానీ ఇదిగో వారి దిగంబర చర్మములు మరియు వారి బోడి తలలు, నీఫైయుల యొక్క పదునైన ఖడ్గములకు గురి చేయబడెను, అవును ఇదిగో వారు పొడువబడిరి మరియు కొట్టబడిరి, అవును మరియు నీఫైయుల యొక్క ఖడ్గములముందు మిక్కిలి వేగముగా కూలిరి మరియు మొరోనై యొక్క సైనికుడు ప్రవచించినట్లుగా కూడ వారు తుడిచి పెట్టబడుటకు మొదలుపెట్టిరి.

19 ఇప్పుడు జారహెమ్న, వారు అందరు నాశనము చేయబడబోవుచున్నారని, అతడు చూచినపుడు, వారు, వారి జీవముల యొక్క శేషమును విడిచిపెట్టిన యెడల అతడు మరియు అతని జనులు కూడ వారితో నిబంధన చేయుదురని వారికి వ్యతిరేకముగ తిరిగి యుద్ధము చేయుటకు, వారు ఎన్నడును రారని వాగ్దానము చేయుచు మొరోనైకి బలముగా మొరపెట్టెను.

20 మరియు ఇది జరిగెను, జనుల మధ్య మరణక్రియ తిరిగి ఆగిపోవునట్లు మొరోనై చేసెను: మరియు అతడు లేమనీయులనుండి యుద్ధ ఆయుధములను తీసుకొనెను మరియు వారు అతనితో సమాధానము యొక్క నిబంధనలోనికి ప్రవేశించిన తరువాత, వారు అరణ్యములోనికి వెడలిపోవుటకు అనుమతించబడిరి.

21 ఇప్పుడు సంఖ్య యొక్క గొప్పతనమును బట్టి, వారి మృతుల సంఖ్య లెక్కింపబడలేదు. అవును నీఫైయులు మరియు లేమనీయులు ఉభయ వైపున మృతుల యొక్క సంఖ్య మిక్కిలి గొప్పది.

22 మరియు ఇది జరిగెను, వారి మృతులను సిదోన్ యొక్క జలములలోనికి వారు పడవేసిరి మరియు వారు ముందుకు వెళ్ళి మరియు సముద్రము యొక్క లోతులలో పాతి పెట్టబడిరి.

23 మరియు నీఫైయుల యొక్క లేక మొరోనై యొక్క సైన్యములు తిరిగి వెళ్ళి మరియు వారి గృహములకు మరియు వారి భూములకు వచ్చిరి.

24 మరియు ఆ విధముగ నీఫై యొక్క జనులపైన న్యాయాధిపతుల పరిపాలన యొక్క పదునెనిమిదవ సంవత్సరము ముగిసెను మరియు ఆ విధముగ నీఫై యొక్క పలకలపై వ్రాయబడిన ఆల్మా యొక్క వృత్తాంతము ముగిసెను.

---

అతని దినములయందు ఉంచబడిన హీలమన్ యొక్క వృత్తాంతమును బట్టి హీలమన్ యొక్క దినములయందు నీఫై యొక్క జనుల యొక్క మరియు వారి యుద్ధములు మరియు అభిప్రాయ భేదముల యొక్క వృత్తాంతము.

*45 నుండి 62 అధ్యాయములు కలిగి యున్నది.*

---

## అధ్యాయము 45

హీలమన్, ఆల్మా యొక్క మాటలను విశ్వసించును—ఆల్మా, నీఫైయుల యొక్క నాశనమును ప్రవచించును—అతడు దేశమును ఆశీర్వదించును మరియు శపించును—మోషే వలే ఆల్మా కూడ ఆత్మ ద్వార తీసుకొనిపోబడియుండ వచ్చును—సంఘమందు అభిప్రాయ భేదములు పెరుగును. సుమారు క్రీ. పూ. 73. సం.

ఇదిగో ఇప్పుడు ఇది జరిగెను, ప్రభువు వారిని వారి శత్రువుల యొక్క చేతులలో నుండి బయటికి తిరిగి విడిపించినందున, నీఫై యొక్క జనులు మిక్కిలి ఆనందించిరి, కాబట్టి వారు ప్రభువైన వారి దేవునికి కృతజ్ఞతలు చెల్లించిరి, అవును మరియు వారు అధికముగ ఉపవాసముండిరి, మరియు అధికముగ ప్రార్థించిరి, మరియు మిక్కిలి ఎక్కువ సంతోషముతో వారు దేవుని ఆరాధించిరి.

2 మరియు నీఫై యొక్క జనుల పైన న్యాయాధిపతుల పరిపాలన యొక్క పంతొమ్మిదవ సంవత్సరమందు ఇది జరిగెను, ఆల్మా, అతని కుమారుడు హీలమన్ యొద్దకు వచ్చి మరియు అతనితో చెప్పెను: ఉంచబడియున్న ఆ వృత్తాంతములను గూర్చి, నేను నీతో చెప్పిన మాటలను నీవు విశ్వసించుచున్నావా?

3 మరియు హీలమన్ అతనితో చెప్పెను: అవును నేను విశ్వసించుచున్నాను.

4 మరియు ఆల్మా తిరిగి చెప్పెను: రాబోవు యేసు క్రీస్తు నందు నీవు విశ్వసించుచున్నావా?

5 మరియు అతడు చెప్పెను: అవును నీవు పలికిన మాటలన్నిటినీ నేను నమ్ముచున్నాను.

6 మరియు ఆల్మా, అతనితో తిరిగి చెప్పెను: నీవు నా ఆజ్ఞలను పాటించెదవా?

7 మరియు అతడు చెప్పెను: అవును నా సమస్త హృదయముతో నేను నీ ఆజ్ఞలను పాటించెదను.

8 అప్పుడు ఆల్మా, అతనితో చెప్పెను: నీవు ధన్యుడవు. మరియు ప్రభువు నిన్ను ఈ దేశమందు వర్థిల్లజేయును.

9 కానీ ఇదిగో నేను నీకు కొంత ప్రవచించవలసియున్నది, కానీ నేను నీకు ప్రవచించినది నీవు తెలియజేయరాదు, అవును నేను నీకు ప్రవచించు, ప్రవచనము నెరవేరువరకు కూడ తెలియజేయరాదు, కాబట్టి నేను చెప్పబోవు మాటలను వ్రాయుము.

10 మరియు ఆ మాటలు ఇవి: ఇదిగో ఈ నీఫైయుల జనులు యేసు క్రీస్తు వారికి తనను ప్రత్యక్షపరచుకొను సమయము నుండి సరిగా నాలుగు వందల సంవత్సరములలో అవిశ్వాసమందు క్షీణించి పోవుదురని, నాయందున్న ప్రకటన యొక్క ఆత్మనుబట్టి నేను చూచుచున్నాను.

11 అవును మరియు అప్పుడు నీఫై యొక్క జనులు లేక పోవునంత వరకు కూడ యుద్ధములు మరియు తెగులు అవును కరువులు మరియు రక్తపాతమును వారు చూచెదరు.

12 అవును మరియు ఇది వారు అవిశ్వాసమందు క్షీణించి మరియు అంధకార క్రియ మరియు కాముకత్వము మరియు అన్నివిధములైన దుర్ణీతులలోనికి పడిపోవుదురు, కాబట్టి అవునని నేను నీతో చెప్పుచున్నాను, అంత గొప్ప వెలుగు మరియు జ్ఞానమునకు వ్యతిరేకముగ వారు పాపము చేసెదరు. కావున, అవును నేను నీతో చెప్పుచున్నాను, ఆ దినము నుండి ఈ గొప్ప దుర్ణీతి వచ్చుటకు ముందు నాలుగవ తరము కూడ గతించి పోదు.

13 మరియు ఆ గొప్ప దినము వచ్చినపుడు, ఇదిగో ఇప్పుడు నీఫై యొక్క జనుల మధ్య లెక్కింపబడుచున్న లేక వారి యొక్క సంతానము వారు, ఇక ఏ మాత్రము నీఫై యొక్క జనుల మధ్య లెక్కింపబడని సమయము చాల త్వరగా వచ్చు-చున్నది.

14 కానీ ఆ గొప్ప మరియు భయంకరమైన దిన-మందు నిలిచియుండి మరియు నాశనము చేయ-బడక యుండు వారు, లేమనీయుల మధ్య లెక్కింపబడుదురు మరియు ప్రభువు యొక్క శిష్యులని పిలువబడు కొద్దిమంది తప్ప, అందరు వారి వలే ఉందురు, మరియు వారు కూడ లేక-పోవువరకు లేమనీయులు వారిని తరుముదురు మరియు ఇప్పుడు దుర్ణీతి నిమిత్తము ఈ ప్రవచనము నెరవేరును.

15 మరియు ఇప్పుడు ఇది జరిగెను, ఆల్మా ఈ సంగతులను హీలమన్‌కు చెప్పిన తరువాత; అతడు, అతనిని మరియు అతని ఇతర కుమారు-లను కూడ ఆశీర్వదించెను, మరియు అతడు నీతి-మంతుల నిమిత్తము భూమిని కూడ ఆశీర్వదించెను.

16 మరియు అతడు చెప్పెను: ప్రభువైన దేవుడు అట్లు చెప్పెను—దుర్మార్గము జరిగించు ప్రతి జనము, జాతి, భాష మరియు జనుల నిమిత్తము దేశము నాశనమునకు అంతేకాకుండ, ఈ దేశము శపించబడును, వారు పూర్తిగా పండినప్పుడు, మరియు నేను చెప్పినట్లు అది అట్లే జరుగును. ఏలయనగా దేశముపైన ఇది ప్రభువు యొక్క శాపము మరియు ఆశీర్వాదము అయ్యున్నది.

ఏలయనగా ప్రభువు అతి తక్కువ స్థాయి అంగీకారముతో కూడ పాపమును చూడలేడు.

17 మరియు ఇప్పుడు ఆల్మా ఈ మాటలను చెప్పినప్పుడు, అతడు సంఘమును, మరిముఖ్యముగా, ఆ సమయము నుండి మొదలుకొని విశ్వాసమందు నిలకడగా నిలిచి యుండు వారందరినీ ఆశీర్వదించెను.

18 మరియు ఆల్మా దీనిని చేసిన తరువాత, అతడు మీలెక్ యొక్క దేశములోకి వెళ్ళుటకు అన్నట్టుగా, జారహెమ్ల యొక్క దేశము నుండి బయటికి వెడలిపోయెను; మరియు ఇది జరిగెను, అతనిని గూర్చి మరెన్నడు వినలేదు, అతని మరణము లేక సమాధిని గూర్చి మనము ఎరుగము.

19 ఇదిగో అతడు ఒక నీతిమంతుడైన మనుష్యుడని మేము ఎరుగుదుము మరియు అతడు ఆత్మ ద్వార కొనిపోబడెనని లేక మోషేవలే కూడ ప్రభువు యొక్క హస్తము ద్వార పాతిపెట్టబడెనని, సంఘమందు మాట వ్యాపించెను, కానీ, ఇదిగో ప్రభువు మోషేను తన వద్దకు తీసుకొనెనని లేఖనములు చెప్పుచున్నవి మరియు ఆయన ఆల్మాను కూడ ఆత్మయందు తీసుకొని యున్నాడని మేము తలంచుచున్నాము, కాబట్టి ఈ హేతువు చేత మేము అతని మరణము మరియు సమాధిని గూర్చి ఏమియు ఎరుగము.

20 మరియు ఇప్పుడు నీఫై యొక్క జనులపైన న్యాయాధిపతుల పరిపాలన యొక్క పంతొమ్మిదవ సంవత్సరమందు ఇది జరిగెను, వాక్యమును వారికి ప్రకటించుటకు హీలమన్ జనుల మధ్య ముందుకు వెళ్ళెను.

21 ఏలయనగా ఇదిగో లేమనీయులతో వారి యుద్ధములు మరియు జనుల మధ్య ఉండిన అనేకమైన చిన్న అభిప్రాయ భేధములు మరియు అలజడులను బట్టి వారి మధ్య దేవుని యొక్క వాక్యము ప్రకటింపబడవలెనని అవును సంఘమంతట ఒక క్రమము చొప్పున జరుగవలెనన్నది అవసరమాయెను.

22 కాబట్టి హీలమన్ మరియు అతని సహోదరులు దేశమంతట మరిముఖ్యముగా నీఫై యొక్క జనుల చేత స్వాధీన పరచుకొనబడిన సమస్త దేశమంతట, ప్రతి పట్టణమందు సంఘమును తిరిగి స్థాపించుటకు ముందుకు వెళ్ళిరి; మరియు ఇది జరిగెను, సమస్త దేశమంతట అన్ని సంఘములపైన వారు యాజకులను మరియు ఉపదేశకులను నియమించిరి.

23 మరియు ఇప్పుడు ఇది జరిగెను, హీలమన్ మరియు అతని సహోదరులు సంఘములపైన యాజకులు మరియు ఉపదేశకులను నియమించియున్న తరువాత, వారి మధ్య ఒక అభిప్రాయ భేధము లేచెను, మరియు వారు హీలమన్ మరియు అతని సహోదరుల యొక్క మాటలను లక్ష్యము చేయలేదు.

24 కానీ, వారి మిక్కిలి అధిక ధనమును బట్టి వారి హృదయముల యందు హెచ్చింపబడిన వారై గర్విష్ఠులైరి, కాబట్టి వారు, వారి స్వంత కన్నుల యందు ఐశ్వర్యవంతులైరి, మరియు వారి మాటలకు దేవుని యెదుట యధార్థముగ నడచుటకు లక్ష్యము చేయలేదు.

## అధ్యాయము 46

*అమలిక్యా రాజుగా ఉండుటకు కుట్ర పన్నును—మొరోనై స్వేచ్ఛ యొక్క ధ్వజమును ఎత్తును—వారి మతమును కాపాడుకొనుటకు అతడు జనులను కలుపుకొని వచ్చును—యధార్థ మైన విశ్వాసులు, క్రైస్తవులని పిలువబడిరి—యోసేపు యొక్క ఒక శేషము కాపాడబడును—అమలిక్యా మరియు అసమ్మతివారు నీఫై యొక్క దేశమునకు పారిపోవుదురు — స్వాతంత్ర్యము యొక్క ఉద్దేశమును సమర్థించని వారు సంహరించబడిరి. సుమారు క్రీ. పూ. 73—72. సం.*

మరియు ఇది జరిగెను, హీలమన్ మరియు అతని సహోదరుల యొక్క మాటలను ఆలకించని వారందరు, వారి సహోదరులకు వ్యతిరేకముగ సమకూడిరి.

2 మరియు ఇప్పుడు ఇదిగో వారిని సంహరించుటకు వారు నిర్ణయించు కొనునంతగ, వారు మిక్కిలి కోపముతోనుండిరి.

3 ఇప్పుడు వారి సహోదరులకు వ్యతిరేకముగ కోపముగానున్న వారి యొక్క నాయకుడు ఒక పెద్ద మరియు ఒక బలమైన మనుష్యుడు, మరియు అతని పేరు అమలిక్యా.

4 మరియు అమలిక్యా ఒక రాజుగ ఉండ కోరెను. మరియు కోపముగ ఉండిన జనులు కూడ, అతడు వారి రాజుగ ఉండవలెనని కోరిరి, మరియు వారిలో అధిక భాగమైన వారు దేశము యొక్క నిమ్న న్యాయాధిపతులు, మరియు వారు అధికారము కొరకు చూచుచుండిరి.

5 మరియు వారు అతనికి సహాయపడి మరియు వారి రాజుగ అతనిని స్థాపించిన యెడల, అతడు వారిని జనులపైన పరిపాలకులుగా చేయునని, వారు అమలిక్యా యొక్క పొగొడ్తల ద్వార నడిపించబడిరి.

6 హీలమన్ మరియు అతని సహోదరుల యొక్క బోధలున్నప్పటికినీ, అవును సంఘముపైన వారి మిక్కిలి గొప్ప శ్రద్ధ ఉన్నప్పటికినీ, ఏలయనగా వారు సంఘముపైన ప్రధాన యాజకులై యుండిరి, ఆ విధముగ వారు అమలిక్యా ద్వార విభజన-లోనికి నడిపింపబడిరి.

7 మరియు అమలిక్యా యొక్క పొగడ్తల మాటల-యందు విశ్వాసముంచిన వారు సంఘమందు అనేకులుండిరి, కాబట్టి వారు సంఘము నుండి కూడ వేరుపడిరి, మరియు ఆ విధముగ లేమనీయులపైన వారు పొందిన గొప్ప విజయము మరియు ప్రభువు యొక్క హస్తము ద్వార వారి విడుదలను బట్టి వారు పొందిన వారి గొప్ప సంతోషములున్నప్పటికినీ నీఫై యొక్క జనుల యొక్క వ్యవహారములు మిక్కిలి అనిశ్చయము మరియు అపాయకరముగానుండెను.

8 ఆ విధముగ ఎంత వేగముగా మనుష్య సంతానము వారి ప్రభువైన దేవుని మరచిపోదురో, అవును దుర్నీతి జరిగించుటకు మరియు దుష్టుని చేత నడిపించి వేయబడుటకు, ఎంత వేగమో మనము చూచియున్నాము.

9 అవును మరియు ఒక అతి దుర్మార్గుడైన మనుష్యుడు, మనుష్య సంతానము మధ్య గొప్ప దుర్మార్గము జరుగునట్లు చేయగలడని కూడ మనము చూచుచున్నాము.

10 అవును మనము చూచుచున్నాము, అమలిక్యా అతడు యుక్తిగల ఒక వంచన మనుష్యుడు మరియు అనేక పొగడ్తల మాటల యొక్క మనుష్యుడు. కావున అతడు అనేకుల యొక్క హృదయములను దుర్మార్గము జరిగించుటకు; అవును మరియు దేవుని యొక్క సంఘమును నాశనము చేయచూచుటకు మరియు దేవుడు వారికి అనుగ్రహించిన స్వేచ్ఛ యొక్క పునాదిని లేక నీతిమంతుల నిమిత్తము భూమి యొక్క ముఖముపైన, దేవుడు పంపియున్న ఆశీర్వాదమును నాశనము చేయుటకు నడిపించి వేసియున్నాడు.

11 మరియు ఇప్పుడు ఇది జరిగెను, నీఫైయుల యొక్క సైన్యముల యొక్క ముఖ్యసైన్యాధిపతి-యైన మొరోనై, ఈ అభిప్రాయ భేధములను గూర్చి వినినప్పుడు, అతడు అమలిక్యాతో కోపముగా ఉండెను.

12 మరియు ఇది జరిగెను, అతడు తన కోటును చింపుకొనెను, మరియు అతడు దాని ఒక ముక్కను తీసుకొని మరియు దానిపైన వ్రాసెను—మన దేవుడు, మన మతము మరియు సమాధానము, మన భార్యలు మరియు మన పిల్లల యొక్క జ్ఞాపకార్థము—మరియు ఒక కోల యొక్క చివరన దానిని కట్టెను.

13 మరియు అతడు తన శిర-స్త్రాణము మరియు తన వక్షస్థల కవచమునకు మరియు తన డాలులపై కట్టెను, మరియు తన నడుము చుట్టు తన కవచముపైన కట్టెను, మరియు అతడు దాని చివరన తన చిరిగిన కోటు కలిగిన కోలను అతడు తీసుకొని(మరియు అతడు దానిని స్వేచ్ఛ యొక్క ధ్వజమని పిలిచెను) మరియు అతడు తాను నేలకు వంగెను, మరియు దేశమును స్వాధీన పరచుకొనుటకు క్రైస్తవుల యొక్క, ఒక సమూహము అక్కడ ఉన్నంత కాలము, తన సహోదరులపైన స్వేచ్ఛ యొక్క ఆశీర్వాదము నిలచుటకు, అతడు తన దేవునికి బలముగా ప్రార్థన చేసెను.

14 ఏలయనగా దేవుని యొక్క సంఘమునకు చెందిన క్రీస్తు యొక్క యధార్థమైన విశ్వాసు-లందరు, ఆ విధముగ సంఘమునకు చెందని వారి చేత పిలువబడిరి.

15 మరియు సంఘమునకు చెందిన వారు విశ్వాసముగానుండిరి, అవును క్రీస్తు నందు యధార్థమైన విశ్వాసులైన వారందరు క్రీస్తు లేక రాబోవు క్రీస్తునందు వారి విశ్వాసమును బట్టి వారు పిలువబడినట్టుగ క్రైస్తవులు అను నామమును వారిపైన సంతోషముగ తీసుకొనిరి.

16 మరియు కాబట్టి ఈ సమయమున క్రైస్తవుల

యొక్క ఉద్దేశము మరియు దేశము యొక్క స్వాతంత్ర్యము అనుగ్రహింపబడవలెనని మొరోనై ప్రార్థన చేసెను.
17 మరియు ఇది జరిగెను, అతడు తన ఆత్మను దేవునికి కుమ్మరించినప్పుడు నిర్జనము సమస్త దేశమును దక్షిణముననున్న యొక్క దేశమునకు అంతేకాకుండ మరియు సంక్షిప్తముగ ఉత్తరమున మరియు దక్షిణమున రెండు వైపులనున్న సమస్త దేశమును—ఏర్పరచబడిన ఒక దేశము మరియు స్వేచ్ఛ యొక్క దేశములని అతడు పేరు పెట్టెను.
18 మరియు అతడు చెప్పెను, మనము, మన యొక్క అతిక్రమముల చేత దానిని మనపై తెచ్చు-కొను వరకు, క్రీస్తు యొక్క నామము మనపై తీసుకొన్నాము. కావున, ద్వేషింపబడిన మనము క్రింద త్రొక్కి వేయ బడునట్లు మరియు నాశనము చేయబడునట్లు నిశ్చయముగ దేవుడు అనుమతించడు.
19 మరియు మొరోనై ఈమాటలను చెప్పి-నప్పుడు, అతడు చినిగిన భాగముపైన, అతడు వ్రాసిన వ్రాతను అందరు చూడగలుగునట్లు తన వస్త్రము యొక్క చినిగిన భాగమును గాలిలో ఊపుచు మరియు ఒక పెద్ద స్వరముతో కేక వేయుచు జనుల మధ్య ముందుకు వెళ్ళి చెప్పెను:
20 ఇదిగో దేశముపైన ఈ ధ్వజమును నిలబెట్టు వారెవరైనను వారందరు ప్రభువైన దేవుడు ఆశీర్వదించునట్లు వారి ప్రభువు యొక్క శక్తియందు ముందుకు రండి, మరియు వారి హక్కులు, మరియు వారి మతమును వారు నిలబెట్టుదురని ఒక నిబంధనలోనికి ప్రవేశించుడి.
21 మరియు ఇది జరిగెను, మొరోనై ఈ మాట-లను ప్రకటించినప్పుడు, ఇదిగో జనులు తమ నడుముల చుట్టు, తమ కవచములను చుట్టుకొని, ప్రభువైన వారి దేవుని వారు విడచిపెట్టరని ఒక గుర్తుగా లేక ఇతర మాటలలో వారు దేవుని యొక్క ఆజ్ఞలను అతిక్రమించిన యెడల లేక అతిక్రమములోనికి పడిన యెడల మరియు క్రీస్తు యొక్క నామమును వారిపైన తీసుకొనుటకు సిగ్గుపడిన యెడల వారు తమ వస్త్రములను చింపుకొనినట్లే ప్రభువు వారిని చింపవలెనని ఒక నిబంధనగ, తమ వస్త్రములను చింపుకొనుచు కలసి పరిగెత్తుచు వచ్చిరి.
22 ఇప్పుడు వారు చేసిన నిబంధన ఇదే, మరియు వారు తమ వస్త్రములను మొరోనై యొక్క పాదముల వద్ద పడవేసి చెప్పిరి: మేము అతిక్రమములోనికి పడిన యెడల ఉత్తర దేశ-మందు మా సహోదరులు వలే కూడ, మేము నాశనము చేయబడుదుమని, మేము మా దేవునితో నిబంధన చేయుచున్నాము, అవును మేము అతిక్రమమందు పడిన యెడల వారి పాదముల క్రింద త్రొక్కివేయబడునట్లు మేము మా వస్త్రము-లను నీపాదముల యొద్ద పడవేసియున్నట్లుగానే కూడ, ఆయన మమ్ములను మా శత్రువుల యొక్క పాదముల యొద్ద పడవేయవచ్చును.
23 మొరోనై వారితో చెప్పెను: ఇదిగో మనము యాకోబు యొక్క సంతానము యొక్క ఒక శేషమై-యున్నాము, అవును అతని కోటు తన సహోదరుల చేత అనేక ముక్కలుగా చింపబడిన, ఆ యోసేపు సంతానము యొక్క ఒక శేషమై యున్నాము, అవును మరియు ఇప్పుడు ఇదిగో మనము దేవుని యొక్క ఆజ్ఞలను పాటించుటకు జ్ఞాపక ముంచుకొనెదము లేని యెడల మన సహోదరుల చేత మన వస్త్రములు చింపబడును; మరియు మనము చెరసాలలోనికి వేయ-బడుదుము, లేక అమ్మివేయబడుదుము లేక సంహరించబడుదుము.
24 అవును యోసేపు యొక్క ఒక శేషముగ, మనము మన స్వేచ్ఛను కాపాడుకొందము. అవును అతని మరణమునకు ముందు యాకోబు యొక్క మాటలను మనము జ్ఞాపకము చేసు-కొందము. ఏలయనగా ఇదిగో యోసేపు కోటు యొక్క శేషము యొక్క ఒక భాగము కాపాడ-బడినదని మరియు నశించిపోలేదని, అతడు చూచి మరియు అతడు చెప్పెను—యోసేపు సంతానము యొక్క శేషము, అతని వస్త్రము యొక్క శేషము-వలే కూడ, నశించిపోగా, నా కుమారుని వస్త్రము యొక్క ఈ శేషము కాపాడబడినట్లే కూడ, నా కుమారుని సంతానము యొక్క ఒక శేషము, దేవుని యొక్క హస్తము ద్వార కాపాడబడును మరియు ఆయన యొద్దకు తీసికొనిపోబడును.
25 ఇప్పుడు ఇదిగో ఇది నా ఆత్మకు దుఃఖించు-చున్నది, అయినప్పటికినీ దేవుని యొద్దకు తీసుకొనిపోబడు అతని సంతానము యొక్క ఆ భాగమును బట్టి, నా ఆత్మ నా కుమారుని యందు ఆనందము కలిగియున్నది.

26 ఇప్పుడు ఇదిగో ఇది, యాకోబు యొక్క భాషయైయుండెను.

27 మరియు ఇప్పుడు అతని వస్త్రమువలే నశించిపోవు, యోసేపు సంతానము యొక్క శేషము, మన నుండి విడిపోయిన వారేమో, ఎవరు ఎరుగుదురు? అవును మరియు మనము క్రీస్తు యొక్క విశ్వాసమందు నిలకడగ నిలిచియుండని యెడల మనము కూడ అవ్వవచ్చును.

28 మరియు ఇప్పుడు ఇది జరిగెను, మొరోనై ఈ మాటలు చెప్పినప్పుడు అతడు ముందుకు వెళ్ళెను, మరియు అభిప్రాయ భేధములున్న దేశము యొక్క ఆ భాగములన్నిటకి కూడ పంపెను, మరియు వారి స్వేఛ్ఛను నిలబెట్టు కొనుటకు కోరిక కలిగియున్న జనులందరినీ, అమలిక్యా మరియు అమలిక్యాయులు అని పిలువబడిన విభేధించిన వారికి వ్యతిరేకముగ నిలువబడుటకు సమకూర్చెను.

29 మరియు ఇది జరిగెను, మొరోనై యొక్క జనులు అమలిక్యాయుల కంటే అధిక సంఖ్యలో ఉన్నారని అమలిక్యా చూచినపుడు—మరియు వారు చేపట్టిన ఉద్దేశము యొక్క న్యాయమును గూర్చి, అతని జనులు సందేహముతోనున్నారని కూడ అతడు చూచెను—కాబట్టి అతడు, తన కార్యము సాధించలేడని భయపడి, జనులలో తనను ఇష్టపడిన వారిని అతడు తీసుకొని మరియు నీఫై యొక్క దేశములోనికి వెడలిపోయెను.

30 ఇప్పుడు లేమనీయులు ఇక ఏమాత్రము శక్తి కలిగియుండుట, ప్రయోజనము కాదని మొరోనై తలంచెను, కావున అమలిక్యా యొక్క జనులను కొట్టివేయుటకు లేక వారిని పట్టుకొనవలెనని మరియు వారిని వెనుకకు తీసికొనివచ్చుటకు మరియు అమలిక్యాను సంహరించుటకు అతడు తలంచెను, అవును ఏలయనగా అతడు లేమనీయులను వారికి వ్యతిరేకముగ కోపమునకు పురిగొల్పునని మరియు వారిని, వారికి వ్యతిరేకముగ యుద్ధమునకు వచ్చునట్లు చేయునని. అతడు ఎరిగెను, మరియు అతడు తన ఉద్దేశములను నెరవేర్చునట్లు అమలిక్యా చేయునని అతడు ఎరిగెను.

31 కాబట్టి తాము సమకూడి మరియు తమ ఆయుధములు ధరించి మరియు సమాధానమును కాపాడుటకు ఒక నిబంధనలోనికి ప్రవేశించిన, అతని సైన్యములను అతడు తీసుకొనుట ప్రయోజనమని మొరోనై తలంచెను—మరియు ఇది జరిగెను, అతడు తన సైన్యమును తీసుకొని మరియు అరణ్యమందు అమలిక్యా యొక్క మార్గమును అడ్డగించుటకు తన గుడారములతో అరణ్యములోనికి నడిచెను.

32 మరియు ఇది జరిగెను, అతడు తన కోరికల ప్రకారము చేసెను, మరియు అరణ్యములోనికి ముందుకు నడిచెను, మరియు అమలిక్యా యొక్క సైన్యములను ఎదుర్కొనెను.

33 మరియు ఇది జరిగెను, అమలిక్యా తన మనుష్యుల యొక్క కొద్ది సంఖ్యతో పారిపోయెను, మరియు శేషము మొరోనై యొక్క చేతులలోనికి అప్పగించబడిరి, మరియు జారహెమ్ల యొక్క దేశములోనికి వెనుకకు తీసుకొనిపోబడిరి.

34 ఇప్పుడు మొరోనై ముఖ్యన్యాయాధిపతులు మరియు జనుల యొక్క స్వరము ద్వార నియమింపబడిన ఒక మనుష్యుడైయుండెను, కాబట్టి అతడు నీఫైయుల యొక్క సైన్యములతో తన చిత్తము ప్రకారము చేయుటకు వారి పైన అధికారమును స్థాపించుటకు మరియు అమలుచేయుటకు అధికారము కలిగియుండెను.

35 మరియు ఇది జరిగెను, వారు ఒక స్వతంత్ర ప్రభుత్వమును నిలబెట్టుకొనగలుగునట్లు స్వాతంత్ర్యము యొక్క ఉద్దేశమునకు సహాయపడుటకు ఒక నిబంధనలోనికి అమలేకీయులలో ప్రవేశించని వారిని, అతడు చంపబడునట్లు చేసెను, మరియు స్వాతంత్ర్యము యొక్క నిబంధనను తిరస్కరించని వారు, అక్కడ కొందరు మాత్రమే ఉండిరి.

36 మరియు ఇది కూడ జరిగెను, నీఫైయులచేత స్వాధీనపరచుకొనబడిన సమస్త దేశమందున్న ప్రతి గోపురముపైన, స్వేఛ్ఛ యొక్క బిరుదు పైకెత్తబడునట్లు అతడు చేసెను; మరియు ఆ విధముగ మొరోనై నీఫైయుల మధ్య స్వేఛ్ఛ యొక్క ధ్వజమును నాటెను.

37 మరియు వారు తిరిగి దేశమందు సమాధానము కలిగియుండుట మొదలుపెట్టిరి; మరియు ఆ విధముగ వారు న్యాయాధిపతుల పరిపాలన యొక్క, పంతొమ్మిదవ సంవత్సరము యొక్క సుమారు అంతము వరకు దేశమందు సమాధానమును నిలువబెట్టిరి.

38 మరియు హీలమన్ మరియు ప్రధాన

యాజకులు కూడ సంఘమందు క్రమమును నిలిపిరి, అవును నాలుగు సంవత్సరముల సమయము పాటు కూడ, వారు సంఘమందు అధిక సమాధానము మరియు సంతోషము కలిగి-యుండిరి.

39 మరియు ఇది జరిగెను, అక్కడ వారిలో ప్రభువైన యేసుక్రీస్తు ద్వార వారి ఆత్మలు విమోచింపబడినవని విశ్వసించుచు, మరణించిన వారు అనేకులుండిరి, ఆ విధముగ వారు ఆనందించుచు లోకము నుండి బయటికి వెళ్ళిరి.

40 మరియు అక్కడ జ్వరములతో మరణించిన వారు కొందరుండిరి, అవి సంవత్సరము యొక్క కొన్ని ఋతువులలో దేశమందు అతి తరచుగా-నుండెను—కానీ వాతావరణము యొక్క స్వభావమును బట్టి, మనుష్యులలో చేయబడిన వ్యాధుల యొక్క కారణమును తీసివేయుటకు, దేవుడు సిద్ధపరచిన అనేకమైన మొక్కలు మరియు వ్రేళ్ళ యొక్క ప్రశస్థమైన గుణములను బట్టి జ్వరములు అంత ఎక్కువ కాదు.

41 కానీ ముసలితనముతో చనిపోయిన వారు అక్కడ అనేకులుండిరి, మరియు క్రీస్తు యొక్క విశ్వాసమందు చనిపోయిన వారు, ఆయన-యందు సంతోషముగానుండిరని, మనము అట్లు తలంచవలెను.

## అధ్యాయము 47

లేమనీయుల యొక్క రాజగుటకు వంచన, హత్య మరియు కుట్రను అమలిక్యా ఉపయోగించును—నీఫైయుల అసమ్మతి వారు లేమనీయుల కంటే అధిక దుర్మార్గమైన మరియు భీతికరమైన వారు. సుమారు క్రీ. పూ. 72. సం.

ఇప్పుడు మనము మన వృత్తాంతమందు అమలిక్యా మరియు అతనితో అరణ్యములోనికి పారిపోయిన వారికి తిరిగి వెళ్ళెదము; ఏలయనగా ఇదిగో అతడు, అతనితో వెళ్ళు వారిని తీసుకొని, మరియు నీఫై యొక్క దేశమందు లేమనీయుల మధ్యకు ఎక్కి వెళ్ళెను, మరియు లేమనీయులను నీఫై యొక్క జనులకు వ్యతిరేకముగ కోపము-నకు, వారు నీఫైయులకు వ్యతిరేకముగ యుద్ధము చేయుటకు వెళ్ళుటకు, వారు తమను తిరిగి సమ-కూడవలెనని లేమనీయుల యొక్క రాజు అతని సమస్త దేశమంతట తనజనులందరి మధ్యఒక చాటింపును పంపునంతగా పురిగొల్పెను.

2 మరియు ఇది జరిగెను, ప్రకటన వారి మధ్య ముందుకు వెళ్ళినప్పుడు, వారు మిక్కిలి భయపడిరి. అవును వారు రాజును అసంతోషపరచుటకు భయపడిరి, మరియు వారి ప్రాణములను పోగొట్టు-కొందురేమోనని నీఫైయులకు వ్యతిరేకముగ యుద్ధము చేయుటకు వెళ్ళుటకు కూడ, వారు భయపడిరి, మరియు ఇది జరిగెను, రాజు యొక్క ఆజ్ఞలకు లోబడుటకు వారు ఇష్ఠపడ లేదు లేక వారిలో అధిక భాగము ఇష్ఠపడలేదు.

3 మరియు ఇప్పుడు ఇది జరిగెను, వారి, అవిధేయతను బట్టి రాజు చాలా కోపముగా నుండెను. కాబట్టి అతడు, అతని ఆజ్ఞలకు లోబడిన అతని సైన్యము యొక్క ఒక భాగము యొక్క సైన్యాధిపత్యమును అమలిక్యాకు ఇచ్చెను, మరియు అతడు ముందుకు వెళ్ళి మరియు వారిని యుద్ధమునకు బలవంతము చేయవలెనని, అతనిని ఆజ్ఞాపించెను.

4 ఇప్పుడు ఇదిగో అమలిక్యా యొక్క కోరిక ఇదియే. ఏలయనగా అతడు, కీడు చేయుటకు ఒక మిక్కిలి కుయుక్తిగల మనుష్యుడైయుండెను. కాబట్టి అతడు, లేమనీయుల యొక్క రాజును సింహాసనం నుండి తొలగించుటకు, తన హృదయమందు ప్రణాళిక వేసెను.

5 మరియు ఇప్పుడు రాజు యెడల అనుగ్రహము ఉన్న లేమనీయుల యొక్క, ఆ భాగముల యొక్క సైన్యాధిపత్యమును అతడు పొందెను, మరియు విధేయులుగ లేని వారి యొక్క అనుగ్రహమును సంపాదించుటకు, అతడు కోరెను, కాబట్టి ఒనీడా అని పిలువబడిన స్థలమునకు, అతడు ముందుకు వెళ్ళెను. ఏలయనగా లేమనీయులందరు అక్కడికి పారిపోయిరి, ఏలయనగా సైన్యము వచ్చుట వారు కనుగొని, మరియు వారిని నాశనము చేయుటకు వచ్చుచున్నారని వారు తలంచిరి, కాబట్టి వారు ఆయుధముల యొక్క స్థలమునకు ఒనీడాకు పారిపోయిరి.

6 మరియు నీఫైయులకు వ్యతిరేకముగ వెళ్ళుటకు వారు బలవంతము చేయబడరని, వారి మనస్సుల-యందు ఒక దృఢమైన నిర్ణయమును భద్రపరచు-కొని వారి పైన ఒక రాజు మరియు ఒక

నాయకుడుగా ఉండుటకు ఒక మనుష్యుని వారు నియమించియుండిరి.

7 మరియు ఇది జరిగెను, వారు ఆంటిపస్ అని పిలువబడిన కొండ యొక్క శిఖరముపైన యుద్ధమునకు సన్నద్ధులై తమను సమకూడి యుండిరి.

8 ఇప్పుడు రాజు యొక్క ఆజ్ఞలను బట్టి వారికి యుద్ధము నిచ్చుట అమలిక్యా యొక్క ఉద్దేశము కాదు, కానీ ఇదిగో అతడు వారి శిరస్సున తనను ఉంచగలుగునట్లు మరియు రాజును సింహాసనమునుండి తొలగించునట్లు మరియు రాజ్యము యొక్క స్వాధీనము చేసుకొనునట్లు, లేమనీయుల యొక్క సైన్యముల అనుగ్రహము సంపాదించుట అతని ఉద్దేశమైయుండెను.

9 మరియు ఇదిగో ఇది జరిగెను, ఆంటిపస్ కొండ దగ్గరున్న లోయయందు తన సైన్యము, తమ గుడారములు వేసుకొనునట్లు అతడు చేసెను.

10 మరియు ఇది జరిగెను, రాత్రి అయినప్పుడు కొండ మీదనున్న లెహోంటి అను పేరుగల వారి యొక్క నాయకుడు, కొండ యొక్క క్రిందికి దిగి రావలెనని కోరుచు, ఏలయనగా అతడు అతనితో మాట్లాడగోరుచున్నాడని ఆంటిపస్ కొండ మీదకు, అతడు ఒక రహస్యరాయబారమును పంపెను.

11 మరియు ఇది జరిగెను, లెహోంటి సందేశమును అందుకొన్నప్పుడు అతడు కొండ యొక్క క్రిందకు వెళ్ళుటకు ధైర్యము చేయలేదు, మరియు ఇది జరిగెను, క్రిందకురావలెనని అతనిని కోరుచు అమలిక్యా రెండవ సారి తిరిగి పంపెను, మరియు ఇది జరిగెను, లెహోంటి రాలేదు, మరియు అతడు తిరిగి మూడవ సారి పంపెను.

12 మరియు ఇది జరిగెను, లెహోంటి కొండ నుండి క్రిందికి వచ్చివేయునట్లు అతడు చేయలేక పోయెనని అమలిక్యా కనుగొన్నప్పుడు, అతడు సుమారు లెహోంటి యొక్క దండు వరకు కొండ మీదికి ఎక్కివెళ్ళెను, మరియు అతడు క్రిందికి-రావలెనని మరియు అతడు తన భటులను తనతో తెచ్చుకొనుమని అతడు తిరిగి లెహోంటికి తన సందేశమును నాలుగవసారి పంపెను.

13 మరియు ఇది జరిగెను, లెహోంటి తన భటు-లతో అమలిక్యా యొద్దకు దిగివచ్చినపుడు రాత్రి సమయమందు తన సైన్యముతో దిగివచ్చి మరియు రాజు అతనికి సైన్యాధిపత్యము ఇచ్చిన ఆ మనుష్యులను వారి దండులయందు చుట్టమని మరియు అతడు అతనిని (అమలిక్యాను) సమస్త సైన్యముపైన రెండవ నాయకునిగ చేసిన యెడల అతడు వారిని లెహోంటి యొక్క చేతులలోనికి అప్పగించివేయునని అమలిక్యా అతనిని కోరెను.

14 మరియు ఇది జరిగెను, లెహోంటి తన మనుష్యులతో దిగి వచ్చి మరియు అమలిక్యా యొక్క మనుష్యులను చుట్టెను, కాబట్టి వారు దినము యొక్క ప్రాతఃకాలమున వారు మేల్కొనక ముందే, వారు లెహోంటి యొక్క సైన్యములతో చుట్టబడిరి.

15 మరియు ఇది జరిగెను, వారు చుట్టబడి-యున్నారని వారు చూచినపుడు వారు నాశనము చేయబడకుండునట్లు వారి సహోదరులతో కలియుటకు వారిని, అతడు అనుమతించవలెనని వారు అమలిక్యాను బ్రతిమాలిరి, ఇప్పుడు అమలిక్యా కోరినది కూడ ఈ సంగతియే.

16 మరియు ఇది జరిగెను, రాజు యొక్క ఆజ్ఞ-లకు వ్యతిరేకముగ అతడు తన మనుష్యులను అప్పగించెను, ఇప్పుడు రాజును సింహాసనము నుండి తొలగించుటకు తన ప్రణాళికలను అతడు సాధించ గలుగునట్లు అమలిక్యా కోరిన సంగతి ఇదియే.

17 ఇప్పుడు వారి ముఖ్యనాయకుడు చంపబడిన యెడల రెండవ నాయకుని వారి ముఖ్యనాయకునిగ నియమించుట, అది లేమనీయుల మధ్య ఒక ఆచారమైయుండెను.

18 మరియు ఇది జరిగెను, అతడు చనిపోవునట్లు అతని సేవకులలో ఒకడు, లెహోంటికి కొంచెము కొంచెముగ విషము ఇచ్చునట్లు అమలిక్యా చేసెను.

19 ఇప్పుడు లెహోంటి చనిపోయినప్పుడు లేమనీయులు అమలిక్యాను వారి నాయకునిగ మరియు వారి ముఖ్య సైన్యాధ్యక్షుడుగా నియమించిరి.

20 మరియు ఇది జరిగెను, (అతడు తన కోరిక-లను సాధించుకొని యుండెను కావున) అమలిక్యా అతని సైన్యములతో, నీఫై యొక్క దేశమునకు ముఖ్య పట్టణమైన నీఫై యొక్క పట్టణమునకు నడిచెను.

21 మరియు రాజు అతనిని కలుసుకొనుటకు తన భటులతో బయటికి వచ్చెను. ఏలయనగా అమలిక్యా అతని ఆజ్ఞలను నెరవేర్చెనని

మరియు నీఫైయులకు వ్యతిరేకముగ యుద్ధము చేయుటకు వెళ్ళుటకు ఒక గొప్ప సైన్యమును అమలిక్యా సమకూర్చియున్నాడని అతడు తలంచెను.

22 కానీ ఇదిగో రాజు అతనిని కలుసుకొనుటకు బయటికి రాగా, రాజును కలుసుకొనుటకు తన సేవకులు ముందుకు వెళ్ళునట్లు అమలిక్యా చేసెను, మరియు అతని గొప్పతనమును బట్టి అతనికి గౌరవము చేయుటకున్నట్లు వారు, తాము రాజు యెదుట వంగి నమస్కరించిరి.

23 మరియు ఇది జరిగెను, లేమనీయుల ఆచారమును బట్టి రాజు సమాధానము యొక్క గుర్తుగా తన చేతిని వారినిపైకి లేపుటకు ముందుకు చాపెను, ఆ ఆచారము వారు నీఫైయుల నుండి తీసికొని యుండిరి.

24 మరియు ఇది జరిగెను, అతడు మొదటి వానిని నేల నుండి లేపినప్పుడు, ఇదిగో అతడు, రాజును హృదయమందు పొడిచెను; మరియు అతడు నేలపై పడెను.

25 ఇప్పుడు రాజు యొక్క సేవకులు పారిపోయిరి, మరియు అమలిక్యా యొక్క సేవకులు కేకలు వేయుట మొదలు పెట్టి ఇట్లు చెప్పిరి.

26 ఇదిగో రాజు యొక్క సేవకులు అతనిని హృదయమందు పొడిచిరి, మరియు అతడు పడిపోయెను మరియు వారు పారిపోయిరి. ఇదిగో రండి మరియు చూడుడి.

27 మరియు ఇది జరిగెను, అతని సైన్యములు ముందుకు నడచి మరియు రాజునకు ఏమి సంభవించెనో చూడవలెనని అమలిక్యా ఆజ్ఞాపించెను, మరియు వారు స్థలమునకు వచ్చి మరియు రాజు అతని రక్తములో పడియుండుట చూచినప్పుడు, అమలిక్యా కోపముతోనున్నట్లు నటించెను, మరియు చెప్పెను: రాజును ప్రేమించిన వాడెవడైనను, అతడు ముందుకు పోయి మరియు వారు సంహరింపబడునట్లు అతని సేవకులను తరుమవలెను.

28 మరియు ఇది జరిగెను, రాజును ప్రేమించిన వారు వారీ మాటలను వినినప్పుడు, ముందుకు వచ్చి మరియు రాజు యొక్క సేవకుల వెంట తరిమిరి.

29 ఇప్పుడు రాజు యొక్క సేవకులు వారి వెనుక ఒక సైన్యము తరుముట చూచినప్పుడు, వారు తిరిగి భయపడిరి మరియు అరణ్యములోనికి పారిపోయి, మరియు జారహెమ్ల యొక్క దేశములోనికి వచ్చిచేరిరి మరియు అమ్మోను యొక్క జనులను చేరిరి.

30 మరియు వారి వెనుక తరిమిన సైన్యము, వారి వెనుక వ్యర్థముగా తరిమియుండి తిరిగి వచ్చెను, మరియు ఆ విధముగ అమలిక్య తన మోసము చేత జనుల యొక్క హృదయములను సంపాదించెను.

31 మరియు ఇది జరిగెను, ఉదయమున అతడు తన సైన్యములతో నీఫై యొక్క పట్టణమును ప్రవేశించెను మరియు ఆ యొక్క పట్టణము స్వాధీనము చేసుకొనెను.

32 మరియు ఇది జరిగెను, రాణి, రాజు సంహరింపబడెనని ఆమె వినినప్పుడు—ఏలయనగా రాజు అతని సేవకుల చేత సంహరింపబడెనని అతడు తన సైన్యముతో వారిని తరిమెనని, కానీ అది వ్యర్థమైనదని మరియు వారు తప్పించుకొనిపోయిరని అమలిక్యా రాణికి ఒక రాయబారమును పంపియుండెను.

33 కాబట్టి రాణి ఈ సందేశమును అందుకొనినప్పుడు అతడు పట్టణము యొక్క జనులను విడిచిపెట్టవలెనని అతనిని కోరుచు ఆమె అమలిక్యా యొద్దకు పంపెను, మరియు ఆమె యొద్దకు అతడు రావలెనని కూడ అతనిని కోరెను, మరియు రాజు యొక్క మరణమును గూర్చి సాక్ష్య మిచ్చుటకు సాక్షులను అతనితో కూడ అతడు తేవలెనని ఆమె అతనిని కోరెను.

34 మరియు ఇది జరిగెను, రాజును సంహరించిన అదే సేవకుని అమలిక్యా మరియు అతనితోనుండిన వారందరినీ తీసుకొనెను, మరియు రాణి యొద్దకు ఆమె కూర్చున్న స్థలమునకులోనికి వెళ్ళెను, మరియు రాజు, అతని స్వంత సేవకుల చేత సంహరింపబడెనని వారందరు ఆమెకు సాక్ష్యమిచ్చిరి, మరియు వారు చెప్పిరి కూడ: వారు పారిపోయిరి. వారికి వ్యతిరేకముగ ఇది సాక్ష్యమిచ్చుటలేదా? మరియు వారు ఆ విధముగ రాణిని, రాజు యొక్క మరణమును గూర్చి సమాధానపరచిరి.

35 మరియు ఇది జరిగెను, అమలిక్యా రాణి యొక్క అనుగ్రహమును కోరెను, మరియు ఆమెను తనకు భార్యగ తీసుకొనెను, మరియు ఆ విధముగ అతని మోసము ద్వార, మరియు అతని

కపటపు సేవకుల యొక్క సహాయము ద్వార అతడు రాజ్యమును సంపాదించెను. అవును సమస్త దేశమంతట లేమనీయులు మరియు లెమూయేలీయులు మరియు ఇష్మాయేలీయులు మరియు నీఫై యొక్క పరిపాలన నుండి ఇప్పటి సమయము వరకు నీఫైయుల యొక్క అసమ్మతి వారందరు కలసియున్న, లేమనీయుల యొక్క జనులందరి మధ్య అతడు రాజుగా గుర్తింపబడెను.

36 ఇప్పుడు ఈ అసమ్మతీయులు, నీఫైయుల యొక్క అదే ఉపదేశము మరియు అదే సమాచారము కలిగియుండిరి, అవును ప్రభువు యొక్క అదే జ్ఞానమందు ఉపదేశింపబడియుండిరి. అయినప్పటికినీ అది వివరించుటకు వింతగా ఉండును, వారి అభిప్రాయ భేధముల తర్వాత ఎక్కువ కాలము కాకుండగనే, వారు లేమనీయుల యొక్క పారంపర్యాచారములందు పానము చేయుచు, సోమరితనము మరియు సమస్త విధమైన కాముకత్వమునకు దారి ఇచ్చుచు, అవును ప్రభువైన వారి దేవుని పూర్తిగా మరచిపోవుచు లేమనీయుల కంటే, అధిక కఠినులై పశ్చాత్తాపము లేక మరియు అధిక కౄరముగ, దుర్మార్గముగ, మరియు భీతికరముగ అయిరి.

## అధ్యాయము 48

*అమలిక్యా లేమనీయులను నీఫైయులకు వ్యతిరేకముగ పురిగొల్పును—క్రైస్తవుల యొక్క విశ్వాసమును కాపాడుటకు మొరోనై తన జనులను సిద్ధపరచును—అతడు స్వేచ్ఛ మరియు స్వాతంత్ర్యమందు ఆనందించును మరియు దేవుని యొక్క ఒక బలమైన మనుష్యుడు. సుమారు క్రీ. పూ. 72. సం.*

మరియు ఇప్పుడు ఇది జరిగెను, అమలిక్యా రాజ్యమును పొందిన వెంటనే, అతడు లేమనీయుల యొక్క హృదయములను, నీఫై యొక్క జనులకు వ్యతిరేకముగ ప్రేరేపించుటకు మొదలుపెట్టెను. అవును వారి గోపురముల నుండి నీఫైయులకు వ్యతిరేకముగ లేమనీయులతో మాట్లాడుటకు అతడు మనుష్యులను నియమించెను.

2 మరియు ఆ విధముగ, అతడు వారి హృదయములను నీఫైయులకు వ్యతిరేకముగ ప్రేరేపించెను, ఎంతయనగా న్యాయాధిపతుల పరిపాలన యొక్క పంతొమ్మిదవ సంవత్సరము యొక్క కడపటి భాగమందు, అతడు, తన ప్రణాళికలను అంతవరకు సాధించిన వాడై, అవును లేమనీయులపైన రాజుగా చేయబడిన వాడై, అతడు సమస్తదేశమంతట మరిముఖ్యముగా మరియు దేశమందున్న జనులందరు నీఫైయులు మరియు లేమనీయులపైన పరిపాలన చేయుటకు కూడ కోరెను.

3 కాబట్టి అతడు, తన ప్రణాళికను సాధించెను. ఏలయనగా అతడు లేమనీయుల యొక్క హృదయములను కఠినపరచియుండెను మరియు వారి మనస్సులను గృడ్డి చేసి, మరియు వారిని కోపమునకు పురిగొల్పెను. ఎంతయనగా నీఫైయులకు వ్యతిరేకముగ యుద్ధము చేయుటకు వెళ్ళుటకు ఒక అసంఖ్యాకమైన సైన్యమును అతడు సమకూర్చును,

4 ఏలయనగా అతని జనుల సంఖ్య యొక్క గొప్పతనమును బట్టి నీఫైయులను ఓడించుటకు మరియు వారిని దాస్యములోనికి తెచ్చుటకు అతడు నిర్ణయించుకొనెను.

5 మరియు ఆ విధముగ అతడు జోరమీయుల నుండి ముఖ్య సైనికాధికారులను నియమించెను. వారు నీఫైయుల యొక్క శక్తి మరియు వారి ఆశ్రయస్థలములు మరియు వారి పట్టణముల యొక్క బలహీనమైన భాగములతో అందరికన్న అధిక పరిచయము కలిగియుండిరి, కాబట్టి అతడు వారిని తన సైన్యములపై ముఖ్యనాయకులుగ నియమించెను.

6 మరియు ఇది జరిగెను, వారు తమ దండును తీసుకొని, మరియు అరణ్యమందు జారహెమ్ల యొక్క దేశము వైపు ముందుకు కదలిరి.

7 ఇప్పుడు ఇది జరిగెను, అమలిక్యా ఆ విధముగ మోసము మరియు వంచన ద్వార అధికారమును సంపాదించుచుండగ, మొరోనై దానికి వ్యతిరేకముగ జనుల యొక్క మనస్సులను ప్రభువైన వారి దేవునికి విశ్వాసముగ ఉండుటకు సిద్ధపరచుచుండెను.

8 అవును అతడు నీఫైయుల యొక్క సైన్యములను బలపరచుచుండెను, మరియు చిన్నకోటలను లేక ఆశ్రయస్థలములను నిర్మించుచుండిరి, అతని

సైన్యములను చుట్టియుండుటకు చుట్టు మట్టితో
గట్టులను కట్టుచు మరియు వారిని చుట్టి-
యుండుటకు వారి పట్టణములు మరియు వారి
దేశముల యొక్క సరిహద్దుల చుట్టు, అంతే-
కాకుండ, దేశము చుట్టు అన్నివైపుల రాళ్ళతో
గోడలను కూడ కట్టుచుండిరి.
9 మరియు వారి మిక్కిలి బలహీనమైన దుర్గముల-
యందు అతడు అధిక సంఖ్యలో మనుష్యుల-
నుంచెను; మరియు ఆ విధముగ అతడు నీఫైయుల
చేత స్వాధీన పరచుకొనబడిన దేశమును
దుర్గములు నిర్మించి మరియు బలపరచెను.
10 మరియు ఆ విధముగ వారి స్వేచ్ఛ, వారి
దేశములు, వారి భార్యలు, మరియు వారి పిల్లలు,
మరియు వారి సమాధానమును కాపాడుటకు
మరియు వారు ప్రభువైన వారి దేవుని కొరకు
జీవించునట్లు మరియు క్రైస్తవుల యొక్క విశ్వాస-
మని వారి శత్రువుల చేత పిలువబడిన దానిని వారు
నిలుపుకొనునట్లు అతడు సిద్ధపడుచుండెను.
11 మరియు మొరోనై ఒక బలమైన మరియు శక్తి-
గల ఒక మనుష్యుడు; అతడు ఒక పరిపూర్ణ
గ్రహింపు కలిగిన ఒక మనుష్యుడు; అవును
రక్తపాతమందు ఆనందించని ఒక మనుష్యుడు;
దాస్యము మరియు బానిసత్వము నుండి తన
దేశము మరియు తన సహోదరుల యొక్క స్వేచ్ఛ
మరియు స్వాతంత్ర్యమందు, అతని ఆత్మ
ఆనందించు ఒక మనుష్యుడు.
12 అవును ఆయన, అతని జనులపై ఉంచిన
అనేక ప్రత్యేక హక్కులు మరియు ఆశీర్వాదముల
నిమిత్తము, అతని దేవునికి కృతజ్ఞతాస్తుతులతో
హృదయముపొంగు మనుష్యుడు. అతని జనుల
యొక్క కుశలము మరియు క్షేమము నిమిత్తము,
మిక్కిలిగ శ్రమపడిన మనుష్యుడు.
13 అవును మరియు అతడు క్రీస్తు యొక్క
విశ్వాసమందు స్థిరముగానున్న మనుష్యుడై-
యుండెను, మరియు అతని రక్తము పోవునంత
వరకు కూడ, అతని జనులను అతని హక్కులు
మరియు అతని దేశము మరియు అతని మతమును
కాపాడుటకు అతడు ఒక ఒట్టుతో ప్రమాణము
చేసియుండెను.
14 ఇపుడు అది అవసరమైతే రక్తపాతమునకు
కూడ, వారి శత్రువులకు వ్యతిరేకముగ తమను
కాపాడుకొనవలెనని నీఫైయులు బోధింపబడిరి.
అవును మరియు ఎన్నడును ఎవనికి హాని చేయ-
కూడదని; అవును వారి ప్రాణములు కాపాడు-
కొనుటకు తప్ప, ఒక శత్రువుకు వ్యతిరేకముగ
తప్ప, ఎన్నడును ఖడ్గము ఎత్త రాదని కూడ, వారు
బోధింపబడిరి.
15 మరియు ఇది వారి విశ్వాసమైయుండెను.
ఆ విధముగ చేయుట ద్వార దేవుడు వారిని
దేశమందు వర్ధిల్లజేయునని లేక ఇతర మాటలలో
వారు దేవుని యొక్క ఆజ్ఞలను పాటించుట
యందు విశ్వాసముగ ఉండిన యెడల, ఆయన
వారిని దేశమందు వర్ధిల్ల జేయునని అవును వారి
అపాయమునుబట్టి పారిపోవుటకు లేక యుద్ధము-
నకు సిద్ధపడుటకు వారిని హెచ్చరించును.
16 మరియు ఇంకను తమ శత్రువులకు
వ్యతిరేకముగ తమను కాపాడుకొనుటకు వారు
వెళ్ళవలెనో లేదో, దేవుడు వారికి తెలియజేయును,
మరియు అట్లు చేయుట ద్వార ప్రభువు వారిని
విడిపించును, మరియు ఇది మొరోనై యొక్క
విశ్వాసమైయుండెను మరియు దానియందు అతని
హృదయము ఆనందించెను, రక్తపాతమందు కాదు
కాని మంచి చేయుట యందు, తన జనులను
కాపాడుట యందు, అవును దేవుని యొక్క ఆజ్ఞ-
లను పాటించుట అవును మరియు దుర్ణీతిని
ఎదుర్కొనుట యందు.
17 అవును నిశ్చయముగ, మనుష్యులందరు
మొరోనైవలే ఉండియుండి మరియు ఉన్న మరియు
ఉండబోయినయెడల ఇదిగో నరకము యొక్క
శక్తులు నిరంతరము కదలించబడియుండును.
అవును అపవాది మనుష్యుల సంతానము యొక్క
హృదయముల పైన ఎన్నడు శక్తి కలిగియుండడని
నేను మీతో నిశ్చయముగ చెప్పుచున్నాను.
18 ఇదిగో అతడు మోషైయ యొక్క కుమారుడైన
అమ్మోను వంటి ఒక మనుష్యుడు, అవును మరియు
మోషైయ యొక్క ఇతర కుమారులు కూడ, అవును
మరియు ఆల్మా మరియు అతని కుమారులు కూడ,
ఏలయనగా వారందరు దైవజనులు.
19 ఇప్పుడు ఇదిగో హీలమన్ మరియు అతని
సహోదరులు జనులకు మొరోనై కంటే ఏమియు
తక్కువ సేవ చేసిన వారు కారు; ఏలయనగా వారు
దేవుని యొక్క వాక్యమును బోధించిరి, మరియు

వారి మాటలను ఆలకించిన మనుష్యులందరికి పశ్చాత్తాపము నిమిత్తము బాప్తిస్మమిచ్చిరి.

20 మరియు ఆ విధముగ వారు ముందుకు వెళ్ళిరి, మరియు జనులు వారి మాటలను బట్టి తమను, వారు ప్రభువు చేత హెచ్చుగా అనుగ్రహింపబడునంతగా తగ్గించుకొనిరి, మరియు ఆ విధముగ, వారి మధ్య యుద్ధములు మరియు వివాదములు లేక వారుండిరి. అవును నాలుగు సంవత్సరముల కాలము పాటు కూడ.

21 కానీ నేను చెప్పినట్లు పంతొమ్మిదవ సంవత్సరము యొక్క కడపటి భాగమందు, అవును వారి మధ్య సమాధానమున్నప్పటికినీ, వారి సహోదరులైన లేమనీయులతో పోరాడుటకు అయిష్టముగ వారు బలవంతము చేయబడిరి.

22 అవును మరియు సంక్షిప్తముగ వారి అధికమైన అయిష్టత ఉన్నప్పటికినీ, లేమనీయులతో వారి యుద్ధములు అనేక సంవత్సరముల కాలము పాటు ఆగక యుండెను.

23 ఇప్పుడు లేమనీయులకు వ్యతిరేకముగ ఆయుధములనుపైకెత్తుటకు వారు విచారించిరి. ఏలయనగా వారు రక్తపాతమందు ఆనందించలేదు; అవును మరియు ఇదియే అంతయు కాదు—వారి దేవుని కలియుటకు సిద్ధముగా లేకుండా, ఒక నిత్యలోకము లోనికి ఈలోకములోనుండి వారి సహోదరులలో, అంత అధికులను పంపుటలో సాధనముగ ఉన్నందుకు వారు విచారించిరి.

24 అయినప్పటికినీ ఒకప్పుడు వారి సహోదరులు, అవును మరియు వారి సంఘము నుండి విభేధించి యుండి మరియు వారిని విడిచి మరియు లేమనీయులను చేరుట ద్వార వారిని నాశనము చేయుటకు వెళ్ళియుండిన, వారి యొక్క అనాగరికపు క్రూరత్వము ద్వార వారి భార్యలు, మరియు వారి సంతానము, చిత్రవధ చేయబడునట్లు తమ ప్రాణములను అర్పించుటకు వారు అనుమతించ లేక పోయిరి.

25 అవును దేవుని యొక్క ఆజ్ఞలను పాటించు వారెవరైన అక్కడ ఉన్నంత కాలము, నీఫైయుల యొక్క రక్తముపైన, వారి సహోదరులు ఆనందించుటను వారు సహించలేక పోయిరి. ఏలయనగా వారు, ఆయన ఆజ్ఞలను పాటించినయెడల వారు దేశమందు వర్థిల్లుదురని ప్రభువు యొక్క వాగ్దానమైయుండెను.

## అధ్యాయము 49

*అమ్మోనైహా మరియు నోవాహ్ యొక్క బలపరచబడిన పట్టణములను దాడి చేయుచున్న లేమనీయులు ఆక్రమించలేక పోయిరి—అమలిక్యా దేవుని శపించి మరియు మొరోనై యొక్క రక్తమును త్రాగుటకు ఒట్టు పెట్టుకొనును—హీలమన్ మరియు అతని సహోదరులు సంఘమును బలపరచుట కొనసాగించెదరు. సుమారు క్రీ. పూ. 72. సం.*

మరియు ఇప్పుడు ఇది జరిగెను, పంతొమ్మిదవ సంవత్సరము యొక్క పదకొండవ నెల యందు నెల యొక్క పదవ దినమందు, లేమనీయుల యొక్క సైన్యములు, అమ్మోనైహా యొక్క దేశము వైపు సమీపించుచు కనబడెను.

2 మరియు ఇదిగో పట్టణము తిరిగి కట్టబడియుండెను, మరియు మొరోనై పట్టణము యొక్క సరిహద్దుల వెంబడి ఒక సైన్యమును నిలిపెను, మరియు వారు లేమనీయుల యొక్క బాణములు మరియు రాళ్ళ నుండి తమను కాపాడుకొనుటకు చుట్టు మట్టి వేసుకొనియుండిరి. ఏలయనగా ఇదిగో వారు బాణములతోను మరియు రాళ్ళతోను పోరాడిరి.

3 ఇదిగో అమ్మోనైహా యొక్క పట్టణము తిరిగి కట్టబడినదని నేను చెప్పితిని, నేను మీతో చెప్పుచున్నాను. అవును అది కొంత భాగము తిరిగి కట్టబడినది, మరియు జనుల యొక్క దుర్నీతిని బట్టి లేమనీయులు దానిని ఒకసారి నాశనము చేసియుండిరి; కాబట్టి అది, తిరిగి వారికి ఒక సులభమైన గురియగునని వారు తలంచిరి.

4 కానీ ఇదిగో వారి ఆశాభంగము ఎంత గొప్పది. ఏలయనగా ఇదిగో నీఫైయులు వారి చుట్టు మట్టితో ఒక గట్టును త్రవ్వియుండిరి. అది ఎంతఎత్తు అనగా లేమనీయులు వారి రాళ్ళు మరియు వారి బాణములను అవి ప్రభావము చూపునట్లు వేయలేకపోయిరి, లేక వారి స్థలము యొక్క ప్రవేశము ద్వార తప్ప, వారిపైకి రాలేకపోయిరి.

5 ఇప్పుడు ఈ సమయమున లేమనీయుల యొక్క ముఖ్య సైనికాధికారులు, వారి రక్షణ స్థలములను సిద్ధపరచుకొనుటలో, నీఫైయుల యొక్క తెలివిని బట్టి మిక్కిలిగా అచ్చెరువొందిరి.

6 ఇప్పుడు లేమనీయుల యొక్క నాయకులు, వారి సంఖ్యల యొక్క గొప్పతనమును బట్టి తలంచిరి. అవును వారు ఇదివరకు చేసియున్నట్లుగ వారి పైన దాడి చేయుటకు వారు ప్రత్యేక హక్కు కలిగి యున్నారని వారు తలంచిరి; అవును మరియు వారు తమను డాలులతో మరియు వక్షస్థల కవచములతో కూడ, సిద్ధము చేసుకొనిరి; మరియు వారు తమను చర్మపు వస్త్రములు అంతేకాకుండా వారి దిగంబరత్వమును కప్పుటకు మందమైన వస్త్రములతో కూడ, సిద్ధపడిరి.

7 మరియు ఆ విధముగ సిద్ధపడి వారు, వారి సహోదరులను సులభముగా జయించి మరియు దాస్యము యొక్క కాడికి గురి చేయుదురని లేక వారి ఇష్ఠమును బట్టి వారిని సంహరించి మరియు చిత్రవధ చేయగలరని వారు తలంచిరి.

8 కానీ ఇదిగో వారి సంపూర్ణ ఆశ్చర్యమునకు లీహై యొక్క సంతానము మధ్య ఎన్నడును తెలియబడని విధములో వారి కొరకు వారు సిద్ధ-పడియుండిరి. ఇప్పుడు వారు మొరోనై యొక్క ఆజ్ఞల ప్రకారము లేమనీయులతో యుద్ధము చేయుటకు సిద్ధముగానుండిరి.

9 మరియు ఇది జరిగెను, లేమనీయులు లేక అమలిక్యాయులు వారి యుద్ధ సన్నాహముల విధమును గూర్చి మిక్కిలిగ అచ్చెరువొందిరి.

10 ఇప్పుడు నీఫై యొక్క దేశమునుండి బయటికి అతని సైన్యమునకు తలభాగమున రాజైన అమలిక్యా దిగి వచ్చియుండిన యెడల, బహుశ అమ్మోనైహా యొక్క పట్టణము వద్ద నీఫైయులను లేమనీయులు దాడి చేయునట్లు అతడు చేసి-యుండే వాడు. ఏలయనగా ఇదిగో అతడు, అతని జనుల యొక్క రక్తమును లక్ష్యపెట్టలేదు.

11 కానీ ఇదిగో అమలిక్యా యుద్ధము చేయుటకు తానే దిగి రాలేదు, మరియు ఇదిగో అతని ముఖ్య సైనికాధికారులు అమ్మోనైహా యొక్క పట్టణము వద్ద నీఫైయులపై దాడి చేయుటకు ధైర్యము చేయ-లేదు. ఏలయనగా నీఫైయుల మధ్య మొరోనై వ్యవహారముల యొక్క నిర్వహణను, వారి ఉప-సంహరణా స్థలములను బట్టి వారు ఆశాభంగము చెంది, వారిపైనదాడి చేయలేకపోవునంతగ మార్చి-వేసెను.

12 కాబట్టి వారు అరణ్యములోనికి ఉప-సంహరించు కొనిరి. మరియు వారి దండును తీసుకొని, మరియు నోవాహ్ యొక్క దేశము వైపు నీఫైయులకు వ్యతిరేకముగ దాడిచేయుటకు వారి కొరకు రెండవ శ్రేష్ఠమైన స్థలమై యుండునని తలంచుచు నడచిరి.

13 ఏలయనగా మొరోనై చుట్టు ఉన్న సమస్త దేశమందు ప్రతి పట్టణము కొరకు దుర్గములు బలపరచెనని లేక రక్షణ కోటలను కట్టెనని వారు ఎరుగక యుండిరి. కాబట్టి వారు నోవాహ్ యొక్క దేశమునకు ఒక ధృడమైన నిర్ణయముతో ముందుకు నడచిరి. అంతేకాకుండా వారి ముఖ్య సైనికాధికారులు ముందుకు వచ్చి, మరియు ఆ పట్టణము యొక్క జనులను నాశనము చేయుదురని ఒట్టు పెట్టుకొనిరి.

14 కానీ ఇదిగో వారి ఆశ్చర్యమునకు ఇంతవరకు ఒక బలహీనమైన స్థలమైన నోవాహ్ యొక్క పట్టణము, మొరోనై యొక్క కారణముగ, అంతే-కాకుండ అమ్మోనైహా పట్టణము యొక్క బలమును మించునంతగ కూడ, బలమైనదాయెను.

15 మరియు ఇప్పుడు ఇదిగో ఇది మొరోనై యొక్క తెలివైయున్నది. ఏలయనగా వారు అమ్మోనైహా పట్టణము వద్ద భయభ్రాంతు-లగుదురని అతడు తలచి, మరియు నోవాహ్ యొక్క పట్టణము ఇంతవరకు దేశము యొక్క అన్నిటికన్న బలహీనమైన భాగముగ ఉండి యున్నందున, కాబట్టి వారు యుద్ధము చేయుటకు అక్కడకు నడుచుదురని అతడు తలచెను, మరియు అది అతని కోర్కెల ప్రకారమే ఆయెను.

16 మరియు ఇదిగో మొరోనై ఆ పట్టణము యొక్క మనుష్యులపైన లీహైని ముఖ్య సైనికాధికారిగ నియమించెను, మరియు ఆది సిదోన్‌నది యొక్క తూర్పున ఉన్న లోయలో, లేమనీయులతో యుద్ధము చేసిన ఆ లీహైయే అయియుండెను.

17 మరియు ఇప్పుడు ఇదిగో ఇది జరిగెను, లీహై పట్టణమును పర్యవేక్షించుచున్నాడని లేమనీయులు కనుగొనినప్పుడు, వారు తిరిగి ఆశాభంగము చెందిరి. ఏలయనగా లీహైని గూర్చి వారు మిక్కిలిగ భయపడిరి, అయినప్పటికినీ వారి ముఖ్య సైనికాధికారులు పట్టణముపై దాడిచేయుటకు ఒట్టుతో ప్రమాణము చేసియుండిరి. కాబట్టి వారు వారి సైన్యములను పైకి తెచ్చిరి.

18 ఇప్పుడు ఇదిగో ప్రవేశమార్గము తప్ప,

కట్టబడియున్న గట్టు యొక్క ఎత్తు మరియు చుట్టును త్రవ్వబడియున్న కందకము యొక్క లోతును బట్టి, ప్రవేశ మార్గము తప్ప మరేదారిని వారి రక్షణ దుర్గములలోనికి లేమనీయులు ప్రవేశించలేకపోయిరి.

19 మరియు ఆ విధముగ ఇతర మార్గము ద్వార కోటను ప్రవేశించుటకు ఎక్కివచ్చుటకు ప్రయత్నించు వారందరిపైన రాళ్ళు మరియు బాణములు వేయుట ద్వార వారిని నాశనము చేయుటకు నీఫైయులు సిద్ధపడియుండిరి.

20 ఆ విధముగ వారు మరిముఖ్యముగ ప్రవేశ-మార్గపు స్థలము ద్వార వారి రక్షణస్థలములోనికి వచ్చుటకు ప్రయత్నించు అందరినీ కొట్టివేయుటకు వారి ఖడ్గములతో మరియు వారి వడిసెలలతో, వారి బలమైన మనుష్యుల యొక్క ఒక భాగము సిద్ధముగానుండిరి, మరియు ఆ విధముగ లేమనీయులకు వ్యతిరేకముగ తమను కాపాడు కొనుటకు వారు సిద్ధముగానుండిరి.

21 మరియు ఇది జరిగెను, లేమనీయుల యొక్క సైనికాధికారులు తమ సైన్యములను ప్రవేశ ద్వారము యొక్క స్థలము యెదుటికిపైకి తెచ్చి, మరియు వారి రక్షణస్థలములోనికి వెళ్ళుటకు నీఫైయులతో పోరాడుట మొదలుపెట్టిరి. కానీ ఇదిగో వారు సమయము నుండి సమయము వరకు వెనుకకు తరుమబడిరి. ఎంతయనగా, ఒక అమితమైన సంహారముతో వారు సంహరింపబడిరి.

22 ఇప్పుడు వారు మార్గము ద్వార నీఫైయులపైన అధికారము సంపాదించలేక పోయిరని వారు కను-గొన్నప్పుడు, వారు పోరాడుటకు ఒక సమాన అవకాశము కలిగియుండునట్లు, వారి సైన్యముల యొద్దకు ఒక మార్గమును వారు సంపాదించునట్లు, వారు మట్టి గట్టులను త్రవ్వివేయుట ప్రారంభించిరి. కానీ ఇదిగో ఈ ప్రయత్నములలో వారి పైకి విసర-బడిన రాళ్ళు మరియు బాణములచేత వారు కొట్టి-వేయబడిరి; మరియు మట్టి యొక్క గట్టులను క్రిందకు కూల్చుట ద్వార వారి కందకములను నింపుటకు బదులుగ అవి కొంత వరకు, వారి మృతులు మరియు గాయపడిన శరీరములతోను నింపబడెను.

23 ఆ విధముగ నీఫైయులు వారి శతృవులపైన సమస్త అధికారము కలిగియుండిరి; మరియు ఆ విధముగ వారి ముఖ్య సైనికాధికారులు అందరు సంహరింపబడు వరకు లేమనీయులు, నీఫైయు-లను నాశనము చేయుటకు ప్రయత్నించిరి. అవును మరియు దానికి వ్యతిరేకముగ నీఫైయులలో ఒక్క ఆత్మయు సంహరింపబడక పోగా, లేమనీయులలో ఒక వేయిమంది కంటే అధికముగ సంహరింప-బడిరి.

24 మార్గము ద్వార లేమనీయుల యొక్క బాణములకు గురిచేయబడి, గాయపడిన వారు ఏబదిమంది అక్కడ ఉండిరి. కానీ, వారు తమ డాలులతో మరియు తమ వక్షస్థల కవచములతో మరియు తమ శిర-స్త్రాణములతో కాపాడబడిరి. ఎంతయనగా వారి గాయములు, వారి కాళ్ళ పైన ఉండెను, వాటిలో అనేకము చాల తీవ్రముగా ఉండెను.

25 మరియు ఇది జరిగెను, వారి ముఖ్య సైనికాధికారులందరు సంహరింపబడిరని లేమనీయులు చూచినప్పుడు, వారు అరణ్యము-లోనికి పారిపోయిరి; మరియు ఇది జరిగెను, జన్మ-చేత ఒక నీఫైయుడైన వారి రాజు అమలిక్యాకు, వారి, గొప్ప నష్టమును గూర్చి తెలియజేయుటకు వారు నీఫై యొక్క దేశమునకు తిరిగి వెళ్ళిరి.

26 మరియు ఇది జరిగెను, అతడు తన జనులతో మిక్కిలి కోపముగానుండెను. ఏలయనగా నీఫైయులపైన అతని కోరికను అతడు సాధించ-లేకపోయెను. అతడు వారిని దాస్యపు కాడికి గురి చేయలేదు.

27 అవును అతడు మిక్కిలి కోపముగానుండెను, మరియు అతడు దేవుని శపించి మరియు మొరోనైని కూడా అతని రక్తమును త్రాగుదునని ఒక ఒట్టుతో అతడు ప్రమాణము చేసెను; మరియు ఇది అతని జనుల యొక్క క్షేమము కొరకు సిద్ధపరచుట-యందు దేవుని యొక్క ఆజ్ఞలను అతడు పాటించుటను బట్టియే.

28 మరియు ఇది జరిగెను, దానికి వ్యతిరేకముగ వారి శతృవుల యొక్క చేతులనుండి వారిని విడపించుటలో ఆయన సాటిలేని శక్తిని బట్టి, నీఫై యొక్క జనులు ప్రభువైన వారి దేవునికి కృతజ్ఞత చెల్లించిరి.

29 మరియు ఆ విధముగ నీఫై యొక్క జనులపైన న్యాయాధిపతుల పరిపాలన యొక్క పంతొమ్మిదవ సంవత్సరము ముగిసెను.

30 అవును మరియు వారికి హీలమన్ మరియు

షిబ్లోన్ మరియు కొరియాంటన్ మరియు అమ్మోను మరియు అతని సహోదరులు, అవును మరియు దేవుని యొక్క పరిశుద్ధ క్రమము ద్వార నియమింపబడి, పశ్చాత్తాపము నిమిత్తము బాప్తీస్మము పొంది మరియు జనుల మధ్య బోధించుటకు ముందుకు పంపబడిన వారందరి చేత, వారికి ప్రకటింపబడి దేవుని యొక్క వాక్యమునకు వారిచ్చిన, వారి లక్ష్యము మరియు శ్రద్ధను బట్టి వారిమధ్య నిరంతరమైన సమాధానము మరియు సంఘమందు మిక్కిలిగ అధిక ఐశ్వర్యము అక్కడ ఉండెను.

## అధ్యాయము 50

*నీఫైయుల యొక్క దేశములను మొరోనై బలపరచును—వారు అనేక క్రొత్త పట్టణములను నిర్మించుదురు—వారి దుర్మార్గము మరియు అసహ్యముల దినములయందు నీఫైయులకు యుద్ధములు మరియు నాశనములు సంభవించును—మోరియాంటన్ మరియు అతని అసమ్మతీయులు టియాంకమ్ చేత ఓడించబడుదురు—నెఫిహా మరణించును మరియు అతని కుమారుడు పహోరన్ న్యాయపీఠమును నింపును. సుమారు క్రీ. పూ. 72—67. సం.*

మరియు ఇప్పుడు ఇది జరిగెను, మొరోనై యుద్ధమునకు ఏర్పాట్లు చేయుట లేక లేమనీయులకు వ్యతిరేకముగ అతని జనులను కాపాడుట మానలేదు. ఏలయనగా న్యాయాధిపతుల పరిపాలన యొక్క ఇరవైయవ సంవత్సరపు ప్రారంభమందు, అతని సైన్యములు ప్రారంభించునట్లు నీఫైయుల ఆధీనమందున్న సమస్త దేశమంతట, సమస్త పట్టణముల చుట్టు మట్టి యొక్క గట్టులను త్రవ్వుట మొదలు పెట్టునట్లు అతడు చేసెను.

2 మరియు మట్టి యొక్క ఈ గట్టులపైభాగమున అక్కడ కొయ్యదుంగలు, మరిముఖ్యముగ, కొయ్యదుంగల యొక్క పని ఒక మనుష్యుని అంత ఎత్తుకు కట్టబడి పట్టణముల చుట్టు ఉండునట్లు అతడు చేసెను.

3 మరియు ఆ కొయ్యదుంగల పనలపైన ఒక వాడిగ చెక్కిన రాటల చట్రము, అక్కడ చుట్టు కొయ్యదుంగలపైన కట్టబడునట్లు అతడు చేసెను; మరియు అవి బలముగాను మరియు ఎత్తుగాను ఉండెను.

4 మరియు అతడు ఆ రాటల యొక్క పనల పైగా కనబడునట్లు గోపురములు నిలుపబడునట్లు అతడు చేసెను: మరియు లేమనీయుల యొక్క రాళ్ళు మరియు బాణములు వారికి హాని చేయకుండునట్లు ఆ గోపురములపైన రక్షణ స్థలములు నిర్మించబడునట్లు అతడు చేసెను.

5 మరియు వారి ఇష్టము మరియు వారి బలమునుబట్టి దానియొక్క అగ్రము నుండి వారు రాళ్ళు వేయగలుగునట్లు మరియు పట్టణము యొక్క గోడలకు దగ్గరగ సమీపించుటకు ఎవడు ప్రయత్నించినను అతనిని సంహరించునట్లు వారు సిద్ధపడిరి.

6 ఆ విధముగ మొరోనై సమస్త దేశమందు ప్రతి పట్టణము చుట్టు వారి శత్రువుల యొక్క రాకకు వ్యతిరేకముగ బలమైన దుర్గములను సిద్ధ పరచెను.

7 మరియు ఇది జరిగెను, మొరోనై తన సైన్యములు తూర్పు అరణ్యములోనికి ముందుకు పోవునట్లు చేసెను. అవును మరియు వారు ముందుకు వెళ్ళిరి మరియు తూర్పుఅరణ్యములో ఉన్న లేమనీయులనందరినీ జారహెమ్ల యొక్క దేశము దక్షణమునున్న వారి స్వంత దేశములకు తరిమిరి.

8 మరియు నీఫై యొక్క దేశము తూర్పు సముద్రము నుండి పడమరకు ఒక తిన్నని దిశలో సాగెను.

9 మరియు ఇది జరిగెను, మొరోనై వారి స్వంత ఆధీనముల యొక్క దేశములకు ఉత్తరమునున్న, తూర్పు అరణ్యము నుండి లేమనీయులనందరినీ తరిమి వేసియున్నప్పుడు జారహెమ్ల యొక్క దేశమందు మరియు చుట్టు ఉన్న దేశమందున్న నివాసులందరు తూర్పు అరణ్యములోనికి సముద్రపు ఒడ్డున సరిహద్దుల వరకు కూడ ముందుకు వెళ్ళునట్లు మరియు దేశమును స్వాధీనపరచుకొనునట్లు అతడు చేసెను.

10 మరియు అతడు దక్షిణమున వారి ఆధీనముల యొక్క సరిహద్దులయందు సైన్యములను కూడ ఉంచెను, మరియు వారి సైన్యములను మరియు వారి జనులను వారి శత్రువుల యొక్క చేతులలో నుండి వారు రక్షించుకొనునట్లు, దుర్గములను నిలుపునట్లు వారిని చేసెను.

11 మరియు ఆ విధముగ తూర్పు అరణ్యమందు;
అవును మరియు పడమరన కూడ, లేమనీయుల
యొక్క బలమైన దుర్గములన్నిటినీ అతడు కొట్టి-
వేసెను. నీఫైయులు మరియు లేమనీయుల మధ్య
జారహెమ్ల యొక్క దేశము మరియు నీఫై యొక్క
దేశము మధ్య పడమర సముద్రము నుండి సిదోన్-
నది యొక్క తల భాగము ప్రక్కగ సాగుచున్న
సరిహద్దును బలపరచెను—నీఫైయులు ఉత్తర
దేశమంతటినీ, అంతేకాకుండ సమృద్ధి దేశము
యొక్క ఉత్తరమునున్న సమస్త దేశమును కూడ,
వారి ఇష్టము చొప్పున స్వాధీన పరచుకొనిరి.
12 ఆ విధముగ మొరోనై, తన పనులు వారికి
తెచ్చిన రక్షణ యొక్క హామీని బట్టి ప్రతి దినము
పెరుగుచున్న, అతని సైన్యములతో తమ
స్వాధీనములోనున్న దేశములపైన, వారు ఎట్టి
అధికారము లేక యుండవలెనని, స్వాధీనముల
యొక్క దేశములనుండి లేమనీయుల యొక్క
బలము మరియు అధికారమును కొట్టివేయుటకు
ప్రయత్నించెను.
13 మరియు ఇది జరిగెను, ఒక పట్టణము యొక్క
పునాదిని నీఫైయులు ప్రారంభించిరి, మరియు వారు
పట్టణము యొక్క పేరును మొరోనైఅని పిలచిరి,
మరియు అది తూర్పు సముద్రము ప్రక్కన ఉండెను
మరియు అది లేమనీయుల యొక్క స్వాధీనముల
యొక్క సరిహద్దు ప్రక్కన దక్షిణమున ఉండెను.
14 మరియు వారు అహరోను మరియు మొరోనై
యొక్క సరిహద్దుల ప్రక్కన, మొరోనై యొక్క
పట్టణము మరియు అహరోను యొక్క పట్టణము
మధ్య, ఒక పట్టణము కొరకు ఒక పునాదిని కూడ
ప్రారంభించిరి మరియు వారు ఆ పట్టణము లేక
దేశము యొక్క పేరును నెఫిహా అని పిలిచిరి.
15 మరియు అదే సంవత్సరమందు ఉత్తరమున
అనేక పట్టణములను నిర్మించుటకు కూడ వారు
మొదలుపెట్టిరి, ఒక దానిని ఒక ప్రత్యేకమైన
మాదిరిని దానిని వారు లీహైయని పిలిచిరి. అది
సముద్రపు సరిహద్దున ఉత్తరమున ఉండెను.
16 మరియు ఆ విధముగ ఇరవైయవ
సంవత్సరము ముగిసెను.
17 మరియు నీఫై యొక్క జనులపైన
న్యాయాధిపతుల పరిపాలన యొక్క ఇరువది
ఒకటవ సంవత్సరము ప్రారంభమందు, నీఫై యొక్క
జనులు ఈ వర్థిల్లుచున్న పరిస్థితులందుండిరి.
18 మరియు వారు మిక్కిలిగా వర్థిల్లిరి, మరియు
వారు మిక్కిలిగా ధనవంతులైరి. అవును మరియు
వారు వృద్ధిపొంది మరియు దేశమందు బలముగా
పెరిగిరి.
19 మరియు ఆ విధముగ మనుష్య సంతానము-
నకు ఆయన సమస్త వాక్యములను నెరవేర్చుటకు,
ప్రభువు యొక్క వ్యవహారములన్నీ ఎంత
కనికరముగలవో మరియు న్యాయమైనవో
మనము చూచుచున్నాము. అవును ఇట్లు చెప్పుచు
ఆయన లీహైతో పలికిన, ఆయన మాటలు ఈ
సమయమున కూడ ఋజువైనవని మనము
చూడగలము.
20 నీవు మరియు నీ పిల్లలు ధన్యులు; మరియు
వారు ఆశీర్వదింపబడుదురు. వారు నా ఆజ్ఞలను
పాటించినంత మట్టుకు వారు దేశమందు
వర్థిల్లుదురని జ్ఞాపక ముంచుకొనుడి కానీ, వారు
నా ఆజ్ఞలను పాటించనంత మట్టుకు, వారు
ప్రభువు యొక్క సన్నిధినుండి కొట్టి వేయ-
బడుదురు.
21 మరియు ఈ వాగ్దానములు, నీఫై యొక్క
జనులకు ఋజువు చేయబడినవని మనము
చూచుచున్నాము. ఏలయనగా వారి మధ్యనున్న,
వారి కలహములు మరియు వారి వివాదములు;
అవును వారి హత్యలు మరియు వారి దోపుడులు,
వారి విగ్రహారాధన, వారి జారత్వములు మరియు
వారి అసహ్యములు, ఇవియే వారిపైన, వారికి
యుద్ధములు మరియు వారి నాశనములను
తెచ్చెను.
22 మరియు వారి దుర్మార్గులైన సహోదరులలో
వేలమంది దాస్యమునకు అప్పగించబడి లేక
ఖడ్గము చేత నశించి లేక అవిశ్వాసమందు క్షీణించి
మరియు లేమనీయులతో కలసిపోయి యుండగ,
ప్రభువు యొక్క ఆజ్ఞలను పాటించుటయందు
విశ్వాసముగనున్న వారు అన్ని సమయములందు
విడిపించబడిరి.
23 కానీ ఇదిగో నీఫై యొక్క దినముల నుండి,
మొరోనై యొక్క దినములందు తప్ప, అవును
న్యాయాధిపతుల పరిపాలన యొక్క ఇరువది
ఒకటవ సంవత్సరమందు, ఈ సమయమున కంటే
సంతోషకరమైన సమయము నీఫై యొక్క జనుల
మధ్య ఎన్నడును లేకుండెను.
24 మరియు ఇది జరిగెను, న్యాయాధిపతుల

పరిపాలన యొక్క ఇరువది రెండవ సంవత్సరము కూడ సమాధానమందు ముగిసెను. అవును మరియు ఇరువది మూడవ సంవత్సరము కూడ.

25 మరియు ఇది జరిగెను, న్యాయాధిపతుల పరిపాలన యొక్క ఇరువది నాలుగవ సంవత్సర ప్రారంభమందు, లీహై యొక్క సరిహద్దులకు ప్రక్కగానున్న మోరియాంటన్ యొక్క దేశము మరియు లీహై యొక్క దేశమును గూర్చి వారి మధ్య వచ్చిన ఒక వివాదము కారణముగా తప్ప, అక్కడ నీఫైయుల మధ్య కూడ సమాధానముండి యుండవలెను. అవి రెండును సముద్రపు ఒడ్డున సరిహద్దులోనుండెను.

26 ఏలయనగా ఇదిగో మోరియాంటన్ యొక్క దేశమును స్వాధీనపరచుకొనిన జనులు, లీహై దేశము యొక్క ఒక భాగమును మాదనిరి, కాబట్టి అక్కడ వారి మధ్య ఒక తీవ్రమైన వివాదము ఉండుట మొదలాయెను. ఎంతగాననగ మోరియాంటన్ యొక్క జనులు వారి సహోదరులకు వ్యతిరేకముగ ఆయుధములను తీసుకొనిరి, మరియు వారిని ఖడ్గము చేత సంహరించుటకు వారు నిర్ణయించుకొనిరి.

27 కానీ ఇదిగో లీహై యొక్క దేశమును స్వాధీనపరచుకొనిన జనులు, మొరోనై యొక్క దండు వద్దకు పారిపోయిరి మరియు సహాయము కొరకు అతనిని అర్థించిరి. ఏలయనగా వారియందు తప్పు లేదు.

28 మరియు ఇది జరిగెను, మోరియాంటన్ అనుపేరు గల ఒక మనుష్యుని ద్వార నడిపింపబడి, మోరియాంటన్ యొక్క జనులు, లీహై యొక్క జనులు, మొరోనై యొక్క దండు వద్దకు పారిపోయిరని కనుగొనినప్పుడు, మొరోనై యొక్క సైన్యము వారిపైకి వచ్చి మరియు వారిని నాశనము చేయునేమోనని మిక్కిలిగ భయపడిరి.

29 కాబట్టి నీటి యొక్క విశాలభాగములతో నిండి, ఉత్తరము వైపునున్న దేశమునకు వారు పారిపోవలెనని మరియు ఉత్తరమువైపున ఉన్న దేశము యొక్క ఆధీనమును చేసుకొనవలెనని మోరియాంటన్ వారి హృదయములలోనికి దానిని పెట్టెను.

30 మరియు ఇదిగో వారు ఈ ప్రణాళికను నెరవేర్చియుండెడి వారు. (అది విలపించుటకు ఒక కారణమై యుండెడిది) కానీ ఇదిగో మోరియాంటన్, ఒక అధికమైన ఉద్రేకము గల మనుష్యుడై యుండెను. కాబట్టి అతడు, అతని ఆడ పనివారిలో ఒకామెతో కోపముగొని, మరియు అతడు ఆమెపైనపడి మరియు ఆమెను అధికముగ కొట్టెను.

31 మరియు ఇది జరిగెను, ఆమె పారిపోయి మరియు మొరోనై యొక్క దండు వద్దకు వచ్చెను, మరియు ఆ విషయమును గూర్చి మరియు ఉత్తరమువైపు దేశములోనికి పారిపోవుటకు వారి ఉద్దేశములను గూర్చి కూడ అన్ని సంగతులను మొరోనైకి చెప్పెను.

32 ఇప్పుడు ఇదిగో సమృద్ధి దేశమందున్న జనులు, మోరియాంటన్ యొక్క మాటలను ఆలకించుదురని మరియు అతని జనులతో కలసిపోవుదురని మరియు ఆ విధముగ అతడు ఆ దేశము యొక్క భాగముల స్వాధీనము సంపాదించునని, అది నీఫై యొక్క జనుల మధ్య ఒక గంభీరమైన ఫలితమునకు పునాదిని వేయునని, అవును ఆ ఫలితము వారి స్వాతంత్ర్యమును త్రోసివేయుటకు నడిపించునని వారు లేక ఒక విధముగ మొరోనై భయపడెను.

33 కాబట్టి మోరియాంటన్ యొక్క జనులను ఎదుర్కొనుటకు ఉత్తర దేశములోనికి వారి పలాయనమును ఆపుటకు, మొరోనై ఒక సైన్యమును వారి దండుతో పంపెను.

34 మరియు ఇది జరిగెను, వారు నిర్జన దేశము యొక్క సరిహద్దులకు వచ్చువరకు వారు, వారిని ఎదుర్కొనలేదు. మరియు ఉత్తరమువైపు దేశములోనికి సముద్రము ప్రక్కగా నడిపించు సన్నని దారి గుండ, అవును సముద్రము ప్రక్కగా పడమరన మరియు తూర్పున వారు, వారిని ఎదుర్కొనిరి.

35 మరియు ఇది జరిగెను, టియాంకమ్ అను పేరుగల ఒక మనుష్యునిచేత నడిపించబడి, మొరోనై చేత పంపబడిన సైన్యము మోరియాంటన్ యొక్క జనులను కలుసుకొనెను; మరియు (అతని దుర్మార్గము మరియు అతని ఇచ్ఛకపు మాటల చేత ప్రేరేపించబడి) మోరియాంటన్ యొక్క జనులు ఎంత మొండివారనగ వారి మధ్య ఒక యుద్ధము మొదలాయెను, దాని యందు టియాంకమ్, మోరియాంటన్‌ను సంహరించెను; మరియు అతని సైన్యమును ఓడించెను; మరియు వారిని బందీలుగా తీసుకొనెను: మరియు మొరోనై యొక్క దండుకు

తిరిగి వచ్చెను, మరియు ఆ విధముగ నీఫై యొక్క జనుల పైన న్యాయాధిపతుల పరిపాలన యొక్క ఇరువది నాలుగవ సంవత్సరము ముగిసెను.

36 మరియు ఆ విధముగ మోరియాంటన్ యొక్క జనులు వెనుకకు తేబడిరి: మరియు సమాధానమును నిలుపుటకు వారు నిబంధన చేసిన తరువాత, వారు మోరియాంటన్ యొక్క దేశమునకు పునఃస్థాపించబడిరి; మరియు వారికి మరియు లీహై యొక్క జనులకు మధ్య ఒక ఐక్యత జరిగెను మరియు వారి దేశములకు కూడ వారు పునఃస్థాపించబడిరి.

37 మరియు ఇది జరిగెను, నీఫై యొక్క జనులు సమాధానము వారికి పునఃస్థాపించబడిన సంవత్సరమందే, రెండవ ముఖ్య న్యాయాధిపతి-యైన నెఫిహా దేవుని యెదుట పరిపూర్ణ న్యాయ-ప్రవర్తనతో న్యాయపీఠమును నింపియుండి మరణించెను.

38 అయినప్పటికినీ ఆల్మా మరియు అతని తండ్రులు అతి పవిత్రమైనవని భావించిన ఆ వస్తువులను మరియు ఆ వృత్తాంతములను స్వాధీనము చేసుకొనుటకు, అతడు ఆల్మాను తిరస్కరించెను. కాబట్టి ఆల్మా వాటిని తన కుమారుడైన హీలమన్‌కు ఇచ్చియుండెను.

39 ఇదిగో ఇది జరిగెను, అతని తండ్రి యొక్క స్థానములో న్యాయపీఠమును నింపుటకు నెఫిహా యొక్క కుమారుడు నియమించబడెను: మరి-ముఖ్యముగా నీతితో తీర్పుతీర్చుటకు మరియు జనుల యొక్క సమాధానము మరియు స్వేచ్ఛ నిలుపుటకు మరియు ప్రభువైన వారి దేవుని ఆరాధించుటకు, వారి పవిత్రమైన ప్రత్యేక హక్కు-లను వారికి అనుగ్రహించుటకు మరియు దేవుని యొక్క ఉద్దేశమునకు సహాయపడుటకు మరియు నిలుపుటకు మరియు వారి నేరములను బట్టి దుర్మార్గులను న్యాయమునకు తెచ్చుటకు ఒక ఒట్టు మరియు పరిశుద్ధవిధితో అతడు జనులపైన ముఖ్య న్యాయాధిపతి పరిపాలకుడుగ నియమించబడెను.

40 ఇప్పుడు ఇదిగో అతని పేరు పహోరన్ మరియు పహోరన్ అతని తండ్రి యొక్క స్థానమును నింపెను; మరియు నీఫై యొక్క జనులపైన ఇరువది నాలుగవ సంవత్సరపు అంత-మందు తన పరిపాలనను ప్రారంభించెను.

## అధ్యాయము 51

*ఒక రాజును నియమించుటకు, రాజు-మనుష్యులు చట్టమును మార్చుటకు కోరుదురు—పహోరన్ మరియు స్వతంత్ర మనుష్యులు, జనుల యొక్క స్వరము చేత సహాయము పొందిరి—మొరోనై రాజు-మనుష్యులను వారి దేశమును కాపాడు-కొనుట లేక చంపబడుటకు బలవంతము చేయును—అమలిక్యా మరియు లేమనీయులు అనేక బల-పరచబడిన పట్టణములను స్వాధీనము చేసు-కొందురు—టియాంకమ్ లేమనీయుల దాడిని త్రిప్పికొట్టును మరియు అమలిక్యాను అతని గుడారములో సంహరించును. సుమారు క్రీ. పూ. 67—66. సం.*

మరియు ఇప్పుడు ఇది జరిగెను, నీఫై యొక్క జనులపైన న్యాయాధిపతుల పరిపాలన యొక్క ఇరువది అయిదవ సంవత్సరము యొక్క ప్రారంభమందు లీహై యొక్క జనులు మరియు మోరియాంటన్ యొక్క జనుల మధ్య వారి దేశములను గూర్చి వారు సమాధానము స్థాపించిన వారై మరియు ఇరువది అయిదవ సంవత్సరమును సమాధానమందు ప్రారంభించిరి.

2 అయినప్పటికినీ దీర్ఘ కాలము దేశమందు పూర్తి సమాధానమును వారు నిలుపలేకపోయిరి. ఏలయనగా జనుల మధ్య ముఖ్యన్యాయాధికారి పహోరన్‌ను గూర్చి ఒక వివాదముండుట మొదలాయెను. ఏలయనగా ఇదిగో చట్టము యొక్క కొన్ని అంశములు మార్చబడవలెనని కోరు జనుల యొక్క ఒక భాగము అక్కడ ఉండిరి.

3 కానీ ఇదిగో పహోరన్ చట్టమును మార్చక, లేక మార్చబడుటకు అనుమతించక యుండెను. కాబట్టి చట్టమును మార్చుటను గూర్చి వారి విజ్ఞాపనలతో, వారి అభిప్రాయములను పంపిన వారికి అతడు ఆలకించకుండెను.

4 కాబట్టి చట్టము మార్చబడవలెనని కోరిన వారు, అతనితో కోపముగనుండిరి మరియు అతడు ఇక ఏ మాత్రము దేశముపైన ముఖ్య-న్యాయాధిపతిగ ఉండరాదని కోరిరి. కాబట్టి అక్కడ ఆ విషయమును గూర్చి ఒక తీవ్రమైన కలహము లేచెను. కానీ రక్తపాతమునకు కాదు.

5 మరియు ఇది జరిగెను, పహోరన్ న్యాయ-

పీఠము నుండి దింపబడవలెనని కోరిన వారు, రాజ-మనుష్యులు అని పిలువబడిరి. ఏలయనగా స్వతంత్ర ప్రభుత్వమును త్రోసివేయుటకు మరియు ఒక రాజును దేశముపైన స్థాపించుటకు వీలుగ, చట్టము మార్చబడవలెనని వారు కోరియుండిరి.

6 మరియు పహోరన్ దేశముపైన ముఖ్య-న్యాయాధికారిగ కొనసాగవలెనని కోరిన వారు తమపైన స్వతంత్ర మనుష్యులు అను పేరును తీసుకొనిరి మరియు వారి మధ్య విభజన ఆ విధముగ ఉండెను. ఏలయనగా ఒక స్వతంత్ర ప్రభుత్వము ద్వార వారి మతము, యొక్క వారి హక్కులను మరియు వారి ప్రత్యేకతలను కాపాడు-కొనుటకు స్వతంత్ర మనుష్యులు ఒట్టు పెట్టుకొని లేక నిబంధన చేసియుండిరి.

7 మరియు ఇది జరిగెను, వారి వివాదము జనుల యొక్క స్వరము ద్వార పరిష్కరింపబడెను. మరియు ఇది జరిగెను, జనుల యొక్క స్వరము, స్వతంత్ర మనుష్యుల యొక్క పక్షమున వచ్చెను మరియు పహోరన్ న్యాయపీఠమును నిలుపు-కొనెను. అది పహోరన్ యొక్క సహోదరులు మరియు స్వాతంత్ర్యము యొక్క జనులలో అనేకుల మధ్యకూడ అధిక సంతోషమును కలుగజేసెను. వారు వ్యతిరేకించుటకు ధైర్యము చేయక, కానీ స్వాతంత్ర్యము యొక్క ఉద్దేశము నిలుపుటకు బాధ్యత కలిగియుండునట్లు, రాజ-మనుష్యులను కూడ వారు మాట్లాడకుండ చేసిరి.

8 ఇప్పుడు రాజుల యొక్క పక్షమునున్న వారు ఉన్నత జన్మమును గలవారైయుండిరి. మరియు వారు రాజులగుటకు కోరిరి: మరియు వారు జనుల-పైన శక్తి మరియు అధికారము కోరిన వారి చేత సహాయము పొందిరి.

9 కానీ ఇదిగో నీఫై యొక్క జనుల మధ్య అట్టి వివాదములుండుటకు ఇది ఒక క్లిష్టమైన సమయమైయుండెను. ఏలయనగా ఇదిగో అమలిక్యా నీఫై యొక్క జనులకు వ్యతిరేకముగ లేమనీయుల యొక్క జనుల హృదయములను తిరిగి పురిగొల్పెను మరియు అతడు, అతని దేశము యొక్క సమస్త భాగముల నుండి సైనికు-లను సమకూర్చుచుండెను, వారిని ఆయుధములు ధరింపజేయుచు మరియు యుద్ధమునకు సమస్త శ్రద్ధతో సిద్ధపడుచుండెను. ఏలయనగా అతడు మొరోనై యొక్క రక్తమును త్రాగుటకు ప్రమాణము చేసియుండెను.

10 కానీ ఇదిగో అతడు చేసిన అతని వాగ్దానములు తొందర పాటుయని మనము చూచెదము. అయినప్పటికినీ, అతడు నీఫైయులకు వ్యతిరేకముగ యుద్ధము చేయుటకు వచ్చుటకు, తనను మరియు తన సైన్యములను సిద్ధముచేసెను.

11 ఇప్పుడు నీఫైయుల యొక్క హస్తము చేత సంహరింపబడిన అనేక వేల మందిని బట్టి, అతని సైన్యములు ఇంతకు ముందుండినంత గొప్పగ లేకయుండెను. కానీ, వారి గొప్ప నష్టమెదురు-కొన్నప్పటికినీ అమలిక్యా ఒక అద్భుతమైన గొప్ప సైన్యమును సమకూర్చియుండెను. ఎంతగననగా జారహెమ్ల యొక్క దేశమునకు దిగివచ్చుటకు అతడు భయపడలేదు.

12 అవును లేమనీయుల యొక్క ముందు భాగమున అమలిక్యా, అతడు కూడ దిగి వచ్చెను; మరియు అది న్యాయాధిపతుల పరిపాలన యొక్క ఇరువది అయిదవ సంవత్సరమున యైయుండెను; మరియు అది ముఖ్యన్యాయాధిపతి పహోరన్ గూర్చి, వారి వివాదముల యొక్క వ్యవహారము-లను పరిష్కరించుకొనుటకు, వారు మొదలు పెట్టిన సమయమైయుండెను.

13 మరియు ఇది జరిగెను, రాజ-మనుష్యులు అని పిలువబడిన మనుష్యులు, వారికి వ్యతిరేకముగ యుద్ధము చేయుటకు లేమనీయులు దిగి వచ్చుచున్నారని విన్నప్పుడు వారు తమ హృదయములందు ఆనందించిరి; మరియు వారు ఆయుధములను తీసుకొనుటకు నిరాకరించిరి; ఏలయనగా వారు ముఖ్యన్యాయాధిపతితో మరియు స్వాతంత్రము యొక్క జనులతో కూడ ఎంతో కోపముగనుండిరి. వారు తమ దేశమును రక్షించు-కొనుటకు ఆయుధములు తీసుకొనకుండిరి.

14 మరియు ఇది జరిగెను, మొరోనై దీనిని చూచి మరియు లేమనీయులు దేశము యొక్క సరిహద్దులలోనికి వచ్చుచున్నారని కూడ చూచి-నప్పుడు, ఎవరిని కాపాడుటకు అధిక శ్రద్ధతో అతడు ఎంత శ్రమపడియుండెనో ఆ జనుల యొక్క మొండితనమును బట్టి, అతడు మిక్కిలిగా ఆగ్రహముతోనుండెను. అవును అతడు మిక్కిలిగ ఆగ్రహముతోనుండెను. అతని ఆత్మ వారికి వ్యతిరేకముగ కోపముతో నిండెను.

15 మరియు ఇది జరిగెను, అతడు దేశము యొక్క పరిపాలకునికి అతడు దానిని చదువవలెనని మరియు ఆ అసమ్మతీయులను వారి దేశమును రక్షించుకొనుటకు బలవంతము చేయుటకు లేదా వారిని చంపుటకు, అతనికి (మొరోనైకి) అధికారము ఇవ్వవలెనని కోరుచు, జనుల యొక్క స్వరముతో ఒక విజ్ఞాపనను పంపించెను.

16 ఏలయనగా జనుల మధ్య అట్టి వివాదములు మరియు అభిప్రాయ భేధములకు ముగింపు చేయుట, అతని మొదటి బాధ్యతయై యుండెను. ఏలయనగా ఇదిగో ఇంతవరకు ఇది వారందరి నాశనమునకు కారణమైయుండెను మరియు ఇది జరిగెను, జనుల యొక్క స్వరమును బట్టి అది అనుగ్రహింపబడెను.

17 మరియు ఇది జరిగెను, వారి గర్వము మరియు వారి శ్రీమంత వర్గమును లాగివేయుటకు మరియు నేలతో వారిని సమమట్టము చేయుటకు, ఆ రాజు-మనుష్యులకు వ్యతిరేకముగ, అతని సైన్యము వెళ్ళవలెనని లేదా వారు ఆయుధములు తీసుకొని స్వాతంత్ర్యము యొక్క ఉద్దేశమునకు సహాయపడవలెనని మొరోనై ఆజ్ఞాపించెను.

18 మరియు ఇది జరిగెను, సైన్యములు వారికి వ్యతిరేకముగ ముందుకు నడిచెను: మరియు వారి గర్వము మరియు వారి శ్రీమంత వర్గమును వారు లాగి వేసిరి. ఎంతగననగా మొరోనై యొక్క మనుష్యులకు వ్యతిరేకముగ వారు యుద్ధము చేయుటకు వారి యుద్ధ ఆయుధములను తీసు-కొనిరి. వారు నరికి వేయబడి మరియు నేలకు సమమట్టము చేయబడిరి.

19 మరియు ఇది జరిగెను, ఖడ్గము చేత నరికి-వేయబడిన ఆ అసమ్మతీయుల యొక్క నాలుగు వేలమంది అక్కడుండిరి మరియు యుద్ధమందు సంహరింపబడని వారి నాయకులు పట్టుకొనబడి మరియు చెరసాలలో వేయబడిరి. ఏలయనగా ఈ సమయమున వారి విచారణలకు సమయము లేకుండెను.

20 మరియు ఆ అసమ్మతీయులలో మిగిలిన వారు ఖడ్గము చేత నేలకు కొట్టి వేయబడుట కంటే, స్వేచ్ఛా ధ్వజమునకు లోబడి మరియు వారి గోపురములపైన మరియు వారి పట్టణములలో స్వేచ్ఛ యొక్క బిరుదును ఎగురవేయుటకు మరియు వారి దేశమును రక్షించుకొనుటకు ఆయుధము-లను తీసుకొనుటకు బలవంతము చేయబడిరి.

21 మరియు ఆవిధముగ మొరోనై, రాజు-మనుష్యులని పేరుతో తెలియబడిన వారెవరును అక్కడ లేకుండునట్లు ఆ రాజు-మనుష్యుల ముగింపు చేసెను: మరియు ఆ విధముగ శ్రీమంత రక్తము యొక్క వర్గము యొక్క రక్తమును చాటు కొనిన ఆ జనుల యొక్క మొండితనము మరియు గర్వమునకు, అతడు ఒక ముగింపును పెట్టెను. కానీ వారి సహోదరులవలే తమను తగ్గించు-కొనుటకు మరియు దాస్యము నుండి వారి స్వాతంత్ర్యము కొరకు ధైర్యముగా పోరాడుటకు వారు క్రిందికి తేబడిరి.

22 ఇదిగో ఇది జరిగెను, మొరోనై ఆ విధముగ అతని స్వంత జనుల మధ్య యుద్ధములు మరియు జగడములను తీసివేయుచు మరియు వారిని సమాధానము మరియు నాగరికతకు లోపరచుచు, మరియు లేమనీయులకు వ్యతిరేకముగ యుద్ధము-నకు సిద్ధపరచుటకు నియమములను తయారు చేయుచు ఉండగా, ఇదిగో లేమనీయులు సముద్రపు ఒడ్డు దగ్గరి సరిహద్దులలో ఉన్న మొరోనై యొక్క దేశము లోనికి వచ్చియుండిరి.

23 మరియు ఇది జరిగెను, మొరోనై యొక్క పట్టణమందు నీఫైయులు తగినంతగ బలముగా లేరు; కాబట్టి అమలిక్యా అనేకులను సంహరించుచూ వారిని తరిమివేసెను, మరియు ఇది జరిగెను, అమలిక్యా పట్టణము యొక్క స్వాధీనమును అంతేకాకుండ వారి సమస్త కోటల యొక్క స్వాధీనమును తీసుకొనెను.

24 మరియు మొరోనై యొక్క పట్టణము నుండి బయటికి పారిపోయిన వారు, నెఫిహా యొక్క పట్టణమునకు వచ్చిరి: మరియు లీహై పట్టణము యొక్క జనులలో కూడ తమను సమకూడిరి మరియు ఏర్పాట్లు చేసిరి మరియు లేమనీయులను యుద్ధమందు ఎదుర్కొనుటకు సిద్ధముగా ఉండిరి.

25 కానీ ఇది జరిగెను, యుద్ధము చేయుటకు నెఫిహా యొక్క పట్టణమునకు వ్యతిరేకముగ వెళ్ళుటకు అమలిక్యా లేమనీయులను అనుమతించ లేదు. కానీ వారిని సముద్రము ప్రక్కన దిగువ ఉంచుచు దానిని కాయుటకు మరియు రక్షించుటకు ప్రతి పట్టణమందు మనుష్యులను వదిలెను.

26 మరియు ఆ విధముగ అతడు నెఫీహా యొక్క పట్టణము మరియు లీహై యొక్క పట్టణము మరియు మోరియాంటన్ యొక్క పట్టణము మరియు ఓమ్నేరు యొక్క పట్టణము మరియు గిడ్ యొక్క పట్టణము మరియు ములెక్ యొక్క పట్టణము, సముద్రము ప్రక్కన తూర్పు సరిహద్దులపైనున్న అన్నిటినీ, అనేక పట్టణముల యొక్క స్వాధీనమును తీసుకొనుచు వెళ్ళెను.

27 మరియు ఆ విధముగ అమలిక్యా యొక్క వంచన, ద్వార వారి లెక్కలేనన్ని సైన్యముల ద్వార లేమనీయులు అన్ని అధిక పట్టణములను సంపాదించిరి. అవన్నియు మొరోనై యొక్క దుర్గముల యొక్క మాదిరిని బట్టి బలముగ, బలమైన దుర్గములు నిర్మింపబడెను. అవన్నియు, లేమనీయుల కొరకు బలమైన దుర్గములను సమకూర్చెను.

28 మరియు ఇది జరిగెను, వారి యెదుట నీఫైయులను తరిమి వేయుచు మరియు అనేకులను సంహరించుచు సమృద్ధి దేశము యొక్క సరిహద్దులకు వారు నడిచిరి.

29 కానీ ఇది జరిగెను, మోరియాంటన్‌ను సంహరించిన మరియు అతని పలాయనమందు, అతని జనులను ఎదుర్కొనిన టియాంకమ్‌ను వారు కలుసుకొనిరి.

30 మరియు ఇది జరిగెను, సమృద్ధి దేశము మరియు ఉత్తరమువైపు దేశము యొక్క స్వాధీనమును కూడ అతడు తీసుకొనగలుగునట్లు, అతడు తన అసంఖ్యాకమైన సైన్యముతో ముందుకు నడచుచుండగా అతడు అమలిక్యాను కూడ ఎదుర్కొనెను.

31 కానీ ఇదిగో అతడు టియాంకమ్ మరియు అతని మనుష్యుల చేత వెనుకకు తరిమి వేయబడుట ద్వార అతడు ఆశాభంగమును పొందెను. ఏలయనగా వారు గొప్ప యోధులు. ఏలయనగా టియాంకమ్ యొక్క ప్రతి మనుష్యుడు వారి బలమందు మరియు వారి యుద్ధ నైపుణ్యమందు లేమనీయులను మించెను. ఎంతగాననగా, వారు లేమనీయులపైన అనుకూల పరిస్థితిని సంపాదించిరి.

32 మరియు ఇది జరిగెను వారు, వారిని వేధించిరి. ఎంతగననగా వారు చీకటియగు వరకు కూడ వారిని సంహరించిరి; మరియు ఇది జరిగెను, టియాంకమ్ మరియు అతని మనుష్యులు వారి గుడారములను సమృద్ధి దేశము యొక్క సరిహద్దులయందు వేసుకొనిరి; మరియు అమలిక్యా తన గుడారములను సముద్రపు ఒడ్డు వద్ద తీరముపైన సరిహద్దులయందు వేసుకొనెను మరియు ఈ మాదిరి చొప్పున వారు తరుమబడిరి.

33 మరియు ఇది జరిగెను, రాత్రి వచ్చినప్పుడు టియాంకమ్ మరియు అతని సేవకుడు రహస్యముగా వెళ్ళిరి మరియు రాత్రి యందు బయటికి వెళ్ళి మరియు అమలిక్యా యొక్క దండులోనికి వెళ్ళిరి; మరియు ఇదిగో వారి శ్రమలు మరియు పగటి యొక్క వేడి ద్వార కలిగిన వారి అధిక అలసటను బట్టి వారు నిద్ర చేత జయించబడిరి.

34 మరియు ఇది జరిగెను, టియాంకమ్ రాజు యొక్క గుడారములోనికి రహస్యముగా ప్రవేశించెను; మరియు అతని గుండెలో ఒక ఈటెను గృచ్చెను మరియు అతడు తన సేవకులను మేలుకొలుపకుండునట్లు, అతడు రాజు, యొక్క మరణమును వెంటనే కలుగజేసెను.

35 మరియు అతడు తిరిగి రహస్యముగా, అతని స్వంత దండునకు తిరిగి వచ్చెను; మరియు ఇదిగో అతని మనుష్యులు నిద్రపోయి ఉండిరి మరియు అతడు వారిని మేల్కొలిపి; మరియు తను చేసిన క్రియలన్నిటినీ వారికి చెప్పెను.

36 మరియు లేమనీయులు మేల్కొని మరియు వారిపైన రాకుండునట్లు, అతడు తన సైన్యములు సిద్ధపాటునందు నిలువబడునట్లు చేసెను.

37 మరియు ఆ విధముగ నీఫై యొక్క జనులపైన న్యాయాధిపతుల పరిపాలన యొక్క ఇరువది అయిదవ సంవత్సరము ముగిసెను; మరియు ఆ విధముగ అమలిక్యా యొక్క దినములు ముగిసెను.

## అధ్యాయము 52

*అమలిక్యా తరువాత లేమనీయుల యొక్క రాజుగ అమ్మోరోన్ వచ్చును—మొరోనై, టియాంకమ్ మరియు లీహై నీఫైయులను లేమనీయులకు వ్యతిరేకముగ ఒక విజయవంతమైన యుద్ధమందు నడిపింతురు—ములెక్ యొక్క పట్టణము తిరిగి తీసుకొనబడును మరియు జోరమీయుడైన*

*జేకబ్ సంహరింపబడును. సుమారు క్రీ. పూ. 66—64. సం.*

మరియు ఇప్పుడు ఇది జరిగెను, నీఫై యొక్క జనులపైన న్యాయాధిపతుల పరిపాలన యొక్క, ఇరువది ఆరవ సంవత్సరమందు, ఇదిగో మొదటి నెల యొక్క మొదటి ఉదయమున లేమనీయులు మేల్కొనినప్పుడు, ఇదిగో అమలిక్యా అతని స్వంత గుడారమందు మరణించియుండుటను వారు కనుగొనిరి మరియు ఆ దినమున వారికి యుద్ధము నిచ్చుటకు టియాంకమ్ సిద్ధముగా ఉన్నాడని కూడ వారు చూచిరి.

2 మరియు ఇప్పుడు లేమనీయులు దీనిని చూచినప్పుడు వారు భయపడిరి; మరియు వారు ఉత్తరమువైపు దేశములోనికి నడచుటకు వారి ప్రణాళికను వారు విడిచిపెట్టిరి: మరియు ములెక్ యొక్క పట్టణములోనికి వారి సమస్త సైన్యమును వెనుకకు తీసుకొనిరి; మరియు వారి కోటల యందు రక్షణను కోరిరి.

3 మరియు ఇది జరిగెను, అమలిక్యా యొక్క సహోదరుడు జనులపైన రాజుగా నియమింపబడెను. మరియు అతని పేరు అమ్మోరోన్. ఆ విధముగ రాజు అమ్మోరోన్, రాజైన అమలిక్యా యొక్క సహోదరుడు అతని స్థానములో పరిపాలించుటకు నియమింపబడెను.

4 మరియు ఇది జరిగెను, వారు రక్తపాతము ద్వార తీసికొనిన ఆ పట్టణములను అతని జనులు నిలబెట్టుకొనవలెనని అతడు ఆజ్ఞాపించెను. ఏలయనగా వారు అధిక రక్తమును నష్టపోతే తప్ప, ఏ పట్టణములను వారు పట్టుకొనలేదు.

5 మరియు ఇప్పుడు వారు పట్టుకొనిన ఆ పట్టణములను మరియు వారు స్వాధీనము సంపాదించిన దేశము యొక్క ఆ భాగములను నిలుపుకొనుటకు లేమనీయులు నిర్ణయించుకొనిరని టియాంకమ్ చూచెను; మరియు వారి సంఖ్య యొక్క అంతులేనితనమును చూచియుండి, వారిని, వారి కోటలందు దాడి చేయుటకు అతడు ప్రయత్నించుట ప్రయోజనము కాదని టియాంకమ్ తలంచెను.

6 కానీ యుద్ధమునకు ప్రయత్నములు చేయుచున్నట్టుగా, అతడు తన మనుష్యులను చుట్టు ఉంచెను. అవును మరియు చుట్టు గోడలు కట్టుచు మరియు ఆశ్రయస్థలములను సిద్ధము చేయుట ద్వార వారికి వ్యతిరేకముగ తనను రక్షించుకొనుటకు అతడు నిజముగ సిద్ధపడుచుండెను.

7 మరియు ఇది జరిగెను, అతని సైన్యమును బలపరచుటకు ఒక పెద్ద సంఖ్యలో మనుష్యులను మొరోనై పంపించునంత వరకు అతడు ఆ విధముగ యుద్ధమునకు సిద్ధపడుచుండెను.

8 మరియు అతని చేతులలోనికి పడిన బందీలనందరినీ అతడు ఉంచవలెనని కూడ మొరోనై అతనికి ఆజ్ఞలు పంపించెను. ఏలయనగా లేమనీయులు అనేక బందీలను తీసుకొనియున్నారు. కావున లేమనీయులు తీసికొనియున్న వారందరి కొరకు ఒక బదులుగ లేమనీయుల యొక్క బందీలనందరినీ అతడు నిలుపుకొనవలెననెను.

9 మరియు లేమనీయులు ఆ స్థలమును సంపాదించి మరియు వారిని అన్నివైపుల వేధించుటకు శక్తి కలిగియుండకుండ, అతడు సమృద్ధి దేశమునకోటలు కట్టవలెనని మరియు ఉత్తరము వైపు దేశములోనికి నడిపించు ఇరుకు దారిని కాపాడవలెనని కూడ అతడు, అతనికి ఆజ్ఞలు పంపెను.

10 మరియు దేశము యొక్క ఆ భాగమును కాపాడుటయందు అతడు విశ్వాసముగ ఉండవలెనని మరియు అతని శక్తి యందున్నంత మట్టుకు ఆ భాగమందు లేమనీయులను కొట్టుటకు ప్రతి అవకాశమును, అతడు వెదుకవలెనని వారి చేతులలో నుండి తీసివేయబడిన ఆ పట్టణములను యుక్తి లేక మరే ఇతర మార్గము ద్వారనైన బహుశ అతడు తిరిగి తీసుకొనగలుగునేమోనని మరియు లేమనీయుల యొక్క చేతులలోనికి పడిన చుట్టు ఉన్న పట్టణములను కోటలు కట్టి మరియు బలపరచవలెనని కూడ, అతనిని కోరుచు మొరోనై అతని వద్దకు పంపెను.

11 మరియు అతడు కూడ అతనితో చెప్పెను. నేను నీ యొద్దకు వచ్చుదును. కానీ ఇదిగో లేమనీయులు పడమటి సముద్రము వద్ద, దేశము యొక్క సరిహద్దులందు మా పైన ఉన్నారు: మరియు ఇదిగో నేను వారికి వ్యతిరేకముగ వెళ్ళుచున్నాను, కాబట్టి నేను నీ యొద్దకు రాలేను.

12 ఇప్పుడు రాజు (అమ్మోరోన్) జారహెమ్ల యొక్క దేశము నుండి బయటికి వెడలిపోయెను.

మరియు అతని సహోదరుని యొక్క మరణమును గూర్చి రాణికి తెలియజేసెను, మరియు ఒక గొప్ప సంఖ్యలో మనుష్యులను సమకూర్చెను; మరియు పడమటి సముద్రము ప్రక్కగ సరిహద్దులపైన నీఫైయులకు వ్యతిరేకముగ ముందుకు నడిచెను.

13 మరియు ఆ విధముగ వారి సైన్యముల యొక్క శక్తిని బట్టి వారి శక్తి యందున్నంత మట్టుకు, వారు తూర్పు సముద్రము ప్రక్కన సరిహద్దులపైన నీఫైయులను వారు వేధించవలెనని కూడ; మరియు వారి దేశముల యొక్క స్వాధీనమును తీసుకొనవలెనని, అతడు తీసి-కొనిన పట్టణములను స్వాధీనపరచుటకు అతడు విడచిన వారికి అతడు ఆజ్ఞాపించి, నీఫైయులను వేధించుటకు మరియు దేశము యొక్క ఆ భాగమునకు వారి సైన్యముల ఒక భాగమును నడిపించి వేయుటకు అతడు ప్రయత్నించు-చుండెను.

14 మరియు ఆ విధముగ నీఫై యొక్క జనుల-పైన, న్యాయాధిపతుల పరిపాలన యొక్క ఇరువది ఆరవ సంవత్సరము యొక్క అంతమందు, ఆ అపాయకరమైన పరిస్థితులలో నీఫైయులుండిరి.

15 కానీ ఇదిగో ఇది జరిగెను, న్యాయాధిపతుల పరిపాలన యొక్క ఇరువది ఏడవ సంవత్సర-మందు, దేశము యొక్క దక్షిణము మరియు పడమటి సరిహద్దులను రక్షించుటకు సైన్యములను ఉంచి మరియు వారు పోగొట్టుకొనిన పట్టణము-లను తిరిగి తీసుకొనుటలో, టియాంకమ్‌ను తన మనుష్యులతో అతడు సహాయపడగలుగునట్లు సమృద్ధి దేశము వైపు, అతని నడకను ప్రారంభించిన మొరోనై యొక్క ఆజ్ఞ చేత టియాంకమ్—

16 మరియు ఇది జరిగెను, ములెక్ యొక్క పట్టణముపైన దాడి చేయుటకు మరియు సాధ్య-మైన యెడల దానిని తిరిగి తీసుకొనుటకు టియాంకమ్ ఆజ్ఞలను పొందెను.

17 మరియు ఇది జరిగెను, ములెక్ యొక్క పట్టణముపైన దాడి చేయుటకు మరియు లేమనీయులకు వ్యతిరేకముగ, తన సైన్యముతో ముందుకు నడచుటకు టియాంకమ్ ఏర్పాట్లు చేసెను. కానీ వారు, వారి కోటలలో ఉండగా, అతడు వారిని ఓడించుట అసాధ్యమని అతడు చూచెను. కాబట్టి అతడు తన, ప్రణాళికలను వదలివేసి మరియు అతడు తన సైన్యమునకు శక్తి పొందునట్లు, మొరోనై యొక్క రాకకొరకు ఎదురు చూచుచు సమృద్ధి పట్టణమునకు తిరిగి వచ్చెను.

18 మరియు ఇది జరిగెను, నీఫై యొక్క జనుల-పైన న్యాయాధిపతుల పరిపాలన యొక్క ఇరువది ఏడవ సంవత్సరము యొక్క కడపటి అంతమందు మొరోనై సమృద్ధి యొక్క దేశము వద్దకు తన సైన్యముతో చేరెను.

19 మరియు ఇరువది ఎనిమిదవ సంవత్సరము యొక్క ప్రారంభమందు మొరోనై మరియు టియాంకమ్ మరియు ముఖ్య సైనికాధికారులలో అనేకులు ఒక యుద్ధ సమావేశమును పెట్టు-కొనిరి—యుద్ధము చేయుటకు వారికి వ్యతిరేకముగ లేమనీయులు బయటికి వచ్చునట్లు చేయుటకు వారేమి చేయవలెను, లేక వారు వారిపైన అవకాశము పొంది మరియు ములెక్ పట్టణమును తిరిగి తీసుకొనునట్లు, ఏ విధముగ వారి దుర్గములనుండి వారిని బయటికి వచ్చుటకు వారు పొగడవచ్చును.

20 మరియు ఇది జరిగెను, రెండు పట్టణముల మధ్య మైదానముపైన వారిని కలియుటకు అతని సైన్యములతో అతడు బయటికిరావలెనని అతనిని కోరుచు ములెక్ యొక్క పట్టణమును రక్షించు-చున్న లేమనీయుల యొక్క సైన్యమునకు జేకబ్ అనుపేరు కలిగిన వారి నాయకునికి వారు రాయబారులను పంపిరి. కానీ ఇదిగో ఒక జోరమీయుడైన జేకబ్ వారిని మైదానము మీద కలుసుకొనుటకు అతని సైన్యముతో రాకుండెను.

21 మరియు ఇది జరిగెను, మొరోనై న్యాయమైన కారణముల ద్వార వారిని కలుసుకొనుటకు ఎట్టి ఆశలు లేకుండెను కాబట్టి వారి బలమైన దుర్గముల నుండి బయటికి లేమనీయులను అతడు మోసముతో ఆకర్షించునట్లు, అతడు ఒక ప్రణాళికను నిర్ణయించెను.

22 కాబట్టి టియాంకమ్ ఒక చిన్న సంఖ్యలో మనుష్యులను తీసుకొని మరియు సముద్రము ఒడ్డు దగ్గరకు నడచి వెళ్ళునట్లు, అతడు చేసెను; మరియు మొరోనై మరియు అతని సైన్యము రాత్రి వేళ ములెక్ పట్టణము యొక్క పడమటి వైపున అరణ్యములోనికి నడిచిరి; మరియు ఆ విధముగ ఉదయమున లేమనీయుల యొక్క భటులు టియాంకమ్‌ను కనుగొనినప్పుడు, వారు పరుగెత్తిరి

మరియు వారి నాయకుడు జేకబ్‌నకు దానిని చెప్పిరి.

23 మరియు ఇది జరిగెను, అతని సంఖ్యల యొక్క స్వల్పమును బట్టి, టియాంకమ్‌ను వారి సంఖ్యల ద్వార ఓడించగలరని తలంచుచు టియాంకమ్‌నకు వ్యతిరేకముగ లేమనీయుల యొక్క సైన్యములు ముందుకు నడిచెను; మరియు లేమనీయుల యొక్క సైన్యములు అతనికి వ్యతిరేకముగ బయటికి వచ్చుట టియాంకమ్ చూచినప్పుడు, అతడు సముద్రపు ఒడ్డు ప్రక్కగా ఉతరము వైపు వెనుకకు వెళ్ళుటకు మొదలు పెట్టెను.

24 మరియు ఇది జరిగెను, అతడు పారిపోవుటకు మొదలుపెట్టెనని లేమనీయులు చూచినపుడు వారు ధైర్యము తెచ్చుకొని మరియు వారిని శక్తితో తరిమిరి; మరియు వారిని వ్యర్థముగ తరుము-చున్న లేమనీయులను, టియాంకమ్ ఆ విధముగ దూరముగా నడిపించి వేయుచుండగా, ఇదిగో మొరోనై అతనితోనున్న అతని సైన్యము యొక్క ఒక భాగము పట్టణములోనికి ముందుకు నడువ-వలెనని మరియు దాని యొక్క స్వాధీనమునకు తీసుకొనవలెనని ఆజ్ఞాపించెను.

25 మరియు ఆ విధముగ వారు చేసి మరియు పట్టణమును రక్షించుటకు విడువబడిన వారందరినీ మరిముఖ్యముగ వారి యుద్ధ ఆయుధములను అప్పగించివేయని వారందరినీ సంహరించిరి.

26 మరియు ఆ విధముగ మొరోనై అతని సైన్యము యొక్క ఒక భాగముతో ములెక్ పట్టణము యొక్క స్వాధీనమును పొందెను. అదే సమయములో అతడు టియాంకమ్‌ను తరుముట నుండి వారు తిరిగి వచ్చునపుడు లేమనీయులను కలియుటకు మిగిలిన వారితో నడిచెను.

27 మరియు ఇది జరిగెను, వారు సమృద్ధి పట్టణము దగ్గరకు వచ్చువరకు లేమనీయులు టియాంకమ్‌ను తరిమిరి. మరియు అప్పుడు వారు సమృద్ధి పట్టణమును రక్షించుటకు విడువబడిన లీహై మరియు ఒక చిన్న సైన్యమును కలిసిరి.

28 మరియు ఇప్పుడు ఇదిగో లేమనీయుల యొక్క ముఖ్యసైనికాధికారులు లీహై అతని సైన్యముతో వారికి వ్యతిరేకముగ వచ్చుచున్నాడని చూచినప్పుడు, లీహై వారిని పట్టుకొనుటకు ముందు వారు ములెక్ పట్టణమును బహుశ చేరరేమోనని భయపడుచు అధికమైన కలవర-మందు పారిపోయిరి. ఏలయనగా వారి నడకను బట్టి వారు అలసిపోయిరి; మరియు లీహై యొక్క మనుష్యులు తాజాగా ఉండిరి.

29 ఇప్పుడు మొరోనై తన సైన్యముతో వారి వెనుకలో ఉండెనని లేమనీయులు ఎరిగియుండ లేదు; మరియు వారు భయపడినదంతయు లీహై మరియు అతని మనుష్యులు.

30 ఇప్పుడు వారు మొరోనై మరియు అతని సైన్యమును కలియువరకు వారిని పట్టుకొనుటకు లీహై కోరలేదు.

31 మరియు ఇది జరిగెను, లేమనీయులు అధిక దూరము వెనుకకు పోక ముందే వారు నీఫైయుల చేత, మొరోనై యొక్క మనుష్యుల చేత, ఒక ప్రక్క మరియు లీహై యొక్క మనుష్యులు మరొక ప్రక్కన చుట్టబడిరి. వారందరు తాజాగా మరియు శక్తితో నిండియుండిరి. కానీ లేమనీయులు వారి దీర్ఘ-నడకను బట్టి అలసియుండిరి.

32 మరియు వారి యుద్ధ ఆయుధములను వారు ఇచ్చివేయు వరకు వారు, వారి పైన పడవలెనని మొరోనై అతని మనుష్యులను ఆజ్ఞాపించెను.

33 మరియు ఇది జరిగెను, జేకబ్ వారి నాయకుడై, ఒక జోరమీయుడు కూడ యైయుండి మరియు ఒక జయింపబడని ఆత్మను కలిగియుండి, అతడు మొరోనైకి వ్యతిరేకముగ మిక్కిలి క్రోధముతో యుద్ధము చేయుటకు లేమనీయులను ముందుకు నడిపించెను.

34 మొరోనై వారి నడక యొక్క మార్గమందు ఉండెను, కాబట్టి జేకబ్ వారిని సంహరించుటకు మరియు ములెక్ యొక్క పట్టణమునకు మధ్యగా తన మార్గమును కోసుకొని పోవుటకు నిర్ణయించు-కొనెను. కానీ ఇదిగో మొరోనై మరియు అతని మనుష్యులు అధిక శక్తి కలిగి యుండిరి. కాబట్టి వారు లేమనీయులకు ముందుగా దారిని ఇవ్వలేదు.

35 మరియు ఇది జరిగెను, ఇరువైపుల వారు మిక్కిలి క్రోధముతో పోరాడిరి; మరియు ఇరువైపుల అక్కడ అనేకులు సంహరింపబడిరి. అవును మరియు మొరోనై గాయపడెను మరియు జేకబ్ సంహరింపబడెను.

36 మరియు లీహై అతని బలమైన మనుష్యులతో క్రోధముతో వారి వెనుక వైపున దాడి చేసెను.

వెనుకనున్న లేమనీయులు వారి యుద్ధ
ఆయుధములను అప్పగించి వేసిరి; మరియు
వారిలో మిగిలిన వారు అధికముగ విభ్రాంతి
చెందినవారై, ఎక్కడకు పోవలెనో లేక కొట్టవలెనో
తెలియకయుండిరి.
37 ఇప్పుడు వారి విభ్రాంతిని మొరోనై చూచి
అతడు వారితో చెప్పెను: మీరు ఒక వేళమీయుద్ధ
ఆయుధములను ముందుకు తెచ్చి మరియు వాటిని
అప్పగించివేసిన యెడల, ఇదిగో మేము మీ
రక్తమును చిందించుట ఆపెదము.
38 మరియు ఇది జరిగెను, లేమనీయులు ఈ
మాటలు వినినప్పుడు వారి ముఖ్య సైనికాధికారు-
లలో సంహరింపబడని వారందరు ముందుకు వచ్చి
మరియు వారి యుద్ధ ఆయుధములను మొరోనై
యొక్క పాదముల యొద్ద పడవేసిరి మరియు వారు
కూడ అట్లే చేయవలెనని వారి మనుష్యులను
ఆజ్ఞాపించిరి.
39 కానీ ఇదిగో అట్లు చేయని వారు అనేకు-
లుండిరి, మరియు వారి ఖడ్గములను అప్పగించి
వేయని వారు పట్టుకొనబడిరి; మరియు బంధింప-
బడిరి మరియు వారి యుద్ధ ఆయుధములు
వారి నుండి తీసి వేయబడి మరియు వారి
సహోదరులతో సమృద్ధి దేశములోనికి ముందుకు
నడచుటకు వారు బలవంతము చేయబడిరి.
40 మరియు ఇప్పుడు పట్టుకొనబడిన బందీల
యొక్క సంఖ్య సంహరింపబడిన వారి సంఖ్యకన్న,
అంతేకాకుండ, ఇరువైపుల సంహరింపబడిన
వారిని మించెను.

## అధ్యాయము 53

*సమృద్ధి పట్టణమును బలపరచుటకు లేమనీయ-బందీలు ఉపయోగించ బడిరి—నీఫైయుల మధ్య అభిప్రాయభేధములు లేమనీయుల విజయములకు దారినిచ్చును—హీలమన్ అమ్మోను జనుల యొక్క రెండు వేలమంది యువకుమారుల యొక్క సైన్యాధిపత్యమును తీసుకొనును. సుమారు క్రీ. పూ. 64–63. సం.*

మరియు ఇది జరిగెను, వారు లేమనీయుల యొక్క
బందీలపైన భటులను ఉంచిరి, మరియు ముందుకు
వెళ్ళి మరియు వారి మృతులను, అవును
సంహరింపబడిన నీఫైయుల యొక్క మృతులను
పాతిపెట్టుటకు వారిని బలవంతము చేసిరి;
మరియు వారు తమ పనులు చేయుచుండగా
వారిని కాయుటకు వారిపైన మొరోనై మనుష్యు-
లను ఉంచెను.
2 మరియు మొరోనై ములెక్ యొక్క పట్టణము-
నకు లీహైతో వెళ్ళెను; మరియు పట్టణము యొక్క
ఆధిపత్యమును తీసుకొనెను; మరియు దానిని
లీహైకి ఇచ్చెను; ఇప్పుడు ఇదిగో మొరోనైతో అతని
యుద్ధములన్నిటిలో అధిక భాగము ఉండిన ఒక
మనుష్యుడై లీహై యుండెను; మరియు అతడు
మొరోనై వంటి ఒక మనుష్యుడు; మరియు వారు
ఒకరి క్షేమమందు ఇంకొకరు ఆనందించిరి. అవును
వారు ఒకరి నొకరు ప్రేమించుచుండిరి; మరియు
నీఫై యొక్క జనులందరి చేత ప్రేమించబడిరి.
3 మరియు ఇది జరిగెను, లేమనీయులు వారి
మృతులను మరియు నీఫైయుల యొక్క మృతు-
లను కూడ పాతిపెట్టుట ముగించిన తరువాత,
వారు సమృద్ధి దేశములోనికి వెనుకకు నడిపించ-
బడిరి; మరియు టియాంకమ్ మొరోనై యొక్క
ఆజ్ఞలచేత దేశము లేక సమృద్ధి పట్టణము చుట్టు
ఒక గొయ్యిని తవ్వుట యందు వారు పని
ప్రారంభించునట్లు చేసెను.
4 మరియు గొయ్యిలోపలి ఒడ్డుపైన కొయ్య
దుంగలతో ఒక గోడను వారు కట్టునట్లు అతడు
చేసెను; మరియు వారు కొయ్యదుంగల గోడకు
ఎదురుగా మట్టిని గొయ్యిలో నుండి విసరిరి;
మరియు ఆ విధముగ వారు సమృద్ధి యొక్క
పట్టణము చుట్టు ఒక అధికమైన ఎత్తునకు
కొయ్యదుంగలు మరియు మట్టి యొక్క ఒక బల-
మైన గోడతో చుట్టు వరకు లేమనీయులు పని
చేయునట్లు వారు చేసిరి.
5 మరియు అప్పటి నుండి నిరంతరము ఈ
పట్టణము ఒక మిక్కిలి బలమైన దుర్గమాయెను,
మరియు ఈ పట్టణమందు లేమనీయుల యొక్క
బందీలను వారు కావలి కాచిరి, మరిముఖ్యముగా
వారి స్వంత చేతులతో కట్టునట్లు వారిని చేసిన ఒక
గోడతో కూడ ఇప్పుడు వారు పని చేయుచుండగ
వారిని కావలి కాయుట సులభము, కాబట్టి
లేమనీయులు పని చేయునట్లు చేయుటకు మొరోనై

బలవంతము చేయ బడెను; మరియు లేమనీయుల-పైన అతడు దాడి చేయవలసినప్పుడు, అతని సైన్యములనన్నిటినీ అతడు కోరెను.

6 మరియు ఇది జరిగెను, మొరోనై ఆ విధముగ లేమనీయుల యొక్క అతి గొప్ప సైన్యములలో ఒక దానిపైన విజయము పొందెను: మరియు నీఫై యొక్క దేశమందు లేమనీయుల యొక్క మిక్కిలి బలమైన దుర్గములలో ఒకటైన ములెక్ పట్టణము యొక్క స్వాధీనమును పొందిరి; మరియు ఆ విధముగ అతని బందీలను ఉంచుటకు అతడు కూడ ఒక బలమైన దుర్గమును కట్టెను.

7 మరియు ఇది జరిగెను, ఆ సంవత్సరమున లేమనీయులతో యుద్ధము చేయుటకు అతడు ఇక ఏమాత్రము ప్రయత్నము చేయలేదు. కానీ అతడు అతని మనుష్యులను యుద్ధమునకు సిద్ధపడుట-యందు అవును మరియు లేమనీయులకు వ్యతిరేకముగ రక్షించుకొనుటకు కోటలను కట్టుట యందు అవును మరియు కరవు మరియు శ్రమ నుండి వారి స్త్రీలను మరియు వారి పిల్లలను కూడ విడిపించుటకు, మరియు తమ సైన్యములకు ఆహారమును సమకూర్చుటయందు విని-యోగించెను.

8 మరియు ఇప్పుడు ఇది జరిగెను, లేమనీయుల యొక్క సైన్యములు పడమటి సముద్రముపైన దక్షిణమున మొరోనై లేనప్పుడు, వారి మధ్య విభేదములు కలుగజేసి నీఫైయుల మధ్య కొంత కుట్ర వలన నీఫైయులపైన క్రొద్ది స్థానమును సంపాదించిరి. అవును ఎంతగననగా వారు దేశము యొక్క ఆ భాగమందు వారి పట్టణముల యొక్క ఒక సంఖ్య యొక్క స్వాధీనమును సంపాదించిరి.

9 మరియు ఆ విధముగ వారి మధ్య దుర్నీతిని బట్టి, మరిముఖ్యముగా వారి మధ్య విభేదములు మరియు కుట్రను బట్టి, వారు మిక్కిలి అపాయకర-మైన పరిస్థితులలో ఉంచబడిరి.

10 మరియు ఇప్పుడు ఇదిగో అమ్మోను యొక్క జనులను గూర్చి చెప్పుటకు నేను కొంత కలిగి-యున్నాను. వారు మొదట లేమనీయులై యుండిరి. కానీ అమ్మోను ద్వార మరియు అతని సహోదరుల ద్వార లేక మరి విశేషముగ దేవుని యొక్క శక్తి మరియు వాక్యము ద్వార వారు ప్రభువునకు పరివర్తన చెంది; మరియు వారు జారహెమ్ల యొక్క దేశములోనికి తేబడిరి మరియు అప్పటినుండి నీఫైయుల ద్వార రక్షింపబడిరి.

11 మరియు వారి ప్రమాణమును బట్టి, వారి సహోదరులకు వ్యతిరేకముగా ఆయుధములను పైకెత్త కుండ వారు ఉంచబడిరి. ఏలయనగా వారిక ఏ మాత్రము ఎన్నడును రక్తము చిందించరని వారు ప్రమాణము చేసియుండిరి, మరియు వారి ప్రమాణమును బట్టి వారు నశించిపోయేవారు. మరిముఖ్యముగా వారి యెడల అమ్మోను మరియు అతని సహోదరులు కలిగిన జాలి మరియు అధిక ప్రేమ నిమిత్తము కాని యెడల వారి సహోదరుల యొక్క చేతులలోనికి పడునట్లు వారు తమను అనుమతించుకొని యుండే వారు.

12 మరియు ఈ హేతువుచేత వారు జారహెమ్ల యొక్క దేశములోనికి తేబడిరి మరియు అప్పటి నుండి వారు నీఫైయుల ద్వార రక్షింపబడిరి.

13 కానీ ఇది జరిగెను, వారి కొరకు నీఫైయులు భరించిన అపాయము మరియు అనేక బాధలు మరియు శ్రమలను వారు చూచినప్పుడు, వారు కనికరముతో కదలిపోయిరి మరియు వారి దేశము యొక్క రక్షణ కొరకు ఆయుధములను తీసు-కొనుటకు కోరియుండిరి.

14 కానీ ఇదిగో వారి యుద్ధ ఆయుధములను వారు తీసుకొన బోవుచుండగా వారు హీలమన్ మరియు అతని సహోదరుల యొక్క ఒప్పింపుల ద్వార జయింపబడరి. ఏలయనగా వారు చేసిన ప్రమాణమును వారు అతిక్రమించబోయిరి.

15 మరియు ఆ విధముగ చేయుట ద్వార వారు, వారి ఆత్మలను పోగొట్టు కొందురేమోనని హీలమన్ భయపడెను. కాబట్టి ఈనిబంధన లోనికి ప్రవేశించినవారందరు ఈ సమయమున వారి అపాయకరమైన పరిస్థితులయందు వారి బాధల గుండ వెళ్ళుటను చూచుటకు బలవంతము చేయబడిరి.

16 కానీ ఇదిగో ఇది జరిగెను, వారి శత్రువులకు వ్యతిరేకముగ వారిని కాపాడుకొనుటకు వారి యుద్ధ ఆయుధములను వారు తీసుకొనరని, నిబంధనలోనికి ప్రవేశించియుండని అనేక కుమారులను వారు కలిగియుండిరి. కాబట్టి ఆయుధములను తీసుకొనుటకు ఎంత మంది సమర్థులో అంతమంది ఈ సమయమున వారు

తమను సమావేశపరచుకొని, మరియు వారు
తమను నీఫైయులని పిలచుకొనిరి.
17 మరియు నీఫైయుల యొక్క స్వాతంత్ర్యము
కొరకు పోరాడుటకు మరిముఖ్యముగ వారి
ప్రాణములను పెట్టునంతగా దేశమును రక్షించుటకు
వారు ఒక నిబంధనలోనికి ప్రవేశించిరి. అవును
వారు ఎన్నడును తమ స్వాతంత్ర్యమును వదలు-
కోమని, కానీ దాస్యము నుండి నీఫైయులను
మరియు తమను రక్షించుటకు అన్ని సందర్భము-
లలో వారు పోరాడుదురనికూడ వారు నిబంధన
చేసిరి.
18 ఇప్పుడు ఇదిగో ఈ నిబంధనలోనికి ప్రవేశించి
మరియు వారి దేశమును రక్షించుటకు యుద్ధ
ఆయుధములను తీసుకొనిన ఆ యౌవ్వనస్థులు
రెండు వేలమంది అక్కడ ఉండిరి.
19 మరియు ఇప్పుడు ఇదిగో వారెన్నడును ఇంత-
వరకు నీఫైయులకు ప్రతికూలముగ లేనప్పటికినీ,
వారిప్పుడు ఈ కాలము యొక్క సమయమున
కూడ, ఒక గొప్ప సహాయమయిరి. ఏలయనగా
వారి యుద్ధ ఆయుధములను వారు తీసుకొని
మరియు హీలమన్ వారికి నాయకునిగ ఉండ-
వలెనని వారు కోరిరి.
20 మరియు వారందరు యౌవ్వనస్థులు మరియు
వారు ధైర్యము కొరకు మరియు బలము మరియు
కార్యశీలతయందు కూడ మిక్కిలి శూరులై-
యుండిరి. కానీ ఇదిగో అంతయు ఇదియే కాదు—
వారికి అప్పగించబడిన ఏ విషయమందైనను
అన్నిసమయములలో వారు సత్యమైన
మనుష్యులైయుండిరి.
21 అవును వారు సత్యము మరియు నిగ్రహము
యొక్క మనుష్యులైయుండిరి. ఏలయనగా వారు
దేవుని యొక్క ఆజ్ఞలను పాటించుటకు మరియు
ఆయన యెదుట యధార్థముగా నడచుటకు
బోధింపబడియుండిరి.
22 మరియు ఇప్పుడు ఇది జరిగెను, పడమటి
సముద్రము ప్రక్కన దక్షిణమున దేశము యొక్క
సరిహద్దుల యందు జనుల యొక్క సహాయము-
నకు అతని రెండు వేలమంది యువసైనికుల
యొక్క తలభాగమున హీలమన్ నడిచెను.
23 మరియు ఆ విధముగ నీఫై యొక్క జనులపైన
న్యాయాధిపతుల పరిపాలన యొక్క ఇరువది
ఎనిమిదవ సంవత్సరము ముగిసెను.

## అధ్యాయము 54

*అమ్మోరోన్ మరియు మొరోనై బందీల యొక్క మార్పిడి కొరకు సంప్రదింతురు—లేమనీయులు వెనుకకు వెళ్ళి మరియు వారి హత్యాపూర్వకమైన దాడులను ఆపవలెనని మొరోనై కోరును—నీఫైయులు వారి ఆయుధములను పడవేసి మరియు లేమనీయులకు సేవకులు కావలెనని అమ్మోరోన్ కోరును. సుమారు క్రీ. పూ. 63. సం.*

మరియు ఇప్పుడు న్యాయాధిపతుల యొక్క
ఇరువది తొమ్మిదవ సంవత్సరము యొక్క ప్రారంభ-
మందు ఇది జరిగెను, అమ్మోరోన్ బందీలను
మార్పిడి చేసుకొనవలెనని కోరుచు అతడు
మొరోనై యొద్దకు పంపెను.
2 మరియు ఇది జరిగెను, ఈ కోరికను బట్టి
మొరోనై అధికముగ ఆనందమును అనుభవించెను.
ఏలయనగా లేమనీయుల బందీల యొక్క
ఆధారమునకు ఇవ్వబడిన సామగ్రిని తన స్వంత
జనుల యొక్క ఆధారము కొరకు అతడు కోరెను;
మరియు అతని సైన్యమును బలపరచుటకు అతని
స్వంత జనులను కూడ అతడు కోరెను.
3 ఇప్పుడు లేమనీయులు అనేక స్త్రీలను మరియు
పిల్లలను పట్టుకొనిరి; మరియు మొరోనై యొక్క
బందీలు లేక మొరోనై పట్టుకొనిన బందీలందరి
మధ్య ఒక స్త్రీ కాని లేక ఒక పిల్లవాడు కాని లేక
యుండెను. కాబట్టి సాధ్యమైనంత అధిక నీఫైయుల
బందీలను లేమనీయుల నుండి సంపాదించుటకు
మొరోనై ఒక యుక్తిపైన ఆధారపడెను.
4 కాబట్టి అతడు ఒక లేఖ వ్రాసెను మరియు
మొరోనైకి లేఖను తెచ్చిన అమ్మోరోన్ యొక్క అదే
సేవకుని ద్వార దానిని పంపెను. ఇప్పుడు
అమ్మోరోన్‌కు ఇట్లు చెప్పుచు అతడు వ్రాసిన
మాటలు ఇవియే.
5 ఇదిగో అమ్మోరోన్ నీవు నాజనులకు
వ్యతిరేకముగ పోరాడిన లేక విశేషముగా, నీ
సహోదరుడు వారికి వ్యతిరేకముగ పోరాడిన
మరియు అతని మరణము తరువాత, దానిని
ఇంకా కొనసాగించుటకు నీవు నిశ్చయించుకొనిన
ఈయుద్ధమును గూర్చి నేను నీకు కొంత వ్రాసి
యున్నాను.
6 ఇదిగో నీవు పశ్చాత్తాపము పొంది మరియు నీ

సైన్యములను నీ స్వంత దేశమునకు లేక నీఫై యొక్క దేశమైన నీస్వాధీనముల యొక్క దేశమునకు వెనుకకు తీసుకొనని యెడల మీపైన ప్రేలాడు దేవుని యొక్క న్యాయము మరియు ఆయన సర్వశక్తి మంతమైన ఉగ్రతను యొక్క ఖడ్గము గూర్చి నేను నీకు కొంత చెప్పెదను.

7 అవును నీవు వాటిని ఆలకించుటకు శక్తిగలవాడవైన యెడల, ఈ సంగతులను నేను నీకు చెప్పెదను; మరిముఖ్యముగా నీవు పశ్చాత్తాపము పొంది మరియు మీ హత్యాపూర్వక ఉద్దేశములను విడచి మరియు మీ స్వంత దేశములకు మీ సైన్యములతో తిరిగి వెళ్ళని యెడల, నీవు మరియు నీ సహోదరుని వంటి, హంతకులను చేర్చుకొనుటకు వేచియున్న ఆ భయంకరమైన నరకమును గూర్చి నేను నీతో చెప్పుదును.

8 కానీ మీరు ఒకసారి ఈ సంగతులను తిరస్కరించి మరియు ప్రభువు యొక్క జనులకు వ్యతిరేకముగ పోరాడితిరి. కావున అట్లే మీరు దానిని తిరిగి చేయుదురని కూడ నేను ఎదురుచూచుచున్నాను.

9 మరియు ఇప్పుడు ఇదిగో మేము, నిన్ను కలుసుకొనుటకు సిద్ధముగానున్నాము. అవును మరియు మీరు, మీ ఉద్దేశములను విడచిపెట్టని యెడల, ఇదిగో మీరు మీపైన తిరస్కరించిన ఆ దేవుని యొక్క ఉగ్రత మీ సంపూర్ణ నాశనమునకు కూడ మీరు క్రిందికి తెచ్చెదరు.

10 కానీ, మీరు వెనుకకు వెళ్ళని యెడల ప్రభువు జీవించియున్నట్లు మా సైన్యములు మీ పైకి వచ్చును; మరియు మీరు త్వరలో మరణముతో దర్శింపబడుదురు. ఏలయనగా మేము మా పట్టణములను మరియు మా దేశములను నిలుపుకొందుము. అవును మరియు మేము మా మతము మరియు మా దేవుని యొక్క విశ్వాసమును మేము కాపాడు కొందుము.

11 కానీ ఇదిగో నేను నీతో ఈ సంగతులను గూర్చి వ్యర్థముగ మాట్లాడుచున్నానని నాకు అనుపించుచున్నది. లేక నీవు నరకము యొక్క పుత్రుడవని నాకు అనిపించుచున్నది, కాబట్టి ఒక బందీ కొరకు ఒక మనుష్యుని మరియు అతని భార్య మరియు అతని పిల్లలను నీవు అప్పగించి వేయవలెనను షరతులపైన తప్ప, నేను బందీలను మార్పిడీ చేయనని నీకు చెప్పుట ద్వార నేను నా లేఖను ముగించుచున్నాను. నీవు దీనిని చేయునది యథార్థమైన యెడల నేను మార్పిడి చేయుదును.

12 మరియు ఇదిగో నీవు దీనిని చేయని యెడల, నేను నీకు వ్యతిరేకముగ నా సైన్యములతో వచ్చెదను. అవును నేను, నా స్త్రీలు మరియు నా పిల్లలకు కూడ ఆయుధములు ధరింపజేసెదను; మరియు నేను నీకు వ్యతిరేకముగా వచ్చెదను; మరియు మన మొదటి స్వాస్థ్యమై మీ స్వంత దేశములోనికి కూడ నేను మిమ్ములను వెంబడించెదను. అవును మరియు రక్తమునకు, రక్తము: అవును ప్రాణమునకు, ప్రాణము అగును; మరియు మీరు భూముఖము నుండి నాశనము చేయబడు వరకు కూడ నేను మీకు యుద్ధమునిచ్చెదను.

13 ఇదిగో నేను నా కోపమందున్నాను; మరియు నా జనులు కూడ, మీరు మమ్ములను హత్య చేయుటకు కోరియున్నారు; మరియు మేము మమ్ములను కాపాడుకొనుటకు మాత్రమే కోరియున్నాము. కానీ ఇదిగో మీరు ఇంకను మమ్ములను నాశనము చేయుటకు కోరిన యెడల మేము మిమ్ములను నాశనము చేయుటకు కోరెదము. అవును మరియు మేము మా దేశమును మా మొదటి స్వాస్థ్యమును కోరెదము.

14 ఇప్పుడు నేను, నా లేఖను ముగించుచున్నాను. నేను మొరోనైని, నేను నీఫై జనుల యొక్క ఒక నాయకుడను.

15 ఇప్పుడు ఇది జరిగెను, అతడు ఈ లేఖను అందుకొన్నప్పుడు అమ్మోరోను కోపముగనుండి; మరియు అతడు మొరోనైకి మరియొక లేఖను వ్రాసెను; మరియు అతడు ఇట్లు చెప్పుచు వ్రాసిన మాటలు ఇవి.

16 నేను అమ్మోరోన్, లేమనీయుల యొక్క రాజును. నేను మీరు హత్యచేసిన అమలిక్యా యొక్క సహోదరుడను. ఇదిగో నేను మీపైన అతని రక్తము కొరకు పగ తీర్చుకొనెదను; అవును మరియు నేను నాసైన్యములతో మీ పైకి వచ్చెదను, ఏలయనగా నేను నీబెదరింపులకు భయపడను.

17 ఏలయనగా ఇదిగో మీ పితరులు వారి సహోదరులకు అన్యాయము చేసిరి. ఎంతగననగా అది న్యాయముగ వారికి చెందినప్పుడు, వారి

యొక్క హక్కు ప్రభుత్వమునుండి వారు వారిని దొంగిలించిరి.

18 మరియు ఇప్పుడు ఇదిగో మీరు, మీ ఆయుధములను పడవేసి మరియు ప్రభుత్వము న్యాయముగ చెందిన వారి చేత పరిపాలింపబడుటకు మిమ్ములను లోబరచుకున్న యెడల, అప్పుడు నేను, నాజనులు వారి ఆయుధములు పడవేసి మరియు ఇక ఏ మాత్రము యుద్ధము చేయకుండునట్లు చేయుదును.

19 ఇదిగో నీవు నాకు మరియు నా జనులకు వ్యతిరేకముగ అనేక బెదరింపులను పలికియున్నావు. కానీ ఇదిగో మేము నీబెదరింపులకు భయపడము.

20 అయినప్పటికినీ నేను నా ఆహారమును నాయుద్ధము యొక్క మనుష్యుల కొరకు భద్రపరచునట్లు నీ కోరిక ప్రకారము, నేను బందీల యొక్క మార్పిడికి సంతోషముగ అనుగ్రహించెదను; మరియు మా అధికారమునకు నీఫైయులను లోబరచుటకు లేక వారి నిత్యనాశనమునకో, నిత్యమైన ఒక యుద్ధమును మేము పోరాడుదుము.

21 మరియు మేము తిరస్కరించియున్నామని నీవు చెప్పే ఆ దేవునిని గూర్చి మేము, అట్టి జీవిని ఎరుగము. లేక మీరును, కానీ ఒక వేళ అట్టి ఒక జీవి ఉన్న యెడల అతడు మీతో పాటు మమ్ములను చేసియున్నాడని తప్ప, మేము ఎరుగము.

22 మరియు అక్కడ ఒక అపవాది మరియు ఒక నరకమున్న యెడల, ఇదిగో మీరు హత్యచేసి అతడు అట్టి స్థలమునకు వెళ్ళియుండెనని మీరు సూచించిన నా సహోదరునితో నివసించుటకు మిమ్ములను అతడు అక్కడకు పంపడా? కానీ ఇదిగో, ఈ సంగతులు ప్రాముఖ్యమైనవి కావు.

23 నేను అమ్మోరోన్‌ను మరియు మీ పితరులు బలవంతము చేసి మరియు యోరూషలేము నుండి బయటికి తెచ్చిన ఆ జోరాము యొక్క వంశస్థుడను.

24 మరియు ఇదిగో ఇప్పుడు నేను ఒక ధైర్యముగల లేమనీయుడను. ఇదిగో ఈ యుద్ధము వారి అన్యాయములకు పగతీర్చు కొనుటకు మరియు వారి హక్కులను ప్రభుత్వమునకు సంపాదించుటకు మరియు నిలుపుటకు పోరాడియున్నాను; మరియు నేను మొరోనైకి నాలేఖను ముగించుచున్నాను.

## అధ్యాయము 55

*బందీలను మార్పిడి చేయుటకు మొరోనై తిరస్కరించును—లేమనీయుల భటులు, త్రాగి మత్తులగుటకు యుక్తిగా నడిపించబడుదురు: మరియు నీఫైయుల బందీలు విడిపించబడుదురు—గిడ్ యొక్క పట్టణము రక్తపాతము లేకనే తీసుకొనబడును. సుమారు క్రీ. పూ. 63—62. సం.*

ఇప్పుడు ఇది జరిగెను, మొరోనై ఈ లేఖను అందుకొనినప్పుడు, అతడు అధిక కోపముతోనుండెను. ఏలయనగా అతని మోసమును గూర్చి ఒక పరిపూర్ణ జ్ఞానమును అమ్మోరోన్ కలిగియుండెనని అతడు ఎరిగెను. అవును నీఫై యొక్క జనులకు వ్యతిరేకముగ యుద్ధము చేయునట్లు తను చేసినది న్యాయమైన ఉద్దేశముకాదని ఆమ్మోరోను ఎరిగెనని అతడు ఎరిగెను.

2 మరియు అతడు చెప్పెను: ఇదిగో నేను నాలేఖయందు చెప్పినట్టుగా అతడు తన ఉద్దేశమును వెనుకకు తీసుకుంటేనే తప్ప, నేను బందీలను అమ్మోరోన్‌తో మార్పిడిచేయను. ఏలయనగా అతడు కలిగియున్నదాని కంటే ఎక్కువ అధికారమేదైనను అతడు కలిగియుండునట్లు నేనతనికి అనుగ్రహించను.

3 ఇదిగో వారు బందీలుగా తీసుకొన్న నాజనులను లేమనీయులు కావలి కాయుచున్న ఆ స్థలమును నేను ఎరుగుదును; మరియు నా లేఖను అమ్మోరోన్ నాకు అనుగ్రహించనట్లే, ఇదిగో నేను అతనికి నామాటలను బట్టి ఇచ్చెదను: మరిముఖ్యముగా వారు సమాధానము కొరకు బ్రతిమాలుకొను వరకు నేను వారి మధ్య మరణమును జరిగించెదను.

4 మరియు ఇప్పుడు ఇది జరిగెను, మొరోనై ఈ మాటలను చెప్పినప్పుడు, బహుశ వారి మధ్య లేమన్ యొక్క వంశస్థుడైన ఒక మనుష్యుని, అతడు కనుగొనునేమోనని అతని మనుష్యుల మధ్య ఒక అన్వేషణ జరుగునట్లు అతడు చేసెను.

5 మరియు ఇది జరిగెను, వారు ఒకనిని కనుగొనిరి. అతని పేరు లేమన్; మరియు అతడు అమలిక్యా చేత హత్యచేయబడిన రాజు యొక్క సేవకులలో ఒకడు.

6 ఇప్పుడు నీఫైయుల పైనున్న భటుల యొద్దకు

లేమన్ మరియు అతని మనుష్యుల యొక్క ఒక
చిన్న సంఖ్య ముందుకు వెళ్ళునట్లు మొరోనై చేసెను.
7 ఇప్పుడు నీఫైయులు గిడ్ యొక్క పట్టణమందు
కాపలా కాయబడిరి. కాబట్టి మొరోనై లేమన్‌ను
నియమించెను మరియు ఒక చిన్న సంఖ్యలో
మనుష్యులు అతనితో వెళ్ళునట్లు చేసెను.
8 మరియు సాయంత్రమైనప్పుడు నీఫైయుల-
పైనున్న భటుల యొద్దకు లేమన్ వెళ్ళెను; మరియు
ఇదిగో వారతడు వచ్చుట చూచి మరియు వారు
అతనిని బిగ్గరగా పిలిచిరి. కానీ అతడు వారితో
చెప్పెను: భయపడకుడి. ఇదిగో నేను
లేమనీయుడను. ఇదిగో మేము నీఫైయుల నుండి
తప్పించుకొనియున్నాము; మరియు వారు నిద్ర-
పోయి ఉన్నారు: మరియు ఇదిగో వారి మద్యము
నుండి మేము తీసుకొనియున్నాము; మరియు
మాతో తెచ్చియున్నాము.
9 ఇప్పుడు లేమనీయులు ఈమాటలను
విన్నప్పుడు వారతనిని సంతోషముతో చేర్చు-
కొనిరి; మరియు వారతనితో చెప్పిరి. మేము
త్రాగునట్లు, నీ మద్యము నుండి మాకు ఇమ్ము.
నీవు ఆ విధముగ మద్యమును నీతో తీసికొని-
యున్నావని మేము సంతోషించుచున్నాము.
ఏలయనగా మేము అలసియున్నాము.
10 కానీ లేమన్ వారితో చెప్పెను: నీఫైయులకు
వ్యతిరేకముగ మనము యుద్ధమునకు వెళ్ళు వరకు
మన మద్యమును మనము ఉంచెదము. కానీ ఈ
మాట కేవలము వారిని మద్యము త్రాగుటకు
అధికముగ కోరునట్లు చేసెను.
11 ఏలయనగా వారు చెప్పిరి: మేము అలసి-
యున్నాము. కాబట్టి మేము మద్యము నుండి తీసు-
కొననిమ్ము మరియు త్వరలోనే మేము, మాబత్తెము
నిమిత్తము మద్యమును అందుకొనెదము. అది
మమ్ములను నీఫైయులకు వ్యతిరేకముగ వెళ్ళుటకు
బలపరచును.
12 మరియు లేమన్ అతనితో చెప్పెను: మీ
కోరికల ప్రకారము మీరు చేయవచ్చును.
13 మరియు ఇది జరిగెను, వారు మద్యము నుండి
స్వేచ్ఛగా తీసుకొనిరి; మరియు అది వారి రుచికి
మనోహరముగా నుండెను. కాబట్టి వారు ఎక్కువ
స్వేచ్ఛగా తీసుకొనిరి; మరియు దానిని బలమందు
(కల్తీలేక) తయారుచేయబడియుండి అది ఘాటుగా
ఉండెను.
14 మరియు ఇది జరిగెను, వారు త్రాగిరి మరియు
ఆనందముగా ఉండిరి; మరియు త్వరలోనే
వారందరు మత్తులైరి.
15 మరియు ఇప్పుడు వారందరు మత్తులై-
యున్నారని మరియు ఒక గాఢ నిద్రలో
ఉండిరని లేమన్ మరియు అతని మనుష్యులు
చూచినప్పుడు, వారు మొరోనై యొద్దకు తిరిగి
వచ్చిరి; మరియు జరిగిన అన్ని సంగతులను
అతనికి చెప్పిరి.
16 మరియు ఇప్పుడు ఇది మొరోనై యొక్క
ప్రణాళికను బట్టియే: మరియు మొరోనైతన
మనుష్యులను యుద్ధ ఆయుధములతో సిద్ధము
చేసెను; మరియు లేమనీయులు గాఢమైన నిద్ర-
లోను మరియు మత్తులై యుండగా అతడు గిడ్
పట్టణమునకు వెళ్ళెను: మరియు వారందరు
ఆయుధములు ధరించునంత వరకు బందీలకు
యుద్ధ ఆయుధములను లోనికి విసిరెను.
17 అంతేకాకుండ మొరోనై ఆ బందీలందరికి
ఆయుధములు ధరింపజేసినప్పుడు యుద్ధ
ఆయుధములను ఉపయోగించ గలిగినంత మందికి,
వారి స్త్రీలు మరియు వారి పిల్లలందరికి కూడ;
మరియు ఆ క్రియలన్నియు ఒక సంపూర్ణ నిశ్శబ్ద-
మందు చేయబడెను.
18 కానీ వారు లేమనీయులను మేల్కొలిపిన
యెడల, ఇదిగో వారు మత్తులైయుండిరి మరియు
నీఫైయులు వారిని సంహరించి యుండెడివారు.
19 కానీ ఇదిగో, ఇది మొరోనై యొక్క కోరిక
కాదు. హత్య లేక రక్తపాతమందు అతడు
ఆనందించలేదు. కానీ తన జనులను నాశనము
నుండి రక్షించుటయందు అతడు ఆనందించెను;
మరియు తనపైన అన్యాయమును అతడు తెచ్చు-
కొనకుండ, ఈ హేతువు నిమిత్తము, అతడు
లేమనీయులపైన పడి మరియు వారి మత్తుయందు
వారిని నాశనము చేయకుండెను.
20 కానీ తన కోరికలను అతడు సాధించెను.
ఏలయనగా పట్టణము యొక్క గోడ లోపలనున్న
ఆ నీఫైయ బందీలకు అతడు ఆయుధములు
ధరింపజేసియుండెను; మరియు గోడల లోపల-
నున్న ఆ భాగముల యొక్క స్వాధీనమును
సంపాదించుటకు వారికి శక్తిని ఇచ్చియుండెను.
21 మరియు అప్పుడు అతనితోనున్న
మనుష్యులు వారి నుండి కొంత దూరము

వెనుకకు వెళ్ళునట్లు మరియు లేమనీయుల యొక్క సైన్యములను చుట్టునట్లు అతడు చేసెను.

22 ఇప్పుడు ఇదిగో రాత్రి సమయమున ఇది చేయబడెను. అందును బట్టి, ఉదయమందు లేమనీయులు మేలుకొనినప్పుడు, వారు బయట నీఫైయుల చేత చుట్టబడియున్నారని మరియు లోన వారి బందీలు ఆయుధములు కలిగియున్నారని వారు చూచిరి.

23 మరియు ఆ విధముగ నీఫైయులు వారిపైన శక్తి కలిగియున్నారని వారు చూచిరి; మరియు ఈ పరిస్థితులలో వారు నీఫైయులతో యుద్ధము చేయుట అది ప్రయోజనము కాదని వారు కనుగొనిరి. కాబట్టి వారి ముఖ్య సైనికాధికారులు వారి యుద్ధ ఆయుధములను కోరిరి; మరియు వాటిని ముందుకు తెచ్చి కనికరము కొరకు వారు బ్రతిమాలుచు నీఫైయుల యొక్క పాదముల వద్ద పడవేసిరి.

24 ఇప్పుడు ఇదిగో, మొరోనై యొక్క కోరిక ఇదియే. అతడు వారిని యుద్ధ బందీలుగ తీసుకొనెను: మరియు పట్టణము యొక్క స్వాధీనమును తీసుకొనెను: మరియు నీఫైయ బందీలందరు విడుదల అగునట్లు చేసెను; మరియు వారు మొరోనై యొక్క సైన్యమును చేరిరి: మరియు అతని సైన్యమునకు ఒక గొప్ప బలముగా ఉండిరి.

25 మరియు ఇది జరిగెను, అతడు బందీలుగా తీసుకొనిన లేమనీయులను వారు గిడ్ పట్టణము చుట్టు కోటలను బలపరచుటయందు పని ప్రారంభించునట్లు అతడు చేసెను.

26 మరియు ఇది జరిగెను, అతని కోరికలను బట్టి అతడు గిడ్ పట్టణమును, కోటలుకట్టియుండినప్పుడు తన బందీలు సమృద్ధి పట్టణమునకు తీసుకొనిపోబడునట్లు అతడు చేసెను: మరియు అతడు ఆ పట్టణమును కూడ మిక్కిలి బలమైన సైన్యముతో కావలికాసెను.

27 మరియు ఇది జరిగెను, లేమనీయుల యొక్క సమస్త కుట్రలున్నను వారు తీసుకొనిన బందీలందరినీ ఉంచుకొనిరి మరియు కాపాడుకొనిరి: మరియు వారు తిరిగి తీసుకొనిన సమస్త భూమిని మరియు ఆధిక్యతను కూడ నిలుపుకొనిరి.

28 మరియు ఇది జరిగెను, నీఫైయులు తిరిగి విజయులగుటకు మరియు వారి హక్కులు మరియు వారి విశేషాధికారములు తిరిగి పొందుటకు మొదలుపెట్టిరి.

29 అనేక సమయములు లేమనీయులు రాత్రియందు వారిని చుట్టుటకు ప్రయత్నించిరి. కానీ ఈ ప్రయత్నములయందు వారు అనేక బందీలను పోగొట్టుకొనిరి.

30 మరియు అనేక సమయములు వారు వారిని విషముతోను లేక మత్తుతోను నాశనము చేయునట్లు నీఫైయులకు వారి మద్యము ఇచ్చుటకు వారు ప్రయత్నించిరి.

31 కానీ ఇదిగో వారి శ్రమ యొక్క ఈ సమయమందు ప్రభువైన వారి దేవుని జ్ఞాపకము చేసుకొనుటకు నీఫైయులు ఆలస్యముగా ఉండలేదు. వారి ఉచ్చుల యందు వారు పట్టుకొనబడకుండిరి. మరిముఖ్యముగా వారు లేమనీయుల బందీలకు మొదట కొంత ఇవ్వకుండ వారి మద్యమును వారు త్రాగలేదు.

32 మరియు వారు ఆ విధముగ వారి మద్య ఏ విషము ఇవ్వబడకుండ జాగ్రత్తగానుండిరి. ఏలయనగా వారి మద్యము ఒక లేమనీయుని విషపూరితము చేసిన యెడల అది ఒక నీఫైయుని కూడ విషపూరితము చేయును: మరియు ఆ విధముగ వారు వారి మత్తు పానీయములన్నిటినీ పరీక్షించిరి.

33 మరియు ఇప్పుడు ఇది జరిగెను, మోరియాంటన్ పట్టణమును దాడి చేయుటకు ఏర్పాట్లు చేయుటకు, అది మొరోనైకి అవసరమైయుండెను. ఏలయనగా ఇదిగో లేమనీయులు వారి శ్రమల ద్వార మోరియాంటన్ పట్టణమును అది మిక్కిలి బలమైన దుర్గమగునంత వరకు కోటలుకట్టి యుండిరి.

34 మరియు వారు నిరంతరము క్రొత్త సైన్యములను మరియు భోజన సామగ్రి యొక్క క్రొత్త సరఫరాలను కూడ పట్టణములోనికి తెచ్చుచుండిరి.

35 మరియు ఆ విధముగ నీఫై యొక్క జనులపైన న్యాయాధిపతుల పరిపాలన యొక్క ఇరువది తొమ్మిదవ సంవత్సరము ముగిసెను.

## అధ్యాయము 56

*లేమనీయులతో యుద్ధము యొక్క స్థితిని వివరించుచు, హీలమన్, మొరోనైకి ఒక లేఖను*

*పంపును—ఆంటిపస్ మరియు హీలమన్,
లేమనీయుల పైన ఒక గొప్ప విజయమును
పొందుదురు—హీలమన్ యొక్క రెండు వేల-
మంది యౌవ్వనకుమారులు అద్భుతమైన శక్తితో
పోరాడుదురు: మరియు వారిలో ఒక్కడును
సంహరింపబడలేదు. 1వ వచనము సుమారు క్రీ.
పూ. 62. సం; 2—19 వచనములు సుమారు క్రీ.
పూ. 66. సం; మరియు 20—57 వచనములు,
సుమారు క్రీ. పూ. 65—64. సం.*

మరియు ఇప్పుడు ఇది జరిగెను, న్యాయాధిపతుల
పరిపాలన యొక్క ముప్పైయవ సంవత్సరపు
ప్రారంభమందు, మొదటి నెలలోని రెండవ
దినమున దేశము యొక్క ఆ భాగమందు, జనుల
యొక్క వ్యవహారములను వివరించుచు హీలమన్
నుండి ఒక లేఖను మొరోనై అందుకొనెను.
2 మరియు ఇట్లు చెప్పుచు అతడు వ్రాసిన
మాటలు ఇవియే: ప్రభువునందు మరియు మా
యుద్ధము యొక్క శ్రమలయందు నాకు మిక్కిలి
ప్రియమైన నా సహోదరుడైన మొరోనై. ఇదిగో నా
ప్రియమైన సహోదరుడా, దేశము యొక్క ఈ భాగ-
మందు మా యుద్ధమును గూర్చి నేను నీకు కొంత
చెప్ప వలసియున్నది.
3 ఇదిగో నీఫై యొక్క దేశము నుండి బయటికి,
అమ్మోను తెచ్చిన ఆ మనుష్యుల యొక్క రెండు
వేలమంది కుమారులు—వీరు మన పితరుడైన
లీహై యొక్క పెద్ద కుమారుడైన లేమన్ యొక్క
వంశస్థులని ఇప్పుడు నీవు ఎరిగి యున్నావు—
4 ఇప్పుడు వారి సంప్రదాయములు లేక వారి
అవిశ్వాసమును గూర్చి నేను నీకు జ్ఞాపకము
చేయవలసిన అవసరము లేదు. ఏలయనగా ఈ
సంగతులన్నిటిని గూర్చి నీవు ఎరుగుదువు—
5 కాబట్టి యౌవ్వనస్థులైన ఈ యొక్క రెండు
వేలమంది, వారి యుద్ధ ఆయుధములను తీసు-
కొని; మరియు నేను వారి నాయకునిగా ఉండ-
వలెనని కోరుచున్నారని; మరియు మేము మా
దేశమును రక్షించుకొనుటకు వచ్చియున్నామని
నేను నీకు చెప్పుట అది నాకు చాలును.
6 మరియు ఇప్పుడు రక్తము చిందించుటకు వారి
సహోదరులకు వ్యతిరేకముగ యుద్ధ ఆయుధము-
లను వారు తీసుకొనరని వారి తండ్రులు చేసిన-
నిబంధనను గూర్చి నీవు కూడ ఎరుగుదువు.
7 కానీ ఇరువది ఆరవ సంవత్సరమందు వారి
కొరకు మా బాధలను మరియు మా శ్రమలను
వారు చూచినప్పుడు, వారు చేసిన నిబంధనను
వారు మీరి మరియు మా రక్షణ కొరకు వారి
యుద్ధ ఆయుధములను తీసుకొనుటకు వారు
సిద్ధపడిరి.
8 కానీ వారు తీసుకొనిన ప్రమాణమును
నెరవేర్చుటను బట్టి, మేము ఎక్కువ శ్రమ పొంద-
కుండునంతగా, దేవుడు మమ్ములను బల-
పరచునని తలంచుచూ వారు చేసిన నిబంధనను,
వారు మీరుటకు నేను వారిని అనుమతించ-
కుంటిని.
9 కానీ ఇదిగో మనము దానియందు గొప్ప
ఆనందము పొందగలిగినది ఇక్కడొకటున్నది.
ఏలయనగా ఇదిగో ఇరువది ఆరవ సంవత్సర-
మందు దేశము యొక్క ఆ భాగము యొక్క
జనులపైన ఒక నాయకునిగా, నీవు నియమించిన
ఆంటిపస్‌కు సహాయము చేయుటకు హీలమన్
అను నేను, ఈ రెండు వేలమంది యౌవ్వనస్థుల
ముందు యూదయ పట్టణమునకు నడిచితిని.
10 మరియు నేను నా రెండు వేల మంది
కుమారులను (ఏలయనగా వారు కుమారులని
పిలువబడుటకు యోగ్యులై యున్నారు) ఆంటిపస్
యొక్క సైన్యమునకు చేర్చితిని. ఆ శక్తి యందు
ఆంటిపస్ మిక్కిలిగ ఆనందించెను. ఏలయనగా
ఇదిగో అతని సైన్యము లేమనీయుల చేత తగ్గించి
వేయబడెను. ఎందుచేతననగ వారి సైన్యములు
మా మనుష్యుల యొక్క ఒక గొప్ప సంఖ్యను
సంహరించి యుండెను. ఆ కారణమును బట్టి
మేము విలపించవలసియున్నది.
11 అయినప్పటికినీ మనము ఈ విషయమందు
మనలను ఓదార్చు కొనవచ్చును. వారు, వారి
దేశము యొక్క మరియు వారి దేవుని యొక్క
కారణమందు మరణించిరి. అవును మరియు వారు
సంతోషముగానున్నారు.
12 మరియు లేమనీయులు అనేక బందీలను
కూడ ఉంచుకొనియున్నారు. వారందరు ముఖ్య-
సైనికాధికారులు. ఏలయనగా ఇతురులెవరిని వారు
జీవించియుండనియ్యలేదు; మరియు వారు ఈ
సమయమున నీఫై యొక్క దేశమందున్నారని
మేము తలంచుచున్నాము. వారు సంహరింపబడి-
యుండకపోయిన యెడల అది అట్లుండును.

13 మరియు ఇప్పుడు మన శూరులైన మనుష్యుల యొక్క అంత ఎక్కువ మంది యొక్క రక్తము చిందించుట ద్వార, లేమనీయులు స్వాధీనము సంపాదించిన పట్టణములు ఇవే.

14 మాంటై యొక్క దేశము లేక మాంటై యొక్క పట్టణము; మరియు జీజ్రొమ్ యొక్క పట్టణము మరియు క్యుమెని యొక్క పట్టణము మరియు అంటిపరా యొక్క పట్టణము.

15 మరియు నేను జూడయ యొక్క పట్టణమునకు చేరినప్పుడు వారు స్వాధీనము చేసుకొన్న పట్టణములు ఇవే: మరియు పట్టణమును కోటలుకట్టుటకు వారి శక్తితో శ్రమపడుచున్న ఆంటిపస్ మరియు అతని మనుషులను నేను కనుగొంటిని.

16 అవును మరియు వారు శరీరము మరియు ఆత్మయందు నిరుత్సాహపడి యుండిరి. ఏలయనగా వారి పట్టణములను నిలుపుకొనుటకు వారు పగటియందు ధైర్యముగా పోరాడి మరియు రాత్రియందు శ్రమపడి యుండిరి; మరియు ఆ విధముగ వారు ప్రతి విధమైన గొప్ప బాధలను అనుభవించియుండిరి.

17 మరియు ఇప్పుడు వారు ఈ స్థలమందు జయించుట లేక మరణించుటకు నిశ్చయించుకొనిరి. కాబట్టి నేను, నాతో తెచ్చిన ఈ చిన్నసైన్యము మరిముఖ్యముగా నా యొక్క ఆ కుమారులు వారికి గొప్ప ఆశలు మరియు అధిక సంతోషము ఇచ్చెనని నీవు బాగుగ తలంచవచ్చును.

18 మరియు ఇప్పుడు ఇది జరిగెను, ఆంటిపస్ అతని సైన్యమునకు ఎక్కువ బలమును పొందెనని లేమనీయులు చూచినపుడు, వారు అమ్మోరోన్ యొక్క ఆజ్ఞల చేత యూదయ యొక్క పట్టణమునకు వ్యతిరేకముగా లేక మాకు వ్యతిరేకముగ యుద్ధమునకు రాకుండా బలవంతము చేయబడిరి.

19 మరియు ఆ విధముగ మేము ప్రభువు చేత అనుగ్రహింప బడితిమి. ఏలయనగా వారు ఈ మా బలహీనత యందు మాపైన వచ్చి యుండిన యెడల వారు బహుశ మా చిన్న సైన్యమును నాశనము చేసి యుండెడివారు. కానీ ఆ విధముగ మేము రక్షింపబడితిమి.

20 వారు తీసికొనిన ఆ పట్టణములను నిలుపుకొనవలెనని వారు అమ్మోరోన్ చేత ఆజ్ఞాపించబడిరి; మరియు ఆ విధముగ ఇరువది ఆరవ సంవత్సరము ముగిసెను; మరియు ఇరువది ఏడవ సంవత్సరము యొక్క ప్రారంభమందు మేము మా పట్టణమును మరియు మమ్ములను రక్షణ కొరకు సిద్ధము చేసుకొంటిమి.

21 ఇప్పుడు లేమనీయులు మా పైన రావలెనని మేము కోరియుంటిమి. ఏలయనగా వారి బలమైన దుర్గములందు వారిపైన దాడి చేయుటకు మేము కోరియుండలేదు.

22 మరియు ఇది జరిగెను, ఉత్తరము వైపునున్న మా ఇతర పట్టణములపైన దాడి చేయుటకు రాత్రియందు లేక పగటియందు వారు మమ్ములను దాటి వెళ్ళకుండునట్లు లేమనీయుల యొక్క కదలికలను కనిపెట్టుటకు మేము చుట్టు వేగులను బయట ఉంచితిమి.

23 ఏలయనగా ఆ పట్టణములయందు వారు, వారిని కలియుటకు తగినంత బలముగా లేరని మేము ఎరిగితిమి. కాబట్టి వారు మమ్ములను దాటిన యెడల వెనుక నుండి వారిపైన పడుటకు మరియు ఆ విధముగ వారు ముందు దాడి చేయబడి, అదే సమయమున వెనుక నుండి ఆపుటకు మేము కోరి యుంటిమి. మేము వారిని జయించగలమని మేము తలంచితిమి. కానీ ఇదిగో ఈ మా కోరికయందు మేము ఆశాభంగము చెందితిమి.

24 వారు తగినంత బలముగా లేక యుండ వచ్చునని మరియు వారు కూలుదురని భయపడి వారి సంపూర్ణ సైన్యము మమ్ములను దాటుటకు వారు ధైర్యము చేయలేదు లేక వారు ఒక భాగముతో ధైర్యము చేయలేదు.

25 లేక వారు జారహెమ్ల యొక్క పట్టణమునకు వ్యతిరేకముగ నడచి వెళ్ళుటకు ధైర్యము చేయలేదు. లేక వారు నెఫిహా యొక్క పట్టణమునకు, సిదోన్ యొక్క తల భాగమున దాటుటకు ధైర్యము చేయలేదు.

26 మరియు ఆ విధముగ వారి సైన్యములతో వారు తీసుకొనిన ఆ పట్టణములను నిలుపుకొనుటకు వారు నిర్ణయించుకొనియుండిరి.

27 మరియు ఈ సంవత్సరము యొక్క రెండవ నెలలో ఇది జరిగెను. ఆ నా రెండువేల కుమారుల యొక్క తండ్రుల నుండి అనేక భోజన సామగ్రులు మా యొద్దకు తేబడెను.

28 మరియు జారహెమ్ల యొక్క దేశము నుండి

మా యొద్దకు రెండువేల మనుష్యులు కూడ పంప-
బడిరి; మరియు ఆ విధముగ పదివేలమంది
మనుష్యులతో మరియు వారి కొరకు మరియు వారి
భార్యలు మరియు వారి పిల్లల కొరకు భోజన
సామగ్రులతో మేము సిద్ధ పడియుంటిమి.
29 మరియు లేమనీయులు ఆ విధముగ మా
సైన్యములు ప్రతిదినము ఎక్కువగుచుండుట
మరియు మా ఆధారము కొరకు భోజన
సామగ్రులు వచ్చి చేరుటను చూచి, వారు భయ-
పడుట మొదలుపెట్టిరి; మరియు మేము భోజన
సామగ్రులు మరియు బలమును అందు కొనుట
ముగింపు చేయుట సాధ్యమైనట్లు ముందుకు
వచ్చుట మొదలు పెట్టిరి.
30 ఇప్పుడు లేమనీయులు ఈ విషయముపై
అశాంతి చెందుట మొదలుపెట్టిరని మేము చూచి-
నప్పుడు, వారిపైన పని చేయుటకు ఒక యుక్తిని
తెచ్చుటకు మేము కోరి యుంటిమి. కాబట్టి మేము
ఒక పొరుగునున్న పట్టణమునకు భోజన
సామగ్రిని మోసుకొని పోవుచున్నట్లుగా, నేను నా
చిన్నకుమారులతో ఒక పొరుగునున్న పట్టణము-
నకు ముందుకు నడువవలెనని ఆంటిపస్
ఆజ్ఞాపించెను.
31 మరియు సముద్రపు ఒడ్డు సరిహద్దులలోనికి
అవతల ప్రక్కన పట్టణమునకు మేము వెళ్ళుచునట్లు
మేము అంతిపరా యొక్క పట్టణము దగ్గరకు
నడువ వలసియుండెను.
32 మరియు ఇది జరిగెను, మా భోజన సామగ్రు-
లతో ఆ పట్టణమునకు పోవుచున్నట్లుగా మేము
ముందుకు నడచితిమి.
33 మరియు ఇది జరిగెను, పట్టణమును
నిలుపుటకు శేషమును వదలి ఆంటిపస్ అతని
సైన్యము యొక్క ఒక భాగముతో ముందుకు
నడిచెను. కానీ నా చిన్న సైన్యముతో నేను
ముందుకు వెళ్ళియుండి మరియు అంతిపరా
పట్టణము దగ్గరకు వచ్చువరకు అతడు ముందుకు
నడువలేదు.
34 మరియు ఇప్పుడు అంతిపరా పట్టణమందు
లేమనీయుల యొక్క మిక్కిలి బలమైన సైన్యము
నిలిచియుండెను. మరిముఖ్యముగా అతి ఎక్కువ
సంఖ్యాకులు.
35 మరియు ఇది జరిగెను, వారి వేగుల చేత వారు
తెలియ జేయబడినప్పుడు, వారి సైన్యముతో వారు
ముందుకు వచ్చి, మరియు మాకు వ్యతిరేకముగ
నడచివచ్చిరి.
36 మరియు ఇది జరిగెను, మేము వారి యెదుట
ఉత్తరము వైపు పారిపోతిమి; మరియు ఆ విధముగ
లేమనీయుల యొక్క మిక్కిలి శక్తివంతమైన
సైన్యమును మేము దూరముగా నడిపించివేసితిమి.
37 అవును ఒక చెప్పుకొనదగినంత దూరము-
నకు కూడ. ఎంతగాననగా ఆంటిపస్ యొక్క
సైన్యము వారి బలముతో వారిని తరుముచుండుట
వారు చూచినపుడు వారు కుడికిగాని ఎడమకు-
గాని తిరుగలేదు. కానీ మావెనుక ఒక తిన్నని
దారిలో వారి నడకను కొనసాగించిరి; మరియు
మేము తలంచినట్లు ఆంటిపస్ వారిని అందు
కొనుటకు ముందు మమ్ములను సంహరించుట
వారి ఉద్దేశమైయుండెను; మరియు ఇది వారు మా
జనుల చేత చుట్టుకొనబడకుండునట్లు.
38 మరియు ఇప్పుడు ఆంటిపస్ మా
అపాయమును చూచిన వాడై అతని సైన్యము
యొక్క నడకను వేగము చేసెను. కానీ ఇదిగో అది
రాత్రియైయుండెను. కాబట్టి వారు మమ్ములను
అందుకొనలేదు; లేక ఆంటిపస్ వారిని అందు-
కొనలేదు. కాబట్టి మేము రాత్రికి విడిది చేసితిమి.
39 మరియు ఇది జరిగెను, ఉదయమున
సూర్యోదయమునకు ముందు, ఇదిగో
లేమనీయులు మమ్ములను తరుముచుండిరి.
ఇప్పుడు వారితో పోరాడుటకు మేము తగినంత
బలముగా లేము: అవును నా చిన్నకుమారులు
వారి చేతులలోనికి పడుట నేను అనుమతించలేక
యుంటిని. కాబట్టి మేము మా నడకను కొన-
సాగించితిమి: మరియు మేము మా నడకను
అరణ్యములోనికి తీసుకొంటిమి.
40 ఇప్పుడు వారు చుట్టు కొనబడుదురేమోయని
కుడికిగాని ఎడమకుగాని తిరుగుటకు వారు
ధైర్యము చేయలేదు. వారు నన్ను అందు-
కొనెదరేమోనని నేను కుడికిగాని ఎడమకుగాని
తిరుగలేదు. మరియు మేము వారికి వ్యతిరేకముగ
నిలువలేము కాని సంహరింపబడుదుము; మరియు
వారు తప్పించుకొందురు: మరియు చీకటిపడు
వరకు కూడ, ఆ విధముగ మేము దినమంతయు
అరణ్యములోనికి పారిపోతిమి.

41 మరియు ఇది జరిగెను, ఉదయము యొక్క వెలుగు తిరిగి వచ్చినపుడు మేము లేమనీయులను మాపైన చూచితిమి: మరియు మేము వారి యెదుట పారిపోతిమి.

42 కానీ ఇది జరిగెను, వారు ఆగుటకు ముందు అధిక దూరము వారు మమ్ములను తరుమలేదు: మరియు అది ఏడవనెల యొక్క మూడవ దినము ఉదయమందై యుండెను.

43 మరియు ఇప్పుడు వారు ఆంటిపస్ చేత అందుకొనబడిరేమో మేము ఎరుగము. కానీ నా మనుష్యులతో నేను చెప్పితిని. ఇదిగో వారు మనలను వారి వలలో పట్టు కొనగలుగునట్లు వారికి ఎదురుగా మనము వచ్చునట్లు, ఆ ఉద్దేశమునకు వారు ఆగి యున్నారేమో, కానీ మనము ఎరుగము.

44 కాబట్టి నా కుమారులారా మీరేమి చెప్పుదురు. వారికి వ్యతిరేకముగ యుద్ధము చేయుటకు మీరు వెళ్ళుదురా?

45 మరియు ఇప్పుడు నేను నీతో చెప్పుచున్నాను. నా ప్రియమైన సహోదరుడా మొరోనై, అంత గొప్ప ధైర్యమును నేనెన్నడును చూడలేదు. లేదు నీఫైయులందరి మధ్య లేదు.

46 ఏలయనగా నేనెల్లప్పుడు వారిని నా కుమారులని (ఏలయనగా వారందరు మిక్కిలి యౌవ్వనులు) ఎట్లు పిలచితినో అట్లేకూడ వారు నాతో చెప్పిరి: తండ్రీ మన దేవుడు మనతో ఉన్నాడు; మరియు మనము కూలుటను ఆయన అనుమతించడు. అయినప్పుడు, మనము ముందుకు వెళ్ళెదము. వారు మనలను ఒంటరిగా వదలిన యెడల మనము మన సహోదరులను సంహరించము. కాబట్టి మనము వెళ్ళెదము. లేని యెడల వారు ఆంటిపస్ యొక్క సైన్యమును ఓడించెదరు.

47 ఇప్పుడు వారెన్నడును యుద్ధము చేయలేదు. అయినప్పటికినీ వారు మరణమునకు భయపడలేదు: మరియు వారి ప్రాణములను గూర్చి కంటే వారు అధికముగా వారి తండ్రుల యొక్క స్వాతంత్ర్యమును గూర్చి ఆలోచించిరి. అవును వారు సందేహించని యెడల దేవుడు వారిని విడిపించునని వారి తల్లుల చేత వారు బోధింపబడిరి.

48 మరియు ఇట్లనుచు, వారి తల్లుల యొక్క మాటలను వారు నాకు తిరిగి చెప్పిరి. మా తల్లులు దాని నెరుగుదురని మేము సందేహించము.

49 మరియు ఇది జరిగెను, మమ్ములను తరిమిన ఈ లేమనీయులకు వ్యతిరేకముగ నా రెండు వేలమందితో నేను తిరిగి వచ్చితిని: మరియు ఇప్పుడు ఇదిగో ఆంటిపస్ యొక్క సైన్యములు వారిని అందుకొనిరి; మరియు ఒక భయంకరమైన యుద్ధము మొదలాయెను.

50 అంత తక్కువ సమయమందు వారి దీర్ఘమైన కాలము నడక వలన ఆంటిపస్ యొక్క సైన్యము అలసియుండి లేమనీయుల యొక్క చేతులలోనికి పడబోవుచుండిరి: మరియు నేను నా రెండు వేలమందితో తిరిగివచ్చియుండని యెడల వారి ఉద్దేశమును వారు నెరవేర్చుకొని యుండెడివారు.

51 ఏలయనగా ఆంటిపస్ ఖడ్గము చేత కూలెను: మరియు అతని నాయకులలో అనేకులు వారి నడక యొక్క వేగము చేత వారి అలసట కారణముగా కలిగి—కాబట్టి ఆంటిపస్ యొక్క మనుష్యులు వారి నాయకులు కూలుటను బట్టి కలవరము చెంది లేమనీయుల ఎదుట వెనుకకు పోవుటకు ప్రారంభించిరి.

52 మరియు ఇది జరిగెను, లేమనీయులు ధైర్యము తెచ్చుకొని మరియు వారిని తరుముట ప్రారంభించిరి; మరియు ఆ విధముగ లేమనీయులు వారిని గొప్ప శక్తితో తరుముచుండిరి అప్పుడు హీలమన్ వారి వెనుక అతని రెండు వేలమందితోపైకి వచ్చెను; మరియు వారిని అధికముగ సంహరించుట మొదలుపెట్టెను. ఎంతగననగా లేమనీయుల యొక్క మొత్తము సైన్యము ఆగి మరియు హీలమన్ పైకి తిరిగెను.

53 ఇప్పుడు లేమనీయులు తమను వెనుకకు త్రిప్పుకొని యున్నారని ఆంటిపస్ యొక్క జనులు చూచినప్పుడు, వారి మనుష్యులను వారు సమకూర్చుకొని; మరియు లేమనీయుల యొక్క వెనుక భాగముపైన తిరిగి వచ్చిరి.

54 మరియు ఇప్పుడు ఇది జరిగెను, మేము నీఫై యొక్క జనులు, ఆంటిపస్ యొక్క జనులు మరియు నా రెండు వేలమందితో నేను లేమనీయులను చుట్టితిమి: మరియు వారిని సంహరించితిమి. అవును ఎంత ఎక్కువగననగా వారు, వారి యుద్ధ ఆయుధములను మరియు వారిని కూడ యుద్ధబందీలుగా అప్పగించుకొనుటకు వారు బలవంతము చేయబడిరి.

55 మరియు ఇప్పుడు ఇది జరిగెను, వారు మాకు

వారిని అప్పగించుకొనినప్పుడు; ఇదిగో వారిలో సంహరింపబడిన వారనేకులు అక్కడ ఉండిరని భయపడుచు, నాతో యుద్ధము చేసిన ఆ యౌవ్వనస్థులను నేను లెక్కించితిని.
56 కానీ ఇదిగో నా గొప్ప సంతోషమునకు అక్కడ వారిలో ఒక్క ఆత్మయు నేలకు కూలలేదు. అవును మరియు వారు దేవుని యొక్క శక్తితో అన్నట్టుగా యుద్ధము చేసిరి. అవును అట్టి అద్భుతమైన శక్తితో యుద్ధము చేయుటకు ఎన్నడును మనుష్యులు ఎరిగియుండలేదు; మరియు అట్టి బలమైన శక్తితో వారు లేమనీయుల-పైన పడి వారిని భయపెట్టివేసిరి; మరియు ఈ హేతవు చేత లేమనీయులు తమను యుద్ధ-బందీలుగా అప్పగించుకొనిరి.
57 మరియు ఏలయనగా లేమనీయుల యొక్క సైన్యముల నుండి వారిని దూరముగా ఉంచుటకు మేము వారిని కావలి కాయుటకు మా బందీల కొరకు మేము ఎట్టి స్థలమును కలిగిలేము. కాబట్టి మేము వారిని మరియు సంహరింపబడని ఆంటిపస్ యొక్క మనుష్యుల యొక్క ఒక భాగమును జారహెమ్ల యొక్క దేశమునకు పంపితిమి; మరియు మిగిలిన వారిని నేను తీసుకొని మరియు వారిని నా యువఅమ్మోనీయులకు చేర్చితిని; మరియు యూదయ పట్టణమునకు మా నడకను తిరిగి తీసుకొంటిమి.

## అధ్యాయము 57

*అంతిపరాను పట్టుకొనుట మరియు క్యూమెని యొక్క లొంగుబాటు మరియు తరువాత రక్షణను గూర్చి హీలమన్ వివరించును—అతని అమ్మోనీయ యువకులు ధైర్యముగా యుద్ధము చేయుదురు. అందరు గాయపడుదురు. కానీ ఎవరును సంహరింపబడరు—లేమనీయ బందీల యొక్క సంహారము మరియు పలాయనమును గిడ్ చెప్పును. సుమారు క్రీ. పూ. 63. సం.*

మరియు ఇప్పుడు ఇది జరిగెను, మేము తీసికొనిన ఆ యుద్ధబందీలను నేను అప్పగించి వేసిన యెడల, అతడు అంతిపరా యొక్క పట్టణమును మాకు అప్పగించి వేయునని చెప్పుచూ రాజు, అమ్మోరోన్ నుండి ఒక లేఖను నేను అందుకొంటిని.
2 కానీ మా బలము చేత అంతిపరా యొక్క పట్టణమును తీసుకొనుటకు మా సైన్యములు చాలునని మేము నిశ్చయముగా ఉంటిమని మరియు పట్టణము కొరకు బందీలను అప్పగించి-వేయుట ద్వార మమ్ములను మేము తెలివిలేని వారిగా తలంచుకొనవలసినదని మరియు మేము మా బందీలను మార్పిడిపైన మాత్రమే అప్పగించి వేయుదమని నేను రాజునకు ఒక లేఖను పంపితిని.
3 మరియు అమ్మోరోన్ నాలేఖను తిరస్కరించెను. ఏలయనగా అతడు బందీలను మార్పిడి చేయ-కుండెను. కాబట్టి మేము అంతిపరా యొక్క పట్టణమునకు వ్యతిరేకముగ వెళ్ళుటకు ఏర్పాట్లు చేయుటకు మొదలు పెట్టితిమి.
4 కానీ అంతిపరా యొక్క జనులు పట్టణమును వదలివేసిరి: మరియు వారింకను స్వాధీనము కలిగిన వారి ఇతర పట్టణములకు వాటి కోటలు నిర్మించుటకు పారిపోయిరి: మరియు ఆ విధముగ అంతిపరా యొక్క పట్టణము మా చేతులలో పడెను.
5 మరియు ఆ విధముగ న్యాయాధిపతుల పరిపాలన యొక్క ఇరువది ఎనిమిదవ సంవత్సరము ముగిసెను.
6 మరియు ఇది జరిగెను, ఇరువది తొమ్మిదవ సంవత్సరము యొక్క ప్రారంభమందు జారహెమ్ల యొక్కదేశము నుండి మరియు చుట్టునున్న దేశమునుండి భోజనసామగ్రి యొక్క ఒక సరఫరాను మరియు రెండువేల మంది యొక్క నా చిన్నపటాలమైన వారి సహోదరులను చేరుటకు వచ్చిన అమ్మోనీయుల కుమారుల యొక్క అరువది మంది కాక ఆరు వేలమంది యొక్క సంఖ్యకు మాసైన్యమునకు ఒక కూడికను కూడ మేము పొందితిమి: మరియు ఇప్పుడు ఇదిగో మేము బలముగానున్నాము. అవును మరియు మాకు తేబడిన విస్తారమైన సామగ్రులు కూడ మేము కలిగియుంటిమి.
7 మరియు ఇది జరిగెను, క్యూమెని పట్టణమును రక్షించుటకు ఉంచబడిన సైన్యముతో యుద్ధము చేయుట మా కోరికయై యుండెను.
8 మరియు ఇప్పుడు ఇదిగో మేము త్వరలోనే మా కోరికను సఫలము చేసుకొంటిమని నేను నీకు చూపెదను. అవును మాబలమైన సైన్యముతో లేక మా బలమైన సైన్యము యొక్క ఒక భాగముతో రాత్రియందు వారు భోజన సామగ్రి

యొక్క ఒక సరఫరాను అందుకొనుటకు కొంచెము ముందు క్యూమెని పట్టణమును మేము చుట్టితిమి.

9 మరియు ఇది జరిగెను, అనేక రాత్రులు పట్టణము చుట్టు మేము దండు విడిసితిమి. కానీ వారు అనేక సమయములు ప్రయత్నించినట్లు లేమనీయులు రాత్రి యందు మాపైవచ్చి మరియు మమ్ములను సంహరించకుండునట్లు మేము మా ఖడ్గములపైన నిద్రపోతిమి: మరియు కావలి వారిని ఉంచితిమి. కానీ ఎన్ని సమయములు వారు దీనిని ప్రయత్నించిరో అన్ని సమయములు వారి రక్తము చిందించబడెను.

10 చివరిగా వారి భోజన సామగ్రి వచ్చెను. మరియు వారు రాత్రియందు పట్టణమును ప్రవేశించబోయిరి: మరియు మేము లేమనీయులు అగుటకు బదులు నీఫైయులమైయుంటిమి. కాబట్టి మేము వారిని మరియు వారి భోజన సామగ్రిని తీసుకొంటిమి.

11 మరియు లేమనీయులు ఈ విధముగ వారి సహాయము నుండి కొట్టివేయబడినప్పటికినీ, వారింకను పట్టణమును నిలుపుకొనుటకు నిర్ణయించుకొనిరి. కాబట్టి మేము ఆ భోజన సామగ్రులను తీసుకొని మరియు వారిని యూదయకు మరియు మా బందీలను జారహెమ్ల యొక్క దేశమునకు పంపుట అవసరమాయెను.

12 మరియు ఇది జరిగెను, లేమనీయులు సహాయము యొక్క అన్ని ఆశలను వదలు-కొనుటకు ముందు అధిక దినములు గతించి-పోలేదు. కాబట్టి వారు పట్టణమును మా చేతులలోనికి అప్పగించివేసిరి: మరియు ఆ విధముగ క్యూమెని పట్టణమును సంపాదించుట యందు మా ప్రణాళికలను మేము సాధించుకొని యుంటిమి.

13 కానీ ఇది జరిగెను, మా సంఖ్యలు చాల పెద్ద-వైనను మా బందీలు అంత అధిక సంఖ్యాకులై యుండిరి. వారిని కాయుటకు లేక వారిని చంపుటకు మేము మా సైన్యమునంతటినీ ఉప-యోగించవలసి వచ్చెను.

14 ఏలయనగా ఇదిగో గొప్ప సంఖ్యలో పారి-పోవుటకు వారు ప్రయత్నింతురు: మరియు రాళ్లతో మరియు దుడ్డు కర్రలతో లేక వారి చేతులలోనికి వారు తీసుకొన గలిగిన ఏ వస్తువుతోనైనను పోరాడుదురు. ఎంత ఎక్కువగననగా వారు యుద్ధ బందీలుగా తమను అప్పగించిన తరువాత, వారి యొక్క రెండువేల కంటే అధికులను మేము సంహరించి యుంటిమి.

15 కాబట్టి మేము వారి జీవితములకు ఒక ముగింపు చేయుట లేక జారహెమ్ల యొక్క దేశము వరకు చేతి యందు ఖడ్గముతో వారిని కావలి కాయుట మాకు అవసరమాయెను: మరియు మేము లేమనీయుల నుండి తీసుకొన్నవి ఉన్నప్పటికినీ మా భోజన సామగ్రులు కూడ మా స్వంత జనుల కొరకు తగినంత కంటే ఏమియు అధికము కావు.

16 మరియు ఇప్పుడు ఆ క్లిష్ట పరిస్థితులతో ఈయుద్ధ బందీలను గూర్చి నిర్ణయించుట ఒక గంభీరమైన విషయమాయెను. అయినప్పటికినీ వారిని జారహెమ్ల యొక్క దేశమునకు క్రిందకు పంపుటకు మేము నిశ్చయించుకొంటిమి. కాబట్టి మా మనుష్యుల యొక్క ఒక భాగమును మేము ఎంపిక చేసి; మరియు జారహెమ్ల యొక్క దేశము-నకు క్రిందకు వెళ్లుటకు మా బందీలపైన బాధ్యతను వారికి ఇచ్చితిమి.

17 కానీ ఇది జరిగెను, ఉదయమున వారు తిరిగి వచ్చిరి: మరియు ఇప్పుడు ఇదిగో మేము బందీ-లను గూర్చి వారిని ప్రశ్నించలేదు. ఏలయనగా ఇదిగో లేమనీయులు మాపైన పడిరి; మరియు మేము వారి చేతులలో పడుట నుండి మమ్ములను రక్షించుటకు సరిగా సమయమందు వారు తిరిగి వచ్చిరి. ఏలయనగా ఇదిగో అమ్మోరోన్ వారి సహాయము కొరకు భోజన సామగ్రి యొక్క ఒక క్రొత్త సరఫరాను మరియు మనుష్యుల యొక్క బహు సంఖ్యాకమైన సైన్యమును పంపెను.

18 మరియు ఇది జరిగెను, మేము బందీలతో పంపిన ఆ మనుష్యులు వారు మమ్ములను ఓడించబోవుచుండగ వారిని ఆపుటకు సరియైన సమయమందు వచ్చిరి.

19 కానీ ఇదిగో నారెండు వేల అరువది మంది యొక్క చిన్న పటాలము మిక్కిలి తెగింపుతో పోరాడెను. అవును వారు లేమనీయుల యెదుట దృఢముగానుండిరి: మరియు వారిని ఎదిరించిన వారందరికి మరణమును పరిచర్య చేసిరి.

20 మరియు మా సైన్యము యొక్క శేషము లేమనీయుల యెదుట వెనుకకు పోబోవుచుండగా,

ఇదిగో ఆ రెండు వేల అరువది మంది ధృఢముగాను మరియు భయము లేకను ఉండిరి.

21 అవును మరియు వారు ఆజ్ఞ యొక్క ప్రతి మాటను ఖచ్చితముగ లోబడి మరియు నెరవేర్చుటకు పాటించిరి. అవును మరియు వారి విశ్వాసమును బట్టి కూడ, అది వారికి చేయబడెను: మరియు వారి తల్లులు వారికి బోధించిరని వారు నాకు చెప్పిన మాటలను నేను జ్ఞాపకము చేసుకొంటిని.

22 మరియు ఇప్పుడు ఇదిగో మేము ఈ గొప్ప విజయమును అచ్చియున్న ఈ నాకుమారులు మరియు బందీలను తీసుకొని పోవుటకు ఎంపిక చేయబడిన ఆ మనుష్యులే. ఏలయనగా లేమనీయులను కొట్టినది వారే, కాబట్టి వారు మాంటై యొక్క పట్టణమునకు వెనుకకు తరుమబడిరి.

23 మరియు మా క్యూమెని పట్టణమును మేము నిలుపు కొంటిమి: మరియు ఖడ్గము చేత అందరును నాశనము చేయబడలేదు. అయినప్పటికినీ మేము గొప్ప నష్ఠమును అనుభవించితిమి.

24 మరియు ఇది జరిగెను, లేమనీయులు పారిపోయిన తరువాత, గాయపడిన నామనుష్యులు మృతులలో నుండి తీయబడవలెనని నేను వెంటనే ఆజ్ఞలనిచ్చితిని: మరియు వారి గాయములకు పరిచర్య జరుగునట్లు చేసితిని.

25 మరియు ఇది జరిగెను, రక్తము పోవుటను బట్టి స్పృహతప్పిన వారు నా రెండువేల అరువది మంది నుండి, అక్కడ రెండు వందలమంది ఉండిరి. అయినప్పటికినీ దేవుని యొక్క మంచితనమును బట్టి మరియు మా గొప్ప ఆశ్చర్యమునకు మరియు మా సంపూర్ణ సైన్యము యొక్క సంతోషమునకు కూడ, వారిలో ఒక్క ఆత్మ కూడ నశించిన వాడు అక్కడ లేకుండెను. అవును మరియు అనేక గాయములు పొందియుండని ఒక్క ఆత్మయు వారిమధ్య లేకుండెను.

26 మరియు ఇప్పుడు వారు రక్షింపబడుట, మరిముఖ్యముగా, సంహరింపబడిన మా సహోదరుల యొక్క ఒక వేయి మంది అక్కడ ఉండగా, వారు రక్షింపబడుట మా సంపూర్ణ సైన్యమునకు ఆశ్చర్యముగా ఉండెను: మరియు ఒక న్యాయమైన దేవుడున్నాడని మరియు ఎవరు సందేహించరో వారు ఆయన ఆశ్చర్యకరమైన శక్తిచేత రక్షింపబడుదురని—విశ్వసించుటకు వారు బోధించబడిన దాని యందు వారి అధికమైన విశ్వాసమును బట్టి దానిని దేవుని యొక్క అద్భుతమైన శక్తికి మేము న్యాయముగ ఆపాదింతుము.

27 ఇప్పుడు ఇది నేను చెప్పిన వారి యొక్క విశ్వాసము; వారు యౌవ్వనులు మరియు వారి మనస్సులు ధృఢమైనవి: మరియు వారు వారి నమ్మకమును దేవునియందు నిరంతరము ఉంచుచున్నారు.

28 మరియు ఇప్పుడు ఇది జరిగెను, మేము మా గాయపడిన మనుష్యుల యొక్క శ్రద్ధను ఆ విధముగ తీసుకొని మరియు మా మృతులను మరియు లేమనీయుల యొక్క మృతులను వారు అనేకులై యుండిరి, పాతిపెట్టిన తరువాత, ఇదిగో జారహెమ్ల యొక్క దేశమునకు దిగివెళ్ళుటకు వారు బయలుదేరిన ఆ బందీలను గూర్చి మేము గిడ్ యొద్ద విచారించితిమి.

29 ఇప్పుడు ఆ దేశమునకు కావలియందు వారిని తీసికొని వెళ్ళుటకు నియమింపబడిన పటాలముపైన ముఖ్యనాయకుడు గిడ్.

30 మరియు ఇప్పుడు గిడ్ నాకు చెప్పిన మాటలు ఇవి. ఇదిగో మేము మా బందీలతో జారహెమ్ల యొక్క దేశమునకు దిగివెళ్ళుటకు బయలుదేరితిమి. మరియు ఇది జరిగెను, లేమనీయుల యొక్క దండును కనిపెట్టుటకు పంపబడిన మన సైన్యముల యొక్క వేగులను మేము కలుసుకొంటిమి.

31 మరియు వారు మాకు కేకవేసి చెప్పిరి—ఇదిగో లేమనీయుల యొక్క సైన్యములు క్యూమెని యొక్క పట్టణమువైపు నడచుచున్నవి: మరియు ఇదిగో వారు వారిపైన పడుదురు. అవును మరియు మన జనులను నాశనము చేయుదురు.

32 మరియు ఇది జరిగెను, మన బందీలు ఆ కేకలను వినిరి. అది వారు ధైర్యము చేయుటకు కారణమాయెను. మరియు వారు మాకు వ్యతిరేకముగ తిరుగుబాటునందు పైకిలేచిరి.

33 మరియు ఇది జరిగెను, వారి తిరుగుబాటును బట్టి మా ఖడ్గములు వారిపైన వచ్చునట్లు మేము చేసితిమి. మరియు ఇది జరిగెను, ఒక

సమూహముగ వారు మా ఖడ్గములపైన పరుగెట్టిరి, దాని యందు వారి యొక్క అధిక సంఖ్యాకులు సంహరింపబడిరి: మరియు వారిలో మిగిలిన వారు విడిపించుకొని మరియు మానుండి పారిపోయిరి.

34 మరియు ఇదిగో వారు పారిపోయి మరియు మేము వారిని అందుకొన లేక పోయినప్పుడు మేము మా నడకను వేగముతో క్యూమెని యొక్క పట్టణమువైపు తీసుకొంటిమి: మరియు ఇదిగో పట్టణమును కాపాడుటయందు మన సహోదరులకు మేము సహాయము చేయునట్లు మేము సమయములో వచ్చి చేరితిమి.

35 మరియు ఇదిగో మనము తిరిగి మా శత్రువుల యొక్క చేతులలోనుండి విడిపించబడితిమి: మరియు మన దేవుని యొక్క నామము ఆశీర్వదింపబడును గాక. ఏలయనగా ఇదిగో మనలను విడిపించినది ఆయనే. అవును ఆయనే మన కొరకు ఈ గొప్ప కార్యమును చేసియున్నాడు.

36 ఇప్పుడు ఇది జరిగెను, హీలమన్ అను నేను, గిడ్ యొక్క ఈ మాటలను విన్నప్పుడు మేము అందరము నశించకుండునట్లు మమ్ములను రక్షించుటలో దేవుని యొక్క మంచితనమును బట్టి నేను మిక్కిలి సంతోషముతో నింపబడితిని. అవును మరియు సంహరింప బడిన వారి యొక్క ఆత్మలు వారి దేవుని యొక్క విశ్రాంతిలోనికి ప్రవేశించి యుండిరని నేను నమ్ముచున్నాను.

## అధ్యాయము 58

*హీలమన్, గిడ్ మరియు టియోమ్నెర్, మాంటై యొక్క పట్టణమును ఒక యుక్తి ద్వార పట్టుకొందురు—లేమనీయులు వెనుకకు తగ్గుదురు—అమ్మోన్ జనుల యొక్క కుమారులు వారి స్వాతంత్ర్యము మరియు విశ్వాసమును కాపాడుకొనుట యందు వారు ధృడముగా నిలచియుందురు కావున రక్షింపబడుదురు. సుమారు క్రీ. పూ. 63—62. సం.*

మరియు ఇదిగో ఇది జరిగెను, మా తరువాత గమ్యము మాంటై యొక్క పట్టణమును పట్టుకొనుటకైయుండెను. కానీ ఇదిగో మాచిన్న పటాలముల చేత పట్టణము బయటికి మేము వారిని నడిపించుటకు అక్కడ ఏ మార్గము లేకుండెను. ఏలయనగా ఇదిగో మేము ఇంతవరకు చేసినవి వారు జ్ఞాపకముంచుకొనిరి. కాబట్టి మేము వారి బలమైన దుర్గముల నుండి దూరముగా వారిని వంచనతో ఆకర్షించలేము.

2 మరియు మా సైన్యముకంటే వారు అంత అధికముగా బహు సంఖ్యాకులైయుండిరి, కావున మేము ముందుకు వెళ్ళి మరియు వారిని, వారి బలమైన దుర్గములయందు దాడి చేయుటకు ధైర్యము చేయలేదు.

3 అవును మరియు మేము తిరిగి సంపాదించిన మాస్వాధీనముల దేశము యొక్క ఆ భాగములను నిలుపుకొనుటకు మేము, మా మనుష్యులను వినియోగించుట అవసరమాయెను. కాబట్టి జారహెమ్ల యొక్క దేశము నుండి అధిక బలము మరియు ఆహార సామగ్రుల యొక్క ఒక క్రొత్త సరఫరాను కూడ మేము అందుకొను వరకు, మేము వేచి యుండుట అవసరమాయెను.

4 మరియు ఇది జరిగెను, మా జనుల యొక్క వ్యవహారములను గూర్చి అతనికి తెలియ జేయుటకు మాదేశము యొక్క పాలకునికి నేను ఆ విధముగ ఒక రాయబారమును పంపితిని; మరియు ఇది జరిగెను, జారహెమ్ల యొక్క దేశము నుండి భోజన సామగ్రులు మరియు బలమును అందుకొనుటకు మేము వేచియుంటిమి.

5 కానీ ఇదిగో ఇది మాకు కొద్దిగ మాత్రమే లాభించెను. ఏలయనగా లేమనీయులు కూడ దినదినము గొప్ప బలము మరియు అనేక భోజన సామగ్రులు కూడ అందుకొనుచుండిరి. మరియు ఆ విధముగ కాలము యొక్క ఈసమయమున మా పరిస్థితులుండెను.

6 మరియు యుక్తి ద్వార మమ్ములను నాశనము చేయుటకు నిర్ణయించుకొని లేమనీయులు సమయము నుండి సమయము వరకు మాకు వ్యతిరేకముగ అకస్మాత్తుగ పడుచుండిరి. అయినప్పటికినీ వారి ఆశ్రయస్థలములు మరియు వారి బలమైన దుర్గములను బట్టి, వారితో యుద్ధము చేయుటకు మేమురాలేక యుంటిమి.

7 మరియు ఇది జరిగెను, ఆహారము లేమి వలన మేము నశించి పోబోవు వరకు కూడ, అనేక నెలల పాటు ఈ కఠినమైన పరిస్థితులయందు మేము వేచియుంటిమి.

8 కానీ ఇది జరిగెను, మేము ఆహారమును

అందుకొంటిమి. అది మా సహాయమునకు వచ్చుచున్న రెండువేలమంది మనుష్యుల యొక్క సైన్యము ద్వార మాకు కావలియందు తేబడెను: మరియు మా శతృవుల యొక్క చేతులలోనికి పడిపోవుట నుండి మమ్ములను మరియు మా దేశమును కాపాడుకొనుటకు అవును అసంఖ్యాకమైన ఒక శతృవుతో పోరాడుటకు మేము అందుకున్న సహాయమంతయు ఇదియే.

9 మరియు ఇప్పుడు ఈ మాకలవరముల యొక్క కారణము లేక వారెందుకు మాకు అధిక సహయము పంపలేదో దాని కారణము మేము ఎరుగము. కాబట్టి మమ్ములను పడద్రోయుటకు మరియు పూర్తిగా నాశనము చేయుటకు మా దేశముపైన దేవుని యొక్క న్యాయతీర్పులు ఏ కారణము చేతనైనను వచ్చునేమోనని మేము దుఃఖించితిమి మరియు భయముతో కూడ నిలువబడితిమి.

10 కాబట్టి ఆయన మమ్ములను బలపరచి మరియు మమ్ములను మా శత్రువుల యొక్క చేతులలో నుండి బయటికి విడిపించవలెనని అవును మరియు మా పట్టణములు మరియు మా దేశములు మరియు మా ఆస్థులు, మా జనుల యొక్క సహాయము కొరకు మేము నిలుపుకొనునట్లు మాకు శక్తిని కూడ ఇవ్వవలెనని, మేము మా ఆత్మలను దేవునికి ప్రార్థనయందు కుమ్మరించితిమి.

11 అవును మరియు ఇది జరిగెను, ఆయన మమ్ములను విడిపించునను అభయములతో ప్రభువైన దేవుడు మమ్ములను దర్శించెను. అవును ఎంత అధికమనగా ఆయన మా ఆత్మలతో సమాధానమును పలికెను: మరియు మాకు గొప్ప విశ్వాసమును అనుగ్రహించెను. మరియు ఆయన యందు మా విడుదల కొరకు మేము నిరీక్షించునట్లు మమ్ములను చేసెను.

12 మరియు మేము అందుకొనిన మాచిన్న సైన్యముతో మేము ధైర్యము తెచ్చుకొంటిమి. మరియు మా శతృవులను జయించుటకు మరియు మాదేశములు మరియు మాఆస్థులు మరియు మా భార్యలు మరియు మా పిల్లలు మరియు మాస్వాతంత్ర్యము యొక్క ఉద్దేశమును కాపాడుకొనుటకు గట్టిగా నిర్ణయించుకొంటిమి.

13 మరియు ఆ విధముగ మాంటై యొక్క పట్టణమందున్న లేమనీయులకు వ్యతిరేకముగ, మా సమస్త బలముతో మేము ముందుకు వెళ్ళితిమి: మరియు పట్టణమునకు దగ్గరగానున్న అరణ్యము ప్రక్కన మా గుడారములు వేసుకొంటిమి.

14 మరియు ఇది జరిగెను, ఉదయమున పట్టణము దగ్గరగానున్న అరణ్యము ప్రక్క సరిహద్దులయందు మేముంటిమని లేమనీయులు చూచినపుడు, మా సైన్యము యొక్క సంఖ్య మరియు బలమును వారు కనుగొనునట్లు వారు మా చుట్టును వేగులను బయటికి పంపిరి.

15 మరియు ఇది జరిగెను, మా సంఖ్యలను బట్టి మేము బలముగ లేమని వారు చూచినప్పుడు మరియు వారు మాకు వ్యతిరేకముగ యుద్ధము చేయుటకు బయటకు వచ్చి మరియు మమ్ములను చంపని యెడల మేము వారి సహాయము నుండి వారిని కొట్టివేయుదుమేమోనని భయపడుచు మరియు వారి బహుసంఖ్యాకమైన సైన్యములతో వారు మమ్ములను సులభముగ నాశనము చేయగలరని కూడ తలంచిరి. కాబట్టి యుద్ధమున మాకు వ్యతిరేకముగ బయటికి వచ్చుటకు ఏర్పాట్లు చేయుట వారు మొదలుపెట్టిరి.

16 మరియు మాకు వ్యతిరేకముగ బయటికి వచ్చుటకు వారు ఏర్పాట్లు చేయుచున్నారని మేము చూచినప్పుడు, ఇదిగో ఒక కొద్ది సంఖ్య మనుష్యులతో గిడ్ అరణ్యమందు అతనిని దాచుకొనునట్లు, మరియు ఒక కొద్ది సంఖ్య మనుష్యులతో తమను కూడ టియోమ్నెర్ అరణ్యములో దాచుకొనునట్లు, నేను చేసితిని.

17 ఇప్పుడు గిడ్ మరియు అతని మనుష్యులు కుడి ప్రక్కన మరియు ఇతరులు ఎడమ ప్రక్కన ఉండిరి: మరియు వారు తమను ఆ విధముగ దాచుకొనినప్పుడు, ఇదిగో నేను నా సైన్యమందు మిగిలిన వారితో మేము, మా గుడారములను మొదట వేసుకొనిన అదే స్థలమందు యుద్ధము చేయుటకు లేమనీయులు బయటికి వచ్చుసమయము కొరకు నిలిచి యుంటిని.

18 మరియు ఇది జరిగెను, లేమనీయులు వారి అధిక సంఖ్యాకమైన సైన్యముతో మాకు వ్యతిరేకముగ బయటకు వచ్చిరి. వారు వచ్చి మరియు మా పైన ఖడ్గముతో పడబోవునపుడు నాతోనున్న ఆ నా మనుష్యులు అరణ్యములోనికి వెనుకకు పోవునట్లు నేను చేసితిని.

19 మరియు ఇది జరిగెను, లేమనీయులు మా వెనుక గొప్ప వేగముతో వెంబడించిరి. ఏలయనగా మమ్ములను వారు సంహరించగలుగునట్లు మమ్ములను అందుకొనుటకు వారు మిక్కిలిగ కోరిరి. కాబట్టి వారు మమ్ములను అరణ్యములోనికి వెంబడించిరి: మరియు మేము గిడ్ మరియు టియోమ్నెర్ మధ్యగా వెళ్ళితిమి. ఎంతగాననగా వారు లేమనీయుల చేత కనుగొనబడలేదు.

20 మరియు ఇది జరిగెను, లేమనీయులు ప్రక్కగా వెళ్ళినప్పుడు లేక సైన్యము ప్రక్కగ వెళ్ళినప్పుడు గిడ్ మరియు టియోమ్నెర్ వారి రహస్యస్థలముల నుండి పైకిలేచిరి. మరియు వారు పట్టణమునకు తిరిగి వెళ్ళకుండునట్లు లేమనీయుల యొక్క వేగులను చంపివేసిరి.

21 మరియు ఇది జరిగెను, వారు వారిని చంపివేసినప్పుడు, వారు పట్టణమునకు పరుగెత్తి, మరియు పట్టణమును కాయుటకు విడువబడిన భటులపైన పడిరి. ఎంతగాననగా వారు వారిని నాశనము చేసిరి మరియు పట్టణము యొక్క స్వాధీనమును తీసుకొనిరి.

22 ఇప్పుడు కొద్ది భటులు తప్ప, వారి మొత్తము సైన్యము అరణ్యములోనికి దూరముగా నడిపించబడునట్లు, లేమనీయులు అనుమతించుకొనిరి కాబట్టి ఇది జరిగెను.

23 మరియు ఇది జరిగెను, గిడ్ మరియు టియోమ్నెర్ ఈ విధముగ వారి బలమైన దుర్గముల యొక్క స్వాధీనమును సంపాదించిరి: మరియు ఇది జరిగెను, అరణ్యమందు అధిక ప్రయాణము చేసియుండి మేము మా మార్గమును జారహెమ్ల యొక్క దేశము వైపు తీసుకొంటిమి.

24 మరియు వారు జారహెమ్ల యొక్క దేశమువైపు నడచుచున్నారని లేమనీయులు చూచినప్పుడు, నాశనమునకు వారిని నడిపించుటకు ఒక ప్రణాళిక అక్కడ వేయబడినదేమోనని వారు మిక్కిలిగ భయపడిరి. కాబట్టి వారు అవును వారు వచ్చిన అదే మార్గము ద్వార కూడ, అవును తిరిగి అరణ్యములోనికి వెనుకకు పోవుటకు మొదలుపెట్టిరి.

25 మరియు ఇదిగో అది రాత్రియైయుండెను: మరియు వారు, వారి గుడారములను వేసుకొనిరి. ఏలయనగా వారి నడకను బట్టి నీఫైయులు అలసియుండిరని లేమనీయుల యొక్క ముఖ్య సైనికాధికారులు తలచి: మరియు వారి సంపూర్ణ సైన్యమును వారు తరిమివేసిరని తలచిరి కాబట్టి వారు మాంటై యొక్క పట్టణమును గూర్చి ఏ ఆలోచన చేయలేదు.

26 ఇప్పుడు ఇది జరిగెను, రాత్రియైనప్పుడు నా మనుష్యులు నిద్రపోక కానీ మరియొక మార్గమున వారు మాంటై యొక్క దేశము వైపు నడచిపోవునట్లు నేను చేసితిని.

27 మరియు రాత్రి యందు మా ఈ నడకను బట్టి ఇదిగో ఉదయమున మేము లేమనీయులకు ముందు ఉంటిమి. ఎంతగననగా వారికి ముందు మేము మాంటై యొక్క పట్టణము వచ్చిచేరితిమి.

28 మరియు ఆ విధముగ ఇది జరిగెను, ఈ యుక్తి ద్వార మేము మాంటై యొక్క పట్టణము యొక్క స్వాధీనమును రక్తము చిందించకయే తీసుకొంటిమి.

29 మరియు ఇది జరిగెను, లేమనీయుల యొక్క సైన్యములు పట్టణము దగ్గరకు వచ్చిచేరినప్పుడు మరియు వారిని ఎదుర్కొనుటకు మేము సిద్ధముగనున్నామని చూచినప్పుడు, వారు మిక్కిలిగ ఆశ్చర్యము చెందిరి మరియు గొప్ప భయముతో కొట్టబడిరి. ఎంతగననగా వారు అరణ్యములోనికి పారిపోయిరి.

30 అవును మరియు ఇది జరిగెను, లేమనీయుల యొక్క సైన్యములు దేశము యొక్క ఈ భాగమంతటి నుండి బయటికి పారిపోయిరి. కానీ ఇదిగో వారు దేశము నుండి బయటికి అనేక స్త్రీలను మరియు పిల్లలను వారితో తీసుకొనిపోయిరి.

31 మరియు లేమనీయుల చేత పట్టుకొనబడిన ఆ పట్టణములన్నియు ఈ సమయమున మా స్వాధీనమందున్నవి. మరియు బందీలుగా తీసుకొనబడి మరియు లేమనీయుల చేత కొనిపోబడిన వారు తప్ప, అందరు మా తండ్రులు మరియు మా స్త్రీలు మరియు మా పిల్లలు, వారి గృహములకు తిరిగి వెళ్ళుచుండిరి.

32 కానీ ఇదిగో అంత గొప్ప సంఖ్యలో పట్టణములను మరియు అంత గొప్ప స్వాధీనమును నిలుపుటకు మా సైన్యములు చిన్నవి.

33 కానీ ఇదిగో ఆ దేశములపైన మాకు విజయము ఇచ్చిన మా దేవుని యందు మేము నమ్మికయుంచితిమి. ఎంతగననగా మా స్వంతమైన

ఆ పట్టణములను మరియు ఆ దేశములను మేము సంపాదించితిమి.

34 ఇప్పుడు ప్రభుత్వము మాకు అధిక బలమును అనుగ్రహించ కుండుటకు కారణము మేము ఎరుగము లేక మేము మరి ఎక్కువ బలమును ఎందుకు అందుకొనలేదో మా యొద్దకు ఎక్కి-వచ్చిన ఆ మనుష్యులు ఎరుగరు.

35 ఇదిగో మీరు అసఫలులై మరియు దేశము యొక్క ఆ భాగము లోనికి సైన్యములను తీసికొనియున్నారేమో మేము ఎరుగము. అటుల-నైన మేము ఫిర్యాదు చేయుటకు కోరము.

36 మరియు అది అట్లు కాని యెడల ఇదిగో మా సహాయమునకు ఎక్కువ మనుష్యులను వారు పంపని వర్గము ప్రభుత్వమందున్నదని మేము భయపడుచున్నాము. ఏలయనగా వారు పంపిన-వారి కంటే వారు మిక్కిలి అధిక సంఖ్యాకులని మేమెరుగుదుము.

37 కానీ ఇదిగో అది ప్రాముఖ్యము కాదు—మా సైన్యముల యొక్క బలహీనత ఉన్నను దేవుడు మమ్ములను విడిపించునని అవును మా శత్రువుల యొక్క చేతులలోనుండి బయటికి మమ్ములను విడిపించునని మేము నమ్ముచున్నాము.

38 ఇదిగో ఇది ఇరువది తొమ్మిదవ సంవత్సరము కడపటి అంతము మరియు మేము మా దేశముల యొక్క స్వాధీనమందున్నాము: మరియు లేమనీయులు నీఫై యొక్క దేశమునకు పారిపోయిరి.

39 మరియు నేను అంత హెచ్చుగా చెప్పిన అమ్మోను జనుల యొక్క ఆ కుమారులు నాతో మాంటై యొక్క పట్టణమందున్నారు. మరియు ప్రభువు వారికి సహాయపడెను. అవును మరియు ఖడ్గము చేత కూలుట నుండి వారిని కాపాడెను. ఎంతగననగా ఒక్క ఆత్మ కూడ సంహరింప-బడలేదు.

40 కానీ ఇదిగో వారు అనేక గాయములు పొందిరి. అయినప్పటికినీ దేవుడు వారిని స్వతంత్రులను చేసిన ఆ స్వేచ్ఛ యందు వారు నిలకడగ యుండిరి. మరియు దినదినము ప్రభువైన వారి దేవుని జ్ఞాపకము చేసుకొనుటకు వారు ఖచ్ఛితముగ ఉండిరి. అవును వారు నిరంతరము ఆయన చట్టములను మరియు ఆయన తీర్పులను మరియు ఆయన ఆజ్ఞలను నెరవేర్చుటకు పాటించిరి: మరియు రాబోవుదాని విషయమై ప్రవచనముల-యందు వారి విశ్వాసము బలమైనది.

41 మరియు ఇప్పుడు నా ప్రియమైన సహోదరుడా మొరోనై మనలను విమోచించి మరియు స్వతంత్రు-లను చేసిన ప్రభువైన మన దేవుడు నిన్ను ఎల్లప్పుడు ఆయన సన్నిధిలో ఉంచు గాక. అవును మన ఆధారము కొరకై లేమనీయులు మన నుండి తీసుకొనిన సమస్తమైన వాటి స్వాధీనమును సంపాదించుట యందు మీరు విజయము పొందునట్లు కూడ, ఈ జనులను ఆయన అనుగ్రహించును గాక: మరియు ఇప్పుడు ఇదిగో నేను నా లేఖను ముగించుచున్నాను. నేను ఆల్మా యొక్క కుమారుడనైన హీలమన్‌ను.

## అధ్యాయము 59

*హీలమన్ యొక్క సైన్యములను బలపరచుటకు మొరోనై పహోరన్‌ను అడుగును—లేమనీయులు, నెఫిహా యొక్క పట్టణమును తీసుకొందురు—మొరోనై ప్రభుత్వముతో కోపముగ ఉండును. సుమారు క్రీ. పూ. 62. సం.*

ఇప్పుడు ఇది జరిగెను, నీఫై యొక్క జనులపైన న్యాయాధిపతుల పరిపాలన యొక్క ముప్పైయవ సంవత్సరమందు మొరోనై, హీలమన్ యొక్క లేఖను అందుకొని మరియు చదివిన తరువాత, పోగొట్టు కొనిన ఆ దేశములను సంపాదించుట యందు హీలమన్ కలిగిన క్షేమము మరి-ముఖ్యముగా అధికమైన విజయమును బట్టి అతడు మిక్కిలిగ ఆనందించెను.

2 అవును మరియు అతడు ఉన్న ఆ భాగమందు చుట్టు ఉన్న దేశమంతటిలో అతని జనుల కందరికి వారు కూడ ఆనందించునట్లు, అతడు దానిని తెలియజేసెను.

3 మరియు ఇది జరిగెను, తిరిగి సంపాదించుట-యందు అతడు అంత అద్భుతముగ వర్ధిల్లిన దేశము యొక్క ఆ భాగమును అతడు సులువుగ నిలుపుకొనునట్లుగా హీలమన్‌ను లేక హీలమన్ యొక్క సైన్యములను బలపరచుటకు మనుష్యులు సమకూర్చబడునట్లు, అతడు చేయవలెనని

కోరుచు అతడు వెంటనే ఒక లేఖను పహోరన్‌కు
పంపెను.
4 మరియు ఇది జరిగెను, మొరోనై ఈ లేఖను
జారహెమ్ల యొక్క దేశమునకు పంపినప్పుడు
లేమనీయులు వారి నుండి తీసికొనిన వారి
స్వాధీనములు మరియు పట్టణముల యొక్క
శేషమును అతడు సంపాదించగలుగునట్లు ఒక
ప్రణాళిక వేయుటకు, అతడు తిరిగి మొదలుపెట్టెను.
5 మరియు ఇది జరిగెను, యుద్ధము చేయుటకు
లేమనీయులకు వ్యతిరేకముగ వెళ్ళుటకు మొరోనై
ఆ విధముగ ఏర్పాట్లు చేయుచుండగా, ఇదిగో
మొరోనై యొక్క పట్టణము మరియు లీహై యొక్క
పట్టణము మరియు మోరియాంటన్ యొక్క
పట్టణము నుండి సమకూడి నెఫిహా యొక్క
జనులు లేమనీయుల చేత దాడి చేయబడిరి.
6 మరిముఖ్యముగా మాంటై యొక్క దేశము
నుండి మరియు చుట్టు ఉన్న దేశము నుండి పారి-
పోవుటకు బలవంతము చేయబడిన వారు కూడ
వచ్చి మరియు దేశము యొక్క ఈ భాగమందు
లేమనీయులతో చేరిరి.
7 మరియు ఆ విధముగ మిక్కిలి బహు-
సంఖ్యాకులైయుండి అవును మరియు దినదినము
బలమును పొందుచు అమ్మోరోన్ యొక్క సైన్యాధి-
పత్యము క్రింద, వారు నెఫిహా యొక్క జనులకు
వ్యతిరేకముగ ముందుకు వచ్చిరి: మరియు
వారు ఒక మిక్కిలి గొప్ప సంహారముతో వారిని
సంహరించుటకు మొదలు పెట్టిరి.
8 మరియు వారి సైన్యములు ఎంత అధిక
సంఖ్యాకులనగ నెఫిహా యొక్క జనుల శేషము
వారి యెదుట పారిపోవుటకు బలవంతము చేయ-
బడిరి: మరియు వారు కూడివచ్చి మరియు మొరోనై
యొక్క సైన్యమును చేరిరి.
9 మరియు ఇప్పుడు వారి నుండి దానిని తిరిగి
తీసుకొనుటకంటే పట్టణమును లేమనీయుల
యొక్క చేతులలోనికి పడకుండ ఉంచుట
సులభమని ఎరిగి ఆ పట్టణమును నిలుపు-
కొనుటకు జనుల యొక్క సహాయమునకు నెఫిహా
యొక్క పట్టణమునకు మనుష్యులు పంపబడ-
వలెనని మొరోనై తలంచియుండెను. ఆ
పట్టణమును వారు సులభముగ నిలుపుకొన-
వచ్చునని అతడు తలంచెను.
10 కాబట్టి అతడు తిరిగి సంపాదించిన ఆ
స్థలములన్నిటినీ నిలుపుకొనుటకు అతని సమస్త
సైన్యమును అతడు ఉంచుకొనెను.
11 మరియు ఇప్పుడు నెఫిహా యొక్క పట్టణము
పోయినదని మొరోనై చూచినపుడు అతడు
మిక్కిలిగా దుఃఖించెను: మరియు జనుల యొక్క
దుర్మార్గమును బట్టి, వారు తమ సహోదరుల
యొక్క చేతులలోనికి పడకుండ ఉందురేమోనని
సందేహించుటకు మొదలుపెట్టెను.
12 ఇప్పుడు అతని ముఖ్య సైనికాధికారుల
పరిస్థితియు ఇదియే. వారు జనుల యొక్క
దుర్మార్గమును బట్టి, వారు కూడ సందేహించి
మరియు ఆశ్చర్యపడిరి: మరియు ఇది వారిపైన
లేమనీయుల యొక్క విజయమును బట్టియే.
13 మరియు ఇది జరిగెను, వారి దేశము
యొక్క స్వాతంత్ర్యమును గూర్చి వారి
ఉదాసీనతను బట్టి, ప్రభుత్వముతో మొరోనై
కోపముగా ఉండెను.

## అధ్యాయము 60

*మొరోనై సైన్యములను గూర్చి, ప్రభుత్వము యొక్క నిర్లక్ష్యమును గూర్చి పహోరన్‌కు ఫిర్యాదు చేయును—నీతిమంతులు సంహరించబడుటకు ప్రభువు అనుమతించును—వారి శత్రువుల నుండి తమను విడిపించు కొనుటకు నీఫైయులు వారి యొక్క సమస్తమైన శక్తి మరియు సాధనములు వాడవలెను—అతని సైన్యములకు సహాయము అందించితేనే తప్ప, ప్రభుత్వమునకు వ్యతిరేకముగ యుద్ధము చేయుదునని మొరోనై భయపెట్టును. సుమారు క్రీ. పూ. 62. సం.*

మరియు ఇది జరిగెను, దేశము యొక్క పాలకుడైన
పహోరన్‌కు తిరిగి అతడు వ్రాసెను: మరియు ఇట్లు
చెప్పుచు అతడు వ్రాసిన మాటలు ఇవే: ఇదిగో
ముఖ్యన్యాయాధిపతి మరియు జారహెమ్లలోని
దేశముపైన పాలకుడైన పహోరన్‌కు మరియు ఈ
యుద్ధము యొక్క వ్యవహారములను పరిపాలించి
మరియు నిర్వహించుటకు ఈ జనులచేత
ఎన్నుకొనబడిన వారందరికి కూడ, నా లేఖను
నేను ఉద్దేశించుచున్నాను.
2 ఏలయనగా ఇదిగో, వారి కొరకు ఖండన
రీతిలో చెప్పుటకు నేను కొంత కలిగియున్నాను.

ఏలయనగా ఇదిగో మనుష్యులను సమకూర్చి మరియు ఖడ్గములతో మరియు వంక ఖడ్గములతో మరియు ప్రతివిధమైన అన్ని రకముల యుద్ధ ఆయుధములను వారికి ధరింప జేయుటకు మరియు వారు మన దేశములోనికి వచ్చు ఏ భాగములలోకైనను లేమనీయులకు వ్యతిరేకముగ పంపుటకు మీరు నియమింపబడియున్నారని మీకు మీరే ఎరుగుదురు.

3 మరియు ఇప్పుడు ఇదిగో, నేను మరియు నా మనుష్యులు కూడ మరియు హీలమన్ కూడ మరియు అతని మనుష్యులు మిక్కిలి గొప్ప శ్రమలను మరిముఖ్యముగా ఆకలి, దాహము, మరియు అలసట మరియు ప్రతి విధమైన అన్నిరకముల బాధలను కూడ అనుభవించియున్నామని నేను మీకు చెప్పుచున్నాను.

4 కానీ ఇదిగో మేము బాధననుభవించినది అంతయు ఇదియే అయిన యడల, మేము సణగము లేక ఫిర్యాదు చేయము.

5 కానీ ఇదిగో మన జనుల మధ్య సంహారము గొప్పదైయుండెను: మరిముఖ్యముగా మన సైన్యములకు తగినంత బలము మరియు పానీయము వారి కొరకు మీరు పంపియుండిన యెడల అది వేరుగ ఉండవలసియుండగ వేలమంది ఖడ్గము చేత కూలియుండిరి. అవును మా యెడల మీ నిర్లక్ష్యము గొప్పది.

6 మరియు ఇప్పుడు ఇదిగో, ఈ మిక్కిలి గొప్ప నిర్లక్ష్యమునకు కారణమును తెలుసుకొనుటకు మేము కోరుచున్నాము. అవును మీ ఆలోచనలేని స్థితి యొక్క కారణమును మేము తెలుసుకొనగోరు చున్నాము.

7 మీ శత్రువులు, మీ చుట్టు మరణపు క్రియను వ్యాపింప జేయుచుండగా ఒక ఆలోచనలేని స్తబ్దతయందు మీరు, మీ సింహాసనములపైన కూర్చొనుటకు తలంచగలరా? అవును మీ సహోదరులను వేల మందిని వారు హత్య చేయుచుండగా—

8 మరిముఖ్యముగా రక్షణ కొరకు మీ వైపు చూచిన వారు కూడ, మరిముఖ్యముగా, వారికి మీరు సహాయము చేయగల స్థితిలో మిమ్మును ఉంచియున్నారు. అవును వారిని బలపరిచి మరియు ఖడ్గము చేత కూలకుండ వారి యొక్క వేలమందిని రక్షించుటకు మీరు వారికి సైన్యములు పంపగలిగి యుండే వారు.

9 కానీ ఇదిగో అంతయు ఇదియే కాదు—మీరు వారి నుండి మీ భోజన సామగ్రులను ఉపసంహరించియున్నారు. ఎంతగననగా ఈ జనుల యొక్క క్షేమము కొరకు వారు కలిగియున్న వారి గొప్ప కోరికలను బట్టి అనేకులు పోరాడిరి: మరియు రక్తము చిందించి ప్రాణము ఆర్పించిరి. అవును మరియు వారి యెడల మీ మిక్కిలి గొప్ప నిర్లక్ష్యమును బట్టి వారు ఆకలితో నశించిపోవుటకు సిద్ధముగ ఉన్నప్పుడు దీనిని వారు చేసిరి.

10 మరియు ఇప్పుడు నా ప్రియమైన సహోదరులారా—ఏలయనగా మీరు ప్రియులై యుండవలెను. అవును మరియు ఈ జనుల యొక్క క్షేమము మరియు స్వాతంత్ర్యము కొరకు మిమ్ములను మీరు అధిక శ్రద్ధతో పురికొల్పుకొనవలసి యుండెను. కానీ ఇదిగో మీరు వారిని నిర్లక్ష్యము చేసిరి ఎంతగననగా వేలమంది యొక్క రక్తము ప్రతీకారము కొరకు మీ తలలపైన వచ్చును. అవును ఏలయనగా వారి మొరలన్నియు మరియు వారి బాధలన్నియు దేవునికి తెలియును.

11 ఇదిగో మీరు, మీ సింహాసనములపైన కూర్చుండగలరని మరియు దేవుని యొక్క అధికమైన మంచితనమును బట్టి మీరేమియు చేయరనియు మరియు ఆయన మిమ్ములను విడిపించుననియు మీరు తలంచుచున్నారా? ఇదిగో మీరు ఇట్లు తలంచిన యెడల మీరు వ్యర్థముగా తలంచియున్నారు.

12 మీ సహోదరులలో అంత ఎక్కువ మంది చంపబడియున్నారు, కావున అది వారి దుర్మార్గమును బట్టియని మీరు తలంచుచున్నారా? నేను మీతో చెప్పుచున్నాను. మీరిట్లు తలంచిన యెడల మీరు వ్యర్థముగ తలంచియున్నారు. ఏలయనగా ఖడ్గము చేత కూలిన వారు, నేను మీతో చెప్పుచున్నాను, అనేకులున్నారు. మరియు ఇది మీశిక్షా విధికై యున్నది.

13 ఏలయనగా ఆయన న్యాయము మరియు తీర్పు దుష్టులపైన వచ్చునట్లు నీతిమంతులు సంహరింపబడుటకు ప్రభువు అనుమతించును. కాబట్టి వారు సంహరింపబడిరి, కావున నీతిమంతులు తప్పిపోయిరని మీరు తలంచనవసరము

లేదు. కానీ ఇదిగో వారు ప్రభువైన వారి దేవుని
యొక్క విశ్రాంతిలోనికి ప్రవేశింతురు.
14 మరియు ఇప్పుడు ఇదిగో నేను మీతో చెప్పు-
చున్నాను, వారి అధికమైన సోమరితనము మరి-
ముఖ్యముగా మన ప్రభుత్వము యొక్క
సోమరితనము కూడ: మరియు వారి సహోదరుల
యెడల అవును సంహరింపబడిన వారి యెడల,
వారి మిక్కిలి గొప్ప నిర్లక్ష్యమును బట్టి దేవుని
యొక్క న్యాయ తీర్పులు, ఈ జనులపైన వచ్చునని
నేను మిక్కిలిగా భయపడుచున్నాను.
15 ఏలయనగా మొదట మన తలయొద్ద
మొదలైన దుర్మార్గమును బట్టి, కాని యెడల
వారు మనపైన ఏ అధికారము సంపాదించక
యుండునట్లు, మన శత్రువులను మనము
ఎదుర్కొని యుండెడి వారము.
16 అవును మన మధ్య లేచిన యుద్ధము కొరకై-
యుండని యెడల; అవును మన మధ్య అంత
అధికమైన రక్తపాతమును కలుగ జేసిన ఈ రాజు-
మనుష్యుల కొరకు కాని యెడల; అవును మనము
మన మధ్య పోరాడుచుండిన సమయమున,
మనము ఇంతవరకు చేసియున్నట్టుగా మన శక్తిని
మనము ఏకము చేసికొనియుండిన యెడల,
అవును మన మీద ఆ రాజు-మనుష్యులు కలిగిన
శక్తి మరియు అధికారము యొక్క కోరికను బట్టి
కాని యెడల, మన మధ్య అంత ఎక్కువ
రక్తపాతమునకు కారణమై మనకు వ్యతిరేకముగ
వారి ఖడ్గములను పైకి ఎత్తుటకు బదులుగా,
మన స్వాతంత్ర్యము యొక్క ఉద్దేశమునకు
యథార్థముగా వారు ఉండి మరియు మనతో
ఏకమై మరియు మన శతృవులకు వ్యతిరేకముగ
ముందుకు వెళ్ళిన యెడల అవును మనము ప్రభువు
యొక్క బలమందు వారికి వ్యతిరేకముగ ముందుకు
వెళ్ళియుండిన యెడల మన శతృవులను మనము
చెదరగొట్టి యుండేవారము. ఏలయనగా ఆయన
వాక్యము యొక్క నెరవేర్పు ప్రకారము అది జరిగి
యుండెడిది.
17 కానీ ఇదిగో ఇప్పుడు లేమనీయులు మనపైకి
వచ్చుచున్నారు. మన దేశముల యొక్క
స్వాధీనమును తీసుకొనుచున్నారు; మరియు
వారు మన జనులు అంతేకాకుండ మన స్త్రీలు
మరియు మన పిల్లలను ఖడ్గము చేత హత్య
చేయుచున్నారు; మరియు వారిని బందీలుగా కూడ
మోసికొని పోవుచున్నారు. వారు అన్ని విధము-
లైన శ్రమలను అనుభవించునట్లు వారిని చేయు-
చున్నారు; మరియు ఇది శక్తి మరియు
అధికారమును కోరుచున్న; మరిముఖ్యముగా ఆ
రాజు-మనుష్యులతో కూడ వారి యొక్క గొప్ప
దుర్మార్గమును బట్టియే.
18 కానీ ఈ విషయమును గూర్చి నేనెందుకు
ఎక్కువ చెప్పవలెను? ఏలయనగా మీకు మీరే
అధికారము కొరకు చూచుచున్నారని తప్ప,
మేము ఎరుగము. మీ యొక్క దేశమునకు మీరు
ద్రోహులని కూడ తప్ప, మేము ఎరుగము.
19 లేక మీరు మమ్ములను నిర్లక్ష్యము చేయుట
మరియు మా సైన్యములను బలపరచుటకు
ఆహారము, మనుష్యులను కూడ పంపక
యుండుటకు కారణము: మీ దేశము యొక్క
మధ్యలో మీరు ఉండుట మరియు మీరు రక్షణతో
చుట్టబడి యుండుటయేనా?
20 ప్రభువైన మీ దేవుని యొక్క ఆజ్ఞలను
మీరు మరచి యున్నారా? అవును మన పితరుల
యొక్క దాస్యమును మీరు మరచి యున్నారా?
మన శతృవుల యొక్క చేతులలో నుండి మనము
బయటికి విడిపింపబడిన అనేక సమయములను
మీరు మరచియున్నారా?
21 లేక మనము మన సింహాసనములపైన
కూర్చొని మరియు ప్రభువు మనకొరకు
అనుగ్రహించిన సాధనములను ఉపయోగించ
నప్పుడు, ప్రభువు ఇంకను మనలను
విడిపించునని మీరు తలంచు చున్నారా?
22 అవును దేశము యొక్క సరిహద్దులయందు
చుట్టును ఖడ్గము చేత కూలుచు అంతేకాకుండ
గాయపడి మరియు రక్తము చిందించుచు అక్కడ
వేల మంది ఉండగా, సోమరితనమందు కూడ
కూర్చున్న వారి యొక్క వేలమంది, అవును
మరియు పదుల వేలమందితో మీరు చుట్టబడి-
యుండగ మీరు సోమరితనమందు కూర్చొందురా?
23 మీరు కదలక కూర్చుండి మరియు ఈ
సంగతులను చూచిన యెడల, దేవుడు మిమ్ములను
నిర్దోషులుగ చూచునని మీరు తలంచు చున్నారా?
ఇదిగో కాదని నేను మీతో చెప్పుచున్నాను.
ఇప్పుడు, పాత్ర లోపల మొదట శుద్ధి చేయబడ-

వలెనని మరియు అప్పుడు, పాత్ర వెలుపల కూడ శుద్ధి చేయబడునని దేవుడు చెప్పియున్నాడని మీరు జ్ఞాపకము చేసుకొనవలెనని నేను కోరుదును.

24 మరియు ఇప్పుడు మీరు చేసిన దానిని గూర్చి మీరు పశ్చాత్తాపము పొంది మరియు లేచి మరియు ఏదైన చేయుటకు మొదలు పెట్టి మరియు అతడు తిరిగి సంపాదించిన మన దేశము యొక్క ఆ భాగములకు, అతడు సహాయపడునట్లు మరియు ఈ భాగములలో మన స్వాధీనముల శేషమును మేము తిరిగి సంపాదించునట్లు కూడ, మాకు మరియు హీలమన్‌కు కూడ, ఆహారము మరియు మనుష్యులను పంపని యెడల, ఇదిగో మేము మొదట మన లోపలి పాత్రను, మరిముఖ్యముగా మన ప్రభుత్వము యొక్క గొప్ప తలను కూడ, శుద్ధి చేయువరకు మేము లేమనీయులతో ఇక ఏమాత్రము పోరాడుట ప్రయోజనము కాదు.

25 మరియు మీరు నా లేఖను అనుగ్రహించిన యెడల మరియు బయటకు వచ్చి మరియు స్వాతంత్ర్యము యొక్క ఒక సత్యమైన ఆత్మను నాకు చూపి మరియు మా సైన్యములను బలపరచి మరియు కోటలు కట్టుటకు ప్రయత్నించి మరియు వారి సహాయము నిమిత్తము వారికి ఆహారము అనుగ్రహించని యెడల; ఇదిగో మన దేశము యొక్క ఈ భాగమును కాపాడుటకు నా స్వతంత్ర మనుష్యులలో ఒక భాగమును నేను వదలి వేయుదును: మరియు వారికి వ్యతిరేకముగ ఏ ఇతర శక్తి పనిచేయకుండునట్లు, వారిపైన నేను దేవుని యొక్క బలము మరియు ఆశీర్వాదములను వదిలెదను.

26 మరియు ఇది వారి శ్రమల యందు వారి అధికమైన విశ్వాసము మరియు వారి సహనమును బట్టియే.

27 మరియు నేను మీ యొద్దకు వచ్చెదను: మరియు స్వాతంత్ర్యము కొరకు ఒక కోరిక కలిగిన వాడెవడైనను, మీ మధ్య ఉన్న యెడల అవును అక్కడ స్వాతంత్ర్యము యొక్క ఒక కణము కూడ నిలిచి యుండిన యెడల, ఇదిగో శక్తి మరియు అధికారమును లాగుకొనుటకు కోరికలు కలిగిన వారు పూర్తిగ నాశనమగువరకు కూడ, మీ మధ్య తిరుగుబాటులను నేను పురిగొల్పెదను.

28 అవును ఇదిగో నేను మీ శక్తికి లేక మీ అధికారమునకు భయపడను. కానీ నేను భయపడునది నా దేవునికే మరియు నా దేశము యొక్క పనిని కాపాడుటకు, నేను నా ఖడ్గము ఎత్తునది అది ఆయన ఆజ్ఞలను బట్టియేయున్నది. మరియు అంత అధికమైన నష్ఠము మనము అనుభవించినది, అది మీ దుర్నీతి నిమిత్తమైయున్నది.

29 ఇదిగో సమయమైయున్నది. అవును మీ దేశము మరియు మీ చిన్నపిల్లల యొక్క రక్షణ-యందు మిమ్ములను మీరు కదలించుకొనని యెడల న్యాయపు ఖడ్గము మీపైన వ్రేలాడు సమయము దగ్గరగా ఉన్నది. అవును మరియు అది మీపైన పడును మరియు మీ సంపూర్ణ నాశనము వరకు కూడ, మిమ్ములను దర్శించును.

30 ఇదిగో మీ నుండి సహాయము కొరకు నేను వేచియున్నాను: మరియు మా సహాయమునకు మీరు పరిచర్య చేయని యెడల ఇదిగో నేను జారహెమ్ల యొక్క దేశములోనికి కూడ, మీ యొద్దకు వచ్చెదను మరియు మన స్వాతంత్ర్యము యొక్క ఉద్దేశమందు ఈ జనుల యొక్క అభి-వృద్ధిని అదుపుచేయుటకు మీరిక ఏ మాత్రము శక్తి లేకుండునట్లు, ఖడ్గముతో మిమ్ములను కొట్టెదను.

31 ఏలయనగా ఇదిగో, ఆయన యొక్క నీతి-మంతులైన జనులను నాశనము చేయుటకు మీరు జీవించి మరియు మీ దుర్నీతులయందు బలముగా ఎదుగుటకు ప్రభువు అనుమతించడు.

32 ఇదిగో మీ దుర్నీతి మహిమ మరియు లోకము యొక్క వ్యర్థమైన వస్తువుల యొక్క మీ ప్రేమ కొరకైయుండగా వారికి ద్వేషమును కలుగజేసినది వారి పితరుల యొక్క పారంపర్యాచారమై అవును మన నుండి అసమ్మతితో విడిపోయిన వారి చేత అది రెండింతలు చేయబడినప్పుడు ప్రభువు మిమ్ములను విడిచి పెట్టి మరియు లేమనీయులకు వ్యతిరేకముగ తీర్పు తీర్చుచు వచ్చునని మీరు తలంచగలరా?

33 మీరు దేవుని యొక్క చట్టములను అతిక్రమించుదురని మీరెరుగుదురు: మరియు మీరు వాటిని మీ పాదముల క్రింద త్రొక్కి వేయుదురని మీరెరుగుదురు. ఇదిగో ప్రభువు నాతో చెప్పుచున్నాడు: మీరు మీ పాలకులుగా నియమించిన వారు, వారి పాపములు మరియు వారి దుర్నీతుల విషయమై పశ్చాత్తాపము పొందని యెడల, మీరు వారికి వ్యతిరేకముగ యుద్ధమునకు ఎక్కి వెళ్ళుదురు.

34 మరియు ఇప్పుడు ఇదిగో మొరోనై అను నేను, నేను చేసిన నిబంధన ప్రకారము నా దేవుని యొక్క ఆజ్ఞలు పాటించుటకు బలవంతము చేయబడితిని. కాబట్టి మీరు దేవుని యొక్క వాక్యమునకు అంటి పెట్టుకొని యుండవలెనని మరియు నా యొద్దకు మరియు హీలమన్‌కు కూడ, మీ భోజన సామగ్రులను మరియు మీ మనుష్యులను వెంటనే పంపవలెనని నేను కోరుచున్నాను.

35 మరియు ఇదిగో మీరు ఇది చేయని యెడల నేను మీ వద్దకు వేగముగా వచ్చెదను. ఏలయనగా ఇదిగో మేము ఆకలితో నశించునట్లు దేవుడు అనుమతించడు. కాబట్టి అది ఖడ్గము చేతనయినను కూడ ఆయన మాకు మీ ఆహారమును ఇచ్చును, ఇప్పుడు మీరు దేవుని యొక్క వాక్యమును నెరవేర్చునట్లు చూచుకొనుడి.

36 ఇదిగో నేను మీ ముఖ్యసైనికాధికారినైన మొరోనైని. నేను అధికారము కొరకు కాదు గాని దానిని కూల్చుటకు కోరుచున్నాను. నేను లోకము యొక్క గౌరవము కొరకు కాదు గాని నా దేవుని యొక్క మహిమ మరియు నా దేశము యొక్క స్వాతంత్ర్యము మరియు క్షేమము కొరకు ప్రయత్నించుచున్నాను. మరియు ఆ విధముగ నేను నా లేఖను ముగించెదను.

## అధ్యాయము 61

*పహోరన్ యొక్క ప్రభుత్వమునకు వ్యతిరేకముగ తిరుగుబాటు మరియు విప్లవమును గూర్చి మొరోనైకి చెప్పును—రాజ-మనుష్యులు జారహెమ్లను తీసుకొందురు మరియు లేమనీయులతో కలిసి యుందురు—పహోరన్ తిరుగుబాటుదారులకు వ్యతిరేకముగ సైనిక సహాయము కొరకు అడుగును. సుమారు క్రీ. పూ. 62. సం.*

ఇదిగో ఇప్పుడు ఇది జరిగెను, మొరోనై ముఖ్య పాలకునికి తన లేఖను పంపియుండిన తరువాత, వెంటనే అతడు ముఖ్య పాలకుడైన పహోరన్ నుండి ఒక లేఖను అందుకొనెను: మరియు అతడు అందుకొన్న మాటలు ఇవే.

2 ఈ దేశము యొక్క ముఖ్యపాలకుడనైన పహోరన్ అను నేను సైన్యముపైన ముఖ్య సైనికాధికారి మొరోనైకి ఈ మాటలను పంపుచున్నాను. ఇదిగో మొరోనై నేను చెప్పుచున్నాను మీ గొప్ప బాధలయందు నేను సంతోషించను, అవును అది నా ఆత్మను దుఃఖపెట్టుచున్నది.

3 కానీ ఇదిగో మీ బాధలయందు సంతోషించువారున్నారు. అవును ఎంతగననగా వారు నాకు మరియు స్వతంత్ర మనుష్యులైన జనులలో వారికి కూడ వ్యతిరేకముగ తిరుగుబాటు నందు పైకి లేచియున్నారు. అవును మరియు పైకి లేచిన వారు మిక్కిలి బహుసంఖ్యాకులు.

4 మరియు ఈ గొప్ప దుర్నీతికి కారణమై వారు న్యాయపీఠమును నా నుండి తీసివేయుటకు ప్రయత్నించిన వారైయున్నారు. ఏలయనగా వారు పొగడ్తను ఉపయోగించి మరియు వారు అనేక జనుల యొక్క హృదయములను దూరముగా నడిపించి వేసియున్నారు. అది మన మధ్య భయంకరమైన శ్రమకు కారణమగును. వారు మన భోజన సామగ్రులను ఉపసంహరించియున్నారు: మరియు అందువలన వారు మీ యొద్దకు రాకుండునట్లు మన స్వతంత్ర మనుష్యులను బెదిరించియున్నారు.

5 మరియు ఇదిగో నన్ను వారి యెదట బయటికి వారు తరిమివేసిరి: మరియు నేను తీసుకొనగలిగినంత మంది మనుష్యులతో గిడియన్ యొక్క దేశమునకు పారిపోయియున్నాను.

6 మరియు ఇదిగో దేశము యొక్క ఈ భాగమంతట నేను ఒక ప్రకటనను పంపియున్నాను: మరియు ఇదిగో వారి దేశము మరియు వారి స్వాతంత్ర్యము యొక్క రక్షణయందు మరియు మాకు జరిగిన అన్యాయములకు ప్రతీకారము చేయుటకు వారి ఆయుధములతో వారు ప్రతిదినము మా యొద్దకు చేరుచుండిరి.

7 మరియు వారు మాయొద్దకు వచ్చియుండిరి ఎంతగననగా మాకు వ్యతిరేకముగ తిరుగుబాటు నందు పైకిలేచిన వారు వమ్ముచేయబడిరి. అవును ఎంతగననగా వారు మా గురించి భయపడుచున్నారు మరియు మాకు వ్యతిరేకముగ యుద్ధము చేయుటకు వచ్చుటకు ధైర్యము చేయుటలేదు.

8 వారు జారహెమ్ల యొక్క దేశము లేక పట్టణము యొక్క స్వాధీనమును పొంది యుండిరి. వారు తమపైన ఒక రాజును నియమించుకొనియుండిరి: మరియు అతడు లేమనీయుల యొక్క రాజునకు వ్రాసియుండెను, దాని యందు అతడు ఒక

కూటమినందు అతనితో చేరెను. ఆ కూటమినందు అతడు జారహెమ్ల యొక్క పట్టణమును కాపాడుటకు అంగీకరించి యుండెను. ఆ కాపుదల దేశము యొక్క శేషమును జయించుటకు లేమనీయులకు శక్తినిచ్చునని మరియు వారు జయింపబడి లేమనీయుల క్రింద ఉన్నప్పుడు, అతడు ఈ జనులపైన రాజుగా ఉంచబడునని అతడు తలంచెను.

9 మరియు ఇప్పుడు నీ లేఖ యందు నీవు నన్ను మందలించితివి. కానీ అది అంత ప్రాముఖ్యము కాదు. నేను కోపముగా లేను కాని, నీ హృదయము యొక్క గొప్పతనమందు ఆనందించుచున్నాను. పహోరన్ అను నేను నా జనుల యొక్క హక్కులు మరియు స్వాతంత్ర్యమును నేను కాపాడునట్లు నా న్యాయపీఠమును నిలుపుకొనుటకు మాత్రమే తప్ప అధికారమును కోరను. దేవుడు మనలను విడిపించి ఈ యొక్క స్వేచ్ఛయందు నా ఆత్మ స్థిరముగ నిలిచియున్నది.

10 మరియు ఇప్పుడు ఇదిగో రక్తము చిందించు వరకు కూడ మేము దుర్మార్గమును ఎదిరించెదము. వారి స్వంత దేశములో వారు నిలిచిన యెడల లేమనీయుల యొక్క రక్తమును మేము చిందించము.

11 వారు తిరుగుబాటునందు పైకిలేచి మరియు మాకు వ్యతిరేకముగ ఖడ్గమును ఎత్తని యెడల మా సహోదరుల యొక్క రక్తమును మేము చిందించము.

12 దేవుని యొక్క న్యాయమునకు అవసరమైన యెడల లేక అట్లు చేయమని, ఆయన మమ్ములను ఆజ్ఞాపించిన యెడల, మమ్ములను దాస్యపు కాడికి మేము లోబరచుకొందుము.

13 కానీ ఇదిగో మేము ఆయనయందు నమ్మికయుంచవలెనని మరియు ఆయన మమ్ములను విడిపించుననియే కానీ మమ్ములను మేము మా శత్రువులకు లోబరచుకొనవలెనని, ఆయన మమ్ములను ఆజ్ఞాపించలేదు.

14 కాబట్టి నా ప్రియమైన సహోదరుడవైన మొరోనై మనము చెడును ఎదిరించెదము: మరియు మనము మాటలతో ఎదిరించలేని మన కీడును మరిముఖ్యముగా తిరుగుబాట్లు మరియు అసమ్మతుల వంటి వాటిని, మన స్వేచ్ఛను మనము నిలుపుకొనునట్లు, మన సంఘము యొక్క గొప్ప ప్రత్యేకత యందు మరియు మన విమోచకుడు మరియు మన దేవుని యొక్క ఉద్దేశమందు మనము ఆనందించునట్లు, మన ఖడ్గములతో మనము ఎదిరించెదము.

15 కాబట్టి నీ మనుష్యులలో కొద్ది మందితో వేగముగా నా యొద్దకు రమ్ము: మరియు శేషమును లీహై మరియు టియాంకమ్ యొక్క ఆధీనమందు వదలుము. వారి యందున్న స్వాతంత్ర్యపు ఆత్మ కూడ అయిన దేవుని యొక్క ఆత్మను బట్టి, దేశము యొక్క ఆ భాగమందు యుద్ధమును నడపుటకు వారికి అధికారమును ఇమ్ము.

16 ఇదిగో మీరు నా యొద్దకు వచ్చువరకు మీరు నశించకుండునట్లు, నేను వారికి కొద్ది భోజన సామగ్రులు పంపియున్నాను.

17 ఇక్కడకు మీ నడకయందు మీకు సాధ్యమైనంత సైన్యమును సమకూర్చుడి: మరియు మనము వేగముగ ఆ అసమ్మతి వారికి వ్యతిరేకముగ మనయందున్న విశ్వాసమును బట్టి, మన దేవుని యొక్క శక్తియందు వెళ్ళుదము.

18 మరియు లీహై మరియు టియాంకమ్ ముందుకు పంపుటకు అధిక ఆహారమును, మనము సంపాదించునట్లు జారహెమ్ల యొక్క పట్టణము యొక్క స్వాధీనమును మనము తీసుకొందము. అవును ప్రభువు యొక్క బలమందు వారికి వ్యతిరేకముగ మనము ముందుకు వెళ్ళుదము. మరియు మనము ఈ గొప్ప దుర్నీతికి ముగింపు చేసెదము.

19 మరియు ఇప్పుడు మొరోనై, నేను ఈ లేఖను అందుకొనుటయందు సంతోషించుచున్నాను. ఏలయనగా మేము ఏమి చేయవలెను. మా సహోదరులకు వ్యతిరేకముగ వెళ్ళుటకు మాకు న్యాయమైయుండునా అను దానిని గూర్చి నేను కొంత చింత కలిగియున్నాను.

20 కానీ నీవు చెప్పియున్నావు. వారు పశ్చాత్తాపము పొందితేనే తప్ప, నీవు వారికి వ్యతిరేకముగ పోవలెనని ప్రభువు నిన్ను ఆజ్ఞాపించియున్నాడు.

21 లీహై మరియు టియాంకమ్‌ను ప్రభువునందు నీవు బలపరచునట్లు చూచుకొనుము. భయపడరాదని వారికి చెప్పుము. ఏలయనగా దేవుడు వారిని, అవును మరియు దేవుడు వారిని స్వతంత్రులను చేసిన ఆ స్వేచ్ఛయందు నిలకడగానున్న

వారందరినీ కూడ విడిపించును: మరియు ఇప్పుడు నేను నా ప్రియమైన సహోదరుడు మొరోనైకి, నా లేఖను ముగించుచున్నాను.

## అధ్యాయము 62

*గిడియన్ యొక్క దేశమందు, పహోరన్ యొక్క సహాయమునకు, మొరోనై నడచి వెళ్ళును—వారి దేశమును కాపాడుటకు తిరస్కరించి, రాజు-మనుష్యులు చంపబడిరి — పహోరన్ మరియు మొరోనై నెఫిహాను తిరిగి తీసుకొందురు—అనేక లేమనీయులు, అమ్మోన్ యొక్క జనులను చేరుదురు — టియాంకమ్, అమ్మోరోన్‌ను సంహరించును మరియు తిరిగి సంహరింపబడును—లేమనీయులు దేశము నుండి తరిమి వేయబడుదురు: మరియు సమాధానము స్థాపింపబడును—హీలమన్ పరిచర్యకు తిరిగి వచ్చును మరియు సంఘమును నిర్మించును. సుమారు క్రీ. పూ. 62—57. సం.*

మరియు ఇది జరిగెను, మొరోనై ఈ లేఖను అందుకొనియున్నప్పుడు, అతని హృదయము ధైర్యము తెచ్చుకొనెను: మరియు అతని దేశము యొక్క స్వాతంత్ర్యము మరియు ఉద్దేశమునకు అతడు కూడ ఒక ద్రోహి కాకుండఉండవలెనని, పహోరన్ యొక్క విశ్వాస్యతను బట్టి, మిక్కిలి గొప్ప సంతోషముతో నింపబడెను.

2 కానీ పహోరన్ న్యాయపీఠము నుండి తరిమి వేసిన వారి యొక్క దుర్నీతిని బట్టి, అవును సంక్షిప్తముగ వారి దేశము మరియు వారి దేవునికి కూడ వ్యతిరేకముగ తిరుగుబాటు చేసిన వారిని బట్టి, అతడు కూడ అధికముగ దుఃఖించెను.

3 మరియు ఇది జరిగెను, పహోరన్ యొక్క కోరికను బట్టి మొరోనై ఒక కొద్ది సంఖ్యలో మనుష్యులను తీసుకొనెను: మరియు అతని సైన్యము యొక్క శేషముపైన ఆధిపత్యమును లీహై మరియు టియాంకమ్‌నకు ఇచ్చెను: మరియు అతని నడకను గిడియన్ యొక్క దేశము వైపు తీసుకొనెను.

4 మరియు అతడు ప్రవేశించిన ప్రతి స్థలమందు అతడు స్వేఛ్ఛ యొక్క ధ్వజమును ఎత్తెను: మరియు గిడియన్ యొక్క దేశమువైపు అతని నడకయంతటిలో అతనికి సాధ్యమైనంత సైన్యమును సంపాదించెను.

5 మరియు ఇది జరిగెను, వేలమంది అతని ధ్వజము యొద్దకు చేరిరి: మరియు వారు దాస్యములోనికి రాకుండునట్లు, వారి స్వాతంత్ర్యము యొక్క రక్షణ యందు, వారి ఖడ్గములను పైకెత్తిరి.

6 మరియు ఆ విధముగ, అతని నడక అంతటిలో, అతనికి సాధ్యమైనంత మంది మనుష్యులను మొరోనై సమకూర్చినప్పుడు, అతడు గిడియన్ యొక్క దేశమునకు వచ్చెను: మరియు అతని సైన్యములను పహోరన్ యొక్క వాటితో కలుపుచు వారు మిక్కిలి బలమైన వారు, స్వతంత్ర మనుష్యులను, జారహెమ్ల యొక్క దేశము నుండి బయటికి తరిమి వేసియుండిరి మరియు దేశము యొక్క స్వాధీనమును తీసుకొనిన అసమ్మతీయుల యొక్క రాజైన పాక్కస్ యొక్క మనుష్యుల కంటే కూడ ఎక్కువ బలవంతులైరి.

7 మరియు ఇది జరిగెను, మొరోనై మరియు పహోరన్, వారి సైన్యములతో జారహెమ్ల యొక్క దేశమునకు దిగి వెళ్ళిరి: మరియు పట్టణమునకు వ్యతిరేకముగ ముందుకు వెళ్ళిరి: మరియు పాక్కస్ యొక్క మనుష్యులను కలుసుకొనిరి. ఎంతగననగా యుద్ధము చేయుటకు వారు వచ్చిరి.

8 మరియు ఇదిగో పాక్కస్ సంహరింపబడెను మరియు అతని మనుష్యులు బందీలుగ తీసుకొనబడిరి: మరియు పహోరన్ అతని న్యాయపీఠమునకు పునఃస్థాపించబడెను.

9 మరియు పాక్కస్ యొక్క మనుష్యులు మరియు పట్టుకొనబడి మరియు చెరసాలలోనికి వేయబడిన ఆ రాజు-మనుష్యులు కూడ చట్టము ప్రకారము వారి న్యాయవిచారణ పొందిరి: మరియు వారు చట్ట ప్రకారము చంపబడిరి: మరిముఖ్యముగా వారి దేశము యొక్క రక్షణ కొరకు ఆయుధములను పైకెత్తక కానీ దానికి వ్యతిరేకముగ పోరాడువారందరు పాక్కస్ యొక్క మనుష్యులు మరియు రాజు-మనుష్యులు చంపబడిరి.

10 మరియు ఆ విధముగ వారి దేశము యొక్క క్షేమము నిమిత్తము ఈ చట్టము ఖచ్చితముగ అమలు చేయబడుట అవసరమాయెను. అవును వారి స్వాతంత్ర్యమును తిరస్కరించు వాడెవడైనను చట్టమును బట్టి వేగముగ చంపబడెను.

11 మరియు ఆ విధముగ నీఫై యొక్క జనులపైన

న్యాయాధిపతుల పరిపాలన యొక్క ముప్పైయవ
సంవత్సరము ముగిసెను. స్వాతంత్ర్యము యొక్క
ఉద్దేశమునకు యధార్థముగా లేని వారందరి పైన
మరణమును విధించుచు మొరోనై మరియు
పహోరన్ వారి స్వంత జనుల మధ్య జారహెమ్ల
యొక్క దేశమునకు సమాధానమును పునః-
స్థాపించిరి.
12 మరియు ఇది జరిగెను, నీఫై యొక్క జనుల-
పైన న్యాయాధిపతుల పరిపాలన యొక్క ముప్పది
ఒకటవ సంవత్సరము యొక్క ప్రారంభమందు
దేశము యొక్క ఆ భాగమును కాపాడుట యందు,
అతనికి సహాయపడుటకు భోజన సామగ్రులు
పంపబడవలెనని మరియు హీలమన్ యొద్దకు
ఆరువేల మంది మనుష్యులు పంపబడునట్లు కూడ
మొరోనై వెంటనే చేసెను.
13 మరియు ఆరువేలమంది మనుష్యుల
యొక్క ఒక సైన్యము తగినంత పరిమాణములో
ఆహారముతో లీహై మరియు టియాంకమ్ యొక్క
సైన్యములకు పంపబడునట్లు కూడ, అతడు
చేసెను: మరియు ఇది జరిగెను, ధేశమును
లేమనీయులకు వ్యతిరేకముగ బలపరచుకొనుటకు
ఇది చేయబడెను.
14 మరియు ఇది జరిగెను, మొరోనై మరియు
పహోరన్ జారహెమ్ల యొక్క దేశమందు
మనుష్యుల యొక్క ఒక పెద్ద సైన్యమును వదలి
యుండి, ఆ పట్టణమందు లేమనీయులను
పడద్రోయుటకు నిశ్చయించు కొనిన వారై,
మనుష్యుల యొక్క ఒక పెద్ద సైన్యముతో వారి
నడకను నెఫిహా యొక్క దేశమునకు తీసుకొనిరి.
15 మరియు ఇది జరిగెను, వారు దేశమువైపు
నడచుచుండగా వారు లేమనీయుల మనుష్యుల
యొక్క ఒక పెద్ద సైన్యమును పట్టుకొనిరి. మరియు
వారిలో అనేకులను సంహరించిరి: మరియు వారి
భోజన సామగ్రులను మరియు వారి యుద్ధ
ఆయుధములను తీసుకొనిరి.
16 మరియు ఇది జరిగెను వారు, వారిని తీసు-
కొనిన తరువాత, నీఫైయులకు వ్యతిరేకముగ
వారు ఇక ఏ మాత్రము వారి యుద్ధ ఆయుధము-
లను తీసుకొనరని ఒక నిబంధనలోనికి వారు
ప్రవేశించునట్లు వారు చేసిరి.
17 మరియు వారు ఈ నిబంధనలోనికి ప్రవేశించి-
నప్పుడు, వారిని అమ్మోన్ యొక్క జనులతో
నివసించుటకు వారు పంపివేసిరి: మరియు
సంహరింపబడియుండని వారు సంఖ్యలో సుమారు
నాలుగు వేలమంది ఉండిరి.
18 మరియు ఇది జరిగెను వారు, వారిని
పంపివేసినప్పుడు వారి నడకను నెఫిహా యొక్క
దేశము వైపు వారు కొనసాగించిరి: మరియు ఇది
జరిగెను, వారు నెఫిహా యొక్క పట్టణమునకు
వచ్చినప్పుడు వారి గుడారములను, నెఫిహా
పట్టణమునకు దగ్గరగానున్న నెఫిహా యొక్క
మైదానములపైన వారు వేసుకొనిరి.
19 ఇప్పుడు మైదానములపైన వారికి
వ్యతిరేకముగ యుద్ధమునకు లేమనీయులు
బయటకు రావలెనని మొరోనై కోరెను. కానీ
లేమనీయులు వారి మిక్కిలి గొప్ప ధైర్యమును
గూర్చి ఎరిగి మరియు వారి సంఖ్యల యొక్క
గొప్పతనమును చూచిరి కాబట్టి వారు, వారికి
వ్యతిరేకముగ వచ్చుటకు ధైర్యము చేయలేదు.
కాబట్టి వారు ఆ దినమున యుద్ధమునకు రాలేదు.
20 మరియు రాత్రి వచ్చినప్పుడు మొరోనై రాత్రి
యొక్క చీకటి యందు ముందుకు వెళ్ళెను: మరియు
లేమనీయులు వారి సైన్యముతో పట్టణము యొక్క
ఏ భాగమందు దండు దిగి యున్నారో వేగు
చూచుటకు గోడ యొక్క పైభాగము పైకివచ్చెను.
21 మరియు ఇది జరిగెను, వారు తూర్పున ప్రవేశ
ద్వారము ప్రక్కన ఉండిరి: మరియు వారందరు
నిద్రపోయిరి: మరియు ఇప్పుడు మొరోనై తన
సైన్యము యొద్దకు తిరిగి వచ్చెను: మరియు
గోడపై భాగము నుండి గోడ యొక్క లోపలి
భాగములోనికి క్రిందికి దించబడుటకు బలమైన
తాళ్ళు మరియు నిచ్చెనలు వారు త్వరగ సిద్ధము
చేయునట్లు చేసెను.
22 మరియు ఇది జరిగెను, అతని మనుష్యులు
ముందుకు నడచి మరియు గోడ యొక్క పైభాగము
పైకివచ్చి మరియు లేమనీయులు వారి సైన్యము-
లతో దండు దిగి పట్టణము యొక్క ఆభాగము-
లోనికి, అవును పడమటి వైపున కూడ వారిని
క్రిందికి దించుకొనునట్లు మొరోనై చేసెను.
23 మరియు ఇది జరిగెను, వారందరు రాత్రియందు
వారి బలమైన తాళ్ళు మరియు వారి నిచ్చెనల
యొక్క సాధనములతో పట్టణములోనికి దింప-
బడిరి. ఆ విధముగ ఉదయమైనప్పుడు వారందరు
పట్టణము యొక్క గోడల లోపల ఉండిరి.

24 మరియు ఇప్పుడు లేమనీయులు మేలుకొని మరియు గోడలలోపల మొరోనై యొక్క సైన్యములను చూచినప్పుడు, వారు మిక్కిలిగా భయపడిరి ఎంతగననగా వారు ద్వారము గుండ బయటికి పారిపోయిరి.

25 మరియు ఇప్పుడు వారు అతని యెదుట నుండి పారిపోవుచున్నారని మొరోనై చూచినప్పుడు, అతడు తన మనుష్యులు వారికి వ్యతిరేకముగ ముందుకు వెళ్ళునట్లు చేసెను: మరియు అనేకులను సంహరించెను: మరియు ఇతరులనేకులను చుట్టుముట్టెను: మరియు వారిని బందీలుగా తీసుకొనెను; మరియు వారిలో మిగిలిన వారు సముద్రపు ఒడ్డున సరిహద్దుల యందున్న మొరోనై యొక్క దేశములోనికి పారిపోయిరి.

26 ఆ విధముగ మొరోనై మరియు పహోరన్, ఒక్క ఆత్మ యొక్క నష్టము లేకుండా నెఫిహా పట్టణము యొక్క స్వాధీనమును సంపాదించిరి: మరియు సంహరింపబడిన లేమనీయులు అనేకులు ఉండిరి.

27 ఇప్పుడు ఇది జరిగెను, బందీలుగా ఉన్న లేమనీయులలో అనేకులు అమ్మోన్ యొక్క జనులను చేరుటకు మరియు ఒక స్వతంత్ర జనులగుటకు కోరియుండిరి.

28 మరియు ఇది జరిగెను, కోరినంతమందికి వారి కోరికల ప్రకారము అది వారికి అనుగ్రహించబడెను.

29 కాబట్టి లేమనీయుల యొక్క బందీలందరు అమ్మోన్ యొక్క జనులను చేరిరి. మరియు భూమిని సేద్యపరచుచు అన్నివిధములైన ధాన్యమును మరియు ప్రతివిధమైన మందలను మరియు గుంపులను పెంచుచు అధికముగా పని చేయుట ప్రారంభించిరి. మరియు ఆ విధముగ నీఫైయులు ఒక గొప్ప భారము నుండి విడిపించబడిరి. అవును ఎంతగననగా వారు లేమనీయుల బందీలందరిని కాయుట నుండి విడిపించబడిరి.

30 ఇప్పుడు ఇది జరిగెను, మొరోనై, నెఫిహా పట్టణము యొక్క స్వాధీనమును అతడు సంపాదించిన తరువాత, లేమనీయుల యొక్క సైన్యములను తగ్గించునట్లు, అనేక బందీలను తీసికొనియుండి మరియు బందీలుగా తీసుకొనబడిన అనేక మంది నీఫైయులను తిరిగి సంపాదించియుండిరి. అది మొరోనై యొక్క సైన్యములను అధికముగ బలపరచెను. కాబట్టి మొరోనై నెఫిహా యొక్క దేశము నుండి లీహై యొక్క దేశమునకు ముందుకు వెళ్ళెను.

31 మరియు ఇది జరిగెను, మొరోనై వారికి వ్యతిరేకముగ వచ్చుచుండుట లేమనీయులు చూచినప్పుడు, వారు తిరిగి భయపడిరి మరియు మొరోనై యొక్క సైన్యము యెదుట పారిపోయిరి.

32 మరియు ఇది జరిగెను, వారు లీహై మరియు టియాంకమ్ చేత కలుసుకొనబడు వరకు మొరోనై, అతని సైన్యము వారిని పట్టణము నుండి పట్టణమునకు వెంబడించిరి: మరియు వారు మొరోనై యొక్క దేశమునకు వచ్చువరకు సముద్రపు ఒడ్డున సరిహద్దులపైన కూడ లీహై మరియు టియాంకమ్ నుండి లేమనీయులు పారిపోయిరి.

33 మరియు లేమనీయుల యొక్క సైన్యములన్నియు సమకూర్చబడెను. ఎంతగననగా వారందరు మొరోనై యొక్క దేశమందు ఒక్క సమూహమందు ఉండిరి. ఇప్పుడు లేమనీయుల రాజైన అమ్మోరోన్ కూడ వారితోనుండెను.

34 మరియు ఇది జరిగెను, మొరోనై మరియు లీహై మరియు టియాంకమ్ వారి సైన్యములతో మొరోనై యొక్క దేశము యొక్క సరిహద్దులందు చుట్టు దండు దిగియుండిరి. ఎంతగననగా లేమనీయులు దక్షణమున అరణ్యమునకు సరిహద్దులయందు మరియు తూర్పున ఉన్న అరణ్యమునకు సరిహద్దులయందు చుట్టూను చుట్టబడియుండిరి.

35 మరియు ఆ విధముగ వారు రాత్రి కొరకు దండు దిగి యుండిరి. ఏలయనగా ఇదిగో నీఫైయులు మరియు లేమనీయులు కూడ వారి నడక యొక్క గొప్పతనమును బట్టి అలసి యుండిరి. కాబట్టి టియాంకమ్ తప్ప, వారు రాత్రి సమయమందు ఎట్టి యుక్తి పైన నిర్ణయించియుండ లేదు. ఏలయనగా అతడు అమ్మోరోన్‌తో మిక్కిలిగ కోపముతోనుండెను. ఎంతగననగా అంత ఎక్కువ యుద్ధము మరియు రక్తపాతము అవును మరియు అంత ఎక్కువ కరవు యొక్క కారణమై వారికి మరియు లేమనీయులకు మధ్య ఈ గొప్ప మరియు అధిక కాలముండిన యుద్ధమునకు అమ్మోరోన్ మరియు అతని సహోదరుడు అమలిక్యా కారణమని అతడు తలంచెను.

36 మరియు ఇది జరిగెను, అతని కోపమందు లేమనీయుల యొక్క దండులోనికి టియాంకమ్ ముందుకు వెళ్ళెను: మరియు పట్టణము యొక్క గోడలపైనుండి తనను దింపుకొనెను: మరియు అతడు ఒక త్రాటితో స్థలము నుండి స్థలమునకు ముందుకు వెళ్ళెను. ఎంతగననగా, అతడు రాజును కనుగొనెను: మరియు అతనిపైన అతడు ఒక ఈటెను విసిరెను. అది అతనిని హృదయము వద్ద గృచ్చుకొనెను. కానీ ఇదిగో అతడు చనిపోవుటకు ముందు రాజు అతని సేవకులను మేల్కొల్పెను. ఎంతగననగా, వారు టియాంకమ్‌ను వెంబడించి; మరియు అతనిని సంహరించిరి.

37 ఇప్పుడు ఇది జరిగెను, టియాంకమ్ మరణించెనని లీహై మరియు మొరోనై తెలుసు-కొన్నప్పుడు వారు మిక్కిలిగ దుఃఖించిరి. ఏలయనగా ఇదిగో అతని దేశము కొరకు ధైర్యముగ అతడు పోరాడి అవును స్వాతంత్ర్యము యొక్క ఒక నిజమైన స్నేహితుడైయుండెను: మరియు అతడు ఎన్నో అనేక తీవ్రమైన బాధలను అనుభవించి యుండెను. కానీ ఇదిగో అతడు మరణించి యుండెను మరియు అతడు భూమి-యంతటి మార్గమున వెళ్ళి యుండెను.

38 ఇప్పుడు ఇది జరిగెను, ఉదయమున మొరోనై ముందుకు నడిచెను: మరియు లేమనీయులపైకి వచ్చెను. ఎంతగననగా, వారిని ఒక అధిక సంహారముతో వారు సంహరించిరి: మరియు వారిని దేశము నుండి వారు బయటికి తరిమివేసిరి. మరియు నీఫైయులకు వ్యతిరేకముగ ఆ సమయమున వారు తిరిగి రాకుండునంతగా కూడ వారు పారిపోయిరి.

39 మరియు ఆ విధముగ నీఫై యొక్క జనులపైన న్యాయాధిపతుల పరిపాలన యొక్క ముప్పది యొకటవ సంవత్సరము ముగిసెను: మరియు ఆ విధముగ అనేక సంవత్సరముల పాటు వారు యుద్ధములు మరియు రక్తపాతములు మరియు కరవు మరియు శ్రమ కలిగి యుండిరి.

40 మరియు అక్కడ నీఫై యొక్క జనుల మధ్య హత్యలు మరియు వివాదములు మరియు అభిప్రాయభేధములు మరియు సమస్త విధమైన దుర్నీతి యుండెను. అయినప్పటికినీ నీతిమంతుల నిమిత్తము మరిముఖ్యముగా నీతిమంతుల యొక్క ప్రార్థనల నిమిత్తము వారు విడువ బడిరి.

41 కానీ ఇదిగో నీఫైయులు మరియు లేమనీయుల మధ్య మిక్కిలి గొప్ప దీర్ఘ కాలమును బట్టి, వారు యుద్ధము యొక్క మిక్కిలి గొప్ప దీర్ఘకాలమును బట్టి, అనేకులు కఠినపరచబడిరి: మరియు అనేకులు వారి బాధలను బట్టి మెత్తనచేయబడిరి. ఎంతగననగా తగ్గింపు యొక్క లోతులలో కూడ దేవుని యెదుట వారు తమను తగ్గించుకొనిరి.

42 మరియు ఇది జరిగెను, లేమనీయులకు మిక్కిలి బహిరంగముగానున్న దేశము యొక్క ఆ భాగములను వారు తగినంతగా బలపడువరకు మొరోనై బలపరచిన తరువాత, అతడు జారహెమ్ల యొక్క దేశమునకు తిరిగి వచ్చెను: మరియు హీలమన్ కూడ అతని స్వాస్థ్యమైన స్థలమునకు తిరిగివచ్చెను: మరియు నీఫై యొక్క జనుల మధ్య మరియొక సారి సమాధానము స్థాపించబడెను.

43 మొరోనై అతని సైన్యముల యొక్క ఆధిపత్యమును అతని కుమారుని చేతులలోనికి అప్పగించివేసెను. అతని పేరు మొరోనైహా: మరియు అతని దినముల యొక్క శేషమును అతడు సమాధానమందు గడపగలుగునట్లు అతడు తన స్వంత ఇంటికి చేరుకొనెను.

44 మరియు పహోరన్ అతని న్యాయ పీఠమునకు తిరిగి వచ్చెను: మరియు హీలమన్ దేవుని వాక్యమును జనులకు బోధించుటకు తిరిగి అతనిపైన తీసుకొనెను. ఏలయనగా అన్ని యుద్ధములు మరియు వివాదముల యొక్క కారణముగ సంఘమందు తిరిగి ఒక క్రమము చేయబడుట అవసరమాయెను.

45 కాబట్టి హీలమన్ మరియు అతని సహోదరులు ముందుకు వెళ్ళిరి: మరియు వారి దుర్మార్గమును గూర్చి అనేక మంది జనులను ఒప్పించునట్లు అధిక శక్తితో దేవుని యొక్క వాక్యమును ప్రకటించిరి. అది వారు తమ పాపముల విషయమై పశ్చాత్తాపము పొంది మరియు ప్రభువైన వారి దేవునికి బాప్తీస్మము పొందునట్లు చేసెను.

46 మరియు ఇది జరిగెను, సమస్త దేశమంతట వారు దేవుని యొక్క సంఘమును తిరిగి స్థాపించిరి.

47 అవును మరియు చట్టము గూర్చి నియమములు చేయబడెను: మరియు వారి న్యాయాధిపతులు మరియు వారి ముఖ్య న్యాయాధిపతులు ఎన్నుకొనబడిరి.

48 మరియు నీఫై యొక్క జనులు దేశమందు

తిరిగి వర్థిల్లుటకు మొదలుపెట్టిరి: మరియు దేశ-
మందు తిరిగి వృద్ధి పొందుటకు మరియు మిక్కిలి
బలవంతులగుటకు మొదలుపెట్టిరి: మరియు వారు
మిక్కిలి ధనవంతులగుటకు మొదలు పెట్టిరి.
49 కానీ వారి ధనము వారి బలము లేక వారి
ఐశ్వర్యము ఉన్నప్పటికినీ వారి కన్నుల యొక్క
గర్వమందు వారు ఎత్తబడలేదు, లేక వారు
ప్రభువైన వారి దేవుని జ్ఞాపకము చేసుకొనుటకు
ఆలస్యము చేయలేదు. కానీ వారు అతని యెదుట
తమను మిక్కిలిగా తగ్గించుకొనిరి.
50 అవును దేవుడు వారి కొరకు ఎంత గొప్ప
సంగతులు చేసి యున్నాడో ఆయన వారిని
మరణము నుండి మరియు బంధకముల నుండి
మరియు చెరసాలల నుండి మరియు సమస్త
విధములైన బాధల నుండి విడిపించియున్నాడని
మరియు ఆయన వారిని వారి శత్రువుల యొక్క
చేతులలో నుండి బయటికి విడపించియున్నాడని
వారు జ్ఞాపకము చేసుకొనిరి.
51 మరియు వారు ప్రభువైన వారి దేవునికి
నిరంతరము ప్రార్థించిరి. ఎంతగననగా వారు దేశ-
మందు బలముగా ఎదిగి మరియు వర్థిల్లునట్లు,
ఆయన వాక్యమును బట్టి ప్రభువు వారిని
ఆశీర్వదించెను.
52 మరియు ఇది జరిగెను, ఈ సంగతులన్నియు
జరిగెను: మరియు నీఫై యొక్క జనులపైన
న్యాయాధిపతుల పరిపాలన యొక్క ముప్పది
ఐదవ సంవత్సరమందు హీలమన్ మరణించెను.

## అధ్యాయము 63

*షిబ్లోన్ మరియు తరువాత హీలమన్ పవిత్ర వృత్తాంతముల యొక్క స్వాధీనమును తీసుకొందురు—అనేక నీఫైయులు ఉత్తరము వైపు దేశమునకు ప్రయాణము చేయుదురు—హాగోతు, ఓడలను నిర్మించును. అవి పడమటి సముద్రము లోనికి ముందుకు ప్రయాణించును—మొరోనైహా, లేమనీయులను యుద్ధమందు ఓడించును. సుమారు క్రీ. పూ. 56—52. సం.*

మరియు నీఫై యొక్క జనులపైన న్యాయాధిపతుల పరిపాలన యొక్క ముప్పది ఆరవ సంవత్సరము యొక్క ప్రారంభమందు ఇది జరిగెను, ఆల్మా చేత హీలమన్‌కు అప్పగించబడిన ఆ పవిత్ర వస్తువుల యొక్క స్వాధీనమును షిబ్లోన్ తీసుకొనెను.
2 మరియు అతడు ఒక న్యాయమైన మనుష్యుడు
మరియు అతడు దేవుని యెదుట యథార్థముగ:
నడిచెను. మరియు అతడు నిరంతరము మేలు
చేయుటకు ప్రభువైన అతని దేవుని యొక్క ఆజ్ఞ-
లను నెరవేర్చుటకు పాటించెను; మరియు అతని
సహోదరుడు కూడ.
3 మరియు ఇది జరిగెను, మొరోనై కూడ,
మరణించెను: మరియు ఆ విధముగ
న్యాయాధిపతుల పరిపాలన యొక్క ముప్పది
ఆరవ సంవత్సరము ముగిసెను.
4 మరియు ఇది జరిగెను, న్యాయాధిపతుల
పరిపాలన యొక్క ముప్పది ఏడవ సంవత్సర-
మందు అక్కడ మనుష్యుల యొక్క ఒక పెద్ద
సమూహము అయిదు వేల నాలుగు వందల
పురుషుల యొక్క సంఖ్యకు కూడ ఉండెను. వారి
భార్యలు మరియు వారి పిల్లలతో జారహెమ్ల యొక్క
దేశమునుండి బయటికి ఉత్తరము వైపుననున్న
దేశములోనికి వెడలి పోయిరి.
5 మరియు ఇది జరిగెను హాగోతు, అతడు ఒక
మిక్కిలి జిజ్ఞాసగల మనుష్యుడైయుండెను. కాబట్టి
అతడు ముందుకు వెళ్ళెను మరియు నిర్జనదేశము
ప్రక్కన సమృద్ధి దేశము యొక్క సరిహద్దులపైన
ఒక మిక్కిలి పెద్ద ఓడను నిర్మించెను: మరియు
ఉత్తరము వైపు దేశములోనికి నడిపించు సన్నని
కంఠభూమి ద్వార పడమటి సముద్రములోనికి,
దానిని ముందుకు జలప్రవేశము చేయించెను.
6 మరియు ఇదిగో దానియందు ప్రవేశించిన
నీఫైయులు అనేకులు అక్కడ ఉండిరి మరియు
అధికమైన భోజన సామగ్రులు మరియు అనేక
మంది స్త్రీలు మరియు పిల్లలతో నీటి మీద
ప్రయాణము చేసిరి: మరియు ఉత్తరమువైపు వారి
ప్రయాణమును చేసిరి: మరియు ఆ విధముగ
ముప్పది ఏడవ సంవత్సరము ముగిసెను.
7 మరియు ముప్పది ఎనిమిదవ సంవత్సర-
మందు ఈ మనుష్యుడు ఇతర ఓడలను నిర్మించెను:
మరియు మొదటి ఓడ కూడ తిరిగి వచ్చెను;
మరియు అనేకమంది అధికమైన జనులు దాని
యందు ప్రవేశించిరి; మరియు వారు కూడ అధిక-

మైన భోజన సామగ్రులు తీసుకొనిరి; మరియు ఉత్తరము వైపు దేశమునకు తిరిగి ప్రయాణము సాగించిరి.

8 మరియు ఇది జరిగెను, వారిని గూర్చి తిరిగి ఎన్నడును వినబడలేదు. మరియు వారు సముద్రము యొక్క లోతులలో మునిగిపోయిరని మేము తలంచితిమి: మరియు ఇది జరిగెను; మరియొక ఓడ కూడ, నీటి మీద ముందుకు ప్రయాణము చేసెను: మరియు అది ఎక్కడకు వెళ్ళెనో మేము ఎరుగము.

9 మరియు ఇది జరిగెను, ఈ సంవత్సరమందు ఉత్తరము వైపు దేశములోనికి ముందుకు వెళ్ళి-యుండిన వారు అక్కడ అనేక జనులుండిరి: మరియు ఆ విధముగ ముప్పది ఎనిమిదవ సంవత్సరము ముగిసెను.

10 మరియు ఇది జరిగెను, న్యాయాధిపతుల పరిపాలన యొక్క ముప్పది తొమ్మిదవ సంవత్సర-మందు షిబ్లోన్ కూడ మరణించెను: మరియు ఆ దేశము లోనికి ముందుకు వెళ్ళియుండి జనులకు భోజన సామగ్రులను తీసికొనిపోవుటకు, ఒక ఓడ యందు ఉత్తరము వైపు దేశమునకు కోరియాంటన్ ముందుకు వెళ్ళెను.

11 కాబట్టి ఆ పవిత్రమైన వస్తువులను అతని మరణమునకు ముందు, అతని తండ్రి యొక్క పేరును బట్టి పిలువబడిన హీలమన్ అని పిలువ-బడిన, హీలమన్ యొక్క కుమారునిపైన ప్రదానము చేయుటకు షిబ్లోన్‌కు అవసరమాయెను.

12 ఇప్పుడు ఇదిగో ముందుకు పోరాదని ఆల్మా చేత ఆజ్ఞాపించబడిన ఆ భాగములు తప్ప, హీలమన్ యొక్క స్వాధీనమందున్న ఆ చెక్కడములన్నియు వ్రాయబడెను మరియు సమస్త దేశమంతట మనుష్య సంతానము మధ్య ముందుకు పంపబడెను.

13 అయినప్పటికినీ ఈ సంగతులు పవిత్రముగ ఉంచబడవలెను: మరియు ఒక తరము నుండి మరియొక దానికి క్రిందికి అందించబడవలెను. కాబట్టి ఈ సంవత్సరమందు షిబ్లోన్ యొక్క మరణమునకు ముందు అవి హీలమన్‌పైన ప్రదానము చేయబడెను.

14 మరియు ఇది కూడ జరిగెను, ఈ సంవత్సర-మందు లేమనీయుల యొద్దకు వెళ్ళియుండిన అసమ్మతీయులు కొందరు అక్కడ ఉండిరి: మరియు వారి తిరిగి నీఫైయులకు వ్యతిరేకముగ పురిగొల్పబడిరి.

15 మరియు అదే సంవత్సరములో కూడ, వారు ఒక బహు సంఖ్యాకమైన సైన్యముతో మొరోనైహా యొక్క జనులకు వ్యతిరేకముగ లేక మొరోనైహా యొక్క సైన్యమునకు వ్యతిరేకముగ యుద్ధము-నకు దిగివచ్చిరి దాని యందు వారు కొట్టబడిరి. మరియు గొప్ప నష్టమును పొంది వారి స్వంత దేశములకు తిరిగి తరుమబడిరి.

16 మరియు ఆ విధముగ నీఫై యొక్క జనులపైన న్యాయాధిపతుల పరిపాలన యొక్క ముప్పది తొమ్మిదవ సంవత్సరము ముగిసెను.

17 మరియు ఆ విధముగ ఆల్మా మరియు అతని కుమారుడైన హీలమన్ మరియు అతని కుమారుడైన షిబ్లోన్ యొక్క వృత్తాంతము కూడ ముగిసెను.

# హీలమన్ యొక్క గ్రంథము

నీఫైయుల యొక్క ఒక వృత్తాంతము. వారి యుద్ధములు మరియు వివాదములు. మరియు వారి విభేధములు. మరియు క్రీస్తు యొక్క రాకడకు ముందు హీలమన్ యొక్క కుమారుడైన హీలమన్ యొక్క వృత్తాంతము-లను బట్టి, మరియు అతని కుమారుల యొక్క వృత్తాంతములను బట్టి, కూడ, క్రీస్తు యొక్క రాకడకు క్రిందికి కూడ, అనేక పరిశుద్ధ ప్రవక్తల యొక్క ప్రవచనములు కూడ మరియు లేమనీయులలో అనేకులు పరివర్తన పొందిరి కూడ. వారి పరివర్తన యొక్క ఒక వృత్తాంతము. క్రీస్తు యొక్క రాకడకు క్రిందికి కూడ, హీలమన్ మరియు అతని కుమారుల యొక్క వృత్తాంతమును బట్టి, హీలమన్ యొక్క గ్రంథమని పిలువబడిన లేమనీయుల యొక్క నీతి మరియు నీఫైయుల యొక్క దుర్మార్గము మరియు అసహ్యములు మరియు మొదలైన వాటి యొక్క ఒక వృత్తాంతము.

## అధ్యాయము 1

*రెండవ పహోరన్ ముఖ్య న్యాయాధిపతి అగును మరియు కిష్క్యుమెన్ చేత హత్య చేయబడును —పాక్యుమెని న్యాయపీఠమును నింపును— కోరియాంటమర్, లేమనీయుల సైన్యములను నడిపించును. జారహెమ్లను తీసుకొనును. మరియు పాక్యుమెనిని సంహరించును— మొరోనైహా లేమనీయులను ఓడించును. మరియు జారహెమ్లను తిరిగి తీసుకొనును. మరియు కోరియాంటమర్ సంహరింపబడును. సుమారు క్రీ. పూ. 52—50. సం.*

మరియు ఇప్పుడు ఇదిగో ఇది జరిగెను నీఫై యొక్క జనులపైన న్యాయాధిపతుల పరిపాలన యొక్క నలుబదియవ సంవత్సరము యొక్క ప్రారంభములో నీఫైయుల యొక్క జనుల మధ్య ఒక గంభీరమైన సంకటము మొదలాయెను.
2 ఏలయనగా ఇదిగో పహోరన్ మరణించి-
యుండెను. మరియు సమస్త భూమి యొక్క మార్గమున వెళ్ళియుండెను. కాబట్టి పహోరన్ యొక్క కుమారులైన సహోదరుల మధ్య ఎవడు న్యాయపీఠమును కలిగి యుండవలెనను దానిని గూర్చి అక్కడ ఒక గంభీరమైన వివాదముండుట మొదలాయెను.
3 ఇప్పుడు న్యాయపీఠము కొరకు పోరాడి,
జనులు కూడ పోరాడునట్లు చేసిన వారి పేర్లు ఇవే: పహోరన్, పాంచి, మరియు పాక్యుమెని.
4 ఇప్పుడు పహోరన్ యొక్క కుమారులందరు
వీరే కారు (ఏలయనగా అతడు అనేకులను కలిగి-యుండెను) కానీ న్యాయపీఠము కొరకు పోరాడిన వారు వీరే. కాబట్టి జనుల మధ్య వారు మూడు విభజనలు చేసిరి.
5 అయినప్పటికినీ ఇది జరిగెను నీఫై యొక్క
జనులపైన ముఖ్య న్యాయాధిపతి మరియు ఒక పాలకునిగా జనుల యొక్క స్వరము చేత పహోరన్ నియమింపబడెను.
6 మరియు ఇది జరిగెను పాక్యుమెని అతడు
న్యాయపీఠము సంపాదించలేడని చూచినప్పుడు అతడు జనుల యొక్క స్వరముతో ఐక్యమాయెను.
7 కానీ ఇదిగో పాంచి మరియు అతడు వారి
పాలకుడు కావలెనని కోరిన జనుల యొక్క ఆ భాగము మిక్కిలి క్రోధము చెందిరి. కాబట్టి అతడు వారి సహోదరులకు వ్యతిరేకముగా తిరుగుబాటు నందు పైకి లేచుటకు ఆ జనులను పొగిడి-వేయబోయెను.
8 మరియు ఇది జరిగెను అతడు దీనిని
చేయబోవుచుండగా ఇదిగో అతడు పట్టుకొనబడి మరియు జనుల యొక్క స్వరమును బట్టి విచారణ చేయబడెను మరియు మరణమునకు శిక్షావిధి పొందెను. ఏలయనగా అతడు తిరుగుబాటు నందు పైకి లేచెను. మరియు జనుల యొక్క స్వాతంత్ర్యమును నాశనము చేయుటకు కోరెను.
9 ఇప్పుడు అతడు వారి పాలకుడు కావలెనని
కోరిన ఆ జనులు అతడు మరణమునకు శిక్షావిధి పొందెనని చూచినప్పుడు వారు కోపముతో-నుండిరి. మరియు ఇదిగో వారు కిష్క్యుమెన్ అను ఒకని పహోరన్ యొక్క న్యాయపీఠమునకు కూడ ముందుకు పంపిరి. మరియు అతడు న్యాయ-పీఠము పైన కూర్చొనియుండగా పహోరన్‌ను సంహరించెను.
10 మరియు అతడు పహోరన్ యొక్క సేవకుల
చేత తరుమబడెను. కానీ ఇదిగో కిష్క్యుమెన్ యొక్క పలాయనము ఎంత వేగముగా-నుండెననగా ఏ మనుష్యుడును అతనిని అందు-కొన లేక పోయెను.
11 మరియు అతడు అతనిని పంపిన వారి
యొద్దకు వెళ్ళెను మరియు వారందరు, అవును కిష్క్యుమెన్ పహోరన్‌ను హత్య చేసియుండెనని వారే మనుష్యునికి చెప్పరని వారి నిత్య సృష్టి-కర్తను బట్టి, ప్రమాణము చేయుచు ఒక నిబంధన-లోనికి ప్రవేశించిరి.
12 కాబట్టి కిష్క్యుమెన్ నీఫై యొక్క జనుల మధ్య
తెలియబడలేదు. ఏలయనగా అతడు పహోరన్‌ను హత్య చేసిన సమయమున అతడు మారువేష-మందు ఉండెను. మరియు కిష్క్యుమెన్ మరియు అతని గుంపు అతనితో నిబంధన చేసిన వారు, వారందరు కనుగొనబడకుండని రీతిలో తమను తాము జనుల మధ్య కలిపికొనిరి. కానీ కనుగొన-బడినవారందరు మరణమునకు శిక్షావిధి పొందిరి.
13 మరియు ఇప్పుడు ఇదిగో జనుల పైన ఒక
ముఖ్య న్యాయాధిపతి మరియు ఒక పాలకునిగా అతని సహోదరుడు పహోరన్ యొక్క స్థానములో పరిపాలించుటకు జనుల యొక్క స్వరమును బట్టి,

పాక్యుమెని నియమింపబడెను. మరియు అది అతని హక్కును బట్టియై యుండెను. మరియు ఇది అంతయు న్యాయాధిపతుల పరిపాలన యొక్క నలభైయవ సంవత్సరమందు చేయబడెను. మరియు అది అంతమాయెను.

14 మరియు ఇది జరిగెను న్యాయాధిపతుల పరిపాలన యొక్క నలుబది ఒకటవ సంవత్సరమందు లేమనీయులు, మనుష్యుల యొక్క ఒక లెక్కించలేని సైన్యమును సమకూర్చిరి. మరియు వారిని ఖడ్గములతో మరియు వంక ఖడ్గములతో-మరియు విల్లులతో మరియు బాణములతో మరియు శిరస్త్రాణములతో మరియు రొమ్ము రేకులతో మరియు ప్రతివిధమైన అన్నిరకముల కేడెములతో ధరింపజేసిరి.

15 మరియు వారు నీఫైయులకు వ్యతిరేకముగా యుద్ధము చేయగలుగునట్లు వారు తిరిగి దిగి వచ్చిరి. మరియు వారు కోరియాంటమర్ అను పేరు కలిగిన ఒక మనుష్యుని చేత నడిపింపబడిరి. మరియు అతడు జారహెమ్ల యొక్క వంశస్థుడు. మరియు అతడు నీఫైయుల మధ్య ఒక అసమ్మతి వాదియై యుండెను. మరియు అతడు ఒక విశాలమైన మరియు ఒక బలమైన మనుష్యుడు.

16 కాబట్టి తుబలోతు అను పేరు గలవాడు అమ్మోరోన్ యొక్క కుమారుడైన ఆ లేమనీయుల యొక్క రాజు కోరియాంటమర్ ఒక బలమైన మనుష్యుడైయుండి అతని శక్తితో మరియు అతని గొప్ప తెలివితో నీఫైయులకు వ్యతిరేకముగా నిలువగలడని, ఎంతగాననగా అతనిని ముందుకు పంపుట ద్వారా అతడు నీఫైయుల పైన అధికారము పొందగలడని తలంచెను.

17 కాబట్టి అతడు వారిని కోపమునకు పురిగొల్పెను. మరియు అతడు అతని సైన్యములను సమకూర్చెను. మరియు అతడు కోరియాంటమర్‌ను వారి నాయకునిగా నియమించెను. మరియు వారు నీఫైయులకు వ్యతిరేకముగా యుద్ధము చేయుటకు జారహెమ్ల యొక్క దేశమునకు క్రిందికి నడచునట్లు చేసెను.

18 మరియు ఇది జరిగెను, ప్రభుత్వమందు అంత అధికమైన వివాదము మరియు అంత అధికమైన సంకటమును బట్టి, వారు జారహెమ్ల యొక్క దేశమందు తగినంత భటులను ఉంచియుండలేదు. ఏలయనగా ఆ గొప్ప జారహెమ్ల పట్టణమును దాడి చేయుటకు వారి దేశముల యొక్క హృదయములోనికి వచ్చుటకు లేమనీయులు ధైర్యము చేయరని వారు తలచిరి.

19 కానీ ఇది జరిగెను, కోరియాంటమర్ అతని బహుసంఖ్యాకమైన సైన్యము యొక్క శిరస్సున ముందుకు నడిచి, మరియు పట్టణము యొక్క నివాసులపైకి వచ్చిరి. మరియు వారి నడక ఎంత మిక్కిలి గొప్ప వేగములో ఉండెననగా వారి సైన్యములను సమకూర్చుకొనుటకు నీఫైయులకు సమయము లేకుండెను.

20 కాబట్టి కోరియాంటమర్ పట్టణము యొక్క ప్రవేశము వద్ద కావలివారిని సంహరించెను. మరియు అతని సంపూర్ణ సైన్యముతో పట్టణములోనికి ముందుకు నడిచెను. మరియు వారిని ఎదిరించిన ప్రతి వానిని వారు సంహరించిరి, ఎంతగాననగా వారు సంపూర్ణ పట్టణము యొక్క స్వాధీనమును తీసుకొనిరి.

21 మరియు ఇది జరిగెను ముఖ్యన్యాయాధిపతి అయిన పాక్యుమెని కోరియాంటమర్ ఎదుట పట్టణము యొక్క గోడలకు కూడ పారిపోయెను. మరియు ఇది జరిగెను కోరియాంటమర్ అతనిని మరణించునంతగా గోడకు ఎదురుగా కొట్టెను. మరియు ఆ విధముగా పాక్యుమెని యొక్క దినములు అంతమాయెను.

22 మరియు ఇప్పుడు అతడు జారహెమ్ల పట్టణము యొక్క స్వాధీనమందు ఉన్నాడని, కోరియాంటమర్ చూచినప్పుడు మరియు నీఫైయులు వారి యెదుట పారిపోయిరని మరియు సంహరింపబడిరని మరియు తీసుకొనబడిరని మరియు చెరసాలలోనికి వేయబడిరని మరియు సమస్త దేశములో మిక్కిలి బలమైన పట్టణము యొక్క స్వాధీనము అతడు సంపాదించియున్నాడని చూచినప్పుడు అతని హృదయము ధైర్యము తెచ్చుకొనెను. ఎంతగాననగా అతడు సమస్త దేశమునకు వ్యతిరేకముగా ముందుకు వెళ్ళబోయెను.

23 మరియు ఇప్పుడు అతడు జారహెమ్ల యొక్క దేశమందు నిలిచి యుండలేదు. కానీ అతడు ఒక పెద్ద సైన్యముతో సమృద్ధి యొక్క పట్టణము వైపు కూడ ముందుకు నడిచెను. ఏలయనగా అతడు దేశము యొక్క ఉత్తరపు భాగములను సంపాదించగలుగునట్లు ముందుకు వెళ్ళుట

మరియు ఖడ్గముతో అతని మార్గము గుండా
దూసుకొని పోవుట అతని నిశ్చయమైయుండెను.
24 మరియు వారి మిక్కిలి గొప్ప బలము దేశము
యొక్క మధ్యలోనున్నదని తలంచెను. కాబట్టి
చిన్న గుంపులుగా తప్ప తమను సమకూడుటకు
వారికి ఎట్టి సమయము ఇయ్యక అతడు ముందుకు
నడిచెను. మరియు ఈరీతియందు వారు వారిపై
పడిరి. మరియు వారిని నేలకు సంహరించిరి.
25 కానీ ఇదిగో, సంహరింపబడిన నీఫైయుల
సంఖ్య యొక్క గొప్పతనమున్నప్పటికినీ దేశము
యొక్క మధ్యగుండా కోరియాంటమర్ యొక్క
ఈ నడక మొరోనైహాకు వారి పైన గొప్ప
ప్రయోజనమునిచ్చెను.
26 ఏలయనగా ఇదిగో లేమనీయులు దేశము
యొక్క మధ్యకు వచ్చుటకు ధైర్యము చేయరని,
కానీ వారింతవరకు చేసియున్నట్లుగా వారు
సరిహద్దుల యందు పట్టణముల చుట్టు దాడి
చేయుదురని మొరోనైహా తలంచెను. కాబట్టి వారి
బలమైన సైన్యములు సరిహద్దుల యందు ఆ
భాగముల చుట్టూ కాపాడునట్లు మొరోనైహా చేసెను.
27 కానీ ఇదిగో అతని కోరికను బట్టి,
లేమనీయులు భయపడలేదు. కానీ వారు దేశము
యొక్క మధ్యలోనికి వచ్చియుండిరి. మరియు
జారహెమ్ల యొక్క పట్టణమైన ముఖ్య పట్టణమును
తీసుకొనిరి. మరియు దేశము యొక్క అతిముఖ్య
భాగముల గుండా ఒక గొప్ప సంహారముతో
జనులను. పురుషులు మరియు స్త్రీలు ఇరువురిని
మరియు పిల్లలను సంహరించుచూ అనేక
పట్టణముల యొక్క మరియు అనేక బలమైన
దుర్గముల యొక్క స్వాధీనమును తీసుకొనుచూ
నడచుచుండిరి.
28 కానీ మొరోనైహా దీనిని కనుగొనినప్పుడు
వారు సమృద్ధి దేశమునకు వచ్చుటకు ముందు
వారిని ఎదుర్కొనుటకు చుట్టూ ఉన్న ఒక
సైన్యముతో అతడు వెంటనే లీహైని ముందుకు
పంపెను.
29 మరియు ఆ విధముగా అతడు చేసెను.
మరియు వారు సమృద్ధి దేశమునకు వచ్చుటకు
ముందు అతడు వారిని ఎదుర్కొనెను. మరియు
వారికి యుద్ధమునిచ్చెను. ఎంతగాననగా వారు
జారహెమ్ల యొక్క దేశము వైపునకు వెనుకకు
తిరిగి వెళ్ళుటకు మొదలు పెట్టిరి.
30 మరియు ఇది జరిగెను వారి తిరిగి వెళ్ళుట
యందు మొరోనైహా వారిని ఎదుర్కొనెను. మరియు
వారికి యుద్ధమునిచ్చెను. ఎంతగాననగా అది ఒక
మిక్కిలి రక్తపాతపు యుద్ధమాయెను. అవును
అనేకులు సంహరింపబడిరి మరియు సంహరింప-
బడిన వారి సంఖ్య మధ్య కోరియాంటమర్ కూడ
కనుగొనబడెను.
31 మరియు ఇప్పుడు ఇదిగో లేమనీయులు
ఉత్తరమునకాక లేక దక్షిణమున కాక, తూర్పున
కాక, పడమరనకాక ఎటువైపునకు తిరిగి పోలేక-
యుండిరి. ఏలయనగా వారు ప్రతి వైపున నీఫైయుల
చేత చుట్టబడిరి.
32 మరియు ఆ విధముగా కోరియాంటమర్
లేమనీయులను నీఫైయుల మధ్య లోనికి
త్రోసెను. ఎంతగాననగా వారు నీఫైయుల యొక్క
శక్తియందు ఉండిరి. మరియు అతడు తానే
సంహరింపబడెను. మరియు లేమనీయులు తమను
నీఫైయుల యొక్క చేతులలోనికి అప్పగించుకొనిరి.
33 మరియు ఇది జరిగెను మొరోనైహా జారహెమ్ల
యొక్క పట్టణము యొక్క స్వాధీనమును తిరిగి
తీసుకొనెను. మరియు బందీలుగా తీసుకొనబడిన
లేమనీయులు సమాధానమందు దేశము నుండి
బయటికి వెడలిపోవునట్లు చేసెను.
34 మరియు ఆ విధముగా న్యాయాధిపతుల
పరిపాలన యొక్క నలుబది ఒకటవ సంవత్సరము
ముగిసెను.

## అధ్యాయము 2

*హీలమన్ యొక్క కుమారుడైన హీలమన్ ముఖ్య న్యాయాధిపతి అగును—గాడియాంటన్ కిష్‌క్యుమెన్ యొక్క గుంపును నడిపించును—హీలమన్ యొక్క సేవకులు కిష్‌క్యుమెన్‌ను సంహరింతురు. మరియు గాడియాంటన్ గుంపు అరణ్యములోనికి పారిపోవును. సుమారు క్రీ. పూ. 50—49. సం.*

మరియు ఇది జరిగెను న్యాయాధిపతుల పరిపాలన
యొక్క నలుబది రెండవ సంవత్సరమందు
నీఫైయులు మరియు లేమనీయుల మధ్య
మొరోనైహా సమాధానమును తిరిగి స్థాపించిన
తరువాత, ఇదిగో న్యాయపీఠమును నింపుటకు

అక్కడ ఎవడును లేకుండెను. కాబట్టి న్యాయ-పీఠమున ఎవరు కూర్చుండవలెనను దానిని గూర్చి జనుల మధ్య తిరిగి అక్కడ ఒక వివాదముండుట మొదలాయెను.

2 మరియు ఇది జరిగెను హీలమన్ కుమారుడైన హీలమన్ జనుల యొక్క స్వరము చేత న్యాయ-పీఠమును నింపుటకు నియమింపబడెను.

3 కానీ ఇదిగో, పహోరన్‌ను హత్య చేసిన కిష్క్యుమెన్, హీలమన్‌ను కూడ నాశనము చేయుటకు వేచియుండెను. మరియు అతడు తన దుర్మార్గమును ఎవడును ఎరుగరాదని ఒక నిబంధనలోనికి ప్రవేశించిన అతని గుంపు చేత సమర్థించబడెను.

4 ఏలయనగా అక్కడ హత్య యొక్క మరియు దొంగతనము యొక్క ఒక రహస్య క్రియను కొన-సాగించుటకు అనేక మాటలయందు మరియు అతని పనియందు మిక్కిలిగా ప్రవీణుడైన గాడియాంటన్ అను ఒకడుండెను. కాబట్టి అతడు కిష్క్యుమెన్ యొక్క గుంపు యొక్క నాయకు-డాయెను.

5 కాబట్టి అతనిని న్యాయపీఠమందు వారు ఉంచిన యెడల, వారు జనుల మధ్య శక్తి మరియు అధికారమందు ఉంచబడుదురని అతని గుంపు-నకు చెందిన వారికి అతడు అనుగ్రహించునని అతడు వారిని మరియు కిష్క్యుమెన్‌ను కూడ పొగడెను. కాబట్టి కిష్క్యుమెన్, హీలమన్‌ను నాశనము చేయుటకు కోరెను.

6 మరియు ఇది జరిగెను హీలమన్‌ను నాశనము చేయుటకు న్యాయపీఠము వైపునకు అతడు ముందుకు వెళ్ళగా, ఇదిగో హీలమన్ యొక్క సేవకులలో ఒకడు రాత్రి యందు వెలుపల ఉండిన-వాడై మరియు హీలమన్‌ను నాశనము చేయుటకు ఈ గుంపు ద్వారా వేయబడిన ఆ ప్రణాళికల యొక్క ఒక జ్ఞానమును మారువేషము ద్వారా సంపాదించియుండి—

7 మరియు ఇది జరిగెను, అతడు కిష్క్యుమెన్‌ను కలుసుకొని మరియు అతడు అతనికి ఒక సూచననిచ్చెను. కాబట్టి అతడు హీలమన్‌ను హత్య చేయగలుగునట్లు అతడు అతనిని న్యాయ-పీఠమునకు నడిపించవలెనని కోరుచూ అతని కోరిక యొక్క ఉద్దేశమును కిష్క్యుమెన్ అతనికి తెలియజేసెను.

8 మరియు హీలమన్ యొక్క సేవకుడు కిష్క్యుమెన్ యొక్క హృదయమంతటిని మరియు అతని ఉద్దేశము హత్యకైయుండెనని మరియు అది అతని గుంపునకు చెందిన వారందరి యొక్క ఉద్దేశము కూడ హత్యకు మరియు దొంగి-లించుటకు మరియు అధికారము సంపాదించుటకు (మరియు ఇది వారి రహస్య ప్రణాళిక మరియు వారి కూడికఅయి ఉండెను) అని ఎరిగినప్పుడు హీలమన్ యొక్క సేవకుడు కిష్క్యుమెన్‌తో చెప్పును: మనము న్యాయపీఠము యొద్దకు ముందుకు వెళ్ళుదము.

9 ఇప్పుడు ఇది కిష్క్యుమెన్‌ను మిక్కిలి సంతోష-పరచెను. ఏలయనగా అతడు తన ప్రణాళికను నేరవేర్చుకొనగలడని అతడు తలచెను. కానీ ఇదిగో హీలమన్ యొక్క సేవకుడు వారు న్యాయ-పీఠము యొద్దకు వెళ్ళుచుండగా కిష్క్యుమెన్‌ను హృదయమునకు కూడ పొడిచెను. అతడు మూలుగు లేక చచ్చిపడెను. మరియు అతడు పరుగెత్తెను మరియు అతడు చూచి మరియు విని మరియు చేసిన క్రియలనన్నిటినీ హీలమన్‌కు చెప్పెను.

10 మరియు ఇది జరిగెను వారు చట్టమును బట్టి, శిరచ్ఛేదము చేయబడునట్లు బందిపోటులు మరియు రహస్యహంతకుల యొక్క ఈ గుంపును పట్టుకొనుటకు హీలమన్ ముందుకు పంపెను.

11 కానీ ఇదిగో కిష్క్యుమెన్ తిరిగి రాలేదని గాడియాంటన్ కనుగొనినప్పుడు అతడు నాశనము చేయబడునేమోనని అతడు భయపడెను. కాబట్టి తన గుంపు అతనిని వెంబడించునట్లు అతడు చేసెను. మరియు వారు దేశము నుండి బయటికి, వారి పలాయనమును ఒక రహస్య మార్గము ద్వారా అరణ్యములోనికి తీసుకొనిరి. మరియు ఆ విధముగా వారిని పట్టుకొనుటకు హీలమన్ ముందుకు పంపినప్పుడు వారెక్కడను కనుగొన-బడలేదు.

12 మరియు ఈ గాడియాంటన్‌ను గూర్చి ఎక్కువ ఇకపైన చెప్పబడును. మరియు ఆ విధముగా నీఫై యొక్క జనులపైన న్యాయాధిపతుల పరిపాలన యొక్క నలుబది రెండవ సంవత్సరము ముగిసెను.

13 మరియు ఇదిగో ఈ గ్రంథము యొక్క అంతమందు ఈ పడద్రోయుటను, అవును నీఫై యొక్క జనుల యొక్క ఇంచుమించు సంపూర్ణ

నాశనమును గాడియాంటన్ బుజువు చేసెనని మీరు చూచెదరు.

14 ఇదిగో హీలమన్ యొక్క గ్రంథము యొక్క అంతము అని నా అర్థము కాదు, కాని నేను వ్రాసిన సమస్త వృత్తాంతమును నేను తీసుకొనిన ఆ నీఫై యొక్క గ్రంథము యొక్క అంతమని నా అర్థము.

## అధ్యాయము 3

*అనేక నీఫైయులు ఉత్తరము వైపు దేశమునకు, వలస వెళ్ళుదురు—వారు సిమెంటుతో ఇళ్ళను కట్టుదురు మరియు అనేక వృత్తాంతములను ఉంచుదురు. పదుల వేలమంది పరివర్తన పొందెదరు మరియు బాప్తీస్మము పొందుదురు—దేవుని యొక్క వాక్యము మనుష్యులను రక్షణకు నడిపించును—హీలమన్ యొక్క కుమారుడు నీఫై న్యాయపీఠమును నింపును. సుమారు క్రీ. పూ. 49—39. సం.*

మరియు ఇప్పుడు ఇది జరిగెను న్యాయాధిపతుల పరిపాలన యొక్క నలుబది మూడవ సంవత్సరమందు జనుల మధ్య కొంత చిన్న విభేధములను కలుగ జేసిన, సంఘమందున్న ఒక చిన్న గర్వము తప్ప, అక్కడ నీఫై యొక్క జనుల మధ్య ఏవివాదము లేకుండెను. నలుబది మూడవ సంవత్సరాంతమున వారి వ్యవహారములు పరిష్కరించబడినవి.

2 మరియు నలుబది నాలుగవ సంవత్సరమందు జనుల మధ్య ఏ వివాదము లేకుండెను. లేక నలుబది అయిదవ సంవత్సరమందు అక్కడ అధికమైన వివాదము లేకుండెను.

3 మరియు ఇది జరిగెను నలుబదిఆరు నందు అవును, అనేక వివాదములు మరియు విభేదములుండెను. దాని యందు జారహెమ్ల యొక్క దేశము నుండి బయటికి వెడలిపోయి మరియు ఉత్తరము వైపునకు, దేశమును స్వాధీన పరచుకొనుటకు ముందుకు వెళ్ళిన, ఒక మిక్కిలి అధికమైన అనేకులుండిరి.

4 మరియు వారు ఒక మిక్కిలి అధిక దూరము ప్రయాణము చేసిరి. ఎంతగాననగా వారు నీటి యొక్క అధిక జలసముదాయములు మరియు అనేక నదులకు వచ్చిరి.

5 అవును మరియు దేశమును ముందు స్వాస్థ్యపరచుకొన్న అనేక నివాసులను బట్టి, నిర్జనము చేయబడక మరియు కలప లేకయుండని ఏభాగములలోని కైనను దేశము యొక్క సమస్త భాగములలోనికి కూడ వారు చెదరిపోయిరి.

6 మరియు ఇప్పుడు అది కలప నిమిత్తము తప్ప, దేశము యొక్క ఏభాగము నిర్జనము కాదు. కానీ దేశమును ముందు నివాసము చేసుకొని యున్న జనుల నాశనము యొక్క గొప్పతనమును బట్టి, అది నిర్జనమని పిలువబడెను.

7 మరియు అక్కడ దేశము యొక్క ముఖము పైన కొద్ది కలప మాత్రమే ఉండినప్పటికిని ముందుకు వెళ్ళిన జనులు సిమెంటు యొక్క పని చేయుట యందు మిక్కిలి నేర్పరులైరి. కాబట్టి వారు సిమెంటు యొక్క ఇండ్లను కట్టిరి. వాటి యందు వారు నివసించిరి.

8 మరియు ఇది జరిగెను, వారు వృద్ధి పొందిరి మరియు విస్తరించిరి. మరియు దక్షిణము వైపు దేశము నుండి ఉత్తరము వైపు ముందుకు వెళ్ళిరి. మరియు దక్షిణపు సముద్రము నుండి ఉత్తరపు సముద్రమునకు, పడమటి సముద్రము నుండి తూర్పు సముద్రమునకు, సమస్త భూమి యొక్క ముఖమును వారు కప్పుట మొదలుపెట్టిరి.

9 మరియు ఉత్తరము వైపు దేశమందున్న జనులు గుడారములలో మరియు సిమెంటు ఇండ్లలో నివసించిరి. మరియు వారు దేశము యొక్క ముఖముపైన వారి ఇండ్లను, అవును వారి పట్టణములు మరియు వారి దేవాలయములు మరియు వారి సమాజమందిరములు మరియు వారి పరిశుద్ధాలయములు మరియు సమస్త విధములైన వారి భవనములు కట్టుకొనుటకు వారు కలప కలిగియుండనట్లు ఏచెట్టు అయినను సమయమందు అది పైకి లేచిఎదుగునట్లు వారు అనుమతించిరి.

10 మరియు ఇది జరిగెను దేశమందు ఉత్తరము వైపు కలప మిక్కిలి కొరతగా ఉన్నందున వారు సముద్ర మార్గమున ఓడల ద్వారా అధికముగా ముందుకు పంపిరి.

11 మరియు ఆవిధముగా వారు కర్ర మరియు సిమెంటు రెండింటితో, అనేక పట్టణములను కట్టుకొనగలుగునట్లు, వారు ఉత్తరము వైపు దేశమందలి జనులను సమర్థులను చేసిరి.

12 మరియు ఇది జరిగెను జన్మము ద్వారా లేమనీయులైన అమ్మోన్ యొక్క జనులలో అనేకులు వారు కూడ ఈ దేశములోనికి ముందుకు వెళ్ళిరి.

13 మరియు ఇప్పుడు ఈ జనులలో అనేకులచేత ఈ జనుల యొక్క వ్యవహారములు ఉంచబడిన అనేక వృత్తాంతములున్నవి. అవి వారిని గూర్చిన వివరము మరియు మిక్కిలి అనేకమున్నవి.

14 కానీ ఇదిగో ఈ జనుల వ్యవహారముల యొక్క ఒక నూరవ భాగము అవును, లేమనీయుల యొక్క మరియు నీఫైయుల యొక్క మరియు వారి యుద్ధములు మరియు వివాదములు మరియు విభేధములు మరియు వారి బోధ మరియు వారి ప్రవచనములు మరియు వారి ఓడలు మరియు వారి ఓడల నిర్మాణము మరియు వారి దేవాలయముల యొక్క మరియు సమాజమందిరముల యొక్క మరియు వారి పరిశుద్ధాలయముల యొక్క నిర్మాణము మరియు వారి నీతి మరియు వారి దుర్మార్గము మరియు వారి హత్యలు మరియు వారి దొంగతనములు మరియు వారి దోచుకొనుట మరియు అన్ని విధములైన అసహ్యములు మరియు జారత్వముల యొక్క వృత్తాంతము ఈ పని యందు కలిగియుండ లేదు.

15 కానీ ఇదిగో ప్రతివిధమైన అనేక పుస్తకములు మరియు అనేక గ్రంథములున్నవి. మరియు అవి ముఖ్యముగా నీఫైయుల చేత ఉంచబడియున్నవి.

16 మరియు వారు అతిక్రమములోనికి పడువరకు కూడ మరియు హత్య చేయబడి దోచుకొనబడి మరియు వేటాడబడి మరియు ముందుకు తరుమబడి మరియు సంహరింపబడి మరియు భూముఖము పైన చెదరగొట్టబడి మరియు వారు నీఫైయులని ఇక ఏ మాత్రము పిలువబడకుండు వరకు లేమనీయులతో కలసి దుర్మార్గులు మరియు క్రూరులు మరియు భయంకరులై, అవును లేమనీయులగుచూ కూడ వారు నీఫైయుల చేత ఒక తరము నుండి మరియొక దానికి క్రిందికి అందించబడిరి.

17 మరియు ఇప్పుడు నేను నా వృత్తాంతమునకు తిరిగి వెళ్ళెదను. కాబట్టి నేను పలికిన నీఫై యొక్క జనుల మధ్య గొప్ప వివాదములు మరియు తొందరలు మరియు యుద్ధములు మరియు విభేధములు ఉండిన తరువాత జరిగెను.

18 న్యాయాధిపతుల పరిపాలన యొక్క నలుబది ఆరవ సంవత్సరము ముగిసెను.

19 మరియు ఇది జరిగెను దేశమందు ఇంకను గొప్ప వివాదము, అవును నలుబది ఏడవ సంవత్సరమందు కూడ మరియు నలుబది ఎనిమిదవ సంవత్సరమందు కూడ అక్కడ ఉండెను.

20 అయినప్పటికిని హీలమన్ న్యాయపీఠమును న్యాయము మరియు ధర్మముతో నింపెను. అవును అతడు చట్టములను మరియు న్యాయతీర్పులు మరియు దేవుని యొక్క ఆజ్ఞలను నెరవేర్చుటకు పాటించెను. మరియు అతడు నిరంతరము దేవుని దృష్టి యందు సరియైన దానిని చేసెను. మరియు అతడు అతని తండ్రి యొక్క మార్గముల వెంట నడిచెను, ఎంతగాననగా అతడు దేశమందు వర్ధిల్లెను.

21 మరియు ఇది జరిగెను, అతడు ఇద్దరు కుమారులను కలిగి యుండెను. అతడు పెద్దవానికి నీఫై యొక్క పేరు మరియు చిన్న వానికి లీహై యొక్క పేరుపెట్టెను. మరియు వారు ప్రభువునందు ఎదుగుటకు మొదలు పెట్టిరి.

22 మరియు ఇది జరిగెను నీఫై యొక్క జనులపైన న్యాయాధిపతుల పరిపాలన యొక్క నలుబది ఎనిమిదవ సంవత్సరము యొక్క కడపటి అంతమందు నీఫైయుల యొక్క జనుల మధ్య యుద్ధములు మరియు పోరాటములు ఒక చిన్న పరిమాణములో నిలిచి పోవుట మొదలాయెను.

23 మరియు ఇది జరిగెను న్యాయాధిపతుల పరిపాలన యొక్క నలుబది తొమ్మిదవ సంవత్సరమందు ఆ సమయమున అవి ప్రభుత్వము యొక్క శిరస్సునున్న వారికి తెలియబడిన బందిపోటు అయిన గాడియాంటన్ దేశము యొక్క అధికముగా స్థిరపడిన భాగములందు స్థాపించియుండిన రహస్య కూడికలు తప్ప, అంతయు దేశమందు అక్కడ నిరంతరమైన సమాధానము స్థాపించబడెను. కాబట్టి వారు దేశము నుండి బయటికి నాశనము చేయబడలేదు.

24 మరియు ఇది జరిగెను అదే సంవత్సరములో సంఘమందు మిక్కిలి గొప్ప అభివృద్ధి ఉండెను. ఎంతగాననగా తమను సంఘమునకు చేర్చుకొని మరియు పశ్చాత్తాపము కొరకు బాప్తీస్మము పొందిన వారు వేలమంది ఉండిరి.

25 మరియు సంఘము యొక్క అభివృద్ధి అంత-
గొప్పది మరియు జనుల పైన కుమ్మరింపబడిన
ఆశీర్వాదములు అంత అనేకము. ప్రధాన-
యాజకులు మరియు ఉపదేశకులు కూడ తామే
అపరిమితముగా ఆశ్చర్యము చెందిరి.
26 మరియు ఇది జరిగెను అనేక ఆత్మలు, అవును
పదుల వేలు కూడ బాప్తీస్మము పొందిరి మరియు
దేవుని యొక్క సంఘమునకు చేరునంతగా
ప్రభువు యొక్క పని వర్థిల్లెను.
27 ఆ విధముగా వారి హృదయముల యొక్క
యథార్థత యందు అతని పరిశుద్ధ నామమున
ప్రార్థన చేసే వారందరికి ప్రభువు కనికరము కలిగి-
యున్నాడని మనము చూడగలము.
28 అవును ఆ విధముగా పరలోకము యొక్క
ద్వారము అందరికి దేవుని యొక్క కుమారుడైన
యేసు క్రీస్తు యొక్క నామమున విశ్వసించుచున్న
వారికి కూడ తెరువబడియున్నదని మనము
చూచుచున్నాము.
29 అవును సజీవమైనది మరియు బలమైనది
అయిన అపవాది యొక్క సమస్త వంచన మరియు
వలలు మరియు తంత్రములను వేరుగా విభజించు
దేవుని యొక్క వాక్యమును ఇచ్ఛయించిన వాడు
పట్టుకొని మరియు క్రీస్తు యొక్క మనుష్యుని
దుష్టులను చుట్టుకొనుటకు సిద్ధము చేయబడిన
దౌర్భాగ్యము యొక్క ఆ నిత్య అఘాథమునకు
అడ్డముగా ఒక ఇరుకైన మరియు సన్నని మార్గ-
మందు నడిపించవచ్చునని మనము చూచెదము.
30 మరియు వారి ఆత్మలను, అవును వారి
శాశ్వతమైన ఆత్మలను ఇక ఏ మాత్రము వెలుపలకు
వెళ్లకుండుటకు అబ్రాహాముతో మరియు ఇస్సాకు
మరియు యాకోబుతో మరియు మన సమస్త
పరిశుద్ధ పితరులతో దేవుని కుడి పార్శ్వమున
పరలోక రాజ్యమందు కూర్చొనుటకు దింపును.
31 మరియు ఈ సంవత్సరమందు జారహెమ్ల
యొక్క దేశమందు మరియు చుట్టూనున్న
ప్రాంతములన్నిటిలో నీఫైయుల చేత స్వాధీనము
చేసుకొనబడిన సమస్త దేశమందు కూడ నిరంతర-
మైన సంతోషముండెను.
32 మరియు ఇది జరిగెను నలుబది తొమ్మిదవ
సంవత్సరము యొక్క శేషమందు అక్కడ
సమాధానము మరియు మిక్కిలి గొప్ప సంతోష-
ముండెను. అవును మరియు న్యాయాధిపతుల
పరిపాలన యొక్క యాభైయవ సంవత్సరమందు
కూడ నిరంతరమైన సమాధానము మరియు
గొప్ప సంతోషముండెను.
33 మరియు న్యాయాధిపతుల పరిపాలన యొక్క
ఏబది ఒకటవ సంవత్సరమందు కూడ సంఘము-
లోనికి—దేవుని యొక్క సంఘము లోనికి కాదు
కాని, దేవుని యొక్క సంఘమునకు చెందినట్టు
చెప్పు కొనిన జనుల యొక్క హృదయముల-
లోనికి ప్రవేశించుటకు మొదలు పెట్టిన గర్వము
తప్ప, సమాధానము కూడ ఉండెను.
34 మరియు వారి సహోదరులలో అనేకుల
యొక్క హింసకు కూడ వారు గర్వమందు పైకి
ఎత్తబడిరి. ఇప్పుడు ఇది జనుల యొక్క అధిక
తగ్గింపు గల భాగము గొప్ప హింసలను
అనుభవించునట్లు మరియు అధికశ్రమ గుండా
ప్రయాసముతో సాగిపోవునట్లు చేసిన ఒక గొప్ప
కీడు అయిఉండెను.
35 అయినప్పటికినీ సంతోషము మరియు
ఓదార్పుతో వారి ఆత్మలు నింపబడు వరకు,
అవును దేవునికి వారి హృదయములను వారు
లోబరచుటను బట్టి, వచ్చిన శుద్ధి వారి
హృదయముల యొక్క పవిత్ర పరచబడు మరియు
శుద్ధివరకు కూడ వారు తరచుగా ఉపవాసముండి
మరియు ప్రార్థించిరి మరియు వారి తగ్గింపునందు
బలముగా మరియు బలముగా మరియు క్రీస్తు
యొక్క విశ్వాసమందు ధృఢముగా మరియు
దృఢముగా అయ్యిరి.
36 మరియు ఇది జరిగెను జనుల యొక్క
హృదయములలోనికి వచ్చియున్న మిక్కిలి
గొప్పదైన గర్వము తప్ప, ఏబది రెండవ
సంవత్సరము కూడ సమాధానమందు ముగిసెను.
మరియు అది వారి మిక్కిలి గొప్ప ధనము మరియు
దేశమందు వారి అభివృద్ధిని బట్టియై ఉన్నది.
మరియు ఇది వారి పైన దినదినము పెరిగెను.
37 మరియు ఇది జరిగెను న్యాయాధిపతుల
పరిపాలన యొక్క ఏబది మూడవ సంవత్సర-
మందు హీలమన్ మరణించెను. మరియు అతని
స్థానములో అతని పెద్దకుమారుడు నీఫై
పరిపాలించుట ప్రారంభించెను. మరియు ఇది
జరిగెను అతడు న్యాయపీఠమును న్యాయము

మరియు ధర్మముతో నింపెను. అవును అతడు దేవుని యొక్క ఆజ్ఞలను నెరవేర్చెను. మరియు అతని తండ్రి యొక్క మార్గములందు నడిచెను.

## అధ్యాయము 4

*నీఫైయులలోని అసమ్మతీయులు మరియు లేమనీయులు సైన్యములను కలుపుకొందురు మరియు జారహెమ్ల యొక్క దేశమును తీసుకొందురు—నీఫైయుల యొక్క ఓటములు వారి దుర్మార్గమును బట్టి, వచ్చును — సంఘము క్షీణించును మరియు జనులు లేమనీయుల వలే బలహీనమగుదురు. సుమారు క్రీ. పూ. 38—30. సం.*

మరియు ఇది జరిగెను ఏబది నాలుగవ సంవత్సరము సంఘమందు అనేక విభేదములుండెను. మరియు జనుల మధ్య ఒక వివాదము కూడ ఉండెను. ఎంతగాననగా అక్కడ అధిక రక్తపాతముండెను.

2 మరియు తిరుగబడిన భాగము సంహరింపబడెను మరియు దేశము నుండి బయటికి తరుమబడెను మరియు వారు లేమనీయుల యొక్క రాజువద్దకు వెళ్ళిరి.

3 మరియు ఇది జరిగెను వారు లేమనీయులను నీఫైయులకు వ్యతిరేకముగా యుద్ధము చేయుటకు పురిగొల్పుటకు ప్రయత్నించిరి. కానీ ఇదిగో లేమనీయులు మిక్కిలిగా భయము చెందిరి. ఎంతగాననగా వారు ఆ అసమ్మతీయుల యొక్క మాటలు ఆలకించలేదు.

4 కానీ ఇది జరిగెను న్యాయాధిపతుల పరిపాలన యొక్క ఏబది ఆరవ సంవత్సరమందు నీఫైయుల నుండి లేమనీయుల యొద్దకు ఎక్కి వెళ్ళిన అసమ్మతీయులుండిరి మరియు నీఫైయులకు వ్యతిరేకముగా వారిని కోపమునకు పురిగొల్పుట యందు వారు ఆ ఇతరులతో విజయము సాధించిరి; మరియు అందరు ఆ సంవత్సరము యుద్ధమునకు సిద్ధపడుచుండిరి.

5 మరియు ఏబది ఏడవ సంవత్సరమందు వారు నీఫైయులకు వ్యతిరేకముగా యుద్ధము చేయుటకు దిగివచ్చిరి. మరియు వారు మరణపు క్రియను మొదలుపెట్టిరి. అవును, ఎంతగాననగా న్యాయాధిపతుల పరిపాలన యొక్క ఏబది ఎనిమిదవ సంవత్సరమందు వారు జారహెమ్ల యొక్క దేశము యొక్క స్వాధీనమును. అవును మరియు సమృద్ధి దేశమునకు దగ్గరగా ఉన్న దేశము కూడ, సమస్త దేశములను కూడ సంపాదించుట యందు విజయము పొందిరి.

6 మరియు నీఫైయులు మరియు మొరోనైహా యొక్క సైన్యములు సమృద్ధి యొక్క దేశములోనికి కూడ తరుమబడిరి.

7 మరియు పడమటి సముద్రము నుండి తూర్పునకు కూడ లేమనీయులకు వ్యతిరేకముగా వారు కోటలు కట్టుకొనిరి. వారి ఉత్తరపు దేశమును కాపాడుకొనుటకు వారు కోటలుకట్టి మరియు వారి సైన్యములను ఉంచిన దారిగుండా ఒక నీఫైయునికి అది ఒక దినము ప్రయాణమై యుండెను.

8 మరియు ఆ విధముగా నీఫైయుల యొక్క అసమ్మతీయులు లేమనీయుల యొక్క బహు సంఖ్యాకమెన ఒకసైన్యము యొక్క సహాయముతో, దక్షిణము వైపు దేశమందున్న నీఫైయుల యొక్క స్వాధీనములన్నిటినీ సంపాదించియుండిరి. మరియు న్యాయాధిపతుల పరిపాలన యొక్క ఏబది ఎనిమిది మరియు తొమ్మిదవ సంవత్సరములందు ఇదంతయు చేయబడెను.

9 మరియు ఇది జరిగెను న్యాయాధిపతుల పరిపాలన యొక్క అరవైయవ సంవత్సరమందు మొరోనైహా తన సైన్యములతో దేశము యొక్క అనేక భాగములను సంపాధించుట యందు విజయము పొందెను. అవును, లేమనీయుల యొక్క చేతులలో పడియున్న అనేక పట్టణములను వారు తిరిగి సంపాదించిరి.

10 మరియు ఇది జరిగెను న్యాయాధిపతుల పరిపాలన యొక్క అరువది ఒకటవ సంవత్సరమందు వారు వారి సమస్త స్వాధీనములలో సగము కూడ తిరిగి సంపాదించుట యందు విజయము పొందిరి.

11 ఇప్పుడు వారి మధ్యనున్న వారి దుర్మార్గము మరియు వారి అసహ్యము నిమిత్తము కాని యెడల, నీఫైయుల యొక్క ఈ గొప్ప నష్ఠము మరియు వారి మధ్య ఉండిన గొప్ప సంహారము

జరిగియుండేవి కావు. అవును మరియు దేవుని యొక్క సంఘమునకు చెందినట్టు చెప్పుకొన్న వారి మధ్య కూడ ఇది ఉండెను.

12 మరియు అది వారి హృదయముల యొక్క గర్వమును బట్టి, వారి అధికమైన ధనమును బట్టియైయుండెను. అవును, అది పేదలను వారు పీడించుట ఆకలిగొనిన వారి నుండి వారి ఆహారము ఉపసంహరించుట, దిగంబరుల నుండి వారి వస్త్రము ఉపసంహరించుట మరియు వారి వినయముగల సహోదరులను చెంప పైన కొట్టుట, పవిత్ర మైన దానిని ఎగతాళి చేయుట, ప్రవచనము యొక్క మరియు ప్రకటన యొక్క ఆత్మను తిరస్కరించుట, హత్య చేయుట, దోచుకొనుట, అబద్ధమాడుట, వ్యభిచారము చేయుట, గొప్పవివాదముల యందు పైకి లేచుట, మరియు లేమనీయుల మధ్య నీఫై యొక్క దేశములోనికి దూరముగా పారిపోవుటను బట్టియై యుండెను.

13 మరియు వారి ఈ గొప్ప దుర్మార్గమును బట్టి మరియు వారి స్వంత శక్తి యందు వారి ఆడంబరముల నిమిత్తము వారి స్వంత శక్తి యందు వారు విడువబడిరి. కాబట్టి వారు వర్ధిల్ల లేదు. కానీ బాధింపబడిరి, కొట్టబడిరి మరియు సుమారు వారి సమస్త దేశముల యొక్క స్వాధీనమును వారు పోగొట్టుకొను వరకు లేమనీయుల యెదుట తరుమబడిరి.

14 కానీ ఇదిగో వారి దుర్నీతిని బట్టి, జనులకు అనేక వాక్యములను మొరోనైహా బోధించెను. మరియు హీలమన్ యొక్క కుమారులైన నీఫై మరియు లీహై జనులకు అనేక వాక్యములు బోధించిరి. అవును మరియు వారి దుర్నీతులు మరియు వారి పాపముల విషయమై వారు పశ్చాత్తాపము పొందని యెడల, వారికి ఏమి జరుగునో దానిని గూర్చి వారికి అనేక వాక్యములు ప్రవచించిరి.

15 మరియు ఇది జరిగెను వారు పశ్చాత్తాపము పొందిరి మరియు వారెంతగా పశ్చాత్తాపము పొందిరో అంతగా వారు వర్ధిల్లుటకు మొదలుపెట్టిరి.

16 ఏలయనగా వారు పశ్చాత్తాపము పొందిరని మొరోనైహా చూచినప్పుడు వారు వారి ఆస్థి యొక్క సగము మరియు వారి సమస్త దేశముల యొక్క సగము సంపాదించు వరకు కూడ, అతడు వారిని స్థలము నుండి స్థలమునకు మరియు పట్టణము నుండి పట్టణమునకు ముందుకు నడపుటకు ధైర్యము చేసెను.

17 మరియు ఆ విధముగా న్యాయాధిపతుల పరిపాలన యొక్క అరువది ఒకటవ సంవత్సరము ముగిసెను.

18 మరియు ఇది జరిగెను న్యాయాధిపతుల పరిపాలన యొక్క అరువది రెండవ సంవత్సరమందు మొరోనైహా ఇక ఏ మాత్రము లేమనీయుల పైన స్వాధీనములు సంపాదించ లేక పోయెను.

19 కాబట్టి వారు వారి దేశముల యొక్క శేషమును సంపాదించవలెనన్న వారి ప్రణాళికను వదలివేసిరి. ఏలయనగా లేమనీయులు అంత అసంఖ్యాకముగా ఉండిరి. వారి పైన ఎక్కువ అధికారము సంపాదించుట నీఫైయులకు అసాధ్యమాయెను. కాబట్టి అతడు తీసికొనియున్న ఆ భాగములను నిలుపుకొనుట యందు మొరోనైహా అతని సైన్యములన్నిటినీ ఉపయోగించెను.

20 మరియు ఇది జరిగెను లేమనీయుల సంఖ్య యొక్క గొప్పతనమును బట్టి, వారు జయింపబడి మరియు క్రిందకు త్రొక్కి వేయబడి మరియు సంహరింపబడి మరియు నాశనము చేయబడుదురేమోయని నీఫైయులు గొప్ప భయమందుండిరి.

21 అవును వారు ఆల్మా యొక్క ప్రవచనములను మరియు మోషైయ యొక్క మాటలను కూడ జ్ఞాపకము చేసుకొనుటకు మొదలు పెట్టిరి. మరియు వారు ఒక మెడబిరుసు జనులని మరియు వారు దేవుని యొక్క ఆజ్ఞలను పనికిరానివిగా చేసిరని వారు చూచిరి.

22 మరియు మోషైయ యొక్క చట్టములను లేక జనులకు ఇచ్చుటకు ప్రభువు అతనిని ఆజ్ఞాపించిన దానిని వారు మార్చివేసి మరియు వారి పాదముల క్రింద త్రొక్కివేసియున్నారని మరియు వారి చట్టములు చెరుపబడినవైనవని మరియు వారు ఒక దుర్మార్గమైన జనులైరని ఎంతగాననగా, వారు లేమనీయుల వలే కూడ దుర్మార్గులుగా ఉండిరని వారు చూచిరి.

23 మరియు వారి దుర్నీతిని బట్టి సంఘము క్షీణించుటకు మొదలు పెట్టెను మరియు వారు ప్రవచనము యొక్క ఆత్మ యందు మరియు

బయల్పాటు యొక్క ఆత్మ యందు సంశయించుటకు మొదలు పెట్టిరి మరియు దేవుని యొక్క న్యాయ-తీర్పులు వారిని ముఖమందు తేరిచూచెను.

24 మరియు వారు వారి సహోదరులు లేమనీయులవలే బలహీనులైరని మరియు ప్రభువు యొక్క ఆత్మ ఇక ఏ మాత్రము వారిని కాపాడ లేదని వారు చూచిరి. అవును, ప్రభువు యొక్క ఆత్మ అపరిశుద్ధమైన ఆలయములలో నివసించదు, కావున అది వారి నుండి ఉప-సంహరించుకొనెను.

25 కాబట్టి ప్రభువు వారిని తన అద్భుతము వలన మరియు సాటిలేని శక్తి ద్వారా కాపాడుటకు మానెను. ఏలయనగా వారు అవిశ్వాసము మరియు భయంకరమైన దుర్మార్గము యొక్క ఒక స్థితిలోనికి పడియుండిరి మరియు లేమనీయులు వారి కంటే మిక్కిలి ఎక్కువగా అధిక సంఖ్యాకు-లని మరియు వారు ప్రభువైన వారి దేవునిని హత్తుకొని ఉంటేనే తప్ప, వారు తప్పక నశించి-పోవుదురని వారు చూచిరి.

26 ఏలయనగా ఇదిగో లేమనీయుల యొక్క బలము వారి బలమంత గొప్పదని ఒక మనుష్యుని కొరకు మనుష్యునిగా కూడ అని వారు చూచిరి మరియు ఆవిధముగా వారు ఈ గొప్ప అతిక్రమము-లోనికి పడియుండిరి. అవును ఆవిధముగా వారి అతిక్రమమును బట్టి, కొద్ది సంవత్సరముల కాలములోనే వారు బలహీనులైయుండిరి.

## అధ్యాయము 5

*నీఫై మరియు లీహై తమను బోధకు అర్పించు-కొందురు—వారి పేర్లు వారి జీవితములను వారి ప్రాచీనుల మాదిరిని బట్టి, అనుసరించుటకు వారిని ఆహ్వానించెను—పశ్చాత్తాపము పొందిన వారిని క్రీస్తు విమోచించును—నీఫై మరియు లీహై అనేక నిబంధనలను చేయుదురు మరియు చెరసాలలో వేయబడుదురు మరియు అగ్ని వారిని చుట్టును —ఒక అంధకారము యొక్క మేఘము మూడు వందల జనులను కమ్మును—భూమి కంపించును మరియు పశ్చాత్తాపము పొందుటకు ఒక స్వరము మనుష్యులను ఆజ్ఞాపించును—నీఫై మరియు లీహై దూతలతో మాట్లాడుదురు మరియు సమూహము అగ్ని చేత చుట్టబడును. సుమారు క్రీ. పూ. 30. సం.*

మరియు ఇది జరిగెను ఇదే సంవత్సరమందు, ఇదిగో నీఫై న్యాయపీఠమును సీజోరము అను పేరున్న ఒక మనుష్యునికి అప్పగించి వేసెను.

2 ఏలయనగా వారి చట్టములు మరియు వారి ప్రభుత్వములు జనుల యొక్క స్వరము చేత స్థాపించబడినవి కావున మరియు చెడును కోరుకొను వారు మంచిని కోరుకొను వారి కన్న ఎక్కువ అధిక సంఖ్యాకులు, కాబట్టి వారు నాశనమునకు పండుచుండిరి. ఏలయనగా చట్టములు చెరపబడియుండెను.

3 అవును మరియు ఇదియే అంతయూ కాదు. వారు ఒక మెడబిరుసు జనులైయుండిరి. ఎంతగా-ననగా అది వారి నాశనమునకు తప్ప, వారు చట్టము లేక న్యాయము చేత పరిపాలింప బడలేక-పోయిరి.

4 మరియు ఇది జరిగెను వారి దుర్నీతిని బట్టి నీఫై విసుగు చెంది, మరియు అతడు న్యాయపీఠమును అప్పగించివేసెను, మరియు అతని దినముల యొక్క శేషమంతయూ మరియు అతని సహోదరుడు లీహై కూడ అతని దినముల యొక్క శేషభాగమంతయూ దేవుని యొక్క వాక్యమును బోధించుటకు తనపై తీసుకొనెను.

5 ఏలయనగా వారి తండ్రి హీలమన్ వారికి చెప్పిన మాటలను వారు జ్ఞాపకము చేసుకొనిరి. మరియు అతడు చెప్పిన మాటలు ఇవే.

6 ఇదిగో నా కుమారులారా, దేవుని యొక్క ఆజ్ఞలను నెరవేర్చుటకు మీరు జ్ఞాపకముంచు-కొనవలెనని నేను కోరుచున్నాను మరియు ఈ మాటలను జనులకు మీరు ప్రకటించవలెనని నేను కోరుచున్నాను ఇదిగో యెరూషలేము యొక్క దేశము నుండి బయటికి వచ్చిన మన మొదటి తల్లిదండ్రుల యొక్క పేర్లను నేను మీకు ఇచ్చి-యున్నాను మరియు మీరు మీ పేర్లను జ్ఞాపకము చేసుకొనునప్పుడు మీరు వారిని జ్ఞాపకము చేసుకొనునట్లు దీనిని నేను చేసియున్నాను మరియు మీరు వారిని జ్ఞాపకము చేసుకొను-నప్పుడు మీరు వారి క్రియలను జ్ఞాపకము చేసు-కొనవచ్చును మరియు మీరు వారి క్రియలను జ్ఞాపకము చేసుకొనునప్పుడు అవి మంచివని

అది ఎట్లు చెప్పబడి మరియు వ్రాయబడినదో మీరు తెలుసుకొనగలరు.
7 కాబట్టి నా కుమారులారా వారిని గూర్చి అవిచెప్పబడి మరియు వ్రాయబడి యున్నట్లుగా కూడ అది మిమ్ములను గూర్చి చెప్పబడి మరియు వ్రాయబడునట్లు కూడ మీరు మంచిదైనది చేయ-వలెనని నేను కోరుచున్నాను.
8 మరియు ఇప్పుడు నా కుమారులారా ఇదిగో మీ నుండి కోరుటకు నేను మరికొంత కలిగి-యున్నాను. ఆ కోరిక మీరు అతిశయించునట్లు ఈ క్రియలను చేయకుడి కాని నిత్యమైన మరియు వాడబారని ఒక ఐశ్వర్యమును పరలోకమందు మీ కొరకు కూర్చుకొనునట్లు, అవును మన పితరు-లకు ఇవ్వబడియున్నదని తలంచుటకు మనము కారణము కలిగిన నిత్యజీవము యొక్క ప్రశస్థ బహుమానమును మీరు పొందునట్లు మీరు ఈ క్రియలను చేయుడి.
9 ఓ నా కుమారులారా జ్ఞాపకముంచుకొనుడి. అతని జనులకు రాజు బెన్యామీను చెప్పిన మాట-లను జ్ఞాపకముంచుకొనుడి. అవును మనుష్యుడు రక్షింపబడ గలిగిన ఏ ఇతర మార్గము లేక సాధనము లేదు, కేవలము రాబోవు యేసు క్రీస్తు యొక్క ప్రాయశ్చిత్తరక్తము ద్వారానేనని జ్ఞాపక-ముంచుకొనుడి. అవును లోకమును విమోచించుటకు అతడు వచ్చునని జ్ఞాపకముంచుకొనుడి.
10 మరియు అమ్మోనైహా యొక్క పట్టణమందు జీజ్రొమ్ అమ్యులెక్ చెప్పిన మాటలను కూడ జ్ఞాపకముంచుకొనుడి. ఏలయనగా ఆయన తన జనులను విమోచించుటకు ప్రభువు నిశ్చయముగా వచ్చునని, కానీ ఆయన వారిని వారిపాపములలో విమోచించుటకురాడుగాని వారిపాపములనుండి వారిని విమోచించుటకు అని అతడు అతనికి చెప్పెను.
11 మరియు పశ్చాత్తాపమును బట్టి, వారి పాపముల నుండి వారిని విమోచించుటకు తండ్రి నుండి ఆయనకు ఇయ్యబడిన శక్తిని ఆయన కలిగి యుండెను. కాబట్టి వారి ఆత్మల యొక్క రక్షణకు విమోచకుని యొక్క శక్తికి తెచ్చు పశ్చాత్తాపము యొక్క షరతుల యొక్క వార్తలను ప్రకటించుటకు ఆయన తన దూతలను పంపించెను.
12 మరియు ఇప్పుడు నాకుమారులారా! జ్ఞాపకముంచుకొనుడి. అపవాది అతని బలమైన గాలులను, అవును సుడిగాలి యందు అతని బాణములను ముందుకు పంపునప్పుడు, అవును అతని సమస్త వడగళ్ళు మరియు అతని బలమైను గాలివాన మీ పైన కొట్టునప్పుడు, మనుష్యులు వారు కట్టిన పడిపోని ఆ పునాది ఒక నిశ్చయమైన పునాది, మీరు కట్టబడిన బండను బట్టి, దౌర్భాగ్యపు అఘాథము మరియు అంతము లేని శ్రమకు మిమ్ములను క్రిందికి లాగుకొని పోవుటకు అది మీపైన ఏ శక్తి కలిగియుండకుండునట్లు మీరు మీ పునాదిని కట్టవలయును, అది దేవుని యొక్క కుమారుడు క్రీస్తే, మన విమోచకుని యొక్క బండ పైన అయ్యున్నదని జ్ఞాపకముంచుకొనుడి.
13 మరియు ఇది జరిగెను హీలమన్ తన కుమారులకు ఉపదేశించిన మాటలు ఇవే. అవును, వ్రాయబడని అనేక సంగతులను మరియు వ్రాయ-బడిన అనేక వాక్యములను కూడ అతడు వారికి ఉపదేశించెను.
14 మరియు వారు అతని మాటలను జ్ఞాపక-ముంచుకొనిరి. మరియు కాబట్టి దేవుని ఆజ్ఞలను పాటించుచూ సమృద్ధి పట్టణము వద్ద మొదలు-కొని నీఫై యొక్క జనులందరి మధ్య దేవుని వాక్యమును ఉపదేశించుటకు వారు ముందుకు వెళ్ళిరి.
15 మరియు అక్కడ నుండి గిడ్ యొక్క పట్టణమునకు, మరియు గిడ్ యొక్క పట్టణము నుండి ములెక్ యొక్క పట్టణమునకు.
16 మరియు ఒక పట్టణము నుండి మరియొక-దానికి కూడ, దక్షిణము వైపు దేశమందున్న నీఫై యొక్క జనులందరి మధ్య వారు ముందుకు వెళ్ళు-వరకు మరియు అక్కడ నుండి లేమనీయుల మధ్య జారహేమ్ల యొక్క దేశములోనికి.
17 మరియు ఇది జరిగెను వారు గొప్ప శక్తితో బోధించిరి. ఎంతగాననగా వారు నీఫైయుల నుండి వెళ్ళిపోయిన ఆ అసమ్మతీయులలో అనేకులను బంగపరచిరి. ఎంతగాననగా వారు ముందుకు వచ్చి మరియు వారి పాపములు ఒప్పుకొని మరియు పశ్చాత్తాపమునకు బాప్తీస్మము పొందిరి మరియు వారు చేసిన తప్పిదములను వారికి బాగు చేయుటకు ప్రయత్నించుటకు నీఫైయుల యొద్దకు వెంటనే తిరిగి వెళ్ళిరి.
18 మరియు ఇది జరిగెను నీఫై మరియు లీహై, లేమనీయులకు అంత గొప్ప శక్తి మరియు

అధికారముతో బోధించిరి. ఏలయనగా వారు మాట్లాడగలుగునట్లు వారికి ఇవ్వబడిన శక్తి మరియు అధికారము వారు కలిగియుండిరి మరియు వారేమి మాట్లాడవలెనో వారికి ఇవ్వబడునట్లు కూడ వారు కలిగియుండిరి.

19 కాబట్టి వారు లేమనీయుల యొక్క గొప్ప ఆశ్చర్యమునకు, వారి ఒప్పింపునకు వారు మాట్లాడిరి. ఎంతగాననగా జారహెమ్ల యొక్క దేశమందు మరియు చుట్టూ ఉండి పశ్చాత్తాపము-నకు బాప్తీస్మము పొంది మరియు వారి పితరుల ఆచారముల యొక్క దుర్మార్గమును గూర్చి ఒప్పింపబడిన లేమనీయుల యొక్క ఎనిమిది వేల మంది ఉండిరి.

20 మరియు ఇది జరిగెను నీఫై యొక్క దేశము-నకు వెళ్ళుటకు నీఫై మరియు లీహై అక్కడ నుండి సాగిరి.

21 మరియు ఇది జరిగెను వారు లేమనీయుల యొక్క ఒక సైన్యము ద్వారా తీసికొనబడిరి. మరియు చెరసాలలోనికి, అవును, లింహై యొక్క సేవకుల ద్వారా అమ్మోన్ మరియు అతని సహోదరులు వేయబడిన సరిగా అదే చెరసాలలో కూడ వేయబడిరి.

22 మరియు వారు అనేక దినములు ఆహారము లేక చెరసాలలోనికి వేయబడియుండిన తరువాత, ఇదిగో వారు వారిని సంహరించునట్లు వారిని తీసు-కొనుటకు వారు చెరసాలలోనికి ముందుకు వెళ్ళిరి.

23 మరియు ఇది జరిగెను నీఫై మరియు లీహై అగ్ని చేతవలే చుట్టు చుట్టబడిరి. ఎంతగాననగా వారు కూడ కాల్చివేయబడుదురను భయమును బట్టి, వారి పైన తమ చేతులుంచుటకు వారు ధైర్యము చేయలేదు. అయినప్పటికినీ నీఫై మరియు లీహై కాల్చబడలేదు, మరియు వారు అగ్ని మధ్యలో నిలచినట్లుండిరి మరియు వారు కాల్చబడలేదు.

24 మరియు వారు ఒక అగ్ని స్థంభముతో చుట్టు చుట్టబడినట్లు మరియు అది వారిని కాల్చకుండినట్లు వారు చూచినప్పుడు వారి హృదయములు ధైర్యము తెచ్చుకొనెను.

25 ఏలయనగా వారి చేతులను వారి పైన వేయుటకు లేమనీయులు ధైర్యము చేయలేదని వారు చూచిరి. లేక వారి దగ్గరకు వచ్చుటకు వారు ధైర్యము చేయలేదు. కానీ వారు ఆశ్చర్యముతో మూగవారైనట్లు నిలువబడిరి.

26 మరియు ఇది జరిగెను నీఫై మరియు లీహై ముందుకు నిలువబడిరి. మరియు వారితో మాట్లాడుటకు మొదలుపెట్టి చెప్పిరి: భయపడకుడి ఏలయనగా ఇదిగో మమ్ములను సంహరించుటకు మీ చేతులను మీరు మాపైన వేయలేరని మీకు దాని యందు చూపిన ఈ అద్భుతమైన దృశ్యము మీకు చూపించినది దేవుడే;

27 మరియు ఇదిగో వారు ఈ మాటలను చెప్పి-నప్పుడు భూమి మిక్కిలిగా కంపించెను. మరియు అవి భూమికి కూలబోవు చున్నట్లుగా చెరసాల యొక్క గోడలు కంపించెను. కానీ ఇదిగో అవి కూలలేదు మరియు ఇదిగో చెరసాలయందున్న వారు అసమ్మతీయులైన లేమనీయులు మరియు నీఫైయులు.

28 మరియు ఇది జరిగెను వారు ఒక అంధకారము యొక్క మేఘముతో కప్పబడిరి మరియు ఒక భయంకరమైన గంభీరమైన భయము వారి పైన వచ్చెను.

29 మరియు ఇది జరిగెను అది అంధకారము యొక్క మేఘముపైనుండి వలేఒక స్వరము అక్కడ వచ్చి చెప్పెను: మీరు పశ్చాత్తాపము పొందుడి. మీరు పశ్చాత్తాపము పొందుడి. మరియు మీకు మంచి వార్తలను ప్రకటించుటకు నేను పంపియున్న ఆ నా సేవకులను నాశనము చేయుటకు ఇక ఏమాత్రము ప్రయత్నించవద్దు.

30 మరియు ఇది జరిగెను వారు ఎప్పుడైతే ఈ స్వరమును విని మరియు అది ఒక ఉరుము యొక్క స్వరము కాదని లేక అది ఒక గొప్ప అల్లరి శబ్దము యొక్క స్వరము కాదని, కానీ ఇదిగో అది ఒక గుసగుస వంటి పరిపూర్ణ మృదుత్వము యొక్క ఒక నిర్మలమైన స్వరమని మరియు అది సూటిగా ఆత్మకు కూడ గృచ్చుకొనెనని చూచినప్పుడు—

31 మరియు స్వరము మృదువుగా ఉన్నప్పటికినీ, ఇదిగో భూమి మిక్కిలిగా కంపించెను మరియు అది భూమికి కూలబోవుచున్నట్లుగా చెరసాల యొక్క గోడలు తిరిగి వణికెను, మరియు ఇదిగో వారిని కప్పియున్న అంధకారము యొక్క మేఘము వెళ్ళలేదు.

32 మరియు ఇదిగో స్వరము తిరిగి వచ్చి చెప్పెను: మీరు పశ్చాత్తాపము పొందుడి, మీరు పశ్చాత్తాపము పొందుడి, ఏలయనగా పరలోక-రాజ్యము సమీపించియున్నది మరియు నా

సేవకులను నాశనము చేయుటకు ఇక ఏ మాత్రము
ప్రయత్నించ వద్దు మరియు ఇది జరిగెను భూమి
తిరిగి కంపించెను మరియు గోడలు వణికెను.
33 మరియు ఆ స్వరము తిరిగి మూడవ సారి
కూడ వచ్చెను మరియు మనుష్యుని చేత
ఉచ్చరింపబడలేని అద్భుతమైన మాటలను వారికి
చెప్పెను మరియు గోడలు తిరిగి వణికెను మరియు
అది వేరుగా చీలబోవునట్లుగా భూమి కంపించెను.
34 మరియు ఇది జరిగెను వారిని కమ్మిన
అంధకారము యొక్క మేఘమును బట్టి,
లేమనీయులు పారిపోలేక పోయిరి. అవును వారి
పైన వచ్చిన భయమును బట్టి, వారు కదలలేక
కూడ యుండిరి.
35 ఇప్పుడు అక్కడ వారి మధ్య జన్మము ద్వారా
నీఫైయుడైన ఒకడు ఉండెను, అతడు ఒకప్పుడు
దేవుని యొక్క సంఘమునకు చెంది యుండెను,
కానీ వారి నుండి విభేధించియుండెను.
36 మరియు ఇది జరిగెను అతడు తనను
చుట్టు త్రిప్పుకొనెను మరియు ఇదిగో అతడు
అంధకారము యొక్క మేఘము గుండా నీఫై
మరియు లీహై యొక్క ముఖములను చూచెను
మరియు ఇదిగో అవి మిక్కిలిగా దేవదూతల
యొక్క ముఖముల వలే కూడ ప్రకాశించెను
మరియు వారి కన్నులను వారు పరలోకమునకు
ఎత్తినట్లు అతడు చూచెను మరియు వారు చూచిన
ఏదో జీవితో మాట్లాడుచూ లేక వారి స్వరములు
ఎత్తుచున్న విధానమందుండిరి.
37 మరియు ఇది జరిగెను వారు తిరిగి మరియు
చూచునట్లు ఈ మనుష్యుడు సమూహమునకు
కేక వేసెను మరియు ఇదిగో వారు తిరిగి మరియు
చూచునట్లు వారికి శక్తి ఇవ్వబడియుండెను
మరియు వారు నీఫై మరియు లీహై యొక్క
ముఖములను చూచిరి.
38 మరియు వారు ఆ మనుష్యునితో చెప్పిరి.
ఇదిగో ఈ దృశ్యములన్నిటి అర్థమేమి, మరియు
ఈ మనుష్యులు ఎవరితో మాట్లాడుచున్నారు?
39 ఇప్పుడు ఆ మనుష్యుని పేరు అమ్మినాదాబ్
మరియు అమ్మినాదాబ్ వారితో చెప్పెను. వారు
దేవుని యొక్క దూతలతో మాట్లాడుచున్నారు.
40 మరియు ఇది జరిగెను లేమనీయులు అతనితో
చెప్పిరి, ఈ అంధకారము యొక్క మేఘము
మనలను కమ్ముట నుండి తీసివేయబడుటకు
మనమేమి చేయుదము?
41 మరియు అమ్మినాదాబ్ వారితో చెప్పెను: ఆల్మా
మరియు అమ్యులెక్ మరియు జీజ్రొమ్ చేత మీకు
ఉపదేశింపబడిన క్రీస్తు నందు మీరు విశ్వాసము
కలిగియుండు వరకు కూడ మీరు పశ్చాత్తాపము
పొంది మరియు ఆ స్వరమునకు మొర పెట్టవలెను
మరియు మీరు దీనిని చేసినప్పుడు అంధకారము
యొక్క మేఘములు మిమ్ములను కమ్ముట నుండి
తీసివేయబడును.
42 మరియు ఇది జరిగెను భూమిని కంపింప
జేసిన వానియొక్క స్వరమునకు అందరు మొర
పెట్టుట ప్రారంభించిరి. అవును అంధకారము
యొక్క మేఘములు పోవు వరకు కూడ అందరు
మొర పెట్టిరి.
43 మరియు ఇది జరిగెను వారు చుట్టు
తమ కన్నులుంచి మరియు అంధకారము యొక్క
మేఘము వారిని కమ్ముట నుండి వెళ్ళినదని చూచి-
నప్పుడు, ఇదిగో వారు అవును ప్రతి ఆత్మ ఒక
అగ్ని స్తంభము చేత చుట్టూ చుట్టబడినట్లు వారు
చూచిరి.
44 మరియు నీఫై మరియు లీహై వారి మధ్య
ఉండిరి. అవును వారు చుట్టు చుట్టబడిరి. అవును
వారు ఒక మండుచున్న అగ్ని మధ్య ఉన్నట్లు
ఉండిరి, అయినను అది వారికి హాని చేయలేదు
లేక అది చెరసాల యొక్క గోడల పైన చుట్టుకొన
లేదు మరియు చెప్పలేని మరియు మహిమతో
నిండిన ఆ సంతోషముతో వారు నింపబడిరి.
45 మరియు ఇదిగో దేవుని యొక్క పరిశుద్ధాత్మ
పరలోకము నుండి దిగి వచ్చెను మరియు వారి
హృదయములలోనికి ప్రవేశించెను మరియు వారు
అగ్నితోయున్నట్లుగా నింపబడిరి మరియు వారు
అద్భుతమైన మాటలు మాట్లాడ గలిగిరి.
46 మరియు ఇది జరిగెను వారికి ఒక స్వరము,
అవును ఒక ప్రీతికరమైన స్వరము ఒక గుసగుస-
వలే అక్కడకు వచ్చి చెప్పెను:
47 లోకము యొక్క పునాది నుండి ఉండిన
సమాధానము, నా అతి ప్రియుని యందు మీ
విశ్వాసమును బట్టి మీకు సమాధానము
కలుగునుగాక.
48 మరియు ఇప్పుడు వారు ఇది వినినప్పుడు ఆ

స్వరము ఎక్కడ నుండి వచ్చినదోయని చూచుట-
కన్నట్లు వారి కన్నులను వారుపైకిఎత్తిరి. మరియు
ఇదిగో పరలోకములు తెరువబడి ఉండుటను వారు
చూచిరి మరియు పరలోకము నుండి దేవదూతలు
దిగివచ్చిరి మరియు వారికి పరిచర్య చేసిరి.
49 మరియు ఈ దృశ్యములను చూచి మరియు
వినిన వారు అక్కడ సుమారు మూడు వందల ఆత్మ-
లుండెను మరియు వారు ముందుకు వెళ్లవలెనని
మరియు ఆశ్చర్యపడరాదని లేక సందేహపడరాదని
చెప్పబడిరి.
50 మరియు ఇది జరిగెను వారు ముందుకు వెళ్లి
మరియు వారు విని మరియు చూచిన దృశ్యము-
లన్నిటిని చుట్టూ ఉన్న సమస్త ప్రాంతములంతటా
ప్రకటించుచూ జనులకు పరిచర్య చేసిరి.
ఎంతగాననగా వారు పొందిన సాక్ష్యముల యొక్క
గొప్పతనమును బట్టి, లేమనీయుల యొక్క అధిక
భాగము వాటిని గూర్చి ఒప్పింపబడిరి.
51 మరియు ఒప్పింపబడిన వారందరు, వారి
యుద్ధ ఆయుధములను క్రింద పడ వేసిరి, మరియు
వారి ద్వేషము మరియు వారి పితరుల యొక్క
ఆచారమును కూడ.
52 మరియు ఇది జరిగెను నీఫైయులకు వారి
స్వాధీనము యొక్క దేశములను వారు అప్పగించి
వేసిరి.

## అధ్యాయము 6

*నీతిమంతులైన లేమనీయులు, దుష్టులైన నీఫైయులకు బోధింతురు — ఇరు జనులు ఒక సమాధానము మరియు సమృద్ధి యొక్క యుగమందు వర్థిల్లుదురు—పాపమునకు కర్త లూసిఫరు, దుష్టులు మరియు గాడియాంటన్ దొంగల యొక్క హృదయములను హత్యలు మరియు దుర్మార్గమందు పురిగొల్పును — దొంగలు నీఫైయుల ప్రభుత్వమును స్వాధీనము చేసుకొందురు. సుమారు క్రీ. పూ. 29—23. సం.*

మరియు ఇది జరిగెను న్యాయాధిపతుల పరిపాలన
యొక్క అరువది రెండవ సంవత్సరము ముగిసి-
నప్పుడు ఈ క్రియలన్నియు జరిగియుండెను
మరియు లేమనీయులలో అధిక భాగము ఒక నీతి-
మంతులైన జనులైరి. ఎంతగాననగా విశ్వాస-
మందు వారి దృఢత్వము మరియు వారి నిలకడను
బట్టి, వారి నీతి నీఫైయుల దానిని మించెను.
2 ఏలయనగా ఇదిగో కఠినపరచబడిన మరియు
పశ్చాత్తాపము లేని మరియు మిక్కిలిగా దుష్టులైన
నీఫైయులు అనేకులుండిరి. ఎంతగాననగా వారు
దేవుని యొక్క వాక్యమును మరియు వారి మధ్య
వచ్చిన సమస్త బోధ మరియు ప్రవచనమును
తిరస్కరించిరి.
3 అయినప్పటికిని లేమనీయుల యొక్క
పరివర్తనను బట్టి, అవును వారి మధ్య స్థాపించ-
బడిన దేవుని యొక్క సంఘమును బట్టి, సంఘము
యొక్క జనులు గొప్ప సంతోషము కలిగియుండిరి
మరియు వారు ఒకనితో నొకడు సహవాసము
చేసిరి మరియు ఒకనితో నొకడు ఆనందించిరి
మరియు గొప్ప సంతోషము కలిగి యుండిరి.
4 మరియు ఇది జరిగెను లేమనీయులలో
అనేకులు జారహెమ్ల యొక్క దేశములోనికి దిగి
వచ్చిరి మరియు వారి పరివర్తన యొక్క విధమును
నీఫైయుల యొక్క జనులకు తెలియజేసిరి మరియు
విశ్వాసము మరియు పశ్చాత్తాపమునకు వారిని
హెచ్చరించిరి.
5 అవును మరియు వారిలో అనేకులను
వినయము యొక్క లోతులలోనికి క్రిందికి
తెచ్చుచూ, దేవుడు మరియు గొఱ్ఱెపిల్ల యొక్క
వినయముగల అనుచరులగుటకు అనేకులు
మిక్కిలి గొప్ప శక్తి మరియు అధికారముతో
బోధించిరి.
6 మరియు ఇది జరిగెను లేమనీయులలో
అనేకులు ఉత్తరము వైపు దేశములోనికి వెళ్లిరి.
మరియు నీఫై మరియు లీహై కూడ ఉత్తరము
వైపు దేశములోనికి జనులకు బోధించుటకు
వెళ్లిరి మరియు ఆవిధముగా అరువది మూడవ
సంవత్సరము ముగిసెను.
7 మరియు ఇదిగో దేశమంతటిలో సమాధాన-
ముండెను, ఎంతగాననగా నీఫైయులు దేశము
యొక్క ఏభాగమును వారు కోరిన ఆ భాగము-
లోనికి అది నీఫైయుల మధ్య లేక లేమనీయుల
మధ్య గాని వెళ్లిరి.
8 మరియు ఇది జరిగెను లేమనీయులు కూడ,
వారెక్కడ కోరిన అక్కడకు అది లేమనీయుల
మధ్యకే గాని లేక నీఫైయుల మధ్యకే గాని వెళ్లిరి
మరియు ఆ విధముగా వారు వారి కోరికను బట్టి,

కొనుటకు మరియు అమ్ముటకు మరియు లాభము సంపాదించుటకు ఒకనితో నొకడు స్వతంత్ర అనుసంధానము కలిగియుండిరి.

9 మరియు ఇది జరిగెను వారు లేమనీయులు మరియు నీఫైయులు ఇరువురు మిక్కిలి ధనవంతులైరి మరియు దక్షిణ దేశమందు మరియు ఉత్తర దేశమందు రెండిట, బంగారము యొక్క మరియు వెండి యొక్క మరియు అన్ని విధములైన విలువగల లోహముల యొక్క మిక్కిలి సమృద్ధిని కలిగి యుండిరి.

10 ఇప్పుడు దక్షిణ దేశము లీహై అని పిలువ బడెను మరియు ఉత్తర దేశము ములెక్ అని పిలువబడెను. అది సిద్కియా యొక్క కుమారుని బట్టియై యుండెను. ఏలయనగా ప్రభువు ఉత్తర దేశములోనికి ములెక్‌ను మరియు లీహైని దక్షిణ దేశములోనికి తెచ్చెను.

11 మరియు ఇదిగో ఈ రెండు దేశములలో అన్నివిధములైన బంగారము మరియు వెండి మరియు ప్రతివిధమైన ప్రశస్థ ఖనిజలుముండెను మరియు అన్ని రకములైన ఖనిజములతో పని చేసి మరియు దానిని శుద్ధి చేసే నేర్పుగల పనివారు కూడ ఉండిరి మరియు ఆవిధముగా వారు ధనవంతులయిరి.

12 వారు ఉత్తరమందు మరియు దక్షిణమందు తిరిగి సమృద్ధి యందు ధాన్యమును పెంచిరి మరియు వారు ఉత్తరమందు మరియు దక్షిణమందు మిక్కిలిగా వర్ధిల్లిరి మరియు వారు దేశమందు వృద్ధిచెంది మరియు మిక్కిలి బలముగా ఎదిగిరి మరియు వారు అనేక మందలను మరియు గుంపులను అవును అనేక క్రొవ్విన గొఱ్ఱె పిల్లలను పెంచిరి.

13 ఇదిగో వారి స్త్రీలు పనిచేసి మరియు నూలు వడికిరి మరియు వారి దిగంబరత్వమును కప్పుకొనుటకు ప్రతి విధమైన బట్ట మరియు సన్నని పేనిన నార యొక్క సమస్త విధమైన బట్టను నేసిరి మరియు ఆ విధముగా అరువది నాలుగవ సంవత్సరము సమాధానమందు గడచి పోయెను.

14 మరియు అరువది అయిదవ సంవత్సరమందు గొప్ప సంతోషము మరియు సమాధానము, అవును రాబోవు దానిని గూర్చిన అధిక బోధ మరియు అనేక ప్రవచనములు కూడ వారు కలిగియుండిరి మరియు ఆ విధముగా అరువది అయిదవ సంవత్సరము ముగిసెను.

15 మరియు ఇది జరిగెను న్యాయాధిపతుల పరిపాలన యొక్క అరువది ఆరవ సంవత్సరమందు ఇదిగో సీజొరము అతడు న్యాయపీఠము పైన కూర్చొనియుండగా ఒక తెలియని హస్తము ద్వారా హత్య చేయబడెను. మరియు ఇది జరిగెను అదే సంవత్సరమందు అతని స్థానములో జనుల చేత నియమింపబడిన అతని కుమారుడు కూడ హత్య చేయబడెను మరియు ఆ విధముగా అరువది ఆరవ సంవత్సరము ముగిసెను.

16 మరియు అరువది ఏడవ సంవత్సరము యొక్క ప్రారంభమందు జనులు తిరిగి మిక్కిలి దుర్మార్గులుగా ఎదుగుట ప్రారంభించిరి.

17 ఏలయనగా ఇదిగో ప్రభువు వారిని లోకము యొక్క ధనముతో ఇంతకాలము ఆశీర్వదించెను, వారు కోపమునకు, యుద్ధములకు లేక రక్తపాతమునకు పురిగొల్పబడలేదు; కాబట్టి వారు తమ హృదయములను వారిధనముపైన ఉంచుట ప్రారంభించిరి, అవును వారు ఒకని పైన ఒకడు వారు పైకి ఎత్తబడునట్లు లాభము సంపాదించుటకు, చూచుటకు వారు మొదలు పెట్టిరి, కాబట్టి వారు తిరిగి లాభము సంపాదించునట్లు వారు రహస్య హత్యలు చేయుటకు మరియు దొంగిలించుటకు మరియు దోచుకొనుటకు మొదలుపెట్టిరి.

18 మరియు ఇప్పుడు ఇదిగో ఆ హంతకులు మరియు దోచుకొను వారు కిష్క్యుమెన్ మరియు గాడియాంటన్ చేత ఏర్పాటు చేయబడిన ముఠా అయ్యుండిరి మరియు ఇప్పుడు ఇది జరిగెను, నీఫైయుల మధ్య కూడ గాడియాంటన్ యొక్క ముఠావారు అనేకులుండిరి, కానీ ఇదిగో లేమనీయులలో ఎక్కువ దుర్మార్గులైన భాగము మధ్య వారు అధిక సంఖ్యాకులుగా ఉండిరి మరియు వారు గాడియాంటన్ యొక్క దొంగలు మరియు హంతకులని పిలువబడిరి.

19 మరియు న్యాయపీఠమందు ఉండగా ముఖ్య న్యాయాధిపతి సీజొరము మరియు అతని కుమారుని హత్య చేసినది వారే, మరియు ఇదిగో, వారు కనుగొనబడలేదు.

20 మరియు ఇప్పుడు ఇది జరిగెను వారి మధ్య దొంగలున్నారని లేమనీయులు కనుగొనినప్పుడు వారు మిక్కిలి దుఃఖముతోనుండిరి మరియు వారిని భూమి యొక్క ముఖము నుండి నాశనము

చేయుటకు వారి శక్తి యందున్న ప్రతి సాధనమును వారు ఉపయోగించిరి.

21 కానీ ఇదిగో సాతాను నీఫైయుల యొక్క అధిక భాగము యొక్క హృదయములను పురిగొల్పెను, ఎంతగాననగా ఆ దొంగల యొక్క ముఠాలతో వారు కలసిరి మరియు వారెట్టి క్లిష్టమైన పరిస్థితులలో ఉంచబడినను వారు ఒకని నొకడు రక్షించి మరియు కాపాడుదురని వారి హత్యలు మరియు వారి దోచుకొనుటలు మరియు వారి దొంగిలించుటల నిమిత్తము వారు బాధపడరాదని, వారి నిబంధనలు మరియు వారి ప్రమాణములలోనికి ప్రవేశించిరి.

22 మరియు ఇది జరిగెను వారు వారి గుర్తులు అవును వారి రహస్య గుర్తులు మరియు వారి రహస్య మాటలు కలిగి యుండిరి మరియు ఇది అతని సహోదరుడు ఎట్టి దుర్మార్గము చేసినను అతడు, అతని సహోదరుని చేత లేక ఈ నిబంధన చేసిన ఈ ముఠాకు చెందిన వాని చేత గాయపరచబడకుండునట్లు నిబంధన లోనికి ప్రవేశించిన ఒక సహోదరుని వారు గుర్తించుటకే.

23 మరియు ఆ విధముగా వారి దేశము యొక్క చట్టములకు మరియు వారి దేవుని యొక్క చట్టములకు కూడ వ్యతిరేకముగా వారు హత్య చేసి మరియు దోచుకొని మరియు దొంగిలించి మరియు జారత్వములు మరియు సమస్త విధమైన దుర్మార్గమును చేయగలిగిరి.

24 మరియు వారిముఠాకు చెందిన వారిలో ఎవరైన వారిదుర్మార్గము మరియు వారి అసహ్యములను గూర్చి లోకమునకు తెలియ జేసిన యెడల విచారణ చేయబడవలెను, వారి దేశము యొక్క చట్టములను బట్టి కాదుగాని గాడియాంటన్ మరియు కిష్క్యుమెన్ చేత ఇవ్వబడిన వారి దుర్మార్గము యొక్క చట్టములను బట్టియే.

25 ఇప్పుడు ఇదిగో అవి జనులను సంపూర్ణ నాశనమునకు క్రిందికి తీసికొని వచ్చుటకు ఒక సాధనముగా ఉండునేమోనని లోకములోనికి ముందుకు వెళ్ళరాదని తన కుమారుని ఆల్మా ఆజ్ఞాపించినవి ఈ రహస్య ప్రమాణములు మరియు నిబంధనలే.

26 ఇప్పుడు ఇదిగో హీలమన్‌కు అప్పగించబడిన వృత్తాంతముల నుండి ఈ రహస్య ప్రమాణములు మరియు నిబంధనలు గాడియాంటన్‌కు ముందుకు రాలేదు. కానీ ఇదిగో మన మొదటి తల్లిదండ్రులను నిషేధించ బడిన ఫలమును భుజించుటకు శోధించిన ఆజీవి ద్వారానే అవి గాడియాంటన్ యొక్క హృదయమందు పెట్టబడెను.

27 అవును, అతడు తన సహోదరుడు హేబెలును హత్యచేసిన యెడల, అది లోకమునకు తెలియబడదని కయీనుతో కుట్ర చేసినది ఆ జీవియే మరియు ఆ సమయము నుండి అతడు కయీను మరియు అతని అనుచరులతో కుట్రచేసెను.

28 మరియు వారు పరలోకమునకు వెళ్ళగలుగునట్లు తగినంత ఎత్తుగా ఒక గోపురము కట్టుటకు జనుల యొక్క హృదయములలోనికి దానిని పెట్టినది ఆ జీవియే మరియు సంపూర్ణ నాశనమునకు మరియు నిత్య నరకమునకు జనులను అతడు క్రిందికి ఈడ్చు వరకు దేశము యొక్క ముఖమంతటిపైన అంధకారము మరియు అసహ్య కార్యములన్నిటిని వ్యాపింపజేసిన ఆ గోపురము నుండి ఈ దేశములోనికి వచ్చిన జనులను నడిపించినది ఆ జీవియే.

29 అవును, చీకటి కార్యమును మరియు రహస్య హత్యను ఇంకనూ కొనసాగించుమని గాడియాంటన్ యొక్క హృదయమందు దానిని పెట్టినది ఆ జీవియే మరియు మనుష్యుని యొక్క ఆరంభము నుండి ఈ సమయము వరకు కూడ దానిని క్రిందికి ముందుకు అతడు తెచ్చియుండెను.

30 మరియు ఇదిగో సమస్త పాపమునకు కర్త యైన వాడు అతడే మరియు ఇదిగో అతడు అతని చీకటి కార్యములు మరియు రహస్యహత్యను కొనసాగించెను మరియు మనుష్య సంతానము యొక్క హృదయముల పైన అతడు పట్టు సంపాదించిన విధమును బట్టి, తరము నుండి తరమునకు వారి కుట్రలు మరియు వారి ప్రమాణములు మరియు వారి నిబంధనలు మరియు భయంకరమైన వారి యొక్క దుర్మార్గపు ప్రణాళికలను క్రిందికి అందించెను.

31 మరియు ఇప్పుడు ఇదిగో అతడు నీఫైయుల యొక్క హృదయములపైన గొప్ప పట్టును సంపాదించియుండెను. అవును ఎంతగాననగా వారు మిక్కిలిగా దుర్మార్గులైరి అవును వారిలో అధిక భాగము నీతి మార్గమునుండి బయటికి

తిరిగి పోయిరి మరియు దేవుని యొక్క ఆజ్ఞలను
వారి పాదముల క్రింద త్రొక్కివేసిరి మరియు వారి-
స్వంత మార్గములకు తిరిగిరి మరియు వారి కొరకు
వారిబంగారము మరియు వారివెండి యొక్క
విగ్రహములను నిర్మించుకొనిరి.
32 మరియు ఇది జరిగెను ఈ దుర్ణీతులన్నియు
వారి పైన కొద్ది సంవత్సరముల కాలములోనే
వచ్చెను. ఎంతగాననగా దాని యొక్క అధిక
భాగము వారికి నీఫై యొక్క జనులపైన
న్యాయాధిపతుల పరిపాలన యొక్క అరువది
ఏడవ సంవత్సరమందు వచ్చియుండెను.
33 మరియు నీతిమంతుల యొక్క గొప్పదుఃఖము
మరియు విలాపమునకు అరువది ఎనిమిదవ
సంవత్సరమందు కూడ వారి దుర్ణీతుల యందు
వారు వృద్ధి చెందిరి.
34 మరియు ఆవిధముగా నీఫైయులు అవిశ్వాస-
మందు క్షీణించుటకు మరియు దుర్మార్గము మరియు
అసహ్యములందు వృద్ధి పొందుట మొదలు
పెట్టియుండగా లేమనీయులు వారి దేవుని
యొక్క జ్ఞానమందు మిక్కిలిగా ఎదుగుటకు
ప్రారంభించిరని మనము చూచుచున్నాము. అవును
వారు ఆయన చట్టములు మరియు ఆజ్ఞలు
పాటించుటకు మరియు ఆయన యెదుట సత్యము
మరియు నీతి యందు నడచుటకు ప్రారంభించిరి.
35 మరియు ఆ విధముగా దుర్మార్గము మరియు
వారి హృదయముల యొక్క కఠినత్వమును బట్టి,
ప్రభువు యొక్క ఆత్మ నీఫైయుల నుండి ఉప-
సంహరించకొనుటకు మొదలుపెట్టినదని మనము
చూచుచున్నాము.
36 మరియు ఆ విధముగా వారి వినయము
మరియు ఆయన మాటలందు విశ్వసించుటకు
వారి సిద్ధపాటును బట్టి, ప్రభువు లేమనీయులపైన
తన ఆత్మను కుమ్మరించుటకు మొదలుపెట్టెను.
37 మరియు ఇది జరిగెను లేమనీయులు
గాడియాంటన్ దొంగల యొక్క ముఠాను వేటాడిరి.
మరియు వారి అధిక దుర్మార్గపు వారి మధ్య దేవుని
వాక్యము వారు బోధించిరి. ఎంతగాననగా
ఈదొంగల యొక్క ముఠా లేమనీయుల మధ్య
నుండి పూర్తిగా నాశనము చేయబడెను.
38 మరియు ఇది జరిగెను దానికి వ్యతిరేకముగా
వారి క్రియల యందు వారు విశ్వాసముంచి మరియు
వారి కొల్లగొట్టుటయందు భాగము పొందుటకు
మరియు వారి రహస్య హత్యలు మరియు కూడిక-
లందు వారితో చేరుటకు వారు దిగివచ్చు వరకు
నీతిమంతులలో అనేకులను చెడగొట్టి మరియు
నీఫైయుల యొక్క దేశమంతటా వారు వ్యాపించు
వరకు వారిలో అధిక దుర్మార్గమైన భాగమువద్ద
మొదలుపెట్టి నీఫైయులు వారిని పైకినిర్మించిరి
మరియు వారికి సహాయము చేసిరి.
39 మరియు ఆ విధముగా వారు ప్రభుత్వము
యొక్క పూర్తి నిర్వాహణను సంపాదించిరి. ఎంతగా-
ననగా పేదలను మరియు సాత్వీకులను మరియు
దేవుని యొక్క వినయము గల అనుచరులను
తమ పాదముల క్రింద వారు త్రొక్కిరి మరియు
కొట్టిరి మరియు వారి పైన తమ వీపులను త్రిప్పిరి.
40 మరియు ఆవిధముగా వారు ఒక భయంకర-
మైన స్థితిలో ఉన్నారని మరియు నిత్య నాశనము-
నకు పండుచున్నారని మనము చూచుచున్నాము.
41 మరియు ఇది జరిగెను నీఫై యొక్క జనులపైన
న్యాయాధిపతుల పరిపాలన యొక్క అరువది
ఎనిమిదవ సంవత్సరము ముగిసెను.

---

హీలమన్ యొక్క కుమారుడైన నీఫై యొక్క ప్రవచనము—వారి దుర్మార్గము విషయమై వారు పశ్చాత్తాపము పొందని యెడల, వారి సంపూర్ణ నాశనమునకు ఆయన వారిని తన కోపమందు దర్శించునని దేవుడు నీఫై యొక్క జనులను హెచ్చరించును. దేవుడు నీఫై యొక్క జనులను వ్యాధితో కొట్టును. వారు పశ్చాత్తాపము పొందుదురు మరియు అతని వైపు తిరుగుదురు. ఒక లేమనీయుడైన సమూయేలు నీఫైయులకు ప్రవచించును.

*7 నుండి 16 అధ్యాయములు కలిగి యున్నది.*

---

## అధ్యాయము 7

*నీఫై ఉత్తరమందు తిరస్కరించబడును మరియు జారహెమ్లకు తిరిగి వచ్చును—అతడు తన తోట యొక్క గోపురము పైన ప్రార్థన చేయును మరియు అప్పుడు పశ్చాత్తాపము పొందుట లేక నశించి-పోవుటకు జనులను పిలుచును. సుమారు క్రీ. పూ. 23—21. సం.*

ఇదిగో ఇప్పుడు నీఫైయుల యొక్క జనులపైన
న్యాయాధిపతుల పరిపాలన యొక్క అరువది
తొమ్మిదవ సంవత్సరమందు ఇది జరిగెను.
హీలమన్ యొక్క కుమారుడు నీఫై ఉత్తరము వైపు
దేశము నుండి జారహెమ్ల యొక్క దేశమునకు
తిరిగి వచ్చెను.
2 ఏలయనగా అతడు ఉత్తరము వైపు దేశ-
మందున్న జనుల మధ్య ప్రయాణించుచూ
మరియు వారికి దేవుని యొక్క వాక్యమును
బోధించెను మరియు వారికి అనేక సంగతులు
ప్రవచించెను.
3 మరియు వారతని మాటలనన్నిటిని
తిరస్కరించిరి. ఎంతగాననగా అతడు వారి మధ్య
నిలిచియుండ లేకపోయెను. కానీ తన జన్మస్థాన-
మైన దేశమునకు తిరిగి వచ్చెను.
4 మరియు జనులను అట్టి భయంకరమైన
దుర్మార్గము యొక్క స్థితియందు చూచెను మరియు
ఆ గాడియాంటన్ దొంగలు దేశము యొక్క శక్తి
మరియు అధికారమును ఆక్రమించుకొని యుండి
న్యాయపీఠములను నింపుచూ దేవుని యొక్క
ఆజ్ఞలను ప్రక్కకు త్రోసి వేయుచూ ఆయన
యెదుట ఏ మాత్రము సరిగా లేక మనుష్య
సంతానమునకు ఏ న్యాయము చేయకుండిరి.
5 నీతిమంతులను వారినీతి నిమిత్తము
శిక్షించుచూ, వారి ధనమును బట్టి దోషులను
మరియు దుర్మార్గులను శిక్షింపబడకుండా వదలి-
వేయుచూ మరియు ఇంకను వారు లాభమును
మరియు లోకము యొక్క మహిమను
సంపాదించునట్లు మరియు ఇంకను వారు మరింత
సులభముగా వ్యభిచరించి మరియు దొంగిలించి
మరియు చంపి మరియు వారి స్వంత చిత్తములను
బట్టి, చేయునట్లు పరిపాలించి మరియు వారి
చిత్తముల ప్రకారము చేయుటకు ప్రభుత్వము
యొక్క శిరస్సున అధికార స్థానములో ఉండునట్లు
చేసిరి.
6 ఇప్పుడు ఈగొప్ప దుర్ణీతి నీఫైయుల పైన కొద్ది
సంవత్సరముల సమయములోనే వచ్చెను మరియు
నీఫై దానిని చూచినప్పుడు అతని హృదయము
అతని రొమ్ము నందు దుఃఖముతో నిండెను
మరియు తన ఆత్మ యొక్క వేదన యందు అతడు
పలికెను.
7 ఓ నేను అతనితో వాగ్దాన దేశమందు
ఆనందించియుండునట్లు నా తండ్రి నీఫై
యెరూషలేము యొక్క దేశమునుండి మొదట
బయటికి వచ్చినప్పటి దినముల యందు నేను
నాదినములు కలిగియుండిన మేలు. అప్పుడు
అతని జనులు సులభముగా ఒప్పింపబడిరి. దేవుని
యొక్క ఆజ్ఞలు నెరవేర్చుటకు ధృఢముగా
మరియు దుర్ణీతిని చేయుటకు నడిపించబడుటకు
ఆలస్యముగా ఉండిరి మరియు వారు ప్రభువు
యొక్క మాటలను ఆలకించుటకు వేగముగా
ఉండిరి.
8 అవును నాదినములు ఆదినములయందు
ఉండియున్న యెడల, అప్పుడు నా ఆత్మ నా
సహోదరుల యొక్క నీతియందు సంతోషము
కలిగి యుండేది.
9 కానీ ఇదిగో ఇవి నాదినములని మరియు నా
ఆత్మ నాసహోదరుల యొక్క ఈ దుర్మార్గమును బట్టి
దుఃఖముతో నింపబడవలెనని నేను అప్పగింప-
బడియున్నాను.
10 మరియు ఇదిగో ఇప్పుడు ఇది జరిగెను అది
జారహెమ్ల యొక్క పట్టణమందున్న ముఖ్యమైన
అంగడికి నడిపించు రహదారి ప్రక్కనున్న నీఫై
యొక్క తోటయందున్న ఒక గోపురము
పైనుండెను. కాబట్టి దాని ప్రక్కన రహదారికి
నడిపించెడు తోట ద్వారమునకు దగ్గరగా కూడ
ఉన్న గోపురమైన అతని తోటయందున్న
గోపురముపైన నీఫై తాను వంగి నమస్కరించెను.
11 మరియు ఇది జరిగెను ప్రక్కగా నడచుచూ
మరియు గోపురముపైన అతడు దేవునికి తన
ఆత్మను కుమ్మరించుచుండగా నీఫైని చూచిన
కొందరు మనుష్యులు అక్కడుండిరి మరియు
వారు పరుగెత్తి మరియు వారు చూచిన దానిని
జనులకు చెప్పిరి మరియు జనుల యొక్క
దుర్మార్గము నిమిత్తము అంత గొప్ప దుఃఖమునకు
హేతువును వారు తెలుసుకొనునట్లు జనులు
సమూహములందు సమకూడి వచ్చిరి.
12 మరియు ఇప్పుడు నీఫై లేచినప్పుడు అతడు
సమకూడిన జనుల యొక్క సమూహములను
చూచెను.
13 మరియు ఇది జరిగెను తన నోరు తెరచి
మరియు అతడు వారితో చెప్పెను. ఇదిగో
మీరెందుకు మిమ్ములను సమకూడియున్నారు? నేను
మీ దుర్ణీతులను గూర్చి మీకు చెప్పవలెననియా?

14 అవును మీ దుర్ణీతులను బట్టియే
నాహృదయము యొక్క అధిక దుఃఖమును బట్టి,
నేను నా దేవునికి నా ఆత్మను కుమ్మరించునట్లు,
నేను నాగోపురము పైకి ఎక్కి యున్నాను.
15 మరియు నా దుఃఖము మరియు విలాపమును
బట్టి, మిమ్ములను మీరు సమకూడి యున్నారు
మరియు ఆశ్చర్యపడుచున్నారు. అవును మరియు
ఆశ్చర్యపడుటకు గొప్ప అవసరము మీరు కలిగి-
యున్నారు. అవును అపవాది మీ హృదయముల-
పైన అంత గొప్ప పట్టు కలిగియుండునట్లు మీరు
ఇచ్చి వేసికొని యున్నారు, కాబట్టి మీరు అశ్చర్య-
పడవలసి యున్నది.
16 అవును మీ ఆత్మలను నిత్య దౌర్భాగ్యము
మరియు అంతములేని శ్రమకు క్రిందికి విసిరి
వేయుటకు ప్రయత్నించుచున్న వానియొక్క
శోధనకు మీరెట్లు ఇచ్చివేసుకొనియున్నారు?
17 ఓ మీరు పశ్చాత్తాపము పొందుడి, మీరు
పశ్చాత్తాపము పొందుడి! మీరెందుకు చని-
పోవుదురు? మీరు తిరుగుడి, మీ దేవుడైన
ప్రభువునకు మీరు తిరుగుడి. ఆయన ఎందుకు
మిమ్ములను విడిచియున్నాడు?
18 అది మీరు మీ హృదయములను కఠిన
పరచుకొనియున్నందుకే, అవును మీరు మంచి
కాపరి యొక్క స్వరమును ఆలకించరు. అవును
మీరు ఆయనను మీకు వ్యతిరేకముగా కోపము-
నకు పురిగొలిపియున్నారు.
19 మరియు ఇదిగో మీరు పశ్చాత్తాపము పొందని
యెడల, మిమ్ములను సమకూర్చుటకు బదులు,
ఇదిగో ఆయన మీరు కుక్కలకు మరియు అడవి
మృగముల కొరకు మాంసమగునట్లు ఆయన
మిమ్ములను చెదరగొట్టును.
20 ఓ ఆయన మిమ్ములను విడుదల చేసిన అదే
దినమందు మీరెట్లు మీ దేవుని మరచిపోయి
యున్నారు?
21 కానీ ఇదిగో లాభము సంపాదించుటకు
మనుష్యుల చేత పొగడబడుటకు, అవును మరియు
మీరు బంగారము మరియు వెండి సంపాదించు-
నట్లును మరియు మీరు మీ హృదయములను
ధనము మరియు ఈ లోకము యొక్క వ్యర్థమైన
వస్తువులపైన ఉంచి యున్నారు. దాని కొరకు మీరు
హత్య చేయుదురు మరియు దోచుకొందురు
మరియు దొంగిలించెదరు మరియు మీ పొరుగు-
వానికి వ్యతిరేకముగా అబద్ధసాక్ష్యము పలుకుదురు
మరియు సమస్త విధమైన దుర్ణీతిని చేయుదురు.
22 మరియు ఈ హేతువు నిమిత్తము మీరు
పశ్చాత్తాపము పొందని యెడల మీకు ఆపద
వచ్చును. ఏలయనగా మీరు పశ్చాత్తాపము పొందని
యెడల, ఇదిగో ఈ గొప్ప పట్టణము మరియు
మన స్వాధీన దేశమందున్న, చుట్టూఉన్న
ఆగొప్ప పట్టణములన్నియు కూడ వాటియందు
మీరిక ఏమాత్రము స్థలము లేకుండునట్లు తీసి-
వేయబడును. ఏలయనగా ఇదిగో ఆయన
ఇదివరకు చేసియున్నట్టుగా మీ శత్రువులకు
వ్యతిరేకముగా నిలువగలుగుటకు ప్రభువు మీకు
శక్తిని అనుగ్రహించడు.
23 ఏలయనగా ఇదిగో ప్రభువు ఆవిధముగా
చెప్పుచున్నాడు, వారి పాపముల విషయమై
పశ్చాత్తాపము పొంది మరియు నామాటలకు చెవి-
యొగ్గిన వారికి తప్ప, నేను నా శక్తిని దుష్టులకు
లేక ఒకని కంటే ఎక్కువ ఇంకొకనికి చూపను.
కాబట్టి ఇప్పుడు నా సహోదరులారా మీరు
పశ్చాత్తాపము పొందని యెడల, మీ కంటే
లేమనీయులకు మేలుగా ఉండనని మీరు
గ్రహించవలెనని నేను కోరుచున్నాను.
24 ఏలయనగా ఇదిగో వారు మీ కంటే అధిక
నీతిమంతులు. ఏలయనగా వారు మీరు పొందిన
ఆగొప్ప జ్ఞానమునకు వ్యతిరేకముగా పాపము
చేసియుండలేదు. కాబట్టి ప్రభువు వారికి కనికరము
కలిగియుండును. అవును మీరు పశ్చాత్తాపము
పొందితేనే తప్ప, మీరు పూర్తిగా నాశనము చేయ-
బడినప్పుడు కూడ ఆయన వారి దినములను
పొడిగించును మరియు వారి సంతానమును వృద్ధి
చేయును.
25 అవును మీ మధ్య వచ్చిన ఆ గొప్ప
అసహ్యమును బట్టి మీకు ఆపద మరియు మీరు
దానికి, అవును గాడియాంటన్ చేత స్థాపించబడిన
ఆరహస్య ముఠాకు మిమ్ములను ఐక్యపరచుకొని-
యున్నారు.
26 అవును మీహృదయములలోనికి ప్రవేశించుటకు
మీరు అనుమతించిన మీ మిక్కిలి గొప్ప ధనమును
బట్టి, మంచిదైన దాని కంటే దూరముగా మిమ్ములను
పైకెత్తిన ఆ గర్వమును బట్టి మీకు ఆపద వచ్చును.
27 అవును మీ దుర్మార్గము మరియు అసహ్యము-
లను బట్టి మీకు ఆపద.

28 మరియు మీరు పశ్చాత్తాపము పొందితేనే తప్ప మీరు నశించెదరు. అవును మీ దేశములు కూడ మీనుండి తీసివేయబడును మరియు మీరు భూముఖము నుండి నాశనము చేయబడుదురు.

29 ఇదిగో ఇప్పుడు ఈక్రియలు జరుగునని నేనే చెప్పుటలేదు. ఏలయనగా నేను ఈ సంగతులను ఎరిగినది నాకు నేనుగా కాదు, కానీ ఇదిగో ప్రభువైన దేవుడు వాటిని నాకు తెలియజేసియున్నాడు, కావున ఈ సంగతులు సత్యమని నేనెరుగుదును. కాబట్టి అవి జరుగునని నేను సాక్ష్యమిచ్చుచున్నాను.

## అధ్యాయము 8

*చెడు న్యాయాధిపతులు జనులను నీఫైకి వ్యతిరేకముగా రెచ్చగొట్టుటకు ప్రయత్నింతురు—అబ్రాహాము, మోషే, జీనోస్, జీనోక్, ఎజియాసు, యెషయా, యిర్మీయా, లీహై; మరియు నీఫై అందరు క్రీస్తును గూర్చి సాక్ష్యమిచ్చిరి—ప్రేరేపణ ద్వారా నీఫై ముఖ్య న్యాయాధిపతి యొక్క హత్యను ప్రకటించును. సుమారు క్రీ. పూ. 23—21. సం.*

మరియు ఇప్పుడు ఇది జరిగెను నీఫై ఈ మాటలను చెప్పినప్పుడు ఇదిగో న్యాయాధిపతులైన గాడియాంటన్ యొక్క రహస్య ముఠాకు కూడ చెందిన మనుష్యులు అక్కడుండిరి; మరియు వారు కోపముగా ఉండి మరియు అతనికి వ్యతిరేకముగా జనులకు ఇట్లు చెప్పుచూ వారు కేకవేసిరి: అతడు చేసిన నేరమును బట్టి, అతడు శిక్షావిధి పొందునట్లు మీరెందుకు ఈ మనుష్యుని పట్టుకొనరు మరియు అతనిని ముందుకు తీసుకొనిరారు?

2 మీరెందుకు ఈ మనుష్యుని చూచి మరియు ఈ జనులకు మరియు మన చట్టమునకు వ్యతిరేకముగా దూషించుచున్న అతనిని వినుచున్నారు?

3 ఏలయనగా ఇదిగో, వారి చట్టము యొక్క చెడుతనమును గూర్చి నీఫై వారితో మాట్లాడియుండెను. అవును నీఫై అనేక వాక్యములను మాట్లాడెను అవి వ్రాయబడలేవు మరియు దేవుని యొక్క ఆజ్ఞలకు వ్యతిరేకమైన దేదియూ అతడు మాట్లాడలేదు.

4 మరియు అతడు వారి రహస్యమైన అంధకార క్రియలనుగూర్చి వారితో స్పష్ఠముగా మాట్లాడెను, కాబట్టి ఆ న్యాయాధిపతులు అతనితో కోపముగానుండిరి. అయినప్పటికిని వారు తమ స్వంత చేతులను అతనిపై ఉంచుటకు ధైర్యము చేయలేదు. ఏలయనగా వారు వారికి వ్యతిరేకముగా కేకవేయుదురేమోనని వారు జనులకు భయపడిరి.

5 కాబట్టి వారు ఇట్లు చెప్పుచూ జనులకు కేకవేసిరి: మనకు వ్యతిరేకముగా దూషించుటకు ఈ మనుష్యుని మీరెందుకు అనుమతించుచున్నారు? ఏలయనగా ఇదిగో అతడు ఈ జనులందరిని నాశనమునకు కూడ, అవును మరియు ఈ మన గొప్ప పట్టణములు మననుండి తీసివేయబడునని మనము వాటి యందు ఎట్టి స్థలము కలిగియుండమని కూడ ఖండించుచున్నాడు.

6 మరియు ఇప్పుడు ఇది అసాధ్యమని మనమెరుగుదుము. ఏలయనగా ఇదిగో మనము శక్తి వంతులము మరియు మన పట్టణములు గొప్పవి, కాబట్టి మన శతృవులు మనపైన ఎట్టి శక్తి పొందలేరు.

7 మరియు ఇది జరిగెను ఆ విధముగా వారు నీఫైకి వ్యతిరేకముగా జనులను కోపమునకు పురిగొల్పిరి మరియు వారి మధ్య వివాదములను లేపిరి. ఏలయనగా అక్కడ ఇట్లు కేక వేసిన వారు కొందరుండిరి. ఈ మనష్యుని ఒంటరిగా ఉంచుడి. ఏలయనగా అతడు ఒక మంచి మనుష్యుడు మరియు అతడు చెప్పిన ఆ సంగతులు మనము పశ్చాత్తాపము పొందితేనే తప్ప, నిశ్చయముగా జరుగును.

8 అవును ఇదిగో, అతడు మనకు సాక్ష్యమిచ్చిన సమస్త తీర్పులు మన పైన వచ్చును. ఏలయనగా అతడు మన దుర్ణీతులనుగూర్చి మనకు సరిగా సాక్ష్యమిచ్చియున్నాడని మనమెరుగుదుము మరియు ఇదిగో అవి అనేకము మరియు అతడు మన దుర్ణీతులను గూర్చి ఎంత బాగుగా ఎరుగునో మనకు జరుగనున్న అన్ని సంగతులను అంతగా అతడు ఎరుగును.

9 అవును మరియు ఇదిగో అతడు ఒక ప్రవక్త అయి ఉండని యెడల, అతడు ఆ సంగతులను గూర్చి సాక్ష్యమిచ్చియుండే వాడు కాడు.

10 మరియు ఇది జరిగెను నీఫైని నాశనము చేయుటకు కోరిన ఆ జనులు వారి భయమును బట్టి, వారు అతని పైన వారి చేతులుంచకుండునట్లు బలవంతము చేయబడిరి. కాబట్టి

వారిలో మిగిలిన వారు భయపడునంత మట్టుకు కొందరి కన్నులలో అతడు అనుగ్రహము సంపాదించి యున్నాడని చూచి అతడు తిరిగి వారితో మాట్లాడుటకు మొదలు పెట్టెను.

11 కాబట్టి అతడు వారితో ఇట్లు చెప్పుచూ అధికముగా మాట్లాడుటకు అతడు బలవంతము చేయబడెను. ఇదిగో నా సహోదరులారా దేవుడు ఒక మనుష్యునికి మోషేకు కూడ, ఎర్ర సముద్రము యొక్క జలములపైన కొట్టుటకు శక్తి ఇచ్చెనని మరియు అవి ఇటు-అటు విడిపోయెనని, ఎంతగాననగా మన పితరులైన ఇశ్రాయేలీయులు ఆరిన నేల గుండా వచ్చిరి; మరియు జలములు ఐగుప్తీయుల యొక్క సైన్యములపైన కమ్మెను మరియు వారిని మ్రింగి వేసెనని మీరు చదివి యుండలేదా?

12 మరియు ఇప్పుడు ఇదిగో దేవుడు ఈ మనుష్యునికి అట్టి శక్తిని ఇచ్చిన యెడల, అప్పుడు మీరెందుకు మీ మధ్య వాదించుకొనుచున్నారు; మరియు నేను మీరు పశ్చాత్తాపము పొందితేనే తప్ప, దాని ద్వారా మీ పైకి వచ్చు తీర్పులను గూర్చి నేను ఎరుగునట్లు ఆయన నాకు ఎట్టి శక్తిని ఇచ్చియుండలేదని చెప్పుచున్నారు.

13 కానీ ఇదిగో మీరు నామాటలను మాత్రమే నిరాకరించుటలేదు కానీ మన పితరుల చేత పలుకబడిన మాటలన్నిటినీ కూడ; మరియు అట్టి గొప్పశక్తి ఇవ్వబడిన ఈ మనుష్యుడు మోషే ద్వారా పలుకబడిన అతని మాటలు కూడ, అవును మెస్సీయ యొక్క రాకను గూర్చి అతడు పలికిన మాటలను మీరు నిరాకరించుచున్నారు.

14 అవును దేవుని యొక్క కుమారుడు రావలెనని అతడు సాక్ష్యము చెప్పలేదా? మరియు అతడు ఎట్లు అరణ్యమందు కంచు సర్పమునుపైకి ఎత్తినట్లు కూడ రానున్న ఆయనపైకి ఎత్తబడును.

15 మరియు ఆ సర్పము వైపు ఎంతమంది చూచెదరో అంతమంది జీవించుదురు. అట్లే ఎంత-మంది దేవుని యొక్క కుమారునివైపు నలిగిన ఒక ఆత్మ కలిగియుండి విశ్వాసముతో చూచెదరో నిత్యమైన ఆజీవమునకు కూడ జీవించుదురు.

16 మరియు ఇప్పుడు ఇదిగో మోషే ఒక్కడే ఈ సంగతులను గూర్చి సాక్ష్యమియ్యలేదు. కానీ అతని దినముల నుండి అబ్రాహాము యొక్క దినముల వరకు కూడ పరిశుద్ధ ప్రవక్తలందరు కూడ.

17 అవును మరియు ఇదిగో అబ్రాహాము అతని రాకను చూచెను; మరియు ఆనందముతో నిండెను మరియు సంతోషించెను.

18 అవును మరియు ఇదిగో నేను మీతో చెప్పు-చున్నాను. అబ్రాహాము మాత్రమే ఈ సంగతులను ఎరిగియుండ లేదు. కానీ దేవుని యొక్క క్రమము ద్వారా పిలువబడిన వారు అబ్రాహాము యొక్క దినములకు ముందు అనేకులుండిరి. అవును ఆయన కుమారుని యొక్క క్రమమును బట్టి కూడ; మరియు ఇది ఆయన రాకకు గొప్ప అనేక వేల సంవత్సరములకు ముందు విమోచన కూడ వారికి వచ్చునని జనులకు చూపబడవలెననియే.

19 మరియు ఇప్పుడు అబ్రాహాము యొక్క దినముల నుండి కూడ ఈ సంగతులను సాక్ష్య మిచ్చియుండిన అనేక ప్రవక్తలు కూడ ఉండి-యుండిరని మీరు ఎరుగవలెనని నేను కోరు-చున్నాను. అవును ఇదిగో ప్రవక్త జీనోస్ ధైర్యముగా సాక్ష్యమిచ్చెను, దాని నిమిత్తము అతడు సంహరింపబడెను.

20 మరియు ఇదిగో జీనోక్ కూడ మరియు ఎజియాసు కూడ మరియు యెషయా కూడ మరియు యిర్మీయా కూడ (యిర్మీయా యెరూషలేము యొక్క నాశనమును గూర్చి సాక్ష్యమిచ్చిన ప్రవక్త) మరియు ఇప్పుడు యిర్మీయా యొక్క మాటల ప్రకారము యెరూషలేము నాశనము చేయబడెనని మనము ఎరుగుదుము. ఓ అప్పుడు అతని ప్రవచనము ప్రకారము దేవుని యొక్క కుమారుడు ఎందుకు రాడు?

21 మరియు ఇప్పుడు మీరు యెరూషలేము నాశనము చేయబడినదని తిరస్కరింతురా? ములెక్ తప్ప, సిద్కియా యొక్క కుమారులందరు సంహరింపబడలేదని మీరు చెప్పుదురా? అవును మరియు సిద్కియా యొక్క సంతానము మనతో ఉన్నారని మరియు వారు యెరూషలేము యొక్క దేశము నుండి బయటికి తరిమివేయబడిరని మీరు చూచుట లేదా? కానీ ఇదిగో ఇదియే అంతయూ కాదు.

22 అతడు ఈ సంగతులను గూర్చి సాక్ష్య-మిచ్చెను, కావున మన పితరుడైన లీహై

యెరూషలేము నుండి బయటికి తరిమివేయబడెను.
నీఫై కూడ ఈ సంగతులను గూర్చి సాక్ష్యమిచ్చెను.
మరియు సుమారు మన పితరులందరు కూడ ఈ
సమయము వరకు క్రిందికి కూడ. అవును వారు
క్రీస్తు యొక్క రాకడను గూర్చి సాక్ష్యమిచ్చి
యుండిరి; మరియు ముందుకు చూచిరి; మరియు
రానున్న అతని దినమందు ఆనందించియుండిరి.
23 మరియు ఇదిగో ఆయనే దేవుడు మరియు
ఆయన వారితో ఉన్నాడు; మరియు వారు ఆయన
చేత విమోచింపబడిరని, ఆయన వారికి తనను
ప్రత్యక్షపరచుకొనెను; మరియు వారు రాబోవు
దాని నిమిత్తము ఆయనకు మహిమనిచ్చిరి.
24 మరియు ఇప్పుడు మీరు ఈసంగతులను
ఎరిగియున్నారని మరియు మీరు అబద్ధమాడితేనే
తప్ప, వాటిని కాదనలేరని చూచి దీనియందు
మీరు పాపము చేసియున్నారు. ఏలయనగా
మీరు పొందిన అన్ని అనేకమైన సాక్ష్యములు
ఉన్నప్పటికినీ, మీరు ఈ సంగతులన్నిటిని
తిరస్కరించియున్నారు. అవును అవి సత్య-
మైనవని ఒక సాక్ష్యముగా పరలోకమందున్న
వస్తువులు మరియు భూమియందున్న వస్తువు-
లన్నియు రెండును అన్ని వస్తువులను కూడ మీరు
పొందియున్నారు.
25 కానీ ఇదిగో మీరు సత్యమును తిరస్కరించి-
యున్నారు; మరియు మీ పరిశుద్ధ దేవునికి
వ్యతిరేకముగా తిరుగుబాటు చేసియున్నారు;
మరియు ఈ సమయమున కూడ ఎక్కడ ఏదియూ
చెరుపని మరియు ఎక్కడ అపవిత్ర మైనదేదియు
రాని పరలోకమందు మీకొరకు ఐశ్వర్యమును
కూర్చుకొనుటకు బదులుగా మీరు తీర్పు దినము-
నకు వ్యతిరేకముగా మీకొరకు ఉగ్రతను కుప్పగా
చేయుచున్నారు.
26 అవును ఈ సమయమున కూడ మీ హత్యలు
మరియు మీజారత్వము మరియు దుర్మార్గమును
బట్టి, నిత్య నాశనమునకు మీరు పండుచున్నారు.
అవును; మరియు మీరు పశ్చాత్తాపము పొందితేనే
తప్ప అది త్వరగా మీకు వచ్చును.
27 అవును ఇదిగో అది ఇప్పుడు మీద్వారముల
యొద్ద కూడ ఉన్నది. అవును మీరు న్యాయ-
పీఠము వద్దకు లోనికి వెళ్ళుడి; మరియు వెదకుడి
మరియు ఇదిగో మీ న్యాయాధిపతి హత్య చేయ-
బడియున్నాడు; మరియు అతడు అతని రక్త-
మందు పడియున్నాడు మరియు అతడు న్యాయ-
పీఠమందు కూర్చొనుటకు కోరుచున్న అతని
సహోదరుని చేత హత్య చేయబడియున్నాడు.
28 మరియు ఇదిగో వారిరువురు గాడియాంటన్
మరియు మనుష్యుల యొక్క ఆత్మలను నాశనము
చేయుటకు కోరు దుష్టకర్త అయిన, ఆ మీ రహస్య
ముఠాకు చెందియున్నారు.

## అధ్యాయము 9

*న్యాయపీఠము వద్ద ముఖ్య న్యాయాధిపతి మరణించియుండుట దూతలు కనుగొందురు—వారు చెరసాలలో వేయబడుదురు. మరియు తరువాత విడుదల చేయబడుదురు—సియాంటమ్‌ను హంతకునిగా నీఫై ప్రేరేపణ ద్వారా గుర్తించును—కొంతమంది ద్వారా నీఫై ఒక ప్రవక్తగా అంగీకరించబడును. సుమారు క్రీ. పూ. 23—21. సం.*

ఇదిగో ఇప్పుడు ఇది జరిగెను, నీఫై ఈ మాటలను
పలికినప్పుడు వారి మధ్యనున్న కొందరు
మనుష్యులు న్యాయపీఠము యొద్దకు పరుగెత్తిరి.
అవును అక్కడకు వెళ్ళిన వారు ఐదుగురు కూడ
ఉండిరి; మరియు వారు వెళ్ళుచూ వారి మధ్య వారు
అనుకొనిరి:
2 ఇదిగో ఇప్పుడు ఈ మనుష్యుడు ఒక
ప్రవక్తయో మరియు మనకు అట్టి ఆశ్చర్యకరమైన
సంగతులను ప్రవచించుటకు దేవుడు అతనిని
ఆజ్ఞాపించెనోలేదో మనము నిశ్చయముగా
ఎరిగెదము. ఇదిగో ఆయన ఆజ్ఞాపించి-
యుండెనని మనము విశ్వసించుట లేదు. అవును
అతడు ఒక ప్రవక్తయని మనము విశ్వసించుట
లేదు. అయినప్పటికిని ముఖ్య న్యాయాధిపతిని
గూర్చి అతడు చెప్పిన ఈ సంగతి సత్యమై
అతడు మరణించిన యెడల, అప్పుడు అతడు
పలికిన ఇతర మాటలు సత్యమైనవని మనము
విశ్వసించెదము.
3 మరియు ఇది జరిగెను వారు తమ బలమందు
పరుగెత్తిరి; మరియు న్యాయపీఠము వద్దకు లోనికి
వచ్చిరి; మరియు ఇదిగో ముఖ్య న్యాయాధిపతి
భూమి మీద పడియుండెను మరియు అతని రక్త-
మందు పడియుండెను.

4 మరియు ఇప్పుడు ఇదిగో వారు దీనిని చూచి-
నప్పుడు వారు మిక్కిలిగా ఆశ్చర్యము చెందిరి.
ఎంతగాననగా వారు నేలను పడిరి. ఏలయనగా
ముఖ్య న్యాయాధిపతిని గూర్చి నీఫై పలికిన
మాటలను వారు విశ్వసించియుండలేదు.
5 కానీ ఇప్పుడు వారు దానిని చూచినప్పుడు
వారు విశ్వసించిరి మరియు నీఫై పలికిన తీర్పు-
లన్నియు జనుల పైన వచ్చునేమోనను భయము
వారి పైన వచ్చెను. కాబట్టి వారు కంపించిరి
మరియు నేలకు పడిరి.
6 ఇప్పుడు న్యాయాధిపతి హత్య చేయబడి-
నప్పుడు వెంటనే—అతని సహోదరుని చేత
అతడు ఒక రహస్యపు ఉడుపు ద్వారా పొడువ-
బడెను మరియు అతడు పారిపోయెను; మరియు
సేవకులు పరుగెత్తిరి మరియు వారి మధ్య హత్యను
గూర్చిన కేక వేయుచూ జనులకు చెప్పిరి.
7 మరియు ఇదిగో జనులు న్యాయపీఠము
యొక్క స్థలమునకు తమను సమకూడుకొనిరి—
మరియు ఇదిగో వారి ఆశ్చర్యమునకు వారు భూమికి
పడిన ఆ ఐదుగురు మనుష్యులను చూచిరి.
8 మరియు ఇప్పుడు ఇదిగో నీఫై యొక్క తోట-
వద్ద సమకూడిన సమూహమును గూర్చి ఆ
జనులు ఏమియూ ఎరుగరు. కాబట్టి వారి మధ్య
వారు ఇట్లు చెప్పిరి. న్యాయాధిపతిని హత్య చేసిన-
వారు ఈ మనుష్యులే; మరియు వారు మన నుండి
పారిపోకుండునట్లు దేవుడు వారిని కొట్టియున్నాడు.
9 మరియు ఇది జరిగెను వారు వారిని పట్టుకొని;
మరియు వారిని కట్టి; మరియు వారిని చెరసాలలో
వేసిరి; మరియు న్యాయాధిపతి సంహరింపబడెనని
మరియు హంతకులు పట్టుకొనబడిరని మరియు
చెరసాలలో వేయబడిరని ఒక ప్రకటన అన్ని
వైపులా పంపబడెను.
10 మరియు ఇది జరిగెను, ఉదయమున జనులు
సంహరింపబడిన గొప్ప ముఖ్య న్యాయాధిపతి
యొక్క సమాధివద్ద దుఃఖించుటకు మరియు
ఉపవాసము చేయుటకు తమను సమావేశపరచు-
కొనిరి.
11 మరియు ఆ విధముగా ఇంకను నీఫై యొక్క
తోటవద్ద ఉండి మరియు అతని మాటలు వినిన ఆ
న్యాయాధిపతులు కూడ సమాధివద్ద సమకూడిరి.
12 మరియు ఇది జరిగెను, వారు జనుల
మధ్య ఇట్లు చెప్పుచూ విచారించిరి. అతడు
మరణించెనాయని ముఖ్య న్యాయాధిపతిని
గూర్చి విచారించుటకు పంపబడిన ఐదుగురు
ఎక్కడున్నారు? మరియు వారు బదులిచ్చి మరియు
చెప్పిరి. మీరు పంపియున్నారని మీరు చెప్పిన
ఈ అయిదుగురిని గూర్చి మేము ఎరుగము.
కానీ మేము చెరసాలలో వేసిన హంతకులైన
అయిదుగురు ఉన్నారు.
13 మరియు ఇది జరిగెను వారు తేబడవలెనని
న్యాయాధిపతులు కోరిరి; మరియు వారు
తేబడిరి మరియు ఇదిగో వారు పంపబడిన ఆ
అయిదుగురైయుండిరి మరియు ఇదిగో ఆ సంగతిని
గూర్చి తెలుసుకొనుటకు న్యాయాధిపతులు వారి
నుండి విచారించిరి; మరియు వారు చేసిన-
దంతయు వారికి ఇట్లు పలుకుచూ చెప్పిరి.
14 మేము పరుగెత్తి మరియు న్యాయపీఠము
యొక్క స్థలమునకు వచ్చితిమి; మరియు నీఫై
సాక్ష్యమిచ్చినట్లుగానేకూడ అన్నిసంగతులను
మేము చూచినప్పుడు మేము ఆశ్చర్యమొందితిమి.
ఎంతగాననగా మేము భూమిపై పడితిమి; మరియు
మేము మా ఆశ్చర్యము నుండి తేరుకొనినప్పుడు
ఇదిగో వారు మమ్ములను చెరసాల లోనికి వేసిరి.
15 ఇప్పుడు ఈ మనుష్యుని యొక్క విషయమై
అది చేసినదెవరో మేము ఎరుగము; మరియు
మేము కేవలము ఇంత మట్టుకు ఎరుగుదుము.
మేము పరుగెత్తి మరియు మీరు కోరిన ప్రకారము
వచ్చితిమి; మరియు ఇదిగో నీఫై యొక్క మాటల
ప్రకారము అతడు మరణించియుండెను.
16 మరియు ఇప్పుడు ఇది జరిగెను
న్యాయాధిపతులు విషయమును జనులకు
వివరించి; మరియు నీఫైకి వ్యతిరేకముగా బిగ్గరగా
కేకవేసి చెప్పిరి. ఇదిగో అతడు మనలను అతని
విశ్వాసమునకు మార్చగలుగునట్లు అతడు తనను
ఒక గొప్ప మనుష్యునిగా దేవుని చేత ఎన్నుకొన-
బడిన వానిగా మరియు ఒక ప్రవక్తగా ఉండుటకు
ఎత్తుకొనునట్లు ఈ నీఫై ఒక మనుష్యునితో
న్యాయాధిపతిని సంహరించుటకు మరియు
అప్పుడు అతడు దానిని మనకు ప్రకటించుటకు
అంగీకరించియున్నాడని మనము ఎరుగుదుము.
17 మరియు ఇప్పుడు ఇదిగో మనము ఈ
మనుష్యుని కనిపెట్టెదము; మరియు అతడు

తన తప్పును ఒప్పుకొనును మరియు ఈ న్యాయాధిపతి యొక్క నిజమైన హంతకుని మనకు తెలియజేయును.

18 మరియు ఇది జరిగెను సమాధి యొక్క దినమున ఆ ఐదుగురు విడుదల చేయబడిరి. అయినప్పటికిని నీఫైకి వ్యతిరేకముగా పలికిన మాటల యందు వారు న్యాయాధిపతులను గద్దించిరి మరియు వారితో ఒకరి తరువాత ఒకరు వాదించిరి, ఎంతగాననగా వారు వారిని బంగ-పరచిరి.

19 అయినప్పటికినీ వారు నీఫై తీసుకొనబడి మరియు కట్టబడి మరియు సమూహము ముందుకు తేబడునట్లు చేసిరి మరియు వారు అతనిని మరణమునకు నేరారోపణ చేయగలుగునట్లు వారు అతనిని అడ్డుకొనునట్లు వారు అతనిని అనేక విధములుగా ప్రశ్నించుటకు మొదలుపెట్టిరి.

20 మరియు అతనితో చెప్పిరి. నీవు కపటపు వ్యక్తివి. ఈ హత్యను చేసిన మనిషి ఎవరు? ఇప్పుడు మాకు చెప్పుము; మరియు నీ తప్పును ఒప్పుకొనుము మరియు ఇదిగో ఇక్కడ ధన-మున్నది మరియు నీవు మాకు చెప్పిన యెడల; మరియు నీవు అతనితో చేసిన ఒప్పందమును ఒప్పుకొనిన యెడల, మేము నీకు నీ ప్రాణమును కూడ అనుగ్ర హించెదమని చెప్పిరి.

21 కానీ నీఫై వారితో చెప్పెను: ఓ మూర్ఖులైన మీరు హృదయమందు సున్నతి లేని మీరు గృడ్డి-వారైన మీరు మరియు మెడబిరుసు జనులైన మీరు పాపము యొక్క ఈ మీ మార్గమందు ఎంత కాలము ప్రభువైన మీదేవుడు అనుమతించునో మీరు ఎరుగుదురా?

22 ఓ మీరు పశ్చాత్తాపము పొందితేనే తప్ప, ఈ సమయమున మీకొరకు ఎదురు చూచుచున్న గొప్ప నాశనమును బట్టి, మీరు బిగ్గరగా ఏడ్చి మరియు దుఃఖించుటకు మొదలు పెట్టవలసి-యున్నది.

23 ఇదిగో మన ముఖ్య న్యాయాధిపతి సీజొరమ్‌ను అతడు హత్య చేయవలెనని ఒక మనుష్యునితో అంగీకరించియున్నానని మీరు చెప్పుచున్నారు. కానీ ఇదిగో నేను మీతో చెప్పు-చున్నాను. ఈ సంగతిని గూర్చి మీరు తెలుసు-కొనగలుగునట్లు, అవును మీ మధ్యనున్న దుర్మార్గము అసహ్యములను గూర్చి నేను ఎరిగి యున్నానని మీకు ఒక సాక్ష్యముగా కూడ నేను మీకు సాక్ష్యమిచ్చియున్నాను. కాబట్టి ఇది జరిగెనని నేను మీతో చెప్పుచున్నాను.

24 మరియు నేను దీనిని చేసియున్నాను. కాబట్టి అతడు ఈ పనిని చేయవలెనని ఒక మనుష్యునితో నేను అంగీకరించియున్నానని మీరు చెప్పుచున్నారు. అవును నేను మీకు ఈ సూచనను చూపితిని. కావున మీరు నాతో కోపముగానున్నారు; మరియు నన్ను నాశనము-చేయుటకు కోరుచున్నారు.

25 మరియు ఇప్పుడు ఇదిగో నేను మీకు ఇంకొక సూచనను చూపెదను; మరియు మీరు ఈ విషయమందు నన్ను నాశనముచేయుటకు ప్రయత్నించెదరేమో చూచెదను.

26 ఇదిగో నేను మీతో చెప్పుచున్నాను. సీజొరమ్ యొక్క సహోదరుడైన సియాంతము యొక్క ఇంటికి వెళ్ళుడి మరియు అతనితో చెప్పుడి.

27 ఈ జనులను గూర్చి అంత అధిక కీడును ప్రవచించుచున్న కపటపు ప్రవక్త నీఫై నీ సహోదరుడైన సీజొరమ్‌ను హత్య చేయుట-యందు నీతో అంగీకరించియున్నాడా?

28 మరియు ఇదిగో లేదు అని అతడు మీతో చెప్పును.

29 మరియు మీరు అతనితో చెప్పుదురు. నీవు నీ సహోదరునిని హత్య చేసియున్నావా?

30 మరియు అతడు భయముతో నిలువ బడును; మరియు ఏమి చెప్పవలెనో తెలియకుండును; మరియు ఇదిగో అతడు మీకు కాదనును మరియు అతడు ఆశ్చర్యపోయినట్లు అతడు చేయును, అయినప్పటికినీ అతడు నిర్దోషియని అతడు మీకు ప్రకటించును.

31 కానీ ఇదిగో మీరు అతని పరీక్షించెదరు; మరియు అతని అంగీ యొక్క అంచుల పైన మీరు రక్తమును కనుగొందురు.

32 మరియు మీరు దీనిని చూచిన్నప్పుడు మీరు చెప్పుడి, ఈ రక్తము ఎక్కడ నుండి వచ్చెను? ఇది నీ సహోదరుని యొక్క రక్తమని మేమెరుగమా?

33 మరియు అప్పుడు అతడు వణకును; మరియు మరణము అతనిపై వచ్చినట్లు కూడ పాలిపోయి కనబడును.

34 మరియు అప్పుడు మీరు చెప్పెదరు: నీ ముఖము పైన వచ్చిన ఈ భయము మరియు ఈ పాలిపోవుటను బట్టి, ఇదిగో నీవు దోషివని మేము ఎరుగుదుము.

35 మరియు అప్పుడు మరి గొప్పదైన భయము అతని పైన వచ్చును; మరియు అప్పుడు అతడు మీ ముందు ఒప్పుకొనును మరియు ఈ హత్య అతడు చేసియున్నాడని ఇక ఏ మాత్రము కాదనడు.

36 మరియు అప్పుడు అది దేవుని యొక్క శక్తి ద్వారా నాకు ఇవ్వబడితే తప్ప, ఆ విషయమును గూర్చి నీఫైయను నేను ఏమియూ ఎరుగనని అతడు మీతో చెప్పును; మరియు అప్పుడు నేను ఒక నిజాయితీ గల మనుష్యుడనని మరియు నేను దేవుని నుండి మీ యొద్దకు పంపబడితినని మీరు తెలుసుకొందురు.

37 మరియు ఇది జరిగెను వారు వెళ్ళి మరియు నీఫై వారితో చెప్పినట్లుగా కూడ చేసిరి; మరియు ఇదిగో అతడు చెప్పిన మాటలు సత్యము. ఏలయనగా ఆ మాటల ప్రకారమే అతడు కాదనెను మరియు ఆ మాటల ప్రకారమే కూడ అతడు ఒప్పుకొనెను.

38 మరియు అతడు తానే వాస్తవముగా హంతకుడనని ఋజువు చేయబడుటకు అతడు తేబడెను. ఎంతగాననగా ఆ ఐదుగురు విడిపించ-బడిరి మరియు నీఫై కూడ.

39 మరియు నీఫై యొక్క మాటల పైన విశ్వసించిన నీఫైయులలో కొందరుండిరి; మరియు ఆ ఐదుగురి యొక్క సాక్ష్యమును బట్టి, విశ్వసించిన కొందరు కూడ ఉండిరి. ఏలయనగా వారు చెరసాల యందున్నప్పుడు వారు పరివర్తన చెందియుండిరి.

40 మరియు ఇప్పుడు నీఫై ఒక ప్రవక్తయని చెప్పిన కొందరు జనుల మధ్య ఉండిరి.

41 మరియు ఇట్లు చెప్పిన ఇతరులుండిరి. ఇదిగో అతడు దేవుడైయున్నాడు. ఏలయనగా అతడు ఒక దేవుడైతేనే తప్ప, సంగతులన్నిటిని అతడు ఎరుగజాలడు. ఏలయనగా ఇదిగో అతడు మన హృదయముల యొక్క తలంపులను మనకు చెప్పియున్నాడు; మరియు అతడు మనకు సంగతులను చెప్పియున్నాడు; మరియు మన ముఖ్య న్యాయాధిపతి యొక్క వాస్తవమైన హంతకునిని మన జ్ఞానమునకు కూడ అతడు తెచ్చియున్నాడు.

## అధ్యాయము 10

*ఆ ప్రభువు నీఫైకి ముద్రవేయు అధికారము ఇచ్చును — అతడు భూమి పైన మరియు పరలోకమందు కట్టుటకు మరియు విప్పుటకు అధికారము పొందును — అతడు జనులకు పశ్చాత్తాపము పొందుటకు లేక నశించుటకు ఆజ్ఞాపించును — ఆత్మ సమూహము నుండి సమూహమునకు అతనిని కొనిపోవును. సుమారు క్రీ. పూ. 21—20. సం.*

మరియు ఇది జరిగెను, అక్కడ జనుల మధ్య ఒక చీలిక లేచెను. ఎంతగాననగా వారు ఇటు-అటు చీలిపోయిరి; మరియు వారి మధ్య అతడు నిలిచి-యుండగా నీఫైని ఒంటరిగా వదలి వారి మార్గముల యందు వెళ్ళిరి.

2 మరియు ఇది జరిగెను, ప్రభువు అతనికి చూపిన సంగతుల పైన మననము చేయుచూ నీఫై తన స్వంత ఇంటివైపు తన మార్గమున వెళ్ళెను.

3 మరియు ఇది జరిగెను అతడు ఆవిధముగా మననము చేయుచుండగా—నీఫైయుల జనుల యొక్క దుర్మార్గము వారి రహస్యమైన అంధకారపు క్రియలు మరియు వారి హత్యలు మరియు వారి దోచుకొనుటను మరియు వారి సమస్త విధము-లైన దుర్ణీతులను బట్టి అధికముగా కృంగెను— మరియు ఇది జరిగెను అతడు ఆ విధముగా అతని హృదయమందు మననము చేయుచుండగా, ఇదిగో ఒక స్వరము అతనికి ఇట్లు చెప్పుచూ వచ్చెను.

4 నీఫై నీవు చేసిన క్రియల నిమిత్తము నీవు ధన్యుడవు. ఏలయనగా నేను నీకు ఇచ్చిన వాక్యమును ఈ జనులకు నీవు అలసట లేక ఎట్లు ప్రకటించియున్నావో నేను చూచి యున్నాను; మరియు నీవు వారికి భయపడలేదు మరియు నీ స్వంత ప్రాణమును కోరియుండలేదు, కానీ నా చిత్తమును మరియు నా ఆజ్ఞలను నెరవేర్చుటకు కోరి యుంటివి.

5 మరియు ఇప్పుడు నీవు దీనిని ఎట్టి అలసట చెందక చేసియున్నావు, కాబట్టి ఇదిగో నేను నిన్ను నిరంతరము ఆశీర్వదించెదను; మరియు నేను మాట యందు మరియు చేత యందు విశ్వాస-మందు మరియు క్రియల యందు నిన్ను బలవంతునిగా చేయుదును. అవును నీ మాట

ప్రకారము అన్ని సంగతులు నీకు చేయబడును కూడ. ఏలయనగా నా చిత్తమునకు వ్యతిరేకమైన దానిని నీవు అడుగవు.
6 ఇదిగో నీవు నీఫైవి మరియు నేను నీ దేవుడనై యున్నాను. ఇదిగో ఈ జనుల యొక్క దుర్మార్గమును బట్టి, నీవు ఈ జనుల పైన అధికారము కలిగి యుందువు మరియు భూమిని కరవుతో మరియు వ్యాధితో మరియు నాశనముతో కొట్టుదువని నా దూతల సముఖమందు నేను దానిని నీకు ప్రకటించుచున్నాను.
7 ఇదిగో నేను నీకు అధికారమిచ్చుచున్నాను. నీవు భూమి పైన దేనిని ముద్రవేయుదువో, అది పరలోకమందు ముద్రవేయబడును మరియు నీవు భూమి పైన దేనిని విప్పుదువో, అది పరలోక-మందు విప్పబడును; మరియు ఆ విధముగా నీవు ఈ జనుల మధ్య అధికారము కలిగియుందువు.
8 మరియు ఆ విధముగా అది రెండింటిగా విడి-పోవలెనని నీవు ఈ దేవాలయమునకు చెప్పిన యెడల అది చేయబడును.
9 మరియు నీవు క్రిందికి పడియుండుము; మరియు నున్నగా అగుమని నీవు ఈ పర్వతము-నకు చెప్పిన యెడల అది చేయబడును.
10 మరియు ఇదిగో దేవుడు ఈ జనులను కొట్టు-నని నీవు చెప్పిన యెడల అది జరుగును.
11 మరియు ఇప్పుడు ఇదిగో నీవు వెళ్ళి మరియు మీరు పశ్చాత్తాపము పొందితేనే తప్ప, నాశనము-నకు కూడ మీరు కొట్టబడుదురని సర్వశక్తి-మంతుడైన ప్రభువైన దేవుడు ఆలాగు చెప్పుచున్నాడని ఈ జనులకు ప్రకటించుమని నేను నిన్ను ఆజ్ఞాపించుచున్నాను.
12 మరియు ఇదిగో ఇప్పుడు ఇది జరిగెను ప్రభువు నీఫైతో ఈ మాటలను చెప్పినప్పుడు అతడు ఆగెను మరియు అతని స్వంత ఇంటికి వెళ్ళ లేదు. కాని దేశము యొక్క ముఖము పైన చెదిరిన సమూహముల యొద్దకు తిరిగి వెళ్ళెను మరియు వారు పశ్చాత్తాపము పొందని యెడల, వారి నాశనమును గూర్చి అతనికి చెప్పబడిన ప్రభువు యొక్క వాక్యము వారికి ప్రకటించుటకు మొదలుపెట్టెను.
13 ఇప్పుడు ఇదిగో ముఖ్య న్యాయాధిపతి యొక్క మరణమును గూర్చి వారికి చెప్పుట యందు నీఫై చేసిన ఆ గొప్ప అద్భుత కార్య-మున్నప్పటికిని వారి హృదయములను వారు కఠినపరచుకొనిరి; మరియు ప్రభువు యొక్క వాక్యములను ఆలకించలేదు.
14 కాబట్టి నీఫై వారికి ప్రభువు యొక్క వాక్యమును ఇట్లు చెప్పుచూ ప్రకటించెను. మీరు పశ్చాత్తాపము పొందితేనే తప్ప, ప్రభువు ఆలాగు చెప్పుచున్నాడు, మీరు నాశనమునకు కూడ కొట్ట-బడుదురు.
15 మరియు ఇది జరిగెను నీఫై వారికి వాక్యమును ప్రకటించినప్పుడు, ఇదిగో వారింకను వారి హృదయములను కఠినపరచుకొనిరి; మరియు అతని మాటలను ఆలకించకుండిరి. కాబట్టి వారు అతనికి వ్యతిరేకముగా దూషించిరి; మరియు వారు అతనిని చెరసాలలోనికి పడవేయునట్లు అతని పైన వారి చేతులుంచుటకు ప్రయత్నించిరి.
16 కానీ ఇదిగో దేవుని యొక్క శక్తి అతనితో ఉండెను; మరియు అతనిని చెరసాలలోనికి వేయుటకు వారతనిని తీసుకొన లేకపోయిరి. ఏలయనగా అతడు ఆత్మ చేత తీసుకొనబడెను మరియు వారి యొక్క మధ్య నుండి దూరముగా కొనిపోబడెను.
17 మరియు ఇది జరిగెను సమూహము నుండి సమూహమునకు దేవుని యొక్క వాక్యమును ప్రకటించుచూ అతడు దానిని వారందరికీ ప్రకటించియుండి లేక జనులందరి మధ్య దానిని ముందుకు పంపు వరకు కూడ ఆ విధముగ అతడు ఆత్మ యందు ముందుకు వెళ్ళెను.
18 మరియు ఇది జరిగెను వారు అతని మాట-లను ఆలకించలేదు; మరియు వారి మధ్య వివాదములుండుటకు మొదలాయెను. ఎంతగా-ననగా వారు తమకు వ్యతిరేకముగా విభజింపబడి-యుండిరి; మరియు ఒకని నొకడు ఖడ్గముతో సంహరించుట మొదలుపెట్టిరి.
19 మరియు ఆ విధముగా నీఫై యొక్క జనుల పైన న్యాయాధిపతుల పరిపాలన యొక్క డెబ్బది ఒకటవ సంవత్సరము ముగిసెను.

## అధ్యాయము 11

*వారి యుద్ధమును ఒక కరువుతో మార్చుటకు నీఫై ప్రభువును ఒప్పించును—అనేక జనులు*

*నశింతురు—వారు పశ్చాత్తాపము పొందుదురు; మరియు నీఫై వర్షము కొరకు ప్రభువును బ్రతిమాలుకొనును—నీఫై మరియు లీహై అనేక ప్రకటనలను పొందుదురు — గాడియాంటన్ బందిపోటులు దేశమందు తమను బలముగా స్థాపించుకొందురు. సుమారు క్రీ. పూ. 20—6. సం.*

మరియు ఇప్పుడు న్యాయాధిపతుల పరిపాలన యొక్క డెబ్బది రెండవ సంవత్సరమందు ఇది జరిగెను వివాదములు ఎక్కువాయెను. ఎంతగా-ననగా సమస్త దేశమంతటా నీఫై యొక్క జను-లందరి మధ్య యుద్ధములుండెను.

2 మరియు నాశనము మరియు దుర్మార్గము యొక్క ఈ క్రియను కొనసాగించిన వారు ఆ బందిపోటుల యొక్క ఈ రహస్య ముఠాయే; మరియు ఈ యుద్ధము ఆ సంవత్సరమంతయు కొనసాగెను; మరియు డెబ్బది మూడవ సంవత్సరమందు కూడ అది కొనసాగెను.

3 మరియు ఇది జరిగెను ఈ సంవత్సరమందు నీఫై ప్రభువునకు ఇట్లు చెప్పుచూ మొర పెట్టెను:

4 ఓ ప్రభువా ఈ జనులు ఖడ్గము చేత నాశనము చేయబడునట్లు అనుమతించకుము. కానీ ఓ ప్రభువా దానికి మించి వారి దేవుడైన ప్రభువు యొక్క జ్ఞాపకమందు వారిని పురికొలుపుటకు దేశమందు ఒక కరువును ఉండనిమ్ము; మరియు బహుశ వారు పశ్చాత్తాపము పొంది మరియు నీ వైపు తిరుగుదురు.

5 మరియు నీఫై యొక్క మాటల ప్రకారము అది అట్లు చేయబడెను; మరియు దేశము పైన నీఫై యొక్క జనులందరి మధ్య ఒక గొప్ప కరువుండెను మరియు ఆ విధముగా డెబ్బది నాలుగవ సంవత్సరమందు కరువు కొనసాగెను; మరియు ఖడ్గము చేతనైన నాశనము యొక్క క్రియ మానెను కానీ కరువు చేత తీవ్రమాయెను.

6 మరియు నాశనము యొక్క ఈ క్రియ డెబ్బది అయిదవ సంవత్సరమందు కూడ కొనసాగెను. ఏలయనగా భూమి మొత్త బడెను అది ఎండి-పోయెను; మరియు ధాన్యము యొక్క ఋతువు నందు ధాన్యమును పండించ లేదు; మరియు నీఫైయుల మధ్యనున్నట్లే లేమనీయుల మధ్య కూడ సమస్త భూమి మొత్తబడెను. అందుచేత వారు మొత్తబడి దేశము యొక్క అధిక దుర్మార్గ మైన భాగములందు వారు వేలలో నశించిరి.

7 మరియు ఇది జరిగెను, వారు కరువు చేత నశించబోవుచున్నారని జనులు చూచి; మరియు వారి దేవుడైన ప్రభువును వారు జ్ఞాపకము చేసు-కొనుటకు మొదలుపెట్టిరి; మరియు వారు నీఫై యొక్క మాటలను జ్ఞాపకము చేసుకొనుటకు మొదలుపెట్టిరి.

8 మరియు ఇదిగో నీవు దేవుని యొక్క మనుష్యుడవని మేమెరుగుదుము; మరియు కావున మా నాశనమును గూర్చి నీవు చెప్పిన మాటలన్నియు నెరవేరకుండునట్లు ఆయన ఈ కరవును మా నుండి దూరముగా త్రిప్పివేయునట్లు మన దేవుడైన ప్రభువునకు మొరపెట్టుమని వారు నీఫైకి చెప్పవలెనని జనులు వారి ముఖ్య న్యాయాధిపతులు మరియు వారి నాయకులను బ్రతిమాలుకొనుటకు మొదలుపెట్టిరి.

9 మరియు ఇది జరిగెను కోరబడిన మాటల ప్రకారము న్యాయాధిపతులు నీఫైకి చెప్పిరి; మరియు ఇది జరిగెను జనులు పశ్చాత్తాపము పొందిరని మరియు గోనెపట్ట యందు తమను తగ్గించుకొనిరని నీఫై చూచినప్పుడు అతడు ప్రభువునకు ఇట్లు చెప్పుచూ తిరిగి మొరపెట్టెను.

10 ఓ ప్రభువా ఇదిగో ఈ జనులు పశ్చాత్తాపము పొందిరి; మరియు వారి మధ్య నుండి గాడియాంటన్ యొక్క ముఠాను దూరముగా వారు తుడిచి వేసియున్నారు, ఎంతగాననగా వారిక లేకుండా పోయిరి; మరియు వారి రహస్య ప్రణాళికలను భూమి యందు వారు దాచివేసి యున్నారు.

11 ఇప్పుడు ఓ ప్రభువా వారి ఈ తగ్గింపును బట్టి, నీవు నీకోపమును త్రిప్పివేయవా; మరియు నీ కోపమును నీవు ఇప్పటికే నాశనము చేసిన ఆ దుర్మార్గులైన మనుష్యుల యొక్క నాశనమందు శాంతించునట్లు చేయవా.

12 ఓ ప్రభువా నీవు నీ కోపమును, అవును నీ ఉగ్రమైన కోపమును త్రిప్పివేయవా; మరియు ఈ కరువు ఈ దేశమందు ఆగునట్లు చేయవా.

13 ఓ ప్రభువా, నీవు నాకు ఆలకించవా; మరియు అది నామాటల ప్రకారము చేయబడునట్లు చేయవా; మరియు ఆమె తన ఫలమును మరియు

ధాన్యము యొక్క ఋతువు నందు తన
ధాన్యమును పండించునట్లు భూమి యొక్క
ముఖముపైకి వర్షమును ముందుకు పంపించవా.
14 ఓ ప్రభువా, ఖడ్గము యొక్క వ్యాధి
మానునట్లు అక్కడ ఒక కరువు ఉండనిమ్ము
అని నేను చెప్పినప్పుడు నీవు నా మాటలకు
ఆలకించితివి; మరియు ఈ సమయమున
కూడ నీవు నా మాటలకు ఆలకించెదవని నేను
ఎరుగుదును ఏలయనగా ఈ జనులు
పశ్చాత్తాపము పొందిన యెడల నేను వారిని
విడిచిపెట్టుదును అని నీవు చెప్పితివి.
15 అవును ఓ ప్రభువా మరియు వారికి వచ్చిన
కరువు మరియు వ్యాధి మరియు నాశనమును బట్టి,
వారు పశ్చాత్తాపము పొంది యున్నారని నీవు
చూచుచున్నావు.
16 మరియు ఇప్పుడు ఓ ప్రభువా నీవు నీ
కోపమును త్రిప్పివేయవా మరియు వారు నిన్ను
సేవించుదురేమో తిరిగి ప్రయత్నించవా? మరియు
అట్లయిన ఓ ప్రభువా నీవు చెప్పిన నీ మాటలను
బట్టి, నీవు వారిని ఆశీర్వదించ వచ్చును.
17 మరియు ఇది జరిగెను, డెబ్బది ఆరవ
సంవత్సరమందు ప్రభువు తన కోపమును జనుల
నుండి త్రిప్పివేసెను మరియు భూమి పైన వర్షము
పడునట్లు చేసెను. ఎంతగాననగా దాని ఫలము
యొక్క ఋతువు నందు ఆ ఫలమును అది
ఫలించెను; మరియు ఇది జరిగెను, దాని ధాన్యము
యొక్క ఋతువు నందు ఆ ధాన్యమును అది
పండించెను.
18 మరియు ఇదిగో జనులు ఆనందించిరి;
మరియు దేవుని మహిమపరచిరి మరియు దేశము
యొక్క సమస్త ముఖము ఆనందముతో నిండెను;
మరియు వారిక ఏ మాత్రము నీఫైని నాశనము
చేయుటకు చూడలేదు. కానీ దేవుని నుండి
అతనికి గొప్ప శక్తి మరియు అధికారము ఇవ్వబడి
యుండిన ఒక గొప్ప ప్రవక్త మరియు ఒక
దైవజనునివలే అతనిని వారు గౌరవించిరి.
19 మరియు ఇదిగో లీహై అతని సహోదరుడు
నీతికి సంబంధించిన సంగతుల విషయమై అతనికి
లేశమైనను వెనుక లేడు.
20 మరియు ఆ విధముగా ఇది జరిగెను నీఫై
యొక్క జనులు దేశమందు తిరిగి వర్థిల్లుటకు
మొదలుపెట్టిరి; మరియు వారి పాడైన స్థలములను
పైకి కట్టుటకు మొదలుపెట్టిరి మరియు ఉత్తరము
వైపున మరియు దక్షిణము వైపున పడమటి
సముద్రము నుండి తూర్పు సముద్రమున దేశము
యొక్క సమస్త ముఖమును వారు కప్పువరకు
కూడ వర్థిల్లి మరియు వ్యాపించుటకు మొదలు
పెట్టిరి.
21 మరియు ఇది జరిగెను డెబ్బది ఆరవ
సంవత్సరము సమాధానమందు ముగిసెను;
మరియు డెబ్బది ఏడవ సంవత్సరము సమాధాన-
మందు ప్రారంభమాయెను; మరియు సమస్త
దేశమంతటా సంఘము వ్యాపించెను; మరియు
నీఫైయుల జనులలో అధిక భాగము మరియు
లేమనీయులు ఇద్దరు సంఘమునకు చెందిరి;
మరియు దేశమందు వారు మిక్కిలి అధికమైన
సమాధానము కలిగియుండిరి; మరియు ఆ
విధముగా డెబ్బది ఏడవ సంవత్సరము ముగిసెను.
22 మరియు ప్రవక్తల చేతి క్రింద ఉంచబడిన
బోధయొక్క అంశములను గూర్చిన కొద్ది
వివాదములు తప్ప, డెబ్బది ఎనిమిదవ సంవత్సర-
మందు కూడ వారు సమాధానము కలిగి యుండిరి.
23 మరియు డెబ్బది తొమ్మిదవ సంవత్సరమందు
అక్కడ ఎక్కువ కలహము ఉండుట మొదలాయెను.
కానీ ఇది జరిగెను, నీఫై మరియు లీహై మరియు
అనేక బయల్పాటులను ప్రతి రోజుపొందియుండి
సిద్ధాంతము యొక్క సత్యమైన అంశములను
గూర్చి ఎరిగిన వారి సహోదరులలో అనేకులు
జనులకు వారు బోధించిరి. ఎంతగాననగా వారి
కలహమునకు అదే సంవత్సరమందు వారు ఒక
ముగింపు చేసిరి.
24 మరియు ఇది జరిగెను, నీఫై యొక్క
జనులపైన న్యాయాధిపతుల పరిపాలన యొక్క
ఎనుబైయవ సంవత్సరమందు కొన్ని సంవత్సరము-
లకు ముందు లేమనీయుల యొద్దకు వెళ్ళిపోయి
మరియు వారిపై లేమనీయుల యొక్క పేరును
తీసుకొన్న నీఫై యొక్క జనుల నుండి అసమ్మతితో
వేరైన వారి యొక్క కొంత సంఖ్య మరియు
లేమనీయుల యొక్క మరియు లేమనీయుల యొక్క
వాస్తవమైన వంశస్థులై యుండి వారి చేత లేక
అసమ్మతీయుల చేత కోపమునకు రేపబడిన కొంత
సంఖ్య అక్కడ ఉండిరి. కాబట్టి తమ సహోదరు-
లతో వారు ఒక యుద్ధమును ప్రారంభించిరి.
25 మరియు వారు నరహత్య మరియు దోపిడిని

జరిగించిరి; మరియు అప్పుడు వారు పర్వతములలోనికి అరణ్యము మరియు రహస్య స్థలములలోనికి వారు కనుగొనబడ కుండునట్లు తమను దాచుకొనుచు ప్రతిదినము వారి సంఖ్యకు కలుపుకొనుచు వారి యొద్దకు ముందుకు వెళ్ళిన అసమ్మతీయులు అక్కడ ఉండగా వెనుకకు నడచుచుండిరి.

26 మరియు ఆ విధముగా సమయమందు అవును కొన్ని సంవత్సరముల కాలములోనే వారు కూడ బందిపోటుల యొక్క ఒక మిక్కిలి గొప్ప ముఠా అయ్యిరి; మరియు వారు గాడియాంటన్ యొక్క సమస్త రహస్య ప్రణాళికలను అన్వేషించిరి మరియు ఆ విధముగా వారు గాడియాంటన్ యొక్క బందిపోటులైరి.

27 ఇప్పుడు ఇదిగో ఈ బందిపోటులు గొప్ప నాశనమును అవును నీఫై యొక్క జనుల మధ్య మరియు లేమనీయుల యొక్క జనుల మధ్య గొప్ప నాశమును కూడ జరిగించిరి.

28 మరియు ఇది జరిగెను నాశనము యొక్క ఈ క్రియకు ఒక ఆపుదల ఉండుట అవసరమాయెను. కాబట్టి బందిపోటుల యొక్క ఈ ముఠాను వెతకుటకు మరియు వారిని నాశనము చేయుటకు వారు బలమైన మనుష్యుల యొక్క ఒక సైన్యమును అరణ్యములోనికి మరియు పర్వతములపైకి పంపిరి.

29 కానీ ఇదిగో ఇది జరిగెను అదే సంవత్సరమందు వారి స్వంత దేశములలోనికి కూడ వారు వెనుకకు తరుమబడిరి మరియు ఆ విధముగా నీఫై యొక్క జనులపైన న్యాయాధిపతుల పరిపాలన యొక్క ఎనభైయవ సంవత్సరము ముగిసెను.

30 మరియు ఇది జరిగెను ఎనుబది ఒకటవ సంవత్సరము యొక్క ప్రారంభమందు వారు తిరిగి బందిపోటుల యొక్క ఈ ముఠాకు వ్యతిరేకముగా ముందుకు వెళ్ళిరి; మరియు అనేకులను నాశనము చేసిరి; మరియు వారు కూడ అధిక నాశనముతో దర్శింపబడిరి.

31 మరియు వారు తిరిగి అరణ్యములోనుండి బయటికి మరియు పర్వతములనుండి బయటికి వారి స్వంత దేశములకు తిరిగి వెళ్ళుటకు పర్వతములు మరియు అరణ్యమును పట్టిన ఆ బందిపోటుల సంఖ్య యొక్క మిక్కిలి గొప్పతనమును బట్టి బలవంతము చేయబడిరి.

32 మరియు ఇది జరిగెను, ఈ సంవత్సరము ముగిసెను; మరియు బందిపోటులు ఇంకను ఎక్కువైరి మరియు బలముగా అయ్యిరి. ఎంతగానగా వారు నీఫైయుల యొక్క మరియు లేమనీయుల యొక్క కూడ సంపూర్ణ సైన్యములను ఎదిరించిరి; మరియు దేశము యొక్క సమస్త ముఖము పైన జనులందరికి గొప్ప భయము వచ్చునట్లు వారు చేసిరి.

33 అవును, ఏలయనగా వారు దేశము యొక్క అనేక భాగములను దర్శించిరి; మరియు వారికి గొప్ప నాశనమును జరిగించిరి. అవును అనేకులను చంపిరి మరియు ఇతరులను అవును; మరియు మరిముఖ్యముగా వారి స్త్రీలను మరియు వారి పిల్లలను అరణ్యములోనికి బందీలుగా కొనిపోయిరి.

34 ఇప్పుడు వారి దుర్నీతిని బట్టి జనులకు వచ్చిన ఈ గొప్ప కీడు వారి దేవుడైన ప్రభువు యొక్క జ్ఞాపకమందు తిరిగి వారిని పురిగొల్పెను.

35 మరియు ఆవిధముగా న్యాయాధిపతుల పరిపాలన యొక్క ఎనుబది ఒకటవ సంవత్సరము ముగిసెను.

36 మరియు ఎనుబది రెండవ సంవత్సరమందు వారు తిరిగి వారి దేవుడైన ప్రభువును మరచిపోవుటకు మొదలుపెట్టిరి; మరియు ఎనుబది మూడవ సంవత్సరమందు వారు దుర్నీతి యందు బలముగా ఎదుగుటకు మొదలుపెట్టిరి; మరియు ఎనుబది నాలుగవ సంవత్సరమందు వారు వారి మార్గములను సరిచేసుకొనలేదు.

37 మరియు ఇది జరిగెను, ఎనుబది అయిదవ సంవత్సరమందు వారు వారి గర్వమందు మరియు వారి దుర్మార్గమందు బలముగా మరియు బలముగా ఎదిగిరి; మరియు ఆ విధముగా వారు నాశనమునకు తిరిగి ఎదుగుచుండిరి.

38 మరిము ఆ విధముగా ఎనుబది అయిదవ సంవత్సరము ముగిసెను.

## అధ్యాయము 12

*మనుష్యులు అస్థిరులు మరియు మూర్ఖులు మరియు చెడు చేయుటకు వేగముగా ఉందురు—ప్రభువు తన జనులను గద్దించును—మనుష్యుల యొక్క శూన్యత దేవుని యొక్క శక్తితో పోల్చ-*

*బడినది—తీర్పు దినమందు మనుష్యులు నిత్య జీవము లేక నిత్య శిక్షను పొందెదరు. సుమారు క్రీ. పూ. 6. సం.*

మరియు ఆ విధముగా మనుష్య సంతానము యొక్క హృదయములు ఎంత అబద్ధమైనవో మరియు అస్థిరమో కూడ మనము చూడగలము. అవును ప్రభువు ఆయన యొక్క అపరిమితమైన గొప్పతనమందు, ఆయన యందు తమ నమ్మకమును ఉంచువారిని ఆశీర్వదించి మరియు వర్థిల్ల జేయునని మనము చూడగలము.

2 అవును మరియు ఆయన తన జనులను వర్థిల్ల జేయునప్పుడు, అవును వారి పొలములు వారి మందలు మరియు వారి గుంపుల యొక్క ఎదుగుదల యందు మరియు బంగారమందు మరియు వెండి యందు మరియు ప్రతిరకము మరియు రీతి యొక్క అన్నివిధములైన ప్రశస్థ వస్తువుల యందు వారి జీవములను వదలి పెట్టుచూ మరియు వారి శత్రువుల యొక్క చేతులలో నుండి వారిని బయటికి విడుదల చేయుచూ వారికి వ్యతిరేకముగా వారు యుద్ధములు ప్రకటించకుండునట్లు వారి శత్రువుల యొక్క హృదయములను మృదువు చేయుచూ, అవును క్లుప్తముగా ఆయన జనుల యొక్క క్షేమము మరియు సంతోషము నిమిత్తము సమస్తక్రియలు చేయుచూ ఆయన తన జనులను వర్థిల్లజేయునప్పుడు ఆ సమయము మనము చూడగలము. అవును వారు తమ హృదయములను కఠినపరచుకొని మరియు వారి దేవుడైన ప్రభువును మరచిపోయి మరియు పరిశుద్ధుని వారి పాదముల క్రింద త్రొక్కివేయు సమయము అప్పుడే—అవును మరియు ఇది వారి సుఖము మరియు వారి మిక్కిలి గొప్ప వర్థిల్లుటను బట్టి ఉన్నది.

3 మరియు ఆ విధముగా ప్రభువు తన జనులను అనేక శ్రమలతో గద్దించని యెడల అవును ఆయన వారిని మరణముతో మరియు భయముతో మరియు కరువుతో మరియు అన్ని విధములైన వ్యాధితో దర్శించని యెడల వారు ఆయనను జ్ఞాపకము ఉంచుకొనరు.

4 ఓ మనుష్యుల యొక్క సంతానము ఎంత మూర్ఖులు మరియు ఎంత వ్యర్థులు మరియు ఎంత చెడ్డ మరియు దయ్యపు సంబంధులు మరియు దుర్ణీతిని చేయుటకు ఎంత వేగముగాను మరియు మేలు చేయుటకు ఎంతో ఆలస్యముగాను, అవును దుష్టుని యొక్క మాటలు ఆలకించుటకు మరియు లోకము యొక్క వ్యర్థమైన వస్తువులపైన వారి హృదయములను ఉంచుటకు ఎంతో వేగముగా ఉన్నారు.

5 అవును గర్వమందు పైకెత్తబడుటకు ఎంత వేగము, అవును ఆడంబరములు పలుకుటకు మరియు దుర్ణీతియైన సమస్త విధములైన దానిని చేయుటకు ఎంతవేగము; మరియు వారి దేవుడైన ప్రభువును జ్ఞాపకము చేసుకొనుటకు మరియు ఆయన అలోచనలకు చెవిని ఇచ్చుటకు ఎంతో ఆలస్యము, అవును జ్ఞానము యొక్క మార్గములందు నడచుటకు ఎంతో ఆలస్యము.

6 ఇదిగో, వారిని సృష్టించిన వారి దేవుడైన ప్రభువు వారిని పరిపాలించి మరియు ప్రభుత్వము చేయవలెనని వారు కోరరు, వారి యెడల ఆయన గొప్ప మంచితనము మరియు ఆయన కనికరము ఉన్నప్పటికినీ వారు ఆయన ఆలోచనలను లెక్క చేయరు మరియు ఆయన వారిని నడిపించవలెనని వారు కోరరు.

7 ఓ మనుష్య సంతానము యొక్క శూన్యత ఎంత గొప్పది, అవును వారు నేల యొక్క ధూళి కంటే కూడ తక్కువైయున్నారు.

8 ఏలయనగా ఇదిగో, మన గొప్ప మరియు నిత్యదేవుని యొక్క ఆజ్ఞ చేత నేల యొక్క ధూళి వేరుగా విడివబడువరకు ఇటు-అటు కదలును.

9 అవును ఇదిగో, ఆయన స్వరమునకు కొండలు మరియు పర్వతములు వణకును మరియు కంపించును.

10 మరియు ఆయన స్వరము యొక్క శక్తి చేత అవి ముక్కలగును మరియు నున్నగా, అవును ఒక లోయవలే కూడ అగును.

11 అవును, ఆయన స్వరము యొక్క శక్తిచేత సమస్త భూమి కంపించును.

12 అవును, ఆయన స్వరము యొక్క శక్తిచేత పునాదులు సరిగా మధ్యకు కూడ కదలును.

13 అవును; మరియు కదలుము—అని ఆయన భూమితో చెప్పిన యెడల,—అది కదలును.

14 అవును అది దినమును అనేక గంటల పాటు పొడిగించునట్లు నీవు వెనుకకు వెళ్లెదవు—అని ఆయన భూమికి చెప్పిన యెడల అది చేయబడును.

15 మరియు ఆవిధముగా ఆయన మాట ప్రకారము భూమి వెనుకకు పోవును మరియు సూర్యుడు స్థిరముగా నిలిచియున్నట్లు అది మనుష్యునికి అనిపించును. అవును మరియు ఇదిగో ఇది అంతే ఏలయనగా నిశ్చయముగా కదలునది భూమియే మరియు సూర్యుడు కాదు.

16 మరియు ఇదిగో, నీవు ఎండిపొమ్ము—అని ఆయన గొప్పలోతు యొక్క జలములకు చెప్పిన యెడల కూడ—అది జరుగును.

17 ఇదిగో నీవు పైకి లేపబడుము మరియు పైకి వచ్చి మరియు అది పాతిపెట్ట బడునట్లు ఆ పట్టణము పైన పడుము—అని ఆయన ఈ పర్వతమునకు చెప్పిన యెడల—ఇదిగో అది జరుగును.

18 మరియు ఇదిగో ఒక మనుష్యుడు భూమి యందు ఒక నిధిని దాచివేసిన యెడల; మరియు—దానిని దాచివేసిన వాని యొక్క దుర్ణీతిని బట్టి అది శాపగ్రస్తమగుగాక—అని ప్రభువు చెప్పిన యెడల ఇదిగో అది శాపగ్రస్తమగును.

19 మరియు—ఈ సమయము నుండి ఇక ముందుకు మరియు మరెప్పటికిని ఏ మనుష్యుడును నిన్ను కనుగొనకుండునట్లు నీవు శాపగ్రస్తమగుము—అని ప్రభువు చెప్పిన యెడల—ఇదిగో ఏ మనుష్యుడు ఇకముందు మరియు ఎన్నటికినీ దానిని పొందడు.

20 మరియు ఇదిగో—నీ దుర్ణీతులను బట్టి, నీవు నిరంతరము శాపగ్రస్తుడవగుదువు—అని ప్రభవు ఒక మనుష్యునికి చెప్పిన యెడల—అది జరుగును.

21 మరియు—నీ దుర్ణీతులను బట్టి, నీవు నా సన్నిధి నుండి కొట్టి వేయబడుదువు—అని ప్రభువు చెప్పిన యెడల—అది అట్లగునట్లు ఆయన చేయును.

22 మరియు ఆయన దీనిని చెప్పు వానికి ఆపద. ఏలయనగా అది దుర్ణీతిని చేయువానికై యుండును; మరియు అతడు రక్షింపబడలేడు. కాబట్టి ఈ హేతువు నిమిత్తము మనుష్యులు రక్షింపబడునట్లు పశ్చాత్తాపము ప్రకటింపబడెను.

23 కాబట్టి పశ్చాత్తాపము పొంది మరియు వారి దేవుడైన ప్రభువు యొక్క స్వరమును ఆలకించు వారు ధన్యులు. ఏలయనగా రక్షింపబడు వారు వీరే.

24 మరియు వారి క్రియలను బట్టి, వారు కృప నిమిత్తము కృపకు పునఃస్థాపించబడునట్లు మనుష్యులు పశ్చాత్తాపము మరియు సత్క్రియలకు తేబడునట్లు దేవుడు తన గొప్ప సంపూర్ణతయందు అనుగ్రహించును గాక.

25 మరియు మనుష్యులందరు రక్షింపబడవలెనని నేను కోరుచున్నాను. కానీ ఆ గొప్ప మరియు అంత్యదినమందు బయటికి గెంటి వేయబడు, అవును ప్రభువు యొక్క సన్నిధి నుండి కొట్టి వేయబడు కొందరు అక్కడ ఉన్నారని మనము చదువుచున్నాము.

26 అవును మేలు చేసిన వారు నిత్యజీవమును పొందుదురు; మరియు కీడు చేసిన వారు నిత్య శిక్షను పొందుదురు—అని చెప్పిన వాక్యములు నెరవేర్చుచూ వారు అంతము లేని దౌర్భాగ్యము యొక్క ఒక స్థితికి అప్పగింపబడుదురు; మరియు అది అంతే ఆమేన్.

---

నీఫైయులకు లేమనీయుడైన సమూయేలు యొక్క ప్రవచనము.

*13 నుండి 15 అధ్యాయములు కలిగి యున్నది.*

---

## అధ్యాయము 13

*వారు పశ్చాత్తాపము పొందని యెడల నీఫైయుల యొక్క నాశనమును లేమనీయుడైన సమూయేలు ప్రవచించును—వారు మరియు వారి ధనము శపించబడినది—వారు ప్రవక్తలను తిరస్కరించి మరియు రాళ్ళతో కొట్టుదురు. అపవిత్రాత్మలతో చుట్టబడియుందురు; మరియు దుర్ణీతి చేయుట యందు సంతోషమును వెదకుదురు. సుమారు క్రీ.పూ. 6. సం.*

మరియు ఇప్పుడు ఎనుబది ఆరవ సంవత్సరమందు ఇది జరిగెను, లేమనీయులు మోషే ధర్మశాస్త్రము ప్రకారము దేవుని యొక్క ఆజ్ఞలను ఖచ్చితముగా పాటించుటకు అనుసరించుచుండగా నీఫైయులు దుర్మార్గమందు, అవును గొప్ప దుర్మార్గమందు ఇంకను నిలిచి యుండిరి.

2 మరియు ఇది జరిగెను, ఈ సంవత్సరమందు అక్కడకు ఒక లేమనీయుడైన సమూయేలు అను ఒకడు, జారహెమ్ల యొక్క దేశములోనికి వచ్చెను మరియు జనులకు బోధించుట ప్రారంభించెను; మరియు ఇది జరిగెను. అతడు అనేక దినములు జనులకు పశ్చాత్తాపమును బోధించెను; మరియు వారు అతనిని బయటికి గెంటి వేసిరి మరియు అతడు తన స్వంత దేశమునకు తిరిగి వెళ్ళబోవుచుండెను.

3 కానీ ఇదిగో అతడు తిరిగి వెనుకకు వెళ్ళవలెనని మరియు అతని హృదయములోనికి వచ్చు సంగతులన్నిటినీ జనులకు ప్రవచించవలెనని ప్రభువు యొక్క స్వరము అతనికి వచ్చెను.

4 మరియు ఇది జరిగెను, అతడు పట్టణములోనికి ప్రవేశించుటకు వారు అనుమతి ఇయ్యలేదు, కాబట్టి అతడు వెళ్ళి మరియు దాని యొక్క గోడ పైకి చేరెను; మరియు అతని చేతిని ముందుకు చాపెను మరియు ఒక పెద్ద స్వరముతో కేక వేసెను మరియు ప్రభువు అతని హృదయము లోనికి పెట్టిన సంగతులను జనులకు ప్రవచించెను.

5 మరియు అతడు వారితో చెప్పెను. ఇదిగో ఒక లేమనీయుడనైన సమూయేలు అను నేను ప్రభువు నా హృదమమందు ఉంచిన ఆయన యొక్క మాటలను పలుకుచున్నాను; మరియు ఇదిగో న్యాయపు ఖడ్గము ఈ జనులపైన వ్రేలాడుచున్నదని ఈ జనులకు నేను చెప్పుటకు ఆయన దానిని నా హృదయములోకి పెట్టి యున్నాడు; మరియు న్యాయపు ఖడ్గము ఈ జనుల పైన పడకుండ నాలుగు వందల సంవత్సరములు గడచిపోవును.

6 అవును, ఈ జనులకు భారమైన నాశనము కనిపెట్టుకొని యున్నది; మరియు అది నిశ్చయముగా ఈ జనులకు వచ్చును మరియు నిశ్చయముగా ఈ లోకములోనికి వచ్చి మరియు అనేక విషయములను అనుభవించి మరియు తన జనుల కొరకు సంహరింపబడు ప్రభువైన యేసు క్రీస్తు పైన విశ్వాసము మరియు పశ్చాత్తాపము తప్ప, ఏదియు ఈ జనులను రక్షించలేదు.

7 మరియు ఇదిగో ప్రభువు యొక్క ఒక దూత దానిని నాకు తెలియజేసెను మరియు నా ఆత్మకు సంతోషవార్తలను అతడు తెచ్చెను మరియు ఇదిగో మీరు సంతోష వార్తలను కలిగి యుండునట్లు, దానిని మీకు ప్రకటించుటకు నేను మీ యొద్దకు పంపబడితిని. కానీ ఇదిగో మీరు నన్ను చేర్చుకొనుటలేదు.

8 కాబట్టి ప్రభువు ఇలాగు సెలవిచ్చుచున్నాడు: నీఫైయుల జనుల హృదయముల యొక్క కఠినత్వమును బట్టి, వారు పశ్చాత్తాపము పొందని యెడల, నేను నా వాక్యమును వారి నుండి తీసివేసెదను మరియు నేను నా ఆత్మను వారి నుండి వెనుకకు తీసెదను. మరిము నేను వారిని ఇక ఏమాత్రము సహించను మరియు నేను వారి సహోదరుల యొక్క హృదయములను వారికి వ్యతిరేకముగా త్రిప్పెదను.

9 మరియు వారు మొత్తబడునట్లు నేను చేయుటకు ముందు నాలుగు వందల సంవత్సరములు గడచిపోవును. అవును నేను వారిని ఖడ్గముతో మరియు కరువుతో మరియు వ్యాధితో దర్శించెదను.

10 అవును నేను వారిని నా ఉగ్రమైన కోపమందు దర్శించెదను; మరియు మీ పూర్తి నాశనమును చూచుటకు మీ శత్రువుల యొక్క నాలుగవ తరము వరకు వారు అక్కడ జీవించియుండెదరు; మరియు మీరు పశ్చాత్తాపము పొందితేనే తప్ప, ఇది నిశ్చయముగా వచ్చునని ప్రభువు చెప్పుచున్నాడు మరియు నాలుగవ తరము వారు మీ నాశనమును దర్శించెదరు.

11 కానీ మీరు పశ్చాత్తాపము పొంది మరియు మీ దేవుడైన ప్రభువునకు తిరిగి వచ్చిన యెడల, నేను నా కోపమును త్రిప్పివేసెదనని ప్రభువు చెప్పుచున్నాడు. అవును పశ్చాత్తాపము పొంది మరియు నా వైపు తిరుగు వారు ధన్యులు. కానీ పశ్చాత్తాపము పొందని వానికి ఆపద అని ప్రభువు ఆ విధముగా చెప్పుచున్నాడు.

12 అవును జారహెమ్ల యొక్క ఈ గొప్ప పట్టణమునకు అపద. ఏలయనగా ఇదిగో రక్షించబడినది నీతిమంతులైన వారిని బట్టియే, అవును ఈ గొప్ప పట్టణమునకు ఆపద. ఏలయనగా ప్రభువు చెప్పుచున్నాడు. నాకు వ్యతిరేకముగా తమ హృదయములను కఠినపరచుకొను అనేకులు అవును ఈ గొప్ప పట్టణము యొక్క అధిక భాగముకూడ ఉన్నారని నేను చూచుచున్నానని ప్రభువు చెప్పుచున్నాడు.

13 కానీ పశ్చాత్తాపము పొందిన వారు ధన్యులు.

ఏలయనగా నేను వారిని వదలి పెట్టుదును. కానీ,
ఇదిగో ఈ గొప్ప పట్టణమందున్న నీతిమంతుల
నిమిత్తము కాని యెడల, ఇదిగో పరలోకము
నుండి అగ్ని దిగివచ్చి మరియు దానిని నాశనము
చేయునట్లు నేను చేయుదును.
14 కానీ ఇదిగో అది విడిచి పెట్టబడినది నీతి-
మంతుల నిమిత్తమైయున్నది. కానీ, ఇదిగో మీరు
మీమధ్య నుండి నీతిమంతులను బయటికి గెంటి-
వేయు సమయము వచ్చును, అప్పుడు మీరు
నాశనమునకు పండియుందురని ప్రభువు చెప్పు-
చున్నాడు. అవును దాని యందున్న దుర్మార్గము
మరియు అసహ్యములను బట్టి, ఈ గొప్ప
పట్టణమునకు ఆపద.
15 అవును; మరియు దాని యందున్న
దుర్మార్గము మరియు అసహ్యముల నిమిత్తము
గిడియన్ యొక్క పట్టణమునకు ఆపద.
16 అవును; మరియు వాటి యందున్న
దుర్మార్గము మరియు అసహ్యములను బట్టి, చుట్టూ
ఉన్న దేశముందున్న పట్టణములకు, నీఫైయుల
చేత స్వాధీనము చేసుకొనబడిన వాటికి ఆపద.
17 మరియు ఇదిగో ప్రభువు చెప్పుచున్నాడు.
దేశము పైనున్న జనుల నిమిత్తమును బట్టి, అవును
వారి దుర్మార్గము మరియు వారి అసహ్యములను
బట్టి, దేశము పైకి ఒక శాపము వచ్చును.
18 మరియు సైన్యములకు అధిపతి చెప్పు-
చున్నాడు. అవును, మన గొప్ప మరియు సత్య-
మైన దేవుడు: ఇది జరుగునని దేశము యొక్క
గొప్ప శాపమును బట్టి, అది ఒక నీతిమంతుడైన
మనుష్యుడై మరియు దానిని ప్రభువునకు దాచి
ఉంచితేనే తప్ప, భూమి యందు నిధులను దాచి-
వేయు వాడెవడైనను వాటిని ఇక ఏమాత్రము
కనుగొనడు.
19 ఏలయనగా ప్రభువు చెప్పుచున్నాడు: వారు
నా కొరకు వారి నిధులను దాచవలెనని నేను
కోరుదును; మరియు నా కొరకు తమ నిధులను
దాచని వారు శాపగ్రస్తులు. ఏలయనగా నీతి-
మంతులు తప్ప, ఎవడును నా కొరకు నిధులు
దాచడు; మరియు నా కొరకు అతని నిధులను
దాచని వాడు అతడు మరియు ఆ నిధి కూడ
శాపగ్రస్తము మరియు దేశము యొక్క శాపమును
బట్టి, దాని నెవడును విమోచించలేడు.
20 మరియు వారు తమ హృదయములను
ధనము మీద పెట్టియున్నారు. కావున వారు తమ
నిధులను దాచివేయు దినము వచ్చును; మరియు
వారు వారి హృదయములను వారి ధనము పైన
ఉంచి మరియు వారి శతృవుల యెదుట నుండి
వారు పారిపోవునప్పుడు వారి నిధులను దాచి
వేయుదురు. వారు వాటిని నా కొరకు దాచరు,
కావున వారు మరియు వారి నిధులు కూడ
శాపగ్రస్తము; మరియు ఆ దినమందు వారు
మొత్తబడుదురని ప్రభువు చెప్పుచున్నాడు.
21 ఈ గొప్ప పట్టణము యొక్క జనులైన మీరు
చూడుడి మరియు నా మాటలను ఆలకించుడి;
అవును ప్రభువు చెప్పు మాటలకు ఆలకించుడి.
ఏలయనగా ఇదిగో మీ ధనమును బట్టి, మీరు
శాపగ్రస్తులైయున్నారు; మరియు మీరు
మీహృదయములను వాటిపై ఉంచియున్నారు;
మరియు వాటిని మీకు ఇచ్చిన ఆయన యొక్క
మాటలను ఆలకించి యుండలేదు కావున మీ
ధనము కూడ శాపగ్రస్థమైనది.
22 ఆయన మిమ్ములను ఆ వస్తువుల యందు
ఆశీర్వదించి యున్నను మీ దేవుడైన ప్రభువును
మీరు జ్ఞాపకము చేసుకొనరు, కానీ మీరు
మీ ధనమును ఎల్లప్పుడు జ్ఞాపకము చేసు-
కొందురు. వాటి కొరకు మీ దేవుడైన ప్రభువునకు
కృతజ్ఞత చెప్పుటకు కాదు, అవును మీ
హృదయములు ప్రభువు దగ్గరకు ఆకర్షించ-
బడలేదు, కానీ గొప్ప గర్వముతో ఆడంబరములు
పలుకుటకు మరియు గొప్పగా ఉప్పొంగుటకు
అసూయలు, కలహములు, ద్వేషములు, హింసలు;
మరియు హత్యలు మరియు సమస్త విధములైన
దుర్ణీతులతో అవి ఉప్పొంగును.
23 ఈ హేతువు నిమిత్తము ప్రభువైన దేవుడు
దేశముపైన మరియు మీ ధనముపైన ఒక శాపము
వచ్చునట్లు చేసెను; మరియు ఇది మీ దుర్ణీతులను
బట్టియే.
24 అవును, పురాతన కాలపు వారు చేసినట్లు
కూడ. మీరు ప్రవక్తలను బయటికి గెంటివేసి
మరియు వారిని గేలిచేసి మరియు వారిపైకి రాళ్ళు-
విసరి మరియు వారిని సంహరించి మరియు వారికి
సమస్త విధమైన దుర్ణీతిని ఈ సమయము వరకు
చేయుచూ వచ్చిన ఈ జనులను బట్టి ఆపద.
25 మరియు ఇప్పుడు మీరు మాట్లాడు నప్పుడు
మీరు చెప్పుదురు: మా దినములు పురాతన కాలపు

మా పితరుల దినములలైె యుండిన యెడల, మేము
ప్రవక్తలను సంహరించి యుండెడి వారము కాము.
మేము వారిని రాళ్ళతో కొట్టే వారము కాము;
మరియు బయటికి గెంటి వేసే వారము కాము.
26 ఇదిగో మీరు వారి కంటే చెడుగా ఉన్నారు.
ఏలయనగా ప్రభువు జీవించునట్లు ఒక ప్రవక్త మీ
మధ్యకు వచ్చి మరియు మీ పాపములు మరియు
దుర్ణీతులను గూర్చి సాక్ష్యమిచ్చుచు ప్రభువు
యొక్క వాక్యమును మీకు ప్రకటించిన యెడల,
మీరు అతనితో కోపముగా ఉందురు; మరియు
అతనిని బయటికి గెంటి వేయుదురు మరియు
అతనిని నాశనము చేయుటకు అన్నివిధములైన
మార్గములు వెదకుదురు. అవును మీ క్రియలు
చెడ్డవని అతడు సాక్ష్యమిచ్చెను, కావున అతడు
ఒక అబద్ధ ప్రవక్తయని మరియు అతడు ఒక పాపి
మరియు అపవాది సంబంధియని చెప్పెదరు.
27 కానీ, ఇదిగో దీనిని చేయుడి మరియు అక్కడ
ఏ దుర్ణీతియు లేదు. దానిని చేయుడి మరియు మీరు
బాధ పడరు అని మీమధ్యకు ఒక మనుష్యుడు
వచ్చి మరియు చెప్పిన యెడల, అవును అతడు
ఇట్లు చెప్పును: మీ స్వంత హృదయముల యొక్క
గర్వమును బట్టి నడువుడి. అవును, మీకన్నుల
యొక్క గర్వమును బట్టి నడువుడి; మరియు మీ
హృదయము కోరినదేదైనను చేయుడి—మరియు
ఒక మనుష్యుడు మీ మధ్యవచ్చి మరియు ఇది
చెప్పిన మీరు అతనిని చేర్చుకొందురు; మరియు
అతడు ఒక ప్రవక్తయని చెప్పుదురు.
28 అవును మీరు అతనిని పైకిఎత్తుదురు
మరియు మీకు కలిగియున్న దాని నుండి అతని-
కిచ్చెదరు. మీరు అతనికి మీ బంగారము నుండి
మరియు మీ వెండి నుండి అతనికిచ్చెదరు;
మరియు మీరు అతనిని ఖరీదైన వస్త్రములతో
ధరింపజేయుదురు మరియు అతడు మీకు
ముఖఃస్తుతి మాటలు చెప్పును మరియు అతడు
అంతయు క్షేమమని చెప్పును, కావున అప్పుడు
మీరు అతనిలో తప్పు కనుగొనరు.
29 ఓ దుర్మార్గ మైన మీరు చెడుతరమైన మీరు
కఠినము చేయబడ్డ మీరు మరియు మెడబిరుసు
జనులైన మీరు ప్రభువు ఎంత కాలము మిమ్ములను
సహించునని మీరు తలంచుచున్నారు? అవును
ఎంతకాలము మీరు మూర్ఖులై మరియు గ్రుడ్డి
మార్గదర్శుల చేత నడిపించబడుటకు మిమ్ములను
అనుమతించుకొందురు? అవును ఎంతకాలము
మీరు వెలుగు కంటే విశేషముగా చీకటిని కోరు-
కొందురు?
30 అవును, ఇదిగో ప్రభువు యొక్క కోపము
మీకు వ్యతిరేకముగా ఇప్పటికే రగులు కొని-
యున్నది. ఇదిగో మీ దుర్ణీతి నిమిత్తము దేశము
శపింపబడి యున్నది.
31 మరియు ఇదిగో ఆయన మీ ధనమును
శపించునట్లు అవి జరుగునట్లు అగునట్లు వాటిని
మీరు పట్టుకొనలేనట్లు ఆయన మీ ధనమును
శపించు సమయము వచ్చును; మరియు మీ
పేదరికపు దినములందు మీరు వాటిని ఉంచు-
కొనలేరు.
32 మరియు మీ పేదరికపు దినముల యందు
మీరు ప్రభువునకు మొరపెట్టుదురు; మరియు
వ్యర్థముగానే మీరు మొరపెట్టుదురు. ఏలయనగా
మీ నిర్జనత్వము మీపైకి ఇప్పటికే వచ్చినది
మరియు మీ నాశనము నిశ్చయము చేయబడి-
యున్నది; మరియు అప్పుడు మీరు ఆ దినమందు
ఏడ్చెదరు మరియు అరిచెదరు అని సైన్యముల
యొక్క అధిపతి చెప్పుచున్నాడు; మరియు
అప్పుడు మీరు విలపించెదరు మరియు ఇట్లు
చెప్పుదురు.
33 ఓ నేను పశ్చాత్తాపము పొంది మరియు
ప్రవక్తలను చంపక మరియు వారిని రాళ్ళతో కొట్టక
మరియు వారిని బయటికి గెంటివేయని యెడల
ఎంత మేలు. అవును, ఆ దినమందు మీరు
చెప్పుదురు: ఆయన మనకు ధనమును ఇచ్చిన
దినమందు మన దేవుడైన ప్రభువును మనము
జ్ఞాపకము చేసుకొని యుండిన ఎంత మేలు;
మరియు అప్పుడు మనము వాటిని పోగొట్టు
కొనునట్లు అవి జారునట్లు అయి ఉండేవి కావు.
ఏలయనగా ఇదిగో మన ధనము మన నుండి
పోయినది.
34 ఇదిగో మనము ఇక్కడ ఒక పనిముట్టు
ఉంచుదుము మరియు ఉదయమున అది పోవును;
మరియు ఇదిగో మన ఖడ్గములు మనము వాటిని
యుద్ధమున కోరు దినమందు మన నుండి అవి
తీసివేయబడును.
35 అవును, మన నిధులను మనము దాచి
యుంటిమి మరియు దేశము యొక్క శాపమును
బట్టి అవి మన నుండి జారిపోయినవి.

36 ఓ ప్రభువు యొక్క వాక్యము మనకు వచ్చిన దినమందు మనము పశ్చాత్తాపము పొంది యుండిన ఎంత మేలు. ఏలయనగా ఇదిగో దేశము శపింపబడినది; మరియు సమస్త వస్తువులు జారి-పోవునవి ఆయెను మరియు మనము వాటిని పట్టుకొని యుండలేము.

37 ఇదిగో మనము దయ్యముల చేత చుట్టబడి-యున్నాము. అవును మన ఆత్మలను నాశనము చేయగోరు వాని యొక్క దూతల చేత మనము చుట్టుకొనబడియున్నాము. ఇదిగో మన దుర్ణీతులు గొప్పవి. ఓ ప్రభువా నీవు నీకోపమును మా నుండి త్రిప్పి వేయలేవా? మరియు ఆ దినముల యందు ఇది నీ భాషయై యుండును.

38 కానీ, ఇదిగో నీ పరీక్షా దినములు గతించి పోయినవి. అది నిత్యము కొరకు మిక్కిలి ఆలస్యమై మరియు మీ నాశనము నిశ్చయము చేయబడువరకు మీరక్షణ దినమును మీరు వాయిదా వేసియుంటిరి. అవును మీరు సంపాదించలేని దాని కొరకు మీ జీవితముల యొక్క దినములన్నియూ మీరు వెదకితిరి; మరియు మీరు దుర్ణీతి చేయుట యందు ఆనందమును వెదకియున్నారు. ఆ సంగతి మన గొప్ప మరియు నిత్య అధిపతియందున్న ఆ నీతి యొక్క స్వభావమునకు వ్యతిరేకమైయున్నది.

39 ఓ దేశము యొక్క జనులైన మీరు నామాటలు వినిన ఎంత మేలు; మరియు ప్రభువు యొక్క కోపము మీనుండి త్రిప్పి వేయ బడవలెనని మరియు మీరు పశ్చాత్తాపము పొంది మరియు రక్షింపబడుదురని నేను ప్రార్థించుచున్నాను.

## అధ్యాయము 14

*క్రీస్తు యొక్క జన్మమున రాత్రి యందు వెలుగు మరియు ఒక క్రొత్త నక్షత్రమును సమూయేలు ముందుగా సూచించును—మనుష్యులను ఐహిక మరియు ఆత్మీయ మరణము నుండి క్రీస్తు విమోచించును—అంధకారము యొక్క మూడు దినములు, బండల యొక్క పగులుట; మరియు ప్రకృతి యొక్క గొప్ప వైపరీత్యములను ఆయన మరణము యొక్క సూచనలుగా కలిగియున్నవి. సుమారు క్రీ. పూ. 6. సం.*

మరియు ఇప్పుడు ఇది జరిగెను లేమనీయుడైన సమూయేలు వ్రాయబడలేని, ఒక గొప్ప అనేక అధికమైన విషయములను ప్రవచించెను.

2 మరియు ఇదిగో, అతడు వారితో చెప్పెను. ఇదిగో నేను మీకు ఒక సూచననిచ్చుచున్నాను. ఇదిగో మరి ఐదు సంవత్సరములు ఎక్కువ వచ్చును; మరియు ఇదిగో అప్పుడు ఆయన నామము పైన విశ్వాసముంచు వారందరిని విమోచించుటకు దేవుని యొక్క కుమారుడు వచ్చును.

3 మరియు ఇదిగో, ఆయన రాక యొక్క సమయమున మీకు ఒక సూచన నిమిత్తము దీనిని నేను మీకు ఇచ్చెదను. ఏలయనగా ఇదిగో అక్కడ ఆకాశమందు గొప్ప వెలుగులు ఉండును. ఎంతగాననగా, ఆయన రాబోవుముందు రాత్రి యందు ఎట్టి చీకటి ఉండదు. ఎంతగాననగా అది పగలు అయినట్లుగా అది మనుష్యునికి అనిపించును.

4 కాబట్టి అది ఒక పగలు మరియు అక్కడ ఏరాత్రి లేనట్లు అక్కడ ఒక పగలు మరియు ఒక రాత్రి మరియు ఒక పగలు ఉండును; మరియు ఇది మీకు ఒక సూచనగా ఉండును. ఏలయనగా సూర్యోదయము మరియు దాని అస్తమయము కూడ మీరు ఎరుగుదురు. కాబట్టి అక్కడ రెండు పగళ్లు మరియు ఒక రాత్రి ఉండునని వారు ఖచ్చితముగా తెలుసుకొనెదరు. అయినప్పటికినీ ఆ రాత్రి చీకటిగానుండదు; మరియు అది ఆయన జన్మించుటకు ముందు రాత్రియై యుండును.

5 మరియు ఇదిగో, మీరు ఎన్నడును చూచి యుండని,అట్టి దానిని ఒక క్రొత్త నక్షత్రము ఉదయించును; మరియు ఇది కూడ మీకు ఒక సూచనయైయుండును.

6 మరియు ఇదిగో, ఇదియే అంతయూ కాదు. అక్కడ పరలోకమందు అనేకమైన సూచనలు మరియు అద్భుతములుండును.

7 మరియు ఇది జరుగును మీరు అందరు అచ్చెరువొంది మరియు ఆశ్చర్యపడుదురు. ఎంతగాననగా మీరు నేలకు పడుదురు.

8 మరియు ఇది జరుగును దేవుని యొక్క కుమారుని యందు విశ్వసించు వాడెవడైనను అతడే నిత్యజీవమును పొందును.

9 మరియు ఇదిగో, ఆవిధముగా ప్రభువు ఆయన దూత ద్వారా నన్ను ఆజ్ఞాపించెను. నేను వచ్చి

మరియు ఈ సంగతి మీకు చెప్పవలెను. అవును
నేను ఈ సంగతులను మీకు ప్రవచించవలెనని
ఆయన ఆజ్ఞాపించియున్నాడు. అవును ప్రభువు
యొక్క మార్గమును సిద్ధపరచుము మరియు
పశ్చాత్తాపము పొందుడని ఈ జనులకు కేకవేయు-
మని ఆయన నాకు చెప్పియున్నాడు.
10 మరియు ఇప్పుడు ఒక లేమనీయుడనైన
నేను; మరియు ప్రభువు నాకు ఆజ్ఞాపించిన
మాటలు మీకు చెప్పియుంటిని. కావున మరియు
అది మీకు వ్యతిరేకముగా కఠినముగాయున్నది.
కావున మీరు నాతో కోపముగానున్నారు; మరియు
నన్ను నాశనము చేయుటకు కోరుచున్నారు;
మరియు నన్ను మీమధ్య నుండి బయటికి గెంటి
వేసియున్నారు.
11 మరియు మీరు నామాటలు విందురు.
ఏలయనగా మీదుర్నీతులను బట్టి, మీ కొరకు వేచి-
యున్న దేవుని యొక్క తీర్పులను మీరు విని
మరియు తెలుసుకొన గలుగునట్లు మరియు మీరు
పశ్చాత్తాపము యొక్క షరతులను తెలుసుకొన
గలుగునట్లు కూడ ఈ ఉద్దేశము నిమిత్తము నేను
ఈ పట్టణము యొక్క గోడలపైకి ఎక్కి వచ్చి-
యున్నాను.
12 మరియు దేవుని యొక్క కుమారుడు
పరలోకము యొక్క మరియు ఈ భూమి యొక్క
తండ్రి, ఆది నుండి సమస్త వస్తువుల యొక్క
సృష్టికర్తయైన యేసు క్రీస్తు యొక్క రాకనుగూర్చి
మీరు తెలుసు కొనునట్లు కూడ; మరియు ఆయన
నామము పైన మీరు విశ్వసించు ఉద్దేశము
నిమిత్తము, ఆయన రాక యొక్క సూచనలను
గూర్చి మీరు తెలుసుకొనగలుగునట్లు:
13 మరియు మీరు ఆయన నామము పైన
విశ్వసించిన యెడల దాని ద్వారా, మీరు ఆయన
యోగ్యతల ద్వారా వాటి యొక్క ఒక క్షమాపణ
పొందునట్లు మీరు, మీ పాపములన్నిటిని గూర్చి
పశ్చాత్తాపము పొందెదరు.
14 మరియు ఇదిగో, తిరిగి ఇంకొక సూచనను
నేను మీకిచ్చుచున్నాను. అవును ఆయన
మరణమును గూర్చిన ఒకసూచన.
15 ఏలయనగా ఇదిగో, రక్షణ వచ్చునట్లు
ఆయన నిశ్చయముగా మరణించవలెను, అవును
దానిద్వారా మనుష్యులు ప్రభువు యొక్క
సన్నిధిలోనికి తేబడునట్లు మృతుల యొక్క
పునరుత్థానమును తెచ్చుటకు, ఆయన మరణించుట
ఆయనకు యుక్తము మరియు అవసరమై-
యుండును.
16 అవును ఇదిగో ఈ మరణము
పునరుత్థానమును తెచ్చును; మరియు సమస్త
మానవ జాతిని మొదటి మరణము—ఆ ఆత్మీయ
మరణము నుండి విమోచించును. ఏలయనగా
ఆదాముయొక్క పతనము ద్వారా ప్రభువు సన్నిధి
నుండి కొట్టి వేయబడి, ఐహికమైన సంగతులకు
మరియు ఆత్మీయమైన సంగతులకు రెంటి
విషయమై మృతులవలే తలంచబడిరి.
17 కానీ ఇదిగో, క్రీస్తు యొక్క పునరుత్థానము
మానవ జాతిని, అవును సమస్త మానవ జాతిని
కూడ విమోచించును; మరియు వారిని ప్రభువు
యొక్క సన్నిధిలోనికి వెనుకకు తెచ్చును.
18 అవును, మరియు ఎవడు పశ్చాత్తాపము
పొందునో వాడు నరికివేయబడడు; మరియు
అగ్నిలోనికి వేయబడడు అను పశ్చాత్తాపము
యొక్క షరతును అది తెచ్చును. కానీ
పశ్చాత్తాపము పొందని వాడెవడైనను నరికివేయ-
బడును; మరియు అగ్నిలోనికి వేయబడును;
మరియు అక్కడ వారి పైన తిరిగి ఒక ఆత్మీయ
మరణము, అవును ఒక రెండవ మరణము
వచ్చును. ఏలయనగా, నీతికి సంబంధించిన
వస్తువుల విషయమై వారు తిరిగి కొట్టి వేయబడిరి.
19 కాబట్టి మీరు పశ్చాత్తాపము పొందుడి, మీరు
పశ్చాత్తాపము పొందుడి, లేని యెడల, ఈ సంగతు-
లను తెలుసుకొని మరియు వాటిని చేయక పోవుట
ద్వారా శిక్షావిధి క్రింద వచ్చుటకు మిమ్ములను మీరు
అనుమతించు కొందురు: మరియు మీరు ఈ
రెండవ మరణమునకు క్రిందికి తేబడుదురు.
20 కానీ ఇదిగో, మరియొక సూచన, ఆయన
మరణమును గూర్చిన ఒక సూచనను గూర్చి నేను
మీకు చెప్పినట్లుగా, ఇదిగో ఆయన మరణమును
అనుభవించు ఆ దినమందు సూర్యుడు చీకటి
యగును మరియు మీకు తన వెలుగునిచ్చుటకు
తిరస్కరించును: మరియు చంద్రుడు మరియు
నక్షత్రములు కూడ; మరియు ఆయన మరణము
అనుభవించు సమయము నుండి కూడ మూడు
దినముల పాటు ఆయన మృతుల నుండి తిరిగి-
లేచు సమయము వరకు, ఈ దేశము యొక్క
ముఖము పైన ఎట్టి వెలుగు ఉండదు.

21 అవును, ఆయన ఆత్మను అప్పగించి వేయు ఆ సమయమున అనేక గంటల సమయము కొరకు అక్కడ ఉరుములు మరియు మెరుపులు ఉండును; మరియు భూమి కంపించును మరియు వణకును; మరియు ఈభూమి యొక్క ముఖము పైనున్న, భూమి పైన మరియు క్రింద రెండింటనున్న ఈ సమయమున గట్టివని మీరు ఎరిగిన లేక దాని-యొక్క అధిక భాగము ఒక గట్టి ముద్ద అయిన బండలు పగులును.

22 అవును అవి రెండుగా పగులును మరియు తరువాత ఎన్నటికిని సమస్త భూమి యొక్క ముఖము పైన అవును భూమి పైన మరియు క్రింద రెండింట, అతుకులయందు మరియు బీటల యందు మరియు విరిగిన ముక్కలయందు కనుగొనబడును.

23 మరియు ఇదిగో, అక్కడ గొప్ప తుఫాను-లుండును; మరియు అనేక పర్వతములు ఒక లోయవలె క్రిందకు పరచబడి యుండును: మరియు ఎత్తైన, గొప్పదైన పర్వతములు, ఇప్పుడు లోయలుఅని పిలువ బడిన అనేక స్థలములు ఉండును.

24 మరియు అనేక రహదారులు పాడైపోవును: మరియు అనేక పట్టణములు నిర్జనమగును,

25 మరియు అనేక సమాధులు తెరువబడును; మరియు వాటి మృతులను అప్పగించి వేయును మరియు అనేక పరిశుద్ధులు అనేకులకు కనబడుదురు.

26 మరియు ఇదిగో, ఆ విధముగా దూత నాతో చెప్పెను; ఏలయనగా, అనేక గంటల సమయము వరకు అక్కడ ఉరుములు మరియు మెరుపులు ఉండునని అతడు నాతో చెప్పెను.

27 మరియు ఉరుము మరియు మెరుపు మరియు తుఫాను ఉండినప్పుడు ఈ సంగతులు ఉండ-వలెనని మూడు దినముల పాటు సమస్త భూమి యొక్క ముఖమును చీకటి కప్పవలెనని అతడు నాతో చెప్పెను.

28 మరియు ఈ సూచనలు మరియు ఈ అద్భుతములు ఈ దేశము యొక్క ముఖమంతటి మీద రావలెనని వారు విశ్వసించు ఉద్దేశము నిమిత్తము మనుష్య సంతానము మధ్య అవిశ్వాసమునకు ఎట్టి హేతువు అక్కడ లేకుండు ఉద్దేశము నిమిత్తము అనేకులు వీటికన్న మరి-గొప్ప సంగతులను చూచెదరని ఆదూత నాతో చెప్పెను.

29 మరియు ఇది విశ్వసించు వాడెవడైనను రక్షింపబడి మరియు విశ్వసించని వాడెవడైనను వారిపైన ఒక నీతి తీర్పు వచ్చు ఉద్దేశము నిమిత్తమై-యున్నది; మరియు వారు శిక్షావిధి పొందిన యెడల కూడ, తమ స్వంత శిక్షావిధిని తమపైన తామే తెచ్చుకొందురు.

30 మరియు ఇప్పుడు జ్ఞాపకముంచుకొనుడి. నా సహోదరులారా జ్ఞాపకముంచుకొనుడి. నశించు వాడెవడైనను తనకు తానే నశించును; మరియు దుర్నీతిని జరిగించు వాడెవడైనను తనకు తానే జరిగించును. ఏలయనగా ఇదిగో, మీరు స్వతంత్రులు. మీ కొరకు క్రియ చేయుటకు మీరు అనుమతించబడితిరి. ఏలయనగా ఇదిగో, దేవుడు మీకు ఒక జ్ఞానమును ఇచ్చియున్నాడు మరియు ఆయన మిమ్ములను స్వతంత్రులనుగా చేసి-యున్నాడు.

31 మీరు కీడు నుంచి మేలును, మీరు తెలుసు కొనునట్లు, ఆయన మీకు ఇచ్చియున్నాడు: మరియు మీరు జీవము లేక మరణమును కోరు-కొనునట్లు, ఆయన మీకు ఇచ్చియున్నాడు: మరియు మీరు మేలు చేయగలరు మరియు మేలైనదానికి పునఃస్థాపించబడుదురు లేక మేలైనది మీకు పునఃస్థాపించబడును లేక మీరు కీడు చేయగలరు మరియు కీడైనది మీకు పునః-స్థాపించబడును.

## అధ్యాయము 15

*ప్రభువు నీఫైయులను గద్దించెను ఎందుకనగా ఆయన వారిని ప్రేమించెను—పరివర్తన పొందిన లేమనీములు విశ్వాసమందు ధృఢముగాను మరియు నిలకడగాను ఉండిరి—కడవరి దినముల యందు ప్రభువు లేమనీయుల యెడల కనికరము కలిగియుండును. సుమారు క్రీ. పూ. 6. సం.*

మరియు ఇప్పుడు, నాప్రియమైన సహోదరులారా, ఇదిగో మీరు పశ్చాత్తాపము పొందని యెడల, మీ ఇండ్లు మీకొరకు నిర్జనముగా వదలివేయబడునని నేను మీకు ప్రకటించుచున్నాను.

2 అవును మీరు పశ్చాత్తాపము పొందని యెడల,

వారు పాలు ఇచ్చు దినమందు మీ స్త్రీలు దుఃఖించుటకు గొప్ప హేతువు కలిగియుందురు. ఏలయనగా మీరు పారి పోవుటకు ప్రయత్నించెదరు: మరియు అక్కడ ఆశ్రయము కొరకు ఎట్టి స్థలముండదు, అవును మరియు బిడ్డతోనున్న వారికి ఆపద. ఏలయనగా వారు భారముగా ఉందురు మరియు పారిపోలేరు. కాబట్టి వారు క్రింద త్రొక్కివేయబడుదురు మరియు నశించి పోవుటకు వదలి వేయబడుదురు.

3 అవును వారికి చూపబడిన ఈ సూచనలు మరియు అద్భుతములన్నియు వారు చూచి-
నప్పుడు వారు పశ్చాత్తాపము పొందని యెడల, నీఫై యొక్క జనులని పిలువబడిన ఈ జనులకు ఆపద. ఏలయనగా ఇదిగో ప్రభువు చేత వారు ఒక ఎన్నికైన జనులైయుండిరి. అవును నీఫై యొక్క జనులను ఆయన ప్రేమించి యుండెను: మరియు ఆయన వారిని గద్దించి యుండెను. అవును ఆయన వారిని ప్రేమించెను కావున వారి దుర్ణీతుల యొక్క దినములందు ఆయన వారిని గద్దించెను.
4 కానీ ఇదిగో నా సహోదరులారా, వారి క్రియలు నిరంతరము చెడ్డవై ఉండినందున, ఆయన లేమనీయులను ద్వేషించెను: మరియు ఇది వారి పితరుల ఆచారము యొక్క దుర్ణీతిని బట్టియే. కానీ ఇదిగో నీఫైయుల యొక్క బోధనద్వారా వారికి రక్షణ వచ్చి యుండెను; మరియు ఈ ఉద్దేశము నిమిత్తము ప్రభువు వారి దినములు పొడిగించెను.
5 మరియు వారిలో అధిక భాగము వారి కర్తవ్యము యొక్క మార్గమందు ఉన్నారు మరియు దేవుని యెదుట జాగ్రత్తగా నడచుచున్నారు: మరియు మోషే యొక్క ధర్మశాస్త్రమును బట్టి, ఆయన ఆజ్ఞలు మరియు ఆయన చట్టములు మరియు ఆయన తీర్పులను నెరవేర్చుటకు పాటించుచున్నారని మీరు చూడవలెనని నేను కోరుచున్నాను.

6 అవును నేను మీతో చెప్పుచున్నాను. వారిలో అధిక భాగము దీనిని చేయుచున్నారు; మరియు వారి సహోదరులలో మిగిలిన వారిని సత్యము యొక్క జ్ఞానమునకు తేగలుగునట్లు అలయక శ్రద్ధతో వారు పాటుపడుచున్నారు. కాబట్టి ప్రతి-దినము వారి సంఖ్యలకు చేరుచున్న అనేకు-లున్నారు.

7 మరియు ఇదిగో మీకు మీరే ఇది ఎరిగి యున్నారు. ఏలయనగా మీరు దానిని చూచి-యున్నారు. వారిలో అనేక మంది సత్యము యొక్క జ్ఞానమునకు మరియు వారి పితరుల యొక్క దుర్మార్గమైన మరియు అసహ్యమైన ఆచారములను గూర్చి తెలుసుకొనుటకు తేబడియున్నారు మరియు ఆ పరిశుద్ధ లేఖనముల యందు విశ్వసించుటకు నడిపించబడిరి. అవును వ్రాయబడియున్న ఆ పరిశుద్ధ ప్రవక్తల యొక్క ప్రవచనములు అట్టివి, ప్రభువు పైన విశ్వాసమునకు మరియు పశ్చాత్తాపమునకు వారిని నడిపించును, అట్టి విశ్వాసము మరియు పశ్చాత్తాపము వారిని హృదయము యొక్క ఒక మార్పునకు తెచ్చును—
8 కాబట్టి దీనికి వచ్చిన అనేకమంది, వారందరు విశ్వాసమందు మరియు వారు స్వతంత్రులుగా చేయబడిన ఆ విషయమందు ధృఢముగాను మరియు నిలకడగాను ఉన్నారని మీకు మీరే ఎరుగుదురు.

9 మరియు వారి యుద్ధ ఆయుధములను వారు పాతిపెట్టియున్నారని మరియు చేతనైన వారు పాపము చేయుదురేమోయను భయముతో వాటినిపైకి ఎత్తుటకు వారు భయపడుదురని కూడ మీరు ఎరుగుదురు. అవును వారు పాపము చేయుటకు భయపడుదురని మీరు చూడగలరు—ఏలయనగా, వారు తమను క్రింద త్రొక్కివేయ-బడుటకు మరియు వారి శత్రువుల చేత సంహరింప-బడుటకు అనుమతించుకొందురు: మరియు వారికి వ్యతిరేకముగా తమ ఖడ్గములను ఎత్తరు; మరియు క్రీస్తు నందున్న ఇది వారి విశ్వాసమును బట్టియే.

10 మరియు ఇప్పుడు దేనిని వారు విశ్వసించు-చున్నారో ఆ సంగతి యందు వారు విశ్వసించి-నప్పుడు వారి నిలకడను బట్టి, వారు ఒకసారి వెలిగింపబడినప్పుడు, ఇదిగో వారి ధృఢత్వమును బట్టి, వారి దుర్ణీతి ఉన్నప్పటికినీ ప్రభువు వారిని ఆశీర్వదించును; మరియు వారి దినములు పొడిగించును.

11 అవును సత్యము యొక్క జ్ఞానమునకు తిరిగి మన సహోదరులు లేమనీయుల యొక్క పునఃస్థాపన గూర్చి మన పితరుల ద్వారా మరియు ప్రవక్త జీనోస్ మరియు అనేక ఇతర ప్రవక్తల

ద్వారా కూడ చెప్పబడిన సమయము వచ్చువరకు, వారు అవిశ్వాసమందు క్షీణించిన యెడల, కూడ ప్రభువు వారి దినములను పొడిగించును.

12 అవును నేను మీతో చెప్పుచున్నాను. కడవరి సమయముల యందు ప్రభువు యొక్క వాగ్దానములు మన సహోదరులైన లేమనీయులకు అందించబడెను: మరియు వారు పొందు అనేక బాధలున్నప్పటికినీ మరియు వారు భూమి యొక్క ముఖము పైన ఇటు-అటు తరుమబడి మరియు వేటాడబడి, కొట్టబడి మరియు ఆశ్రయము కొరకు ఎట్టి స్థలము లేక దూరముగా చెదరగొట్టబడి-నప్పటికినీ ప్రభువు వారికి కనికరముగలిగి యుండను.

13 మరియు ఈ ప్రవచనమును బట్టియే, సత్య-మైన జ్ఞానమునకు వారు తిరిగి తేబడుదురు, అది వారి విమోచకుని యొక్క జ్ఞానమునకు మరియు వారి గొప్ప మరియు నిజమైన కాపరికి మరియు ఆయన గొఱ్ఱెల మధ్య లెక్కింపబడుటకు.

14 కాబట్టి నేను మీకు చెప్పుచున్నాను, మీరు పశ్చాత్తాపము పొందని యెడల, అది మీకంటే వారికి మేలుగా ఉండును.

15 ఏలయనగా ఇదిగో మీకు చూపించబడిన బలమైన కార్యములు వారికి, అవును వారి పితరుల యొక్క ఆచారమును బట్టి, అవిశ్వాసమందు క్షీణించిన వారికి చూపబడియుండిన యెడల, వారు తిరిగి ఎన్నడును అవిశ్వాసమందు క్షీణించి-యుండరని మీకు మీరే చూడగలరు.

16 కాబట్టి ప్రభువు చెప్పుచున్నాడు; నేను వారిని పూర్తిగా నాశనము చేయను. కానీ నా జ్ఞానము యొక్క దినమునందు వారు నా యొద్దకు తిరిగి వచ్చునట్లు నేను చేయుదునని, ప్రభువు చెప్పు-చున్నాడు.

17 మరియు ఇప్పుడు ఇదిగో, నీఫైయుల యొక్క జనులను గూర్చి ప్రభువు చెప్పుచున్నాడు: వారు పశ్చాత్తాపము పొంది మరియు నా చిత్తమును జరిగించుటకు పాటించని యెడల, నేను వారి మధ్యన చేసిన అనేకమైన బలమైన కార్యములు ఉన్నప్పటికినీ వారి అవిశ్వాసమును బట్టి, నేను వారిని పూర్తిగా నాశనము చేయుదునని ప్రభువు చెప్పుచున్నాడు మరియు ప్రభువు జీవించునంత నిశ్చయముగా ఈ సంగతులు జరుగునని ప్రభువు చెప్పుచున్నాడు.

## అధ్యాయము 16

*నీఫైయులు ఎవరు సమూయేలును విశ్వసించిరో, వారు నీఫై చేత బాప్తీస్మము పొందుదురు—పశ్చాత్తాపము పొందని నీఫైయుల యొక్క బాణములు మరియు రాళ్ళు సమూయేలును సంహరింపజాలవు—కొందరు తమ హృదయము-లను కఠినపరచు కొందురు; మరియు ఇతరులు దూతలను చూచెదరు. అవిశ్వాసులు క్రీస్తు మరియు యెరూషలేమునకు ఆయన రాక యందు విశ్వసించుటకు ఇది యుక్తము కాదని చెప్పుదురు. సుమారు క్రీ. పూ. 6—1. సం.*

మరియు ఇప్పుడు ఇది జరిగెను, పట్టణము యొక్క గోడల పైన లేమనీయుడైన సమూయేలు పలికిన అతడి యొక్క మాటలను వినిన అనేకు-లక్కడుండిరి: మరియు అతని మాటపైన విశ్వాస-ముంచిన వారందరు ముందుకు వెళ్ళి మరియు నీఫై కొరకు వెదకిరి; మరియు వారు ముందుకు వచ్చి మరియు అతనిని కనుగొనినప్పుడు వారు ప్రభువునకు బాప్తీస్మము పొందవలెనని కోరుచూ వారి పాపములను అతని యొద్ద ఒప్పుకొని మరియు కాదనలేదు.

2 కానీ సమూయేలు యొక్క మాటల యందు విశ్వసించని వారుందరు అతనితో కోపముగా ఉండిరి; మరియు వారు గోడపైన అతని మీదకు రాళ్ళు విసరిరి; మరియు అతడు గోడపైన నిలువగా అతని పైకి అనేకులు బాణములు కూడ వేసిరి. కానీ ప్రభువు యొక్క ఆత్మ అతనితో నుండెను. ఎంతగాననగా, అతనిని వారి రాళ్ళతోను లేక వారి బాణముల తోను వారు కొట్టలేక పోయిరి.

3 ఇప్పుడు అతనిని వారు కొట్ట లేక పోయిరని వారతనని చూచినప్పుడు, అతని మాటల యందు విశ్వసించిన వారు అక్కడ మరి అనేకులుండిరి. ఎంతగాననగా వారు బాప్తీస్మము పొందుటకు నీఫై యొద్దకు వెళ్ళిపోయిరి.

4 ఏలయనగా ఇదిగో, వారు క్రీస్తు త్వరలో రావలసియున్నదని తెలుసు కొనునట్లు సూచనలు మరియు అద్భుతములను చూపుచూ జనుల మధ్య సూచక క్రియలను చేయుచూ నీఫై జనులకు బాప్తీస్మము ఇచ్చుచూ మరియు ప్రవచించుచూ మరియు బోధించుచూ పశ్చాత్తాపమును గూర్చి కేకవేసి ప్రకటించుచుండెను.

5 వారు విశ్వసించ గలుగునట్లు వారికి అవి ముందుగానే తెలియజేయబడియున్నవని అవి వచ్చు సమయమున వారు తెలుసుకొని మరియు జ్ఞాపకము చేసుకొనగలుగునట్లు త్వరలో రాబోవు సంగతులను గూర్చి వారికి చెప్పెను. కాబట్టి సమూయేలు యొక్క మాటల పైన విశ్వసించిన వారందరు బాప్తీస్మము పొందుటకు అతని యొద్దకు ముందుకు వెళ్ళిరి, ఏలయనగా వారు పశ్చాత్తాపము పొంది మరియు తమ పాపములను ఒప్పుకొనుచు వచ్చిరి.

6 కానీ వారిలో అధిక భాగము సమూయేలు యొక్క మాటల యందు విశ్వాసముంచలేదు. కాబట్టి వారు అతనిని తమ రాళ్ళతోను మరియు తమ బాణములతోను కొట్టలేక పోయిరని వారు చూచినప్పుడు, వారు తమ సైనికాధికారులతో ఇట్లు చెప్పుచూ కేక వేసిరి: ఈ మనుష్యుని తీసుకొనుడి మరియు అతనిని బంధించుడి. ఏలయనగా ఇదిగో, అతడు ఒక అపవాదిని కలిగి యున్నాడు: మరియు అతని యందున్న అపవాది యొక్క శక్తిని బట్టి, మేము అతనిని మా రాళ్ళతో మరియు మా బాణములతో కొట్టలేము. కాబట్టి అతనిని తీసుకొనుడి మరియు అతనిని కట్టివేయుడి మరియు అతనిని దూరముగా ఉంచుడి.

7 మరియు అతనిపైన వారి చేతులుంచుటకు వారు ముందుకు వెళ్ళగా, ఇదిగో అతడు గోడ నుండి క్రిందికి తనను పడవేసుకొని మరియు వారి దేశముల నుండి బయటికి, అవును అతని స్వంత దేశమునకు కూడ పారిపోయెను మరియు అతని స్వంత జనుల మధ్య బోధించుటకు మరియు ప్రవచించుటకు మొదలుపెట్టెను.

8 మరియు ఇదిగో, అతడు నీఫైయుల మధ్య మరి ఎన్నడును వినబడలేదు; మరియు ఆ విధముగా జనుల యొక్క వ్యవహారములుండెను.

9 మరియు ఆవిధముగా నీఫై యొక్క జనులపైన న్యాయాధిపతుల పరిపాలన యొక్క ఎనుబది ఆరవ సంవత్సరము ముగిసెను.

10 మరియు ఆవిధముగా జనులలో అధిక భాగము వారి గర్వము మరియు దుర్మార్గమందు నిలిచియుండి మరియు తక్కువ భాగము దేవుని యెదుట అధికమైన జాగ్రత్తతో నడచుచుండగా న్యాయాధిపతుల పరిపాలన యొక్క ఎనుబది ఏడవ సంవత్సరము కూడ ముగిసెను.

11 మరియు న్యాయాధిపతుల పరిపాలన యొక్క ఎనుబది ఎనిమిదవ సంవత్సరమందు పరిస్థితులు కూడ ఇవియే.

12 మరియు అది జనులు దుర్నీతి యందు ఎక్కువ కఠినులగుటకు మరియు దేవుని యొక్క ఆజ్ఞలకు వ్యతిరేకమైన దానిని ఎక్కువగా మరియు ఎక్కువగ చేయుటకు మొదలు పెట్టిరి అనునది తప్ప, న్యాయాధిపతుల పరిపాలన యొక్క ఎనుబది తొమ్మిదవ సంవత్సరమందు జనుల యొక్క వ్యవహారములయందు అక్కడ కొద్ది మార్పు-మాత్రమే ఉండెను.

13 కానీ న్యాయాధిపతుల పరిపాలన యొక్క తొంబయవ సంవత్సరమందు ఇది జరిగెను అక్కడ గొప్ప సూచనలు మరియు అద్భుతములు జనులకు ఇవ్వబడియుండెను; మరియు ప్రవక్తల యొక్క మాటలు నెరవేరుట మొదలాయెను.

14 మరియు దేవదూతలు మనుష్యులకు కనబడిరి, జ్ఞానులైన మనుష్యులు; మరియు ఆనందము యొక్క గొప్ప సంతోష వార్తలను వారికి ప్రకటించిరి. ఆ విధముగా ఈ సంవత్సర-మందు లేఖనములు నెరవేరుటకు మొదలాయెను.

15 అయినప్పటికినీ నీఫైయుల యొక్క మరియు లేమనీయుల యొక్క, ఇరువురిలో అధికముగా విశ్వసించిన భాగము తప్ప, జనులందరు వారి హృదయములను కఠినపరచు కొనుటకు మొదలు-పెట్టిరి: మరియు వారి స్వంత శక్తిపైన మరియు వారి స్వంత జ్ఞానము పైన ఆధారపడుటకు మొదలు పెట్టి చెప్పిరి.

16 అనేకమైన వాటి మధ్య వారు కొన్ని సంగతులను సరిగా ఊహించి యుండవచ్చును. కానీ ఇదిగో చెప్పబడిన వాటిని గూర్చి ఆ గొప్ప మరియు ఆశ్చర్యకరమైన కార్యములన్నియు జరుగలేవని మేమెరుగుదుము.

17 మరియు వారి మధ్య తర్కించుటకు మరియు వాదములాడుటకు వారు మొదలు పెట్టి ఇట్లు చెప్పిరి:

18 ఒక క్రీస్తు వంటి ఒక ప్రాణి రాబోవుట అనునది అది తర్కించదగినదే కాదని అటులైన యెడల మరియు అది చెప్పబడియున్నట్లు దేవుని యొక్క కుమారుడు, పరలోకము యొక్క మరియు భూమి

యొక్క తండ్రియైన ఆయన యెరుషలేము వద్ద ఉండు వారికివలెనే మనకు కూడ ఆయన తనను ఎందుకు చూపించుకొనడు?

19 అవును యెరూషలేము యొక్క దేశ-
మందువలెనే ఈ దేశమందు కూడ ఆయన తనను ఎందుకు చూపించుకొనడు?

20 కానీ, ఇదిగో మన మధ్య కానీ, మనము
ఎరుగని ఒక దేశము, చాల దూరములోనున్న ఒక దేశమందు జరుగబోవు ఏదో గొప్ప మరియు ఆశ్చర్యకరమైన సంగతియందు మనము విశ్వాస-ముంచునట్లు చేయుటకు ఇది మన పితరుల ద్వారా మనకు క్రిందికి అందించబడిన ఒక దుష్ఠమైన ఆచారమని మనము ఎరుగుదుము. కాబట్టి వారు మనలను అజ్ఞానములో ఉంచవచ్చును. ఏలయనగా అవి సత్యమని మన కన్నులతో మనము చూడలేము.

21 మరియు వారు దుష్టుని యొక్క మోసకరమైన
మరియు మర్మమైన నేర్పుల ద్వారా మనము గ్రహింపలేని ఏదోగొప్ప మర్మమును చేయుదురు. అది మనలను వారి మాటలకు దాసులుగా మరియు వారికి దాసులుగా కూడ క్రింద ఉంచును. ఏలయనగా మనకు వాక్యమును బోధించుటకు మనము వారిపై ఆధారపడి యున్నాము: మరియు ఆ విధముగా మనము వారికి మనలను లోబరచు-కొనిన యెడల, వారు మనలను మన జీవితముల యొక్క దినములన్నియూ అజ్ఞానమందు ఉంచెదరు.

22 మరియు మూర్ఖమైన మరియు వ్యర్థమైన
అనేక అధికమైన సంగతులను జనులు వారి హృదయముల యందు ఊహించుకొనిరి: మరియు వారు అధికముగా కలతచెందిరి. ఏలయనగా నిరంతరము దుర్నీతి చేయుటకు సాతాను వారిని పురికొల్పెను. అవును, మేలైన దానికి వ్యతిరేకముగా మరియు రాబోవు దానికి వ్యతిరేకముగా జనుల యొక్క హృదయములను అతడు కఠినపరచునట్లు దేశము యొక్క ముఖ-మంతటిపైన వదంతులు మరియు వివాదములు వ్యాపింపజేయుచూ అతడు వెళ్లెను.

23 మరియు జనుల మధ్య ప్రభువు చేత చేయ-
బడిన సూచనలు మరియు అద్భుతములను మరియు వారు చేసిన అనేకమైన సూచక క్రియలు-న్నప్పటికినీ సాతాను దేశము యొక్క ముఖ-మంతటిపైన జనుల యొక్క హృదయములపైన గొప్ప పట్టు సంపాదించెను.

24 మరియు ఆ విధముగా నీఫై యొక్క జనులపైన
న్యాయాధిపతుల పరిపాలన యొక్క తొంబయవ సంవత్సరము ముగిసెను.

25 మరియు ఆ విధముగా హీలమన్ మరియు
అతని కుమారుల యొక్క వృత్తాంతమును బట్టి, హీలమన్ యొక్క గ్రంథము ముగిసెను.

# మూడవ నీఫై
# నీఫై యొక్క గ్రంథము

హీలమన్ యొక్క కుమారుడైన, నీఫై యొక్క కుమారుడు

మరియు హీలమన్ యూదా యొక్క రాజైన సిద్కియా యొక్క పరిపాలన యొక్క మొదటి సంవత్సరమందు యెరూషలేము నుండి బయటికి వచ్చిన లీహై యొక్క కుమారుడైన నీఫై యొక్క వంశస్థుడైన ఆల్మా యొక్క కుమారుడైన హీలమన్ యొక్క కుమారుడు.

## అధ్యాయము 1

*హీలమన్ యొక్క కుమారుడైన నీఫై దేశము నుండి బయటికి వెడలిపోవును; మరియు అతని కుమారుడు నీఫై వృత్తాంతములను ఉంచును—సూచనలు మరియు అద్భుతములు విస్తరించి-నప్పటికీ, నీతిమంతులను సంహరించుటకు దుర్మార్గులు ప్రణాళిక చేయుదురు—క్రీస్తు యొక్క జననము రాత్రి వచ్చును—సూచన ఇవ్వబడును మరియు ఒక క్రొత్త నక్షత్రము ఉదయించును—*

*అబద్ధములు మరియు మోసములు అధికమగును; మరియు గాడియాంటన్ దొంగలు అనేకులను సంహరింతురు. సుమారు క్రీ.శ. 1—4. సం.*

ఇప్పుడు ఇది జరిగెను, తొంబది ఒకటవ సంవత్సరము గడిచిపోయెను: మరియు లీహై యెరూషలేమును విడిచిన సమయమునుండి ఆరు వందల సంవత్సరములు గడిచిపోయెను; మరియు అది లకోనియస్ ముఖ్య న్యాయాధిపతి మరియు దేశముపైన పరిపాలకుడైన సంవత్సరమందై యుండెను.

2 మరియు హీలమన్ యొక్క కుమారుడైన నీఫై తన పెద్ద కుమారుడైన నీఫైకి కంచు యొక్క పలకలు మరియు భద్రపరచబడిన వృత్తాంతములన్నియు మరియు లీహై యెరూషలేము నుండి బయటికి వెడలి పోయినప్పటి నుండి పవిత్రముగా ఉంచబడిన సమస్త వస్తువులను గూర్చిన బాధ్యతనిచ్చి, జారహెమ్ల యొక్క దేశమునుండి బయటికి వెడలిపోయెను.

3 అప్పుడు అతడు దేశము నుండి బయటికి వెడలిపోయెను: మరియు అతడు ఎక్కడకు వెళ్లెనో ఏ మనుష్యుడును ఎరుగడు మరియు అతని స్థానములో అతని కుమారుడు నీఫై వృత్తాంతములను అవును ఈజనుల యొక్క వృత్తాంతములను భద్రపరచెను.

4 మరియు ఇది జరిగెను, తొంబది రెండవ సంవత్సరము యొక్క ప్రారంభమందు, ఇదిగో ప్రవక్తల యొక్క ప్రవచనములు అధిక సంపూర్ణముగా నెరవేరుట మొదలాయెను. ఏలయనగా జనుల మధ్య మరి గొప్ప సూచనలు మరియు మరి గొప్ప అద్భుత క్రియలుండుట మొదలాయెను.

5 కానీ, లేమనీయుడైన సమూయేలు ద్వారా పలుకబడిన మాటలు నెరవేరుటకు సమయము గతించి పోయెనని చెప్పుట మొదలు పెట్టిన వారు కొందరు అక్కడుండిరి.

6 మరియు వారు తమ సహోదరులపైన ఆనందించుట మొదలు పెట్టి ఇట్లు చెప్పిరి. ఇదిగో సమయము గతించి పోయెను; మరియు సమూయేలు యొక్క మాటలు నెరవేరలేదు. కాబట్టి ఈ విషయమును గూర్చిన మీసంతోషము మరియు మీ విశ్వాసము వ్యర్థమాయెను.

7 మరియు ఇది జరిగెను, వారు దేశమంతటా ఒక గొప్ప అలజడిని చేసిరి: మరియు ఏ విధము చేతనైనను ఆ చెప్పబడిన సూచనలు సంభవించవేమోనని విశ్వసించిన ఆ జనులు మిక్కిలి దుఃఖముతోనుండుట మొదలుపెట్టిరి.

8 కానీ ఇదిగో, వారి విశ్వాసము వ్యర్థము కాలేదని వారు ఎరుగునట్లు వారు అక్కడ ఏ రాత్రి లేనట్లు ఒక పగలువలే నుండు ఆదినము మరియు ఆ పగలు మరియు ఆ రాత్రి కొరకు నిరంతరము కనిపెట్టిరి.

9 ఇప్పుడు ఇది జరిగెను, ప్రవక్తయైన సమూయేలు ద్వారా ఇవ్వబడిన ఆ సూచన జరుగని యెడల ఆ ఆచారములందు విశ్వసించిన వారందరు చంపబడవలెనని అవిశ్వాసుల ద్వారా ఒక దినము ప్రత్యేక పరచబడెను.

10 ఇప్పుడు ఇది జరిగెను, నీఫై యొక్క కుమారుడైన నీఫై, తన జనుల యొక్క ఈ దుర్మార్గమును చూచినప్పుడు, అతని హృదయము మిక్కిలి దుఃఖించెను.

11 మరియు ఇది జరిగెను, అతడు బయటికి వెళ్ళి; మరియు తనను నేల మీద క్రిందికి వంచుకొని మరియు తన దేవునికి అతని జనులు, అవును వారి పితరుల యొక్క ఆచారమందు వారి విశ్వాసమును బట్టి నాశనము చేయబడబోవుచున్న వారి నిమిత్తము బలముగా మొర పెట్టెను.

12 మరియు ఇది జరిగెను, ఆ దినమంతయు అతడు ప్రభువునకు బలముగా మొర పెట్టెను; మరియు ఇదిగో ప్రభువు యొక్క స్వరము అతనికి ఇట్లు చెప్పుచూ వచ్చెను.

13 నీ తలను పైకెత్తుము మరియు ఆనందించుము. ఏలయనగా ఇదిగో సమయము సమీపించినది; మరియు ఈ రాత్రి యందు సూచన ఇవ్వబడును మరియు నా పరిశుద్ధ ప్రవక్తల యొక్క నోటిద్వారా పలుకబడునట్లు నేను చేసిన ఆ సమస్తమును నేను నెరవేర్చెదనని లోకమునకు చూపుటకు ఉదయమున నేను లోకములోనికి వచ్చెదను.

14 ఇదిగో, లోకము యొక్క పునాదినుండి మనుష్యుల యొక్క సంతానమునకు నేను తెలియజేసిన విషయములన్నిటినీ నెరవేర్చుటకు తండ్రి యొక్కయు మరియు కుమారుని యొక్కయు ఇరువురి—నన్ను బట్టి తండ్రి యొక్కయు మరియు నా శరీరమును బట్టి కుమారుని యొక్కయు

చిత్తమును జరిగించుటకు నేను నా స్వజనుల యొద్దకు వచ్చెదను; మరియు ఇదిగో, సమయము సమీపించినది: మరియు ఈ రాత్రి ఆ సూచన ఇవ్వబడును.

15 మరియు ఇది జరిగెను, నీఫైకి వచ్చినమాటలు అవి చెప్పబడినట్లుగా నెరవేరెను. ఏలయనగా ఇదిగో సూర్యుడు క్రిందికి పోవు సమయమున ఎట్టి చీకటి లేకుండెను: మరియు రాత్రి వచ్చినప్పుడు ఎట్టిచీకటి లేకుండెను గనుక జనులు ఆశ్చర్యపడుట ప్రారంభించిరి.

16 మరియు ప్రవక్తల యొక్క మాటలను విశ్వసించియుండని వారునేలకు పడి మరియు వారు మరణించినట్లయిన వారు అనేకులు అక్కడుండిరి. ఏలయనగా ప్రవక్తల యొక్క మాటల యందు విశ్వసించిన వారి కొరకు వారు వేసిన గొప్ప నాశనప్రణాళిక వ్యర్థము చేయబడెనని వారు ఎరిగిరి. ఏలయనగా ఇవ్వబడిన సూచన అప్పటికే సమీపమున ఉండెను.

17 మరియు దేవుని యొక్క కుమారుడు త్వరలో తప్పక ప్రత్యక్షము కావలెనని తెలుసుకొనుట వారు మొదలుపెట్టిరి. అవును, క్లుప్తముగా పడమటి నుండి తూర్పునకు, ఉత్తర దేశమందు మరియు దక్షిణ దేశమందు రెండింట, సమస్త భూముఖముపైన జనులందరు, వారు నేలకు పడునంత మిక్కిలిగా ఆశ్చర్యము చెందిరి.

18 ఏలయనగా ప్రవక్తలు ఈ విషయములను గూర్చి అనేక సంవత్సరముల పాటు సాక్ష్యమిచ్చిరని మరియు ఇవ్వబడిన సూచన అప్పటికే సమీపముననున్నదని వారు ఎరిగిరి: మరియు వారి దుర్నీతి మరియు వారి అవిశ్వాసమును బట్టి వారు భయపడుట మొదలు పెట్టిరి.

19 మరియు ఇది జరిగెను, ఆ రాత్రియందంతా ఎట్టి చీకటి లేకుండెను. కానీ, అది మిట్ట మధ్యాహ్నమువలే వెలుగుగా ఉండెను; మరియు ఇది జరిగెను సూర్యుడు తన సరియైన క్రమమును బట్టి ఉదయమందు తిరిగి ఉదయించెను: మరియు ఇవ్వబడిన సూచనను బట్టి అది ప్రభువు జన్మించవలసిన దినమని వారు ఎరిగిరి.

20 మరియు ఇది అవును, అన్ని సూచనలు, ప్రతి పొల్లు, ప్రవక్తల యొక్క మాటలను బట్టి జరిగెను.

21 మరియు ఇది కూడ జరిగెను, వాక్యము ప్రకారము ఒక క్రొత్త నక్షత్రము ప్రత్యక్షమాయెను.

22 మరియు ఇది జరిగెను, ఈ సమయము నుండి ముందుకు వారు చూచిన ఆ సూచనలు మరియు అద్భుతములును వారు విశ్వసించ కూడదనిన ఉద్దేశముతో వారి హృదయములను కఠినపరచుటకు సాతాను ద్వారా జనుల మధ్య ముందుకు పంపబడిన అబద్ధములుండుట మొదలాయెను. కానీ ఈ అబద్ధములు మరియు మోసములున్నప్పటికీ జనులలో అధిక భాగము విశ్వసించిరి మరియు ప్రభువునకు పరివర్తన చెందిరి.

23 మరియు ఇది జరిగెను, దాని యందు ఒక గొప్ప పాపముల యొక్క క్షమాపణ ఉన్న పశ్చాత్తాపము నిమిత్తము బాప్తీస్మమిచ్చుచూ నీఫై; మరియు ఇతరులనేకులు కూడ జనుల మధ్య ముందుకు వెళ్ళిరి: మరియు ఆ విధముగా జనులు దేశమందు తిరిగి సమాధానము కలిగి యుండుట మొదలుపెట్టిరి.

24 మరియు మోషే ధర్మశాస్త్రమును అనుసరించుట ఇక ఏమాత్రము అవసరము లేదని లేఖనముల ద్వారా ఋజువు చేయుటకు ప్రయత్నించుచూ బోధించుట మొదలు పెట్టిన కొందరు తప్ప ఎట్టి వివాదములు లేకుండెను. ఇప్పుడు లేఖనములను గ్రహించక ఈ విషయమందు వారు పొరపడిరి.

25 కానీ ఇది జరిగెను, వారు త్వరలోనే పరివర్తన పొందిరి; మరియు వారున్న ఆ పొరపాటును గూర్చి ఒప్పింపబడిరి. ఏలయనగా ధర్మశాస్త్రము ఇంకను నెరవేరలేదని మరియు అది ప్రతి పొల్లునందు నెరవేరవలెనని వారికి తెలియజేయబడెను. అవును అది నెరవేరవలెనని, అవును అదంతయు నెరవేరు వరకు ఒక పొల్లు లేక ఒక రవ్వ అయినను పోదని వాక్యము వారికి వచ్చెను. కాబట్టి ఈ సంవత్సరమందే వారి పొరపాటు యొక్క జ్ఞానమునకు వారు తేబడిరి మరియు వారి తప్పులను ఒప్పుకొనిరి.

26 మరియు ఆ విధముగా పరిశుద్ధ ప్రవక్తలందరి యొక్క ప్రవచనము యొక్క మాటలను బట్టి, సంభవించిన సూచనలను బట్టి జనులకు సంతోషవార్తలను తెచ్చుచూ తొంబది రెండవ సంవత్సరము గతించిపోయెను.

27 మరియు ఇది జరిగెను, దేశమును పట్టి పీడించుచూ పర్వతముల పైన నివసించుచున్న గాడియాంటన్ దొంగలు తప్ప, తొంబది మూడవ

సంవత్సరము కూడ సమాధానమందు గడిచి-
పోయెను. ఏలయనగా వారి దుర్గములు మరియు
వారి రహస్య స్థలములు ఎంత బలమైనవనగా,
జనులు వారిని జయించలేక పోయిరి. కాబట్టి వారు
అనేక నరహత్యలు జరిగించిరి; మరియు జనుల
మధ్య అధిక హత్యాకాండ చేసిరి.
28 మరియు ఇది జరిగెను తొంబది నాలుగవ
సంవత్సరమందు వారు ఒక గొప్ప స్థాయిలో
వృద్ధిపొందుట మొదలు పెట్టిరి. ఎందుచేతననగా
వారి యొద్దకు పారిపోయిన, నీఫైయుల యొక్క
అసమ్మతి వారిలో అనేకులు అక్కడుండిరి.
అది దేశమందు నిలిచిన నీఫైయులకు అధిక
దుఃఖమును కలుగజేసెను.
29 మరియు లేమనీయుల మధ్య కూడ అధిక
దుఃఖము యొక్క హేతువుండెను. ఏలయనగా
ఇదిగో ఎదిగి మరియు సంవత్సరములందు
బలముగా వృద్ధిపొందుట మొదలు పెట్టిన అనేక
పిల్లలను వారు కలిగి యుండిరి. వారికి వారే
తయారయి మరియు గాడియాంటన్ దొంగలను
చేరుటకు జోరమీయులైన కొందరి చేత వారి
అబద్ధములు మరియు వారి ఇచ్ఛకపు మాటల చేత
నడిపించివేయబడిరి.
30 మరియు ఆ విధముగా లేమనీయులు కూడ
బాధింపబడిరి మరియు ఉదయించుచున్న తరము
యొక్క దుర్మార్గమును బట్టి వారి విశ్వాసము;
మరియు నీతి విషయమై క్షీణించుట మొదలు పెట్టిరి.

## అధ్యాయము 2

*దుర్మార్గము మరియు అసహ్యములు జనుల మధ్య హెచ్చగును—గాడియాంటన్ దొంగలకు వ్యతిరేకముగా తమను కాపాడుకొనుటకు నీఫైయులు మరియు లేమనీయులు ఐక్య-మగుదురు—పరివర్తన నొందిన లేమనీయులు తెల్లగా అగుదురు మరియు నీఫైయులని పిలువ-బడుదురు. సుమారు క్రీ. శ. 5—16. సం.*

మరియు ఇది జరిగెను, తొంబది అయిదవ
సంవత్సరము కూడ ఆవిధముగా గడిచి పోయెను
మరియు జనులు, వారు వినిన ఆ సూచనలు
మరియు అద్భుతములను మరచిపోవుట మొదలు
పెట్టిరి; మరియు పరలోకము నుండి సూచన లేక
అద్భుతము యెడల, తక్కువ మరియు మరి
తక్కువ ఆశ్చర్యపడుట మొదలు పెట్టిరి. ఎంత-
యనగా వారు తమ హృదయములయందు
కఠినులుగా మరియు వారి మనస్సుల యందు
గృడ్డిగా ఉండుట మొదలు పెట్టిరి; మరియు వారు
విని మరియు చూచిన సమస్తమును సంశయించుట
మొదలు పెట్టిరి.
2 అది, జనుల యొక్క హృదయములను
నడిపించి వేయుటకు మరియు మోసగించుటకు,
మనుష్యుల చేత మరియు అపవాది యొక్క శక్తి
చేత చేయబడినదని, వారి హృదయముల యందు
ఒక వ్యర్థమైన విషయమును ఊహించికొనిరి;
మరియు ఆ విధముగా సాతాను జనుల యొక్క
హృదయముల స్వాధీనమును తిరిగి సంపాదించెను.
ఎంతయనగా అతడు వారి నేత్రములను గృడ్డిగా
చేసెను: మరియు క్రీస్తు యొక్క సిద్ధాంతము ఒక
మూర్ఖమైన మరియు వ్యర్థమైన విషయమని
విశ్వసించుటకు వారిని నడిపించి వేసెను.
3 మరియు ఇది జరిగెను, జనులు దుర్మార్గము
మరియు అసహ్యములయందు బలముగా వృద్ధి
పొందుట మొదలు పెట్టిరి: మరియు ఇంక ఎక్కువ
సూచనలు లేక అద్భుతములు ఇవ్వబడ వలెనని
వారు విశ్వసించ లేదు; మరియు సాతాను జనుల
యొక్క హృదయములను నడిపించి వేయుచూ,
వారిని శోధించుచూ మరియు వారు దేశమందు
గొప్ప దుర్మార్గము జరిగించునట్లు వారిని చేయుచూ,
చుట్టూ వెళ్ళెను.
4 మరియు ఆ విధముగా తొంబది ఆరవ
సంవత్సరము గడిచి పోయెను: మరియు తొంబది
ఏడవ సంవత్సరము కూడ; మరియు తొంబది
ఎనిమిదవ సంవత్సరము కూడ; మరియు
తొంబది తొమ్మిదవ సంవత్సరము కూడ.
5 మరియు నీఫైయుల యొక్క జనులపైన రాజైన
మోషైయ యొక్క దినముల నుండి వంద
సంవత్సరములు కూడ గడిచిపోయెను.
6 మరియు లీహై యెరూషలేమును వదలినప్పటి
నుండి ఆరు వందల తొమ్మిది సంవత్సరములు
గడిచిపోయెను.
7 మరియు క్రీస్తు లోకము లోనికి రావలెనని
ప్రవక్తల ద్వారా పలుకబడిన సూచన ఇవ్వబడిన
సమయము నుండి తొమ్మిది సంవత్సరములు
గడిచిపోయెను.

8 ఇప్పుడు, సూచన ఇవ్వబడిన ఈ కాలము
నుండి, లేక క్రీస్తు యొక్క రాక నుండి నీఫైయులు
తమ కాలమును లెక్క పెట్టుకొనుట మొదలు పెట్టిరి.
కాబట్టి తొమ్మిది సంవత్సరములు గతించి పోయెను.
9 మరియు వృత్తాంతముల యొక్క బాధ్యత
కలిగిన, నీఫై యొక్క తండ్రియైన నీఫై జారహెమ్ల
యొక్క దేశమునకు తిరిగి రాలేదు; మరియు
దేశమంతటిలో ఎక్కడను కనుగొనబడలేదు.
10 మరియు ఇది జరిగెను, వారిమధ్యకు పంప-
బడిన అధికమైన బోధ మరియు ప్రవచనము
ఉన్నప్పటికీ, జనులు ఇంకను దుర్మార్గమందు
నిలిచి యుండిరి మరియు ఆ విధముగా పదవ
సంవత్సరము కూడ గడిచిపోయెను: మరియు
పదకొండవ సంవత్సరము కూడ దుర్నీతి యందు
గడిచిపోయెను.
11 మరియు ఇది జరిగెను, పదమూడవ
సంవత్సరమందు సమస్త దేశమంతటా యుద్ధములు
మరియు పోరాటములుండుట మొదలాయెను.
ఏలయనగా గాడియాంటన్ దొంగలు ఎంతో
అధిక సంఖ్యాకులై మరియు జనులలో ఎంతో
అధికులను సంహరించి మరియు ఎన్నో అనేక
పట్టణములను పాడుచేసి మరియు దేశమంతటా
ఎంతో అధికమైన మరణము మరియు మారణ-
హోమము వ్యాపింపచేసిరనగ నీఫైయులు మరియు
లేమనీయులు ఇరువురు, జనులందరు వారికి
వ్యతిరేకముగా ఆయుధములను తీసుకొనుట
అవసరమాయెను.
12 కాబట్టి ప్రభువునకు పరివర్తనపొందిన
లేమనీయులందరు వారి సహోదరులైన నీఫైయు-
లతో ఐక్యమైరి; మరియు వారి ప్రాణములు
మరియు వారి స్త్రీలు మరియు వారి పిల్లల యొక్క
క్షేమము కొరకు, అవును మరియు వారి సంఘము
యొక్క మరియు వారి ఆరాధన మరియు వారి
స్వాతంత్ర్యము మరియు వారి విడుదల యొక్క
వారి హక్కులు మరియు వారి విశేషాధికారములు
నిలుపు కొనుటకు కూడ, ఆ గాడియాంటన్
దొంగలకు వ్యతిరేకముగా ఆయుధములను
తీసుకొనుటకు బలవంతము చేయబడిరి.
13 మరియు ఇది జరిగెను, ఈ పదమూడవ
సంవత్సరము గతించిపోవుటకు ముందు మిక్కిలి
తీవ్రమైన ఈ యుద్ధమును బట్టి, నీఫైయులు పూర్తి
నాశనముతో బెదరింపబడిరి.
14 మరియు ఇది జరిగెను, నీఫైయులతో ఐక్య-
మైన ఆ లేమనీయులు నీఫైయుల మధ్య లెక్కింప
బడిరి.
15 మరియు వారి శాపము వారినుండి తీసివేయ-
బడెను: మరియు వారి చర్మము నీఫైయులకువలే
తెల్లగా ఆయెను.
16 మరియు వారి యువకులు మరియు వారి
కుమార్తెలు మిక్కిలి సుందరముగా అయిరి మరియు
వారు నీఫైయుల మధ్య లెక్కింపబడిరి: మరియు
నీఫైయులని పిలువబడిరి మరియు ఆ విధముగా
పదమూడవ సంవత్సరము ముగిసెను.
17 మరియు ఇది జరిగెను, పదునాలుగవ
సంవత్సరము యొక్క ప్రారంభమందు దొంగలు
మరియు నీఫై యొక్క జనుల మధ్య యుద్ధము
కొనసాగెను; మరియు మిక్కిలి తీవ్రమాయెను.
అయినప్పటికీ నీఫై యొక్క జనులు దొంగలపైన
కొంత అనుకూలతను పొందిరి. ఎంతయనగా
వారిని తమ దేశములలోనుండి వారు బయటికి
పర్వతములలోనికి మరియు వారి రహస్య
స్థలములలోనికి తిరిగి తరిమి వేసిరి.
18 మరియు ఆవిధముగా పదునాలుగవ
సంవత్సరము ముగిసెను: మరియు పదునైదవ
సంవత్సరమందు వారు నీఫై యొక్క జనులకు
వ్యతిరేకముగా ముందుకు వచ్చిరి; మరియు నీఫై
యొక్క జనుల యొక్క దుర్మార్గము మరియు వారి
అనేక వివాదములు మరియు విభజనలను బట్టి
గాడియాంటన్ దొంగలు వారిపైన అనేక
అనుకూలతలను పొందిరి.
19 మరియు ఆవిధముగా పదునైదవ
సంవత్సరము ముగిసెను: మరియు ఆ విధముగా
జనులు అనేక బాధల యొక్క స్థితి యందుండిరి;
మరియు నాశనపు ఖడ్గము వారిపైన వ్రేలాడెను.
ఎంతయనగా వారు దాని చేత కొట్టి వేయబడుటకు
సిద్ధముగా ఉండిరి; మరియు ఇది వారి దుర్నీతిని
బట్టియే.

## అధ్యాయము 3

*లకోనియస్ మరియు నీఫైయులు; వారు మరియు వారి దేశములు లొంగిపోవలెనని గాడియాంటన్ నాయకుడు గిదియాన్హి కోరును—లకోనియస్,*

*గిద్గిద్దోనిని సైన్యముల యొక్క ముఖ్య*
*అధికారిగా నియమించును—వారిని రక్షించు-*
*కొనుటకు నీఫైయులు జారహెమ్ల మరియు సమృద్ధి*
*స్థలమందు సమావేశమగుదురు. సుమారు క్రీ. శ.*
*16—18. సం.*

మరియు ఇప్పుడు ఇది జరిగెను, క్రీస్తు యొక్క రాక-
నుండి పదహారవ సంవత్సరమందు లకోనియస్
దేశము యొక్క పాలకుడు, ఈ దొంగల ముఠా
యొక్క నాయకుడు మరియు పాలకుని నుండి ఒక
లేఖను అందుకొనెను; మరియు ఇట్లు చెప్పుచూ
వ్రాయబడిన మాటలు ఇవే.
2 దేశము యొక్క మిక్కిలి ఉన్నత మరియు
ముఖ్య పాలకుడవైన లకోనియస్, ఇదిగో నేను ఈ
లేఖను నీకు వ్రాయుచున్నాను; మరియు మీ హక్కు
మరియు స్వాతంత్ర్యము అని మీరు తలంచిన
దానిని నిలుపుకొనుట యందు, నీ ధృఢత్వము
మరియు నీజనుల యొక్క ధృఢత్వమును బట్టి
కూడ నిన్ను మిక్కిలి గొప్పగా ప్రశంసించు-
చున్నాను. అవును మీ స్వాతంత్ర్యము మరియు
మీ ఆస్థి మరియు మీ దేశము లేక అట్లు మీరు
పిలచుచున్న దాని యొక్క రక్షణ యందు, మీరు
ఒక దేవుని యొక్క హస్తము ద్వారా సహాయము
పొందుచున్నట్లు మీరు బాగుగా నిలిచి యున్నారు.
3 మరియు అతి ఉన్నతమైన లకోనియస్
ఇప్పుడు ఈ సమయమున తమ ఆయుధములతో
నిలచియుండి మరియు—నీఫైయుల మీదికి దిగి-
పోయి మరియు వారిని నాశనము చేయుడి అను
మాట కొరకు గొప్ప ఆసక్తితో ఎదురు చూచు-
చున్న, నాయొక్క అధికారమందున్న అనేక
శూరులైన మనుష్యులకు వ్యతిరేకముగా మీరు
నిలువగలరని తలంచుటకు మీరు అంత
మూర్ఖముగా మరియు వ్యర్థముగా ఉన్నందున
నాకు జాలిగా అనిపించుచున్నది.
4 మరియు నేను వారి జయింపబడలేని ఆత్మను
ఎరిగియున్నాను; యుద్ధభూమి యందు వారిని
ఋజువు చేసియున్నాను, మీరు వారికి చేసిన
అనేక తప్పిదములను బట్టి మీ యెడల, వారి నిత్య
ద్వేషమును ఎరిగి యున్నాను. కావున వారు మీకు
వ్యతిరేకముగా వచ్చిన యెడల, వారు మిమ్ములను
సంపూర్ణ నాశనముతో దర్శింతురు.
5 కాబట్టి సరియైనదని మీరు విశ్వసించు దాని
యందు, మీ ధృఢత్వము మరియు యుద్ధభూమి
యందు మీఉన్నతమైన ఆత్మను బట్టి మీ క్షేమము
కొరకు తలంచుచూ, నేను ఈ లేఖను వ్రాసి దానికి
నాస్వంత చేతితో ముద్రవేసితిని.
6 కాబట్టి, వారు మిమ్ములను ఖడ్గముతో దర్శించి
మరియు నాశనము మీపైకి వచ్చుట కంటే, మీరు
ఈ నాజనులకు మీ పట్టణములు, మీ దేశములు
మరియు మీకు కలిగినవి అప్పగించి వేయవలెనని
కోరుచూ నేను మీకు వ్రాయుచున్నాను.
7 లేక ఇతర మాటలలో మిమ్ములను మాకు
అప్పగించి వేసుకొనుడి: మరియు మాతో ఐక్యమై
మరియు మా రహస్య కార్యములతో పరిచయ-
మొందుడి మరియు మీరు మా వలే ఉండునట్లు
మా సహోదరులగుడి—మాదాసులు కాదు, కానీ
మా సహోదరులు మరియు మేము కలిగిన
దంతటిలో భాగస్వాములు.
8 మరియు ఇదిగో, నేను మీతో ప్రమాణము
చేయుచున్నాను. మీరు ఒక ఒట్టుతో దీనిని చేసిన
యెడల, మీరు నాశనము చేయబడరు. కానీ మీరు
దీనిని చేయని యెడల, నేను ఒక ఒట్టుతో
మీతో ప్రమాణము చేయుచున్నాను. పైనెలలో
నాసైన్యములు మీకు వ్యతిరేకముగా దిగి రావలెనని
నేను ఆజ్ఞాపించెదను; మరియు వారు వారి చేతిని
ఆపరు మరియు విడువరు. కానీ మిమ్ములను
సంహరించెదరు మరియు మీరు నిర్మూలమగు
వరకు కూడ ఖడ్గము మీపైన పడనిత్తురు.
9 మరియు ఇదిగో, నేను గిద్దియాన్హిని
మరియు నేను గాడియాంటన్ యొక్క ఈ రహస్య
సంఘము యొక్క పాలకుడను. ఆ సంఘము
మరియు దానియొక్క కార్యములు మంచివని
నేను ఎరుగుదును; మరియు అవి పురాతన
దినములవి మరియు అవి మాకు క్రిందకు
అందించబడినవి.
10 మరియు లకోనియస్, నేను ఈ లేఖను నీకు
వ్రాయుచున్నాను మరియు వారి ప్రభుత్వము
యొక్క హక్కులను, వారి నుండి తీసుకొనుటలో,
మీదుర్మార్గమును బట్టి మీనుండి అసమ్మతితో వెళ్లి-
పోయిన, ఈ నా జనులు తమ హక్కులు మరియు
ప్రభుత్వమును తిరిగి సంపాదించు కొనునట్లు
రక్తము చిందింపబడకుండ మీరు మీదేశములు

మరియు మీరు కలిగిన వాటిని అప్పగించి వేయుదురని నేను నిరీక్షించుచున్నాను: మరియు మీరు దీనిని చేస్తేనే తప్ప, నేను వారి అన్యాయముల పగ తీర్చు కొనెదను, నేను గిదియాన్హిని.

11 మరియు ఇప్పుడు ఇది జరిగెను, లకోనియస్ ఈ లేఖను అందుకొనినప్పుడు నీఫైయుల దేశము యొక్క స్వాధీనమును కోరుట మరియు ఆ దుర్మార్గమైన మరియు అసహ్యమైన దొంగల వద్దకు అసమ్మతితో వెళ్ళిపోవుట ద్వారా తమకు తామే అన్యాయము చేసికొని యుండుట తప్ప, ఎట్టి అన్యాయము పొంది యుండని వారి యొక్క అన్యాయములకు పగ తీర్చుకొనుట మరియు జనులను బెదరించుట యందు కూడ, గిదియాన్హి యొక్క ధైర్యమును బట్టి అతడు మిక్కిలిగా ఆశ్చర్యము పొందెను.

12 ఇప్పుడు ఇదిగో, పాలకుడైన ఈ లకోనియస్ ఒక న్యాయమైన మనుష్యుడు మరియు ఒక దొంగ యొక్క కోరిక మరియు బెదరింపుల చేత భయపడ లేదు. కాబట్టి అతడు దొంగల యొక్క పాలకుడైన గిదియాన్హి యొక్క లేఖను ఆలకించలేదు. కానీ వారికి వ్యతిరేకముగా దొంగలు దిగి వచ్చు సమయమునకు ముందుగా బలము కొరకు ప్రభువునకు తన జనులు మొరపెట్టునట్లు అతడు చేసెను.

13 అవును, వారి దేశము తప్ప, వారి స్త్రీలు మరియు వారి పిల్లలు, వారి మందలు మరియు వారి గుంపులు మరియు వారు కలిగిన సమస్తమును వారు ఒక స్థలమునకు చేర్చవలెనని అతడు జను-లందరి మధ్య ఒక ప్రకటనను పంపెను.

14 మరియు అతడు వారి చుట్టూ కోటలు కట్ట-బడునట్లు మరియు వాటి బలము మిక్కిలి గొప్పగా ఉండునట్లు చేసెను; మరియు అతడు నీఫైయుల యొక్క మరియు లేమనీయుల యొక్క ఇరువురి లేక నీఫైయుల మధ్య లెక్కింపబడిన వారందరి యొక్క సైన్యములు వారిని కాచి యుండుటకు మరియు వారిని దొంగల నుండి, పగలు మరియు రాత్రి కాపలా కాయుటకు చుట్టూ కావలి వారు ఉంచబడునట్లు చేసెను.

15 అవును అతడు వారితో చెప్పెను: ప్రభువు జీవించియున్నట్లు మీరు మీదుర్ణీతులన్నిటి విషయములో పశ్చాత్తాపము పొంది మరియు ప్రభువునకు మొరపెట్టితేనే తప్ప, మీరు ఏ విధముగానూ ఆ గాడియాంటన్ దొంగల యొక్క చేతులలో నుండి బయటికి విడిపింపబడరు.

16 మరియు లకోనియస్ యొక్క మాటలు మరియు ప్రవచనములు ఎంత గొప్పవి మరియు అద్భుతమైనవనగా, అవి జనులందరి పైన భయము వచ్చునట్లు చేసెను: మరియు లకోనియస్ యొక్క మాటలను బట్టి చేయుటకు వారు తమను, తమ బలమందు వినియోగించిరి.

17 మరియు ఇది జరిగెను, వారికి వ్యతిరేకముగా అరణ్యము నుండి బయటికి దొంగలు దిగి వచ్చు సమయమున వారిని ఆజ్ఞాపించి నడిపించుటకు నీఫైయుల యొక్క సైన్యములన్నిటిపైన ముఖ్య సైనికాధికారులను లకోనియస్ నియమించెను.

18 ఇప్పుడు ముఖ్య సైనికాధికారులందరి మధ్య ప్రముఖుడు మరియు నీఫైయుల సైన్యములన్నిటి యొక్క గొప్ప సేనాధిపతి నియమింపబడెను: మరియు అతని పేరు గిద్గిద్దోని.

19 ఇప్పుడు బయల్పాటు మరియు ప్రవచనము యొక్క కూడ ఆత్మ కలిగిన ఒకనిని (దుర్మార్గము యొక్క వారి దినముల యందు తప్ప) వారి సైనికాధికారుల ముఖ్యునిగా నియమించుట నీఫైయులందరి మధ్య ఒక ఆచారమై యుండెను. కాబట్టి ఈ గిద్గిద్దోని వారి మధ్య ఒక గొప్ప ప్రవక్త అయిఉండెను: ముఖ్య న్యాయాధిపతి కూడ అయి ఉండెను.

20 ఇప్పుడు జనులు గిద్గిద్దోనితో చెప్పిరి: ప్రభువునకు ప్రార్థన చేయుము మరియు మనము దొంగలపై పడి మరియు వారిని వారి స్వంత దేశములలోనే నాశనము చేయునట్లు మనము పర్వతములపైన మరియు అరణ్యములోనికి ఎక్కి వెళ్ళుదము.

21 కానీ గిద్గిద్దోని వారితో చెప్పెను: ప్రభువు నిషేధించు గాక. ఏలయనగా మనము వారికి వ్యతిరేకముగా ఎక్కి వెళ్ళిన యెడల, ప్రభువు మనలను వారి చేతుల లోనికి అప్పగించును. కాబట్టి మనలను మన దేశముల యొక్క మధ్యలో మనము సిద్ధపరచు కొందము: మరియు మనము మన సైన్యములను సమకూర్చుకొందము మరియు మనము వారికి వ్యతిరేకముగా వెళ్ళము. కానీ వారు మనకు వ్యతిరేకముగా వచ్చు వరకు మనము కనిపెట్టెదము. కాబట్టి ప్రభువు జీవించునట్లు

మనము దీనిని చేసిన యెడల, ఆయన వారిని
మన చేతులలోనికి అప్పగించును.
22 మరియు ఇది జరిగెను, పదిహేడవ సంవత్సర-
మందు, సంవత్సరము యొక్క చివరి భాగమందు
లకోనియస్ యొక్క చాటింపు దేశము యొక్క
ముఖమంతటా ముందుకు వెళ్ళెను: మరియు వారు
తమ గుఱ్ఱములను మరియు తమ రథములను
మరియు తమ పశువులను మరియు తమ మంద-
లను మరియు తమ గుంపులను మరియు తమ
ధాన్యమును మరియు తాము కలిగిన సమస్తమును
తీసికొని మరియు వారి శతృవులకు వ్యతిరేకముగా
వారిని కాపాడు కొనుటకు, వారు కలిసి తమను
కూడుకొనవలెనని నియమింపబడిన స్థలమునకు
వారందరూ ముందుకు వెళ్ళియుండు వరకు, వేలలో
మరియు పదులవేలలో ముందుకు నడచిరి.
23 మరియు నియమింప బడిన దేశము జారహెమ్ల
యొక్క దేశమై యుండెను; మరియు జారహెమ్ల
దేశము మరియు సమృద్ధి దేశము మధ్యనున్న
దేశము, అవును: సమృద్ధి దేశము మరియు నిర్జన
దేశము మధ్యనున్న రేఖయై యుండెను.
24 మరియు ఈదేశమందు తమను సమకూడు-
కొనిన నీఫైయులని పిలువబడిన ఒక గొప్ప అనేక
వేలజనులు ఉండిరి. ఇప్పుడు ఉత్తర దేశము
పైనున్న గొప్ప శాపమును బట్టి వారు దక్షణ దేశ-
మందు తమను సమకూడునట్లు లకోనియస్
చేసెను.
25 మరియు వారు తమ శతృవులకు
వ్యతిరేకముగా తమకు కోటలుకట్టుకొనిరి మరియు
వారు ఒక దేశమందు మరియు ఏక శరీరమందు
నివసించిరి: మరియు వారు లకోనియస్ చేత
పలుకబడిన మాటలకు భయపడిరి. ఎంతయనగా
వారి పాపములన్నిటి విషయమై వారు పశ్చాత్తాపము
పొంది మరియు యుద్ధము చేయుటకు తమకు
వ్యతిరేకముగా తమ శతృవులు దిగివచ్చు సమయ-
మందు ఆయన వారిని విడిపించవలెనని ప్రభువైన
వారి దేవునికి తమ ప్రార్థనలను వారు పైకి పెట్టిరి.
26 మరియు వారి శతృవులను బట్టి వారు మిక్కిలి
దుఃఖాక్రాంతులైరి; మరియు అతని ఉపదేశపు
మాదిరిని వారు ప్రతి విధమైన యుద్ధ ఆయుధము-
లను చేయునట్లు మరియు వారు కవచముతో
మరియు డాలులతో మరియు కేడెములతో
బలముగా ఉండునట్లు గిద్గిద్దోని చేసెను.

## అధ్యాయము 4

*నీఫైయుల సైన్యములు గాడియాంటన్ దొంగలను ఓడింతురు — గిదియాన్హి సంహరింపబడును; మరియు అతని ఉత్తరాధికారి జెమ్నరిహా ఉరితీయ-బడును — నీఫైయులు వారి విజయముల నిమిత్తము ప్రభువును స్తుతింతురు. సుమారు క్రీ. శ. 19—22. సం.*

మరియు ఇది జరిగెను, పదునెనిమిదవ
సంవత్సరము యొక్క చివరి అంతమందు దొంగల
యొక్క ఆ సైన్యములు యుద్ధమునకు సిద్ధపడి
యుండెను మరియు దిగివచ్చుటకు మరియు
కొండల నుండి మరియు పర్వతములు మరియు
అరణ్యము మరియు వారి బలమైన దుర్గములు
మరియు వారి రహస్య స్థలములనుండి బయటికి
అకస్మాత్తుగా వచ్చుటకు మొదలుపెట్టిరి: మరియు
దక్షిణ దేశమందున్న మరియు ఉత్తరము దేశ-
మందున్న రెండింటి, దేశముల యొక్క
స్వాధీనమును తీసుకొనుట మొదలు పెట్టిరి;
మరియు నీఫైయుల ద్వారా వదలి వేయబడిన
సమస్త దేశములు మరియు నిర్జనముగా వదలి
వేయబడిన పట్టణముల యొక్క స్వాధీనమును
తీసుకొనుట మొదలు పెట్టిరి.
2 కానీ ఇదిగో, నీఫైయుల చేత వదలివేయబడిన
ఆ దేశములందు ఏ అడవి జంతువులు లేక వేట
జంతువులు లేకుండెను; మరియు అరణ్యమందు
తప్ప, దొంగలకు ఎట్టి వేట జంతువులు లేకుండెను.
3 మరియు ఆహారము యొక్క కొరతను బట్టి
అరణ్యమందు తప్ప, దొంగలుండ లేక పోయిరి.
ఏలయనగా నీఫైయులు వారి దేశములను
నిర్జనముగా వదలి యుండిరి: మరియు వారి
మందలను మరియు వారి గుంపులను మరియు
వారికి కలిగిన సమస్తమును సేకరించుకొని
యుండిరి మరియు వారు ఏక గుంపుగా ఉండిరి.
4 కాబట్టి నీఫైయులకు వ్యతిరేకముగా స్వచ్ఛంద
యుద్ధమందు పైకి వచ్చుటకు తప్ప, దోచు-
కొనుటకు మరియు ఆహారము సంపాదించుటకు
దొంగలకు ఏ అవకాశము లేకుండెను మరియు
నీఫైయులు ఏక గుంపుయందుండిరి: మరియు అంత
గొప్పదైన ఒక సంఖ్యలో ఉండిరి. ఆ సమయ-
మందు వారు దొంగలను దేశము యొక్క ముఖము

నుండి నాశనము చేయుటకు నిరీక్షించిన ఏడు సంవత్సరముల సమయము వరకు బ్రతుక గలుగునట్లు భోజన సామగ్రులను మరియు గుఱ్ఱములను మరియు పశువులను మరియు ప్రతి విధమైన మందలను తమ కొరకు దాచిపెట్టు కొనిరి; మరియు ఆ విధముగా పదునెనిమిదవ సంవత్సరము గతించిపోయెను.

5 మరియు ఇది జరిగెను, పంతొమ్మిదవ సంవత్సర-
మందు అతడు నీఫైయులకు వ్యతిరేకముగా యుద్ధమునకు ఎక్కి వెళ్ళుట ప్రయోజనకరమని గిద్దియాన్హి కనుగొనెను. ఏలయనగా దోచుకొనుట మరియు దొంగిలించుట మరియు హత్యచేయుట తప్ప, బ్రదుకుటకు వారికి ఏ దారి లేకుండెను.

6 మరియు నీఫైయులు తమపైన వచ్చి మరియు
తమను సంహరింతురేమోనని వారు తిరిగి లేవ-గలుగునట్లు వారు తమను దేశము యొక్క ముఖము పైన వ్యాపింప జేసుకొనుటకు తెగించ-లేదు. కాబట్టి ఈసంవత్సరమందు వారు నీఫైయులకు వ్యతిరేకముగా యుద్ధమునకు ఎక్కి-పోవలెనని గిద్దియాన్హి అతని సైన్యములకు ఆజ్ఞ ఇచ్చెను.

7 మరియు ఇది జరిగెను, వారు యుద్ధమునకు
ఎక్కివచ్చిరి మరియు అది ఆరవ నెలయందై యుండెను మరియు ఇదిగో, వారు యుద్ధమునకు ఎక్కివచ్చిన దినము గొప్పగా మరియు భయంకర-మైనదిగా ఉండెను: మరియు వారు దొంగల యొక్క మాదిరిని వస్త్రములు ధరించి యుండిరి; మరియు వారు తమ నడుముల చుట్టూ ఒక గొఱ్ఱె చర్మమును కలిగి యుండిరి; మరియు వారు రక్త-మందు రంగు వేయబడి యుండిరి మరియు వారి తలలు గొరగబడి యుండెను; మరియు వారు తమపైన శిరస్త్రాణములు కలిగి యుండిరి మరియు వారి కవచములనుబట్టి మరియు వారు రక్తము-నందు రంగు వేయబడి యుండుటను బట్టి, గిద్దియాన్హి యొక్క సైన్యముల యొక్క ఆకారము గొప్పగాను మరియు భయంకరముగాను ఉండెను.

8 మరియు ఇది జరిగెను, నీఫైయుల యొక్క
సైన్యములు వారు గిద్దియాన్హి యొక్క సైన్యము యొక్క ఆకారమును చూచినప్పుడు అందరూ నేలకు పడిరి. ఆయన వారిని విడిచి పెట్ట వలెనని మరియు వారి శత్రువుల యొక్క చేతులలోనుండి బయటికి వారిని విడిపించవలెనని ప్రభువైన వారి దేవునికి తమ మొరలను ఎత్తిరి.

9 మరియు ఇది జరిగెను, గిద్దియాన్హి యొక్క
సైన్యములు దీనిని చూచినప్పుడు వారి సంతోషమును బట్టి వారు ఒక పెద్ద స్వరముతో కేకలు వేయుట మొదలు పెట్టిరి. ఏలయనగా వారి శత్రువుల యొక్క భయమును బట్టి నీఫైయులు కూలిరని వారు తలంచిరి.

10 కానీ ఈ విషయమందు వారు నిరాశ చెందిరి.
ఏలయనగా నీఫైయులు వారికి భయపడ లేదు. కానీ తమ దేవునికి భయపడిరి మరియు రక్షణ కొరకు ఆయనకు ప్రార్థన చేసిరి. కాబట్టి గిద్దియాన్హి యొక్క సైన్యములు వారిపైకి ఉరికినప్పుడు వారు, వారిని ఎదురు కొనుటకు సిద్ధముగా ఉండిరి. అవును ప్రభువు యొక్క బలమందు వారు, వారిని ఎదురు కొనిరి.

11 మరియు ఈ ఆరవనెల యందు యుద్ధము
ప్రారంభమాయెను. అట్టి యుద్ధము గొప్పదిగా మరియు భయంకరమైనదై యుండెను. అవును దాని యొక్క సంహారము గొప్పదిగా మరియు భయంకరమైనదై యుండెను. ఎంతయనగా యెరూషలేమును అతడు వదలిన సమయము నుండి లీహై యొక్క జనులందరి మధ్య అంత-గొప్పదైన సంహారము ఎన్నడును లేకుండెను.

12 మరియు గిద్దియాన్హి చేసిన బెదరింపులు
మరియు ప్రమాణములున్నప్పటికీ, ఇదిగో నీఫైయులు వారిని కొట్టిరి. ఎంతయనగా వారి యెదుట నుండి వారు వెనుకకు పడిరి.

13 మరియు ఇది జరిగెను, అతని సైన్యములు
వారిని అరణ్యము యొక్క సరిహద్దుల వరకు కూడ తరుమ వలెనని మరియు దారిలో వారి చేతుల-లోనికి పడు వానినెవనిని వదలరాదని గిద్గిద్దోని ఆజ్ఞాపించెను మరియు ఆ విధముగా వారు గిద్గిద్దోని యొక్క ఆజ్ఞ నెరవేర్చు వరకు కూడ వారు అరణ్యము యొక్క సరిహద్దులకు వారిని తరిమిరి.

14 మరియు ఇది జరిగెను, ధైర్యముతో నిలువ-
బడి మరియు పోరాడిన గిద్దియాన్హి అతడు పారి-పోవు చుండగా తరుమ బడెను మరియు అతని అధిక పోరాటమువలన అలసియుండిన అతడు పట్టుకొన బడెను మరియు సంహరించ బడెను

మరియు దొంగ గిద్దియాన్హి యొక్క అంతము ఆ
విధముగా ఉండెను.
15 మరియు ఇది జరిగెను, నీఫైయుల యొక్క
సైన్యములు వారి భద్రత యొక్క స్థలమునకు తిరిగి
వచ్చిరి మరియు ఇది జరిగెను ఈ పంతొమ్మిదవ
సంవత్సరము గతించి పోయెను: మరియు
దొంగలు యుద్ధమునకు తిరిగి రాలేదు. లేక
ఇరవైయవ సంవత్సరమందు వారు తిరిగి రాలేదు.
16 మరియు ఇరువది ఒకటవ సంవత్సరమందు
వారు యుద్ధమునకు ఎక్కి రాలేదు, కానీ నీఫై
యొక్క జనులను చుట్టూ ముట్టడి వేయుటకు
వారు అన్ని వైపులలో ఎక్కివచ్చిరి. ఏలయనగా
వారు నీఫై యొక్క జనులను వారి దేశముల నుండి
కొట్టి వేసిన యెడల మరియు వారిని ప్రతివైపు
నుండి చుట్టుకొనిన యెడల మరియు వారి
వెలుపలి ప్రత్యేక సదుపాయముల నుండి వారిని
కొట్టి వేసిన యెడల, వారిని తమ కోరికల
ప్రకారము వారు తమకు లొంగిపోవునట్లు చేయ-
గలరని వారు తలంచిరి.
17 ఇప్పుడు జెమ్నరిహా అనుపేరుగల
మరియొకనిని తమకు నాయకునిగా వారు
నియమించు కొనిరి. కాబట్టి ఈముట్టడి
జరుగునట్లు చేసినది ఆ జెమ్నరిహాయే.
18 కానీ ఇదిగో, ఇది నీఫైయులకు ఒక
ప్రయోజనముగా ఉండెను. ఏలయనగా వారు
కూడబెట్టుకొని దాచియుంచిన వారి అధికమైన
సామగ్రిని బట్టి నీఫైయుల పైనఎట్టి ప్రభావము
ఉండుటకు తగినంత అధిక కాలము ముట్టడి
వేయుట దొంగలకు అసాధ్యమైయుండెను.
19 మరియు దొంగల మధ్య సామగ్రుల యొక్క
స్వల్పత్వమును బట్టి, ఏలయనగా ఇదిగో వారు
అరణ్యమందు సంపాదించిన మాంసమైన ఆ
మాంసము తప్ప, వారు బ్రదుకుటకు వారు
ఏమియూ లేక యుండిరి.
20 మరియు ఇది జరిగెను, అరణ్యమందు వేట
జంతువులు అరుదయ్యెను, ఎంతయనగా దొంగలు
ఆకలితో నశించి పోవుటకు సిద్ధముగా నుండిరి.
21 మరియు నీఫైయులు పగటి యందు మరియు
రాత్రి యందు నిరంతరము బయటికి నడచుచూ
మరియు వారి సైన్యములపైన పడుచూ మరియు
వారిని వేలలో మరియు పదుల వేలలో నరికి-
వేయుచుండిరి.
22 మరియు ఆ విధముగా రాత్రి యందు
మరియు పగటి యందు వారిపైన వచ్చిన గొప్ప
నాశనమును బట్టి వారి ప్రణాళిక నుండి ఉప-
సంహరించుట జెమ్నరిహా యొక్క జనుల యొక్క
కోరికయ్యెను.
23 మరియు ఇది జరిగెను, వారు ముట్టడి నుండి
తమను ఉపసంహరించుకొనవలెనని మరియు
ఉత్తర దేశము యొక్క అతి దూరమైన భాగముల-
లోనికి నడువవలెనని జెమ్నరిహా అతని జను-
లకు ఆజ్ఞ ఇచ్చెను.
24 మరియు ఇప్పుడు గిద్గిద్దోని వారి
ప్రణాళికను గూర్చి మరియు ఆహారము యొక్క
లేమిని బట్టి వారి బలహీనత మరియు వారి మధ్య-
చేయబడిన గొప్ప సంహారమును గూర్చి ఎరిగిన
వాడై, కాబట్టి అతడు తనసైన్యములను రాత్రి
సమయమందు బయటికి పంపెను; మరియు వారి
పలాయన మార్గమును కొట్టి వేసెను మరియు వారి
పలాయన మార్గమందు తన సైన్యములను
ఉంచెను.
25 మరియు దీనిని వారు రాత్రి సమయమందు
చేసిరి మరియు వారి నడకయందు దొంగలను
దాటి ముందుకు చేరిరి. కావున ఉదయమున
దొంగలు వారి నడకను మొదలు పెట్టినప్పుడు
వారు, వారి ముందు మరియు వారి వెనుక ఇరు
వైపుల నీఫైయుల యొక్క సైన్యముల చేత కలుసు-
కొనబడిరి.
26 మరియు దక్షిణముననున్న దొంగలు కూడ
పలాయనమున వారియొక్క స్థలములలో కొట్టి
వేయబడిరి; మరియు ఈ క్రియలన్నియు గిద్గిద్దోని
యొక్క ఆజ్ఞ చేత చేయబడెను.
27 మరియు నీఫైయులకు బందీలుగా తమను
అప్పగించుకొన్న అనేక వేలమంది ఉండిరి;
మరియు వారిలో మిగిలిన వారు సంహరింపబడిరి.
28 మరియు వారి నాయకుడు జెమ్నరిహా పట్టు-
కొనబడెను మరియు ఒక చెట్టు పైన, అవును,
అతడు మరణించు వరకు దానియొక్క పైభాగమున
కూడ ఉరి తీయబడెను: మరియు అతడు
మరణించు వరకు వారు అతనిని ఉరి తీసినప్పుడు
వారు చెట్టును నేలకు కూల్చివేసిరి మరియు ఒక
పెద్ద స్వరముతో కేక వేసి ఇట్లు చెప్పిరి.
29 ఈ మనుష్యుడు నేలకు కూల్చి వేయబడినట్లే
కూడ శక్తి మరియు రహస్య కూడికలను బట్టి

వారిని సంహరించుటకు కోరు వారందరూ నేలకు కూల్చివేయబడునట్లు, వారు చేయుటకు ప్రభువు తనజనులను నీతియందు మరియు హృదయము యొక్క పరిశుద్ధత యందు కాపాడునుగాక.
30 మరియు వారు ఆనందించిరి మరియు ఒక్క
స్వరముతో తిరిగి కేకవేసి ఇట్లు చెప్పిరి. రక్షణ కొరకు వారి దేవుని యొక్క నామమందు వారు ప్రార్థన చేయునంత కాలము, అబ్రాహాము యొక్క దేవుడు మరియు ఇస్సాకు యొక్క దేవుడు మరియు యాకోబు యొక్క దేవుడు ఈ జనులను నీతి యందు కాపాడును గాక.
31 మరియు ఇది జరిగెను, వారి శతృవుల యొక్క
చేతుల లోనికి పడుట నుండి వారిని కాపాడుట యందు ఆయన వారి కొరకు చేసిన గొప్ప-కార్యము కొరకు వారి దేవునికి పాటలు పాడుట యందు మరియు స్తుతించుట యందు, అందరు ఏకముగా వారు ముందుకు వచ్చిరి.
32 అవును వారు కేక వేసిరి: మహోన్నత
దేవునికి హోసన్న మరియు వారు కేక వేసిరి, మహోన్నత దేవుడు, సర్వశక్తిమంతుడైన ప్రభు-వైన దేవుని యొక్క నామము ధన్యమగును గాక.
33 మరియు వారి శతృవుల యొక్క చేతులలో
నుండి వారిని విడిపించుట యందు దేవుని యొక్క గొప్ప మంచితనమును బట్టి అనేక కన్నీళ్ళు ఉబికి వచ్చునంతగా వారి హృదయములు సంతోషముతో ఉండెను; మరియు ఒక నిత్య నాశనము నుండి వారు విడిపింప బడినది వారి పశ్చాత్తాపము మరియు వారి వినయమును బట్టియేనని వారు ఎరిగిరి.

## అధ్యాయము 5

*నీఫైయులు పశ్చాత్తాపము పొందుదురు మరియు వారి పాపములను విడచి పెట్టుదురు—మోర్మన్ అతని జనుల యొక్క చరిత్రను వ్రాయును; మరియు వారికి నిత్యవాక్యము ప్రకటించును—ఇశ్రాయేలు ఆమె దీర్ఘకాల విభజన నుండి కూర్చ-బడును. సుమారు క్రీ. శ. 22–26. సం.*

మరియు ఇప్పుడు ఇదిగో, నీఫైయుల యొక్క జను-లందరి మధ్య పలుకబడిన పరిశుద్ధ ప్రవక్తలందరి యొక్క మాటలను కొంచెమైనను సందేహించిన ఒక సజీవమైన ఆత్మ కూడా లేకుండెను. ఏలయనగా అవి నెరవేర్చబడుట అవసరమని వారు ఎరిగిరి.
2 మరియు ప్రవక్తల యొక్క మాటల ప్రకారము
ఇయ్యబడిన అనేక సూచనలను బట్టి క్రీస్తు వచ్చి-యుండుట అవసరమైయుండునని వారు ఎరిగిరి: మరియు అప్పటికే జరిగిన విషయములను బట్టి చెప్పబడిన దాని ప్రకారము అన్నిసంగతులు జరుగుట అవసరమని వారు ఎరిగిరి.
3 కాబట్టి వారు తమ పాపములన్నిటినీ మరియు
తమ అసహ్యములను మరియు తమ జారత్వము-లను వదలి వేసిరి; మరియు పగలు మరియు రాత్రి పూర్ణ శ్రద్ధతో దేవుని సేవించిరి.
4 మరియు ఇప్పుడు ఇది జరిగెను సంహరింప-
బడని వారిలో ఎవడును తప్పించు కొనకుండు-నంతగా దొంగల బందీలందరిని వారు తీసుకొని-నప్పుడు వారు తమ బందీలను చెరసాలలోనికి వేసి మరియు వారికి దేవుని యొక్క వాక్యము బోధింపబడునట్లు చేసిరి; మరియు తమ పాపముల విషయమై పశ్చాత్తాపము పొంది మరియు వారు ఇక ఏమాత్రము హత్య చేయమని ఒక నిబంధనలోనికి ప్రవేశించిన వారందరు విడుదల చేయబడిరి.
5 కానీ ఎందరైతే ఒక నిబంధనలోనికి
ప్రవేశించక మరియు తమ హృదయములలో ఆ రహస్య హత్యలను కలిగి యుండుటకు ఇంకను కొనసాగుచున్నారో, అవును ఎంతమంది తమ సహోదరులకు వ్యతిరేకముగా బెదరించుచూ కనుగొనబడిరో వారు ధర్మశాస్త్రము ప్రకారము ఖండించబడి మరియు శిక్షించబడిరి.
6 మరియు ఆవిధముగా అంత అధికమైన
దుర్మార్గము మరియు అన్ని అధికమైన హత్యలు చేయబడిన ఆ సమస్త దుర్మార్గమైన మరియు రహస్యమైన మరియు అసహ్యమైన కూడికలకు వారు ముగింపు పెట్టిరి.
7 మరియు ఆవిధముగా ఇరువది రెండవ
సంవత్సరము గడిచి పోయెను; మరియు ఇరువది మూడుకూడ మరియు ఇరువది నాలుగు మరియు ఇరువది అయిదు మరియు ఆ విధముగా ఇరువది ఐదు సంవత్సరములు గతించిపోయెను.
8 మరియు అనేక సూచనలు సంభవించెను.
అవికొందరి కన్నులలో గొప్పవి మరియు అద్భుతమైనవి అయినప్పటికినీ అవన్నియు ఈ గ్రంథమందు వ్రాయబడ లేవు. అవును ఇరువది

అయిదు సంవత్సరముల సమయములో అంత
ఎక్కువ మంది జనుల మధ్య చేయబడిన దాని
యొక్క ఒక నూరవ భాగము కూడ ఈ గ్రంథము
కలిగియుండ లేదు.
9 కానీ ఇదిగో, ఈజనుల యొక్క వ్యవహారము-
లన్నిటినీ కలిగిన గ్రంథములు కలవు: మరియు
ఒక చిన్నదైన, కానీ నిజమైన వృత్తాంతము నీఫై
ద్వారా ఇవ్వబడెను.
10 కాబట్టి, నేను ఈ విషయముల యొక్క
నావృత్తాంతమును నీఫై యొక్క పలకలని పిలువ
బడిన పలకలపైన చెక్కబడిన, నీఫై యొక్క
వృత్తాంతమును బట్టి చేసియున్నాను.
11 మరియు ఇదిగో, నేను ఈ వృత్తాంతమును
నాస్వంత చేతులతో చేసిన పలకల పైన చేయు-
చున్నాను.
12 మరియు ఇదిగో, నేను మోర్మన్ యొక్క
దేశమును బట్టి మోర్మన్ అనిపిలువ బడితిని.
జనులమధ్య ఆల్మా సంఘమును స్థాపించిన దేశము.
అవును, వారి అతిక్రమము తరువాత వారి మధ్య
స్థాపించబడిన మొదటి సంఘము.
13 ఇదిగో, నేను దేవుని యొక్క కుమారుడైన
యేసు క్రీస్తు యొక్క శిష్యుడను. వారు నిత్య
జీవము కలిగి యుండునట్లు ఆయన వాక్యమును
జనుల మధ్య ప్రకటించుటకు నేను ఆయన ద్వారా
పిలువబడి యున్నాను.
14 మరియు పరిశుద్ధులైయుండి ఇక్కడ నుండి
వెడలి పోయిన వారి యొక్క ప్రార్థనలు, వారి
విశ్వాసమునుబట్టి నెరవేరబడునని దేవుని యొక్క
చిత్తమునుబట్టి చేయబడిన ఈ విషయముల
యొక్క వృత్తాంతమును నేను చేయుట అవసర-
మాయెను—
15 అవును, లీహై యెరూషలేమును వదలిన
సమయము నుండి క్రిందికి ప్రస్తుత సమయము
వరకుకూడ సంభవించిన వాటి యొక్క ఒక చిన్న
వృత్తాంతము.
16 కాబట్టి నాదినము యొక్క ప్రారంభము
వరకు, నాముందు ఉండిన వారి చేత ఇవ్వబడిన
వృత్తాంతముల నుండి, నేను నావృత్తాంతమును
చేయుచున్నాను.
17 మరియు అప్పుడు నేను నాస్వంత కన్ను-
లతో చూచిన దృశ్యముల యొక్క వృత్తాంతమును
నేను చేయుదును.
18 మరియు నేను చేయు వృత్తాంతము న్యాయ-
మైన మరియు సత్యమైన వృత్తాంతమని నేను
ఎరుగుదును. అయినప్పటికీ మా భాషను బట్టి
మేము వ్రాయలేని అనేక విషయములున్నవి.
19 మరియు ఇప్పుడు నేను నన్నుగూర్చిన నా
మాటల యొక్క ముగింపును చేసెదను: మరియు
నాముందున్న సంగతుల యొక్క నా వృత్తాంతము-
నిచ్చుట మొదలు పెట్టెదను.
20 మోర్మన్ అనునేను: మరియు లీహై యొక్క
శుద్ధ వంశస్థుడను. ఆయన మా పితరులను
యెరూషలేము యొక్క దేశము నుండి బయటికి
తెచ్చెనని (మరియు ఆయన మరియు ఆ దేశము
నుండి ఆయన బయటికి తెచ్చిన వారు తప్ప, మరి
ఎవడును దానిని ఎరుగడు) మరియు మన ఆత్మల
యొక్క రక్షణ కొరకు, ఆయన నాకు మరియు నా
జనులకు అంత ఎక్కువ జ్ఞానమును ఇచ్చి-
యున్నాడని నాదేవుడు మరియు నా రక్షకుడైన
యేసు క్రీస్తును దీవించుటకు నాకు హేతువు కలదు.
21 నిశ్చయముగా ఆయన యాకోబు యొక్క
వంశమును ఆశీర్వదించి యున్నాడు మరియు
యోసేపు సంతానము యెడల కనికరము గలిగి
యున్నాడు.
22 మరియు లీహై యొక్క సంతానము ఎంత
మట్టుకు ఆయన ఆజ్ఞలను ఆచరించిరో అంత
మట్టుకు ఆయన వారిని ఆశీర్వదించెను మరియు
ఆయన మాట ప్రకారము వారిని వర్థిల్ల జేసెను.
23 అవును మరియు నిశ్చయముగా ఆయన
యోసేపు యొక్క సంతానము యొక్క ఒక
శేషమును ప్రభువైన వారి దేవుని యొక్క
జ్ఞానమునకు తిరిగి తెచ్చును.
24 మరియు ప్రభువు జీవించునంత
నిశ్చయముగా భూముఖమంతటిపైన బయటికి
చెదరిన యాకోబు సంతానము యొక్క
శేషమంతటిని భూమి యొక్క నాలుగు భాగముల-
నుండి ఆయన సమకూర్చును.
25 మరియు ఆయన యాకోబు యొక్క వంశ-
మంతటితో నిబంధన చేసినట్లు; ఆలాగునే,
ఆయన యాకోబు యొక్క వంశముతో చేసిన ఆ
నిబంధన, ఆయన తనయుక్త సమయముందు
యాకోబు యొక్క వంశమంతయూ ఆయన
వారితో చేసిన నిబంధన యొక్క జ్ఞానమునకు
పునరుద్ధరింప బడుటకు నెరవేర్చును.

26 మరియు అప్పుడు వారు దేవుని యొక్క కుమారుడైన, యేసుక్రీస్తు వారి విమోచకుడని తెలుసుకొందురు: మరియు అప్పుడు వారు చెదరగొట్టబడిన వారి స్వంత దేశములకు భూమి యొక్క నాలుగు భాగముల నుండి వారు సమకూర్చబడుదురు; అవును ప్రభువు జీవించి యుండగా అది అట్లే జరుగును. ఆమేన్.

## అధ్యాయము 6

*నీఫైయులు వర్ధిల్లుదురు—గర్వము, ధనము, మరియు వర్గ-ప్రత్యేకతలు లేచును—సంఘము విభజనలతో చీల్చబడెను—సాతాను బహిరంగ తిరుగుబాటులో జనులను నడిపించును—అనేక ప్రవక్తలు పశ్చాత్తాపమును ప్రకటించెదరు మరియు సంహరింపబడుదురు—వారి హంతకులు ప్రభుత్వమును తీసివేసు కొనుటకు కుట్ర పన్నుదురు. సుమారు క్రీ. శ. 26–30. సం.*

మరియు ఇప్పుడు ఇది జరిగెను, ఇరువది ఆరవ సంవత్సరమందు నీఫైయుల యొక్క జనులందరు ప్రతి మనుష్యుడు. అతని కుటుంబము మరియు అతని గుంపులు, అతని గుఱ్ఱములు మరియు అతని పశువులు మరియు వారికి చెందినవైన సమస్త వస్తువులతో వారి స్వదేశములకు తిరిగి వచ్చిరి.

2 మరియు ఇది జరిగెను, వారు తమ భోజన సామగ్రులన్నిటినీ తినియుండలేదు. కాబట్టి వారు తినివేయక యుండిన సమస్తమును ప్రతి విధమైన వారి సమస్త ధాన్యము మరియు వారి బంగారము మరియు వారి వెండి మరియు వారి సమస్త వెలగల వస్తువులను వారు తమతో తీసుకొనిరి: మరియు ఉత్తరమున మరియు దక్షిణమున రెండింట, ఉత్తరము వైపు దేశము పైన మరియు దక్షిణము వైపు దేశము పైన రెండింట, వారి స్వంత దేశములకు మరియు వారు కలిగిన వాటికి వారు తిరిగి వచ్చిరి.

3 మరియు దేశముల యొక్క సమాధానమును నిలుపుటకు ఒక నిబంధన లోనికి ప్రవేశించి, లేమనీయులుగా ఉండుటకు కోరిన ఆ దొంగలకు, వారి యొక్క ఆపదల ద్వారా బ్రదుకుటకు వారు ఏమైన కలిగి యుండునట్లు వారి సంఖ్యలను బట్టి వారికి దేశములనిచ్చిరి; మరియు ఆ విధముగా వారు సమస్త దేశమందు సమాధానమును స్థాపించిరి.

4 మరియు వారు తిరిగి వర్ధిల్లుటకు మరియు గొప్పగా వృద్ధి చెందుటకు మొదలుపెట్టిరి: మరియు ఇరువది ఆరు మరియు ఏడవ సంవత్సరము గతించిపోయెను మరియు దేశమందు గొప్ప క్రమముండెను మరియు వారు తమ చట్టములను ధర్మము మరియు న్యాయమును బట్టి సిద్ధపరచు కొనిరి.

5 మరియు ఇప్పుడు వారు అతిక్రమములో పడితేనే తప్ప, నిరంతరము వర్ధిల్లుట నుండి జనులను అడ్డుటకు సమస్త దేశమందు ఏమియు లేకుండెను.

6 మరియు ఇప్పుడు దేశమందు ఈ గొప్ప సమాధానమును స్థాపించిన వారు గిద్గిద్దోని మరియు న్యాయాధిపతి లకోనియస్ మరియు నాయకులుగా నియమింపబడిన వారే.

7 మరియు ఇది జరిగెను, అనేక పట్టణములు నూతనముగా నిర్మింపబడెను మరియు అనేక పాత పట్టణములు బాగు చేయబడెను.

8 మరియు పట్టణము నుండి పట్టణమునకు మరియు దేశము నుండి దేశమునకు మరియు స్థలము నుండి స్థలమునకు నడిపించిన అనేక రహదారులు వేయబడెను; మరియు అనేక దారులు చేయబడెను.

9 మరియు ఆవిధముగా ఇరువది ఎనిమిదవ సంవత్సరము గతించెను మరియు జనులు నిరంతర సమాధానము కలిగియుండిరి.

10 కానీ ఇది జరిగెను, ఇరువది తొమ్మిదవ సంవత్సరమందు జనుల మధ్య కొన్ని తగవులుండుట మొదలాయెను మరియు వారి మిక్కిలి గొప్ప ఐశ్వర్యమును బట్టి గర్వము మరియు ఆడంబరములకు, అవును గొప్ప హింసకు కూడ కొందరు పైకెత్తబడిరి.

11 ఏలయనగా దేశమందు అనేక వ్యాపారులు మరియు అనేక న్యాయవాదులు మరియు అనేక అధికారులు కూడి యుండిరి.

12 మరియు వారి ఐశ్వర్యము మరియు జ్ఞానము సంపాదించుటకు వారికున్న అవకాశములను బట్టి జనులు హోదాల ద్వారా ప్రత్యేకింపబడుట మొదలు పెట్టిరి. అవును, కొందరు వారి

పేదరికమును బట్టి అజ్ఞానులుగా ఉండిరి మరియు ఇతరులు వారి ఐశ్వర్యమును బట్టి గొప్ప జ్ఞానమును పొందిరి.

13 కొందరు గర్వమందు పైకెత్తబడిరి మరియు ఇతరులు మిక్కిలి వినయము కలిగియుండిరి. ఇతరులు దూషణ మరియు హింస మరియు సమస్త విధమైన ఆపదలను పొంది మరియు వ్యతిరేకముగా తిరిగి మరియు తిరిగి దూషించక, కానీ దేవుని యెదుట వినయముతో మరియు పశ్చాత్తాపముతో ఉండగా కొందరు దూషణకు ప్రతిగా దూషించిరి.

14 మరియు ఆ విధముగా దేశమంతటిలో ఒక గొప్ప అసమానత్వమాయెను. ఎంతయనగా సంఘము ముక్కలు అగుటకు ప్రారంభమాయెను. అవును ఎంతయనగా ముప్పయవ సంవత్సరమందు సత్యమైన విశ్వాసమునకు పరివర్తన పొందిన ఒక కొద్దిమంది లేమనీయుల మధ్య తప్ప, దేశమంతటా సంఘము విభజింపబడెను; మరియు వారు దాని నుండి వెడలిపోరు. ఏలయనగా వారు ధృఢముగాను మరియు నిలకడగాను మరియు నిశ్చలముగాను ప్రభువు యొక్క ఆజ్ఞలను పాటించుటకు పూర్ణ శ్రద్ధతో ఇష్టపడిరి.

15 ఇప్పుడు జనుల యొక్క ఈ దుర్నీతి యొక్క హేతువు ఇదియై యుండెను—శక్తి మరియు అధికారము మరియు ఐశ్వర్యము మరియు లోకము యొక్క వ్యర్థమైన వస్తువుల కొరకు వెదకుటకు వారిని శోధించుచూ, సమస్త విధమైన దుర్నీతి జరిగించుటకు మరియు గర్వముతో వారిని పైకి పొంగ జేయుటకు జనులను పురికొల్పుటకు సాతాను గొప్ప శక్తి కలిగి యుండెను.

16 మరియు ఆ విధముగా సమస్త విధమైన దుర్నీతి జరిగించుటకు జనుల యొక్క హృదయములను సాతాను నడిపించి వేసెను. కాబట్టి వారు సమాధానమును కొద్ది సంవత్సరములు మాత్రమే సంతోషముగా అనుభవించిరి.

17 మరియు ఆవిధముగా ముప్పయవ సంవత్సరము యొక్క ప్రారంభమందు—అతడు వారిని ఎక్కడకు కొనిపోవలెనని కోరిన అక్కడకు కొని పోబడుటకు మరియు వారు దుర్నీతిని చేయవలెనని అతడు కోరిన దానిని చేయుటకు జనులు అపవాది యొక్క శోధనలచేత ఒక దీర్ఘ కాలము పాటు అప్పగింపబడి యుండిరి—మరియు ఆ విధముగా ఈ ముప్పయవ సంవత్సరము యొక్క ప్రారంభమందు వారు ఒక భయంకరమైన దుర్మార్గము యొక్క స్థితి యందుండిరి.

18 ఇప్పుడు వారు అజ్ఞానముతో పాపము చేయలేదు. ఏలయనగా వారిని గూర్చిన దేవుని యొక్క చిత్తమును వారు ఎరిగిరి. ఏలయనగా అది వారికి బోధింపబడి యుండెను. కాబట్టి వారు దేవునికి వ్యతిరేకముగా ఇష్టపూర్వకముగా తిరుగుబాటు చేసిరి.

19 మరియు ఇప్పుడు, అది లకోనియస్ యొక్క కుమారుడైన లకోనియస్ యొక్క దినముల యందై యుండెను. ఏలయనగా లకోనియస్ అతని తండ్రి యొక్క స్థానమును నింపెను మరియు ఆ సంవత్సరమున జనులను పాలించెను.

20 మరియు పరలోకము నుండి ప్రేరేపింపబడి మరియు ముందుకు పంపబడిన మనుష్యులు దేశమంతటిలో జనుల మధ్య నిలువబడి జనుల యొక్క పాపములు మరియు దుర్నీతులను గూర్చి బోధించుచూ మరియు సాక్ష్యమిచ్చుచూ మరియు వారికి తన జనుల కొరకు ప్రభువు చేయు విమోచన లేక ఇతర మాటలలో క్రీస్తు యొక్క పునరుత్థానమును గూర్చిన సాక్ష్యమిచ్చుట మొదలాయెను; మరియు వారు ఆయన మరణము మరియు ఆపదలను గూర్చి ధైర్యముగా సాక్ష్యమిచ్చిరి.

21 ఇప్పుడు ఈ విషయములను గూర్చి సాక్ష్యమిచ్చిన వారిని బట్టి జనులలో మిక్కిలి కోపముతో-నున్న అనేకులుండిరి మరియు కోపముగానున్న వారు ముఖ్యముగా ముఖ్య న్యాయాధిపతులు మరియు ప్రధాన యాజకులు మరియు న్యాయవాదులుగా ఉండిన వారు. అవును, న్యాయవాదులైన వారందరు ఈ విషయములును గూర్చి సాక్ష్య మిచ్చిన వారితో కోపముగానుండిరి.

22 ఇప్పుడు వారి శిక్షావిధి దేశము యొక్క పాలకుని చేత సంతకము చేయబడితే తప్ప ఎవనినైనను మరణమునకు శిక్ష విధించుటకు శక్తి కలిగిన న్యాయవాదిగాని న్యాయాధిపతిగాని ప్రధానయాజకుడు అక్కడ లేకుండెను.

23 ఇప్పుడు క్రీస్తుకు సంబంధించిన సంగతుల విషయమై సాక్ష్యమును ధైర్యముగా సాక్ష్యమిచ్చిన వారిలో న్యాయాధిపతులద్వారా తీసుకొనబడి మరియు రహస్యముగా చంపబడిన వారు అనేకులుండిరి. వారి మరణమును గూర్చిన జ్ఞానము

దేశము యొక్క పాలకునికి వారి మరణము తరువాత వరకు రాలేదు.

24 ఇప్పుడు ఇదిగో, దేశము యొక్క పాలకుని నుండి వారు అధికారము పొందితేనే తప్ప, ఏ మనుష్యుడును చంపబడకూడదన్న దేశము యొక్క చట్టములకు ఇది వ్యతిరేకముగా ఉండెను—

25 కాబట్టి, చట్ట ప్రకారము కాకుండా ప్రభువు యొక్క ప్రవక్తలను మరణమునకు శిక్షించిన ఈ న్యాయాధిపతులకు వ్యతరేకముగా జారహెమ్ల యొక్క దేశమునకు, దేశము యొక్క పాలకునికి ఒక ఫిర్యాదు వచ్చెను.

26 ఇప్పుడు ఇది జరిగెను, జనుల ద్వారా ఇవ్వ-బడిన చట్టము ప్రకారము వారు చేసిన నేరమును బట్టి తీర్పు తీర్చబడుటకు వారు తీసుకొనబడి మరియు న్యాయాధిపతి ఎదుటికి తేబడిరి.

27 ఇప్పుడు ఇది జరిగెను, ఆ న్యాయాధిపతులు అనేక స్నేహితులను మరియు బంధువులను కలిగియుండిరి; మరియు మిగిలిన వారు, అవును సుమారు న్యాయవాదులు మరియు ప్రధాన యాజకులందరు కూడ తమను సమకూడుకొనిరి మరియు చట్టమును బట్టి విచారింపబడ-బోవుచున్న ఆ న్యాయాధిపతుల యొక్క బంధువు-లతో ఐక్యమైరి.

28 మరియు వారు ఒకనితోనొకడు ఒక నిబంధన లోనికి ప్రవేశించిరి, అవును పురాతన కాలము వారి చేత ఇవ్వబడిన ఆ నిబంధనలోనికి కూడ, ఆ నిబంధన సమస్త నీతికి వ్యతిరేకముగా కూడ, అపవాది చేత కూడుకొనుటకు ఇవ్వబడి మరియు పరిచర్య చేయబడినది.

29 కాబట్టి వారు ప్రభువు యొక్క జనులకు వ్యతిరేకముగా కూడి మరియు వారిని నాశనము చేయుటకు మరియు చట్ట ప్రకారము అందించ-బోవు న్యాయము యొక్క పట్టు నుండి హత్య విషయములో దోషులైన వారిని విడిపించుటకు ఒక నిబంధన లోనికి ప్రవేశించిరి.

30 మరియు వారు, వారి దేశము యొక్క చట్టము మరియు హక్కులను ధిక్కరించి మరియు పాలకుని నాశనము చేయుటకు మరియు దేశము ఇక ఏమాత్రము స్వతంత్రముగా ఉండ కూడదని; కానీ, రాజులకు లోబడి యుండవలెనని దేశముపైన ఒక రాజును నియమించుటకు వారు ఒకనితోనొకడు నిబంధన చేసిరి.

## అధ్యాయము 7

*ముఖ్య న్యాయాధిపతి హత్య చేయబడెను. ప్రభుత్వము నాశనము చేయబడెను; మరియు జనులు గోత్రములలో విభజింపబడుదురు—ఒక క్రీస్తు విరోధియైన జేకబ్ రహస్య కూడిక యొక్క రాజు అగును—నీఫై పశ్చాత్తాపము మరియు క్రీస్తు నందు విశ్వాసమును బోధించును—దూతలు అతనికి ప్రతిదినము పరిచర్య చేసిరి; మరియు అతడు తన సహోదరునిని మృతులలో నుండి లేపును—అనేకులు పశ్చాత్తాపము పొంది మరియు బాప్తీస్మమును పొందిరి. సుమారు క్రీ. శ. 30 – 33. సం.*

ఇప్పుడు ఇదిగో, వారు దేశముపైన ఒక రాజును నియమించలేదని నేను మీకు చూపెదను. కానీ, ఇదే సంవత్సరము, అవును, ముప్పయవ సంవత్సర-మందు దేశము యొక్క ముఖ్య న్యాయాధిపతిని వారు న్యాయ-పీఠముపైన నాశనము చేసిరి. అవును హత్యచేసిరి;

2 మరియు జనులు ఒకనికి వ్యతిరేకముగా మరొకడు విభజింపబడిరి మరియు వారు ప్రతి మనుష్యుడు అతని కుటుంబము మరియు అతని బంధువులు మరియు స్నేహితులను బట్టి ఒకని నుండి మరొకడు గోత్రములుగా వేరైరి మరియు ఆ విధముగా వారు దేశము యొక్క ప్రభుత్వమును నాశనము చేసిరి.

3 మరియు ప్రతి గోత్రము తమపైన ఒక ముఖ్యుని లేక ఒక నాయకుని నియమించు కొనెను మరియు ఆవిధముగా వారు గోత్రములు మరియు గోత్రముల యొక్క నాయకులైరి.

4 ఇప్పుడు ఇదిగో అతడు అధికమైన కుటుంబము మరియు అధికమైన బంధువులు మరియు స్నేహితులు కలిగి యుండకుండా అక్కడ ఏ మనుష్యుడును లేకుండెను. కాబట్టి వారి గోత్రములు మిక్కిలి గొప్పవాయెను.

5 ఇప్పుడిదంతయూ చేయబడెను మరియు వారి మధ్య ఇంకను ఎట్టి యుద్ధములు లేకుండెను; మరియు వారు తమ్మును సాతాను యొక్క శక్తికి అప్పగించుకొనిరి; కాబట్టి, ఈ సమస్త దుర్ణీతి జనుల పైన వచ్చియుండెను:

6 మరియు ప్రవక్తలను హత్య చేసిన వారి

యొక్క స్నేహితులు మరియు బంధువుల యొక్క రహస్య కూడికలను బట్టి ప్రభుత్వము యొక్క నియమములు నాశనము చేయబడెను.

7 మరియు వారు దేశమందు ఒక గొప్ప వివాదము కలుగ జేసిరి. ఎంతయనగా జనుల యొక్క అధికమైన నీతిగల భాగము సుమారుగా అందరు దుర్మార్గులైరి. అవును, అక్కడ వారి మధ్య నీతిమంతులైన మనుష్యులు బహు కొద్దిమంది ఉండిరి;

8 మరియు ఆ విధముగా కుక్క తన కక్కినదానికి లేక పంది దాని బురదలో దొర్లుట వలే జనుల యొక్క అధిక భాగము వారి నీతి నుండి తిరిగి యుండినప్పటి నుండి ఆరు సంవత్సరములు గతించిపోలేదు.

9 ఇప్పుడు జనులపైన అంత గొప్ప దుర్నీతిని తెచ్చిన ఈ రహస్య కూడిక తమను ఏకముగా సమకూర్చుకొనెను మరియు వారి నాయకునిగా జేకబ్ అని వారు పిలిచిన ఒక మనుష్యుని నియమించిరి;

10 మరియు వారు అతనిని తమ రాజు అని పిలచిరి. కాబట్టి, అతడు ఈ దుర్మార్గపు ముఠా పైన రాజు ఆయెను: మరియు అతడు యేసును గూర్చి సాక్ష్యమిచ్చిన ప్రవక్తలకు వ్యతిరేకముగా అతని స్వరమును ఇచ్చిన ముఖ్యలలో ఒకడై యుండెను:

11 మరియు ఇది జరిగెను, వారి నాయకులు ప్రతివాడు అతని గోత్రమును బట్టి వారి చట్టములు స్థాపించుకొనిరి, తప్ప కలిసి ఐక్యమైన జనుల యొక్క గోత్రములవలే సంఖ్యలో వారు అంత బలముగా లేకుండిరి. అయినప్పటికినీ వారు శతృవులై యుండిరి. వారు నీతిమంతులైన జనులు కాకపోయినప్పటికినీ ప్రభుత్వమును నాశనము చేయుటకు ఒక నిబంధనలోనికి ప్రవేశించిన వారి యొక్క ద్వేషమందు వారు ఐక్యముగా నుండిరి.

12 కాబట్టి జేకబ్ ముఠా యొక్క రాజై యుండి వారి శతృవులు వారి కంటే అధిక సంఖ్యాకులని చూచెను; కాబట్టి, వారు తమ పలాయనమును దేశము యొక్క మిక్కిలి ఉత్తర భాగము లోనికి తీసుకొని వెళ్ళవలెనని మరియు తాము వారి అసమ్మతీయులు చేరువరకు (ఏలయనగా అనేక అసమ్మతీయులు ఉందురని అతడు వారిని పొగిడెను) మరియు జనుల యొక్క గోత్రములతో పోరాడుటకు వారు తగినంత బలవంతులగువరకు వారి కొరకు ఒక రాజ్యమును కట్టుకొనవలెనని అతడు తన జనులను ఆజ్ఞాపించెను:

13 మరియు వారి నడక ఎంత వేగముగా ఉండెననగా, వారు జనుల యొక్క అందుబాటులో నుండి బయటికి ముందుకు వెళ్ళిపోవు వరకు అది అడ్డగించబడ లేకపోయెను మరియు ఆ విధముగా ముప్పయవ సంవత్సరము ముగిసెను; మరియు ఆ విధముగా నీఫై యొక్క జనుల యొక్క వ్యవహారములుండెను;

14 మరియు ఇది జరిగెను, ముప్పది ఒకటవ సంవత్సరమందు ప్రతి మనుష్యుడు అతని కుటుంబము, బంధువులు మరియు స్నేహితులను బట్టి వారు గోత్రముల లోనికి విభజింపబడిరి. అయినప్పటికినీ వారు ఒకనితో నొకడు యుద్ధమునకు వెళ్ళరని వారు ఒక ఒప్పందమునకు వచ్చిరి. కానీ, వారు వారి చట్టములు మరియు వారి ప్రభుత్వ విధానము విషయమై వారు ఐక్యముగా ఉండలేదు. ఏలయనగా అవి వారి ముఖ్యులు మరియు వారి నాయకులైన వారి యొక్క మనస్సులను బట్టి స్థాపించబడినవి. కానీ, ఒక గోత్రము మరియొక దానికి వ్యతిరేకముగా అతిక్రమించరాదని చాలా కఠినమైన చట్టములను వారు ఏర్పాటు చేసిరి. ఎంతయనగా కొంత స్థాయిలో దేశమందు వారు సమాధానమును కలిగియుండిరి. అయినప్పటికినీ వారి హృదయములు వారి దేవుడైన ప్రభువు నుండి తిరిగి పోయి యుండెను మరియు వారు ప్రవక్తలను రాళ్ళతో కొట్టిరి మరియు వారిని తమ మధ్య నుండి బయటికి గెంటి వేసిరి.

15 మరియు ఇది జరిగెను, నీఫై—దూతలు మరియు ప్రభువు యొక్క స్వరము చేత దర్శింప బడియుండెను. కావున దూతలను చూచి యుండి మరియు ప్రత్యక్ష సాక్షియైయుండి మరియు క్రీస్తు యొక్క పరిచర్యను గూర్చి అతడు ఎరుగునట్లు అతనికి శక్తి ఇవ్వబడి యుండెను; మరియు నీతి నుండి వారి దుర్మార్గము మరియు అసహ్యములకు వారు వేగముగా తిరుగి వచ్చుటకు ప్రత్యక్ష సాక్షికూడ అయి ఉండెను.

16 కాబట్టి, వారి హృదయముల యొక్క కఠినత్వము మరియు వారి మనస్సుల యొక్క గృడ్డి తనము నిమిత్తము నొచ్చు కొనియుండి—అదే సంవత్సరమందు వారి మధ్య ముందుకు

వెళ్ళెను మరియు పశ్చాత్తాపము మరియు ప్రభువైన
యేసుక్రీస్తుపైన విశ్వాసము ద్వారా పాపముల
యొక్క క్షమాపణను గూర్చి ధైర్యముగా సాక్ష్య-
మిచ్చుట మొదలు పెట్టెను;
17 మరియు అతడు వారికి అనేక విషయము-
లలో పరిచర్య చేసెను మరియు అవన్నియు
వ్రాయబడలేవు; మరియు వాటి యొక్క ఒక భాగము
చాలదు కాబట్టి అవి ఈగ్రంథములో వ్రాయబడ-
లేదు మరియు నీఫై శక్తితో మరియు గొప్ప
అధికారముతో పరిచర్య చేసెను;
18 మరియు ఇది జరిగెను, అతడు వారికంటే
ఎక్కువ శక్తి కలిగియుండెను. కాబట్టి, వారు
అతనితోకూడ కోపముగా ఉండిరి. ఏలయనగా
అతని మాటలను వారు నమ్మకుండుట సాధ్యము
కాకుండెను. ఏలయనగా ప్రభువైన యేసుక్రీస్తుపైన
అతని విశ్వాసము ఎంత గొప్పదనగా దూతలు
అతనికి ప్రతిదినము పరిచర్య చేసిరి.
19 మరియు యేసు యొక్క నామమందు
దయ్యములను మరియు అపవిత్రాత్మలను అతడు
వెళ్ళ గొట్టెను మరియు అతడు జనుల చేత రాళ్ళతో
కొట్టబడి మరియు మరణముననుభవించిన
తరువాత మృతులలో నుండి తన సహోదరుని-
కూడ అతడు లేపెను.
20 మరియు జనులు అతని చూచిరి మరియు
దానికి సాక్ష్యముండిరి మరియు అతని శక్తిని బట్టి
అతనితో కోపముగా ఉండిరి మరియు అతడు
యేసు యొక్క నామమందు జనుల యొక్క దృష్టిలో
అధికమైన అనేక అద్భుతములు కూడ చేసెను.
21 మరియు ఇది జరిగెను, ముప్పది ఒకటవ
సంవత్సరము గతించిపోయెను మరియు ప్రభువు-
నకు పరివర్తన పొందినవారు బహు కొద్దిమంది
ఉండిరి. కానీ పరివర్తన పొందిన వారందరు వారు
విశ్వాసముంచిన, ఆ యేసుక్రీస్తు నందున్న శక్తి
మరియు దేవుని యొక్క ఆత్మ ద్వారా వారు దర్శింప-
బడిరని వారు జనులకు నిజముగా సూచనగా
తెలియ జేసిరి.
22 మరియు తమ నుండి దయ్యములు
వెళ్ళగొట్టబడి మరియు తమరోగములు మరియు
తమ అనారోగ్యముల నుండి స్వస్థత పొందిన
వారందరూ దేవుని యొక్క ఆత్మ ద్వారా వారి పైన
పని చేయబడినదని మరియు వారు స్వస్థపరచ-
బడిరని జనులకు నిజముగా విశదపరచిరి మరియు
జనుల మధ్య వారు సూచనలు కూడ చూపిరి
మరియు కొన్ని అద్భుతములను చేసిరి.
23 ఆ విధముగా ముప్పది రెండవ సంవత్సరము-
కూడ గడిచి పోయెను మరియు నీఫై ముప్పది
మూడవ సంవత్సరము యొక్క ప్రారంభమందు
జనులకు మొర పెట్టెను మరియు అతడు
వారికి పశ్చాత్తాపము మరియు పాపముల యొక్క
క్షమాపణను బోధించెను.
24 ఇప్పుడు పశ్చాత్తాపమునకు తేబడిన వారిలో
నీటితో బాప్తిస్మము పొందిన వారు ఒక్కరు కూడ
లేరనికూడ మీరు జ్ఞాపకము చేసుకొనవలెనని
నేను కోరుచున్నాను.
25 కాబట్టి వారి యొద్దకు వచ్చు అట్టి వారందరు
నీటితో బాప్తిస్మము పొందవలెనని ఈ పరిచర్యకు
మనుష్యులు నీఫైచేత నియమింపబడిరి మరియు
ఇది వారుపశ్చాత్తాపము పొంది యుండిరని మరియు
వారిపాపముల యొక్క క్షమాపణను అందు-
కొనిరని దేవుని యెదుట మరియు జనులకు ఒక
సాక్ష్యముగా మరియు ఒక ప్రమాణముగా ఉండెను.
26 మరియు పశ్చాత్తాపము నిమిత్తము బాప్తిస్మము
పొందిన వారు ఈ సంవత్సరము యొక్క ప్రారంభ-
మందు అనేకులుండిరి మరియు సంవత్సరము
యొక్క అధిక భాగము ఆ విధముగా గడిచి-
పోయెను.

## అధ్యాయము 8

*తుఫానులు, భూకంపములు, మంటలు, సుడి గాలులు; మరియు భౌతిక మార్పులు క్రీస్తు యొక్క సిలువ వేయబడుటను ధృవీకరించును—అనేక జనులు నాశనము చేయబడుదురు—దేశమును మూడు దినముల పాటు అంధకారము కమ్మును—మిగిలిన వారు, వారి యొక్క అదృష్టమునకు దుఃఖించెదరు. సుమారు క్రీ. శ. 33—34. సం.*

మరియు ఇప్పుడు ఇది జరిగెను, మా వృత్తాంతమును బట్టి మరియు మా వృత్తాంతము సత్యమని మేమెరుగుదుము. ఏలయనగా ఇదిగో వృత్తాంతమును చేసిన వాడు ఒక న్యాయమైన మనషి—ఏలయనగా అతడు నిజముగా యేసు యొక్క నామమందు అనేక అద్భుతములు చేసెను; మరియు తన దుర్ణీతి నుండి ప్రతి అణువు అతడు

కడుగబడితేనే తప్ప, యేసు యొక్క నామమందు
ఒక అద్భుతమును చేయగలిగిన ఏమనుష్యుడును
లేడు—
2 మరియు ఇప్పుడు ఇది జరిగెను, మా
కాలమును లెక్కించుటలో ఈ మనుష్యుని చేత ఏ
పొరపాటు చేయబడని యెడల, ముప్పది మూడవ
సంవత్సరము గడిచిపోయెను;
3 మరియు లేమనీయుడైన ప్రవక్త సమూయేలు-
చేత ఇవ్వబడిన సూచన కొరకు అవును,
దేశము యొక్క ముఖముపైన మూడు దినముల
పాటు అక్కడ అంధకారముండు సమయము
కొరకు జనులు గొప్ప ఆతురతతో ఎదురు-
చూచుట మొదలు పెట్టిరి.
4 మరియు అన్ని అధికమైన సూచనలు ఇవ్వబడి-
నప్పటికీ జనుల మధ్య గొప్ప సందేహములు
మరియు వివాదములుండుట మొదలాయెను.
5 మరియు ఇది జరిగెను, ముప్పది నాలుగవ
సంవత్సరమందు మొదటి నెలలో, ఆ నెల యొక్క
నాలుగవ దినమున సమస్త దేశమందు ఒకడు
ఎన్నడును ఎరిగి యుండని ఒక గొప్ప గాలివాన
లేచెను.
6 మరియు అక్కడ ఒకగొప్ప మరియు
భయంకరమైన తుఫాను కూడ ఉండెను మరియు
అక్కడ భయంకరమైన ఉరుములుండెను. ఎంత-
యనగా అది ముక్కలుగా చీలబోవు నంతగా
సమస్త భూమిని కంపింప జేసెను.
7 మరియు సమస్త దేశమందు ఎన్నడూ ఎరిగి
యుండని మిక్కిలి తీక్షణమైన మెరుపులుండెను.
8 మరియు జారహెమ్ల యొక్క పట్టణము కాలుట
మొదలు పెట్టెను.
9 మరియు మొరోని యొక్క పట్టణము
సముద్రముయొక్క లోతులలోనికి మునిగెను
మరియు దానియొక్క నివాసులు ముంచబడిరి.
10 మరియు మొరోనైహా యొక్క పట్టణముపైన
మట్టి మీదికి కొనిపోబడెను. పట్టణము యొక్క
స్థానములో ఒక గొప్ప పర్వతమాయెను.
11 మరియు దక్షిణ దేశమందు ఒక గొప్ప
మరియు భయంకరమైన నాశనముండెను.
12 కానీ ఇదిగో, ఉత్తరమువైపు దేశమందు
ఒక అధికవిస్తారమైన మరియు భయంకరమైన
నాశనముండెను. ఏలయనగా ఇదిగో తుఫానులు
మరియు సుడిగాలులు మరియు ఉరుములు
మరియు మెరుపులు మరియు సమస్త భూమియొక్క
మిక్కిలి గొప్పగా కంపించుటను బట్టి దేశము
యొక్క ముఖమంతయు మార్పు చెందెను.
13 మరియు రహదారులు ముక్కలాయెను మరియు
సమమట్టముగా ఉన్న దారులు పాడుచేయబడెను
మరియు అనేక నున్నని స్థలములు గరుకాయెను.
14 మరియు అనేక గొప్ప మరియు ఉన్నతమైన
పట్టణములు ముంచబడెను మరియు అనేకము
కాల్చివేయబడెను; మరియు వాటి యొక్క
భవనములు నేలకుకూలి మరియు వాటి యొక్క
నివాసులు సంహరింపబడి మరియు స్థలములు
నిర్జనముగా వదలి వేయబడు వరకు అనేకము
కదిలించబడెను.
15 మరియు నిలిచిన కొన్ని పట్టణములు
ఉండెను. కానీ వాటియొక్క నష్ఠము మిక్కిలి
గొప్పది మరియు సంహరింపబడిన వారు అనేకులు
వాటి యందుండిరి.
16 మరియు సుడిగాలిలో కొనిపోబడిన వారు
కొందరుండిరి మరియు వారు కొనిపోబడిరని
వారు ఎరుగుట తప్ప, వారు ఎక్కడకు వెళ్ళిరో
ఏమనుష్యుడు ఎరుగడు.
17 మరియు ఆవిధముగా తుఫానులు మరియు
ఉరుములు మరియు మెరుపులు మరియు భూమి
యొక్క కంపించుటను బట్టి సమస్త భూముఖము
వికృతము చేయబడెను.
18 మరియు ఇదిగో, బండలు రెండుగా చీల్చ-
బడెను. దేశము యొక్క ముఖమంతటిపైన అవి
విరిగిన ముక్కలలో మరియు అతుకల యందు
మరియు పగుళ్ళ యందు అవి కనబడునంతగా,
సమస్త భూముఖముపైన అవి ముక్కలాయెను.
19 మరియు ఇది జరిగెను, ఉరుములు మరియు
మెరుపులు మరియు గాలివాన మరియు తుఫాను
మరియు భూమి యొక్క కంపములు ఆగి-
నప్పుడు—ఏలయనగా, ఇదిగో అవి సుమారు
మూడు గంటల సేపుండెను మరియు ఆసమయము
ఎక్కువని కొందరి చేత అది చెప్ప బడెను. అయి-
నప్పటికినీ ఈ గొప్ప మరియు భయంకరమైన
పరిణామములన్నియు సుమారు మూడు గంటల-
సేపు జరిగెను—మరియు అప్పుడు ఇదిగో దేశము
యొక్క ముఖము పైన అంధకారముండెను.

20 మరియు ఇది జరిగెను దేశము యొక్క
ముఖమంతటా గాఢాంధకారముండెను. ఎంత-
యనగా కూలి యుండని దాని యొక్క నివాసులు
అంధకారము యొక్క ఆవిరిని గ్రహించగలిగిరి.
21 మరియు అంధకారమునుబట్టి వెలుగుగాని
కొవ్వొత్తులుగాని కాగడాలు లేకుండెను. కాని
వారి శ్రేష్ఠమైన మరియు మిక్కిలి ఎండిన కలపతో
అగ్ని రగులించ లేక పోయెను. కావున అక్కడ ఏ
మాత్రము ఎట్టి వెలుగూ ఉండ లేక పోయెను.
22 మరియు అక్కడ ఏవెలుగూ లేక అగ్నిలేక
కిరణము లేక సూర్యుడు లేక చంద్రుడు లేక
నక్షత్రములు లేకుండెను. ఏలయనగా దేశము
యొక్క ముఖముపైనునన్న అంధకారము యొక్క
పొగమంచులు అంత గొప్పవై యుండెను.
23 మరియు ఇది జరిగెను, మూడు దినముల
పాటు అక్కడ వెలుగు కనబడకుండెను మరియు
నిరంతరము జనులందరి మధ్య అక్కడ గొప్ప
దుఃఖము మరియు ఆక్రందన మరియు విలాప-
ముండెను. అవును వారి మీదికి వచ్చిన
అంధకారము మరియు గొప్ప నాశనమును
బట్టి జనుల యొక్క మూలుగులు గొప్పవై
యుండెను.
24 మరియు ఒక స్థలమందు వారు ఇట్లు చెప్పుచూ
ఏడ్చుట వినబడెను: ఓ, ఈగొప్ప మరియు
భయంకరమైన దినమునకు ముందే మనము
పశ్చాత్తాపము పొందియుండిన ఎంత మేలు
మరియు అప్పుడు మన సహోదరులు విడిపింప-
బడియుండే వారు మరియు వారు ఆ గొప్ప
జారహెమ్ల పట్టణమందు కాల్చివేయబడే వారు కారు.
25 మరియు ఇంకొక స్థలమందు వారు ఇట్లు
చెప్పుచూ ఏడ్చుట మరియు దుఃఖించుట విన-
బడెను: ఓ ఈగొప్ప మరియు భయంకరమైన
దినమునకు ముందే మనము పశ్చాత్తాపము పొంది
మరియు ప్రవక్తలను చంపక మరియు రాళ్ళతో కొట్టి
మరియు బయటికి గెంటివేసియుండని యెడల
ఎంత మేలు. అప్పుడు మన తల్లులు మరియు మన
సుందరమైన కుమార్తెలు మరియు మన పిల్లలు
వదలివేయబడి యుండే వారు మరియు ఆగొప్ప
పట్టణము మొరోనైహా యందు పాతిపెట్టబడి-
యుండే వారు కారు; మరియు ఆవిధముగా జనుల
యొక్క ఆక్రందనలు గొప్పవిగాను మరియు
భయంకరమైనవిగాను యుండెను.

## అధ్యాయము 9

*అంధకారమందు వారి దుర్భాగ్యమును బట్టి అనేక జనులు మరియు పట్టణముల యొక్క నాశనమును క్రీస్తు యొక్క స్వరము ప్రకటించును—ఆయన దైవత్వమునుకూడ ఆయన ప్రకటించును మోషే ధర్మశాస్త్రము నెరవేరినదని ప్రకటించును మరియు ఆయన యొద్దకు వచ్చి మరియు రక్షింపబడ-వలెనని మనుష్యులను ఆహ్వానించును. సుమారు క్రీ. శ. 34. సం.*

మరియు ఇది జరిగెను, ఈ దేశము యొక్క ముఖ-
మంతటా భూమి యొక్క నివాసులందరి మధ్య
ఒక స్వరము ఇట్లు కేక వేయుచూ వినబడెను.
2 ఈ జనులకు ఆపద, ఆపద, ఆపద. వారు
పశ్చాత్తాపము పొందితేనే తప్ప సమస్త భూమి
యొక్క నివాసులందరకి ఆపద. ఏలయనగా
సంహరింప బడిన నా జనుల యొక్క కుమారులు
మరియు కుమార్తెలను బట్టి అపవాది నవ్వు-
చున్నాడు; మరియు అతని దూతలు ఆనందించు-
చున్నారు మరియు వారు కూలినది వారి దుర్ణీతి
మరియు అసహ్యములను బట్టియే!
3 ఇదిగో, ఆ గొప్ప పట్టణమైన జారహెమ్ల
మరియు దాని యొక్క నివాసులను నేను అగ్నితో
కాల్చివేసియున్నాను.
4 మరియు ఇదిగో, ఆ గొప్ప పట్టణమైన మొరోనై
సముద్రము యొక్క లోతులలోనికి ముంచి వేయ-
బడి మరియు దానియొక్క నివాసులు ముంచి
వేయబడునట్లు నేను చేసి యున్నాను.
5 మరియు ఇదిగో, ప్రవక్తల యొక్క మరియు
పరిశుద్ధుల యొక్క రక్తము వారికి వ్యతిరేకముగా
ఇక ఏమాత్రము నాయొద్దకు రాకుండునట్లు నా
ముఖము యెదుట నుండి వారి దుర్ణీతులు
మరియు వారి అసహ్యములు దాచుటకు, ఆ గొప్ప
పట్టణము మొరోనైహా మరియు దాని యొక్క
నివాసులను నేను మట్టితో కప్పియున్నాను.
6 మరియు ఇదిగో గిల్గాలు యొక్క పట్టణము
ముంచి వేయబడునట్లు మరియు దాని యొక్క
నివాసులు భూమి యొక్క లోతులలో పాతిపెట్ట-
బడునట్లు నేను చేసియున్నాను.
7 అవును, ప్రవక్తల యొక్క మరియు పరిశుద్ధుల
యొక్క రక్తము వారికి వ్యతిరేకముగా ఇక ఏ

మాత్రము నా యొద్దకు రాకుండునట్లు నా ముఖము
యెదుట నుండి వారి దుర్మార్గమును మరియు
అసహ్యములను దాచుటకు మరియు ఒనిహా
యొక్క పట్టణము మరియు దాని యొక్క నివాసులు
మరియు మోకుము యొక్క పట్టణము మరియు
దాని యొక్క నివాసులు మరియు యెరూషలేము
యొక్క పట్టణము మరియు దాని యొక్క
నివాసులు; మరియు వాటి యొక్క స్థానములో
జలములు వచ్చునట్లు నేను చేసియున్నాను.
8 మరియు ఇదిగో, ప్రవక్తల యొక్క మరియు
పరిశుద్ధుల యొక్క రక్తము వారికి వ్యతిరేకముగా
నా యొద్దకు ఇక ఏమాత్రము రాకుండునట్లు వారి-
దుర్మార్గము మరియు అసహ్యములు నా ముఖము
యెదుట నుండి దాచుటకు గదియాంది యొక్క
పట్టణము మరియు గద్యోమ్నా యొక్క పట్టణము
మరియు జేకబ్ యొక్క పట్టణము మరియు
గిమ్‌గిమ్నో యొక్క పట్టణము, వీటన్నిటనీ
ముంచబడునట్లు నేను చేసితిని మరియు నేను
వాటి యొక్క స్థానములో కొండలను మరియు
లోయలను చేసితిని; మరియు నేను వాటి యొక్క
నివాసులను భూమి యొక్క లోతులలో పాతిపెట్టి-
యున్నాను.
9 మరియు ఇదిగో వారి రహస్యహత్యలు
మరియు కూడికలను బట్టి సమస్త భూమి యొక్క
దుర్మార్గమును మించిన వారిపాపములు మరియు
నేను వారి దుర్మార్గమును బట్టి రాజు జేకబ్ యొక్క
జనుల చేత నివాసమున్న ఆగొప్ప పట్టణమైన
జేకబ్‌గాతును అగ్నితో కాల్చబడునట్లు చేసి-
యున్నాను. ఏలయనగా నా జనుల యొక్క
సమాధానమును మరియు దేశము యొక్క
ప్రభుత్వమును నాశనము చేసినది వారే: కాబట్టి,
ప్రవక్తల యొక్క మరియు పరిశుద్ధుల యొక్క
రక్తము వారికి వ్యతిరేకముగా ఇక ఏమాత్రము నా
యొద్దకు రాకుండునట్లు నా ముఖము యెదుట
నుండి వారిని నాశనము చేయుటకు నేను వారిని
కాల్చబడునట్లు చేసితిని.
10 మరియు ఇదిగో, వారి దుర్మార్గము మరియు
వారి అసహ్యములను గూర్చి వారికి ప్రకటించుటకు
నేను పంపిన వారిని రాళ్ళతో కొట్టి మరియు
ప్రవక్తలను బయటికి గెంటి వేయుట యందు వారి
దుర్మార్గమును బట్టి లేమస్ యొక్క పట్టణము
మరియు జాష్ యొక్క పట్టణము మరియు
గాదు యొక్క పట్టణము మరియు కిష్క్యుమెన్
యొక్క పట్టణము మరియు వాటి యొక్క నివాసులు
అగ్నిచేత కాల్చబడునట్లు నేను చేసితిని.
11 మరియు వారి మధ్య నీతిమంతులు ఒక్కడును
అక్కడ లేకుండునట్లు వారందరినీ వారు బయటకు
గెంటి వేసిరి, కావున నేను వారి మధ్యకు పంపిన
ప్రవక్తల యొక్క మరియు పరిశుద్ధుల యొక్క
రక్తము వారికి వ్యతిరేకముగా నేల నుండి నాకు
మొరపెట్ట కుండునట్లు వారి దుర్మార్గము మరియు
అసహ్యములు నాముఖము యెదుట నుండి
దాయబడునట్లు నేను అగ్నిని క్రిందకు పంపి
మరియు వారిని నాశనము చేసితిని.
12 మరియు వారి దుర్మార్గము మరియు వారి
అసహ్యములను బట్టి ఈ దేశముపైన మరియు ఈ
జనులపైన అనేక గొప్ప నాశనములు వచ్చునట్లు
నేను చేసియున్నాను.
13 ఓ మీరు వారి కంటే అధిక నీతిమంతులు,
కావున విడిచి పెట్టబడిన మీరందరు ఇప్పుడు
నేను మిమ్ములను స్వస్థపరచునట్లు మీరందరూ
నా యొద్దకు తిరిగివచ్చి మరియు మీపాపముల
విషయమై పశ్చాత్తాపము పొంది మరియు పరివర్తన
నొందరా?
14 అవును, నిశ్చయముగా నేను మీతో చెప్పు-
చున్నాను. మీరు నాయొద్దకు వచ్చిన యెడల,,
మీరు నిత్యజీవమును కలిగి యుందురు. ఇదిగో
నా కనికరము యొక్క బాహువు మీవైపు చాప-
బడినది మరియు వచ్చు వానిని నేను చేర్చు
కొందును మరియు నా యొద్దకు వచ్చు వారు
ధన్యులు.
15 ఇదిగో నేను దేవుని యొక్క కుమారుడనైన
యేసుక్రీస్తును. నేను పరలోకములను మరియు
భూమిని మరియు వాటి యందున్న సమస్త
వస్తువులను సృష్టించి యున్నాను. నేను ఆరంభము
నుండి తండ్రితో కూడా ఉన్నాను. నేను తండ్రి
యందు మరియు తండ్రి నా యందు ఉన్నాడు;
మరియు నా యందు తండ్రి తననామమును
మహిమ పరచియున్నాడు.
16 నేను నా స్వజనుల యొద్దకు వచ్చితిని:
మరియు నా స్వజనులు నన్ను చేర్చుకొనలేదు
మరియు నా రాకడను గూర్చిన లేఖనములు
నెరవేరినవి.
17 మరియు నన్ను చేర్చుకొను వారందరు దేవుని

యొక్క కుమారులగుటకు వారికి నేను ఇచ్చి-
యున్నాను మరియు నా నామముపైన విశ్వాసము
ఉంచు వారికి కూడా నేను అట్లే ఇచ్చెదను.
ఏలయనగా ఇదిగో నా ద్వారా విమోచన వచ్చును
మరియు నాయందు మోషే ధర్మశాస్త్రము నెరవేరెను.
18 నేను లోకమునకు వెలుగును మరియు
జీవమునై యున్నాను, ఆల్ఫా మరియు ఒమేగను
నేనే, ఆది మరియు అంతమునై యున్నాను.
19 మరియు మీరు నాకు ఇక ఏమాత్రము రక్తము
చిందించుటను చేయరు. అవును, మీ బలులు
మరియు మీదహన బలి అర్పణములు నిలిపి
వేయబడును. ఏలయనగా మీ బలులు మరియు
మీదహన బలి అర్పణములను వేటిని నేను
అంగీకరించను.
20 మరియు మీరు ఒక విరిగిన హృదయము
మరియు ఒక నలిగిన ఆత్మను, ఒక బలిగా నాకు
అర్పించెదరు మరియు వారి పరివర్తన యొక్క
సమయమున నాయందున్న వారి విశ్వాసమును
బట్టి లేమనీయులు అగ్నితోను మరియు
పరిశుద్ధాత్మతోను బాప్తీస్మము పొంది మరియు దాని
ఎరుగకుండి నట్లే కూడ, ఎవడు నా యొద్దకు
ఒక విరిగిన హృదయము మరియు ఒక నలిగిన
ఆత్మతో వచ్చునో అతనికి నేను అగ్ని మరియు
పరిశుద్ధాత్మతో బాప్తీస్మమిచ్చెదను.
21 ఇదిగో లోకమునకు విమోచన తెచ్చుటకు
పాపము నుండి లోకమును రక్షించుటకు నేను
లోకమునకు వచ్చియున్నాను.
22 కాబట్టి, పశ్చాత్తాపము పొంది మరియు ఒక
చిన్న పిల్లవానివలే నాయొద్దకు వచ్చు వానిని
నేను చేర్చుకొందును. ఏలయనగా దేవుని యొక్క
రాజ్యము అట్టి వారిది. ఇదిగో అట్టి వారి కొరకు
నేను నాప్రాణమును పెట్టియున్నాను మరియు
దానిని తిరిగి పైకి తీసుకొనియున్నాను. కాబట్టి,
భూమి యొక్క అంచులారా పశ్చాత్తాపము పొందుడి
మరియు నా యొద్దకు రండి మరియు రక్షింప-
బడుడి.

## అధ్యాయము 10

*దేశమందు అనేక గంటల పాటు నిశ్శబ్దముండెను
—ఒక కోడి తన పిల్లలను చేర్చుకొనునట్లు క్రీస్తు
యొక్క స్వరము ఆయన జనులను చేర్చు
కొనుటకు వాగ్దానము చేయును—జనుల యొక్క
అధిక నీతిమంతులైన భాగము కాపాడ బడి-
యుండెను. సుమారు క్రీ. శ. 34—35. సం.*

మరియు ఇప్పుడు ఇదిగో, ఇది జరిగెను, దేశము
యొక్క జనులందరు ఈమాటలను వినిరి మరియు
దానిని గూర్చిన సాక్ష్యమిచ్చిరి మరియు ఈ మాటల
తర్వాత దేశమందు అనేక గంటల పాటు నిశ్శబ్ద-
ముండెను.
2 ఏలయనగా జనుల యొక్క ఆశ్చర్యము ఎంత
గొప్పదనగా సంహరింపబడిన వారి బంధువుల
యొక్క నష్టము నిమిత్తము విలపించుట మరియు
బొబ్బలు వేయుటను వారు మానిరి. కాబట్టి,
దేశమంతటా అనేక గంటల పాటు నిశ్శబ్దముండెను.
3 మరియు ఇది జరిగెను, తిరిగి ఒక స్వరము
జనులకు వచ్చెను మరియు జనులందరు విని
మరియు ఇట్లు చెప్పుచూ దానికి సాక్ష్యమిచ్చిరి.
4 ఓ యాకోబు యొక్క వంశస్థులైన పడిపోయిన
ఈ గొప్ప పట్టణముల యొక్క జనులారా, అవును,
ఇశ్రాయేలు యొక్క వంశస్థులైన వారలారా, ఒక కోడి
తన పిల్లలను తన రెక్కల క్రింద చేర్చుకొనునట్లు
ఎన్నిసార్లు నేను మిమ్ములను చేర్చుకొని మరియు
మిమ్ములను పోషించితిని.
5 మరియు తిరిగి ఎన్ని సార్లు నేను ఒక కోడి
తన పిల్లలను తన రెక్కలక్రింద చేర్చుకొనునట్లు
మిమ్మిలను చేర్చు కొనియుందును; అవును ఓ
పడిపోయిన ఇశ్రాయేలు వంశము యొక్క జనులారా,
అవును యెరూషలేము నొద్ద నివసించుచున్న
పడిపోయిన వారైన మీరు ఓ ఈ ఇశ్రాయేలు
వంశము యొక్క జనులైన మీరు అవును ఒక కోడి
తన పిల్లలను చేర్చుకొనునట్లు ఎన్ని సార్లు
మిమ్ములను చేర్చుకొనియుందును మరియు మీరు
రాకుండిరి.
6 ఓ నేను విడిచిపెట్టిన ఇశ్రాయేలు యొక్క
వంశస్థులారా. మీరు పశ్చాత్తాపము పొంది మరియు
హృదయము యొక్క సంపూర్ణ ఉద్దేశముతో నా
యొద్దకు తిరిగి వచ్చినయెడల, ఒక కోడి తన
పిల్లలను తన రెక్కల క్రింద చేర్చుకొనునట్లు ఎన్ని-
సార్లు నేను మిమ్ములను చేర్చుకొందును.
7 కానీ, కాని యెడల, ఓ ఇశ్రాయేలు యొక్క
వంశమా, మీనివాసముల యొక్క స్థలములు

మీ పితరులకు చేయబడిన నిబంధన నెరవేరు సమయము వరకు నిర్జనము అగును.

8 మరియు ఇప్పుడు ఇది జరిగెను, జనులు ఈ మాటలను వినినప్పుడు, ఇదిగో వారి బంధువులు మరియు స్నేహితుల యొక్క నష్టమును బట్టి వారు దుఃఖించుట మరియు రోదించుట మొదలు పెట్టిరి.

9 మరియు ఇది జరిగెను, ఆవిధముగా మూడు దినములు గడిచిపోయెను మరియు అది ఉదయ-మందై యుండెను మరియు అంధకారము దేశము యొక్క ముఖము నుండి చెదరిపోయెను; మరియు భూమి కంపించుట మానెను మరియు బండలు చీలుట మానెను మరియు భీతి కలిగించు మూలుగులు ఆగెను; మరియు సమస్త అల్లరి ధ్వనులు గతించిపోయెను.

10 మరియు భూమి అది నిలువబడినట్లు తిరిగి ఒకటిగా కలిసెను మరియు ప్రాణముతో వదలి పెట్టబడిన జనుల యొక్క సంతాపము మరియు దుఃఖము మరియు రోదనము ఆగెను; మరియు సంతాపము సంతోషముగా మరియు వారి విలాపములు వారి విమోచకుడు, ప్రభువైన యేసుక్రీస్తునకు స్తుతి మరియు కృతజ్ఞతా స్తోత్రముగా మారెను.

11 మరియు అంతవరకు ప్రవక్తల ద్వారా పలుక-బడిన లేఖనములు నెరవేర్చబడెను.

12 మరియు రక్షింపబడిన వారు జనుల యొక్క అధిక నీతిగల జనులే మరియు ప్రవక్తలను చేర్చు-కొని మరియు వారిని రాళ్ళతో కొట్టని వారే మరియు విడచి పెట్టబడిన పరిశుద్ధుల యొక్క రక్తమును చిందించని వారే.

13 మరియు వారు విడిచి పెట్టబడిరి మరియు ముంచి వేయబడలేదు మరియు భూమి యందు పాతిపెట్ట బడలేదు మరియు వారు సముద్రము యొక్క లోతుల యందు ముంచబడలేదు: మరియు వారు అగ్నిచేత కాల్చబడలేదు లేక వారి మీద పడి మరియు మరణమునకు నలుగ గొట్ట బడలేదు; మరియు వారు సుడిగాలియందు కొనిపోబడలేదు లేక పొగ యొక్క మరియు అంధకారము యొక్క ఆవిరి చేత వారు జయింపబడలేదు.

14 మరియు ఇప్పుడు చదువు వారు గ్రహించు గాక. లేఖనములు కలిగిన వాడు వాటిని వెదుక నియ్యుడి మరియు అగ్నిద్వారా మరియు పొగ-ద్వారా మరియు తుఫానుద్వారా మరియు సుడిగాలులద్వారా మరియు వారిని చేర్చుకొనుటకు భూమి తెరువబడుటద్వారా ఈ మరణములు మరియు నాశనములన్నియు మరియు ఈసంగతు-లన్నియు అనేక పరిశుద్ధ ప్రవక్తల యొక్క ప్రవచనముల యొక్క నెరవేరుట కాదేమో చూచి మరియు గ్రహించనియ్యుడి.

15 ఇదిగో నేను మీతో చెప్పుచున్నాను, అవును క్రీస్తు యొక్క రాకడ సమయమున ఈ విషయము-లను గూర్చి అనేకులు సాక్ష్యమిచ్చిరి మరియు వారు ఈ విషయములను గూర్చి సాక్ష్యమిచ్చిరి కావున సంహరింపబడిరి.

16 అవును, ప్రవక్త జీనోస్ ఈవిషయములను గూర్చిసాక్ష్యమిచ్చెను మరియు జీనోక్ కూడ ఈ విషయములను గూర్చి మాట్లాడెను. ఏలయనగా వారి సంతానము యొక్క శేషమైన, ముఖ్యముగా మమ్ములను గూర్చి వారు సాక్ష్యమిచ్చిరి.

17 ఇదిగో మనతండ్రి యాకోబు కూడ యోసేపు సంతానము యొక్క శేషమును గూర్చి సాక్ష్య-మిచ్చెను మరియు ఇదిగో మనము యోసేపు సంతానము యొక్క శేషము కాదా? మరియు మమ్ములను గూర్చి సాక్ష్యమిచ్చున ఈసంగతులు, మా తండ్రి లీహై యెరూషలేము నుండి బయటికి తీసుకొని వచ్చిన కంచు యొక్క పలకలపైన వ్రాయబడి లేవా?

18 మరియు ఇది జరిగెను, ముప్పది నాలుగవ సంవత్సరము యొక్క అంతమందు, ఇదిగో విడిచి పెట్టబడిన నీఫై యొక్క జనులు మరియు విడిచి పెట్టబడిన లేమనీయులని పిలువబడిన వారుకూడ వారిపైన గొప్ప అనుగ్రహములు చూపబడియుండి, వారి తలల మీద గొప్ప ఆశీర్వాదములు కుమ్మరింపబడి యుండిరని నేను మీకు చూపెదను, ఎంతయనగా పరలోకము లోనికి క్రీస్తు యొక్క ఆరోహణము తరువాత త్వరలోనే ఆయన వారికి తనను నిజముగా ప్రత్యక్ష పరచు కొనెను—

19 ఆయన శరీరమును వారికి చూపించి మరియు వారికి పరిచర్యచేసెను; మరియు ఆయన పరిచర్య యొక్క ఒక వృత్తాంతము ఇక మీదట ఇవ్వ-బడును. కొబట్టి, ఈ సమయము నేను నా మాటల యొక్క ముగింపు చేసెదను.

సమృద్ధి దేశమందు సమూహము సమకూడి యుండగా యేసుక్రీస్తు తనను తాను నీఫై యొక్క జనులకు చూపు కొనెను మరియు వారికి పరిచర్య చేయును మరియు ఈవిధముగా ఆయన వారికి తనను చూపుకొనెను.

*11 నుండి 26 అధ్యాయములు కలిగి యున్నది.*

## అధ్యాయము 11

*తండ్రి తన ప్రియకుమారుని గూర్చి సాక్ష్యమిచ్చును—క్రీస్తు ప్రత్యక్షమగును మరియు తన ప్రాయశ్చిత్తమును గూర్చి ప్రకటించును—ఆయన చేతులు మరియు కాళ్ళు మరియు ప్రక్కలోని గాయముల యొక్క గుర్తులను జనులు స్పర్శించి తెలుసు కొందురు—హోసన్న అని వారు కేక వేయుదురు—ఆయన బాప్తీస్మము యొక్క విధానము మరియు మాదిరిని స్థిరపరచును—వివాదము యొక్క ఆత్మ అపవాదిది—మనుష్యులు విశ్వసించి మరియు బాప్తీస్మము పొంది మరియు పరిశుద్ధాత్మను పొందవలెననునది క్రీస్తు యొక్క సిద్ధాంతము. సుమారు క్రీ. శ. 34. సం.*

మరియు ఇప్పుడు ఇది జరిగెను, సమృద్ధి దేశ-
మందున్న దేవాలయము చుట్టూ సమకూడిన
నీఫై యొక్క జనుల ఒక గొప్ప సమూహముండెను
మరియు వారు ఒకనితో నొకడు విస్మయము
మరియు ఆశ్చర్యము చెందుచుండి మరియు
సంభవించిన గొప్ప మరియు ఆశ్చర్యకరమైన
మార్పును ఒకనికొకడు చూపుచుండిరి.
2 మరియు ఆయన మరణమును గూర్చి సూచన
ఇవ్వబడిన ఈ యేసుక్రీస్తును గూర్చి కూడ వారు
మాట్లాడుచుండిరి.
3 మరియు ఇది జరిగెను, వారు ఆ విధముగా
ఒకనితో నొకడు మాట్లాడుచుండగా అది
పరలోకము నుండి వచ్చినట్లున్న ఒక స్వరమును
వారు వినిరి; మరియు వారు చుట్టూను తమ కన్ను-
లను తిప్పిరి. ఏలయనగా వారు వినిన స్వరమును
వారు గ్రహించలేదు మరియు అది ఒక కఠినమైన
స్వరముకాదు లేక అది ఒక పెద్ద స్వరము
కాదు మరియు అది ఒక చిన్న స్వరమైనప్పటికినీ
వినిన వారిని అది మధ్యకు గుచ్చు కొనెను.
ఎంతయనగా కంపించునట్లు అది చేయని వారి
ఆకారము యొక్క ఏభాగము అక్కడ లేకుండెను.
అవును, అది సూటిగా వారిని ఆత్మకుకూడ
గుచ్చుకొనెను మరియు వారి హృదయములను
దహించునట్లు చేసెను.
4 మరియు ఇది జరిగెను, వారు ఆ స్వరమును
తిరిగి విని మరియు వారు దానిని గ్రహించ లేదు:
5 మరియు తిరిగి మూడవసారి వారు స్వరమును
విని మరియు దానిని వినుటకు తమ చెవులను
తెరచిరి మరియు వారి కన్నులు దానియొక్క శబ్దము
వైపు ఉండెను మరియు శబ్దము వచ్చుచున్న
పరలోకము వైపు స్థిరముగా చూచుచుండిరి.
6 మరియు ఇదిగో మూడవసారి వారు వినిన
స్వరమును వారు గ్రహించిరి మరియు అది వారితో
చెప్పెను:
7 ఇదిగో, నేను మిక్కిలి సంతోషించుచున్న
నాప్రియ కుమారుడు అతనియందు నేను నా
నామమును మహిమ పరచి యున్నాను—మీరు
ఆయనను వినుడి.
8 మరియు ఇది జరిగెను, వారు గ్రహించగా వారు
వారి కన్నులు పరలోకము వైపు తిరిగి పైకెత్తిరి
మరియు ఇదిగో వారు ఒక మనుష్యుడు
పరలోకము నుండి దిగివచ్చుట చూచిరి మరియు
అతడు ఒక తెల్లటి నిలువుటంగీని ధరించి
యుండెను మరియు అతడు క్రిందికి వచ్చి మరియు
వారి మధ్య నిలిచెను; మరియు సమస్త సమూహము
యొక్క కన్నులు అతని పైనుండెను మరియు వారు
ఒకనితో నొకడు కూడ వారి నోర్లు తెరుచుటకు
ధైర్యము చేయలేదు మరియు దాని అర్థము
ఎరుగలేదు. ఏలయనగా వారికి ప్రత్యక్షమైనది ఒక
దూతయని వారు తలంచిరి.
9 మరియు ఇది జరిగెను, ఆతడు తన చేతిని
ముందుకుచాపి మరియు జనులతో ఇట్లు చెప్పుచూ
పలికెను.
10 ఇదిగో లోకములోనికి వచ్చునని ప్రవక్తలు
సాక్ష్యమిచ్చిన యేసుక్రీస్తును నేనే.
11 మరియు ఇదిగో, నేను లోకము యొక్క
వెలుగును మరియు జీవమునై యున్నాను మరియు
తండ్రి నాకు ఇచ్చిన ఆ చేదు పాత్రనుండి
నేను త్రాగియున్నాను; మరియు లోకము యొక్క
పాపములను నాపైన తీసుకొనుటలో తండ్రిని

మహిమ పరచియున్నాను. ఆది నుండి అన్ని
విషయములందు తండ్రియొక్క చిత్తమును నేను
దానియందు భరించి యున్నాను.
12 మరియు ఇది జరిగెను, యేసు ఈ మాటలను
పలికినప్పుడు సమూహమంతా నేలకు పడెను.
ఏలయనగా పరలోకములోనికి ఆయన ఆరోహణ
తర్వాత క్రీస్తు వారికి తనను చూపుకొనునని, అది
ప్రవచింపబడినదని వారు జ్ఞాపకము చేసుకొనిరి.
13 మరియు ఇది జరిగెను, ప్రభువు ఇట్లు
చెప్పుచూ వారితో పలికెను.
14 మీరు మీచేతులను నా ప్రక్కలోనికి
తోయునట్లు మరియు నా చేతులలోని మరియు
నా కాళ్ళలోని మేకుల యొక్క గుర్తులను తడిమి
తెలుసుకొనునట్లు నేను ఇశ్రాయేలు యొక్క
దేవుడనని మరియు సమస్త భూమి యొక్క
దేవుడనని మరియు లోకము యొక్క పాపముల
కొరకు సంహరింపబడితినని మీరు తెలుసు-
కొనునట్లు లేచి మరియు నాయొద్దకు రండి.
15 మరియు ఇది జరిగెను, సమూహము
ముందుకు వెళ్ళెను మరియు వారి చేతులు ఆయన
ప్రక్కలోనికి త్రోసిరి; మరియు ఆయన చేతులలో
మరియు ఆయన కాళ్ళలో మేకుల యొక్క గుర్తు-
లను తడిమి తెలుసుకొనిరి; మరియు వారందరు
ముందుకు వెళ్ళియుండు వరకు ఒకని తరువాత
ఒకడు ముందుకు వెళ్ళుచూ దీనిని వారు చేసిరి
మరియు వారి కన్నులతో చూచిరి; మరియు
వారి చేతులతో తడిమి తెలుసు కొనిరి మరియు
ఆయనే రావలెనని ప్రవక్తల ద్వారా వ్రాయ-
బడినదని నిశ్చయముగా తెలుసుకొనిరి మరియు
సాక్ష్యమిచ్చిరి.
16 మరియు వారందరు ముందుకు వెళ్ళి మరియు
తమకు తామే చూచినప్పుడు వారు ఇట్లు చెప్పుచూ
ఒకుమ్మడిగా కేకవేసిరి.
17 హోసన్నా! అత్యున్నతుడైన దేవుని యొక్క
నామము ధన్యమగు గాక! మరియు వారు యేసు
యొక్క పాదముల యొద్ద క్రిందపడి మరియు
ఆయనను ఆరాధించిరి.
18 మరియు ఇది జరిగెను, అతడు నీఫైతో
మాట్లాడి (ఏలయనగా నీఫై సమూహము మధ్య-
నుండెను) మరియు అతడు ముందుకు రావలెనని
ఆయన అతనిని ఆజ్ఞాపించెను.
19 మరియు నీఫై లేచి మరియు ముందుకు వెళ్ళెను
మరియు ప్రభువు యెదుట తనను సాష్టాంగము
చేసుకొనెను మరియు ఆయన పాదములను
ముద్దుపెట్టు కొనెను.
20 మరియు అతడు లేవవలెనని ప్రభువు
అతనిని ఆజ్ఞాపించెను మరియు అతడు లేచి
మరియు అతని యెదుట నిలువ బడెను.
21 మరియు ప్రభువు అతనితో చెప్పెను.
నేను తిరిగి పరలోకమునకు ఆరోహణమైనప్పుడు
నీవు ఈజనులకు బాప్తీస్మమిచ్చునట్లు నేను నీకు
శక్తినిచ్చుచున్నాను.
22 మరియు తిరిగి ప్రభువు ఇతరులను
పిలిచెను మరియు వారితో అట్లే చెప్పెను: మరియు
ఆయన వారికి బాప్తీస్మమిచ్చుటకు శక్తినిచ్చెను
మరియు ఆయన వారికి చెప్పెను: ఈ విధమున
మీరు బాప్తీస్మమిచ్చెదరు మరియు మీమధ్య ఎట్టి
వివాదములుండరాదు.
23 నిశ్చయముగా నేను మీకు చెప్పుచున్నాను.
మీమాటల ద్వారా తన పాపముల విషయమై
పశ్చాత్తాపము పొంది మరియు నా నామమందు
బాప్తీస్మము పొందుటకు కోరిన వారికి ఈ విధముగా
మీరు బాప్తీస్మమియ్యవలెను—ఇదిగో మీరు నీటిలో
క్రిందికి వెళ్ళి మరియు నిలబడవలెను మరియు
నా నామమందు వారికి బాప్తీస్మమియ్యవలెను.
24 మరియు ఇప్పుడు ఇదిగో, ఇట్లు చెప్పుచూ
వారిని పేరుతో పిలచుచూ మీరు చెప్పే మాటలు ఇవే.
25 యేసుక్రీస్తు నుండి అధికారమును పొంది
నేను, నీకు తండ్రి యొక్కయు మరియు కుమారుని
యొక్కయు మరియు పరిశుద్ధాత్మ యొక్క
నామమున బాప్తీస్మమిచ్చుచున్నాను. ఆమేన్.
26 మరియు అప్పుడు మీరు వారిని నీటియందు
ముంచి మరియు నీటిలో నుండి బయటికి తిరిగి
ముందుకు తేవలెను.
27 మరియు ఈమాదిరిని మీరు నా నామమున
బాప్తీస్మమివ్వవలెను. ఏలయనగా ఇదిగో
నిశ్చయముగా నేను మీతో చెప్పుచున్నాను.
తండ్రి మరియు కుమారుడు మరియు పరిశుద్ధాత్మ
ఏకముగానున్నారు మరియు నేను తండ్రి
యందున్నాను మరియు తండ్రి నాయందున్నాడు
మరియు తండ్రి మరియు నేను ఏకముగా
ఉన్నాము.
28 మరియు నేను మిమ్ములను ఆజ్ఞాపించిన
విధముగా మీరు బాప్తీస్మమివ్వవలెను మరియు

ఇంత వరకు అక్కడ ఉన్నట్లు మీమధ్య ఏవివాదములుండరాదు. లేక ఇంత వరకు ఉన్నట్టు నా సిద్ధాంతము యొక్క అంశములను గూర్చి మీమధ్య వివాదములుండరాదు.

29 ఏలయనగా నిశ్చయముగా, నిశ్చయముగా నేను మీతో చెప్పుచున్నాను. వివాదము యొక్క ఆత్మను కలిగిన వాడు నా సంబంధి కాడు, కానీ వివాదము యొక్క తండ్రి అయిన అపవాది యొక్క సంబంధియై యున్నాడు; మరియు ఒకనితో మరొకడు కోపముతో పోరాడుటకు, మనుష్యుల యొక్క హృదయములను అతడు పురిగొల్పును.

30 ఇదిగో, ఒకనికి వ్యతిరేకముగా మరొకడు కోపముతో మనుష్యుల యొక్క హృదయములను పురిగొల్పుట నా సిద్ధాంతము కాదు. కానీ, అట్టి క్రియలు ఆపి వేయవలెననునదే నా సిద్ధాంతమై-యున్నది.

31 ఇదిగో నిశ్చయముగా, నిశ్చయముగా నేను మీతో చెప్పుచున్నాను. నేను నా సిద్ధాంతమును మీకు ప్రకటించెదను.

32 మరియు ఇదే నా సిద్ధాంతము మరియు అదే నా తండ్రి నాకు ఇచ్చిన సిద్ధాంతము; మరియు నేను తండ్రిని గూర్చి సాక్ష్యమిచ్చుచున్నాను మరియు తండ్రి నా గూర్చి సాక్ష్యమిచ్చు చున్నాడు మరియు పరిశుద్ధాత్మ తండ్రిని గూర్చి మరియు నన్ను గూర్చి సాక్ష్యమిచ్చుచున్నాడు మరియు పశ్చాత్తాపము పొందుటకు మరియు నాయందు విశ్వాస ముంచుటకు మనుష్యులందరిని ప్రతి-చోట తండ్రి ఆజ్ఞాపించుచున్నాడని నేను సాక్ష్య-మిచ్చుచున్నాను.

33 మరియు నాయందు విశ్వాసముంచి మరియు బాప్తీస్మము పొందు వాడు రక్షింపబడును మరియు దేవుని యొక్క రాజ్యమును స్వతంత్రించుకొను వారు వీరే.

34 మరియు నాయందు విశ్వాసముంచక మరియు బాప్తీస్మము పొందని వాడు శపించబడును.

35 నిశ్చయముగా, నిశ్చయముగా నేను మీతో చెప్పుచున్నాను. ఇదే నా సిద్ధాంతము మరియు తండ్రి నుండి నేను దానిని సాక్ష్యమిచ్చుచున్నాను మరియు నా యందు విశ్వాసముంచు వాడు తండ్రి యందు కూడ విశ్వాసముంచును మరియు తండ్రి నన్ను గూర్చి అతనికి సాక్ష్యమిచ్చును. ఏలయనగా ఆయన అగ్నితోనూ మరియు పరిశుద్ధాత్మతోనూ అతనిని దర్శించును.

36 మరియు ఆవిధముగా తండ్రి నన్ను గూర్చిన సాక్ష్యమిచ్చును మరియు పరిశుద్ధాత్మ అతనికి తండ్రిని గూర్చిన మరియు నన్నుగూర్చిన సాక్ష్య-మిచ్చును. ఏలయనగా తండ్రి మరియు నేను మరియు పరిశుద్ధాత్మ ఏకమైయున్నాము.

37 మరియు తిరిగి నేను మీతో చెప్పుచున్నాను. మీరు పశ్చాత్తాపము పొంది మరియు ఒక చిన్న పిల్లవానివలే కావలెను మరియు నా నామమందు బాప్తీస్మము పొందవలెను లేని యెడల మీరు ఏవిధముగాను ఈ విషయములను పొందలేరు.

38 మరియు తిరిగి నేను మీతో చెప్పుచున్నాను. మీరు పశ్చాత్తాపము పొంది మరియు నా నామమందు బాప్తీస్మము పొందుడి మరియు ఒక చిన్న పిల్లవానివలే కావలెను. లేని యెడల, మీరు ఏవిధముగానూ దేవుని యొక్క రాజ్యమును స్వతంత్రించుకొనలేరు.

39 నిశ్చయముగా, నిశ్చయముగా నేను మీతో చెప్పుచున్నాను. ఇదే నా సిద్ధాంతము; మరియు దీనిపైన నిర్మించు వాడు నాబండ మీద కట్టును మరియు నరకము యొక్క గుమ్మములు వాటికి వ్యతిరేకముగా నిలువ లేవు.

40 మరియు ఎవడు దీనికన్న ఎక్కువ లేక తక్కువ ప్రకటించునో మరియు అది నా సిద్ధాంత-మని స్థాపించునో అతడు దుష్టుని నుండి వచ్చును మరియు నా బండ మీద నిర్మించబడలేదు. కానీ అతడు ఒక ఇసుక పునాదిపైన నిర్మించును మరియు వరదలు వచ్చి మరియు తుఫాను వాటిపైన కొట్టి-నపుడు నరకము యొక్క గుమ్మములు అట్టి వారిని చేర్చుకొనుటకు నిలువబడి తెరచియుండును.

41 కాబట్టి ఈజనుల యొద్దకు ముందుకు వెళ్ళుము మరియు భూమి యొక్క అంచులకు నేను పలికిన మాటలను ప్రకటించుము.

## అధ్యాయము 12

*యేసు పన్నెండుగురిని పిలిచి మరియు నియమించును—కొండ మీద ప్రసంగమును పోలిన ఒక ప్రసంగమును నీఫైయులకు ఇచ్చును—ఆయన ధన్యతలను చెప్పును—ఆయన*

*బోధలు అతీతముగా ఉండి మరియు మోషే ధర్మ-శాస్త్రముపైన ఆధిక్యతను తీసుకొనును—ఆయన మరియు ఆయన తండ్రి పరిపూర్ణులుగా ఉన్నట్లే మనుష్యులు కూడ పరిపూర్ణులుగా ఉండుటకు ఆజ్ఞాపించబడిరి—మత్తయి 5 తో పోల్చుము. సుమారు క్రీ. శ. 34. సం.*

మరియు ఇది జరిగెను, యేసు ఈ మాటలను నీఫైకి మరియు పిలువబడిన వారికి చెప్పినప్పుడు (ఇప్పుడు పిలువబడి మరియు బాప్తీస్మము ఇచ్చుటకు శక్తిని మరియు అధికారమును పొందిన వారి యొక్క సంఖ్య పన్నెండై యుండెను) మరియు ఇదిగో, ఆయన తన చేతిని సమూహమునకు చాపి మరియు ఇట్లు చెప్పుచూ వారికి కేక వేసెను. మీకు పరిచర్య చేయుటకు మరియు మీ సేవకులుగా ఉండుటకు మీమధ్య నుండి నేను ఎన్నుకొన్న ఈ పన్నెండుగురి యొక్క మాటలకు మీరు లక్ష్యము ఇచ్చినయెడల, మీరు ధన్యులు; మరియు వారు మీకు నీటితో బాప్తీస్మము ఇచ్చునట్లు వారికి నేను శక్తి ఇచ్చియున్నాను; మరియు మీరు నీటితో బాప్తీస్మము పొందిన తరువాత, ఇదిగో నేను అగ్నితోను మరియు పరిశుద్ధాత్మతోను బాప్తీస్మ-మిచ్చెదను. కాబట్టి మీరు నన్ను చూచి మరియు నేను ఉన్నానని ఎరిగిన తరువాత మీరు నాయందు విశ్వాసముంచి మరియు బాప్తీస్మము పొందిన యెడల మీరు ధన్యులు.

2 మరియు తిరిగి మీరు నన్ను చూచితిరని మరియు నేను ఉన్నానని మీరు ఎరుగుదురని మీరు సాక్ష్యమిచ్చెదరు, కావున మీ మాటల యందు విశ్వాసముంచు వారు అధిక ధన్యులు. అవును, మీమాటలయందు విశ్వాసముంచి మరియు తగ్గింపు యొక్క లోతులలోనికి క్రిందికి దిగి మరియు బాప్తీస్మము పొందు వారు ధన్యులు. ఏలయనగా, వారు అగ్నితోను మరియు పరిశుద్ధాత్మతోనూ దర్శింపబడుదురు; మరియు వారి పాపముల యొక్క క్షమాపణను పొందుదురు.

3 అవును నాయొద్దకు ఆత్మ యందువచ్చు దీనులు ధన్యులు. ఏలయనగా పరలోక రాజ్యము వారిది.

4 మరియు తిరిగి దుఃఖ పడు వారందరు ధన్యులు. ఏలయనగా, వారు ఓదార్చబడుదురు.

5 మరియు సాత్వీకులు ధన్యులు. ఏలయనగా, వారు భూమిని స్వతంత్రించు కొందురు.

6 మరియు నీతి నిమిత్తము ఆకలి మరియు దప్పికగొను వారందరు ధన్యులు. ఏలయనగా, వారు పరిశుద్ధాత్మతో నింపబడుదురు.

7 మరియు కనికరము గలవారు ధన్యులు. ఏలయనగా వారు కనికరమును పొందుదురు.

8 మరియు హృదయమందు శుద్ధులైన వారందరు ధన్యులు. ఏలయనగా వారు దేవుని చూచెదరు.

9 మరియు సమాధానపరుచు వారుందరు ధన్యులు. ఏలయనగా వారు దేవుని యొక్క సంతానమని పిలువబడుదురు.

10 మరియు నా నామము నిమిత్తము హింసింపబడు వారందరు ధన్యులు. ఏలయనగా పరలోక రాజ్యము వారిది.

11 మరియు నానిమిత్తము మనుష్యులు మిమ్ము-లను దూషించి మరియు హింసించి మరియు మీకు వ్యతిరేకముగా అబద్ధముగా అన్ని విధములైన చెడును చెప్పినపుడు మీరు ధన్యులు.

12 ఏలయనగా, మీరు గొప్ప సంతోషము కలిగియుందురు మరియు మిక్కిలి సంతోషముగా ఉందురు. ఏలయనగా పరలోకమందు మీ బహుమానము గొప్పదై యుండును. ఏలయనగా వారు మీముందున్న ప్రవక్తలను అట్లే హింసించిరి.

13 నిశ్చయముగా, నిశ్చయముగా నేను మీతో చెప్పుచున్నాను. భూమి యొక్క ఉప్పుగా ఉండుటకు నేను, మీకు ఇచ్చియున్నాను. కానీ ఉప్పు దాని సారమును పోగొట్టు కొనిన యెడల, భూమి దేనివలన సారము పొందును? ఉప్పు అప్పటి నుండి బయట పారవేయబడి మరియు మనుష్యుల యొక్క పాదముల క్రింద త్రొక్క-బడుటకు తప్ప, మరి దేనికినీ పనికి రాదు.

14 నిశ్చయముగా, నిశ్చయముగా నేను మీతో చెప్పుచున్నాను. ఈ జనులకు వెలుగుగా ఉండుటకు నేను మీకు ఇచ్చియున్నాను. ఒక కొండ మీద ఉంచబడిన పట్టణము దాచబడలేదు.

15 ఇదిగో మనుష్యులు ఒక కొవ్వొత్తిని వెలిగించి మరియు దానిని ఒక కుంచము క్రింద పెట్టుదురా? లేదు కానీ, ఒక దీపస్థంబము మీదనే; మరియు అది ఇంటిలో ఉన్న వారందరికి వెలుగునిచ్చును.

16 కాబట్టి, మీ సత్క్రియలను చూచి మరియు పరలోకమందున్న మీతండ్రిని వారు మహిమ పరచునట్లు ఈజనుల యెదుట మీవెలుగును అట్లు ప్రకాశించనియ్యుడి.

17 ధర్మశాస్త్రమును లేక ప్రవక్తలను కొట్టి వేయుటకు నేను వచ్చియున్నానని తలంచవద్దు, నెరవేర్చుటకే గాని కొట్టి వేయుటకు నేను రాలేదు.

18 ఏలయనగా నిశ్చయముగా నేను మీకు చెప్పుచున్నాను. ధర్మశాస్త్రము నుండి ఒక అక్షరము లేక ఒక పొల్లు గతించి పోలేదు; కానీ నాయందు అదంతయూ నెరవేరెను.

19 మరియు ఇదిగో, మీరు నాయందు విశ్వాస-ముంచునట్లు మరియు మీరు మీపాపముల విషయమై పశ్చాత్తాపము పొంది మరియు ఒక విరిగిన హృదయము మరియు ఒక నలిగిన ఆత్మతో నాయొద్దకు వచ్చునట్లు, మీకు నాతండ్రి యొక్క ధర్మశాస్త్రమును మరియు ఆజ్ఞలను నేను ఇచ్చి-యున్నాను. ఇదిగో మీరు ఆజ్ఞలను మీ యెదుట కలిగి యున్నారు; మరియు ధర్మశాస్త్రము నెరవేర్చ-బడెను.

20 కాబట్టి, నాయొద్దకు రండి మరియు రక్షణ పొందుడి. ఏలయనగా, నిశ్చయముగా మీతో చెప్పుచున్నాను; ఈ సమయమున నేను మీకు ఆజ్ఞాపించిన నా ఆజ్ఞలను మీరు పాటించితేనే తప్ప, మీరు ఏవిధముగాను పరలోక రాజ్యమందు ప్రవేశించరు.

21 నరహత్య చేయవద్దు మరియు నరహత్య చేయువాడెవడైనను దేవుని యొక్క తీర్పు యొక్క ఆపదయందు ఉండునని, పురాతన కాలపు వారి-ద్వారా చెప్పబడియుండి మరియు మీ ముందు కూడ వ్రాయబడినదని మీరు వినియున్నారు.

22 కానీ, నేను మీకు చెప్పు చున్నాను. తన సహోదరునితో కోపముగా ఉన్న వాడు ఆయన తీర్పు యొక్క ఆపద యందుండును; మరియు తన సహోదరునితో "వ్యర్థుడా" అని చెప్పు వాడు సభకు లోనగును; మరియు నీవు మూర్ఖుడవు అని చెప్పు వాడు నరకాగ్ని యొక్క ఆపద యందుండును.

23 కాబట్టి, మీరు నాయొద్దకు వచ్చిన యెడల లేక నా యొద్దకు వచ్చుటకు కోరిక కలిగిన యెడల; మరియు నీసహోదరుడు నీకు వ్యతిరేకముగా ఏమైనా కలిగియుండెనని జ్ఞాపకము చేసుకొనిన యెడల—

24 నీ మార్గమున నీసహోదరుని యొద్దకు వెళ్ళుము; మరియు మొదట నీసహోదరునితో సమాధానపడుము; మరియు అప్పుడు నా యొద్దకు హృదయము యొక్క పూర్ణ ఉద్దేశముతో రమ్ము మరియు నేను నిన్ను చేర్చుకొందును.

25 నీవు అతనితో మార్గమందుండగానే, నీ ప్రత్యర్థితో సమాధాన పడుము లేని యెడల, ఏ సమయమునైనను అతడు నిన్ను అందుకొనును; మరియు నీవు చెరసాలలో వేయబడుదువు.

26 నిశ్చయముగా, నిశ్చయముగా నేను మీతో చెప్పుచున్నాను. మీరు కడపటి సినైన్ చెల్లించు వరకు మీరు ఏవిధముగానూ అక్కడనుండి బయటికి రాలేరు, మరియు మీరు చెరలోఉండగా ఒక్క సినైన్ కూడ చెల్లించగలరా? నిశ్చయముగా, నిశ్చయముగా లేరని నేను మీతో చెప్పుచున్నాను.

27 ఇదిగో, నీవు వ్యభిచరించరాదని పురాతన కాలపు వారి చేత వ్రాయబడినది.

28 కానీ, నేను మీతో చెప్పుచున్నాను. ఒక స్త్రీ వైపు, ఆమె యెడల మోహముతో చూచిన వాడు, తన హృదయమందు అప్పుడే వ్యభిచారముచేసి యున్నాడు.

29 ఇదిగో, మీ హృదయములో ఈ విషయము-లలో దేనిని ప్రవేశించుటకు మీరు అనుమతించ-రాదని నేను మీకు ఒక ఆజ్ఞను ఇచ్చు చున్నాను.

30 ఏలయనగా ఈ విషయములలో మిమ్ములను మీరు తిరస్కరించుకొనుట మీకు మేలు. వీటి యందు మీరు నరకము లోనికి వేయబడుట కంటే మీరు మీసిలువను పైకెత్తు కొందురు.

31 ఎవడు తన భార్యను విడనాడునో అతడు ఒక పరిత్యాగ పత్రిక ఆమెకు ఇవ్వవలెనని అది వ్రాయబడినది.

32 నిశ్చయముగా, నిశ్చయముగా నేను మీతో చెప్పుచున్నాను. జారత్వము యొక్క కారణమును బట్టి కాక, తన భార్యను విడనాడు వాడు, ఆమెను వ్యభిచారము చేయునట్లు చేయు చున్నాడు; మరియు విడువబడిన దానిని పెండ్లియాడు వాడు వ్యభిచారము చేయుచున్నాడు.

33 మరియు నీకు నీవు ప్రమాణము చేసుకొన-రాదు. కానీ నీప్రమాణములను ప్రభువునకు నెరవేర్చవలెనని తిరిగి అది వ్రాయబడినది.

34 కానీ నిశ్చయముగా, నిశ్చయముగా, నేను మీతో చెప్పుచున్నాను. ఎంత మాత్రము ఒట్టు పెట్టు కొనవద్దు. ఆకాశము వలన కాదు. ఏలయనగా అది దేవుని యొక్క సింహాసనము.

35 లేక భూమి చేతకాదు. ఏలయనగా అది
ఆయన యొక్క పాదపీఠము.
36 లేక నీ తల చేత, నీవు ప్రమాణము
చేయరాదు. ఏలయనగా నీవు ఒక్క వెంట్రుకను
నల్లగాను లేక తెల్లగాను చేయలేవు.
37 కానీ మీ ఉత్తర ప్రత్యుత్తరము అవునంటే
అవును, కాదంటే కాదు అని ఉండవలెను.
ఏలయనగా వీటికి మించి వచ్చేదేదైనను అది
అపవాదిదైయున్నది.
38 మరియు ఇదిగో, ఒక కంటికి కన్ను మరియు
ఒక పంటికి పన్ను అని అది వ్రాయబడినది.
39 కానీ, నేను మీతో చెప్పు చున్నాను. మీరు
దుష్టుని ఎదిరించకుడి. కానీ నీకుడి చెంపపైన
నిన్ను కొట్టు వానివైపు వేరొకటి కూడ త్రిప్పుము.
40 మరియు ఏ మనుష్యుడైనను నీపైన
వ్యాజ్యమువేసి నీఅంగీని తీసికొనిన యెడల,
అతనిని నీపై వస్త్రము కూడ తీసుకొననిమ్ము.
41 మరియు ఎవడు ఒక మైలు వెళ్ళుటకు
నిన్ను బలవంతము చేయునో, వానితో రెండింటికి
వెళ్ళుము.
42 నిన్ను అడుగు వానికి ఇమ్ము మరియు
నీనుండి అప్పుతీసుకొను వాని నుండి నీవు
తిరిగి పోవద్దు.
43 మరియు ఇదిగో, నీవు నీ పొరుగు వానిని
ప్రేమించుము మరియు నీ శత్రువును ద్వేషించుమని
కూడ అది వ్రాయబడినది.
44 కానీ ఇదిగో, నేను మీతో చెప్పుచున్నాను.
మీ శత్రువులను ప్రేమించుడి. మిమ్ములను శపించు
వారిని దీవించుడి మిమ్ములను ద్వేషించు వారికి
మేలు చేయుడి; మరియు మిమ్ములను దౌర్జన్యముగా
ఉపయోగించి మరియు మిమ్ములను హింసించు
వారి కొరకు ప్రార్థన చేయుడి.
45 మీరు పరలోకమందున్న మీ తండ్రి యొక్క
సంతానమై యుండునట్లు; ఏలయనగా ఆయన
దుష్టునిపైన మరియు మంచివానిపైన తన సూర్యుని
ఉదయింప జేయుచున్నాడు.
46 కాబట్టి ధర్మశాస్త్రము క్రింద ఉన్న, పురాతన
కాలము యొక్క ఆవిషయములు నాయందు
సమస్తము నెరవేరినవి.
47 పాత విషయములు గతించి పోయెను,
మరియు సమస్త విషయములు కొత్త వాయెను.
48 కాబట్టి, నేను లేక పరలోకమందున్న
మీతండ్రి పరిపూర్ణుడైయున్నట్లు మీరును
పరిపూర్ణులు కావలెనని నేను కోరుచున్నాను.

## అధ్యాయము 13

*యేసు నీఫైయులకు ప్రభువు యొక్క ప్రార్థనను నేర్పును—వారు పరలోకమందు నిధులను కూర్చుకొనవలెను—వారి పరిచర్యలో ఐహికమైన విషయముల కొరకు ఎట్టి ఆలోచనను తీసుకొనరాదని పండ్రెండుగురు ఆజ్ఞాపించబడుదురు—మత్తయి 6తో పోల్చుము. సుమారు క్రీ. శ. 34. సం.*

నిశ్చయముగా, నిశ్చయముగా నేను చెప్పు-
చున్నాను, మీరు బీదలకు ధర్మము చేయవలెనని
నేను కోరుదును. కానీ, వారు చూడవలెనని
మనుష్యుల యెదుట మీరు మీధర్మమును చేయ-
కుండా జాగ్రత్త పడుడి లేని యెడల, పరలోక-
మందున్న మీ తండ్రి నుండి మీకు ఏ ప్రతిఫలము
కలుగదు.
2 కాబట్టి, మీరు ధర్మము చేయునపుడు
మనుష్యులవలన మహిమ పొందవలెనని
వేషధారులు సమాజమందిరములలోను మరియు
వీధులలోను వారు చేయునట్లు, మీముందు ఒక
బూర ఊదవద్దు. నిశ్చయముగా, నేను మీతో
చెప్పుచున్నాను, వారు తమ ప్రతిఫలమును
పొందుదురు.
3 కానీ నీవు ధర్మము చేయునపుడు నీకుడిచేయి
ఏమి చేయుచున్నదో నీఎడమ చేతికి తెలియ
నీయవద్దు.
4 నీధర్మము రహస్యముగా ఉండవలెను, మరియు
రహస్యములో చూచు నీ తండ్రి ఆయనే నీకు
బహిరంగముగా ప్రతిఫలమును ఇచ్చును.
5 మరియు నీవు ప్రార్థన చేయునపుడు, నీవు
వేషధారుల వలే చేయరాదు; ఏలయనగా, వారు
మనుష్యుల చేత చూడబడవలెనని సమాజ
మందిరములలోను మరియు వీధుల మూలల-
లోను నిలువబడి ప్రార్థన చేయుట వారు
ప్రేమింతురు. వారు తమ ప్రతిఫలము పొందుదురని
నిశ్చయముగా నేను మీతో చెప్పుచున్నాను.
6 కానీ నీవు, నీవు ప్రార్థన చేయునప్పుడు,
నీగది లోనికి వెళ్ళుము, మరియు నీవు నీతలుపు
వేసుకొన్నప్పుడు రహస్య మందున్న నీ తండ్రికి

ప్రార్థన చేయుము; మరియు రహస్యమందు చూచు నీతండ్రి నీకు బహిరంగముగా ప్రతిఫలమును ఇచ్చును.

7 కానీ మీరు ప్రార్థన చేయునప్పుడు అన్య-
జనులవలే వ్యర్థముగా పునఃరుశ్చరణ చేయవద్దు. ఏలయనగా వారు అధికముగా మాట్లాడుటను బట్టి వారి మనవి వినబడునని వారు తలంతురు.

8 కాబట్టి, మీరు వారివలే ఉండకుడి. ఏలయనగా మీరు అడుగక మునుపే మీకు అక్కర కలిగిన వస్తువులేవో మీ తండ్రి ఎరుగును.

9 కాబట్టి, ఈ మాదిరిని మీరు ప్రార్థన చేయుడి: పరలోకమందున్న మా తండ్రీ నీ నామము పరిశుద్ధ పరచబడుగాక.

10 పరలోకమందున్నట్లే భూమి మీద మీ చిత్తము జరుగును గాక.

11 మరియు మేము మా ఋణస్థులను క్షమించి-
నట్లు మా ఋణములను మమ్మును క్షమించుము:

12 మరియు మమ్ములను శోధనలోనికి
నడిపించకుము. కానీ కీడు నుండి మమ్ములను విడిపించుము.

13 ఏలయనగా రాజ్యము మరియు శక్తి మరియు మహిమ నిరంతరము మీవైనవి. ఆమేన్.

14 ఏలయనగా మీరు వారి అతిక్రమములను మనుష్యులకు క్షమించిన యెడల, మీ పరలోకపు తండ్రి మిమ్ములను కూడ క్షమించును.

15 కానీ, మీరు వారి అతిక్రమములను మనుష్య-
లకు క్షమించని యెడల, మీ తండ్రి కూడ, మీ అతిక్రమములను క్షమించడు.

16 ఇంకను మీరు ఉపవాసము చేయు-
నప్పుడు వేషధారులవలే దుఃఖముఖులై యుండ-
కుడి. ఏలయనగా, ఉపవాసము చేయుచున్నట్లు వారు మనుష్యులకు కనబడునట్లు వారు వారి ముఖములను వికారము చేసుకొందురు: వారు తమ ప్రతిఫలము పొందుదురని నిశ్చయముగా నేను మీతో చెప్పుచున్నాను.

17 కానీ నీవు, ఉపవాసము చేయునప్పుడు నీవు నీతలను అంటుకొనుము; మరియు నీ ముఖమును కడుగు కొనుము.

18 రహస్యమందున్న నీ తండ్రికే తప్ప, ఉపవాసము చేయుచున్నట్లు నీవు మనుష్యులకు కనపడరాదు; మరియు రహస్యమందు చూచు నీతండ్రి నీకు బహిరంగముగా ప్రతిఫలమును ఇచ్చును.

19 భూమి మీద మీకొరకు నిధులను కూర్చుకొన-
వద్దు ఇక్కడ చిమ్మెటయు మరియు తుప్పు పాడు-
చేయును; మరియు దొంగలు కన్నము వేయుదురు మరియు దొంగిలించెదరు.

20 కానీ పరలోకమందు మీ కొరకు నిధులను కూర్చుకొనుడి. అక్కడ చిమ్మెటగానీ లేక తుప్పు-
గానీ పాడుచేయదు; మరియు అక్కడ దొంగలు కన్నము వేయరు లేక దొంగిలించరు.

21 ఏలయనగా మీనిధి ఎక్కడ ఉన్నదో అక్కడే మీ హృదయము కూడ ఉండును.

22 దేహము యొక్క దీపము కన్ను. కాబట్టి నీ కన్ను ప్రత్యేకించబడిన యెడల, నీ సమస్త శరీరము వెలుతురుతో నిండి యుండును.

23 కానీ, నీ కన్ను చెడినదైతే నీ సమస్త శరీరము చీకటితో నిండియుండును. కాబట్టి నీయందున్న వెలుగు అంధకారమైన యెడల, ఆ అంధకారమెంత గొప్పది!

24 ఏ మనుష్యుడును ఇద్దరు యజమాను-
లను సేవించలేడు. ఏలయనగా అతడు ఒకనిని ద్వేషించును మరియు ఇతరుని ప్రేమించును, లేని యెడల, అతడు ఒకని పక్షమున ఉండి మరియు ఇతరుని తృణీకరించును. మీరు దేవుని మరియు సిరిని సేవించలేరు.

25 మరియు ఇప్పుడు ఇది జరిగెను, యేసు ఈ మాటలను పలికినప్పుడు, ఆయన తాను ఎన్ను-
కొనిన పన్రెండుగురి వైపు చూచెను, మరియు వారితో చెప్పెను: నేను పలికిన మాటలను జ్ఞాపకముంచుకొనుడి. ఏలయనగా ఈ జనులకు పరిచర్య చేయుటకు నేను ఎన్నుకొనిన వారు మీరే. కాబట్టి నేను మీతో చెప్పుచున్నాను: ఏమి తిందుమో లేక ఏమి త్రాగుదుమోయని మీ ప్రాణమును గూర్చియైనను ఏమి ధరించు కొందుమోయని ఇంకను మీ దేహమును గూర్చి యైనను ఏ తలంపును తలంచకుడి. ఆహారము కంటే ప్రాణము మరియు వస్త్రము కంటే దేహము గొప్పవి కావా?

26 గాలిలోని పక్షులను చూడుడి. ఏలయనగా అవి విత్తవు లేక అవి కోయవు లేక కొట్లలో కూర్చుకొనవు, అయినను మీ పరలోకపు తండ్రి

వాటిని పోషించుచున్నాడు, మీరు వాటి కంటే బహు శ్రేష్ఠులు కారా?

27 మీలో ఎవడు ఆలోచన చేయుట ద్వారా అతని ఎత్తునకు ఒక మూరెడు కలుపగలడు?

28 మరియు మీరెందుకు వస్త్రమును గూర్చి ఆలోచన చేయుదురు? పొలములోని పువ్వులు, ఏలాగు ఎదుగు చున్నవో ఆలోచించుడి, అవి కష్ట పడవు లేక అవి ఒడకవు.

29 మరియు ఇంకను నేను మీకు చెప్పుచున్నాను తన సమస్త వైభవమందు సొలోమోను కూడ వీటిలో ఒక దాని వలేనైనను అలంకరింపబడలేదు.

30 అందువల్ల, నేడుండి మరియు రేపు పొయిలో వేయబడు పొలము యొక్క గడ్డిని దేవుడు ఈలాగు ధరింప జేసిన యెడల, మీరు అల్పవిశ్వాసులు కాని యెడల, అలాగే కూడ ఆయన మీకు వస్త్రము ధరింపజేయును.

31 కాబట్టి, ఏమి తిందుమో? లేక ఏమి త్రాగుదుమో? లేక దేనిని మనము ధరించు కొందుమో? అనుచూ ఎట్టి ఆలోచన చేయకుడి.

32 ఏలయనగా ఈ వస్తువులన్నిటి యొక్క అక్కరను మీరు కలిగియున్నారని మీ పరలోకపు తండ్రి ఎరుగును.

33 కానీ మీరు మొదట దేవుని యొక్క రాజ్యము మరియు ఆయన నీతిని వెదకుడి; మరియు ఈ వస్తువులన్నియు మీకు అనుగ్రహింపబడును.

34 కాబట్టి రేపటిని గూర్చి ఏఆలోచన చేయకుడి. ఏలయనగా దాని యొక్క విషయముల నిమిత్తము; రేపటి దినము ఆలోచన చేయును, ఏనాటి కీడు ఆనాటికి చాలును.

## అధ్యాయము 14

*యేసు ఆజ్ఞాపించును: తీర్పు తీర్చవద్దు, దేవుని అడుగుడి, అబద్ధ ప్రవక్తలను గూర్చి జాగ్రత్త పడుడి—తండ్రి యొక్క చిత్తమును జరిగించు వారికి ఆయన రక్షణను వాగ్దానము చేయును—మత్తయి 7తో పోల్చుము. సుమారు క్రీ. శ. 34. సం.*

మరియు ఇప్పుడు ఇది జరిగెను, యేసు ఈ మాటలు పలికినప్పుడు ఆయన తిరిగి సమూహము వైపు తిరిగెను; మరియు ఇట్లు చెప్పుచూ తిరిగి వారికి ఆయన తన నోరు తెరచెను. నిశ్చయముగా, నిశ్చయముగా, నేను మీతో చెప్పుచున్నాను. మీరు తీర్పు తీర్చబడకుండునట్లు తీర్పు తీర్చకుడి.

2 ఏలయనగా మీరు తీర్పు తీర్చిన ఆ తీర్పుతోనే మీరు తీర్పు తీర్చబడుదురు; మరియు మీరు ఏ కొలతతో కొలుచుదురో అదే తిరిగి మీకు కొలువబడును.

3 మరియు ఎందుకు నీవు, నీ సహోదరుని యొక్క కంటిలోని నలుసును చూచెదవు. కానీ నీ స్వంత కంటిలోనున్న దూలమును నీవు ఆలోచించవు?

4 లేక మరియు ఇదిగో, నీ స్వంత కంటిలో ఒక దూలము ఉండగా—నీ కంటి నుండి నన్ను నలుసును బయటికి తీయనిమ్మని ఎట్లు నీవు, నీ సహోదరునికి చెప్పుదువు.

5 వేషధారీ, నీవు మొదట నీస్వంత కంటిలో నుండి దూలమును బయటికి తీసివేసుకొనుము; మరియు అప్పుడు నీ సహోదరుని యొక్క కంటిలో నుండి నలుసును బయటికి తీసివేయుటకు నీవు తేటగా చూచెదవు.

6 పరిశుద్ధమైనది కుక్కలకు ఇవ్వకుడి. లేక మీముత్యములను మీరు పందుల యెదుట వేయకుడి; లేని యెడల, అవి వాటిని వాటి కాళ్ళ క్రింద త్రొక్కి మరియు మీ వైపు తిరిగి మరియు మిమ్ములను చీల్చివేయును.

7 అడుగుడి మరియు అది మీకు ఇయ్యబడును, వెదకుడి మరియు మీరు కనుగొందరు, తట్టుడి మరియు అది మీకు తెరువబడును.

8 ఏలయనగా, అడుగు ప్రతి వాడు పొందును, మరియు వెదకు వాడు కనుగొనును, మరియు తట్టు వానికి అది తెరువబడును.

9 లేక తన కుమారుడు రొట్టెను అడిగితే, అతనికి ఒక రాయిని ఇచ్చు ఏమనుష్యుడైనను మీలో ఉన్నాడా?

10 లేక అతడు చేపను అడిగిన యెడల, అతడు అతనికి పామును ఇచ్చునా?

11 అప్పుడు, చెడ్డవారైన మీరు మీపిల్లలకు మంచి బహుమతులను ఎట్లు ఇవ్వవలెనో ఎరిగిన యెడల, పరలోకమందున్న మీతండ్రి తనను అడుగు వారికి ఎంత అధికముగా, ఎక్కువ మంచి బహుమతులను ఇచ్చును.

12 కాబట్టి, మనుష్యులు మీకు చేయవలెనని మీరు

కోరు అన్నిసంగతులు, మీరు కూడ ఆలాగున వారికి చేయుడి. ఏలయనగా, ఇదే ధర్మశాస్త్రము మరియు ప్రవక్తల ఉపదేశమై నదది.

13 మీరు ఇరుకు ద్వారమున ప్రవేశించుడి, ఏలయనగా నాశనమునకు వెళ్ళు ద్వారము వెడల్పుగాను మరియు ఆ దారి విశాలముగాను ఉన్నది; మరియు దాని ద్వారా వెళ్ళు వారు అనేకు-లుందురు.

14 ఏలయనగా జీవమునకు నడిపించు ద్వారము ఇరుకుగాను మరియు ఆ దారి సంకుచితమైనది మరియు దానిని కనుగొను వారు కొందరే ఉందురు.

15 అబద్ధ ప్రవక్తలను గూర్చి జాగ్రత్త పడుడి. వారు మీ యొద్దకు గొఱ్ఱెల తొడుగులో వత్తురు. కానీ లోపలవారు క్రూరమైన తోడేళ్ళు.

16 వారి ఫలముల ద్వారా మీరు వారిని ఎరుగుదురు. మనుష్యులు ముండ్ల పొదలలో ద్రాక్షలను లేక పల్లేరు చెట్లలో అంజూరపు పండ్లను కోయుదురా?

17 అట్లే ప్రతి మంచి చెట్టూ మంచి ఫలమును ఫలించును. ఒక భ్రష్ఠమైన చెట్టు చెడు ఫలమును ఫలించును.

18 ఒక మంచి చెట్టు చెడు ఫలములను ఫలించ లేదు; లేక ఒక భ్రష్ఠమైన చెట్టు మంచి ఫలమును ఫలించ లేదు.

19 మంచి ఫలము ఫలించని ప్రతి చెట్టు నరికి వేయబడును; మరియు అగ్నిలోనికి వేయబడును.

20 అందువల్ల వారి ఫలములను బట్టి మీరు వారిని ఎరుగుదురు.

21 ప్రభువా, ప్రభువా, అని నాతోచెప్పు ప్రతి-వాడు పరలోకరాజ్యము లోనికి ప్రవేశించడు, కానీ పరలోకమందున్న నా తండ్రి యొక్క చిత్తమును జరిగించు వాడే.

22 ప్రభువా, ప్రభువా, మేము నీ నామమందు ప్రవచించ లేదా మరియు నీ నామమందు దయ్యములను వెళ్ళగొట్టితిమి; మరియు నీ నామ-మందు అనేక అద్భుత కార్యములను చేసితిమని అనేకులు ఆ దినమందు నాతో చెప్పుదురు:

23 మరియు అప్పుడు నేను ఎన్నడును మిమ్ము-లను ఎరుగను, దుర్ణీతి జరిగించు మీరు నా యొద్ద నుండి వెడలి పోవుడని నేను వారితో చెప్పెదను.

24 కాబట్టి ఈ నామాటలువిని మరియు వాటిని చేయువాడెవడైనను, నేను వానిని తన ఇంటిని బండ మీద కట్టుకొనిన ఒక బుద్ధిమంతుడైన మనుష్యునితో పోల్చెదను—

25 మరియు వాన దిగివచ్చెను మరియు వరదలు-వచ్చెను మరియు గాలులు వీచెను మరియు ఆ ఇంటి పైనకొట్టెను; మరియు అది కూలి పోలేదు. ఏలయనగా, దాని పునాది ఒక బండపైన వేయ-బడెను.

26 మరియు ఈ నామాటలనువిని మరియు వాటిని చేయని ప్రతివాడు ఇసుక పైన తన ఇల్లు కట్టుకొనిన ఒక బుద్ధిహీనుని పోలి యుండును—

27 మరియు వాన దిగివచ్చెను మరియు వరదలు వచ్చెను మరియు గాలులు వీచెను మరియు ఆ ఇంటి పైన కొట్టెను; మరియు అది కూలెను మరియు దాని పాటు గొప్పదై యుండెను.

## అధ్యాయము 15

*మోషే ధర్మశాస్త్రము ఆతని యందు నెరవేర్చబడినదని యేసు ప్రకటించును—యెరూషలేములో ఆయన చెప్పిన ఇతర గొఱ్ఱెలు నీఫైయులు—దుర్ణీతిని బట్టి యెరూషలేమునందలి ప్రభువు యొక్క జనులు ఇశ్రాయేలు యొక్క చెదరిన గొఱ్ఱెలను గూర్చి ఎరుగరు. సుమారు క్రీ. శ. 34. సం.*

మరియు ఇప్పుడు ఇది జరిగెను, యేసు ఈ మాట-లను ముగించినప్పుడు, ఆయన తన కన్నులను సమూహము చూట్టూ తిప్పెను, మరియు వారితో చెప్పెను: ఇదిగో నా తండ్రి యొద్దకు ఆరోహణు-డగుటకు ముందు నేను బోధించిన విషయము-లను మీరు వినియున్నారు. కాబట్టి నా ఈ మాట-లను జ్ఞాపకముంచుకొని మరియు వాటిని చేయు వానిని అంత్య దినమున నేను లేపెదను.

2 మరియు ఇది జరిగెను, యేసు ఈ మాటలు చెప్పినప్పుడు మోషే ధర్మశాస్త్రమును గూర్చి, ఆయన ఏమి కోరెనోఅని ఆశ్చర్య పడుచూ మరియు తెలుసుకొన గోరుచున్న కొందరు వారి మధ్య ఉండిరని ఆయన చూచెను. ఏలయనగా, పాత సంగతులు గతించిపోయెను మరియు అన్ని సంగతులు కొత్తవాయెను అను మాటను వారు గ్రహించలేక పోయిరి.

3 మరియు ఆయన వారితో చెప్పెను: పాత

సంగతులు గతించి పోయెను మరియు అన్ని
సంగతులు క్రొత్తవాయెనని, నేను మీతో చెప్పితినని
ఆశ్చర్యపడకుడి.
4 ఇదిగో, నేను మీతో చెప్పుచున్నాను మోషేకు
ఇవ్వబడిన ధర్మశాస్త్రము నెరవేరెను.
5 ఇదిగో, ధర్మశాస్త్రమును ఇచ్చిన వాడను నేనే:
మరియు నా జనులైన ఇశ్రాయేలుతో నిబంధన
చేసిన వాడను నేనే: కాబట్టి, ధర్మశాస్త్రము నా
యందు నెరవేరెను. ఏలయనగా నేను ధర్మ-
శాస్త్రమును నెరవేర్చుటకు వచ్చియున్నాను. కాబట్టి,
అది ముగింపు చేయబడెను.
6 ఇదిగో, నేను ప్రవక్తలను నాశనము చేయను,
ఏలయనగా నా యందు ఎన్ని నెరవేరలేదో
అవన్నియు నెరవేరునని నిశ్చయముగా నేను
మీతో చెప్పుచున్నాను.
7 మరియు పాత సంగతులు గతించిపోయెనని
నేను మీతో చెప్పితిని; కనుక రాబోవు విషయము-
లను గూర్చి చెప్పబడిన దానిని నేను నాశనము
చేయను.
8 ఏలయనగా ఇదిగో, నాజనులతో నేను చేసిన
నిబంధన అంతయు నెరవేర లేదు; కానీ మోషేకు
ఇవ్వబడిన ధర్మశాస్త్రము నా యందు ముగింపును
కలిగి యుండెను.
9 ఇదిగో, నేనే ధర్మశాస్త్రమును మరియు
వెలుగునై యున్నాను; నా వైపు చూడుడి మరియు
అంతము వరకు స్థిరముగానుండుడి మరియు
మీరు జీవించెదరు. ఏలయనగా అంతము వరకు
స్థిరముగానుండు వానికి నేను నిత్యజీవము
నిచ్చెదను.
10 ఇదిగో, నేను మీకు ఆజ్ఞలను ఇచ్చి-
యున్నాను. కాబట్టి నా ఆజ్ఞలను గైకొనుడి;
మరియు ధర్మశాస్త్రము మరియు ప్రవక్తలు ఇదే.
ఏలయనగా వారు నిజముగా నన్ను గూర్చిన
సాక్ష్యమిచ్చిరి.
11 మరియు ఇప్పుడు ఇది జరిగెను, యేసు ఈ
మాటలను చెప్పినప్పుడు ఆయన తాను ఎన్ను-
కొనిన ఆ పన్రెండుగురితో చెప్పెను.
12 మీరు నాశిష్యులై యున్నారు; మరియు
యోసేపు వంశము యొక్క ఒక శేషమైన ఈ జను-
లకు మీరు ఒక వెలుగై యున్నారు.
13 మరియు ఇదిగో, ఇది మీ స్వాస్థ్యమైన దేశము:
మరియు తండ్రి దానిని మీకు ఇచ్చియున్నాడు.
14 మరియు ఏసమయముననైనను యెరూషలేము
వద్ద మీసహోదరులకు నేను చెప్ప వలెనని తండ్రి
నాకు ఆజ్ఞ ఇచ్చియుండ లేదు.
15 లేక ఏసమయముననైనను దేశము నుండి
బయటికి తండ్రి నడిపించి వేసిన ఇశ్రాయేలు
వంశము యొక్క ఇతర గోత్రములను గూర్చి, నేను
వారికి చెప్పవలెనని తండ్రి నాకు ఆజ్ఞ ఇచ్చి-
యుండలేదు.
16 నేను వారితో చెప్పవలెనని ఇంత మట్టుకు
తండ్రి నన్ను ఆజ్ఞాపించెను:
17 ఈ దొడ్డివి కాని ఇతర గొఱ్ఱెలను నేను కలిగి
యున్నాను: వాటిని కూడ నేను తేవలెను మరియు
అవి నాస్వరమును వినును; మరియు ఒకే దొడ్డి
మరియు ఒకే కాపరి ఉండును.
18 మరియు ఇప్పుడు మెడబిరుసుతనము
మరియు అవిశ్వాసమును బట్టి వారు నా మాట
గ్రహించ లేదు: కాబట్టి ఈ విషయమును గూర్చి
ఇంతకు మించి ఏమియు వారికి చెప్పరాదని నేను
తండ్రి ద్వారా ఆజ్ఞాపించబడితిని.
19 కానీ, తండ్రి నన్ను ఆజ్ఞాపించియున్నాడని
నిశ్చయముగా నేను మీతో చెప్పుచున్నాను;
మరియు వారి దుర్ణీతిని బట్టి మీరు వారి నుండి వేరు
చేయబడితిరని నేను మీతో చెప్పుచున్నాను.
కాబట్టి, వారి దుర్ణీతిని బట్టియే వారు మిమ్మును
ఎరుగరు.
20 మరియు ఇతర గోత్రములను తండ్రి వారి
నుండి వేరుచేసియున్నాడని తిరిగి నిశ్చయముగా
నేను మీతో చెప్పుచున్నాను: మరియు వారు వారిని
ఎరుగకుండుట వారి దుర్ణీతిని బట్టియైయున్నది.
21 మరియు ఈ దొడ్డివికాని ఇతర గొఱ్ఱెలను నేను
కలిగి యున్నాను: వాటిని కూడ నేను తేవలెను
మరియు అవి నాస్వరమును వినును: మరియు
అక్కడ ఒకే దొడ్డి మరియు ఒకే కాపరి ఉండునని
నేను చెప్పిన వారు మీరేనని, నిశ్చయముగా నేను
మీతో చెప్పుచున్నాను.
22 మరియు వారు నన్ను గ్రహించ లేదు.
ఏలయనగా అది అన్యులై యుండెనని వారు
తలంచిరి. ఏలయనగా వారి బోధ ద్వారా అన్యులు
పరివర్తన పొందవలెనని వారు గ్రహించ లేదు.
23 మరియు వారు నాస్వరమును విందురని నేను
చెప్పితినని వారు నన్ను గ్రహించ లేదు: మరియు
అన్యులు, ఏసమయముననైనను నా స్వరమును

వినరాదని—అది పరిశుద్ధాత్మ ద్వారానే తప్ప, నేను వారికి నన్ను ప్రత్యక్ష పరచుకొనరాదని వారు గ్రహించలేదు.
24 కానీ ఇదిగో, మీరు రెంటిని చేసితిరి, నా మాట వింటిరి: మరియు నన్ను చూచితిరి, మరియు మీరు నా గొఱ్ఱెలై యున్నారు, మరియు తండ్రి నాకు ఇచ్చిన వారి మధ్య మీరు లెక్కింపబడి యున్నారు.

## అధ్యాయము 16

*యేసు ఇశ్రాయేలు యొక్క తప్పిపోయిన గొఱ్ఱెలలోని ఇతరులను దర్శించును—కడవరి దినములందు సువార్త అన్యులకు వెళ్ళును మరియు అప్పుడు ఇశ్రాయేలు వంశమునకు వెళ్ళును—ఆయన సీయోనును తిరిగి తెచ్చునప్పుడు, ప్రభువు యొక్క జనులు కన్నులారా చూచెదరు. సుమారు క్రీ. శ. 34. సం.*

మరియు నిశ్చయముగా, నిశ్చయముగా, నేను మీతో చెప్పుచున్నాను. ఈ దేశమునకు లేక యెరూషలేము దేశమునకు లేక నేను పరిచర్య చేయుటకు వెళ్ళియుండిన చుట్టూ ఉన్న దేశము యొక్క ఏ భాగములకు చెందని ఇతర గొఱ్ఱెలను నేను కలిగియున్నాను.
2 ఏలయనగా నేను చెప్పుచున్న వారు ఇంకను నా స్వరము వినియుండని వారైయున్నారు, లేక ఏ సమయమునైనను నేను వారికి నన్ను ప్రత్యక్ష పరచుకొనలేదు.
3 కానీ, వారు ఒకే దొడ్డి మరియు ఒకే కాపరి ఉండునట్లు వారు నా స్వరమును విని మరియు నా గొఱ్ఱెల మధ్య లెక్కింపబడునట్లు, నేను వారి యొద్దకు వెళ్ళవలెనని నేను తండ్రి నుండి ఒక ఆజ్ఞను పొంది యున్నాను. కాబట్టి వారికి నన్ను చూపుకొనుటకు నేను వెళ్ళు చున్నాను.
4 మరియు నేను మిమ్ములను, నేను వెళ్ళిపోయిన తరువాత ఈ మాటలను మీరు వ్రాయవలెనని ఆజ్ఞాపించుచున్నాను అది ఒకవేళ యెరూషలేము వద్దనున్న నా జనులు, నన్ను చూచిన మరియు నా పరిచర్యలో నాతో ఉన్న వారు మీగురించి మరియు వారు ఎరుగని ఇతర గోత్రములను గూర్చి కూడ, పరిశుద్ధాత్మ ద్వారా వారు ఒక జ్ఞానమును పొందవలెనని, నా నామమున తండ్రిని అడుగకుండిన యెడల, మీరు వ్రాయు ఈ మాటలు భద్రము చేయబడి మరియు అన్యులకు విశదము చేయబడవలెనని, అది అన్యుల యొక్క సంపూర్ణతద్వారా వారి అవిశ్వాసమును బట్టి భూముఖము పైన చెదరియుండు వారి సంతానము యొక్క శేషమునకు వారు లోనికి తేబడవలెనని లేక వారి విమోచకుడనైన నాయొక్క ఒక జ్ఞానమునకు తేబడునట్లు:
5 మరియు అప్పుడు నేను భూమి యొక్క నాలుగు భాగముల నుండి నేను వారిని సమకూర్చెదను, మరియు అప్పుడు ఇశ్రాయేలు వంశము వారి యొక్క జనులందరితో తండ్రి చేసిన నిబంధనను నేను నెరవేర్చెదను.
6 మరియు నన్ను గూర్చి మరియు తండ్రిని గూర్చి, వారికి సాక్ష్య మిచ్చు పరిశుద్ధాత్మలోను మరియు యందును, నా యందున్న మరియు గూర్చిన, వారి విశ్వాసమును బట్టి అన్యులు ధన్యులు.
7 ఇదిగో ఓ ఇశ్రాయేలు యొక్క వంశమా, నా యందున్న వారి విశ్వాసమును బట్టి మరియు మీ అవిశ్వాసమును బట్టి, ఈ సంగతుల యొక్క సంపూర్ణత వారికి తెలియ జేయబడునట్లు, కడవరి దినమందు సత్యము అన్యులకు వచ్చునని తండ్రి చెప్పుచున్నాడు.
8 కానీ, ఏలయనగా వారు ఈ భూమి యొక్క ముఖముపైన ముందుకువచ్చి మరియు ఇశ్రాయేలు యొక్క వంశము వారైన నా జనులను చెదరగొట్టినప్పటికినీ, అన్యులలోని అవిశ్వాసులకు ఆపద అని తండ్రి చెప్పుచున్నాడు, మరియు ఇశ్రాయేలు యొక్క వంశము వారైన నాజనులు వారి మధ్య నుండి గెంటివేయబడి యున్నారు, మరియు వారి పాదముల క్రింద త్రొక్కివేయబడి యున్నారు.
9 మరియు అన్యుల యెడల, తండ్రి యొక్క కనికరములు మరియు ఇశ్రాయేలు వంశము వారైన నాజనుల యెడల తండ్రి యొక్క తీర్పులను బట్టి కూడ, నిశ్చయముగా, నిశ్చయముగా, నేను మీతో చెప్పుచున్నాను. దీనియంతటి తరువాత మరియు ఇశ్రాయేలు యొక్క వంశము వారైన నా జనులు మొత్తబడుటకు మరియు బాధింపబడుటకు మరియు సంహరింపబడుటకు మరియు వారి మధ్య నుండి గెంటివేయబడుటకు మరియు వారి చేత ద్వేషింపబడుటకు మరియు వారి మధ్య ఒక హేతువుగాను

మరియు ఒక సామెతగాను ఉండుటకు, నేను చేసి-
యుంటిని.
10 మరియు నేను మీకు చెప్పవలెనని
ఆవిధముగా తండ్రి ఆజ్ఞాపించుచున్నాడు:
అన్యులు నా సువార్తకు వ్యతిరేకముగా పాపము-
చేసి మరియు నా సువార్త యొక్క సంపూర్ణతను
తిరస్కరించి మరియు సమస్త జనముల కంటే
హెచ్చుగా మరియు సమస్త భూమి యొక్క జను-
లందరి కంటే హెచ్చుగా, తమ హృదయముల
యొక్క గర్వమందు పైకెత్తబడి మరియు అన్ని
రకములైన అబద్ధములు మరియు మోసములు
మరియు కుచేష్టలు మరియు అన్నివిధములైన,
వేషధారణ మరియు నరహత్యలు మరియు యాజక
వంచనలు మరియు జారత్వములు మరియు
రహస్యమైన అసహ్యములతో నిండియుండు ఆ
దినమున మరియు ఈ సంగతులన్నిటినీ వారు
చేసి మరియు నాసువార్త యొక్క సంపూర్ణతను
తిరస్కరించిన యెడల, ఇదిగో వారి మధ్యనుండి
నా సువార్త యొక్క సంపూర్ణతను నేను తీసి
వేసెదను అని తండ్రి చెప్పుచున్నాడు.
11 మరియు అప్పుడు ఓ ఇశ్రాయేలు యొక్క
వంశమా, నేను నా జనులకు చేసిన నా నిబంధన,
నేను జ్ఞాపకము చేసు కొందును, మరియు నేను
వారికి నా సువార్తను తెచ్చెదను.
12 మరియు ఓ ఇశ్రాయేలు యొక్క వంశమా
అన్యులు మీపైన శక్తి కలిగి యుండరని నేను మీకు
చూపెదను; కానీ ఓ ఇశ్రాయేలు యొక్క వంశమా
మీతో నా నిబంధనను నేను జ్ఞాపకము చేసు-
కొనెదను, మరియు నా సువార్త యొక్క సంపూర్ణత
యొక్క జ్ఞానమునకు మీరు వచ్చెదరు.
13 కానీ అన్యులు పశ్చాత్తాపము పొంది మరియు
నా యొద్దకు తిరిగి వచ్చిన యెడల, ఇదిగో ఓ
ఇశ్రాయేలు యొక్క వంశమా, వారు నా జనుల
మధ్య లెక్కింపబడెదరు.
14 మరియు ఇశ్రాయేలు యొక్క వంశము వారైన
నా జనులు, వారి మధ్య నుండి వెళ్ళి మరియు వారిని
క్రింద త్రొక్కి వేయుటకు నేను అనుమతించనని
తండ్రి చెప్పుచున్నాడు.
15 కానీ వారు నావైపు తిరుగని యెడల మరియు
నాస్వరమునకు ఆలకించని యెడల, నేను వారిని
అనుమతించెదను. అవును, ఓ ఇశ్రాయేలు యొక్క
వంశమా వారి మధ్య నుండి వారు వెళ్ళి మరియు
వారిని క్రింద త్రొక్కి వేయునట్లు నేను నా జనులను,
జనుల యొక్క పాదముల క్రింద త్రొక్కి వేయ-
బడుటకు తప్ప, దేనికినీ పనికిరాక యుండును.
16 నిశ్చయముగా, నిశ్చయముగా, నేను మీతో
చెప్పుచున్నాను: ఈ జనులకు ఈ దేశమును వారి
స్వాస్థ్యము నిమిత్తము నేను ఇవ్వవలెనని—ఆ
విధముగా తండ్రి నన్ను ఆజ్ఞాపించి యున్నాడు.
17 మరియు అప్పుడు ఇట్లు చెప్పిన ప్రవక్త
యెషయా యొక్క మాటలు నెరవేరును.
18 నీ కావలి వారు స్వరమును పైకెత్తి. కలిపిన
స్వరముతో వారు పాడెదరు. ఏలయనగా ప్రభువు
సీయోనును తిరిగి తెచ్చునప్పుడు వారు కన్నులారా
చూచెదరు.
19 యెరూషలేము యొక్క పాడైన స్థలములారా
ఆనందమందు ముందుకు పరుగెత్తుడి, కలిసి
పాడుడి. ఏలయనగా ప్రభువు తన జనులను
ఆదరించెను. ఆయన యెరూషలేమును
విమోచించెను.
20 ప్రభువు సమస్త దేశముల యొక్క కన్నుల
యందు తన పరిశుద్ధ బాహువును బయలు పరచి
యున్నాడు; మరియు భూమి యొక్క అంచు-
లన్నియు దేవుని యొక్క రక్షణను చూచును.

## అధ్యాయము 17

*ఆయన మాటలను యోచించి మరియు గ్రహింపు కొరకు ప్రార్థన చేయుటకు యేసు జనులను నిర్దేశించును—ఆయన వారి రోగులను స్వస్థ-పరచును—వ్రాయబడ లేని భాషను ఉప-యోగించుచూ ఆయన జనుల కొరకు ప్రార్థన చేయును—వారి చిన్న వారికి దూతలు పరిచర్య చేయుదురు మరియు అగ్ని చుట్టుకొనును. సుమారు క్రీ. శ. 34. సం.*

ఇదిగో ఇప్పుడు ఇది జరిగెను, యేసు ఈ మాట-
లను చెప్పినప్పుడు, ఆయన తిరిగి చుట్టూ
సమూహము వైపు చూచెను మరియు వారితో
చెప్పెను: ఇదిగో నా సమయము సమీపించినది.
2 మీరు బలహీనులై యున్నారని, ఈ సమయమున
నేను మీతో చెప్పుటకు, తండ్రి చేత నేను
అజ్ఞాపింపబడిన, నా మాటలన్నియు మీరు
గ్రహించ లేరని నేను చూచుచున్నాను.

3 కాబట్టి మీరు మీగృహములకు వెళ్ళుడి మరియు నేను చెప్పిన ఆవిషయముల పైన యోచించుడి: మరియు మీరు గ్రహించునట్లు నా నామమందు తండ్రిని అడుగుడి మరియు రేపటి కొరకు మీమనస్సులు సిద్ధము చేసుకొనుడి; మరియు నేను మీ యొద్దకు తిరిగి వచ్చెదను.

4 అయితే ఇప్పుడు, నేను తండ్రి యొద్దకు మరియు ఇశ్రాయేలు యొక్క తప్పిపోయిన గోత్రములకు నన్ను చూపు కొనుటకు కూడ వెళ్ళెదను. ఏలయనగా వారు తండ్రికి తప్పిపోయిన వారు కారు. ఏలయనగా ఆయన వారిని ఎక్కడకు కొనిపోయనో ఆయన ఎరుగును.

5 మరియు ఇది జరిగెను, యేసు ఆ విధముగా పలికినప్పుడు, ఆయన తన కన్నులను తిరిగి చుట్టూ సమూహముపైన వేసెను; మరియు వారు కన్నీళ్ళలో ఉండి మరియు ఆయన మరికొంతసేపు వారితో నిలచియుండుటకు వారు ఆయనను అడుగుచున్నట్లు ఆయనవైపు నిలకడగా చూచుట కనుగొనెను.

6 మరియు ఆయన వారితో చెప్పెను: ఇదిగో నా ప్రేగులు మీవైపు జాలితో నిండినవి.

7 మీ మధ్య రోగముగొనిన వారినెవరినైనా మీరు కలిగియున్నారా? వారిని ఇక్కడకు తెండి. కుంటి లేక గృడ్డి లేక కదలలేని వాడు లేక వికలాంగుడు లేక కుష్ఠు లేక వాడిపోయిన వాడిని లేక చెవిటి వాడు లేక ఏ విధముగానైనా బాధింపబడిన వారిని, మీరు కలిగియున్నారా? వారిని ఇక్కడకు తెండి: మరియు నేను వారిని స్వస్థపరచెదను. ఏలయనగా నేను మీపైన జాలి కలిగి యున్నాను; నా ప్రేగులు కనికరముతోనిండినవి.

8 ఏలయనగా యెరూషలేము వద్ద మీసహోదరులకు నేను ఏమి చేసియున్నానో, నేను మీకు చూపవలెనని మీరు కోరుచున్నారని నేను చూచుచున్నాను. ఏలయనగా నేను మిమ్ములను స్వస్థపరచుటకు మీ విశ్వాసము చాలునని నేను చూచుచున్నాను.

9 మరియు ఇది జరిగెను, ఆయన ఆ విధముగా పలికినప్పుడు, సమూహమంతయు ఒకుమ్మడిగా వారి రోగులను మరియు వారి బాధింపబడిన వారిని, మరియు వారి కుంటి వారితో మరియు వారి గృడ్డి వారితో మరియు వారి మూగ వారితో ఏ విధము నందైనను బాధింప బడిన వారందిరితో ముందుకు వెళ్ళిరి, మరియు వారిని ఆయన యొద్దకు తేగా ఆయన వారిలో ప్రతివానిని స్వస్థపరచెను.

10 మరియు వారందరు స్వస్థపరచబడిన వారు మరియు ఆరోగ్యముగా ఉన్నవారు, ఇరువురు ఆయన పాదములవద్ద క్రిందకు వంగిరి; మరియు ఆయనను ఆరాధించిరి మరియు సమూహము నుండి రాగలిగిన వారందరు ఆయన పాదములను ముద్దు పెట్టుకొనిరి. ఎంతయనగా వారు ఆయన పాదములను వారికన్నీళ్ళతో కడిగిరి.

11 మరియు ఇది జరిగెను, వారి చిన్నపిల్లలు తేబడవలెనని ఆయన ఆజ్ఞాపించెను.

12 కావున వారు తమ చిన్నపిల్లలను తెచ్చిరి: మరియు వారిని ఆయన చుట్టూ నేలపైన క్రింద ఉంచిరి మరియు యేసు మధ్యలో నిలిచెను మరియు వారందరు ఆయన యొద్దకు తేబడువరకు సమూహము దారి ఇచ్చెను.

13 మరియు ఇది జరిగెను; వారందరు తేబడినప్పుడు మరియు యేసు మధ్యలో నిలిచినప్పుడు, వారు నేలపైన క్రింద మోకాళ్ళూనవలెనని ఆయన సమూహమును ఆజ్ఞాపించెను.

14 మరియు ఇది జరిగెను, వారు నేలపైన మోకాళ్ళూనినప్పుడు, యేసు తనలో మూలిగెను మరియు చెప్పెను: తండ్రి ఇశ్రాయేలు వంశము యొక్క జనుల దుర్మార్గమును బట్టి నేను కలత చెందియున్నాను.

15 మరియు ఆయన ఈ మాటలు చెప్పినప్పుడు, ఆయన తాను కూడ భూమి పైన మోకాళ్ళూనెను: మరియు ఇదిగో, ఆయన తండ్రికి ప్రార్థన చేసెను మరియు ఆయన ప్రార్థన చేసిన విషయములు వ్రాయబడలేవు మరియు ఆయనను వినిన సమూహము సాక్ష్యమిచ్చెను.

16 మరియు ఈ మాదిరిని బట్టి వారు సాక్ష్యమిచ్చిరి. యేసు, తండ్రితో మాట్లాడగా మేము చూచి మరియు వినిన అంత గొప్ప మరియు అద్భుతమైన విషయములు ముందు ఎన్నడును కన్ను చూసి యుండలేదు, లేక చెవి విని యుండలేదు.

17 మరియు యేసు మాట్లాడగా మేము రెంటిని చూచి మరియు వినిన అంత గొప్ప మరియు అద్భుతమైన విషయములను ఏ నాలుక పలుక లేదు, లేక ఏ మనుష్యుని చేతనైనను అక్కడ

వ్రాయబడలేదు, లేక మనుష్యుల యొక్క హృదయములు ఊహించలేవు; మరియు తండ్రికి మా కొరకు ఆయన ప్రార్థన చేయుట మేము వినిన సమయమున, మా ఆత్మలను నింపిన సంతోషమును గూర్చి ఏ ఒక్కడును ఉహించలేడు.

18 మరియు ఇది జరిగెను, యేసు తండ్రికి ప్రార్థన చేయుట ముగించినప్పుడు ఆయన లేచెను. కానీ సమూహము యొక్క సంతోషము ఎంత గొప్పదనగా వారు అధిగమించబడిరి.

19 మరియు ఇది జరిగెను, యేసు వారితో చెప్పెను మరియు వారిని లేవమని చెప్పెను.

20 మరియు వారు నేల నుండి లేచిరి మరియు ఆయన వారితో చెప్పెను: మీరు మీ విశ్వాసమును బట్టి ధన్యులు: మరియు ఇప్పుడు ఇదిగో, నా సంతోషము సంపూర్ణమాయెను.

21 మరియు ఆయన ఈమాటలను చెప్పినప్పుడు, ఆయన కన్నీళ్ళు విడిచెను; మరియు దానికి సమూహము సాక్ష్యమిచ్చిరి; మరియు ఆయన చిన్న పిల్లలను ఒకని తరువాత ఒకని తీసుకొనెను మరియు వారిని ఆశీర్వదించెను మరియు వారి కొరకు తండ్రికి ప్రార్థన చేసెను.

22 మరియు ఆయన దీనిని చేసినప్పుడు ఆయన తిరిగి కన్నీళ్ళు విడిచెను.

23 మరియు ఆయన సమూహముతో మాట్లాడెను; మరియు వారితో చెప్పెను: మీ చిన్నవారిని చూడుడి.

24 మరియు వారు కనుగొనుటకు చూడగా వారు తమ కన్నులను పరలోకము వైపు ఉంచిరి మరియు వారు పరలోకములు తెరువబడుటను చూచిరి మరియు అది అగ్నిమధ్యలో నుండి యైనట్లు పరలోకము నుండి దూతలు దిగి వచ్చుటను వారు చూచిరి; మరియు వారు క్రిందికి దిగి వచ్చిరి మరియు చిన్నవారి చుట్టూ చుట్టుకొనిరి మరియు వారు అగ్నితో చుట్టుకొన బడిరి; మరియు దూతలు వారికి పరిచర్య చేసిరి.

25 మరియు సమూహము చూచిరి మరియు వినిరి మరియు సాక్ష్యమిచ్చిరి మరియు వారి సాక్ష్యము సత్యమని వారెరుగుదురు. ఏలయనగా వారిలోని వారందరు ప్రతి మనుష్యుడు తానే, చూచి మరియు వినెను: మరియు వారు సంఖ్యలో సుమారు రెండు వేల మరియు అయిదు వందల ఆత్మలుండిరి మరియు వారు పురుషులు, స్త్రీలు, మరియు పిల్లలను కలిగి యుండిరి.

## అధ్యాయము 18

*యేసు నీఫైయుల మధ్య సంస్కారమును స్థాపించును—ఆయన నామమందు ఎల్లప్పుడు ప్రార్థన చేయుటకు వారు ఆజ్ఞాపించబడుదురు—అయోగ్యముగా ఆయన శరీరమును తిని, ఆయన రక్తమును త్రాగు వారు శిక్షింపబడుదురు—పరిశుద్ధాత్మను అనుగ్రహించుటకు శిష్యులు శక్తి ఇవ్వబడుదురు. సుమారు క్రీ. శ. 34. సం.*

మరియు ఇది జరిగెను, వారు కొంత రొట్టె మరియు ద్రాక్షారసమును ఆయన యొద్దకు ముందుకు తేవలెనని యేసు తన శిష్యులను ఆజ్ఞాపించెను.

2 మరియు రొట్టె మరియు ద్రాక్షారసము కొరకు వారు వెళ్ళి యుండగా, వారు భూమిపైన తమను క్రింద కూర్చుండవలెనని ఆయన సమూహమును ఆజ్ఞాపించెను.

3 మరియు శిష్యులు రొట్టె మరియు ద్రాక్షారసముతో వచ్చినప్పుడు, ఆయన రొట్టెను తీసుకొనెను మరియు విరిచెను మరియు దానిని ఆశీర్వదించెను; మరియు ఆయన శిష్యులకు ఇచ్చెను మరియు వారు తినవలెనని ఆజ్ఞాపించెను.

4 మరియు వారు తినినప్పుడు మరియు నిండినప్పుడు, వారు సమూహమునకు ఇవ్వవలెనని ఆయన ఆజ్ఞాపించెను.

5 మరియు సమూహము తిని మరియు నింపబడినప్పుడు, ఆయన శిష్యులతో చెప్పెను: ఇదిగో మీ మధ్య ఇక్కడ నేను ఒకనిని నియమించెదను; మరియు అతనికి అతడు రొట్టెను విరిచి మరియు దానిని ఆశీర్వదించి మరియు దానిని నా సంఘమందలి జనులకు ఎవరు విశ్వసించి మరియు నా నామమందు బాప్తీస్మము పొందుదురో, వారందరికి దానిని ఇచ్చునట్లు అతనికి నేను అధికారము ఇచ్చెదను.

6 మరియు నేను చేసినట్లు కూడ, నేను రొట్టెను విరిచి మరియు దానిని ఆశీర్వదించి మరియు దానిని మీకు ఇచ్చినట్లుగానే కూడ, దీనిని మీరు ఎల్లప్పుడు చేయుటకు అనుసరించుడి.

7 మరియు నేను మీకు చూపినట్లే, దీనిని మీరు నా శరీరము యొక్క జ్ఞాపకమందు చేయవలెను, మరియు మీరు నన్ను ఎల్లప్పుడు జ్ఞాపకము చేసుకొందురని తండ్రికి అది ఒక సాక్ష్యముగా

ఉండును; మరియు మీరు ఎల్లప్పుడు నన్ను జ్ఞాపకము చేసుకొనిన యెడల, మీతో ఉండుటకు మీరు నా ఆత్మను కలిగి యుందురు.
8 మరియు ఇది జరిగెను, ఆయన ఈ మాటలను చెప్పినప్పుడు, వారు పాత్ర లోని ద్రాక్షారసమును తీసుకొని మరియు దానిని త్రాగవలెనని; మరియు వారు దాని నుండి త్రాగునట్లు సమూహమునకు కూడ వారు ఇవ్వవలెనని, ఆయన తన శిష్యులను ఆజ్ఞాపించెను.
9 మరియు ఇది జరిగెను, వారు అట్లు చేసిరి మరియు దాని నుండి త్రాగిరి మరియు తృప్తి పొందిరి మరియు వారు సమూహమునకు ఇచ్చిరి; మరియు వారు త్రాగిరి మరియు వారు తృప్తి పొందిరి.
10 మరియు శిష్యులు దీనిని చేసినప్పుడు యేసు వారితో చెప్పెను: మీరు చేసిన ఈ విషయము నిమిత్తము మీరు ధన్యులు, ఏలయనగా ఇది నా ఆజ్ఞలను నెరవేర్చుట అయ్యున్నది: మరియు నేను మీకు ఆజ్ఞాపించిన దానిని చేయుటకు మీరు ఇష్టముగా ఉన్నారని, తండ్రికి ఇది సాక్ష్యమిచ్చుచున్నది.
11 మరియు పశ్చాత్తాపము పొంది మరియు నా నామమునందు బాప్తీస్మము పొందు వారికి దీనిని మీరు ఎల్లప్పుడు చేయవలెను; మరియు మీరు నన్ను ఎల్లప్పుడు జ్ఞాపకము చేసుకొందురని మీరు తండ్రికి సాక్ష్యమిచ్చునట్లు నేను మీకొరకు చిందించిన నారక్తము యొక్క జ్ఞాపకమందు మీరు దీనిని చేయవలెను: మరియు మీరు ఎల్లప్పుడు నన్ను జ్ఞాపకము చేసుకొనిన యెడల, మీతో ఉండుటకు నాఆత్మను మీరు కలిగి యుండెదరు.
12 మరియు మీరు ఈ విషయములను చేయవలెనని, నేను మీకు ఒక ఆజ్ఞ ఇచ్చుచున్నాను మరియు మీరు ఈ విషయములను ఎల్లప్పుడు చేసిన యెడల, మీరు ధన్యులు. ఏలయనగా మీరు నా బండ మీద కట్టబడి యున్నారు.
13 కానీ మీమధ్య వీటి కన్న ఎక్కువ లేక తక్కువ చేయు వారెవరైననూ నా బండ మీద కట్టబడ లేదు, కానీ ఒక ఇసుక పునాది మీద కట్టబడియున్నారు: మరియు వానకురిసి మరియు వరదలు వచ్చి మరియు గాలులువీచి మరియు వాటి పైన కొట్టినప్పుడు వారు పడిపోవుదురు. మరియు వారిని చేర్చుకొనుటకు నరకము యొక్క గుమ్మములు తెరువబడి సిద్ధముగా ఉండును.
14 కాబట్టి నేను మీకు ఇవ్వవలెనని తండ్రి నాకు ఆజ్ఞాపించిన నా ఆజ్ఞలను మీరు పాటించిన యెడల, మీరు ధన్యులు.
15 నిశ్చయముగా, నిశ్చయముగా, నేను మీతో చెప్పుచున్నాను: మీరు అపవాది చేత శోధింపబడి మరియు అతని చేత మీరు దాసులుగా నడిపించి వేయబడకుండునట్లు, మీరు ఎల్లప్పుడు మెలకువగాయుండి మరియు ప్రార్థన చేయుడి.
16 మరియు నేను మీమధ్య ప్రార్థన చేసిన ప్రకారమున కూడ, మీరు సంఘము నందు పశ్చాత్తాపము పొంది మరియు నా నామమందు బాప్తీస్మము పొందు నా జనుల మధ్య ప్రార్థన చేయవలెను. ఇదిగో నేను వెలుగునై యున్నాను, నేను మీ కొరకు ఒక ఉదాహరణను ఉంచి యున్నాను.
17 మరియు ఇది జరిగెను, యేసు ఈ మాటలను తన శిష్యులకు చెప్పినప్పుడు ఆయన తిరిగి సమూహము వైపు తిరిగెను మరియు వారితో చెప్పెను:
18 ఇదిగో నిశ్చయముగా, నిశ్చయముగా, నేను మీతో చెప్పుచున్నాను: మీరు శోధన లోనికి ప్రవేశించకుండునట్లు, మీరు ఎల్లప్పుడు మెలకువగా యుండి ప్రార్థన చేయవలెను. ఏలయనగా అతడు మిమ్ములను గోధుమలవలే జల్లించుటకు, మిమ్ములను కలిగి యుండుటకు సాతాను కోరుచున్నాడు.
19 కాబట్టి మీరు ఎల్లప్పుడు, తండ్రికి నా నామమున ప్రార్థన చేయ వలెను.
20 మరియు మీరు పొందుదురని విశ్వసించుచూ సరియైన దానిని నా నామమందు మీరు తండ్రిని ఏమి అడిగినను, ఇదిగో అది మీకు ఇవ్వబడును.
21 మీ భార్యలు మరియు మీపిల్లలు ఆశీర్వదింపబడునట్లు, మీ కుటుంబములలో తండ్రికి ఎల్లప్పుడు నా నామమందు ప్రార్థన చేయుడి.
22 మరియు ఇదిగో, మీరు తరచుగా సమకూడు కొందురు: మరియు మీరు సమకూడునప్పుడు మీ యొద్దకు వచ్చుట నుండి, ఏ మనుష్యునిని మీరు ఆటంకపరచ రాదు. కానీ వారు మీ యొద్దకు వచ్చునట్లు వారిని అనుమతించుడి మరియు వారిని ఆటంకపరచకుడి.
23 కానీ మీరు వారి కొరకు ప్రార్థన చేసెదరు మరియు వారిని బయటికి గెంటివేయరు మరియు వారు తరచుగా మీ యొద్దకు వచ్చిన యెడల, మీరు

వారి కొరకు తండ్రికి నా నామమున ప్రార్థన చేసెదరు.

24 కాబట్టి లోకము కొరకు అది ప్రకాశించునట్లు మీవెలుగును పైకి ఎత్తుడి. ఇదిగో నేను మీరు ఎత్తి పట్టుకొను వెలుగునైయున్నాను—అనగా నేను దేనిని చేయగా మీరు చూచి యున్నారో, ఇదిగో నేను తండ్రికి ప్రార్థన చేసియున్నానని మీరు అది చూచియున్నారు మరియు మీరందరు చూచి-యున్నారు.

25 మరియు మీలో ఎవడును వెళ్ళిపోరాదని నేను ఆజ్ఞాపించి యున్నానని, కానీ మీరు ముట్టుకొని, తెలుసుకొని మరియు చూచునట్లు నా యొద్దకు మీరు రావలెనని ఆజ్ఞాపించి యున్నానని, మీరు చూచుచున్నారు. అట్లే మీరు కూడ లోకమునకు చేయవలెను; మరియు ఈ ఆజ్ఞను అతిక్రమించు వాడెవడైనను శోధనలోనికి నడపింప బడుటకు తనను అనుమతించు కొనును.

26 మరియు ఇప్పుడు ఇది జరిగెను, యేసు ఈ మాటలను చెప్పినప్పుడు, ఆయన తిరిగి తన కన్నులను, ఆయన ఎన్నుకొనిన శిష్యుల వైపు త్రిప్పెను; మరియు వారితో చెప్పెను.

27 ఇదిగో నిశ్చయముగా, నిశ్చయముగా, నేను మీతో చెప్పుచున్నాను. నేను మీకు మరియొక ఆజ్ఞ ఇచ్చుచున్నాను మరియు అప్పుడు, ఆయన నాకు ఇచ్చిన ఇతర ఆజ్ఞలను నేను నెరవేర్చునట్లు నేను నా తండ్రి యొద్దకు వెళ్ళవలసినది.

28 మరియు ఇప్పుడు ఇదిగో, నేను మీకు ఇచ్చుచున్న ఆజ్ఞ ఇదియే, మీరు దానిని పరిచర్య చేయునప్పుడు తెలిసి ఎవడును నా శరీరమును మరియు రక్తమును అయోగ్యముగా పాలు పొందుటను మీరు అనుమతించరాదు.

29 ఏలయనగా ఎవడైతే నా శరీరమును మరియు రక్తమును అయోగ్యముగా, తిని మరియు త్రాగునో, అతడు తన ఆత్మకు శిక్షను, తినును మరియు త్రాగును. కాబట్టి ఒక మనుష్యుడు నా శరీరమును మరియు రక్తమును తినుటకు మరియు త్రాగుటకు అయోగ్యుడని మీకు తెలిసిన యెడల, మీరు అతనిని కట్టడి చేయవలెను.

30 అయినప్పటికినీ మీరు అతని మీ మధ్య నుండి బయటికి గెంటి వేయరాదు, కానీ మీరు అతనికి పరిచర్య చేయవలెను మరియు అతని కొరకు తండ్రికి నా నామమున ప్రార్థన చేయవలెను మరియు అతడు పశ్చాత్తాపము పొంది మరియు నా నామమందు బాప్తీస్మము పొందిన యెడల, అప్పుడు మీరు అతనిని చేర్చుకొనవలెను మరియు అతనికి నా శరీరమును మరియు రక్తమును పరిచర్య చేయవలెను.

31 కానీ అతడు పశ్చాత్తాపము పొందని యెడల, అతడు నా జనులను నాశనము చేయకుండునట్లు, అతడు నా జనుల మధ్య లెక్కింప బడడు. ఏలయనగా నా గొఱ్ఱెలను నేను ఎరుగుదును మరియు అవి లెక్కింపబడినవి.

32 అయినప్పటికినీ మీరు అతనిని మీ సమాజ మందిరములు లేక మీ ఆరాధనా స్థలములలో నుండి బయటికి గెంటివేయ రాదు. ఏలయనగా అట్టి వారికి పరిచర్య చేయుటకు మీరు కొన-సాగించవలెను. ఏలయనగా వారు వెనుకకు వచ్చి మరియు పశ్చాత్తాపము పొంది మరియు హృదయము యొక్క పూర్ణ ఉద్దేశముతో నా యొద్దకు వచ్చెదరేమో మరియు నేను వారిని స్వస్థ-పరచుదునేమో, మరియు వారికి రక్షణ తెచ్చుటకు మీరు సాధనముగా ఉందురేమో, మీరెరుగరు.

33 కాబట్టి మీరు శిక్షావిధి క్రిందికి రాకూడదని, నేను ఆజ్ఞాపించిన, ఈ మాటలను పాటించుడి. ఏలయనగా తండ్రి శిక్షావిధి విధించువానికి ఆపద.

34 మరియు మీ మధ్య ఉండిన తగవులను బట్టి, నేను మీకు, ఈ ఆజ్ఞలను ఇచ్చుచున్నాను మరియు మీమధ్య తగవులు లేని యెడల, మీరు ధన్యులు.

35 మరియు ఇప్పుడు మీనిమిత్తము, నేను తండ్రి యొద్దకు వెళ్ళుట ప్రయోజనము, కాబట్టి నేను తండ్రి యొద్దకు వెళ్ళుచున్నాను.

36 మరియు ఇది జరిగెను, యేసు ఈ మాటల యొక్క ముగింపును చేసినప్పుడు, ఆయన తాను ఏర్పరచు కొనిన శిష్యులను, ఒకని తరువాత ఒకనిని వారందరిని కూడ ఆయన ముట్టుకొని యుండు-వరకు, తన చేతితో ముట్టెను మరియు ఆయన వారిని ముట్టు చుండగా వారితో మాట్లాడెను.

37 మరియు ఆయన చెప్పిన మాటలను సమూహము వినలేదు. కాబట్టి వారు సాక్ష్య-మియ్యలేదు. కానీ పరిశుద్ధాత్మను ఇచ్చుటకు ఆయన వారికి అధికారము ఇచ్చెనని, శిష్యులు సాక్ష్య-

మిచ్చిరి మరియు ఈ వృత్తాంతము సత్యమని, నేను మీకు ఇక మీదట చూపెదను.
38 మరియు ఇది జరిగెను, యేసు వారినందరినీ
ముట్టినప్పుడు వారు యేసును చూడలేక పోవు-
నట్లు అక్కడకు ఒక మేఘము వచ్చెను, మరియు
సమూహమును పైన కప్పెను.
39 మరియు వారిపైన కప్పబడినప్పుడు, ఆయన
వారి నుండి వెడలి పోయెను మరియు పరలోకము
లోనికి ఆరోహణుడయ్యెను; మరియు ఆయన
పరలోకము లోనికి తిరిగి ఆరోహణుడయ్యెనని,
శిష్యులు చూచిరి మరియు సాక్ష్యమిచ్చిరి.

## అధ్యాయము 19

*పండ్రెండుగురు శిష్యులు జనులకు పరిచర్య చేయుదురు మరియు పరిశుద్ధాత్మ కొరకు ప్రార్థన చేయుదురు—శిష్యులు బాప్తీస్మము పొందుదురు మరియు పరిశుద్ధాత్మ మరియు దూతల యొక్క పరిచర్య పొందుదురు—వ్రాయబడలేని మాట-లను ఉపయోగించుచూ యేసు ప్రార్థించును—ఈ నీఫైయుల యొక్క మిక్కిలి గొప్ప విశ్వాసమునకు ఆయన సాక్ష్యమిచ్చెను. సుమారు క్రీ. శ. 34. సం.*

మరియు ఇప్పుడు ఇది జరిగెను, యేసు పరలోకము-
లోనికి ఆరోహణుడైనప్పుడు, సమూహము చెదరి-
పోయెను మరియు ప్రతి మనుష్యుడు తన
భార్యను మరియు తన పిల్లలను తీసుకొనెను
మరియు తనస్వంత ఇంటికి తిరిగి వెళ్లెను.
2 మరియు సమూహము యేసును చూచి
యుండెనని మరియు ఆయన వారికి పరిచర్య
చేసియుండెనని మరియు ఆయన ఉదయమున-
కూడ తనను చూపుకొనునని, ఇంకను వెంటనే
చీకటి అగుటకు ముందే జనుల మధ్య దాని
సమాచారము వ్యాపించెను.
3 అవును మరియు రాత్రంతయు కూడ, యేసును
గూర్చిన సమాచారము వ్యాపించెను మరియు
ఎంతగాననగా, అవును ఒక మిక్కిలి గొప్ప అనేక
సంఖ్యాకులు ఉండునట్లు, ఉదయమున యేసు
సమూహమునకు తనను చూపు కొను స్థలమందు
వారు ఉండునట్లు, వారు జనుల యొద్దకు
ముందుకు పంపిరి. ఆ రాత్రియంతయు మిక్కిలి
ఆపద పడిరి.
4 మరియు ఇది జరిగెను, ఉదయమున
సమూహము సమకూడినప్పుడు, ఇదిగో నీఫై
మరియు అతడు మృతులలోనుండి లేపిన, తిమోతి
అను పేరు కలిగిన అతని సహోదరుడు మరియు
యోనా అను పేరున్న అతని కుమారుడు కూడ
మరియు మతోని కూడ మరియు అతని
సహోదరుడు మతోనిహా, మరియు కుమెను
మరియు కుమెనిహా, మరియు ఇర్మియా మరియు
షిమ్నోను, మరియు యోనా మరియు సిద్కియా,
మరియు యెషయా—ఇప్పుడు ఇవి యేసు
ఏర్పరచుకొన్న శిష్యుల యొక్క పేర్లు—మరియు
ఇది జరిగెను, వారు ముందుకు వెళ్ళి మరియు
సమూహము మధ్య నిలచిరి.
5 మరియు ఇదిగో, సమూహము ఎంత-
గొప్పదనగా, వారు పన్నెండు గుంపులలోనికి
వేరు చేయబడునట్లు వారు చేసిరి.
6 మరియు పండ్రెండుగురు సమూహమునకు
బోధించిరి; మరియు ఇదిగో, సమూహము భూమి
యొక్క ముఖముపైన క్రింద మోకాళ్ళూని మరియు
యేసు యొక్క నామమున తండ్రికి ప్రార్థన
చేయునట్లు వారు చేసిరి.
7 మరియు శిష్యులు కూడ, యేసు యొక్క
నామమున తండ్రికి ప్రార్థన చేసిరి, మరియు ఇది
జరిగెను, వారు లేచి మరియు జనులకు పరిచర్య
చేసిరి.
8 మరియు యేసు చెప్పిన మాటల నుండి,
ఏమియూ మార్పు లేక, వారు యేసు చెప్పిన ఆ
మాటలనే, పరిచర్య చేసినప్పుడు—ఇదిగో వారు
తిరిగి మోకాళ్ళూనిరి, మరియు యేసు యొక్క
నామమున తండ్రికి ప్రార్థన చేసిరి.
9 మరియు వారు అధికముగా కోరిక కలిగిన
దాని కొరకు వారు ప్రార్థన చేసిరి, మరియు వారికి
పరిశుద్ధాత్మ ఇవ్వబడవలెనని వారు కోరిరి.
10 మరియు వారు ఆవిధముగా ప్రార్థన చేసి-
నప్పుడు, వారు నీటి యొక్క అంచుకు క్రిందికి
వెళ్ళిరి, మరియు సమూహము వారిని వెంబడించెను.
11 మరియు ఇది జరిగెను, నీఫై నీటిలోనికి దిగి-
వెళ్లెను మరియు బాప్తీస్మము పొందెను.
12 మరియు అతడు నీటిలోనుండి బయటికిపైకి
వచ్చెను, మరియు బాప్తీస్మమిచ్చుటకు మొదలు
పెట్టెను; మరియు యేసు ఏర్పరచుకొన్న
వారందరికి అతడు బాప్తీస్మమిచ్చెను.

13 మరియు ఇది జరిగెను, వారందరు బాప్తీస్మము పొందినప్పుడు మరియు నీటి నుండి బయటికి ఎక్కివచ్చినప్పుడు, పరిశుద్ధాత్మ వారి మీదికి వచ్చెను మరియు వారు పరిశుద్ధాత్మతో మరియు అగ్నితో నింపబడిరి.

14 మరియు ఇదిగో, అది అగ్ని చేతయైనట్లు, వారు చుట్ట బడిరి మరియు అది పరలోకము నుండి దిగి వచ్చెను మరియు సమూహము దానిని చూచిరి మరియు సాక్ష్యమిచ్చిరి; మరియు దూతలు పరలోకము నుండి దిగివచ్చిరి మరియు వారికి పరిచర్య చేసిరి.

15 మరియు ఇది జరిగెను, దూతలు శిష్యులకు పరిచర్య చేయుచుండగా, ఇదిగో యేసు వచ్చి మరియు మధ్యలో నిలిచి మరియు వారికి పరిచర్య చేసెను.

16 మరియు ఇది జరిగెను, ఆయన సమూహముతో మాట్లాడెను; మరియు వారు తిరిగి భూమిపైన క్రింద మోకాళ్ళూనవలెనని మరియు ఆయన శిష్యులు కూడ భూమి పైన క్రింద మోకాళ్ళూనవలెనని, వారిని ఆజ్ఞాపించెను.

17 మరియు ఇది జరిగెను, వారందరు భూమిపైన క్రింద మోకాళ్ళూనినప్పుడు, వారు ప్రార్థన చేయవలెనని, ఆయన తన శిష్యులను ఆజ్ఞాపించెను.

18 మరియు ఇదిగో, వారు ప్రార్థన చేయుటకు మొదలు పెట్టిరి మరియు ఆయనను వారి ప్రభువు మరియు వారి దేవుడని పిలచుచూ, వారు యేసునకు ప్రార్థన చేసిరి.

19 మరియు ఇది జరిగెను, యేసు వారి మధ్య నుండి బయటికి వెడలి పోయెను, మరియు వారి నుండి ఒక కొంత దూరము వెళ్ళెను, మరియు తాను నేలకు వంగెను, మరియు ఆయన చెప్పెను.

20 తండ్రీ నేను ఏర్పరచుకొనిన వీరికి, నీవు పరిశుద్ధాత్మను ఇచ్చియున్నావని, నీకు కృతజ్ఞత చెల్లించుచున్నాను, మరియు అది నాయందున్న వారి విశ్వాసమును బట్టి, నేను వారిని లోకములో నుండి ఏర్పరచుకొని యున్నాను.

21 తండ్రీ వారి మాటల యందు విశ్వాసముంచు వారందరికి, నీవు పరిశుద్ధాత్మను ఇయ్యవలెనని నేను నీకు ప్రార్థన చేయుచున్నాను.

22 తండ్రీ వారు నాయందు విశ్వసించుచున్నారు, కాబట్టి నీవు వారికి పరిశుద్ధాత్మను ఇచ్చియున్నావు మరియు నీవు వారిని వినుచున్నావు, కాబట్టి వారు నా యందు విశ్వసించు చున్నారని, నీవు చూచుచున్నావు మరియు వారు నాకుప్రార్థన చేయుచున్నారు మరియు నేను వారితో ఉన్నాను, కాబట్టి వారు నాకు ప్రార్థన చేయుచున్నారు.

23 మరియు ఇప్పుడు తండ్రీ నేను వారి కొరకు, మరియు తండ్రీ నీవు నా యందున్నట్లు నేను వారి యందు ఉండునట్లు, మనము ఏకముగా ఉండునట్లు, నేను వారి యందు ఉండునట్లు, వారు నా యందు విశ్వసించునట్లు, వారి మాటలపైన విశ్వసించు వారందరి కొరకు కూడ, నీకు ప్రార్థన చేయుచున్నాను.

24 మరియు ఇది జరిగెను, యేసు ఆ విధముగా తండ్రికి ప్రార్థన చేసినప్పుడు, ఆయన తన శిష్యుల యొద్దకు వచ్చెను మరియు ఇదిగో, వారు నిరంతరము ఆయనకు ప్రార్థనచేయుట ఇంకను కొనసాగించిరి మరియు వారు అధికమైన మాటలను విస్తరించ లేదు, ఏలయనగా, వారు ప్రార్థన చేయవలెనని అది వారికి ఇవ్వబడెను మరియు వారు కోరికతో నింపబడిరి.

25 మరియు ఇది జరిగెను, వారు ఆయనకు ప్రార్థన చేయగా, యేసు వారిని ఆశీర్వదించెను మరియు ఆయన ముఖము వారిపైన మందహాసము చేసెను మరియు ఆయన ముఖము యొక్క కాంతి వారిపైన ప్రకాశించెను మరియు ఇదిగో, వారు యేసు యొక్క ముఖము మరియు వస్త్రములంత కూడ తెలుపుగా ఉండిరి మరియు ఇదిగో, వారి యొక్క తెల్లదనము సమస్త తెల్లదనములను మించియుండెను, అవును వారి యొక్క తెల్లదనమంత తెల్లగా భూమి పైన ఏదియు ఉండదు కూడ.

26 మరియు యేసు వారితో చెప్పెను: ప్రార్థన చేయుచుండుడి. అయినప్పటికినీ వారు ప్రార్థన చేయుట ఆపలేదు.

27 మరియు తిరిగి ఆయన వారి నుండి తిరిగెను మరియు ఒక కొంత దూరము వెళ్ళెను మరియు భూమికి తాను వంగెను మరియు ఆయన తండ్రికి తిరిగి ఇట్లు చెప్పుచూ ప్రార్థన చేసెను.

28 తండ్రీ వారి విశ్వాసమును బట్టి, నేను ఎన్నుకొనిన వారిని నీవు శుద్ధి చేసియున్నావని, నేను నీకు కృతజ్ఞత చెల్లించుచున్నాను మరియు వారు నా యందు శుద్ధిచేయబడినట్లు వారి కొరకు వారి మాటల పైన విశ్వాసము ద్వారా వారు నా యందు శుద్ధిచేయ బడునట్లు, వారి మాటల యందు

విశ్వసించు వారి కొరకు కూడ, నేను ప్రార్థన
చేయుచున్నాను.
29 తండ్రీ నేను లోకము కొరకు కాదుగాని,
వారు నా యందు శుద్ధిచేయబడునట్లు తండ్రీ నీవు
నా యందు ఉన్నట్లు, నేను వారి యందు
ఉండులాగున, మనము ఒకటిగా ఉండునట్లు,
నేను వారి యందు మహిమ పరచబడునట్లు, వారి
విశ్వాసమును బట్టి లోకములోనుండి నీవు నాకు
ఇచ్చిన వారి కొరకు ప్రార్థన చేయుచున్నాను.
30 మరియు యేసు ఈ మాటలను చెప్పినప్పుడు,
ఆయన తిరిగి తన శిష్యుల యొద్దకు వచ్చెను
మరియు ఇదిగో, వారు నిరంతరము, ఆయనకు
ధృఢముగా ప్రార్థన చేసిరి మరియు ఆయన వారి
పైన తిరిగి మందహసము చేసెను మరియు ఇదిగో,
యేసువలే వారు కూడ తెల్లగా ఉండిరి.
31 మరియు ఇది జరిగెను, ఆయన తిరిగి ఒక
కొంత దూరము వెళ్ళెను మరియు తండ్రికి ప్రార్థన
చేసెను;
32 మరియు ఆయన ప్రార్థన చేసిన మాటలు
నాలుక పలుకలేదు లేక ఆయన ప్రార్థన చేసిన
మాటలు ఏమనుష్యుని చేతనైనను వ్రాయబడ లేవు.
33 మరియు సమూహము వినెను మరియు
సాక్ష్యమిచ్చెను మరియు వారి హృదయములు
తెరువబడెను మరియు ఆయన ప్రార్థన చేసిన
మాటలు వారి హృదయముల యందు వారు
గ్రహించిరి.
34 అయినప్పటికినీ, ఆయన ప్రార్థన చేసిన
మాటలు అంత గొప్పవి మరియు అద్భుతమైనవి,
అవి వ్రాయబడలేవు లేక మనుష్యుని చేత
ఉచ్ఛరింప బడలేవు.
35 మరియు ఇది జరిగెను, యేసు ప్రార్థన
చేయుటను ముగింపు చేసినప్పుడు, ఆయన తిరిగి
శిష్యుల యొద్దకు వచ్చెను మరియు వారితో
చెప్పెను: ఇంత గొప్ప విశ్వాసమును నేను
యూదులందరి మధ్య నేనెన్నడును చూడలేదు.
అందువల్ల వారి అవిశ్వాసమును బట్టి అంత గొప్ప
అద్భుతములను వారికి చూపలేక పోతిని.
36 నిశ్చయముగా, నేను మీతో చెప్పుచున్నాను,
మీరు చూచినట్లే అంత గొప్ప విషయములను
చూచిన వారు, వారిలోఎవరునులేరు లేక మీరు
వినిన అంత గొప్ప విషయములను వారు
వినలేదు.

## అధ్యాయము 20

*యేసు అద్భుతముగా రొట్టెను మరియు ద్రాక్షారసమును సమకూర్చును మరియు తిరిగి జనులకు సంస్కారమును పరిచర్య చేయును—యాకోబు యొక్క శేషము తమ దేవుడైన ప్రభువు యొక్క జ్ఞానమునకు వచ్చును మరియు అమెరికాలను స్వాస్థ్యముగా పొందును—యేసు మోషే వంటి ప్రవక్త మరియు నీఫైయులు ప్రవక్తల యొక్క పిల్లలు — ప్రభువు జనులలోని ఇతరులు యెరూషలేమునకు చేర్చ బడుదురు. సుమారు క్రీ. శ. 34. సం.*

మరియు ఇది జరిగెను, వారు ప్రార్థన చేయుట
మానవలెనని ఆయన సమూహమును మరియు
తన శిష్యులనుకూడ ఆజ్ఞాపించెను మరియు వారు
తమ హృదయములయందు ప్రార్థించుట మాన-
రాదని, ఆయన వారిని ఆజ్ఞాపించెను.
2 మరియు వారులేచి మరియు వారికాళ్ళపైన
నిలువబడ వలెనని, ఆయన వారిని ఆజ్ఞాపించెను
మరియు వారు పైకి లేచి మరియు వారికాళ్ళపైన
నిలువబడిరి.
3 మరియు ఇది జరిగెను, ఆయన తిరిగి రొట్టెను
విరిచెను, మరియు దానిని ఆశీర్వదించెను మరియు
తినుటకు శిష్యులకు ఇచ్చెను.
4 మరియు వారు తినినప్పుడు వారు రొట్టెను
విరచి, మరియు సమూహమునకు ఇవ్వవలెనని,
ఆయన వారిని ఆజ్ఞాపించెను.
5 మరియు వారు సమూహమునకు ఇచ్చినప్పుడు,
ఆయన వారికి త్రాగుటకు ద్రాక్షారసమును కూడ
ఇచ్చెను మరియు వారు సమూహమునకు ఇవ్వ-
వలెనని, వారిని ఆజ్ఞాపించెను.
6 ఇప్పుడు శిష్యుల చేత లేక సమూహము చేత
తేబడిన, ఏ రొట్టె గానీ లేక ద్రాక్షారసము గానీ,
లేకుండెను.
7 కానీ ఆయన నిజముగా వారికి తినుటకు
రొట్టెను మరియు త్రాగుటకు ద్రాక్షారసమును కూడ
ఇచ్చెను.
8 మరియు ఆయన వారితో చెప్పెను: ఈ రొట్టెను
తిను వాడు, అతని ఆత్మకు నా శరీరమును తిను-
చున్నాడు మరియు ఈ ద్రాక్షారసమును త్రాగు వాడు
అతని ఆత్మకు నారక్తమును త్రాగుచున్నాడు;

మరియు అతని ఆత్మ ఎన్నడును ఆకలి లేక దప్పిక గొనదు. కానీ నింపబడును.

9 ఇప్పుడు సమూహమంతయూ, తిని మరియు త్రాగినప్పుడు, ఇదిగో వారు ఆత్మతో నింపబడిరి మరియు వారు ఏకస్వరముతో కేక వేసిరి మరియు వారు, చూచి మరియు విని, రెండు చేసి యేసుకు మహిమనిచ్చిరి.

10 మరియు ఇది జరిగెను, వారందరు యేసుకు మహిమ ఇచ్చినప్పుడు, ఆయన వారితో చెప్పెను: ఇదిగో, ఇప్పుడు ఇశ్రాయేలు వంశము యొక్క ఒక శేషమైన, ఈ జనులను గూర్చి తండ్రి నాకు ఆజ్ఞాపించిన, ఆజ్ఞను నేను ముగింతును.

11 నేను మీతో చెప్పితినని మరియు యెషయా యొక్క మాటలు ఎప్పుడు నెరవేరునని, చెప్పితినో మీరు జ్ఞాపకము చేసుకొనుడి—ఇదిగో అవి వ్రాయబడినవి. వాటిని మీరు మీయెదుట కలిగి యున్నారు. కాబట్టి వాటిని వెదకుడి—

12 మరియు నిశ్చయముగా, నిశ్చయముగా, నేను మీతో చెప్పుచున్నాను. అవి ఎప్పుడు నెరవేరునో, అప్పుడు తండ్రి ఇశ్రాయేలు యొక్క వంశమ-వారైన, ఆతని జనులకు చేసిన నిబంధన యొక్క నెరవేరుటయైయుండును.

13 మరియు అప్పుడు భూమి యొక్క ముఖము-పైన దూరముగా చెదరిపోయిన శేషములు తూర్పు నుండి మరియు పడమటి నుండి మరియు దక్షిణము నుండి మరియు ఉత్తరము నుండి సమకూర్చ-బడుదురు మరియు వారిని విమోచించిన, వారి దేవుడైన ప్రభువు యొక్క జ్ఞానమునకు వారు తేబడుదురు.

14 మరియు మీ స్వాస్థ్యము కొరకు ఈదేశమును, నేను మీకు ఇవ్వవలెనని తండ్రి నాకు ఆజ్ఞాపించి యున్నాడు.

15 మరియు నేను మీతో చెప్పుచున్నాను, వారు పొందిన ఆశీర్వాదము తరువాత, వారు నా జనులను చెదరగొట్టిన తరువాత, అన్యులు పశ్చాత్తాపము పొందని యెడల—

16 అప్పుడు యాకోబు వంశము యొక్క ఒక శేషమైన మీరు, వారి మధ్య ముందుకు వెళ్ళుడి మరియు అనేకులైన వారి మధ్య మీరు ఉందురు మరియు మీరు వారి మధ్య అడవి మృగముల మధ్య ఒక సింహము వలే, మరియు అతడు లోపలికి పోయిన యెడల, క్రింద త్రొక్కి మరియు ముక్కలుగా చీల్చును మరియు ఎవడును విడిపించ లేని, గొఱ్ఱెల యొక్క మందల మధ్య, ఒక కొదమ సింహము వలే ఉందురు.

17 నీ హస్తము నీ విరోధుల మీద పైకి ఎత్తబడును మరియు నీ శత్రువులందరు కొట్టి వేయబడుదురు.

18 మరియు ఒక మనుష్యుడు తన కళ్ళములోనికి పనలు కూర్చునట్లు, నా జనులను కలిపి నేను సమకూర్చెదను.

19 ఏలయనగా నా తండ్రి నిబంధన చేసిన జను-లకు నేను చేయుదును. అవును నేను నీ కొమ్మును ఇనుపదిగాను మరియు నీడెక్కలు ఇత్తడివిగాను చేసెదను మరియు నీవు అనేక జనులను ముక్కలుగా కొట్టుదువు మరియు నేను వారి లాభమును ప్రభువునకు, మరియు వారికి కలిగిన దానిని సమస్త భూమి యొక్క ప్రభువునకు ప్రతిష్ఠించెదను మరియు ఇదిగో దానిని చేయు-వాడను నేనే.

20 మరియు ఇది జరుగును, ఆ దినమున నా న్యాయపు ఖడ్గము వారిపైన వ్రేలాడునని తండ్రి చెప్పుచున్నాడు మరియు వారు పశ్చాత్తాపము పొందితేనే తప్ప, అది వారిపైన, అవును అన్యుల యొక్క సమస్త జనముల పైన కూడ పడునని, తండ్రి చెప్పుచున్నాడు.

21 మరియు ఇది జరుగును, ఓ ఇశ్రాయేలు యొక్క వంశమా నేను నాజనులను స్థాపించెదను.

22 మరియు ఇదిగో, నేను మీ తండ్రి యాకోబుతో చేసిన నిబంధన యొక్క నెరవేర్పు కొరకు, ఈ జనులను నేను ఈ దేశమందు స్థాపించెదను మరియు అది ఒక నూతన యెరూషలేమై యుండును మరియు పరలోకము యొక్క శక్తులు ఈ జనుల యొక్క మధ్యలో ఉండును, అవును నేను కూడ మీ మధ్యలో ఉండెదను.

23 ఇదిగో ఇట్లు చెప్పుచూ, మోషే ఎవరిని గూర్చి చెప్పెనో, ఆయనను నేనే. మీ దేవుడైన ప్రభువు నా వంటి ఒక ప్రవక్తను మీ సహోదరు-లలో నుండి మీ కొరకు పైకి లేపును, ఆయన మీకు చెప్పు అన్ని విషయములలో ఆయనను మీరు వినవలెను మరియు ఇది జరుగును, ఆ ప్రవక్తను వినని ప్రతి ఆత్మ జనుల మధ్య నుండి కొట్టి వేయబడును.

24 నిశ్చయముగా, నేను మీతో చెప్పుచున్నాను. అవును మరియు సమూయేలు నుండి ప్రవక్త-లందరు మరియు తరువాత వచ్చిన వారు ఎంత-మంది చెప్పియుండిరో, అంతమంది నన్ను గూర్చి సాక్ష్యమిచ్చిరి.

25 మరియు ఇదిగో, మీరు ప్రవక్తల యొక్క పిల్లలై యున్నారు మరియు మీరు ఇశ్రాయేలు యొక్క వంశము వారై యున్నారు మరియు మీరు అబ్రాహాముతో, నీ సంతానమందు భూమి యొక్క సమస్త జనములు ఆశీర్వదింపబడునని ఇట్లు చెప్పుచూ, మరియు మీ తండ్రులతో తండ్రి చేసిన నిబంధన వారై యున్నారు.

26 తండ్రి మొదట నన్ను మీ కొరకుపైకి లేపి యుండి మరియు మీలో ప్రతివాడు తన దుర్ణీతుల నుండి తిరిగి పోవుట యందు, మిమ్ములను ఆశీర్వదించుటకు నన్ను పంపెను మరియు ఇది మీరు నిబంధన యొక్క సంతానమగుటను బట్టియే.

27 మరియు మీరు ఆశీర్వదింపబడిన తరువాత, అప్పుడు తండ్రి అబ్రాహాముతో చేసిన నిబంధనను ఇట్లు చెప్పుచూ నెరవేర్చును. నీ సంతానమందు భూమి యొక్క సమస్త జాతులు—అన్యుల-పైన నా ద్వారా పరిశుద్ధాత్మ యొక్క ప్రోక్షణ-యగుటకు ఆశీర్వదింపబడుదురు, అన్యులపైన ఆ ఆశీర్వాదము ఇశ్రాయేలు యొక్క ఓ వంశమైన నా జనులు చెదరగొట్టబడునట్లు, వారిని అందరికన్న ఎక్కువ బలవంతులను చేయును.

28 మరియు వారు ఈ దేశము యొక్క జనులకు ఒక శాపముగా ఉండెదరు. అయినప్పటికినీ వారు నా సువార్త యొక్క సంపూర్ణతను ఎప్పుడు పొందుదురో, అప్పుడు వారు నాకు వ్యతిరేకముగా తమ హృదయములను కఠిన-పరచు కొనిన యెడల, నేను వారి దుర్ణీతులను వారి స్వంత శిరస్సులపై తిరిగి తెచ్చెదను అని, తండ్రి చెప్పుచున్నాడు.

29 మరియు నా జనులతో, నేను చేసిన నిబంధనను, నేను జ్ఞాపకము చేసుకొనెదను మరియు తన యుక్త సమయమందున నేను వారిని కలిపి సమకూర్చెదనని, యెరూషలేము యొక్క దేశమును, వారికి నిత్యము కొరకు వాగ్దానపు దేశమైన వారి పితరుల యొక్క దేశమునకు, వారి స్వాస్థ్యము కొరకు నేను వారికి తిరిగి ఇచ్చెదనని, నేను వారితో నిబంధన చేసియున్నానని, తండ్రి చెప్పుచున్నాడు.

30 మరియు ఇది జరుగును, నా సువార్త యొక్క సంపూర్ణత వారికి బోధించబడు సమయము వచ్చును.

31 మరియు నేను దేవుని యొక్క కుమారుడైన యేసుక్రీస్తునని వారు, నా యందు విశ్వాస-ముంచుదురు మరియు నా నామమందు తండ్రికి ప్రార్థన చేసెదరు.

32 అప్పుడు వారి కావలివారు తమ స్వరమును పైకెత్తెదరు, మరియు ఏకస్వరముతో వారు పాడెదరు. ఏలయనగా వారు కన్నులారా చూచెదరు.

33 అప్పుడు తండ్రి వారిని తిరిగి కలిపి సమకూర్చును మరియు వారికి యెరూషలేమును, వారి స్వాస్థ్యము యొక్క దేశము కొరకు ఇచ్చును.

34 అప్పుడు వారు సంతోషముతోలోనికి ముందుకు పరిగెత్తెదరు—యెరూషలేము యొక్క వ్యర్థ ప్రదేశములారా కలసి పాడుడి. ఏలయనగా తండ్రి తన జనులను ఆదరించి యున్నాడు. ఆయన యెరూషలేమును విమోచించి యున్నాడు.

35 తండ్రి తన పరిశుద్ధ బాహువును సమస్త జనముల యొక్క కన్నులయందు బయలు పరచి-యున్నాడు మరియు భూమి యొక్క అంచు-లన్నియు తండ్రి యొక్క రక్షణను చూచెదరు మరియు తండ్రి మరియు నేను ఏకమై యున్నాము.

36 మరియు అప్పుడు వ్రాయబడినది జరుగును: ఓ సీయోను మేల్కొనుము, తిరిగి మేల్కొనుము మరియు నీబలమును ధరించుకొనుము. పరిశుద్ధ పట్టణమైన ఓ యెరూషలేమా, నీ సుందరమైన వస్త్రములు ధరించు కొనుము. ఏలయనగా ఇప్పటి నుండి ఇక ఏమాత్రము నీ లోనికి, సున్నతి లేని మరియు అపవిత్రమైనది రాదు.

37 ఓ యెరూషలేమా ధూళి నుండి నిన్ను దులుపుకొనుము, లేచి క్రింద కూర్చుండుము. ఓ చెరపట్టబడిన సీయోను యొక్క కుమారి నీ మెడ యొక్క కట్లనుండి నిన్ను వదులు చేసుకొనుము.

38 ఏలయనగా, ప్రభువు ఆ విధముగా చెప్పు-చున్నాడు: మీరు శూన్యమైన దాని కొరకు

మిమ్ములను అమ్ముకొనియున్నారు, మరియు మీరు ధనము లేకయే విమోచింపబడెదరు.

39 నిశ్చయముగా, నిశ్చయముగా, నేను మీతో చెప్పుచున్నాను. నా జనులు నా నామమును ఎరుగుదురు. అవును, ఆదినమందు మాట్లాడిన వాడను నేనే అని, వారు తెలుసు కొందురు.

40 మరియు అప్పుడు వారు చెప్పుదురు: వారికి మంచి వార్తలు తెచ్చి సమాధానము ప్రచురించుచు, మంచి వారికి మంచి వార్తలను తెచ్చి రక్షణ ప్రచురించుచు, నీ దేవుడు పరిపాలించుచున్నాడని సీయోనుకు చెప్పు వాని యొక్క పాదములు పర్వతముల పైన ఎంత సుందరమైనవి!

41 మరియు అప్పుడు ఒక కేక ముందుకు వెళ్ళును: మీరు వెడలి పోవుడి, మీరు వెడలి పోవుడి, అక్కడ నుండి మీరు వెళ్ళుడి, అపవిత్రమైన దానిని ముట్టకుడి. ఆమె మధ్య నుండి బయటికి మీరు వెళ్ళిపోవుడి. ప్రభువు యొక్క పాత్రలను మోయు మీరు పవిత్రముగా ఉండుడి.

42 ఏలయనగా మీరు త్వరపడి వెళ్ళరు లేక పారిపోవు రీతిని వెళ్ళరు. ఏలయనగా ప్రభువు మీ ముందు వెళ్ళును మరియు ఇశ్రాయేలు యొక్క దేవుడు మీ వెనుక కాయును.

43 ఇదిగో నాసేవకుడు వివేకముగా వ్యవహరించును. అతడు హెచ్చింపబడి మరియు ప్రసిద్ధుడై మరియు మహోన్నతుడగును.

44 అనేకులు ఆయనను గూర్చి ఆశ్చర్యపడిరి, కావున—అతని ముఖము ఏ మనుష్యుని కంటెను మరియు అతని మనుష్య కుమారుల కంటెను ఎంతో వికారముగా ఉండెను.

45 అట్లే ఆయన అనేక జనములను చిలకరించును. రాజులు అతని చూచి తమ నోళ్ళు మూసుకొందురు. ఏలయనగా వారికి చెప్పబడియుండని దానిని వారు చూచెదరు మరియు వారు వినియుండని దానిని వారు గ్రహించెదరు.

46 నిశ్చయముగా, నిశ్చయముగా, నేను మీతో చెప్పుచున్నాను. తండ్రి నన్ను ఆజ్ఞాపించినట్లే కూడ, ఈ సంగతులన్నియు తప్పక వచ్చును. అప్పుడు ఈ జనులతో తండ్రి నిబంధన చేసిన, ఈ నిబంధన నెరవేరును, మరియు అప్పుడు యెరూషలేము తిరిగి నా జనులతో నివాసముంచ బడును, మరియు అది వారి స్వాస్థ్యము యొక్క దేశమగును.

## అధ్యాయము 21

*మోర్మన్ యొక్క గ్రంథము ముందుకు వచ్చినప్పుడు ఇశ్రాయేలు సమకూర్చబడును—అన్యులు ఒక స్వతంత్ర జనులుగా అమెరికాలో స్థిరపడెదరు—వారు విశ్వసించి మరియు లోబడిన యెడల, వారు రక్షింపబడుదురు. లేని యెడల, వారు కొట్టివేయబడి మరియు నాశనము చేయబడుదురు—ఇశ్రాయేలు నూతన యెరూషలేమును నిర్మించును; మరియు తప్పిపోయిన గోత్రములు తిరిగి వచ్చును. సుమారు క్రీ. శ. 34. సం.*

మరియు నిశ్చయముగా నేను మీతో చెప్పుచున్నాను. ఓ ఇశ్రాయేలు యొక్క వంశమా నేను వారి దీర్ఘకాలపు విభజన నుండి నా జనులను లోనికి సమకూర్చి మరియు వారి మధ్య నా సీయోనును తిరిగి స్థాపించెదనని—ఈ క్రియలు ఎప్పుడు సంభవించునో ఆ సమయము మీరు తెలుసుకొనునట్లు నేను మీకు ఒక సూచనను ఇచ్చుచున్నాను.

2 మరియు ఇదిగో, ఈ విషయమునే, నేను మీకు సూచనగా ఇచ్చెదను—ఏలయనగా నిశ్చయముగా నేను, మీతో చెప్పుచున్నాను. నేను మీకు ప్రకటించుచున్న, ఈ విషయములు మరియు దీని తర్వాత నాకై నేనుగా మరియు మీకు తండ్రిచేత ఇవ్వబడు పరిశుద్ధాత్మ యొక్క శక్తి ద్వారా మీకు తెలియజేయునవి అది వారు యాకోబు వంశము యొక్క ఒక శేషమైన ఈ జనులను గూర్చి మరియు వారి చేత చెదరగొట్టబడిన ఈ నాజనులను గూర్చి ఎరుగియుండునట్లు అన్యులకు తెలియజేయబడును.

3 నిశ్చయముగా, నిశ్చయముగా, నేను మీతో చెప్పుచున్నాను. తండ్రిద్వారా వారికి ఈ విషయములు తెలియజేయబడినప్పుడు మరియు వారినుండి తండ్రి ద్వారా మీకు ముందుకు వచ్చునపుడు;

4 ఏలయనగా ఈ సంగతులు వారి నుండి, మీ సంతానము యొక్క ఒక శేషమునకు ముందుకు వచ్చునట్లు, ఆయన జనులతో ఆయన నిబంధన చేసిన తండ్రి యొక్క నిబంధన నెరవేరునట్లు వారు ఈ దేశమందు స్థిరపరచబడి మరియు ఓ ఇశ్రాయేలు యొక్క వంశమా, తండ్రి యొక్క శక్తి ద్వారా,

ఒక స్వతంత్రులైన జనులుగా ఉంచబడవలెనని, తండ్రి యందు వివేకమైయున్నది.

5 కాబట్టి ఈ క్రియలు మరియు ఇక మీదట మీమధ్య చేయబడు క్రియలు అన్యుల నుండి దుర్ణీతిని బట్టి అవిశ్వాసమందు క్షీణించు మీ సంతానమునకు ముందుకు వచ్చును.

6 ఏలయనగా ఆ విధముగా అన్యులు తమ హృదయములను వారు కఠినపరచుకొనని యెడల, వారు పశ్చాత్తాపము పొంది మరియు నాయొద్దకు వచ్చి మరియు నా నామమందు బాప్తీస్మము పొంది మరియు నా సిద్ధాంతము యొక్క సత్యమైన అంశములను ఎరుగునట్లు, ఓ ఇశ్రాయేలు యొక్క వంశమా వారు నా జనుల మధ్య లెక్కింపబడునట్లు, ఈ హేతువు నిమిత్తము ఆయన తన శక్తిని అన్యులకు చూపునట్లు, అది అన్యుల నుండి ముందుకు వచ్చుట, తండ్రికి తగినది.

7 మరియు నీ సంతానము, ఈ విషయములను తెలుసుకొనుటకు ప్రారంభించిన ఈ సంగతులు జరుగునప్పుడు—ఇశ్రాయేలు యొక్క వంశము వారైన జనులకు ఆయన చేసిన నిబంధనను నెరవేర్చుటకు తండ్రి యొక్క పని ఇప్పటికే ప్రారంభమైనదని, వారు తెలుసుకొనునట్లు ఇది వారికి ఒక సూచనగా ఉండును.

8 మరియు ఆ దినము వచ్చినప్పుడు ఇది జరుగును, రాజులు తమ నోళ్ళను మూసుకొందురు. ఏలయనగా వారికి చెప్పబడియుండని దానిని వారు చూతురు మరియు వారు వినియుండని దానిని వారు గ్రహింతురు.

9 ఏలయనగా ఆ దినమునందు తండ్రి ఒక క్రియను నా నిమిత్తము చేయును, అది ఒక గొప్పదైన మరియు వారిమధ్య ఆశ్చర్యకరమైన పనిగా ఉండును మరియు ఒక మనుష్యుడు వారికి తెలియజేసినప్పటికినీ దానిని విశ్వసించని వారు, వారి మధ్య ఉండెదరు.

10 కానీ ఇదిగో, నా సేవకుని యొక్క ప్రాణము నాచేతిలో ఉండును. కాబట్టి అతడు వారిని బట్టి వికారము చేయబడినను, వారు అతనికి హాని చేయరు. ఇంకను అతనిని నేను స్వస్థ పరచెదను. ఏలయనగా అపవాది యొక్క మోసపు తెలివి కంటే, నా జ్ఞానము గొప్పదని నేను వారికి చూపెదను.

11 కాబట్టి ఇది జరుగును, తండ్రి అన్యులముందుకు అతడు తెచ్చునట్లు చేసి, మరియు అన్యులకు అతడు వాటిని ముందు తెచ్చునట్లు, అతనికి శక్తి నిచ్చున (మోషే చెప్పినట్లు కూడ అది జరుగును) యేసుక్రీస్తునైన నా మాటలయందు ఎవరు విశ్వసించరో, వారు నిబంధన వారైన నా జనుల మధ్యనుండి కొట్టివేయబడుదురు.

12 మరియు యాకోబు యొక్క ఒక శేషమైన నా జనులు, అన్యుల మధ్య, అవును అడవి యొక్క మృగముల మధ్య ఒక సింహమువలే, అతడు లోనికి వెళ్ళిన యెడల, క్రింద త్రొక్కివేసి మరియు ముక్కలుగా చీల్చి మరియు ఎవడును విడిపింపలేని గొఱ్ఱెల మందల మధ్య ఒక కొదమ సింహమువలే వారి మధ్యలో ఉండెదరు.

13 వారి బాహువు వారి విరోధులపైన పైకిలేపబడును, మరియు వారి శత్రువులందరు కొట్టివేయబడుదురు.

14 అవును, వారు పశ్చాత్తాపము పొందితేనేతప్ప, అన్యులకు ఆపద. ఏలయనగా ఆ దినమునందు అది జరుగును, నీ గుఱ్ఱములను, నీ మధ్య నుండి నేను కొట్టి వేసెదను మరియు నీ రథములను, నేను నాశనము చేసెదనని, తండ్రి చెప్పుచున్నాడు,

15 మరియు నీదేశము యొక్క పట్టణములను నేను కొట్టివేసెదను మరియు నీ బలమైన దుర్గములన్నిటినీ త్రోసివేసెదను.

16 మరియు నేను, నీ దేశము నుండి మంత్ర విద్యలను కొట్టి వేసెదను మరియు నీవు ఇక ఏ మాత్రము సోదెచెప్పు వారిని కలిగియుండవు.

17 నీ చెక్కబడిన విగ్రహములను మరియు నీనిలబడు విగ్రహములను, నీ మధ్య నుండి నేను కొట్టివేసెదను మరియు నీవు ఇక ఏమాత్రము నీ చేతుల యొక్క పనులను ఆరాధించవు.

18 మరియు నీచెట్లను, నీ మధ్య నుండి, నేను పెరికి వేయుదును. కావున నేను, నీ పట్టణములను నాశనము చేయుదును.

19 మరియు ఇది జరుగును, సమస్త అబద్ధములు మరియు మోసములు మరియు అసూయలు మరియు కలహములు మరియు యాజకుల వంచనలు మరియు జారత్వములు నిలిపివేయబడును.

20 ఏలయనగా ఇది జరుగును, ఆ దినమున ఎవరైతే పశ్చాత్తాపము పొంది మరియు నా ప్రియ

కుమారుని యొద్దకు రారో, ఓ ఇశ్రాయేలు యొక్క వంశమా; నేను వారిని, నా జనుల మధ్య నుండి కొట్టివేయుదునని, తండ్రి చెప్పు చున్నాడు,

21 మరియు విగ్రహారాధికుల పైన వలే, వారు వినియుండని వారి వంటి, వారిపైన నేను నా పగను మరియు ఉగ్రతను అమలు పరచెదను.

22 కానీ వారు పశ్చాత్తాపము పొంది మరియు నా మాటలను ఆలకించి మరియు వారి హృదయములను కఠిన పరచు కొనకుండిన యెడల, నేను వారి మధ్య నాసంఘమును స్థాపించెదను మరియు వారు నిబంధనలోనికి వచ్చెదరు మరియు ఎవరికి నేను ఈ దేశమును వారి స్వాస్థ్యము నిమిత్తము ఇచ్చియుంటినో, అట్టి ఈ యాకోబు యొక్క శేషము మధ్య లెక్కింపబడుదురు.

23 మరియు నూతన యెరూషలేమని పిలువబడు ఒక పట్టణమును వారు కట్టునట్లు, యాకోబు యొక్క శేషమైన నా జనులకు మరియు ఎంతమంది వచ్చెదరో అంతమంది, ఇశ్రాయేలు యొక్క వంశస్థులకు వారు సహాయము చేసెదరు.

24 మరియు అప్పుడు దేశము యొక్క ముఖమంతటిపైన చెదరిన నా జనులు, నూతన యెరూషలేములోనికి చేర్చబడునట్లు వారు సహాయము చేయుదురు.

25 మరియు అప్పుడు పరలోకము యొక్క శక్తి, వారి మధ్య దిగి వచ్చును మరియు నేను కూడ వారి మధ్య ఉండెదను.

26 మరియు అప్పుడు ఆదినమున, ఈసువార్త, ఈ జనుల యొక్క శేషము మధ్య బోధింపబడునప్పుడు కూడ, తండ్రి యొక్క పని ప్రారంభమగును. నిశ్చయముగా నేను మీతో చెప్పుచున్నాను. ఆ దినమున నా జనులలో చెదరిపోయిన వారు, అవును తప్పిపోయిన, యెరూషలేము నుండి తండ్రి బయటికి నడిపించి వేసిన, గోత్రముల మధ్య కూడ, తండ్రి యొక్క పని ప్రారంభమగును.

27 అవును, వారు నా నామమందు తండ్రికి ప్రార్థన చేయగలుగునట్లు, వారు నా యొద్దకు రాగలుగుటకు, తండ్రి మార్గము సిద్ధము చేయుచుండగా, నా జనుల యొక్క చెదరిన వారందరి మధ్య, పని ప్రారంభమగును.

28 అవును మరియు అప్పుడు వారి స్వాస్థ్యమైన దేశమునకు, ఆయన జనులు ఇంటికి చేర్చబడుటకు, సమస్త జనముల మధ్య తండ్రి మార్గము సిద్ధపరచుచుండగా, పని ప్రారంభమగును.

29 మరియు వారు సమస్త జనముల నుండి బయటికి వెళ్ళుదురు మరియు వారు త్వరగా వెళ్ళరు లేక పారిపోవుచునట్లు వెళ్ళరు. ఏలయనగా, నేను వారి ముందు వెళ్ళెదను, మరియు నేను వారి వెనుక కావలి కాచెదనని, తండ్రి చెప్పుచున్నాడు.

## అధ్యాయము 22

*అంత్య దినములలో సీయోను మరియు ఆమె స్టేకులు స్థాపించ బడును; మరియు ఇశ్రాయేలు కనికరముగాను మరియు సుకుమారముగాను సమకూర్చబడును—వారు జయింతురు. యెషయా 54 పోల్చుము. సుమారు క్రీ. శ. 34. సం.*

మరియు అప్పుడు వ్రాయబడినది జరుగును: ఓ గొడ్రాలా పిల్లలను కనని నీవు పాడుము. బిడ్డతో ప్రసవవేదన పడని నీవు పాడుచూ ముందుకురుకుము, మరియు గట్టిగా కేక వేయుము. ఏలయనగా వివాహమైన భార్య యొక్క పిల్లల కంటే, విడువబడిన దాని యొక్క పిల్లలు అధికమని, ప్రభువు చెప్పుచున్నాడు.

2 నీ గుడారము యొక్క స్థలమును విశాలపరచుము మరియు నీ నివాస స్థలముల యొక్క తెరలు వారు ముందుకు చాపునట్లు చేయుము, విడువవద్దు. నీ త్రాళ్ళను పొడిగించుము మరియు నీ స్టేకులను బలపరచుము.

3 ఏలయనగా నీకుడి వైపున మరియు నీఎడమ వైపున నీవు ముందుకురికెదవు మరియు నీ సంతానము అన్యులను స్వాస్థ్యముగా చేసుకొనెదరు మరియు పాడైన పట్టణములను నివాసముండునట్లు చేసెదరు.

4 భయపడకుము. ఏలయనగా నీవు సిగ్గుపడవు లేక నీవు అవమానమును పొందవు. ఏలయనగా నీవు అవమాన పరచబడవు. ఏలయనగా నీవు నీయౌవనపు సిగ్గును మరచిపోవుదువు, మరియు నీయౌవనపు నిందను జ్ఞాపకము చేసుకొనవు, మరియు ఇక ఏ మాత్రము నీవైధవ్యపు నిందను జ్ఞాపకము చేసుకొనవు.

5 ఏలయనగా నీ సృష్టికర్త, నీ భర్త, సైన్యముల కధిపతి ఆయన పేరు మరియు నీ విమోచకుడు,

ఇశ్రాయేలు యొక్క పరిశుద్ధుడు—సమస్తభూమి
యొక్క దేవుడని అతడు పిలువబడును.
6 ఏలయనగా నీవు తృణీకరింప బడినప్పుడు
విడువబడిన మరియు ఆత్మ యందు దుఃఖముతో-
నిండిన మరియు ఒక యౌవనపు భార్యయైన ఒక
స్త్రీవలే ప్రభువు నిన్ను పిలచి యున్నాడు.
7 ఏలయనగా ఒక స్వల్ప క్షణము, నేను నిన్ను
విడచియున్నాను. కానీ గొప్ప కనికరములతో,
నేను నిన్ను సమకూర్చెదను.
8 కొద్ది ఉగ్రత యందు, ఒక క్షణము నిమిత్తము
నా ముఖమును నీనుండి నేను దాచితిని. కానీ
నిత్య దయతో నీపైన నేను కనికరము కలిగి
యుందునని, నీ విమోచకుడైన ప్రభువు చెప్పు-
చున్నాడు.
9 ఏలయనగా ఇది, నాకు నోవహు కాలపు
జలముల వలే ఉన్నది. ఏలయనగా నోవహు కాలపు
జలములు ఇక ఏమాత్రము భూమిపైన రావని, నేను
ఒట్టు పెట్టుకొనినట్లే, నేను నీతో కోపముగా
ఉండనని, నేను ఒట్టు పెట్టుకొని యున్నాను.
10 ఏలయనగా పర్వతములు వెడలిపోవును
మరియు కొండలు తీసివేయబడును. కానీ నా
దయ నీనుండి వెడలిపోదు. లేక నా సమాధానము
యొక్క నిబంధన తీసివేయబడదని నీపైన
కనికరము కలిగిన ప్రభువు చెప్పుచున్నాడు.
11 ఓ బాధింపబడి, తుఫాను చేత కొట్టబడిన
మరియు ఆదరణ పొందని నీవు! ఇదిగో నేను, నీ
రాళ్ళను అందమైన రంగులతో వేసెదను మరియు
నీ పునాదులు నీలములతో వేసెదను.
12 మరియు నేను నీ కిటికీలను మణి-
మాణిక్యములతోను మరియు నీ గుమ్మములు
సూర్యకాంతములతో మరియు నీ సరిహద్దు-
లన్నియు ప్రశస్థరత్నములతో చేసెదను.
13 మరియు నీపిల్లలందరు, ప్రభువు చేత
ఉపదేశింప బడుదురు మరియు నీ పిల్లల యొక్క
సమాధానము గొప్పదిగా ఉండును.
14 నీతి యందు నీవు స్థాపించబడుదువు.
బాధింప బడుటకు మరియు భీతికి నీవు
దూరముగా ఉందువు. ఏలయనగా నీవు భయ-
పడవు. ఏలయనగా అది నీదగ్గరకురాదు.
15 ఇదిగో వారు, తప్పక నీకు వ్యతిరేకముగా
కలిసి సమకూడెదరు. కానీ నా వలన కాదు.
నీకు వ్యతిరేకముగా సమకూడు వారు నీ పక్ష-
మగుదురు.
16 ఇదిగో, అగ్నిలోని బొగ్గులను ఊది మరియు
తన పని నిమిత్తము ఒక పని ముట్టును ముందుకు
తెచ్చు కమ్మరిని నేను సృష్ఠించి యున్నాను. మరియు
నాశనము చేయుటకు పాడుచేయు వానిని, నేను
సృష్ఠించి యుంటిని.
17 నీకు వ్యతిరేకముగా చేయబడిన ఏ
ఆయుధము వర్థిల్లదు మరియు న్యాయమైన తీర్పు
నందు నీకు వ్యతిరేకముగా దోషారోపణచేయు
ప్రతి నాలుకను, నీవు ఖండించెదవు. ఇది ప్రభువు
సేవకుల యొక్క భాగమై యున్నది మరియు వారి
నీతి నన్ను బట్టియై యున్నదని, ప్రభువు చెప్పు-
చున్నాడు.

## అధ్యాయము 23

*యెషయా యొక్క మాటలను యేసు ఆమోదించును—ప్రవక్తలను వెదుకవలెనని అతడు జనులను ఆజ్ఞాపించును—పునరుత్థానమును గూర్చిన లేమనీయుడైన, సమూయేలు యొక్క మాటలు వారి వృత్తాంతములకు చేర్చబడును. సుమారు క్రీ. శ. 34. సం.*

మరియు ఇప్పుడు ఇదిగో, నేను మీతో చెప్పు-
చున్నాను. ఈ విషయములను మీరు వెదుక వలెను;
అవును మీరు ఈ విషయములను శ్రద్ధగా వెదుక-
వలెనని, నేను మీకు ఒక ఆజ్ఞను ఇచ్చుచున్నాను.
ఏలయనగా యెషయా యొక్క మాటలు గొప్పవి.
2 ఏలయనగా ఇశ్రాయేలు యొక్క వంశము వారైన
నా జనులను గూర్చిన అన్ని విషయములను,
అతడు నిజముగా పలికెను. కాబట్టి అన్యులకు
కూడ, అతడు పలుకుట అవసరమై యున్నది.
3 మరియు అతడు పలికిన మాటల ప్రకారము
కూడ, అతడు పలికిన సంగతులన్నియు ఉండెను;
మరియు ఉండును.
4 కాబట్టి నామాటలను శ్రద్ధగా వినుడి. నేను
మీకు చెప్పిన విషయములను వ్రాయుడి మరియు
తండ్రి యొక్క సమయము మరియు చిత్తమును
బట్టి అవిఅన్యుల ముందుకు వెళ్ళును.
5 మరియు ఎవడైనను నా మాటలను ఆలకించి

మరియు పశ్చాత్తాపము పొంది మరియు బాప్తీస్మము
పొందిన యెడల, అతడు రక్షింపబడును. ప్రవక్త-
లను వెదకుడి. ఏలయనగా ఈ విషయములను
గూర్చి సాక్ష్యమిచ్చిన వారు అనేకులుందురు.
6 మరియు ఇప్పుడు ఇది జరిగెను, యేసు ఈ
మాటలను చెప్పినప్పుడు, ఆయన తిరిగి వారితో
చెప్పెను; వారు పొందిన లేఖనములన్నిటినీ,
ఆయన వారికి వివరించిన తరువాత, ఆయన
వారితో చెప్పెను: ఇదిగో మీరు కలిగిలేని ఇతర
లేఖనములను, మీరు వ్రాయవలెనని నేను కోరు-
చున్నాను.
7 మరియు ఇది జరిగెను, ఆయన నీఫైతో చెప్పెను:
మీరు ఉంచిన వృత్తాంతమును ముందుకు తెమ్ము.
8 మరియు నీఫై వృత్తాంతములను ముందుకు
తెచ్చి మరియు ఆయన యెదుట ఉంచినప్పుడు,
ఆయన వాటిపైన తన కన్నులుంచెను మరియు
చెప్పెను.
9 నిశ్చయముగా, నేను మీతో చెప్పుచున్నాను.
తండ్రి తన నామమును, నాయందు మహిమ-
పరచు దినమున మృతులలో నుండి లేచి మరియు
అనేకులకు కనబడి మరియు వారికి పరిచర్య చేయు,
అనేక పరిశుద్ధులుండిరని ఈ జనులకు అతడు
సాక్ష్య మివ్వవలెనని, నా సేవకుడు లేమనీయుడైన,
సమూయేలును నేను ఆజ్ఞాపించితిని మరియు
ఆయన వారితో చెప్పెను: అది అట్లు కాదా?
10 మరియు అతని శిష్యులు ఆయనకు
జవాబిచ్చిరి మరియు చెప్పిరి: అవును, ప్రభువా
నీ మాటలను బట్టి సమూయేలు ప్రవచించెను;
మరియు అవన్నియు నెరవేరెను.
11 మరియు యేసు వారితో చెప్పెను: అనేక
పరిశుద్ధులు లేచి మరియు అనేకులకు కనబడి
మరియు వారికి పరిచర్య చేసిరని; ఈ విషయమును
మీరు వ్రాయకుండుట ఎట్లు జరిగినది?
12 మరియు ఇది జరిగెను, ఈ విషయము వ్రాయ-
బడలేదని నీఫై జ్ఞాపకము చేసుకొనెను.
13 మరియు ఇది జరిగెను, అది వ్రాయబడ-
వలెనని యేసు ఆజ్ఞాపించెను. కాబట్టి ఆయన
ఆజ్ఞాపించినట్లు అది వ్రాయబడెను.
14 మరియు ఇది జరిగెను, వారు వ్రాసిన
లేఖనములన్నిటినీ, యేసు వివరించినప్పుడు,
ఆయన వారికి వివరించిన విషయములను, వారు
బోధించవలెనని, ఆయన వారిని ఆజ్ఞాపించెను.

## అధ్యాయము 24

*రెండవరాకడ కొరకు ప్రభువు యొక్క దేవదూత మార్గమును సిద్ధ పరచును—క్రీస్తు తీర్పునందు కూర్చొనును—దశమ భాగములు మరియు అర్పణములు అర్పించవలెనని ఇశ్రాయేలు ఆజ్ఞాపించబడును—ఒక జ్ఞాపకార్థ గ్రంథము ఉంచబడును—మలాకి 3 పోల్చుము. సుమారు క్రీ. శ. 34. సం.*

మరియు ఇది జరిగెను, తండ్రి మలాకికి ఇచ్చిన,
ఆయన వారికి చెప్పబోవు మాటలను, వారు
వ్రాయవలెనని, ఆయన వారిని ఆజ్ఞాపించెను
మరియు ఇది జరిగెను, అవి వ్రాయబడినప్పుడు,
ఆయన వాటిని వివరించెను మరియు ఆయన
ఇట్లు చెప్పుచూ వారితో చెప్పిన మాటలు ఇవే:
ఈ విధముగా తండ్రి మలాకీతో చెప్పెను—
ఇదిగో నేను నా దూతను పంపెదను మరియు
అతడు నాయెదుట మార్గమును సిద్ధపరచును
మరియు మీరు వెదకుచున్న ప్రభువు తన
దేవాలయమునకు అకస్మాత్తుగా వచ్చును. మీరు
ఆనందించు ఆ నిబంధన యొక్క దూత కూడ.
ఇదిగో ఆయన వచ్చునని సైన్యముల కధిపతి
చెప్పుచున్నాడు.
2 కానీ, ఆయన రాకడ యొక్క దినము వరకు
ఎవడు నివసించును మరియు ఆయన ప్రత్యక్ష-
మైనప్పుడు, ఎవడు నిలువగలడు? ఏలయనగా
ఆయన ఒక కంసాలి యొక్క నిప్పు వలే మరియు
చాకలి వాని యొక్క సబ్బువలే ఉన్నాడు.
3 మరియు ఆయన ఒక కంసాలి మరియు వెండిని
శుద్ధి చేయు వానివలే కూర్చుండును మరియు
వారు ప్రభువునకు నీతి యందు ఒక అర్పణము
అర్పించునట్లు, ఆయన లేవి యొక్క కుమారులను
శుద్ధి చేయును మరియు బంగారము మరియు
వెండివలే శుద్ధి చేయును.
4 అప్పుడు యూదా మరియు యెరూషలేము
యొక్క అర్పణము పురాతన దినములలోవలే
మరియు మునుపటి సంవత్సరములలో వలే,
ప్రభువునకు ప్రీతికరముగా ఉండును.
5 మరియు నేను నీ దగ్గరకు తీర్పునకు వచ్చెదను
మరియు సోదెచెప్పువారికి వ్యతిరేకముగా మరియు
వ్యభిచారులకు వ్యతిరేకముగా మరియు అబద్ధముగా

ప్రమాణము చేయువారికి వ్యతిరేకముగా మరియు
అతని జీతమందు పనివానిని, విధవరాలిని,
మరియు తండ్రి లేని వారిని బాధించి, మరియు
పరదేశిని త్రిప్పి పంపివేసి, మరియు నాకు భయ-
పడని వారికి వ్యతిరేకముగా, నేను ఒక చురుకైన
సాక్షినైయుండెదనని, సైన్యముల కధిపతి చెప్పు-
చున్నాడు.
6 ఏలయనగా నేను ప్రభువును. నేను మారను.
కాబట్టి యాకోబు యొక్క కుమారులైన మీరు
నాశనము చేయబడరు.
7 మీ పితరుల యొక్క దినములనుండి కూడ,
మీరు నావిధుల నుండి దూరముగా వెళ్ళి ఉన్నారు
మరియు వాటిని పాటించ లేదు. నా యొద్దకు తిరిగి
రండి మరియు నేను మీ యొద్దకు తిరిగి వత్తునని
సైన్యముల కధిపతి చెప్పుచున్నాడు. కానీ మీరు
చెప్పుదురు: దేని యందు మేము తిరిగి రాగలము?
8 ఒక మనుష్యుడు దేవుని యొద్ద దొంగిలించునా?
అయినను మీరు నా యొద్ద దొంగిలించి యున్నారు.
కానీ మీరు చెప్పుదురు: దేనియందు మేము
నీయొద్ద దొంగిలించితిమి? దశమ భాగములందు
మరియు అర్పణములయందు.
9 మీరు ఒక శాపముతో శపించబడియున్నారు.
ఏలయనగా, మీరు ఈ సమస్త దేశము కూడ, నా
యొద్ద దొంగిలించియున్నారు.
10 నా ఇంటిలో ఆహారముండునట్లు, మీరందరు
గిడ్డంగి గృహములోనికి దశమ భాగములు తీసు-
కొని రండి మరియు నేను పరలోకము యొక్క
కిటికీలు మీకు తెరచి మరియు దాని చేర్చు-
కొనుటకు తగినంత స్థలము లేకుండునట్లు, మీకు
ఆశీర్వాదము కుమ్మరింతునేమో, ఇప్పుడు దీనిని
చేసి నన్ను శోధించుడని, సైన్యముల కధిపతి
చెప్పుచున్నాడు.
11 మరియు మీ నిమిత్తము మీ పంటను
తినివేయు పురుగులను నేను గద్దించెదను మరియు
అవి మీ భూమి యొక్క ఫలములను నాశనము
చేయవు. లేక మీ ద్రాక్షాచెట్లు పొలములందు
కాలమునకు ముందే ఫలమును రాల్చక
యుండునని, సైన్యముల కధిపతి చెప్పుచున్నాడు.
12 మరియు సమస్త జనములు మిమ్ములను
ధన్యులని పిలిచెదరు. ఏలయనగా మీరు ఒక
ఆనందకరమైన దేశముగా ఉందురని, సైన్యముల
కధిపతి చెప్పుచున్నాడు.
13 మీ మాటలు నాకు వ్యతిరేకముగా బలముగా
ఉన్నవని, ప్రభువు చెప్పుచున్నాడు. అయినను
మీరు చెప్పుదురు: మేము నీకు వ్యతిరేకముగా,
ఏమి చెప్పియున్నాము?
14 మీరు చెప్పియున్నారు: దేవుని సేవించుట
వ్యర్థమని మరియు మేము ఆయన విధులను
పాటించుట మరియు సైన్యముల కధిపతి యెదుట,
మేము దుఃఖా క్రాంతులుగా నడుచుట, ఏమి
ప్రయోజనము?
15 మరియు ఇప్పుడు, గర్విష్ఠులు ధన్యులనియు,
అవును దుర్మార్గము జరిగించు వారు పైకెత్త-
బడుదురని, అవును దేవుని శోధించు వారు కూడ,
విడుదల పొందుదురని, మేము పిలచెదము.
16 అప్పుడు ప్రభువునకు భయపడిన వారు
తరచుగా ఒకనితో నొకడు మాట్లాడెను మరియు
ప్రభువు ఆలకించెను మరియు వినెను మరియు
ప్రభువునకు భయపడిన మరియు ఆయన
నామమును తలంచిన వారి కొరకు, ఆయన
యెదుట ఒక జ్ఞాపకార్థ గ్రంథము వ్రాయబడెను.
17 మరియు నేను, నా ఆభరణములను
ఏర్పరుచుకొను ఆ దినమందు, వారు
నావారగుదురని, సైన్యముల కధిపతి చెప్పు-
చున్నాడు మరియు తనను సేవించు, తన స్వంత
కుమారుని ఒక మనుష్యుడు ప్రత్యేక పరుచునట్లు,
నేను వారిని ప్రత్యేక పరచెదను.
18 అప్పుడు మీరు తిరిగి వచ్చి మరియు నీతి-
మంతుల మరియు దుష్టుల మధ్య, దేవుని సేవించు
వాడు; మరియు ఆయనను సేవించన వాని మధ్య,
మంచి చెడ్డలను, వివేచించుదురు.

## అధ్యాయము 25

*రెండవ రాకడ సమయమున గర్విష్ఠులు మరియు దుష్టులు గడ్డివలే కాల్చబడుదురు—ఆ గొప్ప మరియు భయంకరమైన దినమునకు ముందు ఏలియా తిరిగి వచ్చును—మలాకి 4 పోల్చుము. సుమారు క్రీ. శ. 34. సం.*

ఏలయనగా! ఇదిగో, ఒక కొలిమివలే కాలునట్లు,
ఒక దినము వచ్చును. మరియు గర్విష్ఠులందరు,
అవును మరియు దుర్మార్గముగా చేయు వారందరూ,
గడ్డివలే ఉందురు మరియు వచ్చు దినము వారిని

కాల్చివేయునని, అది వేరు లేక కొమ్మను వారికి వదలదని, సైన్యముల కధిపతి చెప్పుచున్నాడు.
2 కానీ, నా నామమునకు భయపడు మీకు, నీతి యొక్క కుమారుడు తన రెక్కల యందు స్వస్థతతో లేచును మరియు శాలలోని దూడల వలే, మీరు ముందుకు వెళ్ళుదురు మరియు పైకి ఎదుగుదురు.
3 మరియు మీరు దుష్టులను క్రింద త్రొక్కి వేయుదురు. ఏలయనగా నేను దీనిని చేయు దినమున, మీ పాదముల అడుగు భాగముక్రింద వారు బూడిద వలే ఉందురని, సైన్యముల కధిపతి చెప్పుచున్నాడు.
4 నా సేవకుడైన మోషే యొక్క ధర్మశాస్త్రమును నేను అతనికి ఇశ్రాయేలీయులందరి కొరకు హోరేబు నందు ఆజ్ఞాపించిన కట్టడలను మరియు న్యాయ తీర్పులను మీరు జ్ఞాపకము చేసుకొనుడి.
5 ఇదిగో ప్రభువు యొక్క గొప్ప మరియు భయంకరమైన దినము యొక్క రాకడకు ముందే, నేను ప్రవక్తయైన ఏలియాను మీ యొద్దకు పంపెదను.
6 మరియు నేను వచ్చి మరియు ఒక శాపముతో భూమిని కొట్టకుండునట్లు, అతడు తండ్రుల యొక్క హృదయములను పిల్లల వైపు మరియు పిల్లల యొక్క హృదయములను వారి తండ్రుల వైపు త్రిప్పును.

## అధ్యాయము 26

*ఆది నుండి అంతము వరకు, అన్నివిషయములను, యేసు వివరించును—శిశువులు మరియు చిన్నపిల్లలు, వ్రాయబడలేని ఆశ్చర్యకరమైన విషయములను ఉచ్ఛరించుదురు—క్రీస్తు యొక్క సంఘమందున్న, వారు అన్ని వస్తువులను వారి మధ్య పంచుకొందురు. సుమారు క్రీ. శ. 34. సం.*

మరియు ఇప్పుడు ఇది జరిగెను, యేసు ఈ విషయములను చెప్పినప్పుడు, ఆయన వాటిని సమూహమునకు వివరించెను మరియు ఆయన వారికి అన్నిగొప్ప విషయములు మరియు చిన్నవి, రెంటినీ వివరించెను.
2 మరియు ఆయన చెప్పుచున్నాడు: మీరు కలిగియుండని ఈ లేఖనములను, నేను మీకు ఇవ్వవలెనని, తండ్రి నన్ను ఆజ్ఞాపించి-యున్నాడు. ఏలయనగా అవి భవిష్యత్ తరములకు ఇవ్వబడవలెననునది, ఆయన యందు జ్ఞానమై యుండెను.
3 మరియు ఆయన అన్నివిషయములను ఆదినుండి, ఆయన తన మహిమలో వచ్చు సమయము వరకు కూడ—అవును, మూల-పదార్థములు మిక్కిలి వేడితో కరగిపోయి మరియు భూమి ఒక గ్రంథపు చుట్టవలే చుట్టబడి మరియు ఆకాశములు మరియు భూమి గతించిపోవు వరకు కూడ, భూమి యొక్క ముఖము పైన జరుగు సంగతులన్నింటిని కూడ వివరించెను.
4 మరియు సమస్త జనులు మరియు సమస్త జాతులు మరియు సమస్త జనములు మరియు భాషలు అవిమంచివే కాని లేక చెడ్డవే గాని, వారి క్రియలను బట్టి, తీర్పుతీర్చబడుటకు దేవుని యెదుట నిలువబడు ఆ గొప్ప మరియు అంత్య-దినమునకు కూడ.
5 అవి మంచివైన యెడల, నిత్యజీవము యొక్క పునరుత్థానమునకు, మరియు అవి చెడ్డవైన యెడల, శిక్షావిధి యొక్క పునరుత్థానమునకు, లోకము ప్రారంభమగుటకు ముందున్న క్రీస్తు నందున్న కనికరము మరియు న్యాయము మరియు పరిశుద్ధతను బట్టి ఒకటి ఒక వైపున మరియు మరొకటి మరొక వైపున, రెండు సమాంతరముగా ఉండును.
6 మరియు ఇప్పుడు యేసు జనులకు నిజముగా బోధించిన సంగతుల యొక్క ఒక నూరవ భాగము కూడ, ఈ గ్రంథమందు వ్రాయబడ లేదు.
7 కానీ ఇదిగో, నీఫై యొక్క పలకలు, ఆయన జనులకు బోధించిన విషయముల యొక్క అధిక భాగమును కలిగియున్నవి.
8 మరియు ఆయన జనులకు బోధించిన విషయముల యొక్క ఒక చిన్నభాగమైన ఈ విషయములను, నేను వ్రాసి యున్నాను మరియు యేసు పలికిన మాటలను బట్టి వారు అన్యుల నుండి, ఈ జనుల యొద్దకు తిరిగి తేబడవలెనను ఉద్దేశము నిమిత్తము, నేను వాటిని వ్రాసి యుంటిని.
9 మరియు వారి విశ్వాసమును పరీక్షించుటకు, వారు దీనిని పొందినప్పుడు, మొదట వారు పొంది యుండుట అవసరము మరియు వారు

ఈ విషయములను విశ్వసించుట జరిగిన యెడల, అప్పుడు వారికి మరి గొప్ప విషయములు బయలు పరచబడును.
10 మరియు వారు ఈ విషయములను విశ్వసించ-
కుండుట జరిగిన యెడల, అప్పుడు వారి శిక్షావిధి నిమిత్తము మరి గొప్ప విషయములు వారి నుండి నిలిపివేయబడును.
11 ఇదిగో, నీఫై యొక్క పలకల పైన చెక్కబడిన వాటినన్నిటినీ, నేను వ్రాయనై యుంటిని. కాని ప్రభువు దానిని చేయకుండ నిషేధించి ఆపి ఇట్లు చెప్పెను: నేను నాజనుల యొక్క విశ్వాసమును పరీక్షించెదను.
12 కాబట్టి, ప్రభువు చేత నాకు ఆజ్ఞాపించబడిన విషయములను మోర్మన్ అను నేను వ్రాయు-
చున్నాను మరియు ఇప్పుడు మోర్మన్ అను నేను, నా మాటల యొక్క ముగింపును చేసెదను మరియు నేను ఆజ్ఞాపించబడిన విషయములను వ్రాయుటను కొనసాగించుచున్నాను.
13 కాబట్టి మూడు దినముల పాటు ప్రభువు నిజముగా జనులకు బోధించెనని మీరు చూడ-
వలెనని, నేను కోరుచున్నాను మరియు ఆ తరువాత ఆయన వారికి తరచుగా తనను చూపు కొనెను మరియు తరచుగా రొట్టె విరిచెను మరియు దానిని ఆశీర్వదించి మరియు దానిని వారి కిచ్చెను.
14 మరియు ఇది జరిగెను, చెప్పబడిన ఆ సమూహము యొక్క పిల్లలకు, ఆయన బోధించెను మరియు పరిచర్య చేసెను మరియు ఆయన వారి నాలుకలను వదులు చేసెను మరియు వారు తమ తండ్రులకు గొప్ప మరియు ఆశ్చర్యకరమైన విషయములను ఆయన బయలుపరచిన వాటి కంటే గొప్ప వాటిని, జనులు కూడ పలికిరి మరియు వారు మాట్లాడగలుగునట్లు ఆయన వారి నాలుకలను వదులు చేసెను.
15 మరియు ఇది జరిగెను, ఆయన పరలోకము-
లోనికి ఆరోహణుడైన తరువాత—ఆయన తనను వారికి చూపుకొనిన రెండవసారి మరియు తండ్రి యొద్దకు వెళ్ళి, వారి రోగులందరినీ మరియు వారి కుంటివారిని స్వస్థ పరచి, మరియు వారి యొక్క అంధుల కన్నులను తెరిచి, మరియు చెవిటి వారి యొక్క చెవులు వినునట్లు చేసి మరియు వారి మధ్య అన్నిరకములైన స్వస్థతలను చేసి, మరియు మృతులలో నుండి కూడ ఒక మనుష్యుని లేపి; మరియు వారికి తన శక్తిని చూపియుండి; మరియు తండ్రి యొద్దకు ఆరోహణుడయ్యెను.
16 ఇదిగో ఉదయమున ఇది జరిగెను, సమూహము తమను సమకూడి వచ్చిరి మరియు వారు ఈ పిల్లలు చూచి మరియు వినిన రెండును చేసిరి. అవును శిశువులు కూడ, వారి నోళ్ళను తెరచి మరియు ఆశ్చర్యకరమైన విషయములను పలికిరి, మరియు వారు పలికిన విషయములు ఏమనుష్యుడును వాటిని వ్రాయరాదని నిషేధించ-
బడినది.
17 మరియు ఇది జరిగెను, యేసు ఎన్నుకొనిన శిష్యులు ఆ సమయము నుండి వారి యొద్దకు వచ్చిన వారందరికి బాప్తిస్మమిచ్చుటకు మరియు బోధించుటకు మొదలు పెట్టిరి మరియు ఎంత-
మంది యేసు యొక్క నామమందు బాప్తిస్మము పొందిరో అందరు పరిశుద్ధాత్మతో నింపబడిరి.
18 మరియు వారిలో అనేకులు చెప్ప శక్యము-
కాని విషయములను చూచిరి మరియు వినిరి, అవి వ్రాయబడుట న్యాయము కాదు.
19 మరియు వారు బోధించిరి, మరియు ఒకని కొకడు పరిచర్య చేసుకొనిరి, మరియు వారు అన్ని విషయములు వారి మధ్య పంచుకొనిరి, ప్రతి మనుష్యుడు ఒకనితో నొకడు న్యాయముగా వ్యవహరించిరి.
20 మరియు ఇది జరిగెను, యేసు వారిని ఆజ్ఞాపించినట్లు గానే కూడ, వారు అన్ని విషయములను చేసిరి.
21 మరియు యేసు నామమందు బాప్తిస్మము పొందిన వారు క్రీస్తు యొక్క సంఘమని పిలువ-
బడిరి.

## అధ్యాయము 27

*సంఘము తన నామమున పిలువబడవలెనని యేసు వారిని ఆజ్ఞాపించును—ఆయన సేవ మరియు ప్రాయశ్చిత్తపు బలి ఆయన సువార్తలో-యుండెను—మనుష్యులు పరిశుద్ధాత్మచేత వారు పరిశుద్ధ పరచబడునట్లు పశ్చాత్తాపము పొంది మరియు బాప్తీస్మము పొందుటకు ఆజ్ఞాపించ-బడిరి—యేసు ఉన్నట్లే వారు కూడ ఉండవలెను. క్రీ. శ. 34—35. సం.*

మరియు ఇది జరిగెను, యేసు యొక్క శిష్యులు
ప్రయాణము చేయుచూ మరియు వారు విని
మరియు చూచిన రెండు విషయములను
బోధించుచూ, మరియు యేసు నామమున బాప్తీస్మ-
మిచ్చుచుండగా, ఇది జరిగెను, శిష్యులు సమకూడి
యుండిరి మరియు బలమైన ప్రార్థన మరియు
ఉపవాసమందు ఐక్యమై యుండిరి.
2 మరియు యేసు తనను వారికి తిరిగి
కనబరచుకొనెను. ఏలయనగా వారు ఆయన
నామమందు తండ్రికి ప్రార్థన చేయుచుండిరి
మరియు యేసు వచ్చి మరియు వారి మధ్య
నిలిచెను మరియు వారితో చెప్పెను: నేను మీకు,
ఏమి ఇవ్వవలెనని మీరు కోరుచున్నారు?
3 మరియు వారు ఆయనతో చెప్పిరి: ప్రభువా ఈ
సంఘమును, మేము ఏ నామమున పిలువ
వలెనో, దయచేసి నీవు మాకు చెప్పవలెనని,
మేము కోరుచున్నాము. ఏలయనగా ఈ
విషయమును గూర్చి జనుల మధ్య వివాదము-
లుండెను.
4 మరియు ప్రభువు వారితో చెప్పెను:
నిశ్చయముగా, నిశ్చయముగా, నేను చెప్పు-
చున్నాను. ఈ విషయమును గూర్చి జనులు
సణుగుట మరియు వాదములెందుకు?
5 నా నామమైన క్రీస్తు యొక్క నామమును మీరు,
మీ పైన తీసుకొన వలెనని చెప్పు లేఖనములను
మీరు చదువ లేదా? ఏలయనగా, ఈ నామముననే
మీరు అంత్యదినమున పిలువ బడుదురు.
6 మరియు నా నామమును తనపైన తీసుకొని
మరియు అంతము వరకు స్థిరముగా నిలుచి
యుండు వాడు, అంత్యదినమున రక్షించ బడును.
7 కాబట్టి మీరు దేనిని చేసినను, మీరు దానిని నా
నామమున చేయవలెను. కాబట్టి మీరు సంఘమును
నా నామమున పిలువ వలెను మరియు ఆయన
నా నిమిత్తము సంఘమును దీవించునట్లు, మీరు
తండ్రికి నా నామమున ప్రార్థన చేయుదురు.
8 మరియు అది నా నామమున పిలువబడని
యెడల, అది నా సంఘమెట్లగును? ఏలయనగా
ఒక సంఘము మోషే యొక్క నామమున పిలువ-
బడిన యెడల, అప్పుడు అది మోషే యొక్క
సంఘమగును. లేక అది ఒక మనుష్యుని యొక్క
నామమున పిలువబడిన యెడల, అది ఒక
మనుష్యుని యొక్క సంఘమగును. కానీ అది
నా నామమున పిలువబడిన యెడల, వారు నా
సువార్తపైన కట్టబడిన యెడల, అప్పుడు అది
నా సంఘమగును.
9 నిశ్చయముగా, నేను చెప్పుచున్నాను. మీరు
నా సువార్తపైన కట్టబడి యున్నారు. కాబట్టి,
ఏవిషయములను అడిగినను, మీరు నా నామమున
అడుగుడి. కాబట్టి సంఘము నిమిత్తము మీరు
తండ్రికి ప్రార్థన చేసిన యెడల, అది నా నామ-
మందైన యెడల, తండ్రి మిమ్ములను వినును.
10 మరియు సంఘము నా సువార్తపైన కట్ట-
బడినయెడల, అప్పుడు తండ్రి తన స్వక్రియలను
దాని యందు చూపును.
11 కానీ అది నా సువార్తపైన కట్టబడని యెడల,
మరియు మనుష్యుల యొక్క క్రియల పైన, లేక
అపవాది యొక్క క్రియల పైన కట్టబడిన,
నిశ్చయముగా నేను మీతో చెప్పుచున్నాను. వారి
క్రియలయందు కొంత కాలము వారు సంతోషము
కలిగి యుందురు మరియు త్వరలోనే అంతము
వచ్చును మరియు వారు నరికి వేయబడి మరియు
అగ్నిలో పడవేయబడుదురు. అక్కడ నుండి తిరిగి
వచ్చుటలేదు.
12 ఏలయనగా వారి క్రియలు వారిని
వెంబడించును. ఏలయనగా వారి క్రియలను బట్టి
వారు నరికి వేయబడియున్నారు. కాబట్టి నేను
మీకు చెప్పిన విషయములను జ్ఞాపకముంచు
కొనుడి.
13 ఇదిగో నేను మీకు నా సువార్తను ఇచ్చి-
యున్నాను మరియు నేను మీకు ఇచ్చిన సువార్త
ఇదే— తండ్రి నన్ను పంపెను, కాబట్టి నా తండ్రి
చిత్తమును జరిగించుటకు, నేను లోకము లోనికి
వచ్చి యున్నాను.
14 మరియు నేను సిలువపైన పైకెత్తబడునట్లు
నా తండ్రి నన్ను పంపియున్నాడు: మరియు
నేను మనుష్యులందరినీ నా వైపు ఆకర్షించు
కొనునట్లు, నేను సిలువపైన పైకెత్తబడిన తరువాత
మనుష్యులచేత నేను పైకెత్తబడినట్టుగానే, అవి
మంచివేగానీ, లేక చెడ్డవేగానీ వారి క్రియలను
బట్టి, తీర్పు తీర్చబడుటకు నా యెదుట నిలువ
బడుటకు, మనుష్యులు తండ్రి చేత పైకెత్తబడ-
వలెను.
15 మరియు ఈ హేతువు నిమిత్తము, నేను పైకెత్త
బడితిని. కాబట్టి వారి క్రియలను బట్టి, వారికి తీర్పు

తీర్చబడునట్లు తండ్రి యొక్క శక్తిని బట్టి, నేను మనుష్యులందరిని నా వైపు ఆకర్షించు కొందును.

16 మరియు ఇది జరుగును, పశ్చాత్తాపము పొంది మరియు నా నామమున బాప్తీస్మము పొందువాడు నింపబడి, మరియు అతడు అంతము వరకు స్థిరముగానున్న యెడల, ఇదిగో నేను లోకమునకు తీర్పు తీర్చుటకు నిలువబడు దినమున, అతనిని నా తండ్రి యెదుట, నేను నిర్దోషిగా యెంచెదను.

17 మరియు అంతము వరకు స్థిరముగా లేని వాడే నరికి వేయబడి మరియు అగ్నిలో పడవేయబడు వాడు. తండ్రి యొక్క న్యాయమును బట్టి అక్కడ నుండి ఇక ఏమాత్రము తిరిగి వచ్చుట లేదు.

18 మరియు మనుష్యుల యొక్క సంతానమునకు, ఆయన ఇచ్చిన వాక్యము ఇదే మరియు ఈ హేతువు నిమిత్తము, ఆయన ఇచ్చిన మాటలను, ఆయన నెరవేర్చెను మరియు ఆయన అబద్ధమాడడు, కానీ తన మాటలను నెరవేర్చును.

19 మరియు అపరిశుద్ధమైన ఏవస్తువు ఆయన రాజ్యములోనికి ప్రవేశించదు. కావున వారి విశ్వాసమును బట్టి మరియు వారి సమస్త పాపముల విషయమై పశ్చాత్తాపము మరియు అంతము వరకున్న వారి విశ్వాస్యతను బట్టి, నా రక్తమందు వారి వస్త్రములను కడుగుకొనిన వారు తప్ప, ఏదియు ఆయన విశ్రాంతిలోనికి ప్రవేశించదు.

20 ఇప్పుడు ఆజ్ఞ ఇదే: అంత్యదినమున మీరు నా యెదుట మచ్చలేక యుండునట్లు, మీరు పరిశుద్ధాత్మను పొందుట ద్వారా, పరిశుద్ధ పరచబడునట్లు భూమి యొక్క సమస్త అంచులైన మీరు పశ్చాత్తాపము పొందుడి మరియు నా యొద్దకు రండి మరియు నా నామమున బాప్తీస్మము పొందుడి.

21 నిశ్చయముగా, నిశ్చయముగా, నేను మీతో చెప్పుచున్నాను. ఇదే నా సువార్త: మరియు నా సంఘములో మీరు చేయవలసిన విషయములను మీరు ఎరిగియున్నారు. ఏలయనగా నేను చేయగా మీరు చూచిన పనులను మీరు కూడ చేయవలెను. ఏలయనగా నేను చేయుట మీరు చూచిన దానిని కూడ, మీరు చేయవలెను.

22 కాబట్టి, మీరు ఈ విషయములను చేసిన యెడల, మీరు ధన్యులు. ఏలయనగా మీరు అంత్య దినమున పైకి లేపబడుదురు.

23 నిషేధించబడిన వాటిని తప్ప, మీరు చూచి మరియు వినిన విషయములను వ్రాయుడి.

24 ముందుండిన వాటిని గూర్చి వ్రాయబడినట్టు కూడ ఉండ బోవు, ఈ జనుల యొక్క క్రియలను వ్రాయుము.

25 ఏలయనగా ఇదిగో, వ్రాయబడిన మరియు వ్రాయబోవు గ్రంథముల నుండి ఈ జనులు తీర్పు తీర్చబడుదురు. ఏలయనగా, వాటి ద్వారా వారి క్రియలు మనుష్యులకు తెలియబడును.

26 మరియు ఇదిగో, అన్నివిషయములు తండ్రి వలన వ్రాయబడినవి. కాబట్టి వ్రాయబోవు గ్రంథములలో నుండి లోకమునకు తీర్పు తీర్చబడును.

27 మరియు నేను మీకు ఇవ్వబోవు న్యాయమైన తీర్పును బట్టి, మీరు ఈ జనుల యొక్క న్యాయాధిపతులుగా ఉందురని, మీరు ఎరుగరా. కాబట్టి మీరు ఏవిధమైన మనుష్యులై యుండవలెను? నేను ఉన్నట్లుగానే కూడ, అని నిశ్చయముగా నేను చెప్పుచున్నాను.

28 మరియు ఇప్పుడు నేను తండ్రి యొద్దకు వెళ్ళుచున్నాను మరియు నిశ్చయముగా నేను చెప్పుచున్నాను. నా నామమున తండ్రిని మీరు అడుగు ఏ వస్తువులైనను, మీకు అనుగ్రహింప బడును.

29 కాబట్టి అడుగుడి మరియు మీరు పొందుదురు. తట్టుడి అది మీకు తెరువబడును. ఏలయనగా అడుగు ప్రతివాడు పొందును మరియు తట్టు ప్రతివానికి అది తెరువబడును.

30 మరియు ఇప్పుడు ఇదిగో, మిమ్ములను మరియు ఈ తరమును బట్టి కూడ, నా సంతోషము సంపూర్ణమగు వరకు గొప్పదాయెను. అవును మరియు మిమ్ములను మరియు ఈ తరమును బట్టి తండ్రి కూడ, మరియు సమస్త పరిశుద్ధ దేవదూతలు కూడ, ఆనందింతురు. ఏలయనగా వారిలో ఒక్కడును తప్పిపోలేదు.

31 ఇదిగో మీరు గ్రహించవలెనని నేను కోరుచున్నాను. ఏలయనగా ఈతరములో, ఇప్పుడు జీవించియున్న వారని నా అర్థము మరియు వారిలో ఎవడును తప్పిపోలేదు మరియు వారి యందు నేను సంతోషము యొక్క సంపూర్ణతను కలిగియున్నాను.

32 కానీ ఇదిగో, ఈతరము నుండి నాలుగవ

తరమును బట్టి, నేను దుఃఖించుచున్నాను.
ఏలయనగా వారు నాశనపుత్రునివలే అతని చేత
బందీలుగాకూడ కొనిపోబడిరి. ఏలయనగా, వెండి
కొరకు మరియు బంగారము కొరకు మరియు
చిమ్మెట తినివేయు, మరియు దొంగలు కన్నము
వేసి మరియు దొంగిలించు దాని కొరకు, వారు
నన్ను అమ్మివేతురు మరియు ఆదినమందు వారి
క్రియలను వారి స్వంత తలలపైన త్రిప్పుటలో
నేను వారిని కూడ, దర్శించెదను.
33 మరియు ఇది జరిగెను, యేసు ఈ మాటలను
ముగించినప్పుడు, ఆయన తన శిష్యులకు
చెప్పెను: మీరు ఇరుకు మార్గమందు ప్రవేశించుడి.
ఏలయనగా జీవమునకు నడిపించు ద్వారము
ఇరుకుగాను మరియు ఆ దారి సంకుచితముగాను
మరియు దానిని కనుగొను వారు కొందరే
ఉందురు. కానీ మరణమునకు నడిపించు ద్వారము
వెడల్పుగాను మరియు ఆ దారి విశాలముగాను
మరియు ఏ మనుష్యుడును పనిచేయలేని రాత్రి
వచ్చు వరకు, దాని యందు ప్రయాణము చేయు
వారు అనేకులు ఉందురు.

## అధ్యాయము 28

*పంద్రెండుగురిలోని తొమ్మండుగురు వారు మరణించి నప్పుడు క్రీస్తు యొక్క రాజ్యములో ఒక స్వాస్థ్యము కోరుదురు మరియు వాగ్దానము చేయబడుదురు—యేసు తిరిగి వచ్చువరకు భూమిపైన నిలచునట్లు ముగ్గురు నీఫైయులు కోరుదురు మరియు మరణముపైన అధికారమును పొందుదురు—వారు మార్పు చేయబడుదురు మరియు ఉచ్ఛరింప న్యాయము కాని విషయములను చూచెదరు మరియు ఇప్పుడు వారు మనుష్యుల మధ్య పరిచర్య చేయుచున్నారు. సుమారు క్రీ. శ. 34—35. సం.*

మరియు ఇది జరిగెను, యేసు ఈమాటలను చెప్పి-
నప్పుడు, ఆయన తన శిష్యులతో, ఒకని తరువాత
ఒకనితో మాట్లాడి వారితో చెప్పెను: నేను తండ్రి
యొద్దకు వెళ్ళిపోయిన తరువాత నా నుండి మీరు
ఏమి కోరుచున్నారు?
2 మరియు ముగ్గురు తప్ప, వారందరు ఇట్లు
చెప్పుచూ పలికిరి: మేము మనుష్యుని యొక్క
ఆయుష్షు వరకు జీవించి, నీవు మమ్ములను పిలిచిన
ఆ మా పరిచర్య ముగిసిన తరువాత, మేము
వేగముగా నీ రాజ్యములో నీ యొద్దకు రావలెనని
మేము కోరుచున్నాము.
3 మరియు ఆయన వారితో చెప్పెను: మీరు
నానుండి దీనిని కోరి యున్నారు, కాబట్టి మీరు
ధన్యులు. కాబట్టి మీరు డెబ్బది రెండు
సంవత్సరముల వృద్ధులైనప్పుడు, మీరు నా
రాజ్యములో నా యొద్దకు వచ్చెదరు మరియు
నాతో మీరు విశ్రాంతి కనుగొనెదరు.
4 మరియు ఆయన వారితో చెప్పిన తరువాత,
ఆయన ఆ ముగ్గురి వైపు తనను త్రిప్పుకొనెను
మరియు వారితో చెప్పెను: నేను తండ్రి యొద్దకు
వెళ్ళిపోయినప్పుడు నేను మీకొరకు చేయుటకు,
మీరేమి కోరుచున్నారు?
5 మరియు వారు తమ హృదయములందు
దుఃఖించిరి. ఏలయనగా వారు కోరిన దానిని,
ఆయనకు చెప్పుటకు, వారు ధైర్యము చేయలేదు.
6 మరియు ఆయన వారితో చెప్పెను: ఇదిగో
నేను మీ ఆలోచనలను ఎరుగుదును మరియు
యూదుల చేత నేను ఎత్తబడుటకు ముందు, నా
పరిచర్యలో నాతో ఉన్న నా ప్రియుడు యోహాను,
నన్ను కోరిన దానిని, మీరు కోరియున్నారు.
7 కాబట్టి మీరు అధిక ధన్యులు. ఏలయనగా
మీరెన్నడును మరణమును రుచి చూడరు. కానీ
నేను పరలోకము యొక్క శక్తులతో మహిమలో
వచ్చునప్పుడు తండ్రి యొక్క చిత్తమును బట్టి
సమస్త సంగతులు నెరవేర్చు వరకు కూడ
మనుష్యుల యొక్క సంతానము కొరకు తండ్రి
యొక్క కార్యములనన్నీటిని చూచుటకు మీరు
జీవించెదరు.
8 మరియు మీరు మరణము యొక్క బాధలను
ఎన్నడును అనుభవించరు. కానీ నా మహిమలో
నేను వచ్చునప్పుడు, మీరు ఒక రెప్పపాటులో
క్షయత నుంచి అక్షయతకు మారిపోవుదురు
మరియు అప్పుడు మీరు నాతండ్రి యొక్క
రాజ్యములో ఆశీర్వదింపబడుదురు.
9 మరియు తిరిగి మీరు శరీరములో నివసించు-
చుండగా మీరు బాధ, లేక లోకము యొక్క
పాపముల కొరకు తప్ప, దుఃఖము లేక యుందురు
మరియు ఇదంతయు మీరు నన్ను కోరిన దానిని
బట్టియే నేను చేయుదును. ఏలయనగా లోకము

నిలిచి యుండగానే మీరు మనుష్యుల యొక్క
ఆత్మలను నా యొద్దకు తేవలెనని మీరు కోరి-
యున్నారు.
10 మరియు ఈ హేతువు చేత మీరు సంతోషము
యొక్క సంపూర్ణతను కలిగి యుండెదరు
మరియు మీరు నా తండ్రి యొక్క రాజ్యమందు
కూర్చుందురు. అవును, తండ్రి నాకు సంతోషము
యొక్క సంపూర్ణతను ఇచ్చినట్టుగానే కూడ, మీ
సంతోషము సంపూర్ణమగును మరియు మీరు
నావలెనే కూడ ఉండెదరు మరియు నేను తండ్రి-
వలేకూడ ఉన్నాను మరియు తండ్రి మరియు నేను
ఏకమై యున్నాము.
11 మరియు పరిశుద్ధాత్మ, తండ్రి మరియు
నన్ను గూర్చిన సాక్ష్య మిత్తురు మరియు నన్ను
బట్టి తండ్రి మనుష్యుల యొక్క సంతానమునకు
పరిశుద్ధాత్మ నిచ్చును.
12 మరియు ఇది జరిగెను, యేసు ఈ మాటలు
చెప్పినప్పుడు, నిలిచియుండు ముగ్గురు తప్ప,
వారిలో ప్రతి ఒక్కని ఆయన తన వ్రేలితో ముట్టెను
మరియు అప్పుడు ఆయన వెడలి పోయెను.
13 మరియు ఇదిగో, పరలోకములు తెరువబడెను
మరియు వారు పరలోకము లోనికి ఎత్తికొని
పోబడిరి మరియు చెప్ప శక్యముకాని విషయము-
లను చూచిరి మరియు వినిరి.
14 మరియు వారు ఉచ్చరించరాదని, అది వారికి
నిషేధింపబడెను. లేక వారు చూచి మరియు వినిన
విషయములను వారు ఉచ్ఛరించునట్టు, వారికి శక్తి
ఇవ్వబడలేదు.
15 మరియు వారు శరీరమందు ఉండిరో లేక
శరీరము బయటనో, వారు చెప్పలేకపోయిరి.
ఏలయనగా దేవుని యొక్క విషయములను
చూడగలుగునట్లు వారు మాంసము యొక్క ఈ
శరీరము నుండి, ఒక అక్షయమైన స్థితి లోనికి
మార్పు చెందిరని అది వారికి, వారి యొక్క
రుపాంతరము వలే అనిపించెను.
16 కానీ ఇది జరిగెను, వారు భూమి యొక్క
ముఖముపైన తిరిగి పరిచర్య జరిగించిరి. అయి-
నప్పటికినీ పరలోకమందు వారికి ఇవ్వబడిన
ఆజ్ఞను బట్టి, వారు వినిన మరియు చూచిన
విషయములతో, వారు పరిచర్య చేయలేదు.
17 మరియు ఇప్పుడు వారి రూపాంతరపు దినము
నుండి, వారు క్షయులో లేక అక్షయులో నేనెరుగను.
18 కానీ ఇవ్వబడిన వృత్తాంతమును బట్టి, ఇంత
మట్టుకు నేనెరుగుదును—వారు భూమి యొక్క
ముఖముపైన జనులందరికి పరిచర్య చేయుచూ,
వారి బోధ యందు విశ్వసించిన వారందరికి
బాప్తీస్మమిచ్చుచూ, సంఘమును ఐక్యపరచుచూ,
ముందుకు వెళ్ళిరి మరియు బాప్తీస్మము పొందిన
వారందరు పరిశుద్ధాత్మను పొందిరి.
19 మరియు వారు సంఘమునకు చెందని
వారి చేత, చెరసాలలో పడవేయబడిరి మరియు
చెరసాలలు వారిని పట్టలేక పోయెను. ఏలయనగా
అవి రెండుగా చీలిపోయెను.
20 మరియు వారు భూమిలోనికి పడవేయబడిరి.
కానీ, వారు భూమిని దేవుని వాక్యముతో కొట్టిరి.
ఎంతయనగా ఆయన శక్తి ద్వారా వారు భూమి
యొక్క లోతులలో నుండి విడిపింపబడిరి మరియు
కాబట్టి, వారిని పట్టుటకు తగినంత గోతులను
వారు త్రవ్వలేకపోయిరి.
21 మరియు వారు మూడు మార్లు ఒక కొలిమి-
లోనికి పడవేయబడిరి మరియు ఎట్టి హానిని
పొందలేదు.
22 మరియు రెండు మార్లు వారు అడవి
మృగముల యొక్క గృహములో పడవేయబడిరి
మరియు ఇదిగో వారు, అడవి మృగములతో ఒక
చిన్న పిల్లవాడు, ఒక పాలుత్రాగు గొఱ్ఱెపిల్లతోవలే
ఆడుకొనిరి మరియు ఏ హాని పొందలేదు.
23 మరియు ఇది జరిగెను, ఆ విధముగా
వారు నీఫై యొక్క జనులందరి మధ్య ముందుకు
వెళ్ళిరి మరియు దేశము యొక్క ముఖమంతటి
పైన, జనులందరికీ క్రీస్తు యొక్క సువార్తను
బోధించిరి మరియు వారు ప్రభువునకు పరివర్తన
పొందిరి మరియు క్రీస్తు యొక్క సంఘమునకు
ఐక్యమైయ్యేరి మరియు ఆ విధముగా యేసు యొక్క
మాట ప్రకారము, ఆ తరము యొక్క జనులు
ఆశీర్వదింపబడిరి.
24 మరియు ఇప్పుడు మోర్మన్ అను నేను, ఒక
కాలము నిమిత్తము ఈ విషయములను గూర్చి
మాట్లాడుట యొక్క ముగింపును చేసెదను.
25 ఇదిగో, ఎవరు ఎన్నడును మరణమును రుచి
చూడరో, వారి యొక్క పేర్లను నేను వ్రాయబోతిని.
కాని ప్రభువు నన్ను వారించెను. కాబట్టి నేను
వాటిని వ్రాయుట లేదు. ఏలయనగా అవి లోకము-
నుండి దాయబడినవి.

26 కానీ ఇదిగో, నేను వారిని చూచి యున్నాను మరియు వారునాకు పరిచర్య చేసిరి.

27 మరియు ఇదిగో, వారు అన్యుల మధ్య ఉందురు, మరియు అన్యులు వారిని ఎరుగక యుందురు.

28 వారు యూదుల మధ్య కూడ ఉందురు, మరియు యూదులు వారి నెరుగక యుందురు.

29 మరియు ఇది జరుగును, వారు ఇశ్రాయేలు యొక్క చెదరిపోయిన గోత్రములన్నిటికి మరియు సమస్త జనములు, జాతులు, భాషలు మరియు జనులకు, వారి కోరిక నెరవేరునట్లు మరియు వారి యందున్నదేవుని యొక్క ఒప్పింప జేయు శక్తిని బట్టి కూడ, పరిచర్య చేసి మరియు వారిలో నుండి అనేక ఆత్మలను యేసునకు తెచ్చుటకు, ప్రభువు తన జ్ఞానమందు సరియని చూచునప్పుడు.

30 మరియు వారు దేవుని యొక్క దూతలై యున్నారు మరియు వారు తండ్రికి, యేసు యొక్క నామమందు ప్రార్థన చేసిన యెడల, అది వారికి మంచిదని అనిపించు, ఏ మనుష్యునికైనను వారు తమ్మును చూపుకొనగలరు.

31 కాబట్టి, క్రీస్తు యొక్క తీర్పు సింహాసనము యెదుట జనులందరు తప్పక నిలువబడు, ఆ గొప్ప మరియు రాబోవు దినమునకు ముందు, గొప్ప మరియు ఆశ్చర్యకరమైన క్రియలు వారి చేత చేయబడును.

32 అవును ఆ తీర్పు దినమునకు ముందు, అన్యుల మధ్య కూడ వారి చేత చేయబడిన, ఒక గొప్ప మరియు ఆశ్చర్యకరమైన క్రియ ఉండును.

33 మరియు క్రీస్తు యొక్క ఆశ్చర్యకరమైన క్రియలన్నిటి యొక్క ఒక వృత్తాంతమును ఇచ్చు లేఖనములన్నిటినీ, మీరు కలిగియుండిన యెడల, క్రీస్తు యొక్క మాటలను బట్టి మీరు ఈ సంగతులు తప్పక రావలెనని మీరు ఎరుగుదురు.

34 మరియు యేసు యొక్క మాటలను ఆలకించని వానికి మరియు ఆయన వారిని ఎన్నుకొని మరియు వారి మధ్య పంపిన వారికి కూడ ఆపద. ఏలయనగా యేసు యొక్క మాటలను మరియు ఆయన పంపిన వారి యొక్క మాటలను అంగీకరించని వాడు, ఆయనను అంగీకరించడు మరియు ఆయన అంత్యదినమున వారిని అంగీకరించడు.

35 మరియు వారు పుట్టియుండక పోవుట వారికి మేలై యుండును. ఏలయనగా దాని ద్వారా రక్షణ వచ్చునట్లు, మనుష్యుల యొక్క పాదముల క్రింద త్రొక్కి వేయబడి నొప్పించబడిన ఒక దేవుని యొక్క న్యాయమును తప్పించు కొనగలరని, మీరు తలంచుచున్నారా?

36 మరియు ఇప్పుడు ఇదిగో, ప్రభువు ఎన్నుకొనిన వారిని, అవును పరలోకముల లోనికి ఎత్తికొని పోబడిన ముగ్గురిని గూర్చి కూడ, నేను చెప్పినట్టుగా వారు క్షయత నుండి అక్షయతకు శుద్ధి చేయబడిరేమో, నాకు తెలియదు.

37 కానీ ఇదిగో, నేను వ్రాసినప్పటి నుండి నేను ప్రభువు నుండి విచారణ చేసి యుంటిని మరియు వారి శరీరములపైన ఒక మార్పు ఉండుట అవసరమని, లేని యెడల వారు మరణమును రుచి చూచుట అవసరమని, ఆయన నాకు దానిని విశదపరచెను.

38 కాబట్టి, వారు మరణమును రుచి చూడ రాదని, అది లోకము యొక్క పాపముల కొరకు తప్ప, వారు బాధ లేక దుఃఖము అనుభవించరాదని, వారి శరీరములపైన ఒక మార్పు చేయబడెను.

39 ఇప్పుడు ఈ మార్పు అంత్య దినమున జరుగు దానికి సమానము కాదు. కానీ వారిపైన ఒక మార్పు చేయబడెను. ఎంతయనగా, అతడు వారిని శోధించగలుగునట్లు సాతాను వారిపైన ఏ శక్తిని లేక యుండెను మరియు భూమి యొక్క శక్తులు వారిని పట్టు కొనలేక యుండునట్లు, వారు శరీరమందు పరిశుద్ధులుగా ఉండునట్లు, పరిశుద్ధ పరచబడిరి.

40 మరియు ఈ స్థితియందు వారు క్రీస్తు యొక్క తీర్పుదినము వరకు నిలిచియుండవలెను మరియు ఆ దినమున వారు, ఒక గొప్పమార్పును పొందవలసి, ఇక ఏమాత్రము బయటికి వెళ్ళక పరలోకములందు నిత్యము దేవునితో నివసించుటకు, తండ్రి యొక్క రాజ్యము లోనికి చేర్చుకొనబడవలసి యున్నది.

---

## అధ్యాయము 29

*మోర్మన్ యొక్క గ్రంథము యొక్క రాకడ ప్రభువు ఇశ్రాయేలును సమకూర్చుటకు మరియు తన నిబంధనలను నెరవేర్చుటకు మొదలు పెట్టి*

*యున్నాడని అది ఒక సూచన—ఆయన కడవరి*
*దినపు బయల్పాటులు మరియు వరములను*
*తిరస్కరించిన వారు శాపగ్రస్థులగుదురు. సుమారు*
*క్రీ. శ. 34—35. సం.*

మరియు ఇప్పుడు ఇదిగో, ఆయన మాట
ప్రకారము, ఈమాటలు అన్యుల యొద్దకు వచ్చుట,
ప్రభువు తన జ్ఞానమందు సరియని చూచు-
నప్పుడు, అప్పుడు వారి స్వాస్థ్యమైన దేశములకు
వారి పునఃస్థాపనను గూర్చి ఇశ్రాయేలు యొక్క
సంతానముతో తండ్రి చేసిన నిబంధన అప్పుడే
నెరవేర్చబడుట మొదలాయెనని మీరు తెలుసు-
కొనవలెనని, నేను మీతో చెప్పుచున్నాను.
2 మరియు పరిశుద్ధ ప్రవక్తలచేత పలుకబడిన
ప్రభువు యొక్క మాటలు నెరవేర్చబడునని, మీరు
తెలుసుకొనవలెను మరియు ఇశ్రాయేలు యొక్క
సంతానము యొద్దకు ప్రభువు తన రాకను
ఆలస్యము చేయునని, మీరు చెప్పనవసరము
లేదు.
3 మరియు చెప్పబడిన మాటలు వ్యర్థమని
మీరు మీహృదయముల యందు ఊహించవలసిన
అవసరము లేదు. ఏలయనగా ఇదిగో ఇశ్రాయేలు
యొక్క వంశము వారైన తన జనులతో ఆయన
చేసిన ఆయన నిబంధనను, ప్రభువు జ్ఞాపకము
చేసుకొనును.
4 మరియు ఈ మాటలు మీమధ్య ముందుకు
వచ్చుటను మీరు చూచినప్పుడు మీరు ఇక
ఏ మాత్రము ప్రభువు యొక్క కార్యములను
నిర్లక్ష్యముగా నిరాకరించవలసిన అవసరము
లేదు. ఏలయనగా ఆయన న్యాయము యొక్క
ఖడ్గము ఆయన కుడిచేతిలోఉన్నది మరియు
ఇదిగో, ఆ దినమున మీరు ఆయన కార్యములను
నిర్లక్ష్యముగా నిరాకరించిన యెడల, అది త్వరగా
మిమ్ములను తరిమి పట్టుకొనునట్లు, ఆయన
చేయును.
5 ప్రభువు యొక్క కార్యములను నిర్లక్ష్యముగా
నిరాకరించు వానికి ఆపద. అవును, క్రీస్తును
మరియు ఆయన కార్యములను తిరస్కరించు
వానికి ఆపద.
6 అవును ప్రభువు యొక్క బయల్పాటులను
తిరస్కరించు వానికి మరియు ప్రభువు ఇక ఏ
మాత్రము బయల్పాటు ద్వారా లేక ప్రవచనము
ద్వారా లేక వరముల ద్వారా లేక భాషల ద్వారా లేక
స్వస్థతల ద్వారా లేక పరిశుద్ధాత్మ యొక్క శక్తి
ద్వారా పని చేయడని చెప్పు వానికి ఆపద.
7 అవును, మరియు ఆదినమున లాభము
పొందుటకు యేసు క్రీస్తు ద్వారా ఏ అద్భుతము
చేయబడదని చెప్పు వానికి ఆపద. ఏలయనగా
దీనిని చేయువాడు నాశనపుత్రునివలే అగును.
ఏలయనగా క్రీస్తు యొక్క వాక్యము ప్రకారము
అతని కొరకు ఎట్టి కనికరము ఉండదు.
8 అవును, మరియు యూదులు లేక ఇశ్రాయేలు
వంశము వారి యొక్క శేషములో ఎవరిని గూర్చి
యైనను మీరు ఇక ఏమాత్రము బుసకొట్టి లేక
నిర్లక్ష్యముగా నిరాకరించి లేక ఎగతాళి చేయ-
నవసరము లేదు. ఏలయనగా ఇదిగో, ప్రభువు
వారితో తన నిబంధనను జ్ఞాపకము చేసు-
కొనును మరియు ఆయన ప్రమాణము చేసిన
ప్రకారము ఆయన వారికి చేయును.
9 కాబట్టి ఆయన ఇశ్రాయేలు యొక్క
వంశముతోచేసిన నిబంధన యొక్క నెరవేర్పునకు,
ఆయన తీర్పును అమలు పరచకుండునట్లు,
ప్రభువు యొక్క కుడి చేతిని మీరు ఎడమకు
త్రిప్పగలరని మీరు తలంచనవసరములేదు.

## అధ్యాయము 30

*అన్యజనులు పశ్చాత్తాపము పొంది క్రీస్తు వద్దకు-*
*వచ్చి మరియు ఇశ్రాయేలు యొక్క వంశపు*
*వారితో లెక్కింపబడవలెనని కడవరి దినమున*
*ఆజ్ఞాపించబడియున్నారు. సుమారు క్రీ.శ. 34—*
*35. సం.*

ఓ ఈ అన్యజనులైన మీరు ఆలకించుడి. నేను
మిమ్ములను గూర్చి చెప్పవలెనని, ఆయన నన్ను
ఆజ్ఞాపించిన, ఆ జీవముగల దేవుని యొక్క
కుమారుడైన, యేసుక్రీస్తు యొక్క మాటలను
వినుడి. ఏలయనగా ఇదిగో, ఇట్లు చెప్పుచూ నేను
వ్రాయవలెనని, ఆయన నన్ను ఆజ్ఞాపించు-
చున్నాడు.
2 అన్యజనులైన మీరందరూ మీ దుష్టమార్గముల
నుండి తిరుగుడి మరియు మీ చెడు కార్యముల
నుండి, మీ అబద్ధములు, మరియు మోసముల
నుండి, మరియు మీ జారత్వముల నుండి, మరియు

మీ రహస్య అసహ్యముల నుండి, మరియు
మీ విగ్రహారాధనల నుండి, మరియు మీ నరహత్యల-
నుండి, మరియు మీ యాజకవంచనల నుండి,
మరియు మీ అసూయల నుండి, మరియు
మీ కలహముల నుండి, మరియు మీ సమస్త
దుర్మార్గము మరియు అసహ్యముల నుండి,
పశ్చాత్తాపము పొందుడి మరియు మీరు మీ
పాపముల యొక్క క్షమాపణ పొందునట్లు మరియు
పరిశుద్ధాత్మతో నింపబడునట్లు, ఇశ్రాయేలు యొక్క
వంశస్థులైన నా జనులతో మీరు లెక్కింప
బడునట్లు, నా యొద్దకు రండి మరియు నా నామ-
మందు బాప్తీస్మము పొందుడి.

# నాలుగవ నీఫై
# నీఫై యొక్క గ్రంథము

యేసు క్రీస్తు యొక్క శిష్యులలో ఒకడైన—నీఫై యొక్క కుమారుడు

అతని వృత్తాంతమును బట్టి నీఫై యొక్క జనుల యొక్క వృత్తాంతము

*నీఫైయులు మరియు లేమనీయులు ప్రభువు-నకు పరివర్తన పొందుదురు—వారు సమస్త వస్తువులను ఉమ్మడిగా ఉంచుకొనిరి. అద్భుత క్రియలను చేసిరి. మరియు దేశములో వర్ధిల్లిరి—రెండు శతాబ్దముల తర్వాత విభజనలు, చెడు-తనములు, అబద్ధ సంఘములు మరియు హింసలు కలుగును—మూడు వందల సంవత్సరముల తర్వాత నీఫైయులు మరియు లేమనీయులు ఇరువురు దుర్మార్గులగుదురు—అమ్మరోన్ పవిత్ర వృత్తాంతములను దాచివేయును. సుమారు క్రీ. శ. 35—321. సం.*

మరియు ఇది జరిగెను ముప్పది నాలుగవ
సంవత్సరము గడచిపోయెను. మరియు ముప్పది
ఐదవది కూడ. మరియు ఇదిగో, యేసు యొక్క
శిష్యులు చుట్టూ ఉన్న సమస్త దేశములందు క్రీస్తు
యొక్క ఒక సంఘమును స్థాపించిరి. మరియు
వారి యొద్దకు వచ్చి మరియు తమ పాపముల
నిమిత్తము నిజముగా పశ్చాత్తాపము పొందిన
వారందరు యేసు యొక్క నామమందు బాప్తీస్మము
పొందిరి. మరియు వారు పరిశుద్ధాత్మను కూడ
పొందిరి.
2 మరియు ఇది జరిగెను, ముప్పది ఆరవ
సంవత్సరమందు నీఫైయులు మరియు లేమనీయులు
ఇరువురు, దేశము యొక్క ముఖమంతటా, జను-
లందరు ప్రభువుకు పరివర్తన పొందిరి. మరియు
వారి మధ్య ఏ వివాదములు మరియు తగవులు
లేకుండెను. మరియు ప్రతి మనుష్యుడు ఒకనితో
నొకడు న్యాయముగా వ్యవహరించెను.
3 మరియు వారు, అన్ని వస్తువులను వారి మధ్య
ఉమ్మడిగా కలిగియుండిరి, కాబట్టి అక్కడ ఎవరు
ధనవంతులని మరియు పేదవారని, దాసులని
మరియు స్వతంత్రులని లేక యుండిరి. కానీ,
వారందరు స్వతంత్రులుగా మరియు పరలోకపు
బహుమానమందు పాలి భాగస్తులుగా చేయబడిరి.
4 మరియు ఇది జరిగెను, ముప్పది ఏడవ
సంవత్సరము కూడ గతించిపోయెను. మరియు
దేశమందు సమాధానముండుట ఇంకను కొన-
సాగెను.
5 మరియు యేసు యొక్క శిష్యుల ద్వారా, గొప్ప
మరియు ఆశ్చర్యకరమైన కార్యములు చేయ-
బడెను. ఎంతయనగా వారు రోగులను స్వస్థ-
పరచిరి, మరియు మృతులను లేపిరి, మరియు
కుంటివారు నడచునట్లును మరియు గ్రుడ్డివారు
వారి చూపును పొందునట్లు, చెవిటి వారు
వినునట్లును చేసిరి; మరియు అన్ని రకములైన
అద్భుత క్రియలను మనుష్యుల సంతానము మధ్య
వారు జరిగించిరి: మరియు వారు, యేసు యొక్క
నామమందు తప్ప మరి దేనియందును అద్భుత
క్రియలను చేయలేదు.
6 మరియు ఆ విధముగా, ముప్పది ఎనిమిదవ
సంవత్సరము గతించిపోయెను. మరియు ముప్పది
తొమ్మిది కూడ మరియు నలుబది ఒకటి, మరియు
నలుబది రెండు. అవును, నలుబది తొమ్మిది

సంవత్సరములు గతించిపోవు వరకు కూడ, మరియు ఏబది ఒకటి, మరియు ఏబది రెండు కూడ; అవును, మరియు ఏబది తొమ్మిది సంవత్సరములు గతించిపోవు వరకు కూడ.
7 మరియు ప్రభువు, దేశమందు వారిని మిక్కిలి వర్థిల్లజేసెను. అవును, ఎంతయనగా ఎక్కడ పట్టణములు కాల్చబడియుండెనో, వారు తిరిగి ఆ పట్టణములను కట్టిరి.
8 అవును, ఆ గొప్ప పట్టణము జారహెమ్లను కూడ, వారు తిరిగి కట్టబడునట్లు చేసిరి.
9 కానీ, ముంచి వేయబడిన, అనేక పట్టణము-లుండెను, మరియు వాటి యొక్క స్థానములో జలములుపైకి వచ్చి యుండెను. కాబట్టి ఈ పట్టణములు, తిరిగి కట్టబడలేకపోయెను.
10 మరియు ఇప్పుడు, ఇదిగో ఇది జరిగెను, నీఫై యొక్క జనులు బలముగా పెరిగిరి, మరియు మిక్కిలి వేగముగా వృద్ధి చెందిరి, మరియు ఒక మిక్కిలి సుందరమైన మరియు ఆహ్లాదకరమైన జనులైరి.
11 మరియు వారు, వివాహమాడిరి, మరియు వివాహములో ఇవ్వబడిరి, మరియు ప్రభువు వారితో చేసిన వాగ్దానముల సమూహమును బట్టి ఆశీర్వదింపబడిరి.
12 మరియు వారికమీదట ఏమాత్రము మోషే ధర్మశాస్త్రము యొక్క నిర్వహణలు మరియు విధులననుసరించి నడువలేదు. కానీ, ఉపవాసము మరియు ప్రార్థనలో మరియు ప్రార్థన చేయుటకు మరియు ప్రభువు యొక్క వాక్యము వినుటకు రెంటికి, తరచుగా సమకూడటలో కొనసాగుచూ, వారి ప్రభువు మరియు వారి దేవుని నుండి, వారు పొందిన ఆజ్ఞలననుసరించి, వారు నడచిరి.
13 మరియు ఇది జరిగెను, జనులందరి మధ్య దేశమంతటా ఏవివాదము లేకుండెను. కానీ, యేసు యొక్క శిష్యుల మధ్య చేయబడిన బలమైన అద్భుత క్రియలుండెను.
14 మరియు ఇది జరిగెను, డెబ్బది ఒకటవ సంవత్సరము గతించిపోయెను, మరియు డెబ్బది రెండవ సంవత్సరము కూడ, అవును, మరియు క్లుప్తముగా డెబ్బది తొమ్మిదవ సంవత్సరము గతించిపోవు వరకు, అవును, ఒక నూరు సంవత్సరములు కూడ గతించిపోయెను, మరియు ఆయన ఎన్నుకొనిన, యేసు యొక్క శిష్యులలో నిలిచి యుండవలసిన ముగ్గురు తప్ప, అందరు దేవుని యొక్క పరదైసునకు వెళ్ళిపోయిరి. మరియు వారి స్థానములో నియమింపబడిన ఇతర శిష్యులుండిరి. మరియు ఆతరము యొక్క అనేకులు కూడ గతించిపోయిరి.
15 మరియు ఇది జరిగెను, జనుల యొక్క హృదయములలో నివసించిన దేవుని యొక్క ప్రేమను బట్టి, దేశమందు ఎట్టి వివాదము లేకుండెను.
16 మరియు ఎట్టి అసూయలు, జగడములు, లేక అల్లర్లు, లేక జారత్వములు, లేక అబద్ధములు, లేక హత్యలు, లేక ఏవిధమైన కాముకత్వము లేక యుండెను, మరియు నిశ్చయముగా, దేవుని యొక్క హస్తము చేత సృష్టించబడిన, జనులందరి మధ్య అంత కంటే సంతోషము కలిగిన జనులుండ లేరు.
17 ఏ దొంగలు లేక హంతకులు అక్కడ లేరు, లేక లేమనీయులు లేరు, లేక ఏ విధమైన ఈయులు లేరు. కానీ వారు ఒక్కటిగా క్రీస్తు యొక్క సంతానము మరియు దేవుని యొక్క రాజ్యము-నకు వారసులుగా ఉండిరి.
18 మరియు వారెంత ధన్యులై యుండిరి! ఏలయనగా, వారి పనులన్నిటిలో ప్రభువు వారిని ఆశీర్వదించెను. అవును, ఒక నూటపది సంవత్సములు గతించిపోవు వరకు కూడ వారు ఆశీర్వదింపబడిరి మరియు వర్థిల్లిరి, మరియు క్రీస్తు నుండి, మొదటి తరము గతించిపోయెను; మరియు దేశమంతటిలో ఏ వివాదము లేకుండెను.
19 మరియు ఇది జరిగెను, ఈచివరి వృత్తాంతమును భద్రము చేసిన వాడైన నీఫై (మరియు అతడు దానిని, నీఫై యొక్క పలకల పైన భద్రపరిచెను) మరణించెను. మరియు అతని కుమారుడు ఆమోస్, అతని స్థానములో దానిని భద్రపరిచెను, మరియు అతడు కూడ, దానిని నీఫై యొక్క పలకల పైన భద్రపరిచెను.
20 మరియు అతడు, దానిని ఎనుబది నాలుగు సంవత్సరములు భద్రము చేసెను, మరియు సంఘము నుండి తిరుగుబాటు చేసి మరియు తమపైన లేమనీయులనుపేరును తీసుకొనిన జనుల యొక్క ఒక చిన్న భాగము తప్ప,

దేశమందు ఇంకను సమాధానముండెను. కాబట్టి, దేశమందు తిరిగి లేమనీయులుండట ప్రారంభమాయెను.

21 మరియు ఇది జరిగెను, ఆమోస్ కూడ మరణించెను. (మరియు అది క్రీస్తు యొక్క రాకడ నుండి, నూట తొంబది నాలుగు సంవత్సరములై యుండెను) మరియు అతని స్థానములో, అతని కుమారుడు ఆమోస్, వృత్తాంతమును భద్రపరిచెను. మరియు అతడు కూడ దానిని నీఫై యొక్క పలకలపైన భద్రపరిచెను. మరియు అది కూడ, ఈ గ్రంథమైన నీఫై యొక్క గ్రంథములో వ్రాయబడెను.

22 మరియు ఇది జరిగెను, రెండు వందల సంవత్సరములు గతించిపోయెను, మరియు కొద్దిమంది తప్ప, రెండవ తరమంతా గతించిపోయిరి.

23 మరియు ఇప్పుడు, జనులు వృద్ధి పొందిరని, ఎంతయనగా వారు, దేశము యొక్క ముఖమంతటా వ్యాపించిరని మరియు క్రీస్తునందు వారు వర్ధిల్లుటను బట్టి, వారు మిక్కిలి ధనవంతులైరని, మీరు తెలుసుకొన వలెనని, మోర్మన్ అను నేను కోరుచున్నాను.

24 మరియు ఇప్పుడు, ఈ రెండు వందల ఒకటవ సంవత్సరమందు, ఖరీదైన వస్త్రములు మరియు అన్ని రకములైన చక్కని ముత్యములు, మరియు లోకము యొక్క చక్కని వస్తువులను ధరించుట వంటి గర్వమందు పైకెత్తబడిన వారు, వారి మధ్యన ఉండిరి.

25 మరియు ఆ సమయము నుండి ముందుకు, ఇక ఏమాత్రము వారి వస్తువులు మరియు వారి సామగ్రిని ఉమ్మడిగా కలిగియుండలేదు.

26 మరియు వారు, వర్గములుగా విభజంపబడుటకు మొదలు పెట్టిరి. మరియు లాభమును సంపాదించుటకు వారు, తమ కొరకు సంఘములను కట్టుటకు మొదలుపెట్టిరి, మరియు క్రీస్తు యొక్క నిజమైన సంఘమును తిరస్కరించుట మొదలుపెట్టిరి.

27 మరియు ఇది జరిగెను, రెండు వందల పది సంవత్సరములు గతించి పోయినప్పుడు, దేశమందు అనేక సంఘములుండెను. అవును, క్రీస్తును ఎరిగియున్నామని చెప్పుకొన్న అనేక సంఘములుండెను, మరియు అయినప్పటికీ, అవి ఆయన, సువార్త యొక్క అధిక భాగములను తిరస్కరించెను. ఎంతయనగా అవి అన్ని రకములైన దుర్మార్గమును అనుమతించెను, మరియు అయోగ్యతను బట్టి, ఎవనికి నిషేధింపబడెనో, ఆ పరిశుద్ధమైన దానిని, అతనికి పరిచర్య చేసిరి.

28 మరియు ఈ సంఘము దుర్నీతిని బట్టి మరియు వారి హృదయములపైన పట్టు సంపాదించిన సాతాను యొక్క శక్తిని బట్టి, మిక్కిలి వృద్ధి చెందెను.

29 మరియు తిరిగి, క్రీస్తును తిరస్కరించిన మరియొక సంఘముండెను, మరియు వారు, క్రీస్తు యొక్క నిజమైన సంఘమును, వారి వినయము మరియు క్రీస్తు నందు వారి విశ్వాసమును బట్టి, హింసించిరి. మరియు వారి మధ్య చేయబడిన అనేక అద్భుత క్రియలను బట్టి వారు, వారిని ద్వేషించిరి.

30 కాబట్టి వారు, వారితో ఉన్న యేసు యొక్క శిష్యులపైన, శక్తిని మరియు అధికారమును ఉపయోగించిరి. మరియు వారు, వారిని చెరసాలలో వేసిరి. కానీ, వారియందున్న దేవుని వాక్యము యొక్క శక్తి ద్వారా చెరసాలలు రెండుగా విడిపోయెను. మరియు వారు, వారి మధ్య బలమైన అద్భుత క్రియలను చేయుచూముందుకు వెళ్ళిరి.

31 అయినప్పటికీ మరియు ఈ అద్భుత క్రియలన్నీ ఉన్నప్పటికినీ, జనులు తమ హృదయములను కఠినపరచుకొనిరి; మరియు ఆయన వాక్యము ప్రకారము, యెరూషలేము వద్ద యూదులు, యేసును చంపుటకు చూచినట్లే వారిని చంపుటకు చూచిరి.

32 మరియు వారు, వారిని అగ్ని గుండములలోనికి పడవేసిరి; మరియు వారెట్టి హానిని పొందక బయటికి వచ్చిరి.

33 మరియు వారు, వారిని క్రూర మృగముల యొక్క బోనులలోనికికూడ వేసిరి; మరియు ఒక శిశువు ఒక గొఱ్ఱెపిల్లతో ఆడునట్లు కూడ, వారు క్రూరమృగములతో ఆడుకొని మరియు వాటి మధ్య నుండి వారు ఎట్టి హానిని పొందక ముందుకు వచ్చిరి.

34 అయినప్పటికినీ జనులు, తమ హృదయములను కఠినపరచుకొనిరి. ఏలయనగా అనేక సంఘములు కట్టుటకు మరియు సమస్త విధములైన దుర్నీతిని చేయుటకు, అనేక యాజకులు మరియు అబద్ధపు ప్రవక్తల ద్వారా వారు

నడిపించబడిరి; మరియు యేసు యొక్క జనులను
వారు కొట్టిరి. కానీ, యేసు యొక్క జనులు తిరిగి
కొట్ట లేదు, మరియు ఆ విధముగా, సంవత్సరము
నుండి సంవత్సరమునకు, రెండు వందల ముప్పది
సంవత్సరములు గతించిపోవు వరకు కూడ, వారు
అవిశ్వాసము మరియు దుర్మార్గమందు క్షీణించి-
పోయిరి.

35 మరియు ఇప్పుడు, ఈ సంవత్సరమందు
అవును, రెండు వందల ముప్పది ఒకటవ
సంవత్సరమందు ఇది జరిగెను, జనుల మధ్య ఒక
గొప్ప చీలిక ఉండెను.

36 మరియు ఇది జరిగెను, ఈ సంవత్సరమందు
నీఫైయులుఅని పిలువబడిన ఒక జనులు లేచిరి.
మరియు వారు, క్రీస్తునందు నిజమైన విశ్వాసులై
యుండిరి, మరియు వారి మధ్య లేమనీయులు—
జేకబీయులు మరియు జోసెఫీయులు మరియు
జోరమీయులు అని పిలువబడిన వారుండిరి.

37 కాబట్టి, క్రీస్తునందు నిజమైన విశ్వాసులు
మరియు క్రీస్తు యొక్క నిజమైన ఆరాధకులు
(నిలిచి యుండవలసిన యేసు యొక్క ముగ్గురు
శిష్యులు వారి మధ్యనుండిరి) నీఫైయులు, మరియు
జేకబీయులు మరియు జోసెఫీయులు మరియు
జోరమీయులని పిలువబడిరి.

38 మరియు ఇది జరిగెను, ఎవరు సువార్తను
తిరస్కరించిరో, వారు లేమనీయులు మరియు
లెమూయేలీయులు మరియు ఇష్మాయేలీయులని
పిలువబడిరి; మరియు వారు, అవిశ్వాసమందు
క్షీణించలేదు, కానీ వారు ఇష్టపుర్వకముగా క్రీస్తు
యొక్క సువార్తకు వ్యతిరేకముగా తిరుగుబాటు
చేసిరి; మరియు వారి పితరులు ఆది నుండి
క్షీణించినట్లు కూడ, వారు విశ్వసించరాదని, వారు
తమ పిల్లలకు బోధించిరి.

39 మరియు ఆదిలో ఉన్నట్టుగానే కూడ, అది
వారి పితరుల యొక్క దుర్మార్గము మరియు
అసహ్యమును బట్టియైయుండెను, మరియు ఆది-
నుండి నీఫై యొక్క సంతానమును ద్వేషించుటకు,
లేమనీయులు బోధింపబడినట్లు గానే కూడ,
దేవుని యొక్క సంతానమును ద్వేషించుటకు
వారు బోధింపబడిరి.

40 మరియు ఇది జరిగెను, రెండు వందల
నలుబది నాలుగు సంవత్సరములు గతించి-
పోయెను. మరియు జనుల యొక్క వ్యవహారములు
ఆ విధముగా ఉండెను, మరియు జనుల యొక్క
అధిక దుర్మార్గపు భాగము బలముగా పెరిగెను,
మరియు దేవుని యొక్క జనులు ఉండిన దాని
కంటే, మిక్కిలి అధిక సంఖ్య అయ్యెను.

41 మరియు వారు, తమ కొరకు సంఘములు
కట్టుకొనుట మరియు వాటిని అన్నిరకములైన
ప్రశస్థమైన వస్తువులతో అలంకరించుటకు ఇంకను
కొనసాగించిరి, మరియు ఆ విధముగా, రెండు
వందల ఏబది సంవత్సరములు గతించిపోయెను,
మరియు రెండు వందల అరువది సంవత్సరములు
కూడ.

42 మరియు ఇది జరిగెను, జనులలో దుర్మార్గులైన
భాగము తిరిగి గాడియాంటన్ యొక్క రహస్య
ప్రమాణములు మరియు కూడికలను స్థాపించుటకు
మొదలుపెట్టెను.

43 మరియు నీఫై యొక్క జనులని పిలువబడిన
జనులు కూడ, వారి అధికమైన ధనమును బట్టి,
వారి హృదయములలో గర్విష్ఠులగుట మొదలు-
పెట్టిరి, మరియు వారి సహోదరులైన లేమనీయుల-
వలే డంబముతో నిండిరి.

44 మరియు ఈ సమయము నుండి శిష్యులు
లోకము యొక్క పాపముల నిమిత్తము దుఃఖ-
పడుట మొదలుపెట్టిరి.

45 మరియు ఇది జరిగెను, మూడు వందల
సంవత్సరములు గతించి పోయినప్పుడు, నీఫై
యొక్క జనులు మరియు లేమనీయులు ఇరువురు
ఒకరివలే ఇంకొకరు మిక్కిలి దుర్మార్గులైరి.

46 మరియు ఇది జరిగెను, గాడియాంటన్
దొంగలు దేశము యొక్క ముఖమంతటా
వ్యాపించిరి, మరియు యేసు యొక్క శిష్యులు
తప్ప, నీతిమంతులు ఎవరును లేకుండిరి; మరియు
బంగారమును మరియు వెండిని, వారు సమృద్ధిగా
దాచిరి; మరియు అన్ని రకములైన వర్తకములందు
వర్తకము చేసిరి.

47 మరియు ఇది జరిగెను, మూడు వందల
అయిదు సంవత్సరములు గతించిపోయిన తరువాత
(మరియు జనులు ఇంకను దుర్మార్గమందు నిలిచి
యుండిరి) ఆమోస్ మరణించెను. మరియు అతని
సహోదరుడు, అమ్మరోన్, అతని స్థానమందు
వృత్తాంతమును భద్రపరచెను.

48 మరియు ఇది జరిగెను, మూడు వందల
ఇరువది సంవత్సరములు గతించినప్పుడు

అమ్మరోన్, పరిశుద్ధాత్మ ద్వారా ప్రేరేపింపబడినవాడై పవిత్రమైన వృత్తాంతములను—అవును, క్రీస్తు యొక్క రాకడ నుండి మూడు వందల ఇరవయవ సంవత్సరము వరకు కూడ—ఆ పవిత్రమైన తరము నుండి తరమునకు, అందించబడిన సమస్త పవిత్ర వృత్తాంతములను కూడ దాచివేసెను.

49 మరియు ప్రభువు యొక్క ప్రవచనములు మరియు వాగ్దానముల ప్రకారము, యాకోబు వంశము యొక్క శేషమునకు, అవి తిరిగి వచ్చు-నట్లు, అతడు వాటిని ప్రభువునకు దాచివేసెను; మరియు అమ్మరోన్ వృత్తాంతము యొక్క ముగింపు ఆ విధముగా ఉండెను.

# మోర్మన్ యొక్క గ్రంథము

## అధ్యాయము 1

*అమ్మరోన్ పవిత్ర వృత్తాంతములను గూర్చి మోర్మన్‌కు ఉపదేశించును—నీఫైయులు మరియు లేమనీయుల మధ్య యుద్ధము ప్రారంభమగును—ముగ్గురు నీఫైయులు తీసుకొని పోబడుదురు—దుర్మార్గము, అవిశ్వాసము, ఇంద్రజాలము మరియు మంత్రవిద్య వ్యాపించెను. సుమారు క్రీ. శ. 321—326. సం.*

మరియు ఇప్పుడు, మోర్మన్ అను నేను, నేను చూచిన మరియు విన్న, విషయముల యొక్క వృత్తాంతమును చేయుచున్నాను, మరియు దానిని, మోర్మన్ యొక్క గ్రంథము అని పిలచుచున్నాను.

2 మరియు అమ్మరోన్, ఆ వృత్తాంతములను ప్రభువునకు దాచివేయు సమయమున, అతడు నా యొద్దకు వచ్చెను. (నేను సుమారు పది సంవత్సరముల వయసు కలిగియుంటిని. మరియు నేను, నా జనుల జ్ఞానము చొప్పున, నేను కొంత నేర్చుకొనిన వాడనైయుండుట మొదలు పెట్టితిని). మరియు అమ్మరోన్ నాతో చెప్పెను: నీవు ఒక గంభీరమైన పిల్లవాడివని మరియు పరిశీలించుటలో వేగముగా ఉన్నావని, నేను చూచుచున్నాను.

3 కాబట్టి నీవు, సుమారు ఇరువది నాలుగు సంవత్సరముల వాడవైనప్పుడు, నీవు ఈ జను-లను గూర్చి, పరిశీలించిన విషయములను నీవు జ్ఞాపకము చేసుకొనవలెనని, నేను కోరు-చున్నాను, మరియు నీవు, ఆ వయస్సు వాడవై-నప్పుడు, ఆంటుమ్ దేశమునకు షిమ్, అని పిలువబడు ఒక కొండకు వెళ్ళుము: మరియు ఈ జనులను గూర్చిన పరిశుద్ధ చెక్కడములన్నిటినీ, నేను ప్రభువునకు భద్రపరచితిని.

4 మరియు ఇదిగో నీవు, నీఫై యొక్క పలకలను నీకై తీసుకొని మరియు మిగిలిన వాటిని, అవి ఎక్కడ ఉన్నవో, ఆ స్థలమందు నీవు వదలి వేయుము; మరియు ఈ జనులను గూర్చి నీవు పరిశీలించిన విషయములన్నిటినీ, నీవు నీఫై యొక్క పలకల పైన చెక్కుము.

5 మరియు మోర్మన్ అనునేను, నీఫై యొక్క వంశస్థుడను, (మరియు నాతండ్రి యొక్క పేరు మోర్మన్) అమ్మరోన్ నాకు ఆజ్ఞాపించిన విషయములను, నేను జ్ఞాపకముంచుకొంటిని.

6 మరియు ఇది జరిగెను, నేను పదకొండు సంవత్సరములవానిగా ఉన్నప్పుడు, నాతండ్రి చేత దక్షిణము వైపున దేశములోనికి, జారహెమ్ల యొక్క దేశమునకు కూడ తీసుకొని-పోబడితిని.

7 దేశము యొక్క ముఖమంతయు భవనము-లతో కప్పబడియుండెను; మరియు జనులు ఇంచు మించు సముద్రము యొక్క ఇసుకవలే అధిక సంఖ్యాకులైరి.

8 మరియు ఇది జరిగెను, ఈ సంవత్సరమందు నీఫైయులు మరియు జేకబీయులు మరియు జోసెఫీయులు మరియు జోరమీయులను కలిగిన నీఫైయుల మధ్య, ఒక యుద్ధము ప్రారంభ-మాయెను; మరియు ఈ యుద్ధము నీఫైయులు మరియు లేమనీయులు మరియు లెమూయేలీయులు మరియు ఇష్మాయేలీయుల మధ్యనుండెను.

9 ఇప్పుడు, లేమనీయులు మరియు లెమూయేలీయులు మరియు ఇష్మాయేలీయులు లేమనీయులని పిలువబడిరి; మరియు నీఫైయులు మరియు లేమనీయులు రెండు పక్షములు.

10 మరియు ఇది జరిగెను, జారహెమ్ల యొక్క

సరిహద్దులలో సీదోన్ యొక్క జలముల వద్ద వారి మధ్య యుద్ధముండుట మొదలాయెను.

11 మరియు ఇది జరిగెను, నీఫైయులు మనుష్యుల యొక్క ఒక గొప్ప సంఖ్యను ముప్పది వేల సంఖ్యను మించునట్లు కూడ సమకూర్చిరి; మరియు ఇది జరిగెను, అదే ఈ సంవత్సరమందు వారు అనేక యుద్ధములను కలిగియుండిరి. వాటిలో నీఫైయులు, లేమనీయులను కొట్టివేసిరి, మరియు వారిలో అనేకులను సంహరించిరి.

12 మరియు ఇది జరిగెను, లేమనీయులు వారి ప్రణాళికను వదలివేసిరి, మరియు దేశమందు సమాధానము స్థిరపడెను; మరియు సమాధానము సుమారు నాలుగు సంవత్సరముల పాటు నిలిచెను, ఎట్టి రక్తపాతము లేకుండెను.

13 కానీ, దుర్మార్గము సమస్త దేశము యొక్క ముఖముపైన వ్యాపించియుండెను. ఎంతయనగా జనుల యొక్క దుర్నీతిని బట్టి ప్రభువు తన ప్రియ శిష్యులను తీసివేసేను, మరియు అద్భుత క్రియల యొక్క మరియు స్వస్థత యొక్క పని ఆగి-పోయెను.

14 మరియు వారి దుర్మార్గము మరియు అవిశ్వాసమును బట్టి, ప్రభువు నుండి ఎట్టి బహుమానములు లేకుండెను; మరియు పరిశుద్ధాత్మ ఎవరిపైన రాకుండెను.

15 మరియు నేను, పదిహేను సంవత్సరముల వాడనైయుండి మరియు కొంత ఒక స్థిరమైన మనస్సును కలిగియుంటిని. కాబట్టి నేను, ప్రభువు చేత దర్శింపబడితిని; మరియు యేసు యొక్క మంచితనమును రుచిచూచి మరియు ఎరిగితిని.

16 మరియు నేను, ఈ జనులకు బోధించుటకు ప్రయత్నించితిని. కానీ, నా నోరు మూయబడి-యుండెను, మరియు నేను, వారికి బోధించుటకు నిషేధింపబడితిని. ఏలయనగా ఇదిగో, వారు ఇష్ట-పూర్వకముగా, తమ దేవునికి వ్యతిరేకముగా తిరుగుబాటు చేసిరి, మరియు వారి దుర్నీతిని బట్టి ప్రియమైన శిష్యులు దేశమునుండి బయటికి తీసి-వేయబడిరి.

17 కానీ నేను, వారి మధ్య నిలిచియుంటిని. కానీ, వారి హృదయముల యొక్క కాఠిన్యమును బట్టి నేను, వారికి బోధించుటకు నిషేధింపబడితిని, మరియు వారి హృదయముల కాఠిన్యమును బట్టి, వారి నిమిత్తము దేశము శపించబడెను.

18 మరియు లేమనీయుల మధ్యనున్న ఈ గాడియాంటన్ దొంగలు బాధించుచుండిరి. ఎంత-యనగా, దాని నివాసులు తమ ధనరాశులను భూమిలో దాచివేయుట మొదలుపెట్టిరి; మరియు ప్రభువు దేశమును శపించెను గనుక, వారు వాటిని పట్టుకొనలేకుండునట్లు లేక వాటిని తిరిగి సంపాదించకుండునట్లు అవి జారిపోవుచుండెను.

19 మరియు ఇది జరిగెను, ఇంద్రజాలములు మరియు మంత్ర విద్యలు మరియు కనికట్టులు ఉండెను: మరియు అబినడై మరియు లేమనీయుడైన సమూయేల్ యొక్క మాటలన్ని కూడ నెరవేరునట్లు, దేశము యొక్క ముఖమంతటకూడ దుష్టుని యొక్క శక్తి పని చేసెను.

## అధ్యాయము 2

*నీఫైయుల సైన్యములను మోర్మన్ నడిపించును—రక్తము మరియు మారణహోమము దేశమును తుడిచివేయును—నశించిపోయిన వారి యొక్క దుఃఖముతో నీఫైయులు విలపించుదురు మరియు దుఃఖింతురు—వారి కృపాదినము గతించెను—మోర్మన్ నీఫై యొక్క పలకలను సంపాదించును—యుద్ధములు కొనసాగును. సుమారు క్రీ. శ. 327—350. సం.*

మరియు ఇది జరిగెను, అదే సంవత్సరమందు నీఫైయులు మరియు లేమనీయుల మధ్య తిరిగి ఒక యుద్ధము మొదలాయెను: మరియు నేను చిన్నవాడనైనప్పటికి ఆకారమందు పెద్దగా ఉంటిని. కాబట్టి, నీఫై యొక్క జనులు నేను, వారి నాయకునిగా లేక వారి సైన్యముల యొక్క నాయకునిగా ఉండవలెనని నన్ను నియమించిరి.

2 కాబట్టి ఇది జరిగెను, నా పదహారవ సంవత్సరమందు, లేమనీయులకు వ్యతిరేకముగా, నీఫైయుల యొక్క ఒక సైన్యమును నడిపించుచూ, నేను ముందుకు వెళ్ళితిని. కాబట్టి మూడు వందల ఇరువై ఆరు సంవత్సరములు గతించిపోయెను.

3 మరియు ఇది జరిగెను, మూడు వందల ఇరువది ఏడవ సంవత్సరమందు లేమనీయులు,

మా మీదికి మిక్కిలి గొప్ప శక్తితో వచ్చిరి. ఎంతయనగా వారు నా సైన్యములను భయపెట్టిరి. కాబట్టి వారు యుద్ధము చేయకయుండిరి; మరియు వారు, ఉత్తరమునున్న దేశముల వైపునకు వెనుకకు పోవుట మొదలుపెట్టిరి.
4 మరియు ఇది జరిగెను, మేము అంగోలా
పట్టణమునకు వచ్చితిమి. మరియు మేము పట్టణము యొక్క స్వాధీనమును తీసుకొంటిమి; మరియు లేమనీయులకు వ్యతిరేకముగా మమ్ములను కాపాడుకొనుటకు ఏర్పాట్లు చేసితిమి, మరియు ఇది జరిగెను, మేము పట్టణమును మా శక్తితో బలపరచితిమి. కానీ, మా బలమైన కోటలున్నప్పటికీ, లేమనీయులు మా పైకి వచ్చిరి మరియు మమ్ములను పట్టణము నుండి బయటికి తరిమివేసిరి.
5 మరియు వారు, మమ్ములను డేవిడ్ యొక్క
దేశము నుండి కూడ, బయటికి తరిమివేసిరి.
6 మరియు మేము ముందుకు నడచి మరియు
సముద్రపు ఒడ్డున పశ్చిమ సరిహద్దులందున్న జాష్వా యొక్క దేశమునకు వచ్చితిమి.
7 మరియు ఇది జరిగెను, మేము వారిని
ఏకగుంపుగా సమకూర్చునట్లు సాధ్యమైనంత త్వరగా మాజనులను, మేము సముకూర్చితిమి.
8 కానీ ఇదిగో, దేశము దొంగలతో మరియు
లేమనీయులతో నిండియుండెను, మరియు నా జనుల పైకి రానున్న గొప్ప నాశనమున్నప్పటికినీ, వారు తమ చెడు క్రియలను గూర్చి పశ్చాత్తాపము పొందలేదు. కాబట్టి, దేశము యొక్క ముఖమంతటా నీఫైయుల ప్రక్కన మరియు లేమనీయుల ప్రక్కన కూడ, ఇరు వైపుల రక్తము మరియు మారణహోమముండెను, మరియు దేశము యొక్క ముఖమంతటా ఒక సంపూర్ణ పరిభ్రమణమై యుండెను.
9 మరియు ఇప్పుడు, లేమనీయులు ఒక రాజును
కలిగియుండిరి. మరియు అతని పేరు అహారోను: మరియు అతడు మాకు వ్యతిరేకముగా, ఒక నలుబది నాలుగు వేలమందినిగల సైన్యముతో వచ్చెను, మరియు ఇదిగో, నేను నలుబది రెండు వేలమందితో, అతనిని ఎదురుకొంటిని. మరియు ఇది జరిగెను, నేను అతనిని, నా సైన్యముతో కొట్టితిని. కాబట్టి అతడు, నా యెదుట నుండి పారిపోయెను; మరియు ఇదిగో, ఇదంతయూ జరిగెను, మరియు మూడు వందల ముప్పది సంవత్సరములు గతించిపోయెను.
10 మరియు ఇది జరిగెను, నీఫైయులు, వారి
దుర్నీతి నిమిత్తము పశ్చాత్తాపము పొందుట మొదలుపెట్టిరి; మరియు ప్రవక్త సమూయేలు ద్వారా ప్రవచింపబడినట్లు గానే కూడ, రోదించుట మొదలుపెట్టిరి. ఏలయనగా ఇదిగో, దేశమందున్న దొంగలు మరియు బందిపోట్లు మరియు హంతకులు మరియు ఇంద్రజాలకులు మరియు మంత్రవిద్యల మూలముగా, ఏమనుష్యుడును తన స్వంత వస్తువులను ఉంచుకొన లేక పోయెను.
11 ఆవిధముగా, ఈ సంగతులను బట్టి, సమస్త
దేశమందు మరియు అధిక ముఖ్యముగా నీఫై యొక్క జనుల మధ్య ఒక అధిక సంతాపము మరియు ఒక విలాపముండుట మొదలాయెను.
12 మరియు ఇది జరిగెను, మోర్మన్ అను
నేను, ప్రభువు ఎదుట వారి విలాపము మరియు వారి దుఃఖము మరియు వారి విచారమును చూచినప్పుడు, ప్రభువు యొక్క కనికరము మరియు దీర్ఘశాంతమును ఎరిగియుండి, నాహృదయము నాయందు ఆనందించుట మొదలుపెట్టెను. కాబట్టి ఆయన, వారికి కనికరము చూపించునని వారు తిరిగి ఒక నీతి గల జనులగుదురని తలంచితిని.
13 కానీ ఇదిగో, ఈ నా సంతోషము వ్యర్థ-
మాయెను. ఏలయనగా, వారి విచారము దేవుని యొక్క మంచితనమును బట్టి పశ్చాత్తాపమునకు కాదు గానీ, పాపములో సంతోషము పొందుటకు, దేవుడు వారిని ఎల్లప్పుడు అనుమతించుట లేదని; కాబట్టి అది ఒక విధముగా నశించిపోయిన వారి దుఃఖమైయుండెను.
14 మరియు వారు, విరిగిన హృదయములు
మరియు నలిగిన ఆత్మలతో యేసు యొద్దకు రాలేదు, కానీ వారు, దేవునిని శపించి మరియు చావవలెనని కోరిరి. అయినప్పటికీ వారు, తమ ప్రాణముల నిమిత్తము ఖడ్గముతో పెనుగులాడుదురు.
15 మరియు ఇది జరిగెను, నా విచారము నాకు
తిరిగి వచ్చెను, మరియు కృపాదినము వారికి ఐహికముగా మరియు ఆత్మ సంబంధముగా, రెండు విధముల గతించిపోయెనని, నేను చూచితిని. ఏలయనగా, వారి యొక్క వేలమంది, తమ దేవునికి వ్యతిరేకముగా బహిరంగ తిరుగుబాటులో నరికి-

వేయబడిరని మరియు దేశము యొక్క ముఖముపైన పెంట వలే, కుప్పవేయబడిరని నేను చూచియున్నాను; మరియు ఆ విధముగా, మూడు వందల నలుబది నాలుగు సంవత్సరములు గతించిపోయెను.

16 మరియు ఇది జరిగెను, మూడు వందల నలుబది ఐదవ సంవత్సరమందు నీఫైయులు, లేమనీయుల యెదుట పారిపోవుట మొదలుపెట్టిరి. మరియు వారి పలాయనములో వారిని ఆపుట సాధ్యమగుటకు ముందు వారు జాషోన్ యొక్క దేశమునకు వచ్చు వరకు కూడ, వారు తరుమబడిరి.

17 మరియు ఇప్పుడు, జాషోన్ పట్టణము, అవి నాశనము కాకుండ ఉండునట్లు, అమ్మరోన్ వృత్తాంతములను ప్రభువునకు భద్రపరచిన దేశమునకు సమీపముననుండెను. మరియు ఇదిగో, నేను అమ్మరోన్ యొక్క మాటల ప్రకారమువెళ్ళి మరియు నీఫై యొక్క పలకలను తీసుకొని మరియు అమ్మరోన్ యొక్క మాటలప్రకారము ఒక వృత్తాంతమును చేసితిని.

18 మరియు నీఫై యొక్క పలకల మీద, సమస్త దుర్మార్గము మరియు అసహ్యముల యొక్క ఒక సంపూర్ణ వృత్తాంతమును నేను చేసితిని. కానీ ఈ పలకలపైన వారి దుర్మార్గము మరియు అసహ్యముల యొక్క సంపూర్ణ వృత్తాంతమును చేయకుండా నేను ఆగితిని. ఏలయనగా ఇదిగో, మనుష్యుని యొక్క మార్గములను చూచుటకు, నాకు తగినంత వయసు వచ్చినప్పటి నుండి ఒక దుర్మార్గము మరియు అసహ్యముల యొక్క నిరంతరమైన దృశ్యము, నా కన్నుల యెదుట ఉండెను.

19 మరియు వారి దుర్మార్గమును బట్టి, నాకు దుఃఖముండెను. ఏలయనగా, వారి దుర్మార్గమును బట్టి నా దినములన్నిట, నా హృదయము దుఃఖముతో నిండి యుండెను. అయినప్పటికినీ, అంత్యదినమున నేను పైకెత్తబడుదునని నేనెరుగుదును.

20 మరియు ఇది జరిగెను, ఈ సంవత్సరమందు నీఫై యొక్క జనులు తిరిగి వేటాడబడిరి మరియు తరుమబడిరి; మరియు ఇది జరిగెను, షెమ్ అని పిలువబడిన దేశమునకు, ఉత్తరము వైపు మేము వచ్చియుండు వరకు, మేము ముందుకు తరుమబడితిమి.

21 మరియు ఇది జరిగెను, మేము షెమ్ యొక్క పట్టణమును బలపరచితిమి, మరియు ఒక వేళ మేము వారిని నాశనమునుండి రక్షించగలమేమోయని సాధ్యమైనంత మట్టుకు, మా జనులను మేము సముకూర్చితిమి.

22 మరియు ఇది జరిగెను, మూడు వందల నలుబది ఆరవ సంవత్సరమందు, వారు మా పైన తిరిగి వచ్చుట మొదలుపెట్టిరి.

23 మరియు ఇది జరిగెను, నేను నా జనులతో, వారు లేమనీయుల యెదుట ధైర్యముగా నిలువవలెనని మరియు వారి భార్యలు మరియు వారి పిల్లలు మరియు వారి ఇళ్ళు మరియు వారి గృహముల కొరకు, యుద్ధము చేయవలెనని, నేను నాజనులతో మాట్లాడితిని; మరియు గొప్ప శక్తితో వారిని ప్రేరేపించితిని.

24 మరియు నామాటలు, వారికి కొంత ధైర్యమును ప్రోత్సహించెను. ఎంతయనగా వారు, లేమనీయుల యెదుటనుండి పారిపోక వారి ఎదురుగా ధైర్యముతో నిలిచిరి.

25 మరియు ఇది జరిగెను, మేము ఏబది వేలమందిగల ఒక సైన్యమునకు వ్యతిరేకముగా ముప్పది వేలమందిగల ఒక సైన్యముతో పోరాడితిమి; మరియు ఇది జరిగెను, మేము వారి యెదుట అట్టి ధృఢత్వముతో నిలిచియుంటిమనగా, వారు మా యెదుట నుండి పారిపోయిరి.

26 మరియు ఇది జరిగెను, వారు పారిపోయినప్పుడు, మేము మా సైన్యములతో వారిని వెంబడించితిమి: మరియు వారిని తిరిగి కలుసుకొంటిమి, మరియు వారిని కొట్టితిమి. అయినప్పటికినీ, ప్రభువు యొక్క బలము మాతో లేదు. అవును, మాకై మేము విడువబడితిమి. ప్రభువు యొక్క ఆత్మ మా యందు నిలిచియుండలేదు, కాబట్టి, మేము మాసహోదరులవలే బలహీనులమైతిమి.

27 మరియు నాజనుల యొక్క ఈ గొప్ప విపత్తును బట్టి, వారి దుర్మార్గము మరియు వారి అసహ్యములను బట్టి, నా హృదయము దుఃఖించెను. కానీ ఇదిగో, మా స్వాస్థ్యమైన దేశముల యొక్క స్వాధీనమును, మేము తిరిగి తీసుకొనువరకు, మేము లేమనీయులు మరియు గాడియాంటన్ దొంగలకు వ్యతిరేకముగా ముందుకు వెళ్ళితిమి.

28 మరియు మూడు వందల నలుబది తొమ్మిదవ
సంవత్సరము గతించిపోయెను మరియు మూడు
వందల యాభైయవ సంవత్సరమందు, మేము
లేమనీయులతో మరియు గాడియాంటన్ దొంగ-
లతో, ఒక ఒప్పందము చేసుకొంటిమి. దానిలో
మేము మా స్వాస్థ్యమైన దేశముల విభజనను
పొందితిమి.
29 మరియు లేమనీయులు, మాకు ఉత్తరమువైపు
దేశమును, అవును దక్షిణము వైపు దేశములోనికి
నడిపించు సన్నని మార్గమును కూడ ఇచ్చిరి;
మరియు మేము లేమనీయులకు దక్షిణము వైపు-
నున్న దేశమంతటినీ ఇచ్చితిమి.

## అధ్యాయము 3

*నీఫైయులకు పశ్చాత్తాపమును మోర్మన్ ప్రకటించును—వారు ఒక గొప్ప విజయము పొందుదురు మరియు తమ స్వంత బలమందు అతిశయించుదురు — వారిని నడిపించుటకు మోర్మన్ తిరస్కరించును: మరియు వారి కొరకు అతని ప్రార్థనలు విశ్వాసము లేక యుండెను—సువార్తను నమ్ముటకు ఇశ్రాయేలు యొక్క పన్నెండు గోత్రములను మోర్మన్ యొక్క గ్రంథము ఆహ్వానించును. సుమారు క్రీ. శ. 360–362. సం.*

మరియు ఇది జరిగెను, ఇంక పది సంవత్సరములు
గతించిపోవువరకు, లేమనీయులు తిరిగి యుద్ధము
చేయుటకు రాలేదు: మరియు ఇదిగో, నేను నా
జనులైన నీఫైయులను యుద్ధ సమయమునకు
ముందుగా తమ దేశములను మరియు తమ
ఆయుధములను సిద్ధపరచే పనిలో పెట్టితిని.
2 మరియు ఇది జరిగెను, ప్రభువు నాతోచెప్పెను:
ఈ జనులకు ప్రకటించుము—మీరు పశ్చాత్తాపము
పొందుడి, మరియు నా యొద్దకు రండి, మరియు
మీరు బాప్తీస్మము పొందుడి: మరియు నా
సంఘమును తిరిగి కట్టుడి, మరియు మీరు విడచి-
పెట్టబడుదురు.
3 మరియు నేను ఈ జనులకు కేక వేసితిని.
కానీ, అది వ్యర్థమాయెను; మరియు వారిని
విడిపించి మరియు పశ్చాత్తాపము కొరకు వారికి,
ఒక అవకాశమును దయచేసినది ప్రభువేనని
వారు గుర్తించ లేదు, మరియు ఇదిగో, వారు
తమ దేవుడైన ప్రభువునకు వ్యతిరేకముగా తమ
హృదయములను కఠినపరచుకొనిరి.
4 మరియు ఇది జరిగెను, క్రీస్తు యొక్క
రాకడనుండి మొత్తము మూడు వందల అరువది
సంవత్సరములను చేయుచు, ఈ పదవ
సంవత్సరము గడిచిపోయిన తరువాత, లేమనీయుల
యొక్క రాజు నాకు ఒక లేఖను పంపెను. మాకు
వ్యతిరేకముగా యుద్ధము చేయుటకు తిరిగి
వచ్చుటకు వారు సిద్ధపడుచున్నారని అది నాకు
తెలియజేసెను.
5 మరియు ఇది జరిగెను, నిర్జన దేశము యొద్ద
దక్షిణము వైపు దేశములోనికి నడిపించు సన్నని
మార్గము ప్రక్కనున్న, సరిహద్దులలోనున్న, ఒక
పట్టణమునకు వారు తమను సమకూడునట్లు,
నేను నా జనులను చేసితిని.
6 మరియు మాదేశములలో వేటిని, వారు
స్వాధీనము పొందకుండునట్లు, మేము లేమనీయుల
యొక్క సైన్యములను ఆపగలుగునట్లు, మేము
మా సైన్యములను ఉంచితిమి. కాబట్టి మేము వారికి
వ్యతిరేకముగా మాసమస్త బలముతో కోటలు
నిర్మించుకొంటిమి.
7 మరియు ఇది జరిగెను, మూడు వందల అరువై
ఒకటవ సంవత్సరమందు, మాకు వ్యతిరేకముగా
యుద్ధము చేయుటకు, లేమనీయులు నిర్జనము
యొక్క పట్టణమునకు దిగివచ్చిరి: మరియు ఇది
జరిగెను, ఆ సంవత్సరమందు మేము వారిని కొట్టి
వేసితిమి. ఎంతయనగా వారు తిరిగి తమ స్వంత
దేశములకు తిరిగి వెళ్ళిరి.
8 మరియు మూడు వందల అరువై రెండవ
సంవత్సరమందు, వారు యుద్ధము చేయుటకు
తిరిగి దిగి వచ్చిరి: మరియు మేము తిరిగి
వారిని కొట్టివేసితిమి, మరియు వారి యొక్క ఒక
గొప్ప సంఖ్యను సంహరించితిమి: మరియు వారి
మృతులు సముద్రము లోనికి పడవేయబడిరి.
9 మరియు ఇప్పుడు, నా జనులైన నీఫైయులు
చేసిన ఈ గొప్ప కార్యమును బట్టి వారు, తమ
స్వంత బలమందు అతిశయించుట మొదలుపెట్టిరి,
మరియు వారి శత్రువులచేత సంహరింపబడిన,
తమ సహోదరుల యొక్క రక్తము నిమిత్తము,
వారు తమ పగను తీర్చుకొందురని, పరలోకముల
యెదుట ఒట్టు పెట్టుకొనుట మొదలుపెట్టిరి.
10 మరియు తమ శత్రువులకు వ్యతిరేకముగా

యుద్ధము చేయుటకు వారు ఎక్కి వెళ్ళుదురని మరియు వారిని దేశము యొక్క ముఖము నుండి కొట్టి వేయుదురని, పరలోకముల మీద మరియు దేవుని యొక్క సింహాసనము మీద కూడ, ఒట్టు పెట్టుకొనిరి.

11 మరియు ఇది జరిగెను, వారి దుర్మార్గము మరియు అసహ్యములను బట్టి, ఈ సమయము నుండి ముందుకు, ఈ జనుల యొక్క ఒక అధికారిగా, లేక నాయకునిగా ఉండుటకు మోర్మన్ అను నేను పూర్తిగా తిరస్కరించితిని.

12 ఇదిగో వారి దుర్మార్గమున్నప్పటికీ, నేను వారిని నడిపించితిని. నేను వారిని అనేక మార్లు యుద్ధమునకు నడిపించియుంటిని: మరియు నా పూర్ణ హృదయముతో నాలోఉన్న దేవుని యొక్క ప్రేమను బట్టి, వారిని ప్రేమించితిని. మరియు వారి కొరకు దినమంతయు నాఆత్మ, నా దేవునికి ప్రార్థనలో పోయబడెను. అయినప్పటికీ అది వారి హృదయముల యొక్క కఠినత్వమును బట్టి విశ్వాసము లేక యుండెను.

13 మరియు మూడుసార్లు నేను, వారిని వారి శత్రువుల యొక్క చేతులలో నుండి బయటికి విడిపించితిని. మరియు వారు, తమ పాపముల విషయమై పశ్చాత్తాపము పొందలేదు.

14 మరియు తమ శత్రువుల యొద్దకు, యుద్ధము చేయుటకు వారు ఎక్కి వెళ్ళుదురని మరియు తమ సహోదరుల యొక్క రక్తమును బట్టి, తమ పగను తీర్చుకొందురని, మన ప్రభువు మరియు రక్షకుడైన యేసు క్రీస్తు ద్వారా వారికి నిషేధింపబడిన సమస్తముచేత, వారు ఒట్టు పెట్టుకొనినప్పుడు; ఇదిగో, ప్రభువు యొక్క స్వరము ఇట్లు చెప్పుచు నాకు వచ్చెను.

15 పగ నాది మరియు నేను బదులు చెల్లించెదను; మరియు నేను, వారిని విడిపించిన తరువాత ఈ జనులు పశ్చాత్తాపము పొందలేదు. కావున ఇదిగో, వారు భూమి యొక్క ముఖము నుండి కొట్టివేయబడుదురు.

16 మరియు ఇది జరిగెను, వారి శత్రువులకు వ్యతిరేకముగా ఎక్కి వెళ్ళుటకు, నేను పూర్తిగా తిరస్కరించితిని, మరియు ప్రభువు నన్ను ఆజ్ఞాపించినట్లుగా కూడ, నేను చేసితిని, మరియు రాబోవు విషయములనుగూర్చి సాక్ష్యమిచ్చిన ఆత్మ యొక్క ప్రత్యక్షతలను బట్టి, నేను చూచిన మరియు విన్న విషయములను, లోకమునకు విశదపరచుటకు, ఏకైక ప్రత్యక్షసాక్షిగా నేను నిలిచితిని.

17 కాబట్టి అన్యులారా, మీకు మరియు ఇశ్రాయేలు యొక్క వంశము వారైన మీకు కూడ, నేను వ్రాయుచున్నాను. పని ప్రారంభమైనపుడు మీ స్వాస్థ్యము యొక్క దేశమునకు తిరిగి వచ్చుటకు మీరు సిద్ధపడుచుందురు.

18 అవును, ఇదిగో నేను భూమియొక్క అంచులన్నిటికీ వ్రాయుచున్నాను. అవును, యెరూషలేము యొక్క దేశమందు, ఆయన శిష్యులుగా ఉండుటకు, యేసు ఎన్నుకొనిన పన్రెండుగురి చేత, మీ క్రియలను బట్టి తీర్పు తీర్చబడు ఇశ్రాయేలు యొక్క పన్నెండు గోత్రములకును.

19 మరియు ఈ దేశమందు యేసు ఎన్నుకొనిన పన్రెండుగురి చేత కూడ, తీర్పు తీర్చబడు ఈ జనుల యొక్క శేషమునకు కూడ, నేను వ్రాయుచున్నాను, మరియు యెరూషలేము యొక్క దేశమందు యేసు ఎన్నుకొనిన ఇతర పన్రెండుగురి చేత, వారు తీర్పు తీర్చబడుదురు.

20 మరియు ఈ విషయములను ఆత్మ నాకు విశదపరచెను. కాబట్టి నేను మీకందరికీ వ్రాయుచున్నాను, మరియు ఈ హేతువు నిమిత్తము మీరందరూ, అవును ప్రతి ఆత్మ, ఆదాము యొక్క సంపూర్ణ మానవ కుటుంబమునకు చెందిన, ప్రతి ఆత్మ, క్రీస్తు యొక్క న్యాయపీఠము యెదుట నిలువబడవలెనని, నేను మీకు వ్రాయుచున్నాను; మరియు అవి మంచివే గాని, లేక చెడ్డవే గాని, మీ క్రియలను బట్టి తీర్పుతీర్చబడుటకు, మీరు నిలువబడవలెను.

21 మరియు మీరు, మీ మధ్య కలిగియుండబోవు యేసు క్రీస్తు యొక్క సువార్తను మీరు విశ్వసించవలెనని కూడ. మరియు వారు, సంహరించిన యేసే నిజముగా క్రీస్తుఅని మరియు నిజముగా దేవుడని, వారు చూచి మరియు వినిన వానితో పాటు, ఇతర సాక్షులను కూడా, ప్రభువు యొక్క నిబంధనజనులైన యూదులు కలిగియుండునట్లును.

22 మరియు పశ్చాత్తాపము పొంది మరియు క్రీస్తు యొక్క న్యాయపీఠము యెదుట నిలచుటకును, సిద్ధపడుటకు భూమి యొక్క అంచులైన మీరందరినీ, నేను ఒప్పించగలుగ వలెనని, నేను కోరుచున్నాను.

## అధ్యాయము 4

*యుద్ధము మరియు మారణకాండ కొనసాగును—దుర్మార్గులు, దుర్మార్గులను శిక్షించుదురు—ఇశ్రాయేలంతటిలో ముందెన్నటి దాని కంటే అధికమైన దుర్మార్గము వ్యాపించును—స్త్రీలు మరియు పిల్లలు విగ్రహములకు బలి ఇవ్వ-బడుదురు—లేమనీయులు వారి యెదుట నుండి నీఫైయులను తుడిచి పెట్టుట మొదలుపెట్టుదురు. సుమారు క్రీ. శ. 363—375. సం.*

మరియు ఇప్పుడు, ఇది జరిగెను, మూడువందల అరవై మూడవ సంవత్సరమందు, నీఫైయులు తమ సైన్యములతో లేమనీయులకు వ్యతిరేకముగా యుద్ధము చేయుటకు, నిర్జనము యొక్క దేశము నుండి బయటికి ఎక్కివెళ్ళిరి.

2 మరియు ఇది జరిగెను, నీఫైయుల యొక్క సైన్యములు నిర్జనము యొక్క దేశమునకు తిరిగి వెనుకకు తరుమబడెను, మరియు వారు, ఇంకను అలసియుండగా లేమనీయుల యొక్క ఒక క్రొత్త సైన్యము వారి మీదికి వచ్చెను: మరియు వారు, ఒక ఘోరమైన యుద్ధము చేసిరి. ఎంతయనగా, లేమనీయులు నిర్జన పట్టణము యొక్క స్వాధీనమును తీసుకొనిరి, మరియు నీఫైయు-లనేకులను సంహరించిరి, మరియు అనేక బందీ-లను తీసుకొనిరి.

3 మరియు మిగిలిన వారు పారిపోయి మరియు టియాంకమ్ యొక్క పట్టణము యొక్క నివాసు-లను చేరిరి. ఇప్పుడు, టియాంకమ్ పట్టణము సముద్రపు ఒడ్డు ప్రక్కన సరిహద్దులందు ఉండెను, మరియు అది నిర్జన పట్టణమునకు దగ్గరగా కూడ ఉండెను.

4 మరియు అది నీఫైయుల యొక్క సైన్యములు, లేమనీయుల యొద్దకు ఎక్కి వెళ్ళిన కారణము చేత వారు కొట్టబడుట మొదలాయెను. దాని కొరకు కాని యెడల, లేమనీయులు వారి మీద ఎట్టి శక్తిని కలిగియుండే వారు కారు.

5 కానీ ఇదిగో, దేవుని యొక్క న్యాయమైన తీర్పులు, దుర్మార్గులను తరిమి పట్టుకొనును, మరియు దుర్మార్గులు శిక్షించబడునది దుర్మార్గుల చేతనే. ఏలయనగా, నరుల సంతానము యొక్క హృదయములను రక్తపాతమునకు పురిగొల్పునది దుర్మార్గులే.

6 మరియు ఇది జరిగెను, టియాంకమ్ పట్టణము-నకు వ్యతిరేకముగా వచ్చుటకు, లేమనీయులు ఏర్పాట్లు చేసిరి.

7 మరియు ఇది జరిగెను, మూడు వందల అరవై నాలుగవ సంవత్సరమందు, లేమనీయులు వారు టియాంకమ్ పట్టణము యొక్క స్వాధీనమును కూడ తీసుకొనునట్లు, టియాంకమ్ పట్టణము-నకు వ్యతిరేకముగా వచ్చిరి.

8 మరియు ఇది జరిగెను, వారు నీఫైయుల చేత త్రిప్పి కొట్టబడి మరియు వెనుకకు తరుమబడిరి. మరియు వారు, లేమనీయులను తరిమివేసిరని నీఫైయులు చూచినప్పుడు, వారు తమ స్వంత బలమును గూర్చి తిరిగి అతిశయపడిరి: మరియు వారు, తమ స్వంత బలమందు ముందుకు వెళ్ళిరి, మరియు నిర్జనము పట్టణము యొక్క స్వాధీనమును తిరిగి తీసుకొనిరి.

9 మరియు ఇప్పుడు, ఈ క్రియలన్నియూ జరిగెను, మరియు నీఫైయులు మరియు లేమనీయులు, ఇరు వైపుల ఇరువురి, వేలమంది సంహరింపబడిరి.

10 మరియు ఇది జరిగెను, మూడువందల అరవై ఆరవ సంవత్సరము గడిచిపోయెను, మరియు లేమనీయులు యుద్ధము చేయుటకు, నీఫైయుల-పైన తిరిగి వచ్చిరి: మరియు ఇంకను వారు చేసిన చెడును బట్టి, నీఫైయులు పశ్చాత్తాపము పొంద-లేదు, కానీ నిరంతరము వారి దుర్మార్గములో కొనసాగిరి.

11 మరియు ఇరువురు నీఫైయులు యొక్క మరియు లేమనీయుల యొక్క, జనుల మధ్య ఉన్న రక్తము మరియు మారణకాండ యొక్క భయంకరమైన దృశ్యము యొక్క, ఒక పరిపూర్ణ వర్ణన వ్రాయుటకు మనుష్యునికి లేక వర్ణించుటకు నాలుకకు అసాధ్యము: మరియు ప్రతి హృదయము కఠినపరచబడెను. అందును బట్టి, వారు నిరంతరము రక్తము చిందించుటలో ఆనందించిరి.

12 మరియు ప్రభువు యొక్క మాటల ప్రకారము ఈజనుల మధ్య ఉన్నంతగా, అంతటి గొప్ప దుర్మార్గము లీహై యొక్క సంతానమందరి మధ్య ఎన్నడును లేకుండెను, లేక ఇశ్రాయేలు యొక్క వంశము వారందరి మధ్య కూడ లేకుండెను.

13 మరియు ఇది జరిగెను, లేమనీయులు నిర్జన
పట్టణము యొక్క స్వాధీనమును తీసుకొనిరి,
మరియు ఇది వారి సంఖ్య, నీఫైయుల యొక్క
సంఖ్యను మించి, ఉండుటను బట్టియే.
14 మరియు వారు, టియాంకమ్ పట్టణమునకు
వ్యతిరేకముగా కూడ, ముందుకు నడిచిరి. మరియు
దాని నుండి నివాసులను బయటికి తరిమివేసిరి;
మరియు స్త్రీలు మరియు పిల్లలను, ఇరువురిని
అనేక బందీలనుగా తీసుకొనిరి మరియు వారి
విగ్రహపు దేవుళ్ళకు బలులుగా, వారిని అర్పించిరి.
15 మరియు ఇది జరిగెను, మూడు వందల అరవై
ఏడవ సంవత్సరమందు వారి స్త్రీలు మరియు
వారి పిల్లలను, లేమనీయులు బలి ఇచ్చినందుకు,
నీఫైయులు కోపముగా ఉండిరి. కాబట్టి వారు
మిక్కిలి గొప్ప కోపముతో లేమనీయులకు
వ్యతిరేకముగా వెళ్ళిరి. ఎంతయనగా, వారు
లేమనీయులను తిరిగి కొట్టిరి, మరియు వారి
దేశముల నుండి బయటికి తరిమివేసిరి.
16 మరియు మూడు వందల డెబ్బది అయిదవ
సంవత్సరము వరకు లేమనీయులు, నీఫైయులకు
వ్యతిరేకముగా తిరిగి రాలేదు.
17 మరియు ఈ సంవత్సరమందు, వారు
నీఫైయులకు వ్యతిరేకముగా వారి సమస్త బలము-
లతో దిగి వచ్చిరి, మరియు వారి సంఖ్య యొక్క
గొప్పతనమును బట్టి వారు లెక్కింప బడలేదు.
18 మరియు ఈ సమయము నుండి నీఫైయులు
ముందు లేమనీయులపైన ఎట్టి శక్తిని పొందలేదు.
కానీ సూర్యునిముందు మంచువలే వారి చేత
కొట్టుకొని పోబడుటకు మొదలుపెట్టిరి.
19 మరియు ఇది జరిగెను, లేమనీయులు నిర్జన
పట్టణమునకు వ్యతిరేకముగా దిగివచ్చిరి, మరియు
నిర్జన దేశమందు ఒక మిక్కిలి ఘోరమైన యుద్ధ-
ముండెను, దానిలో వారు నీఫైయులను కొట్టివేసిరి.
20 మరియు వారి యెదుట నుండి వారు పారి-
పోయిరి, మరియు వారు బోయజ్ పట్టణమునకు
వచ్చిరి. మరియు లేమనీయులకు వ్యతిరేకముగా
వారు మిక్కిలి ధైర్యముతో నిలిచిరి. ఎంత-
యనగా వారు, రెండవ సారి తిరిగి వచ్చేవరకు,
లేమనీయులు వారిని కొట్టలేదు.
21 మరియు వారు, రెండవ సారి వచ్చినప్పుడు
నీఫైయులు తరుమబడిరి మరియు ఒక మిక్కిలి
గొప్పదైన సంహారముతో సంహరించబడిరి. వారి
స్త్రీలు మరియు వారి పిల్లలు తిరిగి విగ్రహములకు
బలి ఇవ్వబడిరి.
22 మరియు ఇది జరిగెను, పట్టణములు మరియు
పల్లెలు, రెండిటి నుండి నివాసులందరినీ తమతో
తీసుకొని, నీఫైయులు వారి యెదుట నుండి తిరిగి
పారిపోయిరి.
23 మరియు ఇప్పుడు, లేమనీయులు దేశమును
సంపూర్ణముగా స్వాధీన పరచుకొన బోవు-
చున్నారని, మోర్మన్ అను నేను చూచితిని. కాబట్టి,
నేను షిమ్ కొండకు వెళ్ళితిని; మరియు అమ్మరోన్
ప్రభువునకు దాచియుంచిన వృత్తాంతములన్నిటినీ
తీసుకొంటిని.

## అధ్యాయము 5

*రక్తము మరియు మారణ కాండ యొక్క యుద్ధములందు మోర్మన్ నీఫైయుల సైన్యములను తిరిగి నడిపించును—యేసే క్రీస్తని ఇశ్రాయేలు వారందరినీ ఒప్పించుటకు మోర్మన్ యొక్క గ్రంథము ముందుకు వచ్చును—వారి అవిశ్వాసమును బట్టి లేమనీయులు చెదరగొట్టబడుదురు, మరియు ఆత్మ వారితో పోరాడుట నిలిపివేయును—కడవరి దినములలోవారు సువార్తను అన్యుల నుండి పొందుదురు. సుమారు క్రీ. శ. 375—384. సం.*

మరియు ఇది జరిగెను, నేను నీఫైయుల మధ్య
ముందుకువెళ్ళి మరియు వారికి ఇక ఏమాత్రము
సహాయపడనని, నేను చేసిన ప్రమాణము
నిమిత్తము పశ్చాత్తాపము పొందితిని. మరియు
వారు, వారి సైన్యముల యొక్క అధికారమును
నాకు తిరిగి ఇచ్చిరి. ఏలయనగా, వారి శ్రమల
నుండి, నేను వారిని విడిపించగలనని, వారు నా
వైపు చూచిరి.
2 కానీ ఇదిగో, నేను నిరీక్షణ లేక యుంటిని.
ఏలయనగా, వారి పైన వచ్చు ప్రభువు యొక్క
తీర్పులను నేనెరుగుదును. ఏలయనగా, వారి
దుర్ణీతుల విషయమై వారు పశ్చాత్తాపము పొంద-
లేదు. కానీ, వారిని సృష్టించిన ఆ జీవికి ప్రార్థన
చేయకుండా వారి జీవితముల కొరకు పెనుగు-
లాడిరి.

3 మరియు ఇది జరిగెను, మేము జోర్డాన్ యొక్క పట్టణమునకు పారిపోయియుండగా, లేమనీయులు మాకు వ్యతిరేకముగా వచ్చిరి. కానీ ఇదిగో, వారు వెనుకకు తరుమబడిరి. కాబట్టి ఆ సమయమున వారు పట్టణమును తీసుకొనలేదు.

4 మరియు ఇది జరిగెను, వారు మాకు వ్యతిరేకముగా తిరిగి వచ్చిరి, మరియు మేము పట్టణమును నిలబెట్టుకొంటిమి. మరియు నీఫైయుల ద్వారా నిలబెట్టుకొనబడిన ఇతర పట్టణములు కూడ ఉన్నవి. ఆ బలమైన దుర్గములు వారిని త్రెంచి వేసెను. కాబట్టి మా దేశము యొక్క నివాసులను నాశనము చేయుటకు, మాముందున్న దేశములోనికి వారు ప్రవేశించలేకపోయిరి.

5 కానీ ఇది జరిగెను, మేము దాటి వెళ్ళి మరియు మాతో చేరని దేశముల నివాసులు, లేమనీయుల చేత వారు నాశనము చేయబడిరి; మరియు వారి పురములు మరియు గ్రామములు మరియు పట్టణములు అగ్నిచేత కాల్చివేయబడెను. మరియు ఆవిధముగా మూడు వందల డెబ్బై తొమ్మిది సంవత్సరములు గతించిపోయెను.

6 మరియు ఇది జరిగెను, మూడు వందల ఎనభైయవ సంవత్సరమందు, లేమనీయులు మాకు వ్యతిరేకముగా యుద్ధము చేయుటకు తిరిగి వచ్చిరి; మరియు మేము ధైర్యముగా వారికెదురు నిలిచితిమి. కానీ అదంతయు వ్యర్థమాయెను. ఏలయనగా, వారి సంఖ్యలు ఎంత గొప్పవనగా వారు నీఫైయులను వారి పాదముల క్రింద త్రొక్కి-వేసిరి.

7 మరియు ఇది జరిగెను, మేము తిరిగి పరుగుతీసుకొంటిమి, మరియు ఎవరి పరుగు, లేమనీయుల కంటే వేగముగా ఉండెనో, వారు తప్పించుకొనిరి; మరియు ఎవరి పరుగు లేమనీయులను మించలేదో, వారు ఊడ్చివేయ-బడిరి మరియు నాశనము చేయబడిరి.

8 మరియు ఇప్పుడు ఇదిగో, మోర్మన్ అను నేను, నాకన్నుల యెదుట ఉంచబడిన రక్తము మరియు మారణకాండ యొక్క ఒక భయంకరమైన దృశ్యమును, వారి యెదుట వర్ణించుట ద్వారా మనుష్యుల యొక్క ఆత్మలను వేధించుటకు కోరుట లేదు; కానీ, ఈ విషయములు తప్పక తెలియ-జేయబడవలెనని మరియు దాయబడిన సమస్త విషయములు ఇండ్ల కప్పులపైన తెలియజేయబడ-వలెనని—

9 మరియు ఇంకను ఈ విషయముల యొక్క జ్ఞానము, ఈజనుల యొక్క శేషమునకు మరియు ఈ జనులను ఎవరు చెదరగొట్టుదురని ప్రభువు చెప్పిన, ఆ అన్యులకు కూడ రావలెనని మరియు ఈ జనులు వారి మధ్య శూన్యముగా యెంచబడ-వలెనని నేనెరుగుదును—కాబట్టి, నేను పొందిన ఆజ్ఞనుబట్టి మరియు ఈ జనుల యొక్క దుర్మార్గమునుబట్టి మీరు అంత గొప్ప దుఃఖము కలిగియుండకుండునట్లు కూడ, నేను చూచిన విషయముల యొక్క పూర్తి వృత్తాంతమును ఇచ్చుటకు ధైర్యము చేయక, ఒక చిన్న సంక్షిప్తమును నేను వ్రాయుచున్నాను.

10 మరియు ఇప్పుడు ఇదిగో, నేను వారి సంతానమునకు మరియు ఇశ్రాయేలు యొక్క వంశము యొక్క చింతను కలిగి, వారి ఆశీర్వాదములు ఎక్కడ నుండి వచ్చునో గుర్తించి మరియు ఎరుగు అన్యులకు కూడ చెప్పు-చున్నాను.

11 ఏలయనగా అట్టి వారు ఇశ్రాయేలు యొక్క వంశము యొక్క విపత్తుకు, దుఃఖ పడుదురని నేనెరుగుదును. అవును, ఈ జనుల యొక్క నాశనము నిమిత్తము, వారు దుఃఖ పడుదురు. వారు యేసు యొక్క బాహువులందు గట్టిగా పట్టు-కొనబడునట్లు, ఈ జనులు పశ్చాత్తాపము పొంది-యుండలేదని, వారు దుఃఖ పడుదురు.

12 ఇప్పుడు, ఈ సంగతులు యాకోబు వంశము యొక్క శేషమునకు వ్రాయబడినవి, మరియు అవి ఈ మాదిరిని వ్రాయబడినవి. ఎందుకనగా దుర్మార్గము వారిని ముందుకు తేలేదని, అది దేవుని వలన తెలియును, మరియు ఆయన యుక్త సమయమున, అవి ముందుకు వచ్చునట్లు ప్రభువు-నకు దాచివేయబడవలెను.

13 మరియు నేను పొందిన ఈ ఆజ్ఞ మరియు ఇదిగో, తన వివేకమందు సరియైనదని ఆయన చూచినప్పుడు ప్రభువు యొక్క ఆజ్ఞ ప్రకారము అవి ముందుకు వచ్చును.

14 మరియు ఇదిగో, అవి యూదుల యొక్క అవిశ్వాసులకు వెళ్ళును; మరియు యేసు జీవము గల దేవుని యొక్క కూమారుడైన క్రీస్తు అని,

ఆయన నిబంధన యొక్క నెరవేర్పునకు, యూదులను లేక ఇశ్రాయేలు యొక్క వంశము వారందరినీ, వారి స్వాస్థ్యము యొక్క దేశమునకు పునఃస్థాపించుటలో, ఆయన గొప్ప మరియు నిత్య సంకల్పమును, తండ్రి, తన మిక్కిలి ప్రియ కుమారుని ద్వారా తెచ్చుననని, వారు ఒప్పింపబడునట్లు, ఈ ఉద్దేశము నిమిత్తము అవి వెళ్ళును.

15 మరియు ఈ జనుల యొక్క సంతానము అన్యులనుండి వారికి ముందుకు వెళ్ళు, ఆయన యొక్క సువార్తను, అధిక సంపూర్ణముగా విశ్వసించవలెనని; ఏలయనగా, ఈజనులు చెదరగొట్టబడుదురు మరియు మా మధ్య ఎన్నడూ ఉండని, అవును లేమనీయుల మధ్య ఉండిన దాని వర్ణనను కూడ మించిన, ఒక నల్లని, ఒక మలినమైన మరియు ఒక అసహ్యమైన జనులగుదురు; మరియు ఇది, వారి అవిశ్వాసము మరియు విగ్రహారాధనను బట్టియే.

16 ఏలయనగా ఇదిగో, ప్రభువు యొక్క ఆత్మ వారి పితరులతో పోరాడుట ఇప్పటికే నిలిపివేసెను, మరియు వారు, లోకమందు క్రీస్తు మరియు దేవుడు లేక యున్నారు; మరియు వారు, గాలి యెదుట పొట్టువలే తరుమబడియున్నారు.

17 వారు ఒకప్పుడు, ఒక ఆహ్లాదకరమైన జనులైయుండిరి; మరియు వారు, తమ కాపరిగా క్రీస్తును కలిగియుండిరి. అవును, వారు తండ్రియైన దేవుని ద్వారా కూడ, నడిపింపబడిరి.

18 కానీ ఇప్పుడు ఇదిగో, గాలియెదుట పొట్టు కొట్టుకొని పోవునట్లు కూడ, తెరచాప లేక లంగరు లేని, లేక దానిని నడపుటకు దేనినీ లేకుండ లేక అలలపైన కొట్టుకొని పోవు, ఒక పడవ వలే, వారు సాతాను చేత నడిపింపబడిరి: మరియు ఆ పడవ ఎట్లుండునో, వారు కూడ అట్లే ఉండిరి.

19 మరియు ఇదిగో, వారు దేశమందు పొందవలసిన వారి ఆశీర్వాదములను, ప్రభువు దేశమును స్వాధీన పరచుకొన బోవు అన్యుల కొరకు నిలిపివేసెను.

20 కానీ ఇదిగో, ఇది జరుగును, వారు అన్యుల చేత తరుమబడి మరియు చెదరగొట్టబడుదురు, మరియు వారు, అన్యుల చేత తరుమబడి మరియు చెదరగొట్టబడిన తరువాత, ఇదిగో అప్పుడు, అబ్రాహామునకు మరియు ఇశ్రాయేలు వంశము వారందరికి, ఆయన చేసిన నిబంధనను ప్రభువు జ్ఞాపకము చేసుకొనును.

21 మరియు వారి కొరకు నీతిమంతులు ఆయనకు చేసిన ప్రార్థనలను కూడ, ప్రభువు జ్ఞాపకము చేసుకొనును.

22 మరియు అప్పుడు, ఓ అన్యులైన మీరు, పశ్చాత్తాపము పొంది మరియు మీ చెడు మార్గముల నుండి మీరు తిరిగితేనే తప్ప, దేవుని శక్తి యెదుట మీరెట్లు నిలువగలరు?

23 మీరు దేవుని యొక్క హస్తములలో ఉన్నారని మీరెరుగరా? ఆయన సమస్త శక్తిని కలిగి యున్నాడని మరియు ఆయన గొప్ప ఆజ్ఞకు భూమి ఒక చుట్ట వలే, చుట్టబడునని మీరెరుగరా?

24 కాబట్టి మీరు పశ్చాత్తాపము పొందుడి, మరియు ఆయన యెదుట మిమ్ములను తగ్గించుకొనుడి, లేని యెడల ఆయన మీకు వ్యతిరేకముగా న్యాయమందు బయటికి వచ్చును—లేని యెడల, యాకోబు సంతానము యొక్క శేషము, మీ మధ్య ఒక సింహమువలే ముందుకు వెళ్ళును, మరియు మిమ్ములను ముక్కలుగా చీల్చివేయును; మరియు విడిపించుటకు ఎవడును ఉండడు.

## అధ్యాయము 6

*నీఫైయులు ఆఖరి యుద్ధముల నిమిత్తము కుమోరా యొక్క దేశమునకు చేరుదురు—మోర్మన్ పవిత్ర వృత్తాంతములను కుమోరా కొండ యందు దాయును — లేమనీయులు విజయులగుదురు, మరియు నీఫైయుల దేశము నాశనము చేయబడును — వందల వేలమంది ఖడ్గము చేత సంహరింపబడుదురు. సుమారు క్రీ. శ. 385. సం.*

మరియు ఇప్పుడు, నాజనులైన నీఫైయుల యొక్క నాశనమును గూర్చి నావృత్తాంతమును, నేను పూర్తి చేయుచున్నాను. మరియు ఇది జరిగెను, మేము లేమనీయుల యెదుట ముందుకు నడిచితిమి.

2 మరియు మోర్మన్ అను నేను, లేమనీయుల యొక్క రాజునకు ఒక లేఖను వ్రాసితిని మరియు కుమోరా అని పిలువబడిన ఒక కొండ వద్ద, కుమోరా యొక్క దేశమందు మేము, మా జనులతో కలిసి సమకూడునట్లు అతడు మాకు అనుమతి

ఇయ్యవలెనని మరియు మేము, వారితో యుద్ధము
చేయగలమని అతనిని కోరితిని.
3 మరియు ఇది జరిగెను, నేను కోరిన
విషయమును లేమనీయుల యొక్క రాజు మాకు
అనుగ్రహించెను.
4 మరియు ఇది జరిగెను, మేము కుమోరా యొక్క
దేశమునకు ముందుకు నడిచితిమి, మరియు
కుమోరా కొండ చుట్టు మాగుడారములను వేసు-
కొంటిమి; మరియు అది అనేక జలములు, నదులు
మరియు నీటి ఊటల యొక్క ఒక దేశమందు
ఉండెను; మరియు ఇక్కడ మేము లేమనీయులపైన
అనుకూలత సంపాదించుటకు నిరీక్షణను కలిగి-
యుంటిమి.
5 మరియు మూడు వందల ఎనుబది నాలుగు
సంవత్సరములు గతించిపోయినప్పుడు, మేము
మా జనులలో మిగిలిన వారందరము కుమోరా
దేశమునకు చేరియుంటిమి.
6 మరియు ఇది జరిగెను, మేము మా జను-
లందరు ఒక్కటిగా కుమోరా యొక్క దేశమునకు
చేరినప్పుడు, ఇదిగో మోర్మన్ అను నేను ముసలి
వాడనగుట ప్రారంభించితిని; మరియు అది నా
జనుల యొక్క చివరి పోరాటమని ఎరిగి మరియు
మా పితరుల ద్వారా క్రిందికి అందించబడిన
పవిత్రమైన వృత్తాంతములు, లేమనీయుల యొక్క
చేతులలోనికి పడకుండ చూడవలెనని, ప్రభువు
చేత ఆజ్ఞాపించబడియుంటిని. (ఏలయనగా,
లేమనీయులు వాటిని నాశనము చేయుదురు)
కాబట్టి, నేను ఈ వృత్తాంతమును, నీఫై యొక్క
పలకల నుండి చేసితిని. మరియు నేను, నా
కుమారుడైన మొరోనైకి ఇచ్చిన ఈ కొద్ది పలకలు
తప్ప, ప్రభువు యొక్క హస్తము ద్వారా నాకు
అప్పగించబడిన వృత్తాంతములన్నిటినీ కుమోరా
కొండలో దాచివేసితిని.
7 మరియు ఇది జరిగెను, ఇప్పుడు నా జనులు,
తమ భార్యలు మరియు తమ పిల్లలతో
లేమనీయుల యొక్క సైన్యములు, వారి వైపు నడచి
వచ్చుటను చూచిరి, మరియు సమస్త దుర్మార్గుల
యొక్క రొమ్ములను నింపు, మరణము యొక్క ఆ
ఘోరమైన భయముతో, వారిని ఎదుర్కొనుటకు
వారు వేచియుండిరి.
8 మరియు ఇది జరిగెను, వారు మాకు
వ్యతిరేకముగా యుద్ధము చేయుటకు వచ్చిరి.
మరియు వారి సంఖ్యల యొక్క గొప్పతనమును
బట్టి, ప్రతి ఆత్మ మహాభీతితో నిండెను.
9 మరియు ఇది జరిగెను, వారు ఖడ్గముతో
మరియు విల్లుతో మరియు బాణముతో మరియు
గొడ్డలితో మరియు అన్ని రకములైన యుద్ధ
ఆయుధములతో నా జనులపైన పడిరి.
10 మరియు ఇది జరిగెను, నామనుష్యులు,
అవును నాతోనున్న, నా పదివేల మంది కూడ,
నరికి వేయబడిరి. మరియు నేను మధ్యలో గాయ-
పడితిని, మరియు వారు, నా ప్రక్క నుండి
వెళ్ళిరి కాబట్టి వారు, నా ప్రాణమునకు ముగింపు
పెట్టలేదు.
11 మరియు వారు, వెళ్ళి మరియు మా ఇరువది
నలుగురిని తప్ప (వీరి మధ్య నా కుమారుడు
మొరోనై ఉండెను) నా జనులందరినీ నరికి
వేసినప్పుడు, మరియు మేము మా జనుల
యొక్క మృతులలో నుండి మిగిలిన వారమై-
యుండి, ఉదయమున లేమనీయులు వారి దండు-
లకు తిరిగి వెళ్ళిపోయినప్పుడు, కుమోరా కొండ
యొక్క శిఖరము నుండి నేను ముందుగా ఉండి
నడిపించిన నరికి వేయబడిన నాజనుల యొక్క
పదివేల మందిని చూచితిమి.
12 మరియు నా కుమారుడు, మొరోనై చేత
నడిపించబడిన నా జనుల యొక్క పదివేలమందిని
కూడ మేము చూచితిమి.
13 మరియు ఇదిగో, గిద్‌గిద్దొనా యొక్క పదివేల-
మంది కూడ పడిపోయిరి, మరియు మధ్యలో
అతడు కూడ.
14 మరియు లామా, అతని పదివేలమందితో
పడిపోయెను, మరియు గిల్గాల్ అతని పది వేల-
మందితో పడిపోయెను మరియు లింహా అతని
పదివేలమందితో పడిపోయెను, మరియు జెనియమ్
అతని పదివేల మందితో పడిపోయెను, మరియు
క్యుమెనిహా మరియు మొరోనైహా మరియు
ఆంటియోనమ్ మరియు షిబ్లోమ్ మరియు షెమ్
మరియు జాష్ ప్రతి ఒక్కరు, తమ పదివేల-
మందితో పడిపోయిరి.
15 మరియు ఇది జరిగెను, మరి పదిమంది ప్రతి
ఒక్కరు, తమ పదివేల మందితో ఖడ్గము చేత
కూలిన వారుండిరి. అవును, నాతోఉన్న ఆ ఇరువది
నలుగురు మరియు ఇంక దక్షిణ దేశముల లోనికి
తప్పించుకొనిపోయిన, ఒక కొద్ది మంది మరియు

లేమనీయుల వైపునకు, మారి వెళ్ళిపోయిన, ఒక కొద్దిమంది తప్ప, నా జనులందరు కూడ పడి-పోయిరి, మరియు వారి మాంసము మరియు ఎముకలు మరియు రక్తము నేల మీద కృళ్ళి-పోవుటకు మరియు చితికి మరియు వారి తల్లి, భూమికి తిరిగి చేరుటకు, వారిని సంహరించిన వారి యొక్క చేతుల ద్వారా విడువబడి, భూమి యొక్క ముఖముపైన పడి యుండెను.

16 మరియు నా జనులలో సంహరింపబడిన వారిని బట్టి, నాఆత్మ వేదనతో చినిగిపోయెను, మరియు నేను ఏడ్చితిని.

17 ఓ అందమైన వారైన మీరు, ప్రభువు యొక్క మార్గముల నుండి మీరెట్లు వెడలిపోగలిగితిరి! ఓ అందమైన వారైన మీరు, మిమ్ములను చేర్చు-కొనుటకు, చాచిన చేతులతో నిలిచిన ఆ యేసును మీరెట్లు తిరస్కరించగలిగితిరి!

18 ఇదిగో, మీరు దీనిని చేసియుండని యెడల, మీరు పడిపోయియుండెడి వారు కారు. కానీ ఇదిగో, మీరు పడిపోయియున్నారు, మరియు నేను మీ నష్టమును గూర్చి దుఃఖపడుచున్నాను.

19 ఓ అందమైన కుమారులు మరియు కుమార్తె-లైన మీరు, తండ్రులు మరియు తల్లులైన మీరు, భర్తలు మరియు భార్యలైన మీరు, అందమైన వారైన మీరు, మీరు పడిపోవుట ఎట్లు జరిగినది.

20 కానీ ఇదిగో, మీరు వెడలిపోతిరి మరియు నాదుఃఖములు మిమ్ములను తిరిగి తీసుకొని రాలేవు.

21 మరియు నీ క్షయమైనది అక్షయతను ధరించు-కొనవలసిన మరియు కలుషితంలో ఇప్పుడు కృళ్ళుచున్న, ఈ శరీరములు త్వరలోనే శాశ్వతమైన శరీరములుగా కావలసిన దినము త్వరగా వచ్చును, మరియు అప్పుడు, నీ క్రియలనుబట్టి క్రీస్తు యొక్క న్యాయపీఠము ముందు తీర్పు తీర్చబడుటకు, నీవు నిలువ వలసియున్నది; మరియు ఒక వేళ నీవు నీతిమంతుడవైన యెడల, అప్పుడు నీ ముందు వెళ్ళిన నీపితరులతో నీవు ధన్యుడవై యుందువు.

22 ఓ మీ మీద ఈగొప్ప నాశనము వచ్చి యుండుటకు ముందు, మీరు పశ్చాత్తాపము పొందిన యెడల ఎంత మేలు. కానీ ఇదిగో, మీరు వెడలి పోయియున్నారు; మరియు తండ్రి, అవును, పరలోకము యొక్క నిత్యతండ్రి మీస్థితిని యెరిగి-యున్నాడు, మరియు ఆయన న్యాయము మరియు కనికరమును బట్టి, ఆయన మీతో జరిగించును.

## అధ్యాయము 7

*కడవరి దినముల యొక్క లేమనీయులను క్రీస్తు నందు విశ్వాసముంచి ఆయన సువార్తను అంగీకరించి మరియు రక్షణ పొందుమని మోర్మన్ ఆహ్వానించును—బైబిలును విశ్వసించు వారందరు మోర్మన్ యొక్క గ్రంథమును కూడ విశ్వసించుదురు. సుమారు క్రీ. శ. 385. సం.*

మరియు ఇప్పుడు ఇదిగో, వారి పితరుల యొక్క క్రియల విషయమై, వారు తెలుసుకొనునట్లు, ఒక-వేళ దేవుడు నా మాటలను వారికి ఇచ్చునేమోయని విడిచిపెట్టబడిన ఈ జనుల యొక్క శేషమునకు, నేను కొంత చెప్పెదను. అవును, ఇశ్రాయేలు వంశము యొక్క శేషమైన మీరు, మీతో నేను చెప్పుచున్నాను: మరియు నేను చెప్పుచున్న మాటలు ఇవే.

2 మీరు ఇశ్రాయేలు యొక్క వంశము వారని, మీరు తెలుసుకొనుడి.

3 మీరు పశ్చాత్తాపమునకు రావలెనని; లేని యెడల, మీరు రక్షింపబడలేరని, మీరు తెలుసు-కొనవలెను.

4 మీరు మీ యుద్ధ ఆయుధములను క్రింద పడవేయవలెను; మరియు రక్తము చిందించుటలో ఇక ఏ మాత్రము ఆనందించరాదని మరియు దేవుడు మీకు ఆజ్ఞాపించితేనే తప్ప, వాటిని తిరిగి తీసుకొనరాదని మీరు తెలుసుకొన-వలెను.

5 మీరు మీ పితరుల యొక్క జ్ఞానమునకు వచ్చి మరియు మీ పాపములు మరియు దుర్ణీతులన్నిటి విషయమై, పశ్చాత్తాపము పొంది, మరియు ఆయన దేవుని యొక్క కుమారుడని యేసు క్రీస్తు నందు విశ్వసించి, మరియు ఆయన యూదుల చేత సంహరింపబడెనని మరియు తండ్రి యొక్క శక్తి ద్వారా, ఆయన తిరిగి లేచియున్నాడని, దాని ద్వారా ఆయన సమాధిపైన జయమును పొంది-యున్నాడని మరియు ఆయనలో మరణము యొక్క ముల్లుమ్రింగి వేయబడినదని, మీరు తెలుసుకొనుడి.

6 మరియు ఆయన మృతుల యొక్క పునరుత్థానమును తెచ్చును. దాని ద్వారా ఆయన న్యాయపీఠము యెదుట నిలువబడుటకు మనుష్యుడు లేపబడవలెను.

7 మరియు ఆయన లోకము యొక్క విమోచనను తెచ్చెను. దానిని బట్టి తీర్పు దినమున ఆయన యెదుట నిర్దోషిగా కనుగొనబడిన వాడు, ఆయన రాజ్యమందు దేవుని యొక్క సన్నిధిలో నివసించుటకు, ఏక దేవుడైన తండ్రికి మరియు కుమారునికి మరియు పరిశుద్ధాత్మకు, అంతములేని సంతోషము యొక్క స్థితిలో పైనున్న గాయకులతో కలిసి నిరంతరము స్తుతులు పాడుటకు, అతనికి ఇవ్వబడెను.

8 కాబట్టి పశ్చాత్తాపము పొంది మరియు యేసు యొక్క నామమందు బాప్తీస్మమునొందుడి, మరియు ఈ వృత్తాంతమందే కాక యూదుల నుండి అన్యులకు వచ్చు వృత్తాంతము, అన్యుల నుండి మీకు వచ్చు వృత్తాంతమందు కూడ, మీముందు ఉంచబడిన క్రీస్తు యొక్క సువార్తను పట్టుకొనుడి.

9 ఏలయనగా ఇదిగో, మీరు దానిని విశ్వసించు ఉద్దేశమునకై ఇది వ్రాయబడినది, మరియు మీరు దానిని విశ్వసించిన యెడల, దీనిని కూడ విశ్వసించెదరు; మరియు మీరు దీనిని విశ్వసించిన యెడల, మీపితరులు మరియు వారి మధ్య దేవుని యొక్క శక్తి ద్వారా చేయబడిన అద్భుతమైన క్రియలను గూర్చి కూడ, మీరు తెలుసుకొందురు.

10 మరియు మీరు యాకోబు సంతానము యొక్క శేషమని కూడ మీరు తెలుసుకొందురు. కాబట్టి మీరు మొదటి నిబంధన యొక్క జనుల మధ్య లెక్కింపబడియున్నారు; మరియు మీరు క్రీస్తు నందు విశ్వసించి మరియు ఆయన, మనకు ఆజ్ఞాపించిన దాని ప్రకారము, మన రక్షకుని యొక్క మాదిరిని వెంబడించుచూ, మొదట నీటితో, తరువాత అగ్నితో మరియు పరిశుద్ధాత్మతో, బాప్తీస్మము పొందిన యెడల, తీర్పు దినమున మీకు మేలగును. ఆమేన్.

## అధ్యాయము 8

*లేమనీయులు, నీఫైయులను వెతికి మరియు నాశనము చేయుదురు — మోర్మన్ యొక్క గ్రంథము, దేవుని యొక్క శక్తి ద్వారా ముందుకు వచ్చును—ప్రభువు యొక్క పనికి వ్యతిరేకముగా ఉగ్రతను మరియు కలహమును ప్రదర్శించు వారి పైన ఆపదలు ప్రకటించబడినవి—నీఫైయుల వృత్తాంతము, వారి దుర్మార్గము, నైతిక పతనము, మరియు విశ్వాస-భ్రష్టత్వము యొక్క దినమందు ముందుకు వచ్చును. సుమారు క్రీ. శ. 400—421. సం.*

ఇదిగో మొరోనై అను నేను, నాతండ్రి మోర్మన్ యొక్క గ్రంథమును ముగించుచున్నాను. ఇదిగో, నేను వ్రాయుటకు కొన్ని విషయములను మాత్రమే కలిగియున్నాను. ఆవిషయములు నేను, నా తండ్రి చేత ఆజ్ఞాపించబడియున్నాను.

2 మరియు ఇప్పుడు ఇది జరిగెను, కుమోరా వద్ద ఆగొప్ప మరియు భయంకరమైన యుద్ధము తరువాత, ఇదిగో దక్షిణమువైపు దేశములోనికి తప్పించుకొని పోయిన, నీఫైయులందరూ నాశనము చేయబడువరకు లేమనీయుల చేత వేటాడబడిరి.

3 మరియు నా తండ్రి కూడ వారి చేత చంపబడెను, మరియు నాజనుల నాశనము యొక్క దుఃఖ-పూరితగాధను వ్రాయుటకు నేను ఒక్కడనే మిగిలి-యున్నాను. కానీ, ఇదిగో వారు వెడలిపోయిరి. మరియు నేను, నా తండ్రి యొక్క ఆజ్ఞను నెరవేర్చుచున్నాను మరియు ఒకవేళ వారు నన్ను సంహరించుదురేమో నేను ఎరుగను.

4 కాబట్టి నేను వృత్తాంతములను వ్రాసి మరియు భూమిలో దాచిపెట్టెదను, మరియు నేను, ఎక్కడికి వెళ్ళెదనో అది ప్రాముఖ్యము కాదు.

5 ఇదిగో, నా తండ్రి ఈవృత్తాంతమును చేసి-యున్నాడు, మరియు ఆయన ఉద్దేశమును వ్రాసి-యున్నాడు: మరియు ఇదిగో, పలకలపైన నేను స్థలము కలిగిన యెడల, నేను కూడ దానిని వ్రాసెదను: కానీ నేను కలిగి లేను. మరియు నేను ఎట్టి ముడిలోహమును కలిగి లేను. ఏలయనగా, నేను ఒంటరిగా ఉన్నాను. నాతండ్రి యుద్ధములో సంహరింపబడెను. మరియు నా బంధువులందరు కూడా మరియు నేను ఏ స్నేహితులను లేక-యున్నాను, లేక పోవుటకు ఏ స్థలము లేదు: మరియు నేను బ్రదుకునట్లు ప్రభువు ఎంతకాలము అనుమతించునో నేనెరుగను.

6 ఇదిగో, మన ప్రభువు మరియు రక్షకుని యొక్క రాకనుండి నాలుగు వందల సంవత్సరములు గతించిపోయెను.

7 మరియు ఇదిగో, వారు లేకపోవునట్లు కూడ, నా జనులైన నీఫైయులను, లేమనీయులు పట్టణము

నుండి పట్టణమునకు మరియు స్థలము నుండి
స్థలమునకు వేటాడిరి; మరియు వారి పతనము
గొప్పది. అవును, నా జనులైన నీఫైయుల యొక్క
నాశనము గొప్పది మరియు ఆశ్చర్యకరమైనది.
8 మరియు ఇదిగో, దానిని చేసినది, అది
ప్రభువు యొక్క హస్తమే మరియు ఇదిగో, ఇంకను
లేమనీయులు ఒకనితో ఒకడు యుద్ధముతో
నుండిరి; మరియు ఈ దేశము యొక్క సమస్త
ముఖము హత్య మరియు రక్తపాతము యొక్క ఒక
నిత్య చక్రమైనది; మరియు యుద్ధము యొక్క
ముగింపును ఎవడు ఎరుగడు.
9 మరియు ఇప్పుడు ఇదిగో, వారినిగూర్చి నేనిక
ఏమాత్రము చెప్పుట లేదు. ఏలయనగా, దేశము
యొక్క ముఖముపైన లేమనీయులు మరియు
బందిపోట్లు తప్ప ఎవరును లేరు.
10 మరియు జనులతో నిలిచి యుండుటకు
ప్రభువు వారిని అనుమతించనంతగా, జనుల
యొక్క దుర్మార్గము గొప్పదగు వరకు దేశమందు
నిలిచిన, యేసు యొక్క శిష్యులు తప్ప, నిజమైన
దేవునిని ఎరిగిన వారెవరును లేరు; మరియు వారు,
భూమి యొక్క ముఖముపైన ఒకవేళ ఉన్నారేమో ఏ
మనుష్యుడూ ఎరుగడు.
11 కానీ ఇదిగో, నా తండ్రి మరియు నేను వారిని
చూచియున్నాము; మరియు వారు, మాకు పరిచర్య
చేసిరి.
12 మరియు ఈ వృత్తాంతమును అంగీకరించి
మరియు దానిలోనున్న తప్పులను బట్టి దానిని
ఖండించని వాడు, వీటి కంటే గొప్ప విషయము-
లను ఎరుగును. ఇదిగో, నేను మొరోనైని. మరియు
అది సాధ్యమైన యెడల, నేను మీకు అన్ని-
విషయములను తెలియజేసెదను.
13 ఇదిగో, ఈ జనులను గూర్చి మాట్లాడుట
యొక్క ముగింపును, నేను చేసెదను. నేను
మోర్మన్ యొక్క కుమారుడను మరియు నాతండ్రి
నీఫై యొక్క వంశస్థుడు.
14 మరియు ఈ వృత్తాంతమును ప్రభువునకు
దాచి పెట్టునది నేనే. ప్రభువు యొక్క ఆజ్ఞను బట్టి
వాటి యొక్క పలకలు ఎట్టి విలువను కలిగి లేవు.
ఏలయనగా, లాభము పొందుటకు ఎవడును
వాటిని పొందలేడని, ఆయన నిజముగా చెప్పు-
చున్నాడు. కానీ, దాని యొక్క వృత్తాంతము గొప్ప
విలువ కలిగినది; మరియు దానిని వెలుగులోనికి
తెచ్చు వానిని ప్రభువు ఆశీర్వదించును.
15 ఏలయనగా, అది అతనికి దేవునిచేత ఇవ్వ-
బడితేనే తప్ప, దానిని వెలుగులోనికి తెచ్చుటకు
ఎవడును శక్తిని కలిగియుండడు. ఏలయనగా
అది, ఆయన మహిమ లేక ప్రాచీనమైన మరియు
దీర్ఘ కాలము చెదరిన, ప్రభువు యొక్క నిబంధన
జనుల యొక్క క్షేమమునకు మాత్రమే ప్రత్యేకించ-
బడి, చేయబడవలెనని దేవుడు ఇచ్ఛయించు-
చున్నాడు.
16 మరియు ఈ వృత్తాంతమును, వెలుగులోనికి
తెచ్చువాడు ధన్యుడు. ఏలయనగా దేవుని యొక్క
వాక్యము ప్రకారము అది అంధకారములో నుండి
వెలుగులోనికి తేబడును. అవును, అది భూమిలో
నుండి బయటికి తేబడును; మరియు అది
అంధకారములోనుండి బయటికి ప్రకాశించును;
మరియు జనుల యొక్క జ్ఞానమునకు వచ్చును:
మరియు అది దేవుని యొక్క శక్తి ద్వారా చేయ-
బడును.
17 మరియు ఒకవేళ తప్పులున్నయెడల అవి
మనుష్యుని యొక్క తప్పులే. కానీ ఇదిగో,
మేమెట్టి తప్పును ఎరుగము. అయినప్పటికినీ
దేవుడు అన్నివిషయములను ఎరుగును. కాబట్టి
ఎవడు ఖండించునో అతడు ఎరుగ వలెను;
లేని యెడల అతడు నరకాగ్ని యొక్క అపాయ-
మందుండును.
18 మరియు నాకు చూపుము లేని యెడల నీవు
కొట్టబడుదువు, అని చెప్పు వాడెరుగవలెను, లేని
యెడల ప్రభువు ద్వారా నిషేధింపబడిన దానిని
అతడు ఆజ్ఞాపించును.
19 ఏలయనగా, ఇదిగో తొందరపాటుగా తీర్పు
తీర్చు వాడు, తిరిగి తొందరపాటుగానే తీర్పు
తీర్చబడును. ఏలయనగా, అతని క్రియలను బట్టి
అతని జీతముండును. కాబట్టి ఎవడు కొట్టునో
తిరిగి ప్రభువు చేత కొట్టబడును.
20 లేఖనము ఏమి చెప్పుచున్నదో చూడుడి—
మనుష్యుడు కొట్టరాదు, లేక అతడు తీర్పు తీర్చ
రాదు. ఏలయనగా, తీర్పు నాది మరియు పగ కూడ
నాది మరియు నేను బదులు చెల్లించెదనని ప్రభువు
చెప్పుచున్నాడు.
21 మరియు ప్రభువు యొక్క పనికి మరియు

ఇశ్రాయేలు యొక్క వంశమువారైన, ప్రభువు యొక్క నిబంధన జనులకు వ్యతిరేకముగా ఆగ్రహము మరియు కలహమును ప్రదర్శించి మరియు మేము ప్రభువు యొక్క పనిని నాశనము చేసెదము మరియు ఇశ్రాయేలు యొక్క వంశముతో ఆయన చేసిన, ఆయన నిబంధనను ప్రభువు జ్ఞాపకము చేసుకొనడని చెప్పు వాడు, నరికి వేయబడి మరియు అగ్నిలోనికి పడ వేయబడు అపాయములో ఉన్నాడు.

22 ఏలయనగా, ప్రభువు యొక్క నిత్య సంకల్పములు ఆయన వాగ్దానములన్నియు నెరవేరువరకు కొనసాగును.

23 యెషయా యొక్క ప్రవచనములను పరిశీలించుడి. ఇదిగో నేను, వాటిని వ్రాయలేను. అవును, ఇదిగో నాముందు వెళ్ళిన ఈ దేశమును స్వాధీన పరచుకొనిన ఆ పరిశుద్ధులు మొర పెట్టుదురు. అవును, ధూళి నుండి కూడ వారు ప్రభువునకు మొర పెట్టుదురని, నేను మీతో చెప్పుచున్నాను: మరియు ప్రభువు జీవించి-నట్లుగానే, ఆయన వారితో చేసిన నిబంధనను, ఆయన జ్ఞాపకము చేసుకొనును.

24 మరియు అవి, వారి సహోదరుల నిమిత్తమని, వారి ప్రార్థనలను ఆయన ఎరుగును; మరియు ఆయన వారి విశ్వాసమును ఎరుగును. ఏలయనగా, ఆయన నామమందు వారు పర్వతములను కదిలించ గలిగిరి; మరియు ఆయన నామమందు, వారు భూమిని కంపించునట్లు చేయగలిగిరి: మరియు ఆయన వాక్యము యొక్క శక్తి ద్వారా, వారు చెరసాలలను నేలకు దొర్లిపడునట్లు చేసిరి. అవును, ఆయన వాక్యము యొక్క శక్తినిబట్టి, అగ్నిగుండము లేక అడవి మృగములు లేక విష-సర్పములు వారికి హానిచేయలేక పోయెను.

25 మరియు ఇదిగో, వారి ప్రార్థనలు ఈ విషయములను ముందుకు తెచ్చుటకు ప్రభువు అనుమతించు వాని నిమిత్తము కూడ అయి-యున్నవి.

26 మరియు అవి రావని ఎవడును చెప్ప-నవసరము లేదు. ఏలయనగా, అవి తప్పక వచ్చును. ఏలయనగా, ప్రభువు దానిని పలికి-యున్నాడు. ఏలయనగా, భూమి నుండి ప్రభువు యొక్క హస్తము ద్వారా అవి వచ్చును: మరియు దానినెవరూ ఆపలేరు, మరియు అద్భుత కార్యములు ఆపివేయబడినవని చెప్పబడు ఒక దినమందు, అది వచ్చును: మరియు మృతులలో-నుండి ఒకడు మాట్లాడునట్లు కూడ అది వచ్చును.

27 మరియు రహస్య కూడికలు మరియు అంధకార క్రియలను బట్టి పరిశుద్ధుల యొక్క రక్తము, ప్రభువునకు మొర పెట్టు దినమున, అది వచ్చును.

28 అవును, దేవుని యొక్క శక్తి నిరాకరించబడి మరియు సంఘములు చెరుపబడి మరియు వారి హృదయముల యొక్క గర్వమందు పైకెత్తబడు దినమున, అవును, వారి సంఘములకు చెందు వారు అసూయ చెందునంతగా కూడ, సంఘముల యొక్క నాయకులు మరియు ఉపదేశకులు వారి హృదయముల యొక్క గర్వమందు కూడ లేచు దినమున అది వచ్చును.

29 అవును, విదేశములలో అగ్నులు మరియు తుఫానులు మరియు పొగ మేఘములు వినబడు దినమున, అది వచ్చును.

30 మరియు వివిధ స్థలములలో యుద్ధములు, యుద్ధములను గూర్చిన వదంతులు మరియు భూకంపములను గూర్చి కూడ వినబడును.

31 అవును, భూమి యొక్క ముఖము పైన గొప్ప కాలుష్యములుండు దినమున, అది వచ్చును. హత్యలు మరియు దొంగతనములు మరియు అబద్ధములు మరియు మోసములు మరియు జారత్వములు; మరియు అన్ని రకములైన అసహ్యములుండును. అప్పుడు ఇట్లు చెప్పు అనేకులుందురు. ఇది చేయుము లేక, అది చేయుము మరియు అది ప్రాముఖ్యము కాదు. ఏలయనగా, ప్రభువు అంత్యదినమున అట్టి వారిని పైకెత్తును. కానీ అట్టి వారికి ఆపద. ఏలయనగా, వారు ఘోర దుష్టత్వమందు మరియు దుర్నీతి యొక్క బంధకములలోనున్నారు.

32 అవును, నాయొద్దకు రండి మరియు మీ-ధనమును బట్టి, మీ పాపములు క్షమింపబడునని చెప్పుచూ కట్టబడిన సంఘములుండు దినమున, అది వచ్చును.

33 ఓ దుర్మార్గమైన మరియు మూర్ఖమైన మరియు మెడబిరుసు జనులైన మీరు, లాభము సంపాదించుటకు, మీ కొరకు సంఘములను, మీరెందుకు కట్టుకొని యున్నారు? మీరు, మీ ఆత్మలపైన నాశనమును తెచ్చుకొనునట్లు,

మీరెందుకు దేవుని యొక్క పరిశుద్ధ వాక్యమును
రూపాంతరము చేసియున్నారు? ఇదిగో, మీరు
దేవుని యొక్క బయల్పాటులవైపు చూడుడి.
ఏలయనగా ఇదిగో ఆ దినమున ఈ విషయము-
లన్నియూ నెరవేరవలసిన సమయము వచ్చును.
34 ఇదిగో, ఈ విషయములు మీ మధ్య
ముందుకు వచ్చు ఆదినమున, ప్రభువు నాకు
త్వరలో రావలసిన గొప్ప మరియు ఆశ్చర్యకర-
మైన విషయములను చూపియున్నాడు.
35 ఇదిగో, మీరు ఇక్కడున్నట్టు నేను మీతో
మాట్లాడుచున్నాను: మరియు మీరు ఇంకా లేరు.
కానీ ఇదిగో, యేసు క్రీస్తు మిమ్మలను నాకు చూపి-
యున్నాడు, మరియు మీక్రియలను నేనెరుగుదును.
36 మరియు మీ హృదయముల యొక్క గర్వ-
మందు మీరు నడచుచున్నారని నేనెరుగుదును.
కొద్దిమంది తప్ప, మిక్కిలి శ్రేష్ఠమైన వస్త్రములు
ధరించుటకు, అసూయ, కలహము మరియు
ద్వేషము మరియు హింసలు మరియు సమస్త
విధములైన దుర్ణీతులకు, తమ హృదయముల
యొక్క గర్వమందు తమను పైకెత్తుకొనని
వారెవరూ లేరు: మరియు మీహృదయముల యొక్క
గర్వమును బట్టి, మీ సంఘములు; అవును, ప్రతి
ఒక్కటి కూడ కలుషితమాయెను.
37 ఏలయనగా, ఇదిగో మీరు ధనమును
మరియు మీస్వాస్థ్యములు మరియు మీశ్రేష్ఠమైన
వస్త్రములు మరియు మీసంఘముల యొక్క
అలంకరణలను, పేద మరియు అక్కరలోనున్న
వారు, రోగులు మరియు బాధింపబడిన వారిని
ప్రేమించుట కంటే, అధికముగా మీరు ప్రేమించు-
చున్నారు.
38 ఓ హరించివేయుదాని కొరకు మిమ్మలను
అమ్ముకొను, కలుషితమైన వారలారా, వేషధారులారా,
ఉపదేశకులారా, దేవుని యొక్క పరిశుద్ధ
సంఘమును మీరెందుకు కలుషితము చేసి-
యున్నారు? క్రీస్తు యొక్క నామమును మీపైన
తీసుకొనుటకు మీరెందుకు సిగ్గు పడుచున్నారు?
ఎన్నడునూ చావని దౌర్భాగ్యము కంటే ఒక
అంతము లేని సంతోషము యొక్క విలువ
గొప్పదని మీరెందకు తలంచరు—లోకము
యొక్క పొగడ్త కొరకా?
39 మీరెందుకు జీవము లేని దానితో మిమ్మలను
అలంకరించుకొని; మరియు ఇంకను ఆకలితో-
నున్న వారిని, మరియు అక్కరలోనున్న వారిని;
మరియు దిగంబరులను: మరియు బాధింపబడిన
వారిని, మీ ప్రక్కనుండి వెళ్ళనిచ్చి మరియు వారిని
గమనించరు?
40 అవును, మీరెందుకు లాభము
సంపాదించుటకు, మీరహస్య అసహ్యములను
కట్టుదురు. మరియు విధవరాండ్రు ప్రభువు
యెదుట మొర పెట్టునట్లు; మరియు అనాథలు
ప్రభువు యెదుట మొర పెట్టునట్లు, మరియు మీ
తలల మీద పగ కొరకు, వారి తండ్రులు మరియు
వారి భర్తల యొక్క రక్తము కూడ నేల నుండి
ప్రభువునకు మొర పెట్టునట్లు చేయుదురు?
41 ఇదిగో, ప్రతీకారము యొక్క ఖడ్గము మీపైన
వ్రేలాడుచున్నది; మరియు పరిశుద్ధుల యొక్క
రక్తము నిమిత్తము, ఆయన మీ మీద పగ తీర్చు-
కొను సమయము త్వరగా వచ్చును. ఏలయనగా
వారి మొరలను ఆయన ఇక ఏమాత్రము సహించడు.

## అధ్యాయము 9

*క్రీస్తు నందు విశ్వసించని వారిని పశ్చాత్తాపము పొందుటకు మొరోనై పిలచును—విశ్వాసులపైన బయల్పాటులను మరియు బహుమానములను మరియు సూచక క్రియలను ఇచ్చు అద్భుత కార్యముల యొక్క దేవునిని అతడు ప్రకటించును—అవిశ్వాసమును బట్టి అద్భుత కార్యములు నిలిచిపోవును—విశ్వసించు వారిని సూచక క్రియలు అనుసరించును—మనుష్యులు వివేకము కలిగి మరియు ఆజ్ఞలను పాటించుటకు హెచ్చరింపబడుదురు. సుమారు క్రీ. శ. 401–421. సం.*

మరియు ఇప్పుడు, క్రీస్తునందు విశ్వసించని వారిని
గూర్చి కూడ నేను మాట్లాడుచున్నాను.
2 ఇదిగో, మీ దర్శనము యొక్క దినమందు,
మీరు విశ్వసించెదరా—ఇదిగో, ప్రభువు వచ్చు-
నప్పుడు; అవును, భూమి ఒక చుట్టవలే చుట్టబడి
మరియు పంచ భూతములు మిక్కిలి వేడిమితో
కరగిపోయే ఆ గొప్ప దినమున కూడ; అవును,
దేవుని యొక్క గొఱ్ఱెపిల్ల యెదుట నిలచుటకు
మీరు తేబడు, ఆ గొప్ప దినమందు—అప్పుడు
దేవుడు లేడని మీరు చెప్పెదరా?

3 అప్పుడు మీరు, ఇంకను క్రీస్తును తిరస్కరించెందరా; లేక మీరు దేవుని యొక్క గొఱ్ఱెపిల్లను చూడగలరా? మీదోషము యొక్క జ్ఞానమందు, మీరు ఆయనతో నివసించగలరని మీరు తలంచు చున్నారా? ఆయన న్యాయములను మీరు నిరంతరము దూషించిరను దోషము యొక్క జ్ఞానముతో మీ ఆత్మలు బాధింపబడుచుండగా, మీరు ఆ పరిశుద్ధ జీవితోనివసించుటకు సంతోషముగా ఉండగలరని మీరు తలంచుచున్నారా?

4 ఇదిగో, నరకమందు శిక్ష పొందిన ఆత్మలతో మీరు నివసించుట కంటే, ఆయన యెదుట మీ మలినత యొక్క జ్ఞానములో ఒక పరిశుద్ధమైన మరియు న్యాయమైన దేవునితో నివసించుటకు మీరు అధిక దౌర్భాగ్యులుగా ఉందురని, నేను మీతో చెప్పుచున్నాను.

5 ఏలయనగా ఇదిగో, మీరు దేవుని యెదుట, మీ దిగంబరత్వమును; మరియు దేవుని యొక్క మహిమ, మరియు యేసు క్రీస్తు యొక్క పరిశుద్ధతను కూడ చూచుటకు, మీరు తేబడినప్పుడు, అది మీ మీద ఒక ఆరని అగ్ని యొక్క మంటను రగులజేయును.

6 ఓ అవిశ్వాసులారా, అప్పుడు మీరు అంత్యదినమున గొఱ్ఱెపిల్ల యొక్క రక్తము ద్వారా కడుగబడి, బహుశ మీరు కళంకము లేక శుద్ధముగా, సుందరముగా మరియు తెల్లగా కనుగొనబడునట్లు, ప్రభువు వైపునకు తిరుగుడి. యేసు యొక్క నామమందు తండ్రికి బలముగా మొరపెట్టుడి.

7 మరియు తిరిగి నేను, దేవుని యొక్క బయల్పాటులను తిరస్కరించి మరియు అవి ముగిసిపోయినవని ఇక బయల్పాటులు, లేక ప్రవచనములు, లేక బహుమానములు, లేక స్వస్థతలు, లేక భాషలతో మాట్లాడుటలు, మరియు భాషల యొక్క అనువాదములు లేవని చెప్పు మీతో మాట్లాడుచున్నాను.

8 ఇదిగో, నేను మీతో చెప్పుచున్నాను. ఈ విషయములను తిరస్కరించు వాడు, క్రీస్తు యొక్క సువార్తను ఎరుగడు. అవును, అతడు లేఖనములను చదువ లేదు. అటులనైన యెడల, అతడు వాటిని గ్రహించలేదు.

9 ఏలయనగా, దేవుడు నిన్న, నేడు మరియు నిరంతరము ఏక రీతిగా ఉన్నాడని, మరియు ఆయనలో ఎట్టి అస్థిరత్వము లేక మార్పు యొక్క ఛాయ లేదని, మనము చదువుట లేదా?

10 మరియు ఇప్పుడు, అస్థిరుడు మరియు అతనిలో మార్పు యొక్క ఛాయ ఉన్న ఒక దేవుని మీరు, మీ కొరకు ఊహించుకొనిన యెడల, అప్పుడు మీరు అద్భుత కార్యముల యొక్క ఒక దేవుడు కాని, ఒక దేవుని మీ కొరకు ఊహించుకొని యున్నారు.

11 కానీ ఇదిగో, ఒక అద్భుతకార్యముల యొక్క దేవునిని, అబ్రాహాము యొక్క దేవుడు, మరియు ఇస్సాకు యొక్క దేవుడు, మరియు యాకోబు యొక్క దేవునిని కూడ, నేను మీకు చూపెదను. మరియు పరలోకములను, మరియు భూమిని, మరియు వాటిలో ఉన్న వస్తువులనన్నిటినీ సృష్టించినది ఆ దేవుడే.

12 ఇదిగో, ఆయన ఆదామును సృష్టించెను, మరియు ఆదాము ద్వారా మనుష్యుని యొక్క పతనము వచ్చెను. మరియు మనుష్యుని యొక్క పతనమును బట్టి, యేసు క్రీస్తు, తండ్రి మరియు కుమారుడు కూడ వచ్చెను, మరియు యేసు క్రీస్తును బట్టి, మనుష్యుని యొక్క విమోచన వచ్చెను.

13 మరియు యేసు క్రీస్తు ద్వారా వచ్చిన మమష్యుని యొక్క విమోచనను బట్టి, వారు ప్రభువు యొక్క సన్నిధిలోనికి తిరిగి తేబడిరి. అవును, దీనిలో మనుష్యులందరు విమోచింపబడి యున్నారు. ఎందుకనగా, క్రీస్తు యొక్క మరణము, పునరుత్థానమును తెచ్చును. అది ఒక అంతము లేని నిద్ర నుండి, ఒక విమోచనను తెచ్చును. ఆ నిద్ర నుండి మనుష్యులందరు ఒక బూరధ్వని చేసినప్పుడు, దేవుని యొక్క శక్తిద్వారా లేపబడుదురు: మరియు వారు, చిన్న మరియు గొప్ప ఇరువురు, ఏ మరణము ఐహిక మరణమైయున్నదో, అట్టి మరణము యొక్క నిత్య బంధకము నుండి విడిపించబడి మరియు విమోచింపబడి ముందుకు వచ్చెదరు; మరియు అందరు ఆయన న్యాయ పీఠము యెదుట నిలువబడెదరు.

14 మరియు అప్పుడు, వారిపైన పరిశుద్ధుని యొక్క తీర్పు వచ్చును; మరియు అప్పుడు, మలినమైన వాడు ఇంకను మలినముగా ఉండును: మరియు నీతిమంతుడైన వాడు ఇంకను

నీతిమంతుడై యుండును, సంతోషముగా ఉన్న-
వాడు ఇంకను సంతోషముగా ఉండును;
మరియు అసంతోషమగా ఉన్నవాడు ఇంకను
అసంతోషముగా ఉండే సమయము వచ్చును.
15 మరియు ఇప్పుడు, ఓ ఈ అద్భుత
కార్యములు చేయలేని, ఒక దేవునిని మీ కొరకు
ఊహించుకొన్నవారలారా, నేను మిమ్ములను
అడుగుచున్నాను. నేను చెప్పిన ఈ విషయము-
లన్నియు జరిగినవా? అంతము ఇంకను వచ్చినదా?
ఇదిగో, నేను మీతో చెప్పుచున్నాను లేదు
మరియు దేవుడు, అద్భుత కార్యముల యొక్క
దేవుడుగా ఉండుటను మాని వేయలేదు.
16 ఇదిగో, దేవుడు చేసిన క్రియలు మన-
కన్నులలో ఆశ్చర్యకరమైనవి కావా? అవును,
దేవుని యొక్క ఆశ్చర్యకరమైన కార్యములను
ఎవరు గ్రహించగలరు?
17 పరలోకము మరియు భూమి, ఆయన యొక్క
మాటచేత సృష్టించబడుట ఒక అద్భుత కార్యము
కాదని ఎవరు చెప్పెదరు? మరియు అయన మాట-
యొక్క శక్తిద్వారా మనుష్యుడు భూమి యొక్క
ధూళినుండి సృష్టింపబడెను; మరియు మాట
యొక్క శక్తిద్వారా అద్భుత కార్యములు చేయ-
బడెను.
18 మరియు యేసు క్రీస్తు అనేక బలమైన అద్భుత
కార్యములు చేయలేదని ఎవరు చెప్పెదరు?
మరియు అపోస్తలుల యొక్క చేతులద్వారా చేయ-
బడిన అనేక బలమైన అద్భుత కార్యములుండెను.
19 మరియు ఒకవేళ, అద్భుత కార్యములు
అప్పుడు చేయబడిన యెడల, దేవుడు అద్భుత
కార్యముల యొక్క దేవుడుగా ఉండుటకు,
ఎందుకు మానివేసియున్నాడు: మరియు ఇంకను
ఒక మార్పులేని జీవిగా ఉన్నాడు? మరియు ఇదిగో,
నేను మీతో చెప్పుచున్నాను, ఆయన మారడు.
అటులైన యెడల, ఆయన దేవునిగా ఉండుట
మానును, మరియు ఆయన దేవునిగా ఉండుట
మానడు; మరియు అద్భుత కార్యముల యొక్క
దేవుడై యున్నాడు.
20 మరియు నరుల యొక్క సంతానము
మధ్య అద్భుత కార్యములు చేయుటకు, ఆయన
ఎందుకు మానివేయునో కారణ మేమనగా, వారు
అవిశ్వాసమందు క్షీణించి మరియు సరియైన
మార్గము నుండి వెడలి పోయి, మరియు ఎవరిలో
వారు నమ్మకముంచవలెనో ఆ దేవునిని ఎరుగక
పోవుటయే.
21 ఇదిగో, నేను మీతో చెప్పుచున్నాను; దేనిని
సందేహించక క్రీస్తునందు విశ్వసించు వాడు,
క్రీస్తు యొక్క నామమందు, అతడు తండ్రిని ఏమి
అడిగినను, అది అతనికి అనుగ్రహింపబడును.
మరియు ఈ వాగ్దానము అందరికి భూమి యొక్క
అంచులకు కూడ అయిఉన్నది.
22 ఏలయనగా ఇదిగో, దేవుని కుమారుడైన
యేసు క్రీస్తు నిలిచి యుండవలసిన తన శిష్యు-
లతో; అవును మరియు సమూహము విను-
చుండగా తన శిష్యులందరికి కూడ, ఆ విధముగా
చెప్పెను. మీరు సర్వలోకములోనికి వెళ్ళుడి;
మరియు ప్రతిప్రాణికి సువార్తను బోధించుడి.
23 మరియు విశ్వసించి మరియు బాప్తీస్మము
పొందు వాడు రక్షింపబడును, కానీ విశ్వసించని
వాడు శిక్షింపబడును.
24 మరియు విశ్వసించు వారిని ఈ సూచక
క్రియలు అనుసరించును—నా నామమందు వారు
దయ్యములను వెళ్ల గొట్టుదురు. వారు క్రొత్త
భాషలతో మాట్లాడుదురు. వారు సర్పములను
ఎత్తిపట్టు కొందురు: మరియు వారు, ఏదైన విష-
వస్తువు త్రాగిన యెడల, అది వారికి హానిచేయదు.
వారు రోగులపైన చేతులుంచెదురు మరియు వారు
స్వస్థపరచబడుదురు.
25 మరియు ఏదియు సందేహించక, నా
నామమున ఎవడు విశ్వాసముంచునో, అతనికి
భూమి యొక్క అంచుల వరకు కూడ, నేను నా
మాటలను ధృఢపరచుదును.
26 మరియు ఇప్పుడు ఇదిగో, ప్రభువు యొక్క
కార్యములకు వ్యతిరేకముగా ఎవడు నిలువ-
గలడు? ఆయన మాటలను ఎవడు తిరస్కరించ-
గలడు? ప్రభువు యొక్క సర్వ శక్తిమంతమైన
బలము యెదుట ఎవడు పైకిలేవగలడు? ప్రభువు
యొక్క కార్యములను ఎవడు ద్వేషించును? క్రీస్తు
యొక్క సంతానమును ఎవడు ద్వేషించును?
ప్రభువు యొక్క కార్యములను ద్వేషించు
వారలారా చూడుడి. ఏలయనగా, మీరు ఆశ్చర్యము
చెందుదురు మరియు నశించెదరు.
27 ఓ అప్పుడు, ద్వేషించ వద్దు మరియు
ఆశ్చర్యము చెందవద్దు, కానీ, ప్రభువు యొక్క
మాటలను ఆలకించుడి: మరియు ఏ వస్తువులలో

మీరు అక్కరతో నిలిచియున్నారో, వాటి కొరకు యేసు యొక్క నామమున తండ్రిని అడుగుడి. సందేహించ వద్దు. కానీ, విశ్వసించుచూ ఉండుడి: మరియు పూర్వకాలములందువలే మీ సంపూర్ణ హృదయముతో ప్రభువు యొద్దకు రండి; మరియు ఆయన యెదుట భయము మరియు వణుకుతో మీస్వంత రక్షణను జరిగించు కొనుడి.

28 మీ పరిశీలనా దినములలో తెలివిని కలిగియుండుడి. సమస్త అపవిత్రత నుండి మిమ్మును విడిపించుకొనుడి. మీ కామేచ్ఛల పైన, మీరు దానిని వినియోగించునట్లు అడుగకుడి. కానీ, మీరు ఏశోధనకు లోబడక, కానీ మీరు సత్యమైన మరియు సజీవుడగు దేవునిని సేవించునట్లు కదిలింపబడని ఒక ధృఢత్వముతో అడుగుడి.

29 అయోగ్యముగా మీరు బాప్తీస్మము పొంద-కుండ జాగ్రత్తపడుడి. అయోగ్యముగా క్రీస్తు యొక్క సంస్కారములో మీరు పాలు పొందకుండా జాగ్రత్తపడుడి. కానీ, అన్ని విషయములు మీరు యోగ్యతలో చేయునట్లు జాగ్రత్తపడుడి; మరియు జీవము గల దేవుని యొక్క కుమారుడైన యేసు క్రీస్తు యొక్క నామమందు అది చేయుడి, మరియు ఇది మీరు చేసి మరియు అంతము వరకు స్థిరముగా నున్నయెడల, మీరు ఎంత మాత్రము బయటికి త్రోసివేయబడరు.

30 ఇదిగో, మృతులలో నుండి నేను మాట్లాడు-చున్నట్టుగా, నేను మీతో మాట్లాడుచున్నాను. ఏలయనగా, మీరు నా మాటలను కలిగి యుందురని నేనెరుగుదును.

31 నాదోషమును బట్టి, నన్ను లేక అతని దోషమును బట్టి, నా తండ్రిని, లేక అతని ముందు వ్రాసిన వారిని ఖండించ వద్దు. కానీ, మేముండిన దానికంటే మీరు అధిక తెలివిగల వారిగా ఉండుటకు, మీరు నేర్చుకొనునట్లు ఆయన మాదోషములను మీకు తెలియజేసియున్నాడని, దేవునికి కృతజ్ఞతలు చెల్లించుడి.

32 మరియు ఇప్పుడు ఇదిగో, మేము ఈ వృత్తాంతమును, మా జ్ఞానమును బట్టి క్రిందికి అందించబడి మరియు మేము మాట్లాడు విధానమును బట్టి మార్చబడిన, సంస్కరింపబడిన ఐగుప్తీయులదని మా మధ్య పిలువబడిన అక్షరములలో వ్రాసియున్నాము.

33 మరియు మా పలకలు తగినంతగా పెద్దవైయుండిన యెడల మేము హెబ్రీ భాషలో వ్రాసియుండే వారము. కానీ హెబ్రీ కూడ మాచేత మార్పు చేయబడెను. మరియు మేము హెబ్రీలో వ్రాసియుండ గలిగిన యెడల; ఇదిగో, మీరు మా వృత్తాంతములో ఎట్టి దోషమును కలిగి యుండే వారు కారు.

34 కానీ, మేము వ్రాసిన విషయములను ప్రభువు ఎరుగును; మరియు ఏఇతర జనులు కూడ మా భాషను ఎరుగరు, మరియు ఏ ఇతర జనులు, మా భాషను ఎరుగరు గనుక, కావున ఆయన దాని యొక్క అర్థము చెప్పుటకు సాధనమును తయారు చేసియున్నాడు.

35 మరియు అవిశ్వాసమందు క్షీణించిన మాసహోదరుల యొక్క రక్తము నుండి మావస్త్రము-లను మేము విడిపించుకొనునట్లు ఈవిషయములు వ్రాయబడెను.

36 మరియు ఇదిగో, మా సహోదరులను గూర్చి మేము కోరిన ఈ విషయములు, అవును, క్రీస్తు యొక్క జ్ఞానమునకు, వారి పునఃస్థాపన కూడ దేశమందు నివసించిన పరిశుద్ధులందరి యొక్క ప్రార్థనలను బట్టియైయున్నవి.

37 మరియు వారి విశ్వాసమును బట్టి, వారి ప్రార్థనలకు జవాబివ్వబడునట్లు, ప్రభువైన యేసు క్రీస్తు అనుగ్రహించును గాక: మరియు ఇశ్రాయేలు యొక్క వంశముతో ఆయన చేసిన నిబంధనను తండ్రియైన దేవుడు జ్ఞాపకము చేసుకొనును గాక: మరియు యేసు క్రీస్తు యొక్క నామము పైన విశ్వాసము ద్వారా, ఆయన వారిని నిత్యము ఆశీర్వదించును గాక: ఆమేన్.

# ఈథర్ యొక్క గ్రంథము

*రాజైన మోషైయ యొక్క దినములలో లింహై యొక్క జనుల ద్వారా కనుగొనబడిన ఇరువది నాలుగు పలకల నుండి తీయబడిన జెరెడీయుల యొక్క వృత్తాంతము.*

## అధ్యాయము 1

*ఈథర్ యొక్క రచనలను, మొరోనై సంక్షిప్తము చేయును—ఈథర్ యొక్క వంశావళి ముందుంచబడెను—జెరెడీయుల యొక్క భాష బాబెలు గోపురము వద్ద తారుమారు చేయబడలేదు—వారిని ఒక శ్రేష్ఠమైన దేశమునకు నడిపించి మరియు వారిని ఒక గొప్ప జనముగా చేయుటకు ప్రభువు వాగ్దానము చేయును.*

మరియు ఇప్పుడు, మొరోనై అను నేను, ఈ ఉత్తరపు దేశము యొక్క ముఖముపైన ప్రభువు యొక్క హస్తము ద్వారా నాశనము చేయబడిన, ఆ ప్రాచీన నివాసుల యొక్క వృత్తాంతమునిచ్చుట కొనసాగించెదను.

2 మరియు ఈథర్ యొక్క గ్రంథమని పిలువబడిన నా వృత్తాంతమును, లింహై యొక్క జనుల ద్వారా కనుగొనబడిన, ఆ ఇరువది నాలుగు పలకల నుండి నేను తీసుకొనుచున్నాను.

3 మరియు లోకము యొక్క సృష్టిని గూర్చి, మరియు ఆదామును గూర్చి కూడ, మరియు ఆ సమయము నుండి గొప్ప గోపురము వరకు కూడ, ఒక వృత్తాంతము మరియు ఆ సమయము వరకు నరుల యొక్క సంతానము మధ్య ఏయేసంగతులు సంభవించినో మాట్లాడు ఈ వృత్తాంతము యొక్క మొదటి భాగము యూదుల మధ్య కలిగియుండెనని నేను తలంచుచున్నాను.

4 కాబట్టి, ఆదాము యొక్క దినముల నుండి, ఆ సమయము వరకు సంభవించిన, ఆ సంగతులను నేను వ్రాయను. కానీ, అవి పలకలపైన ఉన్నవి; మరియు వాటిని ఎవడు కనుగొనునో, అతడు పూర్తివృత్తాంతమును సంపాదించునట్లు, అతడు శక్తి కలిగియుండును.

5 కానీ ఇదిగో, నేను పూర్తివృత్తాంతమును ఇయ్యుట లేదు; కానీ, గోపురము నుండి వారు నాశనము చేయబడు వరకు వృత్తాంతము యొక్క భాగము నేను ఇచ్చుచున్నాను.

6 మరియు ఈ విధముగా, నేను వృత్తాంతమును ఇచ్చుచున్నాను. ఈ వృత్తాంతమును వ్రాసిన వాడు ఈథర్; మరియు అతడు, కోరియాంటర్ యొక్క వంశస్థుడు.

7 కోరియాంటర్, మోరాన్ యొక్క కుమారుడు.

8 మరియు మోరాన్, ఈథెమ్ యొక్క కుమారుడు.

9 మరియు ఈథమ్, ఆహా యొక్క కుమారుడు.

10 మరియు ఆహా, సేత్ యొక్క కుమారుడు.

11 మరియు సేత్, షిబ్లోన్ యొక్క కుమారుడు.

12 మరియు షిబ్లోన్, కామ్ యొక్క కుమారుడు.

13 మరియు కామ్, కోరియాంటమ్ యొక్క కుమారుడు.

14 మరియు కోరియాంటమ్, అమ్నిగద్దా యొక్క కుమారుడు.

15 మరియు అమ్నిగద్దా, అహరోను యొక్క కుమారుడు.

16 మరియు అహరోను, హియర్తోమ్ కుమారుడైన, హెత్ యొక్క వంశస్థుడు.

17 మరియు హియర్తోమ్, లిబ్ యొక్క కుమారుడు.

18 మరియు లిబ్, కిష్ యొక్క కుమారుడు.

19 మరియు కిష్, కొరొమ్ యొక్క కుమారుడు.

20 మరియు కొరొమ్, లేవి యొక్క కుమారుడు.

21 మరియు లేవి, కిమ్ యొక్క కుమారుడు.

22 మరియు కిమ్, మోరియాంటన్ యొక్క కుమారుడు.

23 మరియు మోరియాంటన్, రిప్లాకిష్ యొక్క వంశస్థుడు.

24 మరియు రిప్లాకిష్, షెజ్ యొక్క కుమారుడు.

25 మరియు షెజ్, హెత్ యొక్క కుమారుడు.

26 మరియు హెత్, కామ్ యొక్క కుమారుడు.

27 మరియు కామ్, కోరియాంటుమ్ యొక్క కుమారుడు.

28 మరియు కోరియాంటుమ్, ఈమెర్ యొక్క కుమారుడు.

29 మరియు ఈమెర్, ఓమెర్ యొక్క కుమారుడు.

30 మరియు ఓమెర్, షూలే యొక్క కుమారుడు.

31 మరియు షూలే, కిబ్ యొక్క కుమారుడు.

32 మరియు కిబ్, జెరెడ్ యొక్క కుమారుడైన ఓరిహా యొక్క కుమారుడు.

33 ప్రభువు జనుల యొక్క భాషను తారుమారు చేసి మరియు వారు భూమి యొక్క సమస్త ముఖముపైన చెదరగొట్టబడవలెనని, తన ఉగ్రతలో ప్రమాణము చేసిన సమయమున, గొప్ప గోపురము నుండి ఆ జెరెడ్, అతని సహోదరుడు మరియు వారి కుటుంబములు, ఇతరులు కొంతమంది మరియు వారి కుటుంబములతో ముందుకు వచ్చెను: మరియు ప్రభువు యొక్క మాట ప్రకారము వారు చెదరగొట్టబడిరి.

34 మరియు జెరెడ్ యొక్క సహోదరుడు, ఒక విశాలమైన మరియు బలమైన మనుష్యుడు: మరియు ప్రభువు చేత మిక్కిలిగా అనుగ్రహింపబడిన మనుష్యుడైయుండుట వలన, అతని సహోదరుడు జెరెడ్ అతనితో చెప్పెను; మనము మన మాటలను గ్రహించకుండునట్లు, ఆయన మనలను బంగపరచకుండునట్లు, ప్రభువునకు మొరపెట్టుము.

35 మరియు ఇది జరిగెను, జెరెడ్ యొక్క సహోదరుడు, ప్రభువునకు మొరపెట్టెను: మరియు ప్రభువు జెరెడ్‌మీద కనికరము చూపెను. కాబట్టి ఆయన జెరెడ్ యొక్క భాషను తారుమారు చేయలేదు: మరియు జెరెడ్ మరియు అతని సహోదరుడు బంగపరచబడలేదు.

36 అప్పుడు జెరెడ్, అతని సహోదరునితో చెప్పెను: ప్రభువునకు తిరిగి మొరపెట్టుము: మరియు బహుశ, ఆయన వారి భాషను తారుమారు చేయకుండునట్లు, మన స్నేహితులైన వారి నుండి, ఆయన తన కోపమును త్రిప్పుకొనును.

37 మరియు ఇది జరిగెను, జెరెడ్ యొక్క సహోదరుడు, ప్రభువునకు మొరపెట్టెను: మరియు ప్రభువు వారి స్నేహితులు మరియు వారి కుటుంబముల మీద కూడ కనికరము చూపెను. కావున వారు బంగపరచబడలేదు.

38 మరియు ఇది జరిగెను, ఇట్లు చెప్పుచూ జెరెడ్, తన సహోదరునితో తిరిగి మాట్లాడెను. వెళ్ళుము మరియు ఆయన, మనలను దేశము నుండి బయటికి తరిమి వేయునేమో ప్రభువు నొద్ద విచారించుము: మరియు ఆయన, మనలను దేశము నుండి బయటికి తరిమి వేయునట్లయిన, మనము ఎక్కడకి వెళ్ళవలెనో ఆయనకు మొరపెట్టుము: మరియు సమస్త భూమి కన్న శ్రేష్ఠమైన ఒక దేశములోనికి ప్రభువు బహుశ మనలను ముందుకు కొనిపోవునేమో ఎవడెరుగును? మరియు అది అటులనైన యెడల, మనము దానిని మన స్వాస్థ్యమునకు పొందునట్లు, మనము ప్రభువునకు నమ్మకముగా యుందము.

39 మరియు ఇది జరిగెను, జెరెడ్ యొక్క నోటి ద్వారా చెప్పబడిన దాని ప్రకారము, జెరెడ్ యొక్క సహోదరుడు, ప్రభువునకు మొరపెట్టెను.

40 మరియు ఇది జరిగెను, ప్రభువు, జెరెడ్ యొక్క సహోదరునిని ఆలకించెను: మరియు అతనిపై కనికరము చూపెను; మరియు అతనితో చెప్పెను.

41 వెళ్ళుము మరియు నీమందలను, మగ మరియు ఆడ రెంటిని, ప్రతివిధమైన దానిని మరియు ప్రతివిధమైన భూమి యొక్క విత్తనమును కూడ మరియు నీకుటుంబములు మరియు నీ సహోదరుడైన జెరెడ్ మరియు అతని కుటుంబమును కూడ మరియు నీ స్నేహితులు మరియు వారి కుటుంబములు మరియు జెరెడ్ యొక్క స్నేహితులు మరియు వారి కుటుంబములను కూడ కలిపి చేర్చుము.

42 మరియు నీవు దీనిని చేసినప్పుడు, నీవు వారి శిరస్సున ఉత్తరము వైపున ఉన్న లోయలోనికి దిగి వెళ్ళుము: మరియు నేను నిన్ను కలుసుకొందును, మరియు భూమి యొక్క సమస్త దేశములకన్న శ్రేష్ఠమైన ఒక దేశములోనికి, నేను నీ ముందు వెళ్ళెదను.

43 మరియు నేను, నిన్ను మరియు నీ సంతానమును ఆశీర్వదించెదను; మరియు నీ సంతానము నుండి మరియు నీ సహోదరుని యొక్క సంతానము నుండి నాకొరకు సంతానమును పైకి లేపెదను; మరియు నీతో వెళ్ళు వారు ఒక గొప్ప జనము, మరియు నీ సంతానము నుండి నేను, నా కొరకు పైకి లేపు జనము కంటే గొప్పదేదియు భూమి యొక్క ముఖము అంతటి పైన ఉండదు: మరియు ఈ దీర్ఘ కాలము నీవు, నాకు మొర పెట్టియున్నావు కాబట్టి ఆ విధముగా, నేను నీకు చేసెదను.

అధ్యాయము 2

*జెరెడీయులు ఒక వాగ్దాన దేశమునకు వారి ప్రయాణము కొరకు సిద్ధపడుదురు—అది, మనుష్యులు దాని పైన క్రీస్తును సేవించుట లేక తుడిచి పెట్టబడు ఒక శ్రేష్ఠమైన దేశము—ప్రభువు జెరెడ్ యొక్క సహోదరునితో మూడు గంటల-పాటు మాట్లాడును—జెరెడీయులు పడవలను నిర్మింతురు—పడవలు ఎట్లు వెలుగు కలిగి-యుండునో ప్రతిపాదించవలెనని ప్రభువు జెరెడ్ యొక్క సహోదరుని అడుగును.*

మరియు ఇది జరిగెను, జెరెడ్ మరియు అతని సహోదరుడు మరియు వారి కుటంబములు మరియు జెరెడ్ మరియు అతని సహోదరుని యొక్క స్నేహితులు మరియు వారి కుటంబములు, వారి మగ మరియు ఆడ, ప్రతివిధమైనవి వారు కలిపి చేర్చిన వారి మందలతో ఉత్తరము వైపు ఉన్నలోయ లోనికి దిగివెళ్ళిరి (మరియు లోయ-యొక్క పేరు నిమ్రోదు. అది బలమైన వేటగానిని బట్టి పిలువ బడెను).

2 మరియు వారు, ఉచ్చులు కూడ వేసిరి, మరియు ఆకాశ పక్షులను పట్టుకొనిరి: మరియు వారు, ఒక పాత్రను కూడ తయారు చేసిరి, దానిలో వారు నీటి చేపలను వారితో తీసుకొనిపోయిరి.

3 మరియు వారు, తమతో దెసరెట్‌ను కూడ తీసుకొనిపోయిరి. అర్థమును బట్టి అది ఒక తేనెటీగ, మరియు ఆ విధముగా, వారు తమతో తేనెటీగల యొక్క గుంపులు మరియు దేశము యొక్క ముఖము పైన ఉన్న వాటి యొక్క సమస్త విధమైనవి, ప్రతివిధమైన విత్తనములను తీసుకొనిపోయిరి.

4 మరియు ఇది జరిగెను, వారు నిమ్రోదు యొక్క లోయలోనికి దిగివచ్చినప్పుడు, ప్రభువు దిగి-వచ్చెను; మరియు జెరెడ్ యొక్క సహోదరునితో మాట్లాడెను: మరియు ఆయన ఒక మేఘమందు ఉండెను, మరియు జెరెడ్ యొక్క సహోదరుడు ఆయనను చూడలేదు.

5 మరియు ఇది జరిగెను, వారు అరణ్యము-లోనికి, అవును, మనుష్యుడు ఎన్నడును ఉండి యుండని భాగములోనికి వెళ్ళవలెనని ప్రభువు, వారిని ఆజ్ఞాపించెను. మరియు ఇది జరిగెను, ప్రభువు, వారి ముందు వెళ్ళెను. మరియు ఆయన మేఘమందు నిలిచియుండగా వారితో మాట్లాడెను. మరియు వారు, ఎక్కడకు ప్రయాణము చేయ-వలెనో సూచనలనిచ్చెను.

6 మరియు ఇది జరిగెను, వారు అరణ్యమందు ప్రయాణము చేసిరి. మరియు పడవలు కట్టిరి. ప్రభువు యొక్క హస్తము ద్వారా నిరంతరము నిర్దేశింపబడుచూ వాటిలో అనేక జలములను దాటిరి.

7 మరియు వారు, సముద్రము అవతల అరణ్య-మందు ఆగుటకు ప్రభువు అనుమతించలేదు, కానీ ఒక నీతిమంతులైన జనుల కొరకు ప్రభువైన దేవుడు, భద్రము చేసిన సమస్త ఇతర దేశముల కన్న శ్రేష్ఠమైన వాగ్దానపు దేశమునకు కూడ, వారు ముందుకు రావలెనని ఆయన కోరెను.

8 మరియు ఆ సమయము నుండి ముందుకు మరియు ఎన్నటికినీ ఈవాగ్దానపు దేశమును స్వాధీనము చేసుకొను వారు, ఆయనను నిజమైన మరియు ఏకదేవుని సేవించవలెనని, లేని యెడల, ఆయన ఉగ్రత యొక్క సంపూర్ణత వారిపైన వచ్చు-నపుడు, వారు తుడిచి పెట్టబడవలెనని, ఆయన, తన ఉగ్రతలో జెరెడ్ యొక్క సహోదరునితో ప్రమాణము చేసెను.

9 మరియు ఇప్పుడు, అది ఒక వాగ్దాన దేశమని ఈ దేశమును గూర్చి దేవుని యొక్క శాసనము-లను మనము చూడగలము; మరియు దానిని ఏజనము స్వాధీనము చేసుకొనునో, అది దేవునిని సేవించును. లేక ఆయన ఉగ్రత యొక్క సంపూర్ణత వారి పైన వచ్చునప్పుడు, వారు తుడిచి పెట్ట-బడుదురు; మరియు వారు, దుర్నీతిలో పండి-నప్పుడు, ఆయన ఉగ్రత యొక్క సంపూర్ణత వారి పైన వచ్చును.

10 ఏలయనగా ఇదిగో, ఇది సమస్త ఇతర దేశముల కన్న శ్రేష్ఠమైన దేశము. అందువలన దానిని స్వాధీనము చేసుకొనువాడు, దేవునిని సేవించును, లేని యెడల తుడుచిపెట్టబడును. ఏలయనగా, అది దేవుని యొక్క నిత్యశాసనము; మరియు వారు, తుడిచిపెట్టబడునది అది దేశము యొక్క సంతానము మధ్య దుర్నీతి యొక్క సంపూర్ణత వరకు కాదు.

11 మరియు ఓ అన్యులారా, దేవుని యొక్క శాసనములను మీరు తెలుసుకొనునట్లు—మీరు

పశ్చాత్తాపము పొంది మరియు సంపూర్ణత వచ్చు-
వరకు, మీ దుర్నీతులలో కొనసాగకుండునట్లు
దేశము యొక్క నివాసులు ఇంతవరకు చేసినట్లు
దేవుని ఉగ్రత యొక్క సంపూర్ణత మీరు క్రిందికి
తేకుండునట్లు, ఇది మీకు వచ్చును.
12 ఇదిగో, ఇది ఒక శ్రేష్ఠమైన దేశము; మరియు
మేము వ్రాసిన సంగతుల ద్వారా విశదము చేయ-
బడిన, యేసు క్రీస్తును, దేశము యొక్క దేవునిని,
వారు సేవించిన యెడల దానిని స్వాధీనము చేసు-
కొను ఎట్టి జనమైనను బానిసత్వము మరియు
దాస్యము మరియు పరలోకము క్రింద సమస్త
ఇతర జనముల నుండి స్వతంత్రముగా ఉండును.
13 మరియు ఇప్పుడు, నేను నావృత్తాంతమును
కొనసాగించుచున్నాను. ఏలయనగా, ఇదిగో ఇది
జరిగెను, ప్రభువు జెరెడ్ మరియు అతని
సహోదరులను దేశములను విభజించు, ఆ గొప్ప
సముద్రమునకు కూడ ముందుకు తెచ్చెను:
మరియు వారు సముద్రమునకు వచ్చినప్పుడు,
వారు వారి గుడారములను వేసుకొనిరి, మరియు
వారు ఆ స్థలము యొక్క పేరును మోరియాంకుమెర్
అని పిలిచిరి. మరియు వారు గుడారములలో
నివసించిరి. మరియు నాలుగు సంవత్సరముల పాటు
సముద్రపు ఒడ్డున గుడారములలో నివసించిరి.
14 మరియు నాలుగు సంవత్సరముల చివరన,
ఇది జరిగెను, ప్రభువు జెరెడ్ యొక్క సహోదరుని
వద్దకు తిరిగి వచ్చెను. మరియు ఒక మేఘమందు
నిలిచి మరియు అతనితో మాట్లాడెను. మరియు
మూడు గంటల పాటు ప్రభువు జెరెడ్ యొక్క
సహోదరునితో మాట్లాడెను. మరియు ప్రభువు
యొక్క నామమున ప్రార్థన చేయుటకు అతడు
జ్ఞాపకము చేసుకొనలేదు, కావున అతనిని
గద్దించెను.
15 మరియు జెరెడ్ యొక్క సహోదరుడు, అతడు
చేసిన చెడును గూర్చి పశ్చాత్తాపము పొందెను.
మరియు అతనితో ఉన్న అతని సహోదరుల
కొరకు ప్రభువు యొక్క నామమున ప్రార్థన చేసెను.
మరియు ప్రభువు, అతనితో చెప్పెను: నేను
వారి పాపముల విషయమై నిన్ను మరియు నీ
సహోదరులను క్షమించెదను. కానీ, నీవిక
ఏమాత్రము పాపము చేయరాదు. ఏలయనగా నా
ఆత్మ ఎల్లప్పుడు మనుష్యునితో పోరాడదని నీవు
జ్ఞాపకము చేసుకొనుము. అందువలన మీరు
పూర్తిగా పండువరకు మీరు పాపము చేసిన
యెడల, మీరు ప్రభువు యొక్క సన్నిధి నుండి
కొట్టివేయబడుదురు: మరియు నేను మీకు
స్వాస్థ్యము ఇవ్వబోవు దేశమును గూర్చి నా
తలంపులు ఇవే. ఏలయనగా, అది సమస్త ఇతర
దేశముల కన్న శ్రేష్ఠమైన ఒక దేశముగా ఉండును.
16 మరియు ప్రభువు చెప్పెను: పనికి వెళ్ళుడి
మరియు మీరు ఇంత వరకు కట్టిన పడవల
యొక్కమాదిరిని కట్టుడి. మరియు ఇది జరిగెను,
జెరెడ్ యొక్క సహోదరుడు మరియు అతని
సహోదరులు కూడ పనికి వెళ్ళిరి. మరియు ప్రభువు
యొక్క ఆదేశముల ప్రకారము, వారు కట్టిన
మాదిరిని పడవలను కట్టిరి. మరియు అవి చిన్నవై-
యుండెను. మరియు నీటిపైన, ఒక పక్షి, గిన్నె
తేలికగా ఉన్నట్లే, అవి నీటిపైన తేలికగా ఉండెను.
17 మరియు అవి ఏమాదిరిని కట్టబడినవనగా,
అవి ఒక గిన్నెవలే నీటిని పట్టునట్లు కూడ
అవి మిక్కిలి బిగుతుగా ఉండెను. మరియు దాని
యొక్క అడుగు ఒక గిన్నెవలే బిగుతుగా ఉండెను.
మరియు దాని యొక్క ప్రక్కలు ఒక గిన్నెవలే
బిగుతుగా ఉండెను; మరియు దాని యొక్క
అంచులు సూటిగా ఉండెను, మరియు దాని
యొక్క పైభాగము ఒక గిన్నెవలే బిగుతుగా
ఉండెను. మరియు దాని యొక్క పొడవు ఒక చెట్టు
యొక్క పొడవైయుండెను, మరియు దాని యొక్క
ద్వారము అది మూయబడినపుడు ఒక గిన్నెవలే
బిగుతుగా ఉండెను.
18 మరియు ఇది జరిగెను, జెరెడ్ యొక్క
సహోదరుడు, ప్రభువునకు మొరపెట్టి చెప్పెను:
ఓ ప్రభువా నీవు నాకు ఆజ్ఞాపించిన పనిని
నేను నెరవేర్చితిని మరియు నీవు నన్ను నిర్దేశించి-
నట్లుగా, నేను పడవలను చేసితిని.
19 మరియు ఇదిగో, ఓ ప్రభువా వాటిలో ఎట్టి
వెలుగు లేదు. మేమెక్కడకు నడిపించవలెను?
మరియు మేము నశించిపోవుదుము కూడ.
ఏలయనగా, అది వాటిలో ఉన్న గాలి తప్ప
వాటిలో మేము ఊపిరి పీల్చలేము.
20 మరియు ప్రభువు జెరెడ్ యొక్క
సహోదరునితో చెప్పెను: ఇదిగో, పైభాగమందు
మరియు అడుగు భాగమందు కూడ నీవు ఒక

రంధ్రము చేయుము, మరియు నీవు గాలి కొరకు బాధపడునప్పుడు నీవు రంధ్రమును తెరువుము మరియు గాలిని పొందుదువు: మరియు ఒక వేళ నీపైన నీరు లోనికి వచ్చినట్లయిన, ఇదిగో మీరు వరదలో నాశనము కాకుండునట్లు మీరు రంధ్రమును మూయుదురు.

21 మరియు ఇది జరిగెను, ప్రభువు ఆజ్ఞాపించిన ప్రకారము జెరెడ్ యొక్క సహోదరుడు చేసెను.

22 మరియు అతడు, ప్రభువునకు తిరిగి మొరపెట్టి చెప్పెను; ఓ ప్రభువా, ఇదిగో నీవు, నన్ను ఆజ్ఞాపించినట్లు గానే కూడ, నేను చేసియున్నాను. మరియు నేను, నా జనుల కొరకు పడవలను తయారు చేసియున్నాను. మరియు ఇదిగో, వాటిలో వెలుతురు లేదు. ఇదిగో ఓ ప్రభువా, మేము ఈ గొప్ప జలమును చీకటిలో దాటుటకు నీవు అనుమతించెదవా?

23 మరియు ప్రభువు, జెరెడ్ యొక్క సహోదరునితో చెప్పెను: మీ పడవలలో మీరు వెలుగు కలిగి యుండునట్లు, నేను ఏమి చేయవలెనని మీరు కోరుచున్నారు? ఏలయనగా ఇదిగో, మీరు కిటికీలను కలిగియుండ లేరు. ఏలయనగా, అవి ముక్కలుగా కొట్టబడును. లేక మీరు, మీతో అగ్నిని తీసుకొనిపోలేరు. ఏలయనగా, మీరు అగ్ని యొక్క వెలుగు ద్వారా వెళ్ళరు.

24 ఏలయనగా ఇదిగో, మీరు సముద్రము మధ్యలో ఒక తిమింగలము వలే ఉండెదరు. ఏలయనగా, అలల పర్వతములు మీపైన కొట్టును. అయినప్పటికినీ, సముద్రము యొక్క లోతులలో నుండి, నేను మిమ్ములను తిరిగి పైకి తెచ్చెదను. ఏలయనగా, గాలులు నానోటి నుండి బయటికి వెళ్ళినవి. మరియు వర్షములు మరియు వరదలను నేను ముందుకు పంపియున్నాను.

25 మరియు ఇదిగో, నేను మిమ్ములను ఈసంగతులకు ముందుగా సిద్ధము చేయుచున్నాను. ఏలయనగా, సముద్రము యొక్క అలలు మరియు ముందు వెళ్ళిన గాలులు మరియు రాబోవు వరదలకు ముందుగా నేను మిమ్ములను సిద్ధపరచని యెడల, మీరు ఈ గొప్ప అగాథమును దాటలేరు. కాబట్టి సముద్రము యొక్క లోతులలో మీరు మ్రింగివేయబడినప్పుడు, మీరు వెలుగు కలిగియుండునట్లు మీకొరకు నేను ఏమి సిద్ధము చేయవలెనని మీరు కోరుచున్నారు?

## అధ్యాయము 3

*జెరెడ్ యొక్క సహోదరుడు, ప్రభువు యొక్క వ్రేలును, ఆయన పదహారు రాళ్ళను ముట్టగా చూచును—క్రీస్తు తన ఆత్మీయ శరీరమును జెరెడ్ యొక్క సహోదరునికి చూపును—ఒక పరిపూర్ణ జ్ఞానము కలిగిన వారు తెర లోపలి నుండి దూరముగా ఉంచబడలేరు—జెరెడీయ వృత్తాంతమును వెలుగు లోనికి తెచ్చుటకు అనువాదకసాధనములు ఇవ్వబడినవి.*

మరియు ఇది జరిగెను, జెరెడ్ యొక్క సహోదరుడు
(ఇప్పుడు సిద్ధము చేయబడిన పడవల యొక్క
సంఖ్య ఎనిమిది) దాని యొక్క మిక్కిలి ఎత్తును
బట్టి షీలెమ్ కొండ, అని పిలువబడిన కొండ
యొద్దకు ముందుకు వెళ్ళెను: మరియు ఒక బండ
నుండి పదహారు చిన్న రాళ్ళను కరిగించెను.
మరియు అవి తెల్లగా మరియు స్పష్ఠముగా గాజు-
వలే కూడ, పారదర్శకముగా కూడ ఉండెను.
మరియు అతడు వాటిని అతని చేతులలో కొండ
యొక్క పైభాగమునకు మోసుకొనిపోయెను.
మరియు ప్రభువునకు తిరిగి మొరపెట్టి చెప్పెను.
2 ఓ ప్రభువా మేము వరదల చేత చుట్టబడ-
వలెనని నీవు చెప్పియున్నావు. ఇప్పుడు
ఇదిగో, ఓ ప్రభువా మరియు నీయెదుట అతని
బలహీనతను బట్టి నీసేవకునితో కోపముగా
ఉండకుము. ఏలయనగా, నీవు పరిశుద్ధుడవు
మరియు పరలోకములందు నివసించెదవని
మరియు నీయెదుట మేము అయోగ్యులమని
మేమెరుగుదుము. పతనమును బట్టి
మాస్వభావములు నిరంతరము చెడు ఆయెను.
అయినప్పటికినీ, ఓ ప్రభువా, మాకోరికలను బట్టి,
మేము నీనుండి పొందునట్లు, మేము నీకు ప్రార్థన
చేయవలెనని, నీవు మాకు ఒక ఆజ్ఞను ఇచ్చి-
యున్నావు.
3 ఇదిగో ఓ ప్రభువా, మా దుర్నీతిని బట్టి నీవు
మమ్ములను మొత్తియున్నావు. మరియు మమ్ములను
తరిమి వేసియున్నావు. మరియు ఈ అనేక
సంవత్సరముల పాటు మేము అరణ్యములో ఉండి
యుంటిమి. అయినప్పటికినీ, నీవు మా యెడల
కనికరము కలిగియుంటివి. ఓ ప్రభువా, నా
పైన జాలితో చూడుము. మరియు ఈ నీజనుల

నుండి నీకోపమును త్రిప్పివేయుము. మరియు ఈ అత్యుగ్రమైన అగాధమునకు అడ్డముగా అంధకారమందు వారు వెళ్ళుటకు అనుమతించకుము. కానీ, నేను బండ నుండి కరగించిన ఈ వస్తువులను చూడుము.

4 మరియు ప్రభువా, నీవు సమస్త శక్తి కలిగియున్నావని మరియు మనుష్యుని యొక్క ప్రయోజనము కొరకు, నీవు కోరినదేదైనను చేయగలవని నేనెరుగుదును. కాబట్టి ఓ ప్రభువా, నీ వ్రేలితో ఈ రాళ్ళను ముట్టుము; మరియు అవి చీకటిలో ప్రకాశించునట్లు వాటిని సిద్ధము చేయుము. మరియు మేము సముద్రమును దాటునప్పుడు మేము వెలుగును కలిగి యుండునట్లు మేము సిద్ధము చేసిన పడవలలో, అవి మా కొరకు ప్రకాశించును.

5 ఇదిగో ఓ ప్రభువా, నీవు దీనిని చేయగలవు. మనుష్యుల యొక్క గ్రహింపునకు చిన్నదిగా కనబడు గొప్ప శక్తిని ముందుకు చూపుటకు, నీవు సమర్థుడవని మేమెరుగుదుము.

6 మరియు ఇది జరిగెను, జెరెడ్ యొక్క సహోదరుడు, ఈ మాటలు చెప్పినప్పుడు ఇదిగో ప్రభువు, తన చేతిని ముందుకు చాపెను; మరియు తన చేతితో ఒకదాని తరువాత ఒకటిగా ఆ రాళ్ళను తాకెను. మరియు జెరెడ్ యొక్క సహోదరుని యొక్క కన్నుల నుండి ముసుగు తీసివేయబడెను. మరియు అతడు, ప్రభువు యొక్క వ్రేలిని చూచెను. మరియు అది మాంసము మరియు రక్తము వంటి ఒక మనుష్యుని యొక్క వ్రేలువలే ఉండెను. మరియు జెరెడ్ యొక్క సహోదరుడు ప్రభువు యెదుట క్రింద పడెను. ఏలయనగా, అతడు భయముతో కొట్టబడెను.

7 మరియు జెరెడ్ యొక్క సహోదరుడు నేలకు పడియుండెనని ప్రభువు చూచెను. మరియు ప్రభువు, అతనితో చెప్పెను: లెమ్ము నీవెందుకు పడియుంటివి?

8 మరియు అతడు, ప్రభువుతో చెప్పెను: నేను ప్రభువు యొక్క వ్రేలును చూచితిని. మరియు ఆయన నన్ను మొత్తునేమోయని నేను భయపడితిని. ఏలయనగా, ప్రభువు మాంసము మరియు రక్తము కలిగియుండెనని నేనెరుగకపోతిని.

9 మరియు ప్రభువు, అతనితో చెప్పెను: నేను నాపైన మాంసమును మరియు రక్తమును తీసుకొందునని నీ విశ్వాసమును బట్టి, నీవు చూచియుంటివి. మరియు నీవు కలిగినంతగా అట్టి మిక్కిలి విశ్వాసముతో, నా యెదుట మనుష్యుడెన్నడునూ వచ్చియుండలేదు. ఏలయనగా, అట్లు కానియెడల, నీవు నా వ్రేలును చూచియుండగలిగే వాడవు కావు. నీవు దీని కంటే అధికము చూచియున్నావా?

10 మరియు అతడు జవాబిచ్చెను: లేదు, ప్రభువా నిన్ను నాకు చూపుము.

11 మరియు ప్రభువు, అతనితో చెప్పెను: నేను చెప్పబోవు మాటలను నీవు నమ్ముచున్నావా?

12 మరియు అతడు సమాధానము ఇచ్చెను: అవును, ప్రభువా నీవు సత్యము పలికెదవని నేనెరుగుదును. ఏలయనగా, నీవు సత్యము యొక్క దేవుడవు, మరియు అబద్ధమాడ లేవు.

13 మరియు అతడు ఈమాటలు చెప్పినప్పుడు, ఇదిగో ప్రభువు తనను, అతనికి చూపుకొనెను మరియు చెప్పెను: నీవు ఈ సంగతులను ఎరుగుదువు, కాబట్టి నీవు పతనము నుండి విమోచింపబడితివి. కాబట్టి నీవు, నా సన్నిధిలోనికి తిరిగి తీసుకొని రాబడితివి, కాబట్టి నేను, నన్ను నీకు చూపుకొనుచున్నాను.

14 ఇదిగో, నా జనులను విమోచించుటకు లోకము యొక్క పునాది నుండి సిద్ధపరచబడిన వానిని నేనే. ఇదిగో, నేను యేసు క్రీస్తును. నేను తండ్రి మరియు కుమారుడను. నాలో సమస్త మానవజాతి, నా నామము పైన విశ్వాసముంచు వారు కూడ, జీవము మరియు అది నిత్యము కలిగియుండును. మరియు వారు, నాకుమారులు మరియు నా కుమార్తెలగుదురు.

15 మరియు నేను సృష్టించిన మనుష్యునికి నేనెన్నడును, నన్ను చూపుకొనలేదు. ఏలయనగా, నీవు విశ్వసించినట్లుగా మనుష్యుడు ఎన్నడును నా యందు విశ్వసించలేదు. మీరు నా స్వంత స్వరూపమందు సృష్టించబడియున్నారని నీవు చూచుచున్నావా? అవును, మనుష్యులందరు కూడ ఆదిలో నా స్వంత స్వరూపమందు సృష్టించబడియున్నారు.

16 ఇదిగో, నీవు ఇప్పుడు చూచుచున్న ఈ శరీరము నా ఆత్మ యొక్క శరీరము. మరియు మనుష్యునిని నేను నా ఆత్మ యొక్క శరీరమును పోలి సృష్టించియున్నాను. మరియు ఆత్మలో ఉన్నట్లు

నేను, నీకు కనబడుచున్నట్లే కూడ, శరీరమందు నేను, నా జనులకు కనిపించెదను.

17 మరియు ఇప్పుడు వ్రాయబడిన ఈ సంగతుల యొక్క ఒక పూర్తి వృత్తాంతమును నేను చేయలేక-పోతినని, మొరోనై అను నేను చెప్పితిని. కాబట్టి ఆయన నీఫైయులకు తనను చూపుకొన్నట్లుగానే కూడ, అదే శరీరము యొక్క పోలికలో మరియు మాదిరి చొప్పున కూడ, యేసు ఈ మనుష్యునికి తనను ఆత్మలో చూపుకొనెనని చెప్పుట, నాకు చాలును.

18 మరియు ఆయన నీఫైయులకు పరిచర్య చేసి-నట్లుగానే కూడ, ఆయన, అతనికి పరిచర్య చేసెను. మరియు ఇదంతయు ప్రభువు, అతనికి చూపిన అనేక గొప్ప కార్యములను బట్టి ఆయన దేవుడని ఈమనుష్యుడు తెలుసుకొనుటకు.

19 మరియు ఈమనుష్యుని యొక్క జ్ఞానమును బట్టి తెర లోపల చూచుట నుండి, ఈ మనుష్యుడు దూరముగా ఉంచబడ లేకపోయెను. మరియు అతడు యేసు యొక్క వ్రేలును చూచెను. అది అతడు చూచినపుడు, అతడు భయముతో పడెను. ఏలయనగా, అది ప్రభువు యొక్క వ్రేలు అని అతడు ఎరిగెను. మరియు అతడు ఇక ఏమాత్రము విశ్వాసము లేకయుండెను. ఏలయనగా, సందేహము లేక అతడు ఎరిగెను.

20 అందువలన దేవుని యొక్క ఈ పరిపూర్ణ జ్ఞానము కలిగియుండి, అతడు తెరలోపలి నుండి దూరముగా ఉంచబడ లేకపోయెను. కాబట్టి అతడు యేసును చూచెను. మరియు ఆయన, అతనికి పరిచర్య చేసెను.

21 మరియు ఇది జరిగెను, ప్రభువు జెరెడ్ యొక్క సహోదరునితో చెప్పెను: ఇదిగో, నేను శరీరమందు నా నామమును మహిమపరచు సమయము వచ్చువరకు, నీవు చూచి మరియు వినిన ఈ సంగతులు లోకమునకు ముందుకు వెళ్ళుటకు, నీవు అనుమతించకూడదు. అందు-వలన నీవు చూచి మరియు వినిన సంగతులను నీకొరకు భద్రము చేసుకొనవలెను. మరియు దానిని ఏమనుష్యునికి చూపకుము.

22 మరియు ఇదిగో నీవు, నా యొద్దకు వచ్చు-నపుడు వాటిని ఎవడును అర్థము చెప్ప-లేకుండునట్లు, నీవు వాటిని వ్రాసెదవు మరియు వాటికి ముద్ర వేసెదవు. ఏలయనగా, అవి చదవబడలేనట్లు నీవు వాటిని ఒక భాషలో వ్రాసెదవు.

23 మరియు ఇదిగో ఈ రెండు రాళ్ళను, నేను నీకు ఇచ్చెదను: మరియు నీవు వ్రాయబోవు సంగతు-లతో కూడ నీవు వాటిని ముద్రవేయుదువు.

24 ఏలయనగా ఇదిగో, నీవు వ్రాయబోవు భాషను, నేను బంగపరచియున్నాను. అందువలన నా స్వంతదైన తగిన సమయమందు ఈ రాళ్ళు నీవు వ్రాయబోవు ఈ సంగతులను మనుష్యుల యొక్క కన్నులకు స్పష్ఠము చేయునట్లు నేను చేసెదను.

25 మరియు ప్రభువు ఈ మాటలను చెప్పి-నప్పుడు, ఆయన జెరెడ్ యొక్క సహోదరునకి ముందు ఉండిన, భూమి యొక్క నివాసులందరు మరియు ఉండబోవు అందరిని కూడ చూపెను. మరియు ఆయన వారిని భూమి యొక్క అంచుల వరకు కూడ అతని యొక్క దృష్ఠి నుండి ఆపి ఉంచలేదు.

26 ఏలయనగా, ఆయన అతనికి అన్ని సంగతు-లను చూపగలడని, అతడు ఆయన యందు విశ్వసించిన యెడల—అది అతనికి చూప-బడునని ముందు సమయములలో, ఆయన అతనితో చెప్పియుండెను. కాబట్టి ప్రభువు, అతని నుండి ఏదియు ఆపి ఉంచలేకపోయెను. ఏలయనగా, ప్రభువు, అతనికి అన్నిసంగతులు చూపగలడని, అతడు ఎరిగెను.

27 మరియు ప్రభువు, అతనితో చెప్పెను: ఈ సంగతులను వ్రాయుము మరియు వాటిని ముద్ర-వేయుము. మరియు నేను వాటిని నా స్వంతదైన తగిన సమయమందు నరుల యొక్క సంతానము-నకు చూపెదను.

28 మరియు ఇది జరిగెను, అతడు అందుకొనిన రెండు రాళ్ళను ముద్రవేయవలెనని మరియు ప్రభువు, వాటిని నరుల యొక్క సంతానమునకు చూపు వరకు వాటిని చూపరాదని, ప్రభువు అతనిని ఆజ్ఞాపించెను.

## అధ్యాయము 4

*జెరెడ్ యొక్క సహోదరుని యొక్క వ్రాతలను ముద్ర వేయవలెనని మొరోనై ఆజ్ఞాపింపబడెను—*

*జెరెడ్ యొక్క సహోదరునివలే కూడ మనుష్యులు*
*విశ్వాసము కలిగియుండు వరకు అవి బయలు*
*పరచబడవు—ఆయన మాటలు మరియు ఆయన*
*శిష్యుల యొక్క వాటిని విశ్వసించుటకు, క్రీస్తు*
*మనుష్యులను ఆజ్ఞాపించును—పశ్చాత్తాపము*
*పొంది సువార్తను విశ్వసించి మరియు రక్షింప-*
*బడుటకు మనుష్యులు ఆజ్ఞాపింపబడిరి.*

మరియు ప్రభువు యొక్క సన్నిధి నుండి కొండ
మీద నుండి క్రిందికి వెళ్ళి, మరియు అతడు చూచిన
సంగతులను వ్రాయవలెనని, ప్రభువు జెరెడ్
యొక్క సహోదరుని ఆజ్ఞాపించెను: మరియు
ఆయన సిలువపైన పైకెత్తబడిన తరువాత వరకు,
మనష్యుల యొక్క సంతానమునకు రాకుండ అవి
నిషేధింపబడెను. మరియు ఈ హేతువు నిమిత్తము
క్రీస్తు తనను, తన జనులకు చూపుకొనిన
తరువాత వరకు, అవి లోకమునకు రాకూడదని
రాజైన మోషైయ వాటిని భద్రపరిచెను.
2 మరియు క్రీస్తు తనను, తన జనులకు నిజముగా
చూపుకొనిన తరువాత అవి విశదము చేయబడ-
వలెనని ఆయన ఆజ్ఞాపించెను.
3 మరియు ఇప్పుడు, దాని తరువాత వారందరూ
అవిశ్వాసమందు క్షీణించిపోయిరి: మరియు
లేమనీయులు తప్ప, ఎవరును లేకుండిరి. మరియు
వారు, క్రీస్తు యొక్క సువార్తను తిరస్కరించి
యుండిరి. కాబట్టి నేను, వాటిని భూమిలో తిరిగి
దాచివేయవలెనని నేను ఆజ్ఞాపించబడితిని.
4 ఇదిగో, జెరెడ్ యొక్క సహోదరుడు చూచిన,
అదే సంగతులను నేను ఈ పలకలపైన వ్రాసితిని.
మరియు జెరెడ్ యొక్క సహోదరునికి చూపబడిన
వాటి కంటే గొప్ప సంగతులు ఎన్నడునూ చూప-
బడలేదు.
5 అందువలన వాటిని వ్రాయుటకు, ప్రభువు
నన్ను ఆజ్ఞాపించియుండెను. మరియు నేను,
వాటిని వ్రాసితిని. మరియు నేను వాటిని ముద్ర-
వేయవలెనని, ఆయన నన్ను ఆజ్ఞాపించెను.
మరియు దాని యొక్క అర్థము చెప్పుటను,
నేను ముద్రవేయవలెనని కూడ, ఆయన నన్ను
ఆజ్ఞాపించియుండెను. అందువలన ప్రభువు
యొక్క ఆజ్ఞ ప్రకారము, నేను అనువాదక-
సాధనములను ముద్రవేసితిని.
6 ఏలయనగా, ప్రభువు నాతో చెప్పెను: వారు,
వారి యొక్క దుర్నీతిని బట్టి పశ్చాత్తాపము పొంది
మరియు ప్రభువు యెదుట పవిత్రులగు దినము
వరకు, అవి అన్యుల వద్దకు ముందుకు వెళ్ళవు.
7 మరియు ఆ దినమందు వారు, నాలో పరిశుద్ధు-
లగునట్లు జెరెడ్ యొక్క సహోదరునివలే కూడ,
వారు నాలో విశ్వాసమును సాధనము చేసెదరు;
అని ప్రభువు చెప్పుచున్నాడు. అప్పుడు నా
బయల్పాటులన్నియు వారికి బయల్పరచబడు
వరకు కూడ, జెరెడ్ యొక్క సహోదరుడు చూచిన
సంగతులను, వారికి నేను బయల్పరచెదనని
పరలోకములు మరియు భూమి యొక్క మరియు
వాటిలో ఉన్న అన్నివస్తువుల యొక్క తండ్రి, దేవుని
యొక్క కుమారుడైన యేసు క్రీస్తు చెప్పుచున్నాడు.
8 మరియు ప్రభువు యొక్క వాక్యమునకు
వ్యతిరేకముగా పోరాడు వాడు, అతడు
శపింపబడును గాక: మరియు ఈ సంగతు-
లను తిరస్కరించు వాడు శపింపబడునుగాక:
ఏలయనగా, అట్టి వారికి నేనే గొప్ప సంగతులను
చూపను. ఏలయనగా, మాట్లాడువాడను నేను,
అని యేసు క్రీస్తు చెప్పుచున్నాడు.
9 మరియు నా ఆజ్ఞకు పరలోకములు తెరువ-
బడును మరియు మూయబడును; మరియు నా
మాటకు భూమి కంపించును. మరియు నా
ఆజ్ఞకు దానియొక్క నివాసులు, అది అగ్ని చేత-
వలే అయినట్లు కూడ గతించిపోవుదురు.
10 మరియు నా మాటలను విశ్వసించని వాడు,
నా శిష్యుల యొక్క మాటలను కూడ విశ్వసించడు.
మరియు నేను మాట్లాడని యెడల మీరు
తీర్పుతీర్చుడి. ఏలయనగా, అంత్యదినమున
మాటలాడునది నేనేయని మీరు తెలుసుకొందురు.
11 కానీ, నేను చెప్పిన ఈ సంగతులను
విశ్వసించు వాడు, అతనిని, నేను నా ఆత్మ యొక్క
ప్రత్యక్షతలతో దర్శించెదను. మరియు అతడు
ఎరుగును మరియు సాక్ష్యమిచ్చును. ఏలయనగా,
నా ఆత్మను బట్టి ఈసంగతులు సత్యమని, అతడు
ఎరుగును. ఏలయనగా, మంచి చేయుటకు అది
మనుష్యులను ప్రోత్సహించును.
12 మరియు మంచి చేయుటకు మనుష్యులను
ప్రోత్సహించు సంగతియేదైన నా నుండియై-
యున్నది. ఏలయనగా, మంచి నా నుండి
తప్ప, మరి ఎవని నుండి రాదు. మనుష్యులను
సమస్త మంచికి నడిపించు వాడను నేనే. నా

మాటలను విశ్వసించని వాడు, నన్ను నేనున్నా-
నని నమ్మడు. మరియు నన్ను విశ్వసించని వాడు,
నన్ను పంపిన తండ్రిని విశ్వసించడు. ఏలయనగా
ఇదిగో, నేను తండ్రినైయున్నాను. నేను లోకము
యొక్క వెలుగును మరియు జీవమును మరియు
సత్యమునైయున్నాను.
13 ఓ అన్యులైన మీరు, నా యొద్దకు రండి.
మరియు నేను, మీకు గొప్ప సంగతులను,
అవిశ్వాసమును బట్టి దాచి పెట్టబడిన, జ్ఞానమును
చూపెదను.
14 ఓ ఇశ్రాయేలు యొక్క వంశస్థులైన మీరు, నా
యొద్దకు రండి: మరియు లోకము యొక్క పునాది
నుండి తండ్రి ఎంత గొప్ప సంగతులు మీ కొరకు
ఉంచియున్నాడో అది మీకు విశదము చేయ-
బడును; మరియు అవిశ్వాసమును బట్టి అది మీకు
వచ్చియుండ లేదు.
15 ఇదిగో, మీ భయంకరమైన దుర్మార్గపు
స్థితి మరియు హృదయపు కఠినత్వము మరియు
మనస్సు యొక్క గృడ్డితనమందు నిలిచి
యుండునట్లు చేయు, అవిశ్వాసము యొక్క ఆ
తెరను మీరు ఎప్పుడు చించెదరో, అప్పుడు
మీనుండి లోకము యొక్క పునాది నుండి, దాచి
పెట్టబడిన ఆ గొప్ప మరియు ఆశ్చర్యకరమైన
సంగతులు—అవును, ఒక విరిగిన హృదయము
మరియు ఒక నలిగిన మనస్సుతో మీరు తండ్రికి
నా నామమున ప్రార్థన ఎప్పుడు చేయుదురో,
అప్పుడు ఓ ఇశ్రాయేలు యొక్క వంశమా, మీ
పితరులతో ఆయన చేసిన నిబంధనను తండ్రి
జ్ఞాపకము చేసుకొని యున్నాడని, మీరు
తెలుసుకొందురు.
16 మరియు అప్పుడు, నా సేవకుడు యోహాను
ద్వారా వ్రాయబడునట్లు, నేను చేసిన నా
బయల్పాటులు జనులందరి కన్నులలో బయల్పరచ-
బడును. జ్ఞాపకముంచుకొనుడి. మీరు ఈ
సంగతులను చూచినపుడు, అవి నిజముగా
క్రియలో ప్రత్యక్షము చేయబడు సమయము
సమీపించినదని, మీరు తెలుసుకొందురు.
17 కాబట్టి మీరు, ఈ గ్రంథమును అందు-
కొనునప్పుడు దేశము యొక్క ముఖమంతటి
మీద తండ్రి యొక్క పని ప్రారంభమైనదని మీరు
తెలుసుకొందురు.
18 కాబట్టి, భూమి యొక్క అంచులైన మీరందరూ,
పశ్చాత్తాపము పొందుడి. మరియు నా యొద్దకు
రండి. మరియు నా సువార్తలో విశ్వాసము
ఉంచుడి. మరియు నా నామమందు బాప్తీస్మము-
పొందుడి. ఏలయనగా, నమ్మి మరియు బాప్తీస్మము
పొందువాడు రక్షింపబడును. కానీ, నమ్మని వాడు
శిక్షింపబడును. మరియు నా నామమందు నమ్మిక
యుంచు వారిని సూచనలు వెంబడించును.
19 మరియు అంత్యదినమున, నా నామమునకు
విశ్వాసముగా కనుగొనబడిన వాడు ధన్యుడు.
ఏలయనగా, లోకము యొక్క పునాది నుండి
అతని కొరకు సిద్ధము చేయబడిన రాజ్యమందు
నివసించుటకు, అతడు పైకెత్తబడును. మరియు
ఇదిగో, దానిని పలికిన వాడను నేనే. ఆమేన్.

## అధ్యాయము 5

*మోర్మన్ యొక్క గ్రంథము యొక్క సత్యమునకు, ఒక సాక్ష్యముగా ముగ్గురు సాక్షులు మరియు ఆ పని అదే నిలచును.*

మరియు ఇప్పుడు, నా జ్ఞాపకమును బట్టి నాకు
ఆజ్ఞాపించబడిన మాటలను మొరోనైయను నేను
వ్రాసితిని; మరియు నేను ముద్రవేసిన సంగతు-
లను, నేను మీకు చెప్పియున్నాను. కాబట్టి
మీరు అనువాదము చేయునట్లు వాటిని ముట్ట-
వద్దు. ఏలయనగా, అది దేవునిలో జ్ఞానమగు
సమయము అగువరకు తప్ప, అది మీకు
నిషేధింపబడినది.
2 మరియు ఇదిగో, ఈ పనిని ముందుకు
తెచ్చుటకు సహాయముచేయు వారికి, నీవు పలకలు
చూపునట్లు, నీవు ప్రత్యేకత కలిగియుందువు.
3 మరియు అవి దేవుని యొక్క శక్తి
ద్వారా ముగ్గురికి చూపబడును. అందువలన, ఈ
సంగతులు సత్యమని వారు నిశ్చయముగా
తెలుసుకొందురు.
4 మరియు ముగ్గురు సాక్షుల యొక్క నోళ్ళలో ఈ
సంగతులు స్థాపింపబడును; మరియు ముగ్గురి
యొక్క సాక్ష్యము మరియు దేవుని యొక్క
శక్తి మరియు ఆయన వాక్యము కూడ దానిలో
ముందుకు చూపబడు దాని గూర్చి, తండ్రి మరియు
కుమారుడు మరియు పరిశుద్ధాత్మ సాక్ష్యమిచ్చు, ఈ
పని—మరియు ఇదంతయు కడవరి దినమున

లోకమునకు వ్యతిరేకముగా ఒక సాక్ష్యముగా
నిలచును.
5 మరియు ఒక వేళ వారు పశ్చాత్తాపము పొంది
మరియు యేసు యొక్క నామమందు, తండ్రి
యొద్దకు వచ్చిన యెడల, వారు దేవుని యొక్క
రాజ్యములోనికి చేర్చుకొనబడుదురు.
6 మరియు ఇప్పుడు, నేను ఈ సంగతుల కొరకు
ఏ అధికారములేని యెడల మీరు తీర్పు తీర్చుడి.
ఏలయనగా, మీరు నన్ను చూచునప్పుడు, నేను
అధికారము కలిగియున్నానని మీరు తెలుసు-
కొందురు: మరియు అంత్య దినమున, మనము
దేవుని యెదుట నిలిచెదము. ఆమేన్.

## అధ్యాయము 6

*జెరెడీయుల పడవలు వాగ్దానపు దేశమునకు గాలుల ద్వారా కొట్టుకొని పోబడుదురు— ఆయన మంచితనము నిమిత్తము జనులు, ప్రభువును స్తుతించెదరు — ఓరిహా వారి పైన రాజుగా నియమింప బడెను — జెరెడ్ మరియు అతని సహోదరుడు మరణింతురు.*

మరియు ఇప్పుడు మొరోనైయను నేను,
జెరెడ్ మరియు అతని సహోదరుని యొక్క
వృత్తాంతమును ఇచ్చుటకు సాగిపోవుదును.
2 ఏలయనగా, జెరెడ్ యొక్క సహోదరుడు
కొండపైకి తీసుకొనిపోయిన రాళ్ళను, ప్రభువు
సిద్ధము చేసిన తరువాత ఇది జరిగెను, జెరెడ్
యొక్క సహోదరుడు కొండ మీద నుండి దిగి
వచ్చెను. మరియు అతడు రాళ్ళను సిద్ధము చేయ-
బడిన పడవలలోనికి దాని యొక్క ప్రతి అంచు-
నందు ఒకటి ఉంచెను, మరియు ఇదిగో, అవి
పడవలకు వెలుగునిచ్చెను.
3 మరియు వారు ఆ గొప్ప జలములను
అంధకారములో దాటకుండునట్లు, పురుషులు,
స్త్రీలు మరియు పిల్లలకు వెలుగునిచ్చుటకు
ఆవిధముగా ప్రభువు, రాళ్ళు చీకటిలో
ప్రకాశించునట్లు చేసెను.
4 మరియు ఇది జరిగెను, వారు నీటిపైన
బ్రతికి ఉండునట్లు సమస్త విధమైన ఆహారము
మరియు వారిమందలు మరియు గుంపులు
మరియు వారు, వారితో తీసుకొనిపోవుచున్న ఎట్టి
మృగము లేక జంతువు లేక పక్షి కొరకు ఆహారము
కూడ, వారు సిద్ధము చేసుకొనినప్పుడు—
మరియు ఇది జరిగెను, వారు ఈ సంగతులన్నియు
చేసినప్పుడు వారు, వారి యొక్క ఓడలు లేక
పడవలను ఎక్కిరి; మరియు తమను తమ దేవుడైన
ప్రభువునకు అప్పగించుకొనుచూ సముద్రము-
లోనికి ముందుకు వెళ్ళిరి.
5 మరియు ఇది జరిగెను, ఒక ప్రచండమైన గాలి,
జలముల యొక్క ముఖము పైన, వాగ్దానపు దేశము
వైపు వీచునట్లు, ప్రభువైన దేవుడు చేసెను.
మరియు ఆ విధముగా వారు గాలి యెదుట,
సముద్రము యొక్క అలలపైన ఎగురవేయబడిరి.
6 మరియు ఇది జరిగెను, వారిపైన విరచుకుపడిన
అలల పర్వతములు మరియు గాలి యొక్క
తీవ్రతను బట్టి కలుగ జేయబడిన గొప్ప మరియు
భయంకరమైన తుఫానులను బట్టి కూడ, వారు
అనేక సార్లు సముద్రము యొక్క లోతులలో
సమాధి చేయబడిరి.
7 మరియు ఇది జరిగెను, వారు అగాథమందు
సమాధి చేయబడినప్పుడు, వారికి హానిచేయు ఏ
జలము లేకుండెను. వారి ఓడలు ఒక గిన్నెవలే
బిగుతుగా ఉండెను; మరియు అవి నోవాహ్
యొక్క ఓడ వలే బిగుతుగా కూడ ఉండెను. కాబట్టి
వారు అనేక జలముల చేత చుట్టబడినప్పుడు
వారు, ప్రభువునకు మొరపెట్టిరి. మరియు ఆయన
వారిని జలముల యొక్క పై భాగమున తిరిగి
ముందుకు తెచ్చెను.
8 మరియు ఇది జరిగెను, వారు జలములపై
ఉండగా, గాలి వాగ్దానపు దేశము వైపు వీచుటకు
ఎన్నడునూ మానలేదు, మరియు ఆవిధముగా
వారు గాలి యెదుట ముందుకు కొట్టుకొనిపోబడిరి.
9 మరియు వారు, ప్రభువునకు స్తుతులు పాడిరి.
అవును, జెరెడ్ యొక్క సహోదరుడు, ప్రభువునకు
స్తుతులు పాడెను. మరియు అతడు సమస్త దిన-
మంతయు ప్రభువునకు కృతజ్ఞతలు మరియు
స్తుతులు చెల్లించెను. మరియు రాత్రి వచ్చినపుడు
వారు, ప్రభువును స్తుతించుట మానలేదు.
10 మరియు ఆ విధముగా వారు ముందుకు
కొట్టుకొనిపోబడిరి, మరియు సముద్రము యొక్క
ఏ వికృతాకార జంతువు వారిని విరుగగొట్ట
లేకపోయెను, లేక ఏ తిమింగలము వారిని చెడ-
గొట్టలేక పోయెను, మరియు అది నీటిపైన అయి-

నప్పటికి, లేక నీటి క్రింద వారు నిరంతరము వెలుగును కలిగియుండిరి.

11 మరియు ఆ విధముగా వారు మూడు వందల నలుబది నాలుగు దినములు నీటి పైన ముందుకు కొట్టుకొనిపోబడిరి.

12 మరియు వారు, వాగ్దానపు దేశము యొక్క ఒడ్డుపైన దిగిరి, మరియు వారు, వారి పాదములు వాగ్దానపు దేశము యొక్క ఒడ్డులపైన మోపి-నప్పుడు, వారు తమను దేశము యొక్క ముఖము-పైన క్రిందికి వంగి నమస్కరించిరి; మరియు తమను ప్రభువు యెదుట తగ్గించుకొనిరి. మరియు వారి పైన ఆయన మృదు కనికరముల యొక్క సమూహమును బట్టి, ప్రభువు యెదుట ఆనంద భాష్పములు రాల్చిరి.

13 మరియు ఇది జరిగెను, వారు దేశము యొక్క ముఖముపైన ముందుకు వెళ్ళిరి, మరియు భూమిని దున్నుటకు మొదలుపెట్టిరి.

14 మరియు జెరెడ్ నలుగురు కుమారులను కలిగియుండెను. మరియు వారు, జాకోమ్, మరియు గిల్గా మరియు మాహా మరియు ఓరిహా అని పిలువబడిరి.

15 మరియు జెరెడ్ యొక్క సహోదరుడు కూడ కుమారులను మరియు కుమార్తెలను కనెను.

16 మరియు జెరెడ్ మరియు అతని సహోదరుని యొక్క స్నేహితులు సంఖ్యలో ఇరువది రెండు ఆత్మలైయుండిరి; మరియు వారు, వాగ్దానపు దేశము-నకు వచ్చుటకు ముందు వారు కూడ కుమారులను మరియు కుమార్తెలను కనిరి. మరియు కాబట్టి వారు అనేకులగుట మొదలుపెట్టిరి.

17 మరియు వారు, ప్రభువు యెదుట వినయముగా నడచుటకు బోధింపబడిరి. మరియు వారు, పైనుండి కూడ బోధింపబడిరి.

18 మరియు ఇది జరిగెను, వారు భూమి యొక్క ముఖముపైన వ్యాపించుటకు మరియు వృద్ధిపొందుటకు మరియు భూమిని దున్నుటకు మొదలుపెట్టిరి, మరియు వారు, దేశమందు బలముగా వృద్ధిపొందిరి.

19 మరియు జెరెడ్ యొక్క సహోదరుడు ముసలి వాడగుట మొదలుపెట్టెను, మరియు అతడు త్వరలో సమాధికి దిగిపోవలెనని చూచెను. అందువలన అతడు, జెరెడ్‌తో చెప్పెను: మనము వారిని లెక్కించునట్లు మనము మన సమాధుల-లోనికి దిగిపోవుటకు ముందు, వారు మన నుండి ఏమి కోరనున్నారో, మనము వారి నుండి తెలుసు-కొనునట్లు, మనము మన జనులను కలిపి సమకూర్చుదము.

20 మరియు ఆ ప్రకారమే జనులు కలిపి సమకూర్చబడిరి. ఇప్పుడు జెరెడ్ యొక్క సహోదరుని యొక్క కుమారులు మరియు కుమార్తెల యొక్క సంఖ్య ఇరువది రెండు ఆత్మలు. మరియు జెరెడ్ యొక్క కుమారులు మరియు కుమార్తెల యొక్క సంఖ్య పన్నెండు. అతడు నలుగురు కుమారులను కలిగియుండెను.

21 మరియు ఇది జరిగెను, వారి జనులను వారు లెక్కించిరి. మరియు వారు, వారిని లెక్కించిన తరువాత వారు, వారి సమాధులకు దిగి వెళ్ళుటకు ముందు, వారు చేయవలెనని వారేమి కోరు-చున్నారో ఆ సంగతులను వారి నుండి అడిగిరి.

22 మరియు ఇది జరిగెను, వారి కుమారులలో ఒకనిని వారిపై ఒక రాజుగా ఉండుటకు వారు అభిషేకించవలెనని జనులు వారి నుండి కోరిరి.

23 మరియు ఇప్పుడు, ఇదిగో ఇది వారికి బాధకరముగా ఉండెను. మరియు జెరెడ్ యొక్క సహోదరుడు వారితో చెప్పెను: నిశ్చయముగా ఈ సంగతి దాస్యములోనికి నడిపించును.

24 కానీ, జెరెడ్ అతని సహోదరునితో చెప్పెను: వారు ఒక రాజును కలిగియుండునట్లు వారిని అనుమతించుము; మరియు కాబట్టి అతడు వారితో చెప్పెను: మీరెవరిని కోరుదురో కూడ మా కుమారుల మధ్య నుండి ఒక రాజును మీరు ఎన్నుకొనుడి.

25 మరియు ఇది జరిగెను, వారు జెరెడ్ యొక్క సహోదరుని యొక్క జ్యేష్ఠుని కూడ ఎన్నుకొనిరి. మరియు అతని పేరు పాగగ్. మరియు ఇది జరిగెను, అతడు తిరస్కరించెను మరియు వారి రాజుగా ఉండుటకు ఇష్టపడలేదు. మరియు అతని తండ్రి, అతనిని బలవంతము చేయవలెనని జనులు కోరిరి. కానీ, అతని తండ్రి చేయలేదు. మరియు వారు, ఏ మనుష్యుని వారి రాజుగా ఉండుటకు బలవంతము చేయరాదని, అతడు వారిని ఆజ్ఞాపించెను.

26 మరియు ఇది జరిగెను, వారు పాగగ్ యొక్క సహోదరులందరినీ ఎన్నుకొనిరి; మరియు వారిష్టపడలేదు.

27 మరియు ఇది జరిగెను, జెరెడ్ యొక్క కుమారులు కూడ, ఒక్కడు తప్ప, అందరూ ఇష్ట-పడలేదు. మరియు ఓరిహా జనుల మీద రాజుగా ఉండుటకు అభిషేకింపబడెను.

28 మరియు అతడు పరిపాలించుట మొదలు-పెట్టెను, మరియు జనులు వర్ధిల్లుట మొదలుపెట్టిరి; మరియు వారు మిక్కిలి ధనవంతులైరి.

29 మరియు ఇది జరిగెను, జెరెడ్ మరణించెను. మరియు అతని సహోదరుడు కూడ.

30 మరియు ఇది జరిగెను, ఓరిహా, ప్రభువు యెదుట వినయముగా నడిచెను. మరియు ప్రభువు, అతని తండ్రి కొరకు, ఎంత గొప్ప సంగతులు చేసియుండెనో జ్ఞాపకము చేసుకొనెను. మరియు ప్రభువు వారి పితరుల కొరకు ఎంత గొప్ప క్రియలు చేసియుండెనో, అతని జనులకు బోధించెను కూడ.

## అధ్యాయము 7

*ఓరిహా నీతిలో పరిపాలించును — బలవంతపు ఆక్రమణ మరియు కలహము మధ్య షూలే మరియు కొహోర్ యొక్క పోటీ రాజ్యములు స్థాపించబడెను — జనుల యొక్క దుర్మార్గము మరియు విగ్రహారాధనను ప్రవక్తలు ఖండింతురు. వారు అప్పుడు పశ్చాత్తాపము పొందుదురు.*

మరియు ఇది జరిగెను, ఓరిహా, ఎవరి యొక్క దినములు మిక్కిలి అధికముగా ఉండెనో, అతని దినములన్నియు నీతిలో దేశముపైన న్యాయముగా తీర్పుతీర్చెను.

2 మరియు అతడు కుమారులను మరియు కుమార్తెలను కనెను. అవును, అతడు ముప్పది ఒకటి మందిని కనెను. వారి మధ్య ఇరువది ముగ్గురు కుమారులుండిరి.

3 మరియు ఇది జరిగెను, అతడు, అతని ముసలి వయస్సు నందు కిబ్‌ను కూడ కనెను; మరియు ఇది జరిగెను, కిబ్ అతనికి బదులుగా పరిపాలన చేసెను; మరియు కిబ్, కొరిహోర్‌ను కనెను.

4 మరియు కొరిహోర్ ముప్పది రెండు సంవత్సరముల పెద్ద వాడైనప్పుడు, అతడు తన తండ్రికి వ్యతిరేకముగా తిరుగుబాటు చేసెను: మరియు వెళ్ళిపోయెను. మరియు నెహోర్ యొక్క దేశమందు నివసించెను. మరియు అతడు కుమారులను మరియు కుమార్తెలను కనెను. మరియు వారు, మిక్కిలి సుందరులైయిరి. అందు-వలన కొరిహోర్ అనేకులను అతని వెంట లాగుకొనిపోయెను.

5 మరియు అతడు ఒక సైన్యమును కలిపి సమ-కూర్చినప్పుడు, అతడు రాజు నివసించిన మోరొన్ యొక్క దేశమునకు ఎక్కి వచ్చెను. మరియు అతని బందీగా తీసుకొనెను. అది వారు దాస్యములోనికి తీసుకొని రాబడుదురనిన జెరెడ్ యొక్క సహోదరుని యొక్క మాటను జరిగించెను.

6 ఇప్పుడు రాజు నివసించిన మోరొన్ యొక్క దేశము, నీఫైయుల చేత నిర్జనము అని పిలువ-బడిన దేశము దగ్గర ఉండెను.

7 మరియు ఇది జరిగెను, అతడు మిక్కిలి వృద్ధుడుఅగు వరకు, కిబ్ మరియు అతని జనులు అతని కుమారుడు కొరిహోర్ క్రింద దాస్యమందు నివసించిరి. అయినప్పటికినీ అతడు ఇంకను దాస్యములో ఉండగా, కిబ్ అతని ముసలి వయసులో షూలేను కనెను.

8 మరియు ఇది జరిగెను, షూలే అతని సహోదరునితో కోపముగా ఉండెను. మరియు షూలే బలముగా పెరిగెను. మరియు ఒక మనుష్యుని యొక్క బలము విషయమై శక్తి మంతుడు ఆయెను. మరియు అతడు న్యాయతీర్పునందు కూడ శక్తిమంతుడాయెను.

9 అందువలన, అతడు ఎఫ్రాయిము కొండకు వచ్చెను, మరియు అతడు కొండ నుండి కరిగించెను. మరియు అతడు తనతో లాగుకొని-పోయిన వారి కొరకు ఉక్కునుండి ఖడ్గములను చేసెను. మరియు అతడు వారికి ఖడ్గములు ధరింపజేసిన తరువాత, అతడు నెహోరు పట్టణమునకు తిరిగి వెళ్ళెను. మరియు అతని సహోదరుడు కొరిహోర్‌నకు యుద్ధము నిచ్చెను; దాని ద్వారా అతడు రాజ్యమును సంపాదించెను. మరియు దానిని తన తండ్రి కిబ్‌నకు పునరుద్ధరించెను.

10 మరియు ఇప్పుడు, షూలే చేసిన సంగతిని బట్టి, అతని తండ్రి అతనికి రాజ్యము నిచ్చెను. కాబట్టి అతడు తన తండ్రి యొక్క స్థానములో పరిపాలన చేయుటకు మొదలుపెట్టెను.

11 మరియు ఇది జరిగెను, అతడు నీతిలో

న్యాయతీర్పును జరిగించెను. మరియు అతడు అతని రాజ్యమును దేశము యొక్క ముఖమంతటి పైన వ్యాపింపజేసెను, ఏలయనగా, జనులు అధిక సంఖ్యాకులైరి.

12 మరియు ఇది జరిగెను, షూలే కూడ అనేక కుమారులను మరియు కుమార్తెలను కనెను.

13 మరియు అతడు చేసిన అనేక కీడులను గూర్చి, కొరిహోర్ పశ్చాత్తాపము పొందెను. అందువలన షూలే అతనికి తన రాజ్యమందు అధికారము నిచ్చెను.

14 మరియు ఇది జరిగెను, కొరిహోర్, అనేక కుమారులను మరియు కుమార్తెలను కలిగి యుండెను. మరియు కొరిహోర్ యొక్క కుమారుల మధ్య, నోవాహ్ అను పేరుగల ఒకడు ఉండెను.

15 మరియు ఇది జరిగెను, నోవాహ్ రాజు షూలే మరియు అతని తండ్రి కొరిహోర్‌నకు వ్యతిరేకముగా తిరుగుబాటు చేసెను; మరియు అతని సహోదరుడు, కొహోర్ మరియు అతని సహోదరులందరు మరియు జనులలో అనేకులను కూడ లాగి వేసుకొనెను.

16 మరియు అతడు, రాజు షూలేతో యుద్ధము చేసెను. దానిలో వారి ప్రథమ స్వాస్థ్యము యొక్క దేశమును అతడు పొందెను, మరియు దేశము యొక్క ఆ భాగముపైన అతడు రాజు ఆయెను.

17 మరియు ఇది జరిగెను, అతడు తిరిగి రాజు షూలేకు యుద్ధము నిచ్చెను. మరియు అతడు రాజు షూలేను పట్టుకొనెను, మరియు అతనిని మోరాన్‌లోనికి బందీగా తీసికొనిపోయెను.

18 మరియు ఇది జరిగెను, అతడు అతనిని చంపబోవుచుండగా షూలే యొక్క కుమారులు రాత్రిలో నోవాహ్ యొక్క ఇంటిలోనికి ప్రాకి ప్రవేశించిరి; మరియు అతనిని సంహరించిరి, మరియు చెరసాల యొక్క ద్వారమును విరుగ-గొట్టిరి మరియు వారి తండ్రిని బయటికి తెచ్చిరి మరియు అతనిని, అతని స్వంత రాజ్యమందు అతని సింహాసనముపైన ఉంచిరి.

19 అందువలన, నోవాహ్ యొక్క కుమారులు అతనికి బదులుగా, అతని రాజ్యమును నిర్మించిరి. అయినప్పటికినీ వారికి ఏమాత్రము రాజు షూలే-పైన అధికారము అందించలేదు, మరియు రాజు షూలే యొక్క అధికారము క్రింద ఉన్న జనులు మిక్కిలిగా వర్ధిల్లిరి మరియు గొప్పగా పెరిగిరి.

20 మరియు దేశము విభజింపబడెను. మరియు రెండు రాజ్యములు ఉండెను. షూలే యొక్క రాజ్యము మరియు నోవాహ్ యొక్క కుమారుడు కొహోర్ యొక్క రాజ్యము.

21 మరియు అతని జనులు షూలేకు యుద్ధము ఇచ్చునట్లు నోవాహ్ యొక్క కుమారుడు కొహోర్ చేసెను; దానిలో షూలే వారిని కొట్టి వేసెను మరియు కొహోర్‌ను సంహరించెను.

22 మరియు ఇప్పుడు, కొహోర్ ఒక కుమారుని కలిగియుండెను, అతడు నిమ్రోదు అని పిలువ-బడెను. మరియు నిమ్రోదు, కొహోర్ యొక్క రాజ్యమును షూలేకు ఇచ్చివేసెను. మరియు అతడు షూలే యొక్క కన్నులలో అనుగ్రహము సంపాదించెను. అందువలన షూలే అతనిపైన గొప్ప అనుగ్రహములను దయచేసెను; మరియు షూలే యొక్క రాజ్యమందు అతడు కోరినట్లు అతడు చేసెను.

23 మరియు షూలే యొక్క పరిపాలనలో జనుల మధ్య ప్రవక్తలు కూడ వచ్చిరి. వారు ప్రభువు నుండి పంపబడిరి. జనుల యొక్క దుర్మార్గము మరియు విగ్రహారాధన దేశముపైన ఒక శాపమును తెచ్చుచున్నదని మరియు వారు, పశ్చాత్తాపము పొందని యెడల, వారు నాశనము చేయబడుదురని ప్రవచించిరి.

24 మరియు ఇది జరిగెను, జనులు ప్రవక్తలకు వ్యతిరేకముగా దూషించిరి మరియు వారిని ఎగతాళి చేసిరి; మరియు ఇది జరిగెను, ప్రవక్తలకు వ్యతిరేకముగా దూషించిన వారందరికి వ్యతిరేకముగా రాజు షూలే న్యాయతీర్పును జరిగించెను.

25 మరియు అతడు, వారెక్కడికి కోరిన అక్కడికి వారు పోవునట్లు ప్రవక్తలకు శక్తినిచ్చిన ఒక చట్టమును, అతడు సమస్తదేశమంతటా, అతడు చేసెను. మరియు ఈ హేతువు చేత జనులు పశ్చాత్తాపమునకు రప్పించబడిరి.

26 మరియు జనులు వారి దుర్నీతులు మరియు విగ్రహారాధనల విషయమై పశ్చాత్తాపము పొందిరి, కాబట్టి ప్రభువు వారిని విడిచిపెట్టెను. మరియు వారు, దేశమందు తిరిగి వర్ధిల్లుట మొదలుపెట్టిరి. మరియు ఇది జరిగెను, షూలే ముసలి వయస్సులో కుమారులను మరియు కుమార్తెలను కనెను.

27 మరియు షూలే యొక్క దినములలో ఇక

ఏమాత్రము యుద్ధములు లేకుండెను. మరియు ఆ గొప్ప అగాథమునకు అడ్డముగా వాగ్దానపు దేశములోనికి వారిని తెచ్చుటలో అతని పితరుల కొరకు ప్రభువు చేసిన గొప్ప సంగతులను, అతడు జ్ఞాపకము చేసుకొనెను. అందువలన అతడు, అతని దినములన్నియు నీతియందు న్యాయతీర్పును జరిగించెను.

## అధ్యాయము 8

*రాజ్యమును గూర్చి కలహము మరియు వివాదము ఉండెను—రాజును సంహరించుటకు అకిష్ ఒక ప్రమాణమునకు కట్టుబడిన రహస్య కూడికను తయారుచేయును—రహస్య కూడికలు అపవాదికి సంబంధించినవి మరియు జనముల యొక్క నాశనమును కలుగజేయును—సమస్త భూభాగములు, జనములు మరియు దేశముల యొక్క స్వాతంత్ర్యమును పడగొట్టుటకుచూచు రహస్య కూడికలకు వ్యతిరేకముగా ఆధునిక అన్యులు హెచ్చరింపబడి యున్నారు.*

మరియు ఇది జరిగెను, అతడు ఓమేర్‌ను కనెను, మరియు ఓమేర్, అతనికి బదులుగా పరిపాలన చేసెను, మరియు ఓమేర్, జెరెడ్‌ను కనెను, మరియు జెరెడ్ కుమారులను మరియు కుమార్తె-లను కనెను.

2 మరియు జెరెడ్, అతని తండ్రికి వ్యతిరేకముగా తిరుగుబాటు చేసెను, మరియు వచ్చి మరియు హేతు యొక్క దేశమందు నివసించెను. మరియు ఇది జరిగెను, రాజ్యము యొక్క సగభాగమును అతడు సంపాదించు వరకు, అతని మోసపు మాటలను బట్టి, అతడు అనేక జనులను ముఖఃస్తుతి చేసెను.

3 మరియు అతడు, రాజ్యము యొక్క సగ-భాగమును సంపాదించినప్పుడు, అతడు తన తండ్రికి యుద్ధమునిచ్చెను, మరియు అతడు, తన తండ్రిని దాస్యమందు తీసికొనిపోయెను, మరియు అతనిని దాస్యమందు సేవించునట్లు చేసెను.

4 మరియు ఇప్పుడు, ఓమేర్ పరిపాలన యొక్క దినములందు, అతడు అతని దినముల యొక్క సగభాగము దాస్యమందు ఉండెను. మరియు ఇది జరిగెను, అతడు కుమారులను మరియు కుమార్తె-లను కనెను. వారి మధ్య ఎస్రోమ్ మరియు కోరియాంటమర్ ఉండిరి.

5 మరియు వారు, తమ సహోదరుడు జెరెడ్ యొక్క పనులను బట్టి, మిక్కిలి కోపముగా ఉండిరి. ఎంతయనగా వారు ఒక సైన్యమును తయారుచేసిరి, మరియు జెరెడ్‌నకు యుద్ధము-నిచ్చిరి. మరియు ఇది జరిగెను, వారు అతనికి రాత్రి యందు యుద్ధమునిచ్చిరి.

6 మరియు ఇది జరిగెను, వారు జెరెడ్ యొక్క సైన్యమును సంహరించినప్పుడు వారు అతనిని కూడ సంహరించబోయిరి. మరియు వారు, అతనిని సంహరించరాదని మరియు అతడు రాజ్యమును అతని తండ్రికి ఇచ్చివేయునని, అతడు వారిని బ్రతిమాలుకొనెను. మరియు ఇది జరిగెను, వారు అతనికి, అతని ప్రాణమును అనుగ్రహించిరి.

7 మరియు ఇప్పుడు, రాజ్యము యొక్క నష్టమును బట్టి, జెరెడ్ మిక్కిలి దుఃఖక్రాంతుడాయెను. ఏలయనగా అతని హృదయమును, అతడు రాజ్యము మరియు లోకము యొక్క మహిమపైన ఉంచెను.

8 ఇప్పుడు జెరెడ్ యొక్క కుమార్తె మిక్కిలి తెలివిగలదై మరియు ఆమె తండ్రి యొక్క దుఃఖములను చూచి తన తండ్రి కొరకు ఆమె రాజ్యమును దాని ద్వారా విమోచించునట్లు, ఒక ప్రణాళికను చేయుటకు తలంచెను.

9 ఇప్పుడు జెరెడ్ యొక్క కుమార్తె మిక్కిలి అందముగా ఉండెను. మరియు ఇది జరిగెను, ఆమె తన తండ్రితో మాట్లాడెను, మరియు అతనితో చెప్పెను: నా తండ్రీ ఎందుకు అంత అధిక విచారము కలిగియుండెను? మన తండ్రులు గొప్ప అగాథమునకు అడ్డముగా తెచ్చిన వృత్తాంతమును అతడు చదువలేదా? ఇదిగో వారి రహస్య ప్రణాళికల ద్వారా వారు రాజ్యములను మరియు గొప్ప మహిమను సంపాదించిరని పురాతనకాలపు వారిని గూర్చి ఒక వృత్తాంతము లేదా?

10 కాబట్టి మరియు ఇప్పుడు, నాతండ్రి కిమ్నోర్ యొక్క కుమారుడు అకిష్ కొరకు పంపనిమ్ము. మరియు ఇదిగో, నేను సుందరిని మరియు నేను అతని యెదుట నాట్యము చేయుదును, మరియు అతడు నన్ను భార్యగా కోరునట్లు నేను అతనిని సంతోషపెట్టెదను. అందువలన నీవు అతనికి నన్ను భార్యగా ఇవ్వవలెనని, అతడు నిన్ను

కోరిన యెడల, అప్పుడు రాజైన నా తండ్రి యొక్క తలను నీవు, నాకు తెచ్చిన యెడల, నేను ఆమెను నీకు ఇచ్చెదనని నీవు చెప్పవలెను.

11 మరియు ఇప్పుడు, ఓమేర్, అకిష్ యొక్క స్నేహితుడైయుండెను. అందువలన జెరెడ్, అకిష్ కొరకు పంపియుండగా, అతడు ఆమెను భార్యగా కోరునంతగా ఆమె అతనిని సంతోషపెట్టునట్లు, జెరెడ్ యొక్క కుమార్తె అతని యెదుట నాట్యము చేసెను; మరియు ఇది జరిగెను, ఆమెను నాకు భార్యగా ఇమ్ము అని అతడు జెరెడ్‌నకు చెప్పెను.

12 మరియు జెరెడ్ అతనితో చెప్పెను: రాజైన నాతండ్రి యొక్క తలను నీవు, నాకు తెచ్చిన యెడల, నేను, ఆమెను నీకు ఇచ్చెదను.

13 మరియు ఇది జరిగెను, అకిష్ అతని బంధువులనందరినీ జెరెడ్ యొక్క ఇంటిలోనికి చేర్చెను. మరియు వారితో చెప్పెను: నేను, మీనుండి కోరు సంగతిలో, మీరు నాకు నమ్మకముగా ఉండెదరని, మీరు నాతో ప్రమాణము చేయుదురా?

14 మరియు ఇది జరిగెను, వారందరు పరలోకము యొక్క దేవునిని బట్టి మరియు పరలోకములను బట్టి కూడ మరియు భూమిని బట్టి మరియు వారి తలలను బట్టి కూడ అకిష్ కోరిన సహాయను నుండి ఎవడు భేధించిననూ తన తలను పోగొట్టు కొనవలెనని మరియు అకిష్, వారికి తెలియ-జేయు ఏసంగతినైనను ఎవడు బయటపెట్టినను వాడు అతని ప్రాణమును పోగొట్టుకొనవలెనని, అతనితో ప్రమాణము చేసిరి.

15 మరియు ఇది జరిగెను, ఆవిధముగా వారు అకిష్‌తో అంగీకరించిరి. మరియు అకిష్ ఆది నుండి ఒక హంతకుడైన కయీను నుండి కూడ, క్రిందికి అందివ్వబడిన అధికారమును కూడ కోరిన, పురాతన కాలపు వారి చేత ఇవ్వబడిన ప్రమాణములను అకిష్ వారితో చేయించెను.

16 మరియు ఈప్రమాణములను జనుల చేత చేయించుటకు వారిని అంధకారములో ఉంచుటకు, అధికారమును కోరు అట్టివారు, అధికారము సంపాదించుటకు సహాయము చేయుటకు మరియు నరహత్యచేయుటకు మరియు దోచుకొనుటకు మరియు అబద్ధమాడుటకు మరియు సమస్త విధమైన దుర్మార్గము మరియు జారత్వములు జరిగించుటకు, అపవాది యొక్క శక్తి ద్వారా అవి నిలబెట్టబడెను.

17 మరియు పురాతనకాలము యొక్క ఈ సంగతులను వెదకుటకు దానిని, జెరెడ్ యొక్క కుమార్తె అతని హృదయమందు ఉంచియుండెను. మరియు జెరెడ్ దానిని అకిష్ యొక్క హృదయ-మందు ఉంచెను. అందువలన అతడు కోరిన క్రియను జరిగించటకు అందమైన వాగ్దానముల ద్వారా వారిని నడిపించి వేయుచూ, అకిష్ దానిని అతని బంధువులు మరియు స్నేహితులకు జరిగించెను.

18 మరియు ఇది జరిగెను, పురాతనకాలపు వారి వలే కూడ, వారు ఒక రహస్య కూడికను తయారు చేసిరి. ఆ కూడిక దేవుని యొక్క దృష్ఠిలో అన్నిటి కంటే మిక్కిలి అసహ్యకరము మరియు దుర్మార్గ-మైనది.

19 ఏలయనగా, ప్రభువు రహస్య కూడికలలో పనిచేయడు, లేక మనుష్యుడు రక్తము చిందించ-వలెనని, ఆయన కోరడు. కానీ, మనుష్యుని యొక్క ఆరంభము నుండి అన్ని సంగతులలో దానిని నిషేధించియుండెను.

20 మరియు ఇప్పుడు, మొరోనై అను నేను, వారి ప్రమాణములు మరియు కూడికల యొక్క విధమును వ్రాయుట లేదు. ఏలయనగా, అవి జనులందరి మధ్య ఉండియుండెనని మరియు అవి లేమనీయుల మధ్య ఉండియుండెనని, అది నాకు తెలియజేయబడినది.

21 మరియు నేను, ఇప్పుడు ఎవరిని గూర్చి చెప్పుచున్నానో, ఆ జనుల యొక్క నాశనము మరియు నీఫై యొక్క జనుల యొక్క నాశనము కూడ, అవి కలుగజేసినవి.

22 మరియు వారు, జనముపైన వ్యాపించువరకు అధికారము మరియు లాభము సంపాదించుటకు అట్టి రహస్య కూడికలను నిలబెట్టు ఏజన-మైననూ, ఇదిగో వారు నాశనము చేయబడుదురు. ఏలయనగా, వారి చేత చిందించబడు ఆయన పరిశుద్ధుల యొక్క రక్తము వారిపైన పగ-తీర్చుకొనుట కొరకు నేల నుండి ఆయనకు ఎల్లప్పుడు మొరపెట్టుచుండగా, ఆయన వారి నిమిత్తము పగ తీర్చుకొనకుండ ప్రభువు అనుమతించడు.

23 అందువలన, ఓ అన్యులైన మీరు దాని ద్వారా మీపాపముల విషయమై పశ్చాత్తాపము పొందునట్లు మరియు అధికారము మరియు

లాభము సంపాదించుటకు నిర్మింపబడిన, ఈ హత్యాకూడికలు మీపైకి వచ్చుటకు అనుమతించకుండునట్లు, ఈ సంగతులు మీకు చూపబడుట అది దేవుని యందు వివేకమైయున్నది—మరియు ఈ సంగతులు ఉండుటకు మీరు అనుమతించిన యెడల, ఈ పని, అవును నాశనము యొక్క పని కూడ, మీమీదికి వచ్చును. అవును, మీ పతనమునకు మరియు నాశనమునకు శాశ్వతదేవుని న్యాయపు ఖడ్గము మీపైన పడును.

24 అందువలన, ఈ సంగతులు మీ మధ్య వచ్చుట మీరు చూచినపుడు, మీ మధ్య ఉండు ఈ రహస్యకూడికలను బట్టి, మీ భయంకరమైన పరిస్థితి యొక్క ఒక జ్ఞానమునకు మీరు మేల్కొనవలెనని ప్రభువు, మిమ్ములను ఆజ్ఞాపించుచున్నాడు, లేక సంహరింపబడిన వారి యొక్క రక్తమును బట్టి దానికి ఆపద. ఏలయనగా, దానిపైన మరియు దానిని తయారు చేసిన వారిపైన కూడ పగ నిమిత్తము, వారు ధూళి నుండి మొరపెట్టుదురు.

25 ఏలయనగా ఇది జరుగును, దానిని తయారుచేయు వాడెవడైనను సమస్త భూభాగములు, జనములు మరియు దేశముల యొక్క స్వాతంత్ర్యమును పడద్రోయుటకు చూచును, మరియు అది సమస్త జనుల యొక్క నాశనమును తెచ్చును. ఏలయనగా, అది సమస్తమైన అబద్ధముల యొక్క తండ్రియైన అపవాది చేత తయారుచేయబడెను. మన మొదటి తల్లిదండ్రులను మోసగించిన, ఆ అబద్ధికుడు కూడ, అవును, ఆది నుండి మనుష్యుడు హత్య చేయునట్లు చేసిన, ఆ అబద్ధికుడు కూడ. వారు ప్రవక్తలను హత్య చేసి మరియు వారిని రాళ్ళతో కొట్టి మరియు ఆది నుండి వారిని గెంటి వేయునట్లు, మనుష్యుల యొక్క హృదయములను కఠినపరచిన వాడు.

26 అందువలన చెడు అంతము చేయబడవలెనని మరియు నరుల సంతానము యొక్క హృదయములపైన సాతాను ఎట్టి అధికారములేక, కానీ సమస్త నీతి యొక్క ఊట యొద్దకు వారు వచ్చి మరియు రక్షణ పొందునట్లు వారు నిరంతరము మేలు చేయుటకు ఒప్పింపబడు సమయము రావలెనని, మొరోనై అను నేను, ఈ సంగతులను వ్రాయుటకు ఆజ్ఞాపింపబడియున్నాను.

## అధ్యాయము 9

*రాజ్యము ఒకని నుండి మరియొకనికి వంశపారంపర్యము, కుట్ర మరియు హత్య ద్వారా సంక్రమించును—ఎమెర్ నీతి కుమారుని చూచును—అనేక ప్రవక్తలు పశ్చాత్తాపమును ప్రకటించుదురు—ఒక కరవు మరియు విషసర్పములు జనులను బాధించును.*

మరియు ఇప్పుడు మొరోనై అను నేను, నా వృత్తాంతమును కొనసాగించెదను. కాబట్టి ఇదిగో ఇది జరిగెను, అకిష్ మరియు అతని స్నేహితుల యొక్క రహస్యకూడికలను బట్టి, ఇదిగో వారు ఓమెర్ యొక్క రాజ్యమును పడద్రోసిరి.

2 అయినప్పటికినీ ఓమెర్‌కు మరియు అతని నాశనమును కోరని అతని కుమారులు మరియు అతని కుమార్తెలకు కూడ ప్రభువు కనికరము చూపించెను.

3 మరియు అతడు, దేశము నుండి బయటికి వెడలిపోవలెనని, ప్రభువు స్వప్నమందు ఓమెర్‌ను హెచ్చరించెను. అందువలన ఓమెర్, తన కుటుంబముతో దేశము నుండి బయటికి వెడలిపోయెను. మరియు అనేక దినములు ప్రయాణము చేసెను. మరియు వచ్చిచేరెను మరియు షిమ్ యొక్క కొండను దాటి వెళ్ళెను. మరియు నీఫైయులు నాశనము చేయబడిన స్థలము ప్రక్కగా వచ్చిచేరెను. మరియు తూర్పు వైపు నుండి మరియు సముద్రము ప్రక్కగా అబ్లోమ్ అని పిలువబడిన ఒక స్థలమునకు వచ్చెను. మరియు జెరెడ్ మరియు అతని కుటుంబము తప్ప, అతని గుడారము అతడు మరియు అతని కుమారులు మరియు కుమార్తెలు మరియు అతని కుటుంబమంతయు కూడ వేసుకొనిరి.

4 మరియు ఇది జరిగెను, దుర్మార్గపు హస్తము చేత జెరెడ్ జనుల మీద రాజుగా అభిషేకింపబడెను, మరియు అతడు అకిష్‌నకు అతని కుమార్తెను భార్యగా ఇచ్చెను.

5 మరియు ఇది జరిగెను, అకిష్, అతని మామ యొక్క ప్రాణమును కోరెను. మరియు అతడు ప్రాచీనుల యొక్క ప్రమాణమును బట్టి అతడు ప్రమాణము చేయించిన వారికి, అతడు

అడుగుకొనెను. మరియు అతని జనులకు దర్శన-
మిచ్చుచూ అతడు, అతని సింహాసనము మీద
కూర్చొని ఉండగా వారు, అతని మామ యొక్క
తలను తీసుకొనిరి.
6 ఏలయనగా, ఈదుర్మార్గపు మరియు రహస్య
సంఘము యొక్క వ్యాప్తి ఎంత గొప్పదై యుండె-
ననగా, అది జనులందరి యొక్క హృదయము-
లను చెరిపియుండెను. కాబట్టి జెరెడ్ అతని
సింహాసనముపైన హత్యచేయబడెను. మరియు
అకిష్, అతనికి బదులుగా పరిపాలన చేసెను.
7 మరియు ఇది జరిగెను, అకిష్, అతని
కుమారుని గూర్చి అసూయపడుట మొదలు-
పెట్టెను. కాబట్టి అతడు, అతనిని చెరసాలలో
మూసివేసెను, మరియు అతడు మరణమును
అనుభవించు వరకు అతనిని కొంచెము ఆహారము-
పైన లేక ఏ ఆహారము లేక ఉంచెను.
8 మరియు ఇప్పుడు, మరణమును అనుభవించిన
వాని యొక్క సహోదరుడు (మరియు అతని పేరు
నిమ్రా) అతని తండ్రి, అతని సహోదరునికి
చేసిన దానిని బట్టి, అతని తండ్రితో కోపముగా
ఉండెను.
9 మరియు ఇది జరిగెను, నిమ్రా ఒక కొద్ది
సంఖ్యలో పురుషులను కలిపి సమకూర్చెను,
మరియు దేశము నుండి బయటికి పారిపోయెను,
మరియు వచ్చి ఓమెర్‌తో నివసించెను.
10 మరియు ఇది జరిగెను, అకిష్ ఇతర కుమారు-
లను కనెను. మరియు అతడు కోరిన ప్రకారము
సమస్త విధమైన దుర్నీతిని జరిగించుటకు వారు
అతనికి ప్రమాణము చేసినప్పటికినీ, వారు జనుల
యొక్క హృదయములను గెలుచుకొనిరి.
11 ఇప్పుడు అకిష్ అధికారము కొరకు కోరిక
గలవాడైనట్లు, అకిష్ యొక్క జనులు లాభము
కొరకు కోరిక కలిగియుండిరి. అందువలన అకిష్
యొక్క కుమారులు వారికి ధనమునిచ్చిరి. ఆ
సాధనము ద్వారా వారు జనుల యొక్క అధిక
భాగమును వారి వెనుక లాగుకొనిపోయిరి.
12 మరియు అకిష్ యొక్క కుమారులు
మరియు అకిష్‌నకు మధ్య ఒక యుద్ధముండుట
మొదలాయెను. అది అనేక సంవత్సరముల పాటు
ఉండెను. అవును, సుమారు రాజ్యము యొక్క
జనులందరు, అవును, అది ముప్పది ఆత్మలు
మరియు ఓమెర్ యొక్క ఇంటివారితో పారిపోయిన
వారు తప్ప, అందరి యొక్క నాశనమునకు కూడ.
13 అందువలన ఓమెర్ అతని స్వాస్థ్యము
యొక్క దేశమునకు తిరిగి పునఃస్థాపించబడెను.
14 మరియు ఇది జరిగెను, ఓమెర్ ముసలి-
వాడగుట మొదలుపెట్టెను. అయినప్పటికినీ, అతని
ముసలి వయసులో అతడు ఎమెర్‌ను కనెను,
మరియు అతడు, ఎమెర్‌ను తనకు బదులుగా
పరిపాలించుటకు అభిషేకించెను.
15 మరియు అతడు, ఎమెర్‌ను రాజుగా
ఉండుటకు అభిషేకించిన తరువాత, అతడు
దేశమందు రెండు సంవత్సరముల పాటు
సమాధానమును చూచెను, మరియు దుఃఖముతో
నిండిన మిక్కిలి అనేక దినములు చూచియుండి
అతడు మరణించెను. మరియు ఇది జరిగెను,
ఎమెర్ అతనికి బదులుగా పరిపాలించెను, మరియు
అతని తండ్రి యొక్క అడుగులను నింపెను.
16 మరియు ప్రభువు దేశము నుండి శాపమును
తిరిగి తీసుకొనుట ప్రారంభించెను, మరియు ఎమెర్
యొక్క కుటుంబము ఎమెర్ యొక్క పరిపాలన
క్రింద మిక్కిలిగా వర్థిల్లిరి, మరియు అరవై
రెండు సంవత్సరముల కాలములో వారు మిక్కిలి
బలవంతులైరి. ఎంతయనగా, వారు మిక్కిలి
ధనవంతులైరి—
17 అన్ని విధములైన పండ్లు మరియు ధాన్యము
మరియు నూలు మరియు శ్రేష్ఠమైన వస్త్రములు
మరియు బంగారము మరియు వెండి మరియు
ప్రశస్థ వస్తువులు కలిగియుండిరి.
18 మరియు అన్ని విధములైన పశువులు, ఎద్దులు,
మరియు ఆవులు మరియు గొఱ్ఱెలు మరియు
పందులు మరియు మేకలు మరియు మనుష్యుని
యొక్క ఆహారము కొరకు ఉపమోగకరమైన,
అనేక ఇతర రకములైన జంతువులు కూడ.
19 మరియు వారు, గుఱ్ఱములు మరియు గాడిదలు
కూడ కలిగియుండిరి, మరియు ఏనుగులు మరియు
క్యురిలోములు మరియు క్యుమోములుండెను,
అవన్నియూ మరియు ముఖ్యముగా ఏనుగులు
మరియు క్యురిలోములు మరియు క్యుమోములు
మనుష్యునికి ఉపయోగకరముగా ఉండెను.
20 మరియు ఆ విధముగా సమస్త ఇతర
దేశములకన్న శ్రేష్ఠమైన ఈ దేశముపైన ప్రభువు తన

ఆశీర్వాదములను కుమ్మరించెను, మరియు ఆయన ఆజ్ఞాపించెను. దేశమును స్వాధీనపరచుకొను ఎవరైనను దానిని ప్రభువునకు స్వాధీన పరచుకొనవలెనని, లేని యెడల వారు దుర్నీతిలో పండినప్పుడు వారు నాశనము చేయబడవలెను. అట్టి వారి పైన నేను నాఉగ్రత యొక్క సంపూర్ణతను కుమ్మరించెదను అని ప్రభువు చెప్పుచున్నాడు.

21 మరియు ఎమెర్, అతని దినములన్నియు నీతిలో న్యాయతీర్పును జరిగించెను, మరియు అతడు అనేక కుమారులను మరియు కుమార్తెలను కనెను, మరియు అతడు కోరియాంటమ్‌ను కనెను, మరియు అతనికి బదులుగా పరిపాలించుటకు అతడు కోరియాంటమ్‌ను అభిషేకించును.

22 మరియు అతడు కోరియాంటమ్‌ను అతనికి బదులుగా అభిషేకించిన తరువాత, అతడు నాలుగు సంవత్సరములు జీవించెను, మరియు దేశమందు అతడు సమాధానమును చూచెను. అవును, మరియు అతడు నీతి కుమారుని కూడ చూచెను, మరియు అతని దినమందు ఆనందించెను, మరియు మహిమపొందెను, మరియు ఆతడు సమాధానమందు మరణించెను.

23 మరియు ఇది జరిగెను, కోరియాంటమ్, అతని తండ్రి యొక్క అడుగు జాడలలో నడిచెను, మరియు అనేక బలమైన పట్టణములను కట్టెను, మరియు అతని దినములన్నిటిలో అతని జనులకు మేలైన దానిని జరిగించెను మరియు ఇది జరిగెను, అతడు మిక్కిలి వృద్ధుడగువరకు కూడ అతడు ఎట్టి సంతానము లేకయుండెను.

24 మరియు ఇది జరిగెను, నూట రెండు సంవత్సరముల వృద్ధురాలైయుండి అతని భార్య మరణించెను మరియు ఇది జరిగెను, కోరియాంటమ్ అతని ముసలి వయసునందు ఒక యౌవన స్త్రీని భార్యగా తీసుకొనెను, మరియు కుమారులను మరియు కుమార్తెలను కనెను. అందువలన అతడు నూట నలుబది రెండు సంవత్సరముల వృద్ధుడగువరకు అతడు జీవించెను.

25 మరియు ఇది జరిగెను, అతడు కోమ్‌ను కనెను, మరియు కోమ్ అతనికి బదులుగా పరిపాలించెను, మరియు అతడు నలుబది తొమ్మిది సంవత్సరములు పరిపాలించెను. మరియు అతడు హేతును కనెను, మరియు అతడు ఇతర కుమారులను మరియు కుమార్తెలను కూడ కనెను.

26 మరియు జనులు దేశము యొక్క ముఖమంతటిపైన తిరిగి వ్యాపించిరి. మరియు దేశము యొక్క ముఖముపైన ఒక మిక్కిలి గొప్ప దుర్మార్గము తిరిగి ఉండుట మొదలాయెను, మరియు హేతు అతని, తండ్రిని నాశనము చేయుటకు పురాతన కాలము యొక్క రహస్య ప్రణాళికలను తిరిగి కౌగలించుకొనుట మొదలుపెట్టెను.

27 మరియు ఇది జరిగెను, అతడు అతని తండ్రిని గద్దెదించెను. ఏలయనగా అతడు, అతని స్వంత ఖడ్గముతో అతనిని సంహరించెను, మరియు అతనికి బదులుగా అతడు పరిపాలించెను.

28 మరియు దేశమందు ప్రవక్తలు, వారు ప్రభువు యొక్క మార్గమును సిద్ధపరచవలెనని లేని యెడల, దేశము యొక్క ముఖముపైన ఒక శాపము రావలెనని. అవును, ఒక గొప్ప కరువు ఉండవలెనని; వారు పశ్చాత్తాపము పొందని యెడల, దానిలో నాశనము చేయబడవలెనని, వారికి పశ్చాత్తాపమును ప్రకటించుచూ అక్కడకు తిరిగి వచ్చిరి.

29 కానీ జనులు ప్రవక్తల యొక్క మాటలను నమ్మలేదు. కానీ, వారు, వారిని బయటికి గెంటివేసిరి. మరియు వారిలో కొందరిని వారు గోతులలోనికి పడవేసిరి మరియు నశించిపోవుటకు వదలివేసిరి. మరియు ఇది జరిగెను, వారు ఈ సంగతులనన్నిటినీ రాజు హేతు యొక్క ఆజ్ఞ ప్రకారము చేసెరి.

30 మరియు ఇది జరిగెను, దేశముపైన ఒక గొప్పలేమి ఉండుట ప్రారంభమాయెను, మరియు లేమిని బట్టి నివాసులు మిక్కిలి వేగముగా నాశనము చేయబడుట మొదలుపెట్టిరి. ఏలయనగా, భూమి యొక్క ముఖముపైన వర్షము లేకుండెను.

31 మరియు దేశము యొక్క ముఖముపైన విషసర్పములు కూడ, ముందుకు వచ్చెను; మరియు అనేక జనులను విషపూరితము చేసెను; మరియు ఇది జరిగెను. వారి మందలు విషసర్పముల యెదుట నీఫైయుల చేత జారహెమ్ల అని పిలువబడిన దక్షిణము దేశము వైపునకు పారిపోవుట మొదలుపెట్టిరి.

32 మరియు ఇది జరిగెను, దారిలో నశించిపోయినవి వాటిలో అనేకముండెను. అయినప్పటికినీ దక్షిణము వైపు పారిపోయినవి కొన్ని ఉండెను.

33 మరియు ఇది జరిగెను, అవి ఇక ఏమాత్రము వాటిని తరుమకుండ, కానీ జనులు దాటి వెళ్ళకుండునట్లు దాటి వెళ్ళుటకు ప్రయత్నము చేయు ఎవరైనను విషసర్పముల చేత కూలునట్లు, అవి మార్గమందు కంచెవలె నిలచియుండునట్లు ప్రభువు సర్పములను చేసెను.

34 మరియు ఇది జరిగెను, జనులు జంతువుల యొక్క మార్గమును వెంబడించిరి, మరియు వారు, వాటినన్నిటిని తినివేయు వరకు మార్గమున పడిన వాటి యొక్క కళేబరములను తినిరి. ఇప్పుడు వారు నశించవలెనని జనులు చూచినప్పుడు, వారి దుర్నీతుల నిమిత్తమై వారు పశ్చాత్తాపము పొందుట మరియు ప్రభువునకు మొరపెట్టుట మొదలుపెట్టిరి.

35 మరియు ఇది జరిగెను, వారు తమను, ప్రభువు యెదుట చాలినంతగా తగ్గించుకొనినప్పుడు భూముఖముపైన, ఆయన వర్షమును పంపించెను, మరియు జనులు తిరిగి ఉజ్జీవము పొందుట మొదలుపెట్టిరి. మరియు ఉత్తరపు దేశములలో మరియు చుట్టూ ఉన్న దేశములన్నిటిలో ఫలము ఉండుట ప్రారంభమాయెను; మరియు వారిని కరువునుండి కాపాడుటలో ప్రభువు తన శక్తిని ముందుకు చూపెను.

## అధ్యాయము 10

*ఒక రాజు వెనుక ఇంకొకడు వచ్చును—రాజులలో కొంతమంది నీతిమంతులైయుండిరి. ఇతరులు దుర్మార్గులైయుండిరి—నీతి వ్యాపించినప్పుడు జనులు ఆశీర్వదించబడుదురు మరియు ప్రభువు చేత వర్ధిల్లచేయబడుదురు.*

మరియు ఇది జరిగెను, హేతు యొక్క వంశస్థుడైన షేజ్—ఏలయనగా, షేజ్ తప్ప హేతు మరియు అతని ఇంటి వారందరు కరువు చేత నశించిపోయియుండిరి—అందువలన ఒక విరిగిన జనులను తిరిగి కట్టుటకు షేజ్ మొదలుపెట్టెను.

2 మరియు ఇది జరిగెను, అతని పితరుల యొక్క నాశనమును షేజ్ జ్ఞాపకము చేసుకొనెను. మరియు అతడు ఒక నీతియైన రాజ్యమును నిర్మించెను. ఏలయనగా, జెరెడ్ మరియు అతని సహోదరునిని అగాధమునకు అడ్డుగా తెచ్చుటలో ప్రభువు ఏమి చేసియున్నాడో, అతడు జ్ఞాపకము చేసుకొనెను; మరియు అతడు ప్రభువు యొక్క మార్గములందు నడిచెను మరియు అతడు కుమారులను మరియు కుమార్తెలను కనెను.

3 మరియు అతని పేరు షేజ్ అయిన, అతని పెద్ద కుమారుడు అతనికి వ్యతిరేకముగా తిరుగుబాటు చేసెను. అయినప్పటికినీ, అతని అధికమైన ఐశ్వర్యమునుబట్టి, షేజ్ ఒక బందిపోటు యొక్క చేతి ద్వారా చంపబడెను. అది అతని తండ్రికి సమాధానమును తిరిగి తీసుకొని వచ్చెను.

4 మరియు ఇది జరిగెను, అతని తండ్రి దేశము యొక్క ముఖముపైన అనేక పట్టణములను నిర్మించెను, మరియు జనులు దేశము యొక్క ముఖమంతటిపైన వ్యాపించుట తిరిగి మొదలుపెట్టిరి; మరియు షేజ్ ఒక మిక్కిలి ముసలి వయస్సు వరకు జీవించెను; మరియు అతడు రిప్లాకిష్‌ను కనెను. మరియు అతడు మరణించెను. మరియు రిప్లాకిష్ అతనికి బదులుగా పరిపాలించెను.

5 మరియు ఇది జరిగెను, ప్రభువు యొక్క దృష్టిలో ఏది సరియైనదో దానిని, రిప్లాకిష్ చేయలేదు. ఏలయనగా, అతడు అనేక భార్యలను మరియు ఉపపత్నులను కలిగియుండెను. మరియు భరించుటకు బాధాకరమైన వాటిని మనుష్యుల యొక్క భుజములపైన ఉంచెను. అవును, అతడు భారమైన పన్నులతో వారికి పన్ను విధించెను, మరియు పన్నులతో అతడు అనేక విశాలమైన భవనములను కట్టించెను.

6 మరియు అతడు, తనకు మిక్కిలి అందమైన సింహాసనమును నిలుపుకొనెను, మరియు అతడు అనేక చెరసాలలను నిర్మించెను, మరియు పన్నులకు లోబడియుండని వారిని అతడు చెరసాలలో పడవేసెను, మరియు పన్నులు కట్టలేకపోయిన వారిని అతడు చెరసాలలో వేసెను, మరియు వారి ఆధారము కొరకు వారు నిరంతరము పనిచేయునట్లు అతడు చేసెను, మరియు పనిచేయుటకు తిరస్కరించిన వారిని అతడు చంపబడునట్లు చేసెను.

7 అందువలన అతడు అతని శ్రేష్ఠమైన పని అంతటినీ సంపాదించెను. అవును, అతని శ్రేష్ఠమైన బంగారమును కూడ అతడు చెరసాలలో శుద్ధి చేయబడునట్లు చేసెను. మరియు సమస్త విధమైన శ్రేష్ఠమైన పనితనము అతడు చెరసాలలో చేయబడునట్లు చేసెను. మరియు ఇది జరిగెను, అతని

జారత్వములు మరియు అసహ్యములలో అతడు జనులను బాధించెను.
8 మరియు అతడు నలుబది రెండు సంవత్సరముల సమయము పాటు పరిపాలించినప్పుడు, జనులు అతనికి వ్యతిరేకముగా తిరుగుబాటునందు లేచిరి. మరియు దేశమందు తిరిగి యుద్ధముండుట మొదలాయెను. ఎంతయనగా రిప్లాకిష్ చంపబడెను. మరియు అతని వంశస్థులు దేశము నుండి బయటికి తరిమి వేయబడిరి.
9 మరియు ఇది జరిగెను, అనేక సంవత్సరముల సమయము తరువాత మోరియాంటన్ (అతడు రిప్లాకిష్ యొక్క ఒక వంశస్థుడైయుండి) బహిష్కృతుల యొక్క ఒకసైన్యమును కలిపి సమకూర్చెను. మరియు ముందుకు వెళ్ళి మరియు జనులకు యుద్ధమునిచ్చెను. మరియు అతడు అనేక పట్టణముల పైన అధికారము సంపాదించెను. మరియు యుద్ధము మిక్కిలి తీవ్రమాయెను. మరియు అనేక సంవత్సరముల కాలము పాటు కొనసాగెను. మరియు అతడు సమస్త దేశముపైన అధికారము సంపాదించెను. మరియు సమస్త దేశమంతటిపైన తనను రాజుగా స్థాపించుకొనెను.
10 మరియు అతడు, తనను రాజుగా స్థాపించుకొనిన తరువాత అతడు జనుల యొక్క భారములను సుళువు చేసెను, దాని ద్వారా అతడు జనుల యొక్క కన్నులలో అనుగ్రహము సంపాదించెను. మరియు వారు, రాజుగా ఉండుటకు అతనిని అభిషేకించిరి.
11 మరియు అతని అనేక జారత్వములను బట్టి అతనికి కాదు కానీ జనులకు అతడు న్యాయమును జరిగించెను. అందువలన అతడు, ప్రభువు యొక్క సన్నిధి నుండి కొట్టివేయబడెను.
12 మరియు ఇది జరిగెను, మోరియాంటన్ అనేక పట్టణములను నిర్మించెను. మరియు అతని పరిపాలనలో జనులు భవనములందు మరియు బంగారము మరియు వెండిలో మరియు ధాన్యము పండించుటలో మరియు మందలు మరియు గుంపులు మరియు వారికి పునఃస్థాపించబడిన అట్టి సంగతులలో మిక్కిలి ధనవంతులైరి.
13 మరియు మోరియాంటన్ మిక్కిలి గొప్ప వయస్సునకు జీవించెను. మరియు అప్పుడు, అతడు కిమ్‌ను కనెను. మరియు కిమ్ అతని తండ్రి యొక్క స్థానములో పరిపాలించెను. మరియు అతడు ఎనిమిది సంవత్సరములు పరిపాలించెను. మరియు అతని తండ్రి మరణించెను. మరియు ఇది జరిగెను, కిమ్ నీతిలో పరిపాలించలేదు అందువలన అతడు ప్రభువు చేత అనుగ్రహింపబడ లేదు.
14 మరియు అతని సహోదరుడు అతనికి వ్యతిరేకముగా తిరుగుబాటునందుపైకిలేచెను. దాని ద్వారా అతడు, అతనిని దాస్యములోనికి తెచ్చెను. మరియు అతడు, అతని దినములన్నియు దాస్యమందు ఉండెను. మరియు అతడు దాస్యమందు కుమారులను మరియు కమార్తెలను కనెను. మరియు అతని ముసలివయసు నందు అతడు లేవిని కనెను. మరియు అతడు మరణించెను.
15 మరియు ఇది జరిగెను, అతని తండ్రి యొక్క మరణము తరువాత నలుబది రెండు సంవత్సరముల కాలము పాటు లేవి దాస్యమందు సేవించెను. మరియు అతడు దేశము యొక్క రాజుకు వ్యతిరేకముగా యుద్ధము చేసెను. దాని ద్వారా అతడు తన కొరకు రాజ్యమును సంపాదించెను.
16 మరియు అతడు రాజ్యమును సంపాదించిన తరువాత, ప్రభువు యొక్క దృష్టిలో సరియైన దానిని అతడు చేసెను. మరియు జనులు దేశమందు వర్థిల్లిరి. మరియు అతడు ఒక మంచి వృద్ధాప్యమునకు జీవించెను. మరియు కుమారులను మరియు కుమార్తెలను కనెను. మరియు అతడు కొరోమ్‌ను కూడ కనెను. అతడు తన స్థానములో అతనిని రాజుగా అభిషేకించెను.
17 మరియు ఇది జరిగెను, కొరోమ్ తన దినములన్నియు ప్రభువు యొక్క దృష్టిలో మంచిదైన దానిని చేసెను. మరియు అతడు అనేక కుమారులను మరియు కుమార్తెలను కనెను. మరియు అతడు, అనేక దినములు చూచిన తరువాత భూమి యొక్క మిగిలిన వారి వలే కూడ, అతడు గతించిపోయెను. మరిము కిష్ అతని స్థానములో పరిపాలన చేసెను.
18 మరియు ఇది జరిగెను, కిష్ కూడ గతించిపోయెను. మరియు లిబ్ అతని స్థానములో పరిపాలించెను.
19 మరియు ఇది జరిగెను, లిబ్ కూడ ప్రభువు యొక్క దృష్టిలో మంచిదైన దానిని చేసెను.

మరియు లిబ్ యొక్క దినములలో విషసర్పములు నాశనము చేయబడెను. అందువలన దక్షిణము వైపు దేశములోనికి దేశము యొక్క జనుల కొరకు ఆహారము వేటాడుటకు వారు వెళ్ళిరి. ఏలయనగా, దేశము అడవి యొక్క మృగములతో కప్పబడి-యుండెను. మరియు లిబ్ కూడ తాను ఒక గొప్ప వేటగాడు ఆయెను.

20 మరియు సముద్రము దేశమును విభజించు స్థలము ప్రక్క దేశము యొక్క ఇరుకు కంఠ స్థలమున ఒక గొప్ప పట్టణమును వారు కట్టిరి.

21 మరియు వేటాడుటకు ఒక అరణ్యము కొరకు దక్షిణము వైపు దేశమును వారు భద్రము చేసిరి. మరియు ఉత్తరము వైపు దేశము యొక్క ముఖ-మంతయు నివాసుల చేత కప్పబడెను.

22 మరియు వారు, మిక్కిలి శ్రమజీవులు. మరియు వారు, లాభము పొందునట్లు, వారు కొని మరియు అమ్మి మరియు ఒకనితో నొకడు వ్యాపారము చేసిరి.

23 మరియు వారు, అన్నిరకములైన ముడి లోహములతో పని చేసిరి. మరియు వారు, బంగారము మరియు వెండి మరియు ఇనుము మరియు ఇత్తడి మరియు అన్ని రకములైన లోహములను చేసిరి. మరియు వారు, భూమి నుండి దానిని త్రవ్వితీసిరి. అందువలన బంగారము యొక్క మరియు వెండి యొక్క మరియు ఇనుము యొక్క మరియు రాగి యొక్క ముడి లోహమును సంపాదించుటకు వారు భూమి యొక్క గొప్ప కుప్పలను పేర్చి వేసిరి. మరియు వారు, అన్ని రకములైన శ్రేష్ఠమైన పనిని చేసిరి.

24 మరియు వారు, పట్టులను మరియు శ్రేష్ఠముగా నేయబడిన వస్త్రములను కలిగియుండిరి. మరియు వారు, తమ దిగంబరత్వము నుండి తమను వస్త్రముతో కప్పుకొనునట్లు, వారు అన్ని రకములైన బట్టలతో పనిచేసిరి.

25 మరియు వారు, భూమినిసాగు చేయుటకు దున్నుటకు మరియు విత్తుటకు రెంటికి మరియు కోయుటకు మరియు కలుపు తీయుటకు మరియు నూర్చుటకు కూడ, అన్నిరకముల పనిముట్లను చేసిరి.

26 మరియు వారు, వారి జంతువులతో పనిచేసిన అన్నిరకముల పనిముట్లను వారు చేసిరి.

27 మరియు వారు, అన్నిరకముల యుద్ధ ఆయుధములను చేసిరి. మరియు మిక్కిలి విచిత్రమైన పనితనము యొక్క అన్నిరకములైన పనిని వారు చేసిరి.

28 మరియు వారి కంటే అధిక ఆశీర్వదింపబడిన మరియు ప్రభువు యొక్క హస్తము ద్వారా అధిక వర్ధిల్లజేయబడిన ఒక జనులు ఎన్నడును ఉండరు. మరియు వారు, సమస్త దేశములను మించిన ఒక శ్రేష్ఠమైన దేశములో ఉండిరి. ఏలయనగా, ప్రభువు దానిని పలికెను.

29 మరియు ఇది జరిగెను, లిబ్ అనేక సంవత్సరములు జీవించెను. మరియు కుమారు-లను మరియు కుమార్తెలను కనెను. మరియు అతడు హియర్తోమ్‌ను కూడ కనెను.

30 మరియు ఇది జరిగెను, హియర్తోమ్, తన తండ్రి యొక్క స్థానములో పరిపాలించెను. మరియు హియర్తోమ్ ఇరువది నాలుగు సంవత్సరములు పరిపాలించినప్పుడు. ఇదిగో, రాజ్యము అతని నుండి తీసివేయబడెను. మరియు అతడు అనేక సంవత్సరములు. అవును, అతని దినముల యొక్క శేషమంతయు కూడ దాస్యమందు సేవించెను.

31 మరియు అతడు హేతును కనెను, మరియు హేతు తన దినములన్నియు దాస్యములో జీవించెను. మరియు హేతు, అహరోనును కనెను. మరియు అహరోను తన దినములన్నియు దాస్యములో నివసించెను. మరియు అతడు అమ్నిగద్దాను కనెను. మరియు అమ్నిగద్దా కూడ అతని దినములన్నియు దాస్యములో జీవించెను. మరియు అతడు కోరియాంటమ్‌ను కనెను. మరియు కోరియాంటమ్ తన దినములన్నియు దాస్యములో జీవించెను. మరియు అతడు కోమ్‌ను కనెను.

32 మరియు ఇది జరిగెను, కోమ్ రాజ్యము యొక్క సగభాగమునులాగి వేసుకొనెను. మరియు అతడు రాజ్యము యొక్క సగభాగముపైన నలుబది రెండు సంవత్సరములు పరిపాలించెను. మరియు అతడు, రాజు అమ్గిద్‌కు వ్యతిరేకముగా యుద్ధమునకు వెళ్ళెను. మరియు వారు, అనేక సంవత్సరముల కాలము పాటు పోరాడిరి. ఆ సమయమందు కోమ్ అమ్గిద్‌పైన అధికారము సంపాదించెను. మరియు రాజ్యము యొక్క మిగిలిన భాగముపైన అధికారమును సంపాదించెను.

33 మరియు కోమ్ యొక్క దినములలో దేశ-

మందు బందిపోట్లు ఉండుటకు మొదలాయెను. మరియు వారు, పాత ప్రణాళికలను స్వీకరించిరి. మరియు పురాతన కాలపు వారి యొక్క మాదిరి చొప్పున ప్రమాణములు చేసిరి. మరియు రాజ్యమును నాశనము చేయుటకు తిరిగి చూచిరి.
34 ఇప్పుడు కోమ్ వారికి వ్యతిరేకముగా అధికముగా పోరాడెను. అయినప్పటికినీ అతడు, వారికి వ్యతిరేకముగా గెలువలేకపోయెను.

## అధ్యాయము 11

*యుద్ధములు, విభేధములు, మరియు దుర్మార్గము జెరెడీయ జీవనమును ప్రభావింపజేయును— వారు పశ్చాత్తాపము పొందితేనే తప్ప జెరెడీయుల యొక్క పూర్తి నాశనమును ప్రవక్తలు ముందుగా చెప్పుదురు. జనులు ప్రవక్తల యొక్క మాటలను తిరస్కరించిరి.*

మరియు కోమ్ యొక్క దినములలో అనేక ప్రవక్తలు కూడ వచ్చిరి. మరియు వారు, పశ్చాత్తాపము పొంది మరియు ప్రభువు వైపునకు తిరిగి మరియు వారి హత్యలను మరియు దుర్మార్గమును విడచిపెట్టని యెడల, ఆగొప్ప జనుల యొక్క నాశనమును గూర్చి ప్రవచించిరి.
2 మరియు ఇది జరిగెను, ప్రవక్తలు జనుల చేత తిరస్కరింపబడిరి. మరియు వారు, రక్షణ కొరకు కోమ్ యొద్దకు పారిపోయిరి. ఏలయనగా, వారిని నాశనము చేయుటకు జనులు కోరిరి.
3 మరియు వారు, కోమ్‌నకు అనేక సంగతులు ప్రవచించిరి. మరియు అతని దినముల యొక్క శేషమంతటిలో అతడు ఆశీర్వదింపబడెను.
4 మరియు అతడు ఒక మంచి ముసలి వయసునకు జీవించెను. మరియు షిబ్లోమ్‌ను కనెను. మరియు షిబ్లోమ్ అతని స్థానములో పరిపాలించెను. మరియు షిబ్లోమ్ యొక్క సహోదరుడు అతనికి వ్యతిరేకముగా తిరుగుబాటు చేసెను. మరియు సమస్త దేశమందు ఒక మిక్కిలి గొప్ప యుద్ధము ఉండుట మొదలాయెను.
5 మరియు ఇది జరిగెను, జనుల యొక్క నాశనమును గూర్చి ప్రవచించిన ప్రవక్తలందరు చంపబడునట్లు షిబ్లోమ్ యొక్క సహోదరుడు చేసెను.
6 మరియు సమస్త దేశమందు గొప్ప విపత్తు ఉండెను. ఏలయనగా, తమ దుర్మార్గమును గూర్చి వారు పశ్చాత్తాపము పొందని యెడల, దేశముపైన మరియు జనులపైన కూడ, ఒక గొప్ప శాపము వచ్చునని మరియు భూమి యొక్క ముఖముపైన ఎన్నడును ఉండనటువంటి ఒక గొప్ప నాశనము వారి మధ్య ఉండునని మరియు వారి ఎముకలు భూముఖముపైన మట్టి కుప్పలుగా అగునని, వారు సాక్ష్యమిచ్చి యుండిరి.
7 మరియు వారి దుర్మార్గపు కూడికలను బట్టి, వారు ప్రభువు యొక్క స్వరమునకు చెవియొగ్గ లేదు. అందువలన సమస్త దేశమందు యుద్ధములు మరియు వివాదములు మరియు అనేక కరువులు మరియు కాటకములు ఉండుట మొదలాయెను. ఎంతయనగా భూముఖముపైన ఎన్నడును ఎరిగి-యుండని ఒక గొప్ప నాశనముండెను. మరియు ఇదంతయూ షిబ్లోమ్ యొక్క దినములందు జరిగెను.
8 మరియు జనులు, వారి దుర్నీతిని గూర్చి పశ్చాత్తాపము పొందుట మొదలుపెట్టిరి. మరియు వారు, ఎంతగా పొందిరో, ప్రభువు అంతగా వారిపైన కనికరము చూపించెను.
9 మరియు ఇది జరిగెను, షిబ్లోమ్ సంహరింప-బడెను. మరియు సేతు దాస్యములోనికి తేబడెను. మరియు అతని దినములన్నియు దాస్యములో నివసించెను.
10 మరియు ఇది జరిగెను, అతని కుమారుడు ఆహా, రాజ్యమును సంపాదించెను. మరియు అతని దినములన్నియు అతడు జనులపైన పరిపాలన చేసెను. మరియు అతని దినములలో సమస్త విధమైన దుర్నీతిని అతడు జరిగించెను. దాని ద్వారా అతడు అధిక రక్తము చిందింప-బడునట్లు చేసెను. మరియు అతని దినములు కొద్దిగానుండెను.
11 మరియు ఈథెమ్, ఆహా యొక్క ఒక వంశస్థుడైయుండి రాజ్యమును సంపాదించెను. మరియు అతడు కూడ, అతని దినములలో దుర్మార్గమైన దానిని చేసెను.
12 మరియు ఇది జరిగెను, ఈథెమ్ యొక్క దినములలో అనేక ప్రవక్తలు వచ్చిరి. మరియు జనులకు తిరిగి ప్రవచించిరి. అవును, వారి దుర్నీతుల విషయమై వారు పశ్చాత్తాపము పొందితేనే

తప్ప, ప్రభువు వారిని భూముఖము నుండి పూర్తిగా నాశనము చేయునని వారు ప్రవచించిరి.

13 మరియు ఇది జరిగెను, జనులు వారి హృదయములను కఠినపరచుకొనిరి. మరియు వారి మాటలను ఆలకించకుండిరి, మరియు ప్రవక్తలు దుఃఖపడిరి, మరియు జనుల మధ్యనుండి వెనుకకుపోయిరి.

14 మరియు ఇది జరిగెను, ఈథెమ్ అతని దినములన్నియు దుర్మార్గమందు తీర్పుతీర్చెను, మరియు అతడు మోరొన్‌ను కనెను, మరియు ఇది జరిగెను, మోరొన్ అతని స్థానములో పరిపాలించెను. మరియు మోరొన్, ప్రభువు యెదుట దుర్మార్గమైన దానిని జరిగించెను.

15 మరియు ఇది జరిగెను, అధికారము మరియు లాభము సంపాదించుటకు నిర్మింపబడిన ఆ రహస్యకూడికను బట్టి, జనుల మధ్య ఒక తిరుగుబాటు లేచెను. మరియు దుర్నీతిలో వారి మధ్య ఒక బలమైన మనుష్యుడు లేచెను. మరియు మోరొన్‌కు యుద్ధమునిచ్చెను. దానిలో అతడు రాజ్యము యొక్క సగభాగమును పడద్రోసెను. మరియు అతడు రాజ్యము యొక్క సగభాగమును అనేక సంవత్సరముల పాటు కొనసాగించెను.

16 మరియు ఇది జరిగెను, మోరొన్ అతనిని పడద్రోసెను. మరియు రాజ్యమును తిరిగి సంపాదించెను.

17 మరియు ఇది జరిగెను, మరియొక బలమైన మనుష్యుడు లేచెను. మరియు అతడు జెరెడ్ సహోదరుని యొక్క వంశస్థుడైయుండెను.

18 మరియు ఇది జరిగెను, అతడు మోరొన్‌ను పడద్రోసెను మరియు రాజ్యమును సంపాదించెను. అందువలన మోరొన్ అతని దినముల యొక్క శేషభాగమంతయూ దాస్యములో నివసించెను. మరియు అతడు కోరియాంటర్‌ను కనెను.

19 మరియు ఇది జరిగెను, కోరియాంటర్ అతని దినములన్నియు దాస్యములో నివసించెను.

20 మరియు కోరియాంటర్ దినములందు కూడ అనేక ప్రవక్తలు వచ్చిరి, మరియు గొప్ప మరియు ఆశ్చర్యకరమైన సంగతులను గూర్చి ప్రవచించిరి, మరియు జనులకు పశ్చాత్తాపమును ప్రకటించిరి. మరియు వారు పశ్చాత్తాపము పొందని యెడల, ప్రభువైన దేవుడు, వారి పూర్తి నాశనమునకు వారికి వ్యతిరేకముగా తీర్పునుతీర్చును.

21 మరియు ఆయన వారి పితరులను తెచ్చిన మాదిరి ప్రకారము ఆయన శక్తి ద్వారా దేశమును స్వాధీన పరచుకొనుటకు ప్రభువైన దేవుడు మరియొక జనులను పంపునని లేక ముందుకు తెచ్చునని చెప్పిరి.

22 మరియు వారి రహస్య సంఘము మరియు దుర్మార్గపు అసహ్యములను బట్టి, వారు ప్రవక్తల యొక్క మాటలన్నిటినీ తిరస్కరించిరి.

23 మరియు ఇది జరిగెను, కోరియాంటర్ ఈథర్‌ను కనెను, మరియు అతని దినములన్నియు దాస్యములో నివసించినవాడై అతడు మరణించెను.

## అధ్యాయము 12

*ప్రవక్త ఈథర్ దేవునిలో విశ్వసించుటకు జనులను హెచ్చరించును—మొరోనై విశ్వాసము ద్వారా చేయబడిన అద్భుతములను మరియు ఆశ్చర్యములను తిరిగి చెప్పును—విశ్వాసము జెరెడ్ యొక్క సహోదరుడు క్రీస్తును చూడగలుగునట్లు చేసెను—వారు తగ్గింపు కలిగియుండునట్లు ప్రభువు మనుష్యులకు బలహీనతను ఇచ్చును—జెరెడ్ యొక్క సహోదరుడు జెరిన్ కొండను విశ్వాసము ద్వారా కదిలించును—విశ్వాసము, నిరీక్షణ మరియు దాతృత్వము రక్షణకు అవసరము—మొరోనై యేసును ముఖాముఖి చూచును.*

మరియు ఇది జరిగెను, ఈథర్ యొక్క దినములు కోరియాంటమర్ యొక్క దినములందు ఉండెను, మరియు కోరియాంటమర్ సమస్త దేశముపైన రాజుగా ఉండెను.

2 మరియు ఈథర్ ప్రభువు యొక్క ప్రవక్తయైయుండెను. అందువలన ఈథర్, కోరియాంటమర్ యొక్క దినములందు ముందుకు వచ్చెను, మరియు జనులకు ప్రవచించుట ప్రారంభించెను. ఏలయనగా, అతనిలోనున్న ప్రభువు యొక్క ఆత్మను బట్టి అతడు ఆపుచేయబడలేక పోయెను.

3 ఏలయనగా, అతడు ఉదయమునుండి సూర్యుడు క్రిందికి వెళ్లు వరకు కూడ విశ్వాసము ద్వారా అన్ని సంగతులు నెరవేరబడునని, వారికి చెప్పుచూ పశ్చాత్తాపము నిమిత్తము దేవునిలో విశ్వసించవలెనని, లేని యెడల, వారు నాశనము

చేయబడుదురని, జనులను హెచ్చరించుచూ ప్రకటించెను.

4 అందువలన దేవుని యందు విశ్వాసముంచు వాడెవడైనను నిశ్చయముతో ఒక మేలైన లోకము. అవును, దేవుని యొక్క కుడిచేతి వైపున ఒక స్థలము కొరకు కూడ నిరీక్షించును. ఆ నిరీక్షణ విశ్వాసమును బట్టి వచ్చును. మనుష్యుల యొక్క ఆత్మలకు ఒక లంగరును చేయును. అది వారిని నిశ్చయము మరియు నిలకడగా ఎల్లప్పుడు సత్‌క్రియలలో వృద్ధి పొందుచూ దేవునిని మహిమ-పరచుటకు నడిపింపబడునట్లు చేయును.

5 మరియు ఇది జరిగెను, ఈథర్ గొప్ప మరియు ఆశ్చర్యకరమైన సంగతులను జనులకు ప్రవచించెను. వారు వాటిని చూడ లేదు కనుక వారు వాటిని విశ్వసించలేదు.

6 మరియు ఇప్పుడు, మొరోనై అను నేను, ఈ సంగతులను గూర్చి కొంత మాట్లాడెదను. విశ్వాసము నిరీక్షింపబడిన మరియు చూడలేని సంగతులున్నవని, నేను లోకమునకు చూపెదను. అందువలన మీరు చూచుటలేదు కాబట్టి వాదము-లాడ వద్దు. ఏలయనగా మీవిశ్వాసము యొక్క పరీక్ష తర్వాత వరకు మీరు ఎట్టి సాక్ష్యమును పొందరు.

7 ఏలయనగా క్రీస్తు, ఆయన మృతులలో నుండి లేచిన తరువాత, మన పితరులకు తనను చూపు-కొనినది విశ్వాసము ద్వారానైయున్నది. మరియు వారు ఆయనలో విశ్వాసము కలిగియుండు వరకు, ఆయన తనను వారికి చూపుకొనలేదు. అందు-వలన కొంతమంది ఆయనలో విశ్వాసము కలిగి-యుండుట అవసరమైయుండెను. ఏలయనగా, ఆయన లోకమునకు తనను చూపుకొనలేదు.

8 కానీ, మనుష్యుల యొక్క విశ్వాసమును బట్టి, ఆయన, తనను లోకమునకు చూపుకొనెను. మరియు తండ్రి యొక్క నామమును మహిమ-పరచెను, మరియు వారు చూచియుండని ఆ సంగతుల కొరకు వారు నిరీక్షించునట్లు ఇతరులు దానిద్వారా పరలోకపు బహుమానమందు పాలి భాగస్థులగునట్లు ఒక మార్గమును సిద్ధపరచెను.

9 అందువలన మీరు విశ్వాసము మాత్రము కలిగిన యెడల, మీరుకూడ నిరీక్షణ కలిగి-యుండెదరు, మరియు బహుమానమందు పాలి భాగస్థులగుదురు.

10 ఇదిగో పురాతన కాలపు వారు, దేవుని యొక్క పరిశుద్ధ క్రమమునకు పిలువబడినది, అది విశ్వాసము ద్వారానైయున్నది.

11 అందువలన విశ్వాసము ద్వారా మోషే ధర్మ-శాస్త్రము ఇయ్యబడినది. కానీ, ఆయన కుమారుని యొక్క బహుమానమందు దేవుడు ఒక అధిక శ్రేష్ఠ-మైన మార్గమును సిద్ధపరచియున్నాడు, మరియు అది నెరవేరుట విశ్వాసము ద్వారానైయున్నది.

12 ఏలయనగా, మనుష్యుల సంతానము మధ్య విశ్వాసము లేని యెడల, దేవుడు వారి మధ్య ఏ అద్భుత కార్యమును చేయలేడు. అందువలన వారి విశ్వాసము తరువాత వరకు, ఆయన తనను చూపుకొనలేదు.

13 ఇదిగో, చెరసాలను నేలకు వణకునట్లు చేసినది, ఆల్మా మరియు అములేకు యొక్క విశ్వాసమే.

14 ఇదిగో, వారు అగ్నితో మరియు పరిశుద్ధాత్మతో బాప్తీస్మము పొందునట్లు, లేమనీయులపైన మార్పు జరిగించినది, నీఫై మరియు లీహై యొక్క విశ్వాసమే.

15 ఇదిగో, లేమనీయుల మధ్య అంత గొప్పదైన ఒక అద్భుతకార్యము జరిగించినది అమ్మోన్ మరియు అతని సహోదరుల యొక్క విశ్వాసమే.

16 అవును మరియు అద్భుత కార్యములు జరిగించిన వారందరుకూడ, వాటిని విశ్వాసము ద్వారా జరిగించిరి. క్రీస్తుకు ముందున్న వారు కూడ మరియు తరువాత వారు కూడ.

17 మరియు వారు మరణమును రుచిచూడ కూడదని ఒక వాగ్దానమును ముగ్గురు శిష్యులు పొందినది విశ్వాసము ద్వారానైయున్నది, మరియు వారి విశ్వాసము తరువాత వరకు వారు వాగ్దానమును పొందలేదు.

18 మరియు ఏ సమయమందైనను, ఎవడైనను వారి విశ్వాసము తరువాత వరకు అద్భుతములను చేయలేదు. అందువలన వారు మొదట దేవుని యొక్క కుమారునిలో విశ్వాసముంచిరి.

19 మరియు క్రీస్తు వచ్చుటకు ముందు కూడ వారి విశ్వాసము అంత మిక్కిలి బలమైనదిగా ఉన్న వారు అనేకులుండిరి. వారు తెరలోపలి నుండి దూరముగా ఉంచబడలేకపోయిరి. కాని వారు ఒక విశ్వాసపు కంటితో చూచిన దానిని, వారి కన్నులతో యథార్థముగా చూచిరి, మరియు సంతోషించిరి.

20 మరియు ఇదిగో, వీరిలో ఒకడు జెరెడ్ యొక్క సహోదరుడని ఈ గ్రంథమందు మనము చూచి-యున్నాము. ఏలయనగా, దేవునియందు అతని విశ్వాసము ఎంత గొప్పదనగా, అతడు విశ్వాసము ద్వారా సంపాదించిన వాక్యమైన, ఆయన, అతనితో పలికిన ఆయన వాక్యమును బట్టి దేవుడు తన వ్రేలిని ముందుకు చాచినపుడు జెరెడ్ సహోదరుని యొక్క దృష్టి నుండి ఆయన దానిని దాయలేక పోయెను.

21 మరియు విశ్వాసము ద్వారా జెరెడ్ యొక్క సహోదరుడు పొందిన వాగ్దానమును బట్టి ప్రభువు యొక్క వ్రేలిని జెరెడ్ యొక్క సహోదరుడు చూచిన తరువాత, అతని దృష్టి నుండి దేనిని ప్రభువు వెనుకకు దాయలేక పోయెను. అందువలన ఆయన, అతనికి అన్ని సంగతులను చూపించెను. ఏలయనగా, అతడు ఇక ఏ మాత్రము తెరబయట ఉంచబడ లేక పోయెను.

22 మరియు ఈ సంగతులు అన్యుల ద్వారా వారి సహోదరులకు రావలెనని నా పితరులు వాగ్దానము పొందినది విశ్వాసము చేతనైయున్నది. కాబట్టి ప్రభువు, అవును. యేసు క్రీస్తు కూడ నన్ను ఆజ్ఞాపించియున్నాడు.

23 మరియు నేను ఆయనకు చెప్పితిని ప్రభువా వ్రాయుటలో మా బలహీనతను బట్టి అన్యులు ఈ సంగతులను గూర్చి ఎగతాళి చేయుదురు. ఏలయనగా, ప్రభువా నీవు మమ్ములను విశ్వాసము ద్వారా వాక్యమందు బలవంతులను చేసియున్నావు, కానీ నీవు, మమ్ములను వ్రాయుటలో బలవంతు-లను చేయలేదు. ఏలయనగా నీవు, వారికి ఇచ్చిన పరిశుద్ధాత్మను బట్టి వారు అధికముగా మాట్లాడ-గలుగునట్లు ఈ జనులందరిని చేసియున్నావు.

24 మరియు మా చేతుల యొక్క మోటుతనమును బట్టి మేము కొంచెము మాత్రమే వ్రాయగలుగునట్లు మమ్మును నీవు చేసియున్నావు. ఇదిగో నీవు, మమ్ములను జెరెడ్ యొక్క సహోదరునివలే వ్రాయుటలో బలముగా చేయలేదు. ఏలయనగా, వాటిని చదువుటకు మనుష్యుడు బలవంతము చేయబడునట్లు నీవున్నట్టే కూడ, అతడు వ్రాసిన సంగతులు బలముగా ఉండునట్లు నీవు, అతనిని చేసియున్నావు.

25 మేము వాటిని వ్రాయలేక పోవునట్లు కూడ, నీవు మా మాటలను కూడ శక్తివంతము మరియు గొప్పవిగా చేసియున్నావు, అందువలన మేము వ్రాయునపుడు మేము మా బలహీనతను చూచుదుము, మరియు మామాటల యొక్క ఉపయోగమును బట్టి పొరపాటు చేయుదుము, మరియు అన్యులు మా మాటలను ఎగతాళి చేయుదురేమోయని నేను భయపడుచున్నాను.

26 మరియు నేను దీనిని చెప్పినప్పుడు, ప్రభువు ఇట్లు చెప్పుచూ నాతో మాట్లాడెను. మూర్ఖులు ఎగతాళి చేయుదురు; కానీ వారు దుఃఖించెదరు, మరియు వారు, మీబలహీనతను బట్టి ఎట్టి అవకాశము తీసుకొనకుండునట్లు సాత్వీకులకు నాకృప చాలును.

27 మరియు మనుష్యులు నాయొద్దకు వచ్చిన యెడల, నేను, వారికి వారి బలహీనతలను చూపెదను. వారు తగ్గించుకొనునట్లు నేను, మనుష్యులకు బలహీనతనిచ్చెదను; మరియు నా యెదుట తమను తగ్గించుకొను మనుష్యులందరి కొరకు నాకృప చాలును. ఏలయనగా, నా యెదుట వారు తమను తగ్గించుకొనిన యెడల మరియు నాయందు విశ్వసించిన యెడల, అప్పుడు నేను బలహీనమైన సంగతులను వారికి బలమైనవిగా చేయుదును.

28 ఇదిగో, నేను అన్యులకు వారి బలహీనతను చూపెదను, మరియు విశ్వాసము, నిరీక్షణ మరియు దాతృత్వము, సమస్త నీతి యొక్క ఊటయైన నా యొద్దకు తెచ్చునని నేను, వారికి చూపెదను.

29 మరియు మొరోనై అను నేను, ఈ మాటలను విని ఆదరింపబడితిని; మరియు చెప్పితిని: ఓ ప్రభువా, నీ నీతి చిత్తము జరుగును గాక. ఏలయనగా, వారి విశ్వాసమును బట్టి, నీవు నరుల యొక్క సంతానమునకు జరిగించెదవని నేనెరుగుదును.

30 ఏలయనగా, జెరెడ్ యొక్క సహోదరుడు తొలగింపబడుము అని, జెరిన్ పర్వతముతో చెప్పెను—మరియు అది తొలగింపబడెను, మరియు అతడు విశ్వాసము లేకుండిన యెడల, అది కదలి యుండెడిది కాదు. అందువలన మనుష్యులు విశ్వాసము కలిగిన తరువాత, నీవు పని చేయుదువు.

31 ఏలయనగా, ఆ విధముగా నిన్ను నీవు,

నీశిష్యులకు ప్రత్యక్ష పరచుకొంటివి. ఏలయనగా,
వారు విశ్వాసము కలిగియుండి మరియు నీ నామ-
మందు మాట్లాడిన తరువాత, నీవు వారికి నిన్ను
గొప్ప శక్తిలో కనబరచుకొంటివి.
32 మరియు మనుష్యుని కొరకు ఒక ఇంటిని.
అవును, దానిలో మనుష్యుడు ఒక అధిక శ్రేష్ఠమైన
నిరీక్షణ కలిగియుండు నీ తండ్రి యొక్క భవనముల
మధ్యకూడ నీవు సిద్ధము చేసియున్నావని, నీవు
చెప్పియున్నావని కూడ, నేను జ్ఞాపకము చేసు-
కొనుచున్నాను. అందువలన మనుష్యుడు నిరీక్షణ
కలిగియుండవలెను, లేని యెడల నీవు సిద్ధపరచిన
స్థలమందు అతడు ఒక స్వాస్థ్యము పొంద లేడు.
33 మరియు తిరిగి నరుల యొక్క సంతానము
కొరకు ఒక స్థలము సిద్ధపరచుటకు, నీవు దానిని
తిరిగి తీసుకొనునట్లు నీప్రాణమును, లోకము
కొరకు పెట్టునంతగా కూడ, నీవు లోకమును
ప్రేమించియున్నావని, నీవు చెప్పియున్నావని, నేను
జ్ఞాపకము చేసుకొనుచున్నాను.
34 మరియు ఇప్పుడు నరుల యొక్క
సంతానము కొరకు నీవు కలిగిన, ఈ ప్రేమ
దాతృత్వమై యున్నదని నేనెరుగుదును. అందు-
వలన మనుష్యులు దాతృత్వము కలిగియుంటేనే
తప్ప, నీ తండ్రి యొక్క భవనములయందు నీవు
సిద్ధము చేసిన స్థలమును, వారు స్వతంత్రించు-
కొనలేరు.
35 అందువలన మా బలహీనతను బట్టి, ఒక వేళ
అన్యులు దాతృత్వము కలిగిలేని యెడల, నీవు
వారిని విచారించెదవు, మరియు వారి తలాంతును
అవును, వారు పొందిన దానిని కూడ తీసి-
వేయుదువు, మరియు అధిక సమృద్ధిగా కలిగిన
వారికి ఇచ్చెదవు.
36 మరియు ఇది జరిగెను, వారు దాతృత్వమును
కలిగియుండునట్లు ఆయన అన్యులకు కృప
నియ్యవలెనని నేను ప్రభువునకు ప్రార్థన చేసితిని.
37 మరియు ఇది జరిగెను, ప్రభువు నాతో
చెప్పెను. వారు దాతృత్వము కలిగియుండని యెడల,
అది నీకు ఏమియు కాదు. నీవు విశ్వాసము కలిగి-
యుంటివి. అందువలన నీ వస్త్రములు శుద్ధి
చేయబడును, మరియు నీవు, నీ బలహీనతను
చూచియున్నావు. కాబట్టి నా తండ్రి యొక్క
భవనములందు నేను సిద్ధము చేసిన స్థలమందు
కూర్చుండు వరకు కూడ, నీవు బలవంతుడవు
చేయబడుదువు.
38 మరియు ఇప్పుడు, మొరోనై అను నేను,
అన్యులకు అవును, మరియు నేను ప్రేమించు నా
సహోదరులకు కూడ, ఎక్కడ నా వస్త్రములు
మీరక్తముతో మలినముకాలేదని మనుష్యు-
లందరు తెలుసుకొందురో, ఆ క్రీస్తు యొక్క
న్యాయపీఠము యెదుట మనము కలుసుకొను
వరకు వీడ్కోలు చెప్పుచున్నాను.
39 మరియు అప్పుడు నేను, యేసును చూచి-
యున్నానని మరియు ఆయన నాతో ముఖా-
ముఖిగా మాట్లాడియున్నాడని మరియు ఈ
సంగతులను గూర్చి నా స్వంత భాషలో, ఒక
మనుష్యుడు ఇంకొకనితో చెప్పునట్లు కూడ,
స్పష్టమైన తగ్గింపులో. ఆయన నాకు చెప్పి-
యున్నాడని, అప్పుడు మీరు తెలుసుకొందురు.
40 మరియు వ్రాయుటలో నాబలహీనతను బట్టి
కొంచెము మాత్రమే నేను వ్రాసియున్నాను.
41 మరియు ఇప్పుడు, తండ్రియైన దేవుడు
మరియు ప్రభువైన యేసు క్రీస్తు కూడ మరియు
వారిని గూర్చి సాక్ష్యమిచ్చు పరిశుద్ధాత్మ యొక్క
కృప వచ్చి మరియు నిరంతరము నిలిచి-
యుండునట్లు; ఎవరిని గూర్చి ప్రవక్తలు మరియు
అపోస్తలులు వ్రాసియుండిరో, ఆ యేసును
వెదకుటకు నేను మీకు సిఫారసు చేయుచున్నాను.
ఆమేన్.

## అధ్యాయము 13

*యోసేపు యొక్క సంతానము ద్వారా అమెరికాలో కట్టబడవలసిన ఒక క్రొత్త యెరూషలేమును గూర్చి ఈథర్ చెప్పును—అతడు ప్రవచించును, బయటికి త్రోసివేయబడును, జెరెడీయుల చరిత్రను వ్రాయును మరియు జెరెడీయుల యొక్క నాశనమును ముందుగా చెప్పును—దేశమంతటి పైన యుద్ధము చెలరేగును.*

మరియు ఇప్పుడు, మొరోనై అను నేను నేను,
ఎవరిని గూర్చి వ్రాయుచున్నానో, ఆ జనుల
యొక్క నాశనమును గూర్చి నా వృత్తాంతమును
ముగించుటకు సాగుచున్నాను.

2 ఏలయనగా ఇదిగో, వారు ఈథర్ యొక్క మాటలన్నిటిని తిరస్కరించిరి. ఏలయనగా అతడు, వారికి నిజముగా మనుష్యుని యొక్క ఆరంభము నుండి అన్ని సంగతులను చెప్పెను, మరియు ఈ దేశము యొక్క ముఖము నుండి జలములు వెనుకకు పోయిన తరువాత, అది సమస్త ఇతర దేశముల కంటే మించి, ఒక శ్రేష్ఠమైన దేశముగా, ప్రభువునకు ఒక ఎన్నుకొనబడిన దేశమాయెను. అందువలన దానియొక్క ముఖముపైన నివసించు మనుష్యులందరు, ఆయనను సేవించవలెనని ప్రభువు కోరును.

3 మరియు అది పరలోకము నుండి దిగి-రావలసిన నూతన యెరూషలేము యొక్క స్థలము మరియు ప్రభువు యొక్క పరిశుద్ధ ఆలయమై-యున్నదని చెప్పెను.

4 ఇదిగో, ఈథర్ క్రీస్తు యొక్క దినములను చూచెను. మరియు ఈ దేశముపైన ఒక నూతన యెరూషలేమును గూర్చి అతడు చెప్పెను.

5 మరియు అతడు ఇశ్రాయేలు యొక్క వంశము మరియు లీహై నుండి రావలసిన యెరూషలేమును గూర్చి—అది నాశనము చేయబడిన తరువాత అది ప్రభువునకు ఒక పరిశుద్ధ పట్టణముగా తిరిగి కట్టబడవలెనని కూడ చెప్పెను. అందువలన అది నూతన యెరూషలేము కాదు. ఏలయనగా, అది పురాతన కాలమందు ఉండెను. కానీ అది తిరిగి కట్టబడవలెను మరియు ప్రభువు యొక్క ఒక పరిశుద్ధ పట్టణము కావలెను, మరియు అది ఇశ్రాయేలు యొక్క వంశమునకు కట్టబడ-వలెను—

6 మరియు యోసేపు యొక్క సంతానము యొక్క శేషమునకు, ఈ దేశముపైన ఒక నూతన యెరూషలేము కట్టబడవలెను. ఆ సంగతుల కొరకు ఒక గుర్తు ఉండెను.

7 ఏలయనగా, యోసేపు తన తండ్రిని ఐగుప్తు యొక్క దేశములోనికి క్రిందికి ఎట్లు తెచ్చెనో, అట్లే కూడ అతడు మరణించెను. అందువలన అతడు నశించకుండునట్లు, యోసేపు యొక్క తండ్రికి, ఆయన కనికరము కలిగియున్నట్లు కూడ వారు నశించిపోకుండునట్లు, ఆయన యోసేపు యొక్క సంతానమునకు కనికరము కలిగియుండునట్లు, ప్రభువు యోసేపు సంతానము యొక్క ఒక శేషమును యెరూషలేము యొక్క దేశము నుండి బయటికి తెచ్చెను.

8 అందువలన యోసేపు ఇంటి యొక్క శేషము, ఈ దేశముపైన కట్టబడును మరియు అది వారి స్వాస్థ్యమైన ఒక దేశమగును, మరియు వారు పురాతన కాలము యొక్క యెరూషలేమువలే ప్రభువునకు ఒక పరిశుద్ధ పట్టణమును కట్టెదరు, మరియు భూమి గతించిపోవు అంతము వచ్చు వరకు, వారిక ఏ మాత్రము బంగపరచబడరు.

9 మరియు ఒక క్రొత్త పరలోకము మరియు ఒక భూమి ఉండును, మరియు అవి పాత వాటి వలే ఉండును. కేవలము పాతవి గతించి పోయెను, మరియు సమస్త విషయములు క్రొత్త వాయెను.

10 మరియు అప్పుడు, క్రొత్త యెరూషలేము వచ్చును, మరియు దానిలో నివసించు వారు ధన్యులు. ఏలయనగా గొఱ్ఱెపిల్ల యొక్క రక్తము-ద్వారా వారి వస్త్రములు తెల్లగా కలిగిన వారు, వారే; మరియు ఇశ్రాయేలు యొక్క వంశము వారైన, యోసేపు సంతానము యొక్క శేషము మధ్య లెక్కింపబడు వారు, వారే.

11 మరియు అప్పుడు, పురాతనకాలపు యెరూషలేము కూడ వచ్చును, మరియు దాని యొక్క నివాసులు వారు ధన్యులు. ఏలయనగా, వారు గొఱ్ఱెపిల్ల యొక్క రక్తమందు వారు కడుగబడి యున్నారు, మరియు చెదరగొట్టబడి మరియు భూమి యొక్క నాలుగు మూలలనుండి మరియు ఉత్తరపు దేశముల నుండి సమకూర్చబడి మరియు దేవుడు వారి తండ్రి అబ్రాహాముతో చేసిన నిబంధన యొక్క నెరవేర్పునందు పాలి భాగస్థు-లైన వారు, వారే.

12 మరియు ఈ సంగతులు వచ్చినపుడు, మొదటి వారైయుండి కడపటి వారైన వారు ఉండిరి. మరియు కడపటి వారై యుండి మొదటి వారైన వారు ఉండిరి అని చెప్పు లేఖనము నెరవేరును.

13 మరియు నేను అధికము వ్రాయబోతిని కానీ, నేను నిషేధింపబడితిని, కానీ ఈథర్ యొక్క ప్రవచనములు గొప్పవి మరియు ఆశ్చర్యకర-మైనవి; కానీ వారు, అతడు ఏమియు కానట్లు యెంచిరి. మరియు అతనిని బయటకు త్రోసివేసిరి, మరియు అతడు పగటిలో ఒక బండ యొక్క సందులో తనను దాచుకొనెను. మరియు జనుల-

పైన రావలసిన సంగతులను చూచుచూ రాత్రిలో అతడు ముందుకు వెళ్ళెను.

14 మరియు అతడు ఒక బండ యొక్క సందులో నివసించుచుండగా రాత్రిలో జనులపైన వచ్చిన నాశనములను చూచుచూ అతడు ఈ వృత్తాంతము యొక్క శేషమును వ్రాసెను.

15 మరియు ఇది జరిగెను, అతడు జనుల మధ్య నుండి బయటికి త్రోసివేయబడిన సంవత్సరమందే, జనుల మధ్య ఒక గొప్ప యుద్ధముండెను. ఏలయనగా పైకిలేచి బలమైన మనుష్యులైన మరియు చెప్పబడిన వారి దుర్మార్గము యొక్క రహస్య ప్రణాళికల ద్వారా కోరియాంటమర్‌ను నాశనము చేయుటకు కోరిన అనేకులుండిరి.

16 మరియు ఇప్పుడు, కోరియాంటమర్ యుద్ధము యొక్క సమస్త కళలు మరియు లోకము యొక్క సమస్త జిత్తులమారితనమందు అభ్యసించియుండెను. అందువలన అతనిని నాశనము చేయగోరిన వారికి, అతడు యుద్ధము నిచ్చెను.

17 కానీ అతడు లేక అతని అందమైన కుమారులు మరియు కుమార్తెలు లేక కొహోర్ యొక్క అందమైన కుమారులు మరియు కుమార్తెలు లేక కొరిహోర్ యొక్క అందమైన కుమారులు మరియు కుమార్తెలు పశ్చాత్తాపము పొందలేదు, మరియు క్లుప్తముగా వారి పాపముల విషయమై పశ్చాత్తాపము పొందిన వారు, సమస్త భూముఖముపైన అందమైన కుమారులు మరియు కుమార్తెలలో ఎవరును లేరు.

18 అందువలన ఇది జరిగెను, ఈథర్ ఒక బండ యొక్క సందులో నివసించిన మొదటి సంవత్సరమందు, వారు రాజ్యమును పొందునట్లు కోరియాంటమర్‌కు వ్యతిరేకముగా పోరాడుచున్న ఆ రహస్యకూడికల యొక్క ఖడ్గము ద్వారా సంహరింపబడన, అనేక జనులుండిరి.

19 మరియు ఇది జరిగెను, కోరియాంటమర్ యొక్క కుమారులు అధికముగా పోరాడిరి మరియు అధికముగా రక్తము కార్చిరి.

20 మరియు రెండవ సంవత్సరమందు అతడు వెళ్ళి మరియు కోరియాంటమర్‌నకు, అతడు మరియు అతని కుటుంబమంతయు పశ్చాత్తాపముపొందిన యెడల, ప్రభువు అతనికి, అతని రాజ్యమునిచ్చునని మరియు జనులను విడచిపెట్టునని ప్రవచింపవలెనని, ప్రభువు యొక్క వాక్యము ఈథర్‌నకు వచ్చెను.

21 లేని యెడల వారు మరియు అతడు తప్ప అతని కుటుంబమంతయు నాశనము చేయబడుదురు, మరియు వేరొక జనులు దేశమును వారి స్వాస్థ్యముగా పొందుటను గూర్చి చెప్పబడిన ప్రవచనముల యొక్క నెరవేర్పును చూచునంత మట్టుకు అతడు జీవించును, మరియు కోరియాంటమర్ వారి చేత సమాధి చేయబడును. మరియు కోరియాంటమర్ తప్ప, ప్రతి ఆత్మ నాశనము చేయబడును.

22 మరియు ఇది జరిగెను, కోరియాంటమర్ లేక అతని ఇంటి వారు లేక జనులు పశ్చాత్తాపము పొందలేదు, మరియు యుద్ధములు ఆగలేదు, మరియు వారు ఈథర్‌ను చంపుటకు చూచిరి. కానీ అతడు, వారి యెదుట నుండి పారిపోయెను మరియు బండ యొక్క సందులో తిరిగి దాగుకొనెను.

23 మరియు ఇది జరిగెను, షారెద్‌పైకి లేచెను, మరియు అతడు కూడ కోరియాంటమర్‌కు యుద్ధము నిచ్చెను, మరియు అతడు, అతనిని ఓడించెను. ఎంతయనగా మూడవ సంవత్సరమందు అతడు, అతనిని దాస్యములోనికి తెచ్చెను.

24 మరియు నాలుగవ సంవత్సరమందు కోరియాంటమర్ యొక్క కుమారులు షారెద్‌ను ఓడించిరి, మరియు రాజ్యమును తమ తండ్రికి తిరిగి సంపాదించిరి.

25 ఇప్పుడు ప్రతి మనుష్యుడు తన ముఠాతో, అతడు కోరిన దాని కొరకు పోరాడుచూ, దేశము యొక్క ముఖమంతటిపైన ఒక యుద్ధముండుట ప్రారంభమాయెను.

26 మరియు బందిపోటు దొంగలుండిరి, మరియు సంక్షిప్తముగా భూముఖమంతటిపైన సమస్త విధమైన దుర్మార్గముండెను.

27 మరియు ఇది జరిగెను, కోరియాంటమర్, షారెద్‌తో మిక్కిలి కోపముగా ఉండెను, మరియు అతడు తన సైన్యములతో అతనికి వ్యతిరేకముగా యుద్ధము చేయుటకు వెళ్ళెను, మరియు వారు, మిక్కిలి కోపమందు కలుసుకొనిరి, మరియు వారు, గిల్గాల్ యొక్క లోయలో కలుసుకొనిరి, మరియు యుద్ధము మిక్కిలి తీవ్రమాయెను.

28 మరియు ఇది జరిగెను, షారెద్ అతనికి వ్యతిరేకముగా మూడుదినముల కాలము పాటు పోరాడెను, మరియు ఇది జరిగెను. కోరియాంటమర్ అతనిని ఓడించెను, మరియు అతడు హెష్లోను యొక్క మైదానములకు వచ్చువరకు అతనిని తరిమెను.

29 మరియు ఇది జరిగెను, షారెద్ అతనికి తిరిగి మైదానముల మీద యుద్ధము నిచ్చెను మరియు ఇదిగో అతడు, కోరియాంటమర్‌ను ఓడించెను, మరియు అతనిని తిరిగి గిల్గాల్ యొక్క లోయకు వెనుకకు తరిమివేసెను.

30 మరియు కోరియాంటమర్, షారెద్‌కు తిరిగి గిల్గాల్ యొక్క లోయలో యుద్ధమునిచ్చెను. దానిలో, అతడు షారెద్‌ను ఓడించెను మరియు అతనిని సంహరించెను.

31 మరియు షారెద్, కోరియాంటమర్‌ను అతని తొడపై గాయపరిచెను. అతడు రెండు సంవత్సరముల కాలము పాటు తిరిగి యుద్ధమునకు వెళ్ళలేదు. ఆ సమయమందు దేశము యొక్క ముఖముపైన జనులందరు రక్తము చిందించుచుండిరి, మరియు వారిని ఆపువాడెవడును లేకుండెను.

## అధ్యాయము 14

*జనుల యొక్క దుర్నీతి దేశముపైన ఒక శాపమును తెచ్చును—కోరియాంటమర్ గిలాదు తరువాత లిబ్ మరియు తరువాత షిజుకు వ్యతిరేకముగా యుద్ధము చేయును—రక్తము మరియు సంహారము దేశమును కప్పును.*

మరియు ఇప్పుడు, జనుల యొక్క దుర్నీతిని బట్టి దేశమంతటిపైన ఒక గొప్ప శాపముండుట మొదలాయెను, దానిలో ఒక మనుష్యుడు అతని పనిముట్టు లేక అతని ఖడ్గమును అతని అర పైన లేక అతడు దానిని ఉంచు స్థలముపైన ఉంచిన యెడల, ఇదిగో ఉదయమున, అతడు దానిని కనుగొన లేకపోయెను. దేశముపైన శాపము అంత గొప్పగా ఉండెను.

2 అందువలన ప్రతి మనుష్యుడు, అతని స్వంతమైన దానిని అతని చేతులతో హత్తుకొనెను, మరియు అప్పు తీసుకొనక అప్పు ఇయ్యక యుండెను, మరియు ప్రతి మనుష్యుడు అతని ఆస్థిని మరియు అతని ప్రాణము మరియు అతని భార్యలు మరియు పిల్లల యొక్క రక్షణలో అతని ఖడ్గము యొక్క పిడిని అతని కుడిచేతిలో ఉంచుకొనెను.

3 మరియు ఇప్పుడు, రెండు సంవత్సరముల కాలము తరువాత మరియు షారెద్ యొక్క మరణము తరువాత, ఇదిగో షారెద్ యొక్క సహోదరుడు లేచెను మరియు కోరియాంటమర్‌కు యుద్ధము నిచ్చెను, దానియందు కోరియాంటమర్ అతనిని ఓడించెను, మరియు అకిష్ యొక్క అరణ్యమునకు అతనిని తరిమెను.

4 మరియు ఇది జరిగెను, షారెద్ యొక్క సహోదరుడు అతనికి అకిష్ యొక్క అరణ్యమందు యుద్ధము నిచ్చెను, మరియు యుద్ధము మిక్కిలి తీవ్రమాయెను, మరియు అనేక వేలమంది ఖడ్గము చేత కూలిరి.

5 మరియు ఇది జరిగెను, కోరియాంటమర్ అరణ్యమునకు ముట్టడి వేసెను, మరియు షారెద్ యొక్క సహోదరుడు రాత్రిలో అరణ్యము నుండి బయటికి నడచిపోయెను మరియు వారు, త్రాగియుండుట చేత కోరియాంటమర్ సైన్యము యొక్క ఒక భాగమును సంహరించెను.

6 మరియు అతడు మోరొన్ యొక్క దేశమునకు ముందుకు వచ్చెను, మరియు కోరియాంటమర్ యొక్క సింహాసనముపైన తను కూర్చుండెను.

7 మరియు ఇది జరిగెను, కోరియాంటమర్ తన సైన్యముతో అరణ్యమందు రెండు సంవత్సరముల పాటు నివసించెను, దానిలో అతడు తనసైన్యమునకు గొప్ప బలమును పొందెను.

8 ఇప్పుడు అతని పేరు గిలాదు అయిన షారెద్ యొక్క సహోదరుడు కూడ, రహస్య కూడికలను బట్టి తనసైన్యమునకు గొప్ప బలమును పొందెను.

9 మరియు ఇది జరిగెను, అతని సింహాసనము పైన అతడు కూర్చొనియుండగా, అతని ప్రధాన యాజకుడు అతనిని హత్యచేసెను.

10 మరియు ఇది జరిగెను, రహస్యకూడికలకు సంబంధించిన ఒకడు అతనిని ఒక రహస్య మార్గమందు హత్యచేసెను, మరియు రాజ్యమును తన కొరకు సంపాదించెను, మరియు అతని పేరు

లిబ్, మరియు లిబ్ జనులందరి మధ్య ఏఇతర
మనుష్యుని కన్నను గొప్ప ఆకారము కలిగిన ఒక
మనుష్యుడై యుండెను.
11 మరియు ఇది జరిగెను, లిబ్ యొక్క మొదటి
సంవత్సరమందు, కోరియాంటమర్, మోరాన్
యొక్క దేశమునకు ఎక్కి వచ్చెను, మరియు లిబ్‌కు
యుద్ధమునిచ్చెను.
12 మరియు ఇది జరిగెను, అతడు లిబ్‌తో
పోరాడెను. దానిలో అతడు గాయపడునట్లు
లిబ్, అతని చేతి మీద కొట్టెను. అయి-
నప్పటికినీ కోరియాంటమర్ యొక్క సైన్యము,
లిబ్ పైన ముందుకు వచ్చెను. అందువలన అతడు
సముద్రపు ఒడ్డుపైన సరిహద్దులకు పారిపోయెను.
13 మరియు ఇది జరిగెను, కోరియాంటమర్
అతనిని తరిమెను, మరియు లిబ్ సముద్రపు ఒడ్డు
పైన అతనికి యుద్ధమునిచ్చెను.
14 మరియు ఇది జరిగెను, వారు అకిష్ యొక్క
అరణ్యమునకు తిరిగి పారిపోవునట్లు, లిబ్,
కోరియాంటమర్ యొక్క సైన్యమును ఓడించెను.
15 మరియు ఇది జరిగెను, అతడు ఆగోష్
యొక్క మైదానము యొద్దకు వచ్చువరకు, లిబ్
అతనిని తరిమెను, మరియు అతడు పారిపోయిన
దేశము యొక్క ఆ భాగమందు, అతడు లిబ్
యెదుట పారి పోవుచుండగా, కోరియాంటమర్
జనులందరినీ అతనితో తీసుకొనిపోయెను.
16 మరియు అతడు ఆగోష్ యొక్క
మైదానములకు వచ్చినప్పుడు, అతడు లిబ్‌కు
యుద్ధమునిచ్చెను, మరియు అతడు మరణించు
వరకు అతనిపైన కొట్టెను. అయినప్పటికిని
లిబ్ యొక్క సహోదరుడు దానికి బదులుగా
కోరియాంటమర్‌నకు వ్యతిరేకముగా వచ్చెను,
మరియు యుద్ధము మిక్కిలి తీవ్రమాయెను.
దానియందు కోరియాంటమర్, లిబ్ యొక్క
సహోదరుని యొక్క సైన్యము యెదుట తిరిగి
పారిపోయెను.
17 ఇప్పుడు లిబ్ యొక్క సహోదరుని యొక్క
పేరు షిజ్, మరియు ఇది జరిగెను, షిజ్,
కోరియాంటమర్ వెంట తరిమెను, మరియు
అతడు అనేక పట్టణములను పడగొట్టెను,
మరియు అతడు స్త్రీలను మరియు పిల్లలను
ఇరువురిని సంహరించెను, మరియు అతడు
పట్టణములను కాల్చెను.
18 మరియు సమస్త దేశమంతటా షిజ్ యొక్క
భయము వెళ్ళెను. అవును, షిజ్ యొక్క సైన్యము
ముందర ఎవరు నిలువబడగలరు? ఇదిగో అతడు,
అతని యెదుట భూమిని తుడిచిపెట్టును అని దేశ-
మంతయు ఒక కేక వెళ్ళెను.
19 మరియు ఇది జరిగెను, దేశము యొక్క ముఖ-
మంతటిలో జనుల సైన్యములలో కలిసి గుంపు
కూడుటకు మొదలుపెట్టిరి.
20 మరియు వారు, విభజింపబడిరి, మరియు
వారిలో ఒక భాగము షిజ్ యొక్క సైన్యమునకు
పారిపోయిరి, మరియు వారిలో ఒక భాగము
కోరియాంటమర్ యొక్క సైన్యమునకు పారి-
పోయిరి.
21 మరియు యుద్ధము అంత గొప్పదియు
మరియు నిరంతరముండి యుండెను, మరియు
రక్తపాతము మరియు సంహారము యొక్క దృశ్యము
అంత దీర్ఘకాలము ఉండి యుండెననగా దేశము
యొక్క సమస్త ముఖము మృతుల యొక్క
శరీరములతో కప్పబడెను.
22 మరియు యుద్ధము ఎంత చురుకుగా మరియు
వేగముగా ఉండెననగా మృతులను పాతిపెట్టుటకు
ఎవడును విడువబడలేదు, కానీ శరీరమును తిను
పురుగులకు ఒక ఎరగా చేయుచూ, పురుషులు,
స్త్రీలు మరియు పిల్లలు, అందరి యొక్క శరీరములు
దేశము యొక్క ముఖముపైన చెదరియుండునట్లు
వదలివేయుచూ, వారు రక్తము చిందించుటకు
ముందుకు నడచివెళ్ళిరి.
23 మరియు దాని యొక్క వాసన దేశము యొక్క
ముఖముపైన దేశము యొక్క ముఖమంతటి పైన
కూడ వ్యాపించెను. అందువలన దాని యొక్క
వాసనను బట్టి జనులు పగటిలో మరియు రాత్రిలో
కలతచెందిరి.
24 అయినప్పటికిని షిజ్, కోరియాంటమర్‌ను
తరుముట మానలేదు. ఏలయనగా అతడు,
సంహరింపబడిన తన సహోదరుని యొక్క
రక్తమును గూర్చి కోరియాంటమర్ పైన తాను
పగతీర్చు కొందునని ప్రమాణము చేసియుండెను,
మరియు కోరియాంటమర్ ఖడ్గము చేత కూల-
రాదని ప్రభువు నుండి ఈథర్‌కు వాక్యము వచ్చెను.
25 మరియు ఆ విధముగా ప్రభువు వారిని తన
ఉగ్రత యొక్క సంపూర్ణతలో దర్శించెనని మరియు
వారి దుర్మార్గము మరియు అసహ్యములు, వారి

శాశ్వత నాశనమునకు ఒక మార్గమును సిద్ధపరచి యుండెనని, మనము చూచుచున్నాము.

26 మరియు ఇది జరిగెను, షిజ్, కోరియాంటమర్‌ను తూర్పువైపు సముద్రపు ఒడ్డు ప్రక్కన సరిహద్దులకు కూడ తరిమెను, మరియు అతడు షిజ్‌నకు మూడు దినముల సమయము పాటు యుద్ధమునిచ్చెను.

27 మరియు షిజ్ యొక్క సైన్యముల మధ్య నాశనము ఎంత భయంకరమైనదనగా జనులు భయపడుటకు ప్రారంభించిరి, మరియు కోరియాంటమర్ యొక్క సైన్యముల యెదుట పారిపోవుట మొదలుపెట్టిరి, మరియు వారు, కొరిహోర్ యొక్క దేశమునకు పారిపోయిరి, మరియు నివాసులను, వారిని చేరుటకు ఇష్టపడని వారిని, వారి యెదుట నుండి తుడిచివేసిరి.

28 మరియు వారు, కొరిహోర్ యొక్క లోయలో తమ గుడారములు వేసుకొనిరి, మరియు కోరియాంటమర్, అతని గుడారములను షర్రు యొక్క లోయలో వేసుకొనెను. ఇప్పుడు షర్రు యొక్క లోయ కొమ్నోర్ కొండ దగ్గర ఉండెను. అందువలన కోరియాంటమర్ అతని సైన్యములను కొమ్నోర్ కొండపైన కలిపి సమకూర్చెను, మరియు యుద్ధము చేయుటకు వారిని ముందుకు ఆహ్వానించుటకు షిజ్ యొక్క సైన్యములకు ఒక బూర ఉదెను.

29 మరియు ఇది జరిగెను, వారు ముందుకు వచ్చిరి. కాని తిరిగి తరుమబడిరి, మరియు వారు, రెండవ సారి వచ్చిరి, మరియు వారు, రెండవసారి తిరిగి తరుమబడిరి; మరియు ఇది జరిగెను, వారు మూడవసారి తిరిగి వచ్చిరి, మరియు యుద్ధము మిక్కిలి తీవ్రమాయెను.

30 మరియు ఇది జరిగెను, షిజ్, కోరియాంటమర్‌పైన కొట్టెను కాబట్టి అతడు అతనికి అనేక తీవ్రమైన గాయములు ఇచ్చెను, మరియు కోరియాంటమర్, అతని రక్తమును పోగొట్టుకొనిన వాడై మూర్ఛపోయెను, మరియు అతడు చచ్చినవానివలే మోసుకొనిపోబడెను.

31 ఇప్పుడు పురుషులు, స్త్రీలు మరియు పిల్లల యొక్క నష్టము, రెండు వైపుల ఎంత గొప్పదనగా వారు కోరియాంటమర్ యొక్క సైన్యములను తరుమరాదని షిజ్ తన జనులను ఆజ్ఞాపించెను. అందువలన వారి దండు యొద్దకు వారు తిరిగివచ్చిరి.

## అధ్యాయము 15

*జెరెడీయుల యొక్క లక్షలమంది యుద్ధమందు సంహరింపబడుదురు — షిజ్ మరియు కోరియాంటమర్ జనులందరినీ మరణము వరకు పోరాటమునకు సమావేశము చేయుదురు — ప్రభువు యొక్క ఆత్మ వారితో పోరాడుటకు మానును — జెరెడీయ జనము పూర్తిగా నాశనము చేయబడును — కేవలము కోరియాంటమర్ మిగులును.*

మరియు ఇది జరిగెను, కోరియాంటమర్ అతని గాయముల నుండి బాగుపడినప్పుడు, ఈథర్ అతనితో చెప్పిన మాటలను జ్ఞాపకము చేసుకొనుట, అతడు మొదలుపెట్టెను.

2 అతని జనుల యొక్క సుమారు ఇరువది లక్షలమంది అప్పటికే ఖడ్గము చేత సంహరింపబడి యుండిరని, అతడు చూచెను. మరియు అతని హృదయమందు అతడు దుఃఖించుటకు మొదలుపెట్టెను. అవును, ఇరువది లక్షలమంది బలమైన పురుషులు మరియు వారి భార్యలు మరియు వారి పిల్లలు కూడ సంహరింపబడియుండిరి.

3 అతడు చేసిన కీడును గూర్చి అతడు పశ్చాత్తాపము పొందుటకు మొదలుపెట్టెను. ప్రవక్తలందరి యొక్క నోటిద్వారా చెప్పబడిన మాటలు జ్ఞాపకము చేసుకొనుట, అతడు మొదలుపెట్టెను, మరియు అవి ఇప్పటివరకు ప్రతి అంశము నెరవేరినవని, అతడు వాటిని చూచెను మరియు అతని ఆత్మ దుఃఖించెను మరియు ఆదరింపబడుటకు తిరస్కరించెను.

4 మరియు ఇది జరిగెను, అతడు జనులను విడిచి పెట్టవలెనని కోరుచూ మరియు జనుల యొక్క ప్రాణముల నిమిత్తము, అతడు రాజ్యమును ఇచ్చివేయునని అతడు షిజ్‌నకు ఒక లేఖ వ్రాసెను.

5 మరియు ఇది జరిగెను, షిజ్ అతని లేఖను అందుకొనినప్పుడు, అతడు, అతనిని అప్పగించుకొన్న యెడల, అతడు, అతనిని తన స్వంత ఖడ్గముతో సంహరించవచ్చునని, అతడు

జనుల యొక్క ప్రాణములను విడచిపెట్టునని, అతడు, కోరియాంటమర్‌కు ఒక లేఖ వ్రాసెను.

6 మరియు ఇది జరిగెను, జనులు వారి దుర్నీతిని బట్టి పశ్చాత్తాపము పొందలేదు, మరియు కోరియాంటమర్ యొక్క జనులు షిజ్ యొక్క జనులకు వ్యతిరేకముగా కోపమునకు రేపబడిరి. మరియు షిజ్ యొక్క జనులు కోరియాంటమర్ యొక్క జనులకు వ్యతిరేకముగా కోపమునకు రేపబడిరి. అందువలన షిజ్ యొక్క జనులు కోరియాంటమర్ యొక్క జనులకు యుద్ధము-నిచ్చిరి.

7 మరియు అతడు పడిపోవుటకు సిద్ధముగా ఉన్నాడని కోరియాంటమర్ చూచినపుడు, అతడు షిజ్ యొక్క జనుల యెదుట తిరిగి పారిపోయెను.

8 మరియు ఇది జరిగెను, అతడు రిప్లియాంకమ్ యొక్క జలముల యొద్దకు వచ్చెను. అర్థమును బట్టి అది పెద్దది లేక అన్నిటినీ మించినది అయి-ఉన్నది. అందువలన వారు ఈజలముల యొద్దకు వచ్చినపుడు, వారు తమ గుడారములను వేసు-కొనిరి, మరియు షిజ్ కూడ అతని గుడారములను వారికి దగ్గరగా వేసుకొనెను, మరియు కాబట్టి ఉదయమున వారు యుద్ధమునకు వచ్చిరి.

9 మరియు ఇది జరిగెను, వారు మిక్కిలి తీవ్రమైన యుద్ధమును పోరాడిరి. దానిలో కోరియాంటమర్ తిరిగి గాయపడెను, మరియు అతడు రక్తము యొక్క నష్ఠముతో మూర్ఛపోయెను.

10 మరియు ఇది జరిగెను, కోరియాంటమర్ యొక్క సైన్యములు షిజ్ యొక్క సైన్యములపైన చొచ్చుకొనిపోయిరి. కావున వారు, వారిని ఓడించిరి. కావున వారు, వారి యెదుట పారిపోవునట్లు చేసిరి, మరియు వారు దక్షిణము వైపు పారిపోయిరి. మరియు ఒగాత్ అని పిలువబడిన ఒక స్థలములో తమ గుడారములను వేసుకొనిరి.

11 మరియు ఇది జరిగెను, కోరియాంటమర్ యొక్క సైన్యము వారి గుడారములను రామాకొండ వద్ద వేసుకొనిరి, మరియు అది నా తండ్రి మోర్మన్ పవిత్రమైన వృత్తాంతములను, ప్రభువునకు దాచి వేసినది ఆ కొండయందే.

12 మరియు ఇది జరిగెను, వారు ఈథర్ తప్ప సంహరింపబడియుండని దేశము యొక్క ముఖ-మంతటిపైన జనులందరిని కలిపి సమకూర్చిరి.

13 మరియు ఇది జరిగెను, జనుల యొక్క సమస్త పనులను ఈథర్ చూచెను, మరియు కోరియాంటమర్‌వైపు ఉన్న జనులు, కోరియాంటమర్ యొక్క సైన్యమునకు జతగా సమకూర్చబడిరని మరియు షిజ్‌వైపు ఉన్న జనులు షిజ్ యొక్క సైన్యమునకు జతగా సమకూర్చబడిరని అతడు చూచెను.

14 అందువలన వారు దేశము యొక్క ముఖముపైన ఉన్న వారందరిని సంపాదించునట్లు మరియు వారు పొందగలుగుటకు సాధ్యమైన సమస్త బలమును వారు పొందునట్లు, వారు నాలుగు సంవత్సరముల కాలము పాటు జనులను సమకూర్చుచుండిరి.

15 మరియు ఇది జరిగెను, వారందరు ప్రతివాడు అతడు కోరుకున్న సైన్యమునకు వారి భార్యలు మరియు వారి పిల్లలు—పురుషులు, స్త్రీలు మరియు పిల్లలందరు యుద్ధ ఆయుధములను ధరించిన వారై, డాలులు, రొమ్ము కవచములు మరియు శిరస్త్రాణములు కలిగియుండి యుద్ధ-పద్ధతిని ధరించిన వారై జతగా సమకూర్చబడి-నప్పుడు—వారు ఒకనికి వ్యతిరేకముగా ఒకడు యుద్ధమునకు ముందుకు నడచిరి, మరియు వారు దినమంతయు పోరాడిరి, మరియు జయించలేదు.

16 మరియు ఇది జరిగెను, రాత్రి అయినప్పుడు వారు అలసియుండిరి, మరియు వారి దండులకు తిరిగివెళ్ళిరి. మరియు వారు, వారి దండులకు తిరిగి వెళ్ళిన తరువాత, వారి జనులలో సంహరింప-బడిన వారి నష్ఠము నిమిత్తము, వారు కేకలు మరియు రోదనమును చేపట్టిరి, మరియు వారి అరుపులు, వారి కేకలు మరియు రోదనములు ఎంత గొప్పవనగా, వారు గాలిని అధికముగా చించిరి.

17 మరియు ఇది జరిగెను, ఉదయమున వారు తిరిగి యుద్ధమునకు వెళ్ళిరి, మరియు ఆ దినము గొప్పది మరియు భయంకరమైనదైయుండెను. అయినప్పటికినీ వారు జయించలేదు, మరియు రాత్రి తిరిగి వచ్చినపుడు వారు గాలిని, వారి జను-లలో సంహరింపబడిన వారి నష్ఠము నిమిత్తము, వారి అరుపులు, వారి కేకలు మరియు వారి రోదనములతో చించివేసిరి.

18 మరియు ఇది జరిగెను, అతడు యుద్ధమునకు తిరిగి రారాదని, కాని అతడు రాజ్యమును

తీసుకొనవలెనని మరియు జనుల యొక్క
ప్రాణములను విడిచిపెట్టవలెనని కోరుచూ
కోరియాంటమర్, షిజ్‌నకు తిరిగి ఒక లేఖ వ్రాసెను.
19 కానీ ఇదిగో, ప్రభువు యొక్క ఆత్మ వారితో
పోరాడుట మానివేసియుండెను, మరియు సాతాను
జనుల యొక్క హృదయములపైన పూర్తి అధికారము
కలిగియుండెను. ఏలయనగా, వారు నాశనము
చేయబడునట్లు వారు, వారి హృదయముల యొక్క
కఠినత్వము మరియు వారి మనస్సుల యొక్క
గృడ్డితనమునకు అప్పగింపబడిరి. అందువలన
వారు తిరిగి యుద్ధమునకు వెళ్లిరి.
20 మరియు ఇది జరిగెను, వారు ఆ దిన-
మంతయు పోరాడిరి, మరియు రాత్రివచ్చినపుడు
వారు తమ ఖడ్గములపైన నిద్రించిరి.
21 మరియు ఉదయమున వారు రాత్రి వచ్చు-
వరకు కూడ పోరాడిరి.
22 మరియు రాత్రి వచ్చినపుడు ద్రాక్షారసముతో
మత్తుడైన ఒక మనుష్యుని వలే కూడ, వారు
కోపముతో మత్తులైరి, మరియు వారు, వారి
ఖడ్గములపైన నిద్రించిరి.
23 మరియు ఉదయమున వారు తిరిగి పోరాడిరి,
మరియు రాత్రి వచ్చినపుడు కోరియాంటమర్
జనుల యొక్క ఏబది రెండు మంది మరియు షిజ్
జనుల యొక్క అరవై తొమ్మిది తప్ప, వారందరు
ఖడ్గముచేత కూలిరి.
24 మరియు ఇది జరిగెను, ఆ రాత్రి వారు వారి
ఖడ్గముల మీద నిద్రించిరి, మరియు ఉదయమున
వారు తిరిగి పోరాడిరి, మరియు ఆ దినమంతయు
వారు వారి బలమందు వారి ఖడ్గములతో మరియు
వారి డాలులతో పోరాడిరి.
25 మరియు రాత్రి వచ్చినపుడు షిజ్ జనుల యొక్క
ముప్పది రెండు మరియు కోరియాంటమర్ జనుల
యొక్క ఇరువది ఏడుమంది ఉండిరి.
26 మరియు ఇది జరిగెను, వారు తినిరి మరియు
నిద్రించిరి, మరియు ఉదయమున మరణము కొరకు
సిద్ధపడిరి; మరియు వారు, మనుష్యుల యొక్క
బలము విషయమై విశాలమైన మరియు బలమైన
మనుష్యులైయుండిరి.
27 మరియు ఇది జరిగెను, వారు మూడుగంటల
కాలము పాటు పోరాడిరి, మరియు వారు రక్తము
యొక్క నష్ఠముతో మూర్ఛపోయిరి.
28 మరియు ఇది జరిగెను, కోరియాంటమర్
యొక్క మనుష్యులు వారు నడవ గలుగుటకు
తగినంత శక్తిని పొందినప్పుడు; వారు, వారి
ప్రాణముల కొరకు పారిపోవుటకు సిద్ధమైరి, కానీ
ఇదిగో, షిజ్ లేచెను, మరియు అతని మనుష్యులు
కూడ; మరియు అతడు కోరియాంటమర్‌ను
సంహరించునని లేని యెడల, అతడు ఖడ్గము
చేత నాశనమగునని, అతడు తన కోపమందు
ప్రమాణము చేసెను.
29 అందువలన అతడు, వారిని తరిమెను:
మరియు ఉదయమున అతడు, వారిని అందు-
కొనెను. మరియు వారు తిరిగి ఖడ్గముతో పోరాడిరి,
మరియు ఇది జరిగెను; కోరియాంటమర్ మరియు
షిజ్ తప్ప, వారందరు ఖడ్గము చేత కూలినప్పుడు.
ఇదిగో షిజ్ రక్తము యొక్క నష్ఠముతో మూర్ఛ-
పోయెను.
30 మరియు ఇది జరిగెను, కోరియాంటమర్
అతడు కొంత విశ్రాంతి తీసుకొనునట్లు అతని
ఖడ్గముపైన ఆనుకొనినప్పుడు. అతడు షిజ్
యొక్క తలను కొట్టి వేసెను.
31 మరియు ఇది జరిగెను, అతడు షిజ్ యొక్క
తలను కొట్టివేసిన తరువాత, షిజ్, అతని చేతుల
పైన లేచెను మరియు పడిపోయెను. మరియు
అతడు గాలి కొరకు పెనుగులాడిన తరువాత,
అతడు మరణించెను.
32 మరియు ఇది జరిగెను, కోరియాంటమర్
నేలకు పడెను మరియు అతడు జీవము-
లేనట్లాయెను.
33 మరియు ప్రభువు, ఈథర్‌తో మాట్లాడెను,
మరియు అతనితో చెప్పెను: ముందుకు వెళ్లుము.
మరియు అతడు ముందుకు వెళ్లెను, మరియు
ప్రభువు యొక్క మాటలన్నియు నెరవేరినవని
చూచెను, మరియు అతడు, తన వృత్తాంతమును
ముగించెను. (నూరవ భాగమును నేను వ్రాసి
యుండలేదు) మరియు లింహై యొక్క జనులు
వాటిని కనుగొనునట్లు, అతడు వాటిని ఒక
విధముగా దాచెను.
34 ఇప్పుడు ఈథర్ ద్వారా వ్రాయబడిన చివరి-
మాటలు ఇవి: ప్రభువు నేను రూపాంతరము
పొందవలెనని కోరుచున్నాడో లేక నేను శరీర-
మందు ప్రభువు యొక్క చిత్తమునసుభవించ-
వలెనో, దేవుని యొక్క రాజ్యమందు నేను రక్షింప-
బడిన యెడల, అది ప్రాముఖ్యము కాదు. ఆమేన్.

# మొరోనై యొక్క గ్రంథము

## అధ్యాయము 1

*మొరోనై, లేమనీయుల యొక్క ప్రయోజనము కొరకు వ్రాయును — క్రీస్తును తిరస్కరించని నీఫైయులు చంపబడుదురు. సుమారు క్రీ. శ. 401—421. సం.*

ఇప్పుడు మొరోనై అను నేను, జెరెడ్ జనుల యొక్క వృత్తాంతమును సంక్షిప్తము చేయుట యొక్క ముగింపును చేసిన తరువాత, మరి అధికముగ వ్రాయుదునని నేను తలంచలేదు, కానీ నేనింకను నశించియుండలేదు; మరియు వారు, నన్ను నాశనము చేయకుండునట్లు నన్ను నేను, లేమనీయులకు తెలియపరచుకొనలేదు.
2 ఏలయనగా ఇదిగో, వారి యుద్ధములు, వారి మధ్య మిక్కిలి భయంకరముగా ఉండెను; మరియు వారి ద్వేషమును బట్టి, వారు క్రీస్తును తిరస్కరించని ప్రతి నీఫైయుని చంపిరి.
3 మరియు మొరోనై అను నేను, క్రీస్తును తిరస్కరించను. అందువలన నాస్వంత ప్రాణము యొక్క క్షేమము కొరకు నేను వెళ్ళగలగిన చోట్లకు తిరుగుచుందును.
4 అందువలన, నేను తలంచిన దానికి వ్యతిరేకముగా, నేను మరి కొద్ది విషయములను వ్రాయుదును. ఏలయనగా, నేనిక ఏమాత్రము వ్రాయనని నేను తలంచితిని, కానీ, ప్రభువు యొక్క చిత్తమును బట్టి, భవిష్యత్తులో ఏదో దినమందు, నాసహోదరులైన లేమనీయులకు బహుశ అవి విలువ కలిగి యుండునేమోయని, నేను మరికొద్ది సంగతులను వ్రాయుచున్నాను.

## అధ్యాయము 2

*యేసు పండ్రెడుగురు నీఫైయ శిష్యులకు పరిశుద్ధాత్మ యొక్క బహుమానమును అనుగ్రహించుటకు అధికారమునిచ్చును. సుమారు క్రీ. శ. 401—421. సం.*

క్రీస్తు ఆయన ఏర్పరచుకొనిన, ఆయన యొక్క పండ్రెండుగురు శిష్యులకు, ఆయన తన చేతులను వారిపైన ఉంచగా పలికిన, ఆయన యొక్క మాటలు—
2 మరియు ఆయన వారిని పేరు పెట్టి పిలిచి చెప్పెను: మీరు నా నామమందు బలమైన ప్రార్థనలో తండ్రికి ప్రార్థన చేయవలెను: మరియు మీరు దీనిని చేసిన తరువాత మీరు, మీ చేతులను ఎవరి పైన ఉంచెదరో, అతనికి మీరు పరిశుద్ధాత్మ నిచ్చుటకు శక్తిని కలిగియుందురు, మరియు నా నామమందు మీరు దానిని ఇవ్వవలెను. ఏలయనగా, నా అపోస్తలులు ఆ విధముగా చేతురు.
3 ఇప్పుడు క్రీస్తు, ఆయన వారికి మొదట ప్రత్యక్షమైన సమయమున, ఈ మాటలను చెప్పెను: మరియు సమూహము దానిని వినలేదు, కానీ శిష్యులు దానిని వినిరి, మరియు వారు, ఎంతమంది పైన తమ చేతులనుంచిరో, అంత-మంది మీదకి పరిశుద్ధాత్మ వచ్చెను.

## అధ్యాయము 3

*పెద్దలు చేతులుంచుట ద్వారా, యాజకులను మరియు ఉపదేశకులను నియమించుదురు. సుమారు క్రీ. శ. 401—421. సం.*

సంఘము యొక్క పెద్దలని పిలువబడిన, శిష్యులు, యాజకులు మరియు ఉపదేశకులను నియమించిన విధానము—
2 వారు క్రీస్తు యొక్క నామమందు తండ్రికి ప్రార్థన చేసిన తరువాత వారు, వారి పైన తమ చేతులనుంచి మరియు చెప్పిరి.
3 యేసు క్రీస్తు యొక్క నామమందు నేను, నిన్ను ఒక యాజకునిగా (ఒకవేళ అతడు ఒక ఉపదేశకుడు అయిన యెడల నేను, నిన్ను ఒక ఉపదేశకునిగా నియమించుచున్నాను) ఆయన నామమందు అంతము వరకు విశ్వాసము యొక్క నిలకడను బట్టి పశ్చాత్తాపము మరియు యేసు క్రీస్తు ద్వారా పాపముల యొక్క క్షమాపణను ప్రకటించుటకు నియమించుచున్నాను. ఆమేన్.
4 మరియు ఈ మాదిరిలో వారు, యాజకులను మరియు ఉపదేశకులను, మనుష్యులకు దేవుని యొక్క బహుమానములు మరియు పిలుపులను

బట్టి నియమించిరి; మరియు వారిలోనున్న పరిశుద్ధాత్మ యొక్క శక్తిని బట్టి వారిని, వారు నియమించిరి.

## అధ్యాయము 4

*ఎట్లు పెద్దలు మరియు యాజకులు సంస్కారపు రొట్టెను దీవించి ఇచ్చెదరో వివరింపబడినది. సుమారు క్రీ. శ. 401—421. సం.*

వారి పెద్దలు మరియు యాజకులు సంఘమునకు క్రీస్తు యొక్క శరీరమును మరియు రక్తమును దీవించి ఇచ్చు విధానము; మరియు వారు, దానిని క్రీస్తు యొక్క ఆజ్ఞ ప్రకారము దీవించి ఇచ్చిరి. అందువలన ఆవిధము సత్యమైనదని మేము ఎరుగుదుము; మరియు పెద్ద లేక యాజకుడు దాని పరిచర్య జరిగించెను.
2 మరియు వారు, సంఘముతో మోకాళ్లూని; మరియు క్రీసు యొక్క నామమందు తండ్రికి ప్రార్థన చేసి పలికిరి:
3 ఓ దేవా, నిత్యుడవైన తండ్రీ, మీ కుమారుడైన యేసు క్రీస్తు యొక్క నామమున, ఈ రొట్టెను, దానిలో పాలుపొందుచున్న వారందరి యొక్క ఆత్మల కొరకు, ఆశీర్వదించి మరియు పరిశుద్ధపరచుమని; అది వారు మీ కుమారుని యొక్క శరీరము యొక్క జ్ఞాపకమున తినునట్లు, మరియు మీకు సాక్ష్యమిచ్చునట్లును, ఓ దేవా, నిత్యుడవైన తండ్రీ, వారు మీ కుమారుని యొక్క నామమును తమపైన తీసుకొనుటకు, ఇష్ఠ పడుచూ మరియు ఎల్లప్పుడు ఆయనను జ్ఞాపకము చేసుకొని మరియు ఆయన వారికి ఇచ్చిన, ఆయన యొక్క ఆజ్ఞలను పాటించునట్లు, వారు ఎల్లప్పుడు, ఆయన ఆత్మను వారితో కలిగియుండునట్లు, మిమ్ము అడుగుచున్నాము. ఆమేన్.

## అధ్యాయము 5

*సంస్కారపు ద్రాక్షారసమును దీవించి ఇచ్చు విధానము ముందుంచబడినది. సుమారు క్రీ. శ. 401—421. సం.*

ద్రాక్షారసమును దీవించి ఇచ్చు విధానము—ఇదిగో, వారు పాత్రను తీసుకొనిరి మరియు చెప్పిరి:
2 ఓ దేవా, నిత్యుడవైన తండ్రీ, మీ కుమారుడైన యేసు క్రీస్తు యొక్క నామమున, ఈ ద్రాక్షారసమును దానిని త్రాగుచున్న వారందరి యొక్క ఆత్మల కొరకు, ఆశీర్వదించి మరియు పరిశుద్ధపరచుమని; అది వారు, వారి కొరకు చిందించబడిన మీ కుమారుని యొక్క, రక్తము యొక్క జ్ఞాపకమున చేయునట్లును, అది వారు మీకు సాక్ష్యమిచ్చునట్లును, ఓ దేవా, నిత్యుడవైన తండ్రీ, అది వారు ఎల్లప్పుడు, ఆయనను జ్ఞాపకము చేసుకొని, ఆయన ఆత్మను తమతో కలిగియుండునట్లు, మిమ్ము అడుగుచున్నాము. ఆమేన్.

## అధ్యాయము 6

*పశ్చాత్తాపము పొందిన వ్యక్తులు బాప్తీస్మము ఇవ్వబడుదురు మరియు సహవాసము చేయబడుదురు — పశ్చాత్తాపము పొందిన సంఘ సభ్యులు క్షమింపబడుదురు — పరిశుద్ధాత్మ యొక్క శక్తి ద్వారా కూటములు నడిపింపబడెను. సుమారు. క్రీ. శ. 401—421. సం.*

మరియు ఇప్పుడు, నేను బాప్తీస్మమును గూర్చి మాట్లాడుదును. ఇదిగో, పెద్దలు, యాజకులు మరియు ఉపదేశకులు బాప్తీస్మము పొందిరి; మరియు వారు దానికి యోగ్యులై యున్నారనుటకు తగిన ఫలమును వారు ఫలించితేనే తప్ప వారు బాప్తీస్మము పొందలేరు.
2 లేక ఒక విరిగిన హృదయము మరియు నలిగిన మనస్సుతో ముందుకువచ్చి మరియు వారు, వారి పాపములన్నిటి విషయమై వారు నిజముగా పశ్చాత్తాపము పొందియున్నారని, సంఘమునకు సాక్ష్యమిచ్చిన వారిని తప్ప, వారు ఎవరిని బాప్తీస్మమునకు చేర్చుకొనలేదు.
3 మరియు వారు, క్రీస్తు యొక్క నామమును వారిపైన తీసుకొని, ఆయనను అంతము వరకు సేవించుటకు ఒక నిశ్చయము కలిగి యుంటేనే

తప్ప, ఎవడును బాప్తీస్మమునకు చేర్చుకొనబడ-
లేదు.
4 మరియు వారు, బాప్తీస్మమునకు చేర్చుకొనబడి-
యుండి మరియు పరిశుద్ధాత్మ యొక్క శక్తి ద్వారా
పైన పని చేయబడి మరియు శుద్ధి చేయబడిన
తరువాత, వారు క్రీస్తు సంఘము యొక్క జనుల
మధ్య లెక్కింపబడిరి; మరియు వారిని సరియైన
మార్గమందు ఉంచుటకు వారిని నిరంతరము
ప్రార్థన కొరకు మెలకువగా ఉంచుటకు, వారి
విశ్వాసము యొక్క కర్త మరియు ముగించువాడు
అయిన క్రీస్తు యొక్క యోగ్యతలపైన మాత్రమే
అనుకొనుచూ, దేవుని యొక్క మంచి
వాక్యము ద్వారా వారు జ్ఞాపకము చేసుకొనబడి
మరియు పోషింపబడునట్లు, వారి పేర్లు తీసుకొన-
బడినవి.
5 మరియు ఉపవాసముండుటకు మరియు ప్రార్థన
చేయుటకు మరియు వారి ఆత్మల యొక్క
క్షేమమును గూర్చి ఒకనితో నొకడు మాట్లాడుటకు
సంఘము తరచుగా కూడుకొనెను.
6 మరియు ప్రభువైన యేసు యొక్క జ్ఞాపక-
మందు, రొట్టె మరియు ద్రాక్షారసమందు పాలు-
పొందుటకు వారు తరచుగా జత కలిసిరి.
7 మరియు వారి మధ్య ఏదుర్నీతి ఉండరాదని
గమనించుటకు వారు ఖచ్చితముగా ఉండిరి.
మరియు ఎవరు దుర్నీతిని జరిగించుచు కనుగొన-
బడెనో మరియు పెద్దల యెదుట, సంఘము
యొక్క ముగ్గురు సాక్షులు వారిని ఖండింతురో
మరియు వారు పశ్చాత్తాపము పొందక మరియు
ఒప్పుకొనని యెడల, వారి పేర్లు తుడిచి వేయ-
బడును మరియు వారు క్రీస్తు యొక్క జనుల మధ్య
లెక్కింపబడరు.
8 కానీ నిజమైన ఉద్దేశముతో, ఎంత తరచుగా
వారు పశ్చాత్తాపము పొంది మరియు క్షమాపణ
కోరిన వారు క్షమింపబడుదురు.
9 మరియు ఆత్మ యొక్క క్రియల పద్ధతిని
మరియు పరిశుద్ధాత్మ యొక్క అధికారము ద్వారా,
వారి కూటములు సంఘము ద్వారా నడిపింప-
బడినవి. ఏలయనగా, బోధించుటకుగాని లేక
హెచ్చరించుటకు లేక ప్రార్థన చేయుటకు లేక
విజ్ఞాపన చేయుటకు లేక పాడుటకు పరిశుద్ధాత్మ
యొక్క శక్తి వారిని ఎట్లు నడిపించెనో, అది అట్లే
చేయబడెను.

## అధ్యాయము 7

*ప్రభువు యొక్క విశ్రాంతిలోనికి ప్రవేశించుటకు ఒక ఆహ్వానము ఇవ్వబడెను—నిజమైన ఉద్దేశముతో ప్రార్థన చేయుడి—కీడు నుండి మేలును తెలుసుకొనుటకు, క్రీస్తు యొక్క ఆత్మ మనుష్యులను సమర్థులను చేయును—క్రీస్తును తిరస్కరించి మరియు కీడును చేయుటకు సాతాను మనుష్యులను ప్రోత్సహించును—క్రీస్తు యొక్క రాకను ప్రవక్తలు బయలు పరచుదురు—విశ్వాసము ద్వారా అద్భుతములు చేయబడును మరియు దేవదూతలు పరిచర్య చేయుదురు—మనుష్యులు నిత్యజీవము కొరకు నిరీక్షించవలెను మరియు దాతృత్వమును హత్తుకొనవలెను. సుమారు క్రీ. శ. 401—421. సం.*

మరియు ఇప్పుడు, మొరోనై అను నేను
విశ్వాసము, నిరీక్షణ మరియు దాతృత్వమును
గూర్చి, అతడు పలికిన, నాతండ్రి మోర్మన్
యొక్క మాటలలో కొన్నిటిని వ్రాయుచున్నాను.
ఏలయనగా, ఆరాధన యొక్క స్థలము కొరకు
వారు కట్టిన సమాజ మందిరమందు, అతడు
వారికి భోధించుచుండగా ఈ మాదిరి చొప్పున
అతడు జనులకు చెప్పెను.
2 మరియు ఇప్పుడు, నా ప్రియ సహోదరులారా,
మోర్మన్ అను నేను మీతో చెప్పుచున్నాను,
మరియు ఈ సమయమున నేను మీతో
మాట్లాడుటకు అనుమతించబడినది, తండ్రియైన
దేవుడు మరియు ప్రభువైన యేసు క్రీస్తు యొక్క
కృప మరియు ఆయన పరిశుద్ధ చిత్తము ద్వారా,
నాకు ఆయన పిలుపు యొక్క బహుమానమును
బట్టియైయున్నది.
3 అందువలన సంఘపు వారై, క్రీస్తు యొక్క
సమాధానకరమైన శిష్యులైన మరియు దానిద్వారా
ఈ సమయము నుండి ముందుకు పరలోకమందు
మీరు ఆయనతో విశ్రాంతిపొందు వరకు, ప్రభువు
యొక్క విశ్రాంతిలోనికి మీరు ప్రవేశించుటకు
తగినంత నిరీక్షణను సంపాదించిన మీకు
చెప్పుదును.
4 మరియు ఇప్పుడు, నా సహోదరులారా నరుల
యొక్క సంతానముతో మీసమాధానపు నడతను
బట్టి నేను మీకు ఈ సంగతులను తీర్పు తీర్చుదును.

5 ఏలయనగా, వారి క్రియలను బట్టి మీరు వారిని ఎరుగుదురని చెప్పిన దేవుని యొక్క వాక్యమును నేను జ్ఞాపకము చేసుకొనుచున్నాను. ఏలయనగా, వారి క్రియలు మంచివైన యెడల, అప్పుడు వారు కూడ మంచి వారగుదురు.

6 ఏలయనగా, ఇదిగో ఒక మనుష్యుడు చెడ్డవాడైయుండి, మంచిదైన దానిని చేయలేడని, దేవుడు చెప్పియున్నాడు. ఏలయనగా, అతడు ఒక బహుమానము ఇచ్చినా లేక దేవునికి ప్రార్థన చేసిన యెడల, అతడు యధార్థమైన ఉద్దేశముతో చేస్తేనే తప్ప, అది అతనికి ఏమియు ప్రయోజనము చేకూర్చదు.

7 ఏలయనగా ఇదిగో, అది అతనికి నీతిగా యెంచబడదు.

8 ఏలయనగా ఇదిగో, ఒక మనుష్యుడు చెడ్డవాడైయుండి ఒక బహుమానము ఇచ్చిన యెడల, అతడు దానిని అయిష్టముగా చేయును. అందువలన అది, అతడి బహుమానమును, అతడు ఉంచుకొనినట్లుగానే అది అతనికి యెంచబడును. అందువలన అతడు, దేవుని యెదుట చెడుగా యెంచబడును.

9 మరియు అదే విధముగాకూడ, అతడు యధార్థమైన హృదయముతో ప్రార్థన చేయని యెడల, అది ఒక మనుష్యునికి చెడుగా యెంచబడును. అవును మరియు అది అతనికి ఏమియూ ప్రయోజనము కాదు. ఏలయనగా, అట్టి దేనిని దేవుడు అంగీకరించడు.

10 అందువలన చెడ్డవాడైన ఒక మనుష్యుడు మంచిదైన దానిని చేయలేడు, లేక అతడు ఒక మంచి బహుమానమును ఇవ్వలేడు.

11 ఏలయనగా, ఒక చేదైన ఊట మంచి నీటిని ముందుకు తేలేదు, లేక ఒక మంచి ఊట చేదైన నీటిని ముందుకు తేలేదు. అందువలన అపవాది యొక్క సేవకుడైన ఒక మనుష్యుడు క్రీస్తును వెంబడించలేడు; మరియు అతడు క్రీస్తును వెంబడించిన యెడల, అతడు అపవాది యొక్క సేవకుడు కాలేడు.

12 అందువలన మంచివైన సంగతులన్నియు దేవుని నుండి వచ్చును: మరియు చెడ్డవైనవి అపవాది నుండి వచ్చును. ఏలయనగా, అపవాది దేవునికి శత్రువైయున్నాడు, మరియు ఆయనకు వ్యతిరేకముగా ఎల్లప్పుడు పోరాడును; మరియు పాపమునకు మరియు ఎల్లప్పుడు చెడ్డయైన దానిని చేయుటకు ఆహ్వానించును మరియు చిక్కించుకొనును.

13 కానీ ఇదిగో, దేవుని నుండి వచ్చునది ఎల్లప్పుడు మంచి చేయుటకు ఆహ్వానించును, మరియు చిక్కించుకొనును. అందువలన మంచి చేయుటకు మరియు దేవుని ప్రేమించుటకు మరియు ఆయనను సేవించుటకు ఆహ్వానించి మరియు చిక్కించుకొను ప్రతి సంగతి, దేవుని వలన ప్రేరేపింపబడినది.

14 అందువలన నాప్రియ సహోదరులారా, చెడుయైన దానిని దేవుని నుండి వచ్చినదని లేక మంచిదైనది మరియు దేవుని నుండి వచ్చినది అపవాది సంబంధించినదని మీరు తీర్పు తీర్చకుండ జాగ్రత్త పడుడి.

15 ఏలయనగా, ఇదిగో నా సహోదరులారా, మీరు చెడు నుండి మంచిని తెలుసుకొనునట్లు తీర్పు తీర్చుటకు అది మీకు ఇయ్యబడినది, మరియు చీకటి రాత్రి నుండి పగటి వెలుగు ఉండునట్లు, మీరు ఒక పరిపూర్ణ జ్ఞానముతో తెలుసుకొనునట్లు తీర్పు తీర్చు మార్గము స్పష్టమైనది.

16 ఏలయనగా ఇదిగో, అతడు చెడు నుండి మంచిని ఎరుగునట్లు క్రీస్తు యొక్క ఆత్మ ప్రతి మనుష్యునికి ఇయ్యబడినది. అందువలన తీర్పు తీర్చుటకు మార్గమును నేను మీకు చూపెదను. ఏలయనగా, మంచి చేయుటకు ఆహ్వానించుచూ మరియు క్రీస్తునందు విశ్వసించుటకు ప్రోత్సహించు ప్రతి సంగతి క్రీస్తు యొక్క అధికారము మరియు బహుమానము ద్వారా ముందుకు పంపబడెను. అందువలన అది దేవునిదని ఒక పరిపూర్ణమైన జ్ఞానముతో మీరు తెలుసుకొనగలరు.

17 కానీ మనుష్యులకు చెడు చేయుటకు మరియు క్రీస్తునందు విశ్వాసముంచకుండ మరియు ఆయనను తిరిస్కరించి మరియు దేవుని సేవించకుండుటకు ఏవిషయము ప్రోత్సహించునో, అది అపవాదికి సంబంధించినదని, ఒక పరిపూర్ణమైన జ్ఞానముతో మీరు తెలుసుకొనెదరు. ఏలయనగా, ఈ మాదిరి చొప్పున అపవాది పనిచేయును. ఏలయనగా, అతడు లేక అతని దూతలు ఏ

మనుష్యుని లేదు ఒక్కనిని కూడ మంచి
చేయుటకు ప్రోత్సహించరు: లేక అతనికి తమ్మును
లోబరచుకొన్నవారు కూడ ప్రోత్సహించరు.
18 మరియు ఇప్పుడు, నా సహోదరులారా, ఆ
వెలుగు క్రీస్తు యొక్క వెలుగైన మీరు దాని ద్వారా
తీర్పు తీర్చునట్లు ఆ వెలుగును మీరు ఎరిగి-
యున్నారని చూడగా, మీరు పొరపాటుగా తీర్పు
తీర్చరాదని చూచుకొనుడి. ఏలయనగా, మీరు
తీర్పు తీర్చిన అదే తీర్పుతో మీరు కూడ తీర్పు-
తీర్చబడుదురు.
19 అందువలన సహోదరులారా, మీరు చెడు
నుండి మంచిని తెలుసుకొనునట్లు మీరు క్రీస్తు
యొక్క వెలుగు నందు శ్రద్ధగా వెదుకవలెనని నేను
మిమ్మలను బ్రతిమాలుకొనుచున్నాను; మరియు
మీరు ప్రతి మంచి సంగతిని పట్టుకొనిన యెడల,
మరియు దానిని ఖండించని యెడల, నీవు తప్పక
క్రీస్తు యొక్క ఒక బిడ్డవగుదువు.
20 మరియు ఇప్పుడు, నా సహోదరులారా, మీరు
ప్రతి మంచి సంగతిని పట్టుకొనుట అది ఎట్లు
సాధ్యము?
21 మరియు ఇప్పుడు, నేను మాట్లాడుదునని
నేను చెప్పిన విశ్వాసమునకు, నేను వచ్చితిని.
మరియు ప్రతి మంచి సంగతిని మీరు దాని
ద్వారా పట్టుకొనునట్లు మార్గమును, నేను మీకు
చెప్పెదను.
22 ఏలయనగా, ఇదిగో నిత్యము నుండి నిత్యము
వరకు ఉన్నవాడైన దేవుడు, సమస్త సంగతులను
ఎరిగియుండి, ఇదిగో క్రీస్తు యొక్క రాకను గూర్చి
విశదము చేయుటకు నరుల యొక్క సంతానము-
నకు పరిచర్య చేయుటకు, ఆయన దేవదూతలను
పంపెను; మరియు క్రీస్తునందు ప్రతి మంచి సంగతి
వచ్చును.
23 మరియు క్రీస్తు వచ్చునని ఆయన స్వంత
నోటిద్వారా దేవుడు కూడ ప్రవక్తలకు ప్రకటించెను.
24 మరియు ఇదిగో, మంచివైన సంగతులను,
ఆయన నరుల యొక్క సంతానమునకు విశదము
చేసిన అనేక మార్గములు ఉండెను: మరియు
మంచివైన అన్ని సంగతులు క్రీస్తు నుండి
వచ్చును. లేని యెడల, మనుష్యులు పడియుండిరి:
మరియు వారికి ఏ మంచి సంగతి రాదు.
25 అందువలన దేవదూతల యొక్క పరిచర్య
ద్వారా మరియు దేవుని యొక్క నోటి నుండి
ముందుకు వచ్చు ప్రతి మాట ద్వారా మనుష్యులు
క్రీస్తునందు విశ్వాసము సాధనము చేయుటకు
మొదలుపెట్టిరి; మరియు ఆవిధముగా విశ్వాసము
ద్వారా, వారు ప్రతి మంచి సంగతిని పట్టుకొనిరి,
మరియు ఆవిధముగా అది క్రీస్తు యొక్క రాక
వరకు ఉండెను.
26 మరియు ఆయన వచ్చిన తరువాత కూడ,
మనుష్యులు ఆయన నామమందు విశ్వాసము
ద్వారా రక్షింపబడిరి; మరియు విశ్వాసము ద్వారా-
వారు దేవుని యొక్క కుమారులైరి, మరియు
క్రీస్తు జీవించుచున్నంత నిశ్చయముగా, ఆయన
మన పితరులకు ఈ మాటలు పలికి చెప్పెను.
మంచిదైన ఏ సంగతియైననూ విశ్వాసమందు
మీరు పొందుదురని నమ్ముచూ నా నామమందు
తండ్రిని మీరు అడిగిన యెడల, అది మీకు చేయ-
బడును.
27 అందువలన నా ప్రియమైన సహోదరులారా,
ఆయన నరుల యొక్క సంతానముపైన కలిగిన
కనికరము యొక్క ఆయన హక్కులను తండ్రి
నుండి, అడిగి పొందుటకు క్రీస్తు పరలోకము
లోనికి ఆరోహణుడైయున్నాడు; మరియు దేవుని
యొక్క కుడిచేతి ప్రక్కన కూర్చుండియున్నాడు,
కావున అద్భుత కార్యములు ఆగిపోయినవా?
28 ఏలయనగా, ఆయన చట్టము యొక్క
అంతములకు జవాబిచ్చెను, మరియు ఆయన
యందు విశ్వాసము కలిగిన వారినందరినీ ఆయన
తీసుకొనును; మరియు ఆయనయందు విశ్వాసము
కలిగిన వారు ప్రతి మంచి సంగతిని హత్తు-
కొందురు. అందువలన ఆయన మనుష్యుల
సంతానము యొక్క హేతువును వాదించును;
మరియు ఆయన నిత్యము పరలోకమందు
నివసించును.
29 మరియు నా ప్రియమైన సహోదరులారా,
ఆయన దీనిని చేసియున్నాడు. కాబట్టి అద్భుత
కార్యములు ఆగిపోయినవా? ఇదిగో లేదని నేను
మీతో చెప్పుచున్నాను, లేక నరుల యొక్క
సంతానమునకు దేవదూతలు పరిచర్య చేయుట
మానివేయలేదు.
30 ఏలయనగా, ఇదిగో వారు బలమైన
విశ్వాసము కలిగి మరియు దైవభక్తి యొక్క ప్రతి-
విధమందు ఒక నిబ్బరమైన మనస్సు కలిగిన
వారికి తమను చూపుకొనుచూ, ఆయన ఆజ్ఞ

యొక్క మాట ప్రకారము పరిచర్య చేయుటకు,
వారు ఆయనకు లోబడియున్నారు.
31 మరియు వారి పరిచర్య యొక్క పని
మనుష్యులను పశ్చాత్తాపమునకు పిలుచుట
మరియు వారు, ఆయనను గూర్చి సాక్ష్యమిచ్చు-
నట్లు ప్రభువు యొక్క ఏర్పరచబడిన పాత్రలకు
క్రీస్తు యొక్క వాక్యము ప్రకటించుట ద్వారా
నరుల యొక్క సంతానము మధ్య మార్గమును
సిద్ధపరచుటకు, నరుల యొక్క సంతానమునకు,
ఆయన చేసిన తండ్రి యొక్క నిబంధనల
యొక్క పనిని నెరవేర్చుటకు మరియు చేయుట
అయున్నది.
32 మరియు ఆ విధముగా చేయుట ద్వారా,
మనుష్యులలో మిగిలిన వారు క్రీస్తునందు
విశ్వాసము కలిగియుండునట్లు, పరిశుద్ధాత్మ దాని
యొక్క శక్తిని బట్టి, వారి హృదయములలో
స్థలమును కలిగియుండునట్లు ప్రభువైన దేవుడు
మార్గమును సిద్ధము చేయును; మరియు ఈ
మాదిరిని తండ్రి, ఆయన నరుల యొక్క
సంతానముతో చేసిన నిబంధనలను జరిగించును.
33 మరియు క్రీస్తు చెప్పియుండెను. మీరు నా
యందు విశ్వాసము కలిగిన యెడల, నా యందు
ప్రయోజనకరమైన ఏసంగతినైనను చేయుటకు
మీరు శక్తి కలిగియుందురు.
34 మరియు ఆయన చెప్పియుండెను. భూమి
యొక్క అంచులారా, మీరందరూ, మీరు రక్షింప-
బడునట్లు పశ్చాత్తాపము పొందుడి; మరియు
నా యొద్దకు రండి; మరియు నా నామమందు
బాప్తీస్మము పొందుడి; మరియు నా యందు
విశ్వాసము కలిగియుండుడి.
35 మరియు ఇప్పుడు, నాప్రియమైన
సహోదరులారా, నేను మీతో చెప్పిన ఈ
సంగతులు సత్యమైన యెడల, మరియు అవి
సత్యమని దేవుడు అంత్య దినమున శక్తి మరియు
గొప్ప మహిమతో మీకు చూపిన యెడల, మరియు
అవి సత్యమైన యెడల, ఇది వాస్తవమైన యెడల,
అద్భుత కార్యముల దినము ఆగిపోయినదా?
36 లేక దేవదూతలు, నరుల యొక్క
సంతానమునకు కనిపించుట మానివేసెనా? లేక
ఆయన వారి నుండి పరిశుద్ధాత్మ యొక్క శక్తిని
వెనుకకు తీసియున్నాడా? లేక కాలము ఉండు లేక
భూమి నిలుచునంత మట్టుకు, లేక దాని యొక్క
ముఖముపైన రక్షింపబడుటకు, ఒక మనుష్యుడు
ఉండునంత వరకు ఆయన వెనుకకు తీయునా?
37 ఇదిగో లేదని నేను మీతో చెప్పుచున్నాను.
ఏలయనగా అద్భుత కార్యములు జరిగించ-
బడునది విశ్వాసమును బట్టియే; మరియు దేవ-
దూతలు మనుష్యులకు కనుపించి మరియు
పరిచర్య చేయునది విశ్వాసము ద్వారానే. అందు-
వలన ఈసంగతులు ఆగిపోయిన యెడల, నరుల
యొక్క సంతానమునకు ఆపద. ఏలయనగా అది
అవిశ్వాసమును బట్టియే; మరియు అంతయు
వ్యర్థము.
38 ఏలయనగా క్రీస్తు యొక్క మాటలను బట్టి,
ఆయన నామమందు వారు విశ్వాసము కలిగి-
యుంటేనే తప్ప, ఏమనుష్యుడును రక్షింపబడ-
లేడు. అందువలన ఈసంగతులు ఆగిపోయిన
యెడల, అప్పుడు విశ్వాసము కూడ ఆగి-
పోయినది; మరియు మనుష్యుని యొక్క స్థితి
భయంకరమైనది. ఏలయనగా ఎట్టి విమోచనము
చేయబడనట్లు వారున్నారు.
39 కానీ ఇదిగో, నాప్రియమైన సహోదరులారా,
నేను మిమ్ములను గూర్చి శ్రేష్ఠమైన సంగతులను
తీర్పు తీర్చగలను. ఏలయనగా మీ సాత్వీకమును
బట్టి, మీరు క్రీస్తునందు విశ్వాసము కలిగి
యున్నారని నేను తీర్పుతీర్చుచున్నాను. ఏలయనగా
మీరు ఆయనయందు విశ్వాసము లేక
యున్నట్లయిన యెడల, అప్పుడు మీరు, ఆయన
సంఘము యొక్క జనుల మధ్య లెక్కింపబడుటకు
యోగ్యులు కారు.
40 మరియు తిరిగి నాప్రియమైన సహోదరులారా,
నేను మీతో నిరీక్షణను గూర్చి మాట్లాడుదును;
మీరు నిరీక్షణ కలిగియుంటేనే తప్ప మీరెట్లు
విశ్వాసమును అందుకొనగలరు?
41 మరియు మీరు నిరీక్షించుచున్నది దేని
కొరకైయున్నది? ఇదిగో నేను మీతో చెప్పు-
చున్నాను, నిత్యజీవమునకు లేపబడుటకు మీరు
క్రీస్తు యొక్క ప్రాయశ్చిత్తము మరియు ఆయన
పునరుత్థానము ద్వారా, మీరు నిరీక్షణ కలిగి-
యుందురని, నేను మీతో చెప్పుచున్నాను;
మరియు ఇది వాగ్దానము ప్రకారము ఆయనలో మీ
విశ్వాసమును బట్టియే.

42 అందువలన ఒక మనుష్యుడు విశ్వాసము కలిగిన యెడల, అతడు తప్పక నిరీక్షణ కలిగి-యుండ వలెను. ఏలయనగా, విశ్వాసము లేకుండా ఎట్టి నిరీక్షణ ఉండలేదు.

43 మరియు తిరిగి ఇదిగో, నేను మీతో చెప్పుచున్నాను. అతడు సాత్వీకుడు మరియు హృదయమందు దీనత్వము కలిగియుంటేనే తప్ప, అతడు విశ్వాసము మరియు నిరీక్షణ కలిగి-యుండ లేడు.

44 అట్లయిన యెడల, అతని విశ్వాసము మరియు నిరీక్షణ వ్యర్థమైనవి. ఏలయనగా, హృదయమందు సాత్వీకులు మరియు దీనులు తప్ప, ఎవడును దేవుని యెదుట అంగీకరించ-బడడు. మరియు ఒక మనుష్యుడు హృదయ-మందు సాత్వీకుడు మరియు దీనుడై యుండి మరియు యేసే, క్రీస్తని పరిశుద్ధాత్మ యొక్క శక్తి ద్వారా ఒప్పుకొనిన యెడల, అతడు దాతృత్వము కలిగియుండ వలెను. ఏలయనగా, అతడు దాతృత్వము కలిగి లేని యెడల, అతడు ఏమియు కాడు. అందువలన అతడు దాతృత్వము కలిగి యుండవలెను.

45 మరియు దాతృత్వము, దీర్ఘకాలము తాళును మరియు కనికరము కలిగి యుండును; మరియు అసూయపడదు, మరియు ఉప్పొంగదు, స్వ-లాభమునపేక్షించదు. సుళువుగా కోపమునకు రేప-బడదు. ఎట్టి చెడును ఆలోచించదు, మరియు దుర్నీతియందు ఆనందించదు. కానీ సత్యమందు ఆనందించును. అన్ని సంగతులను భరించును. అన్ని సంగతులను విశ్వసించును. అన్ని సంగతులను నిరీక్షించును. అన్ని సంగతులను సహించును.

46 అందువలన నాప్రియమైన సహోదరులారా, మీరు దాతృత్వము కలిగియుండని యెడల, మీరు ఏమియు కారు. ఏలయనగా, దాతృత్వము ఎన్నడును విఫలము కాదు. అందువలన అన్నిటిలో గొప్పదైన దాతృత్వమునకు హత్తుకొని-యుండుడి. ఏలయనగా, అన్ని వస్తువులు విఫల-మగును.

47 కానీ దాతృత్వము, క్రీస్తు యొక్క శుద్ధమైన ప్రేమయైయున్నది; మరియు అది నిత్యము నిలచును, మరియు అంత్య దినమున ఎవడు దానిని కలిగియుండి కనబడునో, అది అతనికి మేలుగా ఉండును.

48 అందువలన నా ప్రియమైన సహోదరులారా, ఆయన కుమారుడు యేసు క్రీస్తు యొక్క నిజమైన శిష్యులైన వారందరి పైన, ఆయన ఉంచిన ఈ ప్రేమతో మీరు నింపబడవలెనని, మీరు దేవుని యొక్క కుమారులు కావలెనని, ఆయన ఉన్నట్లే, మనము ఆయనను చూచెదము; కావున ఆయన ప్రత్యక్షమగునప్పుడు మనము ఆయన-వలే ఉండునట్లు మనము ఈ నిరీక్షణను కలిగి యుండునట్లు, ఆయన శుద్ధముగా ఉన్నట్లు, మనము శుద్ధము చేయబడునట్లు హృదయము యొక్క సమస్త శక్తితో తండ్రికి ప్రార్థన చేయుడి. ఆమేన్.

## అధ్యాయము 8

*చిన్నపిల్లల యొక్క బాప్తీస్మము ఒక చెడ్డ అసహ్యమైయున్నది — ప్రాయశ్చిత్తమును బట్టి చిన్న పిల్లలు క్రీస్తులో జీవము కలిగియున్నారు — విశ్వాసము, పశ్చాత్తాపము, సాత్వీకము మరియు హృదయము యొక్క దీనత్వము, పరిశుద్ధాత్మను పొందుట మరియు అంతము వరకు స్థిరముగా-నుండుట రక్షణకు నడిపించును. సుమారు క్రీ. శ. 401—421. సం.*

మొరోనై అను నాకు, నా తండ్రి మోర్మన్ వ్రాసిన ఒక లేఖ, మరియు పరిచర్యకు నా పిలుపు తరువాత, వెంటనే అది నాకు వ్రాయబడెను, మరియు ఈ మాదిరిని, అతడు నాకు ఇట్లు చెప్పుచూ వ్రాసెను.

2 నా ప్రియ కుమారుడా మొరోనై, నీ ప్రభువైన యేసు క్రీస్తు నిన్ను గూర్చి తలంపు కలిగి-యున్నాడని మరియు ఆయన పరిచర్యకు మరియు ఆయన పరిశుద్ధ పనికి నిన్ను పిలిచియున్నాడని నేను మిక్కిలి ఆనందించుచున్నాను.

3 ఆయన తన అపరిమితమైన మంచితనము మరియు కృప ద్వారా అంతము వరకు నిన్ను, ఆయన నామముపైన విశ్వాసము యొక్క సహనము ద్వారా, నిన్ను కాపాడవలెనని, ఆయన పరిశుద్ధ సంతానమైన, యేసు యొక్క నామమందు

తండ్రియైన దేవునికి, నిరంతరము ప్రార్థన చేయుచూ నా ప్రార్థనలలో, నేను ఎల్లప్పుడు నిన్ను గూర్చి తలంపు కలిగియున్నాను.

4 మరియు ఇప్పుడు నా కుమారుడా, నన్ను మిక్కిలిగా బాధపెట్టుచున్న దానిని గూర్చి నేను నీతో మాట్లాడుచున్నాను. ఏలయనగా, మీమధ్య వివాదములు లేచియుండుట, నన్ను బాధపెట్టుచున్నది.

5 ఏలయనగా, నేను సత్యమును తెలుసుకొనిన యెడల, మీచిన్న పిల్లల యొక్క బాప్తీస్మమును గూర్చి మీమధ్య వివాదములుండినవి.

6 మరియు ఇప్పుడు నా కుమారుడా, ఈ గొప్ప తప్పిదము మీమధ్య నుండి తీసివేయ బడవలెనని, నీవు శ్రద్ధగా పని చేయవలెనని నేను కోరుచున్నాను. ఏలయనగా, ఈ ఉద్దేశము నిమిత్తము, నేను ఈ లేఖను వ్రాయుచున్నాను.

7 ఏలయనగా, నీనుండి ఈ సంగతులను నేను తెలుసుకొనిన తరువాత, వెంటనే నేను ఈ విషయమును గూర్చి ప్రభువు నొద్దవిచారించితిని; మరియు ప్రభువు యొక్క వాక్యము నాకు పరిశుద్ధాత్మ యొక్క శక్తి ద్వారా, ఇట్లు చెప్పుచూ వచ్చెను.

8 నీ విమోచకుడు. నీ ప్రభువు మరియు నీ దేవుడైన క్రీస్తు యొక్క మాటలకు చెవి యొగ్గుము. ఇదిగో, నేను లోకములోని నీతిమంతులను కాదు, కానీ పాపులను, పశ్చాత్తాపమునకు పిలచుటకు వచ్చితిని. ఆరోగ్యముతో ఉన్న వారికి వైద్యుడు అక్కర లేదు, కానీ రోగులైన వారికే. అందువలన చిన్న పిల్లలు ఆరోగ్యవంతులు. ఏలయనగా, వారు పాపము చేయుటకు సమర్థులు కారు. అందువలన ఆదాము యొక్క శాపము నాయందు, వారి మీద అది ఎట్టి అధికారము లేక యుండునట్లు, వారి నుండి తీసివేయబడినది, మరియు సున్నతి యొక్క చట్టము నా యందు కొట్టివేయబడినది.

9 మరియు ఈ మాదిరి చొప్పున పరిశుద్ధాత్మ, దేవుని యొక్క వాక్యమును, నాకు తెలియజేసెను. అందువలన నా ప్రియమైన కుమారుడా, మీరు చిన్నపిల్లలకు బాప్తీస్మము ఇచ్చుట దేవుని యెదుట గంభీరమైన ఎగతాళియైయున్నదని నేనెరుగుదును.

10 ఇదిగో నేను నీతో చెప్పుచున్నాను, మీరు ఈ విషయమును బోధించుడి—ఉత్తరవాదులైన మరియు పాపము చేయుటకు సామర్థ్యము కలిగిన వారికి, పశ్చాత్తాపము మరియు బాప్తీస్మము, అవును, వారు పశ్చాత్తాపము పొంది మరియు బాప్తీస్మము పొందవలెనని మరియు వారి చిన్నపిల్లల వలే, తమను తగ్గించుకొనవలెనని తల్లిదండ్రులకు బోధించుము; మరియు వారందరు, వారి చిన్న పిల్లలతో రక్షింపబడుదురు.

11 మరియు వారి చిన్న పిల్లలకు ఎట్టి పశ్చాత్తాపము లేక బాప్తీస్మము అవసరము లేదు. ఇదిగో, బాప్తీస్మము పాపముల యొక్క క్షమాపణ కొరకు ఆజ్ఞల నెరవేర్పునకు పశ్చాత్తాపము కొరకైయున్నది.

12 కానీ చిన్నపిల్లలు లోకము యొక్క పునాది నుండి కూడ, క్రీస్తునందు జీవము కలిగియున్నారు. అట్లు కానియెడల, దేవుడు ఒక పక్షపాతపు దేవుడు, మరియు ఒక మార్పు చెందు దేవుడు, మరియు వ్యక్తులను గౌరవించు వాడుకూడ అయియున్నాడు. ఏలయనగా, ఎంత అధిక మంది చిన్నపిల్లలు బాప్తీస్మము లేక మరణించి యున్నారు!

13 అందువలన చిన్నపిల్లలు బాప్తీస్మము లేకుండా, రక్షింపబడలేక పోయిన యెడల, వారు ఒక అంతము లేని నరకమునకు వెళ్ళియుండ వలెను.

14 ఇదిగో నేను మీతో చెప్పుచున్నాను, చిన్న పిల్లలకు బాప్తీస్మము అవసరమని తలంచువాడు ఘోర దుష్టత్వము మరియు దుర్నీతి యొక్క బంధకములలో ఉన్నాడు. ఏలయనగా, అతడు విశ్వాసము, నిరీక్షణ మరియు దాతృత్వము లేకయున్నాడు. అందువలన ఆ ఆలోచనలో, అతడు కొట్టి వేయబడిన యెడల, అతడు నరకమునకు దిగి వెళ్ళవలెను.

15 దేవుడు బాప్తీస్మమును బట్టి ఒక బిడ్డను రక్షించునని మరియు మరొకడు, అతడు బాప్తీస్మము పొందియుండ లేదు, కావున నశించవలెనని తలంచు దుర్మార్గము భయంకరమైనది.

16 ప్రభువు యొక్క మార్గములను, ఈ మాదిరి చొప్పున చెరుపు వారికి శ్రమ. ఏలయనగా వారు పశ్చాత్తాపము పొందితేనే తప్ప, వారు నశించిపోవుదురు. ఇదిగో దేవుని నుండి అధికారము కలిగి, నేను ధైర్యముతో మాట్లాడుచున్నాను; మరియు మనుష్యుడేమి చేయగలడో, నేను భయపడను. ఏలయనగా, పరిపూర్ణమైన ప్రేమ, సమస్త భయమును పారద్రోలును.

17 మరియు నేను దాతృత్వముతో నిండి-యున్నాను. అది నిత్య ప్రేమయైయున్నది. అందు-వలన పిల్లలందరు నావలే ఉన్నారు. అందువలన నేను చిన్నపిల్లలను, ఒక పరిపూర్ణమైన ప్రేమతో ప్రేమించుచున్నాను; మరియు వారందరూ ఒకేలా ఉన్నారు; మరియు రక్షణ యొక్క పాలిభాగస్థులై యున్నారు.

18 ఏలయనగా, దేవుడు ఒక పక్షపాతపు దేవుడు కాడని, లేక ఒక మార్పు చెందు దేవుడు కాడని, కానీ ఆయన సమస్త నిత్యమునుండి, సమస్త నిత్యము వరకు, మార్పులేని వాడని నేనెరుగుదును.

19 చిన్నపిల్లలు పశ్చాత్తాపము పొందలేరు. అందువలన వారికి దేవుని యొక్క శుద్ధ కనికరములను తిరస్కరించుట అది భయంకరము. ఏలయనగా వారందరు ఆయన కనికరమును బట్టి ఆయనలో జీవము కలిగియున్నారు.

20 మరియు చిన్నపిల్లలకు బాప్తీస్మము అవసరమని చెప్పు వాడు, క్రీస్తు యొక్క కనికరములను తిరస్కరించును; మరియు ఆయన ప్రాయశ్చిత్తము మరియు ఆయన విమోచన యొక్క శక్తిని వ్యర్థము చేయును.

21 అట్టి వారికి ఆపద. ఏలయనగా, వారు మరణము, నరకము, మరియు ఒక అంతము లేని వేదన యొక్క అపాయమందున్నారు. నేను దానిని ధైర్యముగా చెప్పుచున్నాను. దేవుడు నన్ను ఆజ్ఞాపించియున్నాడు. వాటిని ఆలకించుడి మరియు లక్ష్యముంచుడి, లేక అవి మీకు వ్యతిరేకముగా క్రీస్తు యొక్క న్యాయ పీఠము నొద్ద నిలచును.

22 ఏలయనగా ఇదిగో, చిన్నపిల్లలందరు క్రీస్తు నందు సజీవులైయున్నారని మరియు చట్టము లేక యున్న వారందరు కూడ. ఏలయనగా, చట్టము లేని వారిపైన విమోచన యొక్క శక్తి వచ్చును. అందువలన శిక్ష విధింపబడని వాడు, లేక ఎట్టి శిక్షావిధి క్రింద లేని వాడు, పశ్చాత్తాపము పొంద-లేడు. మరియు అట్టి వారికి బాప్తీస్మము ఎట్టి ప్రయోజనము చేయదు—

23 కానీ క్రీస్తు యొక్క కనికరములు, మరియు పరిశుద్ధాత్మ యొక్క శక్తిని తిరస్కరించుచూ, మరియు మృత కార్యములలో నమ్మకముంచుట దేవుని యెదుట అది ఎగతాళియైయున్నది.

24 ఇదిగో, నాకుమారుడా ఈ సంగతి జరుగ-రాదు; ఏలయనగా, పశ్చాత్తాపము శిక్షావిధి క్రింద మరియు ఒక చట్టమును మీరుట యొక్క శాపము క్రింద ఉన్న వారికైయున్నది.

25 మరియు పశ్చాత్తాపము యొక్క ప్రథమ ఫలములు బాప్తీస్మము; మరియు బాప్తీస్మము ఆజ్ఞల నెరవేర్పునకు విశ్వాసము ద్వారా వచ్చును; మరియు ఆజ్ఞల నెరవేర్పు పాపముల యొక్క క్షమాపణను తెచ్చును.

26 మరియు పాపముల యొక్క క్షమాపణ, హృదయము యొక్క సాత్వీకము, మరియు దీనత్వమును తెచ్చును; మరియు హృదయము యొక్క సాత్వీకము, మరియు దీనత్వమును బట్టి, పరిశుద్ధాత్మ యొక్క దర్శనము వచ్చును; ఆ ఆదరణకర్త నిరీక్షణ, మరియు పరిపూర్ణమైన ప్రేమతో నింపును. ఆ ప్రేమ పరిశుద్ధులందరు, దేవునితో నివసించు అంతము వచ్చువరకు ప్రార్థనకు, శ్రద్ధ కలిగియుండుట ద్వారా నిలిచి-యుండును.

27 ఇదిగో, నా కుమారుడా, లేమనీయులకు వ్యతిరేకముగా, నేను త్వరలో బయటికి వెళ్ళని యెడల, నేను తిరిగి నీకు వ్రాసెదను. ఇదిగో, ఈ జనము యొక్క గర్వము లేక నీఫైయుల యొక్క జనులు, వారు పశ్చాత్తాపము పొందితేనే తప్ప వారి నాశనమును బుజువు చేసియున్నారు.

28 నా కుమారుడా, వారికి పశ్చాత్తాపము రావలెనని, వారి కొరకు ప్రార్థించుము. కానీ ఇదిగో, ఆత్మ వారితో పోరాడుట మానివేసినదేమోయని, నేను భయపడుచున్నాను; మరియు దేశము యొక్క ఈ భాగమందు, దేవుని నుండి వచ్చు సమస్త శక్తి, మరియు అధికారమును అణచివేయుటకు కూడ వారు చూచుచున్నారు, మరియు వారు, పరిశుద్ధాత్మను తిరస్కరించుచున్నారు.

29 మరియు నా కుమారుడా, అంత గొప్పదైన ఒక జ్ఞానమును తిరస్కరించిన తరువాత, ప్రవక్తల ద్వారా పలుకబడిన ప్రవచనములు, మరియు మన రక్షకుడు, ఆయన యొక్క మాటల యొక్క కూడ నెరవేర్పునకు వారు త్వరలో నశించవలెను.

30 నా కుమారుడా, నేను తిరిగి నీకు వ్రాయు-వరకు, లేక తిరిగి నిన్ను కలియు వరకు వీడ్కోలు. ఆమేన్.

అతని కుమారుడు మొరోనైకి మోర్మన్ యొక్క రెండవ లేఖ.

*9 వ అధ్యాయము కలిగి యున్నది.*

## అధ్యాయము 9

*నీఫైయులు మరియు లేమనీయులు ఇద్దరు చెడిపోయి మరియు క్షీణదశకు వచ్చిరి—వారు ఒకని నొకడు హింసించి మరియు హత్యచేసిరి—కృప మరియు మంచితనము మొరోనై మీద నిత్యము నిలిచియుండునట్లు మోర్మన్ ప్రార్థించును. సుమారు క్రీ. శ. 401—421. సం.*

నా ప్రియ కుమారుడా, నేనింకను జీవించి-
యున్నానని నీవు తెలుసుకొనునట్లు, నేను నీకు
తిరిగి వ్రాయుచున్నాను; భాధాకరమైన దానిని
గూర్చి, నేను కొంత వ్రాయుచున్నాను.
2 ఏలయనగా ఇదిగో, నేను లేమనీయులతో ఒక
తీవ్రమైన యుద్ధమును కలిగియుంటిని. దానిలో
మేము జయించలేదు; మరియు అర్కియాంటస్
ఖడ్గము చేత కూలియుండెను; మరియు ల్యురామ్
మరియు ఎమ్రోన్ కూడ. అవును మరియు మా
మనుష్యులలో శ్రేష్ఠులైన వారిలో ఒక గొప్ప-
సంఖ్యను మేము పోగొట్టుకొనియుంటిమి.
3 మరియు ఇప్పుడు ఇదిగో, నా కుమారుడా,
లేమనీయులు, ఈ జనులను నాశనము
చేయుదురేమోయని నేను భయపడుచున్నాను.
ఏలయనగా వారు పశ్చాత్తాపము పొందరు, మరియు
సాతాను వారిని ఒకనితో నొకడు, నిరంతరము
కోపముగా ఉండుటకు పురికొల్పు చుండును.
4 ఇదిగో నేను, వారితో నిరంతరము శ్రమపడు-
చున్నాను, మరియు నేను తీక్షణతతో దేవుని
వాక్యమును చెప్పినపుడు, వారు నాకు
వ్యతిరేకముగా కోపముతో వణకుదురు; మరియు
నేను ఎట్టి తీక్షణతను వాడనప్పుడు, వారి
హృదయములను దానికి వ్యతిరేకముగా వారు
కఠినపరచు కొందురు. అందువలన ప్రభువు
యొక్క ఆత్మ, వారితో పోరాడుట మానివేసిన-
దేమోయని నేను భయపడుచున్నాను.
5 ఏలయనగా, వారు ఎంత అధికముగా కోపము
తెచ్చుకొందురనగా, వారికి మరణము యొక్క ఎట్టి
భయము లేదని, నాకు అనిపించును: మరియు
వారు, ఒకని యెడల ఒకడు వారి ప్రేమను
పోగొట్టుకొని యున్నారు; మరియు వారు,
నిరంతరము రక్తము మరియు పగ కొరకు దప్పిక
కలిగి యుండిరి.
6 మరియు ఇప్పుడు నా ప్రియ కుమారుడా,
వారికి కఠినత్వము ఉన్నప్పటికినీ, మనము శ్రద్ధగా
పని చేయుదము. ఏలయనగా, మనము పని
చేయుటకు మానిన యెడల, మనము శిక్షావిధి
క్రిందికి తేబడుదుము. ఏలయనగా, మనము
సమస్త నీతి యొక్క శత్రువును జయించునట్లు;
మరియు దేవుని యొక్క రాజ్యమందు మన
ఆత్మలకు విశ్రాంతి ఇచ్చునట్లు, ఈ మట్టి గుడార-
మందున్నప్పుడు చేయుటకు, మనము ఒక పని
కలిగి యున్నాము.
7 మరియు ఇప్పుడు, ఈ జనుల యొక్క
శ్రమలను గూర్చి, నేను కొంత వ్రాయుచున్నాను.
ఏలయనగా, అమోరోన్ నుండి నేను అందు-
కొనిన సమాచారమును బట్టి, ఇదిగో షెర్రిజా
యొక్క గోపురము నుండి వారు పట్టుకొనిన అనేక
బందీలను లేమనీయులు కలిగియున్నారు: మరియు
పురుషులు, స్త్రీలు మరియు పిల్లలు ఉండిరి.
8 మరియు ఆ స్త్రీలు మరియు పిల్లల యొక్క
భర్తలు మరియు పితరులను వారు సంహరించి-
యుండిరి; మరియు స్త్రీలకు వారి భర్తల యొక్క
మాంసముతో, మరియు పిల్లలకు వారి తండ్రుల
యొక్క మాంసముతో, వారు ఆహారము పెట్టిరి;
మరియు కొంచెము తప్ప, ఎట్టి నీరు వారు, వారికి
ఇవ్వలేదు.
9 మరియు లేమనీయుల యొక్క ఈ గొప్ప
అసహ్యము ఉన్నప్పటికినీ, అది మోరియాంటమ్‌లో
మన జనుల యొక్క దానిని మించలేదు.
ఏలయనగా ఇదిగో, లేమనీయుల యొక్క
కుమార్తెలలో, అనేకులను వారు బందీలుగా తీసు-
కొనిరి; మరియు అన్నివస్తువుల కంటే మిక్కిలి
ప్రియము మరియు విలువగలవైన పవిత్రత మరియు
శీలమును వారికి లేకుండా చేసిన తరువాత—
10 మరియు వారు ఈ పనిని చేసిన తరువాత
వారి శరీరములను మరణము వరకు కూడ
హింసించుచు, ఒక మిక్కిలి క్రూరమైన పద్ధతిలో
వారు వారిని హత్యచేసిరి; మరియు వారు, దీనిని
చేసిన తరువాత, వారి హృదయముల యొక్క
కఠినత్వమును బట్టి, అడవి మృగములవలే వారు,

వారి మాంసమును తినిరి; మరియు వారు దీనిని
సాహసమునకు ఒక గుర్తుగా చేసిరి.
11 ఓ నా ప్రియమైన కుమారుడా, ఒక జనులు
ఎట్లు ఈ విధముగా నాగరికత లేని వారివలే ఉండ-
గలరు—
12 (మరియు కేవలము కొద్ది సంవత్సరములు
గతించిపోయెను: మరియు వారు ఒక మర్యాదస్తులైన
మరియు ఒక ఆహ్లాదకరమైన జనులై యుండిరి)
13 కానీ ఓ నా కుమారుడా, ఒక జనులు ఎట్లు
ఈ విధముగా అంత అధికమైన అసహ్యమందు
ఆనందించగలరు—
14 మనకు వ్యతిరేకముగా తీర్పునందు దేవుడు
ఆయన చేతిని ఆపునని మనమెట్లు ఎదురు చూడ-
గలము?
15 ఇదిగో నా హృదయము మొరపెట్టుచున్నది.
ఈ జనులకు ఆపద. ఓ దేవా తీర్పు నందు బయటికి
రమ్ము; మరియు వారి పాపములు మరియు
దుర్మార్గము మరియు అసహ్యములను నీ ముఖము
యెదుటనుండి దాచి వేయుము!
16 మరియు తిరిగి నా కుమారుడా, షెర్రిజాలో
నిలిచిన అనేక విధవరాండ్రు మరియు వారి
కుమార్తెలుండిరి; మరియు లేమనీయులు తీసికొని-
పోయిన ఆహార సామగ్రి యొక్క ఆ భాగమును,
ఇదిగో, జెనీఫీ యొక్క సైన్యము తీసుకొని-
పోయెను; మరియు వారిని ఆహారము కొరకు
ఎక్కడకైనను తిరుగులాడుటకు వదలివేసిరి;
మరియు అనేక వృద్ధ స్త్రీలు మార్గమున మూర్ఛ-
పోయిరి మరియు మరణించిరి.
17 మరియు నాతోఉన్న సైన్యము బలహీన-
మైనది; మరియు లేమనీయుల యొక్క సైన్యములు
షెర్రిజా మరియు నాకును మధ్య ఉన్నవి: మరియు
అహరోను యొక్క సైన్యమునకు ఎంతమంది
పారిపోయిరో, అంతమంది వారి భయంకరమైన
క్రూరత్వమునకు బలిపశువులైరి.
18 ఓ హో నా జనుల యొక్క భ్రష్టత్వము! వారు
క్రమము లేక, మరియు కనికరములేక యుండిరి.
ఇదిగో, నేను కేవలము ఒక మనుష్యుడను:
మరియు నేను ఒక మనుష్యుని యొక్క బలమును
మాత్రము కలిగియున్నాను: మరియు నేనిక
ఏమాత్రము నా ఆజ్ఞలను అమలు చేయలేను.
19 మరియు వారి భ్రష్టత్వమందు వారు
బలవంతులైరి. మరియు వారు అదే విధముగా
క్రూరముగా ఉండిరి. వృద్ధులను లేక యౌవనస్థు-
లను ఎవనిని విడిచి పెట్టలేదు: మరియు మంచి-
దైనది తప్ప ప్రతిదానిలో వారు ఆనందించిరి:
మరియు ఈ దేశము యొక్క ముఖమంతటిపైన మా
స్త్రీలు; మరియు మా పిల్లల యొక్క బాధ ప్రతి-
దానిని మించెను. అవును, నాలుక చెప్పలేదు, లేక
అది వ్రాయబడలేదు.
20 మరియు ఇప్పుడు నా కుమారుడా, ఈ
భయంకరమైన దృశ్యముపైన నేనిక ఏమాత్రము
ఉండను. ఇదిగో నీవు ఈజనుల యొక్క
దుర్మార్గమును ఎరుగుదువు. వారు నియమము
లేక మరియు అనుభూతులను దాటియున్నారని
నీవు ఎరుగుదువు: మరియు వారి దుర్మార్గము
లేమనీయుల యొక్క దానిని మించినది.
21 ఇదిగో నా కుమారుడా, ఆయన నన్ను
మెత్తునేమోయన్న బయమును బట్టి, నేను వారిని
దేవునికి సిఫారసు చేయలేను.
22 కానీ ఇదిగో, నా కుమారుడా, నేను నిన్ను
దేవునికి సిఫారసు చేయుచున్నాను; మరియు
నీవు రక్షింపబడుదువని క్రీస్తునందు నేను నమ్ము-
చున్నాను: మరియు ఆయన యొద్దకు ఆయన
జనుల యొక్క తిరిగి వచ్చుట లేక వారి
పూర్తి నాశనమును సాక్ష్యమిచ్చుటకు, ఆయన
నీప్రాణమును విడిచి పెట్టవలెనని, నేను దేవునికి
ప్రార్థించుచున్నాను. ఏలయనగా వారు పశ్చాత్తాపము
పొంది మరియు ఆయన యొద్దకు తిరిగిరాని
యెడల, వారు నశించిపోవలెనని నేనెరుగుదును.
23 మరియు రక్తము మరియు పగ నిమిత్తము
చూచుచూ, వారి హృదయముల యొక్క
ఇష్టపడుటను బట్టి వారు నశించిన యెడల, అది
జెరెడీయులకువలే ఉండును.
24 మరియు వారు నశించిన యెడల, మన
సహోదరులలో అనేకులు, లేమనీయుల వైపునకు
విడిచి పెట్టి వెళ్ళిరని మరియు మరి అధికమంది
కూడ వారి వైపునకు విడచి పెట్టి వెళ్ళుదురని మేము
ఎరుగుదుము. అందువలన నీవు విడిచిపెట్టబడిన
యెడల, మరికొద్ది సంగతులను వ్రాయుము;
మరియు నేను నశించిపోవుదును: మరియు నిన్ను
చూడను. కానీ నేను నిన్ను త్వరలో చూడగలనని
నేను నమ్ముచున్నాను. ఏలయనగా నేను నీకు
ఇచ్చివేయుటకు పవిత్ర వృత్తాంతములను నేను
కలిగియున్నాను.

25 నా కుమారుడా క్రీస్తు నందు విశ్వాసముగా ఉండుము: మరియు నేను వ్రాసిన సంగతులు మరణము వరకు నిన్ను క్రిందికి నొక్కివేయుటకు నిన్ను బాధింప నీయకుము. కానీ క్రీస్తు నిన్ను పైకి లేపును గాక; మరియు ఆయన శ్రమ మరియు మరణము మరియు మన పితరులకు, ఆయన శరీరమును చూపుట, మరియు ఆయన కనికరము, మరియు దీర్ఘశాంతము; మరియు ఆయన మహిమ, మరియు నిత్యజీవము యొక్క నిరీక్షణ, నీమనస్సునందు నిత్యము నిలిచి యుండును గాక:

26 మరియు ఎవరి సింహాసనము పరలోకములందు ఉన్నతముగా ఉన్నదో, ఆ తండ్రియైన దేవుని సమస్త సంగతులు, ఆయనకు లోబడునంత వరకు, ఆయన అధికారము యొక్క కుడి పార్శ్వమున కూర్చుండిన, మన ప్రభువైన యేసు క్రీస్తు యొక్క కృప మీతో ఉండి మరియు నిత్యము నిలుచును గాక: ఆమేన్.

## అధ్యాయము 10

*మోర్మన్ యొక్క గ్రంథము యొక్క ఒక సాక్ష్యము పరిశుద్ధాత్మ ద్వారా వచ్చును — ఆత్మ యొక్క బహుమానములు విశ్వాసులకు ఇవ్వబడును—ఆత్మీయ బహుమానములు ఎల్లప్పుడు విశ్వాసముతో పాటు వచ్చును—మొరోనై యొక్క మాటలు ధూళి నుండి మాట్లాడును — క్రీస్తు నొద్దకు రండి, ఆయనలో పరిపూర్ణులు కండి; మరియు మీ ఆత్మలను పరిశుద్ధ పరచుకొనుడి. సుమారు క్రీ. శ. 421. సం.*

ఇప్పుడు మొరోనై అను నేను, నాకు మంచిదని అనిపించిన కొంత వ్రాయుదును; మరియు నేను నాసహోదరులైన, లేమనీయులకు వ్రాయుచున్నాను; మరియు క్రీస్తు యొక్క రాకను గూర్చి సూచన ఇవ్వబడినప్పటి నుండి నాలుగు వందల ఇరువది సంవత్సరముల కంటే అధికము గతించిపోయినవని, వారు తెలుసుకొనవలెనని, నేను కోరుచున్నాను.

2 మరియు మీకు హెచ్చరిక యొక్క మార్గములో, నేను కొద్ది మాటలు పలికిన తరువాత, నేను ఈ వృత్తాంతములను ముద్రవేయుదును.

3 ఇదిగో నేను మిమ్ములను హెచ్చరించుచున్నాను; మీరు ఈ సంగతులను చదివినప్పుడు, మీరు వాటిని చదువుట అది దేవునిలో జ్ఞానమైన యెడల, ఆదాము యొక్క సృష్టి నుండి మీరు ఈ సంగతులను అందుకొను సమయము వరకు కూడ, నరుల యొక్క సంతానమునకు ప్రభువు ఎంత కనికరము కలిగి ఉండెనో, మీరు జ్ఞాపకము చేసుకొనవలెను: మరియు దానిని మీ హృదయములలో తలపోయవలెను.

4 మరియు మీరు ఈసంగతులను అందుకొనినప్పుడు, ఒకవేళ ఈ సంగతులు సత్యము కాదేమోయని మీరు నిత్యుడగు తండ్రియైన దేవునిని, క్రీస్తు యొక్క నామమందు అడుగవలెనని, నేను మిమ్ములను హెచ్చరించుచున్నాను: మరియు ఒకవేళ మీరు ఒక యథార్థమైన హృదయముతో, నిజమైన ఉద్దేశముతో క్రీస్తు నందు విశ్వాసము కలిగి అడిగిన యెడల, ఆయన దాని యొక్క సత్యమును పరిశుద్ధాత్మ యొక్క శక్తి ద్వారా మీకు తెలియజేయును.

5 మరియు పరిశుద్ధాత్మ యొక్క శక్తి ద్వారా మీరు అన్నిసంగతుల యొక్క సత్యమును తెలుసుకొనగలరు.

6 మరియు మంచిదైన సంగతి ఏదైనను న్యాయమైనది మరియు సత్యమైనది. అందువలన మంచిదైనదేదియు క్రీస్తును నిరాకరించదు. కాని ఆయన ఉన్నాడని ఒప్పుకొనును.

7 మరియు పరిశుద్ధాత్మ యొక్క శక్తి ద్వారా, ఆయన ఉన్నాడని మీరు తెలుసుకొందురు. అందువలన దేవుని యొక్క శక్తిని నిరాకరించవద్దని, నేను మిమ్ములను హెచ్చరించుచున్నాను. ఏలయనగా, ఆయన ఈరోజు మరియు రేపు మరియు నిరంతరము, నరుల యొక్క సంతానము యొక్క విశ్వాసమును బట్టి శక్తి ద్వారా పనిచేయును.

8 మరియు తిరిగి నా సహోదరులారా, మీరు దేవుని యొక్క బహుమానమును నిరాకరించవద్దని నేను మిమ్ములను హెచ్చరించుచున్నాను. ఏలయనగా అవి అనేకమైనవి; మరియు అవి ఒకే దేవుని నుండి వచ్చును; మరియు ఈ బహుమానములు ఇవ్వబడిన అనేక మార్గములున్నవి, మరియు అందరిలో, అన్నిటినీ పనిచేయువాడు ఒకే దేవుడు: మరియు వారికి లాభ

పడునట్లు దేవుని యొక్క ఆత్మ యొక్క ప్రత్యక్షతల
ద్వారా మనుష్యులకు అవి ఇవ్వబడినవి.
9 ఏలయనగా ఇదిగో, అతడు బుద్ధి వాక్యమును
బోధించునట్లు, దేవుని యొక్క ఆత్మ ద్వారా ఒకనికి
ఇవ్వబడినది.
10 మరియు మరియొకనికి, అతడు అదే ఆత్మ
ద్వారా జ్ఞాన వాక్యము బోధించునట్లు,
11 మరియు మరియొకనికి మిక్కిలి గొప్ప
విశ్వాసము, మరియు మరియొకనికి అదే ఆత్మ
ద్వారా స్వస్థత యొక్క బహుమానములు;
12 మరియు తిరిగి మరియొకనికి అతడు బల-
మైన అద్భుత కార్యములు చేయునట్లు;
13 మరియు తిరిగి మరియొకనికి అతడు సమస్త
సంగతులను గూర్చి ప్రవచించునట్లు:
14 మరియు తిరిగి మరియొకనికి దేవదూతలను
చూచుటకు, మరియు ఆత్మల పరిచర్య;
15 మరియు తిరిగి మరియొకనికి అన్ని-
రకములైన భాషలు;
16 మరియు తిరిగి మరియొకనికి భాషల యొక్క
అర్థముచెప్పుట, మరియు వివిధరకముల భాషలు;
17 మరియు ఈ బహుమానములన్నియు, క్రీస్తు
యొక్క ఆత్మ ద్వారా వచ్చును: మరియు అవి
ఆయన చిత్తమును బట్టి, ప్రతి మనుష్యునికి వేరు
వేరుగా వచ్చును.
18 మరియు నా ప్రియమైన సహోదరులారా, ప్రతి
మంచి బహుమానము క్రీస్తు నుండి వచ్చునని,
మీరు జ్ఞాపకము చేసుకొనవలెనని, నేను మిమ్ము-
లను హెచ్చరించుచున్నాను.
19 మరియు నా ప్రియమైన సహోదరులారా,
ఆయన నిన్న, నేడు మరియు నిరంతరము ఒకే
రీతిగా ఉన్నాడని మరియు నేను చెప్పిన ఆత్మ
సంబంధమైన ఈ బహుమానములన్నియు నరుల
యొక్క సంతానము యొక్క అవిశ్వాసమును బట్టి
తప్ప, లోకము ఎంత కాలము నిలిచిన అంత-
కాలము కూడ, ఎన్నడును తీసివేయబడవని,
మీరు జ్ఞాపకము చేసుకొనవలెనని నేను మిమ్ము-
లను హెచ్చరించుచున్నాను.
20 అందువలన విశ్వాసము ఉండవలెను:
మరియు విశ్వాసము ఉండవలసిన యెడల, నిరీక్షణ
కూడ ఉండవలెను: మరియు నిరీక్షణ ఉండవలసిన
యెడల, దాతృత్వము కూడ ఉండవలెను:
21 మరియు మీరు దాతృత్వము కలిగి-
యుంటేనే తప్ప, మీరు దేవుని యొక్క రాజ్య-
మందు ఏ విధముగానూ రక్షింపబడలేరు, లేక
మీరు విశ్వాసము లేని యెడల, దేవుని రాజ్య-
మందు మీరు రక్షింపబడలేరు, లేక మీకు నిరీక్షణ
లేని యెడల, మీరు రక్షింపబడలేరు.
22 మరియు మీరు నిరీక్షణ లేక యుండిన
యెడల, మీరు తప్పక నిస్పృహలో ఉండవలెను,
మరియు నిస్పృహ దుర్నీతిని బట్టి వచ్చును.
23 మరియు క్రీస్తు వాస్తవముగా మన పితరులతో
చెప్పెను: మీరు విశ్వాసము కలిగియున్న యెడల,
నాకు అవసరమైన సంగతులనన్నిటినీ మీరు
చేయగలరు.
24 మరియు ఇప్పుడు మీ మధ్యనుండి
దేవుని యొక్క శక్తి మరియు బహుమానములు
తీసివేయబడిన దినము వచ్చిన యెడల, అది
అవిశ్వాసమును బట్టియే అని భూమి యొక్క
అంచులన్నిటికి నేను చెప్పుచున్నాను.
25 మరియు ఇది జరిగిన యెడల, నరుల యొక్క
సంతానమునకు ఆపద. ఏలయనగా మీ మధ్య
మంచి చేయువాడు ఒక్కడును ఉండడు, లేదు
ఒక్కడును ఉండడు. ఏలయనగా మంచి చేయు
వాడు మీ మధ్య ఒక్కడుండినను, వాడు దేవుని
యొక్క శక్తి మరియు బహుమానములను బట్టి
పని చేయును.
26 మరియు ఈ సంగతులను అంతము చేసి,
మరియు మరణించు వారికి ఆపద. ఏలయనగా
వారి పాపములలో వారు మరణింతురు: మరియు
వారు, దేవుని యొక్క రాజ్యమందు రక్షింపబడ-
లేరు; మరియు నేను దానిని క్రీస్తు యొక్క
మాటలను బట్టి చెప్పుచున్నాను; మరియు నేను
అబద్ధమాడను.
27 మరియు ఈ సంగతులను జ్ఞాపకము
చేసుకొనవలెనని నేను, మిమ్ములను హెచ్చరించు-
చున్నాను. ఏలయనగా నేను అబద్ధమాడుటలేదని
మీరు తెలుసుకొను సమయము త్వరగా వచ్చును.
ఏలయనగా మీరు నన్ను దేవుని యొక్క తీర్పు
పీఠము నొద్దచూచెదరు: మరియు మృతులలో-
నుండి ఒకడు మొరపెట్టుచున్నట్లుగా, అవును ధూళి
నుండి ఒకడు మాట్లాడు చున్నట్లుగా కూడ, ఈ
మనుష్యుని ద్వారా వ్రాయబడిన, నా మాటలను
నేను మీకు ప్రకటించ లేదా అని ప్రభువైన దేవుడు
మీతో చెప్పును.

28 ప్రవచనముల యొక్క నెరవేర్పునకు, నేను ఈ సంగతులు ప్రకటించుచున్నాను: మరియు ఇదిగో అవి నిత్యదేవుని యొక్క నోటి నుండి ముందుకు వచ్చును, మరియు అతని మాట తరము నుండి తరమునకు బయలు వెళ్ళును.

29 మరియు నేను వ్రాసినది సత్యమైనదని దేవుడు మీకు చూపును.

30 మరియు తిరిగి మీరు క్రీస్తు నొద్దకు రావలెనని మరియు ప్రతి మంచి బహుమానమును పట్టు-కొనవలెనని, మరియు చెడు బహుమానము, లేక అపవిత్రమైన దానిని ముట్టుకొనరాదని, నేను మిమ్ములను హెచ్చరించుచున్నాను.

31 మరియు ఓ యెరూషలేమా మేల్కొనుము మరియు ధూళి నుండి పైకి లెమ్ము. అవును, మరియు ఓ సీయోను కుమారీ, నీ సుందరమైన వస్త్రములు ధరించుకొనుము; మరియు నీవు ఇక ఏమాత్రము బంగపడకుండునట్లు, ఓ ఇశ్రాయేలు యొక్క వంశమా, ఆయన నీతో చేసిన నిత్యుడైన తండ్రి యొక్క నిబంధనలు నెరవేరునట్లు, నీ స్టేకులను బలపరచుము మరియు నీ సరిహద్దులను ఎప్పటికి నీవు విశాలము చేయుము.

32 అవును, క్రీస్తు నొద్దకు రమ్ము. మరియు ఆయనలో పరిపూర్ణుడవు కమ్ము: మరియు సమస్త భక్తిహీనతనుండి మిమ్ములను నిరాకరించుకొనుడి, మరియు మీకై, మీరు సమస్త భక్తిహీనత నుండి నిరాకరించిన యెడల, మరియు మీ సమస్త బలము, మనస్సు, మరియు శక్తితో, దేవునిని ప్రేమించిన యెడల, ఆయన కృప ద్వారా, మీరు క్రీస్తు నందు పరిపూర్ణులగునట్లు, అప్పుడు ఆయన కృప మీకు చాలును: మరియు దేవుని యొక్క కృప ద్వారా, మీరు క్రీస్తు నందు పరిపూర్ణులైన యెడల, మీరే విధముగానూ దేవుని యొక్క శక్తిని నిరాకరించలేరు.

33 మరియు తిరిగి మీరు దేవుని యొక్క కృప ద్వారా, క్రీస్తు నందు పరిపూర్ణులైన యెడల, మరియు ఆయన శక్తిని నిరాకరించని యెడల, మీరు పరిశుద్ధులు, మచ్చలేని వారగునట్లు, మీ పాపముల యొక్క క్షమాపణ కొరకు, తండ్రి యొక్క నిబంధనలో ఉన్న క్రీస్తు యొక్క రక్తమును చిందించుట ద్వారా, అప్పుడు మీరు దేవుని యొక్క కృప ద్వారా క్రీస్తునందు పరిశుద్ధులు.

34 మరియు ఇప్పుడు నేను, అందరికి వీడ్కోలు చెప్పుచున్నాను. నా ఆత్మ మరియు శరీరము తిరిగి ఐక్యమయి మరియు సజీవులు మరియు మృతులు ఇద్దరి యొక్క నిత్యుడైన న్యాయాధిపతి గొప్ప యెహోవా యొక్క ప్రీతికరమైన న్యాయపీఠము యెదుట మిమ్ములను కలుసుకొనుటకు, ఆకాశము గుండా జయించిన వానిగా, నేను ముందుకు తేబడు వరకు, దేవుని యొక్క పరదైసులో విశ్రాంతి పొందుటకు నేను త్వరగా వెళ్ళుదును. ఆమేన్.

సమాప్తము

# మోర్మన్ యొక్క గ్రంథమునకు ప్రత్యాకారాల నిర్దేశకం

మోర్మన్ యొక్క గ్రంథము అన్నింటిని మించి యేసు క్రీస్తు యొక్క దైవత్వమును గూర్చి సాక్ష్యమిచ్చుచును మరియు యేసు క్రీస్తు యొక్క సువార్త యొక్క సిద్ధాంతములను కలిగియున్నది.
ఈ దిగువనున్న అంశాలు మరియు ప్రత్యాకారాలు మోర్మన్ యొక్క గ్రంథము యొక్క జనుల, స్థలముల, సిద్ధాంతముల యొక్క పరిజ్ఞానమును అందించును.

## యేసు క్రీస్తు

**ప్రత్యక్షము మరియు అమెరికా యొక్క నివాసులకు పరిచర్య:** 3 నీఫై 11—27; *అబద్ధ ప్రవక్తలకు వ్యతిరేకముగా హెచ్చరించును:* 14:15—20; *ఆయన యొక్క కర్తవ్యము మరియు ప్రాయశ్చితఃమును గూర్చి బోధించును:* 27:13—22; *ఆయన తన దైవత్వమును ప్రకటించును:* 9:1, 12—15; *ఇతర గొఱ్ఱెలను గూర్చి బోధించును:* 15:11—24; *క్రీస్తు యొక్క సిద్ధాంతమును బోధించును:* 11:31—41; *చిన్నపిల్లలను ఆశీర్వదించును:* 17:10—12, 21—25; *జనుల కొరకు ప్రార్థించును:* 17:13—20; *తండ్రికి ప్రార్థించును:* 19:16—34; *ధన్యతలను బోధించును:* 12:3—12; *పండ్రెండుగురు శిష్యులను నియమించును:* 12:1—2; *పండ్రెండుగురిని సంఘము యొక్క నామమును గూర్చి ఆదేశించును:* 27:1—12; *పండ్రెండుగురికి, పరిశుద్ధాత్మను అనుగ్రహించుటకు శక్తినిచ్చును:* 18:26—39; *ప్రార్థనకు మాదిరిని సమకూర్చును:* 13:9—13; *బాప్తీస్మమును గూర్చి నీఫైను ఆదేశించును:* 11:18—30; *యెషయా యొక్క మాటలను గూర్చి బోధించును:* 22:1—23:3; *రోగులను స్వస్థ పరుచును:* 17:5—10; *లేఖనముల ప్రాముఖ్యతను గూర్చి బోధించును:* 23:1—6, 14; *సంస్కారమును పరిచర్య చేయును:* 20:1—9; *సంస్కారమును ప్రారంభించును:* 18:1—14.

**క్రీస్తును గూర్చిన ప్రవచనములు:** 1 నీఫై 10:4—11; 11:1—3, 12—33; 19:8—17; 2 నీఫై 10:3; 25:19; మోషైయ 3:5—12; 13:33—35; ఆల్మా 7:9—13; హీలమన్ 8:22; 14:1—8, 14—27; ఈథర్ 3:13—20.

**క్రీస్తును గూర్చి ఇవ్వబడిన సాక్ష్యము:** 2 నీఫై 25:26; 26:12; జేకబ్ 7:11, 19; ఆల్మా 6:8; ఈథర్ 12:41; మొరోనై 7:31.

**క్రీస్తు యొక్క రెండవ రాకడ:** 3 నీఫై 24:1—2.

**క్రీస్తు యొక్క సిద్ధాంతము:** 2 నీఫై 31:10—32:6; 3 నీఫై 11:31—41.

**జననము మరియు మరణము:** హీలమన్ 14:2—6, 20—27; 3 నీఫై 1:15—21; 8:5—23.

**తీర్పు:** 2 నీఫై 2:10; ఆల్మా 5:15; 12:12—15; 33:22; 3 నీఫై 27:14—16; మోర్మన్ 3:20; 7:6; ఈథర్ 12:38.

**దేవుని యొక్క గొఱ్ఱెపిల్ల:** 1 నీఫై 13:40; ఆల్మా 7:14; మోర్మన్ 9:6.

**దేవుని యొక్క వాక్యము:** 1 నీఫై 11:25; 15:23—25; 17:45—46; 2 నీఫై 27:14; 31:20; మోషైయ 26:3; ఆల్మా 17:2; 31:5; 32:28—43.

**పరిపూర్ణత:** **సిద్ధాంతములు**—పరిపూర్ణతను *చూడండి.*

**ప్రభువు:** 1 నీఫై 3:7; 17:13—15; ఆల్మా 29:11; హీలమన్ 13:6.

**ప్రాయశ్చితఃము:** 1 నీఫై 11:32—33; 2 నీఫై 2:3—10, 25—27; 9:5—27; జేకబ్ 4:11—12; మోషైయ 3:11—18; 4:6—8; 13:27—35; ఆల్మా 34:8—16; 42:11—30; 3 నీఫై 11:14.

**పునరుత్థానము:** 2 నీఫై 2:8; 9:6—13, 22; మోషైయ 15:21—26; ఆల్మా 11:41—45; 40:1—6, 11—24; 3 నీఫై 23:9—11.

**మధ్యవర్తి:** 2 నీఫై 2:9, 27—28.

**మెస్సీయ:** 1 నీఫై 10:4, 17; 2 నీఫై 2:6, 26; 25:14.

**యేసు క్రీస్తు:** 1 నీఫై 11:14—33; 22:24; 2 నీఫై 9:5; 11:2—8; మోషైయ 3:5—13; 5:6—12; ఆల్మా 5:50; 7:7—13; 46:15; హీలమన్ 3:28; 14; 3 నీఫై 1:12—21; 9;11—26; 27:3—21, 27; మోర్మన్ 1:15; ఈథర్ 3:14—17; మొరోనై 7:48.

**యెహోవా:** మోషైయ 3:4—11; 15:1; 3 నీఫై 15:1—5; ఈథర్ 3:13—15; మొరోనై 10:27—34.

**రక్షకుడు:** 1 నీఫై 10:4; 13:40; 2 నీఫై 25:20; మోషైయ 3:17—20; 5:7—15; హీలమన్ 14:15—17.

**విమోచకుడు:** 2 నీఫై 2:6—7, 26; మోషైయ 15:6—27; ఆల్మా 9:26—27; 11:40—41; 42:13—26; హీలమన్ 5: 9—12; 14:12—17; 3 నీఫై 9:17; ఈథర్ 3:13—14.

**సృష్టి:** మోషైయ 3:8; ఆల్మా 30:43—44; 3 నీఫై 9:15; ఈథర్ 3:15.

**సంఘము:** మోషైయ 25:18—22; 27:13; 3 నీఫై 27:1-12; మొరోనై 6:4—9.

**సిలువధారణ:** 1 నీఫై 11:32—33; 19:9—14; 2 నీఫై 6:9; మోషైయ 15:1—7; 3 నీఫై 27:14—15.

## వ్యక్తులు

**అగ్రుడైన ఆల్మా:** మోషైయ 17—18, 25—26.

**ఆదాము:** 2 నీఫై 2:14—29; ఆల్మా 12:21—26.

**అద్భుత క్రియలు:** 2 నీఫై 27:23; ఆల్మా 23:6; మోర్మన్ 9:10—20; ఈథర్ 12:12—21.

**అబినడై:** మోషైయ 11—17.

**అబ్రాహాము:** జేకబ్ 4:5; ఆల్మా 13:15; హీలమన్ 8:16—19.

**అమ్యులెక్:** ఆల్మా 8:21—27; 10:1—32; 11:20—46; 14:9—29; 34.

**అక్షయత:** 2 నీఫై 9:13; ఆల్మా11:45.

**ఆంటై-నీఫై-లీహైయులు:** మోషైయ: ఆల్మా 23—24; 27:20—27; 53:16—19; 56—58.

**ఆల్మా యొక్క కుమారుడైన, ఆల్మా:** మోషైయ 27:8—27; ఆల్మా 4:11—20; 36:6—27.

**ఇష్మాయెల్:** 1 నీఫై 7:2—5; 16:7, 34.

**ఈథర్:** ఈథర్ 12:1—5; 13:2—14.

**ఈనస్:** ఈనస్ 1.

**గిడియన్:** మోషైయ: 19:4—8; 20:17—22; 22:3—9; ఆల్మా 1:8—10.

**జీనోన్:** 1 నీఫై 19:10, 12, 16; జేకబ్ 5; ఆల్మా 33:3—11; 34:7; హీలమన్ 8:19; 3 నీఫై 10:15—16.

**జీనోక్:** 1 నీఫై 19:10; ఆల్మా 33:15, 17; హీలమన్ 8:20.

**జెరెడ్:** ఈథర్ 1:33—2:1; 2:13.

**జెరెడ్ యొక్క సహోదరుడు:** ఈథర్ 1:34—43; 2—3; 4:4; 12:20—21, 24, 30.

**జెరెడీయులు:** ఈథర్ 1:33—43; 2—3; 6:1—18; 14—15.

**జేకబ్, లీహై యొక్క కుమారుడు:** 2 నీఫై 6—11; జేకబ్ 1—7.

**నీఫైయులు:** 2 నీఫై 5:5—17; ఆల్మా 50:23; హీలమన్ 6:34—35; 3 నీఫై 11—28; 4 నీఫై 1:2—3, 15—16; మోర్మన్ 3:9—11; మొరోనై 1:2.

**నీఫై యొక్క తండ్రియైన, లీహై:** 1 నీఫై 2:1—4; 5:14; 8:2—38; 16—18; 2 నీఫై 1—3; 4:1—12.

**బెంజిమెన్:** మోషైయ 2—6.

**బెంజిమెన్ యొక్క కుమారుడైన, మోషైయ:** మోషైయ 6:4—7; 28:17; 29.

**మరియ, యేసు క్రీస్తు యొక్క తల్లి:** 1 నీఫై 11:13—20; మోషైయ 3:8 ఆల్మా 7:10.

**మోర్మన్:** మోర్మన్ 1:1—6; 2:1—2, 17—18; 3:8—12; 5:1—2; 6:5—6; 8:2—3.

**మోర్మన్ యొక్క కుమారుడైన, మొరోనై:** మోర్మన్ యొక్క మాటలు 1:1; మోర్మన్ 8:1—3, 14; ఈథర్ 1:1—2; మొరోనై 1:1—4; 10:1—2.

**మోషైయ యొక్క కుమారులు:** మోషైయ 27:8—20, 34; 28:1—7; ఆల్మా 17—26.

**మోషైయ యొక్క కుమారుడైన, అమ్మోన్:** మోషైయ 6:4—7; 28:17; 29.

**యేసు క్రీస్తు:** యేసు క్రీస్తును గూర్చిన శీర్షికను చూడండి.

**లమోనై:** ఆల్మా 17—19.

**లీహై యొక్క కుమారుడైన, నీఫై:** 1 నీఫై 1:1—4; 3—4; 7; 10:17—22; 15:21—36; 16:18—32; 17—18; 2 నీఫై 33.

**లెముయెల్:** 1 నీఫై 2:10; 3:28; జేకబ్ 1:13—14.

**లేబన్:** 1 నీఫై 3:1—27; 4:1—26.

**లేమన్:** 1 నీఫై 2:5, 11—12; 3:9—31; 7:6; 8:34—38.

**లేమనీయులు:** 2 నీఫై 5:14; జేకబ్ 1:13—14; మోషైయ 10:11—17; హీలమన్ 6:34—37.

**లేమనీయుడైన, సమూయేలు:** హీలమన్ 13—16.

**శామ్:** 1 నీఫై 2:5, 17; 2 నీఫై 5:5—6; ఆల్మా 3:6.

**సైన్యాధిపతియైన, మొరోనై:** ఆల్మా 43:16—17, 47—50; 46:12—13; 48:11—18.

**హవ్వ:** 2 నీఫై 2:15—20.

**హాగోత్:** ఆల్మా 63:5—8.

**హీలమన్, ఆల్మా యొక్క కుమారుడు:** ఆల్మా 45:22—23; 53:19, 22; 57:19—27.

**హీలమన్, యొక్క కుమారులు (యువ యోధులు):** ఆల్మా 53:16—22; 56:10, 47, 52—56; 57:26.

**హీలమన్ యొక్క కుమారుడైన, నీఫై:** హీలమన్ 3:37; 5:18—52; 7—9; 10:3—11; 11:3—18.

**హీలమన్ యొక్క కుమారుడైన, నీఫై యొక్క కుమారుడైన, నీఫై:** 3 నీఫై 1:2—3; 7:15—19; 19:4.

సిద్ధాంతములు

**అడుగుడి:** 1 నీఫై 15:11; 2 నీఫై 32:4; మోషైయ 4:10, 21; మొరోనై 10:4.

**అధికారము:** హీలమన్ 5:18; 11:18; 3 నీఫై 7:17; 12:1—2.

**అనారోగ్యము:** మోషైయ 3:5; ఆల్మా 7:10—12; 3 నీఫై 26:15.

**అపవాది:** 2 నీఫై 2:17—18, 27; 28:19—23; ఓంనై 1: 25; ఆల్మా 30:60; 34:39; హీలమన్ 5:12; 3 నీఫై 18:15, 18.

**అపనమ్మకము:** 1 నీఫై 4:13; మోషైయ 26:1—5; 3 నీఫై 19:35.

**అపోస్తలు:** 1 నీఫై 1:10; 11:34; మోర్మన్ 3:18.

**అబద్ధములు:** 2 నీఫై 2:18; 9:34; 28:8—9; ఆల్మా 5:17; 12:3; ఈథర్ 3:12.

**ఆజ్ఞలు:** 1 నీఫై 2:10; 3:7; జారోమ్ 1:9; ఆల్మా 37:35.

**ఆత్మ యొక్క బహుమానములు:** 3 నీఫై 29:6; మోర్మన్ 9:7; మొరోనై 10:8—18.

**ఆదాము మరియు హవ్వల పతనము(మానవ-జాతి యొక్క పతనము):** 1 నీఫై 10:6; 2 నీఫై 2; ఆల్మా 22:12—14; 34:9; 42:2—15.

**ఆనందము:** 1 నీఫై 8:12; 2 నీఫై 2:22—25; 9:18; ఆల్మా 22:15; 36:20.

**ఆరాధన:** 2 నీఫై 25:29; జేకబ్ 4:5; ఆల్మా 34:38; 3 నీఫై 11:17.

**ఆశీర్వాదములు:** 1 నీఫై 15:18; 17:35; 2 నీఫై 1:28; 4:9; మోషైయ 2:24; హీలమన్ 12:1; 3 నీఫై 12:1—12; 24:10.

**ఇల్లు:** 3 నీఫై 17:2—3; మోర్మన్ 2:23.

**ఇశ్రాయేలు:** *కూర్చబడుట:* 1 నీఫై 15:12—17; 22:3—12; 2 నీఫై 10:3—9: జేకబ్ 5—6; 3 నీఫై 16:4; 17:4. *చెదరగొట్టబడుట:* 1 నీఫై 22:3—9; 2 నీఫై 10:3—9; జేకబ్ 5—6; 3 నీఫై 21:26—29. *తప్పిపోయిన పది గోత్రములు:* 1 నీఫై 22:3—4; 2 నీఫై 29:12—14; 3 నీఫై 17:4; 21:26—29.

**ఉపకరణత్వము:** 2 నీఫై 2:15—16, 27; హీలమన్ 14:30—31.

**ఉపవాసము:** మోషైయ 27:22—23; ఆల్మా 5:46; 6:6; 17:3, 9; 45:1.

**ఐశ్వర్యము:** 2 నీఫై 9:30, 50—51; 26:31; జేకబ్ 2:18—19; ఆల్మా 1:30—31; 4:6—8; 3 నీఫై 6:12.

**కనికరము:** 2 నీఫై 2:8; 10:24; 25:23; జేకబ్ 4:7; ఈథర్ 12:26—27.

**క్షమాపణ:** 1 నీఫై 7:21; మోషైయ 4:2; 26:29—31; ఆల్మా 39:6; 3 నీఫై 13:11.

**కృతజ్ఞత:** మోషైయ 2:19—21; ఆల్మా 34:38; 37:37.

**క్షయత:** 2 నీఫై 2:21, 25; ఆల్మా 12:24; 34:32; 42:10.

**క్రీస్తు విరోధులు:** జేకబ్ 7; ఆల్మా 1; 30.

**కుటుంబము:** 1 నీఫై 8:37; 2 నీఫై 2:20; 25:26; జేకబ్ 3:7; మోషైయ 4:14—15; 3 నీఫై 18:21.

**కోపము:** 2 నీఫై 4:28—29; 28:19—20, 28; 33:4—5; 3 నీఫై 11:30; మొరోనై 9:3—4.

**గర్వము:** 1 నీఫై 11:36; జేకబ్ 2:13, 16; ఆల్మా 5:28; హీలమన్ 3:33—36; మొరోనై 8:27.

**చేతులుంచబడుట:** ఆల్మా 6:1; 3 నీఫై 18:36—37; మొరోనై 2:2.

**జన్మమునకు ముందు జీవనము:** ఆల్మా 13:3; ఈథర్ 3:16.

**జ్ఞాపకము:** 1 నీఫై 14:8; 17:45; మోషైయ 1:2—7; హీలమన్ 12:3; 3 నీఫై 18:7, 11; మోర్మన్ 5:21; మొరోనై 4:3; 5:2; 10:27.

**జ్ఞానము:** 2 నీఫై 9:28; 27:26; మోషైయ 2:17; ఆల్మా 37:35.

**జ్ఞానము:** 2 నీఫై 9:14; ఆల్మా 18:35; 32:34; హీలమన్ 15:13; మొరోనై 7:15—17.

**జీవము యొక్క వృక్షము:** 1 నీఫై 8; 11:8—9, 21—22, 25; 15:36; ఆల్మా 5:34, 62, 32:40.

**డబ్బు:** ఐశ్వర్యమును చూడండి.

**తండ్రి:** *పరలోక:* మోషైయ 2:34; 3 నీఫై 13:14, 26—33; ఈథర్ 12:8. *శారీరిక:* 1 నీఫై 1:1; ఈనస్ 1:1; మోషైయ 27:14; ఆల్మా 36—42; హీలమన్ 5:5—12.

**తల్లి:** ఆల్మా 56:47; 57:21.

**తల్లిదండ్రులు:** 1 నీఫై 1:1; 5:11; 8:37; మోషైయ 4:14—15; మొరోనై 8:10.

**త్యాగము:** 2 నీఫై 2:6—7; ఆల్మా 34:8—14; 3 నీఫై 9:19—20.

**తీర్పు:** 1 నీఫై 12:9; 2 నీఫై 9:15, 46; 28:23; ఆల్మా 41:3, 14; 3 నీఫై 27:16, 23—26; మోర్మన్ 3:18—20.

**దయ:** మోషైయ 15:9; 3 నీఫై 17:6.

**దయ:** ఆల్మా 32:22; 42:13—25; మొరోనై 8:19—20.

**దశమభాగము:** ఆల్మా 13:15; 3 నీఫై 24:8—11.

**దాతృత్వము:** 2 నీఫై 26:30; ఆల్మా 7:24; ఈథర్ 12:33—34; మొరోనై 7.

**దానము మరియు దానము చేయుట:** మోషైయ 4:26; 18:27; 3 నీఫై 13:1—4.

**దుర్మార్గము:** 2 నీఫై 32:8; ఓంనై 1:25; మోషైయ 2:32; ఆల్మా 19:33; మొరోనై 7:8—17.

**దేవదూతలు:** మోషైయ 27:11—16; ఆల్మా 36:22; 3 నీఫై 17:24; మొరోనై 7:25—32.

**దేవుని యొక్క సంతానము:** మోషైయ 5:7; 27:25; 3 నీఫై 9:17; ఈథర్ 3:14; మొరోనై 7:19.

**దేవుని యొక్క సాక్ష్యులు:** మోషైయ 18:8—9; 3 నీఫై 18:10—11; మొరోనై 4, 5.

**దైవము:** 2 నీఫై 31:21; మోషైయ 15:1—4; 3 నీఫై 11:3—7, 27, 36.

**దోషము:** 1 నీఫై 16:2; 2 నీఫై 9:14; ఈనస్ 1:6; ఆల్మా 42:18, 29.

**నమ్మకము:** 2 నీఫై 6:14; మోషైయ 4:10; ఆల్మా 11:40; హీలమన్ 14:13; 3 నీఫై 11:35.

**నరకము:** 1 నీఫై 15:35; 2 నీఫై 9:10—12; 28:21; జేకబ్ 3:11; మోర్మన్ 9:4.

**న్యాయము:** 1 నీఫై 15:30; 2 నీఫై 9:26; ఆల్మా 34:16; 42:13—25; 54:6.

**నిత్యజీవము:** 2 నీఫై 2:27; 9:39; 31:17—20; 33:4; 3 నీఫై 15:9.

**నిబంధన:** 1 నీఫై 15:18; 2 నీఫై 31:13, 16; మోషైయ 5:5; 18:8—16; 3 నీఫై 20:25—26; మొరోనై 7:31; 10:32—33.

**నియమించు:** మోషైయ 18:18; 3 నీఫై 12:1; మొరోనై 3:1—4.

**నిరీక్షణ:** 2 నీఫై 31:20; ఆల్మా 7:24; 13:27—29; ఈథర్ 12:4; మొరోనై 7:1, 40—43.

**నిరూపణ:** 2 నీఫై 2:5; మోషైయ 14:11.

**నీతి:** 1 నీఫై 17:35; 2 నీఫై 2:13; 9:18, 40; ఆల్మా 5:58; హీలమన్ 13:38.

**పరదైసు:** ఆల్మా 40:11—12; 4 నీఫై 1:14.

**పరిపూర్ణత:** ఆల్మా 42:15; 3 నీఫై 12:48; మొరోనై 10:32.

**పరివర్తన:** మోషైయ 5:2, 12—14; 27:33—35; ఆల్మా 22:15—18; హీలమన్ 15:7; 3 నీఫై 7:21.

**పరిశుద్ధాత్మ యొక్క బహుమానము:** 2 నీఫై 31:17; మొరోనై 2.

**పరిశుద్ధాత్మ:** 1 నీఫై 10:17—19; 2 నీఫై 32:5; 3 నీఫై 27:20; 28:11; మొరోనై 10:5.

**పరిశుద్ధపరుచుట:** ఆల్మా 13:10—12; హీలమన్ 3:33—35; 3 నీఫై 27:20.

**పవిత్రత:** 2 నీఫై 9:36; జేకబ్ 2:28; ఆల్మా 39:1—13; 3 నీఫై 12:27—28; మొరోనై 9:9.

**పశ్చాత్తాపము:** మోషైయ 5:2; 26:29; ఆల్మా 14:1; 34:33—36; 36; 42:16, 29; 3 నీఫై 9:20—22; 27:20; మొరోనై 6:8.

**ప్రకటన:** 2 నీఫై 28:30; 30:17; 32:5; జేకబ్ 4:8; ఆల్మా 5:46; 26:22; మోర్మన్ 9:7—8; ఈథర్ 12:6; మొరోనై 10:4—5.

**ప్రకృతి సంబంధమైన మనుష్యుడు:** మోషైయ 3:19; 16:5; ఆల్మా 26:19—22; 41:11; 42:7—24.

**ప్రవక్తలు:** 1 నీఫై 3:17—18; 22:1—2; జేకబ్ 7:11; మోషైయ 8:16; 3 నీఫై 1:13.

**ప్రవచన:** జేకబ్ 4:6, 13; మోషైయ 5:3; ఆల్మా 12:7; 3 నీఫై 29:6; మోర్మన్ 8:23.

**ప్రత్యేకపరచడం:** 4 నీఫై 1:3.

**పాపము:** 2 నీఫై 4:31; 9:38; ఆల్మా 13:12; 41:9—10; 45:16; మొరోనై 8:8.

**ప్రార్థన:** 2 నీఫై 32:8—9; ఈనస్ 1:4; ఆల్మా 5:45—46; 17:3; 26:22; 34:17—28; 37:37; 3 నీఫై 18:16, 19—21; 19:31—34; 20:1; మొరోనై 7:6—9; 10:4.

**పిల్లలు:** 2 నీఫై 2:22—23; మోషైయ 4:14—15; 3 నీఫై 17:21—24; మొరోనై 8:8—24.

**పునఃజన్మ:** మోషైయ 5:2—15; 27:23—30.

**పేదలు:** 2 నీఫై 9:30; మోషైయ 4:26; ఆల్మా 1:27; 34:28; 4 నీఫై 1:3.

**ప్రేమ:** 1 నీఫై 19:9; 2 నీఫై 31:20; మోషైయ 4:15; ఆల్మా 5:26; 13:28; 38:12; మొరోనై 7:47—48; 8:16.

**బలహీనత:** 1 నీఫై 19:6; జేకబ్ 4:6—7; ఈథర్ 12:27—28, 37.

**భ్రష్టత్వము:** *అది క్రైస్తవ సంఘము:* 1 నీఫై 13:26; 2 నీఫై 26:20. *వ్యక్తిగత:* 1 నీఫై 8:23, 28; 12:17; ఆల్మా 4:6—12; హీలమన్ 3:33—34; 4:11—13; 5:2—3; 12:2; 13:38; 3 నీఫై 2:1—3; మోర్మన్ 8:28—41.

**బాధ:** 2 నీఫై 9:21; జేకబ్ 3:11; మోషైయ 2:36—38; 3:5—8; 25:11; 27:28—29; ఆల్మా 7:10—11; 36:16—21.

**భాధ్యత:** ఆల్మా 12:14; 41:3—7; హీలమన్ 14:29—31; మొరోనై 8:10.

**బాప్తీస్మము:** 2 నీఫై 9:23—24; మోషైయ 18:8—16; 21:33—35; ఆల్మా 7:14; 3 నీఫై 11:19—40; 12:1—2; మొరోనై 8:4—25.

**బైబిల్:** 1 నీఫై 13:38—41; 2 నీఫై 3:12; 29:3—14; మోర్మన్ 7:8—10.

**మనస్సాక్షి:** మోషైయ 4:3; ఆల్మా 29:5; మొరోనై 7:16.

**మనుష్యజాతి యొక్క పునరుత్థానము:** ఆల్మా 40.

**మనుష్యుడు:** 2 నీఫై 2:25; మోషైయ 7:27; 3 నీఫై 12:48; 27:27; మొరోనై 7:48.

**మరణము:** *శారీరిక:* 2 నీఫై 2:22; 9:6, 11; ఆల్మా 12:24; 40:11. *ఆధ్యాత్మిక:* 2 నీఫై 2:27; 9:4—9; జేకబ్ 3:11; ఆల్మా 13:30; 42:9; హీలమన్ 14:16—19.

**మోర్మన్ యొక్క గ్రంథము:** 2 నీఫై 3:12—21; మోర్మన్ 7:9; ఈథర్ 5:1—4; మొరోనై 10:4.

**యాజకత్వము:** ఆల్మా 6:1; 13:1—12; 17:3; 3 నీఫై 11:21—22; మొరోనై 2:2.

**రక్షణ:** 2 నీఫై 2:3—6; మోషైయ 15:24—48; మొరోనై 8:8—24.

**లేఖనములు:** 1 నీఫై 19:23; 2 నీఫై 25:21—23; 29:10—14; 32:3; జేకబ్ 7:23; మోషైయ 1:2—7; ఆల్మా 17:2; 37:1—19; హీలమన్ 15:7—8; మోర్మన్ 7:8—9.

**వ్యభిచారము మరియు జారత్వము:** జేకబ్ 3:12; ఆల్మా 39:3—5; హీలమన్ 8:26.

**వ్యతిరేకత:** 2 నీఫై 2:11.

**వాంఛ:** ఆల్మా 39:3—4, 9; 3 నీఫై 12:28.

**విధులు:** మోషైయ 13:30; ఆల్మా 30:3.

**విధేయత:** 1 నీఫై 3:7; 17:3; మోషైయ 2:37; ఆల్మా 3:26—27; 3 నీఫై 14:21.

**వినయము:** 2 నీఫై 9:42; మోషైయ 4:11; ఆల్మా 5:27—28; హీలమన్ 3:33—35; 3 నీఫై 12:2; ఈథర్ 12:27.

**విమోచన:** విమోచన యొక్క ప్రణాళికను *చూడండి*.

**విమోచన యొక్క ప్రణాళిక:** 2 నీఫై 2:9; ఆల్మా 12:25—34; 22:12—14; 34:8—16; 42:5—26, 31.

**వివాదము:** 2 నీఫై 26:32; మోషైయ 4:14; 3 నీఫై 11:29.

**వివాహము:** 1 నీఫై 7:1; 16:7; 4 నీఫై 1:11.

**విశ్వాసము:** 1 నీఫై 3:7; 7:12; 2 నీఫై 9:23; 26:13; ఈనస్ 1:3—8; మోషైయ 3:12; 5:7; ఆల్మా 14:26; 22:16; 32; 57:25—27; హీలమన్ 8:15; 3 నీఫై 17:8; ఈథర్ 12:6—31; మొరోనై 7:1, 20—48; 10:4.

**శతాబ్దము:** 1 నీఫై 22:26; 2 నీఫై 12:4; 30:18.

**శ్రద్ధ:** జేకబ్ 1:19; ఆల్మా 17:2; 3 నీఫై 6:14; మొరోనై 9:6.

**శోధన:** 1 నీఫై 15:24; 2 నీఫై 2:11—16; ఆల్మా 13:28; 37:33; 3 నీఫై 18:15, 18.

**సమాధానము:** మోషైయ 4:3; ఆల్మా 38:8; 40:12.

**సంఘము:** 1 నీఫై 14:8—17; ఆల్మా 6:1—6; మోర్మన్ 8:32—33; మొరోనై 6:5.

**సంఘము యొక్క అధికారులను సమర్థించుట:** 3 నీఫై 10:12—13; 12:1.

**సత్యము:** 1 నీఫై 16:2; 2 నీఫై 9:40; జేకబ్ 4:13; మొరోనై 10:5.

**సంతోషము యొక్క ప్రణాళిక:** విమోచన యొక్క ప్రణాళికను *చూడండి*.

**సబ్బాతు దినము:** జారోమ్ 1:5; మోషైయ 13:16—19; 18:23—25.

**సంస్కారము:** 3 నీఫై 18:1—11, 28—29; మొరోనై 4—5.

**సాక్ష్యమివ్వడం:** 2 నీఫై 33:1; జేకబ్ 7:10—11; ఆల్మా 5:45—48.

**సాక్ష్యము:** మోషైయ 18:9; ఆల్మా 4:19—20; 5:45—48; 30:41—44.

**సాత్వికము:** మోషైయ 3:19; 3 నీఫై 12:5; మొరోనై 7:44; 8:26.

**సిద్ధాంతము:** **యేసు** క్రీస్తు—క్రీస్తు యొక్క సిద్ధాంతమును చూడుడి.

**స్థిరముగానుండు:** 1 నీఫై 22:31; 2 నీఫై 31:16, 20; 3 నీఫై 27:6.

**స్త్రీ:** జేకబ్ 2:28; ఆల్మా 32:23; 56:47—48.

**సువార్త:** 3 నీఫై 27:13—22.

**సువార్త సేవ:** జేకబ్ 1:19; ఆల్మా 17—26; 29:8; మోర్మన్ 9:22.

**సువార్త యొక్క పునఃస్థాపన:** 1 నీఫై 15:13—18; 2 నీఫై 3:6—15; 27:6—26; 3 నీఫై 16:7.

**సూచన:** మోషైయ 3:15; ఆల్మా 30:48—60; హీలమన్ 14; 3 నీఫై 1:13—16; మోర్మన్ 9:24 ఈథర్ 4:18.

**సేవ:** 2 నీఫై 2:3; మోషైయ 2:17; ఈథర్ 2:8—12.

సంఘటనలు మరియు స్థలములు

**అమ్మోనైహా:** ఆల్మా 8—14; 16:1—3, 9, 11; 49:1—4.

**అమెరికాలలో క్రీస్తు యొక్క పరిచర్య:** యేసు క్రీస్తు—అమెరికాలలోని నివాసులకు ప్రత్యక్షత మరియు పరిచర్యను చూడండి.

**అనువాదక సాధనములు:** మోషైయ 8:13—18.

**ఉత్తరమునున్న దేశము:** ఆల్మా 22:30—33; 46:22; 50:11, 29—34; 63:4—10; హీలమన్ 3:3, 8—11; మోర్మన్ 2:20, 29.

**కంచు యొక్క పలకలు:** 1 నీఫై 3—4; 5:10—16; 19:21—24; ఓంనై 1:14; మోషైయ 1:1—14; ఆల్మా 37:1—7; 3 నీఫై 1:2.

**క్రీస్తు యొక్క పరిచర్యను అనుసరించిన సమాధానము:** 4 నీఫై 1:1—20.

**కుమోరా:** మోర్మన్ 6:2, 6—11; 8:2 ఈథర్ 5:11.

**జారహెమ్ల:** ఓంనై 1:12—13; మోషైయ 1:18; ఆల్మా 5:2; హీలమన్ 13:12; 3 నీఫై 8:8, 24.

**జీవము యొక్క వృక్షము యొక్క దర్శనము:** 1 నీఫై 8, 11, 15.

**జెరెడీయుల యొక్క పలకలు:** మోషైయ 8:9—12; 21:25—28; ఈథర్ 1:1—4; 15:33.

**జెర్షోన్ యొక్క దేశము:** ఆల్మా 27:22—23; 28:1; 30:19—21; 35:1—2, 13; 43:4.

**జెరెడ్ యొక్క సహోదరుని యొక్క దర్శనము:** ఈథర్ 3.

**నిర్జనము యొక్క దేశము:** ఆల్మా 22:30—32; మోర్మన్ 3:5; ఈథర్ 7:6.

**నీఫై యొక్క దేశము:** 2 నీఫై 5:6—9; ఓంనై 1:12—13; మోర్మన్ యొక్క మాటలు 1:13; మోషైయ 28: 1 ఆల్మా 22:32.

**నీఫై యొక్క ఓడ:** 1 నీఫై 17—18.

**నీఫైయుల నాశనము:** మోర్మన్ 1—6.

**నీఫై యొక పలకలు:** 1 నీఫై 9; 19:1—6.

**పరివర్తన అనుభవాలు:** మోషైయ 17—18 (అగ్రుడైన ఆల్మా); మోషైయ 27, ఆల్మా 36 (ఆల్మా కుమారుడైన ఆల్మా); మోషైయ 27—28 (మోషైయ యొక్క కుమారులు) ఆల్మా 8:18—32 (అమ్యులెక్); ఆల్మా 17 (లమోనై రాజు); ఆల్మా 19:16—17 (ఏబిష్); ఆల్మా 22 (రాజైన లమోనై యొక్క తండ్రి); ఆల్మా 23—24 (అమ్మోన్ యొక్క జనులు).

**పలకలను గూర్చి మోర్మన్ మరియు మొరోనైల బాధ్యత:** మోర్మన్ యొక్క మాటలు 1; మోర్మన్ 1:1—5; 2:17—18; 8:1—17.

**భూమి యొక్క సన్నని కాండం:** ఆల్మా 22:32; 63:5; మోర్మన్ 2:29; ఈథర్ 10:20.

**మోషైయ యొక్క కుమారుల యొక్క సువార్త సేవలు:** ఆల్మా 17—27.

**మోర్మన్ యొక్క జలములు:** మోషైయ 18:7—8; 25:18; ఆల్మా 5:3.

**యెరూషలేము:** 1 నీఫై 1:4, 13, 18; 3 నీఫై 20:46; ఈథర్ 13:5.

**లయహోనా, లేక దిక్సూచి:** 1 నీఫై 16:10, 28—29; ఆల్మా 37:38, 43—45.

**వాగ్దాన దేశమునకు లీహై యొక్క ప్రయాణము:** 1 నీఫై 12—18.

**వాగ్దాన దేశము:** 1 నీఫై 2:20; 2 నీఫై 1:5—9; ఈథర్ 2:9—12.

**సమృద్ధి యొక్క దేశము:** ఆల్మా 22:29—33; 52:9; 63:5; 3 నీఫై 11:1.

**సిదోన్ నది:** ఆల్మా 3:3; 22:29.

**హీలమన్ యొక్క సైన్యము:** ఆల్మా 53:10—23; 56—57.

TELUGU

4 02356 07421 4

35607 421